శ్రీ

ఆంధ్ర మహాభాగవతము

బమ్మెర పోతనామాత్య కృతము.

శ్రీరస్తు

శ్రీ రామచంద్ర ప్రసాదాసాదిత కవిత్వవిద్యావినుతానుపమసాహిత్యుఁడగు
బమ్మెర * పోతనామాత్యునిచే నిఖిలభగవద్భక్తహితార్థంబుగా రచియింపఁబడిన

శ్రీమదనంతనిగమాంతనిగూఢనిఖిలభగవద్గుణగణప్రతిపాదకంబగు
ప్రథమాదిద్వాదశస్కంధములుసమగ్రముగానుండెడు
శ్రీమదాంధ్రభాగవతంబనుపురాణరత్నంబు

పరమభాగవతోత్తములగుసుజనులనిమిత్తము
శ్రీమదుమారమణచరణారవిందధ్యానమానసులగు
సా * కుమారయ్యగారుపండితసాహాయ్యముచేఁబరిష్కరించి

బెంగుళూరు * చతుర్వేద సిద్ధాంతసభవారివలన నేర్పఱుపఁబడిన
ఆంధ్ర ద్రవిడ పాఠశాల కార్యదర్శియగు
మహారాజశ్రీ-
ఆసుల * పీరాస్వామినాయనిగారి అను[illegible]న

శాలివాహనశకగతసంవత్సరములు ౧౭౭౯ అగు - పింగ[illegible] సంవత్సరాశ్వయుజశుద్ధదశమీ
యిందువాసరమున

చెన్నపట్టణంబున స్థాపింపఁబడియుండెడు
కళానిధియను స్వకీయముద్రాక్షరశాలయందు
ముద్రించి ప్రకటింపఁజేసిరి.

౧౮౫౭ సం॥ సెప్టెంబరు నెల.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర భాగవతంబునందుగలకథానుక్రమసూచిక.

విషయసంఖ్య. పుటసంఖ్య.

విషయసంఖ్య. పుటసంఖ్య.

విషయసంఖ్య.	పుటసంఖ్య.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రభాగవతపరిష్కరణప్రకారప్రకాశపీఠిక



శ్రీమదశేషభువననిర్మాణరక్షణనిబర్హణప్రవణకర్మాలంకర్మీణాపరిమేయచాతుర్యమహామాను వర్ణనకృతార్థంమన్యమానసనకసనందనాదిపరమభాగవతజనస్తోష్టూయమానాగణ్యవరేణ్యగుణగణ పరమేశ్వరాది నారాయణాంశసంభూతుండగు వ్యాసుండు నిఖిలలోకులకు ధర్మాదిపురుషార్థచతుష్టయసిద్ధిం గలుగంజేయందలంచి రచియించిన భాగవతంబను నుత్తమపురాణంబు నాంధ్రభాషయందు గద్యపద్యాత్మకముగా నొనర్చిన పరమభాగవతుండగు బమ్మెరపోతనామాత్యుని జన్మకర్మప్రభావాద్యభివర్ణనము నిఖిలసుజనోల్లాసజనకంబుగా నుండునని తలంచి యీ దిగువ సంగ్రహముగా వివరింపుచున్నారము.

శ్రీమదాంధ్రభాగవతప్రణేతయగు బమ్మెరపోతనామాత్యుని జన్మకర్మప్రభావాద్యభివర్ణనము.

శాలివాహనశకవత్సరంబులు ౧౩౦౦ గల కాలంబు గతంబై యుండు సమయంబున భగవద్భక్తులకు నత్యంతోపకారంబుగా పించుటకు వ్యాసాపరావతారంబని పొగడొందదగిన సుగుణగణాకరుండగు పోతనామాత్యుండు బమ్మెరవంశప్రసూతుండై యువకేసనమంత్రికి దనూజుండుగా జనియించె. నిమ్మహాత్ముండు బాల్యమునందు గోసంరక్షణార్థము స్వగ్రామంబగు నేకశిలానగరంబునకు సన్నికృష్టపర్వతాగ్రంబున సంచరింపు సమయంబున నచ్చటనతని పూర్వజన్మసుకృతపరిపాకాతిశయంబున చిదానందయోగీంద్రుండను నొక ఋషిశ్రేష్ఠుండతనికి దృగ్గోచరుండయ్యె. నంతనా పోతనామాత్యుండమ్మహాత్మునింగాంచి యతనిచేతసంజనితాత్యంతభయభక్తులచే సవనతశరీరుండై యభివందనంబొనర్చి శరణుజొచ్చితినని పలుక నాతపోధనుండు బాలుండగు నాపోతనామాత్యునియందవ్యాజకరుణనుంచి శ్రీరామమంత్రరాజంబనుగ్రహించి తదనుష్ఠానక్రమంబశేషంబుం దెలిపి కృతార్థుంగమ్మని పలికి యంతర్ధానంబయ్యె. నంతనా పోతనామాత్యుండత్యంతనియమనిష్ఠాగరిష్ఠుండును ఏకవారనియమితాహారుండును భూశయ్యాపరుండును పుత్ర మిత్ర కళత్ర క్షేత్ర దాసీదాసపశుగృహవిత్తాద్యాసక్తిం హీనుండును ద్వంద్వసహిష్ణుండును పరధనపరదారపరాఙ్ముఖుండును నరస్తుతివిముఖుండును భగవద్గుణవర్ణనైకాయత్తచిత్తుండును యదృచ్ఛాలాభసంతుష్టమానసుండును నై శుక్లపక్షశశాంకగుని చందంబున స్వతపోమహిమచే క్రమముగా వృద్ధినొంది పిమ్మట నఖిలభవబంధబంధురుండై ఋషివర్యునింబోలి లోకంబున వినుతికెక్కియుండె. నంతనిట్లుండు నమ్మహాత్మునికి శ్రీరామప్రసాదంబున ననన్యసాధ్యకవిత్వవిద్యావాప్తికలుగు బంజేసె. తత్కాలప్రసిద్ధులుగా నుండు విశిష్టశిష్టపండితజనులతనితో శ్రీమద్భాగవతంబాంధ్రభాషయందు గద్యపద్యాత్మకంబుగా రచియింప నీవ యర్హుండవుగాన నఖిలలోకహితార్థంబుగా నట్లొనరింపవలయునని ప్రార్థింప బోతనామాత్యుండట్టియుత్తమజనప్రార్థనచే బరితుష్టహృదయుండై యాసత్కార్యంబు నెరవేరుటకు శ్రీరామప్రసాదంబు గోరి గంగాతీరంబునకుం జనియచ్చట సోమోపరాగపుణ్యకాలంబున నానదియందు కృతస్నానుండై శ్రీరామమంత్రానుష్ఠానంబు సేయుచు హృదయంబున స్వాభిలషితార్థంబు దలంచి యా కార్యంబు నెరవేరుటకు శ్రీరామానుగ్రహంబునుం బ్రార్థింపన తత్తరికృపాసముద్రుండగు శ్రీరామభద్రుండతనికిం బ్రత్యక్షుండై యితండాంధ్రభాషయందు జేయనుద్యమించిన శ్రీభాగవతగ్రంథంబు స్మదంకితంబుగా జేయుమది సముగ్రంబుగా నెరవేరునని యనుగ్రహించి యంతర్ధానంబునొందె. నంత నా పోతనామాత్యుండు కృతార్థంమన్యమానుండై మరలి యేకశిలానగరంబను స్వగ్రామంబునకేతెంచి శ్రీరామమూర్తిని హృదయంబున భావింపుచు నీదనుగ్రహంబున నాంధ్రభాగవతంబు సముగ్రంబుగా రచియించి సరతసిల్లియుండె.

ఆంధ్రభాగవతరచనాక్రమము.

మీద దెలిపిన పోతనామాత్యునిచే రచితంబగు నాంధ్రభాగవతంబునం గల గ్రంథసంఖ్యాసాకల్యంబుగా గణింప సరాసరి ముప్పది వేలుగా నుండుచున్నది. యీ గ్రంథమునకు మూలభూతంబగు సంస్కృతభాగవతంబునం గల గ్రంథసంఖ్య రమారమి యిరువై రెండు వేలుగా నుండుచున్నది. ఈ మీద జెప్పిన క్రమమ్మున మూలగ్రంథము నతిక్రమించు గ్రంథసంఖ్య గలదిగా నీ గ్రంథరచన చేయుటకు మూలకారణం బెయ్యదియన్నను బ్రాహ్మాద్యష్టాదశపురాణంబులలోను త్తమంబగు నీ భాగవతంబత్యంతర

హాస్యార్థప్రతిపాదకపరమవేదాంతప్రతిపాద్యభగవద్గుణగణప్రతిపాదకంబును నుత్తమగ్రంథంబై యుండుటం జేసి గూఢంబైన గ్రంథార్థంబు దేటపడునట్లు వ్యాఖ్యానరూపముగా నభివర్ణించుటవల్లనున్ను భగవద్గుణవర్ణనాదిషు [illegible] భాగవత ప్రతిపాదితక్రమమునను నఖిలవర్ణింపబడి స్వకీయభాగవత్స్ఫూర్త్యతిశయంబున స్వానుభావ్యకవిత్వంబు [illegible] నిరంకుశ స్వాతంత్ర్యంబును సకలవిద్వజ్జనంబులకుం దెలుపుటకుఁ గాను భగవద్గుణాదులను విశేషముగా వర్ణించుట వల్లనున్ను భాగవతగ్రంథప్రతిపాదితంబులు గాక విశిష్టశిష్టజనాంగీకార్యంబులగు విష్ణుపురాణహరివంశాదిగ్రంథములయందు ప్రతిపాదితంబులగు కథాశేషంబుల దెలుపుటవల్లనున్ను * ఈమీఁద జెప్పిన హేతుత్రయంబువలన నాంధ్ర భాగవతంబునందు సరాసరియష్టసహస్రగ్రంథసంఖ్యాధికమై యున్నదిగాన సంరక్షితసకలార్థంబులుగల ధనికునికి నధికార్థంబు చేకూడుట చేఁ దనిసంపదయుత్కర్షంబుగానుండు చందంబున సంస్కృత భాగవత గ్రంథప్రతిపాదితార్థావిరుద్ధభగవద్గుణవర్ణనాదులం గలయీ గ్రంథంబతిప్రాజ్యంబుగా సకలవిద్వజ్జనంబుల చేనంగీకరింపబడదగినది గానున్నయది యిదియునుం గాక భారత రామాయణవిష్ణుపురాణస్కాందాద్యుత్తమగ్రంథములనాంధ్రంబున గద్యపద్యాత్మకముగా రచియించిన నన్నయభట్టతిక్కనసోమయాజి భాస్కరకవి ప్రభృతులగు మహాకవులా యా గ్రంథస్థితకథాంశానుక్రమణికను మాత్రము వదలక దమకుదోఁచినట్లు గ్రంథరచనఁ గావించినందున సపాదలక్షగ్రంథపరిమితంబగు మహాభారతంబాంధ్రంబున సరాసరి పంచాశత్సహస్రసంఖ్యాక గ్రంథవిస్తృతమై యున్నది యిదేతీరున నిరువదిరెండు వేల గ్రంథపరిమితంబైన షట్కాండసముదయంబుగల శ్రీమద్రామాయణము నాంధ్రమునందు జెప్పినతీరున భాస్కరకవి పంచదశసహస్రగ్రంథవిస్తృతముగా నొనర్చినట్లు మూలగ్రంథార్థంబు సంగ్రహంబు చేసి స్వేచ్ఛననుసరించి గ్రంథములరచియించుటవలన వ్యాసవాల్మీకాదిమహర్షులయథోక్తార్థంబు సమగ్రంబుగా దెలుపబడక కేవలకథాంశానుక్రమవర్ణనపరములుగానుండు వల్ల ఋషిప్రోక్తసంస్కృతగ్రంథంబులవలెన త్యాదరణీయంబులుగా నేరవుగావున పూర్వోక్తక్రమంబున నీభాగవతంబు వ్యాసప్రోక్తభాగవతగ్రంథార్థంబునకు నీషన్మాత్రంబైనం బొరబాటులేక నుండడము మాత్రమే కాక నాయా సందర్భానుసారముగా హరిగుణవర్ణనాధిక్యాదులం గలిగియుండుటవల్ల సమగ్రభగవద్గుణప్రతిపాదకగ్రంథమై మెచ్చఁదగియుండువల్ల భగవద్వ్యాసప్రణీత భాగవతంబువలెఁ బోతనామాత్యవిరచితంబగు నీయాంధ్ర భాగవతంబు పరిగ్రహింపఁబడెనేని నిఖిలజనులకు నైహికాముష్మికఫలప్రదంబగునని నిశ్చయించి చెప్పుటకు నేమియు సందేహంబు లేదని యఖిలజనులకతిదృఢంబుగా దెల్పుటయందత్యంతానందంబు నొందుచున్నారము.

ఆంధ్రభాగవతపరిష్కరణపద్ధతి.

ఈమీఁద దెలిపిన తెఱంగున నతిప్రాజ్యంబగు నీయాంధ్ర భాగవతంబఖిలజనగ్రాహ్యంబగుటం జేసి పండితాపండితజనులకు సాధారణంబుగా నీగ్రంథంబు పఠనపాఠనశ్రవణాద్యర్హంబై యంతటను వ్యాపించియుంటున్నది గాన నిందు లేఖకప్రమాదాదులవలన బాదినీళ్లనుగప్పియున్న చందంబున నక్షరవ్యత్యాసములచేతనున్ను విరుద్ధయతిగణప్రాససంధ్యాగమరేఫాదిసమావేశముచేతనున్ను వ్యత్యస్తశబ్దప్రయోగములచేతనున్ను గ్రంథపాతములచేతనున్ను ప్రక్షిప్తగ్రంథగ్రదనము చేతనున్ను మెండుగా నిండియుండుటవల్ల శ్రోతృవాచకార్థావబోధకులకు దదీయవిషయంబులంతయు సందేహసముదయగ్రస్తంబులుగా నుంటున్నవిగాన మీఁద జెప్పినముత్తెరంగు వారికి నపరిహార్యంబగు కలతయున్ను నుత్సాహకరంబైన హేయతాబుద్ధియు నపరిమితమనోవేదనయుం గలుగుచున్నది మరిన్ని మీఁద జెప్పిన క్రమమున లేఖకప్రమాదాదులవల్లం దటస్థములగు దోషంబులం బరిష్కరింపనశక్తులైన పామరజనులట్టి దోషంబుల మహాకవియగు గ్రంథకర్తయందు నారోపించి యుత్తమకవిరచితంబై పండితజనాంగీకార్యంబుగా నుండే యీగ్రంథంబును లాక్షణికకవిప్రణీతగ్రంథములతో జేర్చిసాపేవివేకమూలము దెలుసుకొనజాలక దమంతట దాము పరిహసింపుచు పండితమన్యమానులై కుకవినామముల చే వ్యవహరింపబడెడు జనులకు నీమీఁద దెల్పిన లేఖకప్రమాదాదిజాతదోషంబులే వారి పరిహాసంబునకు నాధారంబులుగా నుంటున్నవిగా నమీఁద దెల్పిన శ్రోతృవాచకతదర్థావబోధకులకు బరితోషంబుం గుకవిజనులకపరితోషంబుం గలుగజేయుటకై యాంధ్రగ్రంథములలో నుత్తమోత్తమంబగు నీయాంధ్ర భాగవతంబు మూలభూతంబగు సంస్కృత భాగవతంబునకు సరిమాచిప

---

* విష్ణుపురాణోక్తంబులగు సత్యభామయుద్ధాదికథాభాగము లిందు దెలుపబడియున్నది దీనిమూలగ్రంథంబగు భాగవతమునందు దెలుపఁబడలేదు

ష్కరించియుంచుగీలామానుషవిగ్రహుండగు శ్రీకృష్ణదేవునియశేషలీలావిశేషంబులనతివిచిత్రచరిత్రంబులతో నవరప్రభృతికంబులుగా దెలిపెడునతిక్షేమకరంబైనదశమస్కంధము మొదలుకొని ముద్రాక్షరములయందుఁ బ్రకాశరుచుటనిఖిలాస్మదీయసుజనానందజనకముగానుండుననిని నిశ్చయించియదేక్రమమున శ్రీకృష్ణపరబ్రహ్మమూర్తియను హంబునదశమాదిగా నవమస్కంధాంతమువరకు ద్వాదశస్కంధములు సంపూర్ణముగా ప్రకాశపరచఁబడమయినది యింయ కాక వేరొకవిశేషంబించుకఁ దెలపబడియున్నదదెట్లన్న వివరింపుచున్నారము.

శ్రీగామానుగ్రహోత్తానర్గళకవిత్వధారానిరాకృతాఖిలకవిజనజేగీయమానపదశయ్యావిఖ్యాతానుపమసాహిత్యుం డగుపోతనామాత్యునిపదలాలిత్యమునుం బ్రాకవైలక్షణ్యమును శబ్దసౌష్ఠవమును దత్తద్ఘట్టోచితానన్యాదృశానవద్యశ్లేకపదాద్యభినివేశచాతుర్యసాహిత్యమునుం దత్తద్వర్ణనసందర్భసముచితానుపమోల్లేఖాను నయనక్షైదుష్యాదులన్ననేకప్రకారంబులననేకమూలగ్రంథములఁదెప్పించి వాటినాద్యంతంబుం బరిశీలించినయెడ నీగ్రంథమునందుగలదశమస్కంధోత్తరభాగమున దెలిపియుండెడురుక్మిణీదేవితోఁ స్వామివిరసోక్తులాడెడుఘట్టము మొదలుకొనితదుపరిగ్రంథభాగవిషయంబులుమీఁద జెప్పినతెరంగున పోతనామాత్యునిపదశయ్యాదిసాజాత్యము నొందక నితరకాండగతపద్యంబులలో నాద్యంతంబులకుఁగలరసభేదంబునుం బోలిరసపుష్టిలేక పరస్పరవిభిన్నంబులుగానుండుటవల్లనిట్టి భేదంబు మహాకవిప్రణీతగ్రంథంబునం గల్గుటకు మూలకారణం బెయ్యదియనియన్వేషింపుచు సందిగ్ధాంతరంగులమై వేఱేకొన్ని మూలగ్రంథములఁ దెప్పించియాయాఘట్టములనుజూడ నందు మేము సందేహించినఘట్టమునందే కొన్ని ప్రతులలో (కాటుక నేరయంగ కన్నీరు వరదలై) అను సీసపద్యము మొదలు శిష్టాంశము పోతనామాత్యప్రణీతము గాదనియు నిన్ని మరికొన్ని ప్రతులనదే స్థలమునందు తదుపరిగ్రంథము వెలిగందల నారయాఖ్యప్రణీతంబనిన్ని వేరేకొన్ని గ్రంథములనా ఘట్టమునందుగల మీఁద దెలిపిన సీసపద్యాంతిమపాదాదియందు అది మొదలు శిష్టగ్రంథభాగమంతయు పోతనామాత్యప్రియశిష్య వెలిగందల నారాయణవిరచితమని తెలిపియుండుటను స్వసందేహనివర్తక ప్రాచీనపండితజనలేఖనానుమోదితాభిప్రాయులమై యదేక్రమమున నది మొదలుకొని యగ్రిమగ్రంథభాగంబున త్యాదరంబుతో సంస్కృత భాగవతానుసారముగం బరిష్కరింపుచు గ్రంథపాఠాదుల నానాదేశాగతగ్రంథంబులవలన బరిష్కరించి పూర్ణంబుగా జేయుచు దశమాది ద్వాదశస్కంధములలోని తరకవిరచితస్కంధములందు నాయాస్కంధాంతిమగద్యయందు దెలియబడునట్లు నేర్పరచి నిఖిలాస్మదీయజనులకు క్షేమంబుగావింపుటకు ముద్రాక్షరములయందనేక ప్రతులుగలుగునట్లు ప్రకాశపరచఁడమైనది.

—— అన్యకవిరచితగ్రంథప్రక్షేపణకారణవివేచనము. ——

మీఁద దెలిపిన క్రమమున మహాకవియగు పోతనామాత్యుండు శ్రీరామప్రసాదంబున భాగవతంబు సమగ్రంబుగా రచియించితనని ర్యాణావసరంబునకు మారుండగు మల్లన* యను మహాకవిని బిలిచియతనితో నిఖిలరహస్యార్థప్రతిపాదకమగు స్వకృతాంధ్రభాగవతంబు సాధనచతుష్టయసంపన్నులగు ముముక్షుజనులకు నధ్యేయంబుగాని యైహికసుఖైకపరులగు పామరజనులకు నధ్యయనార్హంబుగాము గాన నసజ్జనవేద్యంబుగా నొనరింపవలవదని చెప్పినం మనదన్నిర్యాణానంతరకాలంబున దత్తనూజుండగు మల్లన పితృవాక్యపరిపాలనైకాయత్తచిత్తుండయి తద్గ్రంథపఠనార్థజనాన్వేషణంబు సేయుచు నెవ్వరికిం బరిగ్రాహ్యంబుగాని తెరంగున నా గ్రంథంబు నేకసంపుటముగా నేర్పరచియతిరస్యంబున నిజదేవతార్చనాపేటికయందుంచి కృతార్థంమన్యమానమానసుండయియుండెనంతనతం డవసానకాలంబునందనకు సతీర్థ్యుండగు వె॥ నారాయణకవిం బిలిచియతనితో తానురహస్యముగా దేవతార్చనాపేటికయందు గాపాడెడు తన పైతృకధనమునదే క్రమమున కాపాడుమని స్వాభిప్రాయము దెలిపి మృతినొందననంతరకాలంబున నానారాయణకవియట్టి రహస్యంబగు తనపైతృకధనంబెయ్యదియని తెలియంగోరి తదుక్తప్రకారంబున నాదేవతార్చనాపేటిక నాద్యంతంబుం బరిశోధింపనందు నీమహాగ్రంథంబతిజీర్ణంబులయియుండు నుత్తమచైనాంబరాదులచే ననేకప్రకారంబుల బరివేష్టితంబై యతిశైథిల్యమునొంది నానావిధక్రిములచే ననేకఘట్టంబులవిభ్రష్టంబై యుండంగని యపారదుఃఖసాగరమగ్నుండై యుండెనాదినము

* రుక్మాంగదచరిత్రమను నుత్తమకావ్యంబు రచియించిన మహాకవియితఁడె.

నొకరాత్రి యందతనిస్వప్నంబునం బోతనామాత్యుం డేతెంచి యతనితో ముందు దనకుమారుండు గావించిన కార్యంబతిభక్తి జనితాత్యుక్తి ప్రయుక్తావివేకఫలంబుగా నున్నది గాన నిఁక నీవు నీమహాగ్రంథమున నేకప్రతులుగా నేర్పరచి సాకల్యంబుగా భ్రష్టంబులయిన ఘట్టంబులయందు నన్ను ధ్యానింపుచు నవీనముగా రచియించి యా గ్రంథంబంతయు నుత్కృతంబుగా నుండునట్లు ప్రకాశపరచవలయునని యాజ్ఞాపించె నంత నానారాయణకవియు దేప్రకారంబున నత్యంతగురుభక్తిసమన్వితుండయి గుర్వాజ్ఞానుసారముగా నా గ్రంథమునందు సాకల్యంబుగా విభ్రష్టంబులయిన ఘట్టంబుల నవీనముగా రచియించి పూర్ణంబులుగా నొనర్చి తక్కిన గ్రంథభాగమునంతయు లెస్సగా బరిష్కరించి యనేకప్రతు లేర్పడునట్లు లిఖియించి లోకంబున బ్రసిద్ధి నొందింపజేసెఁ గావున *బంచమషష్ఠైకాదశద్వాదశస్కంధములు పోతనామాత్యుని పదశయ్యాదిసాజాత్యము నొందియుండని వేరేకొన్ని పుటములును- వె- నారాయణకవి ప్రభృతులగు పోతనామాత్యశిష్యజన రచితంబులని తెలియదగ్గవి- ఈవిషయమంతయు బమ్మెరపోతనామాత్యుని జన్మకర్మప్రభావాముల దెలిపెడు వచనరూపంబగు ప్రాచీనపండితజనలిఖితగ్రంథంబు రప్పించి యందు దెలిపియుండెడు క్రమముననుసంగ్రహముగా నిందు దెలుపఁబడినది.

—— శ్రీకృష్ణావతారకాలనిర్ణయవిచారఘట్టము. ——

శ్రీమదాశ్రితజనాపన్నివారణైకపరాయణుండగు నాదినారాయణుండు భూభారావతరణార్థంబు బ్రహ్మరుద్రేంద్రాదినిలింపగణంబుచే సంప్రార్థితుండై శ్రీకృష్ణావతారంబు నొంది యఖిలదుష్టజననిగ్రహణ శిష్టజనపరిరక్షణాదికృత్యంబుల నలిపి యమానుషంబులగు ననంతవిచిత్రచరిత్రంబులచే నపరిమేయమహిమను శేషభక్తజనావళికిం దెలిపి మరల బ్రహ్మాదిదేవగణప్రార్థితుండై స్వధామంబగు వైకుంఠధామంబునకరిగె- అట్టి యపరిమేయానన్యాదృశానవద్యగుణగణప్రభావప్రసిద్ధుండగు భగవంతుని యవతారకాలనిర్ణయంబు నన్యానానతిరిక్తంబగునట్లు సాకల్యంబుగా దెలిపెడు భాగవత విష్ణుపురాణహరివంశాది గ్రంథములలో గొన్నిటియందు శ్రీకృష్ణావతారఘట్టంబున తజ్జననక్షత్ర ముందదావిర్భావప్రతిపాదకనిశీథకాలవిశేషమును మాత్రము దెలిపియున్నది మరికొన్ని గ్రంథంబులయందు- మాస- ఋతు-పక్ష-నక్షత్రముహూర్తములు మాత్రము దెలుపబడియున్నవి గాని యట్టియభ్యుదయకాలంబు నిఖిలభక్తజనులత్యంతావశ్యంబనిదానించి తెలుసుకొనుటకు నుపయుక్తంబగునట్లు యుగవర్షాదినిర్ణయంబా యవతారఘట్టంబున గంఠోక్తిగా నెందుం దెలుపబడలేదు- అయినను తదితరఘట్టంబులయందు నాయుగవర్షాదినిర్ణయంబు విజ్ఞైకవేద్యంబగునట్లు వివిధవచనంబులచే సూచితంబై యుండునది మరియన్ని యట్టి సూచితార్థంబు నఖిలభక్తజనగ్రాహ్యంబుగా బోధపరుపనున్నందున నాకృపగ బ్రహ్మమూర్తియే యుగంబున నేవర్షంబున నవతరించెనన్నియు నట్టి కాలంబు గణుతింపనిప్పటికి గతసంవత్సరములెన్నియనిన్ని యమ్మహాత్మ్యుండు భూలోకంబున లీలామానుషవిగ్రహంబు దాల్చియుండిన వర్షంబులెన్నియనిన్ని యూహింపగ గలిగెడు సందేహసముదయంబుచే నఖిలభగవద్భక్తులు సందిగ్ధమానసులగుచున్నారు- కావున నట్టి సందేహసముదయనివృత్తి చేయుటచే నఖిలాస్మదీయజనుల నుల్లసింపజేయందలంచి శ్రీకృష్ణావతారకాలనిర్ణయప్రతిపాదకగ్రంథముల దెలుపబడియుండెడు ప్రమాణవచనాభిప్రాయముల బట్టి సర్వగ్రంథసామరస్యంబు గలుగునట్లు విశదముగా నీక్రింద దెలుపుచున్నాను.

—— శ్రీకృష్ణావతారకాలనిర్ణాయకప్రమాణవచనార్థవిచారము. ——

శ్రీమద్భాగవతంబున దశమస్కంధంబునం గల తృతీయాధ్యాయమునందు దెలుపబడియుండెడు శ్రీకృష్ణమూర్త్యావిర్భావకాల ప్రతిపాదకప్రమాణవచనములు,

శ్లో॥౧॥ అథసర్వగుణోపేతః కాలః పరమశోభనః। యర్హ్యేవాజనజన్మర్క్షం శాన్తర్క్షగ్రహతారకమ్॥

౨॥ మందంమందం జలధరా జగర్జురనుసాగరమ్। నిశీథే తమ ఉద్భూతే జాయమానే జనార్దనే॥

ఈశ్లోకద్వయమునందు ప్రథమశ్లోకమునంగల- అజనజన్మర్క్షం- అనుటచేత రోహిణీనక్షత్రమనియు- రెండవ శ్లోకమునందుంగల- నిశీథే తమ ఉద్భూతే అనెడుపదములచేత చీకటితో జేరియుండెడు నిశీథకాలమనియు - తెలియబడుచున్నది.

---

* పంచమస్కంధము- గంగనకవిచే రచియింపంబడె షష్ఠస్కంధంబు సింగనకవిచే రచియింపఁబడె.

ఈమీఁదజెప్పిన-రోహిణీనక్షత్ర-నిశీథకాలములుగాక తక్కిన యుగ-వర్ష ఋతు-మాస-పక్ష-తిథులు మొదలయినవియేవియు భాగవతంబుననుండు నాయవతారఘట్టంబున దెలుపబడియుండలేదు.

హరివంశమునందు పూర్వభాగములోఁగల-౫౨-అధ్యాయమునందునుండే ప్రమాణవచనములు.

—— యోగమాయాం ప్రతి విష్ణూక్తిః. ——

శ్లో॥ ౨౬॥ తతోహం సంభవిష్యామి దేవకీజఠరే శుభే। గర్భే త్వయా యశోదాయా గంతవ్యం విలంబితమ్॥

౨౭॥ ప్రావృట్కాలే చ నభసి కృష్ణాష్టమ్యామహం నిశి। ఉత్పత్స్యామి నవమ్యాం చ ప్రసూతిం త్వమవాప్స్యసి॥

ఈ శ్లోకద్వయమునందుగల ప్రావృట్కాలే అనుటవలన వర్షర్తువనియు నభసి అనుటచే శ్రావణ మాసమనియు కృష్ణాష్టమ్యాం నిశి అనుటవల్ల కృష్ణపక్షాష్టమిలో రాత్రిపూటయనియు తెలియబడుచున్నది మఱియు నవమ్యాంచ ప్రసూతిం త్వమవాప్స్యసి అను వాక్యార్థమునున్న వక్ష్యమాణహరివంశగ్రంథోదాహృత ప్రమాణవచనస్థమగు (యామేవ రజనీం కృష్ణో జజ్ఞే వృష్ణికులే ప్రభుః। తామేవ రజనీం కన్యాం యశోదా దేవ్యజాయత॥) అను వచనార్థమునున్న సమరసపెట్టి యాలోచింపగా నవమీవిద్ధయగు అష్టమి శ్రీకృష్ణజననతిథియనియు తెలియబడుచున్నది.

తస్మిన్నేవాధ్యాయే.

యోగనిద్రాం ప్రతి శ్రీమన్నారాయణోక్తిః.

శ్లో॥ ౪౨॥ అర్ధరాత్రే కరిష్యామి గర్భమోక్షం యథాసుఖమ్। అష్టమస్య తు మాసస్య జాతా వా వాంతతస్సమమ్॥

౪౩॥ అహం యశోదాం యాస్యామి త్వం దేవీం యాహి దేవకీమ్। ఆవయోర్గర్భ సంత్యాసే కంసో గచ్ఛతి మూఢతామ్॥

అధ్యాయే-౫౩-

శ్లో॥ ౪౪॥ యస్మిన్నహని దేవేశం గర్భే చాధత్త దేవకీ। యశోదాపి సమానర్తు గర్భం తదహరేవహి॥

౪౫॥ విష్ణోశ్శరీరజాం నిద్రాం విష్ణోర్నిర్దేశకారిణీమ్। గర్భకాలేత్వసంపూర్ణే హ్యష్టమే మాసి తే స్త్రియౌ॥

౪౬॥ దేవకీ చ యశోదా చ సుషువాతే సమం తదా। యామేవ రజనీం కృష్ణో జజ్ఞే వృష్ణికులే ప్రభుః॥

౪౭॥ తామేవ రజనీం కన్యాం యశోదా దేవ్యజాయత। అ ... ... సే కృష్ణపక్షే ... ॥

౪౮॥ రోహిణ్యామర్ధరాత్రే చ సుధాంశావుదయోన్ముఖే। దేవక్యజనయద్విష్ణుం యశోదా తాం తు కన్యకామ్॥

౪౯॥ ముహూర్తేభిజితి ప్రాప్తే హ్యర్ధరాత్రే సుఖావహే॥

తస్మిన్నేవాధ్యాయే.

శ్లో॥ ౫౦॥ వసుదేవస్తతో గత్వా దేవకీగర్భవేశ్మని। దదర్శ దేవదేవేశం తాత్రా జాతమధోక్షజమ్॥

౫౧॥ శయానమాంబుజేపత్రే వటపత్రే యథా పురా। ప్రాచీశిరసం దేవం పశ్చిమన్యస్తపాదకమ్॥

ఈ వచనార్థపర్యాలోచనసౌకర్యముగా జేయుటవలన భాగవతవిష్ణుపురాణప్రతిపాదితమాస ఋతు పక్ష నక్షత్ర తిథి రాత్ర్యాదులుమాత్రమే కాక జననముహూర్తము అభిజిత్తనియు దేవకీయశోదలగర్భంబున నేకరాత్రియందే శ్రీకృష్ణయోగమాయలుద్భవించినారనియు అట్టియుద్భవకాలము అసంపూర్ణమగు నష్టమమాసముగానుండెననియు అట్లసంపూర్ణకాలంబున జనియించినందుననే శ్రీకృష్ణమూర్తి యుతనిజననోత్తరకాలంబున లోఁపలనాఁడుక ప్రకారము పద్మపత్రముల నుంచబడియుండెననియు అత్తరి సూతికాగృహంబున దేజరిల్లెడు నా శ్రీకృష్ణుండు ప్రాగ్దిశ్శిరస్కుండును పశ్చిమదిగ్విన్యస్తపాదయుగళుండునై యుండెననియు మొదలగు విశేషార్థంబులు దెలియఁబడుచున్నవి.

శ్రీమద్భాగవతైకాదశస్కంధంబునంగల షష్ఠాధ్యాయమునందే శ్రీకృష్ణమూర్తిజీవితకాలనిర్ణాయక ప్రమాణవచనము,

శ్రీకృష్ణం ప్రతి-బ్రహ్మాదిదేవోక్తిః.

శ్లో॥ ౨౫॥ యదువంశేవతీర్ణస్య భవతః పురుషోత్తమ। శరచ్ఛతం వ్యతీయాయ పంచవింశాధికం విభో॥

ఈ వచనమునందునుండు భవతః- పంచవింశాధికం-శరచ్ఛతం-వ్యతీయాయ- అనుపదములచేత-బ్రహ్మాదిదేవతలు

శ్రీకృష్ణుని వైకుంఠమునకు రమ్మని పిలువవచ్చిన కాలమునందు నమ్మహాపురుషునికి జనన ప్రభృతి గతసంవత్సరములు ౧౨౫-అని తెలియబడుచున్నవి-శ్రీమద్విష్ణుపురాణమునందున్ను దేక్రమమున జెప్పఁబడియున్నది-అదెట్లన్నను.

విష్ణుపురాణము-అంశము-౫-అధ్యాయము-౩౭.

శ్రీకృష్ణంప్రతి-ఇంద్ర ప్రేషితదేవదూతోక్తిః.

శ్లో॥వస్వశ్విమరుదాదిత్యరుద్రసాధ్యాదిభిస్సహ।విజ్ఞాపయతిశక్రస్త్వాంతదిదం శ్రూయతాం ప్రభో॥
దుర్వృత్తానిహతాదైత్యాభువోభారోవతారితః।త్వయాసనాథాస్త్రిదశాభవంతు త్రిదివేపునః॥
పంచవింశత్యుత్తరకంశతంతుశరదాంగతమ్।ఇదానీంగమ్యతాంస్వర్గోభవతోయదిరోచతే॥

ఈవచనములయందు దెలపబడిన-పంచవింశత్యుత్తరకంశతంతుశరదాంగతం-అనెడువాక్యముచేత ౧౨౫ సంవత్సరములుజరిగినవియని తెలియబడుచున్నది-హరివంశాదిగ్రంథములయందున్ను దేక్రమమున దెలపబడియున్నది-గ్రంథవిస్తరభీతిచేత నాగ్రంథస్థప్రమాణవచనములనిచ్చట ప్రకాశపరచలేము.

శ్రీమద్భాగవతైకాదశస్కంధమునంగల సప్తమాధ్యాయములోనుండు-శ్రీకృష్ణమూర్తినిర్యాణకాల ప్రతిపాదక ప్రమాణవచనములు.

శ్లో॥౨॥ఉత్తరార్థమారభ్య॥సముద్రస్సప్తమేహ్న్యేతాంపురీమాప్లావయిష్యతి॥౩॥యర్హ్యేవాయంమయాత్యక్తో లోకోయంనష్టమంగళః।భవిష్యత్యచిరాత్సాధోకలినాపినిరాకృతః॥౪॥

ఈప్రమాణవచనార్థపర్యాలోచనవల్ల దెలియబడినదేమన్నను-బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణమూర్తిని వైకుంఠమునకు రమ్మని విన్నపించి వారివారిలోకములకుబోయినతోడుతోనే శ్రీకృష్ణుండు-ఉద్ధవునితో ఈద్వారకాపట్టణము-నేటికి నేడవదివసమునందు సముద్రునిచే నావరింపబడుచున్నదనిన్ని నేనుభూలోకమును వదలగానే కలి-ప్రవేశింపుచున్నదనిన్ని అట్టికాలము అతిత్వరగానే సంభవింపుచున్నదనిన్ని చెప్పినందున-శ్రీకృష్ణనిర్యాణకాలము కలియుగప్రవేశదినమునందనిన్ని అట్టికలియుగాదిదివసమునకు నవ్యవహితపూర్వమాసంబుననే బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణాహ్వానము సేయవచ్చిరనిన్ని సూచనగా దెలియబడుచున్నది-యీయర్థము విష్ణుపురాణమునందుస్పష్టముగా దెలుపబడియున్నది అదెట్లన్నను.

విష్ణు-అంశము-౪-అధ్యా-౨౪.

శ్లో॥యస్మిన్‌కృష్ణోదివంయాతస్తస్మిన్నేవతదాహని। ప్రతిపన్నంకలియుగంతస్యసంఖ్యాంనిబోధత॥

ఈవచనార్థపర్యాలోచనవల్ల-శ్రీకృష్ణనిర్యాణదివసమునందేయీభూలోకమునందు-కలిప్రవేశమాయెనని స్పష్టముగా దెలియబడుచున్నది-గానమీద దెలుపబడిన భాగవతవచనసూచితార్థమునకు సామరస్యము లెస్సగాగలుగుచున్నదని తెలియతగ్గది.

బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణాహ్వానమునందు దెలియజేసిన (౧౨౫) సంవత్సరములు దైవసంవత్సరములని చెప్పెడుదురాక్షేపపరిహారవిచారము.

విష్ణుపురాణం-అంశం-౫.అధ్యాయము-౨౩.

శ్రీకృష్ణంప్రతిముచికుందోక్తిః.

శ్లో॥ముచికుందశ్చతత్రాసౌవృద్ధగార్గ్యవచస్స్మరన్।సంస్మృత్యప్రణిపత్యైనంపరంసర్వేశ్వరంహరిమ్॥
ప్రాహజాతోభవాన్విష్ణోరంశస్త్వంపరమేశ్వర।పురాగర్గేణకథితమష్టావింశత్తమేయుగే॥
ద్వాపరాంతేహరేర్జన్మయదువంశేభవిష్యతి॥

ఈవచనార్థపర్యాలోచనవలన శ్రీకృష్ణావతారము జగత్సృష్టిమొదలుకొని జరిగేయిరువైయెనిమిదోమహాయుగమునందు*తటస్థించెడు ద్వాపరయుగమునంతిమభాగములో-యదువంశమునందు శ్రీకృష్ణమూర్తియవతరించబోవుచున్నాడ

---

* కృతాదియుగచతుష్టయము-ఒకమహాయుగమనబడుచున్నదిగాననొక మహాయుగమునకృతాదినాల్గుయుగములు తటస్థములగుచున్నవి.

జ్ఞాల్లి వృద్ధగార్గ్యులు చెప్పినట్లు ముచికుందమహారాజు శ్రీకృష్ణమూర్తితో విన్నపము చేసుకొన్నాడని తెలుపబడినందున-ముం దునుదాహరించిన ప్రమాణవచనములలో శ్రీకృష్ణమూర్తితో బ్రహ్మాదిదేవతలు దెలిపినసంవత్సరపరిగణనము-ఐహికవ్య వహారోపయుక్తశాస్త్ర ప్రభవాదిసంవత్సరములే కాని ఆముష్మికలోకవ్యవహార్యములైన దైవసంవత్సరములు కావు- గాన మీద జెప్పినముచికుందోక్తిననుసరించియున్నవై యెనిమిదవమహాయుగమునందు తటస్థించిన ద్వాపరయుగంబే కలియుగమునకున వ్యవహితపూర్వముగానుండే ద్వాపరయుగమే కాని వేరొక ద్వాపరయుగముగా నేరదు-అదెట్లన్నను.

సూర్యసిద్ధాంతము-అధ్యాయము-౧.

శ్లో॥ఆయుషోర్ధంగతంతస్య శేషాత్కల్పోయమాదిమః॥కల్పాదస్మాచ్చమనవష్షడ్వ్యతీతాస్ససంధయః॥

అష్టావింశయుగాస్సాద్యాగతమేకం కృతంయుగమ్। అతఃకాలం ప్రసంఖ్యాయసంఖ్యామేకత్రపిండయేత్॥

ఈవచనములయందు దెలిపిన-అష్టావింశయుగాస్సాద్యాత్-అనుటవలననిదియున్నవై యెనిమిదవమహాయుగమని తెలి యనాయెను ఇచ్చటయుగశబ్దము వ్యాఖ్యాతృభిప్రాయానుసారముగా మహాయుగపరమని తెలియదగ్గది-అదియుకానివత్త మందు-ఈవచనములలోనే-యాతమేతత్కృతంయుగం-అనువచనమువలనకృతయుగానికి అష్టావింశమహాయుగాం తఃపాతిత్వము ఘటించకపోవునని- కాగా-అదేక్రమమునకిందటజరిగినకృతయుగము మొదలుకొని యిప్పుడు జరిగేకలియు గపర్యంతముగలయుగచతుష్టయమున్నుయిరువైయెనిమిదవమహాయుగమునచేరినది గానముందు విష్ణుపురాణోదాహృ తమగు ద్వాపరాంతేమహాభాగ్యయదువంశేభవిష్యతి-అనువచనము వల్లదెలిపినయుగము ఈకలియుగావ్యవహిత పూర్వ యుగమగుద్వాపరయుగమేయనుట సూర్యసిద్ధాంతాదినిఖిలసిద్ధాంతగ్రంథప్రతిపాదితసిద్ధాంతముతోనత్యంత సామ రస్యమునొందియున్నది-గానమీద దెలిపినసంవత్సరనిర్ణయము దైవసంవత్సరపరమని - కుశంకలుసేయుపురుషులపలుకు లకెంతమాత్రమున్నవకాశముగలుగనేరదు-యిదియునుంగాక మీదనుదాహరించిన గర్గవాక్యానుస్మృతశ్రీకృష్ణజనన కాలనిర్ణయవిషయము-శ్రీమద్భాగవతమునందున్ను సూచనగా దెలపబడియున్నది-అదెట్లన్నను.

భాగవతం-దశమం-అధ్యాయం-౫౧.

శ్లో॥౪౪॥ఇత్యుక్తస్తంప్రణమ్యాహ ముచికుందో ముదాన్వితః।జ్ఞాత్వా నారాయణం దేవం గర్గవాక్యమనుస్మరన్॥

ఇచ్చట గర్గవాక్యమనుస్మరన్ అనుదానికి భాగవతవ్యాఖ్యానకర్తలై సర్వజ్ఞులుగానుండిన శ్రీధరాచార్యులవారు అష్టావింశతితమే మహాయుగే యదువంశేభగవానవతరిష్యతీతి గార్గ్యవాక్యమనుస్మరన్నిత్యర్థః-)అని చెప్పియున్నారున్ను రిన్ని ఆంధ్రభాగవతకర్తయగు-బమ్మెరపోతనయున్ను దశమస్కంధపూర్వభాగములో ముచికుంద పూర్వకథాభివర్ణన ము-అనుష్టుమునందునంతిమవచనాంతములో (హరికిముచికుందుండునమస్కరించి నారాయణదేవుడగుట నెఱింగి యిరువదియెనిమిదవ మహాయుగంబునందు నారాయణుండవతరించునని మున్ను గర్గుండు సెప్పుటదలంచి) అని వ్యా ఖ్యాతృభిప్రాయానుసారముగానె తెలిపియున్నారు గాన అష్టావింశమహాయుగాంతఃపతితంబగు ద్వాపరయుగంబే కలి యుగావ్యవహితపూర్వవృత్తియుగమేయని యతిదృఢముగానఖిలజనులకుం దెలుపుటయందత్యంతానందంబు నొందుచు న్నాము-కాగా శ్రీమద్భాగవతవిష్ణుపురాణహరివంశాదిశిష్టజనాంగీకార్యంబులగు గ్రంథంబులసాకల్యముగా సంప్రదా యార్థమునకుబారబాటురానట్లుపరిశీలించినయెడ నఖిలసుదేహములకున్ సామరస్యంబతిశ్లాఘ్యతమంబుగాగలుగుననుటయం దేమియున్ సందేహము లేదు గాన నఖిలచరాచరపోషకులైనట్టియు త్రిదివస్థుడగు భగవంతునియవతారాదికృత్యములగురించి కమతప్రవిష్టులగుకజనులు సేసెడుకుస్సితాక్షేపములంతయు నసంప్రదాయార్థీతాపరిపూర్ణగ్రంథార్థ పరిజ్ఞాన ప్రయుక్తావివేకమూలకమని దృఢముగా నమ్ముచున్నాము

నిష్కృష్టాభిప్రాయవివేచన.

మీద దెలిపినక్రమమున-భాగవతవిష్ణుపురాణహరివంశాదిగ్రంథప్రతిపాదితప్రమాణవచనార్థపర్యాలోచనచే గలిగెడునిష్కృష్టాభిప్రాయంబఖిలజనులకుంగరతలామలకముగా దెలియబడేలాగుననీదిగువవివరింపుచున్నాము.

ద్వాపరయుగపరిమితసంవత్సరములగు ౮౬౪౦౦౦లలో ౮౬౩౮౭౪ సంవత్సరములున్ను ౪ నెలలున్ను ౨౧దివ సమున్నగతమైయుండుకాలంబునదటస్థించియుండినప్రభానుసంవత్సరశ్రావణబహుళంబున-నవమీవిద్ధాష్టమియందు

రాత్రిని నిశీధకాలంబున వృషభలగ్నములో సంభవించిన సర్వోత్తమమగు నభిజిన్ముహూర్తంబున - శ్రీమదాదినారాయణ
పరబ్రహ్మమూర్తి - లీలాగృహీతశరీరుండై దేవకీదేవిగర్భంబున నుదయించె - నట్టియుదయకాలంబున ప్రాగ్దిఙ్నియమితశిర
స్కుండును - పశ్చిమదిగ్విన్యస్తపాదయుగళుండును - చతుర్బాహుండును - శంఖచక్రాద్యాయుధధరుండును - అధిక తేజః
పుంజదీపితసూతికాగృహుండును గాపద్మపత్రంబుల శయనించి తేజరిల్లుచుండె - నమ్మహాత్ముండావిర్భావము నొందిన ప్రమా
ద దెలిపియుండెడు స్వభానుసంవత్సర శ్రావణబహుళాష్టమి మొదలుకొని లీలామానుషవిగ్రహంబు దాల్చి భూలోకం
బున నుండిన సంవత్సరంబులు ౧౨౫ న్ను నెలలు ౭ న్ను దినములు ౮ గానుంటున్నవి - అప్పురుషోత్తముండు మానుష విగ్ర
హంబు వదలి వైకుంఠనగరంబు ప్రవేశించిన కాలంబు కలియుగాదిమసంవత్సరమగు ప్రమాదిసంవత్సర చైత్రశుద్ధ
ప్రతిపద్భృగువాసరంబుగా నుంటున్నది. అట్టి జగదీశ్వరుని నిర్యాణానంతరము గతసంవత్సరముల పరిమితి - ౪౯౫౦ గానుం
టున్నవి - శ్రీకృష్ణమూర్త్యావిర్భావదినమునందే నవమీఘటికలలో యశోదాదేవిగర్భంబున యోగమాయ జనించెను గాన
యోగమాయ శ్రీకృష్ణానుజన్మ యని తెలియదగ్గది.

ఇదియునుంగాక నిఖిలాస్మదీయజనులకు నిత్యశ్రేయములు గలుగజేసెడు సద్విద్యాభివృద్ధినొందుటకు ముఖ్యసాధనంబు
లుగా నుండే సద్గ్రంథపరిష్కరణ - తత్ప్రకాశనాదిసత్క్రియలయందు బ్రవర్తించియుండెడు నస్మత్స్వజాతీయులగు జనుల
చే నత్యంతపరిశ్రమంబున సంబరిష్కరింపబడెడు నస్మద్గ్రంథముల బఠించుటవలన గలిగెడు నానందంబు ననుభవించెడు సత్పు
రుషులు కృతజ్ఞులయి యీక్రమమున నస్మదీయసద్గ్రంథంబుల భివృద్ధినొందుటకత్యంతసహాయంబు చేసుటయందపరిమితా
సక్తినొందియుండవలెనని నిఖిలసజ్జనసద్విద్యావైదుష్యాభివర్ధనైకపరాయణుండగు నారాయణుని నిరంతరంబుం బ్రా
ర్థింపుచున్నాము, ...

సంపూర్ణము.

శ్రీమదాంధ్ర భాగవతపఠనప్రారంభమునకుముందు ప్రతిదినంబును చదువవలసిన ప్రార్థనా ప్రతిపాదక పద్యములయనుక్రమణిక.

శ్రీసరస్వతీదేవీ ప్రార్థన.

ఉ॥ క్షోణితలంబునన్నుదురుసోఁకఁగ మ్రొక్కి నుతింతు సైకత। శ్రోణికిఁ జంచరీకచయసుందరవేణికి రక్షితామర। శ్రేణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్। వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్॥) శా॥ తల్లీ నిన్నుఁ దలంచి పుస్తకము చేతంబూనితిన్ నీవు నా। యుల్లంబందుననిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో। భిల్లంబల్కుము నా। దువాకన్ నను సంప్రీతిన్ జగన్మోహినీ। ఫుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందుబింబాననా॥

శ్రీమద్భాగవతగ్రంథప్రణేతయగు-వ్యాసమహర్షి ప్రార్థన.

ఉ॥ ప్రాంశుపయోదనీలతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం। గాంశుసటాచ్ఛటాభరణు నాగమపుంజపదార్థతత్త్వని। స్సంశయకారు కృష్ణమృగచర్మకృతాంబరు కృత్యుఁ భారతీ। వంశవివర్ధనుం ద్రిదశవందితుఁ సాత్యవతేయుఁ గొల్చెదన్॥

భాగవతార్థోపదేష్టయగు- శుకమహర్షి ప్రార్థన.

మ॥ జమ్ముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై సన్న్యాసియై యొంటిబో। వను హా పుత్త్రా కుమార యనుచున్ వ్యాసుండు చీరంగ వృ। క్షములుం దన్మయతం బ్రతిధ్వనులు చక్కం జేసియున్నట్టి నా। తమయున్ మ్రొక్కెద బాదరాయణి దపోధన్యాగ్రణిన్ ధీమణిన్॥

శ్రీమద్భాగవత ప్రార్థన.

గీ॥ వేదకల్పవృక్షవిగళితమై శుక। ముఖసుధాద్రవమున మొనసియున్న। భాగవతపురాణఫలరసాస్వాదన। పదవి గనుఁడు రసికభావవిదులు॥) మ॥ లలితస్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం। జులతాశోభితమున్ సువర్ణసుమనస్సుజ్ఞేయమున్ సుందరో। జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబునై। వెలయున్ భాగవతాఖ్యకల్పతరువుర్విన్ సద్ద్విజశ్రేయమై॥) క॥ నిగమములు వేయుఁ జదివిన। సుగమంబులు గావు భక్తిసుభగత్వంబుల్। సుగమంబు భాగవతమను। నిగమంబు పఠింపు ముక్తినివసనము బుధా॥) గీ॥ అతిరహస్యమైన హరిజన్మకథనంబు। మనుజుఁ డెవ్వఁడేని మాపురేపు। చాలభక్తితోడఁ జదువు దా సంసార। దుఃఖరాశిబాసి తొలఁగిపోవు॥

శ్రీభాగవతగ్రంథప్రతిపాద్య శ్రీకృష్ణమూర్తి ప్రార్థన.

మ॥ కరుణాదారుణలోచనద్వయి కృపాకారేయమై యొప్పసా। కరకన్యాసుచకుంభపాళిబులకల్ గన్పట్టమానింద్రహృ। త్సరసీజంబులు సంచలింప మురళీసంజాతగీతామృత। స్ఫురణన్ రాల్గరఁగంగఁ జేయు హరికైశోరంబు భావించెదన్॥

చ॥ జలనిధికన్యకాఘనకుచస్థలిపచ్చలతాళి గోపికా। విలసితహారమధ్యమణి విశ్వజగద్వలయప్రకాశకో। జ్జ్వలమహనీయరత్న మసివారితకాళియభోగిభోగమం। డలగిరివజ్రమై వెలయు నందతనూజు భజింతు నామదిన్॥

గ్రంథనాయకుండగు- శ్రీరామమూర్తియొక్క ప్రార్థన.

క॥ శ్రీకంఠచాపఖండన। పాకారిప్రముఖవినుతభండనవిలస। త్కాకుత్స్థవంశమండన। రాకేందుయశోవిశాల రామనృపాలా॥

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర భాగవతంబునందుగల కథానుక్రమసూచిక.

విషయసంఖ్య. పుటసంఖ్య.

విషయసంఖ్య. పుటసంఖ్య.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రభాగవతపరిష్కరణప్రకారప్రకాశపీఠిక.



శ్రీమదశేషభువననిర్మాణరక్షణనిబర్హణప్రవణకర్మాలంకర్మీణాపరిమేయచాతురీమహిమానువర్ణనకృతార్థంమన్యమానసనకసనందనాదిపరమభాగవతజనతోషణాయమానాగణ్యవరేణ్యగుణగణపరాయణాది నారాయణాంశసంభూతుండగు వ్యాసుండు నిఖిలలోకులకు ధర్మాదిపురుషార్థచతుష్టయసిద్ధిం గలుగఁజేయుటకై రచియించిన భాగవతంబను మహాపురాణంబు నాంధ్రభాషయందు గద్యపద్యాత్మకముగా నొనర్చిన పరమభాగవతుండగు బమ్మెరపోతనామాత్యుని జన్మకర్మప్రభావాద్యభివర్ణనము నిఖిలసుజనోల్లాసజనకంబుగా నుండునని తలంచి యీ దిగువను సంగ్రహముగా వివరింపుచున్నారము.

శ్రీమదాంధ్రభాగవతప్రణేతయగు బమ్మెరపోతనామాత్యుని జన్మకర్మప్రభావాద్యభివర్ణనము.

శాలివాహనశకవత్సరంబులు ౧౩౦౦ గల కాలంబు గతంబైయుండు సమయంబున భగవద్భక్తులకు నత్యంతోపకారంబు గావించుటకు వ్యాసావతారంబని పొగడొందదగిన సుగుణగరిష్ఠుండగు పోతనామాత్యుండు బమ్మెరవంశప్రసూతుండగు కేసనమంత్రికి లక్కమాంబకు జనియించె. నమ్మహాత్ముండు బాల్యముననె గోసంరక్షణార్థము గొప్పగ్రామంబగు నేకశిలానగరమునకు సన్నికృష్టవర్తియగు గ్రామంబున సంచరించుచు సమయంబున నచ్చట నెల్లప్పుడు పూర్వజన్మసుకృతపరిపాకవశమున నిదానందయోగీంద్రుండను నొక ఋషివర్యుం డతనికి ప్రత్యక్షంబయ్యె. అంత నా పోతనామాత్యుం డమ్మహాత్ముని గాంచి యతనిచే తత్త్వజ్ఞానియత్యంతభక్తియుక్తులచే నవనతశిరస్కుండై యభివందనంబొనర్చి శరణుజొచ్చితినని యుకొనగా నా యోగి సంతుష్టుండై నా పోతనామాత్యుని యందు వ్యాజరహితకరుణనుంచి శ్రీరామమంత్రరాజంబును గ్రహించి తదనుష్ఠానక్రమంబశేషంబుం దెలిపి కృతార్థుంగాఁ జేసి [illegible] అంత నా పోతనామాత్యుం డత్యంతనియమనిష్ఠాగరిష్ఠుండై యుపవాసనియమనిరాహారుండై [illegible] పుత్రమిత్రకళత్రక్షేత్రధనదాసదాసీగృహాదివిత్తాద్యాసక్తిరహితుండై నిస్సంగసహితుండై [illegible] సుస్థిరముగ భగవద్గుణానుగ్రహమునకు [illegible] చేగ్రహముగా వృద్ధినొందిన [illegible] ఋషివర్యునిం బోలి [illegible] యుండె. అంత [illegible] మహాత్మునికి శ్రీరామప్రసాదమున [illegible] విద్వాంసులు [illegible] తత్త్వాలప్రసక్తులుగా నుండె. [illegible] శ్రీమద్భాగవతంబాంధ్రభాషయందు గద్యపద్యాత్మకంబుగా రచియింప [illegible] లోకహితార్థము [illegible] ప్రార్థించ బోతనామాత్యుఁ [illegible] ప్రార్థన చేబట్టి [illegible] శ్రీరామప్రసాదంబుగో [illegible] మహాత్ముని [illegible] పరాగ [illegible] కాలంబు [illegible] శ్రీరామమంత్రానుష్ఠానము [illegible] సమయంబున [illegible] యీ కావ్యంబు నెరవేరుటకు శ్రీరాముని [illegible] ప్రార్థింపన [illegible] శ్రీరామభద్రుడు [illegible] ప్రత్యక్షుడై మహదాంధ్రభాషయందు జేయుము [illegible] శ్రీభాగవతగ్రంథంబు [illegible] గ్రంథంబుగా నెరవేర్చి నిమ్ము [illegible] తత్స్థానంబునుండె. అంత నా పోతనామాత్యుండు [illegible] శిలానగరమున [illegible] శ్రీరామమూర్తి [illegible] గ్రంథంబు నాంధ్రభాగవతంబును గ్రంథముగా రచియించినట్లు ప్రసిద్ధియుండె.

——— శ్రీ ఆంధ్రభాగవత[illegible]ము ———

మీరు చెప్పిన పోతనామాత్యుని చేత రచితంబగు నాంధ్రభాగవతంబు [illegible] సహస్ర [illegible] గ్రంథంబుగా [illegible] యున్నదని యీ మీరు చెప్పిన క్రమమునను [illegible] గ్రంథము [illegible] గ్రంథసంఖ్య [illegible] బ్రాహ్మణ [illegible] పురాణంబులలో [illegible] భాగవతంబు [illegible]

హాస్యార్థప్రతిపాదకపరమగు వేదాంతప్రతిపాద్యభగవద్గుణగణాపాదకంబగు నుత్తమగ్రంథంబై యందుననట్టిగూఢంబైన గ్రంథార్థంబు దేటపడునట్లు వ్యాఖ్యానరూపముగా నభివర్ణించుటవల్లనున్ను భగవద్గుణవర్ణనావిస్తారంబు సంస్కృతభాగవతప్రతిపాదితక్రమముననభివర్ణించి స్వకీయభగవద్భక్త్యతిశయంబును స్వాంతవృత్తివిశ్వాసిద్యాచాతురీసంప్రాప్తనిరంకుశస్వాతంత్ర్యంబును సకలవిద్వజ్జనంబులకుం దెలుపుటకుగాను భగవద్గుణాదులను విశేషముగా వర్ణించుట వల్లనున్ను భాగవతగ్రంథప్రతిపాదితంబులుగాక విశిష్టశిష్టజనాంగీకార్యంబులగు విష్ణుపురాణహరివంశాదిగ్రంథములయందు ప్రతిపాదితంబులగు కథాశేషంబుల దెలుపుటవల్లనున్ను * ఈమీఁద జెప్పిన హేతుత్రయంబువలన నాంధ్రభాగవతంబునందు సరాసరియష్టసహస్రగ్రంథసంఖ్య యధికమై యున్నదిగాన సంరక్షితసకలార్థంబులుగలధనికునికి నధికార్థంబు చేకూరుటచే నతని సంపద యతిశ్లాఘ్యంబుగా నుండుచందంబున సంస్కృతభాగవతగ్రంథప్రతిపాదితార్థానిరుద్ధభగవద్గుణవర్ణనాదులం గలయీగ్రంథంబతిశ్లాఘ్యంబుగా సకలవిద్వజ్జనంబులచేతం గీరింపబడనగినది గానున్నయది యిదియునుంగాక భారతరామాయణవిష్ణుపురాణస్కాందాద్యుత్తమగ్రంథములనాంధ్రంబుగ గద్యపద్యాత్మకముగా రచియించిన నన్నయభట్టతిక్కనసోమయాజి భాస్కరకవి ప్రభృతులగు మహాకవులా యా గ్రంథస్థితకథాంశానుక్రమణికను మాత్రము వదలక దమకుఁదోఁచినట్లు గ్రంథరచనగావించినందున సపాదలక్షగ్రంథపరిమితంబగు మహాభారతంబాంధ్రంబున సరాసరి పంచాశత్సహస్రసంఖ్యాకగ్రంథవిస్తృతమై యున్నది యిరువదినాలుగువేలగ్రంథపరిమితంబైన షట్కాండసముదయంబుగల శ్రీమద్రామాయణము నాంధ్రమునందు జెప్పినతెఱఁగున భాస్కరకవి పంచదశసహస్రగ్రంథవిస్తృతముగా నొనర్చె నిట్లు మూలగ్రంథార్థంబతిసంగ్రహంబు చేసి స్వేచ్ఛ ననుసరించి గ్రంథములరచియించుటవలన వ్యాసవాల్మీకాదిమహర్షులయథోక్తార్థంబు సమగ్రంబుగా దెలుపబడక కేవలకథాంశానుక్రమవర్ణనపరములుగా నుండుటవల్ల బుషిప్రోక్తసంస్కృతగ్రంథంబులవలెనత్యాదరణీయంబులుగా నేరవుగావున పూర్వోక్తక్రమంబున నీభాగవతంబు వ్యాసప్రోక్తభాగవతగ్రంథార్థంబునకీషన్మాత్రంబైనం బొరబాటులేకనుండుటయు మాత్రమే కాక నాయా సందర్భానుసారముగా హరిగుణవర్ణనాధిక్యము గలిగియుండుటవల్ల సమగ్రభగవద్గుణప్రతిపాదకగ్రంథమై యున్నందున వల్ల భగవద్వ్యాసప్రణీతభాగవతంబువలె పోతనామాత్యవిరచితంబగు నీయాంధ్రభాగవతంబు పఠియింపఁబడెనేని నిఖిలజనులకు నైహికాముష్మికఫలప్రదంబగుననినిశ్చయించి చెప్పుటకు నేమియు సందేహంబు లేదని యఖిలజనులకతిస్పష్టంబుగా దెల్పఁబడియు నత్యంతానందంబు నొందుచున్నారము.

—— ఆంధ్రభాగవతపరిష్కరణపద్ధతి. ——

ఈమీఁద దెలిపిన తెఱంగున నతిశ్లాఘ్యంబగు నీయాంధ్రభాగవతంబఖిలజనగ్రాహ్యంబగుటం జేసి పండితాపండితజనులకు సాధారణంబుగా నీగ్రంథంబు పఠనపాఠనశ్రవణాద్యర్హమై యంతట వ్యాపించియుంటున్నదిగాన నిందు లేఖకప్రమాదాదులవలన బహువిధములగు తప్పులున్న చందంబున నక్షరవ్యత్యాసములచేతనున్ను విరుద్ధయతి గణప్రాససంధ్యాగమరేఫావిసమావేశముచేతనున్ను వ్యత్యస్తశబ్దప్రయోగములచేతనున్ను గ్రంథపాతములచేతనున్ను ప్రక్షిప్తగ్రంథగ్రథనముచేతనున్ను మెండుగా నిండియుండుటవల్ల శ్రోతృవాచకార్థావబోధకులకు నదీయవిషయంబులంతయు సందేహసముదయగ్రస్తంబులుగా నుంటున్నవిగాన మీఁద జెప్పినమూఁడు తెఱంగులవారికి నపరిహార్యంబగు కలతయున్నను త్సాహకరంబైన హేయతాబుద్ధియు నపరిమితమనోవేదనయుం గలుగుచున్నది మఱిన్ని మీఁద జెప్పిన క్రమమున లేఖకప్రమాదాదులవల్లం దటస్థములగు దోషంబులం బరిష్కరింపనశక్తులైన పామరజనులట్టిదోషంబుల మహాకవియగు గ్రంథకర్తయందు నారోపించి యుత్తమకవివిరచితంబై పండితజనాంగీకార్యంబుగా నుండెడి యీగ్రంథంబున లాక్షణికకవిప్రణీతగ్రంథములతోఁ జేర్చి స్వావివేకమూలము దెలుసుకొనజాలక దమంతట దాము పరిహసింపుచు పండితమన్యమానులై కుకవినామములచే వ్యవహరింపఁబడెడు జనులకు నీమీఁద జెల్పిన లేఖకప్రమాదాదిజనితదోషంబులే వారి పరిహాసంబునకు నాధారంబులుగా నుంటున్నవిగా మీఁద దెల్పిన శ్రోతృవాచకతదర్థావబోధకులకు బరితోషంబుంగు కవిజనులకు పరితోషంబుం గలుగజేయుటకై యాంధ్రగ్రంథములలో నుత్తమోత్తమంబగు నీయాంధ్రభాగవతంబు మూలభూతంబగు సంస్కృతభాగవతంబునకు సరిచూచిప

* విష్ణుపురాణోక్తంబులగు సత్యభామాయుద్ధాదికథాభాగములిందు దెలుపబడియున్నది దీనిమూలగ్రంథంబగు భాగవతమందు దెలుపఁబడలేదు

రిష్కరించి యందు లీలామానుషవిగ్రహుండగు శ్రీకృష్ణదేవుని యశేషలీలావిశేషంబుల నతివిచిత్ర చరిత్రంబులతో నవతార ప్రభృతికంబులుగా దెలిపెడు నతిశ్రేయస్కరంబైన దశమస్కంధము మొదలుకొని ముద్రాక్షరములయందు బ్రకాశపరచుట నిఖిలాస్మదీయ సుజనానందజనకముగా నుండునని నిశ్చయించి యదేక్రమమున శ్రీకృష్ణపరబ్రహ్మమూర్తియగు గ్రంథంబు నదశమాదిగా నవమస్కంధాంతము వరకు ద్వాదశస్కంధములు సంపూర్ణముగా బ్రకాశపరచడమయినది. ఇంతియ కాక వేఱొక విశేషంబిందు దెలుపబడియున్నది. అదెట్లన్న వివరింపుచున్నారము.

శ్రీరామానుగ్రహోత్తానర్గళకవిత్వధారానిరాకృతాఖిలకవిజన జేగీయమానపదశయ్యావినుతానుపమసాహిత్యుండగు పోతనామాత్యుని పదలాలిత్యమును, బాకవైలక్షణ్యమును, శబ్దసౌష్ఠవమును, దత్తత్కష్టోచితానన్యాదృశానవద్యశ్లేషకపదాద్యభినివేశచాతుర్యసాహిత్యమును, దత్తద్వర్ణనసందర్భసముచితానుపమోల్లేఖానునయనవైదుష్యాదుల నన్నేక ప్రకారంబుల ననేకమూలగ్రంథముల రప్పించి వాటి నాద్యంతంబుం బరిశీలించిన యెడ నీగ్రంథమునందుగల దశమస్కంధోత్తరభాగమున దెలిపియుండెడు రుక్మిణీదేవితో స్వామి విరసోక్తులాడెడు ఘట్టము మొదలుకొని తదుపరి గ్రంథభాగ విషయంబులు మీద జెప్పిన తెఱంగున పోతనామాత్యుని పదశయ్యాదిసాజాత్యము నొందక నితరకాండగత పద్యంబులలో నాద్యంతంబులకుగల రసభేదంబునుం బోలి రసపుష్టి లేక పరస్పరవిభిన్నంబులుగా నుండుటవల్ల నిట్టి భేదంబు మహాకవిప్రణీత గ్రంథంబున గల్గుటకు మూలకారణం బెయ్యదియని యన్వేషింపుచు సందిగ్ధాంతరంగులమై వేఱేకొన్ని మూలగ్రంథముల నురప్పించి యా యా ఘట్టముల జూడ నందు మే మెసందేహించిన ఘట్టము నందే కొన్ని ప్రతులలో (కాటుక నేరయంగ గన్నీరు వరదలై) అను సీసపద్యము మొదలు శిష్టాంశము పోతనామాత్యప్రణీతము గాదనియు మఱికొన్ని ప్రతుల నదే స్థలమునందు తదుపరిగ్రంథము వెలిగందల నారయాఖ్య ప్రణీతంబనియు, వేఱే కొన్ని గ్రంథముల నా ఘట్టమునందుగల మీద దెలిపిన సీసపద్యాంతిమపాదాదియందు అది మొదలు శిష్టగ్రంథభాగమంతయు పోతనామాత్య ప్రియశిష్యు వెలిగందల నారాయణ విరచితమని తెలిపియుండుటను నిస్సందేహనివర్తక ప్రాచీనపండితజనలేఖనానుమోదితాస్మదభిప్రాయులమై యదేక్రమమున నది మొదలుకొని యశిష్టగ్రంథభాగంబున వ్యాపరంబుతో సంస్కృత భాగవతానుసారముగం బరిష్కరింపుచు గ్రంథపాఠాదుల నానాదేశాగత గ్రంథంబులవలన బరిష్కరించి పూర్ణంబుగా జేయుచు దశమాది ద్వాదశస్కంధములలో నితరకవి విరచితస్కంధములందు నాయా స్కంధాంతిమగద్యయందు దెలియబడునట్లు నేర్పరచి నిఖిలాస్మదీయజనులకు క్షేమంబు గావింపుటకు ముద్రాక్షరములయం దనేకప్రతులు గలుగునట్లు ప్రకాశపరచడమైనది.

—— అన్యకవివిరచితగ్రంథప్రక్షేపణకారణవివేచనము. ——

మీద దెలిపిన క్రమమున మహాకవియగు పోతనామాత్యుండు శ్రీరామప్రసాదంబున భాగవతంబు సమగ్రంబుగా రచియించి తన నిర్యాణావసరంబున నమ్మానుండగు మల్లన * యను మహాకవి నిబిలిచి యతని కా నిఖిలరహస్యార్థప్రతిపాదకమగు స్వకృతాంధ్ర భాగవతంబు సాధనచతుష్టయసంపన్నులగు ముముక్షుజనులకు నధ్యేయంబుగా నియ్యహిక సుఖేచ్ఛైకపరులగు పామరజనులకు నధ్యయనార్హంబుగాదు గాన నసజ్జనవేద్యంబుగా నొసగింపవలవదని చెప్పినందున దన్నిర్యాణానంతరకాలంబున దత్తనూజుండగు మల్లన పితృవాక్యపరిపాలనైకాయత్తచిత్తుండయి తద్గ్రంథపఠనార్థజనాన్వేషణంబు సేయుచు నెవ్వరికెవ్వరికిం బరిగ్రాహ్యంబు గాని తెఱంగున నా గ్రంథంబు నేకసంపుటముగా నేర్పరచి యేకరహస్యంబున నిజదేవతార్చనా పేటిక యందునిచి కృతార్థంమన్యమానమానసుండయియుండెను. అంతనతండవసానకాలంబునందు నమ్మసకల్యుండగు వెలిగందల నారాయణకవిం బిలిచి యతనితో తాను రహస్యముగా దేవతార్చనాపేటికయందుగాపాడెడు తనపైతృకధనమును దేక్రమమున కాపాడుమని స్వాభిప్రాయము దెలిపి మృతినొందెను. అనంతరకాలంబున నా నారాయణకవి యత్యంతరహస్యంబగు నన్నైతృకధనంబెయ్యదియని తెలియం గోరి తదుక్తప్రకారంబున నా దేవతార్చనాపేటిక నాద్యంతంబుం బరిశోధింపనం దునీమహాగ్రంథంబు జీర్ణంబులయియుండె. నుత్తమచైనాంబరాముల చేసక నేకప్రకారంబుల బరివేష్టితంబై యతిశైథిల్యము నొందినానావిధక్రిములచే ననేక ఘట్టంబులవి భ్రష్టంబైయుండంగ నీయపారసుఖసాగరమగ్నుండై యుండెడనాదినము

* రుక్మాంగదచరిత్రమను నద్భుతకావ్యంబు రచియించిన మహాకవి యితండె.

నరాత్రియందతనిస్వప్నంబునంబోతనామాత్యుండేతెంచి యతనితోముందుదనకుమారుండుగావించిన కార్యంబతిభక్తిజనితాత్యుక్తిప్రయుక్తావివేకఫలంబుగానుంటున్నదిగాన నిటికి నీవునీమహాగ్రంథమున నేకప్రతులుగానేర్పరచి సాకల్యంబుగా భ్రష్టంబులయినఘట్టంబులయందున్ను ధ్యానింపుచునవీనముగా రచియించియాగ్రంథంబంతయు మత్కృతంబుగానుండునట్లు ప్రకాశపరచవలయునని యాజ్ఞాపించెనంత నానారాయణకవియు దేప్రకారంబున నత్యంతగురుభక్తిసమన్వితుండయిగుర్వాజ్ఞానుసారముగానా గ్రంథమునందుసాకల్యంబుగావి భ్రష్టంబులయినఘట్టంబులన వీనముగా రచియించిపూర్వగ్రంథంబులుగానొనర్చితక్కినగ్రంథభాగమునంతయు లెస్సగాబరిష్కరించియ నేకప్రతులేర్పడునట్లు లిఖియించిలోకంబునం బ్రసిద్ధినొందింపజేసెగావున*బంచమషష్ఠైకాదశద్వాదశస్కంధములునుపోతనామాత్యువిపదశమ్యాదిసాజాత్యమునొందియుండని వేరేకొన్నిఘట్టములును- వె-నారాయణకవిప్రభృతులగుపోతనామాత్యశిష్యజన రచితంబులని తెలియదగ్గవి-ఈవిషయమంతయుబమ్మెరపోతనామాత్యునిజన్మకర్మప్రభావాముల దెలిపెడువచనరూపంబగుప్రాచీనపండితజనలిఖితగ్రంథంబురప్పించియందు దెలిపియుండెడుక్రమముననతిసంగ్రహముగానిందు దెలపడమైనది.

——— శ్రీకృష్ణావతారకాలనిర్ణయవిచారఘట్టము. ———

శ్రీమదాశ్రితజనాపన్నివారణైకపరాయణుండగు నాదినారాయణుండు భూభారావతరణార్థంబు బ్రహ్మరుద్రేంద్రాదినిఖిలదేవగణంబుచే సంప్రార్థితుండై శ్రీకృష్ణావతారంబునొందియఖిలదుష్టజననిర్బహణశిష్టజనపరిరక్షణాదికృత్యంబులసనిపి యమానుషంబులగునసంతవిచిత్రచరిత్రంబులచేనపరిమేయమహిమనశేషభక్తజనావళికిం దెలిపి మరలబ్రహ్మాదిదేవగణప్రార్థితుండై స్వధామంబగువైకుంఠధామంబునకరిగె-అట్టియపరిమేయానన్యాదృశానవద్యగుణగణప్రభావవిరాజితుండగుభగవంతునియవతారకాలనిర్ణయంబునన్యానానతిరిక్తంబగునట్లు సాకల్యంబుగా దెలిపెడు భాగవతవిష్ణుపురాణహరివంశాదిగ్రంథములలో గొన్నిటియందు శ్రీకృష్ణావతారఘట్టంబునతజ్జననసక్షత్రముండదాపిగ్వావప్రతిపాదకనిశీథకాలవిశేషమునుమాత్రముం దెలిపియున్నది-మరికొన్నిగ్రంథంబులయందు-మాస-ఋతు-పక్ష-నక్షత్రముహూర్తములుమాత్రము దెలపబడియున్నవిగానియట్టియభ్యుదయకాలంబునిఖిలభక్తజనులత్యంతానందంబుననిదానించి తెలుసుకొనుటకు నుపయుక్తంబగునట్లు యుగవర్షాదినిర్ణయంబాయవతారఘట్టంబునగంఠోక్తిగానెందుం దెలుపబడలేదు-అయితేతదితరఘట్టంబులయందునాయుగవర్షాదినిర్ణయంబువిద్వజ్జనైకవేద్యంబగునట్లు వివిధవచనంబులచే సూచితంబై యుంటున్నది మరిన్ని యట్టిసూచితార్థంబఖిలభక్తజనగ్రాహ్యంబుగాకబోవుచున్నందున నాకృష్ణపరబ్రహ్మమూర్తియేయుగంబుననేవర్షంబుననవతరించెననిన్ని యట్టికాలంబుగణుతింపనిప్పటికిగతసంవత్సరములెన్నియనిన్ని యమ్మహాత్ముండుభూలోకంబునలీలామానుషవిగ్రహంబుదాల్చియుండినవర్షంబులెన్నియనిన్నియీతీగున గలిగెడు సందేహసముదయంబుచేనఖిలభగవద్భక్తులుసందిగ్ధమానసులగుచున్నారు-కాగానట్టిసందేహసముదయనివృత్తిచేసుటచే నఖిలాస్మదీయజనులనుల్లసింపజేయందలంచి శ్రీకృష్ణావతారకాలనిర్ణయప్రతిపాదకగ్రంథంబుల దెలుపబడియుండెడుప్రమాణవచనాభిప్రాయములబట్టిసర్వగ్రంథసారరహస్యంబుగలుగునట్లు విశదముగానీదిగువ దెలుపుచున్నాము.

——— శ్రీకృష్ణావతారకాలనిర్ణాయకప్రమాణవచనార్థవిచారము. ———

శ్రీమద్భాగవతంబుదశమస్కంధంబునంగలతృతీయాధ్యాయమునందు దెలుపబడియుండెడు శ్రీకృష్ణమూర్త్యావిర్భావకాలప్రతిపాదకప్రమాణవచనములు,

శ్లో॥౧॥ అథసర్వగుణోపేతః కాలఃపరమశోభనః। యర్హ్యేవాజనజన్మర్క్షం శాన్తర్క్షగ్రహతారకమ్॥

౨॥ మందంమందం జలధరా జగర్జురనుసాగరమ్। నిశీథే తమ ఉద్భూతే జాయమానే జనార్దనే॥

ఈశ్లోకద్వయమునందు ప్రథమశ్లోకమునంగల-అజనజన్మర్క్షం-అనుటచేత రోహిణీనక్షత్రమనిన్ని - రెండవ శ్లోకమునందుండెడు-నిశీథే తమ ఉద్భూతే అనెడుపదములచేత చీకటిపోజేరియుండెడు నిశీథకాలమనిన్ని - తెలియబడుచున్నది.

---

* పంచమపంచమస్కంధము-గంగనకవిచే రచియింపబడె షష్ఠస్కంధంబు సింగనకవిచే రచియింపబడె.

ఈమీద జెప్పిన-రోహిణీనక్షత్ర-నిశీథకాలములు గాక తక్కిన యుగ-వర్ష-ఋతు-మాస-పక్ష-తిథులు మొదలయినవి యేమి న్ని భాగవతంబుననుండు నాయవతారఘట్టంబున దెలుపబడియుండలేదు.

హరివంశమునందు పూర్వభాగములో గల - ౫౨- అధ్యాయమునందునుండే ప్రమాణవచనములు.

—— యోగమాయాం ప్రతిపిష్ణూక్తిః. ——

శ్లో॥ ౨౬॥ తతోహం సంభవిష్యామి దేవకీజఠరే శుభే। గర్భే త్వయా యశోదాయా గంతవ్యమవిలంబితమ్॥

౨౭॥ ప్రావృట్కాలేచ నభసి కృష్ణాష్టమ్యామహం నిశి। ఉత్పత్స్యామి నవమ్యాంచ ప్రసూతిం త్వమవాప్స్యసి॥

ఈ శ్లోకద్వయమునందు గల ప్రావృట్కాలే అనుటవలన వర్షరుతువనిన్ని నభసి అనుటచే శ్రావణ మాసమనిన్ని కృష్ణాష్టమ్యాం నిశి అనుటవల్ల కృష్ణపక్షాష్టమిలో రాత్రిపూటయనిన్ని తెలియబడుచున్నది మరిన్ని నవమ్యాంచ ప్రసూతిం త్వమవాప్స్యసి అను వాక్యార్థమున్ను వక్ష్యమాణహరివంశగ్రంథోదాహృత ప్రమాణవచనస్థమగు(యామేవ రజనీం కృష్ణో జజ్ఞే వృష్ణికులే ప్రభుః। తామేవ రజనీం కన్యాం యశోదా దేవ్యజాయత॥)అను వచనార్థమున్ను సమరసబెట్టి యాలోచింపగా నవమీవిద్ధయగు అష్టమి శ్రీకృష్ణజననతిథియనిన్ని తెలియబడుచున్నది.

తస్మిన్నేవాధ్యాయే.

యోగనిద్రాం ప్రతి శ్రీమన్నారాయణోక్తిః.

శ్లో॥ ౪౨॥ అర్ధరాత్రే కరిష్యామి గర్భమోక్షం యథాసుఖమ్। అష్టమస్యతు మాసస్య జాతావావాం తతస్సమమ్॥

౪౩॥ అహం యశోదాం యాస్యామి త్వం దేవీం యాహి దేవకీమ్। ఆవయోర్గర్భపత్యాసే కంసో గచ్ఛతి మూఢతామ్॥

అధ్యాయే-౫౩-

శ్లో॥ ౪౪॥ యస్మిన్నహని దేవేశం గర్భే చాధత్త దేవకీ। యశోదాపి సమాధత్త గర్భం తదహరేవహి॥

౪౫॥ విష్ణోశ్శరీరతాం నిద్రాం విష్ణోర్నిర్దేశకారిణీమ్। గర్భకాలే త్వసంపూర్ణే హ్యష్టమే మాసి తే స్త్రియౌ॥

౪౬॥ దేవకీచ యశోదాచ సుషువాతే సమం తదా। యామేవ రజనీం కృష్ణో జజ్ఞే వృష్ణికులే ప్రభుః॥

౪౭॥ తామేవ రజనీం కన్యాం యశోదా దేవ్యజాయత। అష్టమ్యాం శ్రావణే మాసే కృష్ణపక్షే మహానిశా॥

౪౮॥ రోహిణ్యామర్ధరాత్రేచ సుధాంశావుదయోన్ముఖే। దేవక్యజనయద్విష్ణుం యశోదా తాంతు కన్యకామ్॥

౪౯॥ ముహూర్తేభిజితి ప్రాప్తే హ్యర్ధరాత్రే సుఖావహే॥

తస్మిన్నేవాధ్యాయే.

శ్లో॥ ౬౧॥ వసుదేవస్తతో గత్వా దేవకీగర్భవేశ్మ తత్। దదర్శ దేవదేవేశం రాత్రౌ జాతమధోక్షజమ్॥

౬౨॥ శయానమంబుజే పత్రే వటపత్రే యథాపురా। ప్రాచీనశిరసం దేవం పశ్చిమన్యస్తపాదకమ్॥

ఈ వచనార్థపర్యాలోచనసాకల్యము గా జేయుటవలన భాగవత విష్ణుపురాణ ప్రతిపాదితమాస ఋతుపక్షనక్షత్ర తిథి రాత్ర్యాదులు మాత్రమే కాక జననముహూర్తము అభిజిత్తనిన్ని దేవకీ యశోదల గర్భంబున నేకరాత్రియందే శ్రీకృష్ణ యోగమాయలుద్భవించినారనిన్ని అట్టి యుద్భవకాలము అసంపూర్ణమగు నష్టమమాసముగా నుండెననిన్ని అట్లసంపూర్ణ కాలంబున జనియించినందుననే శ్రీకృష్ణమూర్తియొక్క నిజజనన సమయకాలంబున లోకులవారుక ప్రకారము పక్ష్యపత్రముల నుంచబడి యుండెననిన్ని అర్ధరాత్రకాలగృహంబున దేజరిల్లెడు నా శ్రీకృష్ణుండు ప్రాగ్దిశన్నియమిత శిరస్కుండును పశ్చిమదిగ్విన్యస్తపాదయుగళుండున్నై యుండెననిన్ని యివి మొదలగు విశేషార్థంబులు దెలియబడుచున్నవి.

శ్రీమద్భాగవతైకాదశస్కంధంబునం గల షష్ఠాధ్యాయమునందే శ్రీకృష్ణమూర్తి జీవితకాలనిర్ణాయక ప్రమాణవచనము.

శ్రీకృష్ణం ప్రతి-బ్రహ్మాదిదేవోక్తిః.

శ్లో॥ ౨౫॥ యదువంశేవతీర్ణస్య భవతః పురుషోత్తమ। శరచ్ఛతం వ్యతీయాయ పంచవింశాధికం విభో॥

ఈ వచనమునందునుండు భవతః - పంచవింశాధికం-శరచ్ఛతం-వ్యతీయాయ- అనుపదములచేత-బ్రహ్మాదిదేవతలు

శ్రీకృష్ణుని వైకుంఠమునకు రమ్మని పిలువవచ్చిన కాలమునందు నమ్మహాపురుషునికి జననప్రభృతి గతసంవత్సరములు ౧౨౫-అని తెలియబడుచున్నవి- శ్రీమద్విష్ణుపురాణమునందున్ని దేక్రమమున జెప్పంబడియున్నది-అదెట్లన్నను.

విష్ణుపురాణము-అంశము-౫-అధ్యాయము-౩౭.

శ్రీకృష్ణంప్రతి-ఇంద్రప్రేషితదేవదూతోక్తిః.

శ్లో॥ వసవోశ్వినౌ మరుదాదిత్యరుద్రసాధ్యాదిభిస్సహ। విజ్ఞాపయతి శక్రస్త్వాం తదిదం శ్రూయతాం ప్రభో॥
దుర్వృత్తానిహతా దైత్యా భువో భారోవతారితః। త్వయా సనాథాస్త్రిదశా భవంతు త్రిదివేశ్వరః॥
పంచవింశత్యుత్తరకం శతం తు శరదాంగతమ్। ఇదానీం గమ్యతాం స్వర్గో భవతో యది రోచతే॥

ఈవచనములయందు దెలపబడిన-పంచవింశత్యుత్తరకం శతం తు శరదాంగతం-అనెడు వాక్యముచేత ౧౨౫ సంవత్సరములు జరిగినవియని తెలియబడుచున్నది-హరివంశాదిగ్రంథములయందున్ని దేక్రమమున దెలపబడియున్నది-గ్రంథవిస్తరభీతిచేత నాగ్రంథస్థప్రమాణవచనములనిచ్చుట ప్రకాశపరచలేము.

శ్రీమద్భాగవతైకాదశస్కంధమునంగల సప్తమాధ్యాయములోనుండు- శ్రీకృష్ణమూర్తినిర్యాణకాలప్రతిపాదకప్రమాణవచనములు.

శ్లో॥ ౨॥ ఉత్తరార్థమారభ్య॥ సముద్రస్సప్తమే హ్యేనాం పురీం చ ప్లావయిష్యతి॥౩॥ యర్హ్యేవాయం మయా త్యక్తో లోకోయం నష్టమంగళః। భవిష్యత్యచిరాత్సాధో కలినాపి నిరాకృతః॥౪॥

ఈప్రమాణవచనార్థపర్యాలోచనవల్ల దెలియబడిన దేమన్నను-బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణమూర్తిని వైకుంఠమునకు రమ్మనివిన్నపించి వారివారిలోకములకుబోయిన తోడుతోనే శ్రీకృష్ణుండు-ఉద్ధవునితో ఈద్వారకాపట్టణము-నేటికి నేడవ దివసమునందు సముద్రునిచే నావరింపబడుచున్నదనియు నేను నాలోకమును వదలగానే కలి-ప్రవేశించుచున్నదనియు నట్టి కాలము అతిశీఘ్రముగా నే సంభవింపుచున్నదనియు చెప్పినందున-శ్రీకృష్ణనిర్యాణకాలమునకు కలియుగప్రవేశదినమునందినిన్ని అట్టికలియుగాదిదివసమునకు నవ్యవహితపూర్వమాసంబుననే బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణాహ్వానము సేయవచ్చిరనియు సూచనగా దెలియబడుచున్నది-యీయర్థము విష్ణుపురాణమునందు స్పష్టముగా దెలుపబడియున్నది అదెట్లన్నను.

విష్ణు-అంశము-౪-అధ్యా-౨౪.

శ్లో॥ యస్మిన్ కృష్ణో దివం యాతస్తస్మిన్నేవ తదాహని। ప్రతిపన్నం కలియుగం తస్య సంఖ్యాం నిబోధత॥

ఈవచనార్థపర్యాలోచనవల్ల-శ్రీకృష్ణనిర్యాణదివసమునందే యీభూలోకమునందు-కలిప్రవేశమాయెనని స్పష్టముగా దెలియబడుచున్నది-గాన మీద దెలుపబడిన భాగవతవచనసూచితార్థమునకు సామరస్యము లెస్సగా గలుగుచున్నదని తెలియతగ్గది.

బ్రహ్మాదిదేవతులు శ్రీకృష్ణాహ్వానమునందు దెలియజేసిన (౧౨౫) సంవత్సరములు దైవసంవత్సరములని చెప్పెడుదురాక్షేపపరిహారవిచారము.

విష్ణుపురాణం-అంశం-౫-అధ్యాయము-౨౩.

శ్రీకృష్ణంప్రతిముచికుందోక్తిః.

శ్లో॥ ముచికుందశ్చ తత్రాసౌ వృద్ధగార్గ్యవచః స్మరన్। సంస్మృత్య ప్రణిపత్యైనం సర్వం సర్వేశ్వరం హరిమ్॥
ప్రాహ జాతోభవాన్ విష్ణోరంశస్త్వం పరమేశ్వర। పురా గర్గేణ కథితమష్టావింశత్తమే యుగే॥
ద్వాపరాంతే హరేర్జన్మ యదువంశే భవిష్యతి॥

ఈవచనార్థపర్యాలోచనవలన శ్రీకృష్ణావతారము జగత్సృష్టి మొదలుకొని జరిగెడు వైవస్వతమన్వంతరము యొక్క ఇరువదియెనిమిదవ మహాయుగము నందున్న* కలియుగంబునకు ముందరి ద్వాపరయుగమున నంతిమభాగములో-యదువంశమునందు శ్రీకృష్ణమూర్తి యవతరించబోవుచున్నాడ

* కృతాదియుగచతుష్టయము-ఒకమహాయుగమనబడుచున్నది గాన నొక మహాయుగమునకు కృతాది నాల్గుయుగములు తటస్థములగుచున్నవి.

నిర్ణోక్తవృద్ధగార్గ్యులు చెప్పినట్లు సుదినమందు మహారాజు శ్రీకృష్ణమూర్తితో విన్నపము చేసుకొన్నాడని తెలుపబడినందున-ముందుసుదాహరించిన ప్రమాణవచనములలో శ్రీకృష్ణమూర్తితో బ్రహ్మాదిదేవతలు దెలిపినసంవత్సరపరిగణనము-ఐహికవ్యవహారోపయుక్తాస్మత్ప్రభవాదిసంవత్సరములే కాని ఆముష్మికలోకవ్యవహారప్రమాణదైవసంవత్సరములు కావు-గాన మీదజెప్పనబడినసంవత్సరకాలప్రమాణయుక్తమై యిరువదియెనిమిదవమహాయుగమునతటస్థించినద్వాపరయుగంబీకలియుగమునకువ్యవహితపూర్వముగానుండేద్వాపరయుగమే కాని వేరొక ద్వాపరయుగముగానేరదు-అదెట్లన్నను.

సూర్యసిద్ధాంతము-అధ్యాయము-౧.

శ్లో॥ఆయుషోర్ధగతంతస్య శేషాత్కల్పోయమాదిమః॥కల్పాదస్మాచ్చమనవష్షడ్వ్యతీతాస్ససంధయః॥

అష్టావింశయుగాదస్యాద్యాతమేకంకృతంయుగమ్। అతః కాలంప్రసంఖ్యాయసంఖ్యామేకత్రపిండయేత్॥

ఈవచనములయందు దెలిపిన అష్టావింశయుగాదస్యాత్-అనుటవలననిదియిరువదియెనిమిదవమహాయుగమని తెలియనాయెను-ఇచ్చటయుగశబ్దము వ్యాఖ్యాతృభిప్రాయానుసారముగా మహాయుగపరమని తెలియదగ్గది-అయితే కానిపక్షమందు-ఈవచనములలోనే-యాతమేకంకృతంయుగం-అనువచనము వలన కృతయుగాదికి అష్టావింశమహాయుగాంతఃపాతిత్వముఘటించకపొమ్మని-కాగా-అదేక్రమమునకిందటజరిగినకృతయుగము మొదలుకొని యిప్పుడుజరిగేకలియుగపర్యంతముగలయుగచతుష్టయమున్నుయిరువదియెనిమిదవమహాయుగమునచేరినదిగాన ముందు విష్ణుపురాణోదాహృతమగు-ద్వాపరాంతే హరేర్జన్మయదువంశేభవిష్యతి-అనువచనము వల్ల దెలిపినయుగము ఈకలియుగావ్యవహితపూర్వయుగమగు ద్వాపరయుగమేయగును-సూర్యసిద్ధాంతాదినిఖిలసిద్ధాంతగ్రంథప్రతిపాదితసిద్ధాంతముతోనత్యంత సామరస్యమునొందియున్నది-గానమీద దెలిపిన సంవత్సరనిర్ణయమునకు దైవసంవత్సరపరమని - కుశంకలుసేయుపురుషులపలుకులకెంతమాత్రమున్నవకాశముగలుగనేరదు-ఇదియునుంగాక మీదనుదాహరించిన గర్గవాక్యానుస్మృతశ్రీకృష్ణజననకాలనిర్ణయవిషయము-శ్రీమద్భాగవతమునందున్ను సూచకముగా దెలుపబడియున్నది-అదెట్లన్నను.

భాగవతం-దశమం-అధ్యాయం-౫౧.

శ్లో॥౪౪॥ఇత్యుక్తస్సంప్రణమ్యాహముచుకుందోముదాన్వితః॥జ్ఞాత్వానారాయణందేవంగర్గవాక్యమనుస్మరన్॥

ఇచ్చట గర్గవాక్యమనుస్మరన్ అనుదానికి-భాగవతవ్యాఖ్యానకర్తలై సర్వజ్ఞులుగానుండిన శ్రీధరాచార్యులవారు అష్టావింశతితమే మహాయుగే యదువంశేభగవానవతరిష్యతీతి గార్గ్యవాక్యమనుస్మరన్నిత్యర్థః-)అని చెప్పియున్నారు గనురిన్ని ఆంధ్రభాగవతకర్తయగు-బమ్మెరపోతనయున్ను దశమస్కంధపూర్వభాగములో ముచికుంద పూర్వకథాభివర్ణనము-అనుఘట్టమునందునంతిమవచనాంతములో (హరికిముచికుందుండు నమస్కరించి నారాయణదేవుడగుట నెఱింగి యిరువదియెనిమిదవ మహాయుగంబునందు నారాయణుండవతరించునని మున్ను గర్గుండు సెప్పుటవలంచి) అనివ్యాఖ్యాతృభిప్రాయానుసారముగానె తెలిపియున్నాడు గాన అష్టావింశమహాయుగాంతఃపతితంబగు ద్వాపరయుగంబీకలియుగావ్యవహితపూర్వవృత్తియుగమేయనియసందిగ్ధముగానఖిలజనులకుం దెలుపుటయందత్యంతానందంబునొందుచున్నాము-కాగా శ్రీమద్భాగవతవిష్ణుపురాణహరివంశాదివిశిష్టజనాంగీకార్యంబులగు గ్రంథంబులసాకల్యముగా సంప్రదాయార్థమునకుభంగము రాకుండునట్లుపరిశీలించినయెడనఖిలసందేహములకున్ సామరస్యంబతిశ్లాఘ్యతమంబు గాగలుగుననుటయందేమియున్ సందేహము లేదు గాన నఖిలచరాచరసాక్షిత్వైకాయత్తచిత్తుడగుభగవంతునియవతారాదికృత్యముల గురించిమతప్రవిష్టులగుజనులు సేసెడుకుత్సితాక్షేపములంతయు సంప్రదాయానభిజ్ఞాపరిపూర్ణగ్రంథార్థపరిజ్ఞానప్రయుక్తావివేకమూలకమని నిర్ధుష్టముగా నమ్ముచున్నాము.

నిష్కృష్టాభిప్రాయవివేచనం.

మీదదెలిపినక్రమమున-భాగవతవిష్ణుపురాణహరివంశాదిగ్రంథప్రతిపాదితప్రమాణవచనార్థపర్యాలోచనచే గలిగెడునిష్కృష్టాభిప్రాయంబఖిలజనులకుంగరతలామలకముగాదెలియబడెడుగాకనని దిగువవివరించుచున్నాము.

ద్వాపరయుగపరిమితసంవత్సరములగు ౮౬౪౦౦౦లలో-౮౬౩౮౭౪ సంవత్సరములున్ను ౪ నెలలున్ను ౨౧ దివసమున్ను గతమై యుండుకాలంబునదటస్థించియుండినస్వభానుసంవత్సర శ్రావణబహుళంబున-నవమీవిద్ధాష్టమి యందు

రాత్రిని నిశీథ కాలంబున వృషభలగ్నమందు సంభవించిన సర్వోత్తమమగు నభిజిన్ముహూర్తంబున - శ్రీమదాదినారాయణ పరబ్రహ్మమూర్తి లీలాగృహీతశరీరుండై దేవకీ దేవిగర్భంబున నుదయించె - నట్టియుదయ కాలంబున ప్రాగ్దిక్సీమయమితశిరస్కుండును పశ్చిమదిగ్విన్యస్తపాదయుగళుండును - చతుర్బాహుండును - శంఖచక్రగదాద్యాయుధధరుండును - అధిక తేజఃపుంజదీపితసూతికాగృహుండును గాపద్మపత్రంబుల శయనించి తేజరిల్లుచుండె నమ్మహాత్ముండావిర్భావము నొందిన ప్రమాద దెలిపియుండెను స్వభానుసంవత్సర శ్రావణబహుళాష్టమి మొదలుకొని లీలామానుషవిగ్రహంబు దాల్చి భూలోకంబున నుండిన సంవత్సరంబులు ౧౨౫ న్ను నెలలు ౭ న్ను దినములు ౮ గా నుంటున్నవి - అప్పురుషోత్తముండు మానుష విగ్రహంబు వదలి వ అలవైకుంఠనగరంబు ప్రవేశించిన కాలంబు కలియుగాదిమసంవత్సరమగు ప్రమాదిసంవత్సర చైత్రశుద్ధ ప్రతిపత్ భృగువాసరంబు గా నుంటున్నది ఆ జగదీశ్వరుని నిర్యాణానంతరము గతసంవత్సరముల పరిమితి ౪౯౯౦ గా నుంటున్నవి - శ్రీకృష్ణమూర్త్యావిర్భావదినమున నందే నవమీఘటికలందు యశోదా దేవిగర్భంబున యోగమాయ జనించెను గాన యోగమాయ శ్రీకృష్ణానుజన్మయని తెలియదగ్గది.

ఇదియునుంగాక నిఖిలాస్మదీయ జనులకు నిత్యశ్రేయముగలుగజేసెడు సద్విద్యాభివృద్ధినొందుటకు ముఖ్యసాధనంబులుగానుండెడు గ్రంథ పరిష్కరణ తత్త్వకాశనాదిసత్క్రియలయందు ప్రవర్తించియుండెడు నస్మత్సజాతీయులగు జనులచే నత్యంతపరిశ్రమంబున సంస్కరింపబడెడి సద్గ్రంథములబఠించుట వలనగలిగెడు నానందంబున నభివించెడు సత్పురుషులు కృతజ్ఞులయి యుదే ప్రముఖ నస్మదీయగ్రంథంబుల భివృద్ధినొందుటకత్యంతసహాయంబు చేయుటయందపరిమితాసక్తి నొందియుండవలెనని నిఖిలసజ్జనసద్విద్యావైదుష్యాభివర్ధనైకపరాయణుండగు నారాయణుని నిరంతరంబు ప్రార్థించుచున్నాను. . . . .

సంపూర్ణము.



శ్రీమదాంధ్రభాగవతపఠనప్రారంభమునను ముందు ప్రతిదినంబును చదువవలసిన ప్రార్థనా ప్రతిపాదకపద్యములయనుక్రమణిక.

శ్రీ సరస్వతీదేవీ ప్రార్థన.

ఉ॥ క్షోణితలంబునన్నుదురుసోఁకఁగ మ్రొక్కినుతింతుసైకత। శ్రోణికిఁజంచరీకచయసుందరవేణికిరక్షితామర। శ్రేణికిఁదోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్। వాణికినక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్॥) శా॥ తల్లీనిన్నుఁదలంచి పుస్తకము చేతంబూనితిన్నీవు నా। యుల్లంబందుననిల్చిజృంభణముగానుక్తుల్ సుశబ్దంబు శో। భిల్లంబల్కుము నా మదాత్మ ననుసంప్రీతిన్జగన్మోహినీ। ఫుల్లాబ్జాక్షిసరస్వతీభగవతీపూర్ణేందుబింబాననా॥........................

శ్రీమద్భాగవతగ్రంథప్రణేతయగు-వ్యాసమహర్షి ప్రార్థన.

ఉ॥ ప్రాంశుపయోదనీలతనుభాసితునుజ్జ్వలదండధారుఁబిం। గాంశుజటాచ్ఛటాభరణునాగమపుంజపదార్థతత్త్వని। స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యుఁ భారతీ। వంశవివర్ధనుం ద్రిదశవందితుఁ సాత్యవతేయుఁ గొల్చెదన్॥...

భాగవతార్థోపదేష్టయగు- శుకమహర్షి ప్రార్థన.

మ॥ సమఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై సన్న్యాసియై యొంటిఁబో। వ మహాభీతి నొహో కుమారయనుచున్ వ్యాసుండు చీరంగ వృ। క్షములుందన్మయతం బ్రతిధ్వనులు దిక్కుల్ చేసె నున్నట్టిభూ। తమయున్ మ్రొక్కెద బాదరాయణిఁ దపోధన్యాగ్రణిన్ ధీమణిన్॥ ....

శ్రీ సద్భాగవత ప్రార్థన.

గీ॥ వేదకల్పవృక్షవిగళితమై శుక। ముఖసుధాద్రవమున మొనసియున్న। భాగవతపురాణఫలరసాస్వాదన। పదవిఁగనుఁడు రసికభావవిదులు॥) మ॥ లలితస్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం। జులతాశోభితమున్ సువర్ణసుమనస్సుజ్ఞేయమున్ సుందరో। జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబునై। వెలయున్ భాగవతాఖ్యకల్పతరువుర్విన్ సద్ద్విజశ్రేయమై॥) క॥ నిగమములు వేయుఁజదివిన। సుగమంబులు గావు భక్తిసుభగత్వంబుల్। సుగమంబు భాగవతమను। నిగమంబు పఠింప ముక్తినివసనము బుధా॥) గీ॥ అతిరహస్యమైన హరిజన్మకథనంబు। మనుజుఁడెవ్వఁడేని మాపు రేపు। చాలభక్తితోడఁ జదువుదా సంసార। దుఃఖరాశిఁబాసి తొలఁగిపోవు॥ ....

శ్రీ భాగవతగ్రంథప్రతిపాద్య శ్రీకృష్ణమూర్తి ప్రార్థన.

మ॥ తరుణాంభోరుహలోచనద్వయి కృపాధౌరేయమై యొప్పఁగా। గరకన్యాకుచకుంభపాళిబులకల్ గన్పట్టనూనీంద్రపు। న్సగసీజంబులు సంచలించ మురళీసంజాతగీతామృత। స్ఫురణన్ రాల్గరగింజ(?)హరికై శోరంబు భావించెదన్॥ చ॥ జలనిధికన్యకాఘనకుచస్థలిపచ్చలతాళి గోపికా। విలసితహారమధ్యమణి విశ్వజగద్వలయప్రకాశకో। జ్జ్వలమహనీయరత్నము నివారితకాళియభోగిభోగమం। డలగిరివజ్రమై వెలయు నందతనూజు భజింతు నామదిన్॥........... .....

గ్రంథనాయకుండగు- శ్రీరామమూర్తియొక్క ప్రార్థన.

క॥ శ్రీకంఠచాపఖండన। పాకారిప్రముఖవినుతభండనవిలస। త్కాకుత్స్థవంశమండన। రాకేందుయశోవిశాల రామనృపాలా॥

శుభమస్తు.

శ్రీ రుక్మిణీసత్యభామాసమేత శ్రీ గోపాలకృష్ణపరబ్రహ్మణే నమః.

శ్రీమదాంధ్ర భాగవతము.

ప్రథమస్కంధము.

శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై చింతించెదన్ లోకర। క్షైకారంభకు భక్తపాలనకళాసంరంభకున్ దానవో। ద్రేకస్తంభకుఁ గేళిలోలవిలసద్దృగ్జాలసంభూతనా। నాకంజాతభవాండకుంభకు మహానందాంగనాడింభకున్॥ ఉ॥ వాలినభక్తి మ్రొక్కెద నవారితతాండవకేళికిన్ దయా। శాలికి శూలికిన్ శిఖరిజాముఖపద్మమయూఖమాలికిన్। బాలశశాంకమౌళికిఁ గపాలికి మన్మథగర్వపర్వతో। న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాళికిన్॥ ఉ॥ ఆతతసేవఁ జేసెద సమస్తచరాచరభూతసృష్టివి। జ్ఞాతకు భారతీహృదయసౌఖ్యవిధాతకు వేదరాశినిర్। ణేతకు దేవతానికరనేతకుఁ గల్మషజేతకున్ నత। త్రాతకు ధాతకున్ నిఖిలతాపసలోకశుభప్రదాతకున్॥ ఉ॥ ఆదర మొప్ప మ్రొక్కిడుదు నద్రిసుతాహృదయానురాగసం। పాదికి దోషభేదికిఁ బ్రపన్నవినోదికి విఘ్నవల్లికా। చ్ఛేదికి మంజువాదికి నశేషజగజ్జననందవేదికిన్। మోదకఖాదికిన్ సమదమూషకసాదికి సుప్రసాదికిన్॥ ఉ॥ క్షోణితలంబునన్ నుదురు సోఁకఁగ మ్రొక్కి నుతింతు సైకత। శ్రోణికిఁ జంచరీకచయసుందరవేణికి రక్షితామర। శ్రేణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైక। వాణికిన్। వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్॥ శా॥ పుట్టంబు ... నెయ్యంబున సంభోగయాన ... బుఁ గా। నేనుం గలను గాని కొల్వను బురాణింపన్ గోరంగోటి యిటూ। బొట్టేల ... వృ ... ధారాయము। ... నమ్మితిఁ జూమీ బాహ్మ(?) ... నోనిశీ॥ ఉ॥ శారదనీరదేందుఘనసారపటీరమరాళమల్లికా। హారతుషారఫేనరజతాచలకాశఫణీశకుందమం। దారసుధాపయోధిసితతామరసామరవాహినీశుభా। కారత నొప్పు నిన్ను మదిఁ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ॥ ఉ॥ అంబ నవాంబుజోజ్జ్వలకరాంబుజ శారదచంద్రచంద్రికా। డంబరచారుమూర్తి ప్రకటస్ఫుటభూషణరత్నదీపికా। చుంబితదిగ్విభాగ శ్రుతిసూక్తివివిక్తనిజప్రభావ భా। వాంబరవీథివిశ్రుతవిహారి ననుం గృప జూడు భారతీ॥ ఉ॥ అమ్మలఁ గన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాల పె। ద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి పుచ్చినయమ్మ తన్ను లో। నమ్మిన వేల్పుటమ్మల మనంబుల నుండెడి యమ్మ దుర్గ మా। యమ్మ కృపాబ్ధి యిచ్చుత మహత్త్వకవిత్వపటుత్వసంపదల్॥ మ॥ హరికిన్ బట్టపుదేవి పున్నెముల ప్రోవర్థంపు పెన్నిక్క చం। దురు తోఁబుట్టువు భారతీగిరిసుతల్ తోనాడు పూఁబోఁడి తా। మరలం దుండెడి ముద్దరాలు జగముల్ మన్నించు నిల్లాలు భా। సురతన్ లేములు వాపుతల్లి సిరి యిచ్చున్ నిత్యకల్యాణముల్॥ వ॥ అని యిష్టదేవతలం జింతించి దినకరకుమారప్రముఖులం దలంచి ప్రాక్తనకవితావిరచనవిద్యాకలాసాహితీ రేకి వాల్మీకిని నుతించి హయగ్రీవదనుజకరపరిమిళితనిగమనివహవిభాగనిర్ణేత యగు ... వ్యాసునకు మ్రొక్కి శ్రీమహాభాగవతకథాసుధారసప్రయోగికి శుకయోగికి నమస్కరించి మృదుమధురవచనవర్ణపల్లవితస్థాణుచిత్తుం డగు బాణునకుం బ్రణమిల్లి కవియశోలంకృతసమ్మానితసోమయాజుల సభివందించి మహాకావ్యకరణకళావిలాసుం గాళిదాసుం గొనియాడి కవికమలరవిం భారవిం బొగడి విహితాగమపారగుల ... నుతియించి యాంధ్రకవితాగౌరవజనితమనోహరిన్ నన్నయభారతికి గైవారంబు చేసి హరిహరచరణారవిందవందనాభిలాషి తిక్కన మనీషి భూషించి మఱియు నితరపూర్వకవిజనసంభావనంబు గావించి వర్తమానకవులకుం బ్రియం బువలికి భావికవుల బహూకరించి యుభయకావ్యకరణదక్షుండనై॥ ఉ॥ ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులున్। సొమ్ములుఁ గొన్ని పుచ్చుకొని చొక్కి శరీరము వాసి కా। లుచే సమ్మెటవ్రేటులం బడక సమ్మతి శ్రీహరి కిచ్చి చెప్పె నీ। బమ్మెరపోతరాజొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్॥ గీ॥ చేసి

లారంగ శివునిఁ బూజింపఁ డేని। నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁ డేని। దయయు సత్యంబు లోనుగాఁ దలఁపఁ డేనిఁ। గలుగ నేటికిఁ దల్లుల కడుపుచేటు॥) వ॥ అని మఱియు మదీయపూర్వజన్మసహస్రసంచిత తపఃఫలంబున శ్రీమన్నారాయణకథాప్రపంచవిరచనాకుతూహలుండనై యొక్క రాకానిశాకాలంబున సోమోపరాగంబు రాఁ గని సజ్జనానుమతంబున నభ్రంకష శుభ్ర సముత్తుంగ భంగయగు గంగకుం జని క్రుంకులిడి వెడలి మహనీయ మంజుళ పులిన శోభిత ప్రదేశంబున మహేశ్వరధ్యానంబు సేయుచుఁ గించిదున్మీలితలోచనుండనై యున్న యెడ॥) సీ॥ మెఱుఁగు చెంగటనున్న మేఘంబు కైవడి నువిద చెంగట నుండ నొప్పువాఁడు। చంద్రమండల సుధాసారంబు పోలిక ముఖమునఁ జిఱునవ్వు మొలుచువాఁడు। వల్లీయుత తమాలవసుమతీజము భంగి బలువిల్లు మూఁపునఁ బరఁగువాఁడు। నీలనగాగ్ర సన్నిహిత భానుని భంగి ఘనకిరీటము దలఁ గలుగువాఁడు। పుండరీకయుగముఁ బోలు కన్నులవాఁడు। వెడఁద యురమువాఁడు విపులభద్రమూర్తియైన రాజముఖ్యుఁ డొక్కరుఁడు నా కన్నుఁగవకు నెదురఁ గానఁబడియె॥) వ॥ ఏను నా రాజశేఖరుం జేఁజూచి భాషింపయత్నంబు సేయు నెడ నతండు దా రామభద్రుండ మన్నామాంకితంబుగా శ్రీమహాభాగవతంబుఁ దెనుంగు సేయుము నీవు భవబంధంబులు దెగునని యానతిచ్చి తిరోహితుండైన సమున్మీలితనయనుండనై వెఱఁగుపడి చిత్తంబున॥) క॥ పలికెడిది భాగవత మఁట। పలికించెడువాఁడు రామభద్రుండఁట నేఁ। బలికిన భవహర మగునఁట। పలికెద వేఱొండు గాథఁ బలుకఁగ నేలా॥) గీ॥ భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు। శూలికైనఁ దమ్మిచూలికైన। విబుధజనుల వలన విన్నంత కన్నంత। దెలియ వచ్చినంత దేటపఱతు॥) క॥ కొందఱికిఁ దెనుఁగు గుణమగుఁ। గొందఱికిని సంస్కృతంబు గుణమగు రెండున్। గొందఱికి గుణములగు నే। నందఱ మెప్పింతుఁ గృతుల నయ్యై యెడలన్॥) మ॥ ఒనరన్ నన్నయ తిక్కనాది కవు లీ యుర్విం బురాణావళుల్। తెనుఁగుల్ సేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు దా నెట్టిదో। తెనుఁగుం జేయరు మున్ను భాగవతమున్ దీనిం దెనింగించి నా। జననంబున్ సఫలంబు సేసెదఁ బునర్జన్మంబు లేకుండఁగన్॥) మ॥ లలితస్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం।జులతాశోభితమున్ సువర్ణసుమనస్సుజ్ఞేయమున్ సుందరో।జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబునై। వెలయున్ భాగవతాఖ్యకల్పతరు వుర్విన్ సద్ద్విజశ్రేయమై॥) వ॥ ఇట్లు భాసిల్లెడి శ్రీమహాభాగవతపురాణ పారిజాతపాదప సమాశ్రయంబున హరికరుణావిశేషంబునఁ గృతార్థత్వంబు సిద్ధించెనని బుద్ధి నెఱింగి లేచి మఱికొన్ని దినంబులకు నేకశిలానగరంబునకుం జనుదెంచి యందు గురువృద్ధబంధుజనానుజ్ఞాతుండనై॥) సీ॥ కౌండిన్యగోత్రసంకలితుఁ డాపస్తంబసూత్రుండు పుణ్యుండు సుభగుఁడైన। భీమనమంత్రికిఁ బ్రియపుత్త్రుఁ డన్నయ కలకంఠి తద్భార్య గౌరమాంబ। కమలాప్తు వరమునఁ గనియె సోమన మంత్రి వల్లభ మల్లయ వారి తనయుఁ। డెల్లన యతనికి నిల్లాలు మాచమ వారి పుత్త్రుఁడు వంశవర్ధనుండు। లలితమూర్తి బహుకళానిధి కేసన। దానమాననీతిధనుఁడు ఘనుఁడు। తనకు లక్కమాంబ ధర్మగేహిని గాఁగ। మనియె శైవశాస్త్రమతముఁ గనియె॥) క॥ నడవదు నిలయము వెలువడి। యడవదు పరపురుషు గుణము దనపతి నొడువున్। గడవదు పితరుల కరుణలు। విడువదు మల్లాంబ విబుధవిసరము వొగడన్॥) ఉ॥ మానినులీడు గారు బహుమాననివారితదీనమానస। గ్లానికి దానధర్మమతిగౌరవమంజులతాగభీరతా। స్థానికి మద్సానికి సదాశివపాదయుగార్చనానుకంపానయవాగ్భవానికిని బమ్మెర కేసయ లక్కసానికిన్॥) క॥ ఆ మిథునమునకుఁ బుట్టితి। నేమిసుపురహరజాతుఁ డీశ్వరసేవా। కాముఁడు దిప్పయ పోతయ। నామవ్యక్తుండ సాధునయయుక్తుండన్॥) వ॥ అయిన నేను నా చిత్తంబున శ్రీరామచంద్రు సన్నిధానంబుఁ గల్పించుకొని॥ —షష్ఠ్యంతములు.— ఉ॥ హారికి నందగోకులవిహారికిఁ జక్రసమీరదైత్యసంహారికి। భక్తదుఃఖపరిహారికి గోపనితంబినీమనోహారికి। దుష్టసంపదపహారికి ఘోషకుటీపయోఘృతాహారికి బాలకగ్రహమహాసురదుర్వహతాపహారికిన్॥) ఉ॥ శీలికి నీతిశాలికి వశీకృతశూలికి బాణహస్తనిర్మూలికి ఘోరనీరదవిముక్తశిలాహతగోపగోపికా। పాలికి వర్ణధర్మపరిపాలికి నర్జునభూజయుగ్మసం। చాలికి మాలికిన్ విపులచక్రనిరుద్ధమరీచిమాలికిన్॥) ఉ॥ క్షంతకుఁ గాళియోరగవిశాలఫణావళినర్తనక్రియా। రంతకు నుల్లసన్మగధరాజచతుర్విధఘోరవాహినీ। హంతకు నింద్రనందననియంతకు సర్వచరాచరావళీ। మంతకు నిర్జితేంద్రియసమంచితభక్తజనానుగంతకున్॥) ఉ॥ న్యాయికి భూసురేంద్రమృతనందనదాయికి రుక్మిణీమన।స్స్థాయికి భూతసన్మదవిధాయికి సాధుజనానురాగసం।ధాయికిఁ బీతవస్త్రపరిధాయికిఁ బద్మభవాండభాండని। ర్మాయికి గోపికానివహమందిరయాయికి శేషశాయికిన్॥) వ॥ సమర్పితంబుగా నే నాంధ్రంబున రచియింపం బూనిన శ్రీమహాభాగవతపురాణంబునకుం గథాప్రారంభం బెట్టి దనినన్॥

శ్రీమద్భాగవతకథా ప్రారంభము.

సీ॥ విశ్వజన్మస్థితివిలయంబు లెవ్వని వలన నేర్పడు ననువర్తనమున । వ్యావర్తనమునఁ గార్యములందభిజ్ఞుఁడై తాన రాజగుచుఁ జిత్తమునఁ జేసి। వేదంబు లజునకు విదితముల్ గావించె నెవ్వఁడు బుధులు మోహింతు రెవ్వనికి నెండమావుల నీట గాచాదులను న్యోన్యబుద్ధిఁ దానడరునట్లు। త్రిగుణసృష్టియందు దీపించి సత్యము । భంగిఁ దోఁచు నట్టి ప్రభు నిరస్త। కుహకు దేవ్వఁడతని గూరి చింతించెద। ననఘు సత్యుఁ బరుని ననుదినంబు॥ వ॥ ఇట్లు సత్యంపరంధీమహి యను గాయత్రీ ప్రారంభంబున గాయత్రీనామ బ్రహ్మస్వరూపంబై మత్స్యపురాణంబులోన గాయత్రి నధికరించి ధర్మవిస్తరంబును వృత్రాసురవధంబు నెందుం జెప్పంబడు నదియు భాగవతం బని పలుకుటం జేసి యీ పురాణంబు శ్రీమహాభాగవతం బనం జెప్పుచుండు॥ సీ॥ శ్రీమంతమై మునిశ్రేష్ఠకృతంబైన భాగవతంబు సత్కృతిఁ దోఁప। వినఁగోరు వారల విమలచిత్తంబులఁ జెచ్చెర నీశుండు సిక్కుఁ గాక। యితరశాస్త్రంబుల నీశుండు సిక్కునె యెంచి వారలకు నిర్మత్సరులకుఁ। గపటనిర్ముక్తులై కాంక్ష సేయక యునుదగిలి యుండుట మహాతత్త్వబుద్ధిఁ । బరగ నధ్యాత్మకాది తాపత్రయంబు । నడఁచి పరమార్థభూతమై యధికసుఖదమై సత్యమై యెసఁగుచునుండు। వస్తువెఱుఁగఁగఁ దగు భాగవతమునందు॥ గీ॥ వేదకల్పవృక్షవిగళితమై శుక। ముఖసుధాద్రవమున మొనసియున్న। భాగవతపురాణఫలరసాస్వాదన। పదవిఁ గనుఁడు రసికభావవిదులు॥ క॥ పుణ్యంబై మునివల్లభ। గణ్యంబై కుసుమఫలనికాయోల్లసితా। గణ్యంబై నైమిశాఖ్యా। రణ్యంబు నొప్పుఁ బరణ్యంబులలోన్॥ వ॥ మఱియు నమ్మధువైరిమందిరంబునుం బోలె మాధవసహితంబై - బ్రహ్మగేహంబునుం బోలె శారదాన్వితంబై నీలగళసభానికేతనంబునుం బోలె వహ్నివరుణసమీరణచంద్రరుద్రహైమవతీకుబేరవృషభగాలవశాండిల్యపాశుపతజటిలమండితంబై - బలభేదిభవనంబునుం బోలె నైరావతాభ్రంకరరంభాగణికాభిరామంబై ధనదాగారంబునుం బోలె శంఖకుందముకుందసుందరంబై - మురాసురనిలయంబునుం బోలె నున్మత్తరాక్షసవంశసంకులంబై - రఘురామయుద్ధంబునుం బోలె నిరంతరశరరోగ్రానలశిఖాబహుళంబై - పరశురామభండనంబునుం బోలె నర్జునోద్భేదంబై దానవసంగ్రామంబునుం బోలె నదితిజంభనికుంభశక్తియుక్తంబై - కౌరవసంగరంబునుం బోలె ద్రోణార్జునకాంచనస్యందనకదంబసమేతంబై - కైలాసశైలంబునుం బోలె మహోన్నతశల్యసహకారంబై సముద్రసేతుబంధనంబునుం బోలె నలనీలపనసాద్రిప్రదీపితంబై - భర్గభజనంబునుం బోలె నానాశాఖాలేఖాఫలితంబై - మేరుకోదండంబునుం బోలె బున్నాగశిలీముఖభూషితంబై - నరసింహరూపంబునుం బోలెఁ గేసరకిరజకాంతంబై నాట్యరంగంబునుం బోలె నటనటీసుషిరాన్వితంబై శైలజానిటలంబునుం బోలెఁ జందనకర్పూరతిలకాలంకృతంబై - వర్షాగమంబునుం బోలె నింద్రబాణాసనమేఘకరకకమనీయంబై నిగమంబునుం బోలె గాయత్రీవిరాజితంబై - మహాకావ్యంబునుం బోలె సరసవృత్తలతాకలితంబై - వినతానిలయంబునుం బోలె సుపర్ణరుచిరంబై - యమరావతీపురంబునుం బోలె సుమనోలలితంబై - కైటభోద్యోగంబునుం బోలె మధుమాంసలంబై - పురుషోత్తమసేవనంబునుం బోలె నమృతఫలదంబై ధనంజయసమీకంబునుం బోలె భ్రమరకపరాగంబై - వైకుంఠపురంబునుం బోలె లక్ష్మీపుండరీకవిలసితంబై - నందఘోషంబునుం బోలెఁ గృష్ణసారసుందరంబై - లంకానగరంబునుం బోలె రామామహిషీవంచకసమేతంబై - సుగ్రీవసైన్యంబునుం బోలె గజగవయశరభశోభితంబై - నారాయణస్థానంబునుం బోలె నీలకంఠహంసకౌశికశుకభరద్వాజతిత్తిరిభాసురంబై - మహాభారతంబునుం బోలె నేకచక్రబకకంకధార్తరాష్ట్రశకునినకులసంచారసమ్మిళితంబై - సూర్యరథంబునుం బోలె ననూరుతరప్రవాహంబై - జలదకాలసంధ్యాముహూర్తంబునుం బోలె బహువితతజాతిసౌమనస్యంబై - యొప్పు నైమిశంబను శ్రీవిష్ణుక్షేత్రంబునందు శౌనకాదిమహామునులు స్వర్లోకగీయమానుండగు హరిం జేరంగోరి సహస్రవర్షంబులను స్థానకాలంబు గల సత్రసంజ్ఞికంబైన యాగంబు సేయుచుండి రందొక్కనాఁడు వారలు రేపకడ నిత్యనైమిత్తికహోమంబు లాచరించి సత్కృతుండై సుఖాసీనుండై యున్న సూతుం జూచి॥ క॥ ఆతాపసు లిట్లనిరి వి। నీతున్ విజ్ఞాతపఠితనిఖిలపురాణ। వ్రాతున్ నుతహరిగుణసం। ఘాతున్ సూతున్ నితాంతకరుణోపేతున్॥ మ॥ సమతం దొల్లి పురాణపంక్తు లితిహాసశ్రేణులున్ ధర్మశాస్త్రములుం జాలనుపన్యసించితివి వేదవ్యాసముఖ్యుల్ మునుల్। సుమతిం జేసిన వెన్ని యన్నియును దోఁచున్ నీమదిన్ దత్ప్రసాదమునం జేసి యెఱుంగ నేర్తువు సమస్తంబున్ బుధేంద్రోత్తమా॥ క॥ గురువులు ప్రియశిష్యులకుం। బరమరహస్యములు దెలియఁబలుకుదు రచలస్థిరకల్యాణం బెయ్యది। పురుషులకును ని

యుంచి బోధింపుతగరా. క॥ మున్నాఁడవు చిరకాలము। గన్నాఁడవు సెక్కులైన గ్రంథార్థంబుల్। విన్నాఁడవు వినఁదగినవి యున్నాఁడవు పెద్దలొద్దను న్నతగోష్ఠిన్॥ వ॥ అలసులు మందబుద్ధియుక్తులు నల్పతరాయువులు రోగసంకలితులు మందభాగ్యులు సుకర్మంబు లెయ్యవి సేయఁజాలరు కలియుగంబున మానవులు గావున నెయ్యది సర్వసౌఖ్యమై। యెవ్వఁడు సేమిటం బొందు మనోశాంతి యెట్లగు నది నీవు సెప్పవే॥ సీ॥ ఎవ్వని యవతారమెల్ల లోకములకు సుఖమును వృద్ధియు సొరిది జేయు। నెవ్వని శుభనామమే ప్రొద్దు నుడువంగ సంసారబంధంబు సమసిపోవు। నెవ్వని చరితంబు హృదయంబుఁ జేర్చిన భయమంది మృత్యువు పరువు వెట్టు। నెవ్వని పదనది నీరు పారు జలములు సేవింప నైర్మల్యసిద్ధిగలుఁగు। దపసు లెవ్వని పాదంబు దగిలి శాంతి తెరువుగాంచి రవసు వేవరు లెవరు। నెవ్వఁడు [illegible] నెఱుఁగింపు మిద్ధచరిత॥ క॥ భూషణములు సెప్పులకును। పేషణములు భృత్యతతికి భేషణములు హృ[illegible] కల్యాణవి। శేషదములు హరిగుణోపవిత భాషణముల్॥ క॥ కలిదోషనివారకమై। యలఘు యశో[illegible] కథనము నిర్మలగతి గోరుచుఁ బురుషుఁడు। వెలయఁగ నెవ్వఁడు దగిలిన [illegible] గీ॥ అనఘుఁడగు [illegible] వారికి మాటమాటకధిక మధురమైన। యుత్తమశ్లోక కథనమాకర్ణనము సేయుఁ దలఁపుగలదు మాకుఁ దనివి లేదు॥ [illegible] ॥ నరనాటకంబున [illegible] సుధారస [illegible] రావలె। పరలంగాక [illegible] చంద్ర [illegible] సురక్షింపుము। [illegible] జనుస్సంభావితాసేకుడు। స్వరగంభీర [illegible] ॥ హరి నామ కథన దావానలజ్వాలలఁ గాల వే ఘోరాఘ కాననములు। వైకుంఠవర్ణనవాయుసంఘములచే పోలఁగవే బహుదుఃఖతోయదములు। [illegible] నాభ ధ్యాన కంఠీరవములచే గాల వే సంతాపసంజనములు। నారాయణస్మరణ ప్రభాకరదీప్తిఁ దీర వెప్పగిదిఁ దిమిరతతులు। నళిననయన భక్తినావఁ జేరఁగాకనే। సారజల[illegible] దాటి వచ్చెగరాదు। వేయునేల మాకు [illegible] ప్రభావంబు। తెలుపుమయ్య సూత శీల మేత॥ వ॥ మరియు [illegible] మానవుండు [illegible] నై సమార్థపుం [illegible] సహితుండై [illegible] పరాక్రమంబులు సేసెను [illegible] వివరింపుము కలియుగంబు రాఁగ [illegible] క్షేత్రంబు [illegible] సత్రనిమిత్తంబున [illegible] నెడఁగలిగె [illegible] దైవయోగంబున॥ క॥ జలరాశి దాఁటఁ గోరెడి। కలము [illegible] గర్ణధారుఁ గాంచిన భంగిన్। కలిదోషహరణ వాంఛా। కలితులమగు మేము నిన్నుఁ గంటిమి సూతా॥ క॥ [illegible] ధర్మ [illegible] భారము [illegible] కృష్ణుఁ డాత్మపదమున కేఁగన్। భారము [illegible] లేక యెవ్వని [illegible] బుబలుపు సెప్పి [illegible] నాథా।

——✿ సూతుండు నారాయణకథా ప్రశంస చేయుట. ✿——

వ॥ అని యిట్లు [illegible] సంశయమ్ములయిన శౌనకాది మునిశ్రేష్ఠులు [illegible] మహాహర్షణపుత్రుండైన యుగ్రశ్రవసుండను పేరనొప్పు [illegible] పురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన సూతుండు [illegible] యెవ్వఁడు [illegible] దయాయుక్తుండై సన్యాసియై [illegible] సుకుమారయు [illegible] వ్యాసుండు [illegible] వృక్షములు [illegible] తన్మయత్వంబు ప్రతిధ్వనులు [illegible] జేసెను [illegible] బాదరాయణి [illegible] ॥ సీ॥ కార్యవర్గంబును కారణసంఘంబు [illegible] నాత్మతత్త్వ [illegible] ధ్యాత్మ [illegible] దెలియఁజేయఁజాలు దీపమగుచు। సకల వేదములకు సారాంశమై యేమై యసాధారణమగు ప్రభావ। [illegible] పురాణరాజంబును గాఢసంసారాంధకారపటలి। [illegible] వారికి [illegible] నేత్రమై [illegible] నేర్పడంగ। [illegible] నామధేయము [illegible] విమలబుద్ధి జ్ఞానవర్తనీయు [illegible] ॥ క॥ నారాయణునకు నరునకు। భారతికి [illegible] వ్యాసునకు [illegible] నమస్కారము సేసి వదింతును। [illegible] బంధంబుల్॥ వ॥ అని యిట్లు దేవతా నమస్కారంబు సేసి యిట్లనియె మునీంద్రులారా [illegible] అఖిలలోకమంగళంబైన ప్రయోజనంబు [illegible] లేమి [illegible] సంప్రశ్నంబు సేయ [illegible] నెవ్విధంబున నాత్మ ప్రసన్నంబు [illegible] భక్తి [illegible] మార్గంబున వాసుదేవుని యందుఁ బ్రయోగింపఁబడిన భక్తియోగంబు [illegible] జ్ఞానంబులం బుట్టించు నారాయణకథల నెయ్యే ధర్మంబులు [illegible] అపవర్గపర్యంతంబా [illegible] ఐకాంతికంబు [illegible] ధర్మంబునకు వ్యభిచారియైన [illegible] కామంబు ఫలంబు గాదు [illegible] భోగంబైన కామంబునకు నింద్రియప్రీతి ఫలంబు గాదు [illegible] పుజీవించునంత [illegible] ఫలంబు జీవ [illegible] కర్మములచేత నెయ్యది ప్రసిద్ధి యదియ సార్థకంబు గాదు తత్త్వజిజ్ఞాసయను నది ధర్మజిజ్ఞాస [illegible] తత్త్వ [illegible] తత్త్వవిదులు జ్ఞానమను పేర నద్వయమైన యది తత్త్వమని యెఱుం

గుమరు ఆతత్త్వంబు నౌపనిషదమలచేతం బ్రహ్మంబనియు హైరణ్యగర్భులచేతం బరమాత్మయనియు సాత్త్వతులచేత భగవంతుండనియును బలుకంబడు. వేదాంతశ్రవణంబున గ్రహింపంబడిన జ్ఞానవైరాగ్యంబులతోడం గూడిన భక్తిచేతం దత్పరులైన పెద్దలు క్షేత్రజ్ఞుండైన యాత్మయందుం బరమాత్మం బొడగందురు. ధర్మంబునకు భక్తిఫలంబు పురుషులు వర్ణాశ్రమ ధర్మభేదంబులం జేయు ధర్మంబునకు మాధవుండు సంతోషించుటయె సిద్ధి. యేకచిత్తంబున గోవిందు నాకర్ణింప వర్ణింపం దగుం జక్రాయుధధ్యానమను ఖడ్గంబున వివేకవంతులహంకారంబను కర్మంబు ద్రుంచి నైతురు. భగవంతునియందు శ్రద్ధయు నపవర్గదంబగు తత్కథాశ్రవణాదులం దాసక్తియు బుణ్యతీర్థావగాహన మహత్సేవాముల చేసిద్ధించుం. గర్మనిర్మూలన హేతువులైన కమలలోచను కథలం దెవ్వండు రతిసేయు విననిచ్చగించు వానికితరంబు లేవియు దివ్యపుణ్యశ్రవణకీర్తనుండైన కృష్ణుండు తనకథలు విను వారి హృదయంబులందు నిలిచి యశుభంబులాచరించు నశుభంబులు నిరసించు నశుభంబులు నష్టంబులయిన భాగవత సేవావిశేషంబున నిశ్చలభక్తియు నయ్యెడుం. భక్తిగలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదుల వశంబు గాక చిత్తంబు సత్త్వగుణంబునం బ్రసన్నంబగుం. బ్రసన్నమనస్కుండై ముక్తసంగుండైన నీశ్వరతత్త్వజ్ఞానంబు సిద్ధించు నీశ్వరుం డుగానంబడినం జిజ్జడగ్రంథిరూపంబైన యహంకారంబు భిన్నంబగు నహంకారంబు భిన్నంబైన నసంభావనాదిరూపంబులగు సంశయంబులు విచ్ఛిన్నంబులగు సంశయవిచ్ఛేదంబైన నప్రారబ్ధఫలంబులైన కర్మంబులు నశించుం గావున ॥ క॥ గురుమతులు దపసులంతఃకరణంబుల శుద్ధిసేయ ఘనరత భక్తిన్ । హరియందు సమర్పింతురు । పరమానందమున భిన్న భవబంధనులై ॥ తరల॥ పరమపూరుషుఁ డొక్కఁ డాఢ్యుఁడు పాలనోద్భవ నాశముల్ । సొరిదిఁ జేయు ముకుంద పద్మజ శూలిసంజ్ఞలఁ బ్రాకృత । స్ఫురిత సత్త్వరజస్తమంబులఁ బొందునం దమశుభస్థితుల్ । హరిచరాచరకోటికిచ్చు ననంత సత్త్వనిరూఢుఁడై ॥ వ॥ మరియు నొక్క విశేషంబు గలదు కాష్ఠంబుకంటె ధూమంబు ధూమంబుకంటెఁ ద్రయీమయంబైన వహ్నియు నెట్లు విశేషంబగు నట్లు తమోగుణంబుకంటె రజోగుణంబు రజోగుణంబుకంటె బ్రహ్మప్రకాశకంబగు సత్త్వగుణంబు విశిష్టంబగుం దొల్లి మునులు సత్త్వమయుండగు భగవంతు హరి నధోక్షజుం గొలిచి రిక్కొందఱు సంసారమందలి మేలుకొఱకు నన్యుల సేవించుచుందురు మోక్షకాములైన వారలు ఘోరరూపులైన భూతపతుల విడిచి దేవతాంతరనింద సేయక శాంతులై నారాయణకథలయందే ప్రవర్తింతురు కొందరు రాజసతామసులై సిరియు నైశ్వర్యంబును బ్రజలునుం గోరి పితృభూత ప్రజేశాదుల నారాధింతురు మోక్షమిచ్చుటం జేసి నారాయణుండు సేవ్యుండు వేదయాగయోగక్రియాజ్ఞాన తపోగతి ధర్మంబులు వాసుదేవపరంబులు నిర్గుణుండై పరమేశ్వరుండు గుణములు లేకుండుచుం ద్రిగుణంబులతోడం గూడిన తనమాయచేత నింతయు సృజియించి గుణవంతుని చందంబున నిజమాయావిలసితంబులైన గుణంబులలోఁ బ్రవేశించి విజ్ఞాన విజృంభితుండై వెలుంగు నగ్ని యొక్కటియయ్యుఁ బెక్కు మ్రానులందుం దేజరిల్లుచుం బెక్కండై తోఁచు విధంబున విశ్వాత్మకుండైన పురుషుండొక్కండ తనవలనం గలిగిన నిఖిలభూతంబులందు ననంతరూపంబున దీపించు నతండు మనోభూత సూక్ష్మేంద్రియంబులతోడం గూడి గుణమయంబులైన భావంబులం దనచేత నిర్మితంబులైన భూతంబులందు దగులువడక తద్గుణంబుల ననుభవంబు సేయుచు లోకకర్తయైన యతండు దేవతిర్యఙ్మనుష్యాదిజాతులందు లీలనవతరించి లోకంబుల రక్షించునని మరియు సూతుండిట్లనియె ॥ సీ॥ మహదహంకారతన్మాత్రసంయుక్తుండై చాఱు షోడశకళా సహితుఁడగుచుఁ । బంచమహాభూత భాసితుండై శుద్ధసత్త్వుండై సర్వాతిశాయియగుచుఁ । జరణోరుభుజముఖశ్రవణాక్షి నాసాశిరములు నానాసహస్రముల వెలుఁగ । నంబరకేయూరహారకుండలకిరీటాదులు పెక్కు వేలమరుచుండఁ । బురుషరూపంబు ధరియించి పరుఁడనంతుఁ । డఖిలభువనైకకర్తయై యలఘుగతి

✱ భగవంతుని యేకవింశత్యవతారములు. ✱

గీ॥ మానితోదారజలరాశిమధ్యమునను । యోగనిద్రావిలాసియై యొప్పుచుండు ॥ (వ॥ అది సకలావతారంబులకు మొదలి గనివైన శ్రీమన్నారాయణదేవుని విరాజమానంబైన దివ్యరూపంబు దానిం బరమయోగీంద్రులు దర్శించుచుందురు అప్పరమేశ్వరు నాభీసరసిజంబువలన సృష్టికర్తలలోన శ్రేష్ఠుండైన బ్రహ్మ యుదయించె నతని యవయవసంస్థానంబులయందు లోకవిస్తారంబులు గల్పింపంబడియె మొదల నద్దేవుండు కౌమారాఖ్యసర్గంబు నాశ్రయించి బ్రాహ్మణుండై దుష్కరంబైన బ్రహ్మచర్యంబు చరియించె రెండవ మారు జగజ్జననంబు కొఱకు రసాతలగతయైన భూమి నెత్తుచు యజ్ఞేశుండై వరాహదేహంబు దాల్చె మూడవ తోయంబున నారదుండను దేవఋషియై కర్మనిర్మోచకంబైన వైష్ణవతంత్రంబు సెప్పె నాలవపరి ధర్మభార్యా

షర్గమునందు నరనారాయణాభిధానుండై సుస్థిరాత్ముఁడై తపంబు సేసె పంచమావతారంబునం గపిలుండను సిద్ధేశుండై యాసురియను బ్రాహ్మణునకు దత్త్వసంఖ్యానిర్ణయంబుగల సాంఖ్యంబు నుపదేశించె షష్ఠావతారంబున ననసూయాదేవి యందు నత్రిమహామునికిం గుమారుండై యలర్కునికిఁ బ్రహ్లాదముఖ్యులకు నాత్మవిద్యం దెలిపె సప్తమావతారంబున నాకూతి యందు రుచికి జన్మించి యజ్ఞుండనం బ్రకాశమానుండై యమాదిదేవతలతోడం గూడి స్వాయంభువమన్వంతరంబు రక్షించె నష్టమమూర్తిని మేరుదేవియందు నాభికి జన్మించి యురుక్రముండనం బ్రసిద్ధుండై విద్వజ్జనులకుఁ బరమహంసమార్గంబు ప్రకటించె ఋషులచేతం గోరంబడి తొమ్మిదవ జన్మంబునఁ బృథుచక్రవర్తియై భూమి ధేనువుం జేసి సమస్తవస్తువులం బిదికెఁ జాక్షుషమన్వంతర సంప్లవంబున దశమంబైన మీనావతారంబు నొంది మహీరూపమగు నావ నెక్కించి వైవస్వతమనువు నుద్ధరించె సముద్రమథన కాలంబునం బదునొకండవ మారు గమఠాకృతిని మందరాచలంబు దన పృష్ఠకర్పరంబున నేర్పరియై నిలిపె ధన్వంతరి యను బండ్రెండవ తనువున సురాసుర మథ్యమాన క్షీరపాథోధి మధ్యభాగంబున నమృతకలశహస్తుండై వెడలె మోహినిచే సురల నమృతాహారులం గావించెఁ బదమూడవదియైన మోహినీ వేషంబున సురాసురుల మోహితులం జేసె పదునాలుగవదియైన నరసింహరూపంబునం గనకకశిపుని సంహరించె బదియేనవదియైన కపటవామనావతారంబున బలినిఁ బద త్రయంబు యాచించి మూఁడులోకంబుల నాక్రమించెఁ బదియాఱవదియైన భార్గవరామాకృతిని గుపిత భావంబున నాల్చి బ్రాహ్మణద్రోహులైన రాజుల నిరువదియొకమారు వధియించి భూమి నిఃక్షత్రియశూన్యంబు గావించెఁ బదియేడవదియైన వ్యాసగాత్రంబున నల్పమతులైన పురుషులం గరుణించి వేదవృక్షంబునకు శాఖ లేర్పరచె బది నెనిమిదవదైన రామాభిధానంబున దేవకార్యార్థంబు రాజత్వంబు నొంది సముద్రనిగ్రహాది పరాక్రమంబు లాచరించె నేకోనవింశతివింశతితమంబులైన రామకృష్ణావతారంబుల చే యదువంశంబునం దు సంభవించి విశ్వంభరాభారంబు నివారించె నేకవింశతితమంబైన కలియుగాద్యవసరంబున రాక్షసవ్యామోహనంబుకొఱకు మధ్యగయాప్రదేశంబున జినసుతుండై బుద్ధనామధేయంబునం దేజరిల్లు యుగసంధియందు వసుంధరాధీశులు చోరప్రాయులైన సంహరింప విష్ణుయశుండను విప్రునకుఁ గల్కి యను పేర నుద్భవింపం గలండని యిట్లనియె॥) మ॥ సరసిం బాసిన బాధుకాలువల యోజన్ విష్ణునందైన శ్రీ। కరనానాప్రకటావతారముల సంఖ్యాతంబులుర్వీశులున్ । సురలున్ బ్రాహ్మణసంయమీంద్రులు మహామర్త్యుల్ విష్ణువంశాంశజుల్ । హరికృష్ణుండు బలానుజన్ముఁడెడ లేఁ డా విష్ణుఁడౌ నేర్పడన్॥) క॥ భగవంతుం డగు విష్ణువు । జగముల కెవ్వేళ రాక్షసవ్యథ గలుగున్ । దగ నవ్వేళలఁ దడయక యుగయుగమునఁ బుట్టి కాచు నుద్యల్లీలన్॥) గీ॥ అతిరహస్యమైన హరిజన్మకథనంబుఁ । మనుజుఁ డెవ్వఁ డేని మాపు రేపుఁ । జాలభక్తితోడఁ జదివిన సంసార । దుఃఖరాశిఁ బాసి తొలఁగిపోవు॥) వ॥ వినుండు అరూపుండైన జీవుండు చిదాత్మకుండై బరగు జీవునికిఁ బరమేశ్వరుమాయాగుణంబులైన మహదాదిరూపంబుల చేత నాత్మాధారస్థానంబు గా విరచితంబైన స్థూలశరీరంబు గగనంబునందుఁ బవనాశ్రిత మేఘసమూహంబును గాలియందుఁ బార్థివధూళి ధూసరత్వంబును నేరీతినట్లు ద్రష్టయగు నాత్మయం దదృశ్యత్వము బుద్ధిమంతులు గాని వారిచేత నారోపింపఁబడు నీస్థూలరూపముకంటె నదృష్టగుణంబై యశ్రుతంబైన వస్తువటం జేసి వ్యక్తంబు గాక సూక్ష్మంబై కరచరణాదులు లేక జీవునికి నొండొక రూపము విరచితమై యుండు సూక్ష్మంబైన జీవుని వలనను భ్రాంతిగమనాగమనంబులం బునర్జన్మంబు దోఁచునపుడీ స్థూలసూక్ష్మరూపంబులు రెండును స్వరూపసమ్యగ్జ్ఞానంబున నిషేధింపంబడునని తెలియు నవిద్యం జేసి యాత్మకుఁ గల్పింపంబడెనని యెద్ది హేతువు వలన నపుడు జీవుండు బ్రహ్మదర్శనము ననుజ్ఞానంబునకధికారియగునట్టి బ్రహ్మజ్ఞానమతివిశారదమై యీశ్వరునిదై క్రీడించునట్టి మతిప్రకాశంబున నవిద్య యనంబడుచున్న మాయ యుపరతయై తాను విద్యారూపంబునం బరిణత యగునప్పుడు జీవోపాధియైన స్థూలసూక్ష్మరూపంబును దహించి జీవుండు గాష్ఠంబు లేకఁ దేజరిల్లు వహ్ని చందంబునఁ దాన యుపరతుండై బ్రహ్మస్వరూపంబునం బొంది పరమానందంబున విరాజమానుండగు నిట్లు తత్త్వజ్ఞులు సెప్పుదురని సూతుండిట్లనియె॥) చ॥ జననము లేక కర్మములజాడల బోక సమస్తచిత్తవర్తనుఁడగు చక్రికిన్ గవులు దారపరంబుల జన్మకర్మముల్ । వినుతులు సేయుచుండుదురు వేదరహస్యములందు నెందుఁ జూ । చిన మఱి లేవు జీవునికిఁ జెప్పిన కైవడి జన్మకర్మముల్॥) మ॥ భువనశ్రేణి నమోఘలీలుఁడగుచున్ బుట్టించు రక్షించు నం । తవిధిం జేయు మునుంగఁ డందు బహుభూతవ్రాతమం దాత్మతం । త్రవిహారస్థితుఁడై షడింద్రియసమాస్త్రప్రీతియున్ దవ్వులన్ । దివిభంగిం గొను జిక్కడింద్రియములన్ ద్రిష్ఠన్ నిబంధించుచున్॥) చ॥ జగదధినాథుఁడైన హరిసన్మ

తతలీలల నామరూపముల్ దగిలి మనోవచోగతులఁ దాకీక చాతురి యెంతగల్గినన్ । మిగిలి కుతర్కవాదిదగ మేరలు చేసి
తొడుఁగంగ నేర్చునే । యగణితవర్తనక్రమము నజ్ఞుఁ డెటింగి నుతింప నోపునే ॥) ఉ॥ ఇంచుకమాయ లేక మది నెప్పుడు బాయని
భక్తితోడ వ । ర్తించుచు నెవ్వఁడేని హరిదివ్యపదాంబుజగంధరాశి సే । వించు నతండె కాంచు నరవిందభవాదుల కైన దుర్లభో
దంచితమైన యా హరియుదారమహాద్భుతకర్మమార్గముల్ ॥) మ॥ హరిపాదద్వయభక్తి మీవలన నిట్లారూఢమై యుండు
నే । తిరుగం బారదు చిత్తవృత్తి హరిపై దీపించి మీలోపలన్ । ధరణీదేవతలార మీరలు మహాధన్యుల్ సమస్తజ్ఞులున్ । హరి
చింతామృతముం జెందవెన్న మనుజన్మాంతవ్యథాయోగముల్ ॥) సీ॥ పుణ్యకీర్తినుఁడైన భువనేశుచరితంబు బ్రహ్మతుల్యంబై
న భాగవతము । సకలపురాణరాజము దొల్లి లోకభద్రముగఁ బుణ్యముగ మోదముగ బ్రీతి । భగవంతుఁడగు వ్యాసభట్టారకు
ఁ డొనర్చి శుకుఁ డనియెడు దనసుతుని చేతఁ । జదివించె నింతయు సకలవేదేతిహాసముల లోపల నెల్లసారమైన । యీపురాణమెల్ల
నెలమి నా శుకయోగి । యంగన మవచ్చి ఘనవిరక్తి । యొదవి మునులతోడ నుపవిష్టుఁడగు పరీక్షిన్నరేంద్రుడనుఁగఁ జెప్పె విను
డు ॥) వ॥ కృష్ణుండు ధర్మజ్ఞానాదులతోడం దనలోకంబునకుం జనిన పిమ్మటం గలికాలదోషాంధకారంబున నష్టదర్శనులైన జ
నులకు నిప్పు డీపురాణంబు కమలబంధునిభంగి నున్నది నాడం దమ భూరితేజుండై కీర్తించుచున్న విప్రఋషివలన నే బఠించిన
క్రమంబున నా మదికి గోచరించిన నంతయు వినుపించెద నని సూతునకు మునివరుండైన శౌనకుం డిట్లనియె ॥) శా॥ సూతా యే
యుగవేళ నేమిటికి నెచ్చోటన్ మునిశ్రేష్ఠునే । శ్రోతల్ గోరిరి యేమి హేతువునకై శోధించి లోకైకవి । ఖ్యాతిన్ వ్యాసుఁ
డు మున్న భాగవతముం గల్పించెఁ దత్పుత్రుఁడే । ప్రీతిన్ రాజున కీపురాణకథఁ జెప్పెన్ జెప్ప వేయంతయున్ ॥) వ॥ ఋద్ధేం
ద్రా వ్యాసపుత్రుండైన శుకుండు మహాయోగి సమదర్శనుండు ఏకాంతమతి మాయాశయనంబువలనం దెలిసిన వాఁడు
గూఢుండు మూఢునిక్రియ నుండు నిరస్తభేదుండని యెఱుంగాకి ॥) తరల॥ శుకుఁడు గోచియు లేకఁ బైఁ జనఁ జూచి తోయములం
దమల । జ్జకుఁ జలింపకఁ జీరలొల్లక జల్లులాడెడి దేవక । న్యకలు హా శుక యంచు వెన్కఁ జనంగ వ్యాసుని జూచియం । శుకములన్
ధరియించి సిగ్గున సుక్కిరం దలుధీ ధీ ॥) వ॥ మఱియును నగ్నుండును దరుణుండు నైన చనుతనకొడుకుం గని వస్త్రపరిధానం బొనరిం
పక వస్త్రధారి యు వృద్ధుండునైన తనుం జూచి చేలంబులు ధరియించు దేవర మానులం గని వ్యాసుండు కారణం బడిగిన వారలు
నీపుత్రునకు స్త్రీపురుషుల నెడ భేదదృష్టి లేక యుండు మఱియు నతండు నిర్వికల్పుండు గాన నీకు నతనికి మహదంతరంబు గల
దనిరి యంత శుకుండు కురుజాంగలదేశంబులు సొచ్చి హస్తినాపురంబునఁ బౌరజనంబులచే నెట్లు జ్ఞాతుండయ్యె మఱియును
న్మత్తుని క్రియ మూఢుని తెఱంగున జడునిభంగి నుండునమ్మహాయోగికి రాజర్షియైన పరీక్షిన్మహారాజుతోడ సంవాదం బెట్లు సి
ద్ధించె బహుకాలకథనీయంబైన శ్రీభాగవతనిగమవ్యాఖ్యానమే రీతి సాగె నయ్యోగిముఖ్యుండు గృహస్థుల గృహంబున గో
వును బిదికినయంతఁదడవు గాని నిలువఁ డందత్తండు గోదోహనమాత్ర కాలంబు సంచరించిన స్థలంబులు తీర్థంబులగుఁ బెద్ద
కాలమేకప్రదేశంబున నెట్లుండె భాగవతోత్తముండైన జనపాలు జన్మకర్మంబు లే ప్రకారంబులు వివరింపుము ॥) సీ॥ పాండ
వవంశంబు బలము మానంబును వర్ధిల్లఁ గలిమి నెవ్వాఁడు మనియెఁ । బరిపంథిరాజులు భర్మాదిధనముల నర్చింతు రెవ్వరియం
ఘ్రియుగము । కుంభజకర్ణాదికురుభటవ్యూహంబు సొచ్చి చెండాడె నే శూరుతండ్రి । గాంగేయసైనికాక్రాంత గోవర్గం
బు విడిపించి తెచ్చె నే వీరుతాత । యట్టి గాఢకీర్తియగు పరీక్షిన్మహా । రాజు విడువఁదగని రాజ్యలక్ష్మిఁ । బరిహరించి గంగఁ బ్రాయో
పవిష్టుఁడై । యసువులుండ నేల సడఁగియుండె ॥) ఉ॥ ఉత్తమకీర్తులైన మనుజోత్తము లాత్మహితంబు లెన్నరున్ । జిత్తము
లందుఁ గోరరు హసించియు లోకము లెల్ల నర్థసం । పత్తియు భూతియుం సుఖము భద్రము గోరుదు రన్యరక్షణా । త్యుత్తము
మైన మేను విభుఁ డారక యేల విరక్తిఁ బాసెనో ॥) క॥ సారములన్నియు నెఱుఁగుదు । పారగుఁడవు భాషలందు బహువిధకథనో ।

వ్యాసుండు వ్యాకులితచిత్తుండై చింతించుట.

ధారుఁడవు మాకు సర్వముఁ । బారము ముట్టంగఁ దెలియఁ బలుకు మహాత్మా ॥) వ॥ అని యడిగిన శౌనకాదిమునిశ్రేష్ఠులకు సూ
తుం డిట్లనియె తృతీయంబైన ద్వాపరయుగంబు దిరుగు సమయంబున నుపరిచరవసువు వీర్యంబునం జన్మించిన వాసవి నాఁ దగు సత్య
వతియందుఁ బరాశరునకు హరికళం జేసి విజ్ఞాని యైన వేదవ్యాసుండు జన్మించి యొకనాఁడు బదరికాశ్రమంబున సరస్వతీజ
లంబుల స్నానాదికర్మంబు లొనర్చి శుచియై పరులు లేని చోట నొంటిఁ గూర్చుండి సూర్యోదయవేళ నతీతానాగతవర్తమాన
జ్ఞుండై యా ఋషి వ్యక్తంబు గాని వేగంబుగల కాలంబునం జేసి యుగధర్మంబులకు హితంబుగా భువి సాంకర్యంబు నొందు

యుగయుగంబుల భౌతికశరీరంబులకు శక్తి సన్నము గుఁ బురుషులు నిస్సత్త్వులు ధైర్యశూన్యులు మందప్రజ్ఞులు నల్పాయువు
లు దుర్బలులు నయ్యెదరని తన దివ్యదృష్టిం జూచి సర్వవర్ణాశ్రమంబులకు హితంబు సేయందలంచి నలువురు హోతలచేత
ననుష్ఠింపందగి ప్రజలసంశుద్ధికరంబయిన వైదికకర్మంబులగు యజ్ఞంబు లెడఁ దెగకుండుటకొఱకు నేకంబయిన వేదంబు ఋగ్య
జుస్సామాథర్వణంబులను నాలుగు నామంబుల విభాగించి యితిహాసపురాణంబులన్నియుఁ బంచమవేదంబని పల్కెనందు॥
సీ॥ పైలుండు ఋగ్వేదపఠనంబు చొరఁగొనె సామంబు జైమిని చదువుచుండె। యజువు వైశంపాయనాఖ్యుండు గైకొనెఁ
దుదినథర్వము సుమంతుఁడు పఠించె। నఖిలపురాణేతిహాసముల్ మాతండ్రి రోమహర్షణుఁడు నిరూఢిఁ దాల్చెఁ। దమతమ వేద
మార్గంబులు భాగించి శిష్యసంఘములకుఁ జెప్పిరంత। శిష్యులొండొరులాత్మీయశిష్యజనుల। కందు బహుమార్గములఁ ద్రుం
చియనువదింప। బెక్కుశాఖలు గలిగి యొప్పెను విప్రులార। నిగమ మొప్పారె భూసురనివహమునకు॥ వ॥ ఇట్లు మేధాహీనులయి
న పురుషులచేత నట్టి వేదంబులు ధరియింపంబడుచున్న విమ్మట దీనవత్సలుండయిన వ్యాసుండు స్త్రీశూద్రులకుం ద్రైవ
ర్ణికాధములకు వేదంబులు విననర్హంబులు గావు ఆమూఢుల కెల్ల మేలగునని భారతాఖ్యానంబు చేసియును మునిభూతహితరతుం
డుఁ దన హృదయము సంతసింపకున్న సరస్వతీతటంబున నొంటినుండి హేతువు వితర్కింపుచుఁ దనలో నిట్లనియె॥ సీ॥ వ్రతధా
రినై వేదవహ్నిగురుశ్రేణి సన్నుతి హితకర్మములఁ గొలిచితి। వదలకుండఁ బ్రియము భారతమిషమునఁ బలికితి వేదార్థభావ
మెల్ల। మునుకొని స్త్రీశూద్రముఖరధర్మములందుఁ దెలిపితి నే జెల్లదీనఁ జేసి। యాత్మ సంతసమందదాత్మలో నీసునసంత
సింపకున్న జాడ నోఁచె। హరికి యోగివరుల కఖిలషితంబయిన। భాగవతవిధంబు బలుకనైతి। నోపమయ్యెఁ దెలివి మొన
యమునఁ బలికి। ననుచు వగచుచున్న యవసరమున॥ సీ॥ తనచేతి వల్లకీతంత్రీచయంబున సతత నారాయణశబ్దమొప్ప। నాన
నసంభూతహరిగీతరవసుధాధారల యోగీంద్రతతులు సొక్కఁ। గపిలజటాభార కాంతిపుంజంబులు దిశలు ప్రభాతవీథిఁ
హింప। దనులగ్నతులసికాదామగంధంబులు గగనాంతరాళంబు గప్పికొనఁగ। వచ్చె మింటనుండి వాసవీనందను ; డసమబాహు
లాపకనకతోడ। భద్రవిమలకీర్తిపారగుఁ డారూఢ। నయవిశారదుండు నారదుండు॥ క॥ కనియె న్నారదుఁడంతట। ఘనయో
కపిలానునిగమవిభజనవిద్యా। జనితోల్లాసుఁ భవము। ఖనిరాసుఁ గురుసుమనోవికాసుఁ వ్యాసున్॥..........

వ్యాసునికడకు నారదుఁడు వచ్చుట.

వ॥ ఇట్లు నిజాశ్రమంబునకు వచ్చిన నారదు నెఱింగి లేచి వ్యాసుండు విధిక్రమంబుల పూజించిన నతండు లేనగవు నెగడెడి
మొగంబుతో డఁబందికాతంత్రీ వ్రేలమీటుచు నిట్లనియె॥ ఉ॥ ధాతవు భారతశ్రుతివిధాతవు వేదపదార్థజాలవి। జ్ఞాతవు గా
మముఖ్యరిపుషట్కవిజేతవు బ్రహ్మతత్త్వని। ర్ణేతవు యోగినేతవు వినీతుఁడ వీవు వలంచి చెల్లరే। కాతరు కైవడిన్ వగవఁ గార
ణమేమి పరాశరాత్మజా॥ వ॥ అనిన పారాశర్యుండిట్లనియె ॥ క॥ పుట్టితి వజుతనువునఁ జే। పట్టితివి పురాణపురుషుభజనము ప
దముల్। మెట్టితివి సకలలంపద। ముట్టితివి మహాప్రబోధమును మునినాథా॥ వ॥ అదియునుం గాక నీవు సూర్యునిభంగి మూ
డులోకములం జరింతువు వాయువు పగిది నఖిలజనులలోన మెలంగుదువు సర్వజ్ఞుండవగుటం జేసి॥ క॥ నీ కెఱుఁగరాని ధర్మము
లోకములను లేదు బహులలోకిని నీవున్। నా కొఱఁతయెట్టి దంతయు। నాకుం బలుకంగవయ్య నారదకరుణన్॥ అనిన నార
దుండిట్లనియె॥ ఉ॥ అంచితమైన ధర్మచయమంతయుఁ జెప్పితి వందులోపలన్। వించుక గాని విష్ణుకథ లేర్పడఁ జెప్పవు ధర్మ
ముల్ ప్రపం। చించిన మెచ్చునే గుణవిశేషము లెన్నినఁ గాక నీ సరి। కొంచెము వచ్చునెల్లహరిఁ గొల్చనుకొంపమి చార్యవర్గజి
తా॥ మ॥ హరినామస్తుతి సేయుకావ్యము సువర్ణాంభోజహంసావళీ। సురుచిభ్రాజితమాసమానసరమ్యస్ఫూర్తిన్ వెలుం
గొందు శ్రీ। హరినామస్తుతి లేనికావ్యము విచిత్రార్థాన్వితంబయ్యు శ్రీ। కరమైయుండదు యోగ్యసూర్యులఁ వరాక్షేత్రాంబులన్
గ్రాక్కుల్॥ మ॥ అపశబ్దంబులఁ గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వపా। పహరిత్వాగము సేయుఁ గావున హరిన్ భా
వించుచుం బాడుచున్। జపముల్ సేయుచు వీనులన్ వినుచు నశ్రాంతంబుఁ గీర్తింపుచున్। పసుల్ సాధు బుధవ్యాజౌ మధుగ
దాత్త్మ నీవఁదించెంపుమా॥ వ॥ మునీంద్రా నిర్దోషకర్మంబైన బయిన జ్ఞానంబు గలిగినను హరిభక్తిలేకున్న విశేషంబు
గ శోభితంబు గాదు ఫలంబు గోరక కర్మ మీశ్వరునకు సమర్పణంబు సేయకున్న ది ప్రశస్తంబె యుఁ దమభక్తిహీనంబులు యు
సజ్జ్ఞానవాచా కౌశలంబులు నిరర్థకంబులు గావున మహానుభావుండవు యథార్థదర్శనుండవు సకలదిగంతధవళకీర్తి విస
త్యరతుండవు సత్యవ్రతుండవు నగు నీవు నిఖిలబంధమోచనంబుకొఱకు వాసుదేవుని లీలావిశేషంబులు భక్తితో డవర్ణింపు

ము హరివర్ణనంబు సేయక ప్రకారాంతరంబున నర్థాంతరంబులు వివక్షించి తద్రూపకృతరూప నామంబులం జేసి పృథగ్ద
ర్శనుండయి వాని నుతిసేయు గాలి త్రిప్పునం బడిన త్రప్పం బడు నావచందంబున నెలవు చేరఁడు కామ్యకర్మంబులందు రాగంబు
గల ప్రాకృతజనుల నియమించిన ధర్మంబులు సెప్పి శాసకుండవగు నీవడవడి నగదవి యెట్లనిన- వారలవి యె ధర్మంబని జుగు
ప్సితంబులగు కామ్యకర్మంబులు సేయుచుఁ దత్త్వజ్ఞానంబు మఱతురది గావున బుద్ధిమోహంబు జనియింపకఁ దత్త్వప్రముం
డనె వ్యాసావి యోగంబు సేయుఁగ నిము యుబెల్లనినె॥)చ॥ ఎఱిగినవాఁడు గర్మచయమెల్లను మాని హరిస్వరూపముం ।నె
ఱయ నెఱుంగుఁ దా సువిది నేరుపు జూపునటానుసక్తుఁడై । లెఱుఁగ లేకఁ గ్రుమ్మరుచు దేహధనాద్యభిలాషయుక్తుఁడై । యె
ఱుఁగనివానికిం దెలియ నీశ్వరలీలలు పెంపుగ జెప్పుమా॥(చ॥ తనకుల ధర్మముజ్జ్వడిచి దానవనైపదారవిందముల్ । పనివడి సేవ
జేసి పరిపాకము పొందక నెవ్వఁడేనిజ। చ్చినను రుమేన నయినన దిసిద్ధి వహించు డిదియ సేవఁ బాసిన కులధర్మగౌరవముసిద్ధి
వహించునె యెన్ని మేనులన్॥)వ॥ అదిగావున నెరుకగలవాఁడు హరిసేవ సేయ యత్నంబు సేయందగుఁ గాలక్రమంబున సుఖ
దుఃఖంబులు ప్రాప్తంబులయిన హరిసేవకుఁ డడ్డగడు దానం జేసి యూర్ధ్వంబున బ్రహ్మాదర్యంతంబు క్రిందస్థావరపర్యం
తంబు దిరుగుచున్న జీవులకు దుఃఖంబులట్ల సుఖంబులు ప్రాక్తనకృతకర్మానుగుణంబులై సిద్ధించు నెవ్వఁడు పొందరాని ట్టి మేలు సి
ద్ధించుకొఱకు హరిసేవ సేయవలయు హరిసేవకుండగు వాఁడు జననంబునొందియు నన్యుని క్రియ సంసారంబు నొందఁడు
శ్రీకృష్ణు హరిచరణారవిందసేవాభక్తి రసవశీకృతుండై మఱపు విడువనిచ్ఛగింపఁడు ॥)సీ॥ విశ్వంబు విశ్వంబు విష్ణునికం టెఁ
ను వేఱేమియును లేదు విశ్వము నను। భవవృద్ధిలయముల పరమేశు చేతన నీవెఱుంగుదు గాదె నిక్కము నను। నెఱుఁగింపఁ బడ్డ
దియొక దేశమున నీ భువన భ్రమము నైన బుట్టినట్లు। హరికథా జాతుడవని విచారింపుము కావున హరిపరాక్రమము లెల్ల।సను
తి సేయుము మీవు తెలియ జనముపు। దాని చెంతుదనయ ముప్పు మృగియు।గలిమి కెల్లఫలము గాదె పుణ్యశ్లోకు। కమలనాభు
గొండఁ గలుగునేని।

━━ ❋ నారదుఁడు పూర్వజన్మవృత్తాంతము సెప్పుట. ❋ ━━

వ॥ మహాత్మా నేను పూర్వకల్పంబునందొల్లి బ్రహ్మ కనియును వేదవాదులయింటి దాసికిం బుట్టినవాఁడ వారలచేఁ బంప
బడియొక్క వానకాలంబునఁ జాతుర్మాస్యంబున నేకస్థలనివాసంబు సేయ నిశ్చయించిన యోగిజనులకుం బరిచర్య సేయుచు॥
క॥ ఓటమి కోర్నెల్లప్పుడు పాటవమునఁ బసులు నేను బాలురతో నే।యాటలకుఁ బోక నెకజడ।జాటంబును లేక భక్తసఖ్యపు
ననిసిన॥)క॥ వంగళిక మనుచున వారల।యెంగిలి భక్షించువాన కెందును నొరుఁడ।ముంగలనిలుతు మనియాని। వెంగలి క్రియఁ
జనుపనెపవేళ ముతోడన్॥) వ॥ ఇట్లేను వర్షాకాలశరత్కాలంబులు సేవించి వారు నాయందు కృపఁ జేసిరంత॥) కం॥ వా
రిల్ కృష్ణచరిత్రముల్ చదువఁగా వర్ణింపఁగా బాడఁగా । నారావంబును ధారిసప్రియమునై యత్రాంతము నాలించి యే।యో
రిఁ బైపరిఫల్గనయినను దిసంతోషించి నేనంతటన్ । బ్రాహ్మంబు చిత్తవిష్ణుసేవకితర ప్రారంభకూరుండనై॥)వ। ఇట్లు హ
రిసేవానురాగంజేసి ప్రపంచాతీతుండనై బ్రహ్మరూపకుండనయిన నాయందు మాయాకల్పితంబయి యుండిరిగంబు నిజమా
యాకల్పితంబని యెఱుంగు మహాత్ములగు యోగిజనుల మూలంబున రజస్తమోగుణ పరిహారిణియైన భక్తి సంభవించె నంతం జా
తుర్మాస్యంబు నిండిన నయ్యోగిజనులు యాత్ర సేయువారలై యిట్లనిరి॥)సీ॥ పచారములు లేక శిశుత్వపరిచర్యాభక్తి
యుక్తుండనై। చపలత్వంబును మాని నేఁ గొలువఁగా సంప్రీతులై వారు పైఁ। కృపటత్వంబును దీనవత్సలతఁ గోఁగా యున్నసంయుక్తు
లై।యుపదేశించిరి నాకు నీశ్వరరహస్యోదారవిజ్ఞానముల్॥)వ॥ ఏనును వారియుపదేశంబున వాసుదేవుమాయానుభావం
బు దెలిసితి నీశ్వరునియందు సమర్పితంబయిన కర్మంబు దాపత్రయంబు మాన్పనౌషధంబగు నే ద్రవ్యంబువలన నే రోగంబు జ
నియించె నా ద్రవ్యము ఆ రోగంబును మానుపనేరదు ద్రవ్యాంతరంబులచేత నైన చికిత్సితంబు మానుపనోపు నవ్విధంబున గ
ర్మంబులు సంసారహేతువులయ్యు నీశ్వరార్పితంబులై తాము నమ్ములఁ జెఱుపనోపి యుండునీశ్వరునియందుఁ జే
యఁబడు కర్మంబు విజ్ఞానహేతువంబై యీశ్వరసంతోషణంబును భక్తియోగంబును బుట్టించు నీశ్వరశిక్షఁ జేసి కర్మంబు
లు సేయువారలు కృష్ణగుణనామవర్ణనస్మరణంబులు సేయుదురు ప్రణవపూర్వకంబులుగా వాసుదేవ ప్రద్యుమ్న సంకర్ష
ణానిరుద్ధమూర్తి నామంబులు నాలుగు భక్తిం బలికి నమస్కారంబు చేసి మంత్రమూర్తియు మూర్తిశూన్యుండునయిన
యజ్ఞపురుషుని పూజించు పురుషుండు సమ్యగ్దర్శనుండగు।కం॥ ఏనిట్లు వర్తనము సేయఁగ। దానవకులవైరి నాకు దనయందలి వి
జ్ఞానము నిచ్చెను ముదమున। జ్ఞానంబునఁ జెఱుఁగ నీవు పలుపుము దీనిన్॥)క॥ మునికులములోన మిక్కిలి। వినుకులుగలవాఁడ వీవు

విభుకీర్తులు నీవు వినుము భోగడవిని యొడిసి జనములకును దుఃఖమెల్ల శాంతింపఁబోదు మనుచున్ ॥) వ॥ ఇట్లు నారదు జన్మకర్మంబులు విని కృ
ష్ణుఁడు వ్యాసుం డిట్లనియె ॥) సీ॥ భిక్షుకులు నీకు మున్నిట్లు కరుణ విజ్ఞానముం జెప్పి పోయిన బాల్యంబున వృద్ధభావమున నీకేరీ
తి సంచారము । జ నేనీకిప్పు [illegible] కల్పమ్ముల యేజాడం బ్రదీపించెఁ దత్త్వము ప్రబాసిన చందమెల్లఁ జెప్పుమా దాసీసుత
త్వంబుతోడ ॥) వ॥ అని యిట్లు వ్యాసుండడిగిన నారదుం డిట్లనియె దాసీపుత్రుండనయిన యేను భిక్షులవలన హరివిజ్ఞానంబు గ
లిగి యున్నంత) సీ॥ మా యమ్మ నేనిన వారి మందిరంబునఁ గలపను లెల్లఁ గ్రమమున భక్తిఁ జేసి తనవ రాధీనత దలపమ సాంపిరిత
లసిత నాకొంటి పను చువచ్చు మాఁపును శేఖసు మాతల్లి మోహంబు పొంపారము స్సాదుఁ జుంచుచుపు । దేహంబ నిపురు
మోఁదించుఁ గానిగిఁ జేస్పృవర్శ్మ కోనిల్లు వస్సు సుసుప । నేను విడిచి పోక నింట నుండి నయ్యా । మోహింగాక యెఱుఁగ మోసపో
క । మాటు వింత లేక మానినై యేనేండ్లు । వాఁడును సుచుఁగొన్ని వాసరములు ॥) క॥ సదనము వెలువడి తెలుపున । జెదరక మాత
ల్లి రాత్రిజేటి వేళ । మొగ్గుఁ బిమకఁగ నొక ఫణి । పద భాగముఁ చేఁద్రొక్కఁ బడెముని నాథా ।) క॥ నీలాయత భోగ ఫ
ణి । వ్యాళానలవిష మహోగ్రవహ్నిజ్వాలా । మాలాపినిపాతితయై । వ్రాలెన్ ననుఁ గన్నతల్లి వసుమతి మీఁదన్ ॥) ఉ॥ త
ల్లి ధరిత్రి పై నొఱఁగి కల్లడపాటు నుఁ జెంది చిత్తములో । బల్లిటి లంగ బ్రాణములు వాసిన [illegible] లంగి పేసు నా । యుల్లములో
ననోహ [illegible] విన్నొంద కసంగము వాసె మేలుగా । జిల్లెనటంచు విష్ణుపదవింత యొనర్చు బుద్ధి జేర్చుచున్ ॥) వ॥ ఉత్తరాభిము
ఖుండనై యేను వెడలి జనపదంబులును పురంబులును బట్టణంబులును గ్రామంబులును పల్లెలును ఘోషంబులును [illegible]
సంబులును కిరాత పుళిందనివాసంబులును వనంబులును చిత్రధాతు విచిత్రితంబులయిన పర్వతంబులును [illegible] విరళిత
శాఖలం గల శాఖులును [illegible] జన శ్రమాతిరేకంబులయిన తటాకంబులును బహువిధ విహంగ నినద మనోహరంబులై
[illegible] చారపిండ [illegible] భ్రమ భృంగ [illegible] సరోవరంబులును దాటి చనుచు [illegible]
తుండనై నదీ హ్రదంబుల [illegible] నీరు త్రావి గతశ్రముండనై ॥) క॥ సాలావృక కపి భల్లుక । [illegible]
ల్యము శరభ శల్యక [illegible] । వ్యాళాజగరాదిభయద వనమధ్యమునన్ ॥) వ॥ [illegible] వేణుకీచక [illegible]
[illegible] గహ్వరంబుల [illegible] మహా [illegible] నాహ్వాదియగు [illegible]
[illegible] ఆనందాశ్రులు [illegible] కోమాంచంబు [illegible] ధ్యానారూఢ [illegible]
[illegible] నానందాబ్ధిగతుండనై యెఱుఁగలేనైతి ననును నిశ్వరున్ । నా నాథుని [illegible]
[illegible] ॥) వ॥ [illegible] చుండి కృష్ణుండు [illegible] దివ్యాకార [illegible]
[illegible] వచనంబుల శోకంబు పశమింపఁ జేయు [illegible] యె ॥) [illegible]
[illegible]
[illegible] ॥) [illegible]
[illegible] భక్తి [illegible]
[illegible] జన్మాంతరములు [illegible] ॥ [illegible] సృష్టి
[illegible] యుగముల్ [illegible] సృష్టియు [illegible]
[illegible] ॥) వ॥ అని యిట్లా
కాశమూర్తియు [illegible] మహాభూతంబ [illegible]
[illegible] నాడు [illegible] బుజ యుండి [illegible]
[illegible] మోహంబులు వెడలనడిచి [illegible] నాశంబు [illegible] చరిత్రంబులం
[illegible] సంతుష్టుండనై కృష్ణ [illegible] కాలము [illegible]
[illegible] కొంత కాలంబునకు [illegible] బంచభూతమయం
బు [illegible] దేహంబు విడిచి హరికృపావశంబున శుద్ధసత్త్వమయంబగు భాగవత దేహంబు సొచ్చి
[illegible] త్రైలోక్యంబు సంహరించి ప్రళయకాలపయోరాశి మధ్యంబున శయనించు నారాయణమూర్తియందు [illegible]

వసించ్చగించు బ్రహ్మనిశ్వాసంబు వెంటనతనిలోపలం బ్రవేశించితి నంతసహస్రయుగపరిమితంబయిన కాలంబుచనిన లేచి లోకంబులుసృజియింప నుద్యోగించు బ్రహ్మప్రాణంబులవలనమరీచిముఖ్యులగుమునులు నేనును జన్మించితి మందునఖండితబ్రహ్మచర్యుండ నైయేనుమూడులోకంబులంబహిరంతరంబులందుమహావిష్ణునియనుగ్రహంబుననడ్డంబులేకయీశ్వరదత్తయై బ్రహ్మాభివ్యంజకంబులయిన స్వరంబులుగలయంతన మ్రోయుచున్నయీవీణాలాపకలంజేసి నారాయణకథాగానంబుసేయుచుంజరియింపుచుందును ॥ గీ॥ తీర్థపాదుండయిన దేవుండు [illegible] చరిత్ర మేనువవిలిపాడ, జీఱిన [illegible] వాని చెలువుననే తెంచి। ఘనుండు నా [illegible] గానవచ్చు ॥ క॥ వినుమీసంసారంబను। వననిధి లోమునింగికర్మవాంఛలచే డ్వాని చెలువుననే [illegible] వే। నన బొందెడువారికి పి। ఖ్యనిగుణవర్ణనము తెప్పసుమ్ము మునీంద్రా ॥ చ॥ యమనియమాదియోగముల నాత్మనియంత్రితమయ్యుంగామరోషములం బ్రచోదితంబయగుశాంతివహింపదుపిష్ణుసేవచే। గ్రమమున శాంతింగైకొనిన కైవడినామశరీరజన్మకర్మములరహస్యమెల్లమునివుడనచెప్పితి నీవుగోరిన ॥ వ॥ అనియిట్లు భగవంతుండగు నారదుండువ్యాసమునీంద్రు నిపీడ్కొనివీణవాయింపుచుయదృచ్ఛామార్గంబునం జనియె ననిసూతుండిట్లనియె ॥ క॥ వాయించువీణనెప్పుడు। మ్రోయించుముకుందగీతములుజగములకుం। జేయించుంజెవులపండువు। మాయించునఘాళినిట్టిమతమరి గలదే ॥ వ॥ అనినాగయించుముకుందగీతములు [illegible] నిట్లనియెం దునిగొనియాడినసూతుంజూచినారదమునిపలుకులువిన్న వెనుక భగవంతుండయిన బాదరాయణుండేమి సేసెననిశౌనకుం డడిగినసూతుండిట్లనియె బ్రహ్మనదియయిన సరస్వతీపశ్చిమతీరంబునఋషులకుసత్రధర్మవర్ధనంబయిన బదరీతరుషండమండితంబయిన శమ్యాప్రాసంబనునాశ్రమంబుగలదందుజలంబులాచ్చి కూర్చుండి వ్యాసుండు మదనమదిం దిరంబుచేసికొని భక్తియుక్తంబయినచిత్తంబునం బరిపూర్ణుండయిన యీశ్వరుంగాంచియీశ్వరాధీనమాయావృతంబయిన జీవునిసంసారంబుగనిజీవుండుమాయచేత మోహితుండై గుణవ్యతిరిక్తుండయ్యు మాయాసంగలిందాను త్రిగుణాత్ముండని యభిమానించుచు [illegible] గర్తమ్ముభోక్తయు నగుచు [illegible] నయి సయ్యనర్థంబునకు నారాయణభక్తియోగంబు గాని యుపశమనంబు వేఱొండు లేదని యిట్లు సంసారచ్ఛేదకంబయిన [illegible] ॥ క॥ అవనీచక్రములోపల నెవ్వరుఖ్యాతుండేయామ్నాయములెల్ల [illegible] ఛంబులుజయంబు [illegible] నవన తేయుంకరంబయిన భాగవతామ్నాయ ము బాదరాయణుండు [illegible] చె నేర్పొప్పంగ ॥ వ॥ ఇట్లు భాగవతంబు నిర్మించి మోక్షార్థియయిన శుకునిచే జదివించె ననిచెప్పిన శౌనకుండు సూతున కిట్లనియె నివృత్తిమార్గంబునను సర్వోపేక్షకుండైన శుకయోగి యేమిటికి [illegible] ॥ క॥ [illegible] గామములు [illegible] యమునులు హరిభజనము [illegible] ॥ [illegible] ॥ [illegible] ॥ వ॥ అనిసూతుండు [illegible] బాదరాయణి సుతు [illegible] చె [illegible] భాగవత [illegible] ॥ [illegible] ॥ వ॥ అవిమునులుగావున [illegible] భాగవతము [illegible] ॥ వ॥ అ

అర్జునుండు అశ్వత్థామను పరిభవించి యవమానించుట

నిపరీక్షిత్తుని జన్మకర్మములు [illegible] కురుపాండవులకు మహాప్రస్థానంబును [illegible] తున్నయంత [illegible] గదాఘాతంబునమరో ర్వథ [illegible] నిద్రించుచున్న ద్రౌపదీపుత్రుల శిరంబులు [illegible] ॥ ఉ॥ బాలురు [illegible] గియుండిరి [illegible] జాలుబాష్పతోయకణజాలము చే [illegible] నేత్రసాంచితానూజ [illegible] ॥ శా॥ [illegible] జూపుచుంజరగజాంకుశముఖు [illegible] ॥ [illegible] క్రోధజలంబు దళించి బాణముల గాండీవనిర్ముక్తదీక్షకరిణ బాణముల నేసి వాని శిరము [illegible] ద్రౌపది [illegible] ॥ వ॥ అనియిట్లు యొడంబడిచితన సుమిత్రుండ సుసారథియునయినహరి మేలనుచుండం [illegible] ॥ శా॥ తన్నుంజంపెదనంచువగచంబు కొడిగి గాండీవంబుధరియించి పిప్పజుండై కురుసుతుని వెంటబడినందోలించిన ॥ శా॥ [illegible] బ్రహ్మాస్త్రం [illegible] విజయుండర్జునిత [illegible] యుప్పించెద్రోణి సుహంతగా [illegible] ప్రాణేచ్ఛ బాలరవడి [illegible] ద్వేంద్రియ భ్రాంతితోన్ ॥ వ॥ ఇట్లు [illegible] తింపనయ్యెడ మోహించి క్రీడింప [illegible] హరుంజూచి [illegible]

దూరంబునుండి పరువిడి వెనుకొంజూచి రక్షతురంగంబుల యలయుటయుం దెలిసి నిలిచి ప్రాణరక్షణంబునకు నొండుపాయంబు లేక నిశ్చయించి జలంబులు వార్చి ద్రోణనందనుండు సమాహితచిత్తుండై ప్రయోగంబె కాని యుపసంహారంబు నేరకయుం బ్రాణసంరక్షణార్థంబునకై ప్రస్తుతింగా బ్రహ్మశిరోనామకాస్త్రంబు ప్రయోగించిన నది ప్రచండతేజంబున దిగంతరాళంబులు నిండి ప్రాణభయంబు ... బై తోచిన హరికి నర్జునుం డిట్లనియె. సీ॥ పద్మలోచన కృష్ణ భక్తాభయప్రద పనుము సంసారాగ్ని వేగుచున్న ... సంసారంబు సంహరింపగ నీవు దక్క నన్యులు లేరు కడవ వేడ. సాక్షాత్కరించిన సర్వేశ్వరుండవు ప్రకృతి పరుండవు పరమపురుషుడవు నీప్రబోధము చేత నీమాయ నంతయు గెలుతువు శ్రేయస్సాధ్యయుండవు మాయయందు మునిగినవారలకు కృపచే జేసి ధర్మము వ్యవధానము ... శుభము సేయుచుండు జనులకు వనిగాక ... గావ బుట్టుదవు భూజనవార ... ఇది యొక తేజము భూమియు గగనంబును నిండుచు ... మై మోము ... వచ్చుచున్నది విదితముగా ... చెప్పవే దేవదేవా ... హరి యిట్లనియె శా॥ జిహ్వాత్వంబు ... ద్రోణజుం డుమర్మాలుండు ప్రాణేచ్ఛుడై బ్రహ్మాస్త్రంబదె యేయుచున్నాడె తద్బాణాగ్ని బీభత్సునీ బ్రహ్మాస్త్రంబున గాక ... శాంతింపదు ... బ్రహ్మాస్త్రవ్యమె యుంగాక ... బ్రహ్మాస్త్రమున గైకొనుము ॥వ॥ అని ... జలంబులు వార్చి హరికి ప్రదక్షిణంబు వచ్చి ద్రోణనందనుండేసిన యస్త్రంబుమీద బ్రహ్మాస్త్రంబు ప్రయోగించె ॥ ... అంత రెండు బ్రహ్మాస్త్రములు ... వహ్నిద్వయంబై చుంచి త్రిభువనత్రాసంబు గావింపగా ... ప్రళయ ... యని ప్రజల్ వీక్షింప నావేళ మాధవునాజ్ఞ విజయుండు నేర్పున ... ద్వయోపసంహారము ॥వ॥ ... సర్వమయంబున నుపసంహరించి ధనంజయుండు ద్రోణనందనుం బట్టి ... లోచనుండై యాజ్ఞ ... పశువుం బట్టిన చందంబున బంధించి శిబిరంబు కడకు గొనిచను ... జూచి హరి యిట్లనియె॥ ఉ॥ ... ఘుల సుప్తుల నస్త్రవిద్యల ... ఘంచిని ... నవచ్చెనూ ... ॥చ॥ వెఱచినవాని దైన్యమున వేడినవాని ... మఱచినవాని సౌఖ్యమున ... వానిని భగ్నుడై పఱచినవాని ... చెఱచుట ... స్వప్రాణంబులచేత ... విప్రుండు ... జేయుమే ... క్రూరుండు ... లాపరాధుండయి ... గురునందనుం ద్రోణనికృష్టుండు సారథ్యంబు సేయ శిబిరంబుకడకు వచ్చి ... సుతుల ... యుత కుమపము సుతర్ ... శ్రీశ ... ॥వ॥ ... నబాల ... లజ్జాపరాఙ్ముఖి ... గురుని ... సుతు ... ॥ ... మగవారలందఱును ... బాణప్రయోగోపసంహరణాద్యాయుధవిద్యలన్నియు ద్రోణాచార్యుచేత నభ్యసించితిరి ... కృపీనన్న ద్రోణుడవు నీదిత్తంబులో లేశము ... గురుగారి ... శిష్యసుతుల ... బాడియే ॥క॥ భూసురుడవు బుద్ధిదయాభాసురుడవు ... అగ్రసరుడవు శిశుమారణ ... ॥ శా॥ ఉద్రేకంబున రారు శస్త్రధరులై యుద్ధావనిం లేరు కించిద్రోహంబును నీకుం జేయరు బలోత్సేకంబుతో జీకటిన్ భద్రాకారుల జిన్నపాపల రణప్రౌఢక్రియాహీనులన్ నిద్రాసక్తుల సంహరింపనకటా నీచేతులెట్లాడెనో॥ ఉ॥ అకట పుత్రశోకజనితాతులభారనిపణ్ణచిత్తనై ... చునున్న భంగి ... బో గిరీటి ... తెచ్చుటకు హీం పసినై ... వనీయ మాతనే ... కోకమున ... నిక్రియ ... ॥ ... ॥ ఉ॥ ద్రోణునితో శిఖింబడక ద్రోణకుటుంబిని యున్నదింట ... వ్రతనై ... చుభంగి ... రల్పి తెచ్చుటకు ... నెంతబాధ ... ప్రాణము ... పాపము బ్రాహ్మణహింస ... ॥ భూపాలుర ... విప్రులు ... కోపింపం జేయదగదు కోపించిన ... పానలంబు మొదలికి భూపాలాటవులం గాల్చు భూ

కంపమునగన్")వ॥ అని యిట్లు ధర్మ్యంబును సకరుణంబును నిర్వ్యళీకంబును సమంబును శ్లాఘ్యంబునగు ద్రౌపది పలుకులకు ధ
ర్మనందనుండు సంతసిల్లె నకుల సహదేవ సాత్యకి ధనంజయ కృష్ణులు సమ్మతించిరి సమ్మతింపక భీముండిట్లనియె॥)చ॥ కొడుకులఁ
బట్టి చంపెనని కోపము నొందదు బాలఘాతకున్ విడువుమటంచుఁ జెప్పెడిని వెఱ్ఱిది ద్రౌపది వీడు విప్రుఁడే విడువఁగ నేలఁ జం
పుఁడీ యుఁ మీరని మీరలు జంపరేని నా పిడికిటి పోటునన్ శిరము భిన్నము సేసెదఁ జూడుఁడందఱున్॥) వ॥ అని పలికిన నశ్వత్థామకు
ద్రౌపది యడ్డంబు వచ్చె భీముని సంరంభంబు సూచి హరి చతుర్భుజుండై రెండు చేతుల భీముని వారించి కడమ రెంటను ద్రుపద
పుత్రికను దలంగం ద్రొబ్బి నగుచు భీమునకిట్లనియె)ఉ॥ అప్పుడు గాఁడె వీఁడు శిశుహంత దురాత్ముఁడు గాఁడె యాతతాయి హం। త
వ్యుఁడు బ్రహ్మబంధుఁడగు నొప్పదు నిక్కము బ్రాహ్మణో న హంతవ్య యటంచు వేదము శ్రుతంబగుఁ గావున ధర్మదృష్టిఁ గ
ర్తవ్యము వీనిఁ గాచుట యథార్థముఁ జూడుము పాండవోత్తమా॥)వ॥ అని సరసాలాపంబులాడి పవననందను నొడంబరచి య
ర్జునుం జూచి ద్రౌపదికి నాకు భీమసేనునకు నీకు సమ్మతంబుగ మున్ను నీ చేసిన ప్రతిజ్ఞయు సిద్ధించునట్లు నా పంపు సేయుమని నారా
యణుండానతిచ్చిన నర్జునుండు దనమతంబున॥) శా॥ విశ్వస్తుత్యుఁడు శక్రసూనుఁడు మహావీరుండు ఘోరాసిచే నశ్వ
త్థామ శిరోజముల్ దఱిఁగి చూడాంతర్మహారత్నమున్ । శశ్వత్కీర్తి వెలుంగ బుచ్చుకొని పాశవ్రాతబంధంబులన్ । విశ్వా
సంబున నూడ్చి ద్రొబ్బె శిబిరోర్వీభాగముం బాసి పోన్॥)క। నిబ్బరపు బాలహంతయు। గొబ్బున దేహంబు మణియుఁ గోల్పడి
సిగ్గుండై। ప్రబ్బిన చింతన్ విప్రుఁడు। బ్బిటితో నొప్పలి గబ్బు సెడి వసిఁ జనియెన్॥)గీ॥ ధనము గొనుట యొండెఁ దల గొఱుగుట
యొండె। నాలయంబు వెడలనడచుట యొండె। గాని చంపఁదగిన కర్మంబు సేయను। జంపఁదగదు విప్రజాతిఁ బలికి॥) వ॥ ఇట్లశ్వ



శ్రీకృష్ణుఁడు గర్భస్థుండగు పరీక్షిత్తుని రక్షించుట.

త్థామం బ్రాణావశిష్టుం జేసి వెడలనడిచి పాండవులు పాంచాలీసహితులై పుత్రులకు శోకించి మృతులయిన బంధువుల కెల్లద
హనాది కృత్యంబులు సేసి జలప్రదానంబు సేయుకొఱకు స్త్రీలముందట నిడుకొని గోవిందుండును దారును గంగకుం జని తి
లోదకంబులు సేసి క్రమ్మఱ విలపించి హరిపాదపద్మజాతపవిత్రంబులయిన భాగీరథీజలంబుల స్నానము సేసి యున్నయెడం బు
త్రశోకాతురులయిన గాంధారీ ధృతరాష్ట్రులను గుంతీ ద్రౌపదులను జూచి మాధవుండు మునీంద్రులుం దారును బంధుమర
ణశోకాతురులయిన వారలవిగ్రహమానికిఁ దెచ్చి సవిస్తరంబుగ॥)శా॥ పాంచాలీకబరీవికర్షణమహాపాపవృత్తాయుష్కులం
జంచద్గర్వుల ధార్తరాష్ట్రుల నెడిం జంపించి గోవిందుఁడింపుం జేసెన్ రాజ్యము ధర్మపుత్రునకుఁ దొల్పించె మహాభ్యాటిం జేయిం
చెన్ మూఁడుతులంగ మేధములు దేవేంద్ర ప్రభావంబునన్॥)వ॥ అంత వాసుదేవుండు వ్యాసప్రముఖ భూసురపూజితుండై
యుద్ధవ సాత్యకులు గొలువ ద్వారకాగమన ప్రయత్నంబునఁ బాండవుల వీడ్కొని రథారోహణంబు సేయు సమయంబున
నుత్తరపడుచు నుత్తర సనుదెంచి వ్యాకులిత చిత్తయై హరికిట్లనియె॥)మ॥ ఇదె కాలానలతుల్యమై రవిశిఖం బేతెంచె దే
వేశ నేనిటు గాంతి సాయకదాహమున కైయుగ్రంబునన్ వచ్చుచు। న్నది మల్లోక్యము మాసుపన్ శరణమన్యంబెమియున్
లేమ నీ పదపద్మంబులె గాని యొండెఱుంగ నీ బాణాగ్ని వారింపవే॥)క॥ మఱ్ఱిగ బాణానలమున। గర్భములోనున్న శిశువునన
సంతాపా। విర్భావంబును బొందెడి। నిర్భరకృప గావుమయ్య నిఖిలస్తుత్యా॥)క॥ చెల్లెలి కోడల నీ మే। నల్లుఁడు శత్రువులచే
తహతుఁడయ్యె నుస। ఫుల్లసరసిజ విలోచన। భల్లాగ్ని నణంచి శిశువు బ్రతికింపఁగదె॥) గీ॥ గర్భమందుఁ గమలగర్భాండశతము
లు నిముడికొని నటించు నీశ్వరేశ। నీసు నొక్క మానవీగర్భరక్షణ। మెంత భావమునిర్వహింపు గాక॥ వ॥ అనిన నాశ్రితవత్సలుం
డయిన పరమేశ్వరుండు సుభద్రకోడలి దీనాలాపంబులాలించి యిది ద్రోణనందనుండు లోకమంతయు నపాండవంబయ్యె
డు నని యేసిన దివ్యాస్త్రమనియెఱింగె నంత బాండవులేవురు ద్రోణనందనుని దివ్యాస్త్రనికృతనిశితమార్గంబు డగ్గఱ
బ్బెడిలక వారును ప్రత్యస్త్రంబులందుకొని పెనంగుచున్న సమయంబున॥మ॥ తనసేవారతవిత్తగాత్రపవిత్రాత్మ లేని
సుజ్ఞులున్ బాంధవమానుషుల పాత్సు బుత్రోద్రోణనందనుబ్రహ్మాస్త్రము నడ్డపెట్టఁ బనిచేఁదై ద్వారిసర్వా
రిసా। ధననివృక్తము రక్షితాఖిలసుధాంధశ్చక్రముం జక్రమున్॥వ॥ సకల ప్రాణిహృదంతరాళముల భాస్వజ్జ్యోతియై
యుండుమహాత్ముఁ కిందచ్యుతుఁడయ్యెడన్వితజాగర్భంబు దా జక్రహ। స్తుండై వైష్ణవమాయఁ గప్పి గురుసంతానా
ర్థియై యుష్టమై। ప్రకటస్ఫూర్తి నణంచె ద్రోణతనయ బ్రహ్మాస్త్రమున్ లీలలోన్॥వ॥ ఇట్లు ద్రోణతనయుండేసిన ప్రతీక్రి
యారహితంబయిన బ్రహ్మశిరంబనియెడి వ్యాస్త్రంబు వైష్ణవతేజంబున నిరర్థకంబయ్యె నిజమాయ దేసకలలోకసర్గస్థితి

సంహారంబులాచరించునట్టి హరికి ధరణీసురబాణనివారణంబు విచిత్రంబుగాదు తత్సమయంబున సంతసించి పాండవపాం

కుంతీదేవి శ్రీకృష్ణునిస్తుతించుట.

చాలీసహితయై గొంతి గమనోన్ముఖుండయిన హరిం జేరవచ్చి యిట్లనియె॥ క॥ పురుషుం డాద్యుఁడు ప్రకృతికిఁ బరుఁ డవ్యయుఁ డఖిలభూతబహిరంతర్వ్యాపి సుమహనలోకనియతుఁడుం బరమేశ్వరుఁడయినీకుఁ బ్రణతులగుహరీ॥ వ॥ మఱియు జవనికాచ్ఛన్నుండగు నాట్యంబు సలుపు నటునిచందంబున మాయాజవనికాంతరాళంబున నిలువంబడి మహిమచే బరమహంసలు నివృత్తరాగద్వేషులు నిర్మలాత్ములు నయిన మునులకు నదృశ్యమానుండవై పరిచ్ఛిన్నుండవుగాని నీవు మూఢదృక్కులు యువతులునగు మాకు నెట్లు దర్శనీయుండవయ్యెదు శ్రీకృష్ణ వాసుదేవ దేవకీనందన నందగోపకుమార గోవింద పంకజనాభ పద్మమాలికాలంకృత పద్మలోచన పద్మసంకాశచరణ హృషీకేశ భక్తియోగంబునం జేసి నమస్కరించెద నవధరింపుము॥ సీ॥ తనయులతోడ నే వహ్యమానంబగు జతుగృహంబందున జావకుండఁ, గురురాజు వెట్టించు ఘోరవిషంబుల మారుతపుత్త్రుండు మడియకుండ, ధార్తరాష్ట్రుఁడు సభ్యుద్ధతిఁ జీరలొలువంగ ద్రౌపదిమానంబు వలఁగకుండ, గాంగేయకుంభజకర్ణాదిఘనులచే నాబిడ్డలనిలోనన లఁగకుండ, విరటపుత్త్రికకడుపులో వెలయు బాలు ద్రోణనందనశరవహ్ని డ్రుంగకుండ, మఱియు రక్షించితివి పెక్కుమార్గములను నిన్ను నే సన్నుతింతు నీరజాక్ష॥ మత్తకోకిల॥ బల్లిమండహుకంసుచేతను బాధనొందుచునున్న మీ తల్లిఁ గాచినభంగిఁ గాచితి ధార్తరాష్ట్రులచేత నేఁ గ్లడంబుఁ జిక్కకుండఁగ దావకీనగుణవ్రజం బెల్ల సంస్తుతి సేసి చెప్పఁగ నెంతదాన జగత్పతీ॥ క॥ జననము నైశ్వర్యంబును ధనమును విద్యయును గలమదచ్ఛన్నులకిం చనగోచరుఁడగు నిన్నున్ వినుతింపఁగ లేరు నిఖిలవిబుధస్తుత్యా॥ వ॥ మఱియు భక్తిధనుండవును నివృత్తధర్మార్థకామవిషయుండవును ఆత్మారాముండవును రాగాదిరహితుండవును కైవల్యదానసమర్థుండవును కాలరూపకుండవును నియామకుండవును నాద్యంతశూన్యుండవును విభుండవును సర్వసముండవును సకలభూతనిగ్రహానుగ్రహకరుండవునయిన నిన్నుఁ దలంచి నమస్కరించెద నవధరింపుము మనుష్యుల విడంబించు భవదీయవిలసనంబు నిర్ణయింప నెవ్వఁడు సమర్థుఁడు నీకుం బ్రియాప్రియులు లేరు జన్మకర్మశూన్యుండవైన నీవు తిర్యగాదిజీవులయందు వరాహాదిరూపంబులను మనుష్యులందు రామాదిరూపంబులను ఋషులయందు వామనాదిరూపంబులను జలచరంబులయందు మత్స్యాదిరూపంబుల నవతరించుట లోకవిడంబనార్థంబుగాని జన్మకర్మసహితుండవగుటం గాదు॥ ఉ॥ కోపముతోడ నీవు దధికుంభము భిన్నము సేయుచున్నచో గోపిక త్రాటఁ గట్టిన నకుంఠితసాంజనబాష్పతోయధారాపరిపూర్ణవక్త్రము గ్రక్కునఁ ద్రోయుచు వెచ్చనూర్చుచుం బాపఁడవై నటించుట లగ్గపాపర నామదిఁ జోద్యమయ్యెడిన్॥ క॥ మలయమునఁ జందనక్రియ వెలయఁగ ధర్మజునికీర్తి వెలయించుటకై యిలపై నభవుఁడు హరియయి కులమున నుదయించెనండ్రు గొందఱనంతా॥ క॥ వసుదేవదేవకులు దాపసగతిఁ గతభవమునందు ప్రార్థించిన సంతసమునఁ బుత్త్రత నొందితి వసురుల వ్రతికించుకొఱకు నందురు మహాత్మా॥ క॥ జలరాశిలోన మునిఁగెడు కలముక్రియన్ భూరిభారకలితయునగు నీయిలఁ గావన జుఁడు గోరినఁ గలిగితివని కొందఱందురు గణనాతీతా॥ గీ॥ ఘనఅవిద్యాజ్ఞానకామకర్మములఁ దవులు వేదనాతురులకుఁ దన్నివృత్తిఁ జేయ శ్రవణచింతనవందనార్చనములిచ్చు కొఱకు ననునయించితండ్రు కొందఱభవ॥ మ॥ నినుఁ జింతింపుచుఁ బాడుచుం బొగడుచున్ నీ దివ్యచారిత్రముల్ వినుచుం జూతురుగాక లోకులితరాన్వేషంబులం జూతురే ఘనదుర్జన్మపరంపరాహరణదక్షంబై మహాయోగివాగ్వినుతంబై నభవత్పదాబ్జయుగముల్ విశ్వేశ విశ్వంభరా॥ వ॥ దేవా నిరాశ్రయులమై భవదీయచరణారవిందంబులాశ్రయించి నీవారలమైన మమ్ము విడిచి విచ్చేయ నేల నీ సకరుణావలోకనంబులు నిత్యంబును జూడవేని యాదవసహితులైన పాండవులు జీవునిం బాసిన యింద్రియంబుల చందంబునం గీర్తిసంపదలు లేక తుచ్ఛత్వంబు నొందుదురు కల్యాణలక్షణలక్షితంబులైన నీయడుగులచేత నంకితంబయిన మదీయధరణీమండలంబు నీవు వాసిన శోభితంబుగాదు నీకృపావీక్షణామృతంబున నిక్కడి జనపదంబులు గుసుమఫలభరితంబులునై యోషధితరులతాగుల్మనదనదీసమేతంబులై యుండు॥ ఉ॥ యాదవులందుఁ బాండుసుతులందు నధీశ్వర నాకు మోహవిచ్ఛేదము సేయుమయ్య ఘనసింధువుఁ జేరెడి గంగభంగి నీ పాదసరోజచింతనముపై ననిశంబు మదీయబుద్ధి యత్యాదరవృత్తితోఁ గదియునట్లుగఁ జేయఁగదయ్య యీశ్వరా॥ శా॥ శ్రీకృష్ణా యదుభూషణా నరసఖా శృంగారరత్నాకరా లోకద్రోహినరేంద్రవంశదహనా లోకేశ్వరా దేవతానీకబ్రాహ్మణగోగణార్తిహరణా నిర్వాణసంధాయకా నీకున్ మ్రొక్కెదఁ ద్రుంపవే భ

వలతల్ నిత్యానుకంపానిధీ!) వ॥ అని యిట్లు సకలసంభాషణంబుల నుతియించు గొంతిమాటలకు నియ్యకొని గోవిందుండు మాయానిరూఢమనుష్యవిశేషంబున మోహంబు నొందించి రథారూఢుండై కరినగరంబునకు వచ్చి కుంతీసుభద్రాదుల నీడ్కొని తన పురంబునకు విచ్చేయం గమకించిన ధర్మరాజుచేఁ గించిత్కాలంబు నిలువుమని ప్రార్థితుండై నిలిచె నంత బంధువధశోకాతురుండయిన ధర్మజుండు నారాయణవ్యాసధౌమ్యాదులచేతఁ దెలుపంబడియుఁ దెలియక మోహితుండై నిర్వివేకంబున నిట్లనియె॥) మ॥ తన దేహంబునకై యనేకమృగసంతానంబుఁ జంపించు మూఢుని భంగిన్ గురుబాలక ద్విజతనూజ భ్రాతృసంఘంబు నిట్లని జంపించిన పాపకర్మునకు రాజ్యాకాంక్షికి నాకు హా! యనలఘ్పాపకైన యిక ఘోరనరకవ్యాసంగముల్మాను నే!) వ॥ మఱియుఁ బ్రజాపరిపాలనపరుండయిన రాజు ధర్మయుద్ధంబున శత్రువుల వధియించినఁ బాపంబు లేదని శాస్త్రవచనంబు గలదైనన విజ్ఞానసంబోధనంబునకు ఫలంబు గాను చతురంగంబుల నేకాక్షౌహిణీ సంఖ్యాతంబులఁ జంపించితి హతబంధులయిన సతులకు నే జేసిన ద్రోహంబు వోఁ జూచుకొన నేర్పు లేదు గృహస్థ ధర్మంబులయిన తురంగమేధాది యాగంబులచేతం బురుషుండు బ్రహ్మహత్యాదిపాపంబుల వలన విడివడి నిర్మలుండగు నని నిగమంబులు నిగమించుఁ బంకంబునఁ బంకిలస్థలంబునకు మద్యంబున మద్యభాండంబు నకు శుద్ధి సంభవింపని చందంబున బుద్ధిపూర్వకజీవహింసనంబులయిన యాగంబులచేతం బురుషులకుఁ బాపబాహుళ్యంబు గాని పాపనిర్ముక్తి గాదని శంకించెద॥) క॥ అని యిట్లు ధర్మసూనుఁడు। మొనసి విరాహోరభావమున దేపవదీ। తనియుఁడు గూలిన చోటికిఁ। జనియె బ్రజాద్రోహపాపచలితాత్ముండై॥ ....

ధర్మరాజు శరతల్పగతుండయిన భీష్మునికడ కేగుట.

వ॥ అయ్యవసరంబున సంక్రన్దన పాండవులు ఫల్గునసహితుండై నపద్మలోచనుండును కాంచనసమంచితంబులయిన రథంబు లెక్కి ధర్మజుం గూడి చనిన తండు గుహ్యకసహితుండయిన కుబేరుని భంగి నొప్పె నిట్లు పాండవులు పరిజనులు గొలువఁ బద్మనాభసహితులై కురుక్షేత్రంబున కేగి దివంబుననుండి నేలం గూలిన దేవతతెఱంగున నున్న గాంగేయు నుపగతులై నగంగానందనునకు నమస్కరించిరి యంత బృహదశ్వ భరద్వాజ పరశురామ పర్వత నారద బాదరాయణ కశ్యప ఆంగిరస కౌశిక ధౌమ్య సుదర్శనశుక వసిష్ఠాద్యనేక రాజర్షి దేవర్షి బ్రహ్మర్షులు శిష్యసమేతులై చనుదెంచినం జూచి సంతసించి దేశకాలవిభాగవేదియయిన భీష్ముండు వారల సంభావనంబు గావించి॥) క॥ మాయాంగీకృతదేహుండై యఖిలేశ్వరుఁడు మనుజుఁడై నాడని ప్రజ్ఞాయత చిత్తంబున గాంగేయుఁడు పూజనము సేసెఁ గృష్ణుఁ జిష్ణున్॥) వ॥ మఱియు గంగానందనుండు వినయప్రేమసుందరులయిన పాండునందనులం గూర్చుండ నియోగించి ప్రేమానురాగజనితబాష్పసందోహసమ్మిళితలోచనుండై యిట్లనియె॥) గీ॥ ధరణిసురులు హరియు ధర్మంబు దిక్కుగాఁ। బ్రతుకఁ దలఁచి మీరు బహువిధముల। నన్నలార పడితిరాపత్పరంపర। లిట్టి చిత్రకర్మ మెందు గలదు॥) ఉ॥ సంతసమింత లేక మృగశాపవశంబున బాండుభూవిభుం। డంతము నొందియుండ మిము నర్భకులం గొనివచ్చి కొంతుకో। సంతలు వారిగాఁ బెరిచె నెన్నఁడు సౌఖ్యము పట్టుగాన దీ। కుంతియనేకదుఃఖములఁ గుందుచునుండును భాగ్య మెట్టిదో॥ ఉ॥ వాయువశంబులై మొగిలు వారి నరంబులు మింటఁ గూడుచుం। బాయుచునుండు కైవడిఁ బ్రపంచము సర్వము గాలతంత్రమై। పాయుచుఁ గూడుచుండు నొకభంగిఁ జరింపదు కాలమన్నియుం। జేయుచునుండుఁ గాలము విచిత్రము దుస్తర మెట్టివారికిన్॥) ఉ॥ రాజట ధర్మజుండు సురరాజసుతుండట ధన్వి శస్త్రవో। ద్వాజిగమైన గాండివము విల్లట సారథి సర్వభద్రసం। యోజకుఁడైన చక్రియట యుగ్రగదాధరుఁడైన భీముఁడ। య్యాజికిఁ దోడువచ్చునట యాపదగల్గుట యేమి చోద్యమో॥) గీ॥ ఈశ్వరుండు విష్ణుండెవ్వేళ నెవ్వని। నేమి సేయఁ బూనునెఱుఁగ నెవఁడు। నతని మాయలకు మహాత్ములు విద్వాంసు। లణగియుండుచుందు రంధులగుచు॥) వ॥ కావున దైవతంత్రంబయిన పనికి వగవం బని లేదు రక్షకులు లేని ప్రజలను రక్షింపం బుండరీకాక్షుండు సాక్షాత్కరించిన నారాయణుండు తేజోనిరూఢుండు గాక యాదవులందు గూఢుండై తన మాయచేత లోకంబుల మోహాతిరేకంబు నొందించు నతని రహస్యప్రకారంబులు భగవంతుండైన పరమేశ్వరుండెఱుంగు మఱియు దేవర్షియగు నారదుండును భగవంతుండగు కపిలమునియు నెఱుంగుదురు కృష్ణుండు దేవకీపుత్రుండని మాతులేయుండని తలంచి దూతసచివసారథిబంధుమిత్రప్రయోజనంబులనియమించు మరిన్నిఁటం గొరంత లేదు రాగాదిశూన్యుండు నిరహంకారుండు అద్వయుండు సమదర్శనుండు సర్వాత్మకుండునయిన యీశ్వరునకు నున్నత భావము లేదు వైషమ్యంబు లేక కూడి విలేదైన భక్తవత్సలుండు గావున నే కాంత భక్తులకు సులభుండై యుండు॥) సీ॥ అతిభక్తి నెవ్వని యందుఁ జిత్తము జేర్చి యెవ్వని నామము నూహించి

చిహ్నగడి। కాయంబు విడుచుచు గామకిగ్మాది నిర్ముక్తుండై యోగి ముక్తి నొందు। నట్టి సర్వేశ్వరుం డఖిలదేవోత్తముండై వ్వేళ ప్రాణంబు లేని విడుతు నందాక నిదె మహోహ్లాసుడై వికసితవదనారవిందుండై వచ్చె నేఁడు। నాలుభుజములు గమలాభనయనయుగము। నొప్ప గన్నులయెదుట నున్నవాఁడు। మానవేశ్వర నా భాగ్యమహిమ జూడు। మేమి సేసితి నో పుణ్య మితనిఁ గూర్చి॥ వ॥ అని యిట్లు ధనంజయసంప్రాపితశరపంజరుండైన పురుషపుంగవు వచనంబు లాకర్ణించి మునులందఱు వినుచునుండ ధర్మనందనుండు మందాకినీనందనువలన నరజాతిసాధారణంబులగు ధర్మంబులును వర్ణాశ్రమధర్మంబులును రాగవైరాగ్యోపాధులతోఁ గూడిన ప్రవృత్తినివృత్తిధర్మంబులును దానధర్మంబులును రాజధర్మంబులును స్త్రీధర్మంబులును శమదమాదికంబులును హరితోషణంబులగు ధర్మంబులును ధర్మార్థకామమోక్షంబులును నానావిధోపాఖ్యానేతిహాసంబులును సంక్షేపవిస్తారరూపంబుల నెఱింగె నంత రథికసహస్రంబులకు మిగిలి జోడయిన భీష్ముండు స్వచ్ఛందమరణులయిన యోగీశ్వరులచేత వాంఛితంబగు నుత్తరాయణంబు సనుదెంచిన నదియ నిజమరణోచితకాలంబుగా నిశ్చయించి॥ శా॥ ఆలాపంబులు మాని చిత్తము హరిమీఁద నాయత్తముం జేసి దృగ్జాలంబుల్ హరిమోముపైఁ బఱపి తద్వ్యాగుణ్యసంస్పృష్టుఁడై వీని క్ష్మాలీభూతశరవ్యథానిచయుఁడై మోదించి భీష్ముండు సన్ శీలం బొప్ప నుతించెఁ గల్మషగజశ్రేణీహరిన్ శ్రీహరిన్॥ వ॥ ఇట్లు పీతాంబరధారియుఁ జతుర్భుజుండు నాదిపూరుషుండు పరమేశ్వరుండు నగు హరియందు మతిస్థాయియుండై విస్ఫురితంబగు ధ్యానవిశేషంబు చేసి రసవ్యాపృతుండగుచు ధారణావతియైన బుద్ధిని సమర్పించి పరమానందంబు నొంది ప్రకృతివలన నైన సృష్టిపరంపరలఁ బరిహరించు తలంపున



భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట.

మందాకినీనందనుం డిట్లనియె॥ మ॥ త్రిజగన్మోహనశీలకాంతితను వొప్పన్ దీపింపఁ బ్రాభాతనీరజబంధుప్రభమైన చేలము పయిన్ రంజిల్ల నీలాలకవ్రజసంయుక్తముఖారవిందమతిసేవ్యంబై విజృంభింప మా। విజయుం జేరెడు వన్నెకాఁడు మది నావేశించు నెల్లప్పుడున్॥ మ॥ హయరింఖాముఖధూళిధూసరపరిస్ఫురత్కుంతలోపేతమై। రయజాతశ్రమతోయబిందుయుతమై రాజిల్లు నెమ్మోముతో। జయముం బార్థునకిచ్చు వేడ్క నని నా శస్త్రాహతిం జాల నొచ్చియుఁ బోరించు మహానుభావు మదిలోఁ జింతింతు నశ్రాంతమున్॥ మ॥ నరుమాటల్ విని నవ్వుతో నుభయసేనామధ్యమున్ కోలలో। బరికింపం బరసైనికాయువులు దృష్టిం బాపుచుం బరభూపాలావళిఁ జూపుచుం। పరభూపాయువు లెల్లఁ జూపులన శుంభద్భక్తి నీవ దించు నా। పరమేశుండు వెలుంగుచుండెడు సుహృత్పద్మాసనాసీనుఁడై॥ క॥ తనవారిఁ జంపజాలక। వెనుకకుఁ బోనిచ్చగించు విజయుని శంకన్। ఘనయోగవిద్యఁ బాపిన। మునివంద్యుని పాదభక్తి మొనయును నాకున్॥ సీ॥ కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి గగనభాగం బెల్లఁ గప్పికొనఁగ। నుఱికిన నోర్వక యుదరంబులోనున్న జగముల వ్రేఁగున జగతి గదలఁ। జక్రంబుఁ జేపట్టి చనుదెంచు రయమునఁ బైనున్న పచ్చనిపటము జాఱ। నమ్మితి నాలావు నగుఁబాటు సేయక మన్నింపుమని క్రీడి మరలఁ దిగువఁ। గరికి లంఘించు సింహంబుకరణి మెఱసి। నేఁడు భీష్ముని జంపుదు నిన్నుఁ గాతు। విడువు మర్జున యనుచు మద్విశిఖవృష్టిఁ। దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు॥ మ॥ తనకున్ భృత్యుఁ డుపేక్షసేయఁగ మహాకర్మంబు వృత్తించుచున్। జనసాంకర్యము నూని పగ్గములు సంజోడ్యంబుగాఁ బట్టుచున్। మునుకోల న్వడిఁ బూన్చి ఘోటకముల న్మోదించి లాలించుచున్। జనులన్మోహము నొందఁ జేయు పవమానన్ మహిమం బ్రశంసించెదన్॥ క॥ పలుకుల నగవుల నడపుల। నలుకల నవలోకనముల నాభీరవధూ। కులముల మనముల రాఁపిమి। గులఁ వలపించు ఘనునిఁ గొలిచెద మదిలోన్॥ గీ॥ మునులు నృపులు జూడ మునుధర్మజుని సభా। మండపమున యాగమంటపమునఁ। జిత్రమహిమతోడఁ జెలువొందు జగదాది। దేవుఁ డనుదినము నా మదిఁ దృష్టి యుండు॥ మ॥ ఒకసూర్యుండు సమస్తజీవులకుఁ దా నొక్కొక్కఁడై తోఁచు పోలికి నే దేవుఁడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్నజంతుకదంబంబుల హృత్సరోరుహములన్ నానావిధానూనరూపసఁడై యొప్పుచుండు నట్టి హరి నేఁ బ్రార్థింతు శుద్ధుండనై॥ వ॥ అని యిట్లు మనోవాక్కర్మంబుల పరమాత్మయగు కృష్ణునియందు హృదయంబు నిలిపికొని శ్వాసంబు మాని నిరుపాధికంబయిన వాసుదేవ బ్రహ్మంబునందుం గలసిన భీష్మునిం జూచి సర్వజనులు దినావసానంబున విహంగంబులూరకుండు తెఱంగున నుండిరి దేవమానవవాదితంబులై దుందుభివాద్యంబులు మెఱసె సాధుజనకీర్తనంబులు మొఱసె గగనంబు పుష్పవర్షంబులు గురిసె నవ్విధంబున మృతుండయిన భీష్మునికి ధర్మజుండు పరలోకక్రియలు సేయించి ముహూర్తమాత్రంబు దుఃఖితుండయ్యె నంతనచ్చటి మునులు కృష్ణునిం దమహృదయంబుల నిలిపికొని సంతుష్టాంతరంగులగుచు నదీయదివ్యనామంబులు చే స్తుతియించి స్వాశ్రమంబులకుం జనిరి పిదప నయ్యుధిష్ఠి

రుండై కృష్ణసహితుండై గజపురంబున సంజయ గాంధారీసహితుండైన ధృతరాష్ట్రు నొండఁబరచి వారిసమ్మతంబున వాసుదేవానుమోదితుండై పితృపైతామహంబైన రాజ్యంబు గైకొని ధర్మమార్గంబునం బ్రజాపాలనంబు సేయుచుండె నని చెప్పిన విని సూతునకు శౌనకుం డిట్లనియె॥ గీ॥ ధనములపహరించి తనతోడఁ జెనకెడు। నాతతాయిజనుల ననిఁ వధించి। బంధుమరణదుఃఖభరమున ధర్మజుఁ। డెట్లు రాజ్యలక్ష్మి నిచ్చగించె (అనిన సూతుండిట్లనియె॥) క॥ కురుసంతతికిఁ బరీక్షి। న్నరవరు నంకురము సేసి నారాయణుఁడీ। ధరణీరాజ్యమునకు నీ। శ్వరుఁగా ధర్మజుని నిలిపి సంతోషించెన్॥ వ॥ ఇట్లు జగంబు పరమేశ్వరాధీనంబు గాని స్వతంత్రంబు గాదను నది మొదలుగు భీష్ముని వచనంబులఁ గృష్ణుని సంభాషణంబుల ధర్మనందనుండు ప్రవర్ధమానవిజ్ఞానుండును నివర్తితశంకాకలంకుండును నై నారాయణాశ్రయుండై నయింద్రుండ నుంబోలె జలధిస్సాగర వేలాలంకృతంబగు వసుంధరామండలంబు సహోదరసహాయుండై యేలుచుండె॥ సీ॥ సంపూర్ణవృష్టిఁ బర్జన్యుండు గురియించు। నిల యెల్లఁ గోర్కుల నీనుచుండు। గోవులు వర్షించు ఘోషభూములఁ బాలు। ఫలవంతములు లతాపాదపములు। పండు సస్యములు దప్పక ఋతువుల నెల్ల। ధర్మ మెల్లెడల నుడుగకుండు। దైవభూతాత్మతంత్రములను రోగాదిభయములు సెందవు ప్రజల కెందు। గురుకులోత్తముఁ డుండు గుంతీతనూజుఁడు। దానమానఘనుఁడు ధర్మజుండు। సత్యవాక్యధనుఁడు సకలమహీరాజ్య। విభవభాజి

శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమునకుఁ జనుట.

యైన వేళ యందు॥ వ॥ అంతఁ గృష్ణుండు చుట్టాలకు శోకంబు లేకుండం జేయుకొఱకును సుభద్రకుం బ్రియంబు సేయుచు గజపురంబునం గొన్ని నెలలుండి ద్వారకానగరంబునకుం బ్రయాణంబు సేయం దలంచి ధర్మనందనునకుం గృతాభివందనుండై యతనిచే నాలింగితుండై యామంత్రణంబు వడసి కొందఱు దనకు నమస్కరించిన గౌఁగిలించుకొని కొందఱు దనుం గౌఁగిలింప నానందించుచు రథారోహణంబు సేయు నవసరంబున సుభద్రయు ద్రౌపదియుఁ గుంతియు నుత్తరయు గాంధారియు ధృతరాష్ట్రుండును విదురుండును యుధిష్ఠిరుండును యుయుత్సుండును కృపాచార్యుండును నకులసహదేవులును వృకోదరుండును ధౌమ్యుండును సత్యవతియును మొదలైనవారును బుధుండును కృష్ణాదిసంకీర్త్యమానంబైన పవిత్రంబగు నెవ్వని యశంబు నాకర్ణించి విడువనోపఁ డట్టి హరిశ్రీపాదయోగంబు సహింపక పార్థసంస్పర్శనాలాపశయనాసనభోజనంబుల వలన నిమిషమాత్రంబును హరికి నెడలేని వారగుటఁ బాండవులు గన్నుఁగొని హరిం బిలవఁ జెనసి కొనుచు హరి చనిన మార్గంబు సూచుచు మానసన్యస్తచిత్తులై లోచనంబుల బాష్పజలంబులు కనుకొలంకుల నంత నంత నిలువం బడరయ్యె నవసరంబున॥ సీ॥ కనకగేహముల పైఁ। గౌరవకాంతలు కుసుమవర్షంబులు గూరిపించిరి యొ। హస్తకృత దామసహిత ధవళాతపత్రంబు విజయుండు వట్టుచుండ। నుద్ధవసాత్యకు లుత్సాహవంతులై రత్నభూషిత చామరములు వీవ। గగనాంతరాళంబు గప్పి కాహళ భేరీ పణవ శంఖాదిశబ్దములు మొరయ। సకలవిప్రజనములు సగుణనిర్గుణరూప। భద్రభాషణములు వలుకుచుండ। భువనమోహనుండు పుండరీకాక్షుండు। పుణ్యరాశి హస్తిపురము వెడలె॥ వ॥ తత్సమయంబునం బౌరసుందరులు సౌధశిఖరభాగంబుల నిలిచి గోపాలసుందరు సందర్శించి మార్గంబు రెండుదెసలం గరారవిందంబులు సాఁచి యొండొరులకుం జూపుచుం దమలో నం దొల్లిం బ్రళయంబున గుణంబులు వాడక జీవులు ఏకరూపంబులై యుండం బ్రపంచంబు ప్రవర్తింపని సమయంబునం బ్రపంచాత్మకుండు సద్వితీయుండు నగుచు మేలై దీపించు పురాణపురుషుండితండు నుపాధులు జీవులకు బ్రహ్మత్వంబు లుగలయంబు సిద్ధించుట యొల్లను వారు నుజీవోపాధిభూతంబులయిన శాస్త్రాదిశక్తులలయ మగు జీవలయము ను వారును బ్రహ్మ యను పరమేశ్వరుండు నిజవీర్యప్రేరితయైన నిజాంశభూతంబులయిన జీవులకు మోహినియగుచు సృష్టి సేయ నిచ్ఛయించి నామరూపంబులు లేని జీవులకుం దన నామరూపంబులు గల్పించుకొఱకు వేదంబుల నిర్మించి మాయానుసరణంబు సేయు నితండు వాఁడు సత్కులభక్తసముత్కంఠాపశేషంబుల నకుంఠితులై జితేంద్రియులగు విద్వాంసులు నిర్మలమహిమాభావు నిజరూపంబు దర్శింతురు వాఁడితండు యోగమార్గంబులం బర్మఁ బరాదను వాఁడు నైశ్వరియును॥ మ॥ వినుమీ నారయణుండు యీకృష్ణుండు ముక్తారాధకపోషకుఁ డీకమలాక్షుండు బోడగాన లేనిదివసముల్ గల్పంబులై తోఁచు గేహములందుండక నేలబోయి పరిచర్యల్ సేయుచు నెమ్మినుండు దమ్మురమ్మా యనె నొక్కచంద్రముఖి సర్వాఖ్యగ భ్రాంతయై॥ మ॥ తనలోనీయాదవరాజు గాఁడితఁడు వేవ్యక్తుఁడై యొక్కఁడై వరుసన్ లోకభవస్థితిప్రళయముల్ వర్తింపఁ గాఁ జేయుచున్ సరిలీలాగుణుఁడు మునియోగసదృశ తనికిఁ దర్శించితిం బుణ్యభావ సురసేవం జూచుచుఁ బెంచెనొక్క తెమహాశుద్ధాంతరంగంబునన్॥ క॥ తామసగుణులగు రాజులు। భూమిం బ్రభవించి ప్రజలఁ బొలియిం

పఁగస। త్త్వామలతనుఁడై యీతఁడు। భామిని వారల వధించు బ్రతికల్పమునన్॥ ఇదియు నంగాక॥ సీ॥ ఈ యుత్తమశ్లోకుఁ డెల
మిం జన్మించిన యాదవకుల మెల్లనఘ మయ్యె। నీపుణ్యవర్తనుఁడే ప్రొద్దు నుండిన మధుగాపురము దొడ్డమహిమఁ గనియె। నీస్వ
రూపశ్రేష్ఠ నీక్షించి భక్తితో ద్వారకావాసులు ధన్యులైరి। యీ మహాబలశాలి యెంచఁగ శిక్షింపంగ నిష్కంటకంబయ్యె నిఖి
లభువన। మీ జగన్మోహనాకృతి నిచ్చయించి। పంచశరభల్లజాలవిభజ్యమాన। విమలమానసమగు వల్లవీసమూహ। మితని య
ధరామృతము గ్రోలు నెల్లప్రొద్దు॥ ఉ॥ ఈ కమలాక్షునీ సుభగు నీ కరుణాంబుధిఁ బ్రాణనాథుఁగాఁ। జేకొని వేడ్కఁ గాపురము
సేయుచు నుండెడి రుక్మిణీముఖా। నేకపతివ్రతల్ నియతినిర్మలమానసలై జగన్నుతా। స్తోకవిశేషతీర్థములఁ దొల్లిటి చాముల
నేమి నోచిరో॥ వ॥ అని యిట్లు నానావిధంబులయిన పురసుందరీవచనంబు లాకర్ణించి కటాక్షించి నగుచు నగరంబు వెడలె ధర్మ
జుండును హరికింతుకంబై కొలిచిన చతురంగంబులం బంపినఁ జతురంగసమేతులై తనతోడి వియోగంబునకు నోర్వక
దూరంబు వెనుదగిలిన కౌరవుల మరలించి కురుజాంగల పాంచాల శూరసేన యామున భూములం గడచి బ్రహ్మావర్త కురు
క్షేత్ర మత్స్య సారస్వత మరుధన్వ సౌవీరాభీర విషయంబు లతిక్రమించి తత్తద్దేశవాసు లిచ్చిన కానుకలు గొనుచు నానర్త
మండలంబు సొచ్చి పద్మబంధుండు పశ్చిమసింధునిమగ్నుఁ డయిన సమయంబునఁ బరిశ్రాంతవాహుండై చనిచని॥ మ॥ జల
జాతాక్షుఁడు శౌరి డగ్గఱెను మహాసౌధాగ్రశృంగారకం। గలహంసావృతహేమపద్మపరిఘాకాసారకం దోరణా। వళిసంఛా
దితతారకం దరులతావర్గానువేలోదయ। త్ఫలపుష్పాంకురకోరకన్ మణిమయప్రాకారకన్ ద్వారకన్॥ వ॥ ఇట్లు తన ప్రి
యపురంబు డగ్గఱి॥ మత్తకోకిల॥ ఆర్యసన్నుతసాహసుండు మురారి యొత్తె యనూత్తమున్। ధన్యుఁడై పెనుఁబాంచజన్యము
దారితాఖిలజంతుచై। తన్యమున్ భువనైకమాన్యము దారుణస్వనభీతరా। జన్యమున్ బరిమూర్ఛితాఖిలశత్రుదానవసైన్య
మున్॥ శా॥ శంఖారావము వీనులన్ విని జనుల్ స్వర్ణాంబరద్రవ్యముల్। సంఖ్యాతీతము గొంచు వచ్చిరి దిదృక్షాయత్తచిత్తోత్కం
ఠన్। ప్రేంఖత్పక్షులు వంశకాహళమహాభేరీగజాశ్వావళీ। శంఖారావము లుల్లసిల్ల దనుజారిం జూడ నాసక్తులై॥ క॥ బంధులు
పౌరులు దెచ్చిన। గంధేభహయాదులయిన కానుకలు ప్రియా। బంధుఁడు దైకొనె నంబుజ। బంధుఁడు గొను వత్తదీపపఙ్క్తుల భం
గిన్॥ వ॥ ఇట్లాత్మారాముండు పూర్ణకాముండు నయిన యప్పరమేశ్వరునకు నుపాయనంబు లిచ్చుచు నాగరులు వికసితముఖు
లై గద్గదభాషణంబులతోడ నయ్యా కుండ వడపునయ్యాప నెయ్యంపుచూపుల నడ్డంబు లేని బిడ్డల చందంబున మ్రొక్కి యిట్లనిరి॥
శా॥ నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము గదా నీ సేవ సంసారసం। తాపధ్వంసిని యౌఁగదా సకలభద్రశ్రేణులం బ్రీతితో। నా
పాదింతుగదా ప్రపన్నులకు గాలాధీశకాలంబు నీ। వ్యాపారంబుగ నయ్య చాలరు నిరూపింపన్ బ్రహ్మాదులున్॥ క॥ ఉ
న్నారము సౌఖ్యంబున। విన్నారము నీ ప్రతాపవిక్రమకథలన్। గన్నారము ధనికులమై। కన్నారము తావకాంఘ్రికమలము
లు మహరీ॥ క॥ ఆరాటము మది నెఱుఁగము। పోరాటము లిండ్లకడల బుట్టవు పురిలోఁ। జోరాటన మెగయదు మీ। దూరాటన మో
ర్వలేము తోయజనేత్రా॥ ఉ॥ తండ్రుల కెల్లఁ దండ్రి యగు ధాతకుఁ దండ్రివి దేవ నీవు మా। తండ్రివి తల్లివిం బతివి దైవము నీవు సుహృత్
సఖివిన్ గురుండవే। తండ్రులు నీ క్రియం బ్రజల ధన్యులఁ జేసిరి వేల్పులైన నో। తండ్రి భవన్ముఖాంబుజము ధన్యతఁ గానరు
మావిధంబునన్॥ క॥ చెచ్చెరఁ గరినగరికి నీ। విచ్చేసిన నిమిషమయిన వెయ్యేండ్లగు నీ। వెచ్చోటికి పచ్చేయుచు। మచ్చికతో నుండు
మయ్య మానగరమునన్॥ గీ॥ అంధకారవైరి యపరాద్రి కవ్వలఁ। జనిన నంధమయిన జగము భంగి। నిన్నుఁ గానకున్న నీరజ
లోచన। యంధతమసమతుల మగుదుమయ్య॥ వ॥ అని యిట్లు ప్రజలాడెడి భక్తియుక్తమధురగంజులాలాపంబులు గర్ణకలా
పంబులుగా నవధరించి సకరుణావలోకంబులు వర్షించుచు హర్షించుచుం జనఁ జనకపిని మహామయగాగంబు సంరంభవేగంబుల
మజ్జనభోజనశయనాదికృత్యంబు లొల్లక యుగ్రసేనాక్రూరవసుదేవబలభద్రప్రద్యుమ్నసాంబచారుదేష్ణగదప్రముఖ
యదుపుంగవులు గుంజరతురగరథారూఢులై దిక్కుంజరసన్నిభంబయిన యొక్క కుంజరంబు ముందఱిడుకొని సూతమా
గధనటనర్తకవందిసందోహంబుల మంగళభాషణంబులును భూసురాశీర్వాదవేదఘోషంబులును వీణావేణుభేరీ
పటహశంఖకాహళధ్వానంబులును రథారూఢవిభూషణభూషితవారయువతీగానంబుల సమానంబులై చెలంగ నెదురు
కొని యథోచితప్రణామనమస్కారపరిరంభకరస్పర్శనసంభాషణమందహాససందర్శనాదివిధానంబులఁ బహుమానంబులు
సేసి వారలుం దానును భుజగేంద్రపాలితంబయిన భోగవతీనగరంబు చందంబున స్వసమానబల మధుభోజదాశార్హకుకు
రాంధకవృష్ణివీరపాలితంబును సకలకాలసంపద్యమానాంకురపల్లవకోరకకుట్మలకుసుమఫలమంజరీపుంజభారవినమిత

తాపాదపరాజివిరాజితోద్యానమహావనోపవనారామభాసితంబును వనాంతరాళరసాలసాలశాఖాంకురఖాదనప్రముదిత
కషాయకంఠకలకంఠమిథునకోలాహలమధురసాస్వాదపరిపూర్ణ శారికాకీరకులకలిత కల్హారపుష్పమకరందపానపరవశ
భృంగభృంగీకదంబఝంకారసరోవర కనకకమలమృదులకాండఖండసేవాకారమత్తవరటాయత్తకలహంసనివహక్రేం
కారసహితంబును సమున్నతసౌధజాలరంధ్రనిర్గతకర్పూరధూపధూమపటలసందర్శనసంజాత జలధర భ్రాంతివి
భ్రాంతసముద్ఘాతపింఛవర్తనప్రవర్తమానమత్తమయూరకేకారవమహితంబును నానారూపతోరణధ్వజ వైజయంతి
కానికాయనిరుద్ధతారకాగ్రహప్రకాశంబును ముక్తాఫలవిరచితరంగవల్లికాలంకృత మందిరద్వారగేహాళీ వేదికాప్రదే
శంబులును ఘనసారగంధసారకస్తూరికాసంవాసితవణిగ్గేహగేహళీనికరకనకగళంతికావికీర్యమాణసలిలధారాసంసిక్త
విపణిమార్గంబును ప్రతినివాసబహిరంగణసమర్పితరసాలదండఫలకుసుమ గంధాక్షతధూపదీపరత్నాంబరాది వివిధోప
హారంబును ప్రవాళనీలమరకతవజ్రవైడూర్యనిర్మితగోపురాట్టాలకంబును విభవనిర్జితమహేంద్రనగరాలకంబును నయినపు
రవరంబు ప్రవేశించి రాజమార్గంబున వచ్చుసమయంబున॥ మత్తకోకిల॥ కన్నులారఁగ నిత్యము న్హరిఁ గాంచుచున్నవారలై
యున్నవీనకుతూహలోత్సవయుక్తి నాగరకాంతలు న్నున్నతోన్నతహర్మ్యరేఖలనుండి చూచిరి నిక్కి చే। సన్నలం గనులోనఁ
దన్విభుశౌర్యమాధుర్యమున్ సూపుచున్॥ సీ॥ కలుములనీనెడి కలికంటి యొలనాగ వర్తించు నెవ్వని వక్షమందు। జనదృక్చకోరకసం
ఘంబునకు సుధాపానీయపాత్రమే భవ్యముఖము। సకలదిక్పాలకసమితికి నెవ్వని బాహుదండంబులు పట్టుకొమ్మ। లాశ్రి
తశ్రేణికే యధిపతిపాదరాజీవయుగ్మంబులు చేరుగడలు। భువనమోహనుఁడు పురుషభూషణుఁ డెవ్వఁ। డట్టికృష్ణుండతి గ
హర్మ్యశిఖర। రాజమానలగుచు రాజమార్గంబున। రాజముఖులు గుసుమరాజిఁ గురియ॥ మ॥ జలజాతాక్షుఁడు మాడనొప్పె
ధవళచ్ఛత్రంబుతోఁ జామరంబులతోఁ బుష్పపిశంగచేలములతో భూషామణిస్ఫీతుఁడై నళినీబాంధవుతో శశిద్వయముతో
సనక్షత్రసంఘంబుతో బలభిచ్చాపముతోఁ దటిల్లతికతో భాసిల్లు మేఘాకృతిన్॥ వ॥ ఇట్లు తల్లిదండ్రుల నివాసంబు సొచ్చి
దేవకీప్రముఖలయిన తల్లులకేడ్వురకు మ్రొక్కిన॥ క॥ బిడ్డఁడు మ్రొక్కినఁ దల్లులు। జడ్డుపడక మున్ను నిలిచి చన్నులఁ దుదిఁ
బా। లొడ్డగిలఁ బ్రేమభరమున। జడ్డుపడం దడిపిరక్షిజలముల నతనిన్॥ వ॥ తదనంతరంబష్టోత్తరశతషోడశసహస్రసౌవర్ణసౌ
ధకాంతంబయిన శుద్ధాంతంబు సొచ్చి హరి తన మనంబున॥ మ॥ ఒక భామాభవనంబు మున్ను సొరఁగ వేరొక్కతె గుర్లోఁ గుందునో
నో। సుకరాలాపములాడదో సొలయునో। సుప్రీతి నీక్షింపదో। వికలత్వంబున నుండునో యనుచు నవ్వేళన్ వధూగేహముల్
ప్రకటాశ్చర్యవిభూతిఁ జొచ్చె బహురూపవ్యక్తుఁడై భార్గవా॥ ఆసమయంబున॥ క॥ శిశువులఁ జంకల నిడి తను। కృశతలు విర
హాగ్నిఁ దెలుపఁ గృహగేహళులన్। గశనలు జారఁగ సిగ్గుల। శశిముఖులెదురేగి రపుడు జలజాక్షునకున్॥ మ॥ పతి నాయింటి
కి మున్ను వచ్చెనని నా ప్రాణేశుఁ డస్మద్గృహా। గతుఁ డయ్యెన్ మును జేరెఁ బో నొలుతపుణ్యాంతుండు నా శాలకే। నితరా
లభ్యసుఖంబు గంటినని తారింటింట నచ్చించిరి। య్యతివల్ నూరు బదారు వేలు నెనమండ్రన్వేళ నాత్మేశ్వరున్॥ వ॥ వార
లంజూచి హరి యిట్లనియె॥ మ॥ కొడుకుల్ భక్తివిధేయులే మగుగదా కోడండ్ర మీవాక్యముల్। గడవంజాలకయుందురా వి
బుధసత్కారంబు గావింతురా। తొడవుల్ వస్త్రములుం బదార్థరససందోహంబు నుంజాలునా। కడమల్ గావు గదా భవ
న్నిలయముల్ గల్యాణయుక్తంబులే॥ సీ॥ తిలక మేటికి లేమ తిలకిని తిలకము పువ్వులు ముడువ వాపువ్వుబోణి। కస్తూరియలఁగ
వా కస్తూరికాగంధి తొడవులు దొడవ వా కొడవు తొడవ। కలహంసమున్న దే కలహంసగామిని కీరంబు చదువు నే కీరవాణి।
లతలఁ బోషింతువా లతాతన్వి కేళీగేహసరసి నేలాకుదె సరసిజాక్షి। మృగికి మేతయిడుదె మృగశాబలోచన। గురుల నాదరింతె
గురువివేక। బంధుజనుల బ్రోతె బంధురదంతహాసిని। యనుచు సతుల నడిగె నచ్యుతుండు॥ వ॥ అనియడిగిన వారలు హరికిఁ బ్రాస
నదిసంబులం బుక్కొని తిరస్కారకేళీవిహారసదనములందు సౌభాగ్యసందర్శనంబులొల్లని యుల్లాసంబుగా నుండ॥ మ॥ సిరి
చాంచల్యము తొడిదయ్యెఁ దనకుం జీవేశ్వరుం డంచు నే। పురుషశ్రేష్ఠుఁ బరిగ్రహించె పరమబ్రహ్మాదిలోకంబులన్। గరయు
గ్మంబులఁ గౌఁగలించి రిసతుల్ గల్యాణబాష్పంబులా। భగణశ్రేణులుగాఁ బ్రతిక్షణనవప్రస్తానురాగంబులన్॥ మత్త
కోకిల॥ పంచబాణుని నేసవే ఘనభంజనుం డనవల్లివ। జించి మూర్ఛలఁ జేయఁజాలు విశేషహాసవిలోకనో। దంచితాకృ
తులయ్యుఁ గాంతలు దంభచేష్టల మాధవుం। జంచలింపఁగఁ జేయనేమియు జాలరైరి బుధోత్తమా॥ వ॥ ఇవ్విధంబున సంగవి
రహితుండయి సకలసాక్షి సంసారకైవడి విహరింప నజ్ఞానవిలోకులయిన లోకులు లోకసామాన్యమనుష్యుండని తలంతురా

త్మాశ్రయయయి యనుభూతియాత్మయం దున్నయానందాదులతోడం గూడక తేజంబున నీశ్వరుండు ప్రకృతితోడం గూడియు నా ప్రకృతిగుణంబులయిన సుఖదుఃఖంబులం జెందకయుండుఁ బరస్పరసంఘర్షణంబులచే వేణువుల వలన వహ్నిఁ బుట్టించి వనంబుల దహించు మహావాయువు చందంబున భూమికి భారహేతువులై యనేకాక్షౌహిణులతోడం బ్రవృద్ధతేజులగు రాజుల కన్యోన్యవైరంబులు పుట్టించి నిరాయుధుండై సంహారంబు సేసి శాంతుండై పిదపం గాంతామధ్యంబునఁ బ్రాకృతమనుష్యుండునుం బోలె సంచరించుచుండె నా సమయంబున॥ క॥ మతులీశ్వరుని మహత్త్వము। మితమెఱుఁగ నిభంగిని ప్రమేయుఁ డగు హరి।స్త్రీ నెలుఁగి కాముకుఁడని।రతములు సలుపుదురు మఱఁగి విరహిణులు ప్రీతిన్॥ క॥ ఎల్లప్పుడు నమ్మాయిండ్లను।వల్లభుఁ డువసించు నేము వల్లభులము శ్రీ।వల్లభునకనుచు గోపీ।వల్లభు చేసతులు మమత వలఁబడిరనఘా। వ॥ అని చెప్పిన విని సూతునకు శౌనకుం డిట్లనియె॥

పరీక్షిత్తు జన్మించుట.

సీ॥ గురుసుతుం డను మొన క్రోధుఁడై యేసిన బ్రహ్మశిరోనామబాణవహ్ని గాఁ(?)పించుచున్నుత్తరగర్భంబు గ్రమ్మఱ బ్రహ్మలోచనుఁ డేతి బ్రతికెనండ్రు। గర్భస్థుఁడై వచ్చెలుఁగుఁ గాంచె సారియే యేరీతి బ్రతికించె మృత్యుభయము వాపి। జనియించియతఁ డెన్నిసంవత్సరములుండె నెబ్భంగి వర్తించె నేమి సేసె। నసువు శుకుండు వచ్చి విజ్ఞానపద్ధతి నెట్లు చూపె నతఁ డేపిదప నిజశరీరమే విధంబున వర్జించె విప్రముఖ్య నాకు విస్తరింపు॥ వ॥ అనిన సూతుం డిట్లనియె ధర్మనందనుండు శుద్ధాత్ముండై త్రిగర్తాఖిలజంబూద్వీపరాజ్యంబు నార్జనంబు చేసియు మిన్నుముట్టిన కీర్తి సంగ్రహించియు సంగనాతురంగసుభటకాంచనాదివివ్యసంపదలు సంపాదించియు వీరసోదరవిప్రశిష్యజనవినోదంబులం బ్రమోదించియు వైభవంబు లనుభవించియు గ్రతువులాచరించియు దుష్టశిక్షణశిష్టరక్షణంబులొనరించియు ముకుందపరసేవాపరుండై యసంగంబులను నఖిలప్రాపంబు వర్జించియరిషడ్వర్గంబు జయించి రాజ్యంబు సేయుచుండె। గీ॥ చందనామలనాకట సగ్గువాఁడు। దనివి నొందఁడై వసుధాధీశ్వరుసుతుండు।సంపదలు పెక్కుగలిగియు జక్రిపాద।సేవనంబులఁ బ్రాప్తి నొందకుండె॥ వ॥ అంతం గొన్నిదినంబులకు నభిమన్యుకాంతాగర్భంబునం దున్నడిభకుం డశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్రానలంబునం దందహ్యమానుండై తల్లడిల్లుచు॥ ఉ॥ ఎక్కడఁ జొత్తు నెవ్వరు దిక్కు నాకు తల్లిగర్భము సుడిగొను నగ్గి యెరియు। యీ గర్భములోపల నున్నవాఁడ।క్కై - వ్యైదిదాననాథ నియెప్పుడుఁ దల్లిగర్భ పవిందు నే।డియ్యెడ వహ్నివాయుటకు నెయ్యది మార్గము నన్నుఁగావనే। యియ్యగలండె గర్భజనితాపవ నెవ్వఁడెఱుంగు దైవమా॥ క॥ విచ్చగి కోలవశంబునఁ।జచ్చిబహిర్గతుఁడ గాని సహాయమునను దా।నుచ్చలితగర్భవేదనఁ।జచ్చుసుమాతల్లిగర్భసంతాపమునన్॥ క॥ చెచ్చెర బాణజ్వాలలు। వచ్చినవిష్ణుని గాపవచ్చునసుచుందా। నిచ్చటలు సెప్పసతులప।నిచ్చలు మాయవ్వ నేఁడు నిజమయ్యెడినో॥ శా॥ రాఁడా చూడసమస్తసూతములలోఁ గారుణ్యవాఁడిచ్చు పర్ణ। లేఁడా పారుని చిచ్చుఁ జుఱ్ఱుకొని లక్ష్మీలోలగణంద్రోచినా। కీడా నేఁడభయప్రదానమతఁడనాహింప కారణ తద్గాత్రమర్మ। గాఁడా యెంతయుఁ గావఁడీ యెడలపు తర్కంబాడా నెట్టినో॥) అనిగాగతప్రాణుండై శిశువు పలువిధంబుల డయింబుల॥ సీ॥ మేఘంబుమీఁది క్రొమ్మెఱుంగుకైవడిమేను పైనున్నపచ్చనిపటము వాఁడు। గండభాగంబులఁ గాంచనమణిమయమకరకుండలకాంతులు వాఁడు।శరవహ్ని సంరంభముఁ జేసికన్నులను మంగళ గురుత్వాంకుతనువాఁడు। బాలార్కమండల ప్రభామానరత్నహాటకకిరీటంబు వాఁడు। గంకణాంగద వనమాలి కాపిరాజదనూను దనమానుఁ డంగుష్ఠమాత్ర దేహుఁ। డొక్కగదఁ జేతఁ దాల్చి నేత్రోత్సవముగ। విష్ణుఁడావిర్భవించెన వేశయందు॥ వ॥ ఇట్లు భక్తపరాధీనుండయిన పరమేశ్వరుండావిర్భవించి నిముంచుచు నిరియుచు మహాస్త్రాంశుచందంబున శిశువునకు పదిదిశలం దనచేత యథాఘటితమహోజ్వాలాజ్వాలాసన్నిభంబయిన గదా దండంబు మండలాకారంబుగఁ జిఱజిఱం ద్రిప్పి విప్రుని చిచ్చు ఱుఁ వేడిమి పోఁడిమి చెడి విడంబ పరిణయపరితాపవిజృంభణంబు నివారించి గర్భంబునఁ గ్రుచ్చు నుండుగ శిశువునకు నానందంబు గల్పించెను॥ మ॥ గదఁ ద్రిప్పరి భ్రమించుచు గదాఘాతంబులం గ్రూరము। క్రవ్వడి చ్చు శరాగ్నిఁ దమ తుమురుగా భంజించి రక్షించు నీసదయుం డెవ్వఁడో కోయటంచు మదిలోఁ జర్చించుచున్ శాబకుం। డెదుటై చూడ నగ్గృశ్యుఁడయ్యె హరి సద్దేశుండు విప్రోత్తమా॥ వ॥ అంతనసకూలశుభగ్రహోదయంబు సర్వగుణోత్తరఫలసూచకంబునయిన శుభలగ్నంబునం బాండవవంశోద్ధారకుండయిన కుమారుండు జన్మించిన ధర్మనందనుండు ధౌమ్యాదిభూసురవర్గంబు రప్పించి పుణ్యాహంబు చదివించి జాతకర్మంబులు సేయించి కుమారుజన్మమహోత్సవకాలంబున భూసురులకు విభవానుగుణంబులయిన గోమహీహిరణ్యహయగ్రా

టాప్, జీప్ మొదలయిన స్త్రీప్రత్యయములు నియతములని తా. ఉ.— రామకృప సంతాపహారిణి, సీత సర్వాభీష్టప్రదాత్రి, పుడమిచెలికూఁతురే సర్వభువనజనని ఇత్యాదులు. కంధరము, భిక్షము, విధము ఇత్యాదిలింగ వ్యత్యయంబులుం గలవు.

సూ. ఇతరత్రచ ద్వితీయా తస్యాః ప్రథమాచ జడపదానాం స్యాత్. ౬౨

టీ. జడపదానామ్ = అచేతనవాచకపదములకు, ఇతరత్ర=ద్వితీయేతర విభక్త్యర్థమందు, ద్వితీయా = ద్వితీయావిభక్తియుం, తస్యాః=ఆద్వితీయావిభక్తికి, ప్రథమాచ=ప్రథమావిభక్తియు, స్యాత్=అగును. అనఁగా అచేతనవాచకశబ్దములకు నితరవిభక్త్యర్థమందు ద్వితీయావిభక్తియు,ఆద్వితీయార్థమందుఁ బ్రథమావిభక్తియు వికల్పముగా వచ్చునని తా. ఉ.—హేతిని నరుల నఱికె, హేతిచేత నరులనఱికె, ద్వారక నున్నవాఁడు, ద్వారకయం దున్నవాఁడు, రథ మెక్కె, రథము నెక్కె ఇత్యాదులు.

సూ. స్తోఽవావౌ రైనావోః. ౬3

టీ. రైనావోః = రైశబ్దనౌశబ్దముల యంత్యవర్ణములకు, అవావౌ=ఓ ఆవ, అనునవి, స్తః=అగుచున్నవి. అనఁగా రైశబ్దనౌశబ్దములకు ఓ ఆవ, అనునవి క్రమముగా నంతాదేశంబు లగునని తా. ఉ.—రోయీావి రోపడఁతి, నావఁజూచె, నావనడచె ఇత్యాదులు.

సూ. స్త్రీవద్గ్లౌః. ౬౪

టీ. గ్లౌః=గ్లౌశబ్దము, స్త్రీవత్ = స్త్రీలింగమువలె, స్యాత్=అగును. అనఁగా గ్లౌశబ్దము స్త్రీలింగమువలె "అనుతాంస్త్రియా"మిత్యాది వక్ష్యమాణ సూత్రముచేత సులోపంబును బొందునని తాత్పర్యము. ఉ.—గ్లౌ యుంద ముంచె ఇత్యాదులు.

సేయ బ్రతికితిమిగదే॥) క॥ మన్నారా ద్వారకలో। మన్నారా యదువులంబు జొరదురు కరుణన్। గన్నారా లోకులచే। విన్నారా మీరు వారివిధ మెట్టిదయో॥) వ॥ అనవిని ధర్మరాజునకు నావిదురుండు సకలస్థలోక వర్తనము క్రమంబుతోడ విశదంబుగ జెప్పి యదుక్షయంబు సెప్పకనుండె నతండు గ్రశోకమున బెగ్గిలుచుండెడినంచు నేమియున్ వినవాని చెప్పడయ్యె యదువీరుల నాశము భార్గవోత్తమా॥) గీ॥ మేలు చెప్పె నేని మేలందు రెల్లలోకులు। చెట్టయందు కీడు చెప్పువాని। నంతమీద శూద్రుడైన కతంబున। శిష్టమరణ మతడు సెప్పడయ్యె॥) వ॥ అదియెట్లనిన మాండవ్య మహాముని శాపంబునం దొల్లియముండు శూద్రయోనియందు విదురుండై జన్మించియున్న నూఱు వత్సరంబు లర్యముండు యథాక్రమంబునం బాపకర్ముల దండించె నట్లు యుధిష్ఠిరుండు రాజ్యంబు గైకొని లోకపాలసంకాశులైన తమ్ములుం దానును కులదీపకుండైన మనుమని ముద్దు సేయుచు బెద్దకాలంబు మహావైభవంబున సుఖియై యుండె॥ …… …… …… …… ……

శ్రీ గాంధారీధృతరాష్ట్రులు దేహత్యాగము చేసికొనుట. శ్రీ

క॥ బాలాజనశాలాధన। లీలావనముఖ్యవిభవలీనమనీషా। లాలసులగు మానవులను। గాలము వంచించు మరవగాహము సుమతీ॥) వ॥ అది నిమిత్తంబు సంగాలగతి యెఱింగి విదురుండు ధృతరాష్ట్రున కిట్లనియె॥) మా॥ కినకాగారకళత్రమిత్రసుతసంఘాతంబుల స్మృంపఁగ నెట్లు। గని ప్రాణేచ్ఛల నందు జంతువులనే। కాలంబు దుర్లంఘ్యమై। యని వార్యస్థితి జంపునట్టి నిరుపాయంబైన కాలంబు। చ్చేరు పొంతంబు సమాగుదీనికి సుదీర్ఘ జీవింపు ధాత్రీశ్వరా॥) శా॥ పుట్టంధుండవు పెద్దవాడవు మహాభోగంబులుం దేవునీ। పట్టెల్ల జెడిపోయె మస్సహజ గాంధారంబు పై గప్పెనీ। చుట్టాలెల్లను బోయి రాలు మాగడున్ శోకంబునన్ మగ్నులె। కట్టా దాయలపంచ నుండ దగవే కౌరవ్యవంశాగ్రణీ॥) క॥ పెట్టితిరి చిచ్చు గృహములం। బట్టితిరి దదీయ భార్య బాడడవులకుం। గొట్టితిరి వారు సైనుపంగ। నెట్టన భుజియింపవలెనే యీ ప్రాణములన్॥) క॥ బిడ్డలకు బుద్ధి సెప్పవె। గుడ్డికి బిడ్డంబు వండికోని పొండిదె సై। బడ్డాడ సఖీ ముండోర। గోడ్డేమిలాడ నఁ కూడు గుడిచెదవధిపా॥) క॥ కనినమొదవ్రో బిడ్డలనిక। సునిమొదవ్రో తోంటికిం దెమసు మలమాటల్। కనియెడవ్రోయి చెవిసెటి। స్నా యెదవ్రో దానయులకు నవనీసుతులన్॥) క॥ దేహము నిత్యము గాదని। మోహము దిగగోసి సిద్ధముని వర్తనడై। గేహము వెలువడ నసమ। స్నేహముతో జెందు ముక్తిసంపదననమా॥) వ॥ అనివిదురుండు ధృతరాష్ట్రున కువిరక్తిమార్గం బుపదేశించిన నతండు ప్రజ్ఞాచక్షుండు సంసారంబు విగనాడి మోహపాశంబుల వలననూడి విజ్ఞానమార్గంబునం గూడి దుర్గమంబగు హిమవన్నగంబునకు నిర్గమించిన॥) శా॥ అంధుండయి నపుడు వరించి పతిభావాసక్తి నేత్రద్వయీ। బంధాచ్ఛాదనము దరించినియసప్రఖ్యాతయై యున్న తా। గాంధారీసతి నాథుకంటె తురనుయోగప్రీతిచిత్తంబులో। సంధిల్లం బతి వెంట నేగెను యశస్వీ గుణాలంకృతయై॥ (చ॥ వెనుకగా నెఱింగి జోచ్చు రణవీరుని కైవడి రాజమందనంబునకు భయంబు లేకనడిం బోయెను ధీరుని భంగి విప్రుడా। వనితమరంతయాయి సహింపక వంతము పొంతవనాంతభూమికిం। బెనిమిటికోడనంచు కయ్యభీవహింపక నేగ ప్రీతితోన్॥) వ॥ ఇట్లు విదురసహితులై గాంధారీధృతరాష్ట్రులు వనంబునకుం జనిన మఱునాడు ధర్మనందనుండు ప్రభాతంబున సంధ్యావందనంబు చేసి కృతహోమకరణంబులు గావించి బ్రాహ్మణోత్తములకు గోహిరణ్యతిలవస్త్రాదిదానంబు లిచ్చి నమస్కరించి గురువందనంబు సేయుటకు బూర్వప్రకారంబున దండ్రి మందిరంబునకుం జనియందు విదురసహితులయిన తల్లిదండ్రులం గానక సుంజుపీఠంబునం గూర్చున్న సంజయున కిట్లనియె॥) సీ॥ మాతల్లిదండ్రులు మందిరంబున లేరు సంజయ వారెందు జనిరి నేడు। ముంగట గానరు ముంచలు సలిమామ పెదతండ్రి పుత్రశోకంబు నం బొగులుచు తల్లి। సౌజన్యనిధి ప్రాణసఖుండు హామాపెనతండ్రి మందబుద్ధులము మమ్ము విడిచి యెందు బోయిరో మువ్వు రెఱుగింపు మాత్మలోఁ దనయ పరాధంబు గడపికొనుచు। భార్యతోడ దండ్రి పరితాపమునం బొందడుగవటమింత లేము కరుణగలదు। పాండుభూవిభుండు పరలోకగతుండయిన। నమ్ము జిన్నవాండ్ర నసి చెనతడు॥) వ॥ అనసంజయుండు దయా స్నేహంబులకు కర్శితుండగుచుం దన ప్రభువ్రోయిన తెఱంగెఱుంగక కొంత దడవూరకుండి తద్వియోగదుఃఖంబునం గన్నీరు మడిచికొనుచు బుద్ధిబలంబునం జిత్తంబు దృఢంబు గావించి నాయిత్తంబు సేసి తనభర్తృపాదంబుల మనంబున నెన్నుచు ధర్మజున కిట్లనియె॥) గీ॥ అఖిలవార్తలు మున్ను నన్నడుగుచుండు। నడుగఁడు నేఁ డీమీతండ్రి యవనినాథ। మందిరములోన విదురుతో మంతనంబు। నిన్నన్నాడుచునుండెను నేఁడు లేఁడు॥) వ॥ విదుర గాంధారీధృతరాష్ట్రులు నన్ను వంచించి యెందు బోయిరో వారల నిశ్చయంబు లెట్టివ్రోయె టెఱుంగ ననిసంజయుండు దుఃఖించు సమయంబున దుంబురుసహితుండయి నార

దుండు వచ్చిన లేచి నమస్కరించి తమ్ములుం దానును నారదుం బూజించి కౌంతేయాగ్రజుం డిట్లనియె॥ ఉ॥ అక్కట తల్లిదండ్రు లుగృహంబున లేరు మహాత్మ వారు నే। డెక్కడఁ బోయిరో యెఱుంగ నెవ్వరు బిడ్డల పేరు గ్రుచ్చి తా। రొక్కట చూచునుండుదురు దల్లి యొ ఖుసోయె నొ కోపిపదంబు రాశికిన్। నిక్కము గర్త నారదుఁడవు నీవు జగజ్జనపారదర్శనా॥ వ॥ అనిన విని సర్వజ్ఞుం డయిన నారదుండు ధర్మజున కిట్లనియె నీశ్వరవశంబు విశ్వంబు ఈశ్వరుండై భూతంబుల నొకనితో నొకని జేర్చు నెడఁ బాపు సూచీభిన్న నాసికలం దురజ్జు ప్రోతంబులగుచుఁ గంఠరజ్జువులఁ గట్టంబడిన బలీవర్దంబులం బోలెఁ గర్తృవ్యాకర్తవ్య వేదలక్షణయగు వాక్తంత్రియందు వర్ణాశ్రమలక్షణంబులం గల నామంబులచే బద్ధులై లోకపాలసహితంబులయిన లోకంబులీశ్వరాదేశంబు వహించు క్రీడాసాధనంబులగు నక్షకంతు కాదుల కెట్లు సంయోగవియోగంబు లట్లు క్రీడించు నీశ్వరునికిం గ్రీడాసాధనంబు లయిన జంతువులకు సంయోగవియోగంబులు గలుగుచుండు సమస్తజనంబును జీవరూపంబున ధ్రువంబు దేహరూపంబున ధ్రువంబు నై యుండు మఱియొక్క పక్షంబున ధ్రువంబు నధ్రువంబును గాకయుండు శుద్ధబ్రహ్మరూపంబున ననిర్వచనీయంబుగ రెండు నై యుండు నజగరంబుచేత మ్రింగంబడిన పురుషుం డన్యులరక్షింపలేని తెఱంగునఁ బంచభూతమయంబయి కాలకర్మగుణాధీనంబయిన దేహంబు పరులరక్షింప సమర్థంబు గాదు కరంబులుగల జంతువులకుఁ గరంబులు లేని చతుష్పదాదు లాహారంబులగుఁ జరణంబులుగల ప్రాణులకుం జరణంబులు లేని తృణాదులు భక్షణీయంబులగు నధికజన్మంబులు గల వ్యాఘ్రాదులకు నల్పజన్మంబులుగల మృగాదులు భోగ్యంబులగు సకలదేహి దేహంబులందు జీవుండు గలుగుటం జేసి జీవునికి జీవుండ జీవికయగు నహస్తసహస్తాదిరూపంబయిన విశ్వమంతయు నీశ్వరుండుగా దెలియుము అతనికి వేరు లేదు నిజమాయావిశేషంబున మాయాస్థాయిజాతి భేదరహితుండైన యీశ్వరుండు బహుప్రకారంబుల భోగిభోగ్యరూపంబుల నంతరంగబహిరంగంబులఁ దీపించు గాన ననాథులు దీనులగు నామ తల్లిదండ్రులు నను బాసి యే మయ్యెదరో యెట్లు వర్తించుదురో యనివగవం బని లేదు అజ్ఞానమూలంబగు స్నేహంబు సనయినమనోవ్యాసులత్వంబు పరిహరింపు మని మఱియు నిట్లనియె॥ గీ॥ అట్టి కాలరూపుఁ డఖిలాత్ముఁడగు విష్ణుఁ। డసురనాశమునకు నవతరించి। దేవకృత్య మెల్లఁ దీర్చి దిక్కెనపని। కెదురు సూచుచుండు నిష్పడధిప॥ మత్తకోకిల॥ ఎంత కాలము కృష్ణుఁ డీశ్వరుఁ డిద్ధరిత్రిఁ జరించు మీ। యంత కాలము నుండుఁ డందఱు నవ్వలంబని లేదు వి। భ్రాంతి మానుము కాలమున్ గడుపంగ నెవ్వరు నోపరీ। చింతయేలన రేంద్ర సత్తమ చెప్పెదన్ విను మంతయున్॥ వ॥ ధృతరాష్ట్రుండు గాంధారీసహితుండై హిమవత్పర్వతదక్షిణభాగంబున నొక్క మునివనంబునకుం జని తొల్లి సప్తఋషులకు సంతోషంబు సేయుకొఱకు నాకాశగంగ యేడుప్రవాహంబులై పాఱిన పుణ్యస్థలంబునఁ గృతస్నానుండై యథావిధి హోమంబు లొనరించి జలభక్షణంబు గావించి సకలకర్మంబులు విసర్జించి విఘ్నంబులం జెందక నిరాహారుండై యుపశాంతాత్ముండగుచు శాంతి నంగీకరించి పుత్రదారేషణంబులు వర్జించి విన్యస్తాసనుండై ప్రాణంబులు నియమించి మనస్సహితంబయిన చక్షురాదీంద్రియంబుల నాటంటి విషయంబులఁ బ్రవర్తింపనీక వర్తించి హరిభావనచే ధారణాయోగంబు వహించి రజస్సత్త్వతమోరూపంబులగు మలంబులు మూటిని హరించి మనంబున హంకారాస్పదంబయిన స్థూలదేహంబువలనం బాపి బుద్ధియందు నేకీకరణంబు సేసి యట్టి విజ్ఞానాత్మను దృశ్యాంశంబు వలన వియోగించి క్షేత్రజ్ఞునియందుఁ బొందించి దృష్టంబయిన యీశ్వరునివలన క్షేత్రజ్ఞునిం బాపి మహాకాశంబుతోడ ఘటాకాశముం గలపుకై వడి నాధారభూతంబయిన బ్రహ్మముందుఁ గలిపి లోపలి గుణక్షోభంబును వెలుపలి యింద్రియవిక్షేపంబును లేక నిర్మూలితమాయాగుణవాసనుం డగుచు నిరుద్ధంబులగు మనశ్చక్షురాదీంద్రియంబులు గలిగి యఖిలాహారంబులను వర్జించి కొఱడు చందంబున॥ మ॥ ఉటజాంతస్థలవేదికన్ నియతుండై యున్నాఁడు నేఁడాదిగా। నిట పై నేన వనాదు మేన్వ పవఁగా నిజ్యాగ్ని యోగాగ్నిచే। త్పటు దేహంబు దహింపఁ జూచి నియమప్రఖ్యాత గాంధారియు। ట్లటు నైరా నొల్లికఁ బ్రాణవల్లభునితో నగ్నిం బడున్ భూవరా॥ క॥ అంతట వారలమరణము। చింతయనుచుఁ జూడఁబడిన విదురుఁడు దింతా। సంతాపమొకవఁ బ్రీతః। స్వాంతుండై తీర్థములకుఁ జనియెడు నధిపా॥ వ॥ అనిన విని రాముల వృత్తాంతం బంతయు ధర్మనందనున కెఱింగించి తుంబురుసహితుండయి నారదుండు స్వర్గంబునకు ని

ధర్మరాజు దుర్నిమిత్తంబులం గని చింతించుట.

ర్గమించిన వెనుక ధర్మజుండు భీమునిం జూచి యిట్లనియె॥ సీ॥ ఒక కాలమునఁ బంచనోషధీదయము వేఱొక కాలమున బండకుండునం డ్రు। క్రోధంబు లోభంబు గ్రూరతఁ బొంపను దీపింపన రులు వర్తింతురం డ్రు। వ్యవహారములు మహావ్యాజయుక్తము

లం(డ్రు)సఖ్యంబు వంచనాసహితమం(డు)। మగలతో నిల్లాం(డ్రు) మచ్చరించె వరం(డు) సుతులు దం(డ్రు)లం దెగం జూతురం(డ్రు)। గురులశిష్యులు దూషించి యాడదం(డ్రు)। శా(స్త్ర)మార్గము లెవ్వియు జరుగవం(డ్రు)। న్యాయపద్ధతి బుధులైన నడువరం(డ్రు)। కాలగతి వింతయై వచ్చెం గంటె నేండు॥ మ॥ హరిం జూడం నరుండేగి నాండు నెల్లలేడయ్యెం గదా గారుకా! లరులెవ్వారును యాదవుల్ సమదగోలస్వాంతులీ వేళను; స్థిరులై యుండుదురా మురారి సుఖియై సేనంబుతో నుండునా। యెరగనైయున్నది చిత్తమీశ్వరకృతం బెట్లో గదే మారుతీ॥ క॥ మానసము గలంగుచున్నది। మానవ బహుమూర్తి నిమిత్తము గ్యాగలుస। న్మానవ దేహక్రీడలు। మానక చాలింప నోపు మాధవుం డకటా॥ క॥ మనవులు చెప్పక ముందఱ। మనదార ప్రాణ రాజ్యమాన శ్రీలన్। మనుపు మననియ్య దేవుండు। మనము మునుం దలపోసి మనని చెమనలంగరుణన్॥ క॥ నారదుం డాడిన కైవడిం। గ్రూరపు కాలంబు వచ్చెం గుంభినిమీందన్। ఘోరములగు నుత్పాతము। లారభటిం జూడంబడియె ననిలజ కంటే॥ సీ॥ ఓడకు నా ముందు నొక పార మేయంబు మొఱంగుచునున్నది మోఱయెత్తి। యాదిత్యుం డుదయింప నభిముఖంబై నక్క వాపోయె మంటలు వాతం గలుగ। మిక్కిలియున్నవి మెఱసి గృ(ధ్రా)దులు గర్దభాములు దీర్చి క్రందుకొనియె। నుత్తమాశ్వములకు నుదయించు గన్నీరు నుత్తగజంబులమదములుడిగె। గాలు మాతభంగింగది సెగసోతము। మండదగ్ని హోమమందిరములం। జుట్టుం బొగలు దిశల సోరది నాచ్చాదించెం। ధరణిమాసెం జూడు ధరణిగదలె॥ క॥ వాతములు విసరె రేణు(వ్రా)తములాకసమునం గప్పె వడిసుడిగొనెని(ర్ఘా)తములు వడియె ఘనసం(ఘా)తంబులు రక్తవర్షకలితములయ్యెన్॥ క॥ గ్రహములు పోరాడెడి నా। గ్రహములు వినంబడియె భూతగణకలకలములుదు। స్సహములగుచు శిఖికీలా। వహములు క్రీయందోం(చె) గగనవసుధాంతరముల్॥ క॥ మాడలు గుడువవు చన్నులు గూడలకును గోవులీవు ముగ్ధములాడలం। బీడలు మానవు పశువులం। గూడవు వృషభములు దరపికజ్జల నెక్కన్॥ క॥ కదలెడు వేల్పులరూపులు। వదలెడు గన్నీరు వానివలనం జెమటల్। ప్రిదలెడి ప్రతిమలు వెలిం జని। మెదలెడి నొకొక్కగుడి నిమేదినియందున్॥ క॥ కాకంబులు వాపోయెడి। ఘూకంబులు నగరం బగలు ఘుం(డ్ర)లుగొలిపెన్। లోకంబులు వి(భ్ర)ష్ట శ్రీకంబులగతి శించి శిథిలములయ్యెన్॥ మ॥ యవపద్మాంకుశ చాపవ(క్ర) ఝష రేఖాలంకృతంబై నమా। ధవుపాదద్వయమింక మెట్టెపవి(త్ర)త్వంబు నేండా విగా। నవనీకాంతకు లేదు వ్యోమతిమదీయాంగంబు వామాక్షిబా। హువులాకంపము నొందుచుండు విలకే యుగ్రస్థితుల్వచ్చునో॥ వ॥ మఱియును బహూత్పాతంబులు పెక్కులు పుట్టుచున్నయవి మురాంతకునివృత్తాంతంబు వినరాదని కుంతీసుతాగ్రజుండు భీమునితోం బిచారించు సమయంబున॥ ....

⸺ శ్రీ అర్జునుండు ద్వారకనుండి వచ్చి కృష్ణని ర్యాణమును దెలుపుట. శ్రీ ⸺

క॥ ఖేదమున నింద్రసూనుండు। యాదవపురినుండి వచ్చియ గ్రజుంగని తత్పాదములన యనసలిలో। త్పాదముండై పడియె దీనభంగిన రేంద్రా॥ క॥ పల్లటిలిన యుల్లముతోం। దల్లడపడుచున్నపిన్నతమ్మునిం గని వెల్లెల్లనగు మొగముతో జను। లెల్లను విన ధర్మపుత్రుం డిట్లని పలికెన్॥ సీ॥ మాతామహుండు యమునమనదూరుండు నాండెమం గళమే మనమాతులునకు। మోదమే నలుగురుముగురు మేనత్తలకానందమే వారియాత్మజులకు। నక్రూరకృతవర్మలాయుష్మమే కులేజీవితుండే యుగ్రసేనుభుండు। కల్యాణయుక్తులే గదసారణాములు మాధవు తమ్ములు మానధనులు। నందమే మనసత్యకనందనునకు। భద్రమే శంబరాసురభంజనునకుం। గుశలమే బాణదనుజేంద్రఘాతుపటికి। హర్షమే పార్థ మునలికిహలికి బలికి॥ వ॥ మఱియు నంధక మధు యదు భోజదాశార్హ వృష్ణి సాత్వతులని యెడి వంశంబుల వీరులును హరికుమారులయిన సాంబ సుషేణ ప్రముఖులును నారాయణానుచరులయిన యుద్ధవాదులును కృష్ణసహచరులయిన సునందనందనాదులును నియంతలవడి గి ధర్మజుండు కృష్ణు ననిష్టనియె॥ సీ॥ వైకుంఠవాసుల వశువున నెవ్వని బలమున నానందభరితులగుచు। వెఱవక యాదవవీరులు వర్తింతురనఱు గొలువుండునట్టి కొలువు। చవికెనాకర్షించి చరణసేవకులయిన బంధుమిత్రాదుల పాదయుగము। నెవ్వండు ద్రొక్కించె నింద్రపీఠము మీంద వజ్రంబు ఝళిపించి వ్రాలువాని। ప్రాణవల్లభ కెంగేలం బామ చేసి। యమృతజ యములబోషింప నలుపారి। జాతమెవ్వండు గొనివచ్చి సత్యభామ। కిచ్చెనట్టి మహాత్మునకిపుడు శుభమె॥ శా॥ ఆన్నాథులు సభక్తవత్సలుండు బ్రహ్మణ్యుండు గోవిందుండా। పన్నానీక శరణ్యుండీశుండు జగద్భద్రానుసంధాయి శ్రీ। మన్నవ్యాంబుజపత్రనేత్రుండు సుధర్మామధ్యపీఠంబునం। దున్నాండా బలభద్రుం గూడి సుఖియై యుత్సాహియై ద్వారకన్॥ క॥ ఆ రామకేశవులకును। సారామలభక్తి నిపుడు సలుపుదు పగదా। గారాములు సేయుదురా। పోరాముల బంధులెల్ల ప్రోద్దుజితారీ॥ శా॥ మున్నుగ్రాటవిలోవరాహమునకైముకరం

టితోఁ బోరుచో। సన్నాహంబునఁ గాలకేయుల వధిం జక్కాడుచోఁ బ్రాభవ। స్కన్నుండై చనుకార వేంద్రు పనికై గంధర్వు
లం దోలుచోఁ। గన్నీ రెన్నఁడు దేవుతండ్రి సెప్పునాకల్యాణమేచక్రికిన్॥ అదియునుంగాక॥) క॥ ఓడితినే శత్రువులకు। వా
డితినే సాధుమానవాలాపంబుల్। గూడితినే పరసతులను। వీడితినే మానధనము వీరుల నడుమన్॥) క॥ తప్పితినే యిచ్చె
దనని। చెప్పితినే కపటసాక్షి సేసిన మేలున్। దప్పితినే శరణార్థుల। నొప్పితినే ద్విజులఁ బసుల రోగుల సతులన్॥) క॥ అడిచితి
నే భూసురులను। గుడిచితినే బాలవృద్ధగురువులు వెలిగా। విడిచితినే యాశ్రితులను। ముడిచితినే పరుల విత్తములు లో
భమునన్॥) వ॥ అని పలికి నంగన్నీరు కరతలంబున నొడిచికొనుచు గద్గదస్వరంబున మహానిధి గోలుపోయిన పేదచందంబున
నిట్టూర్పులు నిగుడింపుచు నర్జునుం డన్న కిట్లనియె॥) క॥ మన సారథి మన సచివుఁడు। మన వియ్యము మన సఖుండు మన బాంధవుఁ
డున్। మన విభుఁడు గురుఁడు దేవర। మనలను దిగనాడి చనియె మనుజాధీశా॥) క॥ కంటకపు నృపులు సూడఁగ। మింటం గంపించు
యంత్రమీనము గూలన్। గెంటించి మనను యాజ్ఞా। ల్గంటెం జేకొంటి మతని కరుణను గాదే॥) క॥ వండిన నేకపలతో నా। ఖండ
లుఁ డెదురైన గెలిచి ఖాండవవనమున్। జండార్చికి నర్పించిన। గాండీవము నిచ్చెఁ జక్రి గలుగుట నధిపా॥) క॥ దిక్కుల రాజు
ల నెల్లను। మక్కించి ధనంబు గొనుట మయకృతసభ మున్। నెక్కొంట జన్నము సేయుట। నిక్కము మురారి మనకు నండ సిలచిన గా
దే॥) మ॥ ఇభజిద్వీర్యమఖాభిషిక్తమగు నీయిల్లాలి ధమ్మిల్లమున్। సభలోశాత్రవులీడ్చి తెచ్చినపు డాచంద్రాస్య దుఃఖింపఁ
గా। సభయంబిచ్చి ప్రతిజ్ఞఁ జేసి భవదీయారాతికాంతాశిరో। జభరశ్రీల హరింపఁ జేసి విధవలై సౌభాగ్యముల్ వీడఁగన్॥
శా॥ వైరుల్ గట్టినపుట్టముల్ విడువగా వారింప నావల్లభుల్। గారీ వేళ సుపేశు సేయఁగ దవేరా వేని వారింప వే। లేరే త్రా
తలు కృష్ణ యంచు సభలోఁ లీనాంగియై యుయ్యెడన్। గారుణ్యంబున భూరివస్త్రకలితం గాఁ జేయఁడే ద్రౌపదిన్॥) సీ॥ దూర్వా
సుఁ డొకనాఁడు మద్యోధనుఁడు పంపఁబడి వేలశిష్యులు భక్తిఁ గొలువఁ। జను దెంచి మన మునుపాంచాలి యుఁ గుడిచిన వెనుక నా
హారంబు వేఁడికొనినఁ। బెట్టెదనని పుణ్యు బెట్టకున్న శపింతునను చుఁ దోయావగాహమునకేఁగఁ। గడవలనన్న శాకములు దీరు
టఁ జూచి పాంచాలపుత్రిక పర్ణశాల। లోనఁ దలఁచిన విచ్చేసి లోవిలోని। శిష్టశాకాన్నలవము ప్రాశించి తపసి। కోపము డిగించి
పరితృప్తుఁ గుక్షిఁ జేసె। నిట్టి త్రైలోక్యసంతర్పి యెందు గలఁడు॥) సీ॥ వంది కై పోరాడ ఘాలాక్షుఁ డెవ్వని బలమున నాకిచ్చెఁ బా
శుపతము। నెవ్వని లావున నీ మేనదేవేంద్రు పీఠార్థమున నుండు పెంపుగంటిఁ। గాలకేయ నివాతకవచాది దైత్యులఁ జంపితి
నెవ్వని సంస్మరించి। గోగ్రహణమునాఁడు గురుకులాంభోనిధిఁ గడచితి నెవ్వని కరుణఁ జేసి। కర్ణసింధురాజకౌరవేంద్రాదుల।
తలలపాగ లెల్లఁ దడిపి తెచ్చి। యేమహాత్ము బలిమి నిచ్చితి విరటుని। పుత్రి యడుఁగ బొమ్మసొత్తికలకు॥) సు॥ గురుభీష్మాదులు
గూడి పన్నిన కురుక్షోణీశచక్రంబులో। గురుశక్తిన్ రథయంతయై నెగలపైఁ గూర్చుండి యామేటినా। శరముల్ వారకము
న్న వారలబలోత్సాహాతిరేకంబును। త్వరతం జూచ్చి లసంహరించు నమితోత్సాహంబు నాకిచ్చుచున్॥) మ॥ అసురేంద్రుం
డొనరించు కృత్యములు ప్రహ్లాదుం బ్రవేశించి రెం। బ్బసమర్థంబులు గాని కైవడిఁ గృపాశ్వత్థామ గాంగేయ సూ। ర్యసుత ద్రో
ణాధను రివ్వ▼ముక్తబహుదివ్యాస్త్రప్రపంచంబు నా। దెసకుం గాకఁ దోలంగు మాధవుదయాదృష్టిన్ నరేంద్రోత్తమా॥) చ॥ వ
సుమతి దివ్యబాణముల వక్కలు వాపి కొలంకు సేసి నా। రసముల మాటుగాఁ బరపి రథ్యముల న్రిపులెల్లఁ జూడ సా। హసమున
నీటఁ బెట్టితిర ణావని సైంధవుఁ జంపునాఁడు నా। కసురవిరోధిభద్రగతి నండయి వచ్చినఁ గాదె భూవరా॥) సీ॥ చెలికాఁడ రమ్మని చీ
రు నన్నొకవేళ మన్నించు నొకవేళ మఱఁది యనుచు। బంధుభావంబునఁ బాటించు నొకవేళ దాతయై యొకవేళ ధనములిచ్చు
మంత్రియై యొకవేళ మంత్రమాదేశించు బోధియై యొకవేళ బుద్ధి సెప్పు। సారథ్య మొనరించుఁ జనవిచ్చు నొకవేళఁ గ్రీడించు
నొకవేళ గేలి సేయు। నొక్కశయ్యాసనంబున నుండుఁ గన్న। తండ్రి కైవడిఁ జేసిన తప్పుఁ గాచు। హస్తములు వట్టి పొత్తున నా
గగించు। మనుజవల్లభ మాధవు మఱువఁ గాదు॥) క॥ విజయ ధనంజయ హనుమ। ధ్వజ ఫల్గున పార్థ పాండుతనయ నర మహేం।
ద్రజ మిత్రార్జున యంచును। భుజములఁ దలకడవరాక పోకలఁ జీరున్॥) క॥ వారిజగంధులు దమలో। వారింపఁగరాని ప్రేమ
వాదము సేయన్। వారిజనేత్రుఁ డొనరఁగ। వారి న్గొసుఁబన వుపునలుక వారింప నృపా॥) క॥ నిచ్చలు లోపలి కాంతలు। మచ్చి
కఁ దనతోడ నాడు మాటలు నాకున్। ముచ్చటలు సెప్పు మెల్లన। విచ్చలవిడిఁ గోడలమీఁద విచ్చేసి నృపా॥) చ॥ అటమటమయ్యె
నా భజనమంతయు భూవర నేఁడు జూడుమా। యిటువలె గారవించు జగదీశుఁడు కృష్ణుఁడు లేని పిమ్మటన్। బటుతర దేహలోభ
మున బ్రాణములున్నవి వెంటఁ బోక నే। కటకట పూర్వజన్మమునఁ గర్మము లెట్టివి చేసినాఁడనో॥) శా॥ కాంతారంబున నొంటి

దోడుకొని రాగాఁ జూచి గోవిందుసు। ధ్వాంతస్త్రీలం బడారు వేలమదరాగాయత్తులై తాకినా। జింతకా బోయెలు మూగి పట్టికొన నాసీమంతినీసంఘముల్। భ్రాంతిన్ భామినిభంగి నుంటి విడుపింపన్ లేక ధాత్రీశ్వరా॥ శా॥ ఆ తేరా రథికుండ హాహయములా యస్త్రాసనంబా శర। వ్రాతంబన్యులఁ బోల్చిఁ జంపుమదుదీవ్యన్నంబులై సోయెఁదా। జేతోధీసుఁడు చక్రిలేమి భసితక్షీప్రాజ్యహవ్యాయాపిమా। యాతరిత్రో పరభూమిబీజములమర్యాదన్ని మేషంబునన్॥ మ॥ యదువీరుల్ మునిసాధుశాపమునఁ గాలాధీనులై యందఱున్। మదిరాపానవిపర్ధమానమదసమ్యగ్గోత్రరోషాంధులై। కదనంబుల్ దమలోన ముష్టిహతులం గావించి లేరైరి। ఏదశఁ జిక్కిరినల్లు రేవురచటన్ సర్వంసహావల్లభా॥ క॥ భూతములవలన నెప్పడు। భూతములకుజన్మమరణపోషణములు ని। ర్ణీతములు సేయుచుండును। భూతమయుం డీశ్వరుండు భూతశరణ్యా॥ క॥ బలములు గలమీనంబులు। బలవిరహితమీనములను భక్షించు క్రియన్। బలవంతులయిన యదువులు। బలరహితులఁ జంపిరహితభావములన్నృపా॥ మ॥ బలహీనాంగులకున్ బలాధికులకుం బ్రత్యర్థిభావోద్యమం। బులు గల్పించి వినాశము న్నెఱపి యీ భూభారముం బాపి ని। శ్చలబుద్ధిన్ గృతకార్యుఁడై చనియె నాసర్వేశ్వరుం డచ్యుతుం। డలఘుం డేమని చెప్పుదున్ భగవదీయాయత్తము ర్వీశ్వరా॥ వ॥ మఱియు దేశకాలార్థయుక్తంబు నంతఃకరణసంతాపశమనంబులు నయిన హరివచనంబులం దలంచి చిత్తంబు పరాయత్తంబై యున్నదని యన్నకుం జెప్పి సిరుత్తరుండై గోవిందచరణారవిందచింతామలబుద్ధియై శోకంబు వరించి సదాధ్యానభక్తివిశేషంబులం గామక్రోధములం జయించి తొల్లి యనకు భయసేనామధ్యంబున ననంతుం డానతిచ్చిన గీతంబులు దలంచి కాలకర్మభోగాభినివేశంబుల చేత నావృతంబయిన విజ్ఞానంబు క్రమ్మర నధిగమించి శోకహేతువహంకారమమకారాత్మకంబయిన ద్వైతభ్రమంబని యును ద్వైతభ్రమంబునకుఁ గారణంబు దేహంబని యును దేహంబునకు బీజంబు లింగంబని యును లింగంబులకు మూలంబు గుణంబులని యును గుణంబునకు నిదానంబు ప్రకృతి యని యును బ్రహ్మోహమని యెఱు జ్ఞానంబున లీనయై ప్రకృతి లేకుండుటయ నైర్గుణ్యంబని యును నైర్గుణ్యంబువలనఁ గార్యలింగనాశనంబని యును కార్యలింగనాశనంబున నసంభవంబగు నని యును ప్రకృతిం బాసి క్రమ్మ అస్థూలశరీరప్రాప్తుండు గాక పురుషుండు సమ్యగ్యోగంబున నుండునని యును నిశ్చయించి యర్జునుండు విరక్తుండై యూరకుండె ధర్మజుండు భగవదీయమార్గంబు దెలిసి యాదవుల నాశంబు విని నారదవచనంబుల దలంచి నిశ్చలచిత్తుండై స్వర్గగమనంబునకు యత్నంబు సేయుచుండె నాసమయంబున॥ క॥ యదువుల నాశము మాధవు। పదవియు విని కుంతి విపులభక్తిన్ భగవ। త్పదవిం తాతత్పరయై। మునమున సంసారమార్గము నకుం బాసెన్॥ వ॥ ఇట్లు కంటకంబున కంటకోన్మూలనంబు సేసి కంటకంబులు రెంటిని బరిహరించు విజ్ఞాని చందంబున యాదవరూపశరీరంబునం జేసి యీశ్వరుండు లోకకంటకశరీరంబులు సంహరించి నిజశరీరంబు విడిచె సంహారంబునకు నిజశరీరపరశరీరంబులు రెండు నీశ్వరునకు సమంబులు నిజరూపంబు నటించుచు రూపాంతరంబులు ధరియించి క్రమ్మ అనంతర్ధానంబు నొందు నటుని కైవడి లీలాపరాయణుండైన నారాయణుండు మీనకూర్మాదిరూపంబులు ధరియించుచుం బరిహరించునని చెప్పి మఱియు నిట్లనియె॥ క॥ ఏదినమున వైకుంఠుఁడు। మేదిని సైఁదాల్చినట్టి మేను విడిచె నా। డాదినమునన శుభప్రద। పాదకమై కలియుగంబు ప్రాప్తంబయ్యెన్॥

శ్రీ ధర్మరాజు పరీక్షిన్మహారాజుకు పట్టముగట్టి మహాప్రస్థానంబున కరుగుట. శ్రీ

సీ॥ కలివర్తనంబునఁ గ్రౌర్యహింసాసత్యదంభకౌటిల్యాద్యధర్మచయము। పురములగృహములభూములఁ దనలోనఁ గలుగుట పలపోసి కరిపురమున। మనుమని రాజువై మనుమని దీవించి సింధుతోయకణాభిషిక్తుఁ జేసి। యనిరుద్ధనందనుండ మునవజ్రుఁ దెచ్చి మధురఁ బట్టముగట్టి మమతఁ బాసి। కరులమరగములను కంకణాదికములు। నం శ్రీజనులబుధులమానవతుల। నఖిలమయిన ధనమున నభిమన్యుసుతునకు। నప్పగించి బుద్ధి నాశ్రయించి॥ వ॥ విరక్తుండయిన ధర్మనందనుండు ప్రాజాపత్యమనియెడి యిష్టి గావించి యగ్నుల నాత్మారోపణంబు సేసి నిరహంకారుండు నునిర్దళితాశేషబంధనుండు నై సకలేంద్రియంబులు మానసంబునన్ నణంచి ప్రాణాధీనవృత్తియగు మానసంబును బ్రాణంబునందు బ్రాణమును నపానమునందును త్సర్గసహితంబయిన యపానమును మృత్యువందును మృత్యువును పంచభూతంబులకు నైక్యంబయిన దేహంబునందును దేహమును గుణత్రయంబునందును సర్వారోపహేతువగు నవిద్యను జీవునియందు జీవుండయిన తన్ను నవ్యయంబయిన బ్రహ్మంబునందును లయింపం జేసి బహిరంగవ్యాపారంబులు విడిచి నారచీరలు ధరియించి మౌనియు విరాహారుండు నుముక్తకేశుండు నై యున్మత్తపిశాచబధిరజడులచందంబున నిరపేక్షత్వంబున॥ క॥ చిత్తంబున బ్రహ్మము నా। వృత్తము గావించుకొనుచు విజ్ఞానధనా। యత్తులు వో

గడి యుత్తరదిశకేగె నిర్మలోదర్కగముగన్ ॥) సీ॥ అంత నాతనితమ్ములఖిలపుణ్యములుగలి రాకచేఁ బాపకర్మ్ములగుచు
మప్రజలసంచారంబు వీక్షించి యఖిలధర్మంబుల నాచరించి। వైకుంఠచరణాబ్జభావితహృదయులై తద్భక్తినిమలాల
(జెంది। విషయయుక్తులకుఁ బ్రవేశింపఁగా రాక నిర్ధూతకల్మషనిపుణమగుచు। బహుళవిజ్ఞానదావాగ్నిభసితకర్మ
గ్రంథులవలక్ష్యమై వెలుంగు। ముఖ్యనారాయణస్థానమునకుఁ జని। విగతరజమైనయాత్మలవిప్రవర్య॥) వ॥ అం
తమ ప్రభాసతీర్థంబున హరియందుఁ జిత్తంబు సేర్చి శరీరంబు విడిచి పితృవర్గంబుతోడఁ బాండవాగ్రజుండగుటం జేసి నిజాధి
కంబునకుం జనియె ద్రుపదరాజపుత్రియు పతులవలనను పేక్షితయై జగత్పతియైన వాసుదేవునందుఁ జిత్తంబు జేర్చి
తంగ్రి రెసెట్లు॥) క॥ పాండవకృష్ణులయానము। పాండురమతి నెవ్వఁడైనఁ బలికిన విన్నన్। ఖండితభవుఁడై హరిదా
సు శ్రీ పరీక్షిన్మహారాజు దిగ్విజయంబున భూధర్మదేవతలసంవాదంబాలించి కలినిగ్రహించుట శ్రీ
వల్యపదము సొచ్చు నరేంద్రా ॥) వ॥ అంతటం బరీక్షిత్కుమారుండు జాతకర్మవిధులైన పెద్దలు చెప్పినచందంబున
త్తమశిష్యావళంబున మహాభాగవతుండై ధరణీపాలనంబు సేయుచు నుత్తరునిపుత్రి కనిరావతియను నుత్తరకాశి
రాజిజనమేజయప్రముఖులయిన నలువురు కొడుకుల నుత్పాదించి గంగాతటంబునఁ గృపాచార్యుండు గురువై
గ భాగంబులకు వచ్చిన దేవతల నీక్షింపుచు భూరిదక్షిణంబులుగా మూఁడశ్వమేధంబులాచరించి దిగ్విజయకాలం
దునం బుదన్నుచున్న శూద్రుండు సు రాజచిహ్నముద్రితుండునగు కలిం బట్టి నిగ్రహించెనని చెప్పిన శౌనకుండు
కిట్లనియె॥) క॥ భూవరరూపవృషాద్రుఁడు। గోవృందానేల నన్నెఁ గూరిపరీక్షి। న్నావరుఁడు దిశలఁ గెలుచుచు।
గ్రహించె నెఱుఁగింపఁగదే॥) మ॥ అరవిందాక్షుపదారవిందమకరందాసక్తులై సట్టిస। త్పురుషశ్రేష్ఠులవృత్త
ర్బుద్ధినిర్విలంఘించిదు। నరవార్తాకథనప్రపంచములు గణన్ ప్రాప్తముల్ సేసవా। సరముల్ వ్యర్థత ప్రో
నదీసంసారమోహంబునన్॥) సీ॥ నను బనిత్యముగాదు మరణంబు నిజమని యెఱిగి మోక్షస్థితి నిచ్ఛయించు। న
మాకునట్టి మర్దనచరిత్రములో నిగ్రరంధ్రములఁ బెట్టి। బంగారువంటి యీ బ్రతికెడు కాలంబు వోనాడఁగా నే
। మాధవపదపద్మమకరందపానంబు సేయుంచ వేయేము సేయునట్టి। సత్రయాగమునకు సన్మునీంద్రులు చీఱ। వా
వచ్చెఁ జూడు। చంపఁడొకని నైనఁ జన్నెగా వ్యోమ దాఁక। వినుచునుండుఁ గగిలి విష్ణుకథలు)క॥ మందుననుమంద
ముపునపునిరర్థమార్గములను గో। విందచరణారవిందమ। రందము గొనఁదెజపి లేము రాత్రింబవలున్)వ॥ అని శౌ
నూతుండిట్లనియె పరీక్షిన్నరేంద్రుండు నిజవాహినీసందోహసంరక్షితంబగు కురుజాంగలదేశంబునం గలిప్రవే
దియుద్ధకుతూహలత నంగీకరించి యొక్కనాఁడు సముల్లాసంబున బాణాసనంబు గైకొని నీలనీరదనిభతురంగనివ
ను పలితనుమోరథంబునై వరథంబు నారోహణంబు చేసి కృగేంద్రధ్వజంబు వెలుఁగ రథకరితురంగసుభట
బునిర్వక్రంబునం గొలువ దిగ్విజయార్థంబు వెడలి పూర్వదక్షిణపశ్చిమోత్తరసముద్రలగ్నంబులైన యిలావృ
మ్మయహరివర్షకింపురుషభద్రాశ్వకేతుమాలభారతవర్షంబులు నుత్తరకురుదేశంబులు నజయించి పుష్కలధన
యగు సపర్యలనభ్యర్చితుండై తత్తద్దేశమంగళపాఠకసంఘాతజేగీయమానపూర్వరాజవృత్తాంతంబులా
కపఠితపద్యంబులందుఁ బాండవులు సభక్తవత్సలుండైన పుండరీకాక్షుండాచరించిన సారథ్యసఖ్యసభాపతి
నవీరాసననూతభావాదికర్మంబులును శ్వత్థామాస్త్రతేజంబువలనఁ దనురక్షించుటయు యానవపాండవు
బంధంబును వారలకుఁ గలిగిన భగవద్భక్తివిశేషంబు విశ్వంభరత్వంబును విని యాశ్చర్యంబు నొందుచు వంది
శోధనంబులగు మహారాలంబరాభరణసందోహంబులనొసంగుచుఁ బద్మనాభపాదపద్మభజనపరతంత్రపవి
యుండెన య్యెడ వృషభరూపంబున నేకపాదంబున సంచరించు ధర్మదేవుండు దనసమీపంబున లేగ లేని మత్తి
ప్రభమై నేత్రంబుల సలిలంబులు గురియుచు గోరూపయై యున్న ధాత్రి కిట్లనియె॥) క॥ నయనాంభఃకణజాల
ల్లినీ మేను సా। మయమై యుండమ మోము వాడున దినీ మన్నించుచుట్టాలకున్। భయమాఃఖంబులు నేఁడు
ధించి శూద్రుల్ పద। త్రయహీనున్ ననుఁ బట్టవత్తురని యో తాపంబు నీ కేటికిన్॥) సీ॥ ముఖముల లేమి నమర్త్య
గముఁలు లేకమానుననియొ। రమణులు రమణుల రక్షింపరనియొ పుత్రులఁ దల్లిదండ్రులు ప్రోవరనియొ।

నరసనేంద్రియంబునరసంబునుతేజోరూపకత్వంబునదర్శనంబునరూపంబును సమీరణాత్మకత్వంబునదేహా
ర్శనంబునుగగనాత్మకత్వంబునశ్రవణంబునశబ్దంబునతిక్రమించిభూతసూక్ష్మేంద్రియలయస్థానంబునయహా
వరణసంప్రాప్తుండైయందుమనోమయంబుదేవమయంబునైనసాత్త్వికాహంకారగమనంబునమహత్తత్త్వంబుసొ
త్రయంబునులయించినప్రధానంబునొందిప్రధానాత్మకత్వంబునదేహంబునుపాధిపరంపరావస్థానంబునంబ్రక్క
పియానందమయుండైయానందంబునంబరమాత్మరూపంబైనవాసుదేవబ్రహ్మమునందుగలయుననిచెప్పి వెండియు
నియె॥ గీ॥ పరమభాగవతులుపాటించుపథమిది। యాపథమునయోగియరిగెనేని। మగుడిరాడువాఁడుమఱిసంశయమ్మ
కల్పశతములైనగౌరవేంద్ర॥ వ॥ వినుమునీవడిగినసద్యోముక్తియుంగ్రమముక్తియుననియెడినీరెండుమార్గంబు
లంమవివరింపంబడియెవీనిందొల్లిభగవంతుండైనవాసుదేవుండుబ్రహ్మచేతనారాధితుండైచెప్పెసంసారప్రవి
వానికిందపోయోగాదులైనమోక్షమార్గంబులుపెక్కుగలవందుభక్తిమార్గంబుకంటెసులభంబులేదు॥ మ॥ విన
జభవుండుమున్నుమదిలోవేదంబుముమ్మాఱునెం।మనమందుఁబలపోసియింతయుఁబరామర్శించిమోక్షంబుద
ర్గంబునలేవటంచువారిభక్తింజింతఁజేసెన్జనా।ర్దనునాత్మాకృతిసర్వకారుఁడగుచుండన్మార్గనిర్ణేతయై॥ సీ॥ అక్ష
ములందునాత్మరూపంబుననీశుండుహరియుండునెల్లప్రాణులబుద్ధ్యాదిలక్షణంబులఁగానఁబడునమహాసేవనీయుం
శంబు।వందనీయుఁడుభక్తివాత్సల్యసంతతనియతుఁడైసతతంబునియతబుద్ధినాత్మరూపకుఁడగుహరికథామృత
ర్ణపుటంబులఁగాఁతుదీఁ।గ్రోలుచుండెడుధన్యులుగుటిలబహుళ।విషయమలినీకృతాంగముల్ వేగఁబాసి।విష్ణుపా
దారవిందయుగము।కడకుఁజనుదురుసిద్ధంబుగౌరవేంద్రా॥ క॥ మానుషజన్మమునొందిన। మానవులకులభ్యమా
లక్షణహా।జ్ఞానులకుఁజేయవలయువి।ధానమునిగదింపఁబడియెధరణీనాథా॥ వ॥ వినుముబ్రహ్మవర్చసకాముండై
కివేదపతిభుండగుచతుర్ముఖుంనింద్రియపాటవకామునికినింద్రుంప్రజాకామునకు దక్షాదిప్రజాపతులుభో
మునకుదేవియుస్వర్గకామునికినాదిత్యులురాజ్యకామునికివిశ్వేదేవతలుదేశప్రజాసాధనకామునికిసాధ్యులుశ్రీ
కిమరయుదేజస్కామునకునగ్నియువసుకామునకువసువులువీర్యకామునకువీర్యవంతులగురుద్రులునాయుష్కా
సశ్వినీదేవతలుపుష్టికామునకుభూమియుప్రతిష్ఠాకామునికిలోకమాతలైనగగన భూదేవతలుసౌందర్యకాముని
గర్వులుగామినీకామునకప్సరయగునూర్వశియుసర్వాధిపత్యకామునకుబ్రహ్మయుకీర్తికామునకుయజ్ఞేశుండునుసం
పత్తిసంచయకామునకుంబ్రచేతసుండువిద్యాకామునకునుమావల్లభుండు దాంపత్యప్రీతికామునకునుమాదే
వ్యార్థకామంబునకునుత్తమశ్లోకుండగువిష్ణువుసంతానకామునకుఁబితృదేవతలురక్షాకామునకుయక్షులు బ
లకామునకుమరుద్గణంబులురాజ్యకామునకుమనురూపదేవతలుశత్రుమరణకామునకుఁ గోపాలసంజ్ఞైనరాక్షసుండు
మునకుఁజంద్రుండునుభజనీయులగుదురుమఱియు॥ క॥ కామింపకయునుసర్వము। గామించియునైనముక్తిగామిం
లోమించిపరమపురుషుని। నేమించిభజించుఁదత్వనిపుణుండధిపా॥ మ॥ అమరేంద్రాదులఁగొల్చుభంగిజనుఁడా
త్మసేవింపఁగా।విమలజ్ఞానవిరక్తిముక్తులొదవున్ వేయేలభూనాథ।తత్కమలాధీశకథాసుధారసనదీకల్లోలమా
భ్రమమెవ్వారికినైనఁగ్రన్నయుగళీపర్వంబుగాకుండునే॥ వ॥ అనిరాజునకుశుకుండుసెప్పెననినవిని శౌనకుండి
ట్లనియె॥ క॥ వరతాత్పర్యముతోనిటు।భరతాన్వయవిభుఁడుశుకునిపలుకులువినిన। త్వరతాయుతుఁడై శ్రేయ।
మతినేమియడిగెగణుతింపఁగదే॥ క॥ చెప్పెడిహరికథలెయ్యవి। చెప్పెడినోయనుచుమహాసజ్జనస్తోత్రకంఠ।గ
నుచున్నవిరుచులుప్పతిలన్నిసమనోహరోక్తులువినఁగన్॥ అనినవినిసూతుండిట్లనియె॥ క॥ ఆటలెడిమూకటిబొ
లుకతోనాడుచుండిబాల్యమునవహీ। పాలుఁడుహరిచరణార్చన। హేలాలసుడగుచునుండె నెంతయునిష్ఠ
వ॥ అట్టిపరమభాగవతుఁడయిన పాండవేయునకు వాసుదేవపరాయణుండయిన శుకుండిట్లనియె॥ సీ॥ శ
ల్లోకవార్తలాలింపుచుగాలమేపుణ్యులందుఁగడపుచుండు।సతతనియాయువుదక్కనన్యులయాయువునుదయాస్తా
లనుగ్రక్కగుడు।వంచించిగొనిపోవువాఁడదియెట్లుఁగకజీవింతుఁబెక్కేండ్లసిగ్గుమాలి।నంగనాపుత్రగేహాగారసం
సారహేతుకసంగసుఖమ్ముఁ।దగిలివర్తింపఁగాళ్లముతటినెట్టింగి।దండధరకింకరులువచ్చిపాడనములు।సేసెకో
ంబుసేయనైనెఁ।బాపగతినైతినిబిట్టుఁబలవరించు లవిగావున॥ సీ॥ అలరుజొంపముఁతోనభ్రంకషంబులై బ్ర

సములఁ బాదపములు। ఖాదనమేహనా కాంక్షులఁ బశువులు జీవింప వే గ్రామసీమలందు। నియతమై యుచ్ఛ్వాసనిశ్శ్వాస పవనము
ల్ ప్రాపింపవే చర్మభస్త్రికలును। గ్రామసూకరశునక శ్రేణులింటింటఁ దిరుగవే మర్త్యోగ్య్యదీనవృత్తి। యుష్ట్రఖరములు
మోయవే యురుభరములు। పుండరీకాక్షు నెఱుఁగని పురుషపశువు। లడవులందు నివాసములందుఁ బ్రాణ। విషయభరయు
క్తితో నుండ విఫలమధిప॥ సీ॥ విష్ణుకీర్తనములు వినని కర్ణంబులు గొండల బిలములు గువలయేశ। చక్రిపద్యంబులు చదువని
జిహ్వలు కప్పల జిహ్వలు కౌరవేంద్ర। శ్రీమనోనాథు నీక్షింపని కన్నులు కేకిపింఛాక్షులు గీర్తిదయిత। కమలాక్షుపూజకు
గానివా స్తంభములు శవముహస్తంబులు సత్యవచన। హరిపదతులసీదళామోదరతి లేని। ముక్కు వందిముక్కు మునిచరిత్ర।
గరుడగమనుభజనగతి లేనిపదములు। పాదపముల పాదపటలమనఘ॥ సీ॥ నారాయణుని దివ్యనామాక్షరములపైఁ గరఁగని
మనములు గఠిన శిలలు। మురవైరికథలను ముదితాశ్రురోమాంచ మిళితమై యుండని మేను మ్రొద్దు। చక్రికి మ్రొక్కని జడుని
నిగ్గాదల కనకకిరీటంబుగట్టి మోపు। మాధవార్పితము గాముననిమాన వుసిరి వనమున శారదచంద్రికా వైభవంబు। కై
టభారిభక్తి గలిగియుండనివాఁడు। గాలిలోననుండి కదలు శవము। కమలనాభుపదము గనని వాని బ్రతుకు। వశిరికాయలో
నిస్త్రాణిబ్రతుకు॥ వ॥ అని యిట్లు పలికిన వైయాసి వచనంబుల నౌత్తరేయుండు గందళితహృదయుండై నిర్మలమతివిశేషంబు
న॥ గీ॥ సుతుల హితుల విడిచి చుట్టాల విడిచియు। ల్లాలి విడిచి బహుబలాళి విడిచి। రాజు హృదయమిడియె రాజీవనయనుపై। ధన
ము విడిచి జగ్గమతనము విడిచి॥ వ॥ ఇట్లు మృత్యుభయము నిరసించి ధర్మార్థకామంబులు సన్న్యసించి పురుషోత్తమునందు చి
త్తంబు సన్న్యసించి మనుతలంపున నిట్లనియె॥ క॥ సర్వాత్ముఁ వాసుదేవుని। సర్వజ్ఞుఁడవైన నీవు సంస్తుతిసేయన్। సర్వ
భ్రాంతులు వదలెను। పూర్వసురవర్య మానసోత్సవమునుగుచున్॥ సీ॥ ఈ సంధుహరివిష్ణుఁడీ విశ్వమంతయుఁ బుట్టించు ర
క్షించు బొలియఁ జూచు। బహుశక్తియుతుఁడు భగవంతుఁ డవ్యయుఁడా దినేశ కులనాశ్రయించి। బ్రహ్మశక్రాదిరూపముల
వినోదించు క్రమము నెట్లో యొకకాలమునను। ప్రకృతిగుణంబులఁ బట్టి గ్రహించుట యేకత్వమునను డనీశ్వరుండు। భి
న్నమూర్తియగుచుఁ బెక్కువిధంబుల। నేలయుండు నతని కేమి వచ్చె। నుండు నన్నఁ దాపసోత్తమ తెలుపవే। వేడ్కతోడ నాకు
వేదవేద్య॥ వ॥ అనిన నుత్తరానందను వచనంబులకు నిరుత్తరుండు గాక సముత్తర ప్రదానకుతూహలుండై లోకోత్తరగు
ణోత్తరుండైన తాపసోత్తముండు వదనమానంబున॥ మ॥ పరుఁడై యీశ్వరుఁడై మహామహిముఁడై ప్రాదుర్భవస్థానసం
హారణకారణుండై త్రిశక్తియుతుండై యంతర్గతజ్యోతియై। పరమేశ ప్రముఖాఖిల గాధిపులకున్ బ్రాపింపరాకుండు మ
స్తరమార్గంబునఁ దేజరిల్లు హరికిన్ సాష్టాంగ ముకృదన్॥ వ॥ మఱియు సజ్జనచరిత సంహారణుండు దుర్జననివారకుండు
నఖిలసత్త్వరూపకుండు పరమహంసాశ్రమ ప్రవర్తమానులు నిజపహ్యాయమలకెగ్గి కావధ్యదీపంబు సాత్త్వతశ్రేష్ఠుం
డు పరమభక్తయుక్తసులభుండు భక్తిహీనజనదుర్లభుండు నిరతిశయ నిగుపమ నిరవధిక ప్రకారుండు నిజస్వరూప బ్రహ్మవి
హారుండునైన యప్పరమేశ్వరునకు నమస్కరించెద॥ ఉ॥ ఏ విభువందనార్చనము లేవిభుచింతయు నామకీర్తనం। బే విభులీల
లమ్మృతంబులవ్వనిసం శ్రవణంబు సేయుదో। పావనిబాలలోకముశుభాయితవృత్తి జెలంగునం ద్రు నే। నా విభు నాశ్రయిం
పెదనఘౌఘనివృత్తి శుభప్రకీర్తిమై॥ ఉ॥ ఏ పరమేశుపాదయుగమెప్పుడుఁ గోరి భజించి నేర్పుగల్। లోపలిబుద్ధి నోను
భయలోకములందుల సక్తిఁ బాయుదే। తాపము లేక బ్రహ్మగలిగఁ దాఁ గతశ్రములై చరింతురే। నా పరమేశు మ్రొక్కెదన
ఘౌఘనివృత్తిద భద్రకీర్తిమై॥ చ॥ తపములు సేసిరైన నెఱిదానము లెన్నియుఁ జేసిరైన నే। జపములు సేసిరైన ఫలసంచ
యమెవ్వనిఁ జేర్పకున్న నే। యపదములై మరంతపపఁ చితరీతిఁ గనుప్పచుండు నయ్యపరిమితుం భజించెద నఘౌఘనివృత్తి
దు భద్రకీర్తిమై॥ శా॥ యవన వ్యాళ పుళింద హూణ శక కంకాభీర చండాలసం। భవులుం గల్గిన పాపవర్తనులు నే భద్రా
త్మసేవించి భాగవతశ్రేష్ఠుల డాసి శుద్ధతనులై కల్యాణులై యుందు రా। యవికారుం బ్రభ విష్ణునామహజిలోనన్నాంతము
న్మ్రొక్కెదన్॥ శా॥ తపముల్ సేసిననోగుఁ నోసియతినో దాన వ్రత ప్రీతినో। జపమంత్రంబుల నో శ్రుతిస్మృతులనో సద్భక్తినో
యెల్లలు। బ్రపమండౌ నని బ్రహ్మరుద్రముఖ దుర్ భావింతురెవ్వానిని। య్యపవర్గాధిపుఁ డాత్మనూగ్ని సులభుండౌ గాక నా
కెప్పుడున్॥ క॥ శ్రీపతి యు యజ్ఞపతి యుఁ బ్ర। జాపతి యున్ బుద్ధిపతి యు జగదధిపతి యున్। భూపతి యు యాదవ శ్రే। ణీపతి
యుం గతియునైన నిపుణు భజింతున్॥ శా॥ అణుఁడో కాక కడు న్మహాభవుఁడో యద్భిన్నుఁడో యభిన్నుఁడో। గుణియో నిర్గుణి
యో యటంచు విబుధుల్ గుఱిఁ భవత్తత్త్వమా। గణులైయే విభుపాదపద్మ భజనోత్కర్షంబులన్ దత్త్వవీ। క్షణముం జేసెదర

ష్ఠ బరమున నాత్మ సేవించెదన్ ॥)మ॥ జగముత్పాదనబుద్ధి బ్రహ్మకు మదిన్ సంధింపనూహించెరో। భగవ
ద్రత్యంబనఘ వనాపద్మాస్యుఁడానవ్వుభు। న్మగణింగా నియమించెనచ్యుత సహస్రమా బ్యస్థితిన్ సృష్టిపా। రగు జేసె
మ్మానట్టి గుణినారంభింతు సేవింపగన్ ॥)సీ॥ స్వార్థుఁడయ్యును మహాభూత పంచకయోగమున మేనులనెడుపురములు
పుగములలో నుండి పురుష భావంబున దీపించునెవ్వఁడు నదీ వృత్తిఁ బంచ భూతములను బడక కొండొక క్రియ మనను
చి భూరి మహిమ। షోడశాత్మకుండన శోభిల్లి జీవత్వ నిత్యవినోదంబు నెఱపుచుండు నట్టి భగవంతుఁడవ్యయుఁడచ్యుతు
నసో దిత వాక్పుష్పమాలికలను। మంజునవరసమాకి గంధమహిమవుట్ట। శిష్టహృద్యావలీలలఁ జేయుగాత ॥)ఉ॥ మా
హాత్ములు సమాధినిరూఢులు యెవ్వని ముఖాంబుజ। జ్ఞానమరంద పానమున జన్మ భయంబులఁ బాసి ముక్తులై। యూనతల
మునిలోక శిఖామణికి నిర్విశంకట। జ్ఞానత మోనభోమణికి సాధుజనాగ్రణికేను మ్రొక్కెదన్ ॥)వ॥ అని యిట్లు సురుచ
నే సి శుక యోగీంద్రుండిట్లనియె ॥)మ॥ అవిరోధంబున నీవు నన్నడుగునీ యర్థంబు మున్ బ్రహ్మ మా। ధవు చేత న్విని న
డిగినన్ తథ్యంబుగాఁ జెప్పె మా। నవలోకేశ్వర నారదుండు వెనకన్ నాకుం బ్రసాదించె సం। శ్రవణీయంబు మహా
వినుమా సందేహవిచ్ఛేదివై ॥ నారదుండు బ్రహ్మకిట్లనియె ॥)మ॥ చతురాస్యుండవు వేల్పు పెద్దవు జగత్సర్గానుసంధాన
సంభూత మునీముఖాంబుజములన్ శోభిల్లు శబ్దార్థసం। యుతమై సర్వ మునీకరామలకమై యుండుంగదా భారతీ। స
టనీ యనో జనక నా సందేహముం బాపవే ॥)శా॥ ప్రారంభాదివివేకమెవ్వఁడొసఁగెం బ్రారంభసంపత్తికా। ధారం బెయ్యది
హేతువు యదర్థం బే స్వరూపంబు సం। సారాను క్రమమూర్తనాభిపగిదిన్ సాగించి చేవొకఁడౌ। వ్వాడం బారఁ బెన్నఁడు
నవు మప్పారంబు వాణీశ్వరా ॥)శా॥ నా సంజూడఁగ నీవు రాజవనుచున్నాఁడన్ యథార్థస్థితిన్। నీకంటెన్ ఘనుఁడొ
గలఁడో నీవింత సర్వేశ్వరా జవో। నీ కేలాభము రాదలంచి జగముల్ నిర్మించెదీ చేతనా। నీకం బెందు జనించునుండునణ
భాషింపుమా ॥)మ॥ సదసత్సంగతి నామరూపగుణ దృశ్యంబైన విశ్వంబు నీ। హృదధీనంబుగ దాఘువల్పములు నీకె
లేరు నీ। పదమత్యున్నతమిట్టి నీవు తపమున్ ప్రావీణ్యయుక్తుండవై। మది నేయీశ్వరుఁ గోరి చేసితివి తన్మార్గంబు సూ
శా॥ అంభోజాసన నీకు నీశుఁడు గలండంటేసిఁ దత్వజ్ఞుమం। దంభోజాతభవాండమే విభు సిలీలాపాంగ సంయుక్తి
తంబగు వర్తమానమగు సంభిన్నంబగు నద్విభున్। సంభావింపఁగ వచ్చునే తలఁప నే చందంబు వాఁడాకృతిన్ ॥)క॥
సంభవ నాకీ। తోయము వివరింపఁ జాలదో చిననేనా। తోయము వారికి నన్యుల। తోయములం జెందకుండ ధ్రు
తున్ ॥)ఉ॥ దేవా భూత భవిష్యద్వర్తమానంబులగు వ్యవహారంబులకు నీ వేవిభుండవు నీ వెఱుంగని యర్థంబు చెప్ప
మవిశ్వప్రకారంబు వినుపింపుమనిన విని వికసితముఖుండై విరించి యిట్లనియె॥...... ....
క॥ రారా బుధులు విరక్తులు। గారాయీ రీతి నడుగఁగా నేరరు వి। స్మేరా వహము భవన్మత। మారా నాతో డిమన్మ
తా ॥)శా॥ నానా స్థావరజంగమ ప్రకరముల్ నాయంత నిర్మింపవి। జ్ఞానం బేమియు లేకఁ బొ్రటు పడఁగా నాకున్ స
సం। ధానారంభవిచక్షణ స్వమహిమాధారంబు గాఁ జెచ్చి। న్నే నాయీశ్వరు నాజ్ఞఁగాక జగముల్ నిర్మింప
నే ॥)మ॥ అనఘా విశ్వము నెల్లదీప్తముగఁ జేయన్నే సమర్థుండనే। యినచంద్రానల తారకాగ్రహగణం బేరీతి నారీతి
దీపింప బ్రతిదీప్తమయ్య భువనవ్రాతంబు దవ్దీప్తిచే। ననుదీప్తంబగునట్టి యీశ్వరునకే నశ్రాంతము న్మ్రొక్కెదన్ ॥)
మే నీశ్వరు దృష్టి మార్గమున నావేశింపశంకించి సి। గ్గున సంకోచము నొందు మాయవలనం గుంఠీభవత్ప్రజ్ఞచే। నన
రుఁడంచు న్మొక్కుచు హీనవ్రాతము జూచి నే। ననిశంబున్నగి ధిక్కరింతు హరిమాయా కృత్యమంచున్ సుతా ॥)
యు దేహంబునకు మహాద్రవ్యంబులైన మహాభూతంబులును జన్మనిమిత్తంబులైన కర్మంబులును కర్మక్షోభకంబై
బును కాలపరిమాణ హేతువైన స్వభావంబును భోక్తయైన జీవుండును వాసుదేవుండుగా నెఱుంగుము వాసుదేవవ
బు లేమసిద్ధంబు నారాయణనియమంబులు లోకంబులు దేవతలు నారాయణశరీరసంభూతులు వేదయాగతపో
జ్ఞానంబులు నారాయణపరంబులు జ్ఞానసాధ్యం బగు ఫలంబు నారాయణాధీనంబు గూటస్థుండును సర్వాత్మకుండును
నైయీశ్వరునికి టాక్షవిశేషంబున సృజియింపంబడి ప్రేరితుండనై సృజ్యంబైన ప్రపంచంబు సృజింపుచుండుద
డై నయీశ్వరుని వలన రజస్సత్వతమోగుణంబులు ప్రభూతంబులై యుత్పత్తిస్థితిలయంబులకుఁ బాలుపడి కార్య
కర్తృత్వభావంబులందు ద్రవ్యంబులైన మహాభూతంబులు జ్ఞానమూర్తులయిన దేవతలు క్రియారూపంబులయిన

యంబులు శాశ్వతంబులుగా నిత్యముక్తుండయ్యును మాయాసమన్వితుండైన తన్నుం బట్టి జీవులకు నావరణంబులయిన యుపాధిభూతంబులయిన మూఁడు లింగంబులు జేసి పరులకు లక్షితంబు గాక తనకు లక్షితంబైన తత్త్వంబు గలయీశ్వరుండు విశ్వరూపంబునం గ్రీడించుచుండు॥ క॥ ఈయీశుఁడనంతుఁడు హరి। నాయకుఁడీ భువనములకు నాకును నీకున్। మాయకుఁ బ్రాణివ్రాతము। కే యెడలన్ లేఁడు నీశ్వరేతరము సుతా॥ వ॥ వినుము మాయావిభుండైన యీశ్వరుండు దనమాయం జేసి దైవయోగంబునం బ్రాప్తంబులయిన కాలజీవాదృష్టస్వభావంబులు వివిధంబులు సేయ నిశ్చయించి గైకొని యీశ్వరాధిష్ఠితంబయిన మహత్తత్త్వంబువలన నగు కాలంబున గుణవ్యతికరంబును స్వభావంబునం బరిణామంబును జీవాదృష్టభూతంబయిన కర్మంబున జన్మంబును నయ్యె రజస్సత్త్వంబుల చేనుపబృంహితమై వికారంబునొందిన మహత్తత్త్వంబువలనం దమఃప్రధానంబై ద్రవ్యజ్ఞానక్రియాత్మకంబగు నహంకారంబు గలిగె నది యు రూపాంతరంబు నొందుచు ద్రవ్యశక్తియైన రాజసంబు క్రియాశక్తియైన తామసంబు జ్ఞానశక్తియైన సాత్త్వికంబు ననుమూఁడు విధంబులయ్యె నందు భూతాదియైన తామసాహంకారంబువలన నభంబు గలిగె నభంబునకు సూక్ష్మరూపంబు భూతదృశ్యంబునకుఁ బోధకంబయిన శబ్దగుణంబు నభంబువలన వాయువు గలిగె వాయువునకుం బరాన్వయంబున శబ్దంబు స్పర్శంబును ను రెండు గుణంబులు గలిగి యుండు నవి దేహంబునందుండుటం జేసి ప్రాణరూపంబై యింద్రియమనశ్శరీరపాటవంబైన యోజస్సహోబలంబులకు హేతువై వర్తించు వాయువువలన రూపస్పర్శశబ్దంబులనియెడు గుణంబుల మూఁటితోడఁ దేజంబు గలిగె. దేజంబువలన రసరూపస్పర్శశబ్దంబులనియెడు నాలుగు గుణంబులతోడఁ జలంబు గలిగె జలంబువలన గంధరసరూపస్పర్శశబ్దంబులనియెడు గుణంబులయిదింటితోడం బృథివి గలిగె వైకారికంబైన సాత్త్వికాహంకారంబువలన చంద్రదైవతంబయిన మనంబు గలిగె మరియు దిక్కులు వాయువు నర్కుండు ప్రచేతసుండు నశ్వినులు వహ్నియు నింద్రుండు నుపేంద్రుండు మిత్రుండు ప్రజాపతియు ననియెడి దశదేవతలు గలిగిరి తైజసంబయిన రాజసాహంకారంబువలన దిగ్దైవతంబైన శ్రవణేంద్రియంబు వాయుదైవతంబైన త్వగింద్రియంబు సూర్యదైవతంబైన నయనేంద్రియంబు ప్రచేతోదైవతంబైన రసనేంద్రియంబు నశ్వినిదైవతంబైన ఘ్రాణేంద్రియంబు వహ్నిదైవతంబైన వాగింద్రియంబు నింద్రదైవతంబైన హస్తేంద్రియంబు నుపేంద్రదైవతంబైన పాదేంద్రియంబు మిత్రదైవతంబైన గంధేంద్రియంబు ప్రజాపతిదైవతంబైన గుహ్యేంద్రియంబు ననియెడి దశేంద్రియంబులును బోధజనకాంతఃకరణైకభాగంబయిన బుద్ధియు క్రియాజనకాంతఃకరణంబయిన ప్రాణంబును గలిగె నిట్టి శ్రోత్రాదులగు దశేంద్రియంబులతోఁ గూడిన భూతేంద్రియమనోగుణంబులు వేర్వేఱుగ బ్రహ్మాండశరీరనిర్మాణంబునందసమర్థంబులగు నప్పుడు భగవచ్ఛక్తిప్రేరితంబులగుచు నేకీభవించి సమష్టివ్యష్ట్యాత్మకత్వంబు నంగీకరించి చేతనాచేతనంబులం గల్పించె నట్టియండంబు వర్షాయుతసహస్రాంతంబు దనక జలంబునందుండె. గాలకర్మస్వభావంబులం దగులు వడక సమస్తమును జీవయుక్తముగఁ జేయు నీశ్వరుండచేతనంబును సచేతనంబుగ నొనర్చె నంతఁ గాలకర్మస్వభావప్రేరకుండయి పరమేశ్వరుండు జీవరూపంబున మహావరణజలమధ్యస్థితంబయిన బ్రహ్మాండంబులోను సొచ్చి సవిస్తరంబుగా గావించి యట్టియండంబు భేదించి నిర్గమించె నెట్లంటేని ॥)

క॥ భువనాత్మకుఁడా యీశుఁడు। భువనాకృతితోడ ననుచు బ్రహ్మాండంబున్। వివరముతో బహునాలుగు। వివరంబులుగా నొనర్చె విశదంబులుగన్॥

మ॥ బహుపాదోరుభుజాననేక్షణశిరశ్శ్రోత్రన్నాయుక్తుఁడై। విహరించున్ బహుదేహిదేహగతుఁడై విద్వాంసులూహింతు రా బహురూపావయవంబులన్ భువనసంపత్తిన్ విచారింతు రా। మహనీయాంచితమూర్తి యోగిజనహృద్బ్రహ్మాన్యుఁడు మేధానిధీ॥

వ॥ వినుము చతుర్దశలోకంబులం దమ్మీఁది యేడులోకంబులు శ్రీమహావిష్ణువునకుం గటిప్రదేశంబు నుండియు నూర్ధ్వదేహమనియును గ్రింది యేడులోకంబులు జఘనంబుననుండి యధోదేహమనియుం బలుకుదురు ప్రపంచశరీరుండగు భగవంతుని ముఖంబువలన బ్రాహ్మణులును బాహువులవలన క్షత్రియులును నూరువులవలన వైశ్యులును బాదంబులవలన శూద్రులును జనియించిరని చెప్పుదురు భూలోకంబు గటిప్రదేశంబు భువర్లోకంబు నాభి సువర్లోకంబు హృదయంబు మహర్లోకంబు వక్షంబు జనలోకంబు గ్రీవయు తపోలోకంబు స్తనద్వయంబు సనాతనంబును బ్రహ్మనివాసంబును నైన సత్యలోకంబు శిరంబు గటిప్రదేశంబు తలంబు నొడలు వితలంబు జానువులు సుతలంబు జంఘలు దలాతలంబు గుల్ఫంబులు మహాతలంబు పాదాగ్రంబులు రసాతలంబు పాదతలంబు పాతాళంబు ననిలోకమయుంగా భావింతురు కొందరు మఱియుం బాదతలంబువలన భూలోకంబు నాభివలన భువర్లోకంబు శిరంబువలన స్వర్లోకంబును గలి

గాననిలోకకల్పనంబు నెన్నుమరు పురుషోత్తముముఖంబువలన సర్వజంతువాచాజాలంబు దదధిష్ఠాతయగు వహ్నియును జనియించెఁ జర్మరక్తమాంసమేదశ్శల్యమజ్జాశుక్లంబులు సప్తధాతువులందును షడ్ధాంతరంబున రోమత్వఙ్మాంసాస్థిస్నాయుమజ్జాప్రాణంబులును సప్తధాతువులనియందురందు రోమంబులుష్ణిక్ఛందంబనియు దద్వక్కు ధాత్రీఛందంబనియు మాంసంబు త్రిష్టుప్ఛందంబనియు స్నాయువనుష్టుప్ఛందంబనియు నస్థి జగతీఛందంబనియు మజ్జ పంక్తిఛందంబనియు ప్రాణంబు బృహతీఛందంబనియు నాదేశింతురు హవ్యకవ్యామృతాన్నంబులకు మధురాదిషడ్రసంబులకు రసనేంద్రియంబునకు సర్వసాధ్వగుండైన వరుణునికి హరిరసనేంద్రియంబు జన్మస్థానంబు సర్వప్రాణములకు వాయువునకు విష్ణునాసికావివరంబు నివాసంబు సమీపదూరవ్యాపిగంధంబులకు నోషధులకు నశ్వినీదేవతలకు దిశాంబరుని ఘ్రాణేంద్రియంబు నివాసంబు దేవలోకసత్యలోకంబులకుఁ దేజంబునకు సూర్యునికి సకలచక్షువులకు లోకలోచనుచక్షురింద్రియంబు స్థానంబు దిశలకు నాకాశంబునకు శ్రుతిభూతంబులైన యంశంబులకు శబ్దంబునకు సర్వేశ్వరుని కర్ణేంద్రియంబు జన్మస్థానంబు వస్తుసారంబులకు సర్వస్తనీయ సౌభాగ్యంబులకుఁ బరమపురుషుని గాత్రంబు భాజనంబు స్పర్శంబునకు వాయువునకు సకలస్నిగ్ధంబులకు దివ్యదేహుని దేహేంద్రియంబు గేహంబు యూపప్రముఖయజ్ఞోపకరణసాధనంబులగు తరుగుల్మలతాదులకు పురుషోత్తముని రోమంబులు మూలంబులు శిలాలోహంబులు సర్వజ్ఞుని నఖంబులు మేఘజాలంబులు హృషీకేశుని కేశంబులు మెఱుంగులు విశ్వేశ్వరుని శ్మశ్రువులు భూర్భువస్సువర్లోకరక్షకులైన లోకపాలకుల పరాక్రమంబులకు భూరాదిలోకంబుల క్షేమంబునకు శరణంబునకు నారాయణుని విక్రమంబులు నికేతనంబులు సర్వకామంబులకును త్తమంబులైన వరంబులకు దీర్ఘపాదుని పాదారవిందంబులాస్పదంబులు జలంబులకు శుక్లంబునకుఁ బర్జన్యునకుఁ బ్రజాపతిసర్గంబునకు సర్వేశ్వరుని మేఢ్రంబు సంభవనిలయంబు సంతానంబునకుఁ గామాదిపురుషార్థంబులకుఁ జిత్తసౌఖ్యరూపంబులగు నానందంబులకు శరీరసౌఖ్యంబునకు నచ్యుతుని యుపస్థేంద్రియంబు స్థానంబు యమునికి మిత్రునికి మలవిసర్గంబునకు భగవంతుని పాయ్వింద్రియంబు భవనంబు హింసకు నిరృతికి మృత్యువునకు నిరయంబునకు నిఖిలరూపకు గుదంబు నివాసంబు పరాభవంబునకు నధర్మంబునకు నవిద్యకు ననంతుని పృష్ఠభాగంబు సదనంబు నదనదీనివహంబునకు నీశ్వరుని నాడీసందోహంబు జన్మమందిరంబు పర్వతంబులకు నధోక్షజుని శల్యంబులు జనకస్థలంబులు ప్రధానంబునకు నన్నరసంబునకు సముద్రంబులకు భూతలయంబునకు బ్రహ్మాండగర్భుని యుదరంబు నివేశంబు మనోవ్యాపారరూపంబగు లింగశరీరంబునకు మహామహిముని హృదయంబు సర్గభూమియగు మఱియు॥ (గీ॥ నీలకంధరునకు నీకు నాకు సనత్కు।మారముఖ్యసుతసమాజమునకు। ధర్మసత్వబుద్ధితత్వములకు విశ్వ। రాత్మ వినుము పరమమైన నెలవు॥) (సీ॥ నరసురాసురపితృనాగకుంజరమృగగంధర్వయక్షరాక్షసమహీజ। సిద్ధవిద్యాధరజీమూతచారణగ్రహతారకాప్సరోగణవిహంగ। భూతతటిద్వసుపుంజంబులును నీవు ముక్కంటియును మహామునులు నేను। సలిలస్థలచరములు మొదలైన వివిధజీవులతోడి విశ్వమెల్ల। విష్ణుమాయము పుత్ర వేయేల బ్రహ్మాండ। మతఁడు జానలోననణఁగియుండు। బుద్ధి నెఱుఁగ రాదు భూతభవద్భవ్య। లోకమెల్ల విష్ణులోననుండు॥) (క॥ మండలములోన భాస్కరుఁ। డుండుచుఁ జగములకు దీప్తినొసఁగెడి క్రియ బ్ర।హ్మాండము లోపల నచ్యుతుఁ। డుండుచుఁ బహిరంతరముల నొగి వెలుఁగించున్॥) ....

ఈఘట్టము మొదలుకొని - వెలిగందల నారయ చెప్పిన కవిత్వము.

ఉ॥ అట్టియనంతశక్తి జగదాత్ముని నాభిసరోజమందు నే। బుట్టి యజింపఁగా మనసు పుట్టిన యజ్ఞపదార్థజాతముల్। నెట్టన గానరామికి వినిర్మలమైన తదీయరూపముల్। గట్టిగ బుద్ధిలోనిలిపి కంటి నుపాయము నామనంబునన్॥ (సీ॥ పశుయజ్ఞవాటయూపస్తంభపాత్రమృత్స్నాకుశ రావ వసంతకాలములును। స్నేహౌషధీబహులోహచాతుర్హోత్రనామధేయసన్మంత్రములును। సంకల్పము ఋగ్యజుస్సామసునియుక్త వషట్కారమంత్రానుచరణములును। దక్షిణల్ దేవతాద్యనుగతతంత్రవ్రతోద్దేశ ధరణీసురోత్తమాదులవరణంబులు బోధాయనాదికర్మ। సగణి మొదలగు యజ్ఞోపకరణసమితి। యంతయును నమ్మహాత్ముని యవయవములు। గాఁగఁ గల్పించె విధివత్ప్రకారమునను॥) (క॥ యజ్ఞాంగి యజ్ఞఫలదుఁడు। యజ్ఞేశుఁడు యజ్ఞకర్త యగు భగవంతున్। యజ్ఞపురుషుఁ గా మానస। యజ్ఞముఁ గావించితిం దదర్పణబుద్ధిన్॥) (క॥ అప్పుడు బ్రాహ్మణులెల్లం। దప్పక ననుఁ జూచి సముచితక్రియలగుచోఁ। జప్పగ మేకొనక భిమత। మొప్పఁగ నాసప్తతంతువును గావింపన్॥) (చ॥ మనువులు దేవదానవులు మానవనాథులు మర్త్యకోటి దా। రనయము వారివారికిఁ బ్రియంబగు దేవతలన్ భజింపుచున్। ఘనతరనిష్ఠ యజ్ఞములు గైకొని చే

సిరితత్ఫలంబులయ్యనుపమమూర్తియజ్ఞమయుఁడై నరమావకునందఁ జెందఁగన్॥ క॥ సువ్యక్తతంత్రరూపకుఁ డవ్యక్తుఁ
డనంతుఁ డభవుఁ డచ్యుతుఁ డీశుం డవ్యయుఁడగుహరి సురగణసేవ్యుఁడు క్రతుఫలదుఁ డగుట జేసి రమఘమునన్॥ క॥ అగు
ణుండగు పరమేశుఁడు జగములు గల్పించు కొఱకుఁ జతురత మాయాగుణుఁడగుఁ గావున హరి భగవంతుం డనఁగ బరగె భ
వ్యచరిత్రా॥ క॥ విశ్వాత్ముఁడు విశ్వేశుఁడు విశ్వమయుం డఖిలనేత విష్ణుఁ డజుఁడు విశ్వములోఁ దానుండును విశ్వము దనలో
నఁ జాల వెలుఁగుచు నుండెన్॥ వ॥ అతని నియుక్తిఁ జెంది సచరాచరభూతసమేతసృష్టినే వితతముగా సృజింతుఁ బ్రభవిష్ణుఁ
డు విష్ణుఁడు ప్రోచుఁ బార్వతీపతిలయ మొందఁ జేయు హరి శంకరు పోలె వరుఁడాదిమూర్తియచ్యుతుఁడు త్రిశక్తియుక్తుఁ
డగుచుండు సంతతముఁ దానమూలమై॥ క॥ వినువత్స నీవు నన్నడిగిన ప్రశ్నకు నుత్తరంబు గేవలపరముం బును బ్రహ్మంబీయ
ఖిలంబునకిసనాధార హేతుభూతము సుమ్మీ॥ క॥ హరి భగవంతుఁ డనంతుఁడు గరుణాంబుధి సృష్టికార్యకారణహేతు
స్ఫురణుండు ప్రభుకంటెం బరుఁ డన్యుఁడు లేఁడు తండ్రి పరికింపంగన్॥ సీ॥ ఇదియంతయును నీకు మే బొంక నుత్కంఠమతిఁ ద
ద్గుణధ్యానసుహితముఁ జేసి పరికింప నే నేమి పలికిన నదియెల్ల సత్యంబులగు బుధస్తుత్య వినుము ధీయుక్తమామకేంద్రియము
లు మఱి యెన్నఁ బోరయ నసత్యవిస్ఫురణ మందు నది గానమత్తను వామ్నాయతుల్యంబు నమరేంద్రవందనీయంబు నయ్యెఁ ద
విలి యే దేవదేవుని భవమహోర్ధి తారణంబును మంగళకారణంబు నఖిలసంపత్కరంబు నైయలరు పాదవనజమున కే నొనర్చె
దవందనములు॥ ఉ॥ ఆనలినాక్షు నందనుఁడ నయ్యుఁ బ్రజాపతి నయ్యు యోగవిద్యానిపుణుండ నయ్యు ననుబంధపడి మజ్జననప్ర
కారమే మేను నెఱుంగ నవ్విభుని యుద్ధమహత్త్వమెఱుంగ నేర్తునే కానబడుఁ బరమేశపరికల్పితవిశ్వము గొంత గొంతయున్
మ॥ విను వేయేటికిఁ దాపసప్రవర యవ్విశ్వాత్ముఁ డీశుండు దా దనమాయామహిమాంతముం దెలియఁ గాఁ దథ్యంబుఁ దా
జాలఁ డన్నను నేనై ననుమీఁద లైన సురలైనన్ వాసుదేవుండు నైన నను నీకుం బెఱుఁగంగఁ జాలుదుమె విజ్ఞానక్రియాయుక్తు
లన్॥ వ॥ అమ్మహాత్ముం డైన పుండరీకాక్షుండు సర్వజ్ఞుండు కేని॥ క॥ గగనము దనకడపలఁ దాఁ దగ నెఱుఁగని కరణి విభుఁడు
దా నెఱుఁగఁ డనన్ గగనప్రసవము లేదన నగునే సర్వజ్ఞతకును హానిదలంపన్॥ చ॥ తలకొని యమ్మహాత్ముఁడు దాల్చిన య
య్యవతారకర్మముల్ వెలయఁగ నస్మదాదులము వేయువిధంబుల సన్నుతింతు మయ్యలఘు ననంతు నిజచిదాత్మకు నా
ద్యు ననీశు నీశ్వరున్ దెలియఁగ నేర్తుమే తపలి దివ్యచరిత్రున కేను మ్రొక్కెదన్॥ మ॥ పరమాత్ముం డజుఁ డీజగంబుఁ బ్రతికల్పం
బుం గల్పించుచుం బరిరక్షింపుచుం ద్రుంపుచున్న యనఘున్ బ్రహ్మాత్ము నిత్యున్ జగద్భర్తన్ గేవలు నద్వితీయు నవిశుద్ధ
జ్ఞాను సర్వాత్ము నీశ్వరు నాద్యంతవిహీను నిర్గుణు విశేషజ్ఞు న్మూర్తిఁ జింతించెదన్॥ చ॥ సరసగతి న్మునీంద్రులు ప్రసన్నశరీరహృ
షీకమానసస్ఫురణ గలప్పు డవ్విభుని భూరికళాకలితస్వరూపమా దరమిడి చూతు రెప్పుడు కుతర్కతమోహతి చేతనజ్ఞతన్
బోరసినయప్పు డవ్విభుని మూర్తిఁ గనుంగొన లేరు నారదా॥ వ॥ అని వెండియు నిట్లను ననఘా యమ్మహాతేజోనిధి మొదలి యవ
తారంబు సహస్రశీర్షాదియుక్తంబయి ప్రకృతిప్రవర్తకం బగు నాదిపురుషరూపం బగు నందుఁ గాలస్వభావంబులను శక్తులు
దయించె నందుఁ గార్యకారణరూపం బయిన ప్రకృతి జనించెఁ బ్రకృతి వలన మహత్తత్త్వంబును దానివలన నహంకారత్రయం
బును బుట్టెనందు రాజసాహంకారంబు వలన నింద్రియంబులును సాత్త్వికాహంకారంబు వలన నింద్రియగుణప్రధానంబులై
న యధిదేవతలును తామసాహంకారంబు వలన భూతకారణంబులైన శబ్దస్పర్శరూపరసగంధతన్మాత్రంబులు వొడమెం బంచ
తన్మాత్రంబుల వలన గగనానిలవహ్నిసలిలధరాదికమయిన భూతపంచకంబు గలిగె నందు జ్ఞానేంద్రియంబు లయిన త్వక్చ
క్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులును కర్మేంద్రియంబులైన వాక్పాణిపాదపాయూపస్థలును మనంబును జనియించె నన్నిం
టి సంఘాతంబున విశ్వరూపుం డైన విరాట్పురుషుండు వుట్టెనతని వలన స్వయంప్రకాశుం డైన స్వరాట్టు సంభవించె నందుఁ
జరాచరరూపంబుల స్థావరజంగమాత్మకంబయిన జగత్తు గలిగె నందు సత్త్వరజస్తమోగుణాత్మకుల మయిన విష్ణుండును హిర
ణ్యగర్భుండ నయిన యేనును రుద్రుండును గలిగి యిమ్మియంబు సృష్టిజననకారణుండ నయిన చతుర్ముఖుండు వుట్టె వానివలన ద
క్షాదులగు ప్రజాపతులు దొమ్మండ్రు గలిగిరి యందు భవన్ముఖులయిన సనకసనందనాది యోగీంద్రులును నాకలోకనివా
సులు సుఖగలోకపాలకులగు గరుడాదులును నృలోకపాలకులగు మనుమాంధాతృప్రభృతులును తల్లలోకపాలకులగు న
నంత వాసుకిప్రభృతులును గంధర్వసిద్ధవిద్యాధరచారణసాధ్యరక్షోయక్షోరగనాగలోకపాలురును మఱియు ఋషులు
ను పితృదేవతలును దైత్యదానవభూతప్రేతపిశాచకూష్మాండపశుమృగాదులును నుద్భవించిరి యిట్టి జగత్ప్రథమోద్భవంబు

మహత్తత్త్వసృష్టియగుటంబద్ద్వితీయంబండసంస్థానంబనందగుఁదృతీయంబు సర్వభూతసంబన మెప్పునందైశ్వర్య తేజోబల సంపన్నులైన పురుషులు స్వాత్మ్యందైన నారాయణుని యంశసంభవులుగా నెఱుంగు మప్పుండరీకాక్షుని లీలావతారంబుల ననంతంబులు దత్కర్మంబులు లెక్కపెట్ట నెవ్వరికి నలవిగాదైన నును నాకుందోఁచినంత నీకెఱింగించెద వినుము॥ ....

శ్రీమన్నారాయణుని లీలావతారంబుల యభివర్ణనము.

ఉ॥ అన్యకథాప్రలాపములహర్నిశమున్విను నట్టిస్త్రీయా।శూన్యములైన కర్ణములు సూరిజనస్తుతసర్వలోకసామాన్యములై తనర్చు హరిమంగళదివ్యకథామృతంబు చే।జన్యతఁ గ్రోలు మయ్య బుధసత్తమ యేఁ వరించి చెప్పెదన్॥)వ॥ అనిపలికి నారదుంజూచి మఱియు నిట్లనియె॥)మ॥ కనకాక్షుం డుభజావిజృంభణమునన్ క్ష్మాచక్రముం జాఁపజు। ట్టిన మాడ్కిన్ గొని సోవ యజ్ఞమయసంస్థిస్వాకృతిం దాల్చి య।క్షనుజాధీశ్వరుం డాకి యభ్రినదుమ్మ దంష్ట్రాహతిం ద్రుంపఁ ధా। త్రిని గూర్చెన్ గులిశాహతిం బహునాహోద్రింబోలి యచ్యుతుం గ్రతన్॥)వ॥ మఱియు సుయజ్ఞావతారంబు వినుము నిట్లనియె॥) సీ॥ ప్రకటరుచి ప్రజాపతికిని స్వాయంభువుని కూతు రాకూతి యనలతాంగి। కరిఁ జన్మించి సుయజ్ఞుండను నామ మొప్పఁ దనరుఁ దక్షిణ యనునతివ యందు। సుయమనామామర స్తోమంబుఁ బుట్టించి యింద్రుఁడై వెలసి యుపేంద్రలీల। యఖిలలోకంబుల యార్తిహరించిన నతని మాతామహుఁడైన మనువు। దననుతుం బున దచ్చరిత్రమున కలరి। పరమపుణ్యుం డుహరియని పలికెఁ గాన। సంచితజ్ఞాననిధియై సుయజ్ఞుఁడెలమిఁ। దాపసోత్తముహరి యవతారమయ్యె॥)వ॥ అనిచెప్పి సాంఖ్యయోగ ప్రవర్తకాచార్య వర్యుండగు కపిలునియవతారంబు వినుమనియిట్లనియె॥)చ॥ ధృతమతి దేవహూతికిని దివ్యవిభుండగు కర్దమ ప్రజా। పతికిఁ బ్రమోద మొప్పనవ భామలతోఁ గపిలాఖ్యఁ బుట్టి యే। గతి హరిఁ బొందునట్టి సుభగంబగు సాంఖ్యము పన్యసించి మా। తకుఁ గృతములు వాపి మూపె ముని సేవితమై తనరారు మోక్షమున్॥)వ॥ మఱియు దత్తాత్రేయావతారంబు వినుము॥)సీ॥ తాపసోత్తముఁ డత్రి దనయుని గూరిగ మేను వేడిన హరియే నను నీకు। నన ఘ దత్తుండనైతి నని పలుకకతమున నతఁడు దత్తాత్రేయుఁడై జనించె। విష్ణుపాదాబ్జపరాగసందోహంబు చేఁ బూతదేహులగుచు। హైహయ యదువంశులైన కార్తవీర్యక ఫలరూపమగు యోగబలము వడసి। సంచితజ్ఞానఫల మష్టైశ్వర్యలక్ష్మి। శౌర్యములఁ బొందిత మకీర్తిచదల వెలుఁగ। నిందునందను మాసిరోక్ష నట్టిది వ్యతరమూర్తి విష్ణునుతింప దరమె॥)వ॥ వెండియు సనకాద్యవతారంబు వినుము॥)సీ॥ అనఘాత్మ నేను కల్పాదినివిశ్వంబు సృజియింపఁ దలచియుంచిత తపంబు। సరిఁ జేయుచు సనయని పల్కుటయు నది కారణంబున సనాఖ్యల నుగల। సనందసనక సనత్కుమారసనత్సుజాతులు నల్వుగుసంభవించి। మానసపుత్రులై మహిని తికెక్కిరి సోయి సకల్పాంతమున నవసించు। నట్టి యాత్మీయ తత్త్వంబు పుట్టఁ జేసి। సంప్రదాయక భంగి నిజగతి నెల్లఁ। గలుగఁ జేసిరి యవ్విష్ణుకళలఁ దనరి। నలువురయ్యును నొక్కఁ డైన యచరిత్ర॥)వ॥ మఱియు నరనారాయణావతారంబు వినుము॥)క॥ గణుతింపఁగ నరనారా। యణులనధర్మునను సుదయనందిరి దాక్షా। యణియై నమూర్తి వలనం। బ్రణుతగుణోత్తములు పరమపావనమూర్తుల్॥)క॥ అనఘులు బదరీవనమున। ఘనతతపోవృత్తి నుండ విబుధాధిపుఁడున్। మునమున నిజపదహానికి। ఘనముగఁ జింతించి దివిజకాంతామణులన్॥)క॥ గ్రావించి తపోవిఘ్నము। గావింపుఁడనుచుఁ బలుకఁ గడు వేడుకతో। భావభవానీకినులనఁ। గావనితలు సనిరి బదరికావనమునకున్॥) అందు॥)మ॥ నరనారాయణులున్న చోటికి మరున్నారీసమూహంబు భా। స్వరలీలం జని రూపవిభ్రమకళా చాతుర్య మేపారఁగాఁ। బరిహాసోక్తుల నాటపాటలఁ జరింపం జూచి నిశ్చింతతన్। భరితధ్యానతపః ప్రభావనిరతిం బాటించి నిస్సారమలై॥)క॥ క్రోధము దపములకెల్లను। బాధకమగు టెఱిఁగి దివిజభామలపైనన్। మ్మేధాత్మ సులోకయుతయు। క్రోధము దేకైంఁ సత్త్వగుణయుక్తులనై॥)క॥ నారాయణుఁ డప్పుడు దన। యూరువు వెసఁ జీరనందు నువిదయుఁ జెనుబె। పారంగ నూర్వశీ ముఖ। నారీజనకోటి దివిజనారులు మెచ్చన్॥)క॥ ఊరువులం దుజనించిన। కారణమున నూర్వశీయనఁ ఘనతకు నెక్కెన్। వారలరూపవిలాసవిహారములకు నోడి రంత సమరీజనముల్॥)వ॥ అంతం దాము నరనారాయణుల తపోవిఘ్నంబు గావింపం బూని చేయు విలాసంబులు మానసిక సంకల్పమాత్రంబున సృష్టిస్థితి సంహారంబులో సర్వంజాలు సస్మహాత్ములదెసం బనికిరాక కృతఘ్నునకుం జేయునుపకృతియుం బోలె నిష్ఫలంబులయిన సిగ్గునం గుందుచు నూర్వశిం దమకు ముఖ్యురాలిగాఁ గొని తమ వచ్చిన జాడ నేమరలి రంత॥)క॥ కాముని దహించెఁ గ్రోధమ। హామహిమను రుద్రుఁ డట్టి యతికోపము నా। ధీయుతులు గెలిచి రనఁ। గాముము గెల్పుటము జెప్పఁగా నేమిటికిన్॥) వ॥ అట్టి నరనారాయణావతారంబు జగత్పావనంబై విలసిల్లె వెండియు ధ్రు

వావతారంబు వివరించెద వినుము॥)సీ॥ మానితచరితుఁ డుత్తానపాదుం డనుభూవరేణ్యునకు సత్పుత్రుఁ డనఁగ నుదయించి తను హీను బెంపొంది బాల్యంబున జనకుని కడనుండి సవతితల్లి దను నాడు వాక్యాస్త్రతతిఁ గుంది మహితతపంబు గావించి కాయంబుతోడఁ । జనిమీఁద ధ్రువపదస్థాయియై యటమీఁద నర్థి వర్తించు భృగ్వాదిమునులు । చతురగతిఁ గిందవర్తించు సప్తఋషులు । నెంపు దీపింప దన్ను నుతింపుచుండ । ధ్రువుఁ డనా నొప్పు నవ్విష్ణుతుల్యుఁ డగుచు । నున్న పుణ్యాత్ముఁ డిప్పుడు నున్నవాఁడు॥)పృథుయవతారంబు వినుము॥)ఉ॥ వేనుఁడు విప్రభాషణపవిచ్యుతభాగ్యవిహీనపౌరుషుం । డై నిరయంబునం బడిన నాత్మతనూభవుఁడై పృథుండను నా । బూని జనించి తజ్జనకుఁ బున్నరకంబును బాపె మేదినిన్ । ధేనువుఁ జేసి వస్తువితతిం బితికెన్ హరిసత్కళాంశుఁడై ॥)వ॥ అసమజ్జయి ఋషభావతారంబు నెఱింగింతు వినుమాగ్నీధ్రుఁ డను వానికి సుదేవి వలన నాభియను వాఁ డుదయించె నతనికి మేరుదేవియందు హరి వృషభావతారంబు నొంది జడస్వభావంబైన యోగంబు దాల్చి ప్రశాంతాంతఃకరణుండును విముక్తసంగుండును నై పరమహంసాభిగమ్యంబైన పదంబిది యని మహర్షులు వలుకుచుండం జరించె మఱియు హయగ్రీవావతారంబు సెప్పెద వినుము॥)చ॥ అనఘచరిత్ర మున్మఖమునం దుజనించె హయాననాఖ్యతన్ । వినుతసువర్ణవర్ణుఁడును వేదమయుం డఖిలాంతరాత్మకుం । డనుపమయజ్ఞపూరుషుఁడునై భగవంతుఁడు దత్సమస్తపావననుగు నాసికాశ్వసనవర్గములందు దయించె వేదముల్ ॥)వ॥ మఱియు మత్స్యావతారంబు వినుము॥)సీ॥ ఘనుఁడు వైవస్వతమనువు సుదృష్టమై యరుదెంచి నట్టి యుగాంతసమయ । మందు విచిత్రమత్స్యావతారము దాల్చి యఖిలావనీమయంబగుచుఁ జాల । సర్వజీవులకు నాశ్రయభూతుఁ డగుచు నేకార్ణవంబైన తోయములనడుమ । నస్మన్ముఖశ్లథవేదమార్గంబులను జిక్కువడకుండఁ జాలఁ దేర్పడఁగఁ జేసి । దివ్యులర్థింప నాకర్షించి దెచ్చియిచ్చి । మనువు నెక్కించి పెన్నావపై ధిసభుమ । మునుఁగకుండఁగ నరసినయనిమిషావతారమేరికి నుతియింపఁ దరమె వత్స॥)వ॥ మఱియుఁ గూర్మావతారంబు వినుము॥)మ॥ అమృతోత్పాదనయత్నులై విబుధదైత్యానీకముల్ మందరా । గము గవ్వంబుగఁ జేసి యబ్ధిఁ దఱువంగా గవ్వపుంగొండ వా । ర్ధిమునుంగన్ హరి కూర్మరూపమున నద్రిం దాల్చెఁ దత్పర్వత । భ్రమణవ్యాజత వీపు తీటశమియింపం జేయఁగా నారదా॥)వ॥ వెండియు నృసింహావతారంబు వినుము॥)మ॥ సురలోకంబు గలంచి దేవసమితిన్ సుక్కించి యుద్యద్గదాధరుఁడై వచ్చు నిశాచరుం గని కనద్దంష్ట్రాంకరాళాస్యవిస్ఫురితభ్రూకుటితో నృసింహగతి రక్షోరాజవక్షంబు భీ । కరభాస్వన్నఖరాజిఁ ద్రుంచె త్రిజగత్కల్యాణసంధాయియై ॥)వ॥ ఆదిమూలావతారంబు సెప్పెద వినుము॥)మ॥ కరినాథుండు జలగ్రహగ్రహణదుఃఖాక్రాంతుఁడై వేయివత్సరములన్ గూయుచునుండ వేల్పులకు నశ్వవ్యాప్తి లేకుంటన్ । హరి నీవే శరణంబు నాకనిన నయ్యాలించి వేవేగ వా । శ్చరముం ద్రుంచి కరీంద్రుఁ గాచె మహితోత్సాహంబునం దాపసా॥)వ॥ మరియును వామనావతారంబు వినుము॥)సీ॥ యజ్ఞేశ్వరుండగు హరి విష్ణుఁ డదితిసంతానంబులకు నెల్లఁ దమ్ముఁ డయ్యె । బెంపార గుణములఁ బెద్దయై వామనమూర్తితో బలిచక్రవర్తిఁ జేరి । తద్భూమి మూఁడు పాదమ్ముల నడిగి పత్త్రయంబును జగత్త్రయంబు । వంచించికొనియెను వాసవునకు రాజ్యమందింప నీశ్వరుఁ డయ్యు నాఁగి । యర్థిరూపంబు గైకొని యడుగవలసె । ధార్మికుల సొమ్ము వినయోచితము గాని । వెఱఁగుతనమున నారకప్రక్రాంది చలనము దింపరాదు నిశ్చయము పుత్ర ॥)చ॥ బలిని జనుఁడాళిఁ దవ్వటుని పాదసరోరుహభవ్యతీర్థము । తలిక ధరించి తన్నును జగత్త్రయము న్హరికిచ్చి కీర్తులన్ । నిలిపె వసుంధరాస్థలి నిరన్నిరలోకవిభుత్వహానికిన్ । వలకక శుక్రుమాటల నుదారకభూరివదాన్యశీలుఁడై ॥)వ॥ మరియు నప్పరమేశ్వరుండు నారదా నీకు హంసావతారంబు నొంది యతిశయభక్తియోగంబున సంతుష్టాంతరంగుండగుచు నాత్మతత్వప్రదీపకంబగు భాగవతమహాపురాణం బుపదేశించె మన్వవతారంబు నొంది స్వకీయ తేజఃప్రభావంబునన ప్రతిహతంబైన చక్రంబు ధరియించి దుష్టవర్తనులయిన రాజుల దండింపుచు శిష్టపరిపాలనంబు సేయుచు నాత్మీయకీర్తిచంద్రికలు సత్యలోకంబున వెలుంగఁ జేసె మఱియు ధన్వంతరియన నవతరించి నామస్మరణంబున మహాజనంబులకు సకలరోగనివారణంబు సేయుచు నాయుర్వేదంబు గల్పించె వెండియుఁ బరశురామావతారంబు వినుము॥)మ॥ ధరణీకంటకులైన హైహయనరేంద్రవ్రాతముల్ భూరిశౌ । స్ఫురితోదారకుఠారధారఁ గలనన్ మ్రుయ్యేడుమారుల్ సొరింబొరిం ద్రుంచి విసమస్తభూతలము విప్రుల్ వేఁడఁగా నిచ్చెఁ దాఁ । జికీర్తిం జమదగ్నిరాముఁ డసమాంచద్దానసేంద్రోత్తమా॥)వ॥ మరియు శ్రీరామావతారంబు సెప్పెద వినుము॥)సీ॥ తోయజహితవంశదుగ్ధపారావారరాకావిహారకైరవహితుండు । కమనీయకోసలక్ష్మాభృత్సుతాగర్భశుక్తిసంపుటలసన్మౌక్తికంబు । నిజపాదసేవకవ్రజదుఃఖనిబిడాంధకారవి

స్ఫురితపంకరుహసఖుఁడు। దశరథేశ్వరకృతాధ్వరవాటికాప్రాంగణాకరదేవతానోకహంబు। చటులదానవగహనవైశ్వానరుండు। రావణాటోపశైలపురందరుండు। నగుచు లోకోపకారార్థమవతరించె। రాముఁడై చక్రి లోకాభిరాముఁడగుచు॥) క॥ చిత్రముగ భరతలక్ష్మణశత్రుఘ్నులకర్థి నగ్రజన్ముండగుచున్। ధాత్రీరాముఁడు వెలసెం। బవిత్రుఁడు దుష్కృతలతాలవిత్రుండగుచున్॥) అంత॥) సీ॥ కిసలయఖండేందుబిసకుందపద్మాస్త్రపదఫాలభుజరదపాణినేత్ర। గాహాళికరభచక్రవియత్పులినశంఖజంఘోరుకుచమధ్యజఘనకంఠ। ముకురచందనబింబశుకగజశ్రీకారగండగంధోష్ఠవాగ్గమనకర్ణ। చంపకేందుమస్వర్ణశంపాధనుర్లీలనాసికాస్యాంగదృగ్భ్రూశిరోజ। యలిసుధావర్తకుంతలవాసనాభి। కలితజనకావనీపాలకన్యకాలలామఁ బరిణేతుఁడయ్యెలలాటనేత్ర। కార్ముకధ్వంసముం కావఁగాఁగనతఁడు॥) అంత॥) క॥ రాముఁడు మేచకజలద। శ్యాముఁడు సుగుణాభిరాముఁడద్వైభవసుత్రాముఁడు దుష్టనిశాటవిరాముం బొమ్మనియెఁ బజ్క్తిరథుఁడడవులకున్॥) చ॥ అరుగుగలక్ష్మణుండుఁ జనకాత్మజయున్ దనతోడ నేగుదేరఁ గిరిరఘూత్తముండు ముదమారఁగఁ జొచ్చెఁ దరక్షుసింహసూకరకరిపుండరీకకపిఖడ్గసురంగవృకాహిభల్లకాశరముఖసత్త్వవన్యచయచండతరాటవిదండకాటవిన్॥) క॥ ఆవనమున వసియించిన। పావననయశాలియిచ్చెనభయములు జగత్పావనమునిసంతతికిఁ గృపాపావననిధియైన రామభద్రుండెలమిన్॥

క॥ ఖరకరకులజలనిధిహిమకరుఁడగు రఘురాముఁ డిభుఁడుకటితోడన్। ఖరునివధించెను ఘనుఁడభీ। కరశరములు నిఖిలజనులుగర హరుదండన్॥) క॥ హరిసుతుఁ బరిచరుఁగాఁగొని। హరిసుతుఁడు సుమాడి పరిచెహరిపురమునకున్। హరివిభున కుహరిమధ్యను హరిరాజ్యపదంబునిచ్చె హరివిక్రముఁడై॥) వ॥ అంత సీతానిమిత్తంబున ద్రిలోకకంటకుండగు దశకంఠుండనుమాడుటకునై కపిసేనాసమేతుండై చని మార్గంబున సముద్రంబు దెరువుఁ జూపకున్న నలిగి॥) మ॥ వికటభ్రూకుటిఫాలభాగుఁడగుచున్ వీరుండు రోధారుణాంబకుఁడై చూచినయంతమాత్రమున సప్తాబ్ధి సంతప్తమై। యకటా గ్రాహతిమింగిలప్లవఝులీవ్యాళప్రవాళోత్కరమ్మా। వరకారండవచక్రముఖ్యజలసత్త్వశ్రేణితో నింకినన్॥) వ॥ అయ్యవసరంబున సముద్రుండు గిరుణాసముద్రుండగు శ్రీరామభద్రుని శరణంబు సొచ్చిన గరుణించి యప్పటియట్లనిలిపిన నలునిచే సేతువుబంధించి తన్మార్గంబునం జని॥) మ॥ పురములు మూఁడును నొక్కబాణమున నిర్మూలంబు గావించు శంకరు చందంబున నేర్చె రాఘవుఁడు లంకాపట్టణం బిద్ధగోపురశాలాంగణహర్మ్యరాజభవనప్రోద్యత్ప్రతోళీకవాటరథాశ్వద్విపశస్త్రమందిరనిశాటశ్రేణితోఁ బ్రెల్మిడిన్॥

క॥ రావణుని ఖిలజగద్విద్రావణుఁ బరిమార్చి నిలిపె పరతత్త్వవిభుఁగా। రావణుననుజన్ముని నై। రావణసితకీర్తిమెఱసి రాఘవుఁడెలమిన్॥) సీ॥ ధర్మసంరక్షకత్వప్రభావుండయ్యు ధర్మవిధ్వంసకత్వముఁ బొందలి। ఖరదండనాదిముఖ్యతఁ బొందకుండియు ఖరదండనాదిముఖ్యతను మెఱసి। పుణ్యజనావనస్ఫూర్తిఁ బెంపొందియుఁ బుణ్యజనాంతకస్ఫురణఁ దనరి। సతతాశ్రితవిభీషణుఁడుగాకుండియు సంతతాశ్రితవిభీషణత నొప్పి। మించి తనకీర్తిచేత వాసించె దిశలు। దరమెసునయి యుపరాము నెవ్వరికినైనఁ। జారుతరమూర్తి యవనీశచక్రవర్తి। ప్రకటగుణసాంద్రు దశరథరామచంద్రు॥) వ॥ అట్టి రామావతారంబు జగత్పావనంబునస్మత్ప్రసాదకారణంబునై నుతికెక్కె నింక కృష్ణావతారంబు వివరించెదవినుము॥) సీ॥ తాపసోత్తమ వినుదైత్యాంశములఁ బుట్టిన నరనాథులతులసేనాసమేతులగుచు ధర్మేతరులై ధాత్రిఁ బెక్కుబాధలనలయించుటఁ ధరణివగలఁ। బొందుచు వాపోవ భూభారముడుపుటకై హరి పరుఁడు నారాయణుండు। చెచ్చెరఁ దన సితాసితకేశయుగమునఁ బలరామకృష్ణరూపములఁ దనరి। యదుకులంబున లీలమై యుదయమయ్యె। భవ్యయశుఁడగు వసుదేవు భార్యలైన। రోహిణియు దేవకియు ననురూపవతుల। యందునున్మత్తదైత్యసంహారి యగుచు॥) వ॥ ఇట్లు పుండరీకాక్షుండగు నారాయణుండు సమస్తభూభారవివారణంబు సేయఁ దన మేని కేశద్వయంబుచాలునని యాత్మప్రభావంబు దెలుపుకొఱకు నిజకళాసంభవులైన రామకృష్ణదేహవర్ణంబులు శ్వేతకృష్ణంబులని నిర్దేశించుకొఱకు సితాసితకేశద్వయవ్యాజంబున రామకృష్ణాఖ్యలనలరి యవతరించెనంత భగవంతుండు సాక్షాద్విష్ణుండు నైన కృష్ణుండు జనమార్గవర్తి యయ్యును అమానుషకర్మంబు నాచరించుటం జేసి కేవలపరమేశ్వరుఁడయ్యె నస్మదాత్ముండాచరించు కార్యంబులు లెక్కపెట్ట నెవ్వనికిని లభిగాదయినను నాకుఁ గోచరించినంత యు నెఱిఁగించెదవినుము॥) క॥ నూతనగరళస్తనియగు। పూతనఁ బురుటింటిలోనఁ బొత్తుల శిశువై। చేతనములహరియించి పారేతన గరమునకునని చెఁ గృష్ణుఁడు పెలుచన్॥) క॥ వికటముగ నిజపదాహతిఁ। బ్రకటముగా మూఁడు నెలల బాలకుఁడై యా। శకటనిశాటునినంతకనికటస్థునిఁ జేసె భక్తనికరావనుఁడై॥) క॥ ముద్దులకొమరుని ప్రేతెల। రద్దులనై తల్లిరోలఁ బజ్జనుఁగ

ట్టన్ | బన్నులకుమిన్నుముట్టిన | మద్దులు వడగూల్చెఁ జనసమాజము వొగడన్ ॥) మ॥ మదిఁ గృష్ణుండు యశోదబిడ్డఁడని నమ్మంజాల యోగీంద్రత|స్వదనాంభోజములోఁ జరాచరసమస్తప్రాణిజాతాటవీ। నదనద్యద్రి పయోధియుక్తముగ నానాలోకజాలంబు భా|స్వదనూనక్రియఁ జూపెఁ దల్లికి మహాశ్చర్యంబు వాటిల్లఁగన్ ॥) చ॥ వరయమునానదీహ్రదనివాసకుఁడై నిజవక్త్రనిర్గత|స్ఫురితవిషాంబుపానమున భూజములన్ మృతిఁ బొందఁ జేయుభీ। కరగరళద్విజిహ్వుఁడగు కాళియపన్నగు నాహ్రదంబు చె|చ్చెర వెడలించి కాచె యమసింహుఁడు గోపకగోగణంబులన్ ॥) మ॥ తనయా గోపకులొక్క-నాఁటిరేయి నిద్రం జెందఁ గార్చిచ్చు వ|చ్చినఁ గృష్ణాముమునగ్నిపీడితుల రక్షింపందగున్ గావవే। యనినం గన్నులు మీరు మోడ్పుఁడిదె దావాగ్ని న్వేష న్నార్తు వే|నన వారట్లు మొనర్ప మ్రింగె శిఖిఁ బద్మాక్షుండు లీలాగతిన్ ॥) క॥ మందుని గతి యమునాంబువు। లం దనిశిం గ్రుంకి బద్ధుఁడై చిక్కి-నయా। నందుని వరుణుని బంధన|ముం దునిపి వృత్తునిఁ గఁ జేసె హరి సదయుండై ॥) మ॥ మయపుత్రుండగు దానవుం డుని జమాయన్ గోపరాజిన్ గుహా|శ్రయయా నట్లొనరించి తత్పథము నీరంధ్రంబు గావించినన్ | రయ మొప్పన్ గుటిలాసురాధము నిఁ బోరన్ ద్రుంచి గోపావలిన్ | దయతోఁ గాచిన కృష్ణు సన్మహిమ మేతన్మాత్ర మేతాపసా॥) క॥ దివిజేంద్రప్రీతిగ వ|ల్లవజను లేటేటఁ జేయు లాలితసవనో|త్సవము హరి మానిపిన గో| పవరులు గావింపకున్న బలరిపుఁ డలుకన్ ॥) గీ॥ మందగొందల మంద వమందవృష్టి| గ్రందుకొనుఁ డంచు నింద్రుండు కుందలింపఁ| జండపవనసముద్ధూతచటులవిలయ|సమయసంవర్తకాభీల జలధరములు ॥) శా॥ సప్తస్కంధశిఖాకలాపరుచిమత్సౌదామినీవల్లికా|దీప్తోదగ్రము హుమ్మహుమ్మ స్తనితధాత్రీభాగనీరంధ్రమై |సప్తాశ్వస్ఫురదిందుమండలనభస్సంఛాదితాశాంతర । వ్యాప్తాంభోదనిరర్గళస్ఫుటశిలావాఃపూరధారాగళమై ॥) వ॥ అట్లు గురియు వానజల్లు పెల్లునఁ జిన్నములు గొని సొమ్మలువోయి సొమ్మసిలు గోపగోకులంబాకులంబు నొంది కృష్ణ కృష్ణ రక్షింపు రక్షింపు మని యార్తిం బొందిన య య్యెడ నయ్యఖండకరుణారససముద్రుండు భక్తజనసురద్రుముండు నగు పుండరీకాక్షుండు ॥) శా॥ సప్తాబ్దంబుల బాలుఁడై నిజభుజాస్తంభంబునన్ లీలతో|సప్తాహంబులు శైలరాజముల సచ్ఛత్త్రంబు గాఁ దాల్చి సం|గుప్తప్రాణులఁ జేసె మాధవుఁడు గోగోపాలకవ్రాతమున్ | సప్తాంభోధిపరీతభూధరున కాశ్చర్యంబె వింతింపఁగన్ ॥) సీ॥ సాంద్రశరచ్చంద్రచంద్రికాధవళితవిమలబృందావనవీథియందు| రాసకేళీసమాహోల్లాసుఁడై యుత్ఫుల్లజలజాక్షుఁ డొకనిశాసమయమునను| దనరారు మంద్రమధ్యమతారకలనింపు గలుగ కొత్తగాగ భేదములఁ జెలఁగి| దైవతఋషభగాంధారనిషాదపంచమషడ్జమధ్యమస్వరములొలిఁ|గళలు జాతులు మూర్ఛనల్ గలుగ వేణు| నాళవివరాంగుళిన్యాసలాలనమున|మహితగతిఁ బాడె వ్యక్తమాధురముగను| బంకజాక్షుండు దారుపులంపురింప ॥) మ॥ హరి వేణూద్గతమంజుళస్వననినాదాహూతలై గోపసుం|దరు లేతేర ధనాధిపానుచరుఁ డంధగ్వాంతుఁ డా గొంపోవఁ| ద్రగుణుల్లుయ్యెడ శంఖచూడుని భుజాదర్పంబు మాయించి తా|ఁ బరిరక్షించిన యట్టి కృష్ణుని నుతింపన్ శక్యమే యేరికిన్ ॥) చ॥ నరకముర ప్రలంబయవనద్వివిదముష్టికమల్లకంసశ|బరశిశుపాలపంచజనపౌండ్రకపిప్పలదంతవక్త్రవా। నరఖరసాల్వవత్సబకనాగవిదూరకరుక్మికేశిద|స్యుగవృషధేనుకప్రముఖమత్తనిశాచరులన్ దునుమిచె వేల్మిడిన్ ॥) మఱియును॥ మ॥ బలభీమార్జునముఖ్యచాపధరరూపవ్యాజతంత్రగ్రాహులన్ |ఖలులన్ మత్తధరాతలేశ్వరుల సంగ్రామమెక పారీణవో|గ్బల కేళిం దునుమాడి సర్వధరణీభారంబు మాయించి సా|ధుల రక్షించిన యట్టి కృష్ణుని ననంతుం గొల్తు నెల్లప్పుడున్ ॥) వ॥ అట్టి లోకోత్కృష్టుండైన కృష్ణుని యవతారమాహాత్మ్యంబెఱుంగించితి నింక వ్యాసావతారంబు వినుము ॥) చ॥ ప్రతియుగమందు సంకుచితభావులు నల్పతరాయులౌనస|త్వకులు నైన మర్త్యులకగమ్యములై స్వకృతంబులై సుశా|ఖకములు నైన వేదతరుశాఖలు దా విభజించినట్టి స|న్నుతుఁడు పరాశరప్రియతనూజుఁడనన్ హరి బుట్టె వర్ధిలన్ ॥) మఱియు బుద్ధావతారంబు వినుము ॥) మ॥ అతిలోలాత్ములసూనృతోక్తులును వేదాచారసంశీలురు|ద్ధతపాషండమతోపధర్మ్యులు జగత్సంహారులై నట్టియా|దితిసంజాతుల ధర్మవాసనల వర్తింపందదాచారస|ంహతిమాయించి హరించె దానవుల బద్మాక్షుండు బుద్ధాకృతిన్ ॥) మఱియుం గల్క్యవతారంబు వినుము ॥) మ॥ వనజాక్షుస్తవశూన్యులై మటి వషట్స్వాహాస్వధావాక్యశో|భనహీనుల్ గతి నానృతోక్తిపరులై పాషండులై ౨ నవి| ప్రవికాయంబును శూద్రభూపులు గలిన్ భాసిల్లి వంగక్కయై । జననంబందియధర్మ మెల్లనణచున్ స్థాపించు ధర్మంబిలన్ ॥) వ॥ అని మఱియు వితానపురుషుండు నారదునకిట్లనియె మునీంద్రా పుండరీకాక్షుం డంగీకరించు లీలావతారకథావృత్తాంతంబు నేనిప్పు డెఱింగించు వంతవాఁడను న్న హరివరాహాదియవతారంబుల నంగీకరించి తత్ప్రయోజనంబులు దీర్చె మన్వంత

ర్యావతారంబున నంగీకరించిన వియు నంగీకరింపం గలయవియు నై యున్నవి వర్తమానంబున ధన్వంతరి పరశురామావతారం
బులు దాల్చియున్నాఁడు భావికాలంబున శ్రీరామాద్యవతారంబుల నంగీకరింపం గలవాఁడు ఈ మహాత్ముండు సృష్ట్యాది కార్య
భేదంబులకై అనుమానంబుగా నవతారంబు నొందుచు బహుశక్తిధారుండై న భగవంతుండు సర్గంబున దపంబును ఋషిగ
ణంబులును నవప్రజాపతులునై యవతరించి విశ్వోత్పాదనంబు గావించు విష్ణుఁడు ధర్మంబు యజ్ఞంబులు మనువులు ఇంద్రాది
దేవగణంబు ధాత్రీపాలులునై యవతరించి జగంబుల రక్షింపుచుండు అధర్మంబు రుద్రుండు మహోరగంబులు రాక్షసానీ
కంబులునై ప్రళయంబు నొందించు నిత్తెఱంగున పరమేశ్వరుండు సర్వాత్మకుండునై న హరి విశ్వోత్పత్తిస్థితిలయ హేతుభూ
తుండై విలసించు సకలధరణీ రేణువులైన గణుతింపవచ్చునుఁ గాని యమ్మహాత్ముని లీలావతారాద్భుతకర్మంబులు లెక్క వెట్ట
నెవ్వనికి శక్యంబై యుండదు నీకు సంక్షేపరూపంబున నుపన్యసించితి సవిస్తరంబుగా నెఱింగింప నాకుం దరంబు గాదన్యులం
జెప్ప నేల వినుము ||చ|| అమరఁ ద్రివిక్రమస్ఫురణ నందిన యమ్మహితాత్ము పాదవే| గమున హతంబులైన త్రిజగంబుల కావ
లనున్న సత్యలోకము చలియించిన నంగరుణంగై కొని కాదిధరించు పావపద్మము తుది నున్న యప్రతిహతంబగు శక్తి గణింప శ
క్యమే ||మ|| హరిమాయాబలమే నెఱుంగ నజు శక్యంబే సనందాదిస| త్పురుషవ్రాతము కైన బుద్ధి నితరంబుల్ మాని సేవా
ధి| స్ఫురణం దచ్చరితాసుగాగ గుణపిసూర్తి సహస్రాస్యసుం| డంతట బొల్పగు శేషుఁడున్ నెఱుంగఁడన్నన్ జెప్పఁ దే
రొండొరుల్ ||చ|| ఇతరము మాని తన్ను మది నెంతయు నమ్మి భజించు వారి నా| శ్రితజన సేవితాంఘ్రి సరసీరుహుఁడై న స
రోజనాభుఁడు| చిత్తదయతోడ నిష్కపటచిత్తమునం గరుణించునట్టి వా| రతులఁ దురంతమై తనరు నవ్విభుమాయ దరింతు రె
ప్పుడున్ ||వ|| మఱియును సంసారమగ్నులై దివసంబులు ప్రొద్దుపుచ్చి యంతంబున శునక సృగాల భక్ష్యంబులయిన కాయంబులం
దు మమత్వంబు సేయక భగవదర్పణంబు సేసిన పుణ్యాత్ములు కొందఱు గలరట్టి గింతు వినుము ఏను నీ బ్రహ్మత్వంబున నంజె మ
రాజసంబు విడిచి యమ్మహాత్ముని పాదారవిందంబుల భక్తినిష్ఠుండనై శరణాగతత్వంబు నభజియించు నప్పుడు దెలియుదు
రాజసగుణుండను ఏ దెలియంజాలఁ శాస్త్రంబులు ప్రపంచింప కేవలభక్తిజ్ఞానయోగంబున సేవింతు మాతో యుసనకా
దులగు మీకును భగవంతుండై న రుద్రుండు దైత్యపతియైన ప్రహ్లాదుండు స్వాయంభువమనువు తత్పత్నియగు శతరూప
యు తత్పుత్రులగు ప్రియవ్రతోత్తానపాదులను వారలు తత్పుత్రికలు ప్రాచీనబర్హియు ఋభువు వేన జనకుండగు వం
గుండు ధ్రువుండు నుగడ వంజాలు నుగు వెండియు ||సీ|| గాధిగయాసుని ఖట్వాంగ దిలీప మాంధాతలు భీష్మ యయాతి సగర ర
ఘు ముచుకుందై శరంతి దేవోద్ధవ సారస్వతోదంక భూరిషేణ | శ్రుతదేవ మారుతి శతధన్వ పిప్పలబలి విభీషణ [illegible] విపార్థమ
రు| అంబరీష పరాశర గాలకన్య సౌభరి దేవల మిథిలేశ్వ రేంద్రద్యుమ్న| ల్లార్ష్టిషేణాదులై న మహాత్ములెల్ల మి| [illegible] విని యచ్యుతు
భక్తిఁ జిత్తములనిలిపి తత్పరాయణ భక్తిమగ్నాంతరంగులై విష్ణుమాయఁ దరింతురుపమల మతులు || ||మ|| అనఘా [illegible] పీరల నేక
నేమిటకిఁ దిర్యగ్జంతుసంతానపక్షినిశాటాటవికాఘజీవనివహస్త్రీశూద్రహూణాదులై | నను నారాయణభ[illegible]క్తియోగమ
హితానందాత్ములై రేని వా| రనయంబున్ దరియింతు రవ్విభునిమాయావైభవాంభోనిధిన్ || కావున |క|| శశ్వ[illegible]ప్రశాంతు
నభయుని| విశ్వాత్ముని బ్రబోధమాత్రు విభు సంశుద్ధున్| శాశ్వతు సదసత్పూరుషు| నీశ్వరుఁ జిత్తమున నిలుపు మేర్పడ మునీం
ద్రా || ||వ|| అట్టైన నప్పరమాత్ముల నవద్యశీలుర నవిద్య లజ్జావనతవదనయై సొంపం జాలక వైముఖ్యంబున దవ్వుదవ్వులం
దలంగిపోవు మఱియు || ||చ|| హరిఁ బరమాత్ము నచ్యుతు ననంతునిఁ జిత్తములోఁ దలంచి సు| స్థిరతపశ్శోకసౌఖ్యముల జెందిన ధీని
ధులన్ యకృత్యముల్| మఱచియుఁ జేయ రెల్లరుఁ దలంచిన నట్టి దయాను రేంద్రుఁడుం| బరువడి నుయ్యి త్రవ్వఁడుని పావకు నిత్రు
ము మాను కై వడిన్ || ||ఉ|| సర్వఫలప్రదాతయును శర్వశరణ్యుఁడు సర్వశక్తుఁడున్| సర్వజగత్ప్రసక్తుఁడును సర్వగతుండ
గు చక్రపాణియు| సర్వశరీరులున్ విగమసంగతిఁ జెందిన విశీర్యమాణులై| పర్వనభోనభంబుగ తత్ర బ్రహ్మ ముదాఁ జెడ సండ
నెప్పుడున్ || ||ఉ|| కారణ కార్య హేతువగు కంజదళాక్షుని కంటె నన్యులే| వ్వారును లేరు తండ్రి భగవంతుఁడనంతుఁడు విశ్వభా
వనుఁ| డారసి నమస్కావ ఖిలు దాత్తగుణిం గొనియాడ సుండి నన్| జేరవు చిత్తముల్ ప్రకృతిఁ జెందని నిర్గుణమైన బ్రహ్మ
మున్ || ||మా|| నిర్మలమార్గ ప్రతిపాదకప్రకటమై నిర్వాణసంధాయిగా| భగవంతుం డురవిప భాగవత కల్పక్ష్మాజమై శాస్త్ర
రాజికరిష్ఠంబగు నీపురాణకథ సంక్షేపంబుగాఁ జెప్పితిన్ |జగతీన్ నీవు రచించు దీని సవివిసారంబుగాఁ బుత్రకా|| ||చ|| పురుష
భవంబు నొందుటయుఁ బూర్వపుజన్మములందు నందుభూ| సురకులమందు బుట్టుటలు పోద్యములిల్లగు టన్ని సుద్యూల| స్థిరవ

గు కార్యమర్త్యశైలచేతనశిక్షకవిష్ణుసేవనా। పరతఁ దనర్చు నిత్యమగు భవ్యపథంబును నొందుటొప్పదే॥) మ॥ ఉపవాసవ్రత
శౌచశీలమఖసంఖ్యోపాసనాగ్నిక్రియా। జపదానాధ్యయనాదికర్మముల మోక్షప్రాప్తి సేకూరద। చ్చపుభక్తిన్ హరిఁ
బుండరీకనయనున్ సర్వాత్మకున్ శౌరిన్ రమాధిపుఁ బాపఘ్నుఁ బరేశు నచ్యుతుని నర్థింగొల్వలేకుండినన్॥) క॥ వనజాక్షుమ
హిమ నిత్యము। వినుతింపుచు నెమ్ములు వొగడ వినుచున్ మదిలో। నను మోదింపుచు నుండెడి। జనములు దన్మాయ వశత జనరు న
రేంద్రా॥

శ్రీ పరీక్షిన్మహారాజునకు శుకయోగి ప్రపంచోద్భవాదిప్రశ్నలను దెలుపుట.

క॥ అని వాణీశుఁడు నారద। మునివరునకుఁ జెప్పినట్టి ముఖ్యకథాసూ। చనమతిభక్తిం బరీక్షి। జ్జనపాలునితోడ యోగిచంద్రుం
డు సెప్పెన్॥) సీ॥ వినుము శుకయోగికి మనుజేశుఁడిట్లను మునినాథ దేవదర్శనము గలుగు। నారదమునికిఁ బంకేరుహభవుఁ డె
ఱుంగించిన తెఱంగు సత్కృపవలెన్। గణుతింప సత్త్వాదిగుణశూన్యుఁడగు హరిగమలాక్షు లోకమంగళములయిన। కథలు
నాకెఱుంగింపఁ గైకొని సంగమైన నాహృదయాబ్జమందుఁ గృష్ణు। భవ్యచరితుని నాద్యంతభావశూన్యుఁ। జిన్మయాకారున
నఘు లక్ష్మీసమేతు। నిలిపి యస్థిరవిభవంబు నిఖిలహేయ। భాజనంబైన యీకళేబరము విడుతు॥) వ॥ అదియునుంగాక యెవ్వఁ
డు శ్రద్ధాభక్తియుక్తుండై కృష్ణగుణకీర్తనంబులు వినుచుం బలుకుచుండునట్టి వాని హృదయపద్మంబునందుఁ గర్ణరంధ్రమా
ర్గంబునం బ్రవేశించి కృష్ణుండు విశ్రమించి సలిలగతంబైన కలుషంబును శరత్కాలంబు నివారించు చందంబున నాత్మగతంబైన
మాలిన్యంబు నపకర్షించు గావున॥) మ॥ భరితోదగ్రనిదాఘతప్తుఁడగు నప్పాంథుండరణ్యాదిసం। చరణక్లేశసముద్భవంబగు పి
పాసం జెందియాత్మీయమం। దిరముం జేరి గతశ్రముండగుచు నెందేనిం జనన్ లేని భం। గి రమాధీశుపదారవిందయుగసంగీభూ
తుఁడై మాను వే॥) వ॥ అదియునుంగాక సకలభూతసంసర్గశూన్యంబయిన యాత్మకు భూతసంగమంబే ప్రకారంబు గలిగెన
ది నిర్నిమిత్తంబునం జేసియో కర్మంబునం జేసియో యాక్రమంబు నాకెఱింగింపుము॥) సీ॥ ఎవ్వని నాభియం దెల్లలోకాంగ
సంస్థానకారణపంకజంబు వొడమె। నందుదయించి సర్వావయవస్ఫూర్తిదనరారునట్టి పితామహుండు। గణగి యెవ్వనియ
నుగ్రహమున నిఖిలభూతముల సృజించె నుతకాంతతోడ। నట్టి విధాతయే యనవున సర్వేశురూపంబు గనుఁగొనేరుచిరభంగి।
నా పరంజ్యోతియైన పద్మాక్షునకును। నళినజునకుఁ బ్రతీకవిన్యాసభావ। గతులవలనను భేదంబు గలదె చెపుము। యతిదయా
సాంద్ర యోగికులాబ్ధిచంద్ర॥) వ॥ మరియును భూతేశ్వరుండయిన సర్వేశ్వరుం డుత్పత్తిస్థితిలయకారణంబయిన తనమా
యను విడిచి మాయానియామకుండై యేయే ప్రదేశంబుల శయనంబు సేసె నదియునుంగాక పురుషావయవంబులచేఁ బూ
ర్వకాలంబున లోకపాలసమేతంబులైన లోకంబులు గల్పితంబులయ్యెననియు లోకంబులు పురుషావయవంబులనియుం జె
ప్పంబడియె నదియునుంగాక మహాకల్పంబులును నవాంతరకల్పంబులును భూతభవిష్యద్వర్తమానకాలంబులు స్థూలదేహా
భిమానులై జనియించిన దేవపితృమనుష్యాదులకుం గలుగు నాయుఃప్రమాణంబు మహత్సూక్ష్మకాలానువర్తనంబు నేయే
కర్మంబులం జేసి జీవులేయే లోకంబుల నొందుదురు మరియు నేయే కర్మంబులం జేసి దేహాదికర్మశరీరంబులం బ్రాపింతురట్టి
కర్మమార్గప్రకారంబు సత్త్వాదిగుణంబుల పరిణామంబులగు దేవాదిరూపంబులం గోరు జీవులకు నేయే కర్మసముదాయంబె
ట్టు సేయందగు నెవ్వనికి నర్పింపందగు నవి యెవ్వనిచేతఁ గ్రహింపంబడు భూపాతాళకకుబ్వ్యోమగ్రహనక్షత్రపర్వతం
బులు సరిత్సముద్రద్వీపంబులు నేప్రకారంబున సంభవించె నాయాస్థానంబులం గలవారి సంభవంబు లెట్టివి బాహ్యాభ్యం
తరంబులం గలుగు బ్రహ్మాండప్రమాణంబెంత మహాత్ముల చరిత్రంబు లెట్టివి వర్ణాశ్రమవినిశ్చయంబులును నుగతంబులై యా
శ్చర్యావహంబులగు హరియవతారచరిత్రంబులు యుగంబులు యుగప్రమాణంబులు ప్రతియుగమందును మనుష్యులకే
యే ధర్మంబు లాచరణీయంబులు మనుష్యకర్తవ్యంబులగు సాధారణధర్మంబులు విశేషధర్మంబులు జాతివిశేషధర్మంబులు రా
జర్షిధర్మంబులు ఆపత్కాలజీవనసాధనభూతంబులగు ధర్మంబులు మహదాదితత్త్వంబుల సంఖ్యయు సంఖ్యాలక్షణంబు నాత
త్త్వంబునకు హేతుభూతలక్షణంబు భగవత్సమారాధనవిధంబు నష్టాంగయోగక్రమంబు యోగీశ్వరుల యణిమాద్యైశ్వ
ర్యప్రకారంబు వారల యర్చిరాదిగతులు లింగశరీరవిలయంబు ఋగ్యజుస్సామవేదంబులును నుపవేదంబులైన యాయుర్వే
దాదులు ధర్మశాస్త్రంబులు నితిహాసపురాణంబుల సంభవంబు సర్వభూతంబుల యవాంతరప్రళయంబు స్థితి మహాప్రళయం
బులు నిష్టాపూర్తంబులను యాగాదివైదికకర్మజాలంబును వాపీకూపతటాక దేవాలయాది నిర్మాణంబులన్నదానంబా
రామప్రతిష్ఠ మొదలగు స్మార్తకర్మంబులు కామ్యంబులయిన యగ్నిహోత్రంబుల యనుష్ఠానప్రకారంబు జీవసృష్టియు

ధర్మార్థకామంబులనియెడు త్రివర్గాచరణప్రకారంబును గినోపాధిక పాషండసంభవంబును జీవాత్మ బంధమోక్ష ప్రకారంబు స్వరూపావస్థానవిధంబు సర్వస్వతంత్రుండైన యీశ్వరుండాత్మమాయం జేసి సర్వకర్మసాక్షియై క్రీడించుటయు నాయుమాయ నెడంబాసి యుదాసీనగతి విభుండై క్రీడించు తెఱంగును మొదలుగు సమస్తము గ్రమంబున నాపన్నుండనయిన నాకు నెఱింగింపుము బ్రాహ్మణశాపంబునం జేసి శోకవ్యాకులితచిత్తుండనై యనశనవ్రతుండనై నీవు వినునట్లయ్యెం గసందేహింప వలవదు త్వదీయ ముఖారవింద వినిస్సృత నారాయణకథామృతపానము గోరినయున నాకు నింద్రియంబులు వశంబులై యుండును అదిగావున నేనడిగిన ప్రశ్నంబులకు నుత్తరంబులు సవిస్తరంబుగా నానతిచ్చి కృతార్థునిం జేయం బరమేష్ఠితుల్యుండవగు నీవు పూర్వసంప్రదాయానుబోధంబున నర్హుండవగుదువని విష్ణురాతుండయిన పరీక్షిన్నరేంద్రుండు బ్రహ్మరాతుండయిన శుకయోగి నడిగిన నతండు బ్రహ్మనారదసంవాదంబు నేకసంప్రదాయానుగతంబు గతాగతక ప్రకారంబునై తొల్లి సర్వేశ్వరుండు బ్రహ్మకల్పంబున బ్రహ్మకుపదేశించిన భాగవతపురాణంబు వేదతుల్యంబని యెఱింగింతు వినుమని చెప్పెనని సూతుండు శౌనకాదిమునులకుం జెప్పినట్లు శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకిట్లనియె॥ సీ॥ భూపాలకోత్తమ సూతహితుండు సుజ్ఞానస్వరూపకుండైనయట్టి। ప్రాణికి దేహసంబంధ మెట్లగునన్న నుహి నెప్పనీశ్వరమాయ లేక। కలుగదు నిద్ర వ్రొంగకలలోనం దోంచిన దేహబంధంబుల తెఱగువలెను। హరియోగమాయామహత్వంబునం బాంచభౌతిక దేహసంబంధుడగుచు నట్టిమాయాగుణంబుల నాత్మలోన। బాల్యకౌమారయౌవన భావములను। నరసుపర్వాదిమూర్తులం బొరసి యేన। నాయది యనుసంసారమాయం దగిలి॥ వ॥ వర్తింపుచిట్లున్న జీవునికి భగవద్భక్తియోగంబున ముక్తి సంభవించుటయెట్లన్న నెప్పుడేని జీవుండు ప్రకృతిపురుషాతీతంబయిన బ్రహ్మస్వరూపంబునందు మహితధ్యాననిష్ఠుండగు నప్పుడు విగతమోహుండై యహంకారమమకారాత్మకంబయిన సంసరణంబు దొరంగి ముక్తుండై యుండు మఱియు జీవేశ్వరులకు దేహసంబంధంబులు గానంబడుచుండు నట్టి దేహధారియైన భగవంతునందు భక్తిం జేసి జీవునకు ముక్తి యే తెఱంగున గలుగునని యడిగితివి జీవుండవిద్యామోహంబుం జేసి కర్మానుగతంబయిన మిథ్యారూపదేహసంబంధుండు భగవంతుండు నిజయోగమాయామహిమం జేసి స్వేచ్ఛాపరికల్పితదివ్యలీలావిగ్రహుండు గావున భగవంతుండు మాయాశ్వరుండు సభజనంబు ముక్తిసాధనంబని చతుర్ముఖునకుం దదీయ నిష్కపటతపశ్చర్యావిశేషంబున నిజజ్ఞానానందఘనంబయిన స్వరూపంబు చూపుచు నానతిచ్చె నది గావున జీవునికి భగవద్భక్తి మోక్షప్రదాయకంబగు నిర్మలలోకైక యితిహాసంబు గలదెఱింగింతు నాకర్ణింపుము దాన భవదీయసంశయనివృత్తి యయ్యెడునని శుకయోగీంద్రుండు రాజేంద్రునకిట్లనియె। ....

శ్రీమన్నారాయణుండు బ్రహ్మతపంబునకు మెచ్చి వరములొసంగుట

సీ॥ హరిపాదభక్తిరహస్యోపదిష్టయు నఖిలదేవతలకు నధివిభుండు। నైన ధాత కల్పాదియందు నిజాశ్రయాబ్జమునకధిష్ఠానమరయ। నర్థింజిజలములన న్వేషణము సేసి నళినంబు మొదలు గానంగ లేక। విసివి క్రమ్మఱ నుతద్బిసగృహాసనుండై సృష్టి నిర్మాణేచ్ఛం జిత్తమందు। జాలనూహించి తత్త్వవిజ్ఞానహీను। సరణిమునమునం దోంపక జడుపడుచు। లోకజాలంబు పుట్టింప లేక మోహితాత్ముండై చింతనొందుచున్న యవ్వసరమున॥ వ॥ జలమధ్యంబున నుండియు తక్షరసమామ్నాయంబున స్పర్శంబులందు షోడశాక్షరంబు మఱియు నేకవింశాక్షరంబునైన నీయక్షరద్వయంబువలన నగు తపః మునిజనధనంబయిన తప యనుశబ్దంబు రెండుమారులుచ్చరింపంబడి వినంబడిన నట్టి శబ్దంబు వనికి వపురుషుని వీక్షింపం గోరి నలుదిక్కులకుం జని వెదకి యెందును గానక మరలి నిజస్థానంబయిన పద్మంబునందాసీనుండై యొక్కించుక చింతించి యట్టి శబ్దంబు తన్ను తపంబు సేయుమని నియమించుటగాం దలంచి ప్రాణాయామపరాయణుండై జ్ఞానేంద్రియకర్మేంద్రియంబులం జయించి యేకాగ్రచిత్తుండై సకలలోకసంతాపహేతువైన తపంబు వేయిదివ్యవత్సరంబులు గావింప నీశ్వరుండు ప్రసన్నుండై పొడసూపిన నాకమల సంభవుండు దక్షిణంబు రాజసతామసమిశ్ర సత్వగుణాతీతంబు సుద్ధసత్వగుణావాసంబు నకాలవిక్రమంబు సర్వలోకోన్నతంబు సకలసురగణస్తుత్యంబు లోభమోహభయవిరహితంబు నపునరావృత్తిమార్గంబు ననంత తేజోవిరాజితంబు నైన వైకుంఠపురంబు పొడగని యందు॥ సీ॥ సూర్యచంద్రానలస్ఫురణలం జొరనీక నిజదీధితిస్ఫూర్తి నివ్వటిల్లు। దివ్యమణిప్రభాదీపితసౌధవిమానగోపురహర్మ్యమంటపములు। ప్రసవగుచ్ఛస్వచ్ఛభరిత కామితఫలసంతానపాదపసముదయములు। గాంచనదండసంగతమారుతోద్ధూతతరళవిచిత్ర కేతనచయములు। వికచకైరవవరదరవిందగతమ

రంగదరసపానమోదితేందిందిరప్రభూతమంజులనినదప్రబుద్ధరాజహంసశోభితవరకమలాకరముల॥ సీ॥ వలనొప్పఁగా
నర్ధవంశేశవాత్సరంబునఁ బల్కు రాజకీరావళియును। సుహితసర్వంవిష్ణుమయ యజకర్త్తనిచవివేదశాస్త్రకాసముదయం
బు। నేపారఁగ జితంతేపుండరీకాక్షయనిలీలఁ బాడుపికావళియును। లలిమీరఁగామంగళ మధుసూదనయనఁబల్కుకేకి
లానారతంబు। తవిలి శ్రీమద్వ్యక్తవ్యక్తధాత్యాటికబ్బ।కలితముగ మేల్కొనుమధుపనికాయములును। గలిగియఖిలైకది
వ్యమంగళవిలాసమహిమఁ జెన్నొందు వైకుంఠమందిరంబు॥ వ॥ మఱియుం బరమోదధరావళివిభాసితనభోభాగంబునుం బోలెవె
లుంగుచున్నయద్దివ్యధామంబునందు॥ సీ॥ సలిలతేందీవరశ్యామాయమానోజ్జ్వలాంగులునవ్యపీతాంబరులును ధవళా
రవిందసుందరపత్త్రనేత్రులు సుకుమారతనులు భాసురవినూత్న।రత్నవిభూషణగ్రైవేయకంకణహారకేయూరమంజీరధ
రులు।నిత్యయౌవనులు విశ్వమలచరితులు శోభిష్ణులును హరిరూపధరులు। నగుసునందముకుందనందనప్రముఖుఁడు। ప్రబలు
డును మొదలుగు నిజపార్శ్వచరులు। మఱియు వైడూర్యవిద్రుమామలమృణాళ।తుల్యగాత్రులు యజనుభక్తితో భజింప) సీ॥
స్ఫాలితానల్పకల్మషవ్రజామరనదీజనకకోమలపదాబ్జములవాని। నఖిలసంపత్ప్రదానాసాంగలక్ష్మీవిలాసితవక్షస్స్థలంబు
వానిఁ।బద్మమిత్రామిత్ర భాసురలోచనునళినసుందరవదనంబువాని। భువననిర్మాణనైపుణభవ్యనిజజన్మకారణనాభిపం
కజమువాని। హిహితాహితశయనవాహనమువాని। సేవితామరతాపసశ్రేణివాని। నఖిలలోకంబులకునుకుఁడయి
నవాని। గాంచెఁ బరమేష్ఠిగన్నులకలువుదీర॥) క॥ కమనీయరూపరేఖా।రమణీయశ్రీజాఁ దొప్పు రమణీమణియు।కర్పమలా
లయదనవ్యముకర।కమలంబుల విభునిపాదకమలముల్ ఒత్తన్॥ వెడియు॥) శా॥ శ్రీకాంతాతిలకంబు రత్నరుచిరాజిప్రేం
ఖితస్వర్ణడోలాకేళినివ్వలసింపఁ దత్కుచభరాలంకృతస్రగామోదలో। భాక్షీణప్రచరన్మధువ్రతమనోజ్ఞాలోలనాదంబుల
స్తోకానుస్వరలీలనొప్పఁగనిజేశు న్వేడ్కతోఁ బాడఁగన్॥) వ॥ అట్టినిత్యవిభూతియందు॥) మ॥ సతతజ్ఞానరమాయశోబలమ
హైశ్వర్యాదియుక్తుం జగ। త్పతియజ్ఞేశుననంతునచ్యుతునకళస్వంకేశుమహోత్కుష్ఠశ్రీయుతు నాద్యంతవికారదూరుఁగరు
ణాసాంద్రోదధిం సాత్త్వతాం। పతిన్ విష్ణుసహిష్ణు జిష్ణుగుణవిభ్రాజిష్ణురోచిష్ణునిన్॥) మ॥ దరహాసాననకృతప్రభాసితాస్యునిజభ
క్త్రాణపారాయణుం। దరుణాంభోరుహపత్త్రలోచనుఁ బీతాచ్ఛాదనున్ లోకనుం। దరునుంజీరకిరీటకుండలముఖో
ద్యద్భూషణు యోగీశ్వరే। శ్వరులక్ష్మీయుతవక్షుఁ జిన్మయుఁ గరుణాసాంద్రున్ జగత్స్వామినిన్॥ వ॥ మఱియు ననర్ఘరత్నమ
యసింహాసనాసీనుండును సునందనందకుముదాది సేవితుండును ప్రకృతిపురుష మహదహంకారంబులను చతుశ్శక్తులు గర్మేం
ద్రియజ్ఞానేంద్రియమనోమహాభూతంబులను షోడశశక్తులు పంచతన్మాత్రంబులును పరివేష్టింపఁగొట్యర్క ప్రభా
భాసితుండునై స్వేతరాలభ్యస్వాభావికసమసైశ్వర్యాతిశయుండునై సస్వరూపంబునం గ్రీడించుచు సర్వేశ్వరుండయిన
పరమపురుషుం బుండరీకాక్షు నారాయణుం జూచి సాంద్రానందకందళితహృదయారవిందుండు రోమాంచకంచుకితశరీ
రుండు నానందబాష్పధారాసక్తకపోలుండగుచు॥) క॥ వరపరమహంసగమ్యా। స్ఫురణఁ దనరారుపరమపురుషునిపదపం।
కరుహమ్ములకును జుఁడుచతు। శ్శిరములు సోకంగ నతులు సేసె హరియున్॥) చ॥ ప్రియుఁడగు బొడ్డుతమ్మితొలుబిడ్డఁడు వేలు
పుప్పెద్దభూతసం। చయములఁ జేయుకర్తనిజశాసనపాత్రుఁడు ధాత మ్రొక్కినన్। దయదళుకొత్తఁ బల్కె భ్రమదస్మిత
చారుముఖారవిందుఁడై। నయమునఁ బాణిపంకజమునన్ హరియాతని దేహమంటుచున్॥ ఇట్లనియె॥) గీ॥ కపట మునులకెం
త కాలంబునకునైన। సంతసింప నేను జలజగర్భ। చిరతపస్సమాధిఁ జెందిపసక్చిచ్చ। మెలఁగు నన్నుఁ బరిణమింతుగాని॥) గీ॥ భ
ద్రమగుఁగాక నీకు నోపద్మగర్భ। వరమునిపుడిత్తు నెఱుఁగింపు వాంఛితంబు। దేవ దేవుఁడనగు నస్మదీయపాద।దర్శనంబవధి
విపత్తివశలకనఘ॥) చ॥ సరసిజగర్భ నీయెడఁ బ్రసన్నత నొందిమదీయలోకమే। నిరువుగఁ జూపుటెల్లను నహేతుకభూరిద
యాకటాక్షవి।స్ఫురణము గాని నీ తగుతపోవిభవంబునఁ గాదు నీతప।శ్చరణము నామవాక్యములసంగతిఁ గాదె సరోజసంభ
వా॥) క॥ తపమునఁగనా మహృదయము। తపమున నను రూపమనఘ ధర్మము దపమా। తపమునని నేజనవస్థిత్యుపసంహరణము
లొనర్చుచుండుదుఁ దనయా॥) క॥ కావున హృత్కీతపమే। విధమున మూలధనము నిది నీ యది రా।జీవభవయోఁగితపమ్ములు।
కావించుఁ విరతమోహాగ్రస్యుడవింక॥) క॥ అని యానతిచ్చి కమలజ।యెనయఁగ భవదీయమానసేప్సితమేమై।నను నిత్తు వే
డుమనినను।వనరుహసంభవుఁడు వికచవదనుండగుచున్॥) చ॥ హరివచనంబులాత్మకుఁ బ్రియంబొనరింపఁ బయోజగర్భుఁ
డో। పరమపదేశ యోగిజనభావనయోగనిఖిలోర్వియందునీ।వరయనియట్టియర్థమొకటైనను గల్గునె యైన నామదిన్। బర

సిన కోరిక దేవ వినుపింతు దయాగుణ జితనగింప వే॥ (వ॥ దేవా సర్వభూతాంతర్యామివై భగవంతుండవై నీకు నమస్కా
రించి మదీయవాంఛితంబు విన్నపించెద నవధరింపు మవ్యక్తరూపంబులై వెలుంగు భవదీయ స్థూలసూక్ష్మరూపంబులు నానా
శక్త్యుపబృంహితంబులయిన బ్రహ్మాదిరూపంబుల నీయంతనీ వే ధరియించి జగముల సృష్టిస్థితిలయంబులం దంతుకీటంబు నుం
బోలె గావింపుచు నమోఘసంకల్పుండవై లీలావిభూతిం గ్రీడించు మహిమంబు దెలియునట్టి విజ్ఞానంబు గృప సేయుము భ
వదీయ శాసనంబున జగన్నిర్మాణంబు గావించునపుడు బ్రహ్మాభిమానంబునం జేసి యవశ్యంబును మహదహంకారంబులు నా
మదిం బొడముం గావున దత్పరిహారార్థంబు వేడెద నన్నుం గృపాదృష్టి విలోకించి దయసేయుము నావిన్నవించిన నాలించి పుం
డరీకాక్షుండు తన కిట్లనియె॥ (క॥ వారిజభవ శాస్త్రార్థవి । చారజ్ఞానమును భక్తి సమధికసాంఖ్యా । గారముల నుసీముం దను
దారత నీమనమునందు ధరియింపనగున్॥ (సీ॥ పరికింప మత్స్వరూపస్వభావములును మహిమావతారకర్మములు దెలియు
తత్వవిజ్ఞానంబు దలకొని మత్ప్రసాదమునం గల్గెడి నీకుం గమలగర్భ । సృష్టిపూర్వమునం జర్చింప నే నొక్క రుండ గలిగియుండు
మహితకర్మినగుచు సమధిక స్థూలసూక్ష్మస్వరూపములు దత్కారణప్రకృతియుం దగమదంశ । మందు లీనమైన నద్వితీ
యుండనై । యుందు నాకు నన్యమొకటి లేదు । సృష్టికాలమందు సృష్టినాశంబున । జగము మత్స్వరూపము సనువత్స)క॥ ఉర
యగం గల్ప ప్రళయాంతరమున నాద్యంతవిరహితక్రియతో డ్గ । బరిపూర్ణ నిత్యమహిమం । బరమాత్ముండనై సరోజభవ
యేనుందున్॥ (వ॥ అదియునుం గాక నీవు నన్నడిగిన యీ జగన్నిర్మాణమాయా ప్రకారం బెఱుంగింతు లేని యర్థంబు శుక్తిరజ
తభ్రాంతిని యేమిటి మహిమం దోంచి క్రమ్మఱ నోంచక మానునిది యె నామాయావిశేషంబని యెఱుంగుము ఇదియునుం గాక
లేని యర్థంబు దృశ్యంబగుటకుం గలయర్థంబు దర్శన గోచరంబు గాకుండుటకును ద్విచంద్రాదికంబును తమఃప్రభాసంబు
సు దృష్టాంతంబులుగాం దెలియుము ఏప్రకారంబున నేమి మహాభూతంబులు భౌతికంబులయిన ఘటపటాదులందుం బ్రవే
శించియుండు నాప్రకారంబున నేను నీ నూత భౌతికంబులయి - సర్వకార్యంబులందు సత్వాదిరూపంబులం బ్రవేశించియుంచు
దు భౌతికంబులు భూతంబులయందుం గారణావస్థం బొందు చందంబున భూతభౌతికంబులు గారణావస్థం బొందిన నాయం
దు నభివ్యక్తంబులై యుండవు సర్వదేశంబులయందు సర్వకాలంబులయందు నేదిబోధితంబై యుండు నట్టి నయ్యపర బ్రహ్మ
స్వరూపంబు తత్వం బెఱుంగ నిచ్ఛయించిన మిముబోటి వారలకు నీ చెప్పినది మదీయ తత్వాత్మకంబయిన యర్థం బని యెఱుంగు
దరీయర్థంబు తత్కృష్టంబయిన యది యేకాగ్రచిత్తుండవై యాకర్ణించి భవదీయచిత్తంబున ధరియించిన నీకు సర్గాదికర్మం
బులందు మోహంబు చెందకుండెడి నని భగవంతుండయిన పరమేశ్వరుండు చతుర్ముఖున కాజ్ఞాపించి నిజలోకంబుతో నంత
ర్ధానంబు నొందె నని చెప్పి శుకుండు వెండియు నిట్లనియె॥ (సీ॥ అవనీశ బ్రహ్మ యిట్లంతర్హితుండయిన పుండరీకాక్షుని బుద్ధిని నిల్పి
యానందమును బొంది యంజలి గావించి తత్పరిగ్రహమునం దన మదిబుద్ధిం । గైకొని పూర్వప్రకారంబున ను సమస్త ప్రపంచం
బెల్లం దగ సృజించి । మరి యొకనాడు ధర్మప్రవర్తకుండౌచు నఖిల ప్రజాపతియైన కమలగర్భుండాత్మహితార్థ [illegible] కాక స క
ల భువనహితబుద్ధి నున్నత స్ఫురణ మెఱసి । మానితంబైన యమ నియమముల రెంటి । నాచరించెను సమ్మోదితాత్ముండగుచు॥)
వ॥ అయ్యవసరంబున॥ (క॥ అనఘ నాసననందను । లయిన సనందాది మునులకగ్రేసరుండున్ । మానుగం బ్రియతనూభవుండగు । నా
నారదుండేగు దెంచె నబ్జజుకడకున్॥ (క॥ చనుదెంచి తండ్రికిం బ్రియ । మొనరంగ శుశ్రూషణంబు లొగిం జేసిన చో । దనదెసం
బ్రసన్నుండగుటయుం । గని భగవన్మాయ దెలియంగా నుత్సుకుండై॥ (సీ॥ అవనీశ నీవు నన్నడిగినపగిది నతండు పద్మజు నడుగం బి
తామహుండు । భగవంతుండాశ్రిత పారిజాతము హరి కృపతో దనకెఱుంగించినట్టి । లోకమంగళ చతుశ్శ్లోకరూపంబును ద
శలక్షణంబులం దనరు భాగ । వతము నారదునకు నర్థిం జెప్పె నాతండు చారుసరస్వతీ తీరమునను । హరిపదధ్యానపారీణుండా
త్మవేది । ప్రకట తేజస్వియగు బాదరాయణునకు । గోరి యెఱింగించె నమ్మహాపురుషుండు వేడ్కనెలమి । నాకు నెఱింగించె నెఱిం
గింతు నీకు నేను॥ (వ॥ అదియునుం గాక యిప్పుడు విరాట్పురుషుని వలన నీజగంబు లేవిధంబున జనియించె నని యడిగిన మొదలైన కొన్ని
ప్రశ్నలు నన్నడిగితివి యేను నన్నింటికి నుత్తరంబగునట్లుగా నమ్మహాభాగవతంబు పన్యసించెద నాకర్ణింపుము మహాపురా
ణంబు చతుశ్శ్లోకరూపంబును దశలక్షణంబుల సంకుచిత మార్గంబుల నొప్పు నందు దశలక్షణంబు లెయ్యవి యనిన సర్గంబు విసర్గం
బు స్థానంబు పోషణంబు ఊతులు మన్వంతరంబు ఈశానుచరితంబు నిరోధంబు ముక్తియు నాశ్రయంబున నంబది తెఱంగు
లయ్యె దశమ విశుద్ధ్యర్థంబున కుం దక్కిన తొమ్మిది లక్షణంబులు సెప్పంబడు నవి యెట్టి వనిన॥ (గీ॥ మహదహంకారపంచత

న్నాత్మ గగనపవనశిఖితోయభూభూతపంచకేంద్రి | యప్రపంచంబు భగవంతుని వలనఁ గనుట। సర్గమందురు దీనినిఁ జనవరే ణ్య॥)క॥ సరసిజగర్భుండు విరాట్పురుషుని వలనఁ జనించి భూరితరచరా | చరభూతసృష్టిఁ జేయుటఁ | బరువడి విసర్గమండ్రు భరతకులేశా॥)క॥ లోకద్రోహినరేంద్రా | నీకముఁ బరిమార్చి జగము నెఱి నిల్పిన యా | వైకుంఠనాథు కృతవిజ। యాకల్పము స్థాన మయ్యె నవనీనాథా॥)క॥ హరిసర్వేశుఁ డనంతుఁడు | నిరుపమశుభమూర్తి చేయు నిజభక్తజనో | ద్ధరణము పోషణమనఁబడు నీ | వరయూతులనంగఁ గర్మవాసనల రయన్॥)గీ॥ జలజనాభదయాకటాక్షప్రసాద | లబ్ధనిఖిలైకలోకపాలకవిభూతి | మహిమఁబొందినవారిధర్మములు విస్తరమునఁ బలుకుట మన్వంతరములు భూప॥)క॥ వనజోదరు నవతారక | థనముఁ దదీయానువృత్తిఁ దచ్చారిత్రం | బును విస్తరించి పలుకఁ | జను నవి యీశానుకథలు సౌజన్యనిధీ॥)సీ॥ వసుమతీనాథ సర్వస్వామియైన గోవిందుండు సచ్చిదానందమూర్తి | సలలితస్వోపాధిశక్తిసమేతుఁడై తన రాజునాత్మీయధామమందు | ఫణిరాజమృదులతల్పంబుపైని సుఖలీలయోగనిద్రారతి నున్నవేళ | నఖిలజీవులు నిజవ్యాపారశూన్యులై యున్నత తేజంబులురులు గొనఁగ | జంగమస్థావరాదిచేష్టలు మెల్ల | విదితముగఁ గట్టువలుకుటయది నిరోధ | మనఁ దగు నవాంతరప్రళయంబనంగఁ | బరగు నిక ముక్తిగతి విను పార్థివేంద్ర॥)సీ॥ జీవుండు భగవత్కృపావశంబునఁ జేసి దేహాద్యభిమానంబులై న్నుపై నేక | జన్మానుచరితదృశ్యములైన యజ్ఞరామరణంబు లాత్మధర్మంబులయిన | ఘనపుణ్యపాపలికాయని రోధ్వదశ్శల నెప్పి పూర్వసంచితములైన | యపహతపాపవ్యవహారాదృషతత్త్వగుణవంతుఁడై తగ భగవచ్ఛరీర | భూతుఁడై పారతంత్ర్యాత్మబుద్ధి నొప్పి | దివ్యమాల్యానులేపనభవ్యగంధ | కలితమంగళదివ్యవిగ్రహవిశిష్టుఁ డగుచు హరిరూప మొందుటే యగు ముక్తి॥)వ॥ మఱియు నుత్పత్తిస్థితిలయంబు లెందు ననుగుణంబు ప్రకాశింపఁబడు నదియాశ్రయంబనంబడు నదియ పరమాత్మబ్రహ్మశబ్దవాచ్యంబు నదియ ప్రత్యక్షానుభవంబు నవిదితంబు సేయు నోయనాత్మకాధ్యాత్మ్యాదివిభాగంబు సెప్పంబడియె నదియెట్లనిన నాత్మ యాధ్యాత్మికాధిదైవికాధిభౌతికంబులం ద్రివిధంబయ్యె నందు నాధ్యాత్మికంబు చక్షురాదిగోళకాంతర్వర్తియై నయొలుగంబడుఁ జక్షురాదికరణాభిమానియై ద్రష్టయైన జీవుండె యాధిదైవికుండనందగుఁ జక్షురాద్యధిష్ఠానాభిమానదేవతయైన సూర్యాదితేజోవిగ్రహుండునగుచు నెవ్వనియందు నీయుభయవిభాగంబు నంగలుగుచుఁ దండెయాధిభౌతికుండవి గాడ్విగ్రహుండునగుంగావున ద్రష్టయు దృగ్దృశ్యంబును నను నీమూటియందు నొకటి లేకున్న నొకటి గానరాదీ త్రితయంబు నెవ్వఁడెఱుంగునతండు సర్వలోకాశ్రయుండై యుండునతండె పరమాత్మయనమ్మహాత్ముండు లీలార్థంబై జగత్సర్జనంబు సేయుతలంపున బ్రహ్మాండంబు నిర్భేదించి తనకు సుఖస్థానంబు నపేక్షించి మొదల శుద్ధంబులగు జలంబుల సృజియించె స్వతఃపరిశుద్ధుండు గావున స్వసృష్టంబు నైకార్ణవాకారంబయిన జలరాశియందు శయనంబు సేయుటం జేసి॥)శ్లోకము॥ ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః। తా యదస్యాయనం పూర్వం తేన నారాయణః స్మృతః॥ అను ప్రమాణము చొప్పున నారాయణశబ్దవాచ్యుండయ్యెఁ గావున నతని ప్రభావంబు వర్ణింపనశక్యంబు పాదానభూతంబైన ద్రవ్యంబు ద్రవ్యంబయిన కర్మంబు గళాకాష్ఠాద్యుపాధిభిన్నంబయిన కాలంబు జ్ఞానాదికంబగు జీవస్వభావంబు భోక్తయగు జీవుండు నెవ్వని యనుగ్రహంబునం జేసి వర్తింపుచుండు నెవ్వని యుపేక్షం జే వర్తింపకుండు నట్టి ప్రభావంబుగల సర్వేశ్వరుండు దానేకమయ్యు ననేకంబు గాఁదలంచి యోగతల్పంబునం బ్రబుద్ధుండై యుండుచుఁ దన స్వసంకల్పంబునం జేసి తన హిరణ్మయంబయిన విగ్రహంబు నధిదైవంబును నధ్యాత్మికంబును నధిభూతంబును సంజ్ఞాయుతంబై త్రివిధంబుగా సృజియించె॥)సీ॥ అట్టి విరాడ్విగ్రహాంతరాకాశంబువలన నోజస్సహోబలములయ్యెఁ | బ్రాణంబు సూక్ష్మరూపక్రియాశక్తిచేఁ జనియించె ముఖ్యాసువనఁగ బరఁగె | వెలువడిచను జీవి వెనుకొని ప్రాణముల్ చనుచుండుఁ బతి జనాథు ననుసరించు | భటులచందంబునఁ బాటిల్లు నాకును భూరితృష్ణయు ముఖమువలనఁ | దాలుజిహ్వాదికంబులు పుట్టె నుండె | నందు నుదయించె జిహ్వయు నందు రసము | లెల్ల నుదయించె జిహ్వచే నెఱుఁగఁబడును | మొనసపలుకను పేక్షించు ముఖమువలన॥)వ॥ మఱియు వాగింద్రియంబు పుట్టె దానికి దేవతయగ్ని నాలెంటివలన భాషణంబు వొడమె నాయగ్నికి మహాజలవ్యాప్తంబగు జగంబున నిరోధంబు గలుగుటం జేసి యాజలంబె ప్రతిబంధకంబయ్యె దోధూయమానంబయిన మహావాయువలన ఘ్రాణంబు పుట్టెం గావున వాయుదేవతాకంబయిన ఘ్రాణేంద్రియంబు గంధగ్రహణసమర్థంబయ్యె నిరాలోకంబగు నాత్మ నాత్మయందుఁ జూడం గోరి తేజంబువలన నాదిత్యదేవతాకంబై రూపగ్రాహకంబయిన యక్షియుగళంబు వుట్టెఁ బుషిగణంబులచేత బోధితుండగుచు భగవంతుండు దిద్దే

వతాకంబును శబ్దగ్రాహకంబు నైన శ్రోత్రేంద్రియంబు పుట్టించె సర్జనంబు సేయు పురుషునివలన మృదుత్వ కాఠిన్యంబు
లు లఘుత్వ గురుత్వంబులును ఉష్ణత్వ శీతలత్వంబులును జేసెడు త్వగింద్రియాధిష్ఠానంబగు చర్మంబు పుట్టె దానివలన రోమం
బులుదయించె వానికి మహీరుహంబు లధిదేవతలయ్యె నందున నధిగత స్పర్శగుణుండగు వాయువు అంతర్బహిః ప్రదేశంబుల నా
వృతుండగు బలవంతంబులు ఇంద్ర దేవతాకంబులు నాదాన సమర్థంబులు నానా కర్మకరణ దక్షంబులు నగు హస్తంబులు న
యించె స్వేచ్ఛా విషయగతి సమర్థుండగు నీశ్వరుని వలన విష్ణుదేవతాకంబులగు పాదంబులుదయించె ప్రజానందామృ
తార్థియగు భగవంతుని వలన ప్రజాపతి దేవతాకంబై స్త్రీసంభోగాది కామ్య సుఖంబులు కార్యంబులుగాఁ గల శిశ్నోప
స్థంబులు దయించె మిత్రుండధి దైవతంబుగాఁ గలిగి భుక్తాన్నాద్య సారాంశ త్యాగోపయోగంబగు పాయువనెడి గుదంబు
దృవించె దాని కృత్యంబు భయముల మోచనంబు దేహంబు నుండి దేహాంతరంబు చేరంగోరి పూర్వ కాయంబు విడుచుటను
సాధనంబగు నాభిద్వారంబు సంభవించె నట్టి నాభి యప్రాణాపాన బంధ సాధనంబనంబడుఁ దద్బంధ విశ్లేషం బె మృత్యువగు న
దియయూర్ధ్వాధో దేహ భేదకంబనియుం జెప్పంబడు నన్నపానాది ధారణార్థంబుగ నాంత్ర కుక్షి నాడీ నిచయంబులుఁ గల్పిం
పంబడియె దానికి నదులు సముద్రంబులు నధిదేవతలయ్యె తుష్టిపుష్టులను నుదర భరణ రస పరిణామంబులు నగిలిగియుండు నా
త్మీయ మాయా చింతనంబొనర్చునపుడు కామసంకల్పాధిష్ఠానంబగు హృదయంబు గలిగె దానివలన మనంబు చంద్రుండు కా
మంబు సంకల్పంబును నయించె నంత మీఁద జగత్సర్జనంబు సేయు విరాడ్విగ్రహంబు వలన సప్తధాతువులును పృథివ్యప్తేజో
మయంబులయిన సప్త ప్రాణంబులును వ్యోమాంబు వాయువుల చే నుత్పన్నంబులై గుణాత్మకంబులైన యింద్రియంబులు
నహంకార ప్రభవంబులైన గుణంబులును సర్వ వికార స్వరూపంబగు మనస్సును విజ్ఞాన రూపిణియగు బుద్ధియును వివిధంబగు వి
వియంతయు పరమేశ్వరుని స్థూల విగ్రహంబునం బుట్టునట్టి యుండు ॥ క ॥ వసుఁబృథివ్యాద్యష్టావరణావృతమై పరగ్గు విరాడ్వైభ
వములఁ బంకరుహభవాండాతీత స్ఫురణం జెలువొందు మనతివిభూతిఁ దలిర్పన్ ॥ ౫ ॥ పోలుపగు సకల విలక్షణములు గలయా
ద్యంతశూన్యమును నిత్యము నై లలిసూక్ష్మమైన మనోవాక్కులకుం దలపోయఁగాన గోచరమగుచున్ ॥ ౬ ॥ అలఘు తేజో
మయంబై నరూపంబిద్ధి నాధ నాచేఁ జెప్పఁబడియె మానిత స్థూల సూక్ష్మ స్వరూపంబుల వలన నొప్పు భగవత్స్వరూ
పమును మాత్మకు నిమాయా బలంబునఁ జేసి దివ్య మునీంద్రులు దెలియలేరు వసుధేశ వాచ్యమై వాచకంబై నామ రూప ము
ల్ క్రియలును గూర్చి దాల్చి యుండునట్టి యీశ్వరుండు నారాయణుండఖిలధృతి జగన్నియంత యైన చిన్మయాత్మకుండు
సృజియించు నీ ప్రజాపతుల ఋషుల పితృతతులనపుడు ॥ మఱియును ॥ సీ ॥ సురసిద్ధ సాధ్య కిన్నర వర చారణ గరుడ గంధర్వ రా
క్షస పిశాచ భూత భేతాళ కింపురుష కూశ్మాండ గుహ్యక ఢాకినీ యక్ష యాతుధాన విద్యాధరాప్సరో విషధర గ్రహమాతృ
గణవృక హరి ఘృష్టి ఖగ మృగాళి భల్లూక రోహిత పశువృక్ష యోనుల వివిధ కర్మంబులు వెలయఁబుట్టి జలస్థల నభో భూతలంబు
ల సంచరించు జంతుచయముల సత్త్వ రజస్తమోగుణములఁ దిర్యక్సురాసుర నరధరాది భావముల భిన్నులగు నరులు పారి వేం
ద్ర ॥ గీ ॥ ఇరవొందఁ ద్రుహిణాత్మకుండయి రమాధీశుండు విశ్వంబును స్థిరతం జేసి హరిస్వరూపుఁడయి రక్షించు సమస్త
ప్రజోత్కర సంహారము సేయునప్పుడు హరాంతర్యామియై యుండు నయ్యా హరియించు నవనుండు మేఘ వ్రాతముల మాయిం
జేయు చందంబునన్ ॥ ౭ ॥ క ॥ ఈపగిదిని విశ్వముసఁ స్థాపించును మనుచు నణచు ధర్మాత్మకుఁడై దీపిత తిర్యఙ్నర సుర రూపంబు
లు దానె తాల్చి రూఢి దలిర్పన్ ॥ ౮ ॥ సీ ॥ హరియందు నాకాశమాకాశమున వాయువనిలంబు వలన హుతాశనుండు హవ్యవాహ
ను నందనంబులు దకంబు వలన వసుంధర గలిగె ధాత్రి వలన బహు ప్రజావళియుద్భవంబయ్యె నింతకు మూలమై యొసగు న
ట్టి నారాయణుండు చిదానంద స్వరూపుండవ్యయుండజుం డనంతుండాఢ్యుండాదిమధ్యాంత శూన్యుండనాది నిధనుండ
తని వల్లను సంభూతమైన యట్టి సృష్టిహేతు ప్రకారమీక్షించి తెలియఁ జాలరెంతటి మునులైన జనవరేణ్య ॥ అదియునుం గాక ॥
మ ॥ ధరణీశోత్తమ భూత సృష్టి నిటు సంస్థాపించి రక్షించు నా హరికి కర్తృత్వము నెల్లఁ దాత్మగతమాయారోపితం జేసి తా నీశ
ద్వ్యుండు నిరంజనుండు పరుఁడు నిష్కించనుండాఢ్యుఁడున్ నిరపేక్షుండు మనీషి కాంక్షుఁడగుచున్ నిత్యత్వముం బొందెడిన్
వ ॥ బ్రహ్మ సంబంధియగు నీ కల్పప్రకారంబ వాంతర కల్పంబుతోడ సంసూచిత ప్రకారంబున నెఱింగించితి నిట్టి బ్రహ్మకల్పం
బున నొప్పు ప్రాకృత వైకృతిక కల్ప ప్రకారంబులు తత్పరిమాణంబులు కాలకల్ప లక్షణంబులు నవాంతర కల్ప మన్వంతరా
భేద విభాగ స్వరూపంబును విస్తారంబుగ ముందు నెఱింగింతు వినుమదియును బద్మకల్పంబనందగు నని భగవంతుండైన శుక

డు పరీక్షిత్తునకుఁ జెప్పెనని సూతుండు మహాత్ములకు నెఱింగించిన॥)క॥ విని శౌనకుండు సూతుం। గనుఁగొని యిట్లనియె సూతక
రుణోపేతా। జననుత గుణసంఘాతా। ఘనపుణ్య సమేత విగత కలుష వ్రాతా॥)వ॥ పరమ భాగవతోత్తముండైన విదురుండు
బంధుమిత్రజాతంబుల విడిచి సకల భువన పావనంబులు గీర్తనీయంబులు నైన తీర్థంబులు ననగణ్యంబులైన పుణ్యక్షేత్రంబు
లును దర్శించి క్రమ్మఱవచ్చి కౌషారవియగు మైత్రేయుం గని యతని వలన నధ్యాత్మబోధంబు వడసె నని వినంబడును దియంత
యు నెఱింగింపు మనిన నతం డిట్లనియె॥)క॥ వినుమిప్పుడు మీ రనన్నడి। గిన తెఱంగున శుకమునీంద్రుఁ గేయు బరీక్షి। జ్జనపతి యడిగి
న నతఁడా। తని కెఱిగించిన విధంబుఁదగ నెఱిఁగింతున్॥ సావధానులై వినుండు॥)ఉ॥ రామ గుణాభిరామ దినరాజకులాంబు
ధిసోమ తోయద। శ్యామ దశానన ప్రబల సైన్య విరామ సురారిగోత్రసు। త్రామ సుబాహు బాహుబలదర్పతమఃపటు తీవ్ర
ధామ నిష్కామ కుభృల్లలామ గరకంఠ సతీనుత నామ రాఘవా॥)క॥ అమరేంద్రసుత విదారణ। కమలాప్తతనూజ రాజ్యకార
ణ భవసం। గమనవినేశ్వర రాజో। త్తమ దైవత సార్వభౌమ దశరథ రామా॥)మాలిని॥ నిరుపమ గుణజాలా నిర్మలానందలో
లా। దురిత ఘనసమీరా దుష్టదైత్య ప్రహారా। శరధి మదవిశోషా చారుసద్భక్తపోషా। సరసిజదళనేత్రా సజ్జన స్తోత్రపాత్రా॥

గద్య॥ ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితా విచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబయిన శ్రీమహాభాగవతంబను పురాణంబునం బరీక్షిత్తుతోడ శుకయోగి భాషించుటయు భాగవతపురాణ వైభవంబును ఖట్వాంగు మోక్ష ప్రకారంబును ధారణాయోగవిషయంబైన మహావిష్ణుని శ్రీపాదాద్యవయవంబుల సర్వలోకంబులున్న తెఱంగును సత్పురుషవృత్తియు మోక్షవ్యతిరిక్త సర్వకామ్యఫలప్రద దేవతా భజన ప్రకారంబును మోక్షప్రదుండు శ్రీహరి యనుటయు హరిభజన విరహితులైన జనులకు హేయతాపాదనంబు రాజ ప్రశ్నంబును యోగి శ్రీహరి స్తోత్రము సేయుటయు వాసుదేవ ప్రసాదంబున నజుండు బ్రహ్మాధిపత్యంబు వడయుటయు శ్రీహరివలన బ్రహ్మరుద్రాది లోక ప్రపంచంబు పుట్టుటయు శ్రీమన్నారాయణ దివ్యలీలావతార పరంపరా వైభవ వృత్తాంత సూచనంబును భాగవత వైభవంబు పరీక్షిత్తు శుకయోగి నడిగిన ప్రపంచాది ప్రశ్నలు నందు శ్రీహరి ప్రధాన కర్త యనియు తద్వృత్తాంతంబు సెప్పుటయు భగవద్భక్తి వైభవంబు బ్రహ్మ తపశ్చరణంబునకుం బ్రసన్నుండై హరి వైకుంఠనగరంబుతోడం బ్రసన్నుండైన స్తోత్రంబు సేసి తత్ప్రసాదంబు వడసి బ్రహ్మ హిమ వినుటయు వాసుదేవుండానతిచ్చిన ప్రకారంబున బ్రహ్మ నారదునికి భాగవతపురాణ ప్రధాన దశలక్షణంబులు పన్యసించుటయు నారాయణ వైభవంబు జీవాది తత్త్వసృష్టియు శ్రీహరి నిత్యవిభూత్యాది వర్ణనంబు కల్ప ప్రకారాది సూచనంబు శౌనకునకు విదుర మైత్రేయ సంవాదంబు చెప్పుమనిన సూతునకు నయ్యయి ననుకథలం గల ద్వితీయస్కంధము॥ .... శ్రీ గోపాలకృష్ణార్పణమస్తు...... ....

శ్రీమదాంధ్ర భాగవతము తృతీయస్కంధ ప్రారంభము.

శ్రీమహిత వినుత దివిజ। స్తోమ యశస్సీమ రాజసోమ సుమేరు। స్థేమ వినిర్జిత భార్గవ। రామ దశానన విరామ రఘుకుల రామా॥)
వ॥ మహనీయ గుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిల పురాణ వ్యాఖ్యాన వైఖరీ సమేతుండైన సూతుండిట్లనియె. నట్లు ప్రా
యోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండిట్లనియె)సీ॥ పాండునృపాలనందనులు బాహుబలంబున ధా
ర్తరాష్ట్రులన్। భండనభూమిలో గెలిచి పాండుర శారద చంద్రచంద్రికా। ఖండ యశః ప్రసూన కలికావళిఁ గౌరవ రాజ్యల
క్ష్మినొం। దొండయలంకరింపుచు జయోన్నతి రాజ్యము సేయుచుండఁగన్॥)క॥ మనుజేంద్ర విదురుఁడంతకు। మును వనమున
కేఁగి యచట మునిజనగేయున్। వినుతతపోధనరేయున్। ఘనుననుపమగుణవిధేయుఁ గనె మైత్రేయున్॥)క॥ కనుఁగొని తత్పా
దంబులు। దనఫాలము సోఁక మ్రొక్కి తగ నిట్లనియెన్। మునివర సకలజగత్పా। వనచరితుఁడు కృష్ణుఁడఖిలవంద్యుం డెలమిన్॥
క॥ మండిత తేజోనిధియై। పాండవహితమతి వినూత భావంబున వే। దండపురి కేగి కురుసల। మండనుఁడగు ధార్తరాష్ట్రు మందిర
మునకున్॥)గీ॥ చనఁగ నెల్లక మద్గృహంబునకు భక్తి। వత్సలుండగు కృష్ణుండు వచ్చుటేమి। కతమునా కదియెఱిఁగింపు కరుణ
తోడ। ననుచు విదురుండు మైత్రేయు నడిగె నని)క॥ విని వెఱఁగందిపరీక్షి। న్మనుజవరేణ్యుండు విమలమతి నిస్తంద్రున్। మునిసు

లజలనిధిచంద్రమున్। మునిసితహరిభక్తిసాంద్రు, శుకయోగీంద్రున్॥)క॥ కనియిట్లనె మైత్రేయుని। ననఘుండగు విదురుఁ డేర
హాస్యముఁ డెఱిఁగెన్। మునియేమి సెప్పె నేపగిది నిదీర్ఘములాడెను చ యెదిరుగుచు నుండెన్॥)గీ। ఇన్ని దెఱఁగుల నంగనానర్తి యిచ్చిన
సన్నుతస్థిరభక్తి యవేషమహాంతరంగ। సునవయాపాంగహరిపాదకమలభృంగ। మహితగుణసంగ పాపనివహపతంగ॥ చ॥ తన
పుఁడు బావరాయశీన రానికుతో నుఁ బూనుమవంశవర్ధనవిసుకష్టుఁడైన ధృతరాష్ట్రనృపాలుఁడు సెంపుకొసుయోధన
ముఖపుత్రులంగడుఁ మిక్కిలంబునఁ బెంపుచుఁ బాండురాజుదశ్వినపిడపన్ దదాత్మజులు వెల్లు నతన్నని చేగవచ్చినన్॥)వ॥ ఇ
ట్లు వచ్చిన పాండవుల మొదన సూయానిమగ్నులై సుయోధనాదులు)క॥ పెట్టిరి విషాన్నముంటం। గట్టియు ఘనపాశములం
నగంగానదిలో। నెట్టిరి రాజ్యము వెడలం। గొట్టిరి కర్మంబు లిడదిపట్టిలాత్మకులై॥)క॥ క్రూరాత్ములగుచు లాక్షా। గారంబున
వారు దగ్ధులై కోనియుండన్। దారుణశిఖఁ దరికొలిపిరి। మారణకర్మములు కడప్రవర్తులరగుచున్॥)గీ॥ సూరిజనగేయమాగు
రాజసూయయజ్ఞ విలసదవభృథసేక పవిత్రమైన। కౌపదీచారు వేణీభరంబు వట్టి। కొలువులో పలకీ స్వెరిపద్ధితమున॥)క॥
కావున వారలకపకృతి। గావింపని వొక దినంబు గలుగదు తనుజ। న్యావహ నినిజనంకనులను। వావిరిన యప్పుడు ఖనృప వసన డ
య్యెన్॥)గీ॥ మాయజూదంబు వన్నుమర్మారవ్యై ... బడమిఁ గొనియిడపులకు బోనవనచట। దిరిగి వారలు నటయింబది
ర్చి యేడు। దెందిలి తమయంశమడిగినఁ బంచియిడక॥)వ। ఉద్యోగ ...)చ॥ సకలనియంతయైన హరి సర్వగుణుండు మాధవుం
డు సేవకనవకల్పకంబు భగవంతుఁడనంతకీర్తి ... కథ ... బలోకవసుంధ ధర్మతనూభవు చేసియు ... యు
కుటిలభక్తియోగ న హితాత్ముఁడై ధృతరాష్ట్ర పాలికిన్॥)క॥ చనియచట భీష్మగురుతతృసయ కృపాచార్యనిఖిలధాత్రీప
తులున్। వినియను మోదింపఁగనిట్లనియెన్ ధృతరాష్ట్రుతోడ నవనీనాథా॥)క॥ కౌరవపాండవులిరువురు। నారయనీకొకని
సమాసయవనీవరనీ। వేరీతినైనఁ బాండుసుతు। మారుంబాలొనసఁగి తేనియసునభయంబున్॥)క॥ అనిధర్మబోధమునఁ బలికిన
మాటలను చెవులనిడమిఁ గృష్ణుఁడు విదురున్। ఘనవీతిమంతు బిలువన్। బంచినఁ జనుదెంచెఁ గురుసభాస్థలమునకున్॥)వ। చ
నుదెంచి యచటిజనంబుల చేత నుపస్థితంబయిన కార్యంబు దెలుపబడినవాఁడై ధృతరాష్ట్రు నుద్దేశించి యిట్లనియె॥)మ। ధర
ణీనాయక పాండుభూమిభుఁడు నీతమ్ముండు తత్పుత్రులన్। బరిరక్షించిన ధర్మము ... స్థిరసౌఖ్యో
న్నతిఁ జెందు శత్రుజయమున్ జేకూరు గోపాలశే। ఖరుది ... తుంబు నవ్వు ... గౌరవ్యవంశాగ్రణీ॥ గీ। వారి తం
డ్రి పాలు వారికి నొసఁగి। పాలు సుతుల కెల్లఁ బంచియిచ్చి। చలము విడిచి ధర్మములవడనీ బుద్ధి। ... యుక్తులము వ ను
పుమయ్య॥)చ॥ వినుము నృపాలనాపలుకు వేయును నేలనమీరసూనునీ। తనయుల పేరు విన్నఁ ... భుజంగమంబు
చా। ... నింతయును ... నెప్పెదఁ గాదె వానిచే। తనభవదీయపుత్రులకు ... దెన్నిభంగు
లన్॥)వ॥ అదియునుంగాక॥)క॥ నీపుత్రుల శౌర్యంబును। చాపాచార్యాపగాత్మజాతకృపభుజా। టోపంబును గ్రుప ... రా। లా
పంబును నిజము గాఁ దలంతె మనమున్॥)॥ ...)ఉ। ఏపరమేశుచే జగము లీసచరాచరకోటి తోసముత్క్షిప్తమ
య్యె నేప్రభుని దివ్యకళాంశజులబ్జగర్భగౌరిపతిముఖ్యదేవమునిబృందము లెవ్వఁడనంతుఁ డచ్యుతుం। డాపురుషోత్తముండు
గుణాంబుధి కృష్ణుఁడు వోనరేశ్వరా॥)ఉ॥ అట్టి జగన్నివాసుఁడు సురాసుర భేదివరాపగుండు చే। పట్టి సఖుండు వియ్యమును
బాంధవుఁడున్ గురుఁ డున్ విభుండునై। నిట్టలమైన ప్రేమమున నెప్పుడుఁ జొప్పడుచుండు వారలన్। జుట్టన వ్రేల నెవ్వరికిఁ
జూపఁగ వచ్చును పార్థివోత్తమా॥)ఉ॥ కావునఁ బాండునందనులకుం గరియు బెట్టక రాజ్యభాగమున్। వారిరినిచ్చి రాజ్యము
మవంశముఁ బుత్రులబంధువర్గమున్। గావుము కాక లోభియగుకష్టసుయోధనుమాట వింటివే। నావరనీయు పేతుసగుఁ బో
కుల నాశముఁ బంధునాశమున్॥ గీ॥ ఒకనికై యిట్టులకుల మెల్లను క్షణంప। నెత్తుకొనఁ జూచెదిట నీవేయె నృపాల। వినుము నా
మాటనీసుయోధనుని విడిచి। కులము రాజ్యంబు దేజంబు నిలుపు మయ్య॥)క॥ అనియిట్లు విదురుమిచెప్పిన। విని సుయోధనుఁడు రో
షవివశుండయి తా। నినతనయ శకుని దుశ్శా। సనులఁ నిరీక్షించి తామసంబునఁ బలికెన్॥)క॥ దాసీపుత్రుఁ డిమీరెలు।
దాసెను జేయకిట మనకు నెపిలువఁగా। నాసీనుండై ప్రేలెడు। గాసిలిచెడిపోవ వెడలఁ గానడువరన్॥) వ॥ అనియిట్లు దు
ర్యోధనుండాడిన మరాలాపంబులు దనకు ఘనస్వాపంబులు సేయం గార్యము విచారించి ధైర్యంబవలంబించి యొంపు పలుక
నొల్లక శరశరాసనంబులు విడిచి క్రోధంబునడఁచి వనంబునకుం జనియెనంత॥)సీ॥ విష్ణుస్వయంవ్యక్తి విమలభూములును బవి
త్రంబులగు హరిక్షేత్రములను। నెలకొనిదేవతానిర్మితహరిదివ్యభూములఁ గంగాదిపుణ్యనదుల। సిద్ధపురాణప్రసిద్ధపు

ణ్యాశ్రమస్థలములనుపవనస్థలములందు। గంధమాదనయుక్తమ్మాభృత్తటంబులమంజులగిరికుంజపుంజములను। పికచక్రైగ వస్త్రకల్పముకరందపానపరవశమధుకరగానబద్ధ। రాజహంసవిలోలవిరాజమాన। మగుచుంజెలువొందువం కేరుహాకర ములందు। సురియానుబంధుపుణ్యక్షేత్రమవన। సరిదుపవనవనదపుళిందజనపదగిరి। హ్వారగోష్ఠయజ్ఞశాలా। పురదేవాయతనపు ణ్యస్థానములయందున్॥ క॥ కూరలుగాయలునీళ్లా। హారముగాఁగొనుచునియమములవడఁగనసం। స్కారశరీరుండగుచును। ధారుణి వర్ణాతవేషధరుఁడై వరుసన్॥ క॥ హర్షముగదురఁగభారత। వర్షమునంగలుగుపుణ్యవరతీర్థములు। తర్షణఁజూ చుచువిద్యా। కర్షుండై సంచరించెనునుజవరేణ్యా॥ వ॥ ఇట్లుసంచరించుచుంప్రభాసతీర్థమునకువచ్చునప్పుడు॥ చ॥ అరుగు చుదైత్యశేషనియోపరిలబ్ధసమస్తమేదినీభరణధురంధరుండగుచుఁబాండుసుతాగ్రజుఁడొప్పుచుండ సూ। వరవిదురుండు దన్ని టవర్గశమాలరసాలమాధవీ। కురువకమాలతీవకుళకుంజలసత్తటమందునన్నెడన్॥ చ॥ నరవర వేణుజానలవినష్ట వనాటవినాదికాఁ బాండుసూ। వరనృతరాష్ట్రసూనులనివార్యనిరూఢవిరోధమెత్తియొు। కౌరులజెయింపగూలికదనో ర్వికగుచుటీసామల్లెలన। వ్వరుసవినష్టులౌటవిని వావిరిశోకనిమగ్నచిత్తుఁడై॥ ఉ॥ ఆయెడఁగాలుదన్నకరయంబున నేగిస రస్వతీనదీ। తోయములందుగ్రుంకిమునితుల్యుఁడు వేచనియెందనూనపా। త్తోయరుహాప్తభార్గవపృథుత్రితసోమ సుదాస గోఘ్నిభూ। వాయుయమాభిధానయుతవాహినులందునరక్తిఁగ్రుంకుచున్॥ ఉ॥ వెండియుఁబుణ్య నామములఁబవిత్రసరిత్తు లఁజూచుచున్ రమా। మండనుఁడుండుదివ్యరుచికన్నిణిచారుకవాటగేహళీ। మండితసౌధగోపురవిమానములున్నతభక్తి

—— విదురుండుద్ధవుంగనికృష్ణాదులవృత్తాంతంబడుగుట. ——

జూచుచున్। నిండినవేడ్కఁగృష్ణపదనీరజచింతనుఁడై క్రమంబునన్॥ చ॥ చనిచనితొంటిమత్స్యకురుజాంగలభూములతిక్ర మించిచ। య్యనయముకానదింగడచియచ్చటభాగవతుల్ సరోజలోచనదృఢభక్తినద్గుణవిశారదుశాంతునిదేవమంత్రిశి। ష్యునిహితప్రసిద్ధుఁబరిశోషితసోమునుబ్రబుద్ధునుద్ధవున్॥ క॥ కనియనురాగవికాసముఁ। దనమనమునఁదొంగలింపఁదగ గాఢాలింగనమాచరించి నెయ్యంబునఁగుశలప్రశ్న సేసిముదమునఁబలికెన్॥ క॥ హరిభక్తులుపుణ్యాత్ములు। దురితవి దూరులువిరోధిదర్ప బలులున్। గురుకులతిలకులుగుంతీ। వరసూనులుఁగుశలులే యవారితభక్తిన్॥ వ॥ హరివదనాభిపం కిరుహానందజానందనయట్టి భారతి। శ్వగుఁడన్ భక్తివేఁడయదువంశమున్ బలకృష్ణమూర్తులై। పరగంజనించిభూభరము వాపనభూమిలు రేవతీందిరా। పతులటఁబూరసేనుని నివాసమునన్ సుఖమున్నవారలే॥ చ॥ కురుపతులాదరింపఁగసఖుండు ననాప్తుఁడునై తనర్చినో। భరతరుణీజనంబులనుదత్పతులంగమగారవంబునన్। గనుండులిర్వాత్మజులకింతెబ్రియొన్న కఁబ్రోచువాఁడు సుస్థిరమతియున్న వాఁడెవసుదేవుఁడువృష్ణికులప్రదీపకా॥ శా॥ కందర్పాంశమునందనూజుఁబడయుం గామినిసూదేవరూపంబుసంబున్ భజియించితత్కరుణదీపంబన్ ప్రభావంబుసెం। పొందన్ రుక్మిణిగన్ననందనుఁడు ప్ర ద్యుమ్నుండుశ్లాఘ్యప్రవృత్తి। సందేహంబులుదన్నుగొల్వనహితోత్సాహంబునన్నించునే॥ క॥ సరసిజలోచనకరుణా। ప రిలబ్ధసమస్తరాజ్యపాలనమహిమం। బరమప్రీతిసుఖించునె। విరిపభయోదారుఁడుగ్రసేనుఁడుజగతిన్॥ చ॥ లలితపతివ్ర తాగణిజలావతీపులకింపుసార్వభౌ। లలనగుమారుఁగన్నగితిలతుణజాంబవలిలలామని। శ్విలగిరిగన్నవట్టిముకుమారితనుం డుపరోధిభంజను। భక్తలిని సుఖించునే గుణకదంబుఁడు సాంబుఁడు వృష్ణిపుంగవా॥ క॥ హరిపదసేవకుఁడరిభీ। కరుఁడద్రుసువ లనమిుసంగాన్నికపిద్యల్। దిరిమిగఁగఁగ అదినసాత్యకి। వరసుఖవిభవములనున్నవాఁడెధరిత్రిన్॥ మా॥ జలజాతాంకుశచ క్రచాపపవిశచ్ఛత్రాదిరేఖాంకితో। జ్జ్వలగోవిందపదాబ్జలక్షితవిరాజన్మార్గమూలిచ్ఛటా। కలితాంగుండకిధూతకల్మ షుండైనిష్టామైకధన్యుండుసు। శ్వఫల్కజాతుండన నొప్పుపట్టీకునుఁడక్రూరుండుభద్రాత్ముడే॥ క॥ శ్రుతులను గ్రతుజాత ములున్మెరదాల్చినయట్టి వేదమాతగల్గ్ శ్రీ। పతిఁదనగర్భంబునగి। ఘతుఁజేసినగరితదేవకిసతిసుఖమే॥ వ॥ మరియుమును హాయనహితోపాసకులగువారల కోర్కెలనిండఁజేయఁజాలినపరమేశ్వరుండు శబ్దశాస్త్రంబునకుంగారణంబనితన్నునె ఖిలదేవతాజనంబుల్గంపంగల మేటియగు నంజేసినునూతుయుండునుసకలజీవచతుర్వ్యూహాంతకరణంబులకుంజిత్తాహం కారబుద్ధిమనంబులకుంగ్రమంబునవాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధులధిదైవతంబులగుచునరట్టిచతుర్విధతత్త్వంబుల లకుందర్శంబయినతత్త్వంబునై నయనిరుద్ధుండుమా॥ సంతోషచిత్తుండగునేయని॥ వ॥ ఇతరారాధనబుద్ధిమాలికము లాంకీశుంబరయోజాసనా। ర్చితుఁగృష్ణునిజనాథుఁగాసతతముక్ సేవించుపుణ్యుల్ జగ। న్నుతులధ్యాత్మవిమలమహాభు

లు మాన్యుల్ ధర్మమార్గుల్ సమస్తనీతిసత్యాత్మజ చారుదేష్ణగదులానందాత్ములే యున్నవా॥ గీ॥ క్రోధమాత్సర్యధనుఁడు
సుయోధనుండు। వొలుచు నెవ్వని సభఁ జూచి కలుష మొదవి। మానములోన నసూయాదినుగ్రుఁడయ్యె। నట్టిధర్మజుఁడు న్యా
యయుతఘచరిత॥ గీ॥ ఘనగదాభ్యాసవిచిత్ర సంగతుల మెఱసి। కురుకుమారుల భూరిసంగరములోన। హేతులఁ గావించి వెలసి
నయట్టి జెట్టి। వాయుతనయుండు కుశలియై వఱలునయ్య॥ చ॥ హరికరుణాంతరంగితకటాక్షనిరీక్షణలబ్ధశౌర్యవి। స్ఫురణద
నర్చితనన్నెని బోయ గతిం గిరిశుండు మెచ్చి నర్గ। బరవశమొప్పఁగాఁ గెరిచి పాశుపతాస్త్రము గొన్నశత్రుభీ। కరుఁడు ధనంజ
యుండు శుభగణ్యమోదము నొందుచుండునే॥ మ॥ తెరఁగొప్పన్ జననీవియోగమునఁ గుంతీసత్యపానంబుసో। దరసంగతు
యుఁగల్గి దేవవిభవ స్త్రస్థాప్యతంబుల్ ఖగేశ్వరుఁడగ్నిం గయికొన్న మాడ్కి గురువంశశ్రేణి నిర్జించి। ధరణీరాజ్యముఁ గొ
న్నమాద్రిగొడుకుల్ దక్షాత్ములే యున్నవా॥ గీ॥ పాండుభూమీశ్వరుండు సంప్రాప్తమరణుఁ। డైన శిశువులు బ్రోవ మనస్కయై
నిజేశుఁ గూడిచనకున్నయట్టి యాకుంతిభోజ। తనయ జీవించునే నేఁడు మనుచరిత్ర॥ అని వెండియు॥ మ॥ అనుజాతుండగు పాం
డుభూవిభుఁడు నిర్యాణంబునుం బొందినా। తని పుత్రుల్ దనుజేర వచ్చిన నుపాధ్యాయుల్ కడ్డిమో। గ్గొనరించెన్ ధృతరాష్ట్ర
భూమివిభుఁ డుల్లాహింపఁగా నెగ్గు సేసిన వాఁడే యుఁగాక మేలుగలదే చింతింపఁగా నుద్ధవా॥ క॥ అనుజుఁడని యచకిత గ
నిజ। తనయుఁ బునను వెడలనడువఁ దానూరకయుం। డిన ధృతరాష్ట్రుఁడు నరకం। బున బడునావైనదుఃఖము ననఘాత్మా॥ వ॥
అదియునుం గాక పరమశాంతుండవైననీ మనంబున సుఖంబు గర్తవ్యంబు గాదంటేని॥ క॥ నరలోకవిడంబనమున। హరివర
మపురుషుమానవాకృతితో నిస్థరఁ బుట్టి యాత్మమాయా। స్ఫురణ న్మోహింపఁ జేయు భూజనకోటిన్॥ ఉ॥ కావున నన్మహా
త్మునివికారవికారుని సర్వమోహమా। యావిలమానసుండవగు నప్పుడు సంసృతిదుఃఖనాయమన। ద్దేవుని సత్కృపాహిమను
చేరిన వేళ సుఖంతు నేనకా। దావిధి శంకర ప్రభృతు లవ్విభుమాయఁ దరింప నేర్తురే॥ వ॥ అయినన న్మహాత్మునికరుణాతరంగి
తాపాంగ పరిలబ్ధ విజ్ఞాన దీపాంకురశిరస్సనన స్తమోమాంధకారుండ నగుటఁ జేసి మదీయచిత్తంబు హరిపరాయత్తంబైన న్నా
ర్గంబున తతంబు నిరీక్షింపుచు నుండు మరియును॥ సీ॥ అట్టి సరోజాక్షుఁ డాత్మీయపక్షభక్తుల నవ్వులనిట్టుములగుచుచుఁ డ।
దాస్యంబు సేయ గొందఱు విరోధులు హరిబద్ధునిం జేయ సన్నద్ధులయిన। బలహీనుమాడ్కి మార్పడఁగి లేడనసుగ్రీవడనీశలం
చెక వేనియచ్యుతుండు। పరులఁ జయింపనోపక కాదుమిథ్యాభిజాత్యధనంబుల జగంబెస్తు। బాధలఁ గలంచు దుష్టభూపతుల
నెల్ల। సైన్యయుక్తులుగాన సంహరించు। గొలుచు సభలోన నప్పు డాకురుసమాగు। లాడుమర్యాభ్యషణములు వినలుగఁ గఁడ
య్యె॥ మ॥ జననంబుం దనలేని యీశ్వరుఁడు దా జన్మించు ట్లెల్లనివ్వరో। ధినిరాసక్తముబీతకర్ముఁ డగునద్దేవుండు గర్మప్రవ।
ర్తనుఁ డౌట్ ససచరాచర ప్రకటనూతశ్రేణులన్ గర్మవర్తనులం జేయఁ దనంది కాక కల వేదైత్యారికి గర్మముల్॥ క॥ హ
రినుల కెల్లఁ బూజ్యుఁడు। హరిలీలామనుజుఁడును గుణాతీతుండై। పరగిన భవకర్మంబులఁ। బొరయఁడట హరికిఁ గర్మములు
లీలలగుటన్॥ క॥ మదిఁ దనశాసనమిడి నిజ। పదములు సేవించు లోకపాలాముయి పెం। పొదవింపఁ యదుకులంబున। నుదయించె
ను భువిని బలసహాయాదరుఁడగుచున్॥ గీ॥ చలనమందక భూరిసంసరణతరణ। మైన సత్కీర్తి దిక్కులనతిశయిల్లి। వఱలన
మమనోయై యున్నవాఁడె కృష్ణుఁడనుచు నుద్ధవుని విదురుఁడడుగుటయును॥ ఇట్లడుగ నయ్యుద్ధవుండు॥ క॥ యదుకులనిధి
యగు కృష్ణునిపదజలజవియోగతాపభరమున మాటల్। బ్రిదులక హృదయఁ బెగ్గెయ్యె। బెగ్గువులు దడపుచును వగలఁ బొవ
టియుండెన్॥ క॥ అని చెప్పి బాదరాయణి। మనుజేంద్రునివలనఁ జూచి మఱియిట్లనియెన్। వినుమొక నాఁడీయుద్ధవుఁ। డనయ
ము నైదేండ్ల బాలుఁడై యున్నతరిన్॥ వ॥ మున్ను కృష్ణునిం గూడియాడు బాలకులలో నొక్క బాలునిఁ గృష్ణునిఁగా భావించి పరిచ
ర్య సేయుచుండ గుణవతీమతల్లి యగు తల్లి చనుదెంచి యాకొంటి విదియేలఁ గావన్నయంపిలిచిన జననీవాక్యంబులు వైకొనక
యఖండ తేజోనిధియైన పుండరీకాక్షు పాదారవిందసేవానురక్తిం జేసియున్న యుద్ధవుఁడు నేఁడు కృష్ణవియోగతాపంబున
హరివార్త విదురునకుఁ జెప్పం జాలకయుండుట యేమివిచిత్రంబని వెండియు నిట్లనియె నంత నుద్ధవుండు సరోజాక్షు పాదారవిం
దమకరందసుధాజలనిధి నిమగ్నమానసుండై సముత్కంఠం జింతించి యొక్కముహూర్తమాత్రంబునకు బాష్పజలపూ
రితలోచనుండై గద్గదకంఠుండగుచు॥ క॥ ఘనముగ నెన్న నమునిమిం। చిన కృష్ణదివాకరుండు జనిన శిఖిపరికొనఁగా। గనుగవ జె
డ చేనెత్తుచు। బెంపొందిన దురితశిఖిరిభిమురు పిమురున్॥ కనుంగొనియిట్లనియె॥ క॥ యమఁడనుఘనకాలభుజంగము
పుంగవ మొదిగి పట్టఁగా యదువంశో। త్తముచారిత్రము దత్కుశలము లేమని చెప్పు మనుగలంగెడిమనముల్॥ సీ॥ మునిజన

కుముదపక్ష్మములు ముకుళింపఁగ ఖలజనలోచనోత్పలములలరఁ జారచోరులకోర్కి సఫలత నొందఁగ దానవదర్పాంధతమసము డుల్ల వరయోగిజనచక్రవాకంబులడలంగఁ గలుషజనానురాగంబు వర్ధిల్ల భూరిదోషాకరుస్ఫూర్తి వాటిల్లఁ గనుదిత ధర్మక్రియలుడిగియుండఁగ మానుషాకారగుప్తిఁ జెందవరచి యదుకులంబను నేర్పుఁ గ్రస్తాభిధానంగ్ కబాంధవుండగు తత్తన్మయమూర్తి మించు తేజంబుతోన నస్తమించె నయ్యా హరియును. క. హలకులిశజలజ రేఖా లలిత శ్రీకృష్ణపాదలక్షితయగు నేల కలగి నెప్పి పుడమి ధరణీ బలవాహిని నేడ భాగ్యబలహీనయయ్యెన్. క. యాదవపుంగవులని గాఢ్య శ్రీకౌరవేసుధర్మ గతి నశించెను నవినా ర్యాదలుకప్పెనదర్కా గ్యాగనమున దైత్య భేదిదప్పినపిమ్మట. వ. మరియు లలితనికషణవి రాజమానశిఖామణికిరణసుషమావిశేషవిడంబితవిమలసలిలంబులందుఁ బ్రతిఫలితసంపూర్ణచంద్రుండలరు చినిరీక్షించిజలచరబుద్ధింజేసి తజ్జలవిలోలమీనంబులనాన స్నేహంబునందలంచుచందంబున సగ్రపానుచరులయిన యదువృష్ణికుమారులమ్మహనీయమూర్తి దనకునగ్రేసరుండని కానిలీలామానుషవిగ్రహుండైన భగవానాత్ముండని యెఱుంగక హరిమాయామోహితంబులునసద్భావనంబు నంజేసి భోజనశయనాసనానుగమనంబులంజేసి సఖ్యాదరాదిభావంబులం గూడి చరియించుచు రద్దేవునిమాయాపయోనిధినిమగ్నులుగాక తనభజభావములనై నందీరవ సర్వగుణగరిష్ఠులు సత్పురుషశ్రేష్ఠులునగు పరమభాగవతులకుం దక్కం దక్కిన వారలం జెప్ప నేలయని యునుం గాక యభిజనవిద్యాధనబలగర్వమదాంధీభూతచేతస్కులయిన శిశుపాలాదిభూపాలకులమ్మహాత్మునిం బరతత్త్వంబని యెఱుంగక నిందించుచు ద్వేషులుదలంచి మనస్తాపంబు నొందుచుండుదురని వెండియు. ఉ. అవితృప్తేక్షణధీసమాహితతపోవ్యాసంగులై నట్టి భాగవతశ్రేష్ఠులకాత్మమూర్తి నిఖిలైకజ్యోతిర్మయంజూపి శోకవిశోకంబులు నిర్దహించి కమలాకాంతుండు శాంతుండు మానవరూపంబగు దేహము న్వదలి యంతర్ధానుఁడయ్యెం జుమీ. సీ. మానవైకవికాసమానమై కనుకువిస్మయజనకమై వెలయునట్టి యాత్మీయయోగమాయాశక్తిఁ జేపట్టి చూపుచు నత్యంతసుభగుఁడగుచు భూషణంబులకును భూషణంబైవివేకములకెల్లను పరాకాష్ఠయగుచు సకలకల్యాణసంస్థానమై సత్యమై తేజరిల్లెడునట్టి దివ్యమూర్తి దానతనమూర్తి నిజశక్తిఁ దాల్చి ధరించి యమ్మతనూభవు రాజసూయాధ్వరంబునందు నెవ్వని శుభమూర్తి నర్థితో డనిండు వేడుకఁ జూచి వర్ణింపుచుండు. క. ప్రకటముగఁ గమలభవసృష్టికిఁ గారణమి మ్మహాత్ముఁడే యనుచును మక్కువలై తన్మూర్తి నిదప్పక చూచి రిగాదెత స్సభాజనులెల్లన్. వ. మరియు శాంతోగ్రరూపధరుండయిన సర్వేశ్వరుండు శాంతరూపంబుగావునఁ బరకృతాపగాథనిపీడ్యమాన మానసుండయ్యును కంసాయత్తదిత్యుండై వర్తించుపగాపనుడును ప్రకృతి కార్యంబయిన మహత్తత్త్వరూపుండును జననవిరహితుండయ్యును దారువులవలననలంబు పొడచందంబున జననంబు నొందుచుండునట్టి సరోజనాభుఁ డు పగాసలీలానురాగవిలోకనప్రతిలబ్ధమానలయిన గోపకామినులు దన్మూర్తి దర్శనానుషక్తమనీషలం గిగివర్తించిరది యునుం గాక. చ. దివిజులగోర్కి దీర్పవసుదేవునియింటజనించి కంసుడావనుఁడు వధించునట్టి భయమునం జనినందుని యింటను౦ టయ్యన్. యవనజరాసుతాదులకునాజినెమర్పడ లేక సజనస్తవ మధురాపురి విడిచి దాగుటకున్ మదిఁ జింత నొందుమున్. అది యునుం గాక. సీ. కడగి పెక్కుడుములుఁగుడుచుచుఁ జిత్తముల్ గలఁగఁగ బంధనాగారములన వనరిన దేవకీవసుదేవులనుఁ డాయఁజనుదెంచి భక్తి వందన మొనర్చి తలిదండ్రులారయేఁగలుగంగి మీకలుగంసు చేనలజడిఁ గ్రాగుచుండఁ గణఁగి శత్రుని జంపఁగాలేక చూచుచున్న నాతప్పుఁ బ్రసన్నులగుచుఁ గావుఁడని యానతిచ్చిన దేవదేవు నచ్ఛతావహమధుర వాక్యములు దలఁచి తలఁచి నాచిత్తమునఁ బెగ్గలుగుచుండుఁ బృథులపాతకభూమిభృద్విదురపిదుర. క. విమలమతిఁ దలపనెవ్వని భూనముఁడి సూత్రము నఖిలభూదేవీభారము వాయునట్టి హరిపదకమలమురందంబుఁ గ్రోలుదుముఁడె వ్వాఁడో. క. సాంద్రప్రజ్ఞుఁడనై గోపించుమని మురదైత్యహరుని విష్ణుని భగవానుని నందనినంగతనూజుని సుందరధరుఁ జిత్తమందు మరతునె యెందున్. వ. అదియునుం గాక మీరు నృపులందఱు చూడఁగ ధర్మసూతి పెంపొదవిన రాజసూయసవనోత్సవమందు మజన్మనాదిగాఁ బనపడిమెత్తొనర్చి శిశుపాలుఁడు యోగిజనంబు నిట్టివ టివనియె టుంగనోపనికడిందిపదంబుననొందెనేకదా. చ. కురునృపపాండునందనులకుంతికొ కేళిఁ జమూసమేతులై యరిదిరోత్పన్నెవ్వనిముఖాంబురుహోన్మృతమాత్మలోచనోత్కరములఁ గ్రోలి పార్థవిశిఖప్రకరక్షతపూతగాత్రులై గురుతర మోక్షధామమునకుంజని సౌఖ్యము నొందిరేకదా.
సీ. ఒట్టిసరోజాక్షు డాద్యంతశూన్యుండు సుభగుండు త్రైలోక్యసుందరుండు కమనీయసాగరకన్యకాకుచకుంకుమాంకి

తవిపులబాహాంతరుండు। సకలదిక్పాలభాస్వత్కిరీటన్యస్తపద్మరాగారుణపాదపీఠుండు। జగన్నుతుండు సమానాధికరహి
తుండు సిద్ధమూర్తిత్రయాధీశ్వరుండు। నైన హరి యుగ్రసేనుని యఖిలరాజ్యమున దిరసింహాసనమునఁ గూర్చుండఁ బెట్టి భృ
త్యభావంబు నొంది సంప్రీతిన తని పనుపు సేయుచుండు నటుకు నామునముగుండు॥)వ॥ అని వెండియు నిట్లనియె ననసూయపరాత్పరుం
డు యోగేశ్వరేశ్వరుండున గు కృష్ణుండు భగవత్స్తుతుండు పరమభాగవతోత్తముండు నైన యుగ్రసేనుని సేవించుటయాశ్చ
ర్యంబుగాదు తన్ను హరియించు పంకలం విషచంబుల విషంబు సరించి స్తన్యపానంబు సేయించిన దుష్టచేతనయైన పూతనకుం
జన్నిచ్చి పెంచిన యశోదాదేవకి నెననంతరంబని జననంబు గారుణ్యవిత్తుండై యొసంగెననిన నిజపదధ్యానపరాయణు
గు వారలననుసరించి సేవించుట చెప్ప నేల ననిన సుస్థవునికిం ముకుందుండిట్లని యొ భక్తవత్సలుండు గారుణ్యజలనిధియు నై భాగవత
జనులననుగ్రహించు పుండరీకాక్షుండు నిజదాసలోకంబునకు నొసంగు పరమపదంబు ప్రకర్త్యులైన గాథలు సులకెట్లొసంగెనత్తె
ఱంగెఱింగింపుమునిన విదురునకు నుద్ధవుండిట్లనియె॥) వ॥ సుజానీ! మనేకవారములు దోర్దర్పంబు సంధిల్లఁగా। వినతా
సూనుభుజావరోహుండగు విష్ణుండసునాభాస్త్రుండా। వనిలో మాకొనిపోవుపోవు హరి దైత్యారాతియంచుండ దానవ
నముంజూచుచుఁ గూలమోతుపనయుఁ భాపింతు శృత్యర్ణతిన్॥)క॥ ధీరజనోత్తమునవసిత। సారసనేత్రుండు కృష్ణుజన
నంబును దచ్చారిత్రము నెఱిఁగింతును। దారితనీవిప్పుడు వినుము తద్విధ మెల్లన్॥)చ॥ ధరణిభరంబు వాపుటకుఁ దానకరసాస
న్ను ప్రార్థనన్ రమావరుఁడలకంసబంధనని వాసమునన్ వసుదేవదేవకీ। వరులకునుద్భవించి బలవంతుఁడు కంసుఁడు హిం
స సేయున న్నెరపు నవనకన్ రాత్రి సుశుభంగ నీయ వ్వసుదేవుఁడిమ్ములన్॥)క॥ నందుని నందసుజన। సుందరిత సునం
బగులుసూడకయుండన్। మంద భిసురలంగనే గెంఁడొల్లిఁటి పురికిన్॥)క॥ హరియేకాదశసంవత్సర
ములు సంకవ్రజమునఁ దనుహరియెయొవ్వరు నెఱుఁగకుండ నాహా। పరుతోఁ గూడాడుచుండెఁ దద్దయుఁ బ్రీతిన్॥)క॥ గో
పాలవరులైనను। వాసోవంద్యసమంచిత కారమొగిన్। జూపని శ్రీపతి వేడుక। గోపాలురఁ గూడి కాచె గోవత్సము
లన్॥)వ॥ అయ్యవసరంబునం గృష్ణుండు లీలావినోదంబులు తోడి గోపాలబాలురకుం జూపందలంచి॥)చ॥ వరయమునానదీస
లిలవర్ధితసౌరభయు వే। మరకరందపానపరితుష్టమధువ్రతరంగమాధవీ। కురువకసుందచందననికుంజము
లం మయూరశాలికా పరభృతరాజకీరన్యము భాషలభంగిఁ జెలంగి పల్కుచున్॥) ఉ॥ శ్రీరమణీమనోభవుఁడు సిం
హకిశోరము వ్రోలి లీలఁగొ। మారదశన్ రమావిమలవందిరమంబు రణించు గోత్రతన్। వారక మేఘచుంబకరళవంశ
వస్ఫుటమాధురీసుధా। సారము చేత గోపజనసంఘములన్ముదమందఁ జేయుచున్॥)మఱియు॥)మ॥ చిరకేళీరతిబాలపుష్కర
ణములన్ సింహాదిరూపంబులన్। గిరమొప్పన్ వానరలన్। ఖండించుచు దంబునన్। గరుణాలీతులు కామరూప
లగునక్కన్ సప్రయుక్తతపాచకులం గృష్ణుండు సంగరస్థములన్ జెండాడె లీలాగతిన్॥)చ॥ వరయమునానదీజలవిషా
మహాహిగవిశ్రుతాస్యపి। స్ఫురితవిషానలప్రభ సనం గాఁ గినగోపగోధనము। త్కరములనెల్లఁగాచి భుజగప్రవరు
న్వెడలంగఁ దోలి తత్సరిదమలాంబుపానము జేసె గోత్రతన్॥)మ॥ దివిజాధీశుఁ గురించి వారకొఱకై చేసి
పనందాదివల్లవులేఁటేటన మానసపవదలనుల్లాసంబుగఁ జేయను। త్సవము గృష్ణుఁడు మాన్పి గోపగణముల్ సంప్రీతిని
ద్రిశచీధవు గర్వంబణపన్ ధనవ్యయముగాఁ దాఁజేసె గోయాగమున్॥)చ॥ హరిహయుఁ డంతఁ గోపవివశావిలమా
సుఁడై సకోరు వరుమహింబెబుంగకసారంబడఁగవంగాహాకాదిభీకరఘనపఙ్క్తిఁ బంపి ననఖండశిలామయవా
వర్షముల్। వగిసెన మానగర్జనల గన్॥)ఉ॥ ఆతఱి నందగోందలమునందఁగ వల్లవులెల్లఁ
ష్ణయి। చేతనులెల్ల నిట్టి జడిఁ జిందరవందరలైనవారబున్। గాతగులైరి నీవు కృపఁగావుమహాత్మ యనాథనాథ ప్రూత
శంకభక్తపరితోషణభూషణ పాపశోషణా॥)వ॥ అని యిబ్బంగి పన్నులై పలుకుమయ్యాలించి కృష్ణుండు సజనవర్గముఁ
గోపగోనివహరక్షాపరతుండై దేవతాజనులగ్గింపఁగ గాంబుజాతము ననచ్ఛత్రంబు గాదాల్చె భో। నగోవర్ధనశైలము
దటచరద్రమ్యాపురీజాలమున్॥ వెండియు)సీ॥ శరదాగమాగత ఘనసంపూర్ణపూర్ణిమాసాంద్రచంద్రాతపోజ్జ్వలితము
చు। వెలయు బృందావనవీధియందొక నాడు రాసకేళిమహోల్లాసుడగుచు। రుచిర సౌభాగ్య తారుణ్యమనోరమ మూ
జెన్నొందిసమూర్తిసనట। సలలితము చంద్రికాతత గోపనయనోత్పలముల కానంద మొసఁగి। భవ్య చాతుర్యభ
ద్రిభంగియగుచు నబ్జనాభుండు సమ్మోదమతిశయిల్లు లీలఁ బూఁచువరమురళీనినాద। మధిర వీతేరవిని మోహితాత్మ

చు॥) చ॥ పతులు సఖుల్ బంధులు సుతులు బావలు నత్తలు మామలున్ సమున్నతి వలదన్న మానక మనంబుల గృష్ణపదాబ్జసేవ
నా | న్వితరతి గోపకామినులు వేచనుదేర దయాపయోధి శో | భితగతి రాసకేళి సలిపెం దరుణీనవపుష్పచాపుఁడై ॥) ఉ॥ రా
ముఁడు దానుఁ గూడి మధురాపురికిం జని యందు వైభవో | ద్దాము నృపాసనంబున సుదారత నున్న దురాత్ము గంసు ము | ష్టామర
శత్రుఁ ద్రుంచి మునుమారఁ గడల్లిని దండ్రి నంచిత | శ్రీమహితాత్ములై తనరఁ జేసె సరోరుహనాభుఁ డున్నతిన్ ॥) మ॥ నలు
వొప్పం గవడంగ యుక్తమహితామ్నాయంబు చౌషష్టివి | ద్యలు సాందీపుని చే నెఱింగెఁ జెలువొందన్ దివ్యమంత్రంబులో | ప
ల నేలోకగురుండు దా నతనకున్ భావింపనన్యుల్ గురు | ల్గల రేలోకవిడంబనార్థము గురుల్ లీల్ గావయ్య మేటికిన్ ॥) ఉ॥ మిం
చి ప్రభాసతీర్థమున మృత్యువశంబునఁ బొందిపోయియు | పంచజనోదరస్థుఁడగు బాలుని దేశికనందనుం బ్రభో | దంచితరీ
లఁ దెచ్చి గురుదక్షిణగా నతిభక్తియుక్తి న | ర్పించి గురుండు చిత్తమునఁ బెంపెసలార మురారి వెండియున్ ॥) సీ॥ ఘనుఁడు విద
ర్భేశుఁడన నొప్పు భీష్మకవరుసుతామణి నవవారిజాక్షిఁ | బద్మాసమానరూప శ్రీవిభాసితఁ గమనీయభూషణ గంబుకంఠిఁ |
జతురస్వయంవరోత్సవసమాగతచైద్య సాల్వ మాగధముఖ జనవరేణ్య | నికరసమావృతఁ బ్రకటసచ్చారిత్ర రుక్మిణి ననవమా
నరుక్మకాంతి | నమరగుప్తామృత మురవిహగాధివిభుఁడు | గొనినకైవడి మనుజేంద్రకోటిఁ దోలి | కమలనాభుండు నిజభుజాగ
ర్వమలరఁ | దెచ్చి వరియించె నతని వినుతింపవశమె ॥) చ॥ పరువడి పట్టి సప్తవృషభంబుల ముక్కులు గుట్టి దర్పలు | స్ఫురణ సహిం
పఁ జాలక నృపుల్ దలపడ్డ జయించి నగ్నజి | ద్ధరణిపునందనన్ వికచతామరసాక్షిఁ బ్రమోదియై స్వయం | వరమున బెండ్లియా
డె గుణవంతుఁ డనంతుఁ డనంతశక్తితోన్ ॥) మ॥ ప్రతిపీరత్నమయ కారిమున్న హరి సత్రాజిత్తనూజాహృదీ | ప్సితముం దీర్పఁద
లంచి నాకమునకున్ బెంపారఁగా నేగి వా | స్రితశౌర్యోన్నతిఁ బారిజాతమిలకున్ లీలాగతిం దెచ్చెను | ద్ధతి దేవేంద్రుఁ జయించి
కృష్ణుఁడన నేతన్మాత్రుఁడే చూడఁగన్ ॥) సీ॥ మానితాఖిలజగన్మయదేహమునఁ బొల్చు ధరణిదేవికిఁ బ్రియతనయుఁడైన | న
రక దానవుని సునాభాఖ్యఁ జెన్నొందు ఘనచక్రధారావిఖండితోత్త | మాంగునిఁ జేయ నయ్యవనీలలామంబు వేడినఁ దత్పు
త్రు విపులరాజ్య | పదమున నిల్పి లోపలి మందిరంబులఁ జిరముగ నరకుండు చెఱలఁ బెట్టి | నట్టి కన్యలు నూటబదాఱు వేలు | నార్త
బంధువుఁడైన పద్మాక్షుఁ జూచి | హర్షబాష్పాంబుధారా ప్రవర్షమొదవఁ | బంచశరబాణనిర్భిన్నభావులగుచు ॥) చ॥
లలిత తదీయ సుందర విలాస విమోహితలైన వారి నిం | పొలసిన కోర్కెఁ దీర్పఁ దటుకున్ సెకమూహూర్తమున వరించి క | న్యలలలి
తావరోధభవనంబులనం దనేకన్నిరూపులై | కలసి సుఖస్థితిం దనిపెఁ గాంతల భక్తిని కాంతచిత్తలన్ ॥) క॥ చతురత తోనం దొ
క్కొక | సతి వసునుపసేసి సుతుల నాత్మసములఁ బ | న్నతభుజశక్తులఁ గాంచెను | వితతంబై కీర్తి దిశల వినుతికి నెక్కన్ ॥) సీ॥ మధు
రాపురము చతుర్విధబలౌఘములతో నావరించిన కాలయవన సాల్వ | మగధభూపాలాదిమనుజేంద్రలోకంబు సైన్యయుక్త
ముగాఁగ సంహరించి | దనబాహుశక్తిజిత్తుల నర్థించిన భీమ పార్థులకు నుద్దామవిజయ | మొసగి తద్వైరులను క్షణంబుగ
ద్రుంచి బాణశంబర ముర పల్వలాది | దనుజనాయకసేనావితానములను | హలధరాదిసమేతుఁడై హతులఁ జేసె | దంతవక్త్రా
దిదైత్యులు జన్ను నేమ | భండనములోనఁ ద్రుంచె వోర్పెలము మెరసి ॥) వ॥ వెండియుం గృష్ణుండు గౌరవపాండవభండన
మునకుం దోడ్పడి రాజన్యుల న్యోన్యమాత్సర్యోత్సాహసమేతులై సైనికపాదఘట్టనంబుల ధరాచక్రంబు గంపింప ననన్య
సామాన్యంబులైన శంఖభేరీప్రముఖతూర్యఘోషంబుల నింగి ముంగి తురంగమరింఖాసముద్ధూత ధూళిపటల పరిచ్ఛన్న
భానుమండలంబును గాఁ జయ్యదెంచి కురుక్షేత్రంబున మోహరించిన యుభయపక్షబలంబులం దునుమాడి నిఖిలరాజ్యవై
భవమదోన్మత్తుండై నసుయోధనుండు గర్ణశకునిదుశ్శాసనాముల మర్మమంత్రంబున నిరంతరంబు కుంతీనందనుల కెగ్గు చేసి
నదోషంబునం జేసి సంగరంబున భీము గదాఘాతంబునం దొడలు విరిగి పుడమిం బడి గతాయుశ్శ్రీవిభవుండై యుండం జూచి య
పరితుష్టచిత్తుండై యపరిమిత బాహుబలోత్సాహులైన భీష్మద్రోణభీమార్జునుల చేత నిఖిలధరాపకులనష్టాదశాక్షౌహి
ణీబలంబులతోడం దునిమించి మఱియు నస్వసమానబలులయిన యదువీరులఁ జయింప నెంతవారలకైన నందిరము మధుపానవ
దఘూర్ణితతామ్రవిలోచనులై వర్తించు యాదవులకన్యోన్యవైరంబులు గల్పించి పోరించి యితరేతరకరాఘాతంబు
లహతులై దనుఁ గలసినం గాని భూభారంబు దుఁగదని చిత్తంబునం దలంచి యంత ధర్మనందనుఁ జేసి స్వపత్నంబగు రాజ్యంబు
ఘరాజ్యంబుగాఁ జేయింపుచుం డిమ గృత్యులకుం గర్తవ్యంబులైన ధర్మపథంబులు సూపుచు బంధుమిత్రుల నెల్లం బరితోషంబు
నొందింపుచుం దత్పరోక్షంబున వారివంశంబుద్ధరింపం దలంచి యభిమన్యువలన నుత్తరయందు గర్భంబు నిలిపి పురుతనంబు

ప్రయుక్తసహితబ్రహ్మక్షత్రపాతంబునగణ్భదళనంబు గాకుండ నర్భకుని రక్షించి నిజపదారవింద సేవారతుండైన ధర్మజు
చేఁ గీర్తిప్రతాపంబులు నివ్వటిల్లఁ దురఁగమేధంబులు మూఁడు సేయించి వెండియు॥) సీ॥ వల నొప్పలౌకిక వైదికమార్గముల్ నడు
పుచు ద్వారకానగరమందు। నవిదితాత్మీయమాయాప్రభావమున నిస్సంగుఁడై యుండి సంసారివగిదఁ। జెంది కామంబులచే
మోహితాత్ముఁడునై సుఖించుచు మునిత్యాత్ముఁడగుచు। నందితస్నిగ్ధస్మితావలోకములసుధాపరిష్కృతసల్లాపములను। శ్రీ
నికేతనమైన శరీరమునను। పాండునందనయదుకులప్రకరములను। లీలఁ గారుణ్యమొలయఁ బాలించుచుండెడి। నార్తరక్ష
ణపరుఁడు నారాయణుండు॥) సీ॥ సంపూర్ణపూర్ణిమాచంద్రచంద్రిక నొప్పు రమణీయశారదరాత్రులందు। సలలిత కాంచన
స్తంభసౌధోపరిచంద్రకాంతోపలస్థలములందు। మహితకరేణుకామధ్యదిగ్గజములగతిని సౌదామినీలతలనడిమి। నీలమే
ఘంబులలీల ముక్తాఫలలలితమధ్యస్థనీలములభాతి। సతతయౌవనసుందరీయుతవిహారుఁడగుచుఁ సతులెందఱుంపెఱకన్ని
రూపములను గ్రీడించె నెక్కుడ్డములు సెలంగి। నందనందనుఁడఖిలవానందలీల॥ అంత నొక్కనాఁడు॥) వ॥ మునివరులేఁగుదే
తయమముఖ్యులు మూకలు గూడి మట్టిపలిక్కనఁగన లొందివారు దమకించి శపించినఁ గొన్ని మాసముల్। చను నెడనైవ
యోగమున జాతరఁబోసముకట్టి వేడుకల్। మనమునఁ దొంగలింపగరిసంగ నిజయానము లెక్కి యాదవుల్॥) ఉ॥ కోరి ప్ర
భాసతీర్థమునకుం జని తన్నది గ్రుంకి నిర్మలో। దారతనందు వేదము నితర్పణముల్ పితృతర్పణంబులుం। వారనిభక్తిఁ జేసి నవ
వత్సలతోఁ బొలుపారుగోవులం। భూరిసదక్షిణాకముగ భూసురకోటికినిచ్చి వెండియుం॥) క॥ అజినపటరత్నకంబళ। గజర
మహారజతశిలధరాధరకన్యా। గజతురగరథములను సద్ద్విజకోటికినిచ్చెఁ బొంపుకీపింపంగన్॥) వ॥ ఇట్లు సఫలంబులైన
భూదానంబు మొదలుగాఁ గలదానంబులు నూనంబులుగా భగవదర్పణబుద్ధిం జేసి యనంతరంబ॥ గీ। ఎసగు మోదంబు సంధి
ల్లనిష్టమైన। రసికహృద్యములాన్నవర్ధిఁ బారణలు సేసి। మంజులాసవరసపానమత్తులగుచుఁ। గణగి యన్యోన్య హాస్యవాక్య
ములఁ గలఁగి)వ॥ ఇట్లు దమలోన మదిరాపానమదవిఘూర్ణితతామ్రలోచనులై మత్సరంబుల నెందొగులంబొడిచి సమస్త
యాదవులు వేణుజాతానలంబునఁ దద్వనవంశపరంపరలు దహనంబు నొందుచందంబున సంబోలిసిరి యంత యనుంగినంగో
వికృష్ణుండప్పుడు॥) క॥ చతురతతో నిజమాయా। గతిఁ జూచి లసద్వీలోలకల్లోలసమం। చితవిచులకహలపారె। స్వతజలములవి
హితవిధులు సలిపినవాఁడై॥) క॥ ఒకవృక్షమూలతలమున। వకలంకగుణాభిరాముఁడాసీనుండై। యకుటిలమిటబదరీవన
మునకునుఁ బొమ్మనుచు నొరఁగిపోయిన నేనుం॥) క॥ క్రమమున నిజకులసంహారము సేయఁ గణంగు లెటిఁ గిరవణీయుశ్రీ।
రమణుచరణాబ్జయుగవిర। హమునకు మది నోర్వలేక యమగమనుఁడనై॥) క॥ హరినరయుచుఁ జనిచని యొక। తరుమూల
తలంబునందుఁ గనదేహరుచుల్। పరఁగఁగనున్న మహాత్ము। బరునిఁ బ్రపన్నార్తిహరుని భక్తవిధేయుం॥ మఱియును॥) సీ॥ అ
స్మత్ప్రియస్వామి నచ్యుతుఁ బరు సత్త్వగుణగరిష్ఠు నిరజోగుణవిహీను। సురుచిరద్వారకాపురసమాశ్రయు ననాశ్రయు నీలనీ
రదశ్యామవర్ణు। దళదరవిందసుందరపత్రనేత్రు లక్ష్మీయుతుఁ బీతకౌశేయవాసు। విలసితవామాంకవిన్యస్తదక్షిణచరణార
విందు శశ్వత్ప్రకాశు। ఘనచతుర్బాహుసుందరాకారు ధీరుఁ। జెన్నుగలలేతరావిపై వెన్ను మోపి। యున్నవీఁగాసనాసీను
నన్ను గన్నతండ్రి నానందపరిపూర్ణు దనుజహరుని॥) మత్తకోకిల॥ కంటిఁ గంటి భవాబ్ధిదాటఁగ గంటి నాశ్రితరక్షకున్।
గంటి యోగిజనంబు డెందము గంటి జుట్టముగంటి ము। క్కంటికిం గనరానియొక్కటిఁ గంటిఁ దామరకంటి జే। కొంటి ముక్తి
నిధానమౌం గలకొంటి సౌఖ్యములందఁగన్॥) వ॥ అయ్యవసరంబునం బరమభాగవతోత్తముండు మునిజనసత్తముండు ద్వైప
ాయనసఖుండు పరమతపోధనుండును నధమూన్యుండు నఖిలజనమాన్యుండు బుధజనవిధేయుండును నగు మైత్రేయుండు దీ
ర్ఘాచరణంబు సేయుచుం జనిచని॥) మ॥ కనియెం దాపసపుంగవుండఖిలలోకఖ్యాతవర్తిష్ణుశో। భనభాస్వత్పరిపూర్ణయౌ
వనకళాభ్రాజిష్ణు యోగీంద్రహృ। ద్వనజాతైకచరిష్ణుఁ గౌస్తుభముఖోద్యద్భూషణాలంకరి। ష్ణు నిలింపాహిత జి
ష్ణు విష్ణుఁ బ్రభవిష్ణుం గృష్ణు రోచిష్ణునిన్॥) క॥ తదనంతరంబ హరిఁ గన। హృదయాబ్జమునందు ముకుళితేక్షణము
లసమ్మదమునఁ జూచుచు నానత। వదనుండై యుండె ముదము వఱలఁగ ననఘా॥) వ॥ అంత డగ్గర నేతెంచియున్న మైత్రే
యుం జూచి నుచుండ దరహాసచంద్రికాసుందరవదనారవిందుండు నానందసుధానిష్యందకందళితహృదయుండు భక్తాను
రక్తదయాసక్తవిలోకనుండు నగు పుండరీకాక్షుండు సన్నునిరీక్షించి యిట్లని యానతిచ్చెఁ బూర్వభవంబున వసుబ్రహ్మలు
సేయు సత్రయాగంబున వసువైభవదీయహృదయంబున కవిరతపదార్థంబులు గోటికమదీయపాదారవిందసేవఁ గావించి

తికావ్యనందన విను మంబున నేను నీహృదయంబున వసియించినసమంబును నుంగోరుము మహాత్మా గాముండవై నననున్న సైవస
సేనియుస నసప్పు వేసలై నాయుంగంజాలరు వారలను నేనున గోచరుండ నైయుండు మహాత్మ పరిగ్రహంబుగల నీకు నీజన్మంబు
కాగి పునరావంబు నొందకుండుటకు భవదీయ పూర్వజన్మసుకృతవిశేషంబు కతన నీయాశ్రమంబున మహాత్మ దారవిందసందర్శ
నంబుగలిగె నదియునుంగాక పద్మకల్పంబున నంతమహాన్నాభి పద్మమధ్యనిషణ్ణుండై న పద్మసంభవునకు జన్మధారణాదిసంస్కృతినివర్తకంబును విరామానశ్వర సౌఖ్యప్రవర్తకంబు నగు మన్మహత్త్వంబు దెలియంజేసినట్టి దివ్యజ్ఞానంబు నీకు నెఱింగింతు న
నియన్మహనీయ తేజోనిధి యానతిచ్చిన సుధాసమాన సరసాలాపంబులు గర్ణకలాపంబులై మానప్రాపంబులం బాపి వర్ణ
మాంచకంచుకితశరీరుండ నగుచు నానందబాష్పధారాసిక్తకపోలుండు పరితోషసాగరాంతర్నిమగ్నమానసుండు నై యం
జలిపుటంబు నిటలతటంబున ఘటియించి యిట్లంటి॥ (క॥ పురుషోత్తమ నీపదసరసీరుహమున నామృతాభిషేకస్ఫురణన్। గర,
మొప్పిన నాచిత్తమిఁక రవసువులందు వాంఛదగులు నే యెందున్॥) చ॥ జననములేని నీవు భవసంగతి నొందుట కేమి గారణం
బని యును కాలసంహరుఁడవై జగముల్ విలయించు నీవు పాయనిరిపుభీతిఁజెంది సరిమవంచితమురనునాశ్రయించుటెట్లని యు
నుదేవనాహునమున నంచుఁ గలంతు సరోజలోచనా॥) అదియునుంగాక ॥) క॥ శ్రీరమణీశ్వర నీవాత్మారాముఁడవయ్యు లీలఁదరుణీకోటిం। గూరిరమించితివనియును। వారక యేఁదలఁతు భక్తవత్సల కృష్ణా॥) క॥ పరతత్త్వజ్ఞులు గరుణా। కరనీలో కావనైక
ఘునతఁదలఁపగా। వరసేనను గాచుటెంతది। కరమరు దేవలచి చూడఁగ కమలాధీశా॥) వ॥ దేవా నీవఖండితవిజ్ఞానరూపాంతఃకర
ణుండవయ్యును ముగ్ధభావంబున మంత్రముచితచందంబున నిర్మోహికైవడిం బ్రవర్తింపుచు నెందేనియు నొదిగియుండుటం దల
ంచి నా డెందంబు గుందుచుండు నరవిందలోచన సురవందితముకుంద యుంది రాసుందరీరమణ సగస్వతీరమణునకుం గరుణిం
చిన విజ్ఞానంబు ధరించు శక్తి నాకుం గలదేని కృపసేయుము భవదీయశాసనంబు ధరియించి భూరిసంసార పారావారోత్తర
ణంబు సేయుదు నని విన్నవించి బహుభంగుల సంస్తుతించిన భగవంతుండు ప్రసన్నపారిజాతుండునై నక్కృష్ణుండు పరతత్త్వ
నిర్ణయంబు నెఱింగించిన॥) క॥ సరసిజలోచనకరుణా। పరిలబ్ధజ్ఞానకలితభావుఁడనగుటన్। బరతత్త్వవేదినై తచ్చరణసరో
జములకెరగి సస్మృతితోడన్॥) క॥ హరిపదజలరుహవిరహా। తురఘనదుర్దాంతమతితో యధికజవన్। వెరవేదితిరుగవలసె
ను। సరసిజభవకల్పవిలయసహాయము దాకన్॥) ఇట్లుదిరుగుచు॥) వ॥ నరనారాయణతాపసాశ్రయపవిత్రోన్నత్యంబు నంబొ
ప్పు భాసురమందారరసాలసాలవకుళాశోకామ్లపున్నాగకేసరజంబీరకదంబనింబకుటజాశ్వత్థస్ఫురన్మల్లికాకరవీరశి
ఖిజాధిరాజ బదరీకాంతార సేవారతిన్॥) క॥ చనుచున్నవాఁడ ననిపల్కి నపలుకులకులికి కవలింపుచు విదురుఁడనుపమశో
కార్ణవమున మునిఁగియు నిజయోగసత్త్వమునఁ దరియించెన్॥) వ॥ ఇట్లు విదురుండు శోకపావకునిం దనవివేకజలంబుల నా
ర్చియుద్ధవునకిట్లనియె॥) మ॥ అనఘా యుద్ధవ నీసఁగృష్ణుఁడసురేంద్రారాతి మన్నించి చెప్పిన యధ్యాత్మరహస్యతత్త్వవిమలా
ఖిలజ్ఞానసారంబు ఘోర ననన్నుం గరుణించి చెప్పవఁగృతార్థాత్మంబు నుంబొందెదన్। వినుపుణ్యాత్ములు శిష్యసంఘములను
ద్ధింపం బోవరే వెండియున్॥) క॥ భగవద్భక్తులు సుజనులు। నగ వెఱఁగిపరోపకార తాత్పర్యవివేకగరిష్ఠులై చరింతురు। జగతిం
బెంపొందు దివ్యశిష్టసత్తములు యెందున్॥) క॥ అనవుఁడునుద్ధవుఁడవ్విదురునకిట్లనునను ఘమునివరుఁడు సాత్త్విక। ప్పునిభుఁడగు మై
త్రేయుఁడు। దనమనమున మనుజగతివదలఁదలఁచితగన్॥) క॥ హరిముఖఖేచరపరాపగు। గరుణాకరుఁదలఁచు నట్టి ఘనుఁడ
మ్మునిపుం। జరుకడకేగిన నాతఁడు। గరమర్థిం దెలుపు సాత్త్వికజ్ఞానంబున్॥ అనియుద్ధవుండు విదురుం గూడి చనిచని॥ ఉ॥ ముంద
టఁగాంచి రంత బుధముఖ్యులు హల్లకఫుల్లపద్మనిష్యందమరందపానవిలసన్మదభృంగిజలత్తరంగమాకందలవంగలుంగల
తికాచయసంగసురాంగనాశ్రితానందితపుణ్యసంగయమునన్భవభంగశుభాంగనమ్మిళిన్॥) క॥ కనిడాయనేగి మోదంబు
నఁ దత్సరిదమలపులినభూములఁ దగనా। దినశేషము నవసించిరి। వనజోదరపాదపద్మవశమానసులై ॥) క॥ మరునాఁడు రేపక
డభా। సురపుణ్యుఁడు ఘనుఁడు మధునిషూదనచరణ। స్మరణక్రీడాకలితుఁడు। దరియించెఁగలుషదహనదమనయమ్ము
నన్॥) వ॥ ఇట్లుద్ధవుండు యమునానదినుత్తరించి బదరికాశ్రమంబునకుం జనియె ననినవిని రాజేంద్రుండు యోగీంద్రున కిట్లని
యె॥) క॥ శౌరియు నతిరథవరులును। హోరథసమరథులు యమబలాధిపులెల్లన్। పోనిమృతిఁబొందనుద్ధవుఁ। డేరీతిం బ్రదికెనా
కు నెఱింగింపుతగన్॥) సీ॥ నావుఁడు రాజేంద్రునకు శుకయోగీంద్రుఁడిట్లను మునుబరమేష్ఠిచేత। సంప్రార్థితుండయిన జల
రుహనాభుండు వసుమతిపై యదువంశమందు। సుదయించితనుఁదాను మదిలోనఁజింతించి తెలివొందియాత్మీయకులవినాశ

మునరించి తాను బంచోపనిషన్మయమగు దివ్యదేహంబునం బొందెఁ| దలఁచి విజ్ఞానతత్త్వంబు ధరణిమీఁద| నాల్చి జనకో
టి కెఱుఁగింపఁదగిన ధీరుఁ| డుద్ధవుఁ డుదక్క నితరులు నోపరితఁడు| నిర్జితేంద్రియుం డాత్మసన్నిభుఁ డటంచు||)క|| శ్రీ| పైని
లిపి యేకతమున| నతనికిస్మృతి పోరక దయ్యైన వనీశరమా| పతి యధివానముగలిఁ| యతిపుణ్యుఁ డుచనిచె బదరికాశ్రమమున
కర్థి ||అంత||)క|| ఉద్ధవుఁ డరిగినఁ బిదపన| మిద్ధవిజ్ఞానుసుజనహితు మైత్రేయుం| వృద్ధజన సేవ్యుఁ దాపస| వృద్ధశ్రవుఁ జూ
డఁ గోరి విదురుఁ డుగణకా|| —— విదురమైత్రేయుల సంవాదము. ——

వ|| యమునానది దాటి కతిపయ ప్రయాణంబులం దత్పుణ్యనదులు హరిక్షేత్రంబులను దర్శింపుచు నతిత్వరితగమనంబున||
క|| చనిచని ముందటఁ గనుఁ గొనె| ఘనపాపతమఃపతంగ గరుడా పాంగం| గనదుత్తుంగతరంగం| జనవరనుతబహుళపు
ణ్యసంగం గంగం||)క|| అంబునరవిందసౌరభ| నందితపవమానధూతనటదూర్మిపరి| స్పందితకందళశీకర| సందోహాలసప్ర
వాహజలమజ్జనుఁడై ||)సీ|| ఘనసారరుచి వాలుకాసముదంచితసైకతవేదికాస్థలమునందు| యమనియమాదియోగాంగ
క్రియానిష్ఠఁ బూనిపద్మాసనాసీనుఁ డగుచు| హరిపాదసరసీరుహన్యస్తచిత్తుఁడై బాహ్యేంద్రియవ్యాప్తిఁ బాఱఁదోలి| స
కలవిద్వజ్జనస్తవనీయసముచితాచారవ్రతోపవాసములఁ గృశిసి| యున్నపుణ్యాత్ము విగతపాపోపికాసు| వినుతసంచా
రు భువనపావనవిహారు| యోగిజనగేయుసత్తతిభాగధేయు| నాశ్రితవిధేయు మైత్రేయు నపుడు గాంచె.||)వ|| ఇట్లు గనుంగొ
నియమ్ముఁ నీంద్రుని పాదంబులకుం బ్రణమిల్లి ముకుళితహస్తుండై యిట్లనియె మునీంద్రా లోకంబున సకలజనంబులు మనం
బుల ఘనంబులగు సౌఖ్యంబులం దలంచి తత్ఫలప్రాప్తిహేతువులయిన కర్మంబు లాచరించిరై వ్యాపహతులై తత్కర్మం
బుల చేత నిష్ఫలారంభులగు దురుకర్మంబులు బంధకరంబులు ముక్తిహేతువులుం గాని సౌఖ్యదాయకంబులై పాపనివృత్తిఁ
జేయ నోపవది యట్లుండె భూరిదుఃఖానుసాగరంబయిన సంసారచక్రంబునం బరిభ్రమింపుచుం గామవిమోహితులై పూ
ర్వకర్మానుగతంబులయిన శరీరంబులు దాల్చుచుఁ జచ్చుచు మఱలం బుట్టుచు నెంత కాలంబునకుం బాపనిర్ముక్తిఁ గానక మాత్ర
యావనవనకుఁ దారులై జనియించి వర్తించుమూఢాత్ములం బశుప్రాయులరక్షించుకొఱకుఁ గాదె నారాయణపరాయణు
లయిన మీవంటి పుణ్యాత్ములు లోకంబునం జరియించుట యది యునుంగాక||)మ|| అవివేకానుగతస్వకార్యజలవేలాకీర్ణమై మి
త్రబంధువధూపుత్రజలగ్రహోగ్రయుతమై దుర్దాంతసంసారము| ద్భవపాథోధిఁ దరించువారికి హరిసంబంధక్రి
యాలోలభాగవతానుగ్రహనావ లేనియధముల్ గారుణ్యసంధాయకా||)క|| మునినాథచంద్ర ననుఁగై| కొని కాచుతలం
పు బుద్ధిఁ గొనకొనినం దగఁ| వినుము మదీప్సితమది నా| చనువునఁ గావింపుమయ్య సజ్జనతిలకా||)వ|| అని వెండియు విదురుఁడు
మైత్రేయుం జూచి మునీంద్రా త్రిగుణాత్మకమాయానియంతయగు భగవంతుండు స్వతంత్రుఁ డగుచు నవతరించి యెయ్యే
యవతారంబులందు నెయ్యేకర్మంబు లాచరించెనది యునిష్క్రియుండగు నీశుండు మొదలఁ బ్రపంచంబు నేవిధంబునం గల్పిం
చె నేపగిది దీనిం బాలించె మఱియు నీవిశ్వంబు నాత్మీయహృదయాకాశగతంజేసి నివృత్తవృత్తియగుచు యోగమాయయం
దు నెట్లు వసించె బ్రహ్మాండంబునందు నేలీల వర్తించెనం బ్రహ్మాదిరూపంబులం బొంది బహు ప్రకారంబుల నెట్లు క్రీడించె
భూసురగోసురాదుల క్షేమంబుకొఱకై మత్స్యాద్యవతారంబులు ధరియించి యెయ్యే ప్రయోజనంబులం దీర్చె బయోరు
హగర్భాండకటాహాంతర్గతంబులై లోకపాలసహితంబులయిన లోకంబుల లోకాలోకపర్వతంబుల బహిర్భాగంబుల
నెయ్యేతత్త్వభేదంబుల నే తెఱంగున బుట్టించె నందుబ్రతీతంబగు జీవకోటి యెవ్వానిం గొల్చి బ్రతుకు జనులకుం గర్మనామరూ
ప భేదంబు లెట్లు నిర్దేశించెఁ నంతయు సవిస్తరంబుగా వింపుము త్తమశ్లోకమౌళి మండనుండు యోగీశ్వరేశ్వరుండు నయిన పుం
డరీకాక్షుని చరిత్రశ్రవణంబునం గాని జన్మమరణాదిసకలదుఃఖాకరంబులు దుష్కర్మప్రాప్తంబులునగు భవబంధంబులు
దెగవని వెండియు నిట్లనియె||)తరల|| సతతముం సరసీరుహోదరసత్కథామృతపూరముం| శ్రుతిపుటాంజలిచేత నిమ్ము
లఁ జుఱ్ఱియుం దనివోదు భా| వతకథామితమూనివిఘ్నుం బగాశరప్రియసూతిస| న్మతినుతించిన చోట సమ్మునినాథ నామదిను
బ్బుముం||)క|| ఇతరకథావర్ణనముల| నతిహేయత నొందెఁ జిత్తమున ఘస్మరమా| పతి చరితామృత రతిసం| స్మృతి వేదన లెల్లఁ బా
యఁ జేయు మునీంద్రా||)గీ|| భూరివిజ్ఞానవిదులగు నారదాది| నిర్మలాత్ములకయిన వర్ణింపరాని| హరికథామృతపానంబునం
దు విసివి| యొల్లననువాఁడె పో వెఱ్ఱి గొల్లఁడనఘ| అదియునుంగాక||)సీ|| అరవిందనాభుని యవతారమై జననమందిన ప
రాశరసుతుఁడు| మహి నెప్పువర్ణాశ్రమాచారధర్మముల్ తవణింపలోకవిడంబనములు| నగుగ్రామ్యకథలు పెక్కుల్ గ

ల్పించుచు హరికథావర్ణనమందులోన। నించుకించుక గానియేర్పడ జెప్పుమినందిత విజ్ఞానమాత్మ నిలుప । కొన్న(జింతించి హరి నారదోపదిష్టుండగుచు హరివర్ణనామృతమాత్మ(గ్రోలి। విమలసుజ్ఞాననిధియన వినుతికెక్కె। ధన్యుండయ్యెనులోకైక మాన్యుండగుచు॥ కావున॥)క॥ సరసిరుహోదరుమంగళ। చరితామృతమాత్మ గ్రోలుజనులితరకథా।గరళము గ్రోలరె వారిసం।స్మరణముజీవులకునఖిలసౌఖ్యదమనఘా॥)క॥ శ్రీవనితాధిపు నామక।థావిముఖులకీహముపరముదవ్వై పోవుదురు నరకమునకు। వారి నేవారి(జూచిచవగతుమునీంద్రా॥)క॥ పనరుండేనొకనిమిషం। బైనవృథావాదగతివిహారిపదకమల।ధ్యానానందుడుగాడే। నానరునకునాయువల్పమగుమునినాథా॥)చ॥ మృదుగతి(బుష్పతేనియరమింపుచు(బానము సేయ(బారుష।ట్పదమునుబోలియార్తజనబాంధవు విశ్వభవస్థితివ్యయా। స్పదమహితావతారుడగు పంకరుహోదరుసత్యమంగళ। ప్రదగుణకీర్తనామృతము(బాయక గ్రోలెద(జెప్ప వేదయర్॥)క॥ అనివిదురుడుమైత్రేయుం। డనుమునినాయకునినడిగెనని వేదవ్యా।సునితనయుండభిమన్యుని।తనయునకుం జెప్పిమరియు(దగనిట్లనియెన్॥)వ॥ ఇట్లువిదురుండు మైత్రేయునడిగిననతండతనింగనియతిమృదుమధురవచనరచనుండై యిట్లనియె ననఘాకృష్ణకథాశ్రవణతత్పరుండవై నీవునన్నడిగితివి గావున భద్రంబయ్యెనీవుభగవద్భక్తుండవు గావునహరికథాసక్తుండవగుటకుజిత్రంబుగాదియునుంగాకమాండవ్యునిశాపంబున సాత్యవతేయువలన భ్రాతృక్షేత్రంబున శూద్రయోనిం బుట్టినట్టి ప్రజాసంయమనుండవగుయముండవు పరమజ్ఞాన సంపన్నుండవు నారాయణునకుం బ్రియుండవుగావున(గృష్ణుండు నిర్యాణకాలంబునందన సన్నిధికిజనిననన్నుండాయంజీతిజ్ఞాన(బెల్లనుపదేశించినీకు నెఱింగింపుమని యానతిచ్చుటంజేసియవశ్యంబునీకు నెఱింగింతునవధానుండవై వినుమని॥)క॥ వనజాక్షుయోగమాయా।జనిత(బగువిశ్వజననసంస్థానవినా।శనముల తెఱగెఱిగింపుదు।ననఘావిష్ణుని మహత్త్వమభివర్ణింతున్॥)సీ॥ సకలజీవులకెల్ల ప్రకటదేహమునాత్మనాథుండువరుడునానాద్వైక।మత్యుపలక్షణమహితుండునగుభగవంతుండుసృష్టిపూర్వంబునందు। నాత్మీయమాయలయంబునొందినవిశ్వగర్భుడై తానొక్కటి వెలుంగు।పరమాత్ముడభవుండుపద్రష్టయయ్యునన్యాంతరపరికాన్యుడగుట(జేసి।ద్రష్టగాకుండుమాయాప్రధానశక్తి।నతులచిచ్ఛక్తిగలవాడునగుచునన్ను।లేనివానిగ(జిత్తంబులోన(దలచి।ద్రష్టయగు(దనభువననిర్మాణవాంఛ॥)గీ॥ బుద్ధిదోచిననన్మహాపురుషవరుడు।గార్యకారణరూపమై ఘనతకెక్కె।భూరిమాయాభిదానవిస్ఫురితశక్తి।వినుతికెక్కెనయట్టియవిశ్వయందు॥)క॥ పురుషాకృతినాత్మాంశ।స్ఫురణముగలశక్తినిడిపిపురుషోత్తముడీ।శ్వరుడభవుండజుండనిశో।దరసంస్థితవిశ్వమపుడు దగ(బుట్టించెన్॥)సీ॥ ధృతి(బూనికాలచోదితమునవ్యక్తంబు ప్రకృతియనను పేర్కొ(బరగుమాయ।వలనమహత్తత్త్వమెలమి(బుట్టించెమాయాంశకాలాదిగుణాత్మకంబు। నైనమహత్తత్త్వమచ్యుతదృగ్గోచరమగుచు విశ్వనిర్మాణవాంఛ। నంతట(జేసిరూపాంతరంబున(బొందినట్టిమహత్తత్త్వమందుమొలిచి।గార్యకారణకర్త్రాత్మకత్వమైన। మహితభూతేంద్రియకమనోమయమనంగ।దగునహంకారతత్త్వముత్పన్నమయ్యె। గోరిసత్వరజస్తమోగుణకమగుచు॥)వ॥ వెండియురూపాంతరంబులంబొందుచున్న సాత్త్వికాహంకారంబువలనమనంబువైకారికకార్యభూతంబులయినదేవతాగణంబులునుసంభవించెనింద్రియాధిష్ఠాతలయిన వానివలనశబ్దంబుపూర్వంబున(బ్రకాశంబగుటంజేసిజ్ఞానేంద్రియంబులయినత్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా ఘ్రాణంబులును కర్మేంద్రియంబులయినవాక్పాణిపాదపాయూపస్థలును తైజసాహంకారంబున నుత్పన్నంబయ్యెదామసాహంకారంబువలనశబ్దస్పర్శరూపరసగంధంబులుదయించెనందుశబ్దంబునిజగుణంబయినశబ్దంబువలననాకాశంబుబుట్టించెగగనంబుగాలమాయాంశయోగంబునం బుండరీకాక్షునిరీక్షణంబునస్పర్శతన్మాత్రంబువలనవాయువుంగలిగించెబవనుండునభోబలంబునరూపతన్మాత్రంబువలనలోకలోచనంబయినతేజంబునుత్పాదించెదేజంబుగాలమాయాంశయోగంబున నుత్తమశ్లోకుని విలోకనంబున(బవమానయుక్తంబగుచురసతన్మాత్రంబువలననంబువుల(గలిగించె సలిలంబుగాలమాయాంశ యోగంబునంబరమేశ్వరానుగ్రహంబునుంగలిగితేజోయుక్తంబై గంధగుణంబువలనపృథివి(గలిగించెనందుగగనంబునకుశబ్దంబు వాయువునకుశబ్దస్పర్శంబులు తేజంబునకుశబ్దస్పర్శరూపంబులుసలిలంబునకుశబ్దస్పర్శరూపరసంబులుపృథివికిశబ్దస్పర్శరూపరసగంధంబులునుగుణంబులైయుండు(గాలమాయాంశలింగంబులంగలిగిమహదాద్యభిమానంబులునొందినదేవతలువిష్ణుకళాకలితులగుచురట్టిమహదాదితత్త్వంబులైక్యంబుచాలమి(బ్రపంచంబులుగల్పింపసమర్థంబులుగాకకృతాంజలులైయోగీశ్వరేశ్వ

డయిన నారాయణునిట్లని స్తుతియించె॥) దండకము॥ శ్రీనాథ నాథా జగన్నాథ నన్నేకరక్షావిపక్షక్షమాభృత్సహస్రాక్షనీరేజపత్రేక్షణా దేవదేవా భవద్దాసవర్గాను తాపంబులం బాపఁగా నోపు దివ్యాతపత్రంబునాఁ బొల్పు యుష్మత్పదాంభోజమూలంబు పుణ్యాలవాలంబుగాఁ బొంది యోగీంద్రు లుద్దామసంసార తాపంబులం బాయఁ గా మీటి వర్తింతు రోతంత్రీ యాశాసమస్తాఘనిర్నాశ యీ విశ్వమం దెల్ల జీవుల్ భవప్రోదగ్రదుర్వారతాపత్రయాఖీలదావాగ్ని చేఁ గ్రాఁగి మఱి భ్రాంతిలోఁ దోఁగి యేకర్మముం ధర్మముం బొందఁగా లేక సంసారచక్రంబునందుం బరిభ్రామ్యమాణాత్ములై యుందు రమ్యాభచేతస్కులం జెప్పఁగా నేల నో దేవ విజ్ఞానదీపాంకురం బయిన మీ పాదపంకేరుహచ్ఛాయఁ బ్రాపింపు మద్భాతు సన్మౌనిసంఘంబులై కాంతికస్వాంతతం బేర్చి దుర్దాంతపాపౌఘనిర్నాశకాంబుప్రవాహాభ్రగంగానివాసంబనా నొప్పు మీ పాదయుగ్మంబు యుష్మన్ముఖాంభోజనీడోద్గతంబయిన వేదాండజ శ్రేణిచేతం గవేషించి సంప్రాప్తులై యుందురో నాథ వైరాగ్యశక్తిస్ఫుటజ్ఞానబోధాత్ములై నట్టి ధీరోత్తముల్ నిత్యనైష్కల్యభవ్యాంతరంగంబులం దేవ రంజ్యోతిపాదాబ్జపీఠంబు గీలించి కైవల్యసంప్రాప్తులై రట్టి నిర్వాణమూర్తిం బ్రశంసింతు మిం ద్రాదివంద్యా ముకుందా సమస్తంబు గల్పింపఁ బాలింపఁ గూలింపఁగాఁ బెక్కు దివ్యావతారంబులం బొందు నీ పాదపంకేరుహధ్యానపారీణసత్త్వాంతులై యొప్పు భక్తాళికిన్ మోక్షదంబు నమీ పాదకంజాతముల్ గొల్తు మీశాగమాధీశ పుత్రాంగనా మిత్రసంబంధ బంధంబులం జెంది యనిత్యంబు మస్తక్రియాలోలులై దేహగేహంబులం దోలి వర్తించు దుర్మానవశ్రేణులందంతరాత్ముండవై యుండియుం దూరమై తోఁచు మీ పాదపద్మంబు లర్చింతు మో దేవ బాహ్యేంద్రియవ్యాప్తినుద్వృత్తులై నట్టి మూఢాత్ములధ్యాత్మతత్త్వప్రభావాఢ్యులై మీ పదాబ్జాతవిన్యాసలక్ష్మీకళావాసముం గన్న యయ్యుత్తమశ్లోకులం గానఁగాఁ జాలరప్పుణ్యులాముష్టులఁ జూడఁగా నొల్లరంభోధిరాట్కన్యకాకాంత వేదాంత శుద్ధాంత సిద్ధాంతమై యొప్పు మీ సత్కథాపారచంచత్సుధాసారపూరంబులం గ్రోలి సౌఖ్యోన్నతిం బోలి నీయుక్తులై వ్రాలి తాపంబులం దోలి మోదంబులం దేలి సంపన్నులై యున్న నిత్యప్రపన్నుల్ మహోత్కుంఠితం బేర్చి వైకుంఠధామంబునల్పక్రియాలోలులై కాంతురద్దివ్యవాసైకసంప్రాప్తికిం గోరుచున్నార మో దేవ వైరాగ్యవిజ్ఞానబోధాత్మయోగక్రియారూఢి నంతర్బహిర్వ్యాప్తిఁ జాలించి శుద్ధాంతరంగంబుగా వించి హృత్పద్మవాసుండవై చిన్మయాకారమై యున్న నీయున్నతానంత తేజోవిలాసోల్లసన్మూర్తిచిత్తంబులం జేర్చి యానందలోలాత్మతం బొల్చు యోగీశ్వరశ్రేణికిం దావకీనానుకంపానులబ్ధస్ఫుటజ్ఞానముం గల్గుటం జేసి యాయాసముం జెంద మో దేవ తావక్రవర్తీ సదానందమూర్తీ జగద్గీతకీర్తీ లసన్మూర్తి భవద్దాసులై నట్టి మమ్ముం జగత్కల్పనాసక్తచిత్తుండవై నీవు త్రైగుణ్యవిస్ఫూర్తిం బుట్టించినం బుట్టుటే కాక నీ భవ్యలీలాను మేయంబుగా సృష్టినిర్మాణముం జేయ నే మెంతవారమ్ము నచ్ఛక్తియుక్తిం భవత్పూజఁ గావింతు మట్లుం డె నీ సత్కళాజాతులమ్మై నను మ్మెన్నఁగా నేల నధ్యాత్మతత్త్వంబవన్నంబరంజ్యోతివన్నం ప్రపంచంబవన్నన్నధిష్ఠాతవన్నం సదాసాక్షివన్నం గుణాతీతనీవేకదా పద్మపత్రాక్షుసత్త్వాది త్రైగుణ్యమూలంబు నా నొప్పు మాయాగుణంబందు నుద్యన్మహాతత్త్వమై నట్టి నీ వీర్యముం బెట్టుటం జేసి నీ వింత కుంగారణం బౌదు నాయాయి కాలంబునం నీకు సౌఖ్యంబులే మెట్లు గావింతు మే రీతి నన్నంబు భక్షింతు మెబ్భంగి వర్తింతుమే విల్క డన్నుఁ దమీ జీవలోకంబెయాధారమై యుండి భోగంబులం బొందుచున్నన్నయి కార్యసంధానులమ్మై నమాకుం జగత్కల్పనాశక్తిం దేవ మీశక్తి దోడ్పాటుగా వించి విజ్ఞానముం జూపి గారుణ్యసంధాయివై సమ్ము రక్షింపు లక్ష్మీమనఃపల్వలక్రోడ యోగీంద్రచేతస్సరోహంస దేవాదిదేవా నమస్తే నమస్తే నమః॥

(సీ॥ అనిన బ్రసన్నుఁడై హరి గుహా దామలకన్యాన్యమిత్రత్వమందమేన్నకతమున నిఖిలజగత్కల్పనాశక్తి పొడముకుండుటదన బుద్ధి నెఱిఁగి। కైకొని కాలవేగమున నుద్రేకంబు నొందిన ప్రకృతితోఁ బొందినిజబలము నిల్పి తా నురుక్రముఁడు నసప్తవింశతి తత్త్వములయందు సమత నెక్క। పరిప్రవేశించియా తత్త్వభవ్యగుణము। నందుఁ జేష్టానురూపంబులలరఁ జెంది। యొకటి నొకటిఁ గలయక యుఁడి విశ్వ। రచన యొనుఁగనియా తత్త్వనిచయమునకు॥) వ॥ ఇట్లు విశ్వనిర్మాణనిపుణత్వంబు నెఱుంగఁ జూపుచు నన్నింటికి నన్యోన్యసంగం గల్పించి తనయనుగ్రహంబునం బ్రేరితంబై కానంబడి క్రియాసామర్థ్యంబునఁ జెన్నొందిన తత్త్వవితానంబు దేవప్రేరితంబై స్వకీయంబులగు నంశంబులచేతం బుట్టించిన విరాడ్విగ్రహంబై తత్త్వవితతిఁ దమయందుఁ జెందిన పుండరీకాక్షుని కళాంశంబున నొకటికొకటికి నైక్యంబు వాటిల్లి పరిణతంబై రూపాంతరంబునుం జెందె నే తత్త్వంబున నేనియుఁ జరాచరలోక పుంజంబులు నిండియుండు నాహిర

త్మయంబయిన విరాడ్విగ్రహంబు నొందిన పురుషుండు సర్వజీవసమేతుండై యుండెనంత॥) క॥ జలములలోపలనివ్మేల।ఱ
అరుహజాతాండమందు సాహస్రాబ్దంబులు నిలిచె గార్యరూపా। కలితంబగు నవ్విరాట్పురుష్యము వదుసన్ ॥) సీ॥ దైవకో
ర్మాత్మశక్తివితానములను।దగిలితన చేతఁదానేకదైవశక్తి।యగుచు వెలుగొందుచుం బ్రకాశాంతరమునఁ।దనువు వితతత
ముఁ గాని చైతన్య మొంది॥) గీ॥ రూపసంశక్తిఁ జేసినిరూఢకర్మ।శక్తియును వృత్తిభేదసంశక్తదశవి।ధములుఁ గలిగిన ప్రాణరూపము
ననాత్మ।శక్తబోధత్వమగుచున్న శక్తిగలిగి) క॥ త్రివిధంబగుచును నాధ్యా।త్మ్యాది భేదంబునను బాపి హరియధిభూతా।గ్మవిరా
ట్స్వరూపంబగునిఁ।వివిధ ప్రాణులకు నాత్మ విధమై మరియున్ ॥) క।జీవంబై పరమాత్మకు।దావలమై యావిమానతారంబగున।ద్దే
వునిగర్భంబున భూ।తావలితోడం బ్రపంచమర్థిం దోఁచెన్ ॥) వ॥ ఇట్లుదోఁచిన విరాట్పురుషుం డాధ్యాత్మికాధిదైవికాధిభౌతి
కంబులను భేదంబులఁ జేఁబూర్వోక్తక్రమంబున వెలుఁగొందుచునమ్ముని వరునకు మైత్రేయుం డెఱింగించెనని చెప్పవెండియు ని
ట్లనియెఁ) చ॥ హరి పరమాత్ముఁ డీశుఁ డజుఁ డాఢ్యుఁ డనంతుఁ డనంతమూర్తి సా।గర తనయా హృదీశుఁ డవికార విహారుఁడు నిత్య
తుంగకీ।ర్తి కరుఁ డుగ్ర పాపయోనిధి యకల్మష చిత్తుఁడు సర్వశక్తిదా।మరసవిలోచనుండు బుధమాన్య చరిత్ర పవిత్రుఁ డిమ్ము
లన్ ॥) వ॥ ఇట్లెఱుంగు నని సుండగున ధోక్షజుం డు మహదాదితత్త్వంబులు మనంబులఘనంబులగు తలంపులు దా నెఱింగి యట్టి
తత్త్వంబుల వివిధ వృత్తిలాభమునకై స్వకీయ చిచ్ఛక్తి చేనిట్టులొనర్చినవి చింతించి నిజకళా కలితంబగు విరాడ్విగ్రహంబు
వందు నగ్ని ప్రముఖంబగు దేవతావళికెల్ల నివాసంబగుచుఁ గానంబడిన వైరాజపురుషుని యాస్యాద్యవయవంబుల వినుపిం
తుద త్తావధానుండవై వినుము॥) సీ॥ నరనుత యావిర్వ్యాపురుషోత్తముని పృథగ్భావంబు నొందిముఖంబువలన।భువనపాలకుఁ
డై నపవమానసఖుఁ డంతరాత్ముఁ డీశ్వరునంశమై నవాని। కనయంబునను తూణమగుచు నిజస్థానమునఁ బ్రవేశించిన ముఖ
మున నమఁ।బరఁగు జీవుండు శబ్దము నుచ్చరించుఁ బృథగ్భావములను నేత్రములనినుఁడు।చక్షురింద్రియయుక్తుఁడై సరవిఁ జొ
చ్చి।రూపవిజ్ఞాన మహిమ నిరూఢి నొందు।మరియుఁ జర్మములను బవమానుఁ డీశ్వ।రాంశమై తత్వగింద్రియమునందుఁ గూడి॥) వ॥
నిజనివాసంబు నాశ్రయించి జీవుండు స్పర్శేంద్రియగతుండై పృథగ్భావంబయ్యె శ్రోత్రంబుల దిక్పాలచ్యుతకళాంశంబు
లగు శ్రవణేంద్రియయుక్తుండై నిజస్థానంబునం బొందిశబ్దజ్ఞానగతుండగుచుఁ దియుఁ దాలువు నిర్భిన్నంబైనఁ లోకపాలుం
డగు వరుణుండందుఁ బ్రవేశించి గసనేంద్రియంబుచేఁ బ్రకాశించినం బ్రాణిరసంబులం గ్రహించెఁ బరమేశ్వరుని నాసికేం
ద్రియంబులు పృథగ్భావంబు నొందియాశ్వినేయాధిష్ఠానంబై ఘ్రాణాంశంబు నొందిన జంతువు గంధగ్రహణసమర్థంబ
య్యె వెండియు భిన్నంబయిన చర్మంబున నోషధులును పరమపురుషాంశంబులయిన కేశంబులం గూడి నిజనివాసంబు నొంది జీ
వుండు కండూయమానుండగు భిన్నభూతంబయిన మేఢ్రంబునం బ్రజాపతి నిజస్థానంబు నొంది రేతంబున జీవుం డానందం
బునుం బొందు భిన్నభావంబయిన గుదంబున మిత్రుఁ డచ్యుతాంశంబును బొంది పాయువుం గూడి నిజాధిష్ఠానంబు నొందుచు జీ
వుండు విసర్గంబుఁ జెందు వేఱు వేఱైన బాహువులం ద్రిదశాధీశ్వరుండయిన పురందరుండు క్రయవిక్రయాది శక్తియుక్తుం
డగుచు నిజస్థానంబు నొంది జీవుండు వానిచేత జీవికం బొందు మఱియుఁ బాదంబులు నిర్భిన్నంబులయిన విష్ణుండు స్వా
వాసంబుగైకొని గతిశక్తిం బొందిన జీవుండు గమనాగమనాహరుండయ్యె వెండియు భిన్నభావంబయిన హృదయం
బు మనంబుతోడం గలసి నిజాధిష్ఠానంబునం జంద్రుండు ప్రవేశించి శరీర సంకల్పాదిరూపంబగు వికారంబునుం బొందు భిన్నభా
వంబయిన యహంకారంబున నహంకృతియుక్తుండై గురుం డు నిజస్థానంబు గావసించు నా యహంకృతిచే శరీరకర్త
వ్యంబులు నడపు బుద్ధి వాగీశ్వరావాసంబై హృదయంబుతోడం గలసి నిజాధిష్ఠానంబునఁ బోధాంశంబుచే వెలింగిన శరీరిబో
ద్ధవ్యతం బొందు భిన్నంబయిన చిత్తంబు బ్రహ్మావాసంబై చేతనాంశంబు నొందినఁ బ్రాణివిజ్ఞానంబునుం బొందు నా విరాట్పు
రుషుని శీర్షంబున స్వర్గంబు చరణంబుల వసుమతియు నాభియందు గగనంబునుం గలిగె సత్త్వాదిగుణపరిణామంబుల నము
రులై యూర్జితసత్త్వగుణంబున ద్దేవతలు త్రిదివంబునుం బొందిరి రజోగుణంబున మనుజులు గవాదులు ధరణిం బొందిరి
తామసంబున భూతాదులయిన రుద్రపార్షదులు ద్యావాపృథివ్యంతరంబగు వియత్తలంబునుం బొందిరి ముఖంబువలన నా
మ్నాయంబులుత్పన్నంబులయ్యె వెండియు॥) క॥ ధరణీవిబుజులు శ్రుతులును। నరవర యమ్మేటి ముఖమునం బొడముటఁ బూ।
నుగుఁడు ఖిలవర్ణములకున్ ।గురుఁ డున్ముఖ్యుండునయ్యె గుణరత్ననిధీ॥) క॥ ధరబ్రాహ్మణాదికము ద।స్యంరక్షాధంబొందకుం
డఁగైకొని గావన్ ।బురుషోత్తము బాహువులన్ ।నరనాథకులంబు వుట్టెనయ తత్త్వనిధీ॥) క॥ గణుతింపఁగఁ గృషిగోరక్షణ

ధ్యానశిక్షాదికర్మకలితంబుగా। గుణాధియుతులైన పురుషులందుఁ। బ్రేమమ్ముతోడ నైశ్వర్యజాలప్రభవంబయ్యెఁ॥) సీ॥ తవిలి సేవకభ
క్తులై దేవదేవు పదములనుమూర్త సంతతులు దయామయుండై వీరలందఱు దనతనువిహీనకర్మ। ములరఁ జేయుచు జనకుండు
నాత్మగురుఁడు॥)క॥ ఆగుణసర్వేశుఁ బరావరు। జగదీశ ప్రభుని పాదజలజాతంబుల్। దగిలి భజింతురు సతతము। నిగమోక్త
భక్తియోగనిపుణాత్మకులై॥) గీ॥ మహిమఁ దీపించు కాలకర్మస్వభావ। శక్తిచయమునుఁ డుపకేశ్వరుని భూరి। యోగమాయా
విజృంభణోద్యోగమెవ్వఁ। డెఱిఁగి నుతియింపఁగా నోపు నిద్ధచరిత॥) ఉ॥ అన్యకథానలాపములహర్నిశము న్బఱియించి చా
లమాలిన్యము నాత్మ శోభనవిలీనత నొందు మదీయజిహ్వ సౌ। జన్యములోదఁగ్రొ లుహరిసద్గుణదివ్యకథామృతంబు స। న్మా
న్యచరిత్రమై నెగడుచుమ్మరు వాక్యపదంబుఁ జెందఁగన్॥) మ॥ హరినామాంకితసత్కథామృతరసవ్యాలోలుఁడై నట్టిస
త్పురుషశ్రేష్ఠుఁడు సత్కథాలవణవాఃపూరంబు దాఁ గ్రోలునే। వరమందారమరందపానకుతుకస్వాంతద్విరేఫంబు స
త్వరమై సోఁకునె చేదువేములకు దగ్ధంభాను మోహాత్మయై॥)క॥ హరిమహిమ మున్నుగ బ్రహ్మ। సరసిజసంజాతుఁడైన చతురాన
నుఁడున్। బరికించి యెఱుఁగఁడని నను। దరమనుజులఁ జెప్ప నేల తత్త్వజ్ఞనిధీ॥ గీ॥ శ్రుతులు దమలోన వివరించి చూచియుండ। నలిన
లోచనును నుత్తమశ్లోకచరితు। నమరగణవంద్యమానపాదాబ్జయుగళు। వెదకి కనుఁగొనలేవం దు విమలమతులు॥)క॥ హరి
నాత్మఁ దా। ధనపశుపుత్రమిత్రవనితాతతి పైఁ దగులంబు మానిస। న్న ఘుని విశ్వతోముఖుననన్యగతిం భజియించె నేని వా।
నిసి ఘనమృత్యురూపభవనీరధి నేఁ దరియింపఁ జేయుదున్॥ సీ॥ రూఢిఁ బ్రధానపూరుష నాయకుండను భగవంతుఁడను జగ
త్ప్రభుఁడనైన। నాకంటెనన్యులఁ గైకొనితగిలినయాత్మలు భవభయంబందుదురది। గావున నాయాజ్ఞగడవంగనోడుటం
జేసి వాయువు వీచు శిఖి వెలుంగు। నినుఁడు[illegible]చుఁ దా నింద్రుండు వర్షించు భయమున మృత్యువు పరువు వెట్టు। గాన విజ్ఞానవై
రాగ్యకలితమయిన। భక్తియోగంబునం జేసి పరమపదము। కోరు నయ్యోగివరులు మచ్చరణభజను। లగుచు జరియింపుచు
రు నిర్భయాత్ములగుచు॥ క॥ గురుభక్తిన్ జిత్తము మా। త్పరమై విలసిల్లు నందపర్యంతము మా। త్పురుషులకిహలోకంబునఁ। జిరత
రమోక్షోదయంబు సేకురుచుండున్॥ క॥ అని యిట్లు సన్మునీంద్రుఁడు। జననికి హరిభక్తియోగసంగతి నెల్లన్। వినుపించుచు వెం
డియు నిట్లనియెన్ సమ్మోదచిత్తుఁడగుచుఁ గణంకన్॥ వ॥ అవ్వా యివ్విధంబున భక్తియోగప్రకారంబు సెప్పితి నిఁకఁ దత్త్వలక్ష
ణంబు వేఱు వేఱ నెఱిఁగింతు నే తత్త్వగుణంబుల నెఱింగినరులు ప్రకృతిగుణంబుల వలనాముక్తులగుదురు హృదయగ్రంథివిచ్ఛే
దకంబు నాత్మదర్శనరూపంబునగు జ్ఞానంబాత్మనిశ్రేయసకారణంబు గావున దాని నెఱింగింతు నంతు నాత్మస్వరూపం బెట్టిదని
నననాదియుఁ బురుషుండును సత్త్వాదిగుణశూన్యుండు ప్రకృతిగుణవిలక్షణుండు ప్రత్యక్స్వరూపుండు స్వయంప్రకాశుండు మ
రియు నెవ్వనితోడ నీవిశ్వంబు సమన్వితంబగు। నతండు గుణత్రయాత్మకంబును నవ్యక్తంబు భగవత్సంబంధియును ప్రకృతియం
దు యదృచ్ఛచే లీలావశంబునం బ్రవేశించిన నా ప్రకృతి గుణత్రయమయంబై సరూపంబయిన ప్రజాసర్గంబుఁ జేయంగనుం
గొనియప్పుడు మోహితుండై విజ్ఞానతిరోధానంబునం జేసి గుణత్రయాత్మకంబయిన ప్రకృత్యధ్యాసంబున నన్యోన్యవ్యపే
శనంబగుటయు ననంతంబు ప్రకృతిగుణంబు దనయందు నారోపించికొని క్రియమాణంబులగు కార్యంబుల వలనం గర్తృత్వంబు గలి
గి సంసారబద్ధుండై పారతంత్ర్యంబు గలిగియుండుఁ గర్తృత్వశూన్యుండగు నీశ్వరుండు సాక్షియగుటం జేసి యాత్మకుం గార్య
కారణకర్తృత్వంబులు ప్రకృత్యధీనంబులనియు సుఖదుఃఖభోక్తృత్వంబులు ప్రకృతివిలక్షణుండయిన పురుషునిదనియు నెఱుం
గుదురని చెప్పినవిని దేవహూతి కపిలునకిట్లనియెఁ బురుషోత్తమా ప్రకృతిపురుషులు సదసదాత్మకప్రపంచంబునకుఁ గారణ
భూతులు గావున వానిలక్షణంబు సదసద్వివేకపూర్వంబుగా నానతిమ్మనిన భగవంతుం డిట్లనియె॥ క॥ క్రమమునఁ ద్రిగుణ

మునవ్యక్తమునిత్యముసదసదాత్మకముమరియుఁబ్రధానమనఁగాఁబ్రకృతివిశేషములదియవిశిష్టమనిరిసద్విదులె
లమిన్॥) వ॥ అందుఁబ్రకృతిచతుర్వింశతితత్త్వాత్మకంబై యుండునదియెట్లనినంబంచమహాభూతంబులుంబంచతన్మాత్రలు
జ్ఞానైకగమ్యాత్మకంబులయినత్వక్చక్షుః శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు వాక్పాణిపాదపాయూపస్థలునను దశేంద్రియంబు
లును మనోబుద్ధిచిత్తాహంకారంబులనునంతఃకరణచతుష్టయంబుననుచతుర్వింశతితత్త్వాత్మకంబయిన సగుణబ్రహ్మసం
స్థానంబు సెప్పితినిటమీఁదఁగాలంబనుపంచవింశతితత్త్వంబు సెప్పెదనదిగొందఱుపురుషశబ్దవాచ్యుండయిన యీశ్వరుని
పౌరుషంబుగాలశబ్దంబునఁజెప్పంబడునందురందునహంకారమోహితుండై ప్రకృతినొందుజీవుండు భయంబుఁజెందుఁ
బ్రకృతిగుణసామ్యంబునంజేసివవర్తించినిర్విశేషుండగుభగవంతునిచేష్టావిశేషంబు దేనివలననుత్పన్నంబగునదియు కాలం
బనిచెప్పంబడునదియుజీవరాశ్యంతర్గతంబగుటంజేసి పురుషుండనియు వాని బహిర్భాగవ్యాప్తింజేసి కాలంబనియుఁజె
ప్పంబడు నాత్మమాయంజేసితత్త్వాంతర్గతుండయినజీవునివలనక్షుభితంబై జగత్కారణంబగు ప్రకృతియందుఁబరమపురు
షుండుదనవీర్యంబువెట్టిననాప్రకృతిహిరణ్మయంబయినమహత్తత్త్వంబుపుట్టించెనంతసకలప్రపంచబీజభూతుండునులయ
విక్షేపశూన్యుండునగునీశ్వరుండుసూక్ష్మరూపంబుననాత్మగతంబయినమహదాదిప్రపంచంబులవెలింగింపుచుస్వతేజో
విపత్తింజేసియాత్మప్రస్వాపనంబు సేయునట్టితమంబును గ్రసించెననిచెప్పి వెండియునిట్లనియె॥) క॥ దివ్యమగు వాసుదే
వా। దివ్యూహచతుష్టయంబుద్రిజగములందున్। సేవ్యంబని చెప్పంబడు। భవ్యగుణాదాని నెఱుఁగఁబలికెదనీకున్॥) సీ॥ స
త్త్వప్రధానమై స్వచ్ఛమై శాంతమై యూర్మిషట్కంబులనోసరించి। సురుచిరషాడ్గుణ్యపరిపూర్ణమైనిత్యమైభక్తజనసేవ్య
మైతనర్చి। వలనొప్పచుండునవ్వాసుదేవవ్యూహమంతమహత్తత్త్వమందునొలి। రూఢిఁగ్రియాశక్తిరూపంబుగల్గునహం
కారముత్పన్నమయ్యెనదియు। నవవివైకారికంబు దైజసము దామ। సంబుమూఁడు తెఱంగులఁజరగునందు। దనరు వైకారి
కాదులుమనముకింద్రి। యములకునుగగనముఖ్యభూతములకి రయ॥ వ॥ ఉత్పత్తిస్థానంబై యుండుమరియు॥) సీ॥ అట్టియహం
కారమందధిష్ఠించిసాహస్రఫణామండలాభిరాముఁ। డైతనరారుననంతుఁడుసంకర్షణుండనఁదగుపురుషుఁడుఘనుఁడు।
మహితభూతేంద్రియమానసమయుఁడునై కర్తృత్వకరణత్వకార్యములును। ప్రకటశాంతత్వఘోరత్వమూఢత్వాదిల
క్షణలక్షితోల్లాసియగుచు। నుండునమ్మేటి రెంటవవ్యూహమనఁగ। ఘనవికారంబుఁబొందు వైకారికంబు। వలనవినుముమ
నస్తత్త్వమెలమిఁబుట్టె। మరియు వైకారికంబునుమాతవినుము॥) వ॥ అదియెట్టులంటేని సామాన్యచింతయు విశేషచింతయు
ననంగను సంకల్పవికల్పంబులంజేసి కామసంభవమనంబడు నెద్దియనిరుద్ధాఖ్యంబై నవ్యూహంబునదియుహృషీకంబులకున
ధీశ్వరంబై సకలయోగీంద్రసేవ్యంబగుచుశరదిందీవరశ్యామంబై యుండు వెండియుందైజసంబువలనబుద్ధితత్త్వంబుపుట్టె
దానిలక్షణంబులు ద్రవ్యప్రకాశంబైనజ్ఞానంబునింద్రియానుగ్రహంబునుసంశయంబుమిథ్యాజ్ఞానంబునిద్రయునిశ్చయం
బుస్మృతియుననందగియుండు దైజసాహంకారంబువలనజ్ఞానేంద్రియకర్మేంద్రియంబులు క్రియాజ్ఞానసాధనంబులుగలి
గియుండుఁబ్రాణంబునకుంగ్రియాశక్తియుబుద్ధికిజ్ఞానశక్తియునగుటంజేసియింద్రియంబులకు దైజసత్వంబు గలిగియుం
డుభగవచ్ఛక్తిప్రేరితంబయినదామసాహంకారంబువలనశబ్దతన్మాత్రంబుపుట్టెదానివలననాకాశంబునాకాశంబువలన
శ్రోత్రేంద్రియంబుపుట్టెశ్రోత్రంబుశబ్దగ్రాహియయ్యెశబ్దంబర్థంబునకునాశ్రయంబై శ్రోతకుజ్ఞానజనకంబయ్యె మ
రియునభస్తన్మాత్రంబుసూక్ష్మాకాశంబయాయాకాశంబుభూతంబులకుబాహ్యాభ్యంతరంబులనవకాశంబిచ్చుటయు
నాత్మప్రాణేంద్రియాదులకునాశ్రయంబగుటయుననులక్షణంబులుగలిగియుండుఁగాలగతిచేవికారంబు నొందుశబ్దత
న్మాత్రలక్షణంబగునభంబువలనస్పర్శంబుస్పర్శంబువలనవాయువువాయువుచేస్పర్శగ్రాహియై త్వగింద్రియంబు పు
ట్టెమృదుత్వంబుగఠినత్వంబుశైత్యంబునుష్ణత్వంబుననునవిస్పర్శంబునకుస్పర్శత్వంబనిచెప్పంబడునుమరియువాయువునకు
చాలనంబుపరస్పరవిభాగకరణంబుదన్మేళనంబు ద్రవ్యశబ్దనేతృత్వంబుననంగ గంధవంతంబగుద్రవ్యంబును ఘ్రాణేంద్రి
యంబునొందించుట ద్రవ్యనేతృత్వంబు మూరస్థంబగుశబ్దంబును శ్రోత్రేంద్రియగ్రాహ్యమగు నట్లొనరించుటశబ్దనేతృ
త్వంబుసర్వేంద్రియాత్మకత్వంబుననువిలక్షణంబులై యుండు దైవప్రేరితంబై స్పర్శతన్మాత్రగుణకంబగు వాయువువ
లనరూపంబుదానివలనఁదేజంబుపుట్టెరూపంబు నేత్రేంద్రియగ్రాహకంబయ్యె ద్రవ్యాకారసమత్వంబుద్రవ్యంబునకు
నుపసర్జనంబగుటయుద్రవ్యపరిణామప్రతీతియునివిరూపవృత్తులనంబడుఁదైజసంబునకు సాధారణంబులగుధర్మంబులు

ద్యోతంబన ప్రకాశంబును నంబరుండులాములపాకంబుపిపాసానిమిత్తంబైనపానంబుతుహినమిశ్రంసరాయోకనంబు హిమమగ్నినంబగుశోషణంబుననువృత్తులై యుండుదురూపతన్మాత్రంబువలన దైవచోదితంబై వికారంబునొందు తేజస్సువలన రసతన్మాత్రంబు వుట్టెరసతన్మాత్రంబువలన జలంబువుట్టె జిహ్వయను రసనేంద్రియంబు రసగ్రాహకంబయ్యె నారసంబు కషాయతిక్తకటువన్లమధురాదిభేదంబులననేకవిధంబయ్యె వెండియు నా రసము ద్రవ్యవికారంబునం జేసిరసంబేకంబయ్యు నార్ద్రంబగుటయు ముద్దగట్టుటయు దృప్తిదాతృత్వంబు జీవనంబు దత్తైశైత్యపవనంబు నృహరారణంబు దాపనివారణంబు రూపగతంబయి నజలంబువివియ మరియు నుప్పమించుటయు ననువిజలవృత్తులంబగు రసతన్మాత్రంబువలన దైవచోదితంబై వికారంబునుంబొందినజలంబువలనగంధతన్మాత్రంబువుట్టె దానివలనం బృథ్వియుం గలిగె ఘ్రాణంబు గంధగ్రాహకంబయ్యె నందు నేకంబగుగంధంబు వ్యంజనాదిగతంబయి హింగ్వాదిసమిత్తంబయి సమిశ్రగంధంబను కరంభంబు వ్యంజనాదిగతంబయిన పూతిగంధంబు ఘనసారాదిసమిత్తంబయినసుగంధంబు శతపత్రాదిగతంబగు శాంతగంధంబు లశునాదిగతంబయినయుగ్రగంధంబు పర్యుషితచిత్రాన్నాదిగతంబయిన యామ్లగంధంబు ద్రవ్యావయవవైషమ్యంబునం జేసియ నేకవిధంబై యుండు నదియునుం గాక ప్రతిమాదిరూపంబులం జేసి సాకారతాపాదనంబగు భావనంబు జలాదివిలక్షణత్రయాంతరనిరపేక్షంబయి నస్థితియు జలాద్యాధారతయు ధారణంబు నాకాశావ్యవచ్ఛేదకత్వంబు సకలప్రాణిపుంస్త్వాభివ్యక్తీకరణంబు ననువివి పృథ్వీవృత్తులనం బడునని చెప్పి వెండియు నిట్లనియె నాకాశసాధారణగుణ శబ్దవిశేషగ్రాహకంబు శ్రోత్రంబు వాయ్వసాధారణగుణవిశేష గ్రాహకంబు స్పర్శనంబు తేజోసాధారణగుణవిశేష గ్రాహకంబు చక్షురింద్రియంబు నంభోసాధారణగుణవిశేష గ్రాహకంబు రసనేంద్రియంబు భూమ్యసాధారణగుణవిశేష గ్రాహకంబు ఘ్రాణేంద్రియంబు నాకాశాదిగుణంబులగుచు శబ్దాది కార్యంబులగు వాయ్వాదులందుం గారణాన్వయంబు ననన్నిటికిం బృథ్విసబంధంబు గలుగుటం జేసి భూమియందు శబ్దస్పర్శరూపరసగంధంబులు గలుగుట సహదాదిపృథివ్యంతంబులగు నీయేడు తత్త్వంబులు పరస్పరామిళితంబులై భోగాయతనంబగు పురుషు నింగల్పింప సమర్థంబులై యున్నం జూచి కాలాదృష్టసత్వాదులం గూడి జగత్కారణుండైన గుణ్యపశేషుండును శేషనియామకుండును నంజనాకారుండునగు సర్వేశ్వరుండంతం బ్రవేశింపనంతనన్యోన్యక్షుభితంబులై మిళితంబులై నమహదాదులవలననచేతనాత్మచేత నధిష్ఠితంబగు నొకయండంబు వుట్టె నందు॥ సీ॥ గురుశక్తియగు విరాట్పురుషుండు ప్రభవించె నట్టివిశేషాండమునర్థింబొదవె। సంబ్వాదులావరణంబు నొక్కొక్కటి దశగుణితంబయి తవిలియావరణములై యుండును గ్రమమున లోకంబులను మేలుకల్లుపోలికం దనర్చు। బంకజోదరువిరూపము విలసించు నిలోలతజములం దెలుచున్న। హేమసమయమయినయండంబులో మహాంత। భావుండభవుండు హరిదేవదేవుండఖిల। జేతనారాయణుడు ప్రవేశించియప్పుడు। విష్ణుపదభేదనంబు గావించియుండు॥ సీ॥ కరిమొప్పంగా విరాట్పురుషుండు వెలుంగొందు నా విరాట్పురుషుని యాననంబు। వలనను వాణియు వాణితో వహ్నియు నాసబువలనం బ్రాణములం గూడి। ఘ్రాణేంద్రియంబయ్యె ఘ్రాణంబువలనను వాయువులును బ్రాణవాయువులును। నందునక్షులు వచ్చునందును యాగ్యుండునంతభిద్యానంబునర్థిం జేయ। గర్ణములు జాతమయ్యెం దత్కర్ణసమితివలన శ్రోత్రేంద్రియంబు దిక్కులును గలిగె। ద్వక్కు చేశ్మశ్రురోమవితానకములు। నోషధీవ్రాతమును భవమందె మరియు॥) గీ॥ దానివలనను మేఢ్రంబు గానంబడియెం। బరగ రేతంబువలనను నాపంబు వుట్టె। గుదమువలనను పానంబును దయమయ్యె। దానివలనను మృత్యువు దగ జనించె॥) క॥ కరములవలనను బలమును। నిరవుగ నారెంటివలననింద్రుండును పాదాంబురుహంబులవలనగతియు। నరుమగ నారెంటివలన హరియును గలిగెన్॥) క॥ ఘననాడీపుంజమువల। ననురక్తము దానివలననములును జఠరంబున నాకలియును దప్పియు। నన యమునా రెంటివలననబ్ధులువుట్టెన్॥) క॥ వినుహృదయమువలననుమన। మును మనమునం దుహిమకరుండు బుద్ధియుం జిత్తంబున బ్రహ్మా క్షేత్రజ్ఞుండును గలిగిరియవ్విరాజుండుర్విబూసుపతన్॥) వ॥ మరియు విరాట్పురుషునందుదయించిన వ్యష్టిరూపంబులగు నాకాశాదిభూతంబులు శబ్దంబు మొదలగు భూతతన్మాత్రంబులు వాగాదీంద్రియజాతంబు తదధిదేవతలు నుతమంతనసమష్టిరూపుండగు క్షేత్రజ్ఞుం బ్రవృత్తిప్రవర్తకుం జేయ నసమర్థంబులయ్యె నెట్లనిన దేవాధిష్ఠితంబులగు నింద్రియంబులు దాము వేర్వేఱ నయ్యీశ్వరునిం బ్రవృత్త్యున్ముఖుం జేయనోపక క్రమంబునం దత్తదధిష్ఠానాదులనొందెనందు నగ్నివాగింద్రియంబుతోడ ముఖంబు నొంది ప్రవర్తించిన విరాట్పురుషాఖ్యంబగు వ్యష్టిశరీరజాతంబనుత్పన్నంబయ్యెనంత నాస

యు ఘ్రాణేంద్రియంబుతోడ వాయువుం గూడిన నటివ యమ్యె నాదిత్యుం డుచక్షురింద్రియము తోడ నేత్రంబుల నొందిన వృథాసనంబయ్యె దిగ్దేవతాకంబు లగు కర్ణంబులు శ్రోత్రేంద్రియంబుతోం గూడిన విరాట్పురుషు పేరనాయోగ్యంబయ్యె నో షధులు రోమంబులం దవ్వగింద్రియంబు జెంద విఫలంబయ్యె నదైవంబగు మేఢ్రంబు రేతంబు నొందినం దత్పూర్యకరణావకాశం బయ్యెబ పడి గుదంబు మృత్యువుతోడ నపానేంద్రియంబు జేరినను నిహైన్యంబు నొందె విష్ణుదేవతాకంబులగు చరణం బులుగతితోం గూడిన ననీశ్వరంబయ్యె బాణేంద్రియంబులింద్ర దైవంబులగుచు బలంబు నొందిన శోహీనంబులయ్యె మరియు నాడులు సదీకంబులై లోహితంబు నొందిన నిరర్థకంబులయ్యె నుదరంబు సింధువులతోడం జేరి క్షుత్పిపాసలం బొందిన వ్యర్థంబయ్యె హృదయంబు మనంబుతోడం జంద్రు నొందిన నూరకయుండె బుద్ధి బ్రహ్మ నిదైవతంబు హృదయంబు నొందినని ష్ఫలంబయ్యె జిత్తం బభిమానంబుతోరుద్రునిం జెందినం విరాట్పురుషు జాతంబు నున్నతంబయ్యె నంతం జైత్యుండగు క్షేత్రజ్ఞుండు హృదయాధిష్ఠానంబు నొందిచిత్తంబుతోడం బ్రవేశించినవిరాట్పురుషుండు సలిలంబునుండి బ్రహ్మాండంబు నొంది ప్రవృత్తుండయ్యెను విరాట్పురుషుండు పురుషునిం బ్రాణాపలుతమ బలంబు చేభావ న్నపే రితంబులగుచు నుత్థాపనాసమర్థంబులగు చందంబున నగ్న్యాదులు స్వాధిష్ఠానసహితంబులగు నింద్రియంబులతోడ దేవాది శరీరంబుల నొందియు నశక్తంబులయ్యె నని మరియు నవ్విరాట్పురుషుని నవరతభక్తిం జేసి విరక్తులైయాత్మలయం దువివేకంబు గలమహాత్ములు చింతింపుమ రియుం బ్రకృతిపురుష వివేకంబున మోక్షంబు ప్రకృతిసంబంధంబు సంసారంబు గలుగు నని చెప్పి మరియు నిట్లనియె॥

సీ। జనునకసత్త్వరజస్తమోగుణమయమై న ప్రాకృతకార్యమగుశరీర।గతుండయ్యుం బురుషుండు గణగి ప్రాకృతములు నగుసుఖదుఃఖమోహములవలనం। దనుమనరత్వంసగాడు వికారవిహీనుండు త్రిగుణరహితుండు నగుచు।బలసన్నిర్మలజలప్రతిబింబితుండైన దినకరుభంగి వర్తించుచునట్టి। యాత్మ ప్రకృతిగుణంబులయందు దగులు। వడియహంకారమూఢుండై తొడరి యేనుండగణంగినిఖిలంబు నేనెల్లకర్తనని ప్రపంచవశతను బ్రకృతిదోషములం బొందు॥ క॥ సురతిర్యఙ్మనుజస్థావరరూపములగుచుం గర్మవాసనచేతన్। బరవైనమిశ్రమోహములం। దిరముగ జనియించి సంసృతిం గ్రాగొనితాన్॥ క॥ ఘనసచరింపుచు విషయధ్యానంబునం జేసి స్వాప్నికార్థాగమసం।ధానము రీతిని సత్వశ।మానసుండగుచుం భ్రమించు మతిలోలుండై॥ అట్లు గావున॥ గీ। ప్రాని మోక్షార్థియగువాండు దీవ్రభక్తి యోగంబు చేత విరక్తిం బొంది। మనమువశముగం జేసి యమనియమాది। యోగమార్గక్రియాభ్యాసయుక్తిం జేసి॥ సీ॥ శ్రద్ధాగరిష్ఠుండై సత్యమై నట్టి మద్భావంబు మత్పాదసేవనంబు। వర్ణిత మత్కథావర్ణనంబును సర్వభూతసమత్వము జాతవైరంబును బ్రహ్మచర్యంబు ఘనమౌనమాదిగాంగల నిజధర్మసంగతులం జేసి సంతుష్టుండు మితాశనుండు నేకాంతరుచియు మననశీలుండు శాంతుండు మిత్రుం డగుచు మిత్రత్వమునం గృపం దగిలి యాత్మ। కలితజ్ఞానియై బంధకరములను। ఘనశరీరపరిగ్రహాత్మకంబయినయహంకారము చేసి వర్తింపవలయును మరియు॥ వ॥ జీవేశ్వరతత్త్వజ్ఞానంబునం జేసి నివృత్తంబగు బుద్ధి తదవస్థానంబును గలిగి సూరిభూతేతరదర్శనుండై జీవాత్మజ్ఞానంబునం జేసి చక్షురింద్రియంబున సూర్యునిదర్శించు చందంబున నాత్మనాయకుండగు శ్రీమన్నారాయణు నిదర్శించి నిరుపాధికంబై మిథ్యాభూతంబగు నహంకారంబునసద్రూపంబు చేం బ్రకాశమానంబగుచుం బ్రధానకారణంబునకు నధిష్ఠానంబుగా న్యంబునకుం జక్షువుం బోలి ప్రకాశకంబు సమస్తకార్యకారణానుస్యూతంబు పరిపూర్ణంబు సర్వవ్యాపకంబును బ్రహ్మం బుబొందు మనని చెప్పి వెండియు నిట్లనియె॥ సీ॥ వినుమాత్మవేత్త సచ్చిత్స్వరూపంబు నెఱుంగంగంబడునది యెట్లటన్న। గగనస్థుండగు దినకరుకిరణచ్ఛాయ జలములగృహపద్మజాలకములవలనం గోచిన ప్రతిఫలితంబు చేతం దానూహింపంబడిన యట్లు మనసిపగిది। వర్తిమనోబుద్ధ్యహంకారత్రితయనాడీప్రకాశము చేతలీల నెఱుంగ। వచ్చు నాత్మస్వరూపంబు వలతిగాంగ। చిత్తమునం దోచునం దితశ్రీం దనర్చి। యస్మహామూర్తి సర్వభూతాంతరాత్ముం। డగుట నాత్మజ్ఞులకుం గాననగును మరియు॥ వ॥ జీవుండు సుషుప్త్యాద్యవస్థలయందుం బరమాత్మానుషక్తుండు భూతాదితత్త్వంబులు లీనంబులై ప్రకృతియందు వాసనామాత్రంబు గలిగి యకార్యకరణంబులు గా నున్న సుషుప్తిసమయంబునం దానిస్తంద్రుండ యుచు నితరంబు చేతం గప్పంబడనివాండై పరమాత్మానుభవంబు సేయుచుండు నని చెప్పిన విని దేవహూతి యిట్లనియె॥ సీ॥ విమలాత్మ యీపృథివికి నిగంధమునకు సలిలంబునకును రసంబు మరి। యన్యోన్యమగు నవినాభావసంబంధమైన సంగతిం బ్రకృత్యాత్మలకును। సతతంబున న్యోన్యసంబంధమై యుండు ప్రకృతి దానయ్యాత్మం బాయు టెట్లు। దలపోయ నొకమ్మాటు తత్త్వబోధము చేత భవభయంబు

లనెల్లఁబాయుకెట్లు। వచ్చి క్రమ్మఱంబుట్టనిజాడయేది। యిన్నియునుఁదెలియనానతియ్యిచ్చిననన్నుఁ। గరుణఁ జేపవే దేవగణ
సుసేవ్య। భక్తలోకానుగంతవ్య పరమపురుష॥) వ॥ అనినభగవంతుండిట్లనియె నివృత్తంబయిన స్వధర్మంబునఁ నిర్మలాంతఃక
రణంబునఁ సునిశ్చితంబయిన మద్భక్తియోగంబున సత్కథాశ్రవణసంపాదితంబయిన వైరాగ్యంబున దృష్టప్రకృతిపురు
షయాథాత్మ్యంబగు జ్ఞానంబున బలిష్ఠంబయి కామానభిష్వంగంబగు విరక్తివలనఁ దపోయుక్తంబయిన యోగంబునను
తీవ్రంబయిన చిత్తైకాగ్రతనుం జేసి పురుషునిఁదగు ప్రకృతి దందహ్యమానంబై తిరోధానంబును బొందు నదియెట్లనిన యరణి
గతంబయిన వహ్ని చేతరణి దహింపఁబడుచందంబున జ్ఞానంబునం దత్త్వదర్శనంబునం జేసి నిరంతరంబు దృష్టదోషయగు ప్రకృ
తి జీవునిచేత భుక్తభోగయై విడువంబడు నని చెప్పి॥) క॥ విను ప్రకృతినైజమహిమం। బునఁ దనలోనున్నయట్టి పురుషునకుమ
హా। ఘనకును శుభవిస్ఫురణం। బనయము గావింపఁజాల దదియెట్లనినన్॥) చ॥ పురుషుఁడు నిద్రవోఁగలలఁ బొందు ననర్థక
ముల్ ప్రబోధమున్। దరయఁగ మిథ్యలై పురుషునందు ఘటింపని కైవడిన్ బరే। శ్వరునకు నాత్మనాథునకు సర్వశరీరికిఁ గర్మసా
క్షికిన్। బరువడిఁ బొందవెన్నటికిఁ బ్రాకృతదోషములంగనామణీ।) అని వెండియు నిట్లనియె॥) సీ॥ అధ్యాత్మతత్పరుఁడగు వాఁ
డు పెక్కుజన్మంబులఁ బెక్కుకాలంబులందు। బ్రహ్మపదప్రాప్తిపర్యంతము సుభుక్తసర్వార్థ వైరాగ్యశాలియగుచుఁ। బూ
ని నాభక్తులచేనుపదేశింపఁబడిన విజ్ఞానసంపత్తిచేతఁ। బరఁగి ప్రబుద్ధుఁడై బహువారములు నూరి మత్ప్రసాదప్రాప్తిమతిఁ
దనర్చు। నిజపరిజ్ఞానవిచ్ఛిన్ననిఖిలసంశ। యుండు నిర్ముక్తలింగదేహుండునగుచు। ననఘు యోగీంద్రహృద్ధ్యేయమగు మదీయ
దివ్యధామంబు నొందు సందీప్తుఁడగుచు॥) వ॥ మరియు నణిమాద్యష్టైశ్వర్యంబులు మోక్షంబునకు నంతరాయంబులు గావున
వానియందు విగతసంగుండు మదీయచరణసరోజస్థితలలితాంతరంగుండునగు వాఁడు మృత్యుదేవతనపహసించి మోక్షం
బు నొందు నని చెప్పి వెండియు యోగలక్షణప్రకారంబు వినిపింతు వినుము నిభగవంతుండయిన కపిలుండు నిజమాతకిట్లనియె॥
క॥ ధీనిధులయ్యును యోగవి। ధానంబునఁ జేసి మనము నగవిమలంబై। మానితమగు సత్పదముఁ। బూనుదు రా యోగధర్మము
లనెఱిఁగింతున్॥) వ॥ అదియెట్లనిన శక్తికొలఁది స్వధర్మాచరణంబు శాస్త్రాచారంబులవినిషిద్ధధర్మకర్మంబులు మానుటయు
దైవికంబై వచ్చిన యర్థంబువలన సంతోషించుటయు మహాభాగవతశ్రీపాదారవిందార్చనంబు గ్రామ్యధర్మనివృత్తియు
మోక్షధర్మంబులయందు రతియు మితంబై శుద్ధంబైన యాహారసేవయు విజనంబై నిర్బాధకంబయిన స్థానంబున నుండుట
యు హింసారాహిత్యంబు సత్యంబు నస్తేయంబు వసనకెంతయర్థంబు పయోగించు నంతయర్థంబ స్వీకరించుటయు బ్రహ్మచ
ర్యంబు దపశ్శౌచంబులు స్వాధ్యాయపఠనంబు పరమపురుషుండయిన సర్వేశ్వరునియర్చనంబు మౌనంబు నాసనజయంబు
నుం జేసి స్థైర్యంబు ప్రాణవాయుస్వవశీకరణంబు నింద్రియనిగ్రహరూపంబైన ప్రత్యాహారంబు మనంబుచే నింద్రియం
బుల విషయంబులవలన మరలించి హృదయమందు నిలుపుటయు దేహగతంబయిన మూలాధారాదిస్థానంబులలో నొక్క
స్థానంబునందు హృదయగతంబయిన మనస్సుతోడం గూడ బ్రాణధారణంబు వైకుంఠుండయిన సర్వేశ్వరుండు ప్రవర్తించిన
దివ్యలీలాచరిత్ర ధ్యానంబు మానసైకాగ్రకరణంబు పరమాత్మయగు పద్మనాభుని సమానాకారతయు నిదియునుంగాక త
క్కిన వ్రతదానాదులం జేసి మనోమృష్టంబైన యసన్మార్గంబును బరిహరించి జితప్రాణుండై మెల్లన యోజించి శుచియై నదే
శంబునం బ్రతిష్ఠించి విజితాసనుండై యభ్యస్తకుశాజినచేలోత్తరాసనంబునయిన యాసనంబు చేసి ఋజుకాయుండై ప్రా
ణమార్గంబును గుంభకరేచకపూరకంబులం గోశశోధనంబు చేసి కుంభకపూరకంబులచేతం బ్రతికూలంబు గావించి చంచ
లంబయిన చిత్తంబు సుస్థిరంబు గావించి తీవ్రంబయిన యమంబునం బ్రతప్తంబై విగతసమస్తదోషంబగు చామీకరంబు కరణి
విరజంబు చేసి జితమారుతుండగు యోగికిం గ్రమ్మఱం బ్రాణాయామంబులను పావకునిచేత వాతపైత్యశ్లేష్మంబులను దో
షంబుల భస్మీకరణంబులు చేసి ధారణంబులచేతఁ గిల్బిషంబులను బ్రత్యాహారంబుచేత సంసర్గంబులను రాగంబుల దహనం
బు జేసి సత్త్వాదిగుణంబుల ననివారించి స్వనాసాగ్రావలోకనంబు చేయుచు॥) సీ॥ దరదరవిందసుందరపత్రరుచిరాక్షు సల
లితశ్రీవత్సకలితవక్షు। నీలనీరదనీలనీలోత్పలశ్యాము నలిమాలాకులవనమాలికాభిరాముఁ। గౌస్తుభకలితముక్తాహారయుత
కంధు యోగిమానసపంకజోపకంధు। సతతప్రసన్నసస్మితవదనాంభోజు దినకరకోటిసందీప్తతేజు। సలలితానర్ఘ్యరత్న
కుండలకిరీట। హారకంకణకటకకేయూరముద్రి। కాతులాకోటిభూషాభాక్ప్రసోఢుఁ। గింకిణీయుతమేఖలాక్లిన్నజఘను॥) మ
రియు॥) సీ॥ కంజాతకింజల్కపుంజరంజితపీతకౌశేయవాసు జగన్నివాసు। శత్రుభీకరచక్రశంఖగదాపద్మవిహితచతుర్బా

విగతమోహుఁ । సుతభక్తలోకమనోనేత్రవర్షిష్ణులాలితసద్గుణాలంకరిష్ణు।వరకుమారకవయఃపరిపాకుసుశ్లోకుసుందరాకారుయశోవిశాలు।సకలలోకనమస్కృతచరణకమలు।భక్తలోకపరిగ్రహప్రకటశీలు।దర్శనీయమనోరథదాయిగీర్తనీయతీర్థయశోవదానీయమూర్తి॥ వెండియు॥)క॥అనుపమగుణసంపూర్ణుని।ననఘునిసుస్థితునిగతునినాసీనుశయాను।నునిభక్తహృద్గుహాశయు।ననిశ్వేశ్వరుననంతునుత్తమచరితుఁ॥)మ॥విమలంబైపరిశుద్ధమైతగుమనోవిజ్ఞానతత్త్వప్రబోధమతిన్నిల్పితదీయమూర్తివిభవధ్యానంబుగావించి।తత్తముసర్వాంగవిమర్శనక్రియలకుఁ దార్కొల్పిప్రత్యంగముఁ।సుమహాధ్యానముసేయఁగావలయుఁబోధశుద్ధాంతరంగంబునఁ॥అదియెట్టిదనిన॥)సీ॥హలకులిశాంకుశజలజధ్వజచ్ఛత్రలాలితలక్షణలక్షితములు।సలలితనఖచంద్రచంద్రికానిర్ధూతభక్తమానసతమఃపటలములును।సురుచిరాంగుష్ఠనిష్ఠ్యూతగంగాతీర్థమండితహరజటామండలములు।నంచితధ్యానపారాయణజనభూజకలుషపర్వతదీప్తకులిశములును। దాసలోకమనోరథదాయకములు।చారుయోగిమనఃపద్మషట్పదంబు।లనఁగదనరినహరిచరణాబ్జములను।నిరుపమధ్యానమునమదినిలుపవలయు॥)చ॥కమలజుమాతయైసురనికాయసమంచితసేవ్యమానయై। కమలదళాభనేత్రములుగల్గిహృదీశ్వరభక్తినొప్పునకమలనిజాంకపీఠమునఁగైకొనియొత్తుబరేశుజానుయుగ్మముహృదయారవిందమునమక్కువఁజేర్చిభజింపఁగాదగుఁ॥ఉ॥చారువిహంగవల్లభునిభుజంబులమీదవిరాజమానసు।శ్రీరుచినుల్లసిల్లియతసీకుసుమద్యుతిఁజాలనొప్పువం।కేరుహనాభునూరువులకిల్బిషభక్తిభజించిమానసాం।భోరుహమందునిల్పఁదగుఁబోమునికోటికినంగనామణీ॥)క॥ పరిలంబితమృదుపీతాం।బరకాంచీగుణనినాదభరితంబగున।ప్పురుషోత్తమునినితంబముఁ।దరుణీభజియింపవలయుఁదద్దయుప్రీతిఁ॥)క॥వినుభువనాధారత్వం।బునఁదగివిధిజననహేతుభూతంబగున।వ్వనజాతముచేఁగడుమిం।చినహరినాభీసరస్సుఁజింతింపదగుఁ॥) గీ॥దివ్యమరకతరత్నసందీప్తలలిత।కుచములనుమౌక్తికావళిరుచులదనరి।యుందిరాదేవిసదనమైయొసకమెనగు।వక్షమాత్మలఁదలపోయవలయుఁజుమ్ము॥)మ॥నిరతంబుఁభజియించుసజ్జనమనోనేత్రాభిరామైకసు।స్థిరదివ్యప్రభగల్గుకౌస్తుభరుచిశ్లిష్టంబునైయొప్పునా।వరయోగీశ్వరవంద్యమానుఁడగుసర్వస్వామిలక్ష్మీశుకం।ధరమాత్మఁగదియించితద్గుణగణధ్యానంబుసేయందగుఁ॥)క॥ఘనమందరగిరిపరివ।ర్తననికషోజ్జ్వలితకనకరత్నాంగదముల్।దనరనధిలోకపాలకు।లనుగల్గినబాహుశాఖలనుదలపఁదగుఁ॥)వ॥ మరియువిమతజనాసహ్యంబులైనసహస్రారంబులంగలుగుసుదర్శనంబునుసరసిజోదరకరసరోరుహంబందురాజహంసరుచిరంబైన శంఖంబునరాతిభటశోణిత కర్దమలిప్తాంగంబైభగవత్ప్రీతికారిణియగుకౌమోదకియునుబంధుగసుగంధగంధానుబంధమందగంధవహాహ్వాయమానపుష్పంధయఝంకార నినదవిరాజితయైజయంతీవనమాలికయునుజీవతత్త్వంబైనకౌస్తుభమణియునుప్రత్యేకంబధ్యానంబు సేయందగు వెండియుభక్తసంరక్షణార్థంబంగీకరించుదివ్యమంగళవిగ్రహంబునకనురూపంబైనయాననంబునుమకరకుండలమణినిచయమండితముకురోపమాననిర్మలగండమండలంబునుసతతశ్రీనివాసంబులైనలోచనపంకజంబులనులాలితభ్రూలతాజుష్టంబుమధుకరసమానరుచిచికురవిరాజితంబునైనముఖకమలంబునుధ్యానంబుగావింపవలయుమరియుశరణాగతులకభయప్రదంబులగుచునెగడుపాణిపంకేరుహంబులమనంబునదలపవలయు॥)క॥గురుఘోరరూపకములై।జరగెడుతాపత్రయోపశమనార్థముశ్రీహరిచేతనిసృష్టములగు।కరుణాలోకములఁదలపఁగాఁదగుబుద్ధిఁ॥)క॥ఘనరుచిగలమందస్మిత।మునకనుగుణమగుప్రపాదమునుఁజిత్తములో।నునిచిధ్యానముసేయం।జనుయోగిజనాళికెపుడుసౌజన్యనిధీ॥)గీ॥ప్రణతశిరులైనట్టిభూజనములశోకబాష్పాంబుజలధిసంశోషకంబు।నత్యుదారతమముహరిహాసమెపుడు।దలఁపఁగవలయునాత్మలోఁదవిలివినుము॥)సీ॥మునులకుమకరకేతునునకుమోహనంబయినస్వకీయమాయావిలాస।మునరచితంబయినభ్రూమండలంబునుమునిమనఃకుహరసంవర్ధమాను।డగునీశ్వరునిమందహాసంబునవపల్లవాధరకాంతిచేనరుణమయిన।మొల్లమొగ్గలకాంతినుల్లసంబాడెడుదంతపఙ్క్తియుమదిఁదలఁపవలయు।వెలయనీరీతినన్నియువేఱువేఱ।నంచితధ్యాననిర్మలస్థానములుగ।మనములోగనుమనిచెప్పిమరియుఁబలికె। దేవహూతికిఁగపిలుండుదేటపడఁగ॥)సీ॥ ఈప్రకారమునసర్వేశ్వరునందునుబ్రతిలబ్ధభావసంపన్నుఁడగుచుఁ।జిరతరసద్భక్తిచేఁబ్రవృద్ధంబయినయతిమోదమునఁబులకితశరీరుఁ। డగుచుమహోత్కంఠనానందబాష్పముల్ జడిగొనఁబరితోషజలధిఁగ్రుంకి।భగవత్స్వరూపమైభవగుణగ్రాహకమగుచుమత్సంబంధమనుకరించి।సుమహితధ్యానమునఁబరంజ్యోతియందు।మనముఁజాలనియోజించిమహిమఁదనరు। మోక్షపదమాత్మలోననపేక్షసేయు।వసను

వర్తనుఁడయిన మహాత్ముఁడెపుడు॥ వ॥ అదిగావున ముక్తి నపేక్షించు మహాత్ముండగు వానిచిత్తంబు విముక్తంబయి సభగవద్వ్యతిరిక్తాశ్రయంబు గలిగి విషయాంతరశూన్యంబయి విరక్తిం బొందుటం జేసి పురుషుండు శరీరభావంబుల ననన్యభావంబగు నిర్వాణపదంబు సూక్ష్మంబగు తేజంబు దనకంటె నధికంబగు తేజంబుతోడ సమానాకారంబునగు చందంబున నిచ్ఛయించు వెండియు॥ సీ॥ పురుషుఁడు చరమమై భువి యన్యవిషయనివృత్తమై తగ నివర్తించు చిత్త। వృత్త్యాదులును గల్గి వెలయంగ నాత్మీయగుణమహిమను నిష్ఠుఁడయి లభించు। సుఖదుఃఖములను నస్సున దలంపక యహంకారధర్మంబులు గాదలంచి। యనయంబు సాక్షాత్కృతాత్మతత్త్వము గల్గునతఁడు జీవన్ముక్తుఁడం ధ్రువధీరు। లతఁడు నేచందమున నుండు నని వినుము। తన శరీరంబు నిలుచుటయును జరించుటయును గూర్చుండుటయును నేమియు నెఱుంగ। కర్థి వర్తించు వినుతల్లి యతఁడు మఱియు॥ వ॥ మదిరాపానంబునం జేసి మత్తుండగు వాఁడు దనకుం బరిధానంబగు నంబరంబు మఱచి వర్తించు చందంబునఁ దన శరీరంబు దైవాధీనంబున నశ్వరంబని తలంచి యాత్మతత్త్వనిష్ఠుండై యుపేక్షించు నదియునుం గాక సమాధియోగంబునం జేసి సాక్షాత్కృతాత్మతత్త్వంబు గలవాఁడై స్వాప్నికశరీరంబు చందంబున యావత్కర్మఫలానుభవపర్యంతంబు పుత్రదారసమేతంబగు ప్రపంచంబు ననుభవించి యటమీఁదఁ బుత్రదారాదిసంబంధంబు వలనం బాసి వర్తించు॥ సీ॥ సుతదారమిత్రానుజులకంటె మర్త్యుండు భిన్నుఁడై వర్తించుచున్న రీతి। విస్ఫులింగోల్ముకవిపులధూమముల చే హవ్యవాహనుఁడు వేఱయిన రీతి। వలనొప్ప దేహంబు వలన నీ జీవాత్మ పరికింప భిన్నరూపమున నుండుఁ। దవిలి భూతేంద్రియాంతఃకరణంబుల భాసిల్లుచున్న యా ప్రకృతిరూప। బ్రహ్మమున కాత్మదా బృహద్భావమగుచు। ద్రష్టయగు బ్రహ్మసంజ్ఞ చే దనరుచుండు। నఖిలభూరిప్రపంచంబులందుఁ దన్నుఁ। దవిలి తనయందు నఖిలభూతములఁ గనుచు॥ వెండియు॥ సీ॥ వరుస ననన్యభావంబులఁ జేసి భూతావళియందుఁ దదాత్మకత్వ। మునఁ జూచు నాత్మీయఘనతరోపాదానములయందుఁ దవిలియున్ముల వెలుంగు। నిట్టి దివ్యజ్యోతి యేకమయ్యును బహుభావంబుల నుదోచు ప్రకృతిగతుఁడు। నగుచున్న యాత్మయుఁ బొగడొందు దేవతిర్యఙ్మనుష్యస్థావరాదివివిధ। యోనులను భిన్నభావంబు నొందుటయును। జాలఁ గల్గు నిజగుణవైషమ్యమునను। భిన్నుఁడై వెల్గుఁ గావునఁ బేర్చి యతఁడు। దేహసంబంధియగుచు వర్తింపుచుండు॥ క॥ భావింపసదసదాత్మక। మై వెలయుచు మఱి విభావ్యమగుచు స్వకీయం। బై వర్తింపుచుఁ బ్రకృతిని। భా

శ్రీ కపిలుండు దేవహూతికి భక్తియోగమును దెలియఁజేసుట.

వమునఁ దిరస్కరించు భవ్యస్ఫూర్తిన్॥ వ॥ ఈ యాత్మ నిజస్వరూపంబునం జేసి వర్తించు నని కపిలుండెఱింగించిన విని దేవహూతి వెండియు నిట్లనియె మహాత్మా మహదాదిభూతంబులకుం బ్రకృతిపురుషులకుం గలిగిన పరస్పరలక్షణంబులను దదీయస్వరూపంబుల నెఱింగించితి నింక నీ ప్రకారంబున సాంఖ్యంబునందు నిరూపింపంబడునట్టి ప్రకారంబును భక్తియోగమాహాత్మ్యంబును బురుషుండు భక్తియోగంబునం జేసి సర్వలోకవిరక్తుండగునట్టి యోగంబును ప్రాణిలోకంబునకు సంసారంబనేక విధంబులై యుండుం గావునం బరాపరుండవై కాలస్వరూపివయిన నీస్వరూపంబు నే నీవలని భయంబునం జేసి జనులు పుణ్యకర్మంబులు సేయుచు మిథ్యాభూతంబయిన దేహంబునందు నాత్మాభిమానంబు సేయుచు మూఢుండై కర్మంబులందు నాసక్తంబైన బుద్ధిం జేసి విభ్రాంతుండగుచు సంసారస్వరూపంబగు మహాంధకారంబునం జిరకాలప్రసుప్తుండైన జనుని బ్రబోధించుకొఱకు యోగభాస్కరుండవై యావిర్భవించిన పుణ్యాత్ముఁడవు గావున నాకు నిన్నియుం దెలియ సవిస్తరంబుగా నానతిమ్మనిన దేవహూతికిఁ గపిలుం డిట్లనియె॥ క॥ నలినాయతాక్షి వినుజన। ములఫలసంకల్పభేదమునఁ జేసి మదిం। గల భక్తియోగమహిమం। బలవడఁగ ననేకవిధములనఁ దగు నవియున్॥ వ॥ వివరించెద తామసరాజససాత్త్వికాది భేదంబులం ద్రివిధంబై యుండు నందు దామసప్రకారం బెట్టి దనిన॥ గీ॥ సతతహింసాతిదంభమాత్సర్యరోష। తమములనుఁ జేయుచును భేదదర్శి యగుచు బరగ నాయందు గావించు భక్తిదలప। దామసంబునదగు వాఁడు దామసుండు॥ క॥ ఘనవిషయప్రావీణ్యము। లనుమహదైశ్వర్యయశములను బూజాద్యర్థానినను నర్థి భజించుట। చను రాజసయోగమనఁగ సౌజన్యనిధీ॥ చ॥ అనుపమపాపకర్మపరిహారముకై భజనీయుఁడయిన శోభనచరితుఁడితండనుచు భావమునందలపోసి భక్తిచే। ననితరయోగ్యశక్తి భగవదర్పణబుద్ధి నెనర్చి కర్మముల్। జనహితకారివై నెగడు సాత్త్వికయోగమనంగఁ జొప్పడున్॥ చ॥ మనుసుత మద్గుణశ్రవణమాత్ర లభించిన యట్టి భక్తిచే। ననఘుఁడ సర్వశోభనగుణాశ్రయుఁడన్ బరమేశ్వరుండనై। తనరిన నన్నుఁ జెందిన యుదాత్తమనోగతు లవ్యయంబులై। వననిధిగామియయిన సురవాహినిఁ బోలి ఫలించు నిమ్ములన్॥ క॥ హేయగుణరహితుఁడనగల। నాయందలి భక్తిలక్షణ

ముఁదెలిపితినర। బాయకనిర్హేతుకముగ। జేయుమదీయప్రతైకవిరతరభక్తిర॥) వ॥ నిష్కాములయినమదీయభక్తులకు నట్టిభక్తియోగంబుసాలోక్యసార్ష్టిసామీప్య సారూప్యసాయుజ్యంబులకుసాధనంబుగావునమహాత్ములగువారుదమ మనోరథఫలదాయకంబులయిననుమదీయసేవావిరహితంబులయినయితర కర్మంబులనాచరింపనొల్లరుదీనినాత్యంతిక భక్తియోగంబని చెప్పుదురుసత్వరజస్తమోగుణవిహీనుండయినజనుండుమత్స్వరూపంబునుంబొందుననిచెప్పి మరియుని ట్లనియె॥) సీ॥ నిత్యనైమిత్తికనిజధర్మమునగురుశ్రద్ధాగరిష్ఠత జతురపాంచ। రాత్రోక్తహరిసమారాధనక్రియలనునిష్కా మనంబున నెఱిమదీయ। విగ్రహదర్శనవినుతిపూజావందనధ్యానసంశ్రవణములఁగర్మ। సంగిగాకుండుటసజ్జనప్రకరాభి మానంబునొందుటహీనులందు। జాలననుకంపసేయుటసములయందు। మైత్రినెరపుటయమనియమక్రియాదియైన యోగంబుచేతనాధ్యాత్మికాధి। భౌతికాదులఁదెలుసుటపలుకుటయును॥ మఱియును॥) క॥ హరిగుణమంగళకీర్తన। పరుడైత గనార్జవమునభగవత్పరులర। గరమనురక్తిభజించుట। నిగహంకారమునునుంటనిశ్చలుడగుటర॥) క॥ ఇవిమొదలుగాఁగఁగలు గుభాగవతుద్దేశస్వధర్మకలితుండై వీ। నివలనఁబరిశుద్ధగతిం। దవిలినమదిగలుగుబుణ్యతముడెయ్యెడలర॥) గీ॥ గురుతరానే కకల్యాణగుణవిశిష్టుఁ। డనఁగనొప్పిననన్నుబొందునఁడఁగొనక। పవనవశమునబుష్పవులపరిమళంబు। ఘ్రాణముననావరించు నకరణిమెఱసి॥) చ॥ అనిశముసర్వభూతహృదయాంబుజవర్తియనందనచ్ఛునీ। శుననునవజ్ఞజేసిమనుజుండొగిమత్ప్రతిమార్చ నావిడంబనమునమూఢుఁడై యుచితభక్తినినన్నుభజింపఁడేనియ। మ్మనుజుడుభస్మకుండమునమానకవేల్చినయట్టివాడ గుర॥) సీ॥ అజ్ఞానినిఖిలభూతాంతరాత్ముఁడునయిననాయందుభూతగణంబునందు। నతిభేదదృష్టిమాయాపులై సతతంబు పాయకవైరానుబంధనిరతు। లగువారిమనములఁదగులదుశాంతియెన్నటికయిన నేనునాకుటిలజనుల। మానకయెపుడు సామాన్యాధికద్రవ్యసమితిచేమత్ప్రదార్చనమొనర్ప। నర్థినాచిత్తమునముదంబందుచుండు। ననుచునెఱిగించిమఱియునిట్ల నియెఁగరుణఁ। గలితసద్గుణజటిలుఁడకపిలుడెలమిఁ। దల్లితోడగుణవతీమతల్లితోడ॥) సీ॥ తరళాక్షివినుమచేతనదేహముల కంటెఁజేతనదేహముల్ శ్రేష్ఠమందుఁ। బ్రాణవంతంబులై స్పర్శనజ్ఞానంబుగలుగుచైతన్యవృత్తులకంటె। ఘనరసజ్ఞా నసంకలితచేతనులుత్తములురసజ్ఞానంబుగలుగువారి। కంటెగంధజ్ఞానకలితబృందంబులుగడుశ్రేష్ఠములువానికంటెశబ్ద వేదులగుమరుశ్రేష్ఠులై వెలయుశబ్ద। వేదికంటెనురూపవేదులయిన। వాయసాదులు శ్రేయముల్ వానికంటె। వరుసబ హుపాదులుత్తముల్ వారికంటె॥) క॥ తలపఁజతుష్పదములధికులు। బలకొనిమరివారికంటెఁబాదద్వయముం। గలమనుజుల లఘుతముల। మ్ములవారలయందువర్ణములునాల్గరయర॥ అందు॥) సీ॥ తలపబ్రాహ్మణులునుత్తములువారలకంటె వేదవే త్తలువేదవిదులకంటె। విలసితవేదార్థవిదులువారలకంటెసమధికశాస్త్రసంశయముమాన్పు। మీమాంసకులుమరిమీమాం సకులకంటెనిజధర్మవిజ్ఞాననిపుణులరయ। వారికంటెసుసంగవర్జితచిత్తులుదగవారికంటెసద్ధర్మపరులు। ధార్మికులకంటెను త్తమోత్తములువినుము। మత్సమర్పితసకలధర్మస్వభావ। మహిమములుగల్గియితరధర్మములువిడిచి। సమతవర్తించునవ్వు న్యతముఁడుఘనుఁడు॥ అట్టివాని॥) క॥ కనిసకలభూతగణములు। మనముననానందజలధిమగ్నములగుచుర। ఘనబహుమా నపురస్సర। మనయమువాటిల్లవినుతులర్థింజేయర॥ ....

వ॥ అంతనీశ్వరుండుజీవస్వరూపానుప్రవిష్టుండై యుండునట్టిభగవంతుంజూచిభక్తియోగంబుననైన యోగంబుననైనం బురుషుండుపరమాత్మంబొందుఁబ్రకృతిపురుషాత్మకంబుదద్వ్యతిరిక్తంబునయినదైవంబునై కర్మవిచేష్టితంబగుచునుం డునదియభగవద్రూపంబునిట్టిభగవద్రూపంబురూపభేదాస్పదంబగుచునద్భుతప్రభావంబుగలకాలంబనియుఁజెప్పంబ డునట్టికాలంబుమహదాదితత్వంబులకుఁదత్తత్వాభిమానులగుజీవులకునుభయావహంబులగుటంజేసిసకలభూతంబుల కునాశ్రయంబగుచునంతర్గతంబై భూతంబులచేతభూతంబులగ్రసింపుచుయజ్ఞఫలప్రదాతగావున వశీకృతభూతుండై ప్రభుత్వంబుభజియించివిష్ణుండుప్రకాశింపుచుండునతనికిమిత్రుండుశత్రుండుబంధుండునులేడట్టివిష్ణుండు సకలజనంబు లయందావేశించియప్రమత్తుండై ప్రమత్తులయినజనంబులకుసంహారకుండునై యుండునతనివలనిభయంబునంజేసివా యువువీచుసూర్యుండుదపియించునింద్రుండువర్షించునక్షత్రగణంబువెలుంగుఁజంద్రుండుప్రకాశించుతత్కాలంబులవృ క్షలతాదులోషధులతోడంగూడిపుష్పఫలభరితంబులగుసరిత్తులుప్రవహించుసముద్రంబులుమేరలుదప్పకయుండునగ్ని ప్రజ్వలించుభూమిగిరులతోఁగూడఁబరువునగ్రుంగ వెఱచునాకాశంబుసకలజనంబులకునవకాశంబిచ్చుమహత్తత్వంబు

గత్తునకునంకురస్వరూపంబు గావునసప్తావరణావృతంబగులోకంబునుస్వదేహంబువిస్తరింపంజేయుగాక యభిమానులగు బ్రహ్మాదులుసర్వేశ్వరునిచేతజగత్సర్గంబునకునియోగింపంబడి ప్రతిదినంబునయ్యైసర్గంబుచేయనప్రవృత్తులై యుండుదురుపిత్రాదులుపుత్రోత్పత్తిఁజేయుదురు కాలుండున్మృత్యుసహాయుండై మారకుండై యుండుఁజరాచరాత్మకంబగు సకలప్రపంచంబుభగవదధీనంబయ్యుండు॥) క॥మరియిట్టినిఖిలలోకేశ్వరునిపరాక్రమముదెలియసామర్థ్యంబెవ్వరికిగ లుగదు మేఘములుగరువలివిక్రమముదెలియఁగాలేనిగతిన్॥) క॥మగువా విను సుఖహేతుక। మగునర్థముదొరకమికిమహా దుఃఖమునందగులుమరిదియంతయునా।భగవంతునియాజ్ఞఁజేసిప్రాణులుమరియున్॥) సీ॥ ప్రాణియసత్యంబులయినగృహక్షేత్రపశుధనసుతవధూబాంధవాది।వివిధవస్తువులనుధ్రువముగామదినమ్మి వరులుమర్త్యతియగువాఁడుజంతు। సంఘాతమగుదేహసంబంధముననిల్చియర్థినైర్యోగ్యతానులంచుఁజొరఁగ। ననుగమించునువానియందువిరక్తుండుగాకయుండునునరకస్థుడున।దేహియాత్మీయదేహంబుదివిరివదల।లేకతనకదిపరమసౌఖ్యాకరంబు।గాఁగవర్తించునదియునుఁగాకయతఁడు।దేవమాయావిమోహితభావుఁడగుచు॥) క॥ఘనముగఁబుత్రవధూపశు।ధనగృహరక్షణమునందుఁదత్తత్క్రియలన్।మనమునఁదలపోయుచుదిన।దినమున్దందహ్యమానదేహుండగుచున్॥) క॥అతిమూఢహృదయుడగుచుదు। రితకర్మారంభమునఁజరింపుచుధరణిం।గృతగోప్యభాషణములను।సుతలాననభాషణములఁజొక్కుచునురియున్॥) క॥ వినుమింద్రియపరవశుఁడై।మునుకొనితత్కూటధర్మములుగలదుఃఖం।బనయముసుఖరూపంబుగ। మానమునఁదలపోసితదభిమానుండగుచున్॥) క॥సతతముదమతమసంపా।దితమగునర్థములచేతధృతిఁబరులకుఁగు।త్సితమగుహింసలుసేయుచు।నతిమూఢమనస్కులగుచునాత్మజనములన్॥) గీ॥ప్రాణిరక్షింపుచునువారిభుక్తశేష।మనుభవింపుచునంతజీవనముదోష।కణఁగిమరిమరియపరార్థకాముఁడగుచు।సత్వమెడలికుటుంబపోషణమునందు॥) సీ॥ జీవిమిచాలకమందభాగ్యుండైకుమతియైప్రాణియప్పుడుక్రియాహీనుఁడగుచుఁ।దవిలివృథాప్రయత్నంబులుసేయుచుమూఢుఁడైకార్పణ్యమునజరించు।నట్టియకించనుఁడగువానిఁజూచితద్దారసుతాదులాత్మలనువీఁడు।గడునశక్తుఁడుప్రోవఁగాఁజాలఁడితఁడనియెగ్గింతురర్థిఁగృషీవలుండుఖడుగుమాసలెద్దురోసినపగిదినంత।నతఁడునేవెంటలనుసుఖంబందలేక। తానుబోషించుజనులుదందనరిబ్రోవ। బ్రతుకుముదిమియుమిక్కిలిబాధపరప॥) క॥వెడరూపుఁదాల్చిబాంధవు। లడలఁగనిర్యాణమునకునభిముఖుఁడై యిల్। వెడలఁగఁజాలకశునకము। వడువునఁగుడుచుచును మేనువడవడవణకన్॥) సీ॥ అతిరోగపీడితుండై మందమగుజఠరాగ్నిచేమిగులనల్పాశియగుచు। మెఱసివాయువుచేతమీదికినెగసినకన్నులుకఫమునఁగప్పఁబడిన। నాళంబులునుగంఠనాళంబుననుఘురఘురమనుశబ్దంబుదొరుగబంధు।జనులమధ్యంబునశయనించుబహువిధములఁదన్నుఁబిలువంగబలుకలేక। చటులతరకాలపాశవశంగతాత్ముఁ।డగుచుఁబిడ్డలఁబెండ్లామునరసిబ్రోచు। చింతవికలములయినహృషీకములును।గలిగివిజ్ఞానమునఁబాసికష్టుఁడగుచు॥) వ॥అంతమరణావస్థంబొందుసమయంబుననతిభయంకరాకారులుసరభసేక్షణులునగు యమదూతలిద్దరుదనముందఱనిలిచినఁజూచిత్రస్తహృదయుండై శకృన్మూత్రంబులువిడుచుచుయమపాశంబులచే గళంబునబద్ధుండై శరీరంబువలననిర్గమించియాతనాశరీరంబునవలంబించిబలాత్కారంబునదీర్ఘంబయిదుర్గమంబగుమార్గంబునుబొందిరాజభటులచేనీయమానుండగుచుదండనంబునకభిముఖుండయిచనునపరాధిచందంబునఁజనుచుండి॥) చ॥అనయముమూర్ఛనొందుశునకావళిచేతనుభక్ష్యమాణుఁడై।యనుపమకాలకింకరభయంకరతర్జనగర్జనంబులన్। మనముగలంగదేహముసమస్తముగంపమునొందఁగాఁబురా।తనభవపాపకర్మసముదాయముఁజిత్తములోఁదలంపుచున్॥) సీ॥ అనుపమక్షుత్తృష్ణలంతవ్యథలఁజేయజంఝానిలజ్వలజ్జ్వలనచండ। భానుప్రదీప్తతప్తంబయినవాలుకామార్గానుగతతప్యమానగాత్రుఁడై వీపుఁగశలచేనడవంగవికలాంగుఁడగుచుమార్గమునఁదునచటనచట। జాలమూర్ఛిల్లియాశ్రయశూన్యమగునీళ్లమునుగుచులేచుచునొనసిపాప।రూపసంగతమములచేనిరూఢుఁడగుచు। వెలయఁదొంబదితొమ్మిది వేలయోజ। నములదూరంబుగలయమనగరమునకుఁ।బూనియమభటుల్గొంపోవఁబోవునంత॥) వ॥ఇట్లుమహాపాపాత్ముండయినవాఁడు ముహూర్తత్రయకాలంబుననుసామాన్యదోషియగువాఁడుద్విముహూర్తంబులనేగియాతనంబొందుచునందు॥) క॥పట్టుదురుకొఱవులనవడిఁ।జెట్టుమరసిపత్రికలనుజెనుమంటలయం।దొట్టుదురొడండ్లునలియన్।మట్టుదురప్పాపచిత్తుమత్తుంజెటుచున్॥) ఉ॥ముంటురుతప్తతోయములమొత్తుదురుగ్రగదాసిధారలన్।దెంటురుపొట్టప్రేవులువధింతురుమీదనిభేంద్ర

పక్షితతులఁ బొడిపింతురు ఘోరభంగిఁ గరపింతురు పాముల చేత బిట్టు ద్రొబ్బింతురు మీఁద గుండ్లు దినుపింతురు దేహము గోసి కండలు॥)వ॥ మఱియుఁ గుటుంబపోషణంబునఁ గుక్షింభరుండగుచు నధర్మపరుండై భూతద్రోహంబున నతిపాపుండై నిరయంబునుం బొందిన జఘనంబులు గోలుపడి మొఱ పెట్టునాపన్నుని చందంబున పరస్పర సంబంధంబునఁ గల్పింపంబడిన తామిస్రాంధతామిస్ర రౌరవాదులగు నరకంబులం బడి తీవ్రంబులయిన బహుయాతనల ననుభవించి క్షీణపాపుండై పునర్నరత్వంబునుం బొందునని చెప్పి వెండియు నిట్లనియె॥)సీ॥ కైకొని మఱి పూర్వకర్మానుగుణమున శశ్వత్ప్రకాశకుం డీశ్వరుండు। ఘటియించు గావున గ్రమ్మఱ జీవుండు దేహసంబంధంబు దివిరి తాల్చు। దొరకొని పురుష రేతోబిందు సంబంధియై వధూగర్భంబునం దాఁ జొచ్చు। కైకొని యొకరాత్రి గలిలంబు పంచరాత్రములు బుద్బుదమును దశమ దివస। మందుఁ గర్కంధువై యుండుఁ నంతమీఁద। పేశియగు నంతమీఁదటఁ బేర్చి యండ। కల్పమగు నొక్క నెలను మస్తకమును మాస। యుగళమైనను గర చరణములుఁ బొడము॥)వ॥ మఱియు మాసత్రయంబున నఖరోమాస్థిచర్మంబులు లింగచ్ఛిద్రంబులును గలిగి నాలవమాసంబున సప్తధాతువులు పంచమమాసంబున క్షుత్తృష్ణలు షష్ఠమాసంబున మావిచేతం బొదువంబడి తల్లికుక్షిని దక్షిణభాగంబునం దిరుగు మాతృభుక్తాన్నపానంబులవలనఁ దృప్తిం బొందుచు సప్తధాతువులును గలిగి జంతుసంకీర్ణంబగు విణ్మూత్రగర్తంబందుఁ దిరుగుచుఁ గ్రిమిభక్షితశరీరుండై మూర్ఛలం బొందుచుఁ దల్లి భక్షించిన కటుతిక్తోష్ణలవణక్షారామ్లాద్యుల్బణంబులయిన రసంబుల చేతఁ బరితప్తాంగుండగుచు జరాయువునఁ గప్పంబడి బహిఃప్రదేశంబునందు నాంత్రంబుల చేత బద్ధుండై కుక్షియందు శిరంబు మోపికొని భుగ్నంబయిన పృష్ఠగ్రీవోదరుండై స్వాంగచలనంబునందు నసమర్థుండగుచు పంజరంబునందుండు శకుంతంబు చందంబున నుండి దైవకృతంబయిన జ్ఞానంబునం బూర్వజన్మదుష్కృతంబులం దలంపుచు దీర్ఘోచ్ఛ్వాసంబు సేయుచు నేసుఖలేశంబునుం బొందక వర్తించు నంత నేడవ మాసంబున లబ్ధజ్ఞానుండై చేష్టలు గలిగి విట్క్రిమిసోదరుండై యొకదిక్కున నుండక సంచరింపుచు బ్రహ్మసూతి మారుతంబుల చేత నతి వేపితుండగుచు యాచమానుండు దేహాత్మదర్శియుం బునర్గర్భవాసంబునకు భీతుండునగుచు బంధనభూతంబగు సప్తధాతువుల చే బద్ధుండై కృతాంజలిపుటుండు దీనవదనుండునై జీవుండు

గర్భస్థుండగు జీవుండు భగవంతుని స్తుతించుట.

దా నెవ్వని చే నుదరంబున వసియింపనియమింపంబడెనట్టి సర్వేశ్వరు నిట్లని స్తుతియించు॥)క॥ అనయము సుభువనరక్షణ। మునకై స్వేచ్ఛానురూపమునం బుట్టెడివి। తనుసిభయవిరహితమగు పద। వనజయుగంబు ర్బిఁ గొల్తు వారనిభక్తిన్॥)వ॥ అదియునుం గాక పంచభూతవిరహితుండయ్యుఁ బంచభూతవిరచితంబయిన శరీరంబునందుఁ గప్పంబడియుండ్రియగుణార్థ చిదాభాసజ్ఞానుండనయిన నేను॥)సీ॥ ఎవ్వఁ డఖిలభూతేంద్రియమయమగు మాయావలంబనమహితకర్మ। బద్ధుఁడై వర్తించు పగిది దందహ్యమానంబగు జీవచింతనమునందు। నవికార మైశుద్ధమైయఖండజ్ఞానమున నుండు వానికి ముఖ్యచరితు। నకునకుంఠిత శౌర్యునకుఁ బరంజ్యోతికి సర్వజ్ఞునకుఁ గృపాశాంతమతికిఁ। గణఁగి యుఁ బ్రకృతి పురుషులకంటెఁ బరము। డయిన వానికి మ్రొక్కెద దనస్మదీయ। మస్తకోపరి భీకర గర్భనరక। వేదనలఁ జూచి శాంతిఁ గావించు కొఱకు॥)సీ॥ నావుఁడ సుతునకు దేవహూతిట్లను మహిమాత్మ యెవ్వని మాహిమ చేఁ ఘనమోహులై గుణకర్మనిమిత్తసాంసారిక మార్గసంచారములను। ధృతిఁ జెడి యలసియే దిక్కు నెఱుంగక హరిపదధ్యానంబు నాత్మఁ జేరదియుండువారలను నేయుక్తియు నమ్మహాపురుషునను గ్రహబుద్ధి లేక। తద్గుణధ్యానతన్మూర్తిదర్శనములు। గోచరించుటయెట్లు నాకును బ్రబోధ। కలితముగ నానతిమ్ము నన్నంగ పిలుఁడనియె। నంబతోడ నును గుణక దంబతో॥)వ॥ అట్టి యీశ్వరుండు కాలత్రయంబునందును జంగమస్థావరాంతర్యామియై యటం జేసె జీవకర్మమార్గంబులం బ్రవర్తించువారు దాపత్రయని వారణంబుకొఱకు భజియింతురని చెప్పి మఱియు నిట్లనియె॥)క॥ జననయ త్రిగర్భవాసమును। ఘన క్రిమివిణ్మూత్రరక్తగర్తములోనన్। మునుఁగుచు జఠరాగ్నిచేదిన। దినమున తంతప్యమాన దేహుండగుచున్॥ గీ॥ దీనవదనుండగుచు దేహి యీదేహంబువలన నిర్గమింపఁ దలచి వనిన। నెలలు నెన్నికొనుచు నెలకొని గర్భంబువలన వెడలఁ ద్రోయువారు గలరె॥)వ॥ అశితలంపుచు దీపరక్షుండైన పుండరీకాక్షుండు దన్ను గర్భనరకంబువలన విముక్తునిం జేయునమ్మహాత్మునికిఁ బ్రత్యుపకారంబు సేయ లేమికి నంజలిమాత్రంబు సేయం దగునట్టి జీవుండనైన నేను శమదమాదియుక్తంబయిన శరీరంబునందు విజ్ఞానదీపాంకురంబునం బురాణపురుషుని రీక్షింతునని మఱియు నిట్లనియె॥)సీ॥ నెలకొని బహుదుఃఖములను నాలయమైన యీ గర్భనరకము నేను వెడలఁ। జాలబహిఃప్రదేశమున కేవచ్చిన ననుపమ దేవమాయావిమోహి। తా

ష్ఠుండనై ఘోరతమమగుసంసారచక్రమందును బరిభ్రమణశీలినైయుండవలయుఁ దానది గాక గర్భంబునందుండు శోకం
బున పనయించి యాత్మకు నయ్యంబు సారథియయినయట్టి రుచిరవిజ్ఞానమునం దవేఁ రూపమయి । భూరిసంసారసాగరోత్తా
రణంబు చేసి యీయాత్మ నరసి రక్షించుకొందు ॥ మరియును ॥ చ॥ పరగుచునున్న వ్యవ్యసనభాజనమై ఘనదుఃఖమూ
లమై యరయఁగఁ బెక్కుతూంట్లుగలదై క్రిమిసంభవమయినయట్టిదు । స్తరబహుగర్భవాసములసంగతి మాన్పుటకై భజిం
చెదన్ । సరసిజనాభ భూరిభవసాగరతారక పాదపద్మముల్ ॥ క॥ అనికృతనిశ్చయుఁడై యే । దినవిమలజ్ఞానియగుచు జీవుఁ
డు గర్భంబున వెడలనెల్లగుండెన్ । జననియోన్ నవమాసములును జననీయంతన్ ॥ వ॥ దశమమాసంబున వానినధోముఖుంగా
వించిన నుచ్ఛ్వాసనిశ్వాసంబులు లేక । ఘనదుఃఖభాజనుండు విగతజ్ఞానుండు రక్తదిగ్ధాంగుండై విష్ఠాస్థక్రిమింబోలి నేలంబ
డి యేడ్చుచుం డజ్ఞానహీనుండై జడుంబోలియుండి యంత నిజభావానభిజ్ఞులగు పరులవలన వృద్ధింబొందుచు నభిమతార్థంబు
లం జెప్ప నేరక యనేకకీటసంకులంబైన పర్యంకంబునందు శయానుండై యవయవంబులు కండూయమానంబులైన నగ్గోక నే
రక యాసనోత్థానగమనంబుల నశక్తుండయి తనశరీరచర్మంబును శకమత్కుణమక్షికాదులు వృశ్చికక్రిములచే వ్యథం
బడు క్రిమికుంబోలి క్రోధూయమానుండయి రోదనంబు సేయుచు విగతజ్ఞానుండై యుండుచు శైశవంబునం దత్తత్క్రియా
నుభవంబు గావించి పౌగండవయస్సునం దదనురూపంబులగు నధ్యయనాదిదుఃఖంబుల ననుభవించి తదనంతరంబ యౌవనంబు
ప్రాప్తంబయిన నభిమతార్థఫలప్రాప్తికి సాహసపూర్వంబులగు వృథాగ్రహంబులు సేయుచుఁ బంచమహాభూతారబ్ధం
బగు దేహంబందుఁ బెక్కుమారు లహంకారమమకారంబులం జేయుచుఁ దదర్థంబులయిన కర్మంబు లాచరింపుచు సంసారబ
ద్ధుండగుచు దుష్పురుషసంగమంబున శిశ్నోదరపరాయణుండయి వర్తింపుచు నజ్ఞానంబునం జేసి వర్ధిష్యమాణక్రోధుండగుచుఁ
దత్ఫలంబులగు దుఃఖంబు లనుభవింపుచుఁ గాముకుండయి నిజనాశంబునకు హేతువులగు కర్మంబులం బ్రవర్తింపుచుండు మ
రియు ॥ సీ॥ జనయిత్రి సత్యంబు శౌచంబు దయయును శ్రీయు మానంబు బుద్ధియును సిగ్గు । క్షమయును యశమును శమదమ
భగములు మొదలుగాఁ గలగుణంబులు నశించు । జనుల కసత్సంగమున ననియోజించి వెండియు నిట్లను వినుము మూఢ । హృద
యులు శాంతివిహీనులు దేహాత్మబుద్ధులు నంగనామోహపాశ । బద్ధకేళీమృగంబుల పగిదిఁ దగిలి । పరవశస్వాంతములు శోచ్య
భావులయిన । వారిసంగతి విడువంగవలయు నందు । నంగనాసంగము దోషమండ్రు గాన ॥ వ॥ దీనికొక్కయితిహాసంబుగల
దు తొల్లి యొక్కనాడు ప్రజాపతి దనకూఁతురగు భారతి మృగీరూపధారిణియై యుండం జూచి తదీయరూపరేఖావిలాసంబుల
కు నోటువడి వివశీకృతాంతరంగుండు విగతత్రపుండు నయి తానును మృగరూపంబు నొంది తదనుధావనంబు హేయంబని తలం
పక ప్రవర్తించెం గావున నంగనాసంగమంబువలన దస్మదీయనాభీకమలసంజాత చతుర్ముఖనిర్మిత మరీచ్యాద్యుద్భూత కశ్య
పాదికల్పిత దేవమనుష్యాదులందు మాయాబలంబున నంగనాజనమాధ్యంబున విఖండితమనస్కుండు గాకుండుటకుఁ బుం
డరీకాక్షుండయిన నారాయణఋషిం దక్క నన్యులకు నెవ్వరికిని దీరదని వెండియు నిట్లనియె ॥ గీ॥ రూఢి నామాయ కామినీ
రూపమునను । బురుషులకు నెల్ల మోహంబుఁ బొందఁజేయుఁ । గాన బురుషులు సతులసంగంబు మాని । యోగవృత్తిఁ జరింపుచు
నుండవలయు ॥ క॥ ధీరత తో మత్పదసరసీరుహసేవానురక్తిఁ జెందినవారల్ । నారీసంగము నిరయ । ద్వారముగా [illegible]నము
లందఁ దలఁపుదు రెందున్ ॥ క॥ హరిమాయావిరచితమై । తరుణీరూపంబు దాల్చి ధరఁ బర్విన బం । ధురతృణపరివృతకూపము ।
కరణి నదియు మృత్యురూపకంబగు మరియున్ ॥ చ॥ ధనపశుపుత్రమిత్రవనితాగృహకారణభూతమాయినయీ । తనువుననున
న్న జీవుఁ డుపదంపడి యట్టిశరీరమెత్తి తా । ననుగతమయిన కర్మఫలమందక పోవఁగరాదు మున్ను వ్రాకినభంగి మారినన్ దిశ
లకేగిన నెచ్చటనైన డాగినన్ ॥ వ॥ అట్టిపురుషరూపంబు నొందిన జీవుండు నిరంతరస్త్రీసంగంబు చేసి స్త్రాపత్యగృహాదిప్రదం
బగు స్త్రీత్వంబు నొందు నీక్రమంబున నంగనారూపుండగు జీవుండును మన్మాయచేఁ బురుషరూపంబు నొంది ధనాదిప్రదుండ
గు భర్తను నాత్మబంధకారణంబగు మృత్యువునుగ నెఱుంగవలయు మరియు జీవోపాధిభూతంబగు లింగదేహంబు చే స్వా
వాసభూతలోకంబుననుండి లోకాంతరంబు నొందుచుఁ బ్రారబ్ధకర్మఫలంబుల ననుభవింపుచు మరలఁ గర్మములం దాసక్తుం
డగుచు మృగయుండు గాననంబున ననుకూలసుఖప్రదుండయి మృగంబునకు మృత్యువగు చందంబున జీవుండు భూతేంద్రి
యమనోమయంబయిన దేహంబు గలిగియుండునట్టి దేహనిరోధంబె మరణంబు నావిర్భావంబె జన్మంబును గాన సకలవస్తు
విషయజ్ఞానంబు గలుగుటకు జీవునకు సాధనంబు చక్షురింద్రియంబగు ద్రష్టృదర్శనీయయోగ్యతాప్రకారంబున జీవునకు

జన్మమరణంబులు లేవు గావున భయకార్పణ్యంబులు విడిచి సంభ్రమంబు మాని జీవప్రకారంబు జ్ఞానంబునం దెలిసి ధీరుండై ముక్తసంగుండగుచు యోగవైరాగ్యయుక్తంబు నగు సమ్యగ్జ్ఞానంబున మాయావిరచితంబయిన లోకంబున దేహాదులం దాసక్తి మాని వర్తింపవలయు నని చెప్పి వెండియు నిట్లనియె. ॥ సీ॥ గృహమందు వర్తించు గృహమేధులగువారు మహితధర్మార్థకామములకొఱకు। సంప్రీతులగుచుం దత్సాధనానుష్ఠాననిరతులై వేదనిర్ణీతభూరిభగవత్పృథగ్ధర్మతత్పరత్వ క్తిపరాఙ్ముఖులై దేవగణములనను దినంబు భజియించుచు సుభక్తిం బైతృకకర్మముల్ సేయుచు నెప్పుడుం శిష్టచంతులగుచుం దగ దేవపితృసువ్రతాఢ్యులయిన। కామ్యచిత్తులు ధూమాదిగతులఁ జంద్రలోకములఁ జెంది పుణ్యంబులు పవయిన। మఱల వత్తురు భువికి జన్మంబు నొంద॥ అదియునుం గాక॥)గీ॥ ప్రవిమలానంతభోగితల్పంబునందు। యోగనిద్రాసు నైహరి యున్న వేళ। నఖిలలోకంబులును విలయంబు నొందు। నట్టి సర్వేశ్వరునిఁ గూర్చి యనఘమతులు॥)మ॥ పరికింపన్ నిజభక్తియుక్తిగరిమం బాటిల్లు పంకేరుహోదర విన్యస్తసమస్తధర్మములశాంతస్వాంతులై సంగముం। బరివర్జించి విశుద్ధచిత్తులగుచున్ బంకేజపత్రేక్షణుం। దరథమైక నివృత్తులై సతతముం। దైత్యారిఁ జింతింపుచున్॥)సీ॥ మఱియు నహంకారమమకారశూన్యులై యర్థివర్తింపుచు నర్చిరాది। మార్గగతుండును మహనీయచరితుండు విశ్వతోముఖుఁడును విమలయశుఁడు। జగదుద్భవస్థానసంహారకారణుం డవ్యయుఁ డజుఁడు పరాపరుండు। పురుషోత్తముఁడును వపుండరీకాక్షుండు నయినసర్వేశ్వరు నందుఁ బొంది। మాని తాఁ బునరావృత్తిమార్గమయిన। ప్రవిమలానందతేజోవిరాజమాన। దివ్యపదము నసుఖము నిచ్చు నరయుతులును। మరలి రారెన్నటికి నిజన్మములఁ బొంద॥ వ॥ మఱియుఁ బరమేశ్వరదృష్టిచే హిరణ్యగర్భు నుపాసించువారు సత్యలోకంబున ద్విపరార్థావసానంబగు ప్రళయంబుదనుకఁ బరుండగు చతురాననుం బరమాత్మరూపంబున ధ్యానంబు సేయుచు నుండి పృథివ్యప్తేజోవాయ్వాకాశమానసేంద్రియశబ్దాదిభూతామలతోడం గూడ లోకంబునుఁ బ్రకృతియందు లీనంబు సేయు సర్వేశ్వరుండు సకలసంహర్తయగు సమయంబున గతాభిమానంబు ంగలిగి బ్రహ్మలోకవాసులగు నాత్మలు బ్రహ్మతోడం గూడి పరమానందరూపుండును సర్వోత్కృష్టుండును నగు పురాణపురుషునిం బొందుదురు గావున నీవు సర్వభూతహృదయపద్మనివాసుండును శ్రుతానుభావుండును నిష్కళంకుండును నిరంజనుండును నిర్ద్వంద్వుండు నగు పురుషుని భావంబుచే శరణంబు నొందుము అని చెప్పి మఱియు నిట్లనియె॥)మ॥ సకలస్థావరజంగమప్రతతికిన్ జచ్చింపఁ దా నాథ్యుఁడై। యకలంకశ్రుతిగర్భుఁ డుంబరుఁ డుసర్వాద్యుండు నీశుండు సేవకయోగీంద్రకుమారసిద్ధమునిదేవశ్రేణియోగప్రవర్తకుఁడై తన్ను భజింపఁ జూపుసగుణబ్రహ్మంబు లీలాగతిన్॥)సీ॥ అట్టి సర్వేశ్వరుఁ డయ్యయికాలంబులందును దద్గుణవ్యతికరమునఁ। జనియించుచుండు నీచాశ్వన ఋషిదేవగణములు దమతమకర్మనిర్మితైశ్వర్యపారమేష్ఠ్యములొందు పురుషత్వమొందియయ్యధికారములు వహించి। వర్తించి క్రమ్మఱ నవత్తురు మరి కొందఱాఢ్యకర్మానుసారమయిన। మనములను జాలఁ గలిగి ధర్మములయందు। శ్రద్ధతోఁ గూడియ ప్రతిషిద్ధమయిన। నిత్యనైమిత్తికాచారనిపుణులగుచుఁ। దగిరజోగుణకలితచిత్తములు గలిగి॥ వ॥ సకాములై యింద్రియజయంబు లేక పితృగణంబుల నెల్లప్పుడుం బూజించుచు గృహంబులయందు వర్తించి హరిపరాఙ్ముఖులగువారు త్రైవర్గికపురుషులని చెప్పంబడుదురు॥)చ॥ వినుతగుణోత్తగుండసురవిక్రముఁడయిన హరిం భజించి కాత్మ నలసత్కథామృతము మానుగ గ్రోలుట మాని దుష్కథల్। వినిముదమందుచుందురు వివేకవిహీనత నారి బంది యాత్మను మఘురాజ్యభత్త్యములు మాని పురీషము కేగు చాడ్పునన్॥)చ॥ అలవడ ధూమమార్గగతులై పితృలోకముఁ బొంది పుణ్యముం। బొలసినవారు దొంటి తమపుత్రులకుం దగ దాము బుట్టి। హ్వాలమతిగర్భగోళపతనాదిప్రేతధరా క్రియాంతమై। వెలసినకర్మమిందనుభవింతురు గావున నీవు భామినీ॥)క॥ వినుసర్వభావములఁ బరమునినను ఘనచరితు నీశుఁ బురుషోత్తము సన్మనమున భజియింపుము ముదమునఁ బునరావృత్తిలేని ముక్తిలభించున్॥)వ॥ అని చెప్పి వెండియు నిట్లనియె భగవంతుండగు వాసుదేవునియందుం బ్రయుక్తంబగు భక్తియోగంబు బ్రహ్మసాక్షాత్కారసాధనంబులగు వైరాగ్యజ్ఞానంబులం జేయు నట్టి భగవద్భక్తియుక్తంబయిన చిత్తంబింద్రియవృత్తుల చేసమంబులగు నర్థంబులందు వైషమ్యంబు ప్రియాప్రియంబులును లేక నిస్సంగంబు సమదర్శనంబు హేయోపాదేయవిరహితంబునై యారూఢంబయిన యాత్మపదంబు నాత్మచేఁ జూచుచుండు జ్ఞానరూపుండు పరబ్రహ్మంబు పరమాత్ముండు నీశ్వరుండు పరమపురుషుం డేకరూపంబు గలిగియుండియు దృశ్యద్రష్టృకరణంబులచేతం బృథగ్భావంబునుఁ బొందుచుండు నిదియ యోగికిని ముఖ్యంబగు యోగంబునం జేసి ప్రాప్యంబగు ఫలంబు గావున విషయవిముఖంబులగు నింద్రియంబులచేత జ్ఞానరూపంబు హేయగుణా

హితంబునగు బ్రహ్మంబు మనోవిభ్రాంతిం జేసి శబ్దాదిధర్మంబగు నర్థరూపంబునం దోఁచు నది యెట్టు లర్థాకారంబునం దోచు
ననియడిగితి వేని యహంకారంబు గుణరూపంబునం జేసి త్రివిధంబు భూతరూపంబునం బంచవిధంబు నింద్రియరూపంబున నే
కాదశవిధంబు నై యుండు జీవరూపుండగు విరాట్పురుషుండు జీవవిగ్రహంబయిన యండంబగు జగంబునం దోఁచుచుండు దీని
శ్రద్ధాయుక్తంబయిన భక్తిచేత యోగాభ్యాసంబునం జేసి సమాహితమనస్కుండై నిస్సంగంబున విరక్తుండయినవాఁడు
పొడగనుచుండు నదియంతయు బుధజనపూజనీయచరిత్రవు గావున నీకుం జెప్పితి సర్వయోగసంప్రాప్యుండు నిర్గుణుండు
నగు భగవంతుండని చెప్పిన జ్ఞానయోగంబును మదీయభక్తియోగంబునను రెండు లేవ్వైక్కటియయి యింద్రియంబులు భిన్నరూ
పంబులు గావున నేకరూపంబయిన యర్థంబ నేకవిధంబులగు నట్లేకంబగు బ్రహ్మంబ నేకవిధంబులుగఁ దోఁచు మఱియు॥)
సీ॥ అంబ నారాయణుం డఖిలశాస్త్రములను సమధికానుష్ఠితసవనతీర్థ।దర్శనజపతపోధ్యయనయోగక్రియాదానకర్మం
బులఁ గానబడక।యేదినమనము బాహ్యేంద్రియంబుల గెల్చి సకలకర్మత్యాగసరణి నొప్పి।తలకొని యాత్మతత్త్వజ్ఞానమున
మించి యుడుగక వైరాగ్యయుక్తిఁ దనరి।మహితఫలసంగరహితధర్మమునఁ దనరు।నట్టి పురుషుండు దలపోయ నఖిలహేయ।
గుణములను బాసి కల్యాణగుణవిశిష్టుఁ।డయిన హరి నొందుఁ బరమాత్ము ననఘుఁ డగుచు॥)వ॥అదిగావున నీకుం జతుర్విధభక్తి
యోగప్రకారంబు దేటపడ నెఱింగించితి నదియునుం గాక కాలరూపయగు మదీయగతి జంతువులయందు నుత్పత్తివినాశరూ
పంబుల నుండు నవిద్యాకర్మనిర్మితంబులయిన జీవునిగతు లనేకప్రకారంబులై యుండు నదియు జీవాత్మ వానియందుం బ్రవ
ర్తించి యాత్మగతి యిట్టిదని యెఱుంగక యుండు నని చెప్పి మఱియు నిట్లనియె నిట్టి యతిరహస్యంబగు సాంఖ్యయోగప్రకారంబు
ఖలునకు నవినీతునకు జడునకు దురాచారునకు దాంభికునకు నింద్రియలోలునకు పుత్రదారాగారాద్యత్యంతాసక్తచిత్తున
కు భగవద్భక్తిహీనునకు విష్ణుదాసులయందు ద్వేషబడు వానికి నుపదేశింపవలవ; శ్రద్ధాసంపన్నుండు భక్తుండు వినీతుండు
ననసూయుండు హితుండు సర్వభూతమిత్రుండును శుశ్రూషాభిరతుండు బాహ్యార్థజాతవిరక్తుండు శాంతచిత్తుండు నిర్మత్సరుండు
శుద్ధాత్ముండు మద్భక్తులయందు ప్రేమగలవాఁడు ననన్యకాంతావిముఖుండు నిష్కాముండు నగు నధికారికిని ఉపదేశింపనర్హంబ
గు నీ యుపాఖ్యానంబు పురుషుండేని పతివ్రతయగు నుత్తమాంగన యేని శ్రద్ధాభక్తులు గలిగి మదర్పితచిత్తంబున నిన్నుఁ బఠి
యించు నట్టి పుణ్యాత్ములు మదీయదివ్యస్వరూపంబుఁ బ్రాపింతురని చెప్పె నని మైత్రేయుండు విదురునకు వెండియు నిట్లనియె నీ ప్ర
కారంబునం గర్దముదయిత యయిన దేవహూతి కపిలుని వచనంబులు విని నిర్ముక్తమోహపటల యగుచు సాష్టాంగదండప్రణా
మంబు లాచరించి తత్త్వవిషయాంకితసాంఖ్యజ్ఞానప్రవర్తకంబగు స్తోత్రంబు సేయ నుపక్రమించి దేవహూతి కపిలున కిట్లని
యె॥)సీ॥అనయంబు విను మింద్రియార్థమనోమయంబును భూతమయంబును సమస్త।భూరిజగద్బీజభూతంబును గుణ
ప్రవాహకారణమును వలను మెఱయు।నారాయణాభిఖ్యనఁ గలభవదీయదివ్యమంగళమూర్తి దేజరిల్లు।చారుభవద్గర్భ
సంజాతుఁడగు నట్టి కమలగర్భుండు సాక్షాత్కరింప।లేక మనమునఁ గనియెన నేకశక్తి।వర్గములు గలిసి గుణప్రవాహరూప।
మంది విశ్వంబు దాల్చి సహస్రశక్తి।కలితుఁడై సర్వ కార్యముల్ గలుగఁ జేయు॥అంత॥)గీ॥ప్రళయకాలంబునం దంఘ్రిపాయి
గపట।శిశువవై యొంటిఁ గుక్షినిక్షిప్తనిఖిల।భువననిలయుండవై మహాంభోధినడుమఁ। జారు వటపత్త్ర మధ్యసంస్థాయి వగు
చు॥)గీ॥లీలనాత్మీయపాదాంగుళీవినిర్గ।తామృతము గ్రోలినట్టి మహాత్మ నీవు।గణఁగి నాపూర్వభాగ్యంబు కతన నిపుడు।పూ
ని నాగర్భమున నేఁడు పుట్టితయ్య॥అట్టి పరమాత్ముఁడవయిన నీవు॥)సీ॥వరుస విగ్రహపారవశ్యంబుననుఁ జేసి రఘురామకృష్ణ
వరాహనార।సింహాదిమూర్తులం జితలీలఁ ధరియించి దుష్టనిగ్రహము శిష్టపాల।నమునుఁ గావింపుచు నయమున సద్ధర్మనిరత
చిత్తులకు వర్ణింపఁదగిన।చతురాత్మతత్త్వవిజ్ఞానప్రదుండవై వర్తింతువనఘ భవన్మహత్త్వ। మజునకయినన వాక్రువ్వనలవి
గాదు।నిగమజాతంబులయిన వర్ణింపవెఱుఁగ।నెఱిఁగి సంస్తుతి సేయ నే నెంతదాన।వినుతగుణశీల మాటలు వేయు నేల॥)అది
యునుం గాక॥)క॥ధీనుహితభవన్మంగళ।నామస్మరణానుకీర్తనము గలహీనుల్।శ్రీమంతులగుదు రగ్ని।ష్టోమాదికృదాలికం
టెసుముఖులు దలపన్॥)అదియునుం గాక॥)క॥నీ నామ స్తుతి శ్వపచుం।డయినను జిహ్వాగ్రమునను సంధింపన్।వానికి సరిభూ
సురుఁడును గానేరఁడు చిత్రము దిజగంబులనరయన్॥)ఉ॥ఈవిధమాత్మలం దెలిసి యెప్పుడు సజ్జనసంఘముల్ జగ।త్పావ
నమయిన నీ గుణకథామృతమాత్మలఁ గ్రోలి సర్వతీ।ర్థావళిఁ గ్రుంకినట్టి ఫలమందుదు రంచు సమస్తవేదముల్।వావిరిఁ బల్కుఁ
గావున నవ్వారలు ధన్యులు మాన్యులుత్తముల్॥)వ॥అదిగావునఁ బరబ్రహ్మంబవు పరమపురుషుండవు ప్రత్యఙ్మనోవిభా

ర్యుండవు సమస్తజనపాపనివారకస్వయంప్రకాశుండవు వేదగర్భుండవు శ్రీమహావిష్ణుండవు నగు నీకు వందనంబు లాచరిం
చెదన నని స్తుతియించిన పరమపురుషుండు మాతృవత్సలుండు నగు కపిలుండు కరుణారససాంద్రహృదయకమలుండై జనని
కిట్లనియె॥ గీ॥ తవిలి సుఖరూపమును మోక్షదాయకంబు। నయిన యీయోగమార్గమే నంబ నీకు। నెఱుఁగ వివరించి చెప్పితి నిది
దృఢంబు। గాఁగ భక్తి ననుష్ఠింపు కమలనయన॥) క॥ జీవన్ముక్తి లభించుం। గావున నేమఱక తలపు కైకొని దీనిన్। వావిరి నొల్లని
వారికిఁ। డావలమగు మృత్యుభయము దవ్వగు సుఖముల్॥) క॥ అని యిట్లు దేవహూతికి। మనమలరఁగఁ గపిలుఁ డాత్మమార్గం
బెల్లన్। వినుపించి చనియె నని విదు। రునకర్థి మైత్రేయమునివరుం డెఱిఁగించెన్॥) వ॥ అట్లు కపిలుం డేగిన పిదప దేవహూతి
యుం బుత్రుండు చెప్పిన యోగమార్గంబున విజ్ఞానంబు గలిగి యుండియుం బెనిమిటియైన కర్దమునిం దనయుండయిన కపిలునిం
బాసిన నష్టవత్సయగు గోవుచందంబునఁ దల్లడిల్లుచుఁ గపిలమహామునిం దలంపుచుం గర్దమ తత్సామర్థ్యంబులయిన యట్టి॥
ఉ॥ మానిత సౌరభప్రసవ మంజుల పక్వఫల ప్రవాళ భా। రానత చూతపోత విటపాగ్ర నికేతన రాజకీరస। వ్యాహృత రాను
లాపపరిమండిత కర్దమ తాపసాశ్రమో। ద్యానవనప్రదేశ కమలాకర తీరనికుంజపుంజముల్॥) వెండియు॥) సీ॥ అంచితస్ఫటి
కమయ స్తంభదీప్తిచేఁ గొమరారు మరకత కుడ్యములను। సజ్జాతి వజ్రాల సజ్జాలకంబుల భాసిల్లు నీలసోపానములను। దీపిం
చు చంద్రకాంతోపల వేదుల విద్రుమ గేహళీవిలసితముల। హాటకరత్నకవాట శోభితములన లరిన సౌధశాలాంగణముల॥
వరపయఃఫేనపటల పాండుర కరీంద్ర। దంతనిర్మిత ఖట్వాతిధవళ పట్ట। రచితశయ్యాళులను జతురంతయాన। కనకపీఠాదివ
స్తుసంఘముల నెల్ల॥) వ॥ మఱియు పికచక్రమలమున సౌగంధిక బంధుర సుగంధానుబంధి గంధవహశోభితంబున రవిందనిష్యం
దకందళిత మరందరసపానమదవదిందిర సందోహ ఝుంకారసంకులంబునై చెలువారు బావులుం గలిగి పురందర సుందరీనం
దితంబయిన కర్దమాశ్రమంబు పరిత్యజించి కుటిలంబులయిన కుంతలంబులు జటిలంబులుగా ధరియించి సరస్వతీబిందుసరోవ
రంబులం ద్రిషవణస్నానంబు గావింపుచు నుగ్రతపోభారంబున గృశీభూతశరీరయై నిజకుమారుండు ప్రసన్నవదనుండు నగు క
పిలరూపనామధేయుండు నగు నారాయణుని సమస్తవ్యస్తచింతలచే ధ్యానంబు సేయుచుఁ బ్రవాహరూపంబయిన భక్తియో
గంబున నధిక వైరాగ్యంబున యుక్తానుష్ఠానజాతంబై బ్రహ్మప్రసాదకంబునగు జ్ఞానంబున విశుద్ధమనంబునుం గలిగి॥) సీ॥
అనయంబు నాత్మనాయకుఁడును విశ్వతోముఖుఁ డనంతుఁడు పరముఁ డనజుండు। చతురుండు నిజపరిజ్ఞానదీపాంకుర మహి
మ నిరస్త సమస్త భూరి। మాయాంధకారుండు మేయుండు డీశ్వరుండగు నా పరబ్రహ్మంబునం దపిగత। బద్ధతత్వజ్ఞానపరత నేనిర్ము
క్త జీవభావము నపిశిష్టయోగ। భవ్యసంప్రాప్తనిర్మల బ్రహ్మభావ। ములను గలిగి సమాధిచే నెలమిఁ దనరు। నపునరావృ
త్తమగు గుణప్రధాన। తత్వములనొప్పసంతతోదారనియతి॥) గీ॥ కలఁదోచిన వస్తుసంఘముల మేలు। కనిక నుంగొనఁ
గాలేని మనుజుపోల్కి। పొలతి దన యాత్మ మరచియుబ్బులస ధూమ। మయిన పావకు గతి నుండె నంతలోన॥) క॥ గురుయోగశక్తి
చేం। బరతలమునకెగసి సత్కృపామయుఁడగు నా। పరివారు దేవు చరణాం। బురుహాయుగన్యస్త చిత్తము గలదియగు
చున్॥) వ॥ ఇట్లు కపిలోక్తమార్గంబున దేవహూతి శ్రీహరియందుఁ గలసె నయ్యంగనారత్నంబు మోక్షంబునకుం జనిన క్షే
త్రంబు సిద్ధిపదంబను పేరం బరగి ప్రసిద్ధి వహించె నంత నక్కడఁ గపిలుండు దల్లిచేత ననుజ్ఞాతుండయి సిద్ధచారణగంధర్వా
ప్సరోమునినివహ సంస్తూయమానుండగుచు సముద్రునిచేత దత్తార్హణ స్థానానికేతనంబులు వడసి సాంఖ్యాచార్యాభీష్ట
తంబగు యోగంబున నవలంబించి లోకత్రయశాంతికొఱకు సమాహితుండయి యిప్పటి నాశ్రమంబు పిడిచి యుదగ్భాగంబున
కుం జనియె నని మైత్రేయమహాముని విదురునకిట్లనియె నదం డీయాయుపాఖ్యానంబు నాకు గోచరించిన రీతి నీకుం జెప్పితి నిది
కపిలదేవహూతిసంవాదం బత్యంత పావనంబు గపిలప్రణీతంబునైన యోగంబు దీనిం బరమభక్తియుక్తుండై యెవ్వఁడు పఠిం
చు నెవ్వఁడు వినునట్టి పుణ్యాత్ముండు విగతపాపుండై గరుడధ్వజుండైన పుండరీకాక్షుని శ్రీచరణారవిందంబులం బొందు నని
మైత్రేయుండు విదురునకెఱింగించె నని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాది మహా
మునులకు నీకథావృత్తాంతంబు చెప్పిన విని ప్రహృష్టహృదయులై మునికులోత్తమా భవద్వాక్పూరంబు సుభగవత్కథామృ
తంబు గ్రోలుచుండ మా మనంబులు దనివినొందవు దెనికఁదరు వారి వృత్తాంతంబులు మాకు విశదంబులుగ వినుపింపనీవ యర్హుండవ
నియడుగుటయు॥) చ॥ జనకసుతామనోవిమల సారసకోమల చంచరీక చం। దన శరదిందు కుంద హర తారమరాళ పటీర చంద్రి
కా। వినుత యశోవిశాల రఘువీర దరస్మిత పద్మపత్రలో। చన నిటలాంబక ప్రకటచాపవిఖండన వంశమండనా॥) తరల॥ పరమ

పావనవిశ్వభావనబాంధవప్రకరావనా। శరధిశోషణసత్యభాషణసత్కృపామయభూషణా। దురితతారణసృష్టికారణమష్టలోకవిదారణా। ధరణిపాలనధర్మశీలనదైత్యమర్దనఖేలనా॥ మాలిని॥ దివిజగణశరణ్యా దీపితానంతపుణ్యా। ప్రవిమలగుణజాలాభక్తలోకానుపాలా। భవతిమిరదినేశా భానుకోటిప్రకాశా। కువలయహితకారీ ఘోరదైత్యప్రహారీ॥

గద్య ॥ ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్రసహజపాండిత్యపోతనామాత్యప్రణీతంబైన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు విదురనీతియు విదురునితీర్థాగమనంబు నుద్ధవసందర్శనంబు గౌరవయాదవకృష్ణాది నిర్యాణంబు గంగాద్వారంబున విదురుండు మైత్రేయునిం గనుటయు విదురమైత్రేయసంవాదంబు జగదుత్పత్తిలక్షణంబు మహదాదులసంభవప్రకారంబు మహదాదులు నారాయణు నభినందించుటయు విరాడ్విగ్రహప్రకారంబు శ్రీమహాభాగవతభక్తికారణంబగు పద్మసంభవుజన్మప్రకారంబు బ్రహ్మతపంబు పరమేష్ఠికిం బుండరీకాక్షుండు ప్రత్యక్షంబగుటయు బ్రహ్మకృతంబైన విష్ణుస్తోత్రంబు గమలసంభవుని మానససర్గంబు పరమాణువుల పుట్టువు భూర్భువస్సువరాదిలోకవిస్తారంబు కాలదివసమాసవత్సరాదినిర్ణయంబు నాయుఃపరిమాణంబు చతుర్యుగపరిమాణంబు పద్మసంభవు సృష్టిభేదంబు సనకాదులజన్మంబు స్వాయంభువమనువు జన్మంబు శ్రీహరివరాహావతారంబు భూభరణంబు సూకరాకారుండైన హరిని విధాత స్తుతియించుటయు దితికశ్యపసంవాదంబు కశ్యపుండు రుద్రునిం బ్రశంసించుటయుఁ గశ్యపువలన దితి గర్భంబు ధరియించుటయు దత్ప్రభావంబున వెలఁది దేవతలు బ్రహ్మసన్నిధికిం జని దితిగర్భంబు విన్నవించుటయు సనకాదులు వైకుంఠంబునకరుగుటయు నందు జయవిజయుల నలిగి శపియించుటయు శ్రీహరిదర్శనంబు బ్రాహ్మణప్రశంసయు సనకాదులు హరిను తించుటయు హిరణ్యకశిపుహిరణ్యాక్షుల జన్మప్రకారంబు హిరణ్యాది దిగ్విజయంబు నవనవరాహ హిరణ్యాక్షుల యుద్ధంబు బ్రహ్మస్తవంబు హిరణ్యాక్షవధయు నమరగణంబులు శ్రీహరి నభినందించుటయు హరివరాహావతారవిసర్జనంబు సేయుటయు దేవతిర్యఙ్మనుష్యాదులసంభవంబు కర్దమమహాముని తపంబునకు సంతసించి శ్రీహరి ప్రత్యక్షంబగుటయు కర్దముండు స్వాయంభువమనుపుత్రియైన దేవహూతిం బరిణయంబగుటయు దేవహూతిపరిచర్యలకు సంతసించి కర్దముండు నిజయోగకల్పితంబగు విమానంబునందు నిలిచి సహస్రదాసీపరివృతయైన దేవహూతిం గూడి భారతాదివర్షంబులు గలయం ద్రిమ్మరుటయు దేవహూతి కర్దమునివలన గన్యకానవకంబును గపిలునిం గనుటయుఁ దత్కన్యకావివాహంబు గర్దమతపోయాత్రయుఁ గపిలదేవహూతిసంవాదంబు శబ్దాదిపంచతన్మాత్రలజన్మప్రకారంబు బ్రహ్మాండోత్పత్తియు విరాట్పురుషకర్మేంద్రియ పరమాత్మప్రకారంబు ప్రకృతిపురుషవివేకంబు నారాయణునిసర్వాంగస్తోత్రంబు సాంఖ్యయోగంబు భక్తియోగంబు జీవునకైన గర్భసంభవప్రకారంబు చంద్రసూర్యమార్గంబు పితృమార్గంబు దేవహూతినిర్యాణంబు గపిలమహాముని దపంబునకుం జనుటయు నను కథలం గల తృతీయస్కంధము॥ .... శ్రీగోపాలకృష్ణార్పణమస్తు. ....

శ్రీమదాంధ్రభాగవతము-చతుర్థస్కంధప్రారంభము.

శ్రీవిలసితధరణీతన। యావదనసరోజవాసరాధిపసుతరా। జీవదళనయననిఖిలధ। రావరసుతసుగుణధామ రాఘవరామా॥ వ॥ అమ్మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండయిన సూతుండిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె॥ సీ॥ జననాథ విదురునకును ముని మైత్రేయమునినాథచంద్రుం డిట్లనియె మఱల। స్వాయంభువునకర్థిఁ శతరూపవలన నాకూతులు మువ్వు రాకూతి దేవహూతి ప్రసూతులు నెనరంగ ప్రియవ్రతోత్తానపాదులును ననుతనయయుగము। జనియింపఁగా నందు సంభవంబైన యాకూతినిసుమహితభ్రాతృమతిని। దనకు సంతానవిస్తరార్థంబుగాఁ గ। బుత్రికాధర్మ మొందియా పువ్వుఁబోఁడిఁ। బ్రకటమూర్తి రుచిప్రజాపతికి నిచ్చె। మనువును దమొంది శతరూపయనుమతింప॥ వ॥ అట్లు వివాహంబయిన రుచిప్రజాపతి బ్రహ్మవర్చస్వియు బరిపూర్ణగుణుండు నగావునం జిత్తైకాగ్రతం జేసి యాకూతియందు శ్రీవిష్ణుండు యజ్ఞరూపధరుండగు పురుషుండుగను జగదీశ్వరియగు నాదిల

ష్మీయమ్మహాత్మునకు నిత్యానపాయిని గావునఁ దదంశంబున దక్షిణ యను కన్యకారత్నంబుగను మిథునంబు సంభవించె నందు
స్వాయంభువుండు సంతుష్టాంతరంగుండై సుచిఁ బుత్రికాపుత్త్రుండు వితతతేజుండు నగు శ్రీవిష్ణుమూర్తిరూపుండగు యజ్ఞునిఁ
దన గృహంబునకుఁ దెచ్చి యుంచె రుచియు దక్షిణ యను కన్యకాలలామంబును దన యొద్దన నిలిపె నంత సకలమంత్రాధిదేవత
యగు శ్రీయజ్ఞుండు దనకుఁ బతిగాఁ గోరెడు దక్షిణ యను కన్యకం బరిణయం బయ్యె వారు నామిథునంబు గావున నిషిద్ధంబుగా
కుండె నని చెప్పి మైత్రేయుండు వెండియు నిట్లనియె॥ క॥ ధీమహిత యొంతవారల। యామాఖ్యులఁ గలుగు దేవతావళి గడఁకన్।
వేమరు నభివందించుచు। నా మిథునము వలనఁ బుట్టె నతిబలయుతమై॥ వ॥ వారు తోషుండు ప్రతోషుండు సంతోషుండు భ
ద్రుండు శాంతి యిడస్పతి యిధ్ముండు గవియు విభుండు వహ్నియు సుదేవుండు రోచనుండు నన నంబన్నిద్దరు సంభవించిరి వార
లు స్వాయంభువాంతరంబున ఋషికులను దేవగణంబులై వెలసిరి మరియు మరీచిప్రముఖులయిన మునీశ్వరులు యజ్ఞుండు
దేవేంద్రుండును మహాతేజస్సంపన్నులయిన ప్రియవ్రతోత్తానపాదులు నుంగలిగి పుత్రపౌత్రనప్తృవంశంబులచే వ్యాప్తం
బై యామన్వంతరంబు పాలితంబగుచు వర్తించె మనువు ద్వితీయపుత్రి యైన దేవహూతిం గర్దమునకిచ్చి తద్వంశవిస్తారంబు
గావించె నని మున్న యెఱింగించితి వెండియు నమ్మనువు మూడవయాలయిన ప్రసూతియను కన్యకను బ్రహ్మపుత్త్రుండగు దక్ష
ప్రజాపతి కిచ్చె నా దక్షునకుం బ్రసూతి వలనను దయించిన ప్రజాపరంపరల చేత ముల్లోకంబులు విస్తృతంబు లయ్యె మరియు
గర్దముపుత్రికాసముదయంబు బ్రహ్మర్షి భార్యలగుటం జేసి వారివలనం గలిగిన సంతానపరంపరల వివరించెద॥ సీ॥ ఘనుఁడా

కర్దమప్రజాపతిసంతతిని దెలుపుట.

మరీచికిఁ గర్దమాత్మజ యగు కళ యను కన్యకవలనఁ గశ్యపుండను కొడుకును బూర్ణిమ యను నాడుబిడ్డయు బుట్టిరి పేర్చి వారి। వ
లనఁ బుట్టిన ప్రజావళిపరంపరచే భువనంబు లెల్ల నాపూర్ణము లగుచు। జరిగెను బూర్ణిమ జన్మాంతరంబున హరిపదప్రక్షాళితాం
బువులను। గంగ యను పేరఁ బుట్టిన కన్య దేవ।కుల్య యను దాని నొక్క తెఁ గూఁతు నఖిల। విష్టపవ్యాపకుండగు విరజుఁడ నెడి। త
నయు నొక్కనిఁ గాంచె మోదంబుతోడ॥ క॥ అనఘుండత్రి మహాముని। యనసూయాదేవి వలన హర్యజపురసూ।దనుల కళాం
శంబుల వం।సనులను ముప్వురను గాంచెఁ దన్నయుప్రీతిన్॥ క॥ అనవుఁడు విదురుఁడు మైత్రే।యునిఁ గనుఁగొని పలికె మునిజనో
త్తమ జగతిన్। జననస్థితిలయకారణు।లన వెలసిన పద్మగర్భహరిహరు లెలమిన్॥ క॥ ఏమినిమిత్తంబ త్రిమ।హాముని మందిర
మునందు ననసూయ సను।ద్దామగుణు లుదయమయిరన। నా మైత్రేయుండు వలికె నవ్విదురునితోన్॥ సీ॥ సుచరిత్ర విను విధి
చోదితుండై యత్రి దపమాచరింపఁగాంతాసమేతుఁ। డు ఋక్షనామకులాద్రితటంబున ఘుమఘుమారావ సంకులవి
లోల। కల్లోలజాలసంకలితనిర్వింధ్యానదీజలపరిపుష్పరాజిత ప్ర।సూనగుచ్ఛస్వచ్ఛమానితాశోకపలాశ కాంతారస్థలము
న కెలమి। నరిగి యచ్చట నిర్ద్వంద్వుఁడగుచు బ్రాణ।నియమనమునను నేకాంఘ్రి చేసిలిచి గాలి। దివుట గ్రోలి కృశీభూతదేహు
డగుచు। దపముఁ గాపించె దివ్యవత్సరశతంబు॥ వ॥ ఇట్లతిఘోరంబయిన తపంబు సేయుచు వనచిత్తంబున॥ క॥ ఏవిభుఁడు జగద
ధీశ్వరుఁ। డా విభు శరణంబుఁ జొత్తు నతఁడాత్మసమం।బయి వెలసిన సంతతి నిడ। యావరమతి నిచ్చుఁగాక యని తలచునెడన్॥
చ॥ మునుకొని యత్తపోధనుని మూర్ధజమయిన తపఃకృశానుచే। తను త్రిజగంబులుం గ్రాగితప్తములయిన నజాబ్జపంకజా। స
నమురశాసనత్రిపురశాసను లచ్చటి కేగి రప్పరో। జనసురసిద్ధసాధ్యమునిసన్నుతభూరియశోభిరాములై॥ వ॥ అట్లు మునీం
ద్రునాశ్రమంబుఁ డాయం జను నవసరంబున॥ చ॥ అనఘతపోభిరాముఁడగు నత్రిమునీంద్రుఁడు గాంచెఁ దప్తకాంచనఘనచం
ద్రికారుచిర చారుశరీరుల హంసనాగసూ।దనవృషభేంద్రవాహులను దారకమండలుచక్రశూలసా। ధనుల విరించివిష్ణు
పురదాహుల వాక్కమలాంబికేశులన్॥ వ॥ మరియు ననుగ్రహావలోకమందహాససుందరవదనారవిందంబులుం గల మహా
త్ములదర్శించి యమందానందకందళితహృదయారవిందుండై సాష్టాంగదండప్రణామంబు లాచరించి నిటలతటఘటితకరపు
టుండై దుర్నిరీక్ష్యంబయిన తత్తేజోవిశేషంబు దేరి చూడం జాలక ముకుళితనేత్రుండై తత్పదాయత్తచిత్తుండగుచు సర్వలో
కప్రశస్యంబులయిన మృదుమధురగంభీరభాషణంబుల నిట్లని స్తుతియించె॥ సీ॥ ప్రతికల్పమందు సర్వప్రపంచోద్భవస్థితివి
నాశంబులఁ జేయునట్టి। సహితమాయాగుణమయదేహములఁ బొల్చు నజవాసుదేవశివాభిధాన। ములుగల్గు మీ పాదజల
జాతముల కేను నతిభక్తి వందనం బాచరింతు। నఖిలచేతనమానసాగమ్యమున నొప్పు మూర్తులు గల్గు మీ ముప్వురందు। బరగ
నా చేతఁ బిలువఁగఁబడిన ధీరుఁ। డెవ్వఁడే నొక్కరునిఁ బిల్వ నిపుడు మీరు। ముప్వురేతెంచుటకు నాదుబుద్ధి విస్మ। యంబు గదిరెడి

జెప్ప శేయనఘులార॥)వ॥అదియునుంగాక సంతానార్థంబు నానావిధపూజలు గావించి నాచిత్తంబున ధరియించిన మహాత్ముం డొక్కరుండ యనిన నమ్మువ్వురు విబుధశ్రేష్ఠులు ప్రశస్యమానతపోవిభవంబుగల యతనిం గనుంగొని సుధామాధుర్యసమంబులయిన వాక్యంబుల నిట్లనిరి॥)క॥విను మేము మువ్వురయ్యును।ననుపమమతిఁ దలప నేకమై యుండుమునీ।మనమందు నేమి గోరితి।వనయము నా కోర్కె సఫలమయ్యెడుఁ జుమ్మీ॥)క॥మా మువ్వురయంశంబుల।ధీమతులగు సుతులు వుట్టి త్రిభువనములలో।నీమంగళగుణకీర్తి।శ్రీమహితము సేయగలరుఁ సిద్ధము సుమ్మీ॥)క॥అని మునిచంద్రుఁ డదనమున।మునగామించినవరంబు బుధవరులు ముదంబున నొసఁగి యతని తమ్మూ।జనములఁ బరితృప్తులుగఁ జనిరి యథేచ్ఛన్॥)ఉ॥ ఆసుచరిత్రదంపతులు వంచితలీలగనుంగొనంగన।బ్జాసనునంశమందు నమృతాంశుఁడు విష్ణుకళన్ సుయోగివి।ద్యాసుభగుండు దత్తుఁడు పురాంతకు భూరికళాంశమందు దు।ర్వాసుఁడునై జనించిరి యవద్యపవిత్రచరిత్రులిమ్ములన్॥)క॥ అంగిరసుఁడనెడు మునికిఁ గులాంగనయగు శ్రద్ధయందు నంచితసౌంద।ర్యాంగులు గూతులు నలువురు। సంగతవతులుదయమైరి మాన్యచరిత్రా॥)క॥వారు సినీవాలియును గు।హూరాకానుమతులనఁగ నొప్పిరి మఱియుం।గోరసుతయుగము గలిగెను।సారోచిషమనువు వేళ శస్త్రఖ్యాతిన్॥) వ॥ వారలెవ్వరనిన భగవంతుండగు నుచథ్యుండును బ్రహ్మనిష్ఠుండగు బృహస్పతియు ననం బ్రసిద్ధి వహించిరి పులస్త్యుండు హవిర్భుక్కను నిజభార్యయందు నగస్త్యుని బుట్టించె నాయగస్త్యుండు జన్మాంతరంబున జఠరాగ్నిరూపంబై ప్రవర్తించె వేఁడియు నా పులస్త్యుండు విశ్రవసునిం గలిగించె నా విశ్రవసునకు నిళబిల యను భార్యవలనం గుబేరుండు కైకసి యను దానివలన రావణకుంభకర్ణవిభీషణులును పుట్టిరి పులహునకుఁ గతి యను భార్యయందుఁ గర్మశ్రేష్ఠుండు వరీయాంసుండు సహిష్ణుండు నను మువ్వురు కొడుకులు జనియించిరి మఱియుఁ గ్రతువునకుఁ గ్రియ యను భార్యయందు బ్రహ్మతేజంబున జ్వలింపుచున్న షష్టిసహస్రసంఖ్యలుగల వాలఖిల్యులను మహర్షులు గలిగిరి వసిష్ఠుం డూర్జ యను భార్యయందుఁ జిత్రకేతుండు సురోచియు విరజుండు మిత్రుఁడు నుల్బణుండు వసుభృద్ధ్యానుండు ద్యుమంతుండు ననుసప్తఋషులను భార్యాంతరంబున శక్తిప్రముఖపుత్రులనుం బుట్టించె నథర్వుఁడను వానికిఁ జిత్తియను భార్యయందు ధృతవ్రతుండును నశ్వశిరస్సుఁ డయిన దధ్యంచుండును బుట్టిరి మహాత్ముండగు భృగువు ఖ్యాతి యను పత్నియందు ధాతయు విధాతయు నను పుత్రద్వయంబును భగవత్పరాయణయగు శ్రీ యను కన్యకం బుట్టించె ఆ ధాతృవిధాతృలు మేరువను వాని కూతులయిన యాయతినియలను భార్యలవలన మృకండుఁ బ్రాణులను కొడుకులం బుట్టించిరందు మృకండునకు మార్కండేయుండు ప్రాణునకు వేదశిరుండను మునియుం బుట్టిరి భార్గవునకు నుశనయను కన్యయందు కవి యను వాఁడు పుట్టె నిట్లు కర్దమదుహితలయిన కన్యకానవకంబువలనం గలిగిన సంతానపరంపరల చేత సమస్తలోకంబులు పరిపూర్ణంబులయ్యె నిట్టి సద్యఃపాపహరంబు శ్రేష్ఠతమంబునయిన కర్దమదౌహిత్రసంతానప్రకారంబు శ్రద్ధాగరిష్ఠచిత్తుండవగు నీకుం జెప్పితి నింక దక్షప్రజాపతి వంశంబెఱింగింతు వినుము॥

దక్షప్రజాపతిసంతతిని దెలియఁ జేయుట.

)క॥వనజజునివలన భవమం।దిన యా దక్షప్రజాపతికి మనువిభునం।దనయగు ప్రసూతి తనయం।దనఘా పదియాఱువురు దయమందిరి కన్యల్॥)వ॥ఇట్లు ప్రభవించిన కన్యకలందు శ్రద్ధయు మైత్రియు దయయు శాంతియుఁ దుష్టియుఁ బుష్టియుఁ గ్రియయు నున్నతియు బుద్ధియు మేధయుఁ దితిక్షయు హ్రీయు మూర్తియు నను నామంబులం గల పదమువ్వురను ధర్మరాజునకిచ్చె నొక్క కన్యక నగ్నిదేవునకు నొక్కతెం బితృలకు నొక్కతె జన్మమరణాదినివర్తకుఁడగు నభవునకుం బెండ్లి సేసె నంత నా ధర్మపత్నులయందు శ్రద్ధవలన ఋతంబు మైత్రివలన ప్రసాదంబు దయవలన నభయంబు శాంతివలన సుఖంబు దుష్టివలన ముదంబు పుష్టివలన స్మయంబు క్రియవలన యోగంబు నున్నతివలన దర్పంబు బుద్ధివలన నర్థంబు మేధవలన స్మృతియుఁ దితిక్షవలన క్షేమంబు హ్రీవలన ప్రశయంబు మూర్తివలన సకలకల్యాణగుణోత్పత్తిస్థానభూతులగు నరనారాయణులను ఋషులిద్దరు సంభవించిరి వారల జన్మకాలంబున॥) సీ॥ గంధవాహుండు మందగతి ననుకూలుఁడై వీచె నయ్యెనుదిశల్ విశదములుగ।నఖిలలోకంబులు నానందమునుఁ బొందెఁ దుములమై దేవదుందుభులు మ్రోసెఁ। గరమొప్ప జలధులఁ గలకలడంగెను మించిన గతిఁ బ్రవహించె నదులు । గంధర్వకిన్నరగానముల్ వీతెంచె నప్సరోజనులనృత్యంబులానదె।సురలు గురియించిరం దందవిరుల వాన। మునిజనంబులు సంతోషములఁ జెలంగి।వినుతులొనరించిర వ్వేళ విశ్వమెల్లఁ।బరమమంగళమైయొప్పె భవ్యచరిత॥)వ॥ఆసమయంబున బ్రహ్మాదిదేవతలమ్మహాత్ములకడకుం జనుదెంచి యిట్లని స్తుతియించిరి॥). సీ॥ గగనస్థలిం దోచు

గంధర్వనగరాదిరూపభేదములట్లరూఢిమెరసి। యేయాత్మయందేనియేపారమాయచేనీవిశ్వమిటురచియింపఁబడియె।నట్టి
యాత్మప్రకాశార్థమైమునిరూపములధర్మగృహమునఁబుట్టినట్టి। పరమపురుషునీకుఁబ్రణమిల్లెదమునదిగాకయీసృష్టిమ
హా ర్మవృత్తిఁ।జరుగకనేయుండుకొఱకునైసత్వగుణము।చేసృజించినమమ్మిట్లుశ్రీనివాస।మైనసరసీరుహప్రభనపహసిం
చు।మీకృపాలోకనంబులమిం దిగనుఁడు॥) క॥ అనియిట్లుదేవగణములు।వినుతింపఁగృపాకటాక్షవీక్షణములచేఁ।గనివారు
గంధమాదన।మునకేగిరితంత్రిముదముముప్పిరిగొనఁగన్॥)క॥ ధరణీభరముడుపుటకా।నరనారాయణులుభువి జననమున
యమునంది।రియర్జునకృష్ణాఖ్యలఁ।గురుయదువంశములసత్వగుణయశులగుచున్॥)వ॥ మరియునగ్నిదేవునకుదక్షపుత్రి
యైన స్వాహాదేవియనుభార్యయందుహుతభోజనులగుపావకుండుపవమానుండుశుచియుననుమువ్వురుకొడుకులుగలి
గిరివారివలనంబంచచత్వారింశత్సంఖ్యలంగలయగ్నులుత్పన్నంబులయ్యెనిట్లుపితృపితామహయుక్తంబుగా నేకోనపం
చాశత్సంఖ్యలంగలయగ్నులుబ్రహ్మవాదులచేయజ్ఞకర్మంబులందగ్నిదేవతాకంబులయిన యిష్టులదత్తన్నానంబులచే
తఁజేయంబడుచుండునాయగ్నులెవ్వరనినగ్నిష్వాత్తులుబర్హిషదులుసౌమ్యులుపితృలునాజ్యపులుసాగ్నులునిరగ్నులు
ననవేడుతెరంగులైయుందురుదాక్షాయణియగుస్వధయనుధర్మపత్నియందువారలవలనవయునయుధారిణియుననునిద్ద

ఈశ్వరునకుదక్షప్రజాపతికినివిరోధముసంభవించుట.

రుకన్యలుదయించిజ్ఞానవిజ్ఞానపారగలగుచుబ్రహ్మనిష్ఠలయిపరగిరివెండియు॥)సీ॥దక్షప్రజాపతితనయయభవునిభార్య
యన్నఁగాఁదగుసతియనులతాంగి।సతతంబుపతిభక్తిసల్పుచుండియుఁదనూజాతలాభమునందఁజాలదయ్యె।భర్తునిదెసఁ
జాలఁబ్రతికూలుఁడైనట్టితమతండ్రిమీఁదిరోషమునఁజేసి।వలనేదితాముగ్ధవలెనిజయోగమార్గంబుననాత్మదేహంబువిడి
చె।ననిమునీంద్రుఁడువినుపింపనమ్మహాత్ముఁ।డయునవిదురుండుమునమునవద్భుతంబు।గదురఁదక్షభవినవైరగడలుకొ
నఁగ।మునివరేణ్యుని జూచి యిట్లనియెమరియు॥) సీ॥చతురాత్మమహితాత్మవత్సలుఁడయినదక్షుండుదనకూతుసతిననాదర
ముఁజేసె।యనయంబునఖిలచరాచరగురుఁడునిర్వైరుండుశాంతవిగ్రహుఁడుఘనుఁడు।జగములకెల్లనుజర్చింపఁదేవుం
డునంచితాత్మారాముఁడలఘుమూర్తి।శీలవంతులలోనశ్రేష్ఠుండునగునట్టిభవునందువిద్వేషమవశుటకేమి। గారణముసతి
దానేమికారణమున।విడువరానట్టిప్రాణముల్ విడిచెనరియు।శ్వశురజామాతృవిద్వేషసరణినాకుఁ। దెలియనానతియి
మ్మసుధీపధేయ)క॥అనియడిగినయవ్విదురునిఁ।గనుఁగొనిమైత్రేయుఁడనియెఁగౌతుకమొప్పన్।వినుమనఘతొల్లిబ్రహ్మలు।
జనసుతముగఁజేయునట్టిసత్రముఁజూడన్॥)చ॥సరసిజగర్భయోగిజనశర్వసుపర్వమునీంద్రహవ్యభు। క్పరముఋషిప్ర
జాపతులుభక్తిమెయింజనుదెంచియుండన।త్తరణిసమానతేజుఁడగుదక్షుఁడువచ్చినఁదత్సదస్యులా।దరమునలేచిరవ్వుడుపి
తామహభర్గులువదక్క నందఱున్॥)క॥చనుదెంచినయాదక్షుఁడు। వనజజునకుమ్రొక్కిభక్తివశులైసభ్యుల్।దనకిచ్చిన
పూజలుగైకొనియాసనమునందుఁగూర్చుండితగన్)గీ॥తన్నుఁబొడగనిసభ్యులందఱునులేవనాసనముదిగనట్టిపురారివల
నఁ।గన్నుగవలనువిస్ఫులింగములుచెదరఁ।జూచియిట్లనురోషవిస్ఫురణమెఱయ॥)గీ॥ వినుఁడుమీరలురోదమానివిబుధము
నిహు।తాశనాదిసురోత్తములార మోహ।మత్సరోక్తులుగావునామాటలనుచు।వారికందఱికాపురవైరిఁజూపి॥) సీ॥పరి
కింపనితఁడుదిక్పాలయశోహానికరుఁడీక్రియామాన్యపరునిచేతఁ। గరమొప్పసజ్జనాచరితమార్గముదూషితంబయ్యెవెన్న
గతత్రపుండు।మహితసావిత్రీసమాననుసాధ్వినస్మత్తనూజనువృగశాబనేత్ర। సకలభూమీసురజనసమక్షమునమకరాట
లోచనుఁడుకరగ్రహణమర్థిఁ।జేసితాశిష్యభావంబుఁజెందుటాత్మఁ।దలచిప్రత్యుద్గమాభివందనములెలమి। నడుపకుండిన
మావెవినతుఁడుగాక।నోరిమాటకుదనకేమిగోరునోయొ॥) సీ॥ అనయంబులుప్తక్రియాకలాపుఁడుమానహీనుఁడుమ
ర్యాదలేనివాఁడు।మత్తప్రచారుఁడున్మత్తప్రియుఁడుదిగంబరుఁడుభూతప్రేతపరివృతుండు।దామసప్రమథభూతములకు
నాథుండుభూతిలిప్తుండస్థిభూషణుండు। నష్టశౌచుండునున్మదనాగుఁడునుదుష్టహృదయుండునుగ్రపరేతభూమి। కేతనుఁ
డువితతశ్మశ్రుకేశుఁడశుచి।యయినయితనికిశివనాముఁడనుప్రవాద। మెటులఁగలిగెనశివుఁడగుఁనితనినెఱిఁగి। యెఱిఁగివే
దంబుశూద్రునకిచ్చినటుల॥)వ॥ఇతనికినస్మత్తనయనువిధిప్రేరితుండనైయిచ్చితి॥)క।అనియిట్టులుప్రతికూలవ। చనములు
దక్షుండువలికిశపియింతునశ।ర్వునినిజలములుగొనికర।మునవిలిచిట్లనియెరోషముననఘాత్మా॥)క॥ఇతఁడింద్రోపేం
ద్రపరీ।వృతుఁడైమఖసమయమునహవిర్భాగముదే।వతలంగూడగమహితని। యుతిఁబొందకయుండుగాకయనిశపియిం

చెను॥) వ॥ ఇట్లు దక్షుండు వల్కిన గర్హిత వాక్యంబులు వినిందితంబులుగ నుండిన యథార్థంబున వాస్తవంబులగుచు భగవంతుం డగు రుద్రునందు ననిందితంబులై స్తుతిరూపంబుల నొప్పె నదనంతరంబ రుద్రునకు శాపంబిచ్చి దక్షుండు సదస్యముఖ్యులచేన కృత్యంబని నిషేధింపంబడి ప్రవృద్ధంబయిన క్రోధంబుతోడ నిజనివాసమునకుం జనియె నంత గిరిశానుచరాగ్రేసరుండగు నందికేశ్వరుండు దక్షుండు నిటలాక్షుని శపియించిన శాపంబు నతనిం బల్కిన యనర్హవాక్యంబులును విని కోపారుణితలోచనుండై యిట్లను నీ దక్షుండు మర్త్యశరీరంబు శ్రేష్ఠంబుగా దలంచి యప్రతిద్రోహి యయిన భగవంతునందు భేదదర్శియై యపరాధంబు గావించె నట్టి మూఢాత్ముండు దత్త్వవిముఖుండగు మరియుం గూటధర్మంబులయిన నివాసంబుల గ్రామ్యసుఖాకాంక్షలం జేసి సక్తుండై యర్థవాదంబులయిన వేదంబులచేత నష్టమనీషం గలిగి కర్మతంత్రంబు విస్తృతంబు సేయుచు దేహాదికంబులు పాదేయంబుగాం దలంచుచు బుద్ధిచేత నాత్మతత్త్వంబు మరచి వర్తించి పశుప్రాయుండై స్త్రీకాముండునగు నిదియునుంగాక దక్షుండ చిరకాలంబున మేషముఖుండునగు ననియు మరియు॥) మ॥ అనయంబుం దనమానసంబున నవిద్యన్ముఖ్యతత్త్వంబుగా। గని గౌరీశుం దిరస్కరించిన యసత్కర్మాత్ముని దక్షుం దా। మనువర్తించిన వారు సంసరణకర్మారంభులై నిచ్చలున్। జననంబందుచుం జచ్చుచున్ మరల నోజం బుట్టుచున్ వర్తిలున్॥) వ॥ అదియునుం గాక యీహారద్వేషులయిన ద్విజులర్థవాదబహుళంబులయిన వేదవాక్యంబువలన మధుగంధసమంబైన చిత్తక్షోభంబుచేత విమోహితమనస్కులై కర్మాసక్తులగుదురు మరియును భక్ష్యాభక్ష్యవిచారశూన్యులై దేహాదిపోషణంబుకొఱకు ధరియింపంబడు విద్యాతపోవ్రతంబులుగలవారలై ధనదేహేంద్రియంబులయందుం బ్రీతిం బొంది యాచకులై విహరింతురని నందికేశ్వరుండు బ్రాహ్మణజనంబుల శపియించిన వచనంబులు విని భృగుమహాముని మరల శపియింపంబూని యిట్లనియె॥) గీ॥ వసుధ నెవ్వారు ధూర్జటివ్రతులు వారు। వారికనుకూలురగుదు రెవ్వారు వారలట్టి సచ్ఛాస్త్రపరిపంథులైనవారు। నవని పాషండులయ్యెదరని శపించె॥) సీ॥ సకలవర్ణాశ్రమాచారహేతువు లోకములకు మంగళమార్గమును సనాతనము పూర్వఋషిసమ్మతము జనార్దనమూలమును నిత్యమును శుద్ధమును శివంబు। నార్యపథానుగంబగు వేదమును విప్రగణము నిందించిన కారణమున। నే శివదీక్షయందేని వాధ్యము పూజ్యుండై భూతపతి దైవమగుచునుండు। నందు మీరలు భస్మజటాస్థిధారణములం దగి మూఢబుద్ధులు నష్టశౌచులై నశింతురు పాషండులగుచు ననుచు। శాప మొనరించె నా ద్విజసత్తముండు॥) వ॥ ఇట్లన్యోన్యంబును శాపంబులం బొందియు భగవదనుగ్రహంబుగలవారలగుటం జేసి నాశంబు నొందరైరంత విమనస్కుండగుచు ననుచరసమేతుండై భవుండు సనియె నంత॥) సీ॥ అనఘాత్ముడే యజ్ఞమందు సర్వశ్రేష్ఠుండగు హరి సంపూజ్యుండై వెలుంగు। నట్టి యజ్ఞంబు సమ్యగ్విధానమున సహస్రవత్సరములు నజుండొనర్చెం। గర మొప్పన మరగంగా యమునా సంగమంబునం గలుగు ప్రయాగయందు। నవభృథస్నానంబులతిభక్తిం గావించి గతకల్మషాత్ములై యనుత కెక్కి తగనిజాశ్రమభూములం దలచి వారలందఱును వేడ్కతోం జనిరనుచు విదురు।

దక్షప్రజాపతి యజ్ఞముం జేయునపుడు దాక్షాయణి యచ్చటికిం బోవుట.

నకును మైత్రేయుండను మునినాయకుండు। నెఱుంగ వినుపించి వెండియు నిట్లనియె॥) వ॥ అంత శ్వశురుండగు దక్షునకు జామాతయైన భర్గునకు నన్యోన్యవిరోధంబులు పెరుగుచుండ నతిచిరంబగు కాలంబరిగె నంత దక్షుండు రుద్రవిహీనంబగు యాగంబు లేనిదియైన నుశర్వుతోడి పూర్వవిరోధంబున నుబర మేష్ఠికృతంబైన సకల ప్రజాపతి విభుత్వగర్వంబునం జేసి బ్రహ్మనిష్ఠులగు నీశ్వరాముల ధిక్కరించి యరుద్రంబుగా వాజపేయసవనంబు గావించి తదనంతరంబ బృహస్పతిసవననామకంబైన మఖంబు సేయనుపక్రమించిన నచ్చటికిం గ్రమంబున॥) చ॥ కరమనురక్తి సమ్ముఖము గన్గొను వేడుక దొంగలింపంగా। బరమముని ప్రజాపతి సువర్వమహర్షి వరుల్ సభార్యలై। పరువడి వచ్చియందఱు శుభస్థితి దీవనలిచ్చి దక్షుచేం। బొరిం బొరినచ్చట విహితపూజల నొందిరి సమ్మదంబునన్॥) గీ॥ దక్షుతనయ సతీదేవి దవిలి యాత్మ। సదనమున నుండి జనకుని సవనమహిమ। గగనచరులు నుతింపనాకలకలంబు। విని కుతూహలమొప్ప గగనముం జూడ॥ వ॥ ఆయ్యవసరంబున తదుత్సవదర్శనకుతూహలులై సర్వదిక్కులవారును జనుసమయంబున॥) సీ॥ తనరారు నవరత్న తాటంకరోచులు చెక్కుటద్దములతోం జెలిమి సేయ। మహనీయ తపనీయమయపదక దీప్తులు కంఠభాగంబుల నావరింప। నంచితచీనచీనాంబర ప్రభలతో మేఘుల కాంతులు మేలమాడం। జంచలసారంగ చారువిలోచనప్రభలు నద్దిక్కులం బ్రబ్బికొనంగ। మించు వేడుక భర్తృసమేతముగను। మానితములైన దివ్యవిమానయానములగుచు నాకాశపథమున నరుగుచున్న। ఖచరగంధర్వకిన్నరాంగనలం జూచి॥) క॥ సతి దన పతియగు

నాథ సు।పతిఁ జూచి నెమ్మిఁ దత్పుకమునఁ భాషించెఁ బ్రజా।పతి మీ మామ మఖము సు। వ్రతమతి నొనరింపుచున్న వాఁడని వింటిన్॥
క॥ కావున నయ్యజ్ఞమునకు। నీవి బుధగణంబు లరిగెనే గొవరదిగో। దేవ మనమిప్పుడ చటికిఁ। బోవలయును వేడ్క నాకుఁ బుట్టెడు
నభవా॥)క॥ ఆ యజ్ఞముఁ గనుఁగొనఁగా। నాయనుజలు భక్తి ప్రాణనాథులతోడన్। బాయక వత్తురు గనుమన్। బోయిన నే
వారిన చటఁ బొడగనఁగల్గున్॥)క॥ జనకుని మఖమునకర్థిం। జననీతోఁ బారిబర్హ సంజ్ఞికములచేఁ। దనరిన భూషణములఁ గై। కొ
న వేడ్క జనించెనీశ కుజనవినాశా॥)క॥ నాతోడి స్నేహముగల। మాతను దత్సోదరీసమాజము ఋషిసం।ఘాతకృతమఖ
మంచిత। కేతువుఁ గన వేడ్క గగనకేశ జనించెన్॥)వ॥ అదియునుంగాక దేవా మహాశ్చర్యకరంబై గుణత్రయాత్మకంబగు ప్రపం
చంబు భవదీయమాయావినిర్మితంబగుటం జేసి నీకు నాశ్చర్యకరంబుగాదయిన నుభవదీయతత్త్వంబెఱుంగఁ జాలక కామినీ
స్వభావంబు గలిగి కృపణురాలనయిన మదీయజన్మభూమిఁ గనుంగొన నిచ్ఛయించితినని వెండియు నిట్లనియె॥) చ॥ ముదమునఁ
దన్మఖోద్భవవిభూతిఁ గనుంగొన నన్యకామినుల్। పదువులు గట్టి భూషణవిభాసితలై నిజనాథయుక్తలై। మదకలహంస
పాండుర సమంచిత దివ్యవిమానయానలై। యదె చనుచున్నవారు గనుమభ్రపథంబున నీలకంధరా॥)క॥ అనఘా వినులోకర
బుల। జనకుని గేహమునఁ గలుగు సకలసుఖంబుల్। దనయలు చనిసంప్రీతిన్। గనుగొన కేరీతి నిల్చఁ గాయములభవా॥)క॥ అ
నయముఁ బిలువక యుండన్। జననను చితమంటి వేని జనక గురు సుహృ।జ్జననాయక గేహములకుఁ। జనుచుందురు పిలువకున్న
సజ్జనులభవా॥)వ॥ అని మఱియు నిట్లనియె దేవా నాయందుఁ బ్రసన్నుండవై మదీయమనోరథంబుఁ దీర్పనర్హుండవు సమధిక
జ్ఞానంబుగల నీచేత నేను భవదీయ దేహంబునందర్ధంబు నధరియింపంబడితి నట్టి నన్ను ననుగ్రహింపవలయునని ప్రార్థించిన
మందస్మితవదనారవిందుండగుచు జగత్స్రష్టల సమక్షంబునఁ దక్షుండు దన్నాడిన మర్మభేదంబులయిన మహాహక వాక్యసా
యకంబులం దలంచుచు నిట్లనియె॥)సీ॥ కల్యాణి నీమాట గడు నొప్పు బంధువుల్। పిలువకుండిననుసంప్రీతిఁ జనుమ। రంటివి యది
లెస్సయైనను దేహాభిమానమదమున నమర్షమునను। గడఁగి యారోపితఘనకోపదృష్టులు గారేని పోఁదగుఁ గాని వినుము। వి
నుత విద్యాతపోవిత్తవయోరూపకులములు సుజనులకును గుణంబు। లవియ కుజనుల యెడ దోషహేతుకంబు। లైవివేకంబు
చెఱుపు నహాత్ములైన। వారి మాహాత్మ్యమాత్మ గర్వమునఁ జేసి। జడులు వెఱ్ఱిడగానఁ జాలరుడుగ జనేత్రి)క॥ వినుమట్లు కుజను
లగుదుర్జనుల గృహంబులకు బంధుసరణిని బోవన్। జనదు మఱి నీతులకదికడ। నను చితమై యుండు నింతి యదియెట్లనినన్॥)గీ॥ కు
టిలబుద్ధులైన కుజనుల యిండ్లకు। నార్యులేఁగ వారనాదరమున। బొమలు ముడివడంగ భూరిరోషాతురులై। చూతురదియుఁ గా
కసుదతి వినుము॥)చ॥ సమదరిపుప్రయుక్తపటుసాయక జర్ఝరితాంగుఁడయ్యు మఃఖమునఁ బొరంగి నిద్రఁ గనుఁగాని కృశింప
డు మానవుండు నెమ్మి యనుపినుమిష్ట బాంధవ దురుక్తులు మర్మములంట నాఁటఁ జి।త్తమున నహర్నిశంబు పరితాపమునొంది
కృశించు నెప్పుడున్॥)క॥ వినుముత్కృష్టుండగుద।క్షునికిఁ దనూభవలలోనఁ గూరిమి సుతవై। నను నా సంబంధంబున। జనకు
నిచేఁ బూజవడయఁ జాలవు తరుణీ॥)వ॥ అదియెట్లనిన తనిచేత భవత్సంబంధంబునం జేసి పూజ బడయమికి నతనికి నీకు విరోధంబున
కు హేతువెట్టిదనియంటి వేని॥)మ॥ నిరహంకార మహత్సమృద్ధిసుజనానిందోల్లసత్కీర్తియుం। ధరఁ గామించియశక్తులై మన
ములన్ దందహ్యమానేంద్రియా। తురులై కొందఱు మచ్చరింతురు మహాత్ముండీశ్వరుండయిన యా। హరితో బద్ధవిరోధ
ముం బొడగు దైత్యశ్రేణిచందంబునన్॥)వ॥ అదియునుంగాక నీవ తనికిం బ్రత్యుత్థానాభివందనంబులుఁ గావింపకుండుటం
జేసి యతండు దిరస్కృతుండయ్యెనంటి వేని లోకంబుల జనులన్యోన్యంబును బ్రత్యుత్థానాభివందనంబులు గావింతురదియు
ప్రాజ్ఞులయినవారు సర్వభూతాంతర్యామియయిన పరమపురుషుండు నిత్యపరిపూర్ణుండు గావునఁ గాయిక వ్యాపారంబయు
క్తంబనితదుద్దేశంబుగా మనంబునం దనమస్కారాదికంబులు గావింతురు కాని దేహాభిమానంబు గలుగు పురుషులందుఁ గా
వింపరు కాన నేను వసుదేవశబ్దవాచ్యుండు శుద్ధసత్త్వమయుండు ననంతకరణంబునం దనావరణ విరహితుండునయి ప్రకా
శించు వాసుదేవునకు నా హృదయంబున నమస్కరింపుచుండుదు నిట్లనపరాధియయిన నన్ను బూర్వంబున బ్రహ్మలు సేయు
సత్రంబునందు దురుక్తులం జేసి పరాభవించిన మద్వేషియయిన దక్షుండు భవజనకుండయినను దత్సువర్తనులయి
నవారలును జూడఁదగరు గావున మద్వచనాతిక్రమంబుం జేసి యరిగితివేని యచట నీకుఁ బరాభవంబు సంప్రాప్తంబగు లో
కంబున బంధుజనంబులవలనఁ బూజవడయక తిరస్కారంబు నొందుట చచ్చుటయ కాదె యని పలికి చూరి మునభవుండు సామ్మని
యనుజ్ఞనిచ్చిన నచ్చట నవమానంబునం జేసి యశుభంబగు నని యునిచ్చటఁ బొమ్మనక నివారించిన మనమునొ వేదనయగుననియా

మనంబునందలపోయుచునూరకుండెనంత॥ సీ॥ సతిసుహృద్దర్శనేచ్ఛాప్రతిగూలదుఃఖస్వాంతయగుచు నంగములు వడఁక । నందంద దొరఁగెడు నశ్రుపూరంబులు గండభాగంబులఁ గడలుకొనఁగ । నున్నతస్తనమండలోపరిహారముల్ వేఁడినిట్టూర్పుల వెచ్చఁగంద । నతిశోకరోషాకులాత్యంతదోధూయమానమై హృదయంబు మలఁగుచుండ । మఱియుఁ గుపితాత్మయై యెన్వసమాన రహితుఁ డాత్మదేహంబు సగమిచ్చినట్టిధవుని । విడిచి మూఢాత్మయగుచు నవ్వెలఁది సనియె । జనకుఁ జూచి వేడుక సందడింప॥ సీ॥ మానిని చనుచుండ మణిమన్మదాదిసహస్రసంఖ్యాతరుద్రానుచరులు । యక్షులు నిర్భయులై వృషభేంద్రుని ముందిడికొనుచు నమ్ముదిత దాల్చు । కందుకాంబుజశారికాతాళవృంతదర్పణధవళాతపత్త్రప్రసూనమాలికాసౌవర్ణమణివిభూషణ ఘనసారకస్తూరికాచందనాది । వస్తువులు గొంచు నేగి శర్వాణిఁ గదిసి । శంఖదుందుభివేణునిస్వనము లొప్ప । మానితంబయిన వృషభేంద్రయానఁ జేసి । యజ్ఞభూమార్గులై యర్థి నరిగి యరిగి॥ ముందట॥ చ॥ మునమున మోదమంచుచును మాతరుణీమణి గాంచెఁ జారువృత్యనకకుశాజినాయసనికాయవినిర్మితపాత్రసీమమై । యనుపమ వేదఘోషసుమహత్పశుబంధనకర్మభూమము । మునివిబుధాభిరామము సముజ్జ్వలహోమము యాగధామమున్॥ వ॥ ఇట్లు గనుంగొని యజ్ఞశాలం బ్రవేశించిన॥ క॥ చనుదెంచిన యమ్మగువను । జననియు సోదరులుదక్కఁ సభఁ గలజను లెల్లను దక్షుని వలని భయమున । తనయమునపుడాదరింపరైరి మహాత్మా॥ క॥ మఱి తల్లియుఁ బినతల్లులు । పరిరంభణమాచరింపఁబరితోషాశ్రుల్ । దొరఁగఁ గడగ్గుత్తికతో । సరసిజముఖి సేమమరయసతిఁ దానంతన్॥ క॥ జనకుండవమానించుట । యును సోదరలర్థిఁ దనకు నిచ్చిన క్రియఁ జేసిన పూజలనందక శోభనమరసినమాఱు మాటఁ బలుకక యుండెన్॥ వ॥ ఇట్లు తండ్రిచే నాదరింపంబడని దైవిభుండైన యీశ్వరునందు నాహ్వాన క్రియాశూన్యత్వరూపంబైన తిరస్కారంబును రుద్రభాగంబైన యజ్ఞంబును గనుంగొని నిజరోషానలంబున లోకంబులు భస్మంబు సేయం బూనిన తెఱంగున నన్ను జేక్షించి దృపిద్వేషియుఁ గ్రతుకర్మాభ్యాసగర్విష్ఠుండును నగు దక్షుని వధియింతు మనుచు లేచిన భూతగణంబుల నివారించి రోషావ్యక్త భాషణంబుల నిట్లనియె లోకంబున శరీరధారులైన జీవులకుఁ బ్రియాత్మకుండైన యీశ్వరునకుఁ బ్రియాప్రియులు నధికులును లేరట్టి సకలకారణుండును నిర్మత్సరుండును నైన రుద్రునందు నీవు దక్క నెవ్వండు ప్రతికూలంబాచరించును దియునుం గాక మీ ముఖోటి వారలు పరుల వలని గుణంబులందు దుర్గుణంబుల నారోపింతురు మఱియుం గొందఱు మధ్యస్థులైన వారలు పరుల గుణంబుల యందు దోషంబుల నారోపింపరు కొందఱు సాధువర్తనంబు గల వారలు పరుల దోషంబులనైన గుణంబులుగా నంగ్రహింతురు మఱియుం గొందఱుత్తమోత్తములు పరుల యందు దోషంబుల నారోపింపక తుచ్ఛగుణంబులు గలిగినను సద్గుణంబులుగా గైకొందురట్టి మహాత్ములయందు నీవు పాపబుద్ధిం గల్పించితివని వెండియు నిట్లను మహాత్ములగు వారల పాదధూళిచే నిరస్తప్రభావులై జడస్వభావంబు గల దేహంబు నాత్మ యని పలుకు కుజనులగు వారు మహాత్ములనిందించుట గార్యంబు గాదదియు వారికనుచితంబగునని వెండియు నిట్లనియె॥ సీ॥ అనయంబు శివయను నక్షురద్వయ మర్థి వాక్కునఁ బలుకు భావమునఁ దలఁప । సర్వజీవుల పాపసంఘముల్ చెడునట్టి మహితాత్ము నందునమంగళుండవగు నీవు విద్వేషి వగుట కాశ్చర్యంబు నం దెద వినుము నీవదియుఁ గాక । చర్చింప నెవ్వని చరణపద్మంబుల నరసి బ్రహ్మానందమను మరంద । మతులభక్తి నిదమహృదయంబుల నెడితుష్మైవలచేతగ్రోలిసంతుష్టచిత్తులగు మరత్యంత విజ్ఞానులట్టి దేవు । నందు ద్రోహంబు సేసి తేమందు నిన్ను॥ క॥ మఱిగమన మ్మహితాత్ముని యఱుముఱిఁ జరణాబ్జయుగమునఖిలజగంబుల్ । నెఱి గోరిన కోరికలం దఱిమిడి వర్షించునతనిఁ దగునే దెగడన్॥ చ॥ పరగఁ జితాస్థిభస్మనృకపాలజటాధరుఁడుఁ బరేతభూ । చరుఁడుఁ పిశాచయుక్తుఁడని శర్వునమంగళుఁగాఁ దలంపరే । వ్వరునొకఁడీవు దక్క మఱి వాక్పతిముఖ్యులు నమ్మహాత్ము సచ్చరణసరోజరేణువులు సమ్మతిఁ దాల్తురు మస్తకంబులన్॥ చ॥ నెలకొని ధర్మపాలనవినిర్మలుభర్గుఁ దిరస్కరించు నిక్కులుసునిజిహ్వఁ గోయఁదగుఁ గాక టుసేయఁగ నోపఁడేనిఁ దాఁ । బొలియుట యొప్పు చెంటికిఁ బ్రభుత్వము చాలమిఁ గర్ణరంధ్రముల్ । బలువుగ మూసికొంచు జనఁ బాడియటందురు ధర్మవర్తనుల్ ॥ అదిగావున॥ మ॥ జనుఁడజ్ఞానమునన్ భుజించిన జుగుప్సంబయిన యన్నంబు సయ్యన వెళ్లించి పవిత్రుఁడయిన గతి మస్థాత్మండనై యీశ్వరున్ । ఘననిందించిన నీతనూభవయనంగా నొర్వనీహేయ భా । జనమయినట్టి శరీరము న్విడిచి భాస్వచ్ఛుద్ధి వాటిల్లెదన్॥ వ॥ అదియునుం గాక దేవతల కాకాశగమనంబు మనుష్యులకు భూతల గమనంబును స్వాభావికంబులైనట్లు ప్రవృత్తినివృత్తిలక్షణకర్మంబులు రాగవైరాగ్యాధికారంబుల కాగా వేదంబులు విధించుటం జేసి రాగయుక్తులై కర్మతంత్రులైన సంసారులకు వైరాగ్యయుక్తులై యాత్మారాములకు

నమహాయోగిజనులకు విధినిషేధరూపంబులైన వైదిక కర్మంబులు గలుగుటయు లేకుండుటయు నైజంబులగుటం జేసి స్వధర్మనిష్ఠుం డగువాని నిందింపం జనదు యీయుభయకర్మశూన్యుండు బ్రహ్మభూతుండునయిన సదాశివుని క్రియాశూన్యుండని నిందించుట పాపంబగుటం దండ్రీ సంకల్పమాత్ర ప్రభవంబులగుటం జేసిన మహాయోగిజనసేవ్యంబులునయిన యస్మదీయంబులగు నణి మాద్యష్టైశ్వర్యంబులు నీకు సంభవింపవు భవదీయంబులగు నైశ్వర్యంబులు ధూమమార్గప్రవృత్తులై యాగాన్నభోక్తల యిన నారిచేత యజ్ఞశాలయందె చాలనుతియింపంబడియుండుం గాన నీమనంబున నేనధికసంపన్నుండననియుం జితాభస్మా స్థిధారిణుండయిన గురుండు దరిద్రుండనియును గర్వింపం జనదని వెండియు నిట్లనియె॥ (ఉ॥ నీలగళాపరాధి యగు నీమదనాభ వనోటచాలదా! చాలుఁగుమార్గ! నీదు తనుజాతననన్ మది సిగ్గువుట్టదే! జాలధరగ్రహాత్ములకు జయ్యాన నెగ్గొనరిం చుజన్మమున్! గాలుప నేతలంపజన కాకుటిలాత్మక యెన్ని చూడఁగన్॥ (చ॥ వరవృషకేతనుండు భగవంతుడు సయ్యనహారుండు నన్ను నా దరహాసవాక్యముల దత్తనూభవ యంచుఁ బిల్వనేఁ! బురబుర బొక్కుచున్ ముదముఁ బొందక నర్మవచఃస్మి తంబులన్! దొరుగు మనీ తనూజనను దుఃఖముకంటె సుజచ్చుటొప్పగున్॥ (వ॥ అని యిట్లు యజ్ఞసభామధ్యంబున సంప్రతికూ లుండగు దక్షునుద్దేశించి పలికి కామక్రోధాదిశత్రువిఘాతినియగు సతీదేవి యుదఙ్ముఖియై జలంబుల నాచమనంబు చేసి శు చియై మౌనంబు ధరియించి జితాసనయై భూమియందాసీనయగుచు యోగమార్గంబునం జేసి శరీరత్యాగంబు సేయందలంచి॥ సీ॥ వరుసఁ బ్రాణాపానవాయునిరోధంబు గావించి వాని నేకమున నాభి! తలమునఁ గూర్చి యంతట నుదానము దాక నెగ యించి బుద్ధితో హృదయపద్మమున నిల్పి వాని మెల్లనఁ గంఠమార్గమున నుమరి భ్రూమధ్యమున వసింపఁ జేసి శివాంఘ్రిరాజీవ చింతనము చే నాథుఁడు దక్కన్యంబుఁ జూడ! కమ్మహాత్మునియంకపీఠంబునందు! నాదరంబున నుండు దేహంబు సతుడు! వలని రోషంబున నువిడువంగఁ దలఁచి! తాల్చెఁ దనువునఁ గీలాగ్నిధారణములు॥ (వ॥ ఇట్లు ధరియించిన గతకల్మషంబైన దేహంబుగ ల సతీదేవి నిజయోగసమాధిజనితంబయిన వహ్నిచేఁ దక్షణంబ దగ్ధంబయ్యె నంత॥ (క॥ అది గనుగొని హాహారవ! మొదవఁగ నిట్లు నిరిమానవులు త్రిదశులునీ! మది రాఁకీయ కట దేహము! వదలెఁ గదా దక్షు తోడి వైరముకతనన్॥ మరియు నిట్లనిరి॥ (సీ॥ సకల చరాచరజనకుఁడయినట్టి యీశుఁడుం దన కూర్మితనయ మాన! వతిపూజనీయ యీసతి దన చేత నవమానంబు నొంది సహింప మిం(ఁ! గాయంబుఁ దొరుగంగగను గొనుచున్న వాఁడిక్కడు రాత్ముఁ డెందేని గలఁడే! యనుచు చిత్తంబుల నాశ్చర్యములఁ బొందితదియుసుఁ గాక నిట్లని రిట్టి! దుష్టచిత్తుండు బ్రహ్మబంధుండునయి! యీతఁడనయంబు దానపఖ్యాతిఁ బొందు! నింద పడి మీఁద మర్త్యకీర్తి జెందుఁ గాక! యనుచు జనమ్ములు బలుకు నయ్యవసరమున॥ (క॥ దేహము విడిచిన సతిఁగని! బాహాబల మొప్పరుద్ర పార్షదులు నదక్షద్రోహం బొందించుట కైయు! గ్రంబున లేచిరసిగదాపాణులునై॥ (క॥ ఆరవము పుడేకించి మ! హాకోపముతో దభృగుమహాముని క్రతుసం! హారకమారకముగు నభి! చారిక హోమంబొనర్చెసరభసమొప్పన్॥ (వ॥ ఇట్లు దక్షిణాగ్నియం దు వేల్చిన నంతతపంబొనర్చి సోమలోకంబుననుండి సహస్రసంఖ్యలుంగల ఋభు నామధేయులైన దేవతలుదయించి బ్ర హ్మతేజంబునం జేసి దివ్యవిమానులై యుల్ముకంబులు సాధనంబులుగా ధరియించి రుద్రపార్షదులైన ప్రమథగుహ్యకగణంబుల బారం దోలినవారును పరాజితులయిరి తదనంతరంబ నారదమువలనన భవుండు దండ్రిచేఁ సత్కృతురాలగుటం జేసి భవాని పంచత్వంబు నొందుటయుం బ్రమథగణంబులు ఋభునామక దేవతలచేఁ బరాజితులగుటయు విని॥ (శా॥ ఆక్రంద క్రుద్ధు

మహేశ్వరుండు వీరభద్రుని చేత దక్షుయజ్ఞంబు ధ్వంసంబు చేయించుట.

నీలకంఠుఁడు భద్రైత్ర్యారాతి దష్టోష్ఠుఁడై! మాద్యద్భూరి విభ్రాజత్క్రోధమున ఘోరాట్టహాసముల భీమప్రక్రియన్ నవ్వుచున్! విద్యుద్వహ్ని శిఖాసముచ్చయరుచిన్ వెల్గొందు చంచజ్జటన్! సద్యఃక్రోధముతోడఁ బుచ్చివయిచెన్ క్ష్మాచక్రమధ్యంబునన్॥ (వ॥ ఇట్లు పెరికి వైచిన రుద్రునిజటయందు॥ (సీ॥ అభ్రంలిహాదభ్ర విభ్రమాభ్ర భ్రమకృన్నీలదీర్ఘశరీరమమరఁ! బ్రజ్వలజ్జ్వలన దీప్తజ్వాలికాజాలజాజ్వల్యమాన కేశములు మెఱయఁ! జండదిగ్దండదండాభదోర్దండసాహస్రధృతహేతిసంఘమొప్ప! వీక్షణత్రయలోకవీక్షణమ్యతిలోకవీక్షణతతి మర్నిరీక్షమగుచుఁ! గ్రకచకఠినకరాళదంష్ట్రలు వెలుంగ! ఘనకపాలా స్థివనమాలికలు సుదనర! నఖిలలోకభయంకరుఁడగుచు వీర! భద్రుఁ డుదయించెమారట రుద్రుఁడగుచు॥ (గీ॥ వీరభద్రుండు వి హతవిద్వేషి భద్రుఁడగుచుఁ దన వేయు చేతులు మొగిచి వినయ! మెసఁగ నేనేమి సేయుదు నెఱుఁగనాకు! నానతిమ్మన్న నట్ల నిక యొయ్య భవుడనియె॥ (గ॥ గురుభుజశౌర్యభూరిరణకోవిదమద్భటకోటికెల్లఁ దీ! వరయ వరూథినీవరుఁడవై చని యజ్ఞమువా

క్షదక్షుని । బరువడి ద్రుంపుమీ వచట బ్రాహ్మణ తేజము జేయమంటి వే । నరిది మదంశసంభవుడ వైతగునీకును సాధ్య మెయ్యెడన్॥ వ॥ అని కుపితచిత్తుండై యాజ్ఞాపించిన నట్ల కాక యని॥ చ॥ అనఘుడు రుద్రు జేరి ముదమారం బ్రదక్షిణమాచరించి వీ । ర్యానియ నివార్య వేగమునం గుంభిని గ్రక్కదలం ఝళంఝళ । ధ్వనిమణినూపురంబులు పదంబుల మ్రోయంగ భీషణ ప్రభల్ । దనరం గృతాంత కాంతక శితస్ఫుట శూలము బూని చెచ్చెరన్॥ చ॥ సరభసవృత్తి నట్లరుగు సైన్యపదాహత పాదధూళి ధూ । సరితము వేరది క్కటము సభ్యులు దక్షుడు చూచి యట్టి భీ । కరతమ మంచ సందమము గామరజఃపటలంబటంచు నచ్చెరియము నొంది రాత్మల విచక్షణతా రహితాత్ములై కడున్॥ సీ॥ ఈ ధూళి పుట్టుట కెయ్యది హేతువో యావిలయ సమీరము వొలయ దిపుడు । ప్రాచీనబర్హి ధరాపతి మహితోగ్ర శాసనుండై పుడమి రాజ్యంబు సేయ । జోరసంఘములకో రాదు మరి గోగణాలి రాకకు సమయంబు గాదు । కావున నిప్పుడు కల్పావసానంబు గాబోలు గాకటు గాకయున్న । నిట్టి యౌత్పాతిక రజమెందేని కలదె । యనుచు మనమున భయమందిరి చటి జనులు । సురలు దక్షుడు నంత ప్రసూతిముఖ్యు । లయిన భూసుర కాంతలిట్లనిరి మరియు॥ క॥ తన కూతులు సూడంగ నిజ । తనయను సతి నన పరాధ దగ వేదిస్తే । గ్గోనరించిన యా దక్షుని । ఘన పాపవిపాక మిదియు గాదగునను చున్॥ వ॥ అని వెండియు నిట్లనిరి కుపితాత్ముండయిన దక్షుండు దన కూతుకో విరోధంబు చాలక జగత్సంహారకారణుండయిన రుద్రుని గ్రోధింపం జేసిన నమ్మహాత్ముండెంతటి వాడంటేని ప్రళయకాలంబున॥ సీ॥ సుమహిత నిశిత త్రిశూలాగ్రసంప్రోత నిఖిల దిక్కరిరాజనివహుండగుచు । జటులోగ్ర నిష్ఠుర స్తనిత గంభీరాట్టహాస నిర్భిన్నాఖిలాశుడగుచు । భూరికరాళ విస్ఫారదంష్ట్రాహతి పతిత తారాగణ ప్రచయుండగుచు । వివిధ హేతివ్రాత విపుల ప్రభాపుంజమండిత చండదోర్దండుడగుచు । వికటకోపభయంకర భ్రుకుటిదుర్ని । రీక్ష్య దుస్సహ తేజోమహిముడనర్చి । ఘన వికీర్ణ జటాబంధ కలితుడగుచు । నఖిల సంహారకారణుండై నటించు॥ గీ॥ అట్టి దేవుని ద్రిపురసంహారకరుని । జంద్రశేఖరు సద్గుణసాంద్రు సభవు । మనము రోషింప జేసిన మంగళములు । బొందవచ్చునె పద్మగర్భునకు నయిన॥ వ॥ అని యివ్విధంబున భయవిహ్వలలోచనులై పలుకుచున్న సమయంబున నమ్మహాత్ముండయిన దక్షునకు భయావహంబులై సహస్రసంఖ్యాతంబులయిన మహోత్పాతంబులు భూనభోంతరంబులం గానంబడుచుండె నా సమయంబున రుద్రానుచరులు నానావిధాయుధంబులు ధరియించి కపిల పీత వర్ణంబులు గలిగి వామనాకారులు మకరోదరాననులై యజ్ఞశాలా ప్రదేశంబునం బరువులు వెట్టుచు గదియం జనుదెంచి దక్షాధ్వరవాటంబుల విటతాటంబు సేయుచుం గొందఱు ప్రాగ్వంశంబును గొందఱు పత్నీశాలయుం గొందఱు సదస్య శాలయుం గొందఱాగ్నీధ్ర శాలయుం గొందఱు యజమానశాలయుం గొందఱు మహానసగృహంబును విధ్వంసనంబులు గావించిరి మరియుం గొందఱు యజ్ఞపాత్రంబుల నగ్నులం జెరిచిరి వెండియుం గొందఱు హోమాగ్నులార్చిరి వదంపడి గొందఱు హోమకుండంబులయందు మూత్రంబులు విడిచిరి గొందఱుత్తరవేదికా మేఖలలు ద్రెంచిరి గొందఱు మునుల బాధించిరి కొందఱు దత్పత్నుల వెఱపించిరి మరి కొందఱు దేవతా నిరోధంబు గావించిరి యంత మణిమంతుండు భృగువును వీరభద్రుండు దక్షుని జండీశుండు పూషుని భగుని నందీశ్వరుండును బట్టిరివ్విధంబున సదస్య దేవ ఋత్విక్కాయంబుల శిలలం ఱువ్వియు జానువులం బొడిచియు నరచేతులనడంచి గుల్ఫంబులం బొడిచియు వివిధ బాధలం బగచిన వారు గాందిశీకులై యొక్కొక్కదెసం జనియుండిరి మరియును॥ క॥ మునుదక్షుడు భవుం బలుకంగ । గనుగీటిన భగుని బట్టి కన్నులు పెకలిం । చెను నందీశ్వరుడచ్చటి । జనములు హాహారవంబు సందడిగొలుపన్॥ గీ॥ కుపితుడయి నాడు భవుని దక్షుడు శపింప । బరిహసించిన పూషుని పండ్లు దుల్ల । గొట్టె బలభద్రుడా కళింగుని రదంబు । లెలమి నులిచిన పగిది జండీశ్వరుండు॥ క॥ తగ వేదిదక్షుడా సభ । నగచాపుం దిరస్కరించు నాడు శ్మశ్రుల్ । నగుచుం జూపుట నా భృగువు గైశ్మశ్రువులు వీరభద్రుడు వెరికెన్॥ సీ॥ అతులదర్పోద్ధతుడై వీరభద్రుండు గైకొని దక్షువక్షంబు ద్రొక్కి । ఘన సితధారాసిం గొని మేన నడచియు మంత్రసమన్విత మహిత శస్త్ర । జాలాభినిర్భిన్న చర్మంబుగల దక్షు జంపగాలేక విస్మయము నొంది । తద్వధోపాయంబు దత్తమునం జూచి కంఠంబు పెకలించి దలంచి । పస్తకము దున్మి యంచితామర్షణమున । దక్షిణానలమున వేల్చె నదనుచరులు । హర్షమునం బొందనచటి బ్రాహ్మణజనంబు । లాత్మలను జాలముఖంబులందుచుండ॥ వ॥ ఇట్లు వీరభద్రుండు దక్షుని యాగంబు విధ్వంసనంబు గావించి నిజనివాసంబయిన కైలాసంబునకుం జనియె నయ్యవసరంబున॥ ....

దేవతలు వీరభద్రాదుల చేత బాధితులయి బ్రహ్మతో విన్నవించుట.

చ॥ హరభటకోటి తీవ్ర నిశితాసి గదాకరవాలశూల ముద్గర ముసలాది సాధన విదారిత జర్జరితాంగులై । సురలుభూ

యానులాక్ష్మలగుచుఁ గనరసీరుహజాతుఁ జేరిత। చ్చరణసరోరుహంబులకును నమ్రతిఁ జాగిమ్రొక్కినమ్రులై॥)కం॥తమ ధూర్జటిపై నిపలగు। ప్రమథులు దయమాని పెలుచ బాధించుటపు। క్రమముఁ జెప్పిరి యని మైత్రేయముని విదురునకు నెఱిఁగించెను; ఆ విదురుఁడు తో డనని యోగమరియును॥)గీ॥ఇంత యనుము మున్న మనమున నెఱిఁగియున్న। కతన పిశ్వాత్మకుండు నగమలలోచ। నుండు ననవని ప్పునా గాయణుండును జుఁడు। మాడరార్రై రియపుడు దక్షునిమఖంబు)వ॥ అనిచెప్పి సురలిట్లు విన్నవించిన చతుర్ముఖుండు వారలకిట్లనియె॥)క॥ఘనతేజోనిధిపురుషుం। డనయంబు గృతావరాధుఁ డయిననుదా మె। ల్లనఁ బ్రతీకారము గావింతురె జనులకు లోకమంచు సేమము గలదే॥)క॥అనిమఱియు నిట్లనియె॥)క॥ క్రతుభాగార్హుండగు పశుపతి విశ్వేశ్వరుని భవు శర్వు భర్గుని। దూఱి కృతయజ్ఞభాగుఁ జేసిన। యతిదోషులు దుష్టమతులు నగుమీరింక ॥)సీ॥వ్రాగిమేదేవుని బొమముడిమాత్రన లోకపాలకులును లోకములును। నాశమొందుదు మరట్టియీశుం డుఘనమరుక్త్యస్త్రనికాయవిద్ధాంతరంగుఁడును ప్రియావిరహితుండుగ నయినవాఁడవ్వమహాత్ముని త్రిపురసంహారకరుని మఖపునస్సంధానమతిన పేక్షించు మీరలు జేరి శుద్ధాంతరంగులగుచు భక్తినిష్ఠలఁ దత్పాదపద్మయుగళ। ఘనవరిగ్రహపూర్వంబుగాఁ గనతని। శరణమొందుండ తండు ప్రసన్నుఁడయినఁ దివిరి మీకోర్కి సిద్ధించు దివిజులార॥)వ॥ అనిమఱియు నిట్లనియె నద్దేవుని డాయం జన వెఱతు మనితలంపకుండ తనిఁ జేరను పాయం బెఱింగింపుమంటి రేని యేనును నింద్రుండును మునులు మీరలు మఱియు దేహధారు లెవ్వరేని యమ్మహాత్మ నిరూపంబున తనిబలత రాక్రమంబులకొలఁది యెఱుంగంజాలము తండు స్వతంత్రుండుగావున నదము పాయంబెఱింగింప నెవ్వఁడు సమర్థుండగు నయిన నిపుడు భక్తపరాధీనుండు శరణాగతరక్షకుండగుని శుఁ జేరం బోవుద మని పలికి పద్మసంభవుండు దేవపితృగణ ప్రజాపతులం గూడి కైలాసాభిముఖుండయి చనిచని॥)ఉ॥ భాసురలీలఁ గాంచిరి సుపర్వులు భక్తకనైకమానసోల్లానము గిన్నరీజన విలాసము నిత్యవిభూతిమంగళా। వాసము సిద్ధగుహ్యకనివాసము రాజితభూవికాసికై। లాసము కాంతినిర్జితకులక్షితిభృత్సు మహద్విలాసముఁ॥)సీ॥ధాతువిచిత్రితోదాత్తగత్న ప్రభాసంగతోజ్జ్వలతుంగశృంగములును। కిన్నరగంధర్వకింపురుషాప్సరోజననికరాకీర్ణసానువులును। మానితనిఖిలవైమానికమిథునసద్విహరణైకశుభప్రదేశములును। గమనీయనవమల్లికాసుమనోవల్లికామతల్లీలసత్కందరములు। నమరసిద్ధాంగనాశోభితాశ్రమములు। విబుధజనరమ్యసంపన్నివేశములును గలిగి బహువిధపుణ్యభోగముల నొప్పు। వినుతసుకృతములకు దండ వెండికొండ॥)వ॥అది మఱియు మందారపారిజాతసరళ తమాలసాలతాలతక్కోలకోవిదారశింశపార్జునచూతకదంబనీపనాగపున్నాగచంపకపాటలాశోకవకుళకుందకురువకకనకామ్రశతపత్త్రకింశుకైలాలవంగమాలతీ [illegible]కమల్లికాపనసమాధవీకుటజోదుంబరాశ్వత్థప్లక్షవటహింగుళభూర్జపూగరాజపూగజంబూఖర్జూరామ్రాతకప్రియాళునాళికేరేంగుదవేణుకీచకముఖరతరుశోభితంబు గలకంఠకాలకంఠకలవింకరాజకీరమత్తమధుకరనానావిహంగకోలాహలనినదబధిరీభూతరోదోంతరాళంబు సింహతరక్షుశల్యగవయశరభశాఖామృగవరాహవ్యాఘ్రకుక్కురరురుమహిషవృకసారంగప్రముఖవన్యసత్త్వసమాశ్రయవిరాజితంబు గదళీషండమండితకమలకల్హారకైరవకలితపులినతలలలితకమలాకరవిహరమాణకలహంసకారండవసారసచక్రవాకబకజలకుక్కుటాదిజలవిహంగకులకూజితసంకులంబు సలిలకేళివిహరమాణసతీలమశీరమణీయకుచమండలవిలిప్తమృగమదమిళితహరిచందనగంధసుగంధితజలపూరితగంగాతరంగిణీసమావృతంబు నయిన కైలాసపర్వతంబు వృకదనియరవింద సంభవపురందరాది దేవగణంబులత్యద్భుతానందంబులం బొందిముందటఁ దారంహీరహేమమయవిమానసంకులంబు పుణ్యజనమానినీశోభితంబునైనయలకాపురంబుగడచి తత్పురబాహ్యప్రదేశంబునందీర్ఘపానుండైనపుండరీకాక్షుపాదారవిందరజఃపావనంబు రతికేళీవ్యాసంగపరిశ్రమనివారకసలిలకేళివిలోలదేవకామినీపీనవక్షోజవిలిప్తకుంకుమపంకసంగతపిశంగతర్పవారిపూరవిలసితనందాలకనందాభిధానంబులం గల నదీద్వితయంబు దాటి తత్పురోభాగంబున వనగజసంఘృష్టములయి జపరిమిళితపవనాస్వాదనము హుమ్మ హుమ్మ దితమానసపుణ్యజనకామినీకదంబంబు వైడూర్యసోపానసమంచితకనకో

—— బ్రహ్మమలుదక్షిణామూర్తిరూపుండగు యీశ్వరుని స్తుతించుట. ——

త్పలవాపవిభాసితంబు కింపురుషవ్యాప్తంబునగు సౌగంధికవనసమీపంబునందు॥)సీ॥ఉజ్జ్వలంబై శతయోజనంబులపొడవును పంచసప్తతియోజనములఁ। బరవునుగల్గి యేపట్టునఁ దరగననినిజశోభిల్లు నిర్జితనుగుచుఁ। బర్హశాఖాసమాకీర్ణమై మాణిక్యములఁ బోలఁగల ఫలములు దనర్చి। కమనీయసిద్ధయోగక్రియా మునియ మయియమునకు ముముక్షుజనాశ్రయంబై భూరిసంసా

రదాపనివారకంబు। నగుచుండరు రాజసానఁగ బెంపగ్గలించి। భక్తజనులకు నిచ్చలుఁ బ్రసాదమెసఁగ। వలయు సంపదలందు నావ
టముఁ జేయు॥) అవ్వటమూలతలంబున॥ సీ॥ ఇక్షుసనందాదిసిద్ధసంసేవితు శాంతవిగ్రహుని వాత్సల్యమునను। గల నీయలో
కమంగళదాయకుని శివుని విశ్వబంధుని జగద్వినుతయశుని। గుహ్యకసాధ్యరక్షోనాథపుజేగి సేవితుని మరున్నారబలుని
నుదితవిద్యాతపోయోగయుక్తుని బాలచంద్రభూషణుని మునీంద్రనుతునిఁ। దాపసాభీష్టకరు భస్మదండలింగ। ఘనజటాజిన
ధరుని భక్తప్రసన్ను। వితతసంధ్యాభ్రరుచిఁ బిడంబితవినూత్న। రక్తవర్ణుఁ సనాతను బ్రహ్మమయుని॥) మరియును) సీ॥ అంచిత
వామపాదాంభోరుహము దక్షిణోరుతలంబున నునిచితగను। సవ్యజానువుమీఁద భవ్యబాహువు సాచి వలపలిముంజేత సలలి
తాక్షమాలికఁ ధరియించి మహనీయతర్కముద్రాయుక్తుఁడగుచుఁ జిత్తంబులోన నవ్యయంబగు బ్రహ్మానందకలితసమాధి
నిష్ఠుఁడై వీతమాత్సరుండై। యోగపట్టాభిరాముఁడై యుదితవృత్తి। గోపసంగతిఁబాసి కూర్చున్నజముని। యనువునను దర్భర
చిత బృస్యాసనమున। నున్న మునిముఖ్యునం జినయోగనిరతు॥) క॥ అలఘుని భవుని యోగీం। ద్రులు వినుచుండంగ నారదముని
తోఁ బ్రియభా। షలుజరుపుచున్న రుద్రుని। సలలితపన్నగవిభూషు సజ్జనపోషున్॥) క॥ కని లోకపాలురును ముని। జనులును
సద్భక్తి వినతచరణంబులకున్। వినతులయి రయ్యెడ బ్రహ్మా। సనుఁగని యయ్యభవుఁ డధికసంభ్రమమొప్పన్॥) క॥ అనఘ మహా
త్ముండగు వా। మనుఁడా కశ్యపునకు మ్రొక్కిన మాడ్కిన్। జనగతి నజునకు నభివం। దన మొగిఁ గావించె హరుఁడు దద్దయుఁ బ్రీ
తిన్॥) గీ॥ అంతరుద్రానువర్తులైనట్టి సిద్ధగణమహర్షి జనంబులు గనిపయోజ। గర్భునకు మ్రొక్కి రంత నాకమలభవుఁడు। శ
ర్వుఁ గనిపల్కె మందహాసంబుతోడ॥) గీ॥ జగములకు నెల్ల యోనిబీజంబులైన। శక్తి శివకారణుండవై జగతినిర్వికార బ్రహ్మం
బవగు నిన్నుఁ గడఁగి విశ్వ। నాథుఁగా నెఱిఁగెద నామనమున ననభవ॥) గీ॥ సమతనది గానఁదావకాంశంబులైన। శక్తిశివరూప
ములఁ గ్రీడసలుపు నూర్ణ। నాభికైవడి విశ్వజననవినాశవృద్ధి। హేతుభూతుండవగుచుందు మీశ రుద్ర॥) సీ॥ ఘనలోకంబులయం
దువర్ణాశ్రమసేతువులఁగఁ బ్రఖ్యాతి నొంది। బలిసి మహాజనపరిగృహీతంబులై యఖిలధర్మార్థదాయకములయిన। వే
దంబులనుమరి వృద్ధినొందించుకొఱకునై నీవు దక్షునినిమిత్త। మాతురుఁ జేసి యమ్మఖము గావించితి వటుగాన శుభ
మూర్తివైన నీవు। గడగి జనములమంగళకర్ములయిన। వారిముక్తినమంగళాచారులయిన। వారినరకంబు నొందింతు
భూరిమహిమ। భక్తజనపోష రాజితఫణివిభూష॥) వ॥ అట్లగుటం దత్కర్మంబులొకానొకనికిఁ బవర్గాసంబు నొం
దుటకుఁ గారణం బెయ్యది యో భవదీయరోషంబు హేతువని దలంచితి నేనిత్వదీయపాదారవిందసహితచిత్తులై సమస్తభూ
తంబులయందు నిన్నుంగనుంగొనుచు భూతంబుల నాత్మయందు వేఱుగాఁ జూడక వర్తించు మహాత్ములయందు మనజ్ఞులయిన వారి
యందుం బరరోషంబు దరుచు సారయకట్టినీకు క్రోధంబు గలదే యని॥) సీ॥ మాటిభేదబుద్ధిఁ గర్మప్రవర్తనములమూఢయుతులై
దుష్టహృదయులగుచుఁ। బరవిభవాసహ్యభవమనోవ్యాధులఁ దగిలి మర్మాస్త్రభేదకములయిన। బహుదురుక్తులచేతఁ బరు
లఁ బీడింపుచునుండు మూఢులనుదైవోపహతులఁ। గాఁదలపోసి యకర్మపటచిత్తులకు నీవంటి సత్పురుషుఁడేవలననయిన।
హింసఁ గావింపకుండుసమిద్ధచరిత నీలలోహితమహితగుణాలవాల। లోకపాలనకలితగంగాకలాప। హర జగన్నుతచా
రిత్రయవియుఁ గాక॥) సీ॥ అమరసమస్తదేశములందు నఖిలకాలములందుఁ దలఁపఁ దుర్లంఘ్యమహిమముఁ। డగు పద్మనాభుమా
యామోహితాత్ములై భేదదర్శనులయిన వారి। వలనను ద్రోహంబుగలిగిననంతయునదిదైవకృతమనియన్యములకు। ము
లకు మోర్వలేక సత్పురుషుండు దయసేయుగాని హింసింపఁడు గాన నీవు। నచ్యుతుని మాయ మోహమునందకుంటఁ। జేసి సర్వ
జ్ఞుఁడవు మాయచేత మోహి। తాత్ములై కర్మవర్తనులయిన వారి। వలన ద్రోహంబు లిగిన వలయుఁ బ్రోవ॥) వ॥ అదిగావున
యజ్ఞభాగార్హుండవైన నీకు సవనభాగంబు సమర్పింపనికతన నీచేత విధ్వస్తంబై పరిసమాప్తినొందని దక్షాధ్వరంబు మరల మ
ద్ధరించి దక్షుని పునర్జీవితుం జేయుము భగుని నేత్రంబులు భృగుమ శ్మశ్రువులు పూషుని దంతంబులు గృపసేయుము భగ్నాం

ఈశ్వరుండు బ్రహ్మాదులచే బ్రార్థితుండయి దక్షాదులననుగ్రహించుట.

గులయిన దేవఋత్విక్కాయంబులకు నారోగ్యంబు గావింపుమీ మఖావశిష్టంబు యజ్ఞపరిపూర్తిహేతుభూతంబయిన భవ
దీయభాగంబగుగాక॥) చ॥ అని చతురాననుండు వినయంబున వేఁడిన నిందుమౌళిస। య్యనఁ బరితృప్తిఁ బొందిదరహాససము
న్నగ్గృపఁ దొంగలింప నిట్లను హరిమాయచేత నయంబును పామరులయినవారు చేసినయపరాధదోషము లుచిత్తములోఁగ
ణియింప నెన్నఁడున్॥) అట్లయుండి॥) క॥ బలియుల దండించుట దు। ర్బలజనరక్షణము ధర్మపద్ధతి యగుటన్। గలుషాత్ములయప

శాధము! కొలఁదిని వంచింపుచుండుఁ గొనకొని యేను॥ వ॥ అని దగ్ధశీర్షుండయిన దక్షుండు అజముఖుండగు భగుండు బర్హిస్సంబం
ధభాగంబు పంగలిగి మిత్ర నామధేయ నేత్రుసున్న భోడగాంచుఁ బూషుండు నపిష్టభుక్కగుచు యజమానదంతంబుల చేత
భక్షించు; దేవతలు యజ్ఞావశేషంబు నాకొసంగుటం జేసి సర్వావయవ పరిపూర్ణులై వర్తింతురు; ఖండితాంగులైన ఋత్విగాది
జనంబులు అశ్వినీదేవతల బాహువుల చేతను బూషుని హస్తంబుల చేతను లబ్ధబాహుహస్తులై జీవింతురు; భృగువు బస్తశ్మశ్రువు
లుగలిగి వర్తించును అని శివుండానతిచ్చిన సమస్త సూతంబులు సంతుష్టాంతరంగంబులై తండ్రీ లెస్సయ్యె నని సాధువాదంబుల న
భినందించిరి యంత నాశంభుని యామంత్రణంబు వడసి శునాసీర ప్రముఖులగు దేవతలు ఋషులతోడం గూడి రానజుండు
ముప్రమ్ము లింబురస్కరించికొని దక్షాధ్వరవాటంబునకుం జనెనంత॥ క॥ శర్వుని యోగక్రమమున। సర్వావయవములుగలి
గి సమ్మఖుఁ ఋత్విగ్గీర్వాణముఖ్యు లొప్పిరి। పూర్వతనుశ్రీల నార్యభూషణ యంతన్॥ క॥ వినుదక్షు సవనబస్తముఖునిఁ జేసి
నని ద్ర మేలుకొని లేచినపో। లిక్కనిలిచె దక్షుండు భవుఁడు। గనుఁగొనుచుండఁగ నాత్మఁ గౌతుక మొప్పన్॥ వ॥ ఇట్లు లేచి నిలచి
ముందఱ నున్న శివునిం గనుంగొనినమాత్రన శరత్కాలంబున నకల్మషంబైన సరస్సునుం బోలి పూర్వరుద్రవిద్వేషజనితంబులై
నకల్మషంబులం బాసి నిర్మలుండై యభవుని నుతియింపం దొడంగి మృతిబొందిన సతీతనయం దలంచి యనురాగోత్కంఠంబుల బా
ష్పపూరితలోచనుండు గద్గదకంఠుండు నై పలుకంజాలక యెట్టకేలకు దుఃఖంబుల సంస్తంభించికొని ప్రేమాతిరేకవిహ్వలుండు
గుచు సర్వేశ్వరుండగు హరు నక్కట్లని యె॥ క॥ వినునీకపరాధుఁడ నగు। నను దండించుటది దండనము గాదు మదిన్। నను రక్షించుట
గాఁగన। మునఁ దలతును దేవ యభవ పురహర రుద్రా॥ సీ॥ అనఘాత్మ తగ నీవు నబ్జనాభుండును పరికింప బ్రాహ్మణాభాసులయిన।
వారల యెడల నెవ్వలనను పేక్షింపరటు దృఢవ్రతచర్యులయిన వారి। యెడ నీకు పేక్ష యెక్కడిది సర్గాదిని నామ్నాయసంప్ర
దాయ ప్రవర్తనముఁ నెరిఁగించుటకు మురవిద్యాతపోవ్రతపరాయణులయిన బ్రాహ్మణులను। వరుస బుట్టించితివి కాన వారి నెపుడు
గేలదండంబుఁ బూని గోపాలకుండు। పసిగోవుల రక్షించు పగిది నీవు। నరసి రక్షింపుచుండుదు గదయ్య రుద్ర॥ సీ॥ తలపోయ నవిది
తతత్వ జ్ఞానుఁ డనయిన నాచేత సభాంతరమున। నీకు మర్మ్యంబక తుతుఁ డయ్యు నస్మత్కృతాపరాధము హృదయంబునం
దుఁ దలపక త్ర్యంబక తనిందా దోషమున నధోగతిఁ బొందుచున్న దుష్కర్ముని నన్నుఁ గరుణఁ గాచిన నీ మహనసద్గుణంబుల నెఱిఁగి
సంస్తుతి సేయ నెంతవాఁడ। నుతచరిత్ర భవత్ప్రసాదానుగ్రహాను। రూప కార్యంబు చేత నిరూఢ నుయిన। తుష్టి నీ చిత్తమందు నొం
దుము పుగాక। త్రిపుర సంహారక కరుణాసముద్ర రుద్ర॥ వ॥ అని యిట్లు రుద్రు నుమాపణంబుగా వించి పద్మసంభవునిచేత ననుజ్ఞా
తుండయి దక్షుండుపాధ్యాయ ఋత్విగ్గణ సమేతుండగుచుఁ గ్రతుకర్మంబు నిర్వర్తించు సమయంబున బ్రాహ్మణ జనంబులు య
జ్ఞంబులు నిర్విఘ్నంబులై సాగుటకుఁ బ్రమథావీరసంసర్గకృత దోషనివృత్యర్థంబుగా విష్ణుదేవసహితంబు త్రికపాల పురో
డాశద్రవ్యకంబునైన కర్మంబుగా వింపవధ్వర్యుకృత్య ప్రవిష్టుండగు భృగువుతోడం గూడి నిర్మలాంతఃకరణుండగుచు దక్షుం

దక్షాధ్వరంబునకు వచ్చిన నారాయణుని దక్షాదులు స్తుతియించుట.

డుద్ర వ్యత్యాగంబుఁ గావింప బ్రసన్నుండయిన సర్వేశ్వరుండు॥ సీ॥ మానిత శ్యామాయమాన శరీరదీధితులు నల్దిక్కులందీ
టికొనఁగ। గాంచన మేఖలా కాంతులతోడఁ గౌశేయ చేలద్యుతుల్ చెలిమిసేయ। లక్ష్మీసమాయుక్త లలితవక్షంబున వైజయం
తీప్రభల్ వన్నెఁ జూప। హాటకరత్నకిరీట కోటిప్రభల్ బాలార్కరుచులతో మేలమాడ। లలితనీలాభ్ర రుచిరకుంతలములు
దనరఁ బ్రవిమలాత్మీయ దేహజప్రభ సరోజ। భవభవామరముఖ్యుల ప్రభలు మాప। నఖిలలోకైకగురుఁడు నారాయణుం
డు॥ చ॥ సలలిత శంఖచక్ర జలజాత గదాశర చాపఖడ్గ నిర్మలరుచు లర్కసువర్ణ విపన్న మణికంకణ ముద్రికా ప్రభా। వళులను
దేజరిల్లు భుజవర్గమునర్గళకాంతియుక్తమై। విలసితకర్ణికారవ్యధి వీరుహ మున్ బురణించు బిట్టుగన్॥ క॥ సరసోదారవసుంధిత
దరహాసవిలోకనములఁ దగ లోకములన్। బరితోషము నొందింపుచుఁ। బరమోత్సవ మొప్ప విశ్వబంధుండగుచున్॥ వ॥ మ
రియును రాజహంసరుచి మద్విశ్వకృత తాలవృంతచా। మరములు వీవఁ గాదివిజమానినులచ్ఛసుధామరీచివి। స్ఫురణసి
తాతపత్రరుచిపుంజము దిక్కులఁ బిక్కటిల్లఁగాఁ। గరివరమందు వచ్చె సుభగస్తుతివర్ణసుపర్ణయానుఁడై॥ చ॥ ఘనరుచి నటు
వచ్చిన వికారవిదూరు ముకుందుఁ జూచి భో। రుహభవ రవిందనందన పురందర చంద్రకళాధరాద్యుతా। శవముఖులర్థిలేచి యతిసం
భ్రమ మొప్పన మోనమోదయా। వనని ధమేయటంచునని వారణమొక్కిరి భక్తియుక్తులై॥ వ॥ అట్లు కృత ప్రణాములైన
యనంతరంబ॥ ఉ॥ ఆనళినాయతాక్షుని యనంతపరాక్రము మర్నిరీక్ష్యులే। జౌనిహతస్వదీప్తులగుచున్నుతిసేయ నశక్త

తై భయ। గ్లానివహించి బాష్పములు గ్రమ్మ గద్గదకంఠులై తనుల్। మ్రానుపడంగ నవ్విభుని మున్న నగైకొని యెట్టకేల
కున్ ॥)వ॥ నిటలతటఘటితకరపుటులై యప్పరమేశ్వరునియపారమహిమంబెఱుంగ నేమియుం బలుకశక్తులు గాక యుండియుం గృతా
నుగ్రహవిగ్రహుండగుటం జేసి తమతమమతులకు గోచరించినకొలంది నుతియింపం దొడంగి రయ్యెడ గృహీతంబులగు
పూజాద్యుపచారంబులు గలిగి బ్రహ్మాదులకు జనకుండును నందనందాదిపరమభాగవతజనసేవితుండును యజ్ఞేశ్వరుండునగు
భగవంతుని శరణ్యుని గా వలంచి విచ్చేసి యుండ ట్లనియె దేవా నీవు స్వస్వరూపమునం దన్నియవస్థలు నుపరతంబులు గాని రాగాద్యఖిల
బుద్ధ్యవస్థలచే విముక్తుండవును నద్వితీయుండవు భయరహితుండవు నై మాయం దిరస్కరించి మఱియు నా మాయ ననుసరించు
చు లీలామానుషరూపంబుల నంగీకరించి స్వతంత్రుండవయ్యు ను మాయాపగతుండవై రాగాదియుక్తుండవలె రామకృష్ణా
ద్యవతారంబుల గానంబడుచుండుదువు గావున నీలోకంబులకు నీవయీశ్వరుండవని యుతిరులయిన బ్రహ్మరుద్రాదులు భ
వన్మాయావిభూతులగుటం జేసి లోకంబులకు నీశ్వరులు గారనియును భేదదృష్టిం గలనన్ను గటాక్షింపు మీ విశ్వకారణులైన ఘా
లలోచనుండు బ్రహ్మ మొదలుగా నిఖిలసకలచరాచరజంతువులను నీవ భవద్వ్యతిరిక్తంబు జగంబున లేదని విన్నవించిన తదనం
తరంబ బుత్విగ్గణంబు లిట్లనిరి॥)సీ॥ నాథ దేవుని శాపవశమున జేసి కర్మానవగ్రనుల మేమైన కతన। బరసి వేద ప్రతిపాద్యధ
ర్మోపలక్ష్యంబైన యట్టి మఖంబు నందు। దీపింపనింద్రాది దేవతాకలితరూప వ్యాజమును బొందిపరగు నిన్ను। యజ్ఞస్వరూపుం
డవని యుపగేవలనిన్ను నుపరిత్యనిర్మలుండవు। నరయ నరవర్యమూర్తివి యౌననీవు। లలితతత్త్వస్వరూపంబు తెలియజాలము
య్యా మాధవ గోవింద హరి ముకుంద। చిన్మయాకార నిత్యలక్ష్మీవిహార॥)యనియు యిట్లనిరి॥)సీ॥ శోకదావాగ్నిశిఖాకులితంబు ప్ర
ధుక్లేశదుర్గమమార్గంబు। దండధరక్రూరకుండగ్లిష్టంబు పాపకర్మవ్యాఘ్రపరివృతంబు। సుఖదుఃఖ కాకోలఘోరితగ
గమనగుహల నాశ్రయమయినయట్టి సంసారమార్గసంచారులైన మృగతృష్ణికలం బోలు విషయపంకమునం దగుల్చి మే పెహ
కదేహనికేతనములు। తనుక హా భారవహులయిన యట్టిమూఢ। జనములేనాట మీపదాబ్జములు గానం। జాలునారయుభక్త
ప్రసన్నదేవ యిమ్మిడిన్లనియె॥చ॥ వరద నిరీహ యోగిజనవర్గసుపూజితరూప గాంచు మున్। నిరతముకంతరంగమున నిన్ను భవత్స
మను గ్రహాధిక। స్ఫుర గరుడధ్వజను నకనిగూఢుల పిమ్ములు మున్న సంగిలో। పరగుండటంచు బలి పరభవన్మహనీయతం బవన
చ్యుత॥ భృగుండిట్లనియె॥)మ॥ అరవిందోదరతావకీనఘనమాయామోహితస్వాంతులై। పరమంబయిన భవన్మహామహిమ
ముగా బాటించి కానంగ నో। పరు బ్రహ్మాదిశరీరులజ్ఞులయి యోపద్మాక్షు భక్తార్తిసం। హర కావ్యాల్లోకిననన్నుగావంగదగు నిత్యా
నంద సంధాయివై॥) బ్రహ్మయిట్లనియె॥సీ॥ తవిపదార్థభేదగ్రాహకములయిన చక్షురింద్రియములు సరవి జూడగలుగు నీరూ
పంబుగాంగనీమాయామయంబు గుణసవ్యతిరిక్తము గుచుమఱియు। జ్ఞానార్థకారణసత్త్వాదిగుణముల కాశ్రయిభూతమైయ
లరుచున్న। నిరుపమాకారంబు నీకుపిలక్షణమైయుండుననుచు నేనాత్మదలంతు। నిర్వికారనిరంజననిష్కళంక। నిరతిశయస్థి
యారంభనిర్మలాత్మ। విశ్వసంబోధ్య నిరవద్య వేదవేద్య। ప్రవిమలానందసంసారభయవిదూర॥)ఇంద్రుండిట్లనియె।)మ॥ ది
తిసంతానవినాశసాధనసముద్దీప్తాష్టబాహాసమన్విత మైరూపమగు నీదు రాగపదమై వెల్గొందు నీదేహమా। యత నైన
ట్టి ప్రపంచ ముంబలెను మిథ్యాభూతముంగా మిశా। శ్వతముంగా మదిలో దలంతు హరి దేవా వైవమోదానుశీ॥) పత్నులి
ట్లనిరి॥)చ॥ కడగి భవత్పదార్చనకుం గాని మొదటినుండి చేరదించవుగా। బడిశితికంఠరోషమున భస్మము నొందిన శోకభూమిదైనై।
చెడి కడు శాంతమేధ మునజే వరియున్న మఖంబుజూడు మే। ర్పడ జలజాభ నేత్రములం బావనమై విలసిల్లు నచ్యుతా॥బుు
షులిట్లనిరి॥)మ॥ అనఘా సూక్ష్మవనీవు మావలె శోకర్మారంభివై యుండియున్। సుతకర్మఫలంబు బొందక తరుల్ విశ్వంబు
భక్తభూతికై। యనయంబున్ భజియించుచుండిరగ రంబర్థిం గనుం జేరగై। కొనవేశ దుమం నీచరిత్రము నరుల్ గూఢింప
ద్మోదరా॥)సిద్ధులిట్లనిరి॥)చ॥ హరి భవదుఃఖభీషణదవానలశుష్కతృషార్తమానసా। ద్విరదము శీతలంబునవవిత్రమునయిన
భవత్కథాసుధా। సరిదవగాహనంబునను సంసృతితాపము బాసి బ్రహ్మణుల్। దిరుగుమ బ్రహ్మముం గనిన ధీరుని భంగిం బ
పెంపు హొందరా॥)యజమాని యగు ప్రసూతియిట్లనియె॥)చ॥ కరచరణాది కాంగములు గల్గియు హస్తము లేని మొండెమై
ముం। బరువడి నొప్పకున్న గతిం బంకజలోచన నీవు లేనియం। ధ్వరము ప్రయాజ లంకలిగి తద్దయు నొప్పకయున్న దీవెండ॥ హ
రియు మనీమరాకశుభమయ్యే రమాధిపసమ్ముగా వవే॥)లోకపాలకులిట్లనిరి॥)సీ॥ దేవాదిదేవ యీదృశ్యరూపంబగ సు
చు హితవిశ్వంబు జూచు ప్రత్యగాత్మ భూతుండవై చొట్టినీవునసత్ప్రకాశరూపంబులై కలుగు మావ। కేంద్రియంబులచేత

నీశ్వరనీమాయ నొందించి పంచభూతోపలబ్ధి తంబగు దేహవిధంబునం గానంగఁబడుదువు గాని యెప్పుడు నిరవద్య! సత్త్వగుణ యుక్తం బయిన భాస్వత్స్వరూపధరుండవై కానఁబడవు గాంబరగనుపునకు యవ్యయానందగోపింపయ్యెడు గాక! మానవు మాజీవనంబులిక నేమిగలవు॥ యోగీశ్వరులిట్లనిరి సీ॥ విశ్వాత్మ నీయందు వేఱుగా జూపులఁగనని డెవ్వఁడటువానికిం బెంప్రియుఁ డు నీవ లేవు యనుని ఖిలవిశ్వోద్భవస్థితివిలయంబులకు తనదైవ సంగతినిర్భిన్న సత్త్వాదిగుణాశ్రిత స్వాత్మీయమాయచే నజభవా దివివిధ భేదము నొందుచు నుపస్వస్వరూపంబులం దుండు మన్ననిహితవిమోహుండ యుచునుండు ప్రవృత్తినన్నన్యభక్తి భృత్య భావంబుఁదాల్చి సంప్రీతుఁ డొల్పు నమ్ముక్తిఁ బొందు మోక్షకృపాకరయరిమేశ పుండరీకాక్ష సంతతభావనరతు॥ శబ్దబ్రహ్మయి ట్లనియె॥ చ॥ హరి భవదీయతత్త్వము సమంచితభక్తి నెఱుంగ నేను రా! సరసిజసంభవాదులును జాలమి సత్త్వగుణాశ్రయుండవు బరుఁడవు నిర్గుణుండవును బ్రహ్మము నైతగు నీకు నంచనుల్ గరము చతుర్విధార్థఫలకాంక్షల మ్రొక్కెద రాదరింపుమా॥ అగ్నిదేవుం డిట్లనియె॥ హవరత్వాంచితుండవై నెగడు దీవయ్య యగ్ని హోత్రాదిపంచవిధంబులగు మఱి కుంత్ర వర చకసుస్పష్టంబైతగంబొల్పునా హవరూపంబగు నీకు మ్రొక్కెదను నీయాజ్ఞం భవిష్యహవ్యముల్ సవనవ్రాతములం వహింతు హరియుష్మత్తేజముం బూనుచున్॥ దేవతలిట్లనిరి॥ మ॥ మును కల్పాంతమునం దుదగ్రఖలంబుల్ దాచి యే కాకివై జనలోకోపరిలోకవాసులును యుష్మత్తత్త్వమార్గంబు దిం తనముం జేయఁబరమోదియందు మహిరాట్తల్పంబునం బవ్వళించి నీరూపము నేఁడు చూపితివి లక్ష్మీనాథ దేవోత్తమా॥ గంధర్వులిట్లనిరి॥ మ॥ హరవంకేజభవాను రాములు మరీచ్యాదిప్రజానాథులో యరవిందాక్ష రమాహృదీశ భవదీయాంశాంశసంభూతులై పరగం దావకలీలకై నెఱుఁగనీ బ్రహ్మాండమున్ దేవ యీశ్వరనీ కేమదిభక్తితోఁ గైకొని యము దేవాధిశ రక్షింపుమా విద్యాధరు లిట్లనిరి॥ సీ॥ నలినాక్ష నీభవత్స్మాయావశంబున దేహంబు దాల్చి తద్దేహమందు నాత్మీయహమ్మమయను నభిమానియై పుత్రజాయా గృహక్షేత్ర బంధుధనపశు ముఖవస్తుతతులసంయోగవియోగమహాదుఃఖంబు లనోందుచు తృష్ణపిహీనుఁ డున నసద్విషయాతిలాలసుండగుచు నుండు నతిమూఢు నైనట్టి వాఁడును దవిలి భవదీయగుణసత్కథావిలోలుండై న్యేనియు నాత్మమోహంబువలన బాసివర్తించు విజ్ఞానపరతఁ దగిలి ఇరదయాకరగ యిందిరాచిత్తచోర॥ బ్రాహ్మణజనంబు లిట్లనిరి॥ వ॥ దేవా యీక్రతువు హవ్యంబు నగ్నియు మంత్రంబు సమిద్దర్భపాత్రంబులు సదస్యులు ఋత్విక్కులును దంపతులు దేవతలు నగ్నిహోత్రంబు స్వధయు సోమంబు నాజ్యంబు పశువు నీవు వొల్లి వేదమయ సూకరాకారంబు ధరియించి దంష్ట్రాదండంబున వారణేంద్రంబు నళినంబు ధరియించు చందంబున రసాతలగతయయిన భూమి నెత్తి వియత్త్రియోగిజన స్తుత్యుండవు యజ్ఞక్రతురూపుండవయిన నీవు పరిభ్రష్టకర్ములమై కాంక్షించుమాకుఁ బ్రసన్నుండవగుము భవదీయ నామసంకీర్తనంబుల సకలయజ్ఞవిఘ్నంబులు నాశంబు నొందు నట్టి నీకు నమస్కరింతుము॥ క॥ అనిన సకలజనంబులు వినుతించిన హరి భవుండు విఘ్నము గానిచి వినయాదక్షు యజ్ఞము ఘనముగఁ జెల్లించె గొఁడంత గాకుండంగన్॥ క॥ సకలాత్మకుఁడు దావగుటను సకలహవిర్భోక్త యయ్యు జలజాక్షుండున్ బ్రకటస్వభావమునను యున్నకలంక దృష్టిఁ బొందియ నెక్కుడితోన్॥ వ॥ అనఘా యేను బ్రహ్మయు శివుండు నిజకంబులకు గారణభూతుల మనన నేనీశ్వరుండ ద్రష్టయు స్వయంప్రకాశకుండనై గుణమయంబయి యాత్మీయమాయ బ్రవేశించి జననవృద్ధివిలయంబులకు హేతుభూతంబులగు తత్తత్క్రియోచితంబులగు బ్రహ్మరుద్రాది నామధేయంబుల నొందుచుండుదుము నట్టి యద్వితీయ బ్రహ్మరూపుండనైన నాయందు నజభవాదులను భూతగణంబులను మూఢుఁడగువాఁడు వేఱుగాఁ జూచు నట్టు జనుఁడు శరీరంబునకుఁ గరచరణాదులు వేఱుగాఁ గలవని చందంబున సమ్యక్ద్రష్టుఁడు నాయందు భూతజాలంబు భిన్నంబుగాఁ గలవడు గావున మాముయ్యరయందు నెవ్వండు వేఱు సేయకుండు వాఁడు కృతార్థుండని యానతిచ్చినదక్షుండు॥ క॥ వినువిష్ణుదేవ తాకంబు నఘాత్రిక పాలకలితమగు నాయాగంబునం దగ విష్ణునివలె వనజంబులు పూజ సేసి వారని భక్తిన్ హరియును॥ అంగప్రధానకయాగంబులనం జేసి యనురుద్రున కర్పించె పూజ. జేసి శిష్టశిష్టభాగమున నుదవసానకర్మంబు దపించి ఋత్విక్కులు దగ సోమపులం గూడి యవభృథస్నానంబు లాచరించి కడకనవాప్తసకలఫలకాముండై తనగుదక్షుని జూచి ధర్మబుద్ధి గలిగి సుఖవృత్తి జీవింతు గాక యనుచుం బలికి వివిజులు మునులును బ్రాహ్మణులును జనితనిజమందిరములకుఁ జనిరి యనుచు భవుండు వేంచేసెను స్వీయభవనములకు॥ వ॥ అంత దాక్షాయణియయిన సతీదేవి పూర్వకళేబరంబు విడిచి హిమవంతునకు మేనకయందు జనియించి విలయకాలంబున బ్రసుప్తంబయిన శక్తిసృష్టికాలం

బునీశ్వరునిఁ బొందఁ జాలంబునఁ బూర్వవయస్కుఁడగు ప్రియవ్రతుఁ డై చెలఁగె ఘనమూర్ధన్యుఁడగు రుద్రుఁడును మహర్షిత్రయంబు బృహస్పతి శిష్యుండై నయుండవు లను నెలుంగెఁ జెవరతంబు వాసంబు జేసె వెనుక సంక్షేపించెనని చెప్పి యుండు మైత్రేయుండు విదురున కిట్లనియె॥ క॥ ఈయాఖ్యానము విని చెప్పిన దీయుతులై విని యభిగీర్ణులై శ్వాగ్యాయుః కీర్తులు గలుగును। పాయనిదు రితములు వోలఁగి భవబంధంబుల్॥ అని వెండియు నిట్లనియె॥ క॥ వినుము సనకాదులు నారదుండు ఋభుండును హంసుండు నరుణి యతి ఋభుండును యతిగణలాంఛనజులు నైష్ఠికులని కేవలగుణులై సాగివయ్యెడ దద్వంశంబుల్॥ వ॥ మరియును నధర్ముం డను మృషయను భార్యయందు దంభుండు మాయ యను నంగనయు బుట్టిరి యధర్మసంతానంబగు వారిరువురు మిథునంబై గి వారిని సంతానహీనుండగు నిరృతి పుత్రులుగాఁ గొనియె వారలకు లోభుండు నికృతి యను నంగనయు మిథునంబయ్యె యా మిథునంబునకు క్రోధుండు హింస యను నంగనయుం బుట్టి మిథునంబయ్యె నా మిథునంబునకుఁ గలియు దురుక్తి యను నంగనయు జన్మించి దాంపత్యంబుగైకొనిరి యా దంపతులకు భయమృత్యువులను మిథునంబు గలిగె దానివలన యాతనయు నిరయంబును బుట్టిరి వీర లనువంశసార హేతువగు నధర్మతరుశాఖలై నెగడిరి వీని శ్రేయస్కాముండగు జనుండీ పవిత్రంబు నను వర్తింపం జన దివ్విధంబున ప్రతి సర్గంబును సంగ్రహంబున వినిపించితి నిప్పుణ్యకథ నెవ్వండేని మువ్వాటు వినిన నతండు నిష్పాపియగునని చెప్పిన మరియు॥

ధ్రువోపాఖ్యానము దెలియఁజేయుట.

క॥ విను నిఖిలభువనపరిపాలనమునకై చంద్రధరకళాకలితుండై వనజజునకు స్వాయంభువమను వపుడుదయించెఁ గీర్తిమంతుం డగుచున్॥ గీ॥ రూఢి నమ్మనువునకు శతరూపవలన భూనుతులగు ప్రియవ్రతోత్తానపాదు లనఁగ నిద్దరు పుత్రులైరందులోన భవ్యచారిత్రుఁ డుత్తానపాదునకును॥ క॥ వినుము సునీతియు సురుచియు నను భార్యలు గలరు వారియందును ధ్రువునిన్ గనిన సునీతి యనప్రియ యనుసురుచియుఁ బ్రియయు నగుచు నున్నట్టియెడన్॥ సీ॥ ఒకనాడు సుశీలను త్తానపాదుండు మరి ప్రియురాలయిన సురుచి గన్న కొడుకును త్తమునఁ దన తొడలపై నిడికొని యుపలాలనము సేయుచున్న వేళ నర్థిద దారోహణాపేక్షితుండయిన ధ్రువునిఁ గనుంగొని వర యాంకపీఠం బెక్కింపం గోరిన దానిఁ గనుఁగొని యా సురుచియు సవతిబిడ్డ డయిన ధ్రువుఁ జూచి తండ్రి తొడ నెక్కు వేడుక దగిలె నేని తగాని నా గర్భమున నా డుబుట్టక న్యగర్భమునఁ బుట్టం గోరినఁ గలదె నేడు జనకు తొడ నెక్కు భాగ్యంబు సవతి కొడుక॥ క॥ ఇడిగాక నీ వధోక్షజు పదపద్మములాశ్రయించు పాయక హరి నా యుదరమున బుట్టి నిచ్చున వదలక నన్లైన మదమువడ సెదన ఘా॥ క॥ ఈయాలాగున సహ్యావచనములు పినతల్లియపుడు జనకుఁడు వినగా దను నాడిన దుర్భాషా ఘనశరములు నాటి యిగాలియై బెట్టగన్॥ క॥ తనునట్లు పేకుఁ జేసిన జనకునికడ బాసి మరి జలనిధిలోనన్ మునుగుచును దండ తాడిత ఘనభుజగముఁ బోలి రోషకలితుండగుచున్॥ క॥ ఘనరోదనంబు సేయుచుఁ గనుఁగవలను శోకబాష్పకణములు దొరుగన్ జననికడ కేఁగుటయు నిజ తనయునిఁ గని యా సునీతి తద్దయుఁ బ్రేమన్॥ తొడలపై నిడికొని॥ క॥ కరమనురక్తి మోముని విరితద్వృత్తాంత మెల్ల వెలదులు నంతఃపురవాసులుఁ జెప్పిన విని పరపుగనిట్టూర్పు లెసఁగ బాష్పాకులయై॥ గీ॥ సవతియాడిన మాటలఁ జాలఁ దలఁచి కొనచుఁ బేర్చిన దుఃఖాబ్ధిఁ గుందుచుండె దావపావకశిఖల చేఁదగిలి కాంతివితతిఁ గందిన మాధవీలతిక బోలె॥ వ॥ అంత నా సునీతి బాలకునిఁ జూచి తండ్రి దుఃఖింపకుమని యిట్లనియె॥ క॥ అనఘా యీ దుఃఖమునకుఁ బని లేదన్యులకు సోలయ బలవంతంబై తన పూర్వజన్మ మునఁ గృత ఘనకర్మము వెంటనంటఁగా నెవ్వలనన్॥ కావున॥ క॥ పెనిమిటి చేతను బెండ్లామని కామని కృష దాసియని యనుబిలువఁ గనుజాలి దుర్భగురాలనఁ గలనా కుక్షిని దయవందినకతనన్॥ క॥ నినునాడిన యా సురుచివచనములు సత్యంబులగును సర్వశరణ్యుండనఁ గల హరిచరణంబులు గను జనకుని యంక మెక్కఁగాఁ గలవైతేనన్॥ వ॥ కావున పినతల్లియైన యా సురుచియాదేశంబున నధోక్షజు నాశ్రయింపుమని వెండియు నిట్లనియె॥ సీ॥ పరికింపనీ విశ్వపరిపాలనమునకై నగ్నిగుణవ్యక్తుండై నయట్టి నారాయణుని పాదనళినముల్ సేవించి తగ బ్రహ్మ బ్రహ్మపదంబు నొందె ఘనుఁడు మీ తాత యా మనువు సర్వాంతర్యామిత్వమునునేకమైన దృష్టిఁ జేసి యాగంబులఁ జేసి తా భౌమ సుఖములను దివ్యసుఖముల నొంది సుఖములను బొందెనట్టి యచ్యుతునిఁ బరని పితతయోగీంద్రనికరసంవేద్యమాన చరణసరసిజయుగళు విశ్వత్రాతు భక్తవత్సలు విశ్వసంపాద్యు హరిని॥ మరి

ధ్రువుండు నారదోపదేశంబువడసి తపంబుఁ జేసుట.

యును॥ క॥ కరమునఁ గృహీతలీలాంబురుహాయు నరవిందగర్భముఖగీర్వాణుల్ పరికింపఁగ లక్ష్మీ తరుణీమణి చేత వెతుకఁ

పగుపరమేశున్॥)వ॥నిజధర్మపరిశోభితంబయినయేకాగ్రచిత్తంబుననిలిపి సేవింపుమమ్మహాత్మునికంటెనీదుఃఖంబపనయిం
చువాఁడన్యుండొకఁడుగలఁడేయనిపలికినపరమార్థప్రాప్తిహేతుకంబులయినతల్లివాక్యంబులువినితన్నుఁదాననియ
మించికొనిపురంబువెడలిచనునవసరంబుననారదుండుతద్వృత్తాంతంబెఱింగియచ్చటికింజనుదెంచియతనిచికీర్షితంబుదె
లిసిపాపనాశకరంబైనతనకరతలంబునధ్రువునిశిరంబంటిమానభంగంబునకుసహింపనిక్షత్రియులప్రభావంబద్భుతం
బుగదా బాలకుండవై యుండియుఁబినతల్లియాడినదురుక్తులుచిత్తంబునంబెట్టిచనుచున్నవాఁడని మనంబుననాశ్చర్యంబు
నొందియోబాలకసకలసంపత్సమృద్ధంబగుమందిరంబుదెగడియొంటి నెందునేగెదవుస్వజనకృతంబగునవమానంబుచేసిను
సంతప్తుంగాఁదలంచెదవనినధ్రువుండిట్లనియెసపత్నీమాతృవాగిషుక్షతంబగుమనంబుభగవద్ధ్యానయోగరసాయనంబున
మాఁపుకొందుననుధ్రువునికినారదుండిట్లనియె॥)క॥వినుపుత్రకబాలుఁడవై।యనయంబుసుక్రీడలందునాసక్తమనం।బున
దిరిగెదునిక్కాలం।బుననీకవమానమానములులేవెందున్॥)గీ॥కాఁగమనమునఁదద్వివేకంబునీకుఁ।గలిగెనేనియుసంతోషక
లితులయిన।పురుషులాత్మీయకర్మవిస్ఫురణఁజేసి।వితతసుఖదుఃఖములనుభవింతురెపుడు॥)వ॥ కావునవివేకంబుగలపురు
షుండుదనకుంబ్రాప్తంబులగుసుఖదుఃఖంబులు దైవవశంబులుగాఁదలంచితావన్మాత్రంబునంబరితుష్టుండగునీవునుదల్లి
చెప్పినయోగమార్గప్రకారంబునసర్వేశ్వరానుగ్రహంబుఁబొందెదనంటివేని॥)సీ॥ అనఘాత్మయోగీంద్రులనయంబుధ
రఁబెక్కుజన్మంబులందునిస్సంగమయిన।మతినిబ్రయోగసమాధినిష్ఠలఁజేసయ్యైననుదెలియలేరతనిమార్గ।మదిఁగాననతఁ
డుదురారాధ్యుఁడగునీవునుడుగుమునిష్ఫలోద్యోగమిపుడు।గాకనిశ్శ్రేయసకాముఁడవగుదేనితంద్రివర్తింపుతత్కాలమున
దుఁ।బూనిసుఖదుఃఖములరెంటిలోననేది।దైవవశమునఁజేకురుఁదానఁజేసి।డెందమునఁజాలసంతుష్టినొందుచుండ।విమ
లవిజ్ఞానియనభువివెలయుదెపుడు॥)వ॥మఱియుఁగుణాఢ్యుండగువానిఁజూచిసంతోషింపుచునాఘాసుండగువానింజూచిక
రుణింపుచుసమానునియెడమైత్రిసలుపుచువర్తింపుచున్నవాఁడుతాపత్రయాదికంబులందొలంగుననినారదుండుపలికిన
వినిధ్రువుండిట్లనియెననఘాయీశమంబుసుఖదుఃఖహతాత్ములగుపురుషులకుదుర్గమంబనికృపాయత్తుండవైననీచేతవి
నంబడెనైనంబరభయంకరంబగుక్షాత్రధర్మంబునొందినయవినీతుండయేనుసురుచిదురుక్తబాణవినిర్భిన్నహృదయుం
డనగుటమదీయచిత్తంబునశాంతినిలువదుగావునంద్రిభువనోత్కృష్టంబుననన్యాధిష్ఠితంబునగుపదంబునుఁబొందనిచ్ఛ
యించిననాకుసాధుమార్గంబువెఱింగింపుము నీవుభగవంతుండగునజునియూరువులవలనజనియించి వీణావాదనకుశలుండ
వై జగద్ధితార్థంబుసూర్యునింబోలివర్తింతువనినవిని॥క॥నారదుఁడిట్లనునఘకు।మారకవినునిన్నుమోక్షమార్గంబునకున్।
ప్రేరేచినవాఁడిప్పుడు।ధీరజనోత్తముఁడువాసుదేవుండగుటన్॥)వ॥ నీవునమ్మహాత్మునినజస్రధ్యానప్రవణచిత్తుండవై
భజింపుము॥)క॥పురుషుఁడుదవిలిచతుర్విధ।పురుషార్థశ్రేయమాత్మఁబొందెదననినన్।ధరఁదత్ప్రాప్తికిహేతువు।హరిపద
యుగళంబుదక్కనన్యముగలదే॥ కావున॥)క॥వరయమునాతటమునను।హరిసాన్నిధ్యంబుశుచియునతిపుణ్యమునై।ప
రగినమధువనమునకును।సరసగుణాచనుముమేలుసమకురునచటన్॥)క॥ఆయమునాతటినీశుభ। తోయములన్ గ్రుంకిని
ష్ఠతోనచ్చటనా। రాయణునకునుసమస్కృతు।లాయతమతిఁజేసిసేయుయమనియమములన్॥)వ॥ మఱియుఁబాలుండ
వగుటంజేసివేదాధ్యయనాద్యుచితకర్మానర్హుండవయ్యునుచితంబులగుకుశాజినంబులంజేసి నస్వస్తికప్రముఖాసనంబు
లంగల్పించికొనిత్రివృత్ప్రాణాయామప్రత్యాహారంబులచేతంబ్రాణేంద్రియమనోమలంబులనుచాంచల్యదోషంబు
లహరించిస్థిరంబయినచిత్తంబున॥)సీ॥ఆశ్రితసత్ప్రసాదాభిముఖుండునుస్నిగ్ధప్రసన్నాననేక్షణుండు।సురుచిరనాసుండు
సుభ్రూయుగుండునుసుకపోలతలుఁడునుసుందరుండు। హరినీలసంశోభితాంగుండుదరుణుండునరుణావలోకనోష్ఠాధ
రుండు।కరుణాసముద్రుండుపురుషార్థనిధియునుప్రణతాశ్రయుండుశోభనకరుండు। లలితశ్రీవత్సలక్షణలక్షితుండు।స
ర్వలోకశరణ్యుండుసర్వసాక్షి।పురుషలక్షణయుక్తుండుపుణ్యశాలి।యసితమేఘనిభశ్యాముఁడవ్యయుండు॥) మఱియు
ను ॥) సీ॥ హారకిరీటకేయూరకంకణఘనభూషితుండాశ్రితపోషణుండు। లాలితకాంచీకలాపశోభితకటిమండలుం
డంచితకుండలుండు।మహనీయకౌస్తుభమణిఘృణిచారుగ్రైవేయకుండానందదాయకుండు।సలలితఘనశంఖచక్రగదా
పద్మహస్తుండుభువనప్రశస్తుఁడజుఁడు।గమ్రసౌరభవనమాలికాధరుండు।హతవిమోహుండునవ్యపీతాంబరుండు।లలిత
కాంచననూపురాలంకృతుండు।నిరతిశయసద్గుణుఁడుదర్శనీయతముఁడు॥)క॥సరసమనోనయనసుఖ।కరుఁడునుహృ

త్పద్మకర్ణికానివసితవిస్ఫురదురునఖమణిశోభిత। చరణసరోజాతుఁడతులశాంతుఁడుఘనుఁడున్॥)వ॥అయినపురుషోత్తముం
బూజింపుచుహృదయగతుండుసానురాగవిలోకనుండువరదశ్రేష్ఠునగునారాయణునేకాగ్రచిత్తంబునధ్యానంబుసే
యుచుంబరమనివృత్తిమార్గంబునధ్యాతుండయినపురుషోత్తమునిదివ్యమంగళస్వరూపంబుచిత్తంబునందగిలినమరలకుగు
డనేరదదియునుంగాకయేమంత్రంబేనిసప్తవాసరంబులుపఠియించినఖేచరులంగనుంగొనుసామర్థ్యంబుగలుగునట్టిప్రణ
వయుక్తంబగుద్వాదశాక్షరకలితంబుదేశ కాలవిభాగవేదియగుబుధానుష్ఠితంబునయినవాసుదేవమంత్రంబునంజేసి॥)సీ॥
దూర్వాంకురంబులదూర్వాంకురశ్యాముజలజంబులనుజారుజలజనయనుఁ। దులసీదళంబులఁదులసికాదామునిమాల్యం
బులనువినిర్మలచరిత్రుఁ।బత్త్రంబులనుబక్షిపత్త్రునిగడువన్యమూలంబులనునాదిమూలు ఘనుని। నంచితభూర్జత్వగాదినిర్మి
తవివిధాంబరంబులనుపీతాంబరధరు।దనరుభక్తినిమృచ్ఛిలాదారురచిత।రూపములయందుఁగాననిరూఢమయిన।సలిలము
లయందుగానిసుస్థలములందుఁ। గానిపూజింపవలయునక్కమలనాభు॥) క॥ధృతచిత్తుఁడుశాంతుండుని। యతపరిభాష
ణుఁడుసుమహితాచారుఁడువ।న్యాహారిమంగళగుణుఁడును।మితవన్యాశనుడునగుచుమెలఁగఁగవలయున్॥)వ॥ఉత్తమశ్లో
కుండగుపుండరీకాక్షుండుఁనిజమాయాస్వేచ్ఛావతారచరితంబులచేతనచింత్యంబుగానెద్దిసేయునద్దియుహృదయ గతం
బుగాధ్యానంబుసేయందగుమరియుంగార్యబుద్ధింజేసిసేయంబడుపూజావిశేషంబువాసుదేవమంత్రంబునసర్వేశ్వరు
నికిసమర్పింపవలయునిట్లుమనోవాక్కాయకర్మంబులచేతమనోగతంబగునట్లుగాభక్తియుక్తంబులయినపూజలచేతంబూ
జింపంబడినసర్వేశ్వరుండుమాయాభిభూతులుగాకసేవించుపురుషులకుధర్మాదిపురుషార్థంబుల లోన నభిమతార్థంబుని
చ్చువిరక్తుండగువాఁడునిరంతరభావంబయినభక్తియోగంబునంజేసిమోక్షంబుగోరిభజియించునని చెప్పినవినిధ్రువుం
డువారమునకుంబ్రదక్షిణపూర్వకంబుగానమస్కరించిమహర్షిజనసేవ్యంబైసకలసిద్ధులనొసంగుచుభగవత్పాదసరో
జాలంకృతంబయినమధువనంబునకుంజనియెనంత॥ గీ॥పద్మభవసూనుఁడుత్తానపాదుకడకు।నరిగియారాజుచేవివిధార్చ
నములనందిసంప్రీతుఁడై యున్నతాసనమున। నెలమిఁగూర్చుండియాతనివలనఁజూచి॥)యిట్లనియె॥)క॥భూనాయకనీవిపు
డామ్లానాస్యుఁడవగుచుఁజాలమదిలోఁజింతం।బూనుటకేమిగతంబన। నానారదుతోడనాతఁడనియెన్మరలన్॥)క॥ముని
వరవివేకశాలియు।ననఘుఁడునైదేండ్లబాలుఁడస్మత్ప్రియనం।దనుఁడదయుఁడనగునాచే। తనుపరిభవమొందిచనియెఁదల్లి
యుఁదానున్॥)మ॥చనియుగ్రాటవిఁజొచ్చియచ్చటఁబథిశ్రాంతుండుఁగ్షుత్పీడితుం।డునుసమ్లానముఖాంబుజుండును నఘుం
డున్బాలకుండైనమత్తనయుఁడాఘోరవృకాహిభల్లముఖసత్వశ్రేణిభక్షింపఁజెనో।యనిదుఃఖించెదనాదుచిత్తముననార్య
స్తుత్యయిట్లొట్లకున్॥)గీ॥అట్టియుత్తమబాలునాయంకపీఠ।మందుఁగూర్చుండనీకనిరాకరించి। యంగనాసక్తచిత్తుండనైన
యట్టి। నాదుగారాత్మ్యమిదిమునినాథచంద్ర॥)ఉ॥నావినినారదుండునరనాథునకిట్లననీకుమారుఁడా। దేవకిరీటరత్నరుచి
దీపితపాదసరోజుఁడయిననరా। జీవదళాక్షురక్షితుఁడశేషజగజ్జనకీర్తనీయకీ। ర్తివిభవప్రశస్తసుచరిత్రుఁడువానికిదుఃఖమే
టికిన్॥)ఉ॥కావునవమ్మహాత్ముఁడు సుకర్మముచేతసమస్తలోకపా।లావళికందరానిసముదంచితనిత్యపదంబునన్ప్రభు।
శ్రీవిలసిల్లఁజెందుఁదులసీదళదామభజించియాజగ।త్పావనుఁడైననీసుతుప్రభావమెఱుంగవునీవుభూవరా॥) అదియు
నుంగాక॥)క॥నీకీర్తియుజగములయం।దాకల్పమునొందఁజేయునంచితగుణర। త్నాకరుఁడిటకేతెంచును। శోకింపకుమతనిఁ
గూర్చిసుభగచరిత్రా॥)క॥అనినారదుండువలికిన।వినిమనమునవిశ్వసించివిభుఁడునుప్రియనం।దనుఁజింతింపుచునాదర।ము
నఁజూడండయ్యెరాజ్యమునుఁబూజ్యముగన్॥)అంతనక్కడధ్రువుండు॥)క॥చనిముందటఁగనుగొనెమధు। వనమునుముని
దేవయోగివర్ణితగుణపా। వనమునుదుర్భరజలదప।వనమునునిఖిలైకపుణ్యవరభవనంబున్॥)వ॥అట్లుగనిడాయంజనియ
మునానదింగృతస్నానుండైనియతుండుసమాహితచిత్తుండునైసర్వేశ్వరునిధ్యానంబు సేయుచుంద్రిరాత్రత్రిరాత్రం
బులకొక్కమారుగృతకపిత్థబదరీఫలపారణుండగుచుదేహస్థితిననుసరించియొక్కమాసంబుహరింబూజించియంతనుండి
యాఱేసిదినంబులకొకపరికృతజీర్ణతృణపర్ణాహారుండవగుచురెండవమాసంబునవిష్ణుసమారాధనంబుజేసియంతనుండిన
రాత్రంబులకొకమారుదకభక్షణంబు సేయుచుమూడవమాసంబున మాధవునర్చించియంతనుండిద్వాదశదినంబులకొక
మారువాయుభక్షణుండగుచుజితశ్వాసుండై నాలవమాసంబునంబుండరీకాక్షునిభజియించియంతనుండి మనంబుననల
యుకవిరుచ్ఛ్వాసుండైయేకపదంబుననిలిచిపరమాత్మునింజింతింపుచు నచేతనంబైనస్థాణువుంబలెనైదవమాసంబునుంజర

పనంత॥)సీ॥ సకలభూతేంద్రియాశయమగు హృదయంబునం దవిషయములఁ జెందనీక।మహదాదితత్త్వసమాజమ్ములకు
నాధారభూతమున ప్రధానపూరు।షేశ్వరుఁడైనట్టి శాశ్వత బ్రహ్మంబు దన సితహృదయపద్మముననిలిపి। హరిరూప
మునకంటె నన్యంబు నెఱుఁగక చిత్తము విభునందుఁ జేర్చియున్న।కతన ముల్లోకములు చాలఁ గంపమొందె। వెండియును జేర్చి
యయ్యర్భకుండు ధరణి నొక్కపాదంబుఁ జేర్చి నిల్చున్న వేళ।పేర్చి యబ్బాలు నంగుష్ఠపీడఁ జేసి॥)గీ॥ వసుమతీతలమర్ధము
వంగఁ జొచ్చె।భూరిమదమర్నివారణవారణేంద్ర।మెడఁ గుడి నొరఁగునపుడు మగఁగుగునకును।జలనమొందుచు నడగొడుకల
మువోలె।)చ॥ అతఁడు ననన్యదృష్టిఁ జరాచరదేహశరీరధారిగా। స్థితిగల యీశునందుఁ దన జీవితమున్ ఘటియింపఁ జేసి
యే।కతఁ గనఁ దన్నిరోధమునఁ గైకొని కంపము నొందె నీశ్వరుం।డతఁడు చలింప జగములన్నియుఁ జంచలమొందె నత్తఱిన్॥)క॥
ఆలోకభయంకరమగు।నాలోకమహద్విపద్దశాలోకనులై।యాలోకపాలురందఱు। నాలోకశరణ్యుఁ గానఁ జని రిభీ
తిన్॥)వ॥ అట్లరిగి నారాయణు నుద్దేశించి కృతప్రణాములై కరంబులు ముకుళించికొని యిట్లనిరి॥)చ॥ హరి పరమాత్మ కేశవ
చరాచరభూతశరీరధారివై।పరగుదు వీవు నిట్టులను బ్రాణనిరోధ మెఱుంగ మెందు మీ।దిరముగ దేవదేవ జగదీశ్వర సర్వశ
రణ్య నీపదాం।బురుహములొలిమై శరణు బొందెద మార్తిహరించి కావుమీ॥)వ॥ అని దేవతలు విన్నవించిన నీశ్వరుండు వార
లకిట్లనియె నుత్తానపాదుండను వానితనయుండు విశ్వరూపుండయిన నాయందుఁ దన చిత్తంబైక్యంబుఁ జేసి తపంబు గావింపు
చుండ దానం జేసి భవదీయ ప్రాణనిరోధంబయ్యె నట్టి మరత్యయంబయిన తపంబు నివర్తింపం జేసెద వెఱవక మీమీ నివాసంబు



సాక్షాత్కరించిన భగవంతుని ధ్రువుండు స్తుతించుట

లకుం జనుండని యానతిచ్చిన నా దేవతలు నిర్భయాత్ములై యీశ్వరునకుం బ్రణామంబులాచరించి త్రివిష్టపంబునకుం జనిరి త
దనంతరంబ॥)సీ॥ హరి యీశ్వరుండు విహంగకులేశ్వరయానుఁడై నిజభృత్యుఁడైన ధ్రువునిఁ।గనుఁగొను వేడుక జనియింప నా
మధువనమునకప్పుడు చనె ధ్రువుండు। పరువడి యోగవిపాకతీవ్రంబయిన బుద్ధిచే నిజహృత్సరోరుహముకుళ। మందు తటి
త్ప్రభాయతమూర్తి యంతర్ధానంబునను బొందితత్క్షణంబ। తనపురోభాగమునను నిల్చినను బూర్వ।సమధికజ్ఞానవయన
గోచరసమగ్ర।మూర్తిఁ గనుఁగొని సంభ్రమమునను సమ్మ।దాశ్రువులు రాలఁ బులకీకృతాంగుఁ డగుచు॥)గీ॥ నయనముల విభు
మూర్తిఁ బానంబు సేయు।పగిదిఁ దవిలి ముఖమున చుంబనము సేయు। లీలఁ దగ భుజములను నాలింగనంబు। సేయుగతి దండవన్న
మస్కృతులొనర్చె)వ॥ ఇట్లు దండప్రణామంబులాచరించి కృతాంజలియై స్తోత్రంబు సేయ నిశ్చయించియు స్తుతిక్రియాకర
ణసమర్థుండు గాక యున్న ధ్రువునకు సమస్తభూతంబులకు నంతర్యామియైన యీశ్వరుండు ధ్రువుని తలం పెఱింగి వేదమయం
బైన తన శంఖంబుచేత నబ్బాలుని కపోలతలంబంటినఁ జీవేశ్వరనిర్ణయజ్ఞుండును భక్తిభావనిష్ఠుండును నగు ధ్రువుండు నఖిలలోకవి
ఖ్యాతకీర్తిగల యీశ్వరుని భగవత్ప్రతిపాదితంబులగుచు వేదాత్మకంబులైన తన వాక్కుల నిట్లని స్తుతియించె దేవా నిఖిలశక్తిధ
రుండవు నంతఃప్రవిష్టుండవునై న నీవు లీనంబులయిన మదీయవాక్యంబులం బ్రాణేంద్రియంబులం గరచరణశ్రవణత్వగా
దులను జిచ్ఛక్తిచే గృపం జేసి జీవింపం జేసిన భగవంతుండవు పరమపురుషుండవునయిన నీకు నమస్కరింతు నీవొక్కరుండ
వయ్యును మహదాద్యంబైన యీయశేషవిశ్వంబు మాయాఖ్యంబైన యాత్మీయశక్తిచేతం గల్పించి యందుం బ్రవేశించి యిం
ద్రియంబులందు వసింపుచుఁ దత్తద్దేవతారూపంబులచే నానాప్రకారంబులఁ దారువులం దున్న వహ్నిచందంబునం బ్రకాశిం
తు నదియునుంగాక॥)చ॥ వరమతి నార్తబాంధవ భవత్సునబోధసమేతుఁడై భవ।చ్చరణముఁ బొందినట్టి విధి సర్గము సుప్తజనుండు
బోధముం।దరయఁ గజూచు రీతిగనునట్టి ముముక్షుశరణ్యమయిన నీ।చరణములం గృతజ్ఞుఁ డగు సజ్జను డెట్లు దలంపకుండెడున్॥
సీ॥ కుహితాత్మ మరి జన్మమరణప్రణాశనహేతుభూతుండవు నిద్ధకల్ప।తరువవు నగు నిన్నుఁ దగ నెవ్వరే నేమి ప్రార్థింతురీమాయా
విమోహితాత్ము।లగుచు ధర్మార్థకామంబులకొఱకుఁ దా మర్చింపుచుందు రిగుణాభమయిన। దేహోపభోగ్యమై దీపించు సు
ఖముల నెనయంగ మదినిచ్ఛయింతు రట్టి।విషయసంబంధజన్యమై వెలయు సుఖము। వారికి నిరయమందును వరలు దేవ।భూరి
సంసారతాపనివారగుణక।ధామ్యతాపూర్ణ యీశ మాధవ ముకుంద॥)ను॥ అరవిందోదర తావకీనచరణధ్యానానురాగోల్లస
ద్భూరితాకర్ణనజాతభూరిసుఖముల్ సానందక బ్రహ్మమునం।దరయన్ లేదట దండభృత్సతవిమానాకీర్ణులై కూలు నా సురలోక
స్థుల జెప్ప నేల మజనస్తోమైకచింతామణీ॥)చ॥ హరిభజనీయమార్గనియతాత్మకులై భవదీయమూర్తిపై।వరలిన భక్తియుక్తు
ఘనహారలసంగతిఁ గల్గఁ జేయుమ।త్పురుషసుసంగతిన్ వ్యసనదుర్భవసాగర మప్రయత్నతన్।సరసభవత్కథామృతరసంబున

మత్తుఁడనై తరించెదన్.॥)చ॥నిరతముదావకీనభజనీయపదాబ్జసుగంధలబ్ధినెవ్వరిమది గ్రుందఁగాఁగలుగువారలుఁదప్రి
యమర్త్యదేహముల్ గరముఁదదీయదారసుతకాయసుహృద్గృహబంధువర్గముల్। మరతురువిశ్వతోముఖరమాహృద
యేశముకుందమాధవా.॥)సీ॥పరమాత్మమర్త్యసుపర్వతిర్యఙ్మృగదితిజసరీసృపద్విజగణాది।సంవ్యాప్తమునుసదసద్విశేషం
బునుగైకొనిమహదాదికారణంబు।నైనవిరాడ్విగ్రహంబునేనెఱుఁగుదుఁగానితెక్కనసుమంగళమునైన। సంతతసుమ
హితైశ్వర్యరూపంబునుభూరిశబ్దాదివ్యాపారశూన్య।మయినబ్రహ్మస్వరూపమేనాత్మ నెఱుఁగ।బ్రవిమలాకారసంసా
రభయవిదూర।పరమమునిగేయసంతతభాగధేయ।నళిననేత్రరమాలలనాకళత్ర.)సీ॥సర్వేశకల్పాంతసమయంబునందు
నీయఖిలప్రపంచంబునాహరించి।యనయంబుశేషసహాయుఁడవైశేషపర్యంకతలమునఁబవ్వళించి।యోగనిద్రారతినుం
డినాభీసింధుజస్వర్ణలోకకంజాతగర్భ। మందఁజతుర్ముఖునమరఁబుట్టింపుచుచునిమొప్పబ్రహ్మస్వరూపివైన।నీకుమ్రొ
క్కెదనత్యంతనియమమొప్ప।భవ్యచారిత్రపంకజపత్రనేత్ర।చిరసుభాకారనిత్యలక్ష్మీవిహార।యవ్యయానందగోవింద
హరిముకుంద.॥)వ॥అనియిట్లుయోగనిద్రాపరవశుండయ్యునుజీవులకంటెనత్యంతవిలక్షణుండవైయుండుమవది యెట్లనిన
బుద్ధ్యవస్థాభేదంబులనఖండితంబయినస్వశక్తింజేసిచూచులోకపాలననిమిత్తంబుయజ్ఞాధిష్ఠాతవుగావుననీవునిత్యముక్తుం
డవుపరిశుద్ధుండవుసర్వజ్ఞుండవునాత్మవుకూటస్థుండవునాదిపురుషుండవుభగవంతుండవుగుణత్రయాధీశ్వరుండవునైవ
ర్తింతువుభాగ్యహీనుండయినజీవునియందనీగుణంబులుగలుగవేసర్వేశ్వరునందేమివిరుద్ధగతులై వివిధశక్తియుక్తంబుల
యినయవిద్యామలానుపూర్వ్యంబునంజేసిప్రలీనంబులగుచుండునట్టివిశ్వకారణంబునేకంబుననంతంబునాద్యంబు నా
నందమాత్రంబునవికారంబునగుబ్రహ్మంబునకునమస్కరించెదనట్టియదేవానీవుసర్వవిధఫలంబనిచింతించునిష్కాముల
యినవారికిరాజ్యాదికామితంబులలోనఁబరమార్థంబయినఫలంబుసర్వార్థరూపుండవైనభవదీయపాదపద్మంబులిట్లునిశ్చి
తంబులైనసుసకాములైనదీనులనుగోవువత్సంబునుస్తన్యపానంబుసేయింపుచువృకాదిభయంబువలనరక్షించుచందంబునం
గామప్రదుండవైసంసారభయంబువలనంబాపుచుదువనియిట్లుసత్యసంకల్పుండుసుజ్ఞానియునైనధ్రువునిచేత వినుతింపం
బడిభృత్యానురక్తుండయినభగవంతుండుసంతుష్టాంతరంగుండై యిట్లనియె.॥క॥ధీరవ్రతరాజన్యక।మారకనీహృదయమం
దుమసలినకార్యం।బారూఢిగానెఱుంగుదు।నారయనదిపొందరానిదట్లైనిత్తున్.॥)వ॥అదియెట్టిదనిన నెందేనిమేధియందుఁ
బరిభ్రామ్యమాణగోచక్రంబునుంబోలిగ్రహనక్షత్రతారాగణజ్యోతిశ్చక్రంబునక్షత్రరూపంబులైనధర్మాగ్నికశ్యప
శక్రులుసప్తర్షులునుదారాసమేతులైప్రదక్షిణంబుదిరుగుచుండుదురట్టిమరాపంబుననన్యాధిష్ఠితంబులోకత్రయప్రళ
యకాలంబునందునశ్వరంబుగాకప్రకాశమానంబునైనధ్రువక్షితియనుపదంబుముండట నిరువదియాఱువేలేండ్లుసనఁ
బ్రాపింతువుతత్పదప్రాప్తిపర్యంతంబుభవదీయజనకుండువనవాసగతుండయినందద్రాజ్యంబుపూజ్యంబుగాధర్మమా
ర్గంబునజితేంద్రియుండవై చేయుమవుభవదనుజుండగునుత్తముండుమృగయార్థంబువనంబునకుంజని మృతుండగుఁ దద
న్వేషణార్థంబుదదాహితచిత్తయైతన్మాతయువనంబునకుంజనియందావదహనునిఁగుగ్నయగు వెండియు.॥)సీ॥ అనఘాత్మ
మరినీవుయజ్ఞరూపుండనఁదగుననుసంపూర్ణదక్షిణంబు।లగుమఖంబులచేతనర్చించిసత్యంబులగునిహసౌఖ్యంబులనుభవిం
చి।యంత్యకాలముననన్నాత్మఁదలంపుచునురిసర్వలోకనమస్కృతమును।మహింబునరావృత్తిరహితంబుసప్తర్షిమండ
లోన్నతమగుమామకీన।పదముఁదగఁబొందగలవనిపరమపురుషుఁ।డతనియభిలషితార్థంబులర్థినిచ్చి। యతఁడుగనుఁగొను
చుండంగనాత్మపురికి।గరుడగమనుఁడువేంచేసెఁగౌతుకమున.॥) గీ॥ అంతధ్రువుఁడునుపంకేరుహాక్షుపాద।కమలసేవాప్ర
సాదితఘనమనోర।థములఁదనరియుఁదనమచిత్తంబులోనఁ।దుష్టిఁబొందకచనియెవిశిష్టచరిత.॥)అట్లు॥క॥అనిమైత్రేయుఁ
డుధ్రువుఁడట్లనయముహరిచేఁగృతార్థుండైనవిధంబెల్లనువినుపించినవిదురుండు। వినిమునివరుఁజూచిపలికెవినయంబెసఁ
గన్.॥)క॥ మునినాయకవినుకాముక।జనదుష్ప్రాప్యంబువిష్ణుచరణాంబురుహా।ర్చనహితజనసంప్రాప్యము।సనఁగలపంకేరు
హాక్షునవ్యయపదముల్.॥)వ॥పెక్కుజన్మంబులంగానిపొందరానిపదంబుదానొక్కజన్మంబున నేపొందియుందనమనంబునం
దప్రాప్తమనోరథుండనిపురుషార్థవేదియైనధ్రువుండెట్లుదలంచెననినమైత్రేయుండిట్లనియె.॥)గీ॥అనఘపినతల్లిదన్నుఁ బ
లికెనమరుక్తి।బాణవిద్ధాత్ముఁడగుచుఁదద్భాషణములు।చిత్తమునఁదల్పుచుండుటఁజేసిముక్తి। గోరమికినాత్మలోవగఁ
గుందుచుండె.॥అంతనాధ్రువుండు.॥)చ॥అనఘజితేంద్రియుల్ సుమహితాత్ములునైనసనందనాదులింపొదనయమునేకజన్మ

సముపార్జితయోగసమాధిఁ జేసియు నెవ్వని చరణారవిందములు వారక భక్తి నెఱుంగుచుందురా। ఘనుఁ డభవుండు నిత్యుఁ డవికా
రుని మేయుని జేయునాద్యునిన్॥)వ॥ ఏను పరమ సంతోషంబుల భజియించి తత్పాదపద్మచ్ఛాయం బ్రాపించియు భేదదర్శనుండనై
తినకట యిట్టి భాగ్యహీనుండనై నయేను భవనాశనుండు నయిన యతనిం బొడగనియు నశ్వరంబులయిన కామ్యంబుల నే గో
రితిని నా రాత్మ్య మెయ్యది మంగళదేవతాపదంబులకంటె నున్నత పదంబు నొందుట నోర్వని సహింపంజాలని యీ దేవతల చేత
మదీయమతి కలుషితంబయ్యెం గాక నాఁడు నారదుండాడిన మాటల తథ్యంబయ్యె నతని వాక్యంబు లంగీకరించక తమోనసత్త్వ
ముండనై స్వప్నావస్థలం బొందినవాఁడు దైవికంబైన మాయం జెంది భిన్న దర్శనుండగు చందంబున నేన ద్వితీయుండనై
నను భ్రాతయను శత్రువుచేఁ బ్రాప్తంబయిన దుఃఖంబు నొంది జగదాత్ముండు సుప్రసాదుండు భవనాశకుండు నై
న యీశ్వరు నారాధించి తత్ప్రసాదంబు వడసియు నాయుర్విహీనుండయిన రోగికిం బ్రయోగించు నౌషధంబు లెనిరర్థ
కంబులయిన నశ్వరంబులయిన యీ కామితంబులు గోరితిని వెండియు॥)మ॥ ధనహీనుండు నృపాలుఁ జేరి మిగులన్ ధాత్రీఫ
లీకారము। న్మనియర్థించిన రీతిను క్తిఫలమం డైనట్టి పంకేజలో। చనుఁ డేచాల ప్రసన్నుఁ డయిననతనిన్ సాంసారికంబర్థిఁ గోరి
న నావంటి విమూఢమానసులు ధాత్రిన్ గల్గి రేవొవ్వరున్॥)సీ॥ అని యిట్లు చింతించెనను చున మైత్రేయముని విదురునకు నిట్ల
నియెఁ దండ్రి। కడుని యహరిపాదకమలరజోభిసంస్కృతశరీరులు నయాదృచ్ఛికమున। సంప్రాప్తమగుదానసంతుష్టచి
త్తులై వరలుచునుండు మీవంటివారు। దగ భగవత్పాదదాస్యంబు దక్కఁ గనితరపదార్థంబు లెడతలందు। మఱచియు నుగ్గోర
వొల్లరు మనుచరిత్ర। తవిలి యిట్లు హరిప్రసాదంబు నొంది। మఱలి వచ్చుచు నున్నకుమారువార్తఁ। జారుచే విని యుత్తానచర
ణుఁ డపుడు॥ మనమున నిట్లని దలఁచె॥)క॥ చచ్చిన వారల్ క్రమ్మఱ। వచ్చుటయే గాక యిట్టి వార్తలు గలవే। నిచ్చలు నమంగళుఁ
డనగు। దిచ్చట మఱి నాకు శుభము లేల ఘటించున్॥)క॥ అని విశ్వసింపకుండియు। మనమున నారదుఁ డు కుమారుఁడు వేగం
బున రాగలఁ డను చును బలి। కిన పలుకులు దలఁచి నమ్మి కృతకృత్యుండై॥)క॥ తనసుతుని రాకఁ జెప్పిన। ఘనునకు బహుమూల్యము
మౌక్తికపుహారము లుల్లమునమల రనిచ్చెనయునిఁ గనుఁగొను సంతోషమాత్మఁ గడలుకొనంగన్॥)సీ॥ వలనొప్పఁగ సైంధ
వంబులఁ బూన్చిన కనకరథంబును తత్తఁఱ నెక్కి। బ్రాహ్మణకులవృద్ధబంధుజనామాత్యపరివృతుండగుచు విస్ఫురణ మెఱసి।
బ్రహ్మనిర్ఘోషతూర్యస్వనశంఖ కాహళ వేణురవములందంద చెలఁగ। శిబికంబులెక్కి భూషితలై సునీతిసురుచులుత్తముం
డు నారూఢినడువ। గరిమఁ దీపింపఁ దతిశీఘ్రగమన మొప్ప। నాత్మనగరంబు వెలువడి యరుగుచుండి। బలసిన గిరోపవనసమీపం
బునందు। వచ్చు ధ్రువుఁ గని మేదినీశ్వరుఁ డంత॥)చ॥ అరదము డిగ్గి ప్రేమ దొలుకాడ ససంభ్రముఁడై రమామనో। హరచ
రణారవిందయుగళార్చన నిర్గళితాఖిలాఘునీ। శ్వరకరుణావలోకన సుజాత సమగ్ర మనోరథున్ సుతున్। గరమనురక్తిఁ డా
సి పులకల్ నసలొత్తఁ బ్రమోదితాత్ముఁడై॥)గీ॥ బిగియఁ గౌఁగిటఁ జేర్చి నెమ్మొగము నివిరి। శిరము మూర్కొని చుబుకంబు చేతఁ
బుణికి। యవ్యయానంద బాష్పధారాభిషిక్తుఁ। జేసి యాశీర్వదింప నాచిరయశుండు॥)క॥ జనకుని యాశీర్వచనము। లనయ
ము గైకొని ప్రమోదియై తత్పదముల్। ఘనఫాలతలము సోఁకఁగ। పినతులుగావించి భక్తివిహ్వలుఁడగుచున్॥)గీ॥ అంత నా సజ్జ
నాగ్రణియైన ధ్రువుఁడు। దల్లులకు భక్తి నతులు దగనొనర్చి। సురుచికిని మ్రొక్క నర్భకుఁ జూచి యెత్తి। నగుమొగంబున నా
లింగనంబుఁ జేసి॥)ఆ॥ కరమొప్ప నానందగద్గదస్వరమున జీవింపుమనుచు నాశీర్వదించె। భగవంతుఁ డెవ్వని పైమైత్రి నాటిం
చు సత్కృపానిరతిఁ బ్రసన్నుఁడగుచు। నతనికిఁ దమయంత ననుకూలమైయుండు సర్వభూతంబులు సరగఁ జేర్చి। తుహినద
లపోయనిమ్న ప్రదేశములకు ననయంబు చేరుతోయములపగిదిఁ। గాన ఘనునమ్మహాత్మునిఁ గారవించె। సురుచి పూర్వం
బుదలఁపక సుజనచరిత। విష్ణుభక్తులు ధరను బవిత్రులగుట। వారికలుగరు ధరణి నెవ్వారు మఱియు॥)వ॥ కావున నుత్తముండు
ను ధ్రువుండును ప్రేమవిహ్వలురగుచు నన్యోన్యాలింగితులై పులకాంకురాలంకృతశరీరులై యానందబాష్పంబుల నొ
ప్పిరంత సునీతియుఁ బ్రాణంబులకంటెం బ్రియుఁడయిన సుతుని నుపగూహనంబు చేసి తదవయవస్పర్శనంబు చేత నానందం
బునొంది విగతశోకయయ్యె నప్పుడు సంతోషబాష్పధారాసిక్తంబులై చనబాలు గురిసె నంత॥)సీ॥ ఉన్నత సంతోషము ప్పొ
ప్పఁగఁ బౌరజనములా ధ్రువుఁ గల్గినయఁ జూచి। తొడరిన భవదీయ దుఃఖనాశకుఁడు నీయాత్మనూజుండు వెంజేని పెద్ద।
కాలంబు కిం కర్ధగిన నష్టంబైన వాఁడిప్పుడీ భాగ్యవశమునఁ జేసి ప్రతిలబ్ధుఁ డయ్యె నీతండు భూమండలమెల్ల నురక్షించు నిద్ధ
మహిమ। గ...లో వనుఁ జింతించు ఘనులు లోక। మజయంబు నయట్టి మృత్యువును గెల్తు। రట్టి ప్రణతార్తిహరుఁ డైన నయ

ష్టనాథుఁ డర్థిని చేతఁ బూజితుఁ డగుట నిజము॥ వ॥ అని ప్రశంసించి రట్లు పౌరజనంబులచేత నుపలాల్యమానుం డగుచును
త్తానపాదుం డుత్తమసమేతంబుగా ధ్రువుని గజారూఢునిం జేసి ప్రహృష్టాంతరంగుం డై పురాభిముఖుం డై చను దెంచి॥ సీ॥
స్వర్ణపరిచ్ఛదస్వచ్ఛకుడ్యద్వారలాలిత గోపురాట్టాలకములు। ఫలపుష్పమంజరీకలితరంభాస్తంభపూగపోతాదివిభూ
షితంబు। ఘనసారకస్తూరికాగంధజలబంధురాసిక్తవిపణిమార్గాంచితంబు। మానితనవరత్నమయరంగవల్లీవిరాజిత ప్రతి
గృహప్రాంగణంబు। శుభనదీజలకుంభసంశోభితంబు। దంపులస్వర్ణలాజాక్షతప్రసూన। ఫలభరవ్రాతకలితవిభ్రాజితం
బు నగుచు సర్వలోలంకృతమైన పురము॥ వ॥ ప్రవేశించి రాజమార్గంబున జను దెంచు నప్పుడు॥ మ॥ హరిమధ్యల్ పురకామిను
ల్ సతులు సౌధాగ్రంబులందుండి భాస్వరసిద్ధార్థఫలాక్షతప్రసవదూర్వావ్రాతదధ్యంబువుల్। కరవల్లీమణిహేమకంకణ
ఝణత్కారంబు శోభిల్లఁ జల్లిరి యా భాగవతోత్తమోత్తమునిపై లీలానుమేయంబుగన్॥ వ॥ ఇట్లు వాత్సల్యంబున జల్లుచు సత్య
వాక్యంబులఁ దీవించుచు సువర్ణపాత్రరచితమణిదీపనీరాజనంబుల నివాళింప బౌరజానపదమిత్రామాత్యబంధుజనపరివృ
తుం డై సను దెంచి॥ సీ॥ కాంచనమయమరకతకుడ్యమణిజాలసంచయరాజితసౌధములను। వరసుధాఫేనపాండుర రుక్మపరి
కరదాంతపరిచ్ఛదతల్పములను। సురతరుశోభితశుకపికమిథునాళి గానవిభాసితోద్యానములను। సుమహితవైడూర్యసో
పానవిమలశోభితజలపూర్ణవాపీచయములు। వికచకల్హారదరదరవిందకైరవప్రదీపితబకచక్రవాకరాజహంససారసకా
రండవాదిజలపక్షిసంగనినదాభిరామపద్మాకరముల॥ మఱియును॥ గీ॥ చారుబహువిధవస్తువిస్తరత నొప్పి। యంగనాయుక్తమ
గుచుఁ బెంపగ్గలింప। నర్థిఁ దనరారు జనకుగృహంబుఁ జొచ్చె। నెలమి నింద్రదివంబు సొచ్చు దేవేంద్రు పగిది॥ వ॥ ఇట్లు ప్రవేశించి రా
జర్షియైన యుత్తానపాదుండు సుతుని యాశ్చర్యకరంబైన ప్రభావంబు వినియుం జూచియు ఘనంబున విస్మయంబు నొంది ప్రజా
మరక్తుండయ్యును బ్రజాసమ్మతుండును నవయౌవనపరిపూర్ణుండును నైన ధ్రువుని రాజ్యాభిషిక్తుం జేసి వృద్ధవయస్కుండైన త
న్నుం దా నెఱింగి యాత్మగతిఁ బొందఁ దలంచి విరక్తుండై వనంబునకుం జనియె నంత నా ధ్రువుండు శింశుమారప్రజాపతి
కూఁతురైన భ్రమియను దాని వివాహంబై దానివలనఁ గల్పవత్సరులను నిద్దఱు కొడుకులం బడసె వెండియు వాయుపుత్రియైన
ఇలయను భార్యయందు నుత్కలనామకుం డయిన కొడుకును నతిమనోహరయైన కన్యారత్నంబునుం గనియె నంతఁ దద్భ్రా
తయైన యుత్తముండు వివాహంబు లేకుండియు మృగయార్థంబు వనంబున కరిగి హిమవంతంబున యక్షునిచేత హతుండయ్యె
నతని తల్లియుఁ దద్దుఃఖంబున వనంబున కేఁగి యందు గహనదహనంబున మృతిం బొందె ధ్రువుండు భ్రాతృమరణంబు విని కోపా
మర్షవ్యాకులితచిత్తుండై జైత్రంబగు రథం బెక్కి యుత్తరాభిముఖుండై చని హిమవద్ద్రోణియందు భూతగణసేవితంబును గు
హ్యకసంకులంబు నైన యలకాపురంబు వొడగని॥ మ॥ ఘనశౌర్యోన్నతితోడ సర్వకకుబాకాశంబులం బూర్ణ(?) ధ్వనులో
ల్గా నిగుడంగ శంఖము మహోగ్రలీలఁ బూరింపఁ దన్నినదంబున్ విని యక్షకాంతలు భయాక్రాంతాత్మలై రుగ్రసాధ్వసలై
యక్షభటుల్ పురి వెడలి రుత్సాహంబు సంధిల్లఁగన్॥ వ॥ ఇట్లు వెడలి యా ధ్రువునిం దాఁకిన॥ చ॥ కరము మహారథుండు భుజ
గర్వపరాక్రమశాలియున్ ధనుర్ధరుఁడును నూరుఁడౌ ధ్రువుఁడు దన్ను నెదుర్చిన యక్షకోటిఁ జెచ్చెరఁ బదమూఁడు వేలనె
కచీటికిఁ గైకొనక కొక్కపెట్టఁ బ్రకరముగ మూఁడుమూఁడు శితకాండములం దగ గ్రువ్వనేసినన్॥ ఉ॥ వారలలాటముల్ పగిలి
వారక సోలియుఁ దేలియు మ్మహో। దారపరాక్రమప్రకటధైర్యముఁ దక్కరలాఘవంబు వల్మారు నుతింపుచున్ గుపిత
మానసులై పదతాడితప్రదుష్టోరగకోటి బోలి చటులోగ్రభయంకరరోషమూర్తులై॥ ఉ॥ ఆ రథికోత్తముం డొదరి యందఱ
ను నొక్కట బెట్టు ముట్టి పెం। పారఁగ బాణషట్కము దదంగములన్ బగులంగ నేసి వి। స్ఫారగదాశరాసికపట్టసతోమర
శూలఖడ్గముల్। సారథియుక్తుఁడైన రథిసత్తముపైఁ గురియించి రేపునన్॥ వ॥ అట్లు గురియించిన నతండు॥ క॥ పెంపఱియం
డెను ధారాసంపాతచ్ఛన్నగు యినశైలము భంగిన్। గుంపులుగొని యాకసమునఁ। గంపింపుచు నపుడు సిద్ధగణములు వరు
సన్॥ క॥ హాహాకారము లెసఁగఁగ। నో హో హో యిట్లు ధ్రువపయోరుహహితుఁడు। త్సాహము చెడియెటు దైత్యస। మూ
హార్ణవమందు నేఁడు మునిగె నె యకటా॥ అని చింతించు సమయంబున॥ క॥ తామాతనిఁ గెలిచితి మని। యా మానుజాశనులు వలు
కనటనీహార। స్తోమము సమయించు మహో। ద్దాముం డగు సూర్యుఁ బోలి తద్ధ్రువుఁ డొప్పెన్॥ అట్లు దోఁచిన॥ మ॥ అరిదుః
ఖావహమయిన కార్ముకము గార్యస్ఫూర్తితోఁ దాల్చి భీకరబాణావళిఁ బింజపింజగరవంగా నేసి ఝంఝానిలుం। డురుమేఘా
వళిఁ బారఁ దోలుగతి నత్యుగ్రాహవప్రౌఢం బంధురశస్త్రావళి యామహాబలిసదస్తోమంబులం సంధిల్లఁగన్॥ చ॥ మఱియు పుడక్కు

ఘోరాత్ముఁడసమానబలుండమమ హేమాగ్రబాణముల్ గఱకఱిఁ దాఁకనేసె భుజగర్వమెలర్ప విరోధిమర్మముల్ పటియలు సేసి యంగములు భంగము నొందఁగఁ జేసె వ్రేల్మిడిన్ గిటికొని పర్వతంబులను గెందెగఁ గొట్టెడు నింద్రుకైవడిన్ ॥ అయ్యవసరంబున ॥ చ॥ అలఘుచరిత్రుఁడమ్మునికులాగ్రణి చేసిన కలాంగులయిన వారల సకిరీటకుండలవిరాజితమస్తకకోటి చేసముజ్జ్వలమణికంకణాంగదలసద్భుజవర్గము చేత సంగరస్థలము తిరమ్యమై దనరెసంచితవీరమనోహరాకృతిన్ ॥ అంతహతశేషులు ॥ క॥ వరబలుఁడగు మనుమనుమని శరసంచిన్నాంగులగుచు సమరవిముఖులై హరిరాజముగనిపరచెడు కరిబృందముభోలిచనిరికళవళపడుచున్ ॥ క॥ అప్పుడసురాత్మసమాయలు గప్పిన ధ్రువుఁడమరవరుల కార్యం బెఱుఁగన్ జెప్పుడక వారిభాడఁగని చెప్పరమగు భయము సారథింగనియంతన్ ॥ క॥ తలఁపోయఁగ భూషి మాయా ఫలకృత్యం బెఱుఁగ నెవ్వరోపుమరనుచున్ బలుసుచుఁ దత్పురిఁ జొరఁగాఁ దలఁపుచు నదిగాన గాకఁ దద్దయు మానెన్ ॥ వ॥ అట్లు పురంబునకు నుగుటమాని చిత్రరథుండయినయా ధ్రువుండు సప్రయత్నుండయ్యును బరప్రతియోగశంకితుండై యుండె నయ్యెడ మహాజలధిఘోషంబుననుకరించు శబ్దంబు వినంబడె నంత సకలదిక్తటంబుల వాయుజనితంబయిన రజఃపటలంబుచే దృష్టంబునాకాశంబున విస్ఫురత్తటిత్ప్రభాకలితగర్జారవయుక్తమేఘంబుల మోఘంబులగుచు భయంకరాకారంబులై తోఁచె నంత ॥ మ॥ అనయంబున్ ధ్రువుమీఁద దైత్యకృతమాయాజాలమున క్లేదవిభో రనమస్తిష్కపురీషమూత్రఫలమద్గంధాస్థిమేదశ్శరాసననిస్త్రింశశరాళి తోమరగదాచక్రత్రిశూలాద్యసి ఘనభూభృద్భుజగావళింగురిసె నుద్దండక్రియాలోలతన్ ॥ వ॥ మఱియును మత్తగజసింహవ్యాఘ్రసమూహంబులు నత్యంతభయంకరంబయి సర్వతఃప్లవనంబయిన సముద్రంబును గానంబడియె వెండియుఁ గల్పాంతంబునం బోలె భీషణంబయిన మహాహ్రదంబును దోఁచె నివ్విధంబున నానావిధంబుల నేకంబులును విరళభయంకరంబులునై నయసురమాయలు గ్రూరప్రవర్తనులగు యక్షుల చేత సృజ్యమానంబులై యడరె నాసమయంబున ॥ క॥ అనయమమాయావ్యసనులగు నమాయ నెఱింగి మునినికాయము వరుసన్ మనుమనుమని మనుమనుమనుఁగని మనమునఁ దలఁపుచు నుదత్స్వమత్తుముమునకున్ ॥ చను దెంచి యిట్లనిరి ॥ సీ॥ ఆసమగ్రాత్మ లోకులెవ్వనిదివ్యనామంబు సమత నాకర్ణించి సంస్మరించి మస్తరంబయిన మృత్యువు నైన సుఖవృత్తిఁ దరియింతు రట్టి యీశ్వరుఁడు భగుఁడు భగవంతుఁడును శార్ఙ్గపాణి యుభక్తజనార్తిహరుండగునట్టి విభుఁడు భవదీయవిమతులం బరిమార్చుఁ గాక నిపలికిన మునుల సంభాషణములు విని కృతాచమనుఁ డురమావిభుని పాదకమలములు దలంచి రిపుభయంకరను శోభాగ్రకలిత నారాయణాస్త్రంబు గార్ముకమ్మునఁ బూనఁడవఁ దదీయసంధానమునను ॥ గీ॥ కడఁగి గుహ్యకమాయాంధకారమపుడు వెరవుచెడి నవ్వదవ్వులవిరిసిపోయె విమలమయిన వివేకోదయమునఁ జేసి సమయు రాగాదికంబులసరణి నంత ॥ మ॥ వరనారాయణదైవతాస్త్రజనిమత్స్వారప్రభాహేమపుంఖరుచిస్ఫారసురాళి రాజసితపక్షవ్రాతధాగావళీ చ్ఛరసాహస్రములోలిభీషణవిపక్షశ్రేణిపై వ్రాలె శేఖీకరరావంబునఁ గాననం గౌచ్చు శిఖిసంఘాతంబు చందంబునన్ ॥ అట్లేసిన ॥ వ॥ ఖరనిశితోగ్రసాయకనికాయపరంపరవృష్టిచే బోరి బోరి వికలాంగులై యడరిపుణ్యజనుల్ పృథుహేతిపాణులై గరుడుఁడు నిజాభిభూరిభుజగప్రకరంబులు దిర్చిపక్షిచె ప్పగనడ తెంచుచందమునఁ జిత్రరథుం బలుపూనితాఁకిరన్ ॥ ఉ॥ వారలఁ జండతీవ్రశరవర్గము చేత నికృత్తపాదజంఘోరుశిరోధరాంబకశిఖోదరకర్ణులఁ జేసి యోగిపంకేరుహమిత్రమండలసకృద్భిత నెట్టిపదంబుఁ జెందు నా భూరిపదంబునకు బెలుచఁ బొందఁగఁ బంపె భుజావిజృంభియై ॥ వ॥ ఇవ్విధంబున నా చిత్రరథుండగు ధ్రువుని చేత హన్యమానులు నిరపరాధులునై నగుహ్యకులం జూచి యతని పితామహుండయిన స్వాయంభువుండు ఋషిగణపరివృతుండై చనుదెంచి ధ్రువునిం జూచి యిట్లనియె వత్సా నిరపరాధులయిన పుణ్యజనుల నెట్టి రోషంబున వధియించితివట్టి క్రోధహేతువైన రోషంబు చాలు భ్రాతృవత్సలభ్రాతృవధాభితప్తుండవై కావించు నీయత్నంబు మగుడుము ॥ క॥ అనఘా మనుకులమునకిది యనుచితకర్మంబు యొకనికై పెక్కండ్రిట్లని మొనగ్రుంగిరి మునినీకనయంబును వలవమగుడు ముయ్యమమారా ॥ వ॥ అదియునుంగాక దేహాభిమానంబునం బశుప్రాయులై హింసగావించుట హృషీకేశానువర్తనులయిన సాధులకుం దగదు నీవు సర్వభూతంబుల నాత్మభావంబునఁ దలంచి సర్వభూతావాసుండును రారాధ్యుండునైన విష్ణుని పదంబులు భజించి తత్పరమపదంబును బొందితివి యిట్టి భగవంతుని హృదయంబుననను ధ్యాతుండవు భాగవతుల చిత్తంబులకు సమ్మతుండవు మఱియు సాధువర్తనుండవగు నీవీదృషకర్మంబిట్లు సేయ సమకట్టితివే పురుషుండయిన నేమి మహాత్ములయందుఁ దితిక్షయు సముల యందు మైత్రియు

లయందుఁ గృపయు నితరములగు సమస్త జంతువులయందు సమత్వంబును గలిగి వర్తించువాని యందు సర్వాత్మకుండయిన భగవంతుండు ప్రసన్నుండగు నతండు ప్రసన్నుండయిన వాఁడు ప్రకృతిగుణంబులం బాసి లింగశరీరభంగంబు గావించి బ్రహ్మానందంబు నొందు మనదియునుం గాక కార్యకారణసంఘాతరూపంబయిన సర్గం బీశ్వరునందు నయస్కాంతసన్నిధానంబు గలిగిన లోహంబు చందంబున వర్తించు నందు సర్వేశ్వరుండు నిమిత్తమాత్రంబు గాఁ బరిభ్రమించు నట్టి యీశ్వరుని మాయాగుణవ్యతికరంబున నారబ్ధంబులయిన పంచభూతంబులచేత యోషిత్పురుషవ్యవాయంబువలన యోషిత్పురుషాది రూపసంభూతియగు నివ్విధంబగు సర్గంబు తత్సంస్థానంబు దల్లయంబు నగుచునుండు నిట్లు మఱియు భావ్యంబయిన కాలశక్తిం జేసి గుణక్షోభంబున విభజ్యమానవీర్యుండు ననంతుండు ననాదియునై జనంబులచేత జనంబుల బుట్టింపుచుండుటం జేసి గడాయాదికరుండు మృత్యుహేతువులగు జనంబుల లయంబు నొందించుటం జేసి యంతకరుండునై యనాదియగుటం జేసి యవ్యయుండునైన భగవంతుండు జగత్కారణుండగుఁ గావున నీ సృష్టిపాలనవిలయంబులకుం గర్త గాని వాఁడుం బలె దానిఁ జేయుచుండు నిట్లు మృత్యురూపుండు పరుండు సమవర్తియునైన యీశ్వరునికి స్వపక్షపరపక్షంబులు లేవు కర్మాధీనంబులైన భూతసంఘంబులు రజంబులు మహావాయువు ననుసరించు చాడ్పున నస్వతంత్రంబులగుచు నతని ననువర్తించు నీశ్వరుండు జంతుచయాయురుపచయాపచయకరణంబుల నస్పృష్టుండును గు జీవుండు గర్మబద్ధుండగుటం జేసి కర్మంబవానికి నాయురుపచయాపచయంబులం జేయుచుండు మఱియు సర్వజగత్కర్మసాక్షియగు సర్వేశ్వరుని॥ (క॥ కొందఱు స్వభావమందురు। కొందఱు కర్మంబటందురు కొందఱు గాలం బందురు కొందఱు దైవం బందురు కొందఱు కామ మందు రమ్మహాత్మా॥ (వ॥ ఇట్లు లవ్యక్తరూపుండును నప్రమేయుండును నానాశక్త్యుదయసూత హేతుండు నైన భగవంతుండు సేయు కార్యంబుల బ్రహ్మరుద్రాదు లెఱుంగరట యతని తత్త్వంబు లెవ్వరు నెఱుంగ నోపుదురు కావునం బుత్రా యిట్లుత్పత్తినాశంబులకు దైవంబు కారణంబై యుండుఁ గాన ధనదానుచరులు భవదీయ భ్రాతృహంతలగుదురే భూతాత్మకుండు భూతేశుండు భూతభావనుండు సర్వేశ్వరుండు పరాపరుండునగు నీశుండు మాయాయుక్తుండై స్వశక్తిచే సృష్టిస్థితిలయంబులం జేయునైన నహంకారంబు సంజేస గుణకర్మంబులచేన స్పృశ్యుండగుచు వర్తించు నదియునుం గాక యీ ప్రజాపతులు విశ్వసృగ్గణంబుల నియంత్రితులై ముకుదాళ్లు వెట్టిన పసువులం బోలి యెవ్వని యాజ్ఞాధీనకృత్యులై వర్తింతు రట్టి దుష్టజనమృత్యువు సుజనామృతస్వరూపుండు సర్వాత్మకుండు జగత్పరాయణుండునైన యీశ్వరుని సర్వప్రకారంబుల శరణంబుఁ బొందుము నదియునుం గాక॥ (సీ॥ అనఘాత్మ నీవు పంచాబ్దవయస్కుండవై పినతల్లి నిన్నాడినట్టి। మాటల నిర్భిన్నమర్ముండవగుచుఁ జననియుత్రి దిగనాడి వనముకేగి। తపమాచరించి యచ్యుతునీశ్వరుని భక్తిఁ బూజించి మహితవిభూతి మెఱసి। రమణఁ ద్రిలోకోత్తరంబయిన పదము నీవుఁ బొందితివది గాన భూరిభేద। రూపమయిన ప్రపంచంబు రూఢి నేన। హాత్మనందుఁ బ్రతీతమై యలరునట్టి। యగుణుఁడై యద్వితీయుఁ డనంతుఁడును నైన యీశ్వరుఁ బరమాత్మ ననుదినంబు॥ (సీ॥ గైకొని శుద్ధంబుగ తమత్సరాదికంబు మలంబునగు హృదయంబునందు। సొలయక న్వేషింపుచు ప్రత్యగాత్ముండు భగవంతుఁడును పరబ్రహ్మమయుఁడు। నానందమాత్రుండు ననవ్యయుండుపపన్న సకలశక్తియుతుండు సగుణుఁ డజుఁడు। నైన సర్వేశ్వరునఁ దమతనుండయిన సద్భక్తిఁ జేయుచు సంతత మొప్పి। రూఢి సోహమ్మమయని ప్రమోషము గుచు। ఘనతతోన విద్యామహాగ్రంథి నీవు। త్రెంచివైచితి గావున ధీవరేణ్య। సర్వశుభహానికై నరోషంబు వలదు॥ (క॥ వినురోషహృదయుగనుగొని। యనయము లోకము నశించు నతిభయయుతమై। ఘనరోగమహౌషధంబుల। యనువున వదిగాన రోషము నుడుపు మహాత్మా॥ (గీ॥ అనఘ నీమనసొహూదరహంతలనుచుఁ। జెనకి యీ పుణ్యజనులఁ జంపితి కడంగి। పరగ నిది మొసఁ డాశివ భ్రాతయైన। యక్షవిభునకు నపరాధమయ్యెఁ గాన॥ (క॥ ధృతినుతుల చేత నీవు। డతనిఁ బ్రసన్నునిఁగఁ జేయుమని మనువు దయా। మతిఁ జెప్పి ధ్రువుని చేత। కృతుఁడై నయమొప్పఁ జనియె బుషియుక్తుండై। (అంత॥) (గీ॥ యక్షచారణసిద్ధవిద్యాధరాది। జనగణస్తూయమానుండై ధనదుఁడంతఁ। బుణ్యజనవేశసద్వృత్తి నూరిరోష। విహితుఁడయినట్టి ధ్రువునిఁ జేరంగ వచ్చి॥ అప్పుడు॥ (సీ॥ చనుదెంచి వెసఁ గృతాంజలియైన ధ్రువునిఁ జూచి ధీవుటగిల్లని యొతక్రియ కుమార। తగ భవదీయ పితామహాదేశంబున ననుమస్తవ్యజాబయి ఘనవిరోధ। మడిగితివల్లు గావునఁ దాఁ జేసినీయందుఁ బ్రసన్నుండ నైతి భూరి। జననలయంబులకనయంబు గాలంబె కర్తయై వర్తించుఁ గాని యుష్మ। దనుజుఁ జంపిన వారలీ యక్షవరులు। గారు లపోయనీ యక్షగణమునిట్లు। నెఱి వధించిన వాఁడవు నీవుఁ గావు। వినుత గుణశీల మాటలు వేయు నేల। (వ॥ అదియునుం గాక యే బుద్ధిం జే

సీకర్మసంబంధదుఃఖాదికంబులు దేహాత్మానుసంధానంబు జేసి సంభవించునట్టి యహంత్వమ్మున నపార్థజ్ఞానంబు స్వప్నమం దుంబలె నపురుషునకుం దోఁచునది గావున సర్వభూతాత్మ విగ్రహుండును నధోక్షజుండు భవచ్ఛేదకుండు భజనీయపాదార విందుండు ననంతామేయశక్తియుక్తుండు గుణమయి యగు నాత్మమాయచే విరహితుండు నైన యీశ్వరుని సేవింపుము నీకు భద్రంబయ్యెడు భవదీయమనోగతంబయిన వరంబు గోరుము నీ వంబుజనాభ పాదారవింద సేవనంబు దిరంబుగఁ జేయుదు వని యెలుంగుమనని రాజరాజు చేతనట్లు మహామతియు భాగవతోత్తముండు నైన ధ్రువుండు ప్రేరేపింపంబడి యే హరిస్మర ణంబుచేత తన ప్రయత్నంబున మరత్యయంబైన యజ్ఞానంబుం దరయింతురట్టి హరిస్మరణం బచలితంబగునట్లొసంగుమని యా డిగిన నట్ల కాక యని యంగీకరించి యంతకుబేరుండు సంప్రీతచిత్తుండై ధ్రువునికి శ్రీహరిస్మరణంబట్లియనుగ్రహించి యంత ర్ధానంబునొందె నంత ధ్రువుండు యక్షకిన్నరకింపురుషగణసంస్తూయమాన వైభవుండగుచు నాత్మీయపురంబునకు మరలి చ నుదెంచె. సీ॥ గణుతింపభూరిదక్షిణల చేఁగడు నొప్పు యజ్ఞములు ల్సేయ నయ్యజవిభుండ। ద్రవ్యక్రియాదేవతాఫలరూపసత్క ర్మఫలప్రదాతగుచు నెప్పు। పురుషోత్తముని యర్థిఁ బూజించి మరియు సర్వోపాధివర్జితుఁడు త్తముండు। సర్వాత్మకుండగు జలజా క్షునందుఁ దీవ్రంబై ప్రవాహరూపంబు నైన। భక్తి సలుపుచు నఖిలప్రపంచమందు। సలరఁ దనయందునున్న మహాత్ము హరిని। జిదచిదానందమయుని లక్ష్మీశుఁ బరము। నీశ్వరేశ్వరుఁ బొడగనె నిద్ధచరిత॥)వ॥ ఇట్లు సుశీలసంపన్నుండు బ్రహ్మణ్యుండు ధర్మ సేతురక్షకుండు దీనవత్సలుండు నై పాలించు ధ్రువునిం బ్రజలు కండ్రియని తలంపఁగ నవడి యాఱువేలేండ్లు భోగంబులచేతం బుణ్యక్షయంబును భోగంబులయిన యాగాదులచేత శుభక్షయంబును జేయుచుఁ బహుకాలంబు దనుకఁ ద్రివర్గసాధనంబు గా రాజ్యంబు చేసి కొడుకునకుం బట్టంబుగట్టి యవిత్తేంద్రియుండై యవిద్యారచిత స్వప్నగంధర్వనగరోపమంబయిన దే హాదికంబు నపివిశ్వంబు భగవన్మాయారచితంబని యాత్మం దలంపుచు వెండియు॥)చ॥ మనునిభుఁడంత భృత్యజనమంత్రిపురో హితబంధుమిత్రనందనవసువిత్తరత్నవనితాగృహారవ్యవిహారశైలవా। రినిధిపరీతభూతలహరిద్వీపముఖ్యపదార్థజాల ముల్। ఘనమగుచేఁ ననిత్యములుగా నలపోసి విరక్తచిత్తుఁడై॥)సీ॥ పురము వెల్వడి చని పుణ్యభూ బదరికాఘనవిశాలానదీకలిత మంగ। శౌఁబుభాగంబులను సరక్తిమై గ్రుంకి కమనీయపరిశుద్ధకరణుఁడగుచుఁ। బద్ధాసనస్థుఁడై పవను నిబంధించి నెలకొ ని ముకుళితనేత్రుఁడగుచు। హరిరూపవైభవధ్యానంబు సేయుచు భగవంతునమ్యతుఁ బద్మనేత్రు। నంమసతతంబు నిశ్చలమై నయట్టి। భక్తిఁ బ్రవహింపఁ జేయుచుఁ బరమమోద। బాష్పధారాభిషిక్తుండు భవ్యయశుఁడు। పులకితాంగుండునగుచుని మ్ములఁ దనర్చె॥)వ॥ మరియు విగళత్క్లేశుండును ముక్తలింగుండును నై ధ్రువుండు దన్నుఁ దా మఱచియుండ నసమయంబున దశదిక్కు లను సాంద్రరాకానిశానాయకుం బోలి వెలింగింపుచు నాకాశంబుననుండి యొక్కవిమానంబు చనుదేర నందు దేవశ్రేష్ఠులు చ తుర్భుజులు రక్తాంబుజేక్షణులు శ్యామవర్ణులు గదాధరులు సువాసస్సులు కిరీటహారాంగదకుండలధరులు కౌమారవయ స్కులు నుత్తమశ్లోకకింకరులు నైన వారలనిక్షరింగని సంభ్రమంబున లేచి మధుసూదన నామంబులు సంస్మరింపుచు వారల భగవత్కింకరులు గాఁ దలంచి దండప్రణామంబులాచరించి కృష్ణపాదారవిందవిన్యస్తచిత్తుండుఁ గృతాంజలియు వినమిత కంధరుండు నైన ధ్రువునిం గనుంగొని పుష్కరనాభభక్తులయిన సునందనందములు ప్రీతియుక్తులై మందస్మితులగుచునిట్లనిరి॥ ఉ॥ ఓనృపనీసుభద్రమగు నొప్పగుచున్న మదీయవాక్యముల్। వీనులయందుఁ జొన్పుము వివేకముతో నయిదేండ్లవాడు మే। ధానిధివై యొనర్చిన యుదాత్తతపోవ్రతనిష్ఠ చేతఁ దే।జోనయశాలివై మధుసూదనుఁ దృప్తివహింపఁ జేసితౌ॥)గీ॥ అట్టి శార్ఙ్గపాణి యఖిలజగత్కర్త। దేవదేవుఁడతులదివ్యమూర్తి। నమ్ముఁ బనుపమేము మాధవుపదమున। కర్థి నిన్నుఁ గొనుచు న రుగుటకును॥)వ॥ వచ్చితిమి యే పదంబు నేమి సూరిజనంబులు సర్వోత్తమంబని పొందనేరరు దేనిఁ జంద్రదివాకరగ్రహనక్షత్ర తారాగణంబులు ప్రదక్షిణంబు గాదిరుగుచుండు మరియు నీ పితృలచేత నన్యులచేతనధిష్ఠితంబు జగద్వంద్యంబు నభక్తజ నాతిదుర్గమయంబు నైన విష్ణుపదంబు బొందుదువు రమ్మిది విమానశ్రేష్ఠంబు శ్లోకజనమౌళిమణియైన శ్రీహరిపుత్తెంచె దీని నె క్కనర్హుండవని వనుగ్రమప్రియుండు ధ్రువుండు వన్మధురవాక్యంబులు వినికృతాభిషిక్తుండై యచ్చటి మునులకుం బ్రణ మిల్లి తదాశీర్వాదంబు గైకొని విమానంబునకుం బ్రదక్షిణార్చనంబులు గావించి పార్షదులయిన సునందనందులకు నువందనం బాచరించి భగవద్రూపధృతచతురంశకిరణాదికుండగుచు నా విమానాధిరోహణంబు గావించుటకు హిరణ్మయరూ పంబు ధరియించె నప్పుడు॥)క॥ సురదుందుభిపణవానక। మురజాములు మొలసెపిరులు మును రుగుజిసెఁగి। న్నరగంధర్వుల

పాటలు। భరితములై చెలఁగెనప్పుడు భవ్యచరిత్రా॥ (వ॥ అట్టిసమయంబున ధ్రువుండు మార్గమధ్యంబునం ద్రివిష్టపంబునకు నేగు వాఁడగుచు దీనయగు జననిం దెగడి యెట్లు పోవుదునని చింతించు వానిం బార్షదులవలోకించి యగ్రభాగంబున విమానరూఢయై యేగుచున్న జననిం జూపిన సంతుష్టాంతరంగుండగుచు॥ (క॥ జనని సునీతిని మునుఁ గను। గొని యమలవిమాన మెక్కి కొనకొని విబుధుల్। దనమీఁదం బుష్పవర్షము। లనయము గురియింప ధ్రువుఁడు హర్షముతోడన్॥ (క॥ చని చని వెస గ్రహమండల। మును ద్రైలోక్యంబు సప్తమునిమండలముల్। ఘనుఁ డుత్తరించి యవ్వలఁ। దనరెడు హరిపదము నొందెఁ దద్దయు బ్రీతిన్॥ (వ॥ అది మఱియును నిజకాంతిచేతం ద్రిలోకంబులం బ్రకాశింపం జేయు నిర్దయాగమ్యంబు శాంతులు సమదర్శనులు శుద్ధులు సర్వభూతానురంజనులు నచ్యుతభక్తబాంధవులు నైన భద్రాచారులకు సుగమ్యంబునై గంభీరవేగంబున నిమిషంబునగు జ్యోతిశ్చక్రంబు సమాహితంబయి గోగణంబు మేధియందుం బలె యెందుఁ బరిభ్రమించుచుండు నట్టి యచ్యుతపదంబునుం బొంది విష్ణుపరాయణుండయిన ధ్రువుండు త్రిలోకచూడామణియై యొప్పుచుండె నప్పుడు భగవంతుఁడయిన నారదుండు ధ్రువుని మహిమంగనుంగొని ప్రచేతస్సత్రంబునందు వీణ వాయించుచు॥ (సీ॥ పతియె దైవంబుగా భావంబులోపలఁ దలఁచు సునీతి నందను తపఃప్రభావముం బలె ధర్మభవ్యనిష్ఠలఁ బొందఁజాలరు బ్రహ్మర్షిజనములనిన। క్షత్రియకులు లెన్నఁగా నేల యెవ్వఁడు పంచసంవత్సరప్రాయమునను। సురుచిమరుక్త్యుగ్రశరభిన్నహృదయుఁడై మద్వాక్యహితబోధమతిఁ దనర్చి। వనమునకు నేగి హరిభక్తివశత నొంది। యజితుఁ డగు హరి దనవశుఁడై చరింపఁ। జేసి వెసఁ దత్పదంబుఁ జెందె నట్టి। హరిపదంబునుఁ బొందరే యెవ్వరికిఁ బరము॥ (క॥ అని పాడె ననుచు విదురున। కనఘుఁడు మైత్రేయుఁ డనియె నంచితభక్తిన్। విను తోడ్తో నాయశస్కం। డనఁ గలయా ధ్రువుని చరిత మార్యస్తుత్యా॥ (సీ॥ మహితసత్పురుషసమ్మతమును ధన్యంబు స్వర్గప్రదంబు యశస్కరంబు। నాయుష్కరంబు పుణ్యప్రదాయకమును మంగళకరము ఘనుమస్నణంబు। సౌమనస్యము ప్రశంసాయోగ్యమును పాపహరమును ధ్రువపదయాపకంబు। నై యొప్పు నీ యుపాఖ్యానంబుఁ దగ నీకు నెఱిఁగించితి సిద్ధిని నెవ్వఁ డేని। విపులశ్రద్ధాగరిష్ఠుఁడై తీర్థపాదచరణసరసీరుహద్వయాశ్రయుఁడు నైన। భవ్యచరితుఁ డినాంతప్రభాతవేళ। లను సినీవాలి పూర్ణిమలందు మఱియు॥ (గీ॥ ద్వాదశినిఁ బద్మబాంధవవాసరమున। శ్రవణనక్షత్రమున దినక్షయమునందు। బరగ సంక్రమణవ్యతీపాతలందు। సభల భక్తి విను నట్టి సజ్జనులకు॥ (వ॥ క్లేశనాశంబు మహాప్రకాశంబునై భగవద్భక్తియు శీలాదిగుణంబులును గలుగు మఱియుఁ దేజఃకామునకుం దేజంబు నిష్కామునకుం దత్త్వజ్ఞానంబునుం గలుగు నిది వినుపించువారికి దేవతానుగ్రహంబు గలుగు నిట్టి యుపాఖ్యానంబు నీకెఱింగించితి నని మైత్రేయుండు విదురునకుం జెప్పిన క్రమంబున శుకయోగి పరీక్షిత్తున కెఱింగించిన తెఱంగున సూతుండు శౌనకాదులకు వినుపించి వెండియు నిట్లనియె నట్లు చెప్పిన మైత్రేయునిఁ గని విదురుండిట్లనియె॥ (సీ॥ అనఘాత్మ నారదమునిపతి ధ్రువచరిత్రము ప్రచేతసుల సత్రంబునందు। స్థిరమై గీర్తించె నంటి ప్రచేతసులన నెవ్వ రెవ్వని తనయు లెట్టి। వంశజుల్ సత్ర మెవ్వలను గాఁ జేసిరి యాగంబునను నిజాచారశీలు। రగు ప్రచేతసుల చేయజియింపఁగాఁబడె యజ్ఞఫలాధిపుఁ డెట్టు లచ్యుతాంఘ్రిభక్తియుక్తుఁడు విదితసద్భాగతుఁడు దివిరి హరిపాదసేవావిధిప్రయుక్త। దేవదర్శనుఁ డగునట్టి దివ్యయోగి। నారదుం డెట్టుగొనియాడె శౌరికథలు॥ (క॥ నాకిపు డెఱిఁగింపుము సు। శ్లోకుని చరితామృతంబు శ్రోత్రాంజలులం। బైకొని జుఱ్ఱియు దనివిం। బైకొన కున్నది మనంబు గరుణోపేతా॥ (క॥ అని యడిగిన విదురునిఁ గను। గొని మైత్రేయుండు వలికెఁ గొనకొని ధ్రువుఁడు। వనమునకుఁ జనిన నాతని। తనయుండగు నుత్కలుండు దలితాంగుండై॥ (సీ॥ చతురుఁడా జన్మప్రశాంతుండు నిస్సంగుఁడును సమదర్శనుండును ఘనుండు। నై యాత్మయందు లోకావళి లోకంబులందు నాత్మయుఁ జూచు ననఘుఁడయిన। యనుపమయోగక్రియాపావకాదగ్ధకర్మమలాశయకలనఁ బేర్చి। జడుని కైవడిఁ జీకు చందంబునను మూఢు పగిది నున్మత్తుని భంగి జెవుటి వడువునను గానఁబడుచు సర్వజ్ఞుఁడై ప్రశాంతకీలహుతాశనుసరణిఁ జొచ్చి। సతతశాంతంబు నంచితజ్ఞానమయము। నైన బ్రహ్మస్వరూపంబు నాత్మఁ దలఁచి॥ (క॥ తనకవ్వెని తర నొకటెఱుఁ। గని కతమున సార్వభౌమగశ్రీఁ బొందన్। మనమునఁ గోరక యుండుటఁ। గని మూలవృద్ధులును మంత్రిగణములు నంతన్॥ (వ॥ అతని సున్మత్తుంగాఁ దెలిసి తదనుజుండయిన వత్సరునికిఁ బట్టంబు గట్టిరి యా వత్సరునికి సర్వర్ధి యను భార్యయందుఁ బుష్పార్ణుండు చంద్రకేతుండు నిషుండు నూర్జుండు వసుభుజయుండు ననునార్వురు తనయులు గలిగి రందుఁ బుష్పార్ణుండను వానికిఁ బ్రభయు దోషయు నను నిద్దఱు భార్యలైరి యందుఁ బ్రభయను దానికిం బ్రాతర్మధ్యందినసాయంబులను సుతత్రయంబును దోషయను దానికిం బ్రదోషనిశీథవ్యుష్టులను వారు

ముష్టరునుబుట్టిరి యందు వ్యుష్టుడను వానికిఁ బుష్కరిణి యను పత్నియందు సర్వతేజుండను సుతుండు పుట్టె వానికి నాకూ
తియను మహిషివలనఁ జక్షుస్సంజ్ఞుండైన మనువు జనించె వానికి నడ్వల యను భార్యయందుఁ బురువు కుత్సుఁడు త్రితుండు
ద్యుమ్నుండు సత్యవంతుండు ఋతుండు వ్రతుండు నగ్నిష్టోముం డతిరాత్రుండు ప్రద్యుమ్నుండు శిబియు నుల్ముకుండు ననుప
న్నిద్దరు తనయులు గలిగిరి యందు నుల్ముకునికిఁ బుష్కరిణి యను దానివలన నంగుండు సుమనసుండు ఖ్యాతియుఁ గ్రతువు నంగిర
సుండు గయుండు నను నార్వురు కొడుకులు పుట్టిరి యందు నంగునికి సునీథ యను ధర్మపత్నివలన వేనుం డను పుత్త్రుం డుదయించి
న॥ మ॥ క్షితినాథోత్తముఁ డాత్మనందనుని దుశ్శీలంబు వీక్షించి దుః ఖితుఁడై యొంటిగఁ దత్పురి న్విడలి యేగె న్వేగ నెందేని త
ద్గతి వీక్షించి మునీశ్వరుల్ గుపితులై దంభోళిసంకాశ వాక్యతతిం జావ శపింప వాఁడు పడె వీకం గూలె నమ్మేదినిన్॥ సీ॥ గై
కొనియపుడు లోకంబ రాజకమైనఁ బ్రజలు దస్కరపీడఁ దల్లడిల్లఁ। గనుఁగొని దుఃఖించి మునులు గతాసుఁడై పడిన వేనుని వల
పలి భుజంబు। మథింప నారాయణాంశంబున నాదిరాజన నొప్పునట్టి పృథుఁడు। జనియించె ననవుడు విని విదురుఁ డమ్మునిఁ గ
నుఁగొని పలికె నోయనఘచరిత। సాధువు సుశీలనిధియును సజ్జనుండు। నలఘు బ్రహ్మణ్యుఁడును మహాత్ముండు నంగ। ధరణి
విభున కసమ్మత సంతాన మెట్లు। గలిగె నయ్యంగపతి యేమి కారణమున॥ వ॥ వినుము నిర్విణ్ణుండగుచుఁ బురంబు విడిచె ధర్మకోవిదులై
నమునులు దండవ్రతధరులు రాజునగు వేనునియందు నే పాపంబు నిరూపించి బ్రహ్మదండంబు బొనర్చిరి యదియునుం గాక
లోకంబుల రాజులు లోకపాల తేజోధరులు ప్రజాపాలనాసక్తులును గావునఁ గల్మషంబు గలిగినం బ్రజలచేత నవజ్ఞానర్హు
లయియుండురు గావున నా వేనుని చేష్టితంబులు శ్రద్ధాగరిష్ఠుండు భక్తుండును నయిన నాకుం బరావరవిదగ్రేసరుండవడు మనీ
వెఱుంగింప నర్హుండవనిన మైత్రేయుండతని కిట్లనియె॥ ....

అంగదపుత్త్రుండగు వేనుని చరిత్రము దెలుపుట.

సీ॥ అనఘాత్మ రాజర్షి యైనట్టి యయ్యంగ మేదినీవిభుఁ డశ్వమేధమఖము। గావింపఁ బుత్త్విగ్జనకాయంబు చేత నాహూతమ
య్యును సురవ్రాతము దా। నాత్మ హవిర్భాగ మంద రాకుండిన నప్పుడు బుత్విక్కు లద్భుతంబు। నందుచు యజమానుఁడు ఘ
నయయ్యంగ మహీవరుఁ జూచి రాజేంద్ర యిట్లు। త్రిదశులిదె పిల్వఁబడియు సంప్రీతి నాత్మ। భాగములఁ బొంద రారైరి భవ్య
చరిత। యేమి హేతువొ యిది నాకు నెఱుఁగఁ జెప్పు। కడగి హోమసంబు దుష్టంబు గాదు మఱియు॥ వ॥ శ్రద్ధాయుక్తులయిన
యీ బ్రహ్మవాదుల చేత సంప్రయుక్తంబులయిన యీ ఛందస్సులు వీర్యవంతంబులై యున్నయవి యీ దేవతాపరాధం
బణుమాత్రంబయిన నెఱుంగ మిట్టి కోటం గర్మసాక్షులయిన దేవతలు స్వకీయ భాగంబులఁ గైకొనకుంటకుఁ గతంబయ్యె
దియో యనిన నయ్యంగుండు దుఃఖితస్వాంతుండై తన్నిమిత్తంబు సదస్యుల నడుగం దలంచి వారల యనుమతింబడసి మౌ
నంబు మాని యిట్లనియె॥ గీ॥ అనఘచరితులార యాహూతులై యును। సర్వగణములాత్మభాగములను। స్వీకరింప రేను జేసిన
యపరాధ। మెట్టిదని వారలిట్లనిరి॥ క॥ నరనాథ నీ దియు నిప్పుడు। పొరసిన దుష్కృతము గాదు పూర్వభవమునన్। బరఁ
గిన దురితంబిది యా। దరమున నెఱిఁగింతు మింత ధన్యచరిత్రా॥ క॥ నీ వింతవాఁడ వయ్యును। భూవర సంతానలాభమును బొం
దమి నా। దేవతలు యాగ భాగము। లీ వేళ భుజింప రైరి యిందుకు నీవున్॥ గీ॥ పుత్త్రకామేష్టిఁ గావించి పుత్త్రుఁ బడయు। మట్లు
జేసిన దేవతలాత్మభాగ। ముర్థి నంగీకరింతురయ్యజ్ఞపురుషు। హరి భజించిన సకల కార్యములు గలుగు॥ వ॥ అనిన నాతండు సం
తానార్థంబు శిపివిష్ట దేవతాకంబయిన పురోడాశంబు చే హోమంబు గావించిన నందదీయ హోమకుండంబునందు హే
మమాల్యాంబరుండైన పురుషుండు హిరణ్మయపాత్రంబున సిద్ధపాయసంబు గొనుచు నుదయించిన నప్పుడు విప్రానుమ
తంబున నా రాజు దత్పాయసంబు నంజలిచేఁ గ్రహించి సంతోషయుక్తుండగుచు భార్యకొసంగె నంత॥ చ॥ కమలదళాక్షి పా
యసము కౌతుకమొప్ప భుజించి భవ్యసంగమమునఁ జేసి తత్క్షణము గర్భముఁ దాల్చి కుమారుఁ గాంచె నా। కొమరుఁడు నంత
మాతృజనకుండగు మృత్యువుఁ బోలి తా నధర్మమునఁ జరింపుచుండెఁ గ[illegible]మండన వేనుఁ డనంగ నిచ్చలున్॥ చ॥ ఎనయఁగ బా
ల్యమునం దనయుఁడు కుమారులఁ గ్రీడవోలె నెమ్మనమున భీతిలేక కృపమాని పశుప్రకరంబు నొంచుచుం। [illegible] నరికట్టి చం
పుచు మిగిల్చి పలుబ్ధకవృత్తి మైశరాసనశరముల్ ధరించి మృగజాతి నసాధుగతిన్ వధింపుచున్॥ వ॥ ఇట్లు పాపప్రవర్తనుం
డై చరియించు కొడుకుం జూచి యయ్యంగుండు వివిధశాసనంబులం దండించియు నతని దుశ్చేష్టితంబులు మానుపం జాలక దుఃఖితా
త్ముండై మనంబున॥ క॥ అనయంబు నిట్టి పుత్త్రుని। గని పరితాపమునుఁ బొందుకంటె నుధరలో। ననపత్యుండగుట యొప్పును। వన

జాఁకు భజించునట్టి వాఁడగు వాఁడుర॥ అని వెండియు నిట్లనియె॥) సీ॥ జనులకుఁ దుష్పుత్త్రకుని చేత నపకీర్తియు నధర్మమును స
ర్వజనవిరోధము నసహ్యవ్యథయును మునుకొని ప్రాపించు నట్టి కుపుత్త్రు మోహంబు విడువఁ। జాలక బహుమానసంగతిఁ
గను నెవ్వఁడ తని గేహంబు దుఃఖాలయంబు। నగు ననిమిషరియా నిట్లను మనుజుండు శోకస్థానమగు పుత్త్రు కతనఁ జేసి। యనుపమ
క్లేశభాజనంబైన గృహము। విడుచుఁ గావున నిట్టి వివేకహీనుఁ। డగు కుపుత్త్రు సుపుత్త్రుఁ గా నాత్మఁ దలఁతు। ననుచు నా రాజు బ
హుదుఃఖితాత్ముఁ డగుచు॥) క॥ తగు మహైశ్వర్యోదయ। మగు గృహమును బ్రజలను బ్రనందిన భాగ్యర। దిగవిడిచి యొక్కఁ
డే నియు। జగతీశుఁ డుస నెనిశీథసమయమున నరిగెర॥)వ॥ అంతఁ దద్వృత్తాంతంబంతయు సుహృద్బాంధవ పురోహితామా
త్య ప్రభృతులైన ప్రజ లెఱింగి దుఃఖింపుచున్న తదనంతరంబ॥) సీ॥ సమధిక బ్రహ్మనిష్ఠాతిగరిష్ఠులౌ భృగ్వాదిమునిసంప్రబృం
దము పుడు। లోకావనైకావలోకనోత్సుకనాటజనులు స్వరక్షకజనవిభుండు। లేమిఁ బశుప్రాయులై మెలంగుటఁ గని యం
త వేనుని మాతయగు సునీథ। యనుమతి నఖిల ప్రజావళికిఁ బ్రియుండైనన వేనుఁ బట్టాభిషిక్తుఁ। జేసె నంతట మహితోగ్ర
శాసనుఁ డగు। వేనుఁ బట్టంబు గట్టుట వినిన మస్త। తస్కరులు సర్పభీతి చేఁ దలఁగు మూష। కముల కైవడిఁ గడగి గహనములకు॥
అంతనతండు॥) చ॥ పగువడిన ష్టలోకపరిపాలక ముఖ్యవిభూతియుక్తుఁడై। పగిన్నృపాసనంబున విభాసితుఁడౌట స్వభావస
ద్ధమై। వరలు మహావలేపమున వారక సంతతమాననీయస। త్పురుషుల నెల్ల నెందుఁ బరిభూతులఁ జేయుచునుండె నిచ్చలుర॥
చ॥ మఱియు నతండు భూగగనమార్గములం దొకవేళ నొక్కఁడే। యరదము నెక్కి త్రుమ్మరు నిరంకుశవృత్తిఁ జరించు మత్తసిం
ధురవిభుపోల్కి సత్పురుషదూషితవర్తనుఁ డై చరింపుచు నిరంతరసుజనాపగాధకృతప్రగమానసుఁడై క్రమంబునర॥) క॥
దివ్యులు వెఱఁగందఁగ బృథ్వీ న్యోమములగల భేరి ద్రేయించెనయ। ష్టవ్యం దాతవ్యం హోతవ్యం విప్రా యనుచున దా
త్రధ్వనుల॥) అని యిట్టులు భేరీరవమున జేసి సమస్త ధర్మములు వారింపర। మానుల పిసీతుఁ డగు వేనుని దుశ్చరితంబు జనము
నోభయమునుగుటర॥) గీ॥ కని కృపాయత్తులగుచు నిట్లనిరి యిట్టి। రాజఘోరభయంబునఁ బ్రజలను బలసి యిరువంకలను భా
ఘవరపఁ జొచ్చె। దారువంబుల వహ్నిచందమునఁ దెలుచ॥)చ॥ అరయన రాజకంబగు మహాభయముం దొలఁగించువారమై।
కరము తదస్త్ర గర్భితుని ఖ్యాపఁ జేసెనయట్టి రోషముర। బరువడి జెం దెమ్మధురసపానము నంబ వివృద్ధి నొందును। య్యురగము నై
జసోషకుని నొంచిన రీతిన సర్వహేతునై॥ అదియునుంగాక॥) క॥ మునుకొని సునీథగర్భం। బున జనియించి స్వభావమున దుర్జనుఁ
డై। గొనయఁ బ్రజాపాలనమున। కును బాల్పడి ప్రజలమానికిఁ గొనఁ జొచ్చెఁగదే॥)వ॥ అదిగాన నీ వేనుండు పూర్వంబున జ్ఞా
నసంపన్నులమైన మనచేత రాజుగాఁ జేయంబడియె నిట్టి వానిని మనము దరమును గూడి స్వార్థింతను లోకరక్షణార్థంబు గావు
నఁ దద్దోషంబు మనలఁ స్పృశింపదు మనమీ దీనోపాలంజేసి పీనిననునయింప వాని గ్రహింపకుండెనేని యీయమున్న లోకధిక్కారా
గ్నిసందగ్ధుండగు వీనిమన తేజోమహాగ్నిచేత భస్మీభూతుం జేయుదమని యాలోచించి గూఢమన్యులగుచు వేనునిం గదియం జ
నియతనికిట్లనిరి॥) క॥ నరపాలక నీ కాయువు। సిరియును బలము సుయశంబు చేకురు వృద్ధిర। బొరయుదు గాక మనమనోహ
రముగ నాశీర్వదించియతి వినయమునర॥)వ॥ ఇట్లనిరి నరేంద్రా యే మొక్క విన్నపంబు చేసెదము వధరింపుము పురుషులకు వా
ఙ్మనఃకాయవృత్తుల వలన నాచరించు ధర్మంబు సమస్తలోకంబుల విశోకంబులం జేయునదంగులై నవారికి మోక్షంబు నిచ్చు
నట్టి ధర్మంబు ప్రజలకు క్షేమకారణంబు గావున నీ యందుఁ జెడకుండుఁగాక యిప్పటికి నీయు ధర్మంబు నాశంబు నొందిననై
శ్వర్యంబు చే రాజు పిష్టవంబడునని చెప్పి వెండియు నిట్లనిరి దుష్టచిత్తులగు నమాత్యుల వలనం దస్కరుల వలనను బ్రజలు నా
శంబు నొందకుండ రక్షింపుచు యథాన్యాయంబుగ వారల చేఁ గరంబు గొనుచునుండు మహీపతి యిహపరసౌఖ్యంబులనందు
నదియునుంగాక నెవ్వని రాష్ట్రంబున నే నిపురంబున నేని యజ్ఞేశ్వరుండైన పురుషోత్తముండు నిజవర్ణాశ్రమోచితంబైన ధ
ర్మంబుగలవారి చేత యజనంబు చేయంబడునట్టి నిజశాసనవర్తియగు రాజువలను సర్వభూతభావనుండు మహాభాగుండు భ
గవంతుండునగు సర్వేశ్వరుండు సంతుష్టుండగునట్టి సకలజగదీశ్వరుండైన సర్వేశ్వరుండు సంతోషించిన రాష్ట్రాధిపతికి స
ర్వసౌఖ్యంబులు ప్రాపించు లోకపాలకులగువారు సర్వేశ్వరునకు బలిప్రదానంబులు సేయుదురు సమస్తలోకదేవ
తాయజ్ఞాదిసంగ్రహుండు వేదమయుండు ద్రవ్యమయుండు తపోమయుండు నగు నారాయణుని విచిత్రంబులైన యజ్ఞంబు
ల చేత యజనంబు చేసిన నీకు నుభయంబగు మోక్షంబును గలుగుఁ గావున నీ రాజ్యంబ నమశంబులు సేయుమని యాజ్ఞాపి పు
మనీ దేశంబునఁ జేయంబడిన యజ్ఞంబుల చేత హారికళాయుక్తంబులగు దేవగణంబులు స్విష్టంబులై తుష్టంబులగుచు భవదీ

యవాంఛితార్థంబులిత్తురుఁ గావున దేవతాతిరస్కారంబు నీకు యుక్తంబు గాదు వేదచోదితంబులగు ధర్మంబులందాసక్తుండ
వు కమ్మనిన వేనుండిట్లనియె॥)క॥ మునులార మీరలిప్పుడు। ననునీగతిఁ బలుచదనమునం బలికితిరై। ననుమీరలధర్మముఁ దగ। న
నయముధర్మంబటంచు ననియెదరైనన్॥ అదియునుం గాక॥)చ॥ ఎనయఁగ జారకామినిని జేకొని ముచ్చిలి జారపూరుషున్।
దనపతిఁ గాదలంచు గతిఁ దద్దయు మూఢమనస్కులై తన। నరపాలరూపము ధరించిన యీశ్వరు నన్నెఱుంగక। న్యనిభ
జియింప మీరిహపరోన్నత సౌఖ్యములందరెన్నఁడున్॥)వ॥ అని మఱియు నిట్లనియె యజ్ఞపురుషుండన నెవ్వఁ డెవ్వనియందు మీ
కు భక్తిస్నేహంబులుదయించె భర్తృస్నేహవిసారంబులై యోషిద్గణంబులు జారునందు సేయు భక్తిచందంబునఁ బలికెద
రదియునుం గాక॥)క॥ హరిహరహిరణ్యగర్భ। స్వరధీశ్వర వహ్ని శమన జలధిపతి మరు। న్నరవాహన శశిభూరవి। సురము
ఖ్యులు నృపశరీరసూచకులగుటన్॥)క॥ పరికింపను భజింపుఁడు। ధరణీశుఁడు సర్వదేవతామయుఁడగుట। త్సరముఁడుగుఁడు
నాకంటెను। బురుషుఁడు మఱియెవ్వఁ డగ్రపూజార్హుఁడిలన్॥)వ॥ అదిగాన మీరు నాయందు బలివిధానంబులు సేయుఁడని
పాపకర్ముండును సన్మార్గవర్తనంబు నష్టమంగళుండును విపరీతజ్ఞానుండును నగు వేనుండు పండితమానియగుచుం బలికి మునులవచ
నంబులు నిరాకరించి యూరకుండిన మునులు భగ్నమనోరథులై తమలో నిట్లనిరి యీ దారుణకర్ముండైన పాపుండు హతుం
డు గాక జీవించెనేని వీనిచేత నీజగంబులు భస్మంబులు గాఁగలవది నిశ్చయంబు దుర్వృత్తుండగు వీఁడు మహారాజసింహాసనం
బునకర్హుండు గాఁడితండు మున్ను నేంద్రేశ్వరుననుగ్రహంబున నిట్టి విభూతియుక్తుండయ్యె నట్టి యజ్ఞపతియైన శ్రీవిష్ణుని నిందిం
పుచున్నవాఁడు గావున నిర్లజ్జుండైన యీ హరిదూషకుని హననంబు సేయవలయునని మునులుద్యోగించి యాత్మప్రకాశితంబైన
క్రోధంబునం జేసి హుంకారమాత్రంబున నాయీశ్వరనిందాహతుండగు వేనునిం బొలియఁ జేసిరంత॥)క॥ అరయ సునీథ
యు శోకాతురయై తనసుతుఁడగు నృపు దొరిగినఁ దదనం। తరమునను యోగశక్తిన్। బగువడి నిజతనయతనువు బరిపాలించెన్॥
అంతనొక్కనాఁడు॥)సీ॥ మునివరేణ్యులు భక్తినరసరస్వతీసలిలంబులను గృతస్నానులగుచు। మునుకొని తత్తీరమున నగ్ని
హోత్రముల్ విలసిల్లనియతిఁ గావించి యచటఁ। దవిలి సత్పురుషకథావినోదంబులు సలుపుచునుండంగ సకలలోక। భ
యదంబులగు మహోత్పాతముల్ దోఁచిన మసలి లోకంబుల మంగళములు। పొరయకుండెడుగాక నిబుద్ధిలోనఁ। దలఁపు
చుండఁగఁ బెలుచ నుదగ్రమైన। సర్వదిశలను బాంసువర్షంబు గురిసెఁ। దస్కరులు సర్వజనుల విత్తములు గొనిరి॥)వ॥ ఇట్టి లో
కోపద్రవంబెఱింగి జననాథుండుపరతుండగుటం జేసి జనపదంబులరాజకంబులై యన్యోన్యహింసల నొందుచుం దస్కర
బాధితంబులగుచునుండుట నెఱింగియుఁ దన్నివారణంబునకు సమర్థులయ్యును చోరాదిబాధలం గనుఁగొనుచు మునులు వా
రింపక యుండిరి సమదర్శనుండును శాంతుండును మననశీలుండునగు బ్రాహ్మణుండు దీనుల నుపేక్షించిన నతని తపంబు భిన్నభాం
డగతంబైన క్షీరంబు చందంబున క్షయించుం గావున నంగవంశాధీశ వంశోద్భవులు హరిపదాశ్రయులగుట నమోఘసత్త్వని
ష్ఠులగుటం జేసి వీరల వంశంబు విచ్ఛిత్తి నొందింపననర్హంబు గాన స్థాపనీయంబని నిశ్చయించి మృతుండైన వేనుని కళేబరంబు డ
గ్గరవచ్చి తమూరుమథనంబు గావింపనంత॥)సీ॥ ఘనకాకకృష్ణసంకాశవర్ణుండును హ్రస్వావయవుఁడు మహాహనుండు।
హ్రస్వబాహుండును హ్రస్వపాదుండును నిమ్ననాసాగ్రుండు నెఱయు రక్త। నయనుండు దామ్రవర్ణశ్మశ్రుకేశుండునతి
దీనవదనుండునైన యట్టి। యొక్కనిషాదకుండుదయించి యేమి సేయుదునని పలుకుచునున్నఁ జూచి। పరమమునులు నిషీదయను
చుఁ బలుకుటయును। దానవాఁడు నిషాదాభిధానుఁడయ్యె। నతని వంశ్యులు గిరికాననలందు వేను। కల్మషముఁ దెల్పుచుండిరిక
డఁక మఱియు॥)క॥ కనివారనపత్యుండగు। మనుజేంద్రుని బాహులంతమథియించిన నం। దనఘుండగు నొకమిథునము। జనియిం
చెను సకలజనులు సమ్మదమందన్॥)వ॥ అందు లోకరక్షణార్థంబుగా నారాయణాంశంబున నొకపురుషుండును హరికి నిత్యా
నపాయినియగు లక్ష్మీకళాకలితయై గుణంబులకు భూషణంబులకు నలంకారప్రదాత్రియనఁగు కామినియు జనియించె నంత
దుఁ బృథుయశుండగుటనతండు పృథుచక్రవర్తియను పేరం బ్రసిద్ధుండయ్యె నంగనయు నర్చియను నామంబు వడసె నదుచున
తని వరియించె నాసమయంబున॥)సీ॥ అంబరంబునఁ గురియించిరమరులు మునినాథవితతి మోదంబంద విరులవానఁ। బరమానురక్తి
శుంభల్లీలఁ జూపట్టె సురపతి వీటనచ్చరలయాట। గర్గరసాయనక్రమమునవీతెంచెఁ బరసైన తేటకిన్నరులపాట। యనిమిష
కరహతంబై చాలఁజెలఁగెపు బ్రభవోత్సవాకరమంద భిరవంబు। మునినుతి చెలంగె శిఖిగుండముల వెలింగె। నంతనచటికిస
రసీరుహాసనుండు। గరుడగంధర్వకిన్నరగణముతోడ। వర్తిఁ జనుదెంచె సన్మోదమతిశయిల్ల॥)అంత॥)కవిరాజవిరాజితము॥

అరయఁగ వైన్యుని దక్షిణహస్తమునందు రమారమణీసుమనోహరలలితాయుధచిహ్నము పాదములందు సమగ్రహలాం
కుశ భాస్వరకులిశ ధ్వజ చాప సరోరుహ శంఖవిరాజితరేఖలు శుంభురగతి నొప్పఁ బితామహముఖ్యులు చూచి సవిస్మయులై
మరియును॥ వ॥ ఇతండు నారాయణాంశసంభూతుండితని యంగన రమాంశసంభూతయుం గానోపుదురని తలంచి రయ్యవ
సరంబున బ్రహ్మవాదులగు బ్రాహ్మణోత్తము లతనికి విధ్యుక్తప్రకారంబున రాజ్యాభిషేకంబు గావించు సమయంబున॥ క॥
సరిదంభోనిధి ఖగ మృగ ధరణీసుర వత్స పర్వత ప్రముఖములై పరఁగిన భూతశ్రేణులు నగవరునకుఁ దగ నుపాయనములి
చ్చిరొగిన్॥ గీ॥ సమధిక ఖ్యాతి నా పృథుచక్రవర్తి దేవి యగు నర్చితోఁగూడ దివ్యవస్త్ర గంధమాల్య విభూషణకలితుఁడగు
చుఁ బావకునిఁ బోలి సభ భాసి యయ్యె॥ సీ॥ రాజరాజా పృథురాజుకు హేమమయంబైన వీరవరాసనంబు జలపతి జల
కణస్రావకంబగు పూర్ణచంద్రసన్నిభ సితచ్ఛత్రము మరి పవమానుఁ డమలశోభనమగు వాలకేశాసమంచిత సితచామర
ములు ధర్ముండు నిర్మలోద్యత్కీర్తిమయమగు మహనీయ నవపుష్పమాలికయును జంభవైరి కిరీటంబు శమనుఁ డఖిలజనని
యామకదండంబు జలజభవుఁడు నిగమమయకవచమును వాణీలలామ యచ్ఛమగు నవ్యహారంబు లిచ్చె మరియు॥ సీ॥ దా
మోదరుండు సుదర్శనచక్రంబు నవ్యాహతైశ్వర్య మబ్జపాణి చంద్రార్ధధరుఁడను చంద్రఖండదశకమనీయ కోశసంకలి
తఖడ్గ మంబిక శతచంద్రమను ఫలకముఁ జంద్రుఁ డమృతమయ శ్వేతహయచయంబు త్వష్ట రూపాశ్రయోదాత్తరథంబును
భానుండు ఘృణిమయ బాణములును శిఖి యజగోజవిషాణసంచిత మహోజగవనంబగు చాపంబు నవనిదేవి యోగమయ
మైన పాదుకాయుగము గగనచరులు గీతాదు లిచ్చిరి సంతసమున॥ వ॥ వెండియుం బ్రతిదినంబు నాకాశంబు పుష్పంబులు గురి
యించె మహర్షులు సత్యంబులైన యాశీర్వచనంబుల సముద్రుండు శంఖంబు నదంబులు పర్వతంబులు నదులు నురథమార్గంబు
లొసంగె నదనంతరంబ సూతమాగధవందిజనంబులు దన్ను నుతియించినం బ్రతాపశాలి యగు నవ్వైన్యుండు మందస్మితసుం
దరవదనారవిందుండై చతురవచనరచనుండగుచు మేఘగంభీరభాషణంబుల నిట్లనియె॥ సీ॥ వందిమాగధసూతవరులార నా
యందుఁ గమనీయగుణములు గలిగెనేని యర్థంబు నుతిఁ జేయ నవి లేవు నాయందు నవి గాన మీ నుతి వ్యర్థమయ్యె నిట మీఁద గు
ణముల నేపారియుండిన నపుడు నుతించెదరు గట మీరు సభ్యనియుక్తులై చతురతను నుత్తమశ్లోకుని గుణముల సోకభావప్రసిద్ధ
ములు గాన సన్నుతి సేయుఁడు జుమీ యతని బహువిధ భావంబుల నుతింప నలవిగాక నేయుండుదు గదియుఁ గాక చతుర సూ
తులార మాగధజనములార॥ వ॥ మరియు మహాత్ముల గుణంబులు దనయందు సంభావితంబులు సేయ సామర్థ్యంబు గలిగిన
నందు మహాత్ముల గుణంబులు ప్రసిద్ధంబులు గావున నందు సమంబుగా నెట్లు నుతింప వచ్చు నెవ్వండేని యొకండు శాస్త్రా
భ్యాసంబునం దనకు విద్యా తపో యోగ గుణంబులు గలుగునని పలికినవాని జ్ఞాదిసభ్యులు పరిహసింతురది కుమతియగు వాఁ
డెఱుంగండది యెఱుంగనుం గాక॥ క॥ అతిపరిశుద్ధులు లజ్జాన్వితులును మహోదారులధికనిర్మలు లాత్మస్తుతి పరనిందల సోమము
లతిహేయములని తలంతు రాత్మల నెపుడున్॥ క॥ వందిజనంబులు లోకములందు నవిదితవరకర్తులగు భూపతులన్ నందించు
టశక్యంబై నందగ మనుతింప శిశుజనంబుల పగిదిన్॥ క॥ అని సూతవందిమాగధజనులా నరనాయకుని వచనములు విని యోగాన్
ముని చోదితులై క్రమ్మఱ ననురాగము లుప్పతిల్ల నమ్మనుజేశున్॥ అమ్మృతోపమానంబులయిన మధురవాక్యంబుల నిట్లనిరి॥
క॥ వేనాంగసంభవుండవు శ్రీనాథకళాంశజుఁడవు చిరతరగుణసన్నాహుఁడవతర్కితమైన భవన్మహిమఁ బొగడ నలవి
యె మాకున్॥ క॥ అని వెండియు నిట్లనిరైన ననుసేకమార్గంబు గలదు నందింప భవద్ఘనచరితామృతపానంబునఁ జేసి యిమ్ము
నుల వచనములఁ జేసితగన్॥ వ॥ శ్లాఘ్యంబులయిన భవదీయచరిత్రంబుల స్తుతియించెద మనియిట్లనిరి॥ సీ॥ ఈ వైన్యుఁ డఖి
లలోకావళిధర్మానువర్తనముల నెప్పు వరలఁ జేసి ఘనధర్మమార్గవర్తనులలో ధుర్యుఁడై ధర్మసేతువుఁ బ్రీతిఁ దగిలి ప్రోచు
ధరను శాత్రవుల నుదండించు నష్టదిక్పాలకమూర్తిసంకలితుఁడగుచు నయ్యయికాలంబులందు దండదండములఁ బ్రజారం
జనములఁ గనర్చు సవనసద్వృష్టికరణాది సత్కృతాట నుభయలోకంబులకుఁ బ్రీతి నొదవఁ జేయు న్యాయమార్గంబునను
భూజనాళిధనముఁ బుచ్చుకొమ్మనిచ్చు సూర్యునిఁ బోలి యితఁడు॥ మరియును॥ సీ॥ సర్వభూతములకు సముఁడును పర్యాప్తి క్రమ
మున లోకాపరాధములకు హెచ్చాంతిసంయుక్తుఁడై సహింపు మహాత్ములగు వారి మొడఁ గృపాయత్తుఁడగుచు నరరూపుఁ
దాల్చిన హరిమూర్తి గావున నింద్రుండు వర్షించినట్లు ప్రజల రక్షించుగతి దాన రక్షించు నమృతాంశుసన్నిభవదనాబ్జ నస్మి
తానురాగమిళితావలోకన ధ్రాజఁ జేసి సకలజనులను సంప్రీతి నంధరింపఁ జేయు నవ్యక్తమును గూఢదర్తుఁడగుచు శత్రుప

రులకసాధ్యుఁడై సంచరించు॥)వ॥ అని వెండియుం బ్రవేశనిర్గమశూన్యమార్గనిరూఢకార్యుండును నపరిమితమహత్త్వాదిగుణైకధాముండును సముద్రునిభంగి గంభీరచిత్తుండును వగు ప్రవృత్తుండు వరుణునింబోలి సంవృతాత్ముండును శాత్రవాసహ్యప్రతాపయుక్తుండును రాసమండు సమీపవర్తియయ్యు నసూరసునిభంగి వర్తింపుచు వేనారణిజనితహుతాశనుండును హుతాశను చందంబున నన్యదుష్ప్రధర్షుండును చారులవలన సకలప్రాణిబాహ్యాభ్యంతరకర్మంబులఁ దెలియుచు దేహధారులకు నాత్మభూతుండయ్యు నుదాసీనుండయిన వాయువుభంగి వర్తించుచు నాత్మస్తుతినిందలవలన నుదాసీనుండగుచు ధర్మపథంబున వర్తించుచు నాత్మీయసుతసుహృజ్జనులవలన నదండ్యులఁ గలిగిన నుదండించు నాత్మశత్రుపుత్త్రులైన నదండ్యులఁ దండింపఁడు తన యాజ్ఞాచక్రంబు ప్రతిహతంబగుచు మానసాచలపర్యంతంబు వర్తింప సూర్యుండు నిజకిరణంబులచేత నెంతపర్యంతంబు భూమిం బ్రకాశింపం జేయు నంతపర్యంతంబు నిజగుణంబులచేత లోకంబులరంజిల్లం జేయునదియునుం గాక ప్రకృతిరంజకంబులయిన గుణంబులచేత దృఢవ్రతుండును సత్యసంధుండును బ్రహ్మణ్యుండును సర్వభూతశరణ్యుండును వృద్ధసేవకుండును మానప్రదుండును దీనవత్సలుండును పరవనితామాతృభావనుండును తన పత్నిన యర్ధశరీరంబుగాఁ దలంచువాఁడునగుచుం బ్రజలయెడఁ దండ్రివలెఁ బ్రీతి సేయుచు రక్షింపుచునుండును మఱియు॥)సీ॥ తలఁపోయఁ బ్రహ్మవిద్యానిష్ఠజనములకిం నయంబుగాఁ గింకరుండయినవాఁడు। నఖిలశరీరగుణాప్తసుహృజ్జనతానందకరుఁడ నన లరువాఁడు। సంసారఘనకర్మసంగహీనులయందు సంగసంప్రీతుఁడై జరుగువాఁడు। మార్గనుతజనసందోహంబునకును గ్రదండధరుండనఁ దనరువాఁడు। ప్రకృతిపురుషకావేశుఁడై పరగునట్టి। భగవదవతారయుక్తుఁడై నెగడువాఁడు। నగుచు వర్తించు సమ్మోదమతిశయిల్లఁ। జారుతరమూర్తియా రాజచక్రవర్తి॥)తే॥ మఱియుం ద్రవ్యధీగుణంబుగా టస్థుండు పరమాత్మయు బ్రహ్మాకారరూపుండునగు వాఁడునై యుదయించెం గావున నితనియందు నవిద్యారచితంబై ప్రతీతంబగు భేదంబు నిరర్థకంబగునని పెద్దలగు వారలు మాటిగని యుఱియుని ల్లనియె॥)సీ॥ ఉదయాద్రిపర్యంతమురీతలంబెల్ల వీరుఁడై రక్షించి వెలయునీతఁ। డొకనాఁడు విజయయాత్రోత్సవంబె పారసన్నద్ధుఁడై మణిస్యందనంబు। నెక్కి చాపముఁ బూని దిక్కులఁ బాగ్యనిపగిదిని శత్రుభూపాలతమముఁ విరియింతునని చాలు వెలుగొందుచును ధరాచక్రప్రదక్షిణశాలియగుచు। నిగుడు నెడ సర్వదిక్పాలవరసమేత। పార్థివోత్తమునికరము పాయనంబు। లిచ్చిరి తనఁ జక్రపాణికి నెనయనాది। భగణిఁ భుఁడని నుతియించి దలఁతురనుచు॥)క॥ ఈనృపతిధరాచక్రము। ధేనువుఁగాఁ జేసి పితుకు ధృతి నఖిలపదార్థానీకము విబుధులు సన్మానింపఁగఁ బ్రజకు జీవనప్రదుఁడగు మఱి॥)చ॥ అసురవరేణ్యుఁ బోలి యనయంబు నితండును గోత్రభేదనాత్వమునఁ జెలంగుఁ దానజగవప్రదరాసనశింజినీనినాదమున విరోధిభూపతులు దల్లడమంద నసహ్యసింహవిక్రమమున సంచరించునని కౌతుకమొప్పఁగఁ బల్కె వెండియుఁ॥ ఇట్లనిరి॥)చ॥ సకలజగన్నుతుండితఁడు చారుయశోనిధి యశ్వమేధముల్ ప్రకటముగా శతంబొదవఁ బావనమౌ సరస్వతీతటీనికటధరిత్రిఁ జేయుతఱి నేర్పున నంతిమయాగమునం దమంగొం జకమఖసాధనాశ్వమును జంభవిరోధిహరించునుగ్రతన్॥)సీ॥ ఒకనాఁడు జనవందిరోపవనమునకుఁ జనియందు సద్గుణశాలిదైన। ఘనునిసనత్కుమారునిఁ గాంచి యిమ్మునివరుఁ బ్రహ్మతనయాన వరుస భక్తిఁ। బూజించి విజ్ఞానమును బొందు దేని చేబ్రహ్మవేత్తలు మునిప్రవరులవ। భాషితముక్తిసంపన్నులై వర్తింతురిమ్మహారాజు మహితలంబు। నందు విశ్రుతవిక్రముఁడగుచు మిగులఁ। దనకథావళి భూప్రజాతతిను తింప। నక్కడక్కడ వినుచు శౌర్యమున నఖిల। దిక్కులను గెల్చి వర్తించు ధీరయశుఁడు॥)వ॥ ఇట్లు పాటితవిరోధిమనశ్శల్యుండును రాసురజేగీయమాన నిజవైభవుండునైన ధరాచక్రంబున కీర్తితుండు రాజయ్యెడినని యివ్విధంబున స్తోత్రంబు సేసిన వందిమాగధసూతజనంబులం బృథుచక్రవర్తి పూజించి మఱియుం బ్రాహ్మణభృత్యామాత్యపురోహితపౌరజానపదతైలికతాంబూలికనియోజ్యప్రముఖాశేషజనంబుల నందఱ తత్తదుచితక్రియలం బూజించె

పృథుచక్రవర్తి గోరూపధారిణియగు భూమివలన నోషధులఁ బితికించుట.

నని మైత్రేయుండు చెప్పిన విని విదురుం డిట్లనియె॥)సీ॥ ఏమినిమిత్తమై భూమి గోరూపిణియయ్యె దానికి వత్సమయ్యె నెద్ది। గొనకొని దోహనమునకు నర్హంబయిన పాత్ర మెయ్యది దోగ్ధ లెవరు గలరు। మొదలయా పృథువేప దార్థముల్ బితికెను బరికింప నవనిస్వభావమున। విషమమైయుండియు వెలయంగ నేరీతి సమమగుట జెందె నను జంభవైరి। క్రతుహయంబును గొనిపోవఁగా నృపమెద్ది। శ్రీరనిధియైన బ్రహ్మకుమారువలనఁ। గలితవిజ్ఞానియగుచు నేగతిని బొందె। నని యను చారిత్ర మైత్రేయ యదియుఁ గాక॥)వ॥ మఱియు బరబ్రహ్మంబు భగవంతుండు పుణ్యశ్రవణకీర్తనుండు సర్వనియామకుండు నగు కృష్ణుని యవతారాంతరా శ్ర

యంబగుదివ్యకథలనుభగవంతుండయినపుండరీకాక్షుండుపృథ్వవతారంబుధరియించిగోరూపిణియగుపృథివిం బితికినయ
ది మొదలగుపుణ్యకథలనన్నియునీకునధోక్షజునకుదాసుండనైననాకు నెఱుంగింపుమనినవాసుదేవకథాసంప్రీతచేతస్కుం
డగువిదురుంబ్రశంసించిమైత్రేయుండిట్లనియెనట్లుబ్రాహ్మణజనంబులచేతరాజ్యంబునం దభిషిక్తుండగుచుసకలప్రజా
పాలననియుక్తుండై పృథురాజ్యంబు సేయుచుండనంతనీరసయైనధరిత్రియందన్నరహితలగుచుంబ్రజలుక్షుత్పీడాక్షీణ
దేహులై వైన్యునిఁజూచియిట్లనిరి॥ క॥ అరయంగ నేము బుభుక్షా। పరిపీడంబడితిమయ్య పైకొని తరుకో। టరజనితవహ్నిచే
తను। దరికొనువృక్షంబుపోలిధరణీనాథా॥ క॥ శరణశరణ్యుఁడవగునిను। శరణము వేఁడెదము మాకు సత్కృపసన్నం। బరసి కృ
పఁజేసి ప్రోవుము। నరనాయక యనుచుఁ బ్రజలునతులై పలుకన్॥ క॥ వినిదానికిసదుపాయము। జననాయకుఁ డాత్మఁ దలఁ
చి సక్రోధుండై। ధనువున బాణముఁ దొడఁగెను। ఘనరౌద్రుండైన త్రిపురఘస్మరుపగిదిన్॥ ఇట్లుదొడఁగిన॥ క॥ మహిపతిన
ప్పుడుగనుఁగొని। మహి గోరూపమునఁ గంపమానయునగుచున్। గుహసండగులుబ్రభుఁగని। గహనంబునఁ బారుహరిణికైవ
డిఁ బారెన్॥ వ॥ ఇట్లుధరణిపారిననతండునుగుపితారుణేక్షణుండై వెంబడింగిలినద్దిక్కులనువిదిక్కులనుభూభాగనభోభా
గంబులనెక్కడఁజనియెనక్కడక్కడికి వెనుదగిలి యుద్యతాయుధుండై చనుచుండునవ్వైన్యునింగని మృత్యుగ్రస్తలగు
ప్రజలచందంబుననన్యశరణ్యయై యతిభయంబునంబరితప్యమానహృదయయగుచు నిట్లనియె వైన్యా ధర్మజుండవాపన్న
వత్సలుండవుమహాత్ముండవుసకలప్రాణిపరిపాలనావస్థితుండవు నైననీవుదీనయునంబాపరహితయునంగామినియునగుననువధి
యింపంబూనియేల వెనుదగులుచున్నవాఁడవుధర్మతత్త్వంబెఱుంగువారుసతీజనంబులుకృతాపరాధులైనందీనవత్సలతంజే
సివధియింపరనిపలికిమఱియునాధరణిపృథుచక్రవర్తికిట్లనియె॥ క॥ జననాథచంద్ర యీభూ। జనకోటికి యానపాత్రసదృశస్థితి
తో। ఘనదృఢశరీరయగు నే। నను యము నాధారభూతయగుచుం జరింతున్॥ గీ॥ ఇట్టినన్నుఁ గృపామతినొడలనిటువి। పాటన
ముఁ జేసి ద్రుంచిన ప్రజలు నీట। మునుఁగకుండంగ నేరీతి ననఘచరిత। యరసిరక్షింతువనిన నతండవనికనియె॥ వ॥ ధరిత్రీ మదీ
యాజ్ఞోల్లంఘనంబు సేయుచున్నదానవదియుంగాక నీవుయజ్ఞంబులందుహవిర్భాగంబులననుభవింపుచు ధాన్యాదికంబు
లవిస్తరింపంజేయక గోరూపంబుధరియించి యనయంబుఁదృణభక్షణంబు సేయుచుం బాలుంబితుకక నీయందడంచికొం
టివి నీయందున్నయోషధీబీజంబులు బ్రహ్మచేతంబూర్వంబునందెకల్పింపంబడినయవి వానిని నీదేహమందడంచికొని
యుప్పుడీయక మూఢహృదయవు మందమతివియునై యపరాధంబుఁ జేసినదుష్టురాలవగుట నిను నాబాణంబులచే జర్ఝరీభూ
తశరీరంజేసివధియించి నీమేనిమాంసంబునంజేసి క్షుద్బాధితలుదీనలునగు నీప్రజలయార్తినివారించెద నీవు కామినివంటివి
స్త్రీపురుషనపుంసకులలో నెవ్వండేనిభూతదయలేకస్వమాత్రపోషకుండగుచునిరనుక్రోశంబున భూతద్రోహియై వర్తిం
చువానిరాజులువధియించిననవ్యర్థంబుగాదుగానఁ దానఁ బాపంబుపొరయదు నీవుకామినివైనను దుర్మదయు స్తబ్ధయునగు
చుమాయాగోరూపంబునంబారిపోవుచున్ననిన్నుఁ దిలలంతఖండంబులు చేసి నాయోగమహిమం బ్రాణికోటి నుద్ధరించె
దననిపలికిరోషభీషణాకారంబుధరియించిదండధరుండునుంబోలివర్తించుపృథునింజూచివడంకుచు మేదిని ప్రాంజలియై యిట్ల
నినుతియింపందొడంగె॥ క॥ ఓనాథపరమపురుషుఁడ। వై నిజమాయాగుణంబులందినకతన। న్నానావిధదేహములం। బూను
చుసగుణుండవగుచుబుధనుతచరితా॥ అట్టినీవు॥ క॥ ననుసకలజీవతతికిని। మునునీవాధారభూతముగ నిర్మింపన్। వినునాయం
దుఁ జతుర్విధ। ఘనభూతవిసర్గమర్థిఁ గైకొనవలసెన్॥ అట్లయుండన్॥ క॥ నను నుద్యతాయుధుఁడవై। మనుజేంద్ర వధింపఁ
బూనితి మసలెదు నీకం। టెని తరులెవ్వరినిపుడే। ఘనముగ శరణంబుఁ జొత్తుఁ గరుణాభరణా॥ అదియునుంగాక॥ సీ॥ అనఘ స్వ
కీయంబునై యతర్కితమునై మహిమనొప్పినభవన్మాయచేత। సకలచరాచరసర్గంబు నిర్మించి ధర్మార్థపరుఁడవై తనరుదీ
శ। నీవి క్రమమున నీ నీరజలోచన సకలలోకములకు దుర్గయము దలఁప। దగునట్టినీవుస్వతంత్రుఁడవగుటను బ్రహ్మబుట్టించి
యా బ్రహ్మచేత। సకలజగములఁ జేయించుతు సమర్థఁ బేర్చి। యేకమయ్యును మహాత్మ యనేకవిధము। లగుచు వెలుగొందుచుందు
వీయఖిలమందుఁ। జారుతరమూర్తియో పృథుచక్రవర్తి॥ వ॥ మఱియు మహాభూతేంద్రియకారకచేతనాహంకారంబుల
చేతనాహంకారంబులను శక్తులం జేసియీజగంబులకుత్పత్తిస్థితిలయంబులఁ గావింపుచు సముత్కటనిరస్తశక్తులుంగలపు
రుషునకు నమస్కరించెద నట్టిపరమపురుషుండవైననీవు నిజనిర్మితంబు భూతేంద్రియాంతఃకరణాత్మకంబునైనయీవిశ్వం
బుసంస్థాపింపంబూని॥ సీ॥ ఆదివరాహంబవగుచు రసాతలగతనైననన్ను నక్కటికతోడ। నుద్ధరించితివట్టి యుదగ్రభాగం

బునందర్థినున్న నేననేఁడి నావ | యందున్న నిఖిల ప్రజావళి రక్షింపఁ గోరి యీ పృథురూపధారి వై తి | వట్టి భూభరణుఁడ వైన నీ
విపుడుప యోగ నిమిత్తంబుగా నుగ్ర చరుఁడ | వగుచు నన్ను వధింతు నను చు బుద్ధిఁ | దలఁపుచున్నాఁడవిది విచిత్రంబు గాదె | విశ్వ
సంపాద్య నిరవద్య వేదవేద్య | భవ్యగుణసాంద్ర వైన్యభూపాలచంద్ర || వ|| కావున నీశ్వరగుణసర్గరూపంబయిన మాయచే
మోహితాంతఃకరణుల మైన మావంటి వారల చేత హరిభక్తుల చేష్టితంబెఱుంగఁబడదన్న హరిచేష్టితంబెట్లెఱుంగంబడు న
ట్టి జితేంద్రియ యశస్కరులైన వారలకు నమస్కరింతు నను చు నివ్విధంబున నంగోపప్రస్ఫురితాధరుండై న పృథుని నభినుతిం
చి ధైర్యంబవలంబించి వెండియు నిట్లనియె || క|| విమలాత్మ నాకు నభయము | సమకూరెడునట్లు గాఁగ సన్మతి నీ క్రో | ధము నుప
శమించి కరుణిం | పుము నా విన్నపము విను ముపురుష నిధానా || క|| ధర విరులు గందకుండఁగ | సరసగతిం బూవుఁ దేనెఁ జవిగొ
ను నిందిందిరవిభుఁ డై వడి బుధుఁడగు | పురుషుండు సారాంశమాత్మ బూని గ్రహించున్ || సీ|| వినుమయ్య తత్త్వదర్శనులైన య
ట్టి సన్మునుల చే నైహికాముష్మికంబు | లైన ఫలప్రాప్తికర్థిఁ గృష్యాద్యగ్నిహోత్రాద్యుపాయంబులుర్వి మీఁద | దృష్టంబు
లును సుచరితములు నగుచుఁ దా నెనయంగఁ దదుపాయ మెవ్వఁడాద | రించును వాఁడు ప్రాపించుఁ దత్ఫలమును విద్వాంసు
డై నను వెలయఁ దీని | నాదరింపక తనయంత నాచరించె | నేని యాయాసమే యగుఁ గాని తత్ఫ | లమును బొందఁడు బహుళ కా
లమున కైన | వినుత గుణశీల మాటలు వేయు నేల || అని మఱియు మహి యిట్లనియె || చ|| జలరుహగర్భు చేత మును జాలఁ సృజింపఁ
గఁబడ్డ యోషధుల్ | గలుషమతిం ధృత వ్రతులుగాని యసజ్జనభుజ్యమానలై | మెలఁగుటఁ జూచి యేను నృపపుంగవులు మాన్పమిఁ
జోరబాధలన్ | బలు ముఱుఁ బొందితా నపరిపాలితనై కృశియించి వెండియున్ || క|| అనుపమ మఖ కర్మ క్రియ | లనయము లే
కుంట నేన నాదృత నగుచున్ | జన నాయక యీ లోకము | ఘనచోరీభూతమగుటఁ గనుఁగొని యంతన్ || క|| సవనాదిసిద్ధి కొఱ
కై | తవిలి తదీయౌషధీవితతులను ధరణీ | ధవ యే నవుఁ గ్రసించితి | నవియును నా యందు జీర్ణమయ్యెఁ గడంకన్ || క|| విను వాని
నొక యుపాయంబునఁ గ్రమ్మఱఁ బడయ వచ్చు భూవరచంద్రా | వినుమది యెఱిఁగించెద నీ | కును వత్సలురాల నగుట నన ఘ
చరిత్రా || క|| అనయము నాకొక వత్సము | ననురూపసుదోహనమ్ము ననురూప కదో | గ్ధను గల్పింపుము దగనై | నను నీ భూత
ములకవని నాయక దానన్ || క|| పరగ నభీప్సితములు బల | కరములు నగు నన్ను ముగ్ధకలితములగు భా | సురకామంబులఁ బితికె
ద | నరనాయకచంద్ర వినుము నా వచనంబుల్ || చ|| మనుజవరేణ్య యేను విషమస్థలినై యిపుడున్న దానఁ గా | వున జలదాగ
మోదిత పయోనివహంబు తదాగమంబు పో | యిన నుదకంబు వుల్ పుడమినింక కయుంతటనిల్చునట్లు గా | మనునిభ నన్ను నిప్పు
డు సమస్థలినై పెను పొందఁ జేయవే || క|| అని యివ్విధమున నా భూ | వనితామణి వలుకు మధురవచనంబులు దా | వినియను రా
గముడనమున | మునఁ గడలు కొనంగ రాజముఖ్యుండంతన్ || చ|| మనువును మూడఁ జేసి గరిమన్నిజపాణితలంబులీలఁ దో | హ
నముగఁ జేసి యం దసకలౌషధులన్ బితికెన్ గ్రమంబునన్ | దనరఁగ దద్విధంబున నుదత్పృథువత్సలయైన భూమి యం | దనయ
ము వారు వారు ప్రియంబగు కోర్కులఁ బొందిరున్నతిన్ || సీ|| బలసి బుధుల్ బృహస్పతి వత్సకంబుగా నర్థించి తమయిం
ద్రియంబులందు | నంచితచ్ఛందోమయక్షీరమును దేవతలు సురరాజవత్సకము గాఁగఁ | గనకపాత్రమునందుఁ దనరు నో
జోబలవీర్యామృతంబునై వెలయుఁ బయము | దైత్యదానవులు దైత్య శ్రేష్ఠుఁ డగుగుణవంతుఁ బ్రహ్లాదు వత్సంబుఁ జేసి | స
త్సురాసవపయ మాయసచషకమున | నప్సరోజన గంధర్వులలరి యపుడు | దనరు విశ్వావసును వత్సమును గఁ జేసి | పద్మమయ
నిర్మితంబయిన పాత్రమందు || వ|| మాధుర్య సౌందర్య సహిత గాంధర్వ క్షీరంబున పితృదేవతలు సూర్యవత్సకంబుగా నా
మపాత్రమందుఁ గవ్యంబను దుగ్ధంబును సిద్ధులు గపిలవత్సకంబుగా నాకాశపాత్రమందు సంకల్పనా రూపాణిమాదిసిద్ధియ
ను క్షీరంబును విద్యాధరాదులు దద్వత్సకంబుఁ గదత్పాత్రకంబునుం గా ఖేచరత్వాది వ్యాపార రూపక్షీరంబును గింపురుషా
దులు నయ వత్సకంబును నాత్మపాత్రంబునుగా సంకల్పమాత్ర ప్రభవంబు నంతర్ధానాద్భుతాత్మ సంబంధియు నగు మాయ
యను క్షీరంబును యక్షరక్షోభూత పిశాచంబులు భూతేశవత్సకంబు గపాలపాత్రకంబును గా రుధిరాసవంబను క్షీరంబు
నహివందశూక సర్ప నాగంబులు తక్షకవత్సంబు గా బిలపాత్రంబున విషరూపక్షీరంబును పశువులును గోవృషవత్సకంబున
రణ్యపాత్రంబును గాఁ దృణంబను క్షీరంబును గ్రవ్యాద మృగంబులు మృగేంద్రవత్సకంబు నాత్మకళేబరపాత్రకంబును
గాఁ గ్రవ్యంబను దుగ్ధంబును విహంగంబులు సుపర్ణవత్సకంబు నిజకాయపాత్రంబునుఁ గాఁ గీటక ఫలాదికంబను దుగ్ధంబును
వనస్పతులు వటవత్సకంబుగా భిన్నరోహరూపపయంబును గిరులు హిమవద్వత్సకంబును నిజసానుపాత్రకంబునుఁ గా నా

సాధాతువులను దుగ్ధంబులుఁగా నివ్విధంబున సమస్త చరాచరవర్గంబు స్వముఖ్యవత్సకంబును స్వస్వపాత్రకంబును గాఁ భి
న్నరూపంబులయిన క్షీరంబులం బితికిరని చెప్పి మఱియును) క॥ క్రమమున నిటు పృథ్వాదులు। దమతమ కామితములనఁగఁ దగు
భిన్న క్షీరము దోహనవత్సక భేదమున నందఁగఁ బితికిరంత ధరణీధవుఁడున్॥) గీ॥ సముచితానందమును బొంది సర్వకామ। దు
ఘ యనందగు భూమిని మహితఁగాఁగ। గోరి గైకొని జధనుష్కోటి చేత। భూరిగిరికూటములఁ జూర్ణములుగఁ జేసి॥) గీ॥ చండ
దోర్దండలీల భూమండలంబు। సమతలంబుగఁ జేసి శశ్వత్ప్రసిద్ధి। నొందియవ్విభుఁడు లోకమందు నెల్ల। ప్రజకుఁ దండ్రియు జీవ
నప్రదుఁడునగుచు॥) గీ॥ అక్కడక్కడ పూర్వంబునందు లేని। గ్రామపట్టణ దుర్గ ఖర్వట పుళింద। ఖేట శబరాలయ వ్రజవాట
ఘోష। వివిధనిలయములర్థిఁ గావించె నంత॥) క॥ వారును భయవిరహితులై। భూరనఁ దత్తన్నివాసములయందు సుఖ। శ్రీరు
చి మెప్పుచునుండిరి। వారక యా పృథుని బొగడవశమె ధరిత్రిన్॥) సీ॥ అని చెప్పి మునినాథుఁడయిన మైత్రేయుఁ డప్పు డురునకిట్ల
ను వేడ్కతోడ। ననఘాత్మ రాజర్షియైన వైన్యుండశ్వమేధశతంబు సన్మతితోడఁ। గావింతునని దీక్ష గైకొని వ్రతనిష్ఠఁ దివిరి
బ్రహ్మావర్తదేశమందు। నలఘుమను క్షేత్రమందు సరస్వతీనదీసాంతఁ దామ హెూన్నది నొప్పు। సవనకర్మకీయకునతిశ
యవిశేషఫలము గలిగెడినని బుద్ధిఁ దలఁచి యచట। వరుసఁ గావించు నతిశయాధ్వరమహోత్స। వము సహింపక యుండె న
య్యహరవిభుఁడు.

—— పృథుచక్రవర్తి యశ్వమేధంబు సేయు నెడ నింద్రుండశ్వము నపహరించుట. ——

సీ॥ ఇట్టియధ్వరకర్మమందు సాక్షాద్భగవంతుఁడు హరి రమేశ్వరుఁడు లోక। గురుఁడును సర్వాత్మకుండు నువిభుఁడు నునీరజభ
వభవాన్వితుఁడు లోక। పాలకనిఖిల సుపర్వానుగుండును యజ్ఞాంగుఁడఖిలాధ్వరాధిప విభుఁడు। గంధర్వముని సిద్ధగణ సాధ్య
విద్యాధరాప్సరో దైత్యగుహ్యాళిదాన। వాదిజేగీయమానుఁడు నలఘుయశుఁడు। ప్రకటనందసునందాది పార్షదుండు। కపిల
నారదవర సనక ప్రముఖ్య। మహితయోగీంద్ర సంస్తూయమానుఁడజుఁడు॥) వ॥ మఱియుం బరమభాగవత సేవితుండును నారా
యణాంశ ప్రభవుండునైన పృథుచక్రవర్తికి స్వామిహవిరాదిదోగ్ధ్రియయ్యును సర్వకామదుఘయై సమస్తపదార్థంబులం
బితుకుచుండె నురియుఁదరువులు ఘనతరాకారంబులు గలిగి మకరందస్రావులగుచు నిక్షుద్రాక్షాదిరసంబులు దధిక్షీరా
జ్యతక్రపాయసాదికంబులు వర్షింపనదియెల్లనదులు వహించె సముద్రంబులు హీరాదిరత్నవిశేషంబులనీనుచుండె బర్వ
తంబులు భక్ష్యభోజ్యలేహ్యచోష్యంబులను చతుర్విధాన్నంబులఁ గురియుచుండె లోకపాలసమేతులయిన సకలజనంబు
లుపాయనంబులు దెచ్చి యిచ్చుచుండిరి పరిపూర్ణవిభవాభిరాముండై యధోక్షజసేవాపరాయణుండగు పృథుచక్రవర్తియే
కోనశతాశ్వమేధంబులు సన్మేధంబున గావించిన యవసానంబునందు యజ్ఞపతియైన పుండరీకాక్షుని యజించుచుండం
దదీయ పరమోత్సవంబు సహింపంజాలక॥) క॥ అమరేంద్రుఁడు ఘనరోషోద్గముఁడై పాషండవేషకలితశిరోభా। వమునం
దన్మఖపశువుం గ్రమమేది హరించి చనియె గగనంబునకున్॥) అట్లు చనునప్పుడు॥) క॥ అనఘుండగు నత్రి మహా। మునిచోదితుఁ
డగుచుఁ బృథుని పుత్రుఁడు బాణాసనతూణీరధరుండై। యనిమిషపతి వెనుకఁ జని యెంతయు దర్పమునన్॥) అట్లు చనిచని ముంద
ట॥) సీ॥ యజ్ఞసాధనపశుహరణు నివధియించు ధర్మంబునందు నధర్మమను నెడ। బుద్ధి బుట్టఁగఁ జేయ భూరిమాయా వేషధారియై
యరుగుసు ప్రాముగదిసి। నిలునిలుమనియార్చి నిజగుణధ్వని జేసి ఘనజటాభస్మాస్థికలితమయిన। మూర్తిఁ గనుంగొని మూర్తీ
భవించిన ధర్మంబుగా బుద్ధిఁ దలఁచి యనురు। నాయకుని మీఁద సాయకమేయ జాలకున్నఁ గనుఁగొని యత్రి విద్వన్నుతుండు। వై
న్యజునకనె వాసవు వలనఁ జూపి। ఘనములోపలరోషంబు మల్లడింప॥) క॥ వినుమితఁడు యజ్ఞహంతయు। ననిమిషనికరాధిపుం
డును గునిం ద్రుఁడుగా। ఘనత నిజయూపము నీవనిమ్మార్చుచ్చరింపనవై వ్యాజుఁడనున్॥) ను॥ వినువీథిఁ జను దేవవల్లభుని
హై వీరుండు గ్రోధాంతరంగ నిరూఢి మృగరాట్కిశోరము మహోగ్ర ధజ్వ పెంద్రంబు మీఁదనులంఘించు విధంబునం బడిన
నాతండశ్వచోరుండై యేకసాధనరూపంబుఁ దదశ్వముసవ్విడివియఁ తర్ధానముం బొందినన్॥) క॥ వీరుఁడు పృథుభూపాలకుమా
రుఁడు నిజయజ్ఞపశువు మరలంగొనిము। ర్వారబలుఁడగుచు జనకుని। చూ సవనగాజపుణ్యభూమికి వచ్చెన్॥) వ॥ అయ్యవసరం
బున నచ్చట నున్న పరమర్షిపుంగవులత నియమ్ముతకర్మంబుగనుంగొని యాశ్చర్యంబు నొంది యతనికిఁ జితాశ్వుండను నన్వ
ర్థనామంబు వెట్టి యున్న సమయంబున॥) వ॥ హరియును దేవతాపతి దనుఃపటలంబు జనింపఁ జేసి యొవ్వరు దనుఁ గానకుండన
నివారణఁ గాంచనపాశబద్ధమై। సురుచిరయూపదారుపరిశోభితమగు మునహయంబు గొంచుఁ జెచ్చెర వినువీథి నేఁగఁగఁ బు
ష్పవరుండగు నత్రి సెప్పినన్॥) క॥ వినిపృథుభూవరతనయుఁడు। ఘనబలమునఁ జనిక [illegible]

రయంబునఁ జను సింద్రునిఁ గాంచి నొంపఁజాలకయుండెన్॥) ఉ॥ క్రమ్మఱ నత్రిచేఁ దెలుపఁగాఁబడి వైన్యతనూభవుండు రోషంబునఁ బోకఁ ద్రొక్కిన భుజంగము పుంగవుఁ బోలి యుగ్రుఁడై । యమ్మఘిఁ బోసినఁ గని సురాధిపుఁ డెప్పటియట్ల పారెన । శ్వమ్ము నురూపమున్ విడిచి చాలఁ దిరోహితుఁడై రయంబునన్॥) వ॥ అట్లు చనినం బశువుం గొని మరలి యప్పృథోత్తముండు పితృయజ్ఞశాలకుం జనుదెంచె నంత॥) సీ॥ హరిహయుం డధ్వరహయహరణార్థమై మించి గైకొని విసర్జించినట్టి । భూరియమంగళ భూతమాయారూపములను ధరించిరి మూఢజనులు । పాషండచిహ్నముల్ పరగుట వారలు జగతిపై నగ్న వేషములుగలుగు । జైనులు భూరికాషాయవస్త్రంబులు ధరియించు బౌద్ధులు దగ జటాస్థి । భస్మధారులునైన కాపాలికాదులనఁగ వెలసిరి లోకంబులందుఁ జాల । నలపధర్మోపమంబనఁదగు నధర్మ । కుం మనభిరతి వ్రేమమిన యజ్ఞజనులు॥) వ॥ తదీయచిహ్నంబులు పారంపర్యంబుగా ధరియింపం బోడంగిరి తద్వృత్తాంతంబు భగవంతుండయిన పృథుచక్రవర్తి యెఱింగి కుపితుండై యుద్యతకార్ముకుండగుచు నింద్రునిమీఁద బాణంబు ప్రేయ నుద్యమించిన ఋత్విక్కులు శక్రవధోద్యుక్తుండును సహ్యారంహుండును నైన యప్పృథుచక్రవర్తిం గనుంగొని యిట్లనిరి॥) క॥ జననాయక యజ్ఞములం దనుపమ విధి నోదితంబులనఁ దగు పశుబం । ధనహింసలె కానితరులఁ । ఘనదీక్షితునకు వధింపఁగాదండ్రు బుధుల్॥ వ॥ కావున నీవిపుడింద్రవధోద్యోగంబు పసంహరింపుము భవదీయధర్మవిరోధియైనయట్టి యింద్రుని॥) క॥ జనపాల వీర్యవంతములనఁదగు మంత్రములచేత నాహ్వానముఁ జేసినన తఁడిచటికి వచ్చును । జను దెంచిన యమరవిభుని సరభసమొప్పన్॥) క॥ ధృతిచెదరఁ బట్టి శిఖికాహుతిఁగా వేల్చెదము దానవోర్వీవరనీ । వితతమ హోమాహతవీర్యో । న్నతుఁడై చెడిపోవు నమరనాథుండంతన్॥) వ॥ అని పృథుని వారించి ఋత్విగ్జనంబులు కుపితస్వాంతులై హస్తంబుల స్రుక్స్రువంబులు ధరియించి వేల్చు సమయంబునం జతుర్ముఖుండు చనుదెంచి ఋత్విక్కులం గనుంగొని యిట్లనియె యజ్ఞంబులందు యజింపంబడు దేవత లెవ్వని యంశంబు లెవ్వండు యజ్ఞనాయకంబగు భగవదంశంబగు నట్టియింద్రుండు మీచే తవధార్హుండు గాఁడితఁడు భగవదంశసంభవుండగుట నీయజ్ఞకర్మవిధ్వంసనేచ్ఛుండై గావించు ధర్మవ్యతికరంబులు చూచుచుండవలయుం గాని ప్రతికారంబులు గర్తవ్యంబులు గావీప్పృథుకీర్తియగు పృథునకు నేకోనశతంబగు నధ్వరప్రయోగఫలంబు సిద్ధించుం గాక యని పృథుచక్రవర్తికి నిట్లనియె॥) సీ॥ మనుజేంద్ర మోక్షధర్మము నెఱిఁగిన నీకు సవనముల్ సేయుట చాలు నరియు । నే విధంబుననైన దేవేంద్రుమనమునఁ గైకొని రోషంబుగదరకుండ వర్తింపవలయు మఱి వాసవుండును నీవు పూని సుశ్లోకులు గాన మీకు । మంగళంబగుఁ గాన మానవనాథ నీచిత్తంబు కోపలఁ జింతఁ దొఱఁగి । మించి మద్వాక్యములనాదరించి వినుము । దైవహతమగు యజ్ఞంబు దగిలి సేయుఁ గొ । అసభవదీయచిత్తంబు గుందిరోష । కలుషితంబయి నయజ్ఞానకలితమగుచు॥) వ॥ భవదీయయజ్ఞహననార్థంబశ్వహరణుండయినయింద్రుండు దేవతలలోనమ్రాగ్రహుండగుటం జేసి యతనిచేత నిర్మింపంబడి చిత్తాకర్షకంబులయిన యీపాషండధర్మంబు చేత ధర్మవ్యతికరంబుగలుగుఁ గాన నీయజ్ఞంబు చాలింపు మని మఱియు నిట్లనియె॥) సీ॥ అదిగాక వినుము వేనాపచారంబునఁ బూని విలుప్తంబులయిన యట్టి । యలఘునానాసమయానుధర్మంబులఁ బరిపాలనము సేయఁ బరగి వేను । దేహంబువలనను దివిరి జనించియున్నాఁడవు నారాయణాంశజుఁడవు । గావున నీవిశకలితలోకంబునఁ బుట్టిన తెఱఁగు నీబుద్ధిఁ దలఁచి । యెవ్వరిచే నేమిటికి సృజియింపఁబడితి । వట్టి యాబ్రహ్మసంకల్ప మవనినాథ । తప్పకుండంగఁ బాలింపు ధర్మగతినిఁ జారుశుభమూర్తియో పృథుచక్రవర్తి॥) వ॥ అని మఱియు నిట్లనియె నాపధర్మమాతయుం బ్రచండపాషండమార్గంబునైన యీయింద్రకృతంబగు మాయను జయింపుము నివననసంభవుం డానతిచ్చినం బృథుచక్రవర్తియుఁ దదాజ్ఞాపితుండై దేవేంద్రునితోడ బద్ధసఖ్యుండయ్యె నంత నవభృథానంతరంబున॥) చ॥ సురుచిరలబ్ధదక్షిణలసొంపునఁ బొంపిరిపోయి భూసురుల్ । వరుసన నేతవీ వెనల వారణనిచ్చిరి సర్వదేవతల్ । భరితముదంతరంగములఁ బాయని వేడ్క వరంబులిచ్చిరా । నరవరుఁడయిన వైన్యనకు నందితకీర్తికిఁ బుణ్యమూర్తికిన్॥) అంత నచ్చటి జనంబు లిట్లనిరి॥) గీ॥ అనఘు నీచేత నాదృతులైరి సర్వ । జనులు మఱి దా

యాగంబున నారాయణుండు ప్రసన్నుండై పృథుచక్రవర్తి ననుగ్రహించుట.

నమానోపచారములను । చిత్రదేవర్షిమానవవితతి పూజ । నొంది సంచితమోదంబునొందెనయ్య॥) వ॥ అని పలుకు సమయంబున యజ్ఞభోక్తయు యజ్ఞవిభుండు భగవంతుండునైన సర్వేశ్వరుండింద్రసమేతుండై యచ్చటికిం జనుదెంచి యాపృథునకిట్లనియె॥) క॥ జనవర భవదీయంబై । జనసుతమగు నశ్వమేధశతమునకిపుడీ । యనిమిషపతి భంగము జేసి నకలన తనుమానము సేసె సైఁగవలెన్॥) వ॥ కావున నితని క్షమింపుము సత్పురుషులగువారు దేహాభిమానులు గాకుండుటం జేసి [illegible]

ద్రోహంబాచరింపరట్లగుటం జేసి నీవంటి మహాత్ములు దేవమాయామోహితులై పరోపతాపంబులు సేసి రేని దీర్ఘతరంబు లయిన వృద్ధజనసేవ వ్యర్థంబు గాదె యదియునుం గాక యీ శరీరంబవిద్యా కామకర్మంబులచేత నారబ్ధంబని తెలిసిన పరమజ్ఞాని యీ దేహంబునందు ననుషక్తుండు గాకుండుట సహజంబన దేహాత్మ్వాజితంబులయిన గృహదారాదులయందు మమత్వంబు లేకుంటం జెప్ప నేల యిట్టి దేహంబునందున్న యాత్మ యేకంబు శుద్ధస్వరూపంబు స్వయంజ్యోతియు నిర్గుణంబు గుణాశ్రయంబు వ్యాప్యవ్యాపకంబు ననంవృతంబు సాక్షిభూతంబు నిరాత్మయునగు దీని దేహంబునకంటె వేఱుగా నెవ్వండు దెలియువాడు మత్పరుండగుటం జేసి దేహధారియైయుండియుం దద్గుణంబులం బొరయక వర్తించు మఱియు నెవ్వండేమి స్వధర్మాచారపరుండు నిష్కాముండు శ్రద్ధాయుక్తుండునై నన్నెల్లప్పుడు భజియించు నట్టి వాని మనంబు క్రమంబునం బ్రసన్నంబగు నట్లు ప్రసన్నమనస్కుండు త్రిగుణాతీతుండు సమ్యగ్దర్శనుండునయిన యతండు మదీయ సమావస్థానరూపశాంతి నొందు నది యకైవల్యపదంబనంబడుం గూటస్థంబైన యీ యాత్మ యుదాసీనభూతంబైన దీని ద్రవ్యజ్ఞాన క్రియాశనంబులకు నీశ్వరుంగా నెవ్వండు దెలియువాడు భవంబు నొందకుండు నీ సంసార ద్రవ్య క్రియా కారక చేతనాత్మకంబగుటం జేసి ప్రభిన్నదేహోపాధికంబు గావునం బ్రాప్తంబులైన యీయాపత్సంపదలయందు మత్పరులైన మహాత్ములు వికారంబు నొందరు గావున నీవు సుఖదుఃఖంబులయందు సమచిత్తుండవు సమానోత్తమమధ్యమాధముండవు జితేంద్రియాశయుండవునై వినిస్పాదితాఖిలామాత్యాదిసంయుతుండవై యఖిలలోకరక్షణంబు సేయుమని వెండియు నిట్లనియె॥ సీ॥ పార్థివోత్తములకుం బ్రజల రక్షించుట పరమధర్మంబగు నరవరేణ్య। ధరణీశులకుం బ్రజాపరిపాలనంబునం బూని లోకులు సేయు పుణ్యమునందు। షష్ఠాంశ మరిసి సంప్రాప్తమగు నట్లు ప్రజలం బ్రోవని రాజు ప్రజలచేత। నపహృతసత్పుణ్యుండై వారు గావించు ఘనపాపఫలముం దాననుభవించుం। గాన నీవును విప్రవరానుమతము। సాంప్రదాయకవిధమునై జరగు ధర్మ। మహిమం జేబట్టి యర్థకామములయందు। సమత నమ్మాటియుండు మనాసక్తిలేక॥ ఇవ్విధంబున॥ క॥ జనులకు ననురక్తుండవై। జననాయక నీవు ధరణి సముచితుండవై। యనయముం బరిపాలించిన। సనకాదులం గాంతువాత్మసదనమునందున్॥ సీ॥ భూవర యోగతపోముఖంబులచేతం గైకొని సులభుండు గాని యేను। సమచిత్తులయిన సజ్జనుల చిత్తంబుల వర్తింపుచుండెడివాడ నగుటం। జేసి తావక శమశీల విమత్సర కీర్తనములవశీకృతుండనైన। యేనీకు నొక వరంబిచ్చెద వేడుము నా వుడు విని మేదినీవరుండు। లోకగురుండయిన యప్పుండరీకనయనుం। డానతిచ్చిన మృదులలితామృతోప। మాన వాక్యములాత్మీయమస్తకమునం। దాల్చి సమ్మోదితాత్ముండై ధరణివిభుండు॥ క॥ తన పాదములకు భక్తిన్। వినతుండై యాత్మకర్మవితతి [illegible]లజ్జం। దనరుచునున్న సురేంద్రునిం। గనుంగొని సత్ప్రేమ మొదవం గౌంగిటం జేర్చెన్॥ వ॥ ఇట్లు గౌంగిటం జేర్చి గతద్వేషుండై యున్న యనంతరంబ॥ మ॥ భగవంతుండును విశ్వరూపకుండునై భాసిల్లు నవ్విష్ణుండా। జగతీనాథకృతార్చనానతులచే సంప్రీతచేతస్కుండున్। నిగృహీతాంఘ్రిసరోరుహద్వయుడునై నిల్చెన్ బ్రయాణాభిము। ఖ్యగరిష్ఠాత్మకుండయ్యు నా పృథునిపైం గారుణ్యమేపారంగన్॥ వ॥ ఇట్లతని మీఁది యనుగ్రహంబునం జేసి విలంబితుండగు నయ్యాదిరాజన్యుండయిన పృథుచక్రవర్తియు ముకుందసందర్శనానందబాష్పజలబిందుసందోహకందళితనయనారవిందుండై యవ్విభుమూర్తిం గనుంగొనంగొనం గానలేక గద్గదకంఠుండై పలుకలేక యుండియు నెట్టకేలకు దన హృదయంబున నద్దేవుని నుపగూహనంబుం గావించి తన్మూర్తి ధరియించి కన్నులం దొరంగు నానందబాష్పంబులు దుడిచికొని విలోకనంబు సేయుచు నతృప్తదృగ్గోచరుండును గరుడస్కంధవిన్యస్తహస్తుండును వసుధాతలస్థితపాదకమలుండునై యొప్పు నద్దివ్యపురుషున కిట్లనియె॥ క॥ వరదాయీశ్వర నినుస। త్పురుషుండు దేహాభిమానభోగములకు నీ। వర మెట్లు గోరు నిహసుఖ। వరములు నారకులకైన వరలవె చెపుమా॥ చ॥ ఘనమగు దేవ యీ వరమె కాదు మహాత్మక వాగ్వినిర్గతం। బనం దగు తావకీనచరణాంబుజచారుమరందరూపమై। తనరిన కీర్తిఘోషవినిమోదంబునుం బొందగలేని మోక్షమై। ననుమదిం గోర నెల్లన ఘనాశరమేశ సరోజలోచనా॥ క॥ అదిం గాన బద్మలోచన। సతమును భవదీయఘనయశము వినుటకునై। పదివేలు చెవులు గృపని। మ్మిదియే నా యభిమతంబు లెస్సగు ముకుందా॥ చ॥ అనఘ మహాత్మవాగ్గళితమయిన భవత్పదపంకజాతసం। జనితసుధాకణానిలవశంబున విస్మృతతత్త్వమార్గవ। ర్తనలగు దుష్టయోగులకుం గ్రమ్మఱం దత్త్వముం జూపజాలుం గా। వున నిది దక్క నన్యవర మొల్లం బయోరుహపత్రలోచనా॥ సీ॥ వినుత మంగళ యశోవిభవ సర్వేశ్వర యిందిర గుణసంగ్రహేచ్ఛం జేసి। యేనీ దుశివతరంబయిన సత్కీర్తి నర్థిమై వరియించు నట్టి కీర్తి। కలిత సత్పురుషసంగము గల్గు దును నుండ ధృతి నెవ్వం డేని యాత్మవృత్తి

శమునఁ జేసియు నొకమాటు చెవులార విన్నవాఁడనయంబును గుణజ్ఞుఁడయ్యేనేని। విరతి నేరీతిఁ బొందును ధరణీశ। భవదుఁ దక్రమ దక్కఁ నతజ్ఞుండు దనుజభేది। గాన సుత్సుకమతి నై నయేను లక్ష్మి। కరణి నిన్ను భజింతు నో పరమపురుష॥) వ॥ ఇట్లు భవదీయ సేవాతత్పరులకు యినయిందిరయు నేను నేక పదార్థాభిలాషఁ జేసి స్పర్ధమానులగుచున్న మాయిద్దరికిని పర్యాయ సేవం జేసి కలహంబు లేకుండ నిమ్మట్లుఁ గాక భవదీయ చరణసరోరుహ సేవాసక్తమనోవిస్తారులము గుటం జేసి నేను నేనము న్న భజియించుతున మతలఁ పులం గలహంబు గానిమ్ము దేవా యని వెండియు నిట్లనియె॥) సీ॥ జగతీశ దేవ యుష్మత్పద కైంకర్య పరతఁ దనర్చు సాగరతనూజ। కృత్యంబునం దనకిల్బిషబుద్ధి నేఁ బ్రీతిఁ గోరుట జగన్మాతయైన। యా రమాసతితోడి వైరమవశ్యంబు గల్గునై నను దయాకార నీవు। దీనవత్సలుఁడవు గాన స్వల్పంబై ననధికంబు సేయుమవట్లు గాన। భవ్యచరిత నిజస్వరూపంబునందు। నభిరతుఁడవయిన నీవు నన్నాదరించు। పగిది నిందిర నాదరింపవు మహాత్మ। భక్తజనలోకమందారభవవిదూర॥) వ॥ ఇట్లగుటం జేసి సత్పురుషులయిన వారలు నిరస్తమాయాగుణసముదయంబులు నిన్ను భజియింతురు వారలు భవత్పాదానుస్మరణరూపంబయిన ప్రయోజనంబునకు నితర ప్రయోజనంబుల నెఱుంగరు దేవా సేవకజనంబుల నువరంబులు వేడుమని జగద్విమోహనంబయిన వాక్యంబుల్ పలుకుదువట్టి భవదీయ వాక్యతంత్రీనిబద్ధులు లోకులు గాకుండిరేని ఫలకాములై కర్మంబుల నెట్టులాచరింతురీశా భవదీయమాయావిమోహితులై జను లేది కారణంబున నీకంటె నితరంబుల గోరుచుందురిట్లగుటం జేసి దండ్రి దనంతన పాలహితంబాచరించునట్లు మాకు నీవ హితాచరణంబాచరింపనర్హుండవని పలికిన యాదిరాజర్షియైన పృథుచక్రవర్తి యర్థవంతంబులయిన వచనంబులు విని విశ్వద్రష్టయగు నారాయణుండు సంతుష్టాంతరంగుండై యిట్లనియె నో మహారాజ దైవప్రేరితుండవై నాయెడ నిట్టి బుద్ధి గలుగుటం జేసి యచంచలమగు భక్తి నొడము దానిచే దుస్తరంబగు మదీయమాయం దరింతువు నీవు నాచే నాదిష్టంబగు కృత్యంబ ప్రమత్తుండవగుచు నాచరించిన సకలశుభంబులం బొందుదువు మదీయభక్తజనంబులు స్వర్గాపవర్గనరకంబులందు తుల్యంబులుగా నవలోకింతురు గావున నీయధ్యవసాయంబు నట్టిదయు మరియు మదీయాదేశంబున దుస్త్యజంబగు రోషంబు నుత్యజించి నాయెడం భక్తి సలిపితి గాన నిదియె నాకుం బరమహర్షణంబగునని యభినందించి యనుగ్రహించి గమనోన్ముఖుండయ్యె నయ్యవసరంబున॥) సీ॥ నరసిద్ధచారణసురమునిగంధర్వకిన్నరపితృసాధ్యపన్నగములు। నఖిలజనంబులు హరిపార్శ్వవర్తులు నానందమగ్నాంగులగుచు వేడ్క। యజ్ఞేశ చింతనుండై నయా పృథువు చే సత్కారములఁ బొంది సమ్మదమున। జనిరి నిజాధివాసములకు భగవంతుఁడయిన నారాయణుండచ్యుతుండు దగనుపాధ్యాయసహితుఁడై తనరు పృథుని। విమలమతితోడఁ జూచుచు సమరవరులు। దన్ను జయజయ కలితశబ్దములఁ బొగడఁ। జనియె నప్పుడు వైకుంఠసదనమునకు॥) వ॥ అంతఁ బృథుచక్రవర్తియు నింద్రియగోచరుండయ్యు నదర్శితాత్ముండు దేవదేవుండునైన వాసుదేవునకు నమస్కరించి నిజపురంబునకుం జను దెంచు సమయంబున మౌక్తికకుసుమమాలికాదుకూలస్వర్ణతోరణాలంకృతంబు లలితసుగంధధూపవిరాజితంబు రత్నమయరంగవల్లికావిరాజితంబు ఫలపుష్పలాజాక్షతదీపమాలికాస్తంభపూగపోతాభిరామ ప్రతిగృహప్రాంగణంబు మృగమదఘనసారచందనాగరువాఃపూరసంసిక్త రథ్యావలీవిభాసితంబు దరుపల్లవాభిశోభితంబునైన పురంబుఁ బ్రవేశించి మండితరత్నకుండలమణిమరీచులు గండఫలకంబులం దాండవంబులు సలుపం బురకామినులు గనకపాత్రవిరచితంబులైన యశేషమంగళనీరాజనంబుల నివాళింప శంఖదుందుభిప్రముఖతూర్యఘోషంబులు ఋత్విగ్జనకాయాశీర్వచనంబులునుం జెలంగ వందిమాగధజనసంస్తూయమానుఁడగుచు విగతగర్వుండై యంతఃపురంబుఁ బ్రవేశించి యనంతరంబ॥) సీ॥ సమధికమతిఁ బౌరజనజానపదుల చేఁ దనరారు వివిధపూజనల నొంది। రాజు సంతుష్టాంతరంగుండు ప్రియవరప్రదుఁడనై వారల బహువిధములఁ। బూజించె నివ్విధంబున మహత్తరములైన సత్కర్మంబుల నాచరింపు। చు న్నిరవద్య చేష్టుండై మహత్తముఁడన నొప్పు నా పృథుమనుజవిభుఁడు। మించి భూమండలమ్ముఁ బాలించి విశద। యశము సర్వధరాచక్రమందు నిలిపి। చారుశుభమూర్తి రాజన్యచక్రవర్తి। పరమమోదముతోఁ బరంపదము నొందె॥

శ్రీ పృథుచక్రవర్తి సభాసదులకు సద్ధర్మములను పదేశింపుచు బ్రాహ్మణప్రశంస చేయుట. శ్రీ

క॥ అని మైత్రేయ మహాముని। యనఘుఁడు విదురునకుఁ జెప్పెనని శుకుఁ డభిమ। న్యునిసుతునకుఁ జెప్పిన తెఱఁ। గని సూతుఁడు చెప్పె శౌనకాదులతోడన్॥ వ॥ అట్లు లాలింగించియు వెండియు నిట్లనియె నివ్విధంబున [illegible]శేషగుణవిజృంభితంబు నిర్దోషంబును [illegible]కు సత్కృతంబునైన పృథుచక్రవర్తి యశంబు ను ప్రకటంబుగాఁ జేయం జాలు మైత్రేయునిం [illegible] మహా [illegible]బున

విదురుండిట్లనియె॥ (సీ॥ మునినాథ వినుము పృథుజనపాలచంద్రుండు సాబగొప్ప మేదినీసురుల చేత। రాజ్యాభిషేకసంప్రాప్తుండై
దేవతాగణముచే లబ్ధార్హణుండునగుచు। వైష్ణవ తేజంబువల నొప్పుధరియించి యర్థి నెయ్యేకర్మమాచరించె। నదినాకు నెఱిఁ
గింపుము నమ్మహాత్ము భూమియే యాహికవాకృతిరూపయై యెవని। విక్రమోచ్ఛిష్టమై యొప్పి వెలయుచుండు। కీర్తి మునసిప్పు రాజన్యగ
ణము బ్రతుకు। నట్టిపృథుకీర్తిధరలోన నతివివేకి। నవిలి యెవ్వఁడు వినకుండు ధన్యచరిత॥ (క॥ నావుఁడు మైత్రేయుం। డావిదు
రునిఁ జూచి పలికె నతివినయమునం। బావనచరితుఁడు పృథుఁడు ధ। రావరనుతుఁడలఘుయశుఁడు ప్రమదంబలరన్॥ (సీ॥ రంగదు
త్తుంగతరంగ గంగాయమునా మధ్యమందునున్నతివసించి। కైకొని ప్రారబ్ధకర్మక్షయార్థంబున నఖిలపుణ్యంబుల ననుభవించుచు। చు
ను సర్వదేశంబుల నుదనయాజ్ఞయ ప్రతిహతసత్ప్రతాపమునఁ జెలఁగ। బూని సర్వద్వీపములకుఁ దానొక్కఁడ వైష్ణవభూసు
రావళికిఁ దక్క ధరణిఁ దక్కిన ప్రజకెల్ల దండధరునిఁ బోలి వర్తింపుచును గొంతకాలము రుగఁ। నవిలి యొక నాఁడు దీర్ఘసత్త్రంబు సే
య। నర్థిఁ గైకొని దీక్షితుండయ్యె నందు॥ (గీ॥ రాజఋషి దేవఋషి పితృబ్రహ్మఋషులు। జనవరుని దేవవిహితపూజనల
నొంది। సదధికైశ్వర్యగతి నున్నసమయమునను। జిరశుభాకారుఁ డా రాజశేఖరుండు॥ (సీ॥ ఉన్నతోన్నతుఁడు సముత్తుంగ
భుజుఁడు సన్మహనీయతరశోభమానముఖుఁడు। చారుసంఫుల్లకంజారుణేక్షణుఁడు సునాసాపుటుండు మందస్మితుండు। వక్ర
సూక్ష్మస్నిగ్ధవరనీలకేశుండు కమనీయరుచికంబుకంధరుండు। సుభగవిశాలవక్షుండును ద్రివళిశోభితమధ్యభాగుండు పృ
థునితంబ। సుండలుండు నావర్తసమాననాభి। వివరుఁడును గాంచనస్తంభవిలసదూరు। రాజితుఁడు మరియరుణచరణుఁడు
సుకృత। నవదుకూలోత్తరీయుఁడున్నతయశుండు॥ (వ॥ మరియు నియమనిమిత్తంబునం బరిత్యక్తభూషణుండగుటం జేసి వ్య
క్తాశేషగాత్ర శ్రీకుండును గృష్ణాజినధరుండును శ్రీమంతుండును గుశహస్తుండును గృతోచితుండును శిశిరస్నిగ్ధతారాక్షుండును నైన పృ
థుచక్రవర్తి సభామధ్యంబున తారాగణమధ్యభాసితుండగు సుధాకరునిం బోలి వెలుంగుచు లేచి నిలుచుండి సదస్యసంతోష
దాయకంబులు చిత్రపదవిరాజితంబులు ప్రసన్నంబులు పరిశుద్ధంబులు గంభీరార్థంబులు నవ్యాకులంబులు నైన భాషణం
బులనిట్లనియె॥ (క॥ వినుఁడీ సభికులు ధర్మము। నయము నెఱుఁగంగఁ గోరునట్టిజనుఁడు దా। వనతలపునఁ గలయర్థముఁ। జను
నెఱిఁగింపంగ ధీరసత్పురుషులకున్॥ (సీ॥ ఏను నీ లోకవితానంబు లెల్లను శాసించి భూప్రజాసంతతులను। దత్తద్విహితవృత్తి
దానంబులను జేసి రక్షింపవివిధమర్యాదఁ దప్పి। పోకుండ నిలుపుటకై కమలజుచే నియోగింపఁ బడితి నిట్లౌనరియుండ। నట్టిప్ర
జాపాలనాద్యనుష్ఠానవశంబునఁ బ్రాకర్మసాక్షి యీశుఁ। డెట్టి వానికి సంతుష్టి నెసగుచుండు। నట్టివారికి నేలోకమందు
బుధులు। గామదుఘములు నైనలోకములు నాకు। నరవిగలుగు ననుష్ఠానవరుఁడ నగుట॥ (వ॥ ఇట్లు ప్రజల ధర్మంబులయం
దును శాసింపక యర్థకాముండై వారివలన నప్పనంబులుగొనె నేని వారల పాపంబు దనకుఁ బ్రాపింపం దేజోహీనుండై భూ
విభుండు చెడుం గావున భూపతిహితార్థంబునకు స్వార్థంబునకు ననసూయాంపహితలై ప్రజలు వాసుదేవార్పణబుద్ధిం జేసి ధ
ర్మంబాచరింపవలయు నిది యన్నున్న ననుగ్రహించుటయదియునుం గాక పితృదేవర్షితుల్యులగు మీరలను మోదింపక ర్తయు
నను శాసకుండు ననుజ్ఞాతయు నైన నాకుఁ బరలోకంబున నే ఫలంబుగలుగు నట్టి ఫలంబునకు సదృశంబయిన కర్మంబాచరింపవ
లయున ట్లైన సంతోషంబునొందుదు నననిన వారలా రాజేంద్రునకిట్లనిరి॥ (క॥ జననాయక ప్రజలిరవుం। దనధర్మము లెల్లవా
సుదేవార్పణబుద్ధినిఁ జేయవలయు నంటివి। యనయమున వ్యాసుదేవుఁడనఁ గలఁడె మహిన్॥ (సీ॥ అనిన వారికి నిజనాథిపుఁ
డనునర్హతములార వినుఁడయ్యా తవిలి మీకు। యజ్ఞాధిపతియై నయఖిలేశ్వరుండు గొన్నిమతములఁ గలఁడు ధీమంతులార। య
ట్లైన మీరలు నందుకు విప్రతిపత్తి గల్గుటను బ్రపన్నమరయఁ। గాదంటిరేని యాఘుసని చేరచిత మైకాంతిమత్తైన జగంబుగా
నఁ। బడుచునున్న దియిట్టి ప్రపంచరచిత। కర్మవైచిత్ర్యమమ్మేటి గలుగకున్న। నదిదదీ మోక్తులు ఉప్రపన్నములు గావు। కా
నన వ్యాసుదేవుండు గలఁడు మరియు॥ (వ॥ అదియునుంగాక యీ జగద్వైచిత్ర్యంబు గర్తయైన యీశ్వరుండు లేకున్నం గ
ర్మవశంబునం జేసి యుపపన్నంబగు నంటిరేని॥ (సీ॥ పూని ప్రియవ్రతోత్తానపాదధ్రువ మనువులకన్నస్మృత్పితామహుఁడనంగఁ
దగు నంగమేదినీధవునకు మరియును వినుతికెక్కిన నప్పతీకపకులకు। బ్రహ్మసంభవ భవ ప్రహ్లాద బలిచక్రవర్తి ప్రముఖ భాగవతు
లకర్థి। వర్గసుస్వర్గాపవర్గంబులకు ననుగత కారణుండనఘునతకెక్కి। హీంసుల కుమృత్యు కాహిక్రుఁడయున వేన। ముఖ దుతా
త్ములధర్మవిమోహితులను। దక్కఁ దక్కిన వారికిఁ దాఁ బ్రపన్న। వరముఁడై యిచ్చు నభిమతావళుల నతఁడు॥ (వ॥ ఇట్టిదృ
దనుభవంబున భువనహితుండగు వాసుదేవుండు లేదనుటయు నుపపన్నంబు గాదదియునుంగాక॥ (ఉ॥ భూరితపోభిరామము

నిష్ఫ్రాజనమెవ్వనిపాదపద్మసే। వారతివృద్ధిఁబొందియనివారణఁబూర్వభవానుసారసం। సారమహోగ్రతాపముభ్ర శంబుగఁబాపఁగనోపుఁదత్పదాం। భోరుహజాతదేవనదిఁబోలియశేషమనోఘహారిణిగ్దమొ॥ మఱియు॥)మ॥ అనుపమభక్తి నెవ్వనిపదాంబుజమూలము సుందిరంబుగా।ననయముఁబొందువాఁడునిహతాఖిలభూరిమనోమలుండగుచు।ద్విగుణతవిరక్తి బోధధృతివీర్యవిశేషసమన్వితుండగుఁ దా।ననఁదగిభూరిసంసృతిమహోత్తరదుఃఖమునందఁడెన్నఁడున్॥)క॥ నారాయణుండు జగదాధారుండగునీశ్వరుండు దలపనతనికిన్। లేరెందుసములనధికులు। ధీరోత్తముఁడతఁడువద్వితీయుండగుటన్॥)అది యునుంగాక॥)ఉ॥కర్మవశంబునంజగముగల్గును హెచ్చునడంగునన్నచోఁ।కర్మముబుద్ధిఁజూడజడకార్యముగాని ప్రపంచక ల్పనా।కర్మమునందుఁగర్తయనఁగావలసిల్లఁగఁజాలదీజగ।త్కర్మకకార్యకారణముగావునసీశుఁడువిష్ణుఁడారయన్॥)వ॥ కావునమీరలవ్వాసుదేవునినధికారానుసారంబునసిశ్చితార్థఫలసిద్ధిగలవారలైనమోవాక్కాయకర్మంబులనిష్కపటవృ త్తింగిలివినుతిపరిచర్యాపూర్వకంబుగాఁగామదుఘంబులయినయతనిపాదపంకజంబులు భజియింపుండదియునుం గాక॥)సీ॥యాతఁడీశ్వరుఁడుస్వరూపంబునఁజేసిప్రాణివిశుద్ధవిజ్ఞానఘనుఁడు। నగణుండునైనఁదానరయఁగకర్మమార్గమునం దుట్రీహ్యాదిద్రవ్యములను। శుక్లాదిగుణములువిస్ఫురదవఘాతాదిసత్క్రియలునుమంత్రసంచయంబు। సంకల్పమునుయా గసాధ్యమైనట్టియఖండోపకారంబుఘనపదార్థ।శక్తియుంజ్యోతిష్టోమాదిసంజ్ఞికమ్ము।ననునసేకవిశేషగుణతనువె యయి। నట్టియధ్వరరూపమైయఖిలజగము।నందునసిశంబుప్రఖ్యాతినొందుచుండు॥)వ॥ అదియునుంగాక దారుస్థితంబయినయన లంబుదద్దారుగుణంబులయినదైర్ఘ్యవక్రత్వాదికంబులననుసరించుచందంబుననవ్యక్తంబుసత్త్వోత్తుభకంబయిన కాలం బువాసనయునదృష్టంబునను కారణంబులచేతం బుట్టినశరీరంబునందువిషయాకారంబయిన బుద్ధినొంది తద్విషయాభి వ్యంగ్యంబయినయానందస్వరూపుండగుచుక్రియాఫలంబునఁబ్రసిద్ధియునొందునని చెప్పి వెండియు నిట్లనుమదీయజనం బులీమేదినీతలంబునదృఢవ్రతులైయజ్ఞభుగీశ్వరుండుగురుండునైనసర్వేశ్వరునిహరినినిరంతరంబునుస్వధర్మయోగంబు నంబూజింపుచున్నవారలునన్నాశ్చర్యకరంబుగాననుగ్రహించువారనిహరిభక్తిరతులయినమహాత్ములనుతియించి వెం డియునిట్లనియె॥)మ॥వరసంపద్విభవప్రతాపమహదైశ్వర్యఁబులంబొల్చునీ।ధరణీనాథులతేజమున్వితతపోదాంతిక్షమా విద్యలం।గరమొప్పారుధరాసుపర్వహరిభక్తశ్రేణులం జెప్పుమం। ధరలోనంబ్రభవింపనుండుననియద్ధాత్రీవిభుండిట్లు నన్॥)చ॥అరయఁగనేధరామరపదాంబుజరేణువులగ్నిఁదాల్చియ।ప్పరమపురాణపూరుషుఁడుబ్రాహ్మణదేవుఁడునైన యట్టియీ।శ్వరుఁడుసదానపాయియగుసాగరకన్యనుసర్వలోకవి। స్ఫురితపవిత్రకీర్తియునుబొందివిభూతిఁదనర్చెఁగా పురన్॥)సీ॥ఏవసుధామరసేవనుజేసియశేషగుణాన్వితస్థితిఁదనర్చు। సర్వేశ్వరుఁడుహరిసంతుష్టుఁడగునట్టిధరణీదివిజులు తద్ధర్మపరులు।నలఘువినీతులునైయవశ్యంబును సేవింపుఁడేధరాదేవనిత్య।సేవచేఁబురుషుఁడుచిరతరజ్ఞానవిద్యాభ్యాసి గాకున్ననైననతఁడు। వేగముననంతరంగఁబువిశదమగుటఁ। జేసికైవల్యపదమునుఁజెందునట్టుఁ। గానలోకులుభూదేవ తానికరము।దగిలిభజియింపవలయునుదాత్తమతిని।) మఱియు॥ ....

సీ॥ విజ్ఞానఘనుఁడన వెలయునీశ్వరుఁడుదత్త్వజ్ఞానులయినట్టివారిచేత । దీపింపఁ నింద్రాది దేవతాదేశంబునను భూమిసురముఖంబునహుతంబులగుహవిస్సులఁదృప్తినందినగతినచేతనమైనయాహుతాశనముఖంబు। వలనువేల్చిన హవిస్సులచేతఁదృప్తుండుగాఁడుగావునలోకమందు।నగ్నిముఖమునకంటెధరామరేంద్ర। ముఖముపరిశుద్ధముత్త్యం తముఖ్యమునఁగ।ననరునదిగానభూసురార్చనముసకలఁ।జనులుగావింపఁదగువార్యజనములార॥అదియునుంగాక॥)సీ॥ప వేదమందేనియీవిశ్వమెల్లనుదర్పణప్రతిబింబితమగువస్తు। నివహంబుకైవడిఁదివిరిప్రకాశించునదివిరజముమరియవ్య యంబు।నగుచుసనాతనంబగువేదమద్ధరాదేవతాజనములుదినముఁదగిలి। మహితశ్రద్ధాతపోమంగళమానసంయమస మాధులఁబోలుపారుచుండి।యర్థిసదసద్విచారులైయధికరింతు।రట్టివారలపదరజంబందితాల్చు।నలఘులకుసర్వపాపక్ష యంబునఖిల।సద్గుణావాప్తికరముగుఁజతురులార॥)వ॥కావుననట్టివిప్రపాదసరోజరేణువులేనునుగిరీటంబునధరియింతు నిట్లుబ్రాహ్మణభజనంబునంజేసియావాప్తసకలగుణుండుశీలధనుండుకృతజ్ఞుండుశ్రద్ధాయుక్తుండునైనమహాత్మునఖిల సంపదలుబ్రాపించుఁగావునమీరుబ్రాహ్మణకులంబు ననుచరసమేతుండయుననార్దనుండు వారలందుం బ్రసన్ను[illegible] దగుగాకయనిపలుకుచున్నపృథుచక్రవర్తింగనుంగొనిపితృదేవద్విజసత్పురుషులు సంతుష్టాంతరంగులై సాధువాదంబుల

నభినందించి యిట్లనిరి ॥ (క) మనుజేంద్ర నీకతంబున । ననుపమఘనబ్రహ్మదండహతుఁ డత్యఘవ । ర్తనుఁ డనఁగనట్టి వేనుం । డన యము నరకంబువలన నుత్తరించెన్ ॥ (వ) కావునం బుత్రేణ లోకాన్ । జయతి యను వేదవచనంబు నిశ్చయంబు దియ్యెంగా క ॥ (చ) పురుషవరేణ్య హేమకశిపుండు రమాలలనేశనింద చే । సి కరికమునందఁ గూరియు గుణజ్ఞుఁడు భాగవతుండు నైన యా । వ్రతతనయ ప్రభావమున వానికి నెక్కె విధూతపాపుఁ డై । సిరియును బొందఁడయ్యె సతినిర్మలకీర్తి దనర్చె గావునన్ ॥ (క) అని పలికి పిదపమ్ముఁ । డంచఁదగు పృథుశాశ్వతంబులగు హాయనముల్ । వసరఁగ జీవింతువుగా । కని తగ నాశీస్సు దించి యియ్యభిసుతము ప్పన్ ॥ (వ) వెండియు నిట్లనిరి దేవా యేనీ సకలలోకభర్తయగు నారాయణునందు నిట్టి భక్తిప్రౌఢముటం జేసియు బ్రహ్మణ్యదేవుండును త్తమశ్లోకుండును నైన సర్వేశ్వరుని సత్కథాజాలంబు వ్యక్తంబు సేయుచున్న నీవు మాకు నాథుండవ వటంజేసియు నేము ముకుంద దాసులమై తిమి యీభవదీయ ప్రజాశాసనంబు ప్రజానురాగంబును గారుణ్యమూర్తులయిన మహాత్ములకు స్వభావంబులు గావున నాశ్చర్యంబు గాదు దైవసంజ్ఞితంబులయిన కర్మంబులచేత వినష్టజ్ఞానులమై పరిభ్రమించు మాకుతమఃపారంబు గంటిమి యేసర్వేశ్వరుండు బ్రాహ్మణజాతి నధిష్ఠించి క్షత్రియులను క్షత్రియజాతి నధిష్ఠించి బ్రాహ్మణులనీయుభయంబు నధిష్ఠించి విశ్వంబును భరియించు నట్టి వివృద్ధసత్త్వుండు సర్వరూపుండు మహాపురుషుండు నైన సపృథు

పృథుచక్రవర్తియొద్దకు సనకాదులరుగుదెంచుట.

కుయీశ్వరబుద్ధిం జేసి యేము నమస్కరింతుము ను సమయంబున ॥ (క) వినువీధినుండి మెల్లనఁ । జనుదెంచిరి బాలసూర్యసంకాశతనుల్ । జనవినుతసిద్ధవర్యులు । సనకాదులు శేముషీవిచక్షణులంతన్ ॥ ఇట్లు చనుదెంచిన ॥ (క) అనఘాత్ముల తేజోరూపంబున రాగృహమేధి ప్రాణములు నుద్గతి చే । సనరిన్ బ్రత్యుద్గతివం । దనముల మరలం బ్రతిష్ఠితములగు ననుచున్ ॥ (క) వినఁ బహువచనన్యాయంబున నుద్ధతములగు ప్రాణముల గ్రమ్మఱ బొందు । నను గోరువాఁడు నంబలె । ననుచరబుత్విక్సదస్యుఁడై పృథుఁడంతన్ ॥ (గీ) ఇంద్రియేశుఁడు గంధాదికేష్టగుణముఁ । గూర్చి యుద్గమనక్రియఁ గూరి చేయు । పగిదిఁ బృథుచక్రవర్తి సంభ్రమముతోడ । సుహితభక్తిని బ్రత్యుద్గమంబు సేసె ॥ (క) ఘనగౌరవమున నమ్ముని । జనచిత్తవశీకృతుండు సభ్యుఁడు ప్రియుఁడున్ । వినయానతకంధరుఁడై । జనవరుఁ డాపరమయోగిచంద్రుల నెలమిన్ ॥ (సీ) పూని యగ్రాసనాసీనులఁ గావించి కరమర్థి విధివత్ప్రకారమునను । బూజించి తత్పదాంభోరుహక్షాళనసలిలంబు లాత్మమస్తమునఁ దాల్చి । హాటకకలితసింహాసనాసీనులై విహితాగ్నుల నుబోలి వెలుఁగుచున్న । శర్వాగ్రజన్ములు సనకాదులను జూచి యతులశ్రద్ధాసంయమాన్వితుండు । పరమసంప్రీతమతియునై పలికె రాజు ॥ (గీ) ఓరి యోమంగళాయనులార పూర్వ । భవమునం దెద్దిమంగళప్రదసుకర్మ । మేను జేసితి మిముఁ జూడ నిపుడు గలిగె ॥ అని వెండియు ॥ (క) భువి నెవ్వనియెడ విప్రులు । భవుఁడును విష్ణుఁడు దదీయభక్తులును బ్రసన్నవదనులగుదురు వానికి । భువిని దివిన సాధ్యకర్మములు లేవనఘా ॥ (వ) అని మరియు ననఘాత్ములారా లోకంబుల నీక్షింపుచుం బర్యటనంబు సేయుచు మిమ్ము సర్వదర్శనుండయిన యాత్మనుం గనుం గానంజాలని సర్వదృశ్యంబు చందంబున నీలోకంబు గనుం గానంజాలకుండునట్టి మహాత్ములరయిన మీ దర్శనంబు చేసి యేము ధన్యుండనై తినది యెట్లుం గాక ॥ (చ) అరయ ధరిత్రి నెవ్వనిగృహంబున మహార్హజనోపభోగ్యవిస్ఫురితతృణాంబుభృత్యగృహభూములు సారెఁ దనర్చు నట్టిమం । దిరపతి పేదయైన జగతిం గడు ధన్యుఁడటం డ్రుఁ గానసు । స్థిరమతి మీరు వచ్చుటయ శేషశుభంబుల నేను బొందెదన్ ॥ అదియునుం గాక ॥ (చ) వరఘనులార యెవ్వనినివాసము దీర్ఘపదాంతరంగులై । పరగిన యట్టి భాగవతపాదజలంబులు సోఁక వేనిత । త్స్వగుసుఁడు భూరిసంపదలఁ బొంపిరిపోయిననైన వానికిం । దిరమురగప్రకీర్ణజగతీజముఁ బోలునటం డ్రుఁ గోవిదుల్ ॥ అని పలికి వెండియు నిట్లనియె ॥ (సీ) పరమపావనులార బాల్యంబునందుండి మానితశ్రద్ధాసమన్వితులును । గుణనిధుల్ ధైర్యయుక్తులు ముముక్షువులు నైయధికవ్రతంబుల నాచరింతు । రట్టిపుణ్యులు భవదాగమనంబు స్వాగతమయ్యె సత్కృపాకలితులార । యనివారితవ్యసనార్ణవంబయినట్టి భూరిదుర్లంఘ్యసంసారమందు । మతివిహీనస్వకీయకర్మములఁ జేసి । యడరిగున్నలమై యింద్రియార్థముల వేతవిరి పురుషార్థములుఁ గాఁగఁ దెలియుమాకుఁ । గుశలమున్నదె లోకైకకుశలులార ॥ (వ) మీరలు నాత్మారాములగుటం జేసి మీయందుఁ గుశలాకుశలరూపంబులయిన మతివృత్తులు సంభవింపవు కావునం గుశలప్రశ్నంబు పన్నంబు గాదు కాన నేనుగ్గతవిశ్వాసుండనై సంతప్తులయినవారలకు సుహృత్తులయిన మిమ్ము నాకు నీసంసారంబునందు నేమిట వేగం క్షేమంబుల గుననియడిగెద నాత్మవంతులకు నాత్మయును నాత్మభావమందునై నయీశ్వరుండు భక్తానుగ్రహంబుకొఱకు యీలోకంబున

వంటిసిద్ధరూపంబున వర్తింపుచుండునని పలికిన యతని గంభీరార్థగౌరవంబులు శుభకరంబులు న్యాయసహితంబులు మితా
క్షరంబులు శ్రోత్రప్రియులునయిన వచనంబులు విని సంప్రీతచేతస్కుండునై సనత్కుమారుం డిట్లనియె॥)మ॥ ధరణీశోత్త
మ సర్వభూతహితచేతస్కుండవై ధర్మసు। స్థిరభాగ్యోదయశాలివై మొసగునీ చేసాధులోకోత్తరో। త్తరసంప్రశ్నము
సేయఁగా బడె మహాత్మా సాధులోకైకస। చ్చరితంబుం దలపోయ నిట్టిదక దా చర్చింపలోకత్రయిన్॥)గీ॥ ధరణిసజ్జనసంగం
బు దలపను భయ। సమ్మతంబగు వారలు సలుపునట్టి। సరససంభాషసంప్రశ్నసరణి నిఖిల। జనములకు సుఖకరమగు జనవరే
ణ్య॥)వ॥ అని యభినందించి మోక్షసాధనోపదేశకాముండయిన పృథుచక్రవర్తికి వెండియు నిట్లనియె॥)సీ॥ధరణీశ మధునిషూ
దనుఁడు నట్టి నారాయణు లలితపాదారవింద। వరగుణధ్యాననధీ పరిణతత్త్వంబున సకలాత్మ మలవిమోచనమునై స।రతి
యును నిత్యవైరాగ్యంబు మొదలనేలా? కోత్తరుఁడవై ననీకుఁ గలవు। సమ్యగ్విచారశాస్త్రములు జనులకు సేమంబునకు నుని
శ్చితంబులయిన। యాత్మవ్యతిరిక్తవస్తువులందు వీత। రాగతఁ దలంప నిర్గుణబ్రహ్మమయిన। యాత్మయందు లరతియు ననఁగ
నివియును హేతువులు బుద్ధిఁ జింతింపఁ దచరిత)వ॥ కావున శ్రద్ధయు భగవద్ధర్మచర్యయు దద్విశేషజిజ్ఞాసయు నాధ్యాత్మిక
యోగనిష్ఠయు యోగీశ్వరోపాస్తియుఁ బుణ్యశ్రవణుండయిన నారాయణకథాలాపంబున రథేంద్రియారాములయిన వా
రలతోడి సంగతులయందు విరక్తియు వారకభిమతంబులు నయ యర్థకామంబులందు ననాకాంక్షయు సర్వేశ్వరుని గుణకీర్తన
నామృతపానంబు నకర్కశితరపదార్థవైరాగ్యంబు నొంది యాత్మారామతం గలిగి విజనస్థలంబులందు లరుచి గలుగుటయును
హింసయు పశమాదిప్రథానవృత్తియు నాత్మహితానుసంధానంబు భగవత్కథానుస్మరణంబున కామ్యంబులయిన యమని
యమంబులు నితరభక్తి నూర్గాగర్హణంబు యోగక్షేమార్థక్రియారాహిత్యంబు శీతోష్ణాదిద్వంద్వసహిష్ణుతయు భాగవతక
ర్ణాలంకారభూతంబులగు భగవద్గుణాభిధానంబులను వీనిచేత విజృంభమాణంబయిన భక్తియోగంబునం జేసియు నాత్మయం
దున సంగంబు గార్యకారణరూపంబగు నిర్గుణబ్రహ్మంబునందు రతియు నెప్పుడుఁ గలుగు నప్పుడు సదాచార్యానుగ్రహవంతుం
డయిన పురుషుండు బ్రహ్మనిష్ఠులతోడఁ జెలిమిసేయుచు నేషణత్రయంబు వర్జించి బ్రకృతిం జేరక జ్ఞానవైరాగ్యవేగంబునం
జేసి॥)సీ॥అనఘ సాక్షాత్కారమగు భక్తియోగాగ్నిఁ గడఁగి జీ[illegible]ధారకమును బంధ। భూతాత్మకంబునై పొలుచు హృద్గ్రంథిని
బూని స్వకారణభూతమయిన। యరణిదహించు హుతాశనుకైవడి నిర్దహించిన నిట్లు నెరసిద్ధి। చిత్తుఁడై ముక్తనిశ్శేషాత్మగు
ణుఁడు సద్ధస్కుఁడునై నయతండు మిగుల। నర్థిబాహ్యంబులయిన ఘటాదికములు। నాంతరములయిన సౌఖ్యదుఃఖాదికము
లును నుపభేదములాత్మభేదకములగుట। నయ్యుపాధివినాశంబునందఁగలఁడు॥)అదియెట్లనిన॥)చ॥ పురుషుఁడు నిద్రఁ బోఁగ
లలఁ బొందిన యాత్మసుఖైకహేతువై। పరగిన రాజభృత్యజనభావగుణంబులు సంప్రబోధమం। దరయఁగ మిథ్యలై నగతి
నాంతరబాహ్యగుణప్రభేదముల్। పరువడిగానకుండు జనపాలనశీలననిత్యఖేలనా॥)వ॥మఱియును ద్రష్టయైన యాత్మ
యు దృశ్యంబయిన యింద్రియార్థంబును వీనికి నహంకారంబు సంబంధహేతువగుటం జేసి యది యంతఃకరణంబునం గలు
గుచుండు జాగ్రత్స్వప్నంబులయందు మనీ భేదంబు గనుంగొనుచుండునట్టి యంతఃకరణంబు లేనివి యగు సుషుప్తికాలంబునం
బురుషుండు జలదర్పణాదినిమిత్తాభావంబగు నప్పుడు బింబప్రతిబింబభేదంబు గనుంగొనని చందంబున దృశ్యభేదంబు గనుం
గొనకుండుం గావున నంతఃకరణవిలయంబు నొందిన బాహ్యాంతరభేదంబు గనకుండుట నిశ్చయంబని వెండియు నిట్లనియె॥)సీ॥
భువివిషయాకృష్టభూతంబులయిన యింద్రియములచేత నుదివిరి మనము। దగవిషయాసక్తిఁ దగిలి యాంతరమయిన మహిత
విచారసామర్థ్యమెల్ల। శరకుశస్తంబకజాలంబు హ్రదతోయములు గ్రోలుగతిఁ గ్రమంబున హరించు। నీరీతి నంతర్విచారసా
మర్థ్యంబు నపహృతంబయిన పూర్వాపరాను। మేయసంధానుభూపసంస్మృతి నశించు। నదినశించిన విజ్ఞానమంతఁ బోలఁగు।
నట్టి విజ్ఞాననాశంబు నార్యజనులు। స్వాత్మకదినకలావహ్నాశంబటండ్రు॥)వ॥అదియునుం గాక యాత్మనస్తు కామాయన
ర్వం ప్రియంబవతియను వేదవచనంబునం జేసి విషయంబులకుం బ్రియతమత్వంబై యాత్మోపాధికంబు నొంది యాత్మాప
హ్నవంబునం బాటిల్లు స్వార్థనాశంబెద్దిగలుగు దానికంటె లోకంబున నధికంబయిన స్వార్థనాశంబు లేదది యెట్లనిన స్వార్థ
నాశంబునకు హైర్గ్యంబు నొదవించు నట్టి యర్థకామాభిధాన్యంబునందద్ధేతుకంబయిన స్వార్థనాశంబునం [illegible]
రూపజ్ఞానంబునం జేసి నశించుం గావున నాత్మాపహ్నవంబునకంటె నధికతరంబైన స్వార్థనాశంబు లేదని వెండియు నిట్లని
యె॥సీ॥అనఘయీ సంసారమతిశయంబునఁ దరింపఁ దలఁచువాఁడు। గ్రక్కున ధర్మార్థకామ[illegible]

విఘాతుక మెద్ది యట్టిదాని|వలను సంగము సేయవలువ మధర్మములందుఁ ద్రివర్గంబునం దంతకోగ్ర|భయకారియగుటను బర
మమోక్షంబె ముఖ్యార్థమై విలసిల్లు నండ్రు బుధులు|భవిగుణవ్యతికరమునఁ బుట్టినట్టి| యబ్జజాతాదుల కస్మదాదులకు
ను|గాలవిధ్వంసితాఖిలక్రమముగల్గు|గలుగ దెన్నఁడు సేమంబు గాన వినుము.॥ వ॥ కావున మోక్షంబె పరమపురుషార్థంబ
ని చెప్పి వెండియు నిట్లనియె నరేంద్రా! దేహేంద్రియ ప్రాణేంద్రియ బుద్ధ్యహంకారపరివృతంబులయిన యీ స్థావరజంగ
మంబుల హృదయంబులందు వ్యాపకుండును బ్రత్యక్షభూతుండును బ్రత్యగ్రూపుండును భగవంతుండునునైన యీశ్వరుం డంతర్యా
మిరూపంబునం బ్రకాశింపుచుండు నది నారాయణుని స్వరూపంబుగాఁ దెలియు మని వెండియు నిట్లనియె.॥ ఉ॥ భూవర! యే మ
హాపురుషభూషణునందు మలినీసమస్తవి|శ్వావళి లీలమై సదసదాత్మకభావము నొంది భూరిమా|యాభిభవంబులం దగిసమ
గ్రవివేకవిరోధిస్రగ్ఘ్నా|శీవిషబుద్ధిఁ దోఁపుచుఁ బి శేషగతిన్ వెలుఁగొందు నెప్పుడున్.॥ చ॥ సుమహితసత్యముక్తపరిశుద్ధవిబుద్ధ
సుతత్త్వుఁడై యజ|క్రముఁ డభిభూతసత్ప్రకృతికర్మకళంకుఁడునై నయట్టియు|త్తముచరితుం గృపాకరు ననాద్యుత్తగుణోన్న
తు నీశ్వరేశుఁ జి|త్తమునఁ దలంపు మయ్య జనతాపరిరక్షణ దక్షశిక్షణా.॥ సీ॥ వసుమతీనాథ! యెవ్వని పాదపద్మపలాశవిలాస
సల్లలితభక్తి|సంస్మరణంబు చే సజ్జనప్రకరంబు ఘనకర్మసంచయగ్రథితమగు న|హంకారమను హృద్యగ్రంథిఁ జేరరు వివ
రింప నిట్లు నిర్విషయమతులు|నహీనిరుద్ధేంద్రియమార్గులునై నట్టియతులకుఁ జేరంగ నలవి గాని|యట్టి పరమేశుఁ గేశవు నా
దిపురుషు|వాసుదేవుని భువనపావనచరిత్రు|నర్థిశరణంబుగాఁ దత్పదాంబుజములు|భక్తిసేవింపు గుణసాంద్ర పార్థివేంద్ర!॥
మ॥ అరిషడ్వర్గమహోర్మినక్రనికరవ్యాకీర్ణసంసారసా|గరమంబ్జోదరకీర్తనాహ్వయపసాంగత్యంబునం బాసితా|మరుదా
రంగనఘాపహప్రకటయోగాదిక్రియాయుక్తి చేఁ|దరియింపన్మదిఁ గోరువారలకు దుర్గాంతంబగుం గావునన్.॥ మ॥ ధరణీశో
త్తమ నీవు గేవలసముద్యద్భక్తియుక్తిమై|వరగోవిందపదారవిందయుగభాస్వన్నావ సంధించి దు|స్తరభూరివ్యసనాకరోల్ల
సితదుర్గాంతోగ్రగంభీరసం|సరణాంభోధి దరింపు మయ్య పరమోత్సాహంబు దీపింపఁగన్.॥ క॥ అని యీ గతిఁ బంకరుహా|స
నసుతుఁడు సనత్కుమారసన్మునినాథుం|డనుపమయోగివల్లభుని చే|తను దెలియఁగఁబడిన బ్రహ్మతత్త్వుండగుచున్.॥ క॥ జనపతి
ముని బొగడి ముదం|బున నిట్లను బూర్వజన్మమున నే దీనా|వనుఁడయిన యీశ్వరుని చే|తను గృపను గ్రహింపఁ దగితి మునీం
ద్రా!॥ క॥ వినుఁడట్టి యనుగ్రహసా|ధనమునకై మీకలిపుఁడ దగ నిచ్చుటకిం|జను దెంచితిరి దయాళు|లు ననఘులు భాగవత
వరులును నుత్తములున్.॥ సీ॥ నిరతంబు నా యందు నిష్పాదితములగు దేహసమేత మదీయ రాజ్య|సర్వసంపదలును సద్విజద
త్తముల్ గావునఁ బ్రాణకాంతావిభూతి|మందిరసుతరాజ్యమహీబలకోశపరిచ్ఛదముల నెల్లఁ గృతిదలంప|రాజును భృత్యుం
డు రాజకీయములగు తాంబూలముఖపదార్థములఁ జేసి|సతతసంతర్పణోపచారములు నడపు|గతి నివారలకిని వేదితము
లయ్యెఁ|గాన మీకుపచారమే గతి నొనర్తు|నతులగుణసాంద్రులార మహాత్ములార.॥ వ॥ అది యెట్లు బ్రాహ్మణాధీనమంటి
రేని సేనాపత్యరాజ్యదండనేతృత్వసర్వలోకాధిపత్యంబులు వేదశాస్త్రవేదియైన బ్రాహ్మణునకుం గాని యితరులకు యో
గ్యంబులు గావు గావున బ్రాహ్మణులకు భోజనవసనదానంబులు స్వకీయంబులె యుండుఁ క్షత్రియాదులకు బ్రాహ్మణాను
గ్రహంబున నన్నమాత్రంబు దక్కం దక్కిన వస్తుస్వాతంత్ర్యంబు లేదు గావున మీకుఁ గురుదక్షిణ నేమి సమర్పించువాఁడ
నది యునుం గాక స్వాతంత్ర్యంబు గలిగిన నిట్టి యధ్యాత్మవిచారులు వేదాంతవేదులునై నభగవద్భక్తి నుపదేశించెడు మీవం
టి పుణ్యాత్ములకుం బరితోషస్వదుండు దక్షఁ దక్కినవాఁ డెవ్వం డంజలిమాత్రంబు దక్కఁ దక్కిన ప్రత్యుపకారంబు సేయంజా
లఁడు నది గావున దయాళు లయిన మీరలు స్వకృతోపకారంబునం జేసి సంతుష్టాంతరంగులగుదురుగాక యని పలుకుచున్న
యాదిరాజైన పృథుచక్రవర్తిచేతం బూజితులై యాత్మయోగనిష్ఠులయిన సనకాదులు తదీయస్వభావంబుఁ బ్రశంసింపుచు సక
స్తజనంబులు సూచుచుండ నాకాశగమనంబున జనిరయ్యవసరంబున॥ ....

పృథుచక్రవర్తి జ్ఞానవైరాగ్యవంతుండగుచు ముక్తినొందుట.

గీ॥ ఇసుమహాత్మముఖ్యుఁడన నొప్పునైజుఁడే|కాగ్రచిత్తుఁడగుచు నాత్మనిష్ఠుఁ|డయి యట్టి తనను నవాప్తకాముని గాఁగ|
బుద్ధిలోనఁ దలఁచె నావరుండు.॥ అంత॥ సీ॥ కర్మంబులను యథాకాలదేశోచితబలవిత్తములకుఁ గా బరగు ధర్మ| ముగను బ్ర
హ్మార్పణబుద్ధినిఁ జేసి కర్మసంగుఁడగుచు సమాహితుండు| ప్రకృతికంటెను దన్ను బరమాత్మ నుగ్రసంచయసాక్షి
గాఁగ బుద్ధి నర్థిఁ దలఁపుచు నాచరింపుచు నట్లు మెలఁపి సామ్రాజ్యలక్ష్మీసమేత| మందిరోద్యానవనభూములందు రాజ్యగతి

నువర్తింపఁగా నహంకారరహితుఁ డగుచుఁ దనచిత్తమున నింద్రియార్థములను । దగులకనయుండె నాతఁడు ధరణిపగిది ॥) వ॥ ఇట్లధ్యాత్మయోగనిష్ఠుండై కర్మంబుల నాచరింపుచు నర్చియను భార్యయందు విజితాశ్వుండును ధూమ్రకేశుండును హర్యక్షుండుఁ ద్రవిణుండు వృకుండు ననునాత్మసములయిన పుత్రుల నేవురం గనియె నంత ॥)క॥ జనవినుత భూమివలనను । ధనములు మర్యాదఁగొనుచు దాననిమిత్తంబునఁ గృష్ణుం డాసచ్చున । దిననాయకుఁ బోలి వసుమతీవిభుఁ డొప్పెన్ ॥)వ॥ అతండు మరియు నగ్నిచందంబునం దేజోదుర్ధర్షుండును మహేంద్రుని పగిది దుర్జయుండును ధరణికరణి సతతక్షమాయుక్తుండును స్వర్గంబు పగిది నభీష్టమందుపర్జన్యుని భాతిఁ గామితప్రవర్షణుండును సముద్రు రీతి గాంభీర్యయుక్తుండును మేరువుపోలిక సత్త్వవంతుండును ధర్మరాజు కైవడి ననుశాసకుండును హేమాద్రు వివిధంబున నైశ్వర్యవంతుండును కుబేరునిమాడ్కి ధనవంతుండును వరుణుని సరణి గుప్తార్థుండును సర్వాత్మకుండగు వాయువు భంగిని బలౌజస్తేజోయుక్తుండును రుద్రుని పగిది దుస్సహతేజుండును గందర్పుని యనువున సౌందర్యవంతుండును మృగరాజునోజ నధికశౌర్యోపేతుండును మనువు రూపున వాత్సల్యయుక్తుండును నజుని చందంబున ప్రభుత్వసమేతుండును బృహస్పతి గరిమ బ్రహ్మవాదియును సర్వేశ్వరుని జాడ జితేంద్రియుండును విష్వక్సేనానువర్తనులైన గో గురు విప్ర జనంబులందు భక్తియు లజ్జావినయశీలంబులందుం బరోపకారంబునందు ననిగుపముండై యివ్విధంబున సర్వలోకపాలక పృథగ్విధగుణంబులన్నింటినిం దానొక్కరుండ ధరియించె ॥)క॥ అనఘాత్మకలోకత్రయ । మున సజ్జన కర్ణరంధ్రముల వినఁబడు నా । వినుతయశోవహనీయుఁడు । జనపినుతుండగు నరాముచంద్రుని మాడ్కిన్ ॥)చ॥ సరసవనోర్థసత్పురుషసంఘసమంచితగీయమానను । స్థిరవరకీర్తిసాగారము సుధీజనకర్ణములందు నించితా । నిరుపమసౌమ్యభాషణము నీషలతోడఁ బ్రజానురక్తుఁడై । ధరణిని రాజనామమునఁ దానగు రెండవ చంద్రుఁ డోయనన్ ॥)వ॥ మరియు నమ్మహాత్ముండు విజ్ఞానియు వర్థితాశేషస్వానుసర్గుండు ప్రజాపాలకుండు స్థావరజంగమవృత్తిదాయకుండు సత్పురుషధర్మవర్తనుండును స్వాదితేశ్వరాదేశకుండును నైన పృథుండొక్కనాడు దన వార్ధకంబు వీక్షించి నిజాత్మజ నాత్మజులయందు నిలిపి ప్రజలు విరహాతురచిత్తులగుచుండ నిజభార్యాసమేతుండై యప్రతిహతనియమంబు వైఖానససమ్మతంబు నైన యుగ్రతపంబు సేయఁ బూర్వంబున దిగ్విజయప్రవృత్తుం డగు చందంబునం బ్రవృత్తుండై తపోవనంబునకుం జనియందు ॥)మత్తకోకిల॥ కందమూలఫలాశియై బహుకాలము గ్రతపఃపరిస్పందుఁడై యటుమీఁద సంశ్రుణపర్ణభక్షుఁ జేసియా । చందమే నిజలాశియై నృపసత్తముం డది మీఁద తా । మందగంధవహాశియయ్యె నుగ్రమంబున సంస్పృహచిత్తుఁడై ॥) ఇట్లు వర్తింపుచు ॥) సీ॥ మెండుగాము బమిటమండు వేసవియందుఁ దప్తపంచాగ్నిమధ్యమున నిలిచె । మానక జడిఁ గొన్న వానకాలంబునఁ బైఁ గొంక వేయక బైట నిలిచె । జనులు హాహాయనుచలి వేళఁ గుత్తుకబంటి తోయములలోపల వసించె । శిశిరంబు చాలనఁ దిశలఁ బర్వెడు వేళ వెలయ భూశయనుఁడై విశ్రమించె । మహితనియమితిదిత్యాసనుస్వితుండు । నియతపరిభావణుఁడు జితానిలుఁడు దాంతు । డిద్ధమతి నీశ్వరారాధనేచ్ఛుఁ డనఘుఁ । డూర్ధ్వరేతస్కుఁ డయ్యె నుగ్రమోదితమున ॥)వ॥ అతిఘోరంబయిన తపంబాచరించె నివ్విధంబున గ్రమానుసిద్ధంబయిన తపంబునం బ్రాణాయామంబులచే విధ్వస్తాశేషకర్మమలాశయుండు జితారిషడ్వర్గుండు ఛిన్నబంధనుండు పురుషశ్రేష్ఠుండు నైన పృథుచక్రవర్తి భగవంతుండగు సనత్కుమారుం డెఱిఁగించిన యోగమార్గంబున సర్వేశ్వరభజనంబు గావించె నిట్లు భగవద్ధర్మపరుండును సాధువర్తనుండు శ్రద్ధాసమన్వితుండు నైన పృథునకు నారాయణునందు భక్తియనన్యవిషయంబై ప్రవృద్ధంబయ్యె నివ్విధంబున ॥)క॥ నరలోకోత్తరభగవచ్చరితారాధనముదపస్మదాంతః । కరణుఁడునగు నా పృథునకు । సరసిరుహాక్షు కథానుసంస్మరణమునన్ ॥)క॥ పరిపూర్ణంబగు భక్తిని । గరమొప్పె ముసంశయాత్మకంబై చాలన్ । వరలిన హృదయగ్రంథిని । నిరసించు విరక్తియు వశునిషజించెన్ ॥)వ॥ దానం జేసి యతండు సంఛిన్నదేహాత్మజ్ఞానుండు నధిగతాత్మస్వరూపుండును నై నిద్రాగ్రజుండయిన శ్రీకృష్ణుని కథాసక్తి నొందినను స్తనయోగసిద్ధులందు నిస్పృహుండగుటను హృదయగ్రంథివిచ్ఛేదకంబయిన జ్ఞానయోగంబును విడిచి యాత్మయందు నాత్మయోగంబుఁ గావించి బ్రహ్మభూతుండై నిజకళేబరంబు విడువ నిశ్చయించె ॥)సీ॥ కోరి మడమలచే గుదపీడనము చేసి ప్రాణియుక్తాసనాసీనుఁ డగుచుఁ । దనరు మూలాధారమున నుండి వాయువు నొయ్యన నెగయించి యొగరనాభి । కలితంబు గావించి క్రమమున హృచ్ఛ్వాసకంఠసిరఃకోష్ఠకములఁ జేర్చి । కైకొని మూర్ధభాగమునకు నెగయించి ప్రాణముల్ విడిచి యావవనుఁ బవనునందు నాకాశమాకాశమందుఁ దేజ । మందుఁ [illegible] బును దనంబునందు నుదకము ధృతిఁ గాయంబు మేదినియందు గల పెటబూని వానియథోచితస్థానములు ॥) [illegible]

నుదకంబునం దుదకంబునుఁ దేజమందుఁ దేజంబును వాయువున వాయువు నాకాశంబునందు నాకాశంబును మనంబునను నంబు నింద్రియంబుల నింద్రియతన్మాత్రలు భూతాదియైన యహంకారంబునం దహంకారంబు మహత్తత్త్వంబునందునుఁ గూర్చి యట్టి సర్వకార్య హేతుభూతంబయిన మహత్తత్త్వంబును జీవోపాధిభూతంబయిన ప్రకృతియందుఁ గలపి జీవభూతుండయిన పృథుండు జ్ఞానవైరాగ్యంబుల చేత బ్రహ్మనిష్ఠుఁడై మాయోపాధిం బాసి ముక్తుఁడయ్యె నని చెప్పి వెండియు నిట్లనియె. సీ॥ అంత నా పృథుని భార్యామణి యగు నర్చి పుడమిపైఁ దన యడుగిడినఁ గందు|సుకుమార పాదాబ్జ సుందరీరత్నంబు నతుల పతివ్రతయగుటఁ జేసి|యాత్మేశ కృత సువ్రతాచరణంబును సుమహిత శుశ్రూషణమును జేసి|యాస్థేయమగు దేహయాత్ర యొనర్పుచుఁ జేత మిక్కిలిఁ గృశీభూత దేహ|యయ్యుఁ బ్రియనాథకృత కరుణావలోక|కరతలస్పర్శనాది సత్కారములనె|యబల సుఖవృత్తిఁ జెందియయ్యడవులందు|ధృతి మదిఁ దోఁపకుండఁ జరించునపుడు. క॥ తన మనమున నేమఱకఁ బ|నయంబు నెఱుంగనట్టి యర్చి నిజాధీ|శునిఁ బ్రాణరహిత దేహముఁ|గనుఁగొని విలపించి విగతకౌతుక యగుచున్. సీ॥ మానిత మందర సానుప్రదేశంబునందుఁ జితారోపణంబుఁ జేసి|లలిత మహానదీ సలిల సుస్నాతయై కలిత మహోదారకర్మ దైవ|నాథునకుదకదానక్రియల్ గావించి యంభక్తి సురలకు నతు లొనర్చి|వహ్నికి మువ్మాటు వలగొని పతిపాదకమలయుగంబుఁ జిత్తమున నిలిపి|సంస్మరింపుచు శిఖిప్రవేశంబు సేసె|వీరవరుఁడయిన పృథుపృథ్వీపతి లేను|నంపున ననుగమనము సేయునట్టి సాధ్వి|నర్చిఁ గనుఁగొని దేవాంగనాసహస్ర|మాత్మనాథులఁ గూడి నెయ్యంబుతోడ. క॥ పరమోత్తుంగమున న్మం|దరగిరిసానుప్రదేశతలమున వరుసం|గురియించిరి నవసురభిళ|వరమందారప్రసూనవర్షము లంతన్. క॥ కరమప్పు డచ్చరలాడిరి|మొరయించిరి శంఖతూర్యములు దివిజులు పా|డిరి కిన్నరజనులు పర|స్పరనుతు లొనరించి రాసుపర్వాంగనలున్. మఱియు నిట్లనిరి. సీ॥ చర్చింపనిట్టి యాశ్చర్యమెందేనియుఁ గనుఁగొంటిరే యర్చి యను లతాంగి|ధన్యాత్మ గాలుగదా తన విభుఁ గూడియుం|దిరా రమణి యజ్ఞేశుఁ గూర్చి|వెనుచను కైవడి ననుగమనముఁ జేసె నియ్యువతి నిజహృదయేశుఁ డయిన|ఘన వైన్యనాథ్వరాలోకంబును బొందించు నేఁడంత వట్టుసునిశ్చితంబు|పరమయోగీంద్రులకు దుర్విభావ్యమయిన|దృఢసుకర్మము వలన నతిక్రమించి|వైన్యభూమీశు వెనుచని వరుసనూర్ధ్వ|గామినియు నగు నీయింతి ఘనత నొంది. వ॥ కావునం బతివ్రతలకున సాధ్యం బెందునుం గలదే యని మఱియు. క॥ పరికింపఁగ నే మనుజుం|డు హరిపదమును బొందఁ జేయునట్టి వివేక|స్ఫురణముఁ దనర్చు వానికిఁ|బరువడి నిలఁ బొందరాని పదముం గలదే. గీ॥ అట్టి యపవర్గసాధనమయిన మనుజ|భావ మొంది యు విషయసంబద్ధుఁ డగుచు|వసుధ నెవ్వఁడు వర్తించు వాఁడు ధరణి|నరయ నిజాత్మవంచకుఁ డనఁగఁ బరగు. క॥ అని వారలు దన్నగ్గిని|వినుతింపఁగ నర్చి యాత్మవిభు వెను వెంటం|జని యచ్యుతలోకంబున|ననుపమవిభవమును బొందె నని విదురునకున్. క॥ మునివరుఁడగు మైత్రేయుఁడు|వినయంబున నెఱుఁగఁ జెప్పి వెండియుఁ దగ ని|ట్లను నన్న మహానుభావుం|డనఘుఁడు భాగవతముం డనఁగుఁ బృథుఁ డనఘా. క॥ పనికి ప్పడు సెప్పితి|మానుగ నీ పుణ్యకథను మహిత శ్రద్ధా|ధీనుండై విస్ఫురదవ|ధానుండై యెవ్వఁడేని తనరిన భక్తిన్. క॥ వినినఁ బఠించిన వ్రాసిన|వినుపించిన వాఁడు పృథుఁడు విమలగతిం బొం|దిన క్రియ హరిపదమొందెడు|జగమున నిర్ధూత పాపుఁడగుచు మహాత్మా. సీ॥ బ్రాహ్మణుం డంచితభక్తిఁ బఠించిన బ్రహ్మవర్చస్సు సంప్రాప్తమగును|క్షత్రియుం డర్థిమైఁ జదివిన విన్న భూజగతీవిభుత్వంబు సంభవించు|వైశ్యుండు విని ధనవంతుఁడై యొప్పును శూద్రుండు విని నసుశ్లోకుఁ డగును|నారియు నరభక్తి ముమ్మాఱు పఠించిన విత్తహీనుండును విత్తపతి యగు|నప్రసిద్ధుఁడు ప్రఖ్యాతయశుఁడు ప్రజలు|లేని యధముఁడు వితతసంతా|నయుతుఁ డగు మూర్ఖుఁ డచిత్తుఁడు విజ్ఞానబోధమతి యగు|నగుచు నతికైవల్యమరుదు మహాత్మ మఱియు. వ॥ ఈ లోకంబునం బురుషులకు స్వస్త్యయనంబును నమంగళనివారణంబు ధనప్రదంబు యశస్కరంబు నాయుష్కరంబు స్వర్గదాయకంబు కలిమలాపహంబు నైన యీ పుణ్యచరిత్రంబు చతుర్విధపురుషార్థకాములైన వారికి చతుర్విధపురుషార్థకారణంబగుం గావున విన దగు రాజు సంగ్రామాభిముఖుండై యీ చరిత్రంబు ననుసంధించి విరోధి నెదిర్చిన నవ్విరోధి పృథునకుం బలె గప్పంబు లిచ్చు నన్యసంగుండు భగవద్భక్తుండు నైన వాఁడు పుణ్యంబు వైన్యమాహాత్మ్యసూచకంబు నైన యీ చరిత్రంబు వినుచుం బయొపుచుం గృతమతియై దినదినంబును నాదరంబునం బ్రకటంబు సేయు వాఁడు భవసింధుపోత పాదుండయిన సర్వేశ్వరుయందు నచలనంబయిన భక్తిగలిగి పృథుచక్రవర్తి వొందిన విష్ణుపదంబుఁ బొందు నని యిప్పుణ్యచరిత్రంబు మైత్రేయుండు విదురునకెఱుంగించి వెండియు నిట్లనియె. క॥ పృథునకు నర్చికిఁ బుట్టిన|పృథుకీర్తి ధనుండు ఘనుఁడు పృథులుల్యుండై|పృథుకీ

ర్యధైర్యధుర్యుఁడు।పృథివి విజితాశ్వుఁ డొప్పెఁ బృథివీపతియై॥)క॥మునునంతర్ధానగతిం। దనరి శునాసీరువలనఁ దగ విజితా
శ్వుఁ।డనుపమయంతర్ధానుం।డనుపేరఁ బ్రసిద్ధుఁ డయ్యె నతిచతురుండై॥)సీ॥ స్థిరమతి రాజ్యాభిషిక్తుఁడై యమ్మేటి పెను
శుతినయ్యనజన్ములైన।హర్యశ్వునకు సమాదరమునఁ బూర్వదక్షిణదిశఁదగ ధూమ్రకేశునకును। బరగంగ వృకునకుఁ బశ్చి
మభాగంబు ద్రవిణునకర్థి నుత్తరపుదిశను।గొమరొప్ప నలువురకును బంచియిచ్చి స్వకాంతయైనట్టి శిఖండివలన। మనుజయో
నినిజనియింపఁ డనుచు మున్ను।బలికినట్టి వసిష్ఠుశాపమునఁ జేసి।పూని త్రేతాగ్నులతనికిఁ బుత్రులగుచు।జనన మొందిరి సజ్జనస్తు
త్యచరిత॥వ॥ వారలు పావకుండు పవమానుండు శుచియు నను నామంబుల మనుష్యయోనిం బుట్టియు నాత్మప్రభావంబునం
గ్రమ్మఱ నగ్నులై చనిరి తదనంతరంబ॥)క॥అతఁడు నభస్వతియను నిమ్మెడి।ద్వితీయపత్నివలనను హవిర్ధానుఁడు నా।సుతుఁగని
విజితాశ్వుం డా।నతవిమతుఁడు రాజ్యవర్తనముఁ దలపోయన్॥)క॥విమలాత్మక రాదానము। దమశుల్కాదికము కరము దా
రుణమని దైర్ఘ్యమునం దీర్ఘమఖవ్యా।జమునం దదవ్వర్తనంబు సమమతి విడిచెన్॥ఇట్లు విడిచి॥)క॥అతఁడాత్మ[illegible]ర్మనుండై। చ
తురతఁ బరమాత్ము హంసుస్వేశ్వరుఁ ద। త్క్రతువున యజించి విమలా। ద్భుతయోగసమాధిమ క్తిం బొందె మహాత్మా॥)
వ॥అంత విజితాశ్వుండు పరలోకగతుండైన హవిర్ధానుండు హవిర్ధాని యను భార్యవలన బర్హిష్మదుండు గయుండు శుక్లుండు
గృష్ణుండు సత్యుండు జితవ్రతుండు నను పుత్రుల నార్వురం గాంచె నందు బర్హిష్మదుండు॥)సీ॥ సంతతసవనదీక్షాశాలియగు
చుధరాతలంబెల్లను గ్రతువులకును। విలసిల్లు యజ్ఞశాలలు వేలు వేలు గల్పించి యజ్ఞములు గావించుచుండఁ। జిరకీర్తియతఁ
డు ప్రాచీనాగ్రకుశలచే క్షితితలంబెల్లనాస్తృతము సేయ।వసుధయెల్లను యజ్ఞవాటమై విలసిల్లఁ గ్రియాకాండనిష్ఠాత్ము
డగుచు।సుభగయోగసమాధినిష్ఠుఁడు ప్రజాప।తియగు ననితన్ను జనము నుతింప వెలయు।నట్టిఘనుఁడు హవిర్ధానియఖిలజగ
తిఁ।బరపఁగు శలను బ్రాచీనబర్హియయ్యె॥)మరియు నతండు॥)చ॥అలవడ నేసతీమణిసమంచితలీల వివాహవేళను।త్క్రలికఁ
బ్రదక్షిణంబులిడఁగాఁ గని హవ్యవహుండు దొల్లి యి।మ్ములఁ శుకీజాదిమోహమును బొందినరీతి విమోహియయ్యెనా। ల
లితవినూత్నభూషణయలంకృత చారుశుభాంగి వెండియున్॥)చ॥సురుచిరభంగి నా సతి కిశోరవయఃపరిపాకయై రణ।ద్వర
మణిహేమనూపురరవంబు చెలంగ వివాహవేళఁ దా।గరమున నొప్పుఁ బరగఁ గాంచి విశీర్ణధృతులైరి దేవకి। న్నరవరసిద్ధసా
ధ్యమునినాగనభశ్చరముఖ్యులందఱున్॥)వ॥అట్టి సౌందర్యశాలినియు సముద్రపుత్రియునైన శతధృతియను కన్యం బ్రహ్మాదే
శంబునం బాణిగ్రహంబు సేసె నా శతధృతివలనం బ్రాచీనబర్హికిం బదుగురు కొడుకులు జనియించిరి వారలు మల్యనామవ్ర
తులగుచు ధర్మపారగులునైన ప్రచేతసులు ప్రజాసర్గంబునందుఁ దండ్రి చేనాజ్ఞాపితులగుచుఁ దపంబు గావింప వనంబునకుం
జనుసమయంబునందు న్మార్గంబునం బ్రసన్నుఁడగుచు దృశ్యమానుండైన శ్రీరుద్రునిచేత నేదియుపదేశింపంబడె దాని జప
ధ్యానపూజానియమంబుల సేవింపుచుఁ దపస్పతియైన నారాయణుం బది వేలసంవత్సరంబులు పూజించిరని చెప్పిన విని విదు

——● రుద్రుండు ప్రచేతసులకు యోగాదేశమను స్తోత్రమును దెలియఁజేసుట. ●——

రుండు మైత్రేయునకిట్లనియె॥)సీ॥ తాపసోత్తమ ప్రచేతసులకు నావనమార్గంబునందు నా భర్గుతోడ। సంగమెట్లయ్యెఁ బ్రస
న్నుఁడై హరుఁడెద్దితివుట వారలకుపదేశమిచ్చె।జీవవ్రజమున కాశివుతోడి సంగంబు గడుమర్లభంబీజగంబునందు।దర్చింప
నమ్మేటి సమ్మునీంద్రులకును సంచితధ్యానగోచరుఁడు గాని। పుడమిఁ బ్రత్యక్షమునఁ గానఁబడఁడు మఱియు। నందితాత్మన
దా గాముఁ డఖిలలోక। రక్షకుఁడు పరముఁడు విరూపాక్షుఁడాత్మ।శక్తితోఁ గూడి జగతి పైసంచరించు॥)క॥ కావున భగవం
తుండును। దేవాధీశుండునైన దేవుని సంగం। బేవెరవున ఘటియించెనొ।యావిధ మంతయును దెలియ నానతియీవే॥)క॥అన
వుడు విదురునకమ్ముని।జననాయకుఁడని యెనట్టి సాధుమనీష।దనరు ప్రచేతసులు నునిజ।జనకుని సద్భాషణములు సమ్మతితో
డన్॥)క॥శిరమున వహించి ప్రాగ్దిశ।కరిగెడిసమయమున నెదుట నంబుధికం బెం।బరపగు నొక సగసము నో।హరనిర్మలసలి
లపూర్ణమై యది మఱియున్॥)సీ॥రక్తోత్పలేందీవరప్రఫుల్లాంబుజోదకమనీయకల్హారకలితముగుచుఁ।గంజాతకింజల్క[illegible]
జవిక్షేపకమందగంధానిలానందమగుచు।రమణీయహంససారసచక్రవాక కారండవనినదాభిరామ[illegible]
ఘుపసుస్వర మోదవల్లవాంకురితలతాతరుభరితమగుచు।సిద్ధచారణగంధర్వసేవ్యమగుచుఁ।బుణ్యమూలకాలయం[illegible]
లుపుమిగిలి।లలితవైదూడ నొప్పఁగ రమ్యమగుచు।దివ్యశుచిలఘుమధురాంబుభవ్యమగుచు॥)గీ॥సజ్జనుని హృదయం[illegible]
స్వచ్ఛమగుచు।హారిపదాక్షరితవివిజవిహారమగుచు।ఘుమఘుమసిరిఘంగినర్మజీవనముగుచు। మానవతిన[illegible]

గుచు॥) గీ॥ శశికరంబులఁ బోలి విశదములగుచు। హరికథలఁ బోలి కల్మషహరములగుచు। వర ఘనులను బోలి భువనపావనములగుచుఁ। బొగడఁదగు నీరములచేఁ బ్రపూర్ణమగుచు॥) వ॥ ఒప్పుచున్నట్టి సరోవరంబు పొడగని యందు నొక్క దివ్య పురుషునిం గనిరి యతండు॥) మ॥ సమద శ్రీకమృదంగ వేణుముఖ భాస్వన్నాద మైదివ్యమా। ర్గగ నోరంజక మైతనర్చు విలసద్గాంధర్వ గానంబునై। య్యమునం దిల్లఁగవించు దన్మహిమకత్యాశ్చర్యమున్బొంది వే। గమునం దత్కమలాకరంబు వెడలెం గౌతూహలోల్లాసియై॥ ఇట్లు వెడలి వచ్చిన॥) మ॥ కనిరా తాపసపుంగవుల్ దివిజలోక శ్రేష్ఠు నిందప్తకాం। చనవర్ణున్ సనకాదియోగిజన భాస్వద్ధీయమానున్ ద్రిలో। చను భక్తానుగుణానుగున్ సుమహితైశ్వర్యున్ బ్రసాదాభిశో। భనవక్త్రున్ మహతాఘుకర్తృజనసంపత్ప్రన్ నిరున్ ప్రనిన్॥) క॥ కనివారలు వమమనముల। ననురాగము నద్భుతంబు ననయము క్రీడమన్। వినయము దోఁపఁగఁ దత్పద। వనజములకు మ్రొక్కి భక్తి వశగతులగుచున్॥) వ॥ భగవంతుండును నిఖిలధర్మజ్ఞుండు కృపాళుండు దర్శనంబుననిఖిలపాపహరుండు భక్తవత్సలుండు నైన హరుండు ప్రీతుండగుచుం బ్రసన్నాంతఃకరణులు ధర్మజ్ఞులు శీలసంపన్నులు సంప్రీతులు నైన వారలకిట్లనియె॥) సీ॥ వినుఁడు నృపాలనందనులార మీమదిఁ గలతలం పెల్లనుగాన వచ్చె। మీకు భద్రంబగు మీ యెడ నేననుగ్రహబుద్ధి చేసి టుగానఁబడితిఁ। గైకొని యిపుడు సూక్ష్మము త్రిగుణాత్మకమునగు నా ప్రకృతికంటెను ధరణిని। బరగు జీవునికంటెఁ బరుఁడైన వాసుదేవుని చరణాబ్జముల్ దనరు భక్తి। నర్థి నెవ్వరు భజియింతురట్టివారు। నాకుఁ బ్రియతముల్ వారికి నయ చరిత్రు। లారయ నేనుఁ బ్రియుండనై భూరిమహిమ। వెలయుచుండుదు నది గాక వినుఁడు మీరు॥) వ॥ స్వధర్మనిరతుండైన పురుషుండ నేనజన్మాంతర సుకృతవిశేషంబులం జతుర్ముఖత్వంబు నొంది తదనంతరంబునం బుణ్యాతిరేకంబునన్నునుం బొందియధికారాంతంబున నేను దేవతాగణంబులును నవ్యాకృతంబైన యే హరిపదంబును బొందుదుమట్టి పదంబు భాగవతుండు దనంతనె పొందుంగావున మీకు భాగవతత్వంబు నొందుటం జేసి నాకుం బ్రియులై యుండుదురు భాగవతజనంబులకు నాకంటెనధిక ప్రియుండు లేఁడుగావున వివిక్తంబు జప్యంబు పవిత్రంబు మంగళంబు నిశ్శ్రేయసకరంబునైన నా వచనంబు నాకర్ణింపుఁడు సర్గాదిని బ్రహ్మ నిజనందనులకెఱిఁగించిన శ్రీహరిస్తోత్రంబు మీకు నెఱింగింతు వినుండని యిట్లనియె॥) క॥ వనజాసనుఁడాత్మజులగు। సనకాముల(జూచి పలికె సమ్మతితోడన్। వినుఁడు ముముక్షులారా। వనజోదరు మంగళస్తవం బెఱిఁగింతున్॥) వ॥ అని వారలతో నిట్లనియె నోయీశాయాత్మ వేములైన వారలకు భవదీయోత్కర్షంబు స్వానందలాభకరంబు గావున నట్టి స్వానందలాభంబు మాకుం గలుగవలయు నీవు పరిపూర్ణానందస్వరూపుండవిట్టి సర్వాత్మకుండవైన నీకు నమస్కరింతునని వెండియు నిట్లనియె॥) సీ॥ పంకజనాభాయ సంకర్షణాయ శాంతాయ విశ్వప్రబోధాయ భూత। సూక్ష్మేంద్రియాత్మనే సూక్ష్మాయ వాసుదేవాయ పూర్ణాయ పుణ్యాయ నిర్వి। కారాయ కర్మవిస్తారకాయ త్రయీపాలాయ త్రైలోక్యపాలకాయ। సోమరూపాయ తేజోబలాఢ్యాయ స్వయంజ్యోతిషే దురంతాయ కర్మ। సాధనాయ పురాపురుషాయ యజ్ఞ। రేతసే జీవతృప్తాయ పృథ్వీరూప। కాయ లోకాయ నభసేంతకాయ విశ్వ। యోనయే విష్ణవే జిష్ణవే నమోస్తు॥) సీ॥ స్వర్గాపవర్గసుద్వారాయ సర్వరసాత్మనే పరమహంసాయ ధర్మ। పాలాయ సద్ధితఫలరూపకాయ కృష్ణాయ ధర్మాత్మనే సర్వశక్తి। యుక్తాయ ఘనసాంఖ్యయోగీశ్వరాయ హిరణ్యవీర్యాయ రుద్రాయ శిష్ట। నాథాయ దుష్టవినాశాయ మాన్యప్రవృత్తాయ కర్మణే నృత్య। వేవి। గాట్ఛరీరాయ నిఖిలధరాయ వాగ్వి। భూతయే నివృత్తాయ సత్త్వాణ్యభూరి। వర్చసే ఖిలధర్మదేవాయ చాత్మ। నే నిరుద్ధాయ నిభృతాత్మనే నమోస్తు॥) గీ॥ సర్వసత్త్వాయ దేవాయ సన్నిధాన। కాయ బహిరంతరాత్మనే కారణాత్మ। నే సమస్తార్థలింగాయ నిర్గుణాయ। వేధసే జితాత్మక సాధవే నమోస్తు॥) వ॥ అని మఱియుఁ బ్రద్యుమ్నుండవును నంతరాత్ముండవును స్వాశేషాకారణుండవు చాతుర్హోత్రరూపుండవు ననంతకుండవు సర్వజ్ఞుండవు జ్ఞానక్రియారూపుండవు ననంతఃకరణవాసివి నైన నీకు నమస్కరింతునని॥) క॥ అనఘా దేవ భవత్పద। వనరుహ సందర్శనేచ్ఛ వఱలిన మాకున్। వినువైష్ణవసత్కృతమై। యొనరు భవద్దర్శనంబు నీవె మహాత్మా॥ అది యెట్టిదనిన॥) క॥ అనఘ సకలేంద్రియగుణాం। జనమును భక్తప్రియంబు జలదశ్యామం। బును సౌందర్య సముద్రము। నను పమమును నిఖిలమంగళావహమగుచున్॥) మఱియును॥ ……………………………

సీ॥ అళికులోపమలసదలక శోభితమగు నమృతాంశురేఖానిభాననమును। సను కర్ణదివ్య భూషాప్రభా కలితంబు సుందర భ్రూనాసమరుదిరంబు। సలలితకుందకుట్మలసన్నిభ ద్విజపూరిత స్నిగ్ధకపోలయుగము। పద్మపలాశశోభనలోచనంబును మందస్మితాపాంగసుందరమును। సస్మితాలోక సతతప్రసన్నముఖము। గంబుసుందర రుచిరమంగళగళంబు। శోభ

ఫణికుండలప్రభాపూరకలిత। చారుమృగరాజసన్నిభస్కంధయుతము॥) వ॥ వెండియు శంఖచక్రగదాపద్మకలితాయత బాహుచతుష్టయంబు వై జయంతీవనమాలికాకౌస్తుభమణిశ్రీవిరాజితంబు నిత్యానపాయినియైన యిందిరాసుందరీరత్న పరిస్పందంబునం దనరి తిరస్కృతనికషోపలవత్కుస్తలంబును శ్వాసనిశ్వాసంబుల జంచలంబులైన వళిత్రయరుచిరప్రకాశమానదళోదరంబును పూర్వవినిర్గతనిఖిలవిశ్వంబును బ్రవిష్టంబు సేయు రీతి నొందు సలిలావర్తసన్నిభగంభీర నాభివివరంబును పంకజకింజల్కవిభాసితమకూలనిబద్ధకనకమేఖలాకలాపశోభితశ్యామపృథునితంబబింబంబు నీలకదళీస్తంభరుచిరోరుయుగళంబును సమచారుజంఘంబును నిమ్నజానుయుగళంబును పద్మపత్రభాసురపాదద్వయంబును మదీయాంతరంగతమోనివారకనిర్మలచంద్రశకలసన్నిభనఖంబు కిరీటకుండలగ్రైవేయహారకేయూరవలయముద్రికామణినూపురాదివివిధభూషణభూషితంబు నిరస్తసమస్తనతజనసాధ్వసంబు భక్తజనమనోహరంబు సర్వమంగళాకరంబునైన భగవద్దివ్యరూపంబు డామసజనసన్మార్గప్రదర్శకుండవైన నీవు మాకుం జూపి మమ్ముం గృతార్థులం జేయుమని వెండియు నిట్లనియె॥) సీ॥ ఆత్మకుఁ బరిశుద్ధినర్థించువారికి ధ్యేయవస్తువు భవద్దివ్యమూర్తి। యంచితస్వర్గరాజ్యాభిషిక్తునకైన సమధికస్పృహణీయతముఁడవీవు। సద్భక్తియుత భక్తజనసులభుండవు దుష్టాత్ములకుఁ గడు దుర్లభుండ। వాత్మదర్శనులకు నరయఁగ మ్యుండవునై యర్థి విలసిల్లు దనఘచరిత। యిట్టి నిఖిలదురారాధ్య యీశ దేవ। నెరయ సుజనులకైన వర్ణింపరాదు। వరల నెవ్వఁడు పూజించువాఁడు విడువఁ। జాలు నేపద్మదళనేత్ర సచ్చరిత్ర॥) చ॥ ఎనసిన భక్తియోగమున నే భవదీయపదాబ్జ మొందఁగా। ననయముఁ గోరువాఁడు చటులాగ్రహాభీషణవీర్యశౌర్యతర్జనముల చేసనూనగతి సర్వజగంబులు సంహరించునా। యనువముఁ డైన కాలునిభయంబునుఁ బొందఁడు సుమ్ము కావునన్॥) గీ॥ ఇట్టి మీ పాదమూలంబు లెవ్వఁడేని। పొందిధన్యాత్ముఁ డౌనట్టి పుణ్యుఁ డొందు। మనములోపలఁ గోరునే స్వర్గ మదియైన। నవ్యయానంద గోవింద హరి ముకుంద॥) క॥ హరి మీ భక్తజనులతో। నిరుపమగతిఁ జేయు సఖ్యనిమిషార్ధముతో। సరిగాదు మోక్షమనిన। నిరశుభమగు మర్త్యసుఖముఁ జెప్పఁగ నేలా॥) క॥ దురితవినాశకపదపం। కరుహాభవత్కీర్తితీర్థకణచయబాహ్యాం। తరసేకధూతకల్మష। పురుషులు ధరమీఁద దీర్ఘభూతులుగారే॥) వ॥ అట్టి భూతదయాసమేతులు రాగాదివిరహితచిత్తులు నార్జవాదిగుణయుక్తులునైన భాగవతజనుల సంగంబు మాకుం గలుగం జేయు మిదియ మమ్ము ననుగ్రహించుట యని వెండియు నిట్లనియె॥) చ॥ సరసిజనాభ సత్పురుషసంగసమంచితభక్తియోగవి। స్ఫురణ ననుగ్రహింపఁబడి శుద్ధము నొందినవాని చిత్తము। స్థిరబహిరంగముం గనదు భావితమస్స్వరూపసం। సరణము హార్జిరంబుగన జాలు భవన్మహనీయతత్త్వముల్॥) అదియెట్లనినన్॥) సీ॥ అరయంగ నేమిటియందు నీ విశ్వంబు విదితమై యుండు నీ విశ్వమందు। నేది ప్రకాశించు నెప్పుడుం జిత్స్వయంజ్యోతి నిత్యంబు నవ్యయంబు। నాకాశమునుఁ బోలి యవిరళవ్యాపకమగు నాత్మతత్త్వంబునధికమహిమఁ। దనరు పరబ్రహ్మమగు నదిబలిక యిట్లని యొనవిక్రియుండైన వాఁడు। నెవ్వఁ డాతఁడు దన యందు నెపుడు నాత్మ। కార్యకరణసమర్థంబు గాని భేద। బుద్ధిజనకంబు నాఁదగు భూరిమాయఁ। జేసి విశ్వంబు సత్యంబుగా సృజించె।) గీ॥ మరల మరలఁ బెక్కుమారులు ఈ విశ్వంబు। జననవృద్ధివిలయసంగతులను। నందఁ జేయుచుండు నట్టి యీశ్వరుఁడవై। తనరు నిన్ను నాత్మతత్త్వముగను॥) వ॥ తెలియుదుమని వెండియు నిట్లనియె యోగపరాయణులగు వారు శ్రద్ధాసమన్వితులై క్రియాకలాపంబుల నంతఃకరణోపలక్షితంబయిన భవదీయరూపంబు యజింతురు వారు వేదాగమతత్త్వజ్ఞానులు నీ వామ్యుండవు నాదియు నద్వితీయుండవు మాయాశక్తియుక్తుండవునై విలసిల్లుచుండుదు వట్టి మాయాశక్తి చేత॥) సీ॥ చతురాత్మ సత్త్వరజస్తమోగుణములు వరుసజనించె నువాని వలన। మహదహంకారతన్మాత్రనభోమరుదనలజలావనిముని సుపర్వ। భూతగణాత్మకస్ఫురణ నీ విశ్వంబు భిన్నరూపమున నుత్పన్నమయ్యె। దేవ యీ యాగతి భవదీయమాయను జేసి రూఢిఁ జతుర్విధరూపమైన। పురమునాత్మాంశమునఁ జెందు పురుషుఁ డింద్రియముల చే విషయసుఖములనుభవించు। మహిని మధుమక్షికాకృతమధువుఁ బోలి। యతనిఁ బురవర్తి యగు జీవుఁ డండ్రు మరియు॥) వ॥ ఇట్టి జగత్స్రష్టవుండవైన నీవు॥) క॥ భూతగణంబుల చేతనె। భూతగణంబుల మేఘపుంజంబుల విధ్వాతముగఁ జేయు ననిలుని। భాతిని జరియింపఁ జేసి పొరుష మొప్పన్॥) గీ॥ యూ శ్రేదత్త [illegible] ఘ్రూపుఁడవు నా సుమహితస్ఫురదమితతేజుఁడవు చండ। వేగుఁడవు నయి ఘనభుజావిపులమహిమ। విశ్వసంహారమూర్తిఁ గావింతు వీశ॥) అదియెట్లనినన్॥) క॥ ఇతికర్తవ్యవిచారక। మతిచేఁ దగ నెప్పుడుం బ్రమత్తంబును సం। చితవిషయాలాలసము [illegible] లోభమునై నయట్టి సృష్టిగడంకన్॥) గీ॥ అప్రమత్తుండవగుచుఁ బద్మాక్షు నీవు। క్రిందుగుమువు కాలనాకట మ్రుగ్గ [illegible]

దండంబులచే నొప్పు భవాదృశుం దగిలి మాదృశ యగు కన్యవరించుం బతుం డు నేయని వెండియు॥) క॥ కరుణారసపరిస్ఫూర్త। స్ఫు
రితస్మితరుచిర విలోకపుంజము చేతన్। గరమర్థిదీనజనభయ। హరణుం డవై సంచరింతువఖిలజగములన్॥)క॥ అని యీగతిం బలి
కినయా। వనజాక్షిం బురంజనుండు వరియించి ముదం। బున ననన్యస్త్రీకన్। దనరుచుం దత్పురమునం బ్రచ్ఛన్నుండగుచున్॥)
చ॥ శతసమకాలముప్పురిని జప్రముఖాంగనను సత్సౌఖ్యసం। గతులం దనర్చి వందిజన గాయక సద్వినుతోపగానమోదితమతి
నొప్పి సుందరసతీజనసేవితుండై నృపాలకుం। డితలలితస్థలంబుల వసింపుచుం గ్రీడలు సల్పుచుండెన్॥)క॥ నరనాథుండు
లోకభయంకరగతి వర్తించు గ్రీష్మకాలమునం దంతఃపురశీతలహారిమనోహర వరప్రోదిని సలిలమందు వసియించెన్॥
వ॥ ఇట్లు వసించి కతిపయదినంబులరుగు సమయంబున॥)సీ॥ అవనీశ్వరోత్తము పురంబున నాల్గువంకల నున్న గవనులు వి
ను। పూర్వదిక్కందు నైదును దక్షిణోత్తరంబుల రెండు పశ్చిమంబునను రెండు। గాంగనా తొమ్మిది గవనులును పరిదిక్కున నే
డు గ్రిందిదిక్కునను రెండు। నై యుండు నాతి వానియందుం బృథగ్విషయగత్యర్థమై వెలయు నీశ్వ। రుండొకండరయం గ
లం డురూర్జితత్ప్రారంబుం బాలించునట్టి పురంజనుండు। నాపురద్వారనవకంబునందులోన। నర్థిం బ్రాగ్ద్వారపంచకమందు
వరుస॥)వ॥ ఖద్యోతయు నావిర్ముఖియు నను నామంబులు గల ద్వారయుగంబున ద్యుమత్సఖుండై విభ్రాజితాఖ్యజనపదంబు
నుం బొందు వెండియు నళినియు నాళినియు నను పేళ్లుం గల వాకిళ్ల రెంటియందును అవధూతసఖుండై సౌరభ రూపంబులయిన విష
యంబులం బొందు మరియు ముఖ్యనామకంబయిన ప్రథాన ప్రాగ్ద్వారంబున రసజ్ఞవిపణ్యాన్వితుండై యాపణబహూదనం
బులను విషయంబులం బొందుం బితృహూనామకంబయిన దక్షిణద్వారంబున శ్రుతధరాన్వితుండై దక్షిణపాంచాలంబను రా
ష్ట్రంబునొందు దేవహూనామకంబయిన ఉత్తరపువాకిట శ్రుతధరాన్వితుండై యుత్తరపాంచాలంబను రాష్ట్రంబునొం
దు వెండియుం బడమటి వాకిళ్ల రెంటియందు నాసురీనామకంబయిన వాకిట దుర్మదసమేతుండై గ్రామకనామకంబైన విష
యంబును నిర్ఋతినామకంబయిన వాకిటియందు లుబ్ధకయుక్తుండై వైశసంబను విషయంబు నొందుచుండు వెండియుం బురం
జనుండప్పురంబునం బౌరజనంబులం దనిర్వాక్పేశస్కృ రులనంధరంధులుగలరు వారలచేత గమనకరణంబులను క్రియల
నొందుచునంతఃపురగతుండగునప్పుడు విషూచీసమన్వితుండై జాయాత్మజోద్భవంబయిన మోహ ప్రసాదహర్షంబుల నొం
దుచుండు నివ్విధంబున గర్మాసక్తుండు గామాత్ముండునై బుద్ధియను మహిషిచేత వంచితుండయ్యె నక్కామినియు॥) సీ॥ పా
నంబు సేసినం దానుం బానముం జేయుం గుడిచినం దానును గుడుచు మరియు। భక్షింపం దానును భక్షించు నడిచిన నడుచు నవ్వి
నన నవ్వు నేడ్వ। నేడుచుం బాడిన బాడు విన్న నువినుం జూచినం జూచుం గూర్చున్న నుండు। దుఃఖింపం దీనుండై దుఃఖించు నిలిచిన
నిలుచు నిద్రింపంగ నిద్రం బోవు। ముట్టిన ముట్టు మూర్కొన్న మూరుకొను। బలుకం బలుకు నబవలింపం బవ్వళించు। హ
ర్షమును బొందనాత్మను హర్షమొందు। మోదమును బొందం దానును మోదమొందు॥) వ॥ ఇవ్విధంబున
నతండు మహిషీవిప్రలబ్ధుండు వంచితస్వభావుండునై పారవశ్యంబునం జేసి యజ్ఞుండునితరేచ్ఛావిరహితుండునై క్రీడా
మృగంబు చాడ్పున ననుకరింపుచు వర్తింపుచు నాపురంబునం గాపురంబుండు నాపురంజనుండొకానొక దినంబునం దనుర్ధ
రుండై॥)సీ॥ పంచాశ్వయుక్తంబు పంచబంధనము చక్రద్వితయమును యుగద్వయంబు। నాశువేగంబు నేకాక్షంబు కూబర
ద్వయమును త్రితయపతాకయుతము। నేకరశ్మియుతంబు నేకసారథికంబు నుపస్థితరథంబు స్వర్ణభూష। మును వంచవిక్రమ
మును నీడ నొక్కటి ప్రకటపంచప్రహరణము నైన। రథము కాంచనరచితవర్మము ధరించి। విలసదక్షయతూణీరకలితుండ
గుచుం। గణకదీపింప నేకాదశప్రసంఖ్యసేనాసమేతుండై సరభసమున॥)వ॥ ఇవ్విధంబునం బురంబు వెడలి పంచప్ర
స్థంబను వనంబునకుం జనియందు విడువరాని మహిషిని విడిచి మృగయాసక్తుండై దృప్తుండగుచు ధనుర్బాణంబులు ధరియిం
చి సంచరించుచు నాసురవృత్తిం దగిలి ఘోరాత్ముండును దయాశూన్యుండునై శాతసాయకంబులచేత నమ్మృగవాతంబులం బరి
మార్చె రాజులకు మృగయావినోదంబు విహితానుష్ఠానంబగుచుండ నాసురవృత్తియె నిర్మోహనయంటి వేనయి గాగ ప్రా
ప్తంబగుటను విహితంబు గాదు వినుము శ్రాద్ధాదులందె ప్రఖ్యాతశ్రాద్ధదివసంబులయందె రాజైన వాడే మేధ్యంబుల
యిన పశువుల నెవనంబునం దెయథోపయుక్తంబుగానె వధింపం జనును ఈ యనుమార్గంబు గలదు గాలుగజ్ఞానియై నవి
ద్వాంసుండాచరింపకుము గాక యాచరించినం గర్మానుష్ఠానజనితంబయిన జ్ఞానంబువం జేసి యుక్తుండుం బొరయండట్లు గాకనియ
మోల్లంఘనంబునం గర్మాచరణుండగువాడభిమానంబు నొందికర్మబద్ధుండై గుణప్రవాహపతితుండు నష్టప్రజ్ఞుండై యధో

భోగతతిం గూడుచునిట్లు గుటుంబం జేసి సాధుజనులకు సర్వప్రకారంబుల నాసురవృత్తి మానందగుననివెండియు నిట్లని మొనంతరంబు గంజ
నుండవ్వనంబున॥ క॥ వరచిత్రపతుసునిశిత। శరముల చే శశవరాహచమరీరురు కాసరగవయశల్యహరిణీ। కరిహరివృక
పుండరీకకపిఖడ్గములన్॥ వధియించియు॥ సీ॥ వరుస మేధ్యామేధ్యవనమృగంబుల ఘృణజనదుస్సహ క్రీడసంహారించి
శ్రమయుక్తుఁడై వేఁటఁజాలించి మరలి సుందిరమునకర్థినే తెంచియందు। సముచితస్నానభోజనకృత్యములుఁదీర్చియటపరి
శ్రాంతిశయానుఁడగుచుఁ। బరిమళమిళితధూపవ్రాతవాసితసర్వాంగుఁడగుచు స్రక్చందనాది। వివిధభూషణచేలముల్
వెలయఁదాల్చి। తృప్తుఁడును హృష్టుఁడున్మరిదృప్తుఁడయియు। నన్యజాకృష్టచిత్తుండునై రతిప్ర।సంగకౌతుకమాత్మనుదోం
గలింప॥ వ॥ అంత స్వకీయ ప్రాణవల్లభయగు మహిషియందు మనంబునునిచిన నావరారోహయు గృహమేధియునైన గృ
హిణింగానక విమనస్కుండై యిజాంతఃపుర కామినులం గనుఁగొని యిట్లనియె॥ క॥ రామాజనసంఘములా। రామానవతీలలా
మ రామామణి సా। ధ్వామలకృప చే మెలఁగును। రామానుగఁగుశలమా వరామ ర్మింపన్॥ ఉ॥ సారవివేకలార గృహసంపదలీ
యెడఁబూర్వరీతి చే। నారయఁగా రుచింప వుగృహస్థునకున్ గృహమందు మాతగా। నీరమణానుకూలరమణీమణియై తనరా
రు భార్యగా। నీరుచి నొందకున్నఁగన నేర్చునె తద్గృహమేధి సౌఖ్యముల్॥ అదియునుఁగాక॥ క॥ పొగడొందఁ జాలిదాని। త
గవునవర్తించునట్టి దయితయ కానీ। తగనుండని గృహము వనుంటకు జక్రహీనరథము వందుంటరయన్॥ కావున॥ చ॥ తల
కొని నాకుఁదావసుపథంబునఁ బ్రజ్ఞజరింపఁజేసి సం। చలమగుమర్ధ్రరవ్యసనసాగరమగ్నుఁడనై నేనన్నని। శ్చలమతినుద్ధ
రించి యరిశంబును మత్ప్రియయైన భార్య యే। వలను జరింపుచున్నదని వారణ నాకెఱింగింప రే నయన్॥ క॥ అనవుడువిని
య క్కాంతలు। జనపతికిట్లనిరి రాజసత్తమ యిదిగో। తనకొంగైననుబగపు। నొకరింపక నేలఁబొరలుచున్నది వగలన్॥ గీ॥ ఏమి
కతమున నున్నదో యెఱుఁగమేము। నీవు జూచుచుటన్న నాభూవరుండు। నేలఁబడిపారలెడు భార్యఁబోలఁజూచి। మనములో
దుఃఖతాపంబు మల్లడింప॥ అంత॥ గీ॥ జలజనేత్ర ప్రణయసంజాతరోషభావంబు దాల్చియట్టి వక్రదృష్టి। జనవిభుండు చూచి
యనునయకోవిదుఁడగుచునప్పరోరుహాక్షిఁ జేరి॥ క॥ పాలతుకఁదనయుత్సంగంబులనిడి తత్పాదయుగళమునునంటుచు
మం। జులమృదుభాషణముల నా। లలనామణిఁజూచి పలికె లాలన మొప్పన్॥ చ॥ రమణిరో భృత్యులందు నపగాధముగల్గిన
నాయకుల్ స్వపాతకములఁదలపోసియుగ్రతరశాసనముం దెగి చేయరట్లుగా। కమనములోనికిన్ దమకంబున నాజ్ఞనొనర్చి
కేని నిక్కముగ ననుగ్రహించుటయ కాక తలంపఁగ నాజ్ఞసేయుటే॥ క॥ కమలానన బాంధవకృత్యములఁదలపకరోషచిత్తుఁ
డగుకుటిలాత్ము। న్సామస్తంబును నీతిక్రమరహితుఁడునై నబాలుఁగా నెన్నఁదగున్॥ అని వెండియు నిట్లనియె నువతీహృద
యేశ్వరివై ననీవు॥ మ॥ సరసోదారసుధారసోపమవచశ్చాతుర్యసౌభాగ్యమై। హరినీలోపమకుంతలాలకయుతంబై విభ్ర
మభ్రూలతా। పరిజుష్టస్మితసత్ప్రలోకనమునై భాసిల్లు యాస్యమ్ము ఖాం। బురుహంబున్ భవదీయదాసునకుఁ జూపోశీఘ్ర వం
జూపవే॥ క॥ వినుమీ రవణ్ణి నీయెడ। ననయంబును బ్రాహ్మణులును హరిభక్తులుద। క్కఁగ తరుల గ్గొనరించిన। వని తాశిక్షింతు
నెంతవారలనైనన్॥ క॥ ఈ ముల్లోకములందును। నాకు నమునరోషమొదవినన్భయరహితుండై మదిలో నిరితోషము।
తో మెలఁగెడు వానిఁగానఁ దోయజనేత్రా॥ సీ॥ ఇందీవరేక్షణా యేనెంచు భవదీయతిలకవిరహితముఖలినయుతము। హాస్య
శూన్యంబును నోవ్రశాశకమునై యశ్రునాక్తంబునైనముఖము। గలితాశ్రుబిందుసంకలితసంచితశోభమానపీవర
నమండలమును। రమణీయతాంబూలరాగవిహీనమై నట్టిసువక్త్రబింబాధరంబు। గాఁగనిట్లుంటకిపుడేమి కతమునాకు నర్థి
నెఱింగింప వే నన్నుఁగయాతిసక్తి నబలనీకెఱుగింపక యరిగినట్టి। తప్పుసైరించి కావంగఁదగుదు నేను॥ క॥ వనితా జనవగవసుఁ
డై। మనసిజశరబాధ్యమాన మానసుఁడగువానిని దగఁగ రత్నాకరము। లనుభజి యుపకత లంగుల నలుగలరే॥ వ॥ అను
చుందదీయవిభ్రమావశంగతుండై వగికిపని॥ క॥ కంజాతపత్రనేత్ర పు। రంజనుకు రోషముడిగి రమణీయశ్రీ। మంజులమ్మా
దూ త్తులమనము। రంజింపుచుఁబలికెసరసరాగమెలర్పన్॥ అంత॥ సీ॥ అన్నుమహాదేవి నెయ్యంబు నకుంగళ స్నాతయై మృదు
లవస్త్రములుగట్టి। స్రక్చందనాదిభూషణములు ధరియించి కమనీయమోహనాకారయగుచుఁ। బతికదనిలిచిన నతఁడు సంతు
ష్టాంతరంగుఁడై యభ్యంతరమునఁ బొంది। మనోన్యసరసగాఢాలింగనంబులు గావించి గోష్ఠ్యవాక్యముల చేత నేకసు ప్ర
మదాధిపరిగ్రహావ్యసనమునను। జంకనపకృష్టమువవివేకమును గలిగి। పగలురేయును ప్రాజ్ఞులేర్పగదలేక। [illegible]
[illegible] నేలుఁగడయ్యె॥ వ॥ మరియునతండున్న ద్ధమదుండునుమహామనుండునర్థ [illegible]

శీభజోపధానుండునై యజ్ఞనాభిభూతుండగుటం జేసి స్వరూపభూతపరమపురుషార్థంబు నెఱుఁగక నిజమహిషి నేపరమ
పురుషార్థంబుగాఁ దలంపుచు రమింపుచుండ గాముకశ్మలచిత్తుండయిన యతనికి నవయౌవనంబైన కాలంబు క్షణార్ధంబునుం
బోలె గతంబయ్యె నంత॥ (క॥ విశదయశోజలనిధి యా। శశిముఖియగు భార్యవలన సత్పూతినే కా।దశశతపుత్రులరణనై। కర్కశ
దేహులఁ గాంచి కౌతుకంబున మఱియున్॥ (క॥ గురుశీలౌదార్యగుణో। త్తరులను సల్లలితగుణకదంబల బ్రియలన్। వరకుల
పావనలదశో। త్తరశతవహితలను గాంచెఁ దత్సతివలనన్॥ (వ॥ ఇట్లు పుత్రపుత్రికాజనంబులం గనియెనంత॥ (క॥ వినుమా తని
యాయువులో। ననరిగ నర్ధంబు నంత నరపతి కులవ। ర్ధనులగు సుతులకుఁ బరిణయ। మొనరించెన్ సదృశలయిన యువిదలతో
డన్॥ (క॥ నరనాథుఁడాడుబిడ్డల। వరరూపవయోవిలాసవైభవముల చే। బరఁగిన స్వతనయల సదృశ। వరులకుసంప్రీతితో వి
వాహము చేసెన్॥ (వ॥ అట్లు వివాహంబు గావించియున్న సమయంబున॥ (క॥ వినుతత్సుతులొక్కొక్కరు। కనయముఁ బాంచా
లదేశమంచుల బౌరం। జనకులవర్ధనులగుచున్। జనియించిరి నూఱ్వురేసి శౌర్యబలాఢ్యుల్॥ (గీ॥ అనఘ పుట్టిరిక్ష్మాతలు గే
హకోశానుజీవయుతులునై నయట్టి। వంశనామమలందు జెందిన మమతని। బద్ధుఁడయ్యె నంతఁ బార్థివుండు॥ (చ॥ తిరమగు నిష్ఠ
తో నతఁడు దీక్షితుఁడై పశుమారకంబులున్। సరవిభయంకరంబులగు సత్త్రములన్ దగఁ జేసియా। వరమున నీవు నుంబ
తెనుద త్తదనూన ఫలాప్తికాముఁడై। సురపితృభూతసంఘముననూయఁ దనర్చి భజించె భూవరా॥ (వ॥ ఇట్లాత్మహితంబులైన
కర్మంబులయందన వహితుండు నగుటం బ్రసక్తమానసుండునై యున్న యతనికి విరోధియై ప్రియాంగనలగు కాముకజనం
బులకు సప్రియంబగు కాలంబు సంభవించినం జండవేగాఖ్యాతుండగు గంధర్వాధీశుండు షష్ట్యుత్తరశతత్రయసంఖ్యాతు
లైన గంధర్వులుం దదనుగంధర్వీజనంబులు సితాసితవర్ణంబులు గలిగి మిథునీభూతులగుచు ననుగమింపం జను దెంచి సర్వపరిభ్ర
మణంబు చేత నెసర్వకామంబుల నిర్మితంబగు నాపురంబు నిరోధించిన నప్పుడా చండవేగానుచరులైన గంధర్వులా పురంజను
పురంబు వ్యాకులంబు నొందింపుచున్ [illegible]రింపనుపక్రమించు సమయంబునం బురంజన పురాధ్యక్షుండైన ప్రజాగరుండ
ను వాఁడు షష్ట్యుత్తరసప్తశతంబులయిన గంధర్వగంధర్వీజనంబులని వారించి బలవంతుండై సంవత్సరశతంబు యుద్ధంబు
గావించి యొక్కరుండయ్యును పెక్కండ్రతోనిట్లు పోరి క్షీణుండైన పురంజనుండు దానం జలిచిత్తశ్వరంబున నల్పసుఖంబుల
ననుభవించుచు బాంచాలదేశంబులందు నిజపార్షదుల చేత నానీతంబులైన పదార్థంబుల నొందుచుం గామినీజనసమేతుం
డై భయపర్యాలోచనంబు సేయనేరక రాష్ట్రపురబాంధవసమేతుండై యార్తినొంది చింతాక్రాంతుండై యుండెనంత॥
(క॥ అనయంబు గాలపుత్రిక। యను నొక కామిని వరేచ్ఛ నఖిలజగంబుం। దనయంతఁ గలయఁ దిరుగుచుఁ। జనిచని యొక నాడు
రాజసత్తమ వినఁ జే॥ (సీ॥ అనఘాత్మ రాజర్షియైన యయాతికుమారకుండైన యట్టి పూరు చేత। వరియింపఁగాఁ బడి వలనొప్ప నతని
కి వరమిచ్చి కాఁగ సౌభాగ్యవశత నొంది। ప్రఖ్యాతి గనుట దుర్భగయను పేరను బరగు నక్కాంత నే పురుషవరుఁడు। వరియింపడయ్యె
నా తరుణి యొక్కనాఁడు గరమొప్ప బ్రహ్మలోకమున నుండి। వసుధకేతెంచి వినుబృహద్వ్రతుఁడనైన। నన్ను వరియింపఁ గో
రి మనమున గామ। శర విమోహితయై వేడఁ గరము నేను। సమ్మతింపక యున్న కోపమున నలిగి॥ (వ॥ ఇట్లు మునీంద్రా మదీయా
శా విముఖుండవై నీకు నేకత్రావస్థానంబు లేకయుండుంగాక యని శపించి విహతసంకల్పయై యవ్వడువ దేశంబునం జని యవ
నేశ్వరుండు భయనామకుండైన వానిం గదిసి యిట్లనియె॥ (క॥ అవనీపతి భయ[illegible] నామక। యవనకులాధీశ్వరుండవగు నిన్నుఁ బ
తిఁ గాఁ దలఁచి వరియింపఁగ వచ్చితి। సవినయముగ వినుము భూతసంకల్పమునన్॥ (వ॥ కలుగు మత్కామితంబు వ్యర్థగామి లోకంబు
న వేదంబులందు దేయగ్రాహ్యరూపంబైన వస్తువు యాచ్యమానంబగుచుండ నెవ్వండొసంగఁడు నెవ్వండింమదీయమానం
బగుచుండం గోరండట్టి పేరలిద్దరును జడస్వభావులని సత్పురుషులు శోకంబు నొందుదురు కావున నిన్ను భజియింపుచున్నన
న్నుం గరుణార్ద్రచిత్తుండవై భజియింపు మిట్టి యార్తానుకంపయుఁ బురుషధర్మంబని పలికిన యక్కాలపుత్రిక వచనంబులు
వినియవనేశ్వరుండు దేవగుహ్యచికీర్షువగుచు దానిం గనుంగొని మందస్మితవదనుండగుచు నిట్లనియె॥ (క॥ వినుతరణి యాచ్య
మానం। బనందగు నీ లోకమందమంగళవు నుమ। జనములక సమ్మతవునగు। నినున భినందింపకుండ్రు నెట్టి నెవ్వరున్॥ (వ॥ కా
వున నేను జ్ఞానదృష్టిం జేసి నీకుం బతి నిరూపణంబు సేసెద నదియెట్లనిన మదీయసేనాసహాయంబు వడసి ప్రజానాశంబొనరిం
చునట్టి నీవవ్యక్తగతివై కర్మనిర్మితంబైన లోకంబు ననుభవింపుమీ ప్రజ్వారుండను వాఁడు నాకు సహోదరుండు నీవుమదీ
య భగినివి యీయిద్దఱింగూడి యీలోకంబునందు మనవ్యక్తుండు భీమసైనికుండునై యేను వర్తింతు ననిన నా భయనామకుం

డై నయవనేశ్వరునిదిష్టకారులైన సైనికులు ప్రజ్వార కాలకన్యాయుక్తులై భూమండలం బెల్లఁ దిరుగుచు నొక్కనాఁ డతివే
గంబున భౌమభోగాఢ్యంబు జరఠపన్నగపాలితంబు నైన పురంజనుపురంబు నావరించియున్నంత స్వాభిభూతుండైన పురు
షునకు నిస్సారత్వంబు గలిగించునట్టి కాలకన్యక బలాత్కారంబున నా పురంజనుపురంబు ననుభవించె నట్లు కాలకన్యకోపభు
జ్యమానంబైన పురంబు సర్వద్వారంబులందును సర్వతోధిక్యంబుగా నయ్యవనులు ప్రవేశించి తత్పురంబు సమస్తంబును బీ
డింప నిట్లు పురంబు ప్రపీడ్యమానంబగుచుండ నభిమానినైన పురంజనుండు ॥ సీ॥ అనఘ యాతఁడు మమతాకులచిత్తుఁడై బ
హువిధభూరితాపములఁ బొంది । ఘనకుటుంబియుఁ గాలకన్యోపగూఢుండు నష్టసంపదుఁడు వినష్టమతియు । విషయాత్మకుం
డును విని హతైశ్వర్యుండు కృపణుండు గాల నశించనుండు । నగు పురంజనుఁ డుశోకావిలభావుఁడై గంధర్వయవనసంఘముల
చేత । నోజ చెడి వికలము నొందు నిజపురమును । దవిలి ప్రతికూలురయి యనాదరణయుతులు । నైన పుత్రులఁ బౌత్రుల నను
చరులను । సచివపౌరోహితుల నిజసతినిఁ జూచి ॥ వ॥ మరియుం గాలకన్యాగ్రస్తుండైన తన్ను నరి దూషితంబులైన పాంచాల
బలంబులనుం జూచి యపారచింత నొందితత్ప్రతీకారంబు సేయనేరక కాలకన్యాపహృతవీర్యంబులయినం గామంబు
లనభిలషింపుచు దీనుండు విగతాత్మగతికుండు స్నేహంబునం జేసి పుత్రదారోపలాలనపరుండునై కాలకన్యోపమర్దితంబు గం
ధర్వయవనాక్రాంతంబునైన పురంబు విడువ నిచ్ఛ లేక యుండ విడువ నుపక్రమించె నప్పుడు ॥ క॥ అనఘా భయనామాగ్రజుఁ
డనఁగల ప్రజ్వరుఁడు వేగ నరుదెంచి పురంబును సకలంబును భయనామునికిం బ్రీతిగ దహించె మునుకొనియంతకా ॥ వ॥ అ
ట్లు దహ్యమానంబగుచుండ పౌరభృత్యవర్గాదిసమన్వితుండు గౌటుంబికుండు పుత్రాదిసమన్వితుండు యవనోపరుద్ధాలయుం
డు కాలకన్యాగ్రస్తుండునైన పురంజనుం డప్పురంబునందు ప్రజ్వారసంస్పృష్టుండై యనుతాపంబు నొంది తత్పురపాల
నంబునందు సమర్థుండుగాక పుగుకృచ్ఛ్రగు వేపథుండై యుండ నశక్తుండయ్యె ॥ క॥ దవశిఖియుతతరుకోటర । నివసిత
పన్నగము పగిది నిజపురి వెడలం । జివురుచున తఁడు శిథిలదవ । యవుఁడును గంధర్వగణ[illegible]తశౌర్యుండుఁ గా ॥ సీ॥ అయిచాలఘు
రఘురమనుశబ్దముఁ దరంగమనమునఁ జింతానిమగ్నుఁ డగుచుఁ । గొడుకులఁ గోడండ్రఁ గూతుల నల్లుండ్రను నుముల నాప్తుల న
నుచరాళి । ననయంబు నల్పమాత్రావశిష్టంబైన గృహకోశనివహపరిచ్ఛదముల । మసలు నహంకారమమకారములఁ జేసి
మతిహీనుఁ డగుచు నెమ్మనములోనఁ । గణకఁ గలచుచు విప్రయోగమునఁ దాను । గటకటా యిట్లు పరలోకగతుఁడనైన । నిట్టి
భార్య యనాథయై యీ కుమారవరుల నేరీతిఁ బ్రోచునో యవనిననుచు । మరియు నిట్లని తలంచు ॥ సీ॥ పడఁతి యేము నుభుజిం
పక భుజింపదు నేను నిద్రపోవక మరి నిద్రపోదు । నేను నీళ్లాడక నీళ్లాడ దెల్లడ పదరి యేఁ గోపింప భయము నొందు । భర్జిం
చుటకు మారుఁ బలుకక వాయెడు బుద్ధిహీనుఁడనైన బుద్ధిఁ జెప్పు । లలిమీర యిట్టి కళత్రంబుతో నేనుఁ గడగి దేహాంతరగతుఁ
డనైన । ననయము నుదాను బుత్రిణియగుటఁ జేసి । యాత్మశోచినియగుచు గృహస్థధర్మ । మాచరింపుచునుండునో యనుగమ్మ
నము । సేయునో యని మనమునఁ జింత నొంది ॥ క॥ తనపుత్రులు దనతనయులు । ననయముఁ దాఁ జనిన యెడ నిరాశ్రయులగు
చుఁ । వననిధిమధ్యంబున నవి । సిచకలముం బోలి యెట్లు జీవించెదరో ॥ క॥ అని యివ్విధమునఁ గృపణుని । యనువున ఘనదుఃఖవి
హ్వలానగ్నుండై । యును మఃఖించు పురంజను । ననయముఁ గొని పోవ నిశ్చితాత్ముండగుచుఁ ॥ క॥ చను దెంచెను భయనాముం
డను వాఁడప్పుడు పురంజనాఖ్యుఁడు పెలుచన్ । విను తాత్మ పసుపు భంగిని । మనమున గలఁగ యవనీయమానుండగుచుఁ ॥
వ॥ అనుచరవర్గంబు భృశాతురులు దుఃఖితులునై దుఃఖింపుచు వెనుచనుచుండ నుపరుద్ధంబగు భుజంగమం బప్పురంబు నెపుడు
బాసె నప్పుడా పురంబు విశీర్ణంబై ప్రకృతిం బొందె బలవంతుండైన యవనునిచేత బలాత్కారంబున వికృష్యమాణుండైన పు
రంజనుండు దమఃపిహితుండై పూర్వసుహృత్తగు సఖు నీశ్వరు నెఱుంగకుండె నంతం బరలోకగతుండైన పురంజనుం గదిసి
పూర్వంబున నదయుండైన యతనిచేత హింసింపంబడిన యజ్ఞపశువులు క్రోధోద్రేకంబునఁ గుఠారంబుల నతని నతికె నివ్వి
ధంబునం బ్రమదాసంగదోషదూషితుండును పారతమోనిమగ్నుండును నష్టజ్ఞానుండునైన పురంజనుం డనేక కాలంబు పరలో
కంబున నార్తి ననుభవించి తద్భార్యత్వైన ప్రమదోత్తమం జిత్తంబున నశ్రాంతంబును దలంచుచుండం దదీయసంస్మరణంబు
నం జేసి తరవాతి జన్మంబున విదర్భరాజగృహంబునం బ్రమదోత్తమయై జన్మించె నంత ॥ సీ॥ నరవరవీర్యశాలిత్తమైనట్టి వైద
ర్భి నిను లలయకేతనుఁ డనంగ । బలపురంజయుఁడైన పాండ్యభూమీశుండు దారుణసంగరస్థలమునందు । శక్తిన నేకరాజన్యు
లనిర్జించి వరించె నయ్యంబ యయ్యో నా గురుభుజుండు । నా విదర్భాత్మజ యందసితేక్షణయైన సకాంతను మ్రవిడాధినాథు । నైన[illegible]

శేశ్వరనర్థిఁ గనియె। వారలకు నెల్ల నొక్కొక్క వరుస నర్బు। దాస్యసుతులు సంజాతులైరి యతని।సుత ధృతవ్రతనాయగ
స్త్యుఁడు వరించె॥) క॥ అతఁడా కన్యకవలనను। బురుండై యిధ్మవాహజనకుఁడగు దృఢ।చ్యుతుఁడగు మునీంద్రుఁ గనియె
ను। మతినంత విరక్తుఁడగుచు మలయధ్వజుఁడున్॥)గీ॥ క్ష్మాతలం బెల్లఁ జతనూజాతులను। బంచియిచ్చి సరోజాక్షు పాదపత్ర
క।జార్చనాయత్తుఁడగుచుఁ గులాద్రి కరుగ।నంత మదిరాక్షి సతియగు నా విదర్భి॥)గీ॥ కనకగృహములు నఖిలభోగములు విడి
చి। చంద్రు వెనుచను చంద్రికచందమునను। భక్తిదలుకొత్తఁ బాండ్యభూపాలుఁడైన। మలయకేతను వెనుకొనుచుఁ గుగువసని
యె॥)వ॥ అట్లు ధర్మపత్ని వెంటరాఁ జనియందుఁ జంద్రవసా తామ్రపర్ణీ వటోదకలను నదుల పుణ్యజలంబుల స్నాతుండై ప్ర
క్షాళిత బాహ్యాభ్యంతరమలుండు గంధమూలఫలబీజపుష్పపర్ణతృణ తోయాహారుండునై కాయకర్శనంబైన తపంబాచ
రింపుచు శీతోష్ణవర్షవాతంబులు క్షుత్పిపాసలు ప్రియాప్రియంబులు సుఖదుఃఖంబులు ననుద్వంద్వంబుల సమదర్శనుండై
జయించి తపోవిద్యా యమనియమంబులం జేసి పక్వకషాయుండై బ్రహ్మయందు మనినిజాత్మ ననుసంధించి విజితేంద్రియప్రాణ
చిత్తుండై స్థాణువుం బోలి దివ్యవర్షశతంబు తపంబు సేసి భగవంతుండైన వాసుదేవునందుఁ బ్రీతి వహింపుచు నన్యం బెఱుంగక వ
ర్తింపుచుఁ దన్ను స్వప్నమందు మమ మేదం శిరశ్ఛిన్నమితియను ప్రతీతియందుం బలె వ్యతిరిక్తునిఁగ వ్యాపకునిఁగ నంతఃకరణవృత్తి
సాక్షిగా నెఱింగి॥)సీ॥ సాక్షాత్కృతుండును సర్వేశ్వరుండును భగవంతుఁడును గృపాపరుఁడునైన। హరియను లోకైక
గురునిచే నుక్తమై సర్వతోముఖముతో స్వప్రకాశమై। నగు నట్టి మహితస్వచ్ఛజ్ఞానదీపప్రభాతతిచే బరబ్రహ్మమునుం మఱి ద
న్ను నదనయందుఁ గఁ బరబ్రహ్మంబు నెనయఁగన్గొనుచు దగ్ధేంధనాగ్ని। భంగి నేషణములఁ బెడఁబాసి భూరి। వ్యసనసాగర
సంసృతివలనఁ జాల। నుపరతుండయ్యె నామహితోన్నతుండు। నవనినాయక విను మప్పుడతని భార్య॥) క॥ పతిదైవతశీలస
మంచిత వేణీ నూతవికుర చీరాంబరను। వ్రతచర్యాక్షామాంగి వి।గతదోష విదర్భ రాజకన్యక యచటన్॥)గీ॥ కమలలోచన
నఖిలభోగములఁ దొరఁగి। మలయకేతునిఁ బరమధర్మజ్ఞుఁ జేరి। నిరుపమైక పవిత్రతా నియమమొప్ప। సాధ్వియై భక్తిఁ బరిచ
ర్యసలుపుచుండె॥)క॥ విమలమలిని జేసి సమీ।పమునం దతిధూమరహిత పవమానసఖా।గ్రమున వెలుగొందు కీలవి। ధమునఁ
బ్రకాశింపుచుండెఁ దద్దయు వేడ్కన్॥)క॥ సతిదన ప్రాణేశ్వరుఁడుప। రతుఁడగుట మనంబులోన రయకను బూర్వస్థితి నుప
చారక్రియలం। చితనుఁ గావింపఁ దలఁచి విరతరభక్తిన్॥)క॥ అనుపమ సుస్థిర నియమా। సనుఁడగు నిజనాథుఁ డాయఁ జని పూ
ర్వగతిన్। వినమితయై సతి సత్ప్ర।వనజములఁ జించునపుడు వరుపాదములన్॥)క॥ వినుమూష్మత లేకున్నను। గనియూథభ్ర
ష్టహరిణకైవడి సతి నెమ్మనమునఁ బెగడుచు దీనత। వనయంబును బంధురహితయై శోకించెన్॥)చ॥ అనయము నిట్లు శోకవి
పులాశ్రువయఃకణసిక్తమానితా।స్తనయుగయై వియోగపరితాపమునన్ హృదయంబుగందశో।భనలలితాధరోష్ఠనవపద్మ
ముశోషిలు సుస్వరంబుగా।వనజదళాక్షి యేడ్చెననివారణఁ దద్విపినాంతరంబునన్॥)ఉ॥ మానవనాథ మానుమహితాత్మక
మానగుణశాలియుంకనం।భోనిధిమేఖలాకలితభూమియ ధార్మికరాజ చోరపీ। డానిరతిం గృశింపనకటా తగునయ్యయు పేక్ష
సేయ శో।భానయశాలి నీవు పరిపాలన సేయుము లెమ్ము భూవరా॥)చ॥ అనివిలపించుచున్ సరసిజాక్షి నిజేశుపదారవిందము
ల్।దననిటలంబు సోకఁ బరితాపమునం బడిబిట్టుచాల రో।దన మొనరింపుచుండఁ గిలిదారువులన్ గతిఁ బేర్చి యందులోఁ బెనుప
గుతత్కళేబరముఁ బెట్టి శిఖిం దరికొల్పియిమ్ములన్॥)క॥ తానును గమనము సేయం। గానిన చో నంతలోనఁ బూర్వసఖుఁడు వి
జ్ఞానస్వరూపుఁడమలుఁడు।నైనద్విజుఁ డొక్కఁడబలం గనియెన్॥)క॥ చను దెంచి యత్తలోదరి। మునసహోక్తుల ననున
డుపుచుండగ ననియెన్। వనితా నీవెవ్వతెవె।వ్వని దానవితం డెవండు వగచెదవేలన్॥)క॥ అనియడుగుచు నింతియు నిట్లని
యెను నెన్నఁడు పూర్వమందు నను నీ వెవ్వనితోడి సఖ్యసౌఖ్యంబున నవరతంబనుభవించితట్టి సఖుండన్॥)క॥ నన్నెఱుఁగుదే నిజమున
మున నేన్నెఱుగక యున్ననైన నళినదళాక్షి।నన్నుఁ బురాతనసఖునిఁగ। నెన్నంగల దాన వైన నెఱుఁగవె చెపుమా॥)వ॥ నా
వును నీవును నేను ముంబూర్వంబునందు మానసనివాసులమై హంసలమై యుండి గృహంబుఁ బాసి సహస్రవత్సరంబులు సఖుల
మై వర్తించునంత నీవు నన్నుం బాసి భౌమభోగరతుండవై పదంబు నిచ్చయించుచు మహీమండలంబు గలయం ద్రిమ్మరుచున
ప్పుడొక్క కామినీనిర్మితంబు పంచారామంబు నవద్వారసమేతంబు నేకపాలకంబు త్రికోష్ఠంబు షట్కులంబు పంచవిపణం
బు పంచప్రకృతియు స్త్రీనాయకంబునైన యొక్క పురంబు గని యది యొట్టిదనిన నంబంచారామంబు లనంగ నింద్రియా
ర్థంబులు నవద్వారంబుల నాసికాది ద్వారంబులేకపాలకంబనం బ్రాణపాలనంబు త్రికోష్ఠంబులనం దేజోబన్నంబులు

వటుల్లంబులననింద్రియసంగ్రహంబువిపణంబులనంగ కర్మేంద్రియంబులు పంచప్రకృతియనభూతంబులు ప్రకృతియను కామినియనబుద్ధియిట్టిపురంబునం బ్రవిష్టుండైనపురుషుండంగనాపరతంత్రుండై యజ్ఞుండగునీవునప్పురంబునం గామినీసం స్పృష్టుండవైరమియింపుచుఁదత్సంగమంబుననష్టస్మృతివై పురంజనవై దర్భిజనసంభావితసుఖాభాసంబులగు దుఃఖంబు లచేనిట్టిపాపిష్ఠంబైనదశంబొందితివిగావున॥ సీ॥ నీవువైదర్భివిగావు పీరుఁడితండువివరింపఁగాఁగామువిభుఁడు నీకు। నెగ్గి మున్నుఁబురమునమపహుఁ జేసినయాపురంజనపఁవరయఁగావు। మరియునీవన్యసీమంతినియనియునుజర్చింపఁగాఁబూ ర్వజన్మమందుఁ। బురుషుండవనియునుబుద్ధిఁదలంచుఁ యరయంగనీయుభయమునసత్య।మింతయునుమామాకీనమైయెస గుమాయఁ। జేసకల్పితమయ్యెఁజర్చింపమనము। పూర్వమ్మునహంసలమై యుంటిమనియెఱుఁగి। బలికతిఁ దెల్లియమనలరూ పంబుఁజూడు॥) వ॥ ఏనే నీవుగానీయన్యుండవుగావు నీవే నేగానియన్యుఁడంగాని ట్లెట్టులంగుమువిద్వాంసులుమనయిద్దరి యందునంతరంబునీక్షింపరుపురుషుండుదర్పకాసినెయ్యాదర్శచక్షువులంచభిన్నరూపులుగాదలంచుచందంబున మన యిద్దరికిని భేదంబుగలిగినయట్లుదోచుననియివ్విధంబుననతండతని చేతనీవుపూర్వంబునమదీయసఖుండవైనహంసవని తె లుపంబడిస్వస్థుండైతద్వియోగనష్టంబైనజ్ఞానంబు గ్రమ్మఱంబొందెనని చెప్పినారదమునిప్రాచీనబర్హిఁజూచియాయధ్యా త్మతత్త్వంబురాజకథామిషంబుననీకునెఱిఁగించితినవిన॥ క॥ పిన భూమీశుఁడునారద। మునికనుభవదీయవచనములుసూరు లుదక్కనుఁగర్మమోహితులమై। వనరెదునే మెట్లుదెలియువారనుచెపుమా॥ వ॥ అనినయోగీంద్రుండురాజేంద్రునకిట్ల నియెనకేంద్రాదేశితంబునవాత్మయేకద్విత్రిచతుష్పాదంబు బహుపాదంబునపాదంబునగుచుఁబురంజనుదేహంబుప్ర కటంబొనర్చునాకతంబునంబురంజనుండుపురుషుండయ్యెనట్టిపురుషునకు నామక్రియాగుణంబులవిజ్ఞాతుండుగాకుండు టంజేసియవిజ్ఞాతశబ్దంబునం జెప్పంబడుసఖుండీశ్వరుండుపురుషుండుసాకల్యంబునం జేసిదేహపరిగ్రహంబు సేయనిశ్చ యించునప్పుడునవద్వారకలితంబుద్విహస్తచరణయుక్తంబునైనపురంబేదిగలదదియస్సయనితలంచియప్పురంబను దేహం బునొందుఁబురుషుండింద్రియంబులం జేసియే బుద్ధినధిష్ఠించివిషయంబులననుభవించునహంకారమమకారంబులకు నేబు ద్ధితత్త్వంబుగారణంబగునట్టిబుద్ధిప్రమదోత్తమయనంబడుదానికిసఖులుజ్ఞానకర్మకారణంబులయినయింద్రియగుణంబులు సఖీజనంబులుదదీయవృత్తులుపంచముఖోరగంబనంబంచవృత్తియైనప్రాణంబేకాదశమహాభటులనబృహద్బలుండును భయేంద్రియనాయకుండునైనమనంబునవద్వారసమేతంబునయప్పురంబుచుట్టివచ్చినపాంచాలదేశంబులనంబంచ విషయంబులునవద్వారంబులనక్షినాసికాకర్ణముఖగుదశిశ్నంబులందునక్షినాసాస్యంబులైనునుం బ్రాగ్ద్వారపురస్కృ తంబులుదక్షిణోత్తరకర్ణంబులుదక్షిణోత్తరద్వారంబులుగుదశిశ్నంబులుపశ్చిమద్వారంబులునందు నేకస్థలనిర్మితంబులైన ఖద్యోతావిర్ముఖులు నేత్రంబులువిభ్రాజితంబనరూపంబుద్యుమంతుండనంబడుచుండింద్రియంబునళినీనాళినులన నాసికా ద్వారంబులుసౌరభంబనగంధంబవధూతయనఘ్రాణేంద్రియంబుముఖ్యయననాస్యంబువిపణంబనవాక్కురసజ్ఞుండన రసంబావణంబనవ్యవహారంబుబహూదనంబనవివిధాన్నంబుపితృహూయనదక్షిణకర్ణంబుదేవహూయనముత్తరకర్ణం బుఛండవేగుండనంగాలోపలతుకంబయినసంవత్సరంబుగంధర్వులనఁదివంబులుగంధర్వీజనంబులనరాత్రులుపరీతత్వం బనవాయుర్హరణంబుగాలకన్యకయనజరయవనేశ్వరుండన మృత్యువుయతనిసైనికులాధివ్యాధులు ప్రజ్వారుండనఁ బ్రాణిహింసయందుశీఘ్రవేగంబుగలిగిశీతోష్ణభేదంబులద్వివిధంబైనజ్వరంబుదక్షిణపాంచాలంబనంబితృలోకప్రాప కంబుప్రవృత్తరూపకంబునమునశాస్త్రంబుత్తరపాంచాలంబనదేవలోకప్రాపకంబునివృత్తసంజ్ఞకంబునైనశాస్త్రం బుశ్రుతధరుండనశ్రోత్రంబుఆసురీనామకంబనంబశ్చాద్ద్వారంబయినమేఢ్రంబుగ్రామకంబనసురతసుఖంబుదుర్మ దుండనఁగు హ్యేంద్రియంబునిర్ఋతినామకంబైనపశ్చిమద్వారంబనగుదంబువైశసంబనఁ నరకంబు లుబ్ధకుండనంబా యువంధులనహస్తపాదంబులంతఃపురంబనహృదయంబువిషూచియనమనంబని వెండియు॥ సీ॥ అనఘాత్మ వినుము[illegible] త్మజాలనుగుణాత్తంబగుమతిబుద్ధితత్త్వమరి। వెలయ నేవేయేవికృతిఁ జేయంబడు నేమేతెరంగులనింద్రియములు। [illegible] బొందునామిథమునఁదద్గుణాస్వీకుఁడుమవరుసఁదద్వృత్తులకెల్ల। మనుఁడునుపద్రష్టయునువగు నాత్మ[illegible]వృత్తులను బలాత్కారములను। ననుకరింపంగనర్థిఁ జేయంగఁబడుట। ననవరతవాత్మమహిమనిననుకరించు। [illegible] [illegible]జనన రేణ్వాదిలోవెలుగిసత్తముండు॥ ....

వ॥ మఱియు నరదంబన దేహంబు దురంగంబులన నింద్రియంబు లీషాద్వయంబన సంవత్సరంబు దత్కాలవయస్సును జక్రద్వయంబనం బుణ్యపాపకర్మద్వయంబు వేణుత్రయంబనం గుణత్రయంబు పంచబంధురంబనం బంచప్రాణంబులు రశ్మియన మనంబు సారథియన బుద్ధి రథికోపవేశస్థానంబన హృదయంబు కూబరంబులన శోకమోహంబులు పంచప్రహరణంబులనం బంచేంద్రియార్థప్రక్షేపంబు పంచవిక్రమంబనం గర్మేంద్రియంబులు సప్తవరూథంబులన ధాతువులు హైమోపస్కరంబన రజోగుణం బక్షయతూణీరంబన ననంతవాసనాహంకారోపాధి యేకాదశచమూపతియన నేకాదశేంద్రియంబయిన మనంబు ఆసురీవృత్తియనం బాహ్యవిక్రమంబు పంచేంద్రియంబులచేత మృగయావినోదంబు చందంబున హింసాదులం జేసి విషయంబు లనుభవించుటయ మృగయాచరణం బీవిధంబుననుండ జీవుండు దేహంబున స్వప్నసుషుప్తిజాగ్రదవస్థలయందు నాధ్యాత్మికాధిదైవికాధిభౌతికంబులైన బహువిధదుఃఖంబులం జేసి క్లేశంబుల ననుభవింపుచు నజ్ఞానావృతుండై వర్షశతంబు నిర్గుణుండయ్యును బ్రాణేంద్రియమనోధర్మంబులం దనయందు నధ్యవసించి కామలవంబుల ధ్యానంబు సేయుచు నహంకారమమకారసహితంబుగాఁ గర్మాచరణంబు సేయుచుండు॥ క॥ పురుషుఁడు నిజప్రకాశితఁ। బరగియు నలఘుండు పరుండు భగవంతుండున్। గురుఁడగు నయ్యాత్మను దగఁ। బరువడి నెఱుఁగంగలేక ప్రకృతిగుణములన్॥ క॥ పెను మెపుడు దగులు నప్పుడు। నెవరంగ గుణాభిమానియును గర్మవశుం। డనఁదగు నా పురుషుఁడు దా। ఘనమగు త్రైగుణ్యకర్మకలితుండగుచున్॥ సీ॥ ధృతి నొప్పుచున్న సాత్త్వికకర్మమునను బ్రకాశభూయిష్ఠలోకముల భూరి। రాజసప్రకట కర్మమున దుఃఖోదర్కలోలక్రియాయాసలోకములను। గైకొని తామసకర్మంబున సుదమశ్శోకమోహాత్మకలోకములను। బొందుచుఁ బుమ్ స్త్రీనపుంసకమూర్తుల దేవతిర్యఙ్మర్త్యభావములను। గలుగుఁ గర్మానుగుణములుగాఁగ జగతిఁ। బుట్టి చచ్చుచుఁ గ్రమ్మఱఁ బుట్టునట్లు। దివిరి కామాశయుండయి దేహి యప్పు। డున్నతోన్నతపదవు సాంచుచుండు॥ అని మఱియు నిట్లనియె॥ మ॥ ఎనయన్ క్షుత్పరిపీడఁ గుంది శునకం బింటింటికిఁ బోవఁ బూ। సినఁ దద్దైవికమయిన దండహతి గానీ కాకచౌర్యాన్నమైనను గానీ తగఁ బొందు చందమున నెన్నన్ దైవయోగంబు పెం। పునఁ జీవుఁడు దా ప్రియాప్రియములం బొందున్ద్రిలోకంబులన్॥ చ॥ గొనకొని యిట్టి దుఃఖముల సంబ్రతికారము మానవేంద్ర క। ల్గిన వినుత ప్రతిక్రియ నకించనవృత్తి జనుండు మస్తకం। బున విడుమోపు మూపునను బూనిసఁ దద్భరదుఃఖ మాత్మఁ బా। యని గతి జీవుఁడుం ద్రివిధమై తగు దుఃఖముఁ బాయఁ డెన్నఁడున్॥ క॥ ఘనదుఃఖహేతుకర్మం। బున దత్ప్రతికారకర్మమును నివియు మాయా। జననములగుటను బురుషుఁడు। గనుఁగలలోఁ దోచినట్టి కలచందమునన్॥ వ॥ సవాసనోచ్ఛేదకంబు గాదని వెండియు నిట్లనియె॥ సీ॥ నరనాథ వినుము స్వప్నంబు చందంబున నజ్ఞానవిలసితంబగుటఁ జేసి। తిరి మిథ్యాభూతదేహాదికమునను నరయ నివర్తనాయాస మేటి। కని యంటివేని యునర్థంబు లేకున్న నర్థిసోపాధికంబయిన మనము। వాంఛతో స్వప్నము వర్తింపఁ బురుషునిఁ బూని జాగ్రద్బోధచే నుపాధి। చెడక స్వాప్నికసంసృతి విధము వనట్లు దత్త్వవిజ్ఞానమున సవిద్యానివృత్తి। ద్వార దేహాదికనివృత్తి దగులకున్నఁ। దివుట సంసృతి దా నివర్తింపకుండు॥ చ॥ ఘనపురుషార్థభూత మనగాఁ దగు నాత్మకు నేనిమిత్తమై। యొనర ననర్థహేతు వన నూల్కొను సంసృతి సంభవించిన। ట్లనయము దన్నిమిత్తపరిహారక మద్ధి జగద్గురుండు నా। దనరిన వాసుదేవపదతామరసస్ఫుటభక్తి యారయన్॥ క॥ పూనిన తద్భక్తి సమీ। చీనగతిం జెలియు ననఘ చిరవైరాగ్య। జ్ఞానజనకమగు భక్తిని। ధానము గోవిందవరకథాశ్రయమగుటన్॥ వ॥ కావున నది సత్కథాకర్ణనగాననిరతుండుఁ విశ్వాససంయుక్తుండు నైనవానికి సంభవించు మఱియును॥ క॥ ధర సాధులు విమలాంతః। కరణులు భగవద్గుణకథనశ్రవణ। స్ఫురితస్వాంతులు నఘులు। వరధిషణులు నైన భాగవతులుండెడలన్॥ క॥ సరసోదారమహాత్మములు। ఖరితములుగు మధువిరోధికమనీయగుణో। త్కరసురుచిరచరితామృత। పరిపూరితవాహినుల ను బరమప్రీతిన్॥ క॥ మనమలరఁగ శ్రోత్రాంజలు। లను బానము సేయు పుణ్యులకుఁ క్షుత్తృష్ణా। ఘనభయశోకవిమోహము। లనయంబును సోకకుండు నవనీనాథా॥ వ॥ కావున నిట్టి భాగవతసహవాసంబు లేక తనంతన భగవద్భాగవతగుణాభివర్ణనకథానుచింతనాదులయందుం బ్రవర్తించి నానాలస్యాదిదోషంబులొంది యీ జీవలోకంబు సహజక్షుధాదికంబున నుపద్రుతంబై సర్వేశ్వరకథామృతవాహినియందు రతిం జేయ విదినిశ్చయంబని మఱియు నిట్లనియె॥ సీ॥ పద్మసంభవుఁడు నుభవుఁడు మనుకులసమితి దక్షాదిప్రజాపతులును। నైష్ఠికులయిన సనకముఖ్యమునులు పులస్త్యుండు భృగువు పులహుండు క్రతువు। నత్రి మరీచియు నంగిరముండు నరుంధతీవిభుఁడును రూఢి మెఱయ। బహుపుణ్యులేఁ గడపలఁ గాఁగల బ్రహ్మవాదులు నంద[illegible]

నయనీశ్వరులై యుండియును సమగ్ర। మతిఁదపోయోగవిద్యాసమాధివరవి। చారులై యుండియును సర్వసాక్షిభూతుఁడైన। యీశ్వరుని వెదకియుఁ గానరిద్ధచరిత॥ (అది యెట్లంటేని) మ॥ ఘనవిస్తారము పారమద్వయము నాఁగా నొప్పు వేదంబు దా। మనువర్తింపుచు మంత్రయుక్తి వివిధంబయి యట్టి దేవాఖ్యశో। భనసామర్థ్యము చేత నింద్రముఖరూపంబిష్టదైవంబుగాఁ। గని వేడ్కం భజియించు వారలు గనంగా నేర్తురే యీశ్వరున్॥ క॥ వినుమాత్మభావితుండన। నెనసిన భగవంతుఁడెప్పుడెవ్వనిఁ గరుణన్। దనరుచు ననుగ్రహించును। మను జేశ్వర యపుడు వాఁడు మహితాత్ముఁడౌ॥ క॥ ధీరత నీలోకవ్యవ। హారంబును వైదికంబు ననఁదగు కర్మా। చారములందు విశిష్టిత। మైరూఢిఁ దనర్చు బుద్ధి నర్థి విడుచున్॥ సీ॥ కావున రాజేంద్ర నీవు నుపరమార్థరూపంబులగుచుఁ బ్రరోచమాన। ములను గర్ణప్రియంబులు నగుచు నస్పష్టవస్తువులును దగ వరలు కర్మ। ములయందుఁ బురుషార్థబుద్ధి గావింపకుమతి ఘనస్వాంతులైనట్టి వారు। పరగు జనార్దన ప్రతిపాదకంబయిన శ్రుతిఁ గర్మపరమని చూపుచుండు। వారు వేదజ్ఞులనఁ దగువారు గారు। రూఢిమరి రారు సత్యస్వరూపభూత। మైన యీయాత్మతత్త్వంబు నలరు వేద। కలిత తాత్పర్యమని యాత్మఁ దెలియలేరు॥ వ॥ కావునం బ్రాగగ్రంబులయిన దర్భల చేత సకలక్షితిమండలాస్తరణంబు గావించి యహంకారయుక్తుండవును వినీతుండవునై పెక్కు పశువులఁ జంపనే కాని కర్మస్వరూపంబును విద్యాస్వరూపంబు నెఱుంగవు కర్మవిద్యాస్వరూపంబు లెట్టివనిన సర్వేశ్వరపరితోషకంబైనయది యకర్మంబు సర్వేశ్వరుని యందు నేమిటం మతి సంభవించునదియ విద్య యతండె దేహులకు నాత్మయు నీశ్వరుండును నగుచుండుం గావున నంబురుషులకు క్షేమకరంబయిన యాశ్రయంబు తత్పాదమూలంబ యతండు ప్రియతముండు సేవ్యమానుండునగుచుండ నణుమాత్రంబయిన దుఃఖంబు లేదట్టి యీ భగవత్స్వరూపంబు వెవ్వం డెఱుంగువాఁడు విద్వాంసుండు గురుండు హరియునని చెప్పి వెండియు నిట్లనియె॥ క॥ అవనీశ యీ విధంబున। భవదీయప్రశ్నమిట్లు పరిహృతమయ్యెన్। దవిలి యిఁకనొక్క గోప్యము। వివరించెదఁ జిత్తగింపు విమలచరిత్రా॥ సీ॥ లలి సుమనోవాటికలయందు నల్ప ప్రసూనమరందగంధానుమోద। సంచారితయు మృగీసహితము నై దన్నివేశిత చిత్తమును మధువ్రతనినాద। మేదుర శ్రవణాభిమోదితమును బురోభాగచరన్నిజప్రాణహారి। దీపిత వృకగణాధిష్ఠితమును లుబ్ధకక్రూరఘన సాయకప్రభిన్న। పృష్ఠభాగమునైన మనంబునను మృత్యు। భీతి వాటిం ప నొండు దప్పింప వెరవు। గానక డవిఁ జరించు మృగంబు పగిది। భూవరోత్తమ వినుమయ్య పురుషుఁ డెపుడు॥ వ॥ అంగనానివాసంబులయందు క్షుద్రతమంబగు కామ్యకర్మపరిపాకజనితంబయిన జిహ్వోపస్థాది కామజనిత సుఖలేశంబుల నన్వేషింపుచుఁ గామినీయుక్తుండు దన్నివేశితమానసుండును నతిమనోహర వనితాజనాలాప శ్రవణతత్పర చిత్తుండును బ్రత్యక్షంబున నాయుర్హరణకారణాహోరాత్రాది కాలవిశేష గణనాపరుండు గాక పరోక్షంబునం గృతాంతశరనిర్భిన్న గాత్రుండు నగుచు నీ జీవుండు విహరింపుచుండుఁ గావున నీవు నీ జీవుని మృగచేష్టితునిగ విచారించి శ్రోత్రాములందున్న శబ్దాములంబలె బాహ్యవృత్తులగు శ్రౌతస్మార్తాదిరూపంబగు కర్మంబును హృదయంబునందు నియమింపుచు నసజ్జనయూథవార్తాసహితంబై నగృహాశ్రమంబు విడువుము సకలజీవాశ్రయుండయిన యీశ్వరుని భజియింపుము మిక్కిలి సర్వతో విరక్తుండవు గమ్మని నారదుండు వలికినం బ్రాచీనబర్హి యిట్లనియె॥ క॥ మునివర భగవంతుండవు। నమవము విజ్ఞాననిధివి ననఁదగు నీ చే। తను వివరింపంగాఁ దగి। యెనసిన యీయాత్మతత్త్వ మిటు నా చేతన్॥ వ॥ శ్రుతంబు విచారితంబునయ్యెఁ గర్మనిష్ఠులగు నుపాధ్యాయులయిన వారలీ యాత్మతత్త్వంబు నెఱుంగ రెఱింగి రేని యుపదేశింపరు కావునఁ దత్కృతంబయిన మహాసంశయంబు నీ చేత నివృత్తంబయ్యెనని వెండియు నిట్లనియె॥ సీ॥ అనఘాత్మ యేమిటి యందు నీయింద్రియవృత్తులు దగఁ బ్రవర్తింపకుండు। టను జేసి బుధులయిన ఘనముగ మోహింతు రట్టి యర్థమునందు నాత్మ సంశ। యము గల్గుచున్నది యది యెట్టిదనిన నిపుడు పుమ్మఁడే యే దేహమునను జేసి। కర్మముల్ సేసిత క్షాయంబు నీలోకమందు నే విడిచి తానన్య దేహ। మర్థితో ఘటియించి లోకాంతరమునఁ। బొందిత తత్కర్మఫలమునుఁ బొందు ననుచు। బ్రకటముగ వేద వేత్తలు వలుకుచుండు। రన్న నది యెట్లు విననుపపన్నమగును॥ వ॥ అదియును గాక యాచరితంబయిన కర్మంబు తత్క్షణంబున నవినష్టంబగుటం జేసి దేహాంతరంబున లోకాంతరగామియై నఫలంబెట్లను భవించునని నబ్బర్హిష్మంతునకు నారదుండిట్లనియె నరేంద్రా స్వప్నావస్థయందు లింగశరీరాధిష్ఠాతయైన జీవుండు జాగ్రద్దేహాభిమానంబు విడిచి తాదృశంబ కానియ తాదృశంబ కాని [illegible] శరీరాంతరగంబు నొంది మనంబునందు సంస్కారరూపంబున నాహితంబైన కర్మంబు ననుభవించు చందంబున నం బురుషుండే లింగశరీరంబునం జేసి కర్మంబు నాచరించు నా లింగశరీరంబున నే లోకాంతరంబున దేహాంతరభేదంబు నొందక తత్ఫలం బనుభవించు నది యెట్లనంగాక దాన ప్రతిగ్రహాములయందు స్థూలదేహంబునకుం గర్తృత్వంబు గలదంటివేని యహంకారము కాకరము [illegible]

క్తుండయినపురుషుండు మనంబునం జేసి యే యే దేహంబు పరిగ్రహించు నా యా దేహంబున సిద్ధంబయిన కర్మంబా జీవుండను భవించు నట్లు గాకున్నఁ గర్మంబు పునర్భవ కారణంబగుట యుపపన్నంబు గాకుండు గావున మనఃప్రధానంబయిన లింగశరీరంబునకే కర్తృత్వంబుపపన్నంబగు నని వెండియు నిట్లనియె ॥ (క.) క్షితినుభయేంద్రియకర్మ । స్థితులననుభవమందఁబడిన చిత్తముపగిరిన్ । ధృతిఁ జిత్తవృత్తులనుల । క్షితమగుఁ దత్పూర్వదేహకృతకర్మంబుల్ ॥ (వ.) అది యెట్లనిన నీ దేహంబునం జేసి యే రూపంబునే ప్రకారంబు నెప్పుడు నెచ్చటనగు నదియననుభూతంబు నదృష్టంబున శ్రుతంబునై యుండు నట్టిది యొకానొక కాలంబున వాసనాశ్రయుండయిన పురుషునకుం దదనుభవాదియుక్తంబగు పూర్వదేహంబున ననుభూతంబు దృష్టంబు శ్రుతంబున విశ్వసింపు మీ మనంబున ననుభూతార్థంబు గోచరింపఁజాలదీ మనంబు పురుషులకు శుభాశుభనిమిత్తంబులయిన పూర్వాపరదేహంబులం బ్రకాశింపం జేయుచుండు నీ మనంబునందు నదృష్టంబున శ్రుతంబునైన యర్థంబు స్వప్నాదికమందం దోచు నంటివేని యది దేశకాలక్రియాశ్రయంబని తలంపందగు సమస్తవిషయంబులు క్రమానుకోధంబున మనంబునం జేసి భోగ్యంబులగు ననిమరియు ॥ (చ.) సుమహిత శుద్ధసత్త్వగుణశోభితమూర్ఖ సరసీరుహాక్షరో । త్తమగుణచింత నావరము ధన్యమునై నమనంబునందు భూ । రమణ సుధాంశువందు నుపరాగము నట్టి విధిఁ దోచు రాహుచం । దముననగోచరంబగు నుదారతనీయఖిలప్రపంచముల్ ॥ (వ.) అని వెండియు నిట్లనియె లింగదేహమునకుఁ గర్తృత్వభోక్తృత్వంబులు స్థూలదేహద్వారకంబులగుటం జేసి స్థూలదేహవినాశనంబు గలుగఁ జీవునకుఁ గర్తృత్వభోక్తృత్వంబులు లేకుండుటం జేసి ముక్తి గలుగు నంటివేని యీ స్థూలదేహసంబంధంబు జీవునియందు బుద్ధి మనోమోహార్థగుణవ్యూహరూపాది లింగశరీరభంగపర్యంతంబు గలుగుచుండు సుషుప్తిమూర్ఛాదులయందు నిష్టవిమోహాది దుఃఖమందు నహంకారంబు గలిగియుండు నదియింద్రియోపహతిం జేసి యమావాస్యయందులఁ జంద్రునిం బోలి తరుణపురుషునకుఁ గర్భబాల్యావస్థలయందు నింద్రియపాష్కల్యంబు లేకుండుటం జేసి యేకాదశేంద్రియస్ఫురణసంసర్గంబయిన యహంకారంబు గర్భాదులయందుఁ బ్రకాశింపని చందంబునం దోపకుండుం గావున స్థూలదేహవిచ్ఛేదంబు లేకుండుటం జేసి వస్తుభూతార్థంబు లేకున్న నీ సంసారంబు విషయంబులయందాసక్తుండగు జీవునకు స్వాప్నికానర్థాగమనంబు చందంబున నివర్తింపదీ తీరునఁ బంచతన్మాత్రాత్మకంబునం ద్రిగుణాత్మకంబునం షోడశావికారాత్మకంబున విస్తృతంబయిన లింగశరీరంబు నధిష్ఠించి చేతనాయుక్తుండయిన జీవుండని చెప్పంబడు మఱియు ॥ (సీ.) ఈ విధియ పురుషుండు దేహంబునను జేసి యనయంబుఁ బెక్కు దేహాంతరముల । నంగీకరింపుచు నదివిసర్జింపుచు సుఖదుఃఖభయమోహశోకములను । బొరయుచుండు దదేహమున నెపొందుచునుండునది గొట్టులన్న నుదగ్రభాగ । తృణమాదిన మది పూర్వతృణపరిత్యాగంబు గావించు తృణజలూకయును బోలి । జీవుఁడవనిఁ గొంత జీవించి మ్రియమాణుఁ । డగుచునుండ దేహానుర్తిఁ జెంది । కాని పూర్వమైన కాయంబు విడువడు । గాన మనమె జన్మకారణంబు ॥ (తరల.) నరవరోత్తమ యిట్లు గాన మనంబె జీవుల కెల్ల సంసరణకారణమట్టి కర్మవశంబునన్ సకలేంద్రియా । చరణుఁడై తనవిద్య గల్గును సంతతంబు నవిద్య చేఁ । బరగుటన్ బహుదేహకర్మనిబంధముల్ గలుగుం జుమీ ॥ (చ.) వినుమది గాన భూవర యవిద్యలయించుటకై రమాపతిన్ । ఘనజననస్థితిప్రళయకారణభూతునిఁ బద్మపత్రలో । చనుఁ బరమేశు నీశ్వరుని సర్వజగంబు తదాత్మకంబుగాఁ । గనుఁగొనుచుం దదీయపదకంజములర్థిభజింపుమెప్పుడున్ ॥ (క.) అని యోగతి భగవంతుం । డనఘుఁడు భాగవతముఖ్యుఁడగు నారదుఁడా । ఘనమనకుఁ జీవేశ్వరగతి । ఘనకృపనేర్పించి సిద్ధగతిఁ జనియె మహిన్ ॥ (సీ.) రాజర్షియైనట్టి ప్రాచీనబర్హిస్సు తనప్రజాపాలనార్థంబు సుతుల । దరసి నియోగించి తాఁ దపంబునకునై కపిలాశ్రమంబునకరిగి వేగ । నచ్చట నియతనేకాగ్రచిత్తుండు ముక్తసంగుండు ననుభూరితీర్థ । యుక్తుండునగుచును భక్తియోగంబున ననఘు గోవిందపదారవింద । చింతనామృతపానవిశేషచిత్తుఁ । డగుచు నాధిరుద్రముఖ్యులకందరాని । యవ్యయానందమయపదమందె నప్పు । డనుచు మైత్రేయముని విదురునకుఁ జెప్పె ॥ (వ.) వెండియు నిట్లనియె నిట్లు ముకుందయశంబునం జేసి భువనపావనంబును నశ్శుద్ధికరంబును సర్వోత్కృష్టఫలప్రదాయకంబు దేవర్షివర్యముఖవినిస్సృతంబును నైన యీ యధ్యాత్మపారోక్ష్యంబు నెవ్వండు పఠియించు నెవ్వండు వినునట్టి వాఁడు లింగశరీరవిధూననంబు గావించి విముక్తసమస్తసంబంధుఁడై విదేహకైవల్యంబు నొంది సంసారంబునందుఁ బరిభ్రమింపఁబడండని మైత్రేయునకు విదురుండిట్లనియె.

——— ప్రచేతసులు తపంబునకు భగవంతుండు మెచ్చి వరంబు లిచ్చుట. ———

(క.) మునినాథ ప్రచేతసులు । ఘనముగ రుద్రోపదిష్టకములో దగకీ । ర్తనమున నే గతిఁ బొందిరి । తన [illegible]

రితఘూర్ణా||గీ|| కడగి మరి వారు యాదృచ్ఛికమునఁ జేసి। హరికి నిత్యప్రియుండగు హరునిఁ గాంచి। యతని వలన ననుగ్రహ
మందిమోక్షమందిరని చెప్పితి దినిశ్చయంబు మరియు||క|| హరిదర్శనస్వర్గాపవర్గంబిహ। పరలోకములందు నానృపాలతన
యులందఱికిఁ దిరిగ నేఫలములనందఱును నిరతి నెటెంగింపుమనమునీంద్రుఁడు వలికెన్||క|| వినుజనకాదేశము ముదమునఁ దాల్చి
నృపాత్మజులు సముద్రోదరమున। దనుపమజపయజ్ఞంబున। నొనరఁ దపంబు ప్రాని ముదము నొందుచునుండన్||క|| పదివేలేడులు
నిష్ఠను। వనలకతపమాచరింప వారలకర్థిన్। సదయాంతరంగుఁడభయ। ప్రముదుఁడనాతనుఁడు నైనపద్మోదరుఁడున్||క|| అ
నుపమశాంతములగునిజ। తనురశ్ములచే నృపాలతనయతపోవేదనలు శమింపఁగఁ జేయుచు। ననయము ప్రత్యక్షమయ్యె న
వ్యక్తుఁడంతన్||సీ|| ఘనమేరుశృంగసంగతమయిన మేఘంబు నేతిఁ గరుడస్కంధనివసితుండు। కమనీయనిజదేహకాంతిది
శాటితాఖిలాఖిలాశాంతరాళతముఁడు। సుమహితాష్టాయుధసునందమునీశ్వరసేవకపరిజనసేవితుండు। మండితకాంచ
నకుండలరుచిరోపలాలితవదనకపోలతలుఁడు। చారునవరత్నదివ్యకోటీరధరుఁడు। కౌస్తుభప్రవిలంబమానగళగళుండు।
లలితపీతాంబరప్రభాలంకృతుండు। హారకేయూరవలయమంజీరయుతుఁడు||క|| లలితాయతాష్టభుజుఁడు। జలమధ్యస్ఫు
రితరుచివిడంబితలక్ష్మీ। లలనాకాంతిస్ఫూర్తికలితలసద్వైజయంతికాశోభితుఁడున్||క|| సురగరుడయక్షకిన్నర। నిరుపమ
జేగీయమాననిఖిలదిశాసంభరితయశఃశోభనీయ। స్ఫురణుఁడునగు నప్పురాణపురుషుండెమిలన్||క|| కరుణావలోకనం
బులు నిరుపొందనృపాలసుతులనీక్షించి దిరమా। వరుఁడంబుదగంభీరమ। ధురభాషలఁబలికెఁ బ్రియము మార్కొనుచుండన్||
గీ|| తాపసోత్తములగు ప్రచేతసులార। వినుఁడు మీకలు సౌహార్దమున నభిన్న। ధర్ములగుట భవత్సౌహృదమున కేను। జాల
పరితోషమందితి సన్మత నేఁడు||క|| అనయము మీమనోరథ। మొనరింతు నెఱుంగఁబలుకుఁడుత్తములగు మీ। మ్మనుదినమేన
రుఁడు సుఖశ। యనుఁడై మదిలోనఁదలచు నానరుఁడెప్పుడున్||క|| భ్రాతృజన సౌహృదంబును। భూతదయాగుణము విమల
బుద్ధియు సుజన। ప్రీతియుఁ గల్గి సుఖించును। వీతసమస్తాఘుఁడగుచు విశ్వములోనన్||వ|| మఱియు రుద్రగీతంబైన మదీయస్త
వంబెవ్వరను దినంబును స్తోత్రంబు సేయుదురు వారలకభిమతవరంబులు శోభనకరంబగు ప్రజ్ఞయునిత్తు మీరలు ముదన్వి
తులై జనకాదేశంబంగీకరించుటం జేసి మీకీర్తి త్రిలోకంబుల విస్తరించు మీకు ననూనబ్రహ్మగుణంబుల నాత్మసంతతిం జేసి లో
కత్రయపరిపూర్ణగుణాకరుండునైన పుత్త్రుండు సంభవింపఁగలండు కండుమహామునితపోవినాశార్థంబుగా నింద్రునిచేతఁ
బ్రేరితయగు ప్రమ్లోచయను నప్సరస గర్భంబు దాల్చి యమ్మునీంద్రుని వీడ్కొని దివంబునకుం జనుచు నయ్యంబుజం బ్రసూత
యైనతత్పుత్త్రి నివృక్షంబునందుఁ బెట్టి చనిన||సీ|| ఆశిశువప్పుడు పేరాకలిచేఁ గుంది వాపుచ్చి బిట్టుగ వగచుచుండ। నాలించి యఁగ
మరాజైన సోముఁడు వచ్చి వలనొప్పనవసుధావర్షియైన। యాత్మీయతర్జనివర్షిఁ బానమ్ము సేయింపఁగఁ బెరిగి యయ్యిందువద
నాకన్య వరారోహ గడకమారిష యను చెలువఁబుణ్యయుండు ప్రాచీనబర్హి। రాజుచేతఁ బ్రజావిసర్గంబునందుఁ బూని వేడ
డదాదిష్టులైన మీర। లందఱును నెయ్యమున వివాహంబుగండ। నియుసరోరుహనయనుఁడిట్లని మఱియు||వ|| అనఘాత్మ
లారా యభిన్నధర్మశీలురైన మీకునందఱకు నీసుమధ్యమయొకకన్యయభిన్నధర్మశీలయు భవదర్పితాశయయునైన భా
ర్యయగు మీరలప్రతిహతతేజస్కులై దివ్యవర్షసహస్రంబులు భౌమదివ్యభోగంబులు మదనుగ్రహంబునైయనుభవించెదరం
తనాయందు భక్తిం జేసి నిర్మలాంతఃకరణులై యీభోగంబులు నిరయప్రాయంబులుగాఁదలంచి మదీయస్థానంబు నొందె
దరని వెండియు నిట్లనియె||చ|| అరయ గృహస్థులయ్యును మదర్పితకర్ములు నస్మదీయసుం। దరచరితామృతశ్రవణతత్పరమా
నసయాతయాములున్। సరసగుణాఢ్యులై తనరు సాధులకిన్ గృహముల్ దలంపదు। ఘోరభవబంధహేతువులు గావు నృ
పాత్మజులార యొన్నఁడున్||అదియెట్లంటి రేని||చ|| అనుపమబ్రహ్మవాదులగు నంచితయోగిజనానుగీయమా। నోజకథాన
ముత్సుకుఁడనందగు నేను మదీయులందనా। తనముగనుండుఁ గావునను దారతవారికి నీగృహాళివహుల్। ఘనభవబంధహే
తువులుగావిదియంతయు నిక్కమారయన్||క|| సరసుఁడనగు నను బొందిన। పురుషులు ఘనశోకమోహమోదంబులఁ బొం
దరుగావున నేనయఁగనుద్రిపురుషాధీశ్వరుఁడఁ బ్రహ్మభూతుఁడనగుదున్||వ|| అని యిట్లు పలుకుచున్న పు[illegible]నుం
డగు జనార్దను విదర్శించి తద్దర్శనవిధ్వస్తరజస్తమోగుణులైన ప్రచేతసులు||చ|| కరసరసీరుహంబులెసకంబెసఁగ[illegible]ం
చి గద్గదస్వరములఁ జేసి యిట్లు కరిసరవీశరణ్యున గణ్యునిందిరా। వరుననితుంగుణాఢ్యుననవద్యచరిత్రుని [illegible]
[illegible]రుఁ బరము నన భవబంధవిమోచనుఁ బద్మలోచనున్||సీ|| కేశవసంతతక్లేశనాశనదక్షపురుషసన్మా[illegible]

డవు, నిన్ను నెఱుఁగ నోపు నాతోదారగుణనాముఁడవు సత్త్వగుణుఁడవఖిల విశ్వోద్భవస్థితివిలయాంగస్వతంత్రవిపులమా యాగుణవిగ్రహుఁడవు నుహితాఖిలేంద్రియమార్గనిరధిగతిమాహాత్మ్యుఁడవు తిశాంతమానసుఁడవు । అపరసంసారహారిమేధస్సుఁడవును దేవదేవుఁడవును వాసుదేవుఁడవును సర్వభూతనివాసివి సర్వసాక్షివి వైన నీకు నమస్కారమయ్యెఁ గృష్ణ॥ హరియును)ఉ॥ తోయరుహోదరాయ భవదుఃఖహరాయ నమోనమస్తుతే। తోయజకేసరపిశంగవినిర్మలదివ్యవస్త్రధారాయ పయోజసన్నిభపదాయ సరోరుహమాలికాయ కృష్ణాయ పరాపరాయ సుగుణాయ సురారిహరాయ వేధసే॥ అనిపి నుతించి)చ॥ కమలకళత్ర దుఃఖలయకారణమయిన గుణావకీర్ణరూపమున నివార్యదుర్భరవిపద్దశదుఃఖము నొందు మాకు నిజసుహితసత్కృపాగరిమఁ జూపుట కంటెను గ్రహంబులోకమునఁ దలంప నొండొకటి గల్గునె భక్తఫలప్రదాయకా॥ ఉ॥ నూనవివేకితావహవిభూతిసమేతమహాత్ములీనర। ఘోరకమెప్పనీవు చిరకాలమునన్ సుఖవృత్తిఁ బేరుమా। వారలటంచు బుద్ధిన నవద్యుదలంచినయల్పమాత్రసత్కారమె చాలు నల్లగుట గాకిటు సన్నిధివైతివీశ్వరా॥)చ॥ అరయఁగ క్షుద్రభూతహృదయంబులయందమలనంతరాత్మవై చిరముగనుండి నీవు భవదీయపదాంబురుహద్వయార్చనాపరమతులైన మాకు నశుభప్రదభూరిమనోరథంబులీ వరుమఁగనీవె భక్తహృదయప్రసాదప్రదముక్తిదాయకా॥ సీ॥ అయిన నస్మసరోజాయతలోచనవరమొకమార్గప్రవర్తకుఁడవు। పురుషార్థభూతవిస్తరుఁడవునగు నీవు దగిలి ప్రసన్నుఁడవగుటమాకు। స్థిమనోభీష్టమైనవరంబయ్యె నైననునాథ వరాపరుండ। వైన నిన్నొకవరంబడ్గింతుమనిన నుభవదావకీనవిభూతులెన్న। నంత మెఱుఁగంగ రామినననంతుఁడనుచుఁ । బలుకుచుందురు నిన్ను నదిగానఁ బరమపురుష। యేవరంబనిఁ గోరుదుమేమిచెప్పఁ। గొన్న బాలకుఁడవ్వినీకెన్నిగ్రోలు॥ అదియునుం గాక॥)ఉ॥ భూరిభవత్పదాంబురుహమూలనివాసులమైన మేము మే। ధానిధి నీవిలోకమునఁ దక్కఁగనన్య మెఱుంగనేర్తుమే। మూనిత పారిజాతకుసుమస్ఫుటనవ్యమరందలుబ్ధశో। భానయ శాలి యైన మధుపంబు భజించు నె యన్యపుష్పముల్॥)చ॥ హరిభవదీయమాయననయంబును జెందిన నేమునిచ్చలుం। గరము నరక్త నేదితు దగా భవకర్మలమయి ధాత్రిపైఁ దిరుగుచు మందగాఢ భవదీయజనంబులతోడి సంగతిం। సురుచిరజన్మజన్మములకుం సమకూరఁగఁ జేయు మాధవా॥)మ॥ కమలాధీశ్వర తావకీనవరభక్తవ్రాతసంసర్గలేశముతోడం సరిగాఁదలంపమెలమిన్ స్వర్గాపవర్గాదిసౌఖ్యములన్నన్ వినుమానుషంబులగు నికామంబులం జెప్పనే। లమునీంద్రస్తుతపాదపద్మ సుజనాలాపానుమోదాత్మకా॥ వ॥ మఱియు భగవద్భక్తసంగంబులయందు దృష్ణాప్రశమనంబులయి నమృష్టకథలు చెప్పంబడుటచే భూతంబులయందు వైరంబును నుద్వేగంబును లేకుండు ననిన॥)చ॥ వనములు ముక్తసంగులగు వారును తింపఁదనర్తు నీవు గావున నిలఁ బుణ్యతీర్థముల నెప్పుడు బునీతము సేయఁబూని యుర్విని బదచారులై చరించు భవత్పదభక్తసంగమం। బనుపమభూరిసంస్పర్శభయంబు నిబుద్ధి రుచింపకుండునే। కావున॥)చ॥ వనరుహపత్రలోచన భవత్సఖుఁడైన సుధాంశుమౌళితో। డనిమిషమాత్రసంగతిఁగడింది వ్రణంబును మశ్చికిత్స్యయౌ। ననుభవకష్టరోగమున కర్మిలి వైద్యుఁడవైన నిన్ను నే। మనయముఁ జూడఁగంటిమికృతార్థులమై తగమంటి మీశ్వరా॥)వ॥ దేవా భవదీయస్వాధ్యాయాధ్యయనంబులు గురుప్రసాదంబులి ప్రవృద్ధానువర్తనంబు నార్యజననమస్కారణంబు సర్వభూతానసూయయు నన్నవిరహితంబుగాననేకకాలంబుదకంబులయందు సుతప్తంబయిన తపంబు సేయుటయు నివియన్నియును బురాణపురుషుండవైన భవదీయపరితోషంబుకొఱకు నగుంగాక యని విన్నవించెదమని వెండియు నిట్లనిరి॥)మ॥ మనువద్మాసనధూర్జటిప్రముఖధీమంతుల్ తపోజ్ఞానసత్త్వనిరూఢిం దగువారు నీమహిమమున్ వర్ణింపఁ బాగంబెఱుంగని వారయ్యును నోపినంత వినుతుల్ గావింతురట్లౌట నే। మునునిన్నర్థినుతింతు మీశ వరదాబుద్ధ్యాదిమూలంబుగన్॥)వ॥ అని మఱియు సముండవు నాదిపురుషుండవు శుద్ధుండవు పరుండవు వాసుదేవుండవు సత్త్వమూర్తివి భగవంతుండవునయిన నీకు నమస్కరించెదమని యిట్లు ప్రచేతస్సులచేత నుతింపంబడి శరణ్యవత్సలుండగు హరిసంతుష్టాంతరంగుండై వారలు గోరిన యట్ల వరంబులిచ్చిన॥)తరల॥ అనయమా నృపనందనుల్ మదమారసన్నుతిఁ జేయఁగా। ఘనములోఁ బరితోషమందిరమాహ్వదీశుఁడు భక్తపాలనకరుండు తదీయదర్శనలాలసాత్ములకుం దనవిసాలక చూడ నాత్మపదంబుకేఁగెరయుంబునన్॥)వ॥ తదనంతరంబ ప్రచేతస్కులు భగవదాజ్ఞాశిరంబుల ధరియించి సముద్రసలిలనిరతులయి॥)క॥ భూరి సమున్నతి నాక ద్వారనిరోధంబుగాఁగఁ దగఁ బెరిగినయా। భూరుహసంఘన్నాఖిల। ధారుణి కీడొంద గాంచి తనయులువరుసన్॥)చ॥ ఘనకుపితాత్ములయి విలయకాలభయంకరహవ్యవాహులో। చనుగతి నుగ్రులయి ధరణిచక్రము నిర్వసుధా

రుహాంబుగా। వనయము జేయఁబూనిన జనాధిపసూనుల మోములందుఁ దా। మనలసమీరముల్ జననమందితుజంబులగా ల్పఁజొచ్చినన్॥(క॥ నలినభవుఁ డాగహీజ। ప్రళయముఁ గనివచ్చి ధరణిపాలతనూజా।తులమధురోక్తులను పశాం। తులఁ గావింపుచును నయముదుకొనఁ బలికెన్॥(వ॥ అట్లు పలికి వారలను పశమితక్రోధులం జేసిన యనంతరంబ॥(సీ॥ అవశిష్టధరణీ రుహంబులు భయమందిలవిరిచతుర్ముఖాదేశమునను।మారిష యనుసతీమణిఁ దమకూఁతురినా ప్రచేతసులకర్థినిచ్చి। రా నతపాలకసూనులుదతునక తయంగమున నీశ్వరాపరాధ। మునఁ బ్రాప్తమైనట్టి జనపాల జన్మంబు నకుఁ గారణంబయిన న లినేనయన। నాదరంబునఁ గమలజు నాజ్ఞఁ జేసి। కడఁకఁ దీపింపవిధివత్ప్రకారమునను। వరుసనందఱుఁ గూడి వివాహమయిరి।గ డవవచ్చునె దైవసంకల్పమేము॥(క॥ కలదే యొందుఁ బమగురుస్ప।పులకిలనొక భార్యయందుఁ బోసగు వెలిసఁగా। నలినోవ రుషువమాయా। కలితాఖ్యతములకునతులు గావింపఁదగున్॥(వ॥ అంతఁ జాక్షుషమన్వంతరంబునఁ దైవచోదితుండై యుష్ట ప్రజాసర్గంబు గావింపుచుఁ బ్రసిద్ధుండై నదక్షుండు పూర్వదేహంబు గాలవిద్రుతంబగుచుండఁ బ్రచేతసులకు నమ్మారి ష యను భార్యయందు సంభవించి నిజకాంతిం జేసి సమస్తతేజోధనుల తేజంబునుం బిహితంబు గాఁ జేయుచుఁ గర్మదాక్ష్యం బునదక్షుండను నామంబు వహించి బ్రహ్మచేతం బ్రజాసర్గరక్షయందు నియోగింపం బడి మరీచ్యాదుల దత్తస్వాస్వపారంబు లందు నియోగించియుండె నంత॥(సీ॥ ఓనరఁ బ్రచేతసులుత్పన్నవిజ్ఞానులగుచు వేగంబ నారాయణోక్తిఁ దలఁపుచు నాత్మ నందనుకడ నిజభార్య నిడి వనవాసులయి కడగి మున్ను। జాబలియనుమునీశ్వరుఁ డు సిద్ధుండై నభూమిఁ బచ్చి కుపార్థివరము నను।సర్వభూతాత్మవిజ్ఞానంబుగలయాత్మ ఘనవిమర్శకృతసంకల్పులయిరి। యంతనచటికి సమ్మోదమతిశయిల్ల।నరసురా సురయక్షకిన్నరవరేణ్య।మానితోన్నతసంపూజ్యమానుఁడై న। నారదుండు వివేకవిశారదుండు॥(వ॥ చనుదెంచిన నిర్జితప్రా ణసునేంద్రియాశయ్యనులు జితాసనులు శాంతులు సమానవిగ్రహులు నిర్మలంబై నపరబ్రహ్మంబునందు నియోజితంబైనయంతః కరణులు నైన రాజనందనులు కడఁగి లేచి॥(క॥ చనుదెంచిన నారదమునిఁ గనుఁగొని నృపసుతులు లేచి కౌతుకమొప్పన్। వినమి తులయి సముచితపూ।జనములఁ బరితుష్టుఁ జేసి సద్వినయమునన్॥(చ॥ అనఘ మునీంద్ర చంద్రభవదాగమనంబున నస్మల్లో కశో।భనమగు నష్ట దీయకుగు భాగ్యవశంబున నేఁడు విశ్వపా।వననుఁ జూడఁ గంటిమి నివార్య భవద్భ్రమణంబు లోకలోక।చ నుగతిఁ బోలి ప్రాణులకు సర్వభయాపహరంబు గావునన్॥(అని మరియు నిట్లనిరి॥) సీ॥ అనఘాత్మ భగవంతులయిన కేశవవా మదేవుల చేనుపదిష్టమయిన।యాత్మతత్త్వంబు గృహస్థులమగు మాకు ననయంబు విస్మృతంబయ్యె నట్టి।యీశతత్త్వార్థప్ర కాశకంబును భూరిఘోరసంసారాబ్ధితారకంబు।నైకరమొప్పారు నాత్మతత్త్వము నేడు చిరదయామతిఁ బ్రకాశింపఁ జేయు। మనిప్రచేతసు లర్థిఁ బల్కినఁ జెలంగి।భగవదాయత్తచిత్తుండు భవ్యగుణుఁడు।సకలలోకవిహారుండు నై నయట్టి। నారదుఁడు వల్కె నారాకుమారులకును॥(సీ॥ చర్చింపనరులకిఁ జన్మకర్మాయుర్మనోవచనంబుల దేవదేవుఁ డఖిలవిశ్వాత్మకుండై నగో విందుండు విలసిల్లు భక్తి సేవింపఁబడిన।నవియ పో జన్మకర్మాయుర్మనోవచనములను ధరణి నెన్నం గఁదగును। వనరుహనాభ సేవారహితములయిన జననోపనయనదీక్షాకృతంబు।లయిన జన్మంబు లేలదీర్ఘాయు వేల। వేదచోదితయాగకర్మవితతులేల। జప తపశ్శ్రుతవాగ్విలాసంబు లేల।సుహితనానావధానసామర్థ్య మేల॥(వ॥ మఱియు హరివిరహితంబయిన యింద్రియ పాటవంబు నిపుణమైన బుద్ధియుఁ బ్రాణాయామాదియోగంబు దేహోవివ్యక్తిరిక్తాత్మజ్ఞానంబు సన్న్యాససాధ్యయనంబులు దక్షిణవ్రతవైరాగ్యాదిశ్రేయస్సాధనంబులు నేలనవ్వీశ్వరుండును సమస్తశ్రేయస్స్వరూపుండు నసమస్తశ్రేయోవధిభూ తుండును సర్వభూతావాసుండు సర్వభూతాత్మప్రదుండు సర్వభూతప్రియుండు సర్వవ్యాపకుండును గావున॥(మ॥ కమలాధీ శ్వరుఁ బూజ సేయుటను తృప్తిఁ బ్రాణోపహారము సర్వేంద్రియతృప్తిహేతువును సర్వద్రుమూలాభిషేక। కమశా ఖాభుజపుష్టిసంబునగు రేఖన్ సర్వదేవార్చనా। క్రమమై యొప్పుధరావరేణ్యసుతులా శౌబుద్ధిసూహించినన్॥(అదియునుం గాక॥)క॥ పినుపగు వర్షాకాలంబునఁ దినరాయకునివలనఁ బొడమినసలిలంబనయముఁ గ్రమ్మఱఁ గ్రీష్మంబున సూర్యుని యందుడిందుపోలి కొమరియున్॥(క॥ ధరణిఁ జరాచరభూతము।లరయఁగఁ బలియించియుండె నయముఁ గలసినపగిదిన్ హరికిఁ బుట్టి నవిశ్వము।హరియందె లయంబునొందునది యొట్లన్నన్॥(మ॥ అరుదౌనభ తమఃప్రభల్ మునునభంబందొప్పుఁ గాఁ దోఁచి యున్। మతలంజూడఁగనందెలేని గతి బ్రహ్మంబందు నీశక్తులున్। బరికింపన్ ద్రిగుణప్రవాహమున నుత్పన్నంబులై క్ర మ్మఱన్ విరతింబొందుచు నుండుఁ గావున హరిన్ విష్ణున్ భజింపందగున్॥(వ॥ మఱియును సమస్తదేహులకు నాత్మయును నై న

భూతుండును నద్వితీయుండును శశ్వత్ప్రకాశుండును ప్రధానపురుషుండును స్వతేజోవిధ్వస్తగుణప్రవాహుండును మానసబుద్ధిసుఖ
దుఃఖద్వేషాదివికల్పరహితుండును నగుణుండును దేవాత్మభ్రమనివృత్త్యుపలభ్యుండును నాదిమధ్యాంతరహితుండును నిత్యానంద
స్వరూపుండును సర్వజ్ఞుండును పరమేశ్వరుండు నైన నారాయణునకు భేదబుద్ధిం జేసి భజింపుండతండు సర్వభూత దయాపువులు
నెంతమాత్రంబు సంభవించు నంతమాత్రంబున సంతుష్టచిత్తులు సర్వేంద్రియోపశాంతులు నగు పురుషులయెడ సంతుష్టుం
డగునని వెండియు నిట్లనియె॥ చ॥ చతురత నట్టియీశ్వరుఁడు సజ్జనలోకనిరస్తసర్వకా। మితవిమలాంతరంగమున మిశ్రితభా
వనఁ జేసె సన్నిధా। పితుఁడగుచుండు దయాకర గభీరగుణంబులఁ జాల నొప్పి యా। శ్రితజనపారతంత్ర్యమును జేకొని పాయక
యుండు నిచ్చలున్॥ క॥ శ్రుతధనకులకర్మసము। న్నతమదములఁ జేసి సజ్జనప్రతతికి సం। తత మెగ్గొనరించు చనుగు। మతు లగ్గిం
జేయు ఖగాజనుఁ గొనఁ డెందున్॥ అదియెట్లనిన॥ సీ॥ వల నొప్పఁ దనను ననువర్తించు నిందిరా కామినీకైన దా కాంక్షులగు
చు। ధృతి ననువర్తించు దేవేంద్రముఖ్యుల నైన నెవ్వఁడు చూడఁ డాత్మ నటి। నిత్యస్వతంత్రుని నిజభక్తవరదుని దీనవత్సలగు
ణాఢ్యు నజుని। బురుషోత్తముని జగత్పతిని సర్వేశ్వరు నారాయణుని జిదానందమయుని। నజితు నచ్యుతుఁ బుండరీకాయతా
క్షుఁ దవిలి సేవింపుఁడు నేరఁ గృతజ్ఞులై నపురుషుండు సమ్మోదితాత్ముఁడగుచు। జారునతులార రాజకుమారులార॥
వ॥ అని నారదుం డిట్లనియె భవదీయవంశధుర్యుం డచిత్రగథుండును ధ్రువుండు సపత్నీమాతృవాగ్బాణభిన్నహృదయుం
డై పంచవర్షవయస్కుండగుచుఁ దపోవనంబునకరుగు నప్పుడు మార్గంబున నాచే నుపదిష్టంబయిన క్రమంబున భగవంతుండగు
పుండరీకాక్షు నారాధించి యింద్రాదులచే నొందరాని సర్వోత్తమంబగుపదంబు నొందెఁగాన మీరును ద్రోపదేశక్రమంబు
న సర్వభూతాంతర్యామియగు నీశ్వరు భవచ్ఛేదనంబునకై భజియింపుఁడు॥ క॥ అని యివ్విధమున నారద। మునిరాజకు
మారులకును ముదమొదవఁ జెప్పి। వనజోదరుసచ్చరితము। వినుపించి సరోజభవునిపీటికిఁ జనియెన్॥ వ॥ ఇట్లు నారదుం డరిగిన
నయనంతరంబ॥ చ॥ నరవర నంత నల్గడలఁ గనారదవక్త్రవినిర్గతంబును। దరమును నంగి శోభహము ధన్యము లోకమ
లాపహంబునై। పరగిన విష్ణుసద్యశము భక్తి నుతించి ముకుందచింతనా। నిరుపమభక్తిఁ జెంది హరినిత్యపదంబునుఁ బొందిరు
న్నతిన్॥ వ॥ అని మైత్రేయుండు విదురునకిట్లనియె మహాత్మా నీవు నన్నడిగిన ప్రచేతోనారదసంవాదరూపంబైన హరికీర్తనం
బును పుత్రుండైన యుత్తానపాదుని వంశప్రకారంబునుం జెప్పితినని వెండియు నిట్లనియె నార్యమ వలనం బ్రియవ్రతుండా
త్మవిజ్ఞానంబు నొంది మహీమండలంబు పరిపాలించి యనంతరంబునఁ బుత్రులకు రాజ్యంబుఁ బంచియిచ్చి పరలోకగతుండ
య్యె ననిన॥ క॥ విని విదురుం డా మునివరు। ఘనచరణములాత్మమస్తకంబున నిడుచున్। దనుచరణాంభోరుహములు। మనమ
నదగఁ దాల్చి పలికె మైత్రేయునితోన్॥ క॥ మునినాథచంద్ర కరుణా। వననిధి నీచేత భక్తవత్సలుఁడగు నా। వనజాక్షుతత్త్వ
మెఱిఁగితి। నని తత్పదములకు వినతుఁడయి వినయమునన్॥ క॥ ఆముని చే నామంత్రితుఁడై కురుబంధుదర్శనాకాంక్షితుఁ
డై। ధీమహితుఁడైన విదురుఁడు। సామజపురమునకుఁ జనియె సమ్మద మొప్పన్॥ క॥ అని శుకుఁడు పరీక్షిత్తునకనుకంపం జెప్పె
నీయుపాఖ్యానంబున్। వినువారైశ్వర్యాయుర్ధనకీర్తిస్వస్తిగతులఁ దగఁ బ్రాపింతుర్॥ క॥ అని శుకయోగి పరీక్షిజ్జనపాల
సుధాపయోధిచంద్రున కర్థిన్। వినుపించిన కథ మోదం। బున సూతుఁడు శౌనకాది మునులకుఁ జెప్పెన్॥ చ॥ సరసవచోవిలా
సగుణసాగర సాగరమేఖలామహీ। భరణధురంధర ప్రకటభవ్యభుజాభుజగేంద్ర రాజశే। ఖర ఖరదూషణ ప్రముఖగాఢత
మఃపటల ప్రచండ భా। స్కర కరకంఠకార్ముక విఖండన ఖేలన భక్తపాలనా॥ క॥ శరవిదళిత సారంగా। సరసదయాపాంగ భ
క్తజలధితరంగా। దురితధ్వాంతపతంగా। వరజనకసుతాభిషంగ వననిధిభంగా॥ మాలిని॥ సురవినుతవిహారీ సుందరీశంబరా
రీ। స్మరసవినుతసూరీ సర్వలోకోపకారీ। నిరుపమగుణహారీ నిర్మలానందకారీ। గురుసమరవిహారీ ఘోరదైత్యప్రహారీ॥.... ..
గద్య॥ ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబయిన
శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు స్వాయంభువమనువునకు నాకూతి దేవహూతి ప్రసూతి ప్రియవ్రతోత్తా
నపాదులు జన్మించుటయు నందు నాకూతిని రుచిప్రజాపతికి నిచ్చుటయు వారు రుచి ప్రజాపతికి నాకూతీదేవియందు శ్రీవిష్ణుమూర్తి
యంశజుండయిన యజ్ఞుండును లక్ష్మీకళాంశజయగు దక్షిణయను కన్యకయు దద్భవించుటయు మనుపుత్త్రి యైన దేవహూతిని
గర్దమునకిచ్చుటయుఁ బ్రసూతిం దక్షప్రజాపతికిచ్చుటయుఁ బ్రసూతిదక్షులవలనం బ్రజాపరంపరలు గలుగుటయు నారి
యుం గర్దమపుత్త్రికాసముదయంబును మత్త్రిబ్రహ్మర్షులకిచ్చుటయుఁ గర్దమపుత్త్రియైన కళవలనం గశ్యపుండను పుత్త్రుండు

ప్రార్థి మాయను కూతురుం బుట్టుటయుఁ బ్రార్థివలన గంగయు విరజాండనెడు కుమారుండును జన్మించుటయుఁ గశ్యపప్రజా
పతివలన నైన ప్రజాపరంపరలచే ముల్లోకంబులుఁ బూర్ణంబులగుటయు నత్రి మహాముని తపంబునుయతనికి హరిహరబ్రహ్మ
లు ప్రత్యక్షంబగుటయు ననసూయాపతివ్రతా మాహాత్మ్యంబువలన ననసూయాత్రులకుం ద్రిమూర్తుల కళాంశజాల
యినచంద్రదత్తాత్రేయ దుర్వాసుల జన్మంబును దక్షపుత్త్రి జలజన్మంబును భృగువువలన ఖ్యాతియను నంగనకు శ్రీమహాలక్ష్మి జ
న్మించుటయు భృగుపౌత్రుండైన మార్కండేయు జన్మంబు ధర్మునకు మూర్తివలన నరనారాయణులు సంభవించుటయు సత్ర
యాగంబునందు దక్షుండు శివునినిందించుటయు సతీదేవి హిమవంతునకుజనించి హరునకుం బ్రాపించుటయు నుత్తానపాదు
నివృత్తాంతంబు ధ్రువుండు దండ్రిచేత నవమానితుండై నారదోపదేశంబున మధువనంబున కుంజని తపంబు సేయుటయు హరి
ప్రసన్నుండై యతనికి మనోరథంబు లిచ్చుటయు నతండు యజ్ఞంబులు సేయుచు రాజ్యభోగంబులం గని తనయు నుత్కలు
నిం బట్టంబుగట్టి హరియనుగ్రహంబున ధ్రువక్షితి నిలుచుటయు నుత్కలుండు వత్సరుండను తనసుతునిఁ బట్టంబుగట్టి హరిం జే
రుటయు వత్సరుని వంశపరంపరలు నంగునిసుతుండగు వేనుకళేబరంబున లక్ష్మీనారాయణులయంశంబున నర్చియుఁ
బృథుండును జన్మించి భూమింగామధేనువు రీతిన ఖిలవస్తువులం బితుకనియమించి సహస్థలిం జేసి యింద్రుండు పశువర్తియై
యుండ బహుయజ్ఞంబులు సేసిన హరి ప్రత్యక్షంబగుటయు నధ్యాత్మప్రబోధంబు నింద్రునివలనం బాషండసంభవంబు విం
ద్రుని జయించిన విజితాశ్వుని నతని తమ్ములను బృథివీపాలనంబున నునిలిపి పృథుండు నర్చియుం బరమపద ప్రాప్తులగుటయు
విజితాశ్వునకు వసిష్ఠు శాపంబున నద్రేతాగ్నులు దనయులయి జనియించుటయు నట్టి పృథునిపౌత్రుండగు ప్రాచీనబర్హి రా
జ్యంబున తనియజ్ఞంబుల సంఖ్యాతంబులయిన నారదుండు మాన్పం దలంచి పురంజనుకథన ధ్యాత్మప్రపంచంబుగాఁ దెలుపుట
యుఁ బ్రాచీనబర్హిసులు తులయిన ప్రచేతస్సులు పమపురకు శ్రీమహాదేవుండు ప్రత్యక్షంబయి హరిస్తవంబుపదేశించిన వారి త
పంబునకు మెచ్చి హరి ప్రత్యక్షంబగుటయు వారికి మారిషవలన దక్షుండు పూర్వకాలంబున శివవిద్వేషప్రయుక్తశాపంబు
న జనియించుటయుఁ బ్రచేతస్సులు ముక్తిం జెందుటయు ననుమొదలగు కథలం జెప్పిన విని మైత్రేయునిఁ వీడ్కొని విదురుండు హస్తి
పురంబునకరుగుటయు నను కథలంగల చతుర్థస్కంధము॥ ....శ్రీగోపాలకృష్ణార్పణమస్తు...... ....

శ్రీమదాంధ్ర భాగవతము- పంచమస్కంధప్రారంభము.

ప్రథమాశ్వాసము.

శ్రీకరకరుణాసాగర। ప్రాకటలక్ష్మీకళత్ర భవ్యచరిత్రా। లోకాతీతగుణాశ్రయ । గోకులవిస్తారనందగోపకుమారా॥
వ॥ సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుండగు సూతుండు శౌనకాదుల కిట్లనియె॥ క॥ భూనాథ సత్తరాత్మజుఁ డైన పరీక్షిన్నరేంద్రు
డభిమన్యుసుతుం। డానందకందిభునసు। జ్ఞానుండగు శుకునిఁ గాంచి సరసతఁ బలికెన్॥ వ॥ మునీంద్రా పరమభాగవతుండు
నాత్మారాముండునైన ప్రియవ్రతుండు గృహంబునందు నెట్లు రమించె కర్మబంధంబయిన పరాభవంబులుంగల గృహం
బులయందు ముక్తసంబంధులయిన పురుషులకు సంతోషంబుగా నేరదు మత్తశ్లోకుండైన పుండరీకాక్షుని పాదచ్ఛాయం జేసి
నివృత్తచిత్తులగు మహాత్ములకుఁ గుటుంబంబునందు నిస్పృహ సేయుట దగాన ప్రియవ్రతునికి సంసారంబునందుఁ దగులం
బుగలుగు టెట్లు దారాగారసుతాదులందుఁ దగులంబుగలవారికి నెట్లు సిద్ధిగలుగు శ్రీహరియందస్ఖలితమతి యెట్లుగలుగు నీ
సంశయంబు దేటపరపుమని పరీక్షిన్నరేంద్రుం డడిగిన శుకయోగీంద్రుం డిట్లనియె॥ క॥ హరిచరణాంబుజ మకరంద రసావే
శితమనః ప్రధానుండగుస। త్పురుషుఁడొక వేళ విఘ్నముఁ। బొరసినఁ దన పూర్వమార్గమును విడువఁడిలన్॥ క॥ ధరణీవల్ల
భ వినుమా। నరవరుఁడు ప్రియవ్రతుండు నారదమునిస। చ్చరణోపసేవఁ జెందుచు। నరుమగన ధ్యాత్మసత్రయాగంబందున్॥
సీ॥ దీక్షితుండై ధరిత్రీపాలనము దండ్రి పనిచిన సుజ్ఞానభంగమనుచు। నంగీకరింపమి నంతయుఁ దెలసి పద్మాసనుండతని కీవత్తు
లరాజ్య। నందులమిక్కిలి యాసక్తిఁ బుట్టించు ననుచును దనచిత్తమునఁ దలఁచి। తారకాన్యనుసృత తారాధిపుని మాడ్కి ఋత్తు
తులతోఁ గూడి యచ్యుతవిభూతి । హంసవాహనుఁడగుచు నింద్రాదులెల్లఁ। గదసి సేవింప బ్రహ్మలోకమునమండి। సమ్మతీం
ద్రులు దన్నుఁ బ్రశంస సేయఁగ నల్లనల్లన యమహీధి నరుగుదెంచె॥ వ॥ మరియు నవ్యోమమార్గములయందు సిద్ధసాధ్యగంధర్వ

చారణ గరుడ కింపురుషులు స్తోత్రంబులు సేయుచుండ గంధమాదన ద్రోణిం బ్రకాశంబు నొందింపుచుం జనుదెంచిన హం
స్యాసనునకు నారదుండు స్వాయంభువ ప్రియవ్రతులతోఁ గూడి ముకుళితహస్తుండై యెదురు వచ్చి దండవిసంస్తుతులతోడం
బూజించిన విరించి సంతసించి ప్రియవ్రతునిం జూచి యిట్లనియె ॥ క॥ హరి నాముఖమున నీకును గర మొసఁగి పంపఁగఁ బనిచెం
గాఁపురమున దెసుగ నిరహృతి సమంతయు శ్రీహరి వాక్యముగా నెఱింగి యవనీనాథా ॥ గీ॥ కోరి వేఁడక యేను నాతుమండ ననియు నీవు
నందు ఆజిమి దెయీశ్వరాజ్ఞఁ బూని యుమఁగి కెప్పుడు సేయుచున్న నా కమున గాన నతని యాజ్ఞ దప్పనలపి గాదు ॥ వ॥ మరియు
శ్రీహరి యాజ్ఞ జీవుండు దపోవిద్యలను యోగవీర్యజ్ఞానార్థధర్మంబులను దనచేత నొరులచేతను దప్పింపసమర్థుండు గాఁడు
త్పత్తినాశంబులకు శోకమోహభయసుఖదుఃఖంబులకు నీశ్వరాధీనుండై కాని జీవుండు స్వతంత్రుండు గాఁడు శ్రీహరివాగ్రూ
పంబులైన శ్రుతులందు గుణత్రయంబను రజ్జువు సంబంధింపం బద్ధయస్మ జాములము ముక్తా టిచేఁ బశువులును మనుష్యులవ
శంబున చందంబున నీశ్వరాజ్ఞం బ్రవర్తింపుచుండుము నరుండు సుఖదుఃఖానుభవంబులకు నీశ్వరాధీనుండు నేత్రంబులుగ
లవానిచేతఁ దివియఁబడ్డ యంధుండునుం బోలె నీశ్వరుండిచ్చిన సుఖదుఃఖంబుల ననుభవింపుచున్న వారము స్వప్నంబునం గన్న ప
దార్థంబు మేలుకాంచి మిథ్యగా దలంచిన చందంబున మోక్షార్థియైన సుజ్ఞానవంతుండు ప్రారబ్ధసుఖదుఃఖంబు లనుభవింపు
చు దేహారబ్ధకర్మంబులఁ బాయనొల్లఁడు వనవాసియై ననుజితేంద్రియుండు గాకుండెనేని యతఁడు గామాదిసహితుండగుటం
జేసి సంసారబంధంబులు గలుగు గృహస్థాశ్రమంబందు నజితేంద్రియుండై యాత్మజ్ఞానంబు గల పురుషునకు మోక్షంబు సి
ద్ధించు శత్రువుల గెలువ నిచ్ఛయించిన పురుషుండు దుర్గంబాశ్రయించి శత్రువుల గెలిచిన మాడ్కి మోక్షార్థియగు నీవును గృ
హాశ్రయుండవగుచు శ్రీహరిచరణారవిందంబులను దుర్గంబాశ్రయించి యరిషడ్వర్గంబులం జయించి ముక్తసంగుండవై
యీశ్వరకల్పితంబులగు భోగంబుల ననుభవించి ముక్తిం జెందుమనినఁ బ్రియవ్రతుండు త్రిభువనగురుండైన బ్రహ్మవా
క్యంబునకు నవనతమస్తకుండై బహుమానపూర్వకంబునన నంగీకరించె నంత ॥ గీ॥ సరసిజాసనుండు స్వాయంభువుని చేత నధిక
మయిన పూజలంది నారదుండు నా ప్రియవ్రతుండును జూడఁగ జనియెఁ దన పూర్వసదనమునకు ॥ గీ॥ సత్యసంధుఁడ
యిన స్వాయంభువుఁడను మనువు బ్రహ్మచేత మన్ననఁ దగ నంది యంత నారదానుమతంబునఁ దనయునకును రాజ్యమును
నిలిపి ॥ వ॥ ఇట్లు స్వాయంభువ మనువు భూపరిపాలనంబునకుం బ్రియవ్రతునిఁ బట్టంబు గట్టి విషమంబులగు విషయంబులను వి
షసముద్రాశ్రవలన విముక్తుండై వనంబునకుం జనియె నంత ॥ మ॥ ధరణీవల్లభుఁ డా ప్రియవ్రతుఁడు మోదంబందుచుం గాలీ
నీశ్వర వాక్యంబునఁ గర్మతంత్రపరుఁడై సంగంబులం బాపు శ్రీహరిపాదాంబుజ చింతనం దగిలి నిత్యానందముం బొంది
దుర్భర రాగామలఁ బాఱఁదోలి ప్రజలం బాలించె నత్యున్నతిన్ ॥ వ॥ ఇట్లు ప్రియవ్రతుండు రాజ్యంబు సేయుచు విశ్వకర్మ
ప్రజాపతిపుత్రికయగు బర్హిష్మతి యను దానిం బెండ్లి గాఁబడసి యాసతివలన శీలవృత్తగుణరూపవీర్యౌదార్యంబులం దనకు
సమానులయిన యాగ్నీధ్ర ఇధ్మజిహ్వ యజ్ఞబాహు మహావీర హిరణ్యరేత ఘృతపృష్ఠ సవన మేధాతిథి వీతిహోత్ర కవి
యను నామంబులం గల పుత్రదశకంబు నూర్జస్వతి యను నొక్క కన్యకను గాంచె నందుఁ గవియు మహావీర సవనులు మువ్వురు బా
లకులగుచునుండియు నూర్ధ్వరేతస్కులై బ్రహ్మవిద్యానిష్ణాతులై యుపశమశీలురగుచుం బారమహంస్యయోగం బాశ్ర
యించి సర్వజీవనికాయావాసుండును భవభీతజనశరణ్యుండును సర్వాంతర్యామియు భగవంతుండును నగు వాసుదేవుని చరణార
విందావిరతస్మరణాగళిత పరమభక్తియోగానుభావంబున విశోధితాంతఃకరణులగుచు నీశ్వరుతాదాత్మ్యంబుఁ బొందిరం
త ॥ సీ॥ వసుధేశ యా ప్రియవ్రతుఁ డొండు కాంత యందధిపుల మన్వంతరాధిపతుల మరియు నుత్తముఁడు దామసుఁడు రైవ
తుఁడను సుతులను బుట్టించె సుమహితులను। మున్ను జన్మించిన పుత్రులలో మువ్వు రవ్యయపదవి కరిగి రంత। నపుడు ప్రియ
వ్రతుఁ డఖిలశాత్రవకోటిఁ దన బాహుబలము చేత నుజయించి। యతఁడు బర్హిష్మతీ కాంతయందుఁ బ్రీతిఁ గలిగి యౌవనలీలా
వికాస హాస హేలనాదులఁ జిత్తంబు గీలుపఱచి। గతవివేకుండు వోలె భోగములఁ బొందె ॥ వ॥ ఇట్లు ప్రియవ్రతుం డేకాద
శార్బుదపరివత్సరంబులు రాజ్యంబుఁ జేసి యొక్కనాఁడు మేరువు గప్రదక్షిణంబు సేయు సూర్యునకు నపర భాగంబునం బ్ర
వర్తించు నంధకారంబు నివర్తింపంబూని భగవదుపాసనాజనితాతిపురుషప్రభావుండై సవితృరథసదృశ వేగంబు గలిగి తే
జోమయంబును రథంబు సారోహణంబు సేసి రాత్రుల నెల్ల దివంబులుగా నర్తునని సప్తవారంబులు ద్వితీయతపనుండువోలె
నరదంబు వరపుటయు నా రథనేమి మార్గంబులు సప్తసముద్రంబులు నా మధ్యభూసంధులు సప్తద్వీపంబులు నయ్యె నందు ॥ సీ॥

వరసజంబూప్లక్షశాల్మలిద్వీపకుశక్రౌంచశాకపుష్కరములనఁగ । నలరు నాద్వీపంబులందు జంబూద్వీప మొనరంగలక్ష
యోజనములయ్యె । నటయుత్తరోత్తరాయతసంఖ్యఁ దా ద్విగుణితములై యొండొంటికతిశయిల్లు । క్షారేక్షురససురాజ్య
క్షీరదధ్యుదకంబులగలుగు సాగరములేడు । ద్వీపపరిమాణములు గల్గి విస్తరిల్లు । సంధిసంధులఁ బరిఘలచందమునను । గ్రమ
ముదప్పక యొండొంటిఁ గలయుచుండు । సకలజీవులకెల్ల నాశ్చర్యముగను ॥ వ॥ అట్టి ద్వీపంబులందుఁ బరిపాలనంబునకుం బ్రి
యవ్రతుండాత్మభవులు నాత్మసమానశీలురునైన యాగ్నీధ్రేధ్మజిహ్వ యజ్ఞబాహు హిరణ్యరేతో ఘృతపృష్ఠ మేధాతి
థి వీతిహోత్రులనేడ్వురం గని యొక్కొక్క ద్వీపంబునకుం బట్టంబుగట్టి యూర్జస్వతి యను కన్యకను భార్గవునకిచ్చిన భార్గవునకు
నూర్జస్వతియందు దేవయాని యను కన్యారత్నంబు జనించె నట్లు బలపరాక్రమవంతుండయిన ప్రియవ్రతుండు విరక్తుండ
యి యొక్కనాడు నిజగురువగు నారదముని చరణానుసేవానుపతిత రాజ్యాది ప్రపంచసంసర్గంబు దలంచి దుఃఖించి యిట్లనియె ॥
సీ॥ అక్కటా యేనింద్రియములచేఁ గట్టంగఁ బడియుండి యందులఁ బాయలేక । యజ్ఞానరచితంబగు విషయములను నంధకూ
పంబులనణఁగియుండి । తరుణుల కేలివినోదమృగంబునై యుండినది యెల్ల నే నెల్లననుచు రోసి । హరికృప చేనప్పుడందిన యా
త్మవిద్యను గల్గి తన వెంటనరుగుదెంచు । కొడుకులకు నెల్ల రాజ్యము గుదురుపరచి । తనదు పత్నులదిగనాడి ధనము విడిచి । హరివి
హారంబు చిత్తంబునందు నిలిపి । పరగ నల్లన నారదపదవి కరిగె ॥ వ॥ ఇట్లు తన రథమార్గంబులు సప్తద్వీపసాగరంబులుగాఁ జేసి
సూర్యునకుఁ బ్రతిసూర్యుండయి సరిద్గిరివనాదుల చేత భూతనిర్వృతికొఱకుఁ బ్రతిద్వీపంబులందు నవధులఁ గల్పించి ద్వీపవర్ష
నిర్ణయంబులఁ బుట్టించి పాతాళభూస్స్వర్గాదిజాతంబులగు సుఖంబులు నరకసమానంబులుగాఁ దలంచి విరక్తిం బొంది నిరంతర
భగవద్ధ్యానవిమలీకృతాశయుండగుచు హరిభక్తప్రియుండైన ప్రియవ్రతుని చరిత్రంబు లీశ్వరునకుం దక్క నన్యులకె
ఱుంగఁదరంబుగాదతని మహిమలు నేమనుంగొనియాడుదు మఱియును శుకుండిట్లనియె ॥ క॥ హరిసేవనా ప్రియవ్రతుఁ ।
డరయఁగఁ గైవల్యపదవినందుట యరుదే । ధరఁ జండాలుండయినను । హరినామస్మరణఁ జెందు నవ్యయపదమున్ ॥ అని పలికి
శుకుండు మఱియు నిట్లనియె ॥ మ॥ జనకుండిట్లు విరక్తుఁడయిన నుదగ్రాజ్ఞం జేసి యాగ్నీధ్రుఁ డేపున ధర్మప్రతిపాలనుఁడగుచు
జంబూద్వీపమేలెం దగఁ దనసత్పుత్రులమాడ్కి నెల్లప్రజలం దాత్పర్యచిత్తంబునన్ । ఘనతం బ్రోచె ననేకకాలములు ప్ర
ఖ్యాతంబుగా భూవరా ॥ వ॥ ఇట్లాగ్నీధ్రుండు రాజ్యంబు సేయుచు నొక్కనాడు పుత్రకాముండై మందరాద్రిసమీపంబు
ననఖిలోపచారంబుల నేకాగ్రచిత్తుండై యర్చించినం గమలసంభవుండు సంతసిల్లి తనసమ్ముఖంబున సంగీతంబు సేయు పూ
ర్వచిత్తియనునప్సరాంగనం బంపుటయు నా యప్సరాంగన చనుదెంచి రమణీయవివిధవిటపివిటపసమాశ్లిష్ట సమీపసువ
ర్ణలతికారూఢస్థలవిహంగమమిథునోచ్చార్యమాణషడ్జాదిస్వరంబులచే బోధ్యమానసలిలకుక్కుటకారండవబకకలహం
సాదివిచిత్రకూజితసంకులంబులైన నిర్మలోదకకమలాకరంబులుం గలతదాశ్రమోపవనంబునందు విహరింపుచు విలా
సవిభ్రమగతివిశేషంబులం జలనంబునొందు సువర్ణచరణాభరణస్వనంబ న్నరదేవకుమారుండాలించి యోగసమాధిం జేసి
ముకుళితనేత్రుండై యుండియల్లనఁ గనువిచ్చి చూచి తనసమీపంబునన్ మధుకరాంగనయుంబోలె పుష్పాఘ్రాణంబు సేయుచు
దేవమానవులకు మనోనయనాహ్లాదంబు పుట్టింపుచున్న గతివిహారవినయావలోకనసుస్వరావయవంబుల మన్మథశరపరం
పరల నొందింపుచు ముఖకమలవిగళితామృతసమానహాసభాషణామోదమదాంధంబులైన మధుకరమిథునంబుల వంచించి
శీఘ్రగమనంబునం జలించు కుచకచమేఖలలుగల దేవిం గనుంగొని చిత్తచలనంబునొంది మన్మథపరవశుండై జడుని చందంబు
ననిట్లనియె ॥ క॥ సతి నీ వెవ్వతెవీ పర్వతమున కేమైన గోరి వచ్చిన వనదేవతవో శారదవో రతి । పతిపంపిన మాయవో తప
స్సారమవో ॥ ఉ॥ అంగజుఁ డెక్కుడించిన శరాసనముల్ ధరియించి యంతసా । యంగజు వేటమానవమృగావళిఁ జూచుచు
నున్నదానవో । రంగగు నీ నిజాకృతి తెరంగెఱుఁగంగ నిజంబుఁ బల్కవా । యంగన నిన్నుఁ గన్గొనిన యంతన సందడి వెట్టనంగు
డుక్ ॥ క॥ సోలుపగుచున్న విలాసం । బులనంగజు బాణములను బోలెడి నీ చం । చలసత్కటాక్షవీక్షణ । ముల నెవ్వని నింతి చిత్త
మునుఁ గలచెదవే ॥ చ॥ చెదరఁగ వేదముల్ చదువు శిష్యులపైఁ దగఁ బుష్పవృష్టి సాం । ద్రముననంతలోఁ గురియు మాడ్కి నిమ
న్మథసామగానముల్ । చదివెదు శిష్యులో యనఁగ షట్పదపఙ్క్తులు చేరి మ్రోయఁగాఁ । బనఁ పడి మీఁద రాలు కచభారము వం
ధులఁ జారుక్రొవ్విరుల్ ॥ క॥ అందియల వెలయు రత్నము । లందంబుగ లలితపదములక్ సుభగములయి । యందందను మ్రో
యుచు సునా । డెందంబునఁ దగిలి సందడింపుచునున్నక్ ॥ క॥ పాయక కదంబపుష్ప । చ్ఛాయం గల వస్త్రకాంతి చల్లెసకంటే ।

...యొడనితంబరోమములు। గాయంచు నెడ తెగకతలమిక చెప్ప తుత్తనీవు॥ క॥ నిరతము నీతను మధ్యము। గగనమురమ గనరసిచూ
డఁగానంబడదీ। కరికుంభంబులఁబోలెడి। గురుకుచముల నెట్లు నిలుపుకొంటివి లతాంగీ॥ క॥ పంకముల గురుకుచముల పైఁ గుం
కుమపంకంబుఁ బూసికొని వాసనలం। గొంకక వెదచల్లెదు నీ। వింకం బగుచున్న దోయి పెంపోసొంపో॥ శా॥ ఏ లోకంబున నుండి
వచ్చితివి నీవిచ్చోటికిన్ మున్నె నే। నే లోకంబునఁ జెప్పగా నెఱుఁగ నో నీ సుందరాకారము। నీ లావణ్యము నీవినోదములు నీ శై
ల్యోత్పన్నే కామినీ। భూలోకంబున కెట్లు వచ్చితివి నా పుణ్యంబు గణ్యంబుగన్॥ క॥ పాపావలోకనంబుల। భాసిల్లెడు నీ ముఖం
బు వలుమరు నిపుడే। యాసలు పుట్టింపఁగ నే। నా సగొనెద నిన్నుఁ జూచి యంబుజనేత్రా॥ గీ॥ కందు లేని యిందుకళ మించి నె
మ్మోము। గాంతియుక్తమగుచుఁ గానుపించె। గాన విష్ణుకళయుఁ గాబోలు వని నామ। నంబునందుఁ దోచు నళిననేత్రా॥ మ॥
పటుశాటంకరథాంగయుగ్మమున కుంభల్లూరు భీర్లిల్లుచున్। నటనం బందెడు గండుమీనములతో నా పన్నగీలాలకో। త్కట
భృంగావళితో ద్విజావళిలసత్కాంతిన్ విడంబించు నా। రటకాసార ముఖోర్వి నెమ్మొగము దా గంజిల్లునత్యున్నతిన్॥ చ॥ కరు
వలిఁ బాయు వస్త్రము నొకట్టనెఱుంగవు మాడ్కిఁ దిక్కులం। బరచు మఁజావరీకముల భాతిఁ జెలంగెడు గంధరంబునం। బొర
లెడు ముక్తకేశభరముం దలఁపుం గదలంప విప్పడి। ట్లగుమగరత్నకంకమకి హారము సల్పెదు సంభ్రమంబునన్॥ వ॥ మఱి
యు నిట్లు సుతపోధనులగు వారల తపంబుల నీ రూపంబున నపహ్నవింపం దాఁ నపు నీ చక్కదనం బే మిత తపంబున సంపాదించితివి
నాతోడం గూడి తపంబు సేయుము సంసారంబు వృద్ధిఁ బొందం జేయుము పద్మాసనుండు నాకుం బ్రత్యక్షంబై నిన్ను నిచ్చిన వాఁ
డు గావున నిన్ను విడువంజాల ననవిసఖీజనంబు ననుమా వాక్యంబులకు నన కూరించు మరుగాక నీ పుచను చోటికి నను దోడ్కో
ని చను మని స్త్రీలకు ననుకూలంబు గాఁ బలుక నేర్చిన యాగ్నీధ్రుం డను పెక్కు భంగులం బలికిన నా పూర్వచిత్తియు నతని యా
నునయ వాక్యంబులకు సమ్మతించి వీరశ్రేష్ఠుండగు నా రాజవర్యుని బుద్ధి రూప శీలౌదార్య విద్యా వయః శ్రీలచే బరాధీనచిత్త
యగుచు జంబూద్వీపాధిపతియగు నా రాజశ్రేష్ఠునితోడం గూడి శతసహస్రసంవత్సరంబులు భూస్వర్గభోగంబుల ననుభవిం
చె నంత నాగ్నీధ్రుండా పూర్వచిత్తివలన నాభికింపురుష హరివర్ష ఇలావృత రమ్యక హిరణ్మయ కురు భద్రాశ్వ కేతుమాల
సంజ్ఞలుంగల కుమారులఁ బ్రతివత్సరంబు నొక్కొక్కని గ నొమ్మండ్రం గాంచె నంత నా పూర్వచిత్తియు నాయర్భకుల గృహంబు
న విడిచి యాగ్నీధ్రుం బాసి బ్రహ్మలోకంబునకుం జనిన నా యాగ్నీధ్రపుత్రులు మాతృసామర్థ్యంబునం జేసి స్వభావంబు
న నే శరీరబలయుక్తులగుచుఁ దండ్రిచేత ననుజ్ఞాతులై తమ నామంబులం బ్రసిద్ధంబులయిన జంబూద్వీపాది వర్షంబులఁ బా
లింపుచుండి రంత నాగ్నీధ్రుండు నా పూర్వచిత్తివలనం గామోపభోగంబులందు తృప్తిం బొందక పూర్వచిత్తిం దలంపుచు వే
దోక్తంబులగు కర్మంబులఁ జేసి తత్సలోకంబగు బ్రహ్మలోకంబునకుం జనియె నిట్లు తండ్రి పరలోకంబునకుం జనిన నాభి ప్ర
ముఖులగు నాగ్నీధ్రకుమారులు తొమ్మండ్రును మేరుదేవియుఁ బ్రతిరూపయు నుగ్రదంష్ట్రయు లతయు రమ్యయు శ్యామ
యు నారియు భద్రయు దేవియు నను నామంబులం గల మేరుపుత్రికలగు తొమ్మండ్రు కన్యకల వివాహంబైరంత ....

శ్రీ భగవంతుండగు నారాయణుండు ఋషభావతారమెత్తుట.

గీ॥ నరవరేణ్యుఁడయిన నాభి సంతానార్థి। యంగనయును దాను యజ్ఞపురుషుఁ। డయిన వాసుదేవు నగుభక్తి శ్రద్ధలను జెలం
గి పూజ లొనరఁజేసె॥ వ॥ మఱియుం బ్రవర్గ్య సంజ్ఞికంబులగు కర్మంబులు శ్రద్ధా విశుద్ధ ద్రవ్య దేశ కాల మంత్ర ఋత్విగ్దక్షి
ణా విధాన యోగంబులం బరమేశ్వరుని మెప్పించిన నెవ్వరికిం బ్రసన్నుండు గాని పుండరీకాక్షుండు భక్తవత్సలుండై సుకు
చిరావయవంబులుం గలిగి యజనశీలంబయిన యానిహృదయంబునందుఁ బాయని రూపంబు గలిగిన నొనయ నానందక
రావయవంబులుం గల తన స్వరూపంబుఁ జూపం దలంచి॥ సీ॥ అంత నావిష్కృతకాంత చతుర్భుజంబులును పీతాంబరంబును
వెలుంగ। శ్రీవత్సకౌస్తుభ శ్రీరమా చిహ్నంబు లురమునం దరమ్యమై యొరపు పడగ। శంఖచక్రగదాంబుజాత ఖడ్గాది దివ్యా
యుధంబులు చేతులందు మెఱయ। నతులిత నవరత్న హాటకాంకిత నూత్న ఘనకిరీటమ్యుతుల్ గడలుకొనఁగ। కర్ణకుండల కటి
సూత్ర కనకరత్న హార కేయూర వర నూపురాది భూష। ణముల భూషితుఁడయి సశ్రీ నాయకుండు। దంపతుల కప్పుడెదుర
బ్రత్యక్షమయ్యె॥ గీ॥ ఇట్లు ప్రత్యక్షమగు పరమేశ్వరునకుఁ। జెన్ని ధానంబు గనుగొన్న పేదమాడ్కి। హర్షమున బుత్విగా
దిజనంబు లతిశాస్యులగుచు నభినుతిఁ జేసి రిట్లను చు నపుడు॥ క॥ పరిపూర్ణుఁడవై యుండియు। మఱువక మాపూజ లెల్లమన్నింతు
వు నీ చరణారవింద సేవయుఁ గరఁ బెద్దలు చెప్పినటులఁ దగఁ జేసెద మా॥ క॥ ఏమాత్రము సేయు సంస్తుతి। నీ మహిమము నెఱింగి కొ

మునిరవము చెప్పన్ । దానిమదియుపదేశించిరో । యనఁగ మునుల్ బ్రస్తుతింతుమయ్య మహాత్మా ॥ వ॥ మఱియు నీవు సంసారాస
క్తమతిగలిగిన వారికి వసుంధరాధీశ్వరుండవు ప్రకృతిపురుషవ్యతిరిక్తుండవు పరమపురుషుండవు నైన నిన్ను బొంద నప్రపం
చాంతర్గతంబులయిన నామరూపంబులు గల యస్మదాదుల చేత నిరూపింప నశక్యంబగు సర్వజీవులం జెందిన దురితసంఘంబు
ల నిరసించు స్వభావంబులు గల నీ యుత్తమగుణంబులయందు నేకదేశంబు గాని సర్వగుణనిరూపణంబుఁ జేయ నశక్యంబు గావున నేర
మునీభక్తులు మిక్కిలి భక్తిం జేసి స్తుతియించు గద్గదాక్షరములను సలిలశుద్ధపల్లవతులసీదళకూర్వాంకురములను సంపాదించి
న పూజలు సంతసిల్లెడి నీకు బహువిధద్రవ్యసంపాదనంబు గలిగి విభవయుక్తంబులయిన యశ్వమేధాదులు నప్పిత్కరంబు
లు గా నేరవు స్వభావంబున సర్వకాలంబునందును సాక్షాత్కరించి యతిశయంబయి వర్తింపుచు నశేషపురుషార్థస్వరూప
మవు పరమానందరూపమవు నైనవాఁడవుటఁ జేసి యజ్ఞాదులయందు నీకు దృష్టిలే దయ్యును నస్మదాదులకు లౌకికులకు నుపకరించు
కతంబున యజ్ఞాదులు నెరవేర్తువు నని మరియు నిట్లనిరి ॥ క॥ బాలిశులమగు మము మిక్కిలి । మేలెఱుఁగని మమ్ము నీవు మించిన దయ
తో । బాలించి ముక్తి చెప్పవె । చాలఁగ నిహపరములందు సకలసుఖంబుల్ ॥ గీ॥ ఇపుడు మే మీకు నిష్టంబులగు పూజ లాచరింప
దున్న నైన నతికి నయి నీ కృపాకటాక్షవీక్షణములఁ । జిక్కఁ జూడవే కర్ణప్రసన్నుఁడగుచు ॥ క॥ వరమీయఁ గలవు మమ్ముం ।
గరుణించితి కాక నిన్నుఁ గనుఁగొన మటకు నై । యరసనుతింపఁ మాకుం । వరమగు నీ వరద నీరదశ్యామాంగా ॥ వ॥ మఱియు నిస్సం
గులై నిశితజ్ఞానంబునం జేసి దోషరహితులై భవత్స్వభావులు నాత్మారాములు నగు మునులకు స్తుతియింప దగిన గుణంబు
లుగల వాఁడవగుచు నుండియుఁ బ్రసన్నుఁడవు ప్రస్ఖలనక్షుతపతనజృంభణాదుల గవస్థలంకు వివశులు నగు మాకు జ్వరమరణా
దిదుర్దశలందును గల్మషనాశకరంబులయిన భవదీయ నామంబులు మా వచనగోచరంబులగుం గాక మఱియు నీ రాజర్షి కోడ్క వ
మానుండయి నీకు మారుని గోరి కామంబులు స్వర్గాపవర్గంబుల నీ నొసఁగ నిను నుంబూజించి ధనకాముండయినవాఁడు ధనవం
తుని సింజేరి తుషమాత్రంబడిగిన చందంబున మోక్షనాథుఁడవైన నీవలన సంతానంబు గోరుచున్నవాఁడు జయింప రాని నీ మా
య చేత నెవ్వండు మోహంబు నొంది విషయాసక్తుండు గాకయుండు నర్థకాముల ము మందాంధులము నగు మేము నిన్ను నా
హ్వానంబుఁ జేసిన యపరాధంబు సర్వాత్మకుండవగుటం జేసి సామ్యంబు చేసి క్షమింపఁ దగుదువు సమ్ముం దయఁ జూడు మని ప్ర
ణమిల్లిన సర్వేశ్వరుండు వర్షాధిపతియగు నాభి చే ఋత్విక్కుల చేతను వందితుం డై దయాళుండై యిట్లనియె ॥ క॥ ము
నులార వేద వాక్యములను బ్రస్తుతిఁ జేసి సర్వలక్షణములనా । కేనయి సుపుత్రు నిమ్మని । వినఁ బలికితి రెపుడు ముని కులవేదుల
తోడన్ ॥ క॥ నాకా నిలోకములలో । నాకున్ సరివచ్చునట్టి నందను గానన్ । లోకంప లేరు గావున నాకుం సరి నేన కాన నమున
నెఱుఁగుఁడీ ॥ వ॥ అదియునుం గాక భూసురోత్తములు నా ముఖంబగుటం జేసి విప్ర వాక్యంబు దప్పఁ బరామనాభిపత్నియగు
మేరుదేవి యందు నే నే పుత్రుండనై జనియించెద నని పలికి పరమేశ్వరుండంతర్హితుం డాయె ; ధర్మపత్నియగు మేరుదేవి చూచుచుండ నా య
జ్ఞంబున నంతర్ధానంబు నొందె నా నాభి మిచ్చ యుం బ్రసిద్ధంబు గాఁ నృషులు జ్ఞానులు సన్యాసులు ఊర్ధ్వరేతస్కులును నగు నైష్ఠికులకు
యోగధర్మంబుల నెఱిగింపఁ దలంచి పుండరీకాక్షుండు నాభిపత్నియగు మేరుదేవిగర్భాగారంబునం బ్రవేశించె నంత ॥
గీ॥ మేరుదేవియందు మేరుధీరుఁడవ్వ । వారిసమస్తలక్షణాన్వితుండు । శమదమాదిగుణవిశారదుండయి పుట్టె సకలజనుల కు
ల్లసంతసముగ ॥ గీ॥ ధవళకాంతియుక్తిఁ దనరు దేహంబును । మహితబలపరాక్రమంబు వీర్య । మును దలంచి మాదిజనకుండు ఋష
భుఁడను నుని ఋషభుఁడను పేరు సొంపుతోడ ॥ క॥ ధరణీసురులును మంత్రులు । పరివారము హితులు ప్రజలు బాంధవులును । స్థి
రమతి నా బాలకుని । గరము నరాగమున రాజుగాఁ జూడిరి లర్ర ॥ క॥ పురుహూతుండట నిమ్మహిమలు । సరగున వినిచిత్తమున
కసహ్యముగా మించ । వరించియు ఋషభుఁడే రెండి । ధరణిం నావృష్టిమిడల దట్టము సేసెన్ ॥ గీ॥ అది యెఱింగి ఋషభుఁడంతట
తానవమా । యాబలంబున కతవనఖిలరాజ్య । సుక్షమంగా నీయఁజేసెనత్యంత సంపూర్ణ । వృష్టిదిన దినంబు వృద్ధిఁ బొంద ॥ వ॥ ఇట్లు
ఋషభుండు పురందరునకు సెయుకౌర్ష్యంబున నవర్షియ జనాభంబ మత్రమండలంబు సుభిక్షంబుగాఁ జేసి నాభియుం దన
కోరిన చందంబున నంబుత్రుం జజయించి వృద్ధిఁ బొందుటకు సంతసిల్లి తన చేత నంగీకరింపఁబడు నరలోకధర్మంబు గల పుండరీ
కాక్షుని మాయావిలసితంబును జేసి బాలక నాతండ్రి యని మోహంబున నుపలాలించుచు బ్రజానురాగంబున సర్వసమ్మ
తుండయిన పుత్రుని సమయసేతురక్షణంబున కుఁబూజ్యంబైన రాజ్యంబునందభిషిక్తుం జేసి భూసురులకుఁ బ్రధానవర్గంబు
నకు నప్పగించి మేరుదేవిం గూడి నరనారాయణస్థానంబైన బదరికాశ్రమంబునకుం జనియచ్చట మహాయోగసమాధిచే నర

స్తా గాయనాఖ్యుండు పురుషోత్తముండును అగు వాసుదేవు నారాధించి క్షీణదేహుండయి యాస్నాభిహారి తాదాత్మ్యంబు నొం
దెనంత॥ చ॥ సరసత నేనృపాలకుని జన్మమునందును భూసురోత్తముల్। సరసిజనాభునిం దగఁ బ్రసన్నతఁ బెట్టిన నంత మెచ్చి
యీ। శ్వరుఁ డతఁ డనంతగర్భమున వచ్చి ధరాభవుఁడై జనించెనా। నరపతి నాభికిం సరియనందగు నే నరనాథయన్యులన్॥ సీ॥
భూవరుఁడగు ఋషభుఁడు దనరాజ్యంబు గర్మభూమిగ నాత్మఁ గాంచి జనులఁ। గంటఁ గనుచు బ్రియంబగునట్లు గర్మతంత్రంబెల్లఁ
దెలుపంగఁ దలఁచి కర్మములు సేయుటకు గురువులయొద్ద వేదంబు చదివి వారలయనుజ్ఞను వహించి। శతమన్యుఁ డిచ్చిన సకల జ
యంతికన్య బరిణయంబై యట్టి పడఁతివలన భరతుఁడాదిగ సుతుల నూర్వురను గాంచె। నట్టి భరతుని పేరఁ దరాతలంబు। పు
రవరాశ్రితగిరితరుపూర్ణ మగుచు। నమరి భారతవర్ష నామమున మించె॥ వ॥ అమ్మహాభారతవర్షంబునందు తమతమ పేరం
గల భూములకుం గుశావర్త ఇలావర్త బ్రహ్మావర్త ఆర్యావర్త మలయ కేతుభద్ర సేన ఇంద్రస్పృక్ విదర్భ కీకటులను తొమ్మం
డ్రు కుమారులను నవపుత్రులకుఁ బ్రధానులను గాఁ జేసెనంతఁ గవి హరి అంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయన ఆవిర్హోత్ర ద్రమిళ
చమస కరభాజనులను వారు తొమ్మండ్రును భాగవతధర్మప్రకాశకులైరి భగవన్మహిమోపబృంహితంబులగు వారల చరి
త్రంబులు ముందర నెఱింగించెదఁ దక్కిన యెనబదిదరుకుమారులును పిత్రాదేశకరులును అతివినీతులు మహాశ్రోత్రియులు
యజ్ఞశీలురు గర్మనిష్ఠులునైన బ్రాహ్మణోత్తములైరి ఋషభుండు స్వతంత్రుండయి సంసారధర్మంబులం బొరయక కేవ
లానందానుభవుండయి ఈశ్వరుండయి యుండియుఁ బ్రాకృతుండునుం బోలె కాలానుగతంబులగు ధర్మంబుల నాచరింపు
చు ధర్మప్రవర్తకులకు సముండును ఉపశాంతుండును మైత్రుండు కారుణికుండునై ధర్మార్థయశః ప్రజానందామృతావరోధంబు
చేఁ గృహస్థాశ్రమంబుల బ్రజల నియమింపుచుఁ గొంత గాలంబు నీతిమార్గంబు దప్పక ప్రజాపాలనంబు సేయుచు వేదరహ
స్యంబులగు సకలధర్మంబులు స్వవిదితంబు లయినను బ్రాహ్మణోపదేశపూర్వకంబున ద్రవ్య దేశ కాల వయశ్శ్రద్ధర్త్వి
గ్విధోద్దేశోపచితంబులగు నేకక్రతువులను శతవారంబులు యథావిధిగఁ జేసి సుఖంబుండెనంత॥ ....

ఋషభుండు పుత్రులకు నీతి నుపదేశించుట.

క॥ జనవర ఋషభుని రాజ్యంబున నైహికఫలము గోరు పురుషుఁ డొకనిం। గనుగొన నెఱుంగ మెన్నఁడు। నిన తేజుం డతని మ
హిమ లేమని చెప్పన్॥ సీ॥ ఆ ఋషభుండు రాజ్యంబు సేయుచు నుండి యంతట నొక్కనాఁ డాత్మయందుఁ। దలపోసి భూలోక
ఫలము పేక్షింపక మోహంబుడిగ నాడి పుత్రులకును। దన రాజ్యమెల్లనప్పనఁ జేసి వెను వెంటఁ గొడుకులు మంత్రులుఁ గొలిచి
రాఁగ। నల్లనయరిగి బ్రహ్మావర్తదేశంబులందు మలనపుణ్యమహాత్ములయిన। యట్టి మునిజన సమ్ముఖంబందుఁ జేరి। తనదు పుత్రుల
నందఱ డాయఁబిలిచి। పరమపుణ్యుండు ఋషభుండు భక్తితోడ। హర్షమందుచు నప్పుడిట్లనుచుఁ బలికె॥ గీ॥ తనయులార వినుఁ
డు ధరలోనఁ బుట్టిన। పురుషులకు నుశునకములకు లేని కష్టములను దెచ్చుగాన గామంబుల। వలను బుద్ధి సేయవలదు మీరు॥
చ॥ నరులకు నేతపంబు వననంత సుఖంబుల బొందనౌను శ్రీ। కరమతి నాతపంబు దగఁ గైకొని చేసిన బ్రహ్మసౌఖ్యముం। బిరము
గగల్గు వృద్ధులను దీనులఁ బ్రోవుఁడు మత్సవర్తనన్। జగుగఁ జనుండు కాముకుల సంగతిఁ బోకుఁడు మీఁద మేలగున్॥ వ॥ మరి
యు నంగనాసక్తులగు కాముకుల సంగంబు నిరయరూపంబైన సంసారంబగు మహత్సంగంబు మోక్షద్వారంబగు నట్టి మహా
త్ము లెవ్వరనిన శత్రుమిత్రవివేకంబు లేక సమచిత్తులు శాంతులు క్రోధరహితులు సకలభూతదయాపరులు సాధులునగు వా
రలు మహాత్ములనందగుదురట్టి మహాత్ములు నాయందలి స్నేహంబె ప్రయోజనంబు గల్గియుండుటం జేసి విషయవార్తాప్ర
వృత్తులగు కుజనులందుఁ దమ దేహగృహమిత్ర దారాత్మజాదులందుఁ బ్రీతి లేకయుండుదురు విషయాసక్తుండైన వాఁడు వ్య
ర్థకర్మంబులం జేయు నట్టి మప్రకృతకర్మంబులం జేయువాఁ డెప్పుడును బాపకర్ముండగుచుం గ్లేశంబగు దేహంబు నొందు
చుండుం గావున నం బాపమూలంబులయిన కామంబులు గోరకుఁడీ జ్ఞానంబెంత గాలంబు లేక యుండు నంత కాలం బాత్మత
త్వంబెఱుంగఁ డాత్మతత్వంబెఱుంగ కుండుటం జేసి దేహికి దుఃఖంబధికంబయియుండు లింగదేహంబెంత తడవుండు నంత తడ
వు మనంబు గర్మవశంబయి జ్ఞానవంతంబు గాక యవిద్యం బొయి మనుశరీరంబు గర్మమూలంబగుట వలనఁ గర్మంబులు జేయఁ
జనము వాసుదేవుండగు నాయందుఁ బ్రీతి యెంత తడవు లేక యుండు నంత తడవు దేహధర్మంబులు బాధించు విద్వాంసుండైన
ను దేహేంద్రియాదులయందుఁ బ్రీతిఁ జేసి నమిథునీభావసుఖప్రధానంబగు గృహస్థాశ్రమంబు నంగీకరించి స్వరూపస్మృ
తిశూన్యుండై మూఢుండగుచు నందు సంసారతాపంబులఁ బొందుచుండు స్త్రీతోడం గూడియేకీభావంబు నొందుట వా

రలకు హృదయగ్రంథియై యుండు నంతట జనులకు గృహక్షేత్రసుతాప్తవిత్తంబులందు నేను నాయది యనియెడి మోహంబు గలుగు నట్టి స్త్రీపురుషమిథునీభావంబు చేసి సంతానంబు గలుగు నా సంతానకారణంబున గృహక్షేత్రవిత్తాదుల సంపాదింప బూనుచుండు నంత మోహంబు శిథిలంబగుటం జేసి మోక్షమార్గంబు దవ్వగు నిట్లు సంసారంబునం దుండియు మనంబున నెప్పుడు ముక్తిచింతనంబు సేయునప్పుడు సంసారంబును బాయు మోక్షోపాయంబులు పరమగురుండనైన నాయందు భక్తి సేయుట విగతతృష్ణయు ద్వంద్వతితిక్షయు సర్వలోకంబులందుల జంతువ్యసనావగతియు నీశ్వరవిషయకజ్ఞానాపేక్షయు దపంబు నిగతేచ్ఛయు మత్కృతకర్మంబులు మత్కథలు వినుటయు నన్నె దైవంబుగా నెఱుంగుటయు నస్మద్గుణకీర్తనంబు నిర్వైర సామ్యోపశమంబులు దేహగేహంబులందు నాత్మబుద్ధి జిహాసయు నధ్యాత్మయోగంబు నేకాంతసేవయు బ్రాణేంద్రియాత్మల గెలుచుటయుం గర్తవ్యాపరిత్యాగంబును శ్రద్ధయు బ్రహ్మచర్యంబుం గర్తవ్యకృత్యంబులందు నప్రమత్తుండగుటయు వాఙ్నియమనంబు సర్వంబు నన్నకాఁ దలంచుటయు జ్ఞానంబు విజ్ఞానవిజృంభితంబయిన యోగంబు ధృత్యుద్యమంబు సాత్త్వికంబు నాదిగా గల తెఱంగుల చేత లింగదేహంబు జయించి దేహి కుశలుండగుచు నుండవలయు. గీ॥ అరయ గర్మరూపమగు నవిద్యాజన్యమైన హృదయబంధనాదిలతల । నప్రమత్తయోగమను మహాసురియ చేఁ । దెంపవలయు నంతఁ దెంపుతోడ. గీ॥ ఒనర నిట్లు యోగయుక్తుండు గురుండయిన । భూపుఁడైన శిష్యపుత్త్రవరుల । యోగమతులఁ జేయ నొప్పుగా వలయును । గర్మపరులఁ జేయఁ గాదు కామ. సీ॥ జను లెల్ల నర్థవాంఛలఁ జేసి యత్యంతమూఢులయ్యైహికంబులు మనంబు । లందులఁ గోరుచు నల్పసౌఖ్యములకు నన్యోన్యవైరంబు లందిదుఃఖ । ములఁ బొందుదురు గాన నలయక గురుఁడయిన వాఁడు మాయామోహవశుఁడనెంతె । జడుఁడునై నట్టి యాజంతువునందు దయగల్గి మిక్కిలి ధర్మబుద్ధిఁ । గన్నులున్న వాఁడు గానని వానికిఁ । దెరువుఁ జూపినట్లు దెలియఁబల్కి । యతులవిదితమయిన యా మోక్షమార్గంబుఁ జూపవలయు రమణతోడ. వ॥ మఱియు పితృగురుజననీబంధుపతిదైవంబులలో నెవ్వఁడైన నను సంసారరూపమృత్యురహితంబైన మోక్షమార్గంబుఁ జూపకుండె నేని వారెవ్వరును హితులుగా నేరరు నా శరీరంబు దుర్విభావ్యంబు నా మనంబు సత్త్వయుక్తంబు ధర్మసమేతంబు పాపరహితంబు నగుటం జేసి పెద్దలు నన్ను ఋషభుండండ్రు గావున శుద్ధసత్త్వమయంబైన నా శరీరంబునం బుట్టిన మీరలందఱును సోదరుండు మహాత్ముండును నగ్రజుండునైన భరతు నన్నకాఁ జూచి యక్లిష్టబుద్ధిచే భజింపుఁడు ఇది యనాకు శుశ్రూషణంబు ప్రజాపాలనంబు సేయుట యు మీకును పరమధర్మంబని మఱియు నిట్లనియె. సీ॥ భూతజాలములందు భూజముల్ వర్యముల్ భూరుహంబులకంటె భోగికులము । భోగిసంతతికన్న బోధనిష్ఠులు బోధమాన్యులకన్నను మనుజవరులు । వీరికన్నను సిద్ధవిబుధగంధర్వులు వారికన్న నసురుల్ వారికన్న । నింద్రాదిదేవత లిందఱికన్న దక్షాదిసమ్మునుల్ దలప నెక్కు । డందుకన్నను భర్గుఁ డాయ భవుకన్నఁ గమలభవుఁ డెక్కుడాతనికంటె విష్ణుఁ । డధికుఁ డాతఁడు విప్రుల నాదరించుఁ । గాన విప్రుఁడు దైవంబు మానవులకు. క॥ భూసురులకు సరి దైవం । బీసచరాచరమునందు నెఱుఁగను నాకుం । భూసురులు గుడుచునప్పటి । యాసంతోషంబునొం దదగ్నులయందుఁ. సీ॥ మంగళంబయిన బ్రహ్మస్వరూపంబును వేదరూపంబు ననాదిరూప । మగుచున్న నాదు దేహము బ్రాహ్మణోత్తముల్ ధరియింతు రెప్పుడు తత్త్వబుద్ధి । శమదమానుగ్రహసత్యతపస్తితిక్షలు గల్గు విప్రుండు సన్నుతుండు । గాన మిక్కిలి భక్తి గల్గి యకించనులయ్యు భూసురుల దేహములవలన । నందుచుండును నాదు దేహంబు గాఁగ । నెఱిఁగి వరులగు విప్రుల నెల్లభక్తిఁ । బూజ సేయుట యే నన్ను బూజ సేయు । టనుచు వినుపించి మఱియు నిట్లనుచుఁ బలికె. క॥ ఈ తెఱఁగుఁ దెలిసి భూసుర । జాతిం బూజించునట్టి జనుఁడు నుమాయా । తీతుండై శీఘ్రంబుగ । భూతలమున మోక్షమార్గమును బొడఁగాంచున్. వ॥ ఇట్లు సదాచారుల గుకుమారులకు లోకానుశాసనార్థంబు ఆచారంబులుపదేశించి మహాత్ముండు పరమసుహృత్తునగు భగవంతుండు ఋషభాపదేశంబున నకర్మత్యాగంబు జేసి యుపశమశీలురగు మునులకు భక్తిజ్ఞానవైరాగ్యలక్షణంబులు గల పారమహంస్యధర్మంబు పదేశింపం గలవాఁడగుచుఁ బుత్త్రశతంబునందగ్రజుండు పరమభాగవతుండు భగవజ్జనపరాయణుండు నగు భరతుం ధరణీపాలనంబునకుఁ బట్టంబు గట్టి తాను గృహమందె దేహమాత్రావలంబనంబుఁ జేసి దిగంబరుండై యున్మత్తాకారుండగుచుం బ్రకీర్ణకేశుండై యగ్నుల నాత్మారోపణంబుఁ జేసి బ్రహ్మావర్తదేశంబును బాసి జడాంధబధిరమూకపిశాచోన్మాదులవ్రోలె నవధూతవేషంబు నొంది జనులకు మారుపలుకక మౌనవ్రతంబునం బురగ్రామాకర జనపదారామశిబిరవ్రజ ఘోషసార్థగిరివనాశ్రమాదులయందు వెంటం జను దెంచు దుర్జనతర్జనతాడనావమానమేహననిష్ఠీవనపాషాణశకృ

[illegible] ప్రతేజఃపుంజాతిశయాతి మరుత్తులంబరిభూతుండయ్యును [illegible]
ంగై కొనక దేహాభిమానంబునం బొత్తలనంబు నొంటక యోగకాకిత్తై చరియించుచు [illegible] విహారంబులందు కరచరణోర
స్థలంబులు విపులంబులుగు బాహ్వంసకంఠవదనాద్యవయవవిన్యాసంబులుం గలిగి ప్రకృతిసుందరంబగు స్వభావస్నిగ్ధ
హాసయుతవదనముఖారవిందంబై నవనళినదళంబులయోలి శిశిరకనీనికలఁ జెలువొందు [illegible] నయనంబులు గలిగి
ప్పియు నాస్యానాధికంబులగు కపోలకర్ణకంఠనాసాదరీడంబులచేఁ జెలంగుచు [illegible] స్మిత వదనమ్రుకుమంబులం ద్రిప్పి
తనదివ్యశుభగాత్ర విగ్రహంబు చేతఁ బురసుందరుల మనంబుల నతిమోహంబుగ లుగఁ జేయుచు [illegible] ధూళిచేత మలినవిగ్రహ
ఱునై! జడలుగట్టిక డపిశంగవర్ణ! ముకుందుకేశపాశమును వెలిఁగింపుచు [illegible] తిరుగుచుండె॥) క॥ అవధూతవే
షమున నీ! ల్లవనిన్మలినంబులై నయుతయవయవములతోఁ! దవిలి చరింపుచు మును! భువి భూతాక్రాంతుఁడయిన పురుషుని మా
డ్కిన్॥) గీ॥ జనుల కిట్టిరి యోగపంచారత్వమ్ముల్లవి! రుద్ధమనుచు నాత్మ బుద్ధిఁ జూచి! యాజగరంబు మాడ్కి నవని పై నుండెఁ! భగ్న
కర్మమునకు పాలువడుచు॥) వ॥ ఇట్లు భిభత్సరూతంబున వసుంధరం బడియుండి యన్నంబు భుజియింపుచు భక్షింపుచు నీరు
ద్రావుచు మూత్రపురీషంబులు విడుచుచు వవిశరీరంబు వనంటం బొరలుచుండు హరియుఁ దత్పురీష సౌగంధ్యయుక్తంబగు
వాయువు దశదిశలకశ యోజనపర్యంతంబు పరిమళింపం జేయుచుండ గోమృగకాకచర్యలం జరియింపుచు భగవదంశంబు
యునబ్బు ఋషభుండు మహానందంబు ననుభవింపుచుఁ దనయందు సర్వభూతాంతర్యామియగు వాసుదేవుని బ్రత్యక్షంబు
గాఁగనుంగొనుచు సిద్ధిం బొందినవైహాయసమనోజవపరకాయప్రవేశాంతర్ధానపరగ్రహణ శ్రవణాదియోగసిద్ధులు ద
నంతవచ్చినం గైకొనకయుండెనని పలికిన శుకయోగీంద్రునకు బరీక్షిన్నరేంద్రుండిట్లనియె॥) క॥ మునివర యోగజ్ఞానం! బు
నఁ జెరుచంబడ్డకర్మములు గల పెద్దల్! గని యుండెడిదైశ్వర్యంబును బుఋషభుండేటికిఁ గైకొనకయుండెన్॥) అనిన శు
కుండిట్లనియె॥) మ॥ ధరణీవల్లభ నీదు వాక్యములు తథ్యంబింత యుం దప్పదె! ట్లురయన్ వన్యమృగంబు పట్టుబడి తా నావేళ నా
ల్గుదిక్కుల్! భరవంచించిన మాడ్కి నింద్రియములం దాఁడించి చిత్తంబు నీ! శ్వర కామాదులకాసయిచ్చుఁగ నుసంరంభంబుతోఁ
గ్రమ్మఱన్॥) క॥ చిరకాలతపము నైనన! హరియింపఁగ నోపుఁ జిత్తగూని పెద్దలు నీ! వ్యారుజారుండును జారిణి! కరణిని యడ
రించుమనసు గామాదులకున్॥) క॥ కామక్రోధాదులు దా! మామీశ్వరకర్మ బంధములు మరియు మజే! తోమూలములగుట
ను దాల్చీమహిలో మనసు నమ్మరెప్పుడు పెద్దల్॥) సీ॥ అదిగాన నెన్నడు నైశ్వర్యములను జేపట్టఁ జూడడు లోకభవ్యులయిన
వారల చేఁ బ్రవందనంబులు వొందిదెలయంగ నవధూతవేషభాషణంబుల నెత్తిఁ గైకొనఁగ రాని భవత్స్వరూపంబుగలిగి
యారూపమందుఁ బరమయోగధ్యానపరులను నెల్లదేహత్యాగసమయంబునం దలోని! జూపుచుండియు దేహంబు బాపని
చ్ఛయించె నచ్చటదివ్యయోగీంద్రుఁ డామ్యుఁ డతులదివ్యప్రకాశకుఁడమరవరుఁడు! పరమపురుషుండు ఋషభుండు పా
ర్థివేంద్ర॥) వ॥ అంత విముక్తలింగుండు భగవంతుండునగు ఋషభుండు మనంబున ద్వైతాభిమానంబు విసర్జించి కులాలచక్రం
బు కులాలుఁ చే భ్రమియింపబడి విసృష్టంబయినను భ్రమియించు గతిం బ్రాచీనసంస్కారవిశేషంబున నభిమానాభాసంబున
దేహచలనాదికంబులనొప్పియుండియు యోగమాయావాసనచేయుక్తుండయ్యె మరియు నా ఋషభుండొక్కదినంబు
నంగొంకవంకపటకంబులను దక్షిణకర్ణాటకదేశంబులకు యదృచ్ఛఁ జని కుటకాచలోపవనంబున నిజాస్యకృతశిలాకబ
ళుండగుచు మున్నత్తునిచందంబున వికీర్ణకేశుండు దిగంబరుండునై సంచరింప వాయువేగధూతవేణుసంఘర్షణసంజాతంబ
గు నుగ్రదావానలంబు దద్వనంబు దహింపనందు దగ్ధుండయ్యె నంత నతనికృత్యంబులు దక్షిణవాసులగు జనంబులు సెప్పిన
విన్నాఁడు కుండగు తద్రాష్ట్రాధిపతి విని నిజధర్మంబులం బరిత్యజించి స్వదేశస్థులతోడం గూడి దానాయాచారంబులనంగీకరిం
చి యధర్మ బహుళంబగు కలియుగంబున భవితవ్యతచేత మోహితుండై మనుజులకసంగంజసంబగు పాషండమతాభి
ని వేశులం జేసె మరియు నుగలియుగంబునందు మనుజాధములు దేవమాయామోహితులై శాస్త్రోక్తశౌచాచారంబులు విధిపూ
ని జేచ్ఛం జేసి దేవతాహేళనంబులు సేయుచు నస్నానానాచమనాశౌచకేశోల్లుంఛనాదికాపవిత్రవ్రతంబులం జేయుచు న
ధర్మబహుళంబగు కలియుగంబునం జెరుపంబడ్డ బుద్ధిధర్మంబులం గలిగి వేదబ్రాహ్మణయజ్ఞపురుషుల దూషింపుచు లోకంబు
లం దనతమమతంబులకుం దామె సంతసింపుచు నవేదవాదంబులగు స్వేచ్ఛం జేసి ప్రవర్తించి యంధపరంపరచే విశ్వాసంబుఁ జే
సితమంతనన్దతమంబునం బడుచుండు మరి ఋషభుని యవతారంబు రజోవ్యాప్తులగు పురుషులకు మోక్షమార్గంబు

నను జేసి [illegible] తార
ప్రతిపాదకంబులు నతిశుద్ధంబులు నగు నెవ్వని యైశ్వర్యంబులం గీర్తింతురు మఱియు నెవ్వని వంశంబున నతికీర్తిమంతుండగు [illegible]
ప్రభుండు గలిగి [illegible] పురుషుండవతారంబు నొంది కర్మహేతుకంబులుగాని మోక్షధర్మంబులం [illegible]
తికి నెఱిఁగియు నెవ్వం [illegible] సిద్ధుల నసమ్మతంబులుగాఁ జేసె నట్టి మహానుభావుం డగు ఋషభుని చరిత్ర [illegible]
ర్ముల గుణి తర యోగీశ్వరులు మనోరథంబున నయిన నెట్లు పరిపూర్ణు లగుదు రిట్టి సకల వేదలోక దేవ బ్రాహ్మణ గో పూజ్యుం
డగు ఋషభ భగవంతుండు నగు ఋషభుని చరిత్రంబు విని వారల మత్సరితంబులు దోషంబులు [illegible]
లి శ్రద్ధతో నెవ్వండు వినుచు వినిపించు వానికి హరిభక్తి దృఢంబగు నట్టి హరిభక్తి తాత్పర్యంబున నంతేవాసులు [illegible] గుట్టం జేసి
సంప్రాప్తసర్వపురుషార్థులగుచు వివిధ వృజినహేతుకంబగు సంసార తాపంబును బాయ విరతంబు దద్భక్తి [illegible]
స్నానంబు జేసి పరమపురుషార్థంబైన మోక్షంబును జెందుదురని పరీక్షిత్తునకు [illegible]
గీ॥ యాదవులకు మీకు నత్యంత కులగురు। వైన కృష్ణుఁ డెచట వైన గలఁడు। కొలుచు వారికెల్ల సులభుఁడై మోక్షంబు। నిచ్చు
జింత సేయ నేల నీకు॥ సీ॥ నిత్యానుభూత నిజరూపలాభ నివృత్తమైనగు మహాతృష్ణ గలిగి। యతులిత విపుల [illegible]
తమైన లాభంబున మఱుగులంబు లేవి। మతిగల్గి లోకుల నతి వేడ్కఁ గరుణించి యభయ దానంబిచ్చి యందఱికిల। నవ్యయంబై
దివ్యమై మహానందమై యత్యంత సేవ్యమై యతులమైన। తన మూలోకంబు చూపంగఁ దగినయట్టి। మోక్షమార్గంబు నెఱిఁ
గించి ముక్తదేహుఁడగుచుఁ దాదాత్మ్య మొందెఁ బ్రత్యక్షవిష్ణువైన ఋషభుండు జనులకు నద్భుతముగ॥ …… ……

శ్రీ భరతోపాఖ్యానముఁ దెలుపుట.

మఱి భరతుండంతట ధరాతలంబు గడఁకం బాలింపుచుఁ దారుణీశ్వరచంద్రుండగు విశ్వరూపునకు నర్మసంజాతయై యుండి
శర్కర కాంతి విలసిల్లు పంచజని పేరంగల్గు కాంతామణిం గరమర్థిం దరఁ బెండ్లియాడె శుభలగ్నంబున మహావల్లభా॥ వ॥ ఇ
ట్లు వివాహితుండై యా పంచజని వలన నహంకారంబు పంచతన్మాత్రలు జనియించు తెఱంగున సుమతి రాష్ట్రభృత్ సుదర్శ
న ఆవరణ ధూమ్రకేతువుల నేవురఁ బుత్త్రులం బుట్టించె నట మున్న నజనాభంబను పేరంగల వర్షంబు భరతుండు పాలించుక
తనంబున భారతవర్షంబు నాఁ బరగె నంత॥ క॥ భరతుఁడు నిజపితృ లేలిన। కరణిని కర్మముల నెల్లఁ గైకొని ప్రజలన్। హరికృప
నొందుచు నేలెను। ధరణీసురవరులు పొగడ ధరణీనాథా॥ సీ॥ భగవంతుఁడగు జగద్భర్తను నల్పంబులును నధికంబులునయిన పెక్క
ధ్వరములు। దర్శపూర్ణిమల చే దగను జాతుర్మాస్యములనగ్నిహోత్రము వలనఁ గడఁకఁ బశుసోమముల చేతఁ బలుమాఱు
పూజించి వేదోక్తమై యాదిమల కర్మ। ములఁ గల్గు ధర్మంబు పురుషోత్తమార్పణంబుగఁ జేయుచును మఖంబులను మంత్ర।
ములను బలికైన నాదైవములను శ్రీశునవయవంబులుగా నుభూత్పుడను ప్రేమ। నను దినంబును బాయక [illegible]
యఖిల రాజ్యానుసంధాను డగుచునుండె॥ క॥ ఈరీతిఁ గర్మసిద్ధుల। నారయ నత్యంత శుద్ధమగు చిత్తముతో। నా రాచపట్టి భ
రతుఁడు। ధారుణిఁ బాలించె నధిక ధర్మిష్ఠుఁడయి॥ వ॥ మఱియు నా భరతుండు శ్రీవత్స కౌస్తుభ వనమాలాలంకృతుండును సు
దర్శనాద్యాయుధోపలక్షితుండును నిజభక్తజన హృదయారవింద వాసుండును పరమపురుషుండును నైన వాసుదేవునియందు మన
కభక్తి ననుదినంబును సేయుచు నేబది [illegible] వేలేండ్లు రాజ్యంబుఁ జేసి పితృపితామహోపార్జితంబగు సాధనంబు నుచిత
ధార్మంబుగఁ బుత్త్రులకుఁ బంచియిచ్చి బహువిధసంపదలు గల గృహంబును బాసి పులహాశ్రమంబునకరిగె నంత॥ సీ॥ పులహా
శ్రమంబున నిందిరాధీశ్వరుఁ డచ్చటి వారల నాదరించి। ప్రత్యక్షమున నుండుఁ గాయక యెప్పుడు నట్టి రమ్యంబయిన యా శ్ర
మమున। నిలిచి సాలగ్రామములు గలిగి గండకీనది యొయ్యన నెంతయు గడిసి యుండు। నచ్చోట నేకాకియగుచు నా భరతుండు బ
హువిధ నవ పుష్ప పల్లవములు। నతుల తులసీదళంబుల నంబువులను। గందమూలాది ఫలములఁ గంజములను। ఘనత నర్పించి వి
చ్చలు [illegible]। సేవ సేయుచు నుండె నా శ్రీశుఁ హరిని॥ వ॥ దానం జేసి విగత విషయాభిలాషుండై శమదమాది గుణంబులం గలి
గియు [illegible] జేసి [illegible] కపరమపురుషుని పరిచర్యా భక్తి భరంబున శిథిలీకృత హృదయగ్రంథిం గలిగి సంతోషాతిశయంబు
నం బులకితాంగుండు నానంద బాష్ప నిరుద్ధావలోక నయనుండును నగుచు నిజస్వామి యైన హరిచరణారవిందాను ధ్యానపరి
తభక్తియోగంబున నంబరమానంద గంభీర హృదయంబను నమృత హ్రదంబున నిమగ్నుండగుచుఁ దాన పుడు పూజించు పూజ
నెఱుంగక [illegible] భగవద్వ్రతంబు ధరియించి మృగాజిన వాస స్త్రిషవణ స్నానంబుల నార్ద్ర కపిలకపిశవర్ణ జటాకలాపమ

మంగళిగి మహాత్మాం డాంతర్గతుండును వరమేశ్వరుని హిరణ్మయపురుషునిగా దలంచుచు [illegible]నియె॥సీ॥ కర్మఫలంబుల
ంక యిచ్చుచు నా వ్యాపారమున నిట్టి యఖిలలోకములం జేసి యా లోకముల కనంత శక్తి యగుచుఁ బ్రవేశించియుం
దమోదశ! నానంతరూపమైనట్టి బ్రహ్మము కోరుచున్న జీవుని దనంచున్నతెఱఁగు॥తే॥ బుద్ధిచేఁ దగ నవికంబుఁ బాలన సేయుచుండి
యంతటను మార్తాండమధ్య । వర్తియగుచుఁ బట్టిల్లు వరలుచు జగములకు । యుందు నుండి ప్రకృతిఁ బొందక యతీ । నతుల దివ్యమూర్తియై
నయ్యానందరూ । పమును శరణమొందె భరతవిభుఁడు॥వ॥ అంత నా భరతుం డొక్క నాఁడు మహానదిం గృతాభిషేకుండయి
ముహూర్తత్రయంబంతర్జలంబులందుఁ బ్రణవోచ్చారణంబు సేయుచుండు సమయంబున నిర్భరగర్భిణియగు హరిణి
లార్తియై యొంటి జలాశయసమీపంబునకు వచ్చి జలపానంబు సేయునెడ నా సమీపంబున మృగపతి గర్జించిన లోకభయంకరంబు
గు నాదంబు సేయ హరిణి స్వభావంబున భీతయగుటం జేసి బెగ్గడిలి హరివిలోకన వ్యాకులచిత్తయై దిగ్గన నదరి గగనంబునకు నె
గరియ గతతృషయగుచు నదినుల్లంఘించు నెడ నధిక భయంబునం జేసి యా గర్భంబు యోనిద్వారంబున గళితంబై జలంబు
లం బడియె నా హరిణియు నుల్లంఘనాతిభయంబునం జేసి దత్తీరంబున నుండు గిరిదరిం బడి శరీరంబు విడిచె నంత నా హరిణపో
తంబు జలంబులం దేలుచున్న భరతుండు గని విచ్చి చూచి కరుణార్ద్రచిత్తుండయి మృతజననియగు హరిణపోతంబును దన యా
శ్రమంబునకుం గొనిపోయి మిక్కిలి ప్రీతిం జేసి యుపలాలనంబు సేయుచుం బోషణపాలన ప్రీణన లాలనానుధ్యానంబుల
భరతునకు నాత్మనియమంబులై నయష్టాంగయోగంబులును పరమపురుషపూజా పరిచర్యాదులు నొక్కొక్కటి గ్రమ
క్రమంబునం గొన్ని దినంబులకు సమస్తములు ఉత్సన్నంబు లయ్యె నంత॥క॥ ఘనతపము చలనమొంద । యనుభరతుండె
ట్లుఁ గాత్మయోగంబునుఁ జ । య్యనఁ బాసె హరిణపోతముఁ । దన మదిలో నిల్పి ప్రీతిఁ దప్పక బలికెన్॥ఉ॥ ఒక్కటఁ దల్లిఁ బాసి
హరిణార్భకమా త్తులు లేమిఁ జేసియో । దిక్కును లేక యున్నదిటఁ దెచ్చితి నా యెడ నీమృగార్భకం । బెక్కుడు ప్రేమఁ జేసి జరి
యింపుచు మన్నది నా సన్నిధిన్ । మిక్కుటఁ జేసి దీనిఁ గడు మన్ననలం దగఁ బ్రోతు నెంతయున్॥క॥ శరణము నివచ్చు జంతు
వుఁ । గరుణం గనువిచ్చి చూచి కాచినఁ బుణ్యం । బరయఁగ నధికంబనిమున్ । గర మెఱిఁగించెను మునీంద్ర గణములు ప్రేమన్॥
వ॥ అని యిట్లు హరిణపోతంబు దన యాశ్రమంబున నత్యాసక్తిం జేసి యాసనశయనాటన స్నాన సమిత్కుశ కుసుమ ఫల పలా
శమూలోదకాహరణ దేవపూజాజపాదుల యెడం దన యొద్దన యుంచికొనుచు వృకసాలావృకాది క్రూరమృగంబుల వలని
భయంబున వనంబుల వెనువెంటం దిరుగుచు నధిక ప్రణయభరపరీతహృదయుండగుచు నతిస్నేహంబునం జేసి కొంత సేపు
స్కంధంబుల వహించు మరి కొంత తడవు రంబున నుత్సంగంబున నుంచికొని లాలింపు దుసంతసంబు నొందు మరియు నా భర
తుండు నిత్యనైమిత్తికాది క్రియాకలాపంబు నిర్వర్తించు నెడ నంతనంత లేచి హరిణకుణకంబుఁ జూచుచుఁ గించిత్స్వస్థహృద
యుండై దాని నాశీపరంపరల నభివందించుచుం జుంబనామలం బ్రీతిఁ జేయుచు నతిమోహంబునఁ బెంచుచుండు నెడ॥గీ॥ గ
రిమ నీరీతి మెల్లనఁ గెరలు పోషిచి । దెంగియాడఁగ భరతుండు చిత్తమందు । సంతసిల్లుచునుండె నాశ్రమముఁ బాసి । హరిణడిం
భకమంత లోనరికి చనిన॥వ॥ భరతుండంత దన్మృగశాబకంబు గానంబడకుండు నప్పుడు మిక్కిలి వ్యాకులితచిత్తుండగుచు న
ష్టధనుండు వోలెన దీనుండయ్యు కరుణతోడం గూడి తద్విరహవిహ్వలమతియై దానిన తలంచుచు నతిశోకంబుతో మనంబున
దుఃఖించి యిట్లనియె॥గీ॥ హరిణపోతంబనీకువ నాంతమందుఁ । గ్రూరమృగబాధ లేకుండఁ గోరుచుండఁ । దలగిపోయి తెయను
చుఁ జిత్తంబునందు । రాజఋషభుండు భరతుఁ డారాటమందె॥గీ॥ తల్లి చచ్చిన హరిణపోతంబు వచ్చి । పుణ్యహీనుండనగు న
న్నుఁ బొందిపాసె । నేమి సేయుదు నేనింక నెట్లు గఁదుఁ । జేరి యేరీతిగాం చిరక్షించువాఁడ॥క॥ కట్టాయి యాశ్రమమునఁ ।
బుట్టిన తృణచయము మేసి పొదవిన హరిణం । బిట్టట్టు దిరుగుచుండఁగఁ । బట్టి మృగేంద్రుండు గొట్టి బాధించెనొకో॥వ॥ ఇట్లు
భరతుండు హరిణకుణక క్షేమంబు గోరుచు నను నెప్పుడు వచ్చి నన్ను సంతోషపరచు నానాప్రకారంబులయిన తన గతుల చే
త నెప్పుడానంద మొందించు ధ్యానసమాధి నున్నప్పుడు నన్నుం గొమ్ములం గ్రోకుచునుండు నట్టి వినోదంబు లెప్పుడు గనుగొం
దు దేవపూజాద్రవ్యంబులు ద్రొక్కి మూర్కొని నంగోపించి చూచి వంగుచు నారుండుపోలె దూరంబునకుం జని నిలిచి నమరల
నేఁ బిలిచిన వెనక్కఁ బిలిచి యుండు నిట్టి మెలఁకువ స్వభావంబు గలుగుట యెట్లు లీ భూదేవి యెంత తపంబుఁ జేసినదియో హరిణ
పాదస్పర్శంబులం బవిత్రంబై నభూమి స్వర్గాపవర్గకాములైన మునులకు యజ్ఞార్హంబగు నట్టి హరిణపోతం బెట్లుగను గొం
దునదియు మంగాక భగవంతుండగు చంద్రుండు మృగపతి భయంబున మృతజననియా స్వాశ్రమ పరిభ్రష్టంబై నమ్మృగ

శాబకంబునకై శోకింపుచున్న వాఁడు మన్ముఖ[illegible] విమలంగ [illegible]
శీతంబు దనకరిస్పర్శం జేసి చంద్రకిరణంబులకన్న నధికంబగు నంబుత్ర వివరించి [illegible]
[illegible] భాగములాపాదించిన మనోరథంబుల చేతం బూర్వకర్మవశంబున యోగభ్రష్టుండగు భరతుండు భగవ
దారాధనంబువలన విభ్రంశితుండై మునితరుజాతిం బుట్టిన హరిణపోతంబుమీఁది మోహంబు గ్గలంబుగ నంతనుండి [illegible]
యోగీంద్రుండయ్యును నిట్లనియె ॥ సీ॥ జననాథ ముఖ్య మోక్షవిరోధమై నిబాయక [illegible] [illegible]కంబు తెల్లఁ। బాసి
స్వైరుఁడై భరతుండు హరిణశాబకపోషణంబునఁ గాలనమున। నటలాలనప్రీణనానాప్రసంగంబులఁ [illegible]
ను। సర్పంబు జొచ్చినచందంబునను యోగవిఘ్నంబు మిక్కిలి విస్తరిల్లెఁ। గాన నెంతవానికైనను గాలంబు గడువ రామినట్లు
గాక పోదు। పరమమునులకైనఁ బాయదు కర్మంబు। నరులనంగ నెంత నరవరేణ్య॥ వ॥ ఇట్లు భరతుండు మృగవియోగతాపం
బు నొందుచుండు నేడ నా మృగశాబకంబు చనుదెంచిన సంతసిల్లుచుండెనంత నొక్కనాఁడు॥ మ॥ భరతుండల్లన నంత్యకాల
ము వెసం బ్రాపించగా నప్పుడా। హరిణంబుం గడు భక్తిం బుత్రు గతి నత్యాసక్తి వీక్షింపనా। హరిణంబుం దనయాత్మలో నిలిపి
దేహంబంతటం బాసి తా। హరిణీగర్భమునన్ జనించి హరిణంబై యొప్పెఁ బూర్వస్మృతిన్॥ వ॥ ఇట్లు భరతుండు హరిణీగ
ర్భంబునం బుట్టియు భగవదారాధన సామర్థ్యంబున నంద మృగకారణంబు దెలిసి మిక్కిలి తాపంబు నొందుచు నిట్లనియె॥
ఉ॥ రాజులు ప్రస్తుతింపసుర రాజసమానుఁడనై తనూజులన్। రాజులఁ జేసి తాపసులు రాజఋషీంద్రుఁడటంచుఁ బల్కఁగాఁ
గా। దేజము నొంది యా హరిణదేహమునం దమలఁ బ్రీతిఁ జేసినా। యోజ చెడంగ నేఁ జడితి యోగిజనంబులలోన బేలనై॥
వ॥ ఇట్లు శ్రీహరిశ్రవణ మనన సంకీర్తనారాధనానుస్మరణాభియోగంబులం జేసి యశూన్య సకలయామంబగు కాలంబు
నొంగలనాకు హరిణపోతస్మరణంబునం జేసి యోగవిఘ్నంబు ప్రాప్తంబయ్యె మోక్షమార్గుండనైతినని నిగూఢనిర్వేదుండగు
చుఁ దల్లిం బాసి క్రమ్మఱను పశమశీల మునిగణసేవితంబై భగవత్క్షేత్రంబయిన సాలతరు నివిడతమ గ్రామ సమీపపులస్త్యపుల
హాశ్రమంబున కుం గాలాంజన పర్వతంబువలనఁ జనుదెంచి యమ్మృగదేహత్యాగావసానంబు గోరుచు సంగంబు విడిచి
యేకాకియగుచు శుష్కపర్ణతృణ వీరుదాహారుండై మృగత్వనిమిత్తంబగు నా నదీతీర్థంబునందు నవసానంబు గోరుచు
దత్తీర్థోదకక్లిన్నంబగుచునుండు శరీరంబు విడిచెనని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకు వినిపించి మరియు నిట్లనియె॥
సీ॥ హరిణదేహము బాసి యంత నాంగిరసాహ్వయుండు శుద్ధుఁడు పవిత్రుండు ఘనుఁడు। శమదమఘనతపస్స్వాధ్యాయని
రతుండు గుణగరిష్ఠుఁడు నీతికోవిదుండ। నైన బ్రాహ్మణునకు నాత్మజుండై పుట్టి సంగంబువలన నంజకితుఁడగుచుఁ। గర్మబంధం
బులఖండింపజాలు నీశ్వరునినచ్యుతు నజు శ్రవణమునను। మ్ములను హరిచరణధ్యానములను విఘ్న। భయమునను జేసి మనమం
దుఁ బాయనీక। నిలిపి సంస్తుతి సేయుచు నిలిచియుండె భరితయశుఁడు ఘనభరతుండు పార్థివేంద్ర॥ వ॥ ఇట్లాంగిరసుండు ప్ర
థమభార్యయందుఁ బుత్రనవకంబుఁ గనిష్ఠభార్యయందు స్త్రీపురుషుల నిద్దర నుగలుగ జేసె నందుఁ బురుషుండు పరమభాగ
వతుండు రాజర్షి ప్రవరుండు నుత్సృష్టమృగశరీరుండు చరమశరీరంబునం బ్రాప్తివిప్రశరీరుండునగు భరతుండయ్యె నతం
డాజన్మంబున నన్యజనసంగంబు జన్మపరంపరలకుఁ గారణంబని యత్యంతభయంబు నొంది కర్మబంధవిధ్వంసన శ్రవణస్మర
ణాదుల శ్రీహరి యనుగ్రహంబునం బూర్వజన్మపరంపరల సంస్మరింపుచుఁ దనస్వరూపంబున్మత్తజడాంధబధిర రూపంబున
లోకులకుం జూపుచుండె నంత॥ కం॥ జనకుండాంగిరసుండు నాత్మజుని వాత్సల్యంబునం బెంపుచుం। దనరం జౌళముఖాగ్ర్యక
ర్మముల చేతన్ సంస్కృతుం జేసి పా। యని మోహంబున నిచ్చలుం గడఁకి శౌచాచారముల్ సెప్పినన్। ఘనుఁడా భాగవతుం
డసమ్మతిని తత్కర్మంబులం గైకొనెన్॥ వ॥ ఇట్లు బ్రాహ్మణకుమారుండు కర్మంబులయందు మనిచ్చలేక యుండియును బిత్రుని
యోగనిర్బంధంబునం బితృసన్నిధియందె యుసమీచీనంబుగా వ్యాహృతి ప్రణవశిరస్సహితంబగునట్లు గాయత్రీమంత్రంబు
జపియించుచుఁ జైత్రాదిచతుర్మాసంబుల సమవేతంబుగ వేదంబుల నధ్యయనంబు సేయుచుండె జనకుండాత్మజుని శిష్టాచా
రంబు శిక్షింపవలయునని మలోకాచారంబున నువర్తింపియాత్మభూతుండగు నాత్మజునం దనభిని వేశిత చిత్తుండగుచు శౌచా
చమనాధ్యయన వ్రతనియమగుర్వనలశుశ్రూషణాదికంబులనభియుక్తంబులయి నంబుతునిచే నొనరింపుచున ప్రాప్త
మనోరథుండయ్యె నంత॥ క॥ ఆరీతిని గోడుకొన కా। కారంబులు గరపి చింతనద్గృహమానసం। సారియగు చురిడి విప్రుఁడు। భా
మనదేహంబుఁ బాసి పోయినయది॥ గీ॥ తల్లిదండ్రి తోడఁ దానగ్నిఁ జొచ్చిన। నతని మహిమ తెలియఁగ కంతలోన సవతితల్లి

జడులవినీతులగుచును శాస్త్రవిద్యలతనిఁజదువనీక॥)వ॥ఇట్లు బ్రాహ్మణసుతుండు తనసవతితల్లికొడుకులు వేదవిద్యలవలనం
బాపి గృహకర్మంబులనతని నియమించిన॥)క॥ధరణీసురోత్తములు నిజానుగుణముగఁదమవారు సెప్పినవియెల్లను నేమురకంబుఁ
బ్రీతి సేయక నిరతము గృహకర్మములట్లు నెరపుచునుండె॥)వ॥ఇట్లు గృహకర్మప్రవర్తనుండగుచునుండ మూఢులగు ద్విపా
త్పశువుల చేనున్మత్తజడబధిరయని యూహింపబడుచునుండగు నవ్వారు తదనురూపంబులగు సంభాషణంబుల నొనర్చుచుం బ
రేచ్ఛాయదృచ్ఛలం జేసి విష్టివేతనయాచ్ఞాదులవలన నియుక్తకర్మంబులం బ్రవర్తించుచు॥)గీ॥అతులదివ్యాన్నమైన నప్పు
ష్టాన్నమైన నన్ని వెట్టిన జిహ్వకు హితముగాను తలచి భక్షించుఁగాకొందలచి మిగుల బ్రీతి సేయ మరుచులం దఁదెంపు
తోడ॥)వ॥మరియు నావిప్రుండు శోకనిత్యానందసుఖలాభంబు గలిగి బాహ్యసుఖదుఃఖంబులయందు దేహాభిమానంబు సేయ
క శీతోష్ణవాతవర్షాతపంబులకు నోర్చి పై చీరగప్పక వృషభంబునుంబోలె పీనుండు గఠినాంగుండునగుచు స్థండిలశాయియై మల
జాపటలంబునం గప్పంబడ్డ దివ్యమాణిక్యంబువోలెను నభివ్యక్తబ్రహ్మవర్చసుండయి మలినాంబరపరీతకటితటుండు నఱిను
పీలిత్తయ యజ్ఞోపవీతుండునగుటం జేసి యజ్ఞజనంబులచేతఁడు బ్రాహ్మణాభాసుండు మందుండునని పలుకసంచరించుచుండం గ
ర్మమూలంబున నం బరులవలన నాహారంబు గొనకపు మదభువారును వ్యవసాయకర్మంబునందు నియమించిన క్షేత్రవిషమస
మవిషమన్యూనాధికంబుల నెఱుంగక ప్రవర్తింపుచు నూకతవుసు తెలకపిండి పొట్టు నిప్పటి మాడు దబ్బెడ యాది గాఁగల ద్ర
వ్యంబులయందు నమృతంబు వగిది రుచిఁ జేసి భక్షింపుచుం జని కావలియుండు నెడ నొక్కనాఁడు॥)క॥ పురిలోన వృషలపతి దా
నరుదుగ సంతానకాముఁడై వేడుకతోఁ బురుషపశువుఁ గాళికి వేఁ దరముగఁ గొనిపోవఁ బశువు దలఁగిన భృత్యుల్॥)గీ॥ అరసి
కానలేక యామాత్రి పేరాసనమునఁ జేసి కావు విమలబుద్ధి నున్న విప్రయోగి నొక్కరుని గాంచి పశువు నంచిదని చూచి
బట్టిరతని॥)క॥ఆకిరాతభూసురవరు నారయ నా కాళీగృహమునకుఁ దగ భృత్యుల్ తోరున గొనిచనిరప్పుడు చారుతరాభ్యంగ
నాదిసంస్కారంబుల్॥)వ॥ఇట్లభ్యంగనాదికృత్యంబులు దీర్చి నూతనవసనంబు గట్టనిచ్చి గంధపుష్పాభరణాలంకృతునిం
జేసి మృష్టాన్నంబులు భుజియింపం బెట్టి ధూపదీపమాల్యలాజకిసలయాంకురఫలోపహారాదులను సమర్పించి మహావాద్యఘో
షంబుతోడ నా పురుషపశువుం గాళికాదేవి సమ్ముఖంబున నాసీనుం గావించి యా వృషలపతి పురుషపశురక్తంబునం భద్ర
కాళి సంతోషపెట్టం దలంచి కాళీకామంత్రాభిమంత్రితంబున తికరాళంబు నైన ఖడ్గంబుం దివిజాభీష్టసిద్ధికి హింసింపందలంచి
న॥)సీ॥సర్వభూతములకు సఖుండును బ్రహ్మభూతాత్ముఁడు నిర్వైరుఁడు నిర్బ్రహ్మ సుతుని తేజంబంతఁ జూడఁ దుస్సహమ్మ
యినభయమునందివడఁకుచు భద్రకాళి గ్రోధంబు మిన్నుదిగొనఁగ హుంకారంబు సలుపుచు నట్టహాసంబుఁ జేసి పాపాత్ము
లనుమ దుష్టపరులను రాజసతామసకర్మసంధానులగుచు విప్రవరునట్లు హింసింపం వృషలపతిని భృత్యవర్గంబుతోడఁ దలలు ద్రు
ప్పఁగూల్చి యప్పుడు వృషలాధిపు శిరమందిరీలఁ గాడియాడుచు నందందఁ గ్రీడసలిపె॥)క॥ధరలోన నెవ్వరేనియు ధరణీసు
రవరుల కెగ్గు దగఁదలచినవారరయఁగఁ జెడుదురు నిక్కము హరిధరణీసురవరేణ్యులందుండుటయుం॥)మఱియు॥)ఉ॥ ఆ
చ్ఛటవిప్రసూనుఁడు భయంబొకయించుక లేక చంపఁగా వచ్చినవారియందుఁ గరవాలమునందును గాళియందుఁ దా
చ్యుతభావమునిచ్చి హృదయంబునఁ బద్మదళాక్షు నెంతయుం మచ్చికతోడ నిల్పి యనుమానము నొందకయుండె నెంత
యుం॥)మఱియు నా విప్రవరుండు చండికాగృహంబు వెలువడి క్రమ్మఱ నంజనికావలి యుండు నెడ॥)సీ॥ అంతటఁగొన్నివాస
నములు సనసింధుభూపాలనము సేయు భూవరుండు ధీరతనితుఁడు వెలితత్త్వమునను నున్న కపిలమహామునిఁగాంచి తత్త్వవిజ్ఞాన
మంతఁ గెడు వేడ్కతోడుత శిబికారోహణముఁ జేసి యరుగుచుండ నాలోన నా శిబికారోహకులు చెనిగాపున్న విప్రునిఁ గాం
చి తెచ్చి శిబికమోపింత మీతని చేతననుచుఁ బట్టి మాపురఁ బల్లకిఁ బెట్టి మోవు మనుచు మోపించు నంతధరావరుండు శిబిక
మోపునని తెరవొందుచింత లేక॥)క॥తనమనసుకొలదినప్పుడు మునుకొని యట్లప్రయత్నముననడువఁగ నా జనపతిని మోన్నా
న్నతమై తనుటరొత్తుకొనెఁగి శిబిక మోచు జనులకునని యెం॥)గీ॥మీరలిప్పుడిచటఁ జేరి మిక్కిలి ప్రయత్నంబుతోడఁ దగిలిన
నడుచుచుండ విషమముగుతుగమన వేగంబునను బాధఁ బెట్టుచున్నదనిన శాస్త్రులనిరి॥)వ॥ దేవా యీ విషమగమనంబు మాకల
నవైన నది గాదీతురీయవాహకుండు సుఖగమనంబు గానడువ నేరండు వీనితోడ మేము సునకువ నేరము నిన రహూగణుండను
రాజు శాసితవృద్ధజనుండయిన నుబలాత్కారంబునం బుట్టిన కోపంబునుం గోపించి యవిమర్శుఁ డప్పైరుగప్పిన నిప్పునుబోలె నెఱుంగ
గూఢబ్రహ్మతేజంబుగల బ్రాహ్మణునికిం గంటకంబు గాని మురవాక్యంబులనిట్లనియె॥)శా॥ అలసితి వెంతయుం దూసలి నా

కటకటస్సటి మేమమిక్కిలిం బలవనయున్న నీశిబిక భారముదూరము మోసితే గతిం బిలిచెవదంచు భూవరుండు మిక్కుటముగ ప
గ్గబలుక నాదొడ్డంబులుకక మోపె నా శిబిక బ్రాహ్మణవర్యుడు పార్థివేశ్వరా॥ వ॥ అప్పుడా విప్రవరుండు దవకుంగల్గు
చిదియగు కళేబరంబునందు నహంకార మమకారంబులం బొందనీక మిథ్యాజ్ఞానరహితుండై బ్రహ్మభూతుండగుటం జే
వ్రతంబున నా శిబిక మోయుచున్న విషమగమనంబుచూచి యతికుపితుండగుచు భూవరుండు వెండియు నిట్లనియె॥ సీ॥ ఓరి
దుర్మదవివరో రిజీవన్మృతనా యాజ్ఞ దప్పుచునడచెదీవు। నీ వక్రమార్గంబులిన్నియు విడిపించినదఱింతునిన్ను సన్మార్గమందు। న
నిరాజగర్వాంధుడగుచు గుణత్రయంబున వృద్ధిం బొందిన భూవరుండు। బద్ధ ప్రలాపముల్ పల్కుచుండిన జూచి శమదమా
దుల చేత బ్రహ్మస్తుతుడగుచు। జగతి బ్రహ్మస్వరూపమయి సకలభూత। ములకు నత్యంత హితుడై న భూసురుండు। యోగివర్తన
దెలియకయున్న రాజు। నంతవీక్షించి మరియు నిట్లనుచుం బలికె॥ వ॥ నరేంద్రా నీవు చెప్పినది సత్యంబు భారంబీశరీరంబునకే
కాని నాకుం గలుగ నేరదయినను స్థౌల్య కార్శ్యంబులు వ్యాధులు నాధులు క్షుత్తృష్ణలు నిచ్ఛావిరోధ భయంబులు జరామర
ణంబులు రోష నిద్రా జాగరణంబు లహంకార మమకారవశశోపకాదులును దేహంబుతోడన జనియించుంగాని నాకుంగ
లుగనేరవు జీవన్మృతుండనేన కాదాద్యంతంబులుగలుగుటం జేసి యందఱియందును గలిగియుండు స్వామిభృత్యసంబంధం
బులు వివిధకృతంబులగుచు వ్యవహారంబులం జేసి శరీరంబులకుం గలుగుంగాని జీవునికి లేకయుండునదియునుంగాక రాజాభి
మానంబున నీవు నన్నాజ్ఞాపించెదవేని యుంబ్రమత్తుండవై న నీకుం బూర్వస్వభావం బెట్లుండెనట్లుగాక యేనేమి సేయుమ
నెడి యింపుమున్న మత్తమూకాంధ జడులంబోలె సహజస్వభావంబునుం బొందిన నాయందు నీశిక్ష యేమి లాభంబు బొందింపనే
ర్చునదియునుంగాక స్తబ్ధుండు మత్తుండునైన నాకు నీ సిక్ష వ్యర్థంబగు ననిపలికి యుపశమశీలుండై మునివరుండు పూర్వకర్మశే
షంబునం గల్గు భారవాహకత్వంబును దలంగందోలుటకు భారంబు వహించి శిబిక మోచుచుండెను నెడ నారాజవల్లభుండు ద
త్త్వజ్ఞానాపేక్షితుండై చనియెడివాడగుటం దనహృదయగ్రంథివిమోచకంబులు బహుయోగగ్రంథసమ్మతంబులునగు
బ్రాహ్మణవాక్యంబులు విని యాశిబిక దిగ్గనడిగ్గనరికియా విప్రునికి సాష్టాంగదండప్రణామంబు లాచరించి గర్వవర్జితుండై
ముకుళితహస్తుండగుచు నిట్లనియె॥ సీ॥ ధరణీసురులలోన దలపనెవ్వడవీవు నవధూత వేషివై యవనియందు। నేమిటికై చ
రియింపగవచ్చితి చటికి నొక్కడవ్రింటి జనుటనేడు। ననుం గృతార్థునిం జేయనను కూలుడగుచున్న యట్టియా కపిలమహా
మునీంద్రుడ వో నీ మహత్వంబు నవిలి విచారింప నెఱుంగక చేసితిం గరుణం జూడు। తప్పు సైరింపు నేయగు దండమునకు। హరు
నిశూలంబునకు నువజ్ర యుధముననిక నలచంద్రార్క ధనదశస్త్రాస్త్రములకు వెరువవిప్రున కేనిట్లు వెరచినట్లు॥ త॥ మరి
యును స్సంగుండనై జడుండవుం బోలెని గూఢవిజ్ఞానంబు గలిగి చరియించుచున్న వాడవు నీవచనంబులు యోగశాస్త్రసమా
నంబులై వాఙ్మనంబులకును భేద్యంబులయి యున్న విధేయులు విజ్ఞులకు భావతీర్థుండు సాక్షాద్ధరియును గుక పిలమహాముని వలన బ్ర
హ్మవిద్య దెలియంగోరి జనుచున్నవాడ లోకపరీతకార్థంబవ్యక్తలింగుండవై చరియింపుచున్న కపిలమహామునీంద్రుండవు
వుగా వోలుదువుకుండుండై న గృహస్థుండ యోగీశ్వరచరిత్రంబు లెట్టు లెఱుంగ నేర్చుంగర్మ వశంబున దృష్టంబైన శ్రాంతి న
హించుచు నడచుచున్న యీ యాశ్రమంబు నాకును బలెనికున గునగితో చుచున్న నదియెట్లని నఘటంబు లేక జలంబులు దే
నేరని తెఱంగున లేనిదిగలుగ నేరదు గావున ప్రమాణమూలంబయిన లోకవ్యవహారంబు సత్పథంబున సమ్మతంబై యుండు
టం జేసి మీరలాడు వాక్యంబులు నాకు సమ్మతంబుగా నేరదని సింధుదేశాధీశ్వరుండు వినుపించిన నా విప్రుండు లోకవ్యవహా
రతబునకు నిత్యత్వంబౌపాధికంబగుంగాని నిత్యంబుగా నేరదని దృష్టాంతనిదర్శనంబున నిట్లనియె॥ సీ॥ పావకశిఖల చే భాండత
బుడాదప్తమగు దప్తఘటము చేనందునున్న। జలము దపించు నా జలము చే దండులంబులు దప్తమొందియుప్ప శాలిశిష్ట। మయిన
యన్నంబగు నాచందమునను దా దేహేంద్రియంబులం గలిసితోడ। నాశ్రయించుక యున్నయట్టి జీవునకు దేహంబునం బ్రా
ణేంద్రియాదికములు। జరుగుచుండు నట్లు సంసారఘటవృత్తిమందుడైన నరాజమష్టమైన। కర్మములచే నానేకంబులయిన దే
హ। జేసెనే నిఖవముం జెంకకుండు॥ గీ॥ అనుచు ధారుణీసురాత్మజుండీరీతిం బల్కుటయును రాజవరిణమించి వినయ వాక్య
ములను విసుతించి క్రమ్మఱం బుణ్యుడై న సింధుభూవరుండు॥ వ॥ మహాత్మా నేను రాజనని యొడి యభిమానము బొందినవాడనై
దుష్టాత్ములం దిరస్కరించిన నన్ను గరుణింపు మునీ వా ర్తబంధుండవు నీ కృపాదృష్టిం జేసి మహాత్ముల నవమానంబు జేసిన
దురితంబు వలన విముక్తుండనయ్యెద విశ్వసుహృత్తమై న నీకు నంగావమానంబులు గలుగనేరదని సార్థులంబున మహాత్ముల

ప వాసంబున నశేష ప్రపంచ సశ్చింతురు గాన నీవు దయాళుండవై నన్ను శుశ్రూషుని నవి విప్రుండిట్లనియె॥ కం॥ కలుషమేమ్య-వి
వవిద్యాంధుండ వై యుండియు నమితులకుఁ జెప్పఁ గవి వాన్వే। మంతనుస వెనుబలి కెద వి। నృవడు మేలణవచ్చుఁ గొంతఁ బుద్ధుల
లలోనికి॥ గీ॥ వరగఁ బెద్దలీ ప్రపంచమంతయుఁ దత్త్వ। మనరు నీవు తత్త్వమనుచుఁ బలికి। తెట్లు గాన నిన్ను సత్కరించవనివల్క-।
రాదు నాకుఁ జూడ రాజచంద్ర॥) సీ॥ యజ్ఞాదికములందు నామ్నాయములయందుఁ దరుచుగాఁ దత్త్వ వాదంబు లేదు। స్వప్నం
బునందుల సౌఖ్యమాకారంబునందుల నిత్యమైయంత లేని। యట్టి చందమున వేదాంత వాక్యంబులు దత్త్వంబు నెఱిఁగించి తల
గుఁ గాని। నిత్యంబులై యుండ నేరవు పురుషుని చిత్తంబు గుణములఁ జెందియెంత। కాలముండును మఱియంత కాలమందు। నర
యవిజ్ఞానకర్మేంద్రియముల చేత। మఱిగి ధర్మంబు మఱియ ధర్మంబునట్లు। దగిలి పుట్టించుచుండు నత్యంతమహిమ॥) వ॥ మఱియు
ధర్మాధర్మవాసనాయుక్తంబు విషయానురక్తంబునై నచిత్తంబు గుణప్రవాహంబుల చేత వికారంబు నొంది దేవతిర్యఙ్మను
ష్యరూపంబులైన దేహంబులం బుట్టింపుచుఁ గాలప్రాప్తంబులైన సుఖదుఃఖత దుభయ ఫలంబుల ననుభవింపుచు ననవరతం
బు జీవునికిం బ్రత్యక్షంబగుచు స్థూలసూక్ష్మ రూపంబులను ముసుస్వాంతంబు గుణరహితంబై నముక్తి కారణంబగు ఘృతవర్త్తు
లుం గలదీపంబు సధూమశిఖలం బుట్టించు ఘృతవర్త్తులు నాశంబు నొందిన స్వరూపంబుఁ బొందిన తెఱంగున మనంబు గుణకర్మా
నుబంధంబై నజన్మాదులం బుట్టించు గుణకర్మంబులం బాసెనేని యుం బరతత్త్వంబు నొందు జ్ఞానేంద్రియంబులేను నువిషయం
బుల మీఁద వోచు బుద్ధులేను నభిమానంబు ననేకాదశ వృత్తులం గూడిన మనంబు జీవునికి నసంఖ్యంబులైన జన్మంబులం బొందించు
ను మోవృత్తుల నతిక్రమించిన జీవుండు వరంజ్యోతియైన నారాయణస్వరూపంబుగా నెఱుంగు ముస్థావర జంగమంబులైన
జీవులకుం బవనుండు ప్రాణంబై యున్న చందంబున నీశ్వరుండు సర్వభూతాంతర్యామియగుచు జీవాత్మ స్వరూపంబున నుం
డు జీవాత్ముండు జ్ఞానోదయంబునం జేసి మాయ నెంతగాలంబున గెలువకుండు నంతగాలంబు ముక్తసంగుండు గాఁడరిష
డ్వర్గంబును జయించి పరతత్త్వంబు నెఱింగిన నీశ్వరుండగుఁ జిత్తంబెంతగాలంబు విషయాసక్తంబగు నంతదడవు సంసారచ
క్రంబునందు సంచరించుం గావున మహావీరుండైన మదనకుశత్రువైన మనంబున నప్రమత్తుండయి యుచ్చాసివారంబున జ
గనీకవరము గురుండయిన శ్రీహరిచరణోపాసనాస్త్రంబునం జిత్తంబు గెలిచినం బరతత్త్వంబు నొందుననివిప్రుండు వలికిన
నతని మహిమకు వెరగంది బ్రాహ్మణునకు నమస్కారంబు సేయుచు భూవరుండిట్లనియె॥) ఉ॥ కారణవిగ్రహంబును సుకాయ
మునీయవధూతవేషముల। భూరిధరాసురత్వమును బూర్వసమాగమమాత్మభావముం। జారువిహారనృత్యతుల శాంతిగు
ణంబును గూఢవర్తనం। బారయఁ గల్గునీకు ననయంబును మ్రొక్కెదఁ బెక్కుభంగులన్॥) మ॥ జ్వరితార్త్తుండగు రోగికౌషధము
లిష్టంబైన చందంబునన్। ధరలో నాతపతప్తదేహికడు శీతంబయిన తోయంబునుం। గరిమం గ్రోలినరీతి నెంతయు నహంకా
రాహిదష్టుండనై। పరగు న్నాకు సునీవచోమృతము దప్పన్ మందు వేరున్నదే॥) గీ॥ విప్రవర్య నేను వేడ్కతో నాసంశయంబు
లెల్ల నిన్ను నడిగి తెలియఁ। గలఁది యున్నవాఁడఁ దప్పక తెలిఁగింపు। ముచితవృత్తిఁ దత్త్వయోగమెల్ల॥) అనియడిగిన యా రా
జునకా విప్రుండిట్లనియె॥) గీ॥ కానవచ్చిన ఫలములు గర్మమూల। ములగుటను జేసి సంసారములను జిత్త। మెపుడు వర్తింపుచుండు
గా నెఱుఁగ లేవు। తత్త్వయోగంబు మిగుల నిత్యంబటంచు॥) వ॥ మఱియు నీ వసుంధర నున్న చరణంబులకు నెక్కుడు జంఘలు నా
మీఁద జానువులా పాదవున నూరువులం దులకును పరిప్రదేశంబు నమధ్యంబట మీఁద నురమందుకు నెక్కువ కంఠంబట మీఁద స్కం
ధంబందుల దారు వాహాతువున శిబికయందు రాజననియెడి యభిమానంబు గలిగి నీవున్నవాఁడవిట్టి చోద్యంబయిన కష్టదశం
బొందిన నీవు ప్రజాపాలనంబు సేయుచున్న వాఁడనను గర్వంబున మావంటి మహాత్ముల సభలో నంబూజ్యుండవు గాకయున్న
వాఁడవీ స్థావరజంగమంబులకు నివాసస్థానంబు వసుంధరయైన చందంబున సత్క్రియల చేత నెఱుఁగం దగిన జగత్కారణంబై
న తత్త్వంబు నెఱింగించెద పరమాణు సముదయంబీనరిత్రియైన చందంబున నవిద్యావమనంబుల చేతం గల్పితంబైన కృశస్థూల
బృహదణు సదసజ్జీవాజీవ ద్రవ్య స్వభావాశయ కాల నామ బుద్ధి రూపంబైన మాయ చే జగత్తు రెండవ దియై కల్పింపంబడియె
బాహ్యాభ్యంతరంబులం గలిగి స్వప్రకాశంబై భగవచ్ఛబ్దవాచ్యంబు విశుద్ధంబు పరమార్థంబు జ్ఞానరూపంబునై బ్రహ్మంబొ
కటియె సత్యంబు జగత్తసత్యంబగు నని పలికి సుతిం.యు.) సీ॥ ధరలోన బ్రహ్మంబు దపమున దానంబులను గృహధర్మంబులను జ
లాగ్నిసోమసూర్యుల చేత శ్రుతుల చేనైనను బరమభాగవతుల పాదసేవఁ। బొందినవల్ల నిబ్బొందం గరాదని పలుకుదు
[illegible]ర్యులు పరమమునులు। ఘనతపోబాహ్య సౌఖ్యములకు విముఖులునై పుణ్యులు హరిగుణానువాద। నైరంతర్యాత్ములనగు

బుధపాదసేవ యనుదినంబును జేసిన నంతమీఁద మోక్షమార్గంబునకును బాహ్యుఁడగుదు నట్టి వివేకంబు యుండు నెప్పుడు సత్సంగబు
ద్ధి॥) వ॥ నరేంద్రా! యేను పూర్వంబున భరతుం డను రాజను సర్వసంగపరిత్యాగంబు జేసి భగవదారాధనంబు సేయుచు మృ
గంబుతోడి స్నేహంబు కతన మృగంబనై పుట్టియు నందును హరిభక్తి దప్పకుండి యిపుడును మనుష్యుండనై జనసంగంబున శంకి
తుండనగుచు మనుష్యసంసర్గంబును బాసి యేకాకినై చరియింపుచున్నవాఁడ నరుఁడు వృద్ధసంసేవం జేసి సంసారమోహంబు
ను బాసి హరిధ్యానకథల చేత లబ్ధజ్ఞానుండై పుండరీకాక్షుని భజింపుచుం బరలోకంబునుం బొందు నని పలికి విప్రుం డటు మరి
యు నిట్లనియె॥) సీ॥ ధరణీశ! మాయ చేతను దాఁ బ్రగారాని పదమునఁ బట్టంగఁ బడ్డ జీవుఁ। డెలమిమై గుణకర్మములఁ జేయుచును
లాభమాశించి తిరిగెడు నర్థ్యమాడ్కి। ఫలమపేక్షింపుచుఁ బాయక జీవుండు సంసారమానసం జారియగుచు। ననవరతము
నుండు నా మహావనమందుఁ గావఁ। లోభాదితస్కరులుఁ గూడి। ధరణివిజితేంద్రియుఁడు గాని నరునిఁ బట్టి। ధర్మ మ్మని యెడి యా
మహాధనము నెల్ల। నరసి గొనిపోవుచుండు నురసు దినంబుఁ। గాన సంసారమం దనా కాంక్ష వలదు॥) క॥ అరయఁగ సంసారాట
విఁ। దరలక యా పుత్రమిత్రదారాదులనం। బరగు గోమాయువృకములు। పరువడి నరబస్తములను భక్షించు వడిన్॥) తరల॥
మలసి సంసృతి ఘోర కాననమందు దిరంబు లెల్లనుం। జెలఁగి గుల్మలతాతృణాదుల చేత గహ్వరమయిన ని। కృష్ఠల నికుంజములం
దు మర్దనసంజ్ఞలం గల మక్షికంబుల నిరోధము నమ్ము సోఁకి నరుఁ బొందుచుండు సుదుర్దశ॥)గీ॥ మఱియు నీగృహస్థమార్గంబునం దె
ల్ల। విషయములను బొంది విశ్వమెల్లఁ। గనఁగ తోఁడ నిట్లు గంధర్వలోకంబుఁ। గాఁదలంచి మిగుల మోదమందు॥)గీ॥ మఱిగి కాన
నమునఁ గొఱివిదయ్యమునుఁ గాంచి। యగ్నిఁ గోరి వెంటనరుగు మాడ్కిఁ। గాంచనంబు గోరి కలవారి యిండ్లఁ బం। చలను దిరుగు
నరుఁడు చలనమంది॥ గీ॥ బహుకుటుంబియగుచు బహుధనాపేక్షల। నెండమావులఁ గని యేగు మృగము। కరణిఁ బ్రేమఁ జేసి
పరువులు వారుచు। నొక్కచోట నిలువకుండు నెపుడు॥)గీ॥ మఱియు నొక్కచోట మత్తుఁడై పవనరజోహతాక్షుఁడగుచు
జూపుదప్పి దిక్కెఱుంగఁ గొండుదిశకేగుచుండుఁ। గరణిఁ దిరుగు నరుఁడు నరవరేణ్య॥) వ॥ మఱియు నొక్కచోట నులూక
ఝిల్లీస్వనంబుల తోడ సమానంబులు నగు శత్రురాజ తిరస్కారంబులకు దుఃఖపడుచు నొక్కచోట క్షుధార్థితుండై యపు
ణ్యవృక్షంబుల నాశించు మాడ్కిఁ బాపకర్ములు ద్రవ్యహీనులు నగు వారి నాశ్రయించుచు నొక్కయెడం బిపాసాపరుండై జ
లహీనంబయిన నదికిఁ జను నరీతిని హపరకూగులయిన పాషండుల సేవింపుచు మఱియు నొక్కప్రదేశంబునం దగ్నిచేతం ద
ప్తుండయినవాఁడు దావాగ్నిం జెందు వ్యథనొందు రీతి నన్నార్థియగుచు దాయాదులం జేరి దుఃఖించు మఱియు నొక్కచోట పర
బాధం జేసి మున్ను గానక రాజ్యాభిలాషం బ్రాణసఖులయిన పితృపుత్రభ్రాతృజ్యేష్ఠులనైనను వధింపుచు మఱియు శూ
రుల చేతం గొట్టుబడి సర్వధనంబును బోనాడి చింతాపరవశుండై దుఃఖింపుచు నున్న నంత గంధర్వనగర ప్రాయంబయిన సం
సారసుఖంబుల ననుభవించి మోదింపుచు మఱియు నగారోహణంబు సేయు నరుండు కంటకపాషాణముల వలనం బాదపీడితుం
డగుచు దుఃఖించు చందంబున గృహాశ్రమోచిత మహానుష్ఠానంబునకు నుపక్రమించి వ్యసనకంటక శర్కరా పీడితుండై దుః
ఖింపుచు నొక్కచోటం జఠరాగ్నిపీడితుండై కుటుంబంబు మీఁద నాగ్రహింపుచు వనంబున నజగరగళితుండై జీర్ణితుండయిన
చందంబున రాత్రి గృహాటవియందు నిద్రాపరవశుండై యెఱుంగక యుండుచు మఱియును వనంబునం దృణచ్ఛన్న కూపపతి
తుండగుచు సర్పదష్టుండయిన తెఱంగున సంసారియై దుర్జనుల చేత వ్యథితహృదయుండగుచు నంధుండై యజ్ఞానాంధకూపం
బునం బడుచు నొక్కయెడ జుంటితేనియకునై మక్షికాబాధ నత్యంతము దుఃఖితుండయిన మాడ్కి సంసారకాముండై పరదారద్ర
వ్యాభిలాషి యగుచు భూపాలకుల చేతనయిన ను గృహపతి చేతనయినను తాడితుండయి నరకంబునం బడుచుండు యావనం
బున సంపాదించిన ద్రవ్యంబులు పరుల చేతం బోనాడిన విధంబున శీతవాతాద్యనేక ప్రయాసలబ్ధంబయిన ధనంబులు నొరానా
డి సంసారి యతిచింతాక్రాంతుండై యుండు మఱియును వనంబున లుబ్ధకులు సంస్పృష్టంబయిన యల్పామిషంబునకు నన్యోన్య
వైషమ్యంబునం గలహించిన విధంబున సంస్పృష్టవ్యవహారి యనల్పద్రవ్యంబులకుం బోరాడుచుండు మఱవి భూపాలునకు వి
ప్రుండు సంసారాటవి తెఱంగెఱింగించి వెండియు నిట్లనియె॥)గీ॥ అల్పధనుఁడు విశ్రవస్థానములఁ దృప్తిఁ। బొందక కోరులధన
ముఁ బొందఁ గోరి। యరిగి వారివలన నవమానములఁ బొంది। యధికము దుఃఖమనుభవించు॥)గీ॥ అంతఁ గొంద ఱెల్లన న్యో
న్యవిత్తాది వినిమయమునఁ గడుఁ బ్రవృద్ధమయిన। వైరములను బొంది పోరాటవృందుము। రాత్మచింత లేక యనుదినంబు॥)సీ॥
సంసారమార్గసంచారుఁడై యధిక ప్రయాసంబున నుగూర్చు నర్థములను। విహరింపుచును గొందరిహలోక ఫలములఁ గో

మోహంబున గోరకంతఁ! జెడిపోవుచుండు రెప్పపాటుగా నియ్యందుకుఁ గడపటి యోగంబుఁగాన లేరు! మానవంతులు నసమాన శౌర్యులనగు వారు మిక్కిలియైన వైరబుద్ధి! నాహవంబున మడియుదురంతె కాని! యోగమార్గంబుఁ గానరు మూఢవృత్తిఁ జ నుచు సంసారగహనవిహారమెల్లఁ! దెలిపి కృష్ణమ్మరననియె ధాత్రీసురుండు.॥)వ॥ మఱియుం గాలచక్రనియంత్రితుండై చక్రా యుధునింగొల్వక కాకగృధ్రబకసమానులైన పాషండసంఖ్యంబునం జేసి వారల చేత వంచితుండై బ్రాహ్మణకులంబునం జే సి శ్రౌతస్మార్తకర్మానుష్ఠానపరుండై విషయసుఖంబులం దగులంబడి కాలంబు తుద నెఱుంగక వృక్షంబులం బోలె వైహి కార్థంబులయందుఁ దృష్ణ గలిగి మైథుననిమిత్తంబు సుత దారాదులయందు స్నేహంబు సేయుచు పథికుండు మాతంగంబుల యందు భయంబున దీర్ఘనిమ్నకూపంబునం బడిన తెఱంగున సంసారమృత్యుగజభయంబున గిరికంధరప్రాయంబైన యజ్ఞాన తమంబునం బడుం గావున మాయ చేత సంసారమార్గంబైన రాజభావంబు విడిచి సర్వభూతమైత్రి గలిగి జితేంద్రియుండ వై జ్ఞానాసిచే మార్గంబుఁ గడపఁ గను మని పలికిన భూపాలుండిట్లనియె॥) క॥ అక్కట మానుషజన్మం! బెక్కువయైయుండు నెవ్వడ ఖేదమతిం బెం! పెక్కిన యోగిసమాగమ! మక్కజము గలిగె నేని యఖిలాత్ములకున్॥)క॥ ధరణీసురవరసీ శ్రీ! చరణాంబుజ యుగళరేణుసంస్పర్శమునా! దురితంబులడఁగె నింతట! హరిభక్తియు నంతకంత నధికంబయ్యెన్॥ వ॥ మఱియు విప్రవరులయం దు యోగీశ్వరుల వధూతవేషంబునం జరియింపుచుందురు గావున విప్రులు పిన్న పెద్దలనక నందఱికి నమస్కారంబనిస్తుతియించి న నా యోగీశ్వరుండును సింధుపతికి గరుణాన్వితుండగుచు తత్త్వజ్ఞానంబుపదేశించి యా రాజు చేత వందితచరణుండై పూర్ణా ర్ణవంబునుంబోలె సంపూర్ణకరుణారసపూరపూరితస్వాంతుండై వసుంధరం జరియింపుచుండె సింధుభూపతియు సుజనమార్గ మంబున లబ్ధతత్త్వజ్ఞానుండై దేహాత్మభ్రమంబాసెనని పలికిన శుకయోగీంద్రునకు పరీక్షిన్నరేంద్రుండిట్లనియె॥)చ॥ ఉరయ గముక్తికంబు వినతాత్మజుఁ గూడఁగ లేనిరీతి యీ! భరతుని సచ్చరిత్రములు ప్రస్తుతి సేయఁగ నీవసుంధరన్! నరపతులెల్ల నోప రు మనంబునైన ననునింక నిట్టియ! భరతుని పుణ్యవర్తనముఁ బ్రస్తుతి సేయఁగ నాకు శక్యమే॥)వ॥ నరేంద్రా భరతుండు సుత దారరాజ్యాదులను బూర్వకాలంబునం దవిడిచి భగవత్పరుండగుచు యజ్ఞరూపంబును ధర్మస్వరూపంబును సాంఖ్యయోగం బును ప్రకృతిపురుషస్వరూపంబునైన నారాయణునకును నమస్కారంబనుచు మృగరూపంబునుం బాసె నట్టి భరతుని చరిత్రం బె వ్వారు సెప్పిన నెవ్వారు వినిన నట్టి వారలఁ బుండరీకాక్షుండు రక్షించు నాయురభివృద్ధియగు ధనధాన్యసమృద్ధియు నగుచు స్వ ర్గోపభోగంబులం బొందుదురని॥)మ॥ నరదేవాసురయక్షరాక్షసమునీంద్రస్తుత్యదివ్యాంబరా! భరణాలంకృతభక్తవత్స లకృపాపారీణ వైకుంఠమందిర బృందావనభాసుర ప్రియధరిత్రీనాథ గోవింద శ్రీ! కరపుణ్యాకర వాసుదేవ త్రిజగత్క ల్యాణ గోపాలకా॥)క॥ పరమపదవాసదుష్కృత! హరకరుణాకర మహాత్మ హతదితిసుతభా! సుర గోపికామనోహ ర! సరసిజదళనేత్ర భక్తజననుత గాత్రా॥) మాలిని॥ సరసహృదయవాసా చారులక్ష్మీవిలాసా! భరితశుభచరిత్రా భాస్కరాజ్ఞారినేత్రా! నిరుపమఘనగాత్రా నిర్మలజ్ఞానపాత్రా! గురుతరభవదూరా గోపికాచిత్తచోరా॥... ....

గద్య. ఇది సకలసుకవిజనానందకర బొప్పనామాత్యపుత్ర గంగనార్య ప్రణీతంబైన శ్రీ మహాభాగవత పురాణంబునందు ప్రియవ్రతుని సుజ్ఞానదీక్షయు బ్రహ్మదర్శనంబును ఆగ్నీధ్రాదులజన్మంబును ఉత్తమతామసరైవతులజన్మంబును ప్రియ వ్రతుండు వనంబునకు జనుటయు ఆగ్నీధ్రుం డప్సరస్త్రీని పరిగ్రహించుటయు వర్షాధిపతులజన్మంబును ఆగ్నీధ్రుండు వనం బునకుం జనుటయు నాభిప్రముఖుల రాజ్యంబును నాభియజ్ఞంబును ఋషభునిజన్మంబును ఋషభుని రాజ్యాభిషేకంబును భరతుని జన్మంబును ఋషభుండు తపంబునకు జనుచు నతులజ్ఞానంబుపదేశించుటయు భరతుని పట్టాభిషేకంబును భరతుండు వనంబునకు జనుటయు భరతుండు హరిణపోతంబునందుఁ బ్రీతిఁ జేసి హరిణగర్భంబున జనియించుటయు మరల విప్రసుతుండై జనియించుటయు విప్రుండు జండికాగృహంబునఁ బ్రతికి వచ్చుటయు సింధుపతి విప్రసంవాదంబును అను కథలం గల పంచమ స్కంధమునందుఁ బ్రథమాశ్వాసము. .... శ్రీ గోపాలకృష్ణపరబ్రహ్మణే నమః. ....

శ్రీమదాంధ్ర భాగవతము- పంచమస్కంధము ద్వితీయాశ్వాసము.

శ్రీకాంతాహృదయప్రియ! లోకాలోకప్రచారలోకేశ్వరసు! శ్లోకభవభయనివారక! గోకులమందారనందగోపకుమా రా॥)వ॥ సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుండగు సూతుండిట్లనియె॥)క॥ మునులార బాదరాయణి! యనఘాత్మకుఁడు మునియుత్త రాత్మజునకును! దివ్యనమోత్తకి భరతుచరితము! వినుపించుచు మఱియు నిట్లు వినుపించెఁ దగన్॥)గీ॥ పార్థివేంద్ర యుష్మత్ భరతాత్మ

కాంతుఁడై నా సుమతి భక్తిమ వర్తనమున విభుఁగా నజితేంద్రియ మిష్టులయిన పాషండులు దమమతంబు మిగులఁ దలఁచి పొగడి॥) క॥ ధర
ణీవల్లభ నిన్ను నా। నిరతంబును బుద్ధదేవునిం గొలిచిన యా। తెరఁగునఁ గొలిచెను సుమతి వి భా। సురమతి బోధించితపుడు సుమతిం బ్రీ
తిన్॥) వ॥ ఇట్లు పాషండబోధితుండయిన సుమతికి వృద్ధసేనయందు దేవతాజిత్తను పుత్రుండు జనించె వానికి దేవద్యుమ్నుం
డను సత్పుత్రుండాసురియందుఁ గలిగెఁ జెవద్యుమ్నునకు ధేనుమతియందుఁ బరమేష్ఠి జనియించె నతనికి సువర్చలయందు ప్ర
తీహుండను వాఁడు సుతుండయ్యె నప్పరమపురుషుండు సకలజనులకు బ్రహ్మోపదేశంబుఁ జేసి తాను శుద్ధాత్ముండయి హరి
స్మరణ సేయుచు యజ్ఞకరణనిపుణులగు ప్రతిహర్త ప్రస్తోత ఉద్గాతయను సత్పుత్రులం గాంచె నా ప్రతిహర్తకు స్తుతియందు
వ్యోమ భూమయను పుత్రద్వయంబుత్పన్నం బయ్యె నందు భూమునకు ఋషికుల్యయందు నుద్గీథుండను సుతుండు జనించె నత
నికి దేవకుల్యయందుఁ బ్రస్తోత గలిగె నా ప్రస్తోతకు వరరుత్సయందు విభుండను తనయుండుద్భవించె అతనికి రతియందు పృథు
షేణుండుదయించె నతనికి నాకూతియందు నక్తుండు గలిగె నా నక్తునకు రాజర్షి శ్రేష్ఠుండగు గయుండను మహాకీర్తిసంపన్నుం
డుదయించె॥ గీ॥ అట్టి గయుని వలన నఖిలజీవులఁ బ్రోవఁ। దలఁచి సాత్త్విక ప్రధానమయిన। యట్టి మేను దాల్చి యాత్మతత్త్వజ్ఞాను।
డగుచు నుండె హరినిజాంశమునను॥) వ॥ ఇట్టి మహనీయసుగుణాకరుండగు గయుని గాథానువర్ణనంబు పురావిదులగు మహా
త్ములచే నీ తెఱంగున నుతింపఁబడుచున్నది సావధానమనస్కుండవై యాలకింపుమని యిట్లనియె॥) సీ॥ ధర్మమార్గంబున ధారు
ణీజనులను బ్రేమతోఁ బోషణ ప్రేషణోప। లాలన శాసనలక్షణాదుల చేతఁ బోషింపుచును యజ్ఞములను యజ్ఞ। పురుషునీశ్వ
రుఁ జిత్తమున నిల్పి సేవించి స్వాంతమందున్న యీశ్వరునిఁ గాంచి। యఖిలజీవతతికి నానంద మొసగుచు నిగర్విమానంబున ధర
ణి నేలె। సత్యమందు మిగుల సత్సేవయందును। ధర్మమందు యజ్ఞకర్మమందు। గయుఁడు వసుధలోనఁ గంజాక్షుఁ డేకాని। మాన
వుండు గాఁడు మానవేంద్ర॥) వ॥ అట్టి మహాపురుషగుణగణపరిపూర్ణుండగు గయునికి దక్షకన్యకలగు శ్రద్ధా మైత్రి దయాదులు
మయంత వచ్చి కోరికలొసఁగ నతఁడు ప్రజలకు వసుంధర కామధేనువై పితుక వేదంబులు సకలకామంబుల నిచ్చుచుండ సంగరం
బున భంగంబు నొందిన రాజులప్పనంబులొసంగ విప్రులు ధర్మంబా యవపాలు పంచియిడ నిరంతర సోమపానంబును శ్రద్ధాది
శుద్ధభక్తియోగంబునుం గలిగి యొనర్చు యజ్ఞంబుల నింద్రాది దేవతలు దృప్తులయి యజ్ఞఫలంబుల నొసంగ బ్రహ్మాదితృణగు
ల్మలతాంతంబుగా సకలలోకంబుల వారి నిం దృప్తిం బొందింపుచు శ్రీహరిం దృప్తిఁ బొందఁ జేయుచు గయుండు పెక్కుకాలం
బు రాజ్యంబు నేలె అట్టి గయునికి జయంతియందు చిత్రరథ స్వాతి అవరోధనులను మువ్వురు కొడుకులు బుట్టిరి యా చిత్రరథు
నికి నూర్ణయందు సామ్రాట్టు వానికి నుత్కళయందు మరీచియా మేటికి బిందుమతియందు బిందుమతుండను వాఁడును ఆ బిందు
మంతునకు సరఘయందు మధువు మధువునకు సుమనస్సను దానియందు వీరవ్రతుండు ఆ వీరవ్రతునకు భోజయందు మన్యు ప్రమ
న్యువులను నిరువురును అందు మన్యువునకు సత్యయందు భువనుండును నతనికి దోషయందు త్వష్టయు ఆ త్వష్టకు విరోచనయం
దు విరజుండను వాఁడును జనించె నంత॥) క॥ ఆ విరజునకుదయించిరి। భూవినుత విషూచియందుఁ బుత్రశతంబు। న్నావల నొక కన్య
కయు। న్నావేళ సమస్తజనులు హర్షం బందన్॥) క॥ ఘనుఁడు ప్రియవ్రతువంశం। బునకుం దుదనైన విరజభూవిభువంశం। బును
దానలంకరించెను। వినుమింద్రావరజుఁ డయిన విష్ణుని మాడ్కిన్॥) క॥ అని పలికిన శుకయోగిం। గనుగొని యభిమన్యుసుతుఁడు గ
డు మోదముతో। వనజదళాక్షుని మహిమలు। వినిసంతసమందియనియె వేడుక మరియున్॥) వ॥ మునీంద్రా సూర్యరశ్మియుం
దాకంబు వర్తిల్లిన తత్త్రయుక్తంబయిన చంద్రకిరణంబు లెంత మేరఁ దిరుగు నంత దూరంబు ప్రియవ్రతుని రథనేమి ఘట్టనల
చేత సప్తద్వీపంబులును సప్తసముద్రంబులు నయ్యె నని పలికితివి ఆ ద్వీపసముద్రంబుల పరిమాణంబులు సవిస్తరంబులుగా నెఱిం
గింపుము గుణమయంబును స్థూలరూపంబును నైన శ్రీహరి శరీరంబగు నీలోకంబునందు నిలిపిన చిత్తంబ గుణంబును సూక్ష్మం
బు నాత్మజ్యోతియు బ్రహ్మంబు నైన వాసుదేవునియందు నిల్చుం గావున ద్వీపవర్షాది విస్తారంబు వినుపింపుమనిన శుకయోగీం
ద్రుండిట్లనియె॥) క॥ ధరణీవల్లభ వినుశ్రీ। హరిమాయాగుణవిభూతులగు జలనిధులున్। బరగిన దీవులు వర్షము। లరయంగా
గొలఁది వెట్టనలవియె జగతిన్॥) గీ॥ తెలిసినంత నేను దెలిపెద సంక్షేప। మునను చిత్తగించి వినుము దెలియ। నను శుకుఁ జెప్పఁ దొణ

శుకయోగివరుండుపదేశరూపముగా దెలిపే భూగోళస్వరూపాదినిర్ణయము.

గె నభిమన్యుసుతునకు। నింపుగా నా శుకమునీంద్రుఁ డిట్లు॥) వ॥ నరేంద్రా జంబూద్వీపంబు భూపద్మంబునకు మధ్యప్రదేశంబు
న లక్షయోజనంబుల వెడల్పునంతియ నిడుపునుం గలిగి కమలపత్త్రంబునుం బోలె వర్తులాకారంబైన సహస్రయోజనవరి

ముతాయామంబుగలనవవర్షంబులనష్టమర్యాదాగిరులనుంగలిగివిభక్తంబై యుండునందుమధ్యమవర్షం బిళావృతవర్షంబ
గునందుమధ్యప్రదేశంబునసువర్ణమయంబయి॥)క॥ భూపద్మమునకు మేరువు। దీపించుచుఁ గర్ణికాకృతిఁ దెంపగుచుం। బ్రాపై
కులగిరిరాజుగ। జూపట్టును సురగణాలిచోద్యంబందన్॥)సీ॥ మఱియునుదన్మేతుగిరిలక్షయోజనోన్నతమగుచుండియాసడి
మిదశము। విదితమయి పదియాఱు వేలుయోజనములునంతియ పాతునై యతిశయిల్లు। నామీఁదవిస్తారమురయుముప్పదిరెం
డు వేలయోజనముల వెలసియుండు। నాగిరికుత్తరంబందునీల శ్వేతశృంగపర్వతములునింగిముట్టి। యుండు రెండు వేలయోజ
నంబులదనుకఁ। బరపుగలిగిపూర్వపశ్చిమాయ। తంబుదక్షిణోత్తరంబునువిస్తార। మగుచుమిగులరమ్యమయిన రేంద్ర॥)వ॥
ఇట్లుపూర్వపశ్చిమంబులు లవణసాగరాంతంబులై యున్నసీమాపర్వతంబులయందునీల శ్వేతశృంగవత్పర్వతంబులు నిడి
వినియథాక్రమంబునదశాంశన్యూన ప్రమాణయోజనములుగలవిగానుండువీనిమధ్యప్రదేశంబున రమ్యక హిరణ్మ
యకురువర్షంబులను నామంబులఁగలవర్షంబులుండు వానివిస్తారంబులునవసహస్రయోజనంబులం గలిగిలవణసముద్రాం
తంబులయిక్రమంబుననీలాదిపర్వతదీర్ఘపరిమాణంబులనుండు నిళావృతవర్షంబునకుదక్షిణంబున నిషధహేమకూటహిమ
వత్పర్వతంబులను సీమాపర్వతంబులునుపూర్వపశ్చిమంబులు నిడుపునుదక్షిణోత్తరంబులువిశాలంబు నానీలాదిపర్వతము
లతీరుననుండు నాగిరులమధ్యప్రదేశంబున హరివర్ష కింపురుషవర్ష భారతవర్షంబులను నామంబులంగలవర్షంబులుండు
నాయిళావృతవర్షంబునకుఁ బశ్చిమంబున మాల్యవత్పర్వతంబు పూర్వభాగంబున గంధమాదనంబును సీమాపర్వతంబులు
పూర్వపశ్చిమంబులు నిడుపునుదక్షిణోత్తరంబులువిశాలంబులునగుచు నీలపర్వత నిషధపర్వతంబులఁగదిసి ద్విసహస్ర
యోజనంబులవిస్తారంబయియుండు మాల్యవత్పర్వతంబు పశ్చిమసముద్రాంతంబయి కేతుమాలవర్షంబును గంధమాదనపర్వ
తంబునకుఁ బూర్వభాగంబున సముద్రాంతంబగు భద్రాశ్వవర్షంబును మేరువునకుం బూర్వమున మందరపర్వతంబు దక్షిణం
బున మేరుమందరపర్వతంబులను పడమటిపార్శ్వంబులనుత్తరమునంగుముదపర్వతంబులను నామంబులం గలిగియయుత
యోజనోన్నతంబులయి మేరునగంబునకుమధ్యోన్నతమేధిస్తంభంబునకుం జతుర్ముఖంబులఁ బ్రహ్మస్వస్తంభంబులను బోలి
యుండు నా చతుస్తంభంబులయందును పర్వతశిఖరంబుల వెలుగొందు కేతువులనుంబోలె చూతజంబూకదంబన్యగ్రోధం
బులనువృక్షరాజంబులును క్రమంబున నొండొంటికి నేకాదశశతయోజనాయతంబును శతయోజనవిస్తారంబునుం గలిగి
యుండు మఱియు నాపర్వతశిఖరంబులఁ గ్రమంబునం బయోమధ్విక్షురసమృష్టజలంబులం గలిగి శతయోజనవిస్తారంబుల
యినసరోవరంబులు దేజరిల్లు నందుసుస్నాతులగువారలకు యోగైశ్వర్యంబులు స్వభావంబునం గలుగు మఱియు నందన చై
త్రరథ వైభ్రాజిక సర్వతోభద్రంబులను నామంబులంగలదేవోద్యానంబులు పర్వతశిఖరంబుల వెలుగొందుచుండు నం
దు దేవతాగణంబులు దేవాంగనలంగూడి గంధర్వులగీతనృత్యంబులు గనుంగొనుచు విహరింతురంత॥)ఉ॥ మందరపర్వతంబు
తుదిమామిడిపండ్లమృతోపమానమై। సుందరశైలశృంగసమానములై గిరిమీఁదనటిమా। కందఫలామృతంబుగలగంబడిజా
రినహోప్రవాహమై। యందరుణోదనామమున నద్భుతమై విలసిల్లు నెంతయున్॥)చ॥ కమమధురంబునన్ సురభిగంధము
చేనరుణప్రకాశతన్। వడిగొనిమందరాచలము వంతల క్రింతల జారియంతలోఁ। దొడితొడి నానిళావృతము ద్రోపుచు విం
తగఁ బూర్వవాహినై। నడుచు దరంగసంతతులనందరి నచ్చటఁ జేయు ధన్యులన్॥)గీ॥ ఆనదీజలంబులా నినయచ్చటి। యంబి
కానుచరులయంగగంధ। మంది పవనుఁడంత మనుజేశ పది యోజ। నములు సుట్టుపరిమళము లనింపు॥)గీ॥ మేరుమందరాద్రి
మీఁదజంబూఫలం। బులుమహాగజోపములుగ వ్రాలి। యవి సియంతతద్రసామృతంబల్లన। యమ్మహానగంబునందు బొడమి॥
క॥ అనుపమమగు జంబూనది। యను పేరను వెలసి లీలనరుగుచునంతం। ఘనతనిళావృతవర్షము। పనుపడ దడపుచును ధరణిఁ బ్ర
వహించుఁ దగన్॥)ఉ॥ ఆనదినీరుఁ ద్రోగిపద నైయటు మృత్తనిలార్కసంగతిన్। బూనిక మున్ విపాకమునఁ బొందుచు శుద్ధసువ
ర్ణజాతిజాం। బూనదనామమొందిసురముఖ్యుల కెల్లను భూషణార్హమై। మానుగవన్నెమించి కడుమం చిదియై విలసిల్లు నెంత
యున్॥)వ॥ మఱియును సుపార్శ్వనగాగ్రంబునం దుండు పంచవ్యాముపరిణాహబంధురంబులగునైదు మధుధారాప్రవాహం
బులు పంచముఖంబుల వెడలి సుపార్శ్వనగశృంగంబులం బడియిళావృతవర్షంబు పశ్చిమభాగంబుఁ దడుపుచుం బ్రవహించు
నా తేనియ యనుభవించువారలముఖమారుతసుగంధంబు శతయోజనపర్యంతంబు పరిమళించు॥)సీ॥ కుముదపర్వతశిఖాగ్ర
మున నుత్పన్నమైక నపట్టువటతరుస్కంధమధ్య। ముద్భవించు నట్టి పయోదధిఘృతమధు। గుడవిశిష్టాన్నంబులధికమయిన।

అంబరకేళ్యాసనాభరణాదివస్తువులుగోరి కెలుదీర్పుచునుగుముద। సర్వకాలంబులవటించుచు పూర్వకర్షముననుభవిం
పెల్లభోగ్యములును। పదలకొనసువారివశీవలితంబులు। దొలుఁగుమున్నగంధములును ఘాండు। సురణభరణముమునమునార
మంచెన్నడునుశీ। తోష్ణబాధ చెందకుండు రధిప॥) గీ॥ దేవదానవులునుదివ్యమునీంద్రగణ। ధత్త్వలాదినాగడగిలియు క్ర। యుల
నియుండు రాగిరీంద్రవనాలమునందు। హర్షమందిఘనవిహారలీల॥) వ॥ నరేంద్రా మేరునగేంద్రంబునకుఁబూర్వభాగంబు
నజఠరదేవకూటంబులుపశ్చిమంబునంబవనపారియాత్రలునసుపర్వతంబులునాలుగుదక్షిణోత్తరంబులు మందొంటికిన
ష్టాదశసహస్రయోజనంబులనిడుపునుపూర్వపశ్చిమంబులుద్విసహస్రయోజనంబుల వెడల్పునుదక్షిణంబునఁగైలాసక
రవీరంబులునుఉత్తరంబునత్రిశృంగమకరంబులును అనునామంబులుంగలదక్షిణోత్తరంబుల పర్వతంబులునాలుగుస
పూర్వపశ్చిమంబులనష్టాదశసహస్రయోజనంబులనిడుపునదక్షిణోత్తరంబులద్విసహస్రయోజనంబుల వెడల్పున్నగు
చునగ్నిపురుషునకుంబ్రదక్షిణంబగుచున్నపరిస్తరణలచందంబున మేరువునకుంబ్రదక్షిణంబుగా నష్టనగంబులు విలసి
యుండు మేరుశిఖరంబునదశసహస్రయోజనంబులనిడుపునంతియవిస్తారంబునగుచుసువర్ణమయంబయినబ్రహ్మపురంబు
దేజరిల్లుచుండు నాపట్టణంబునకునష్టదిక్కులయందునులోకపాలురపురంబులుండు॥) క। పరమేష్ఠిపట్టణంబున। హరిమున్ను
త్రివిక్రమణములందగనశ్వే। శ్వరచరణాగ్రనఖాహతి। బరువడిమార్ధాండమంతఁబగిలెనరేంద్రా॥) వ॥ ఇట్లుచరణనఖస్ప
ర్శంజేసి భేదింపంబడ్డయూర్ధ్వకటాహవివరంబువలననంతఃప్రవేశంబు సేయుచున్నబాహ్యజలధార శ్రీహరిపాదస్పర్శం
జేయుచుంజనుదెంచి సకలలోకజనంబులదురితంబులువాపుచుభగవత్పాదియను పేరందేజరిల్లుచు దీర్ఘకాలంబుస్వర్గంబు
నవిహరింపుచువిష్ణుపదంబునను త్తానపాదపుత్త్రుండునుంబరమభాగవతుండునయిన ధ్రువుండుతన కులదేవతయైన శ్రీహరి
పాదోదకంబుప్రతిదినంబునుభక్తియోగంబుననిమీలితనేత్రుండైయానందబాష్పంబులఁ రోమాంచితగాత్రుండైయత్యాద
రంబున నేడును శిరంబునధరియింపుచునున్నవాడతనికినధోభాగంబుననుండుమండలాధిపతులైనసప్తర్షులునుహరిపాదోద
కప్రభావంబు నెఱింగి తాముబొందుతపస్సిద్ధియాకాశగంగాజలంబులస్నానములగుటయేయనిసర్వభూతాంతర్యామియగు
నీశ్వరునియందుభక్తిసలిపియితరపదార్థాపేక్ష సేయక మోక్షార్థిముక్తిమార్గంబుబహుమానంబు సేయు తెఱంగునబహు
మానయుక్తంబుగాఁదమజటాజూటంబులయందు నేడునుధరియింపుచుండుమరు॥) సీ॥ అంతనసంఖ్యంబులైనదివ్యవిమానసం
కులంబులనువిశాలమయిన। దేవమార్గంబునదిగివచ్చిచంద్రమండలముదోపుచు మేరునగశిఖాగ్ర। మునసునాబ్రహ్మదేవుని
పట్టణమునకువచ్చియంచులజతుర్ద్వారములను। వరుసతోదీర్ఘప్రవాహంబులగుచును బ్రవహించియమలప్రభావములను। న
దులుగులవణసాగరాంతంబులుగనాలు। మోములందునాల్గునామములను। తన్నుఁగన్నవారితనవారిదోగిన। వారికెల్లనమృ
తవారియగుచు॥) వ॥ ఇట్లుసితయనుపేరవినుతినొందినయమ్మహానదీప్రవాహంబుబ్రహ్మసదనపూర్వద్వారంబున వెడలికే
సరావలయంబుండడపుచుగంధమాదనాద్రికింజనిభద్రాశ్వవర్షంబుంబావనంబు సేయుచుఁబూర్వలవణసాగరంబునంబ్రవే
శించుచక్షువనుపేరఁదేజరిల్లెనదీర్ఘప్రవాహంబుపశ్చిమద్వారంబున వెడలిమాల్యవత్పర్వతంబునంబడికేతుమాలవర్షం
బుఁబవిత్రంబు సేయుచుఁబశ్చిమలవణార్ణవంబునంగలయుభద్రయనుపేర వెలుగొందినయతులప్రవాహంబుత్తరద్వారం
బున వెడలికుముదనీలశ్వేతాఖ్యపర్వతశిఖరంబులంగ్రమంబునఁబ్రవహింపుచుశృంగనగంబునకుంజని మానసోత్తరంబు
గుకురుభూములఁబవిత్రంబు సేయుచునుత్తరలవణసాగరంబుఁజేరుఅలకనందయనుప్రఖ్యాతిగాంచినయమ్మహానదీప్రవా
హంబుబ్రహ్మసదనదక్షిణద్వారంబున వెడలియత్యంతమర్గమంబులైనభూధరంబులఁగడచిహేమకూటహిమకూటనగం
బులనుత్తరించియతివేగంబునఁగర్మక్షేత్రంబగుభారతవర్షంబుఁబావనంబు సేయుచుదక్షిణలవణాంబుధిఁగలయునంత॥)
సీ॥ జగతిలోమేరువాదిగఁబర్వతములకుఁబుత్రికలయినట్టిపుణ్యతీర్థ। ములు వేలసంఖ్యలుగలవుజంబూద్వీపమందుభారతవ
ర్షమురయగర్మ। భూమిఁదక్కనవర్షములుదివంబుననుండిభువికివచ్చినవారుపుణ్యశేష। ములుభుజింపుచునుండ్రు భూస్వర్గ
మనఁదగునావర్షముననుండునట్టివార। లయుతసంఖ్యవత్సరాయువులయుతమాతంగబలులు దేవతాసమాను। లతులవ
జ్రదేహులధికప్రమోదితు। ల ప్రమత్తులార్యులనఘులధిప॥) వ॥ మరియునుసురతసుఖానందంబునమోహంబునైనసుంగై
కొనక సకృత్ప్రసూతులగుచుననవరతంబునుత్రేతాయుగకాలంబునుంగలిగిప్రవర్తింతురీయష్టవర్షంబులయందునుదేవ
తాగణంబులుతమభృత్యవర్గంబులత్యుపచారంబులు సేయుచుండనెల్లఋతువులయందుంగినలయకుసుమఫలభరితంబు

ములనలతాదులశోభితంబులగువనంబులంగలవర్షనిధిసీమ ద్రోణులయందుసమలా [illegible] ంబులు [illegible]
బులంగలపరోవరంబులయందుమనుజులకుక్క [illegible] రంబులపనివినోదంబులుగలిగి [illegible] నిత్యమాయహారంబులచేత
నానావిధంబులయినకోలంకులయందును దే [illegible] గనలకామోద్రేకంబులయినవిలాసవిలోకనంబులచేతవి [illegible]
డినమనోదృష్టింగల దేవగణంబులువిచిత్రవిస్తారంబులంగలిగి యిచ్చావిహారంబులుసేయుచుండుదురు॥ క॥ ఈనవవర్ష
ములయం। దానారాయణుండుపుతచ్ఛిద్యనవవర్షములలో। ననుగ్రహమునకైను। జ్ఞానంబీవల్లభల్లీలజరియించుచుండగ॥ శ్రీశ
సుధన్విళావృతవర్షాధిపతియైనపురహరుండావర్షమునవనంబు। నందమనుండుటవనస్థాయంబికాశాపవశంబున నావనస్థల
మునందు। నెవ్వరువచ్చిననింతులైయుండురావనమందుపార్వతియనుదినంబునంగనాజనసహస్రపరివృతంబులతోడవస
మలోచనుగొల్చునటులభక్తినట్టిశివునిగౌరియాయిళావృతవర్ష। మునఁబుట్టిగుజనులుమోదమునను। గదిసితత్ప్ర
కాశకమంత్రతంత్రముల(బూజ జేసితలతు రెపుడు॥ క॥ భద్రాశ్వవర్షమందుభద్రశ్రవుడనెడిసేరంబ
రగుచుఁదపనీ।యాద్రిసమధైర్యుఁడగుచున।ముద్రాంతంబైనజగతిఁబొలుపుగనేలున్॥ క॥ ఆవరవరునమ్రప్రియతము।డై
నహయగ్రీవమూర్తినవధృతంబున।ధ్యానస్తోత్రజపాను।ష్ఠానాదులఁబూజఁజేసిసజ్జనులంతన్॥ గీ॥ తత్ప్రకాశకృత్ప్ర
ధానమంత్ర(స్తోత్ర)ధ్యానసం।సిద్ధిజేసిముక్తిఁజెందిరప్పు। డట్టివర్షమందునాహయగ్రీవుని।దలచికొలచిమిగులధన్యులగుచు॥
సీ॥ హరివర్షపతియైననరహరినినిశంబునందున్నజనులుమహాత్ములయిన। దైత్యదానవులలోత్తములుప్రహ్లాదాది పెద్ద
లుగూడిసంప్రీతితోడ। సుస్థానులయిభక్తిఁజూపుచునందురురమ్యదుకూలాంబరములుదాల్చి।తత్ప్రకాశకమంత్రతం
త్రజపస్తోత్రపాఠతధ్యానతపఃప్రధానులయినసత్పూజలనుజేసియచలబుద్ధి।శ్రీనృసింహునిజేరిపూజించియతని।కరు
ణనొందుచుచతులప్రకాశులగుచు। భక్తిముక్తులఁగైకొంద్రుభూపవర్య॥ వ॥ మరియుకేతుమాలవర్షంబునందుభగవంతుండు
శ్రీదేవికిసంతోషంబునొసఁగుటకుఁగామదేవరూపంబుననుండునమ్మహాపురుషునియస్త్రతేజఃప్రకాశంబునఁ బ్రజాపతి
దుహితలగురాత్ర్యధిదేవతలగర్భంబులుసంవత్సరాంతంబునిర్జీవంబులైస్రవించునాకామదేవుండునుతనమతివిలాసలీ
లావలోకనసుందరభ్రూమండలసుభగవదనారవిందకాంతులంజేసిశ్రీరమాదేవినిరమియింపంజేయుభగవన్మాయారూపి
ణియగుశ్రీదేవియుప్రజాపతిపుత్రికలునుపుత్రులునైనరాత్రింబగళ్లంగూడికామదేవస్తోత్రపాఠకపూజాధ్యానాదు
లంబూజింపుచుండునంత॥ క॥ విమలమతిఁజిత్తగింపుము। రమణీయంబయినవిపులరమ్యకమనువ।ర్షమునకునధిదైవతమా।
నమరంగామత్స్యరూపమగుహరిదలపన్॥ గీ॥ అట్టివర్షమునకునధిపతియైయున్న।మనువుపుత్రపౌత్రమంత్రివరులఁ।
గూడిమత్స్యమైనకుంభినీధవుదిత్త।మతులభక్తియుక్తిహత్తుకొలుపు॥ గీ॥ తత్ప్రకాశకృత్ప్రధానమంత్రస్తోత్ర।ములను
ధర్మకర్మములను [illegible] ।ములనుజనులుసేసిపుణ్యులయిభుక్తిము।క్తులనుబొందుచుందురెలమితోడ॥ క॥ వినుమహిర
ణ్మయవర్షం।బునకుంగూర్మావతారమునుదాల్చినయా।వనజోదరుఁడధిదేవత। యనఘుఁడుపితృపతిమహాత్ముఁడర్యముఁ
డునృపా॥ క॥ ఆవర్షమందునర్యముఁ। డావర్షజనంబుగూడిహరిఁజిత్తములో। భావింపసంస్తవంబులు।గావింపుచుగాంచుత
తనికైవల్యంబున్॥ క॥ అరయఁగసీతాలక్ష్మణ।పరివృతుఁడయివచ్చిరామభద్రుఁడుగడిమిం।బరగనధిదేవతగుకిం।పురుషమ
హావర్షమునకుభూపవరేణ్యా॥ గీ॥ అట్టిరామభద్రునంజనీసుతుఁడుకిం।పురుషగణముఁగూడిపూజఁజేసి। తత్ప్రకాశకప్ర
ధానమంత్రస్తోత్ర।పఠనముల్లనుదగనుపాస్తిఁజేయు॥ సీ॥ భారతవర్షాధిపతియైనబదరికాశ్రమమునన్ననారాయ
ణుండు।నరనాథయామహాత్ముని నారదాదులు భారతవర్షంబుప్రజలప్రేమఁ। బాయకచేరియుపాస్తిఁజేయుచుసాంఖ్య
యోగంబునుపదేశముచితవృత్తి।వందియుందఱునుగృతార్థులయియట్టినారాయణదేవునారాధనంబు।చేసియాత్మఁజాలఁ
జింతించితత్ప్రకా।శకములయినమంత్రసంస్తవములఁ।బూజఁజేసిముక్తిఁబొందుచునుందురు।గచలనయినభక్తినమదినం
బు॥ క॥ భారతవర్షమునందుల।సారాంశములైనపుణ్యశైలంబులుగం।భీరప్రవాహములుగల।వారయనెఱిగింతువానినవనీ
నాథా॥ వ॥ మలయపర్వతమునుమంగళప్రస్థమును మైనాకంబును త్రికూటంబును ఋషభపర్వతంబును కూటకమునుకో
ల్లమునుసహ్యపర్వతంబును వేదగిరియును ఋష్యమూకపర్వతంబును శ్రీశైలంబును వేంకటాద్రియును మహేంద్రంబును
వారిధరంబును వింధ్యపర్వతంబును శుక్తిమత్పర్వతంబును ఋక్షగిరియును పారియాత్రంబును ద్రోణపర్వతంబును చిత్ర
కూటంబును గోవర్ధనాద్రియును రైవతకంబును కకుభంబును నీలగిరియును కాకముఖంబును ఇంద్రకీలంబును రామగిరి

యునాది నాగకులస్రవంతులుంగల పర్వతంబులు గలవు; ఆ పర్వతపుత్రికలయిన నదులు తామ్రపర్ణియు కృతమాలయు వైహాయసియు కావేరియు వేణియు పయస్వినియు శర్కరావర్తయు తుంగభద్రయు కృష్ణవేణియు భీమరథియు గోదావరియు నిర్వింధ్యయు పయోష్ణియు తాపియు రేవానదియు సురసయు నర్మదయు చర్మణ్వతియు సింధువును అంధయు శోణయు మహానదియు వేదస్మృతియు ఋషికుల్యయు త్రిసామయు కౌశికియు మందాకినియు యమునయు సరస్వతియు దృషద్వతియు గోమతియు సరయువును రోధస్వతియు సప్తవతియు సుషోమయు శతద్రువును చంద్రభాగయు మరుద్వృధయు వితస్తయు అసిక్నియు విశ్వయు ననుమహానదులును బ్రహ్మపుత్రయు శోణయు నను నదంబులును నిట్టి మహాప్రవాహంబులీ భారతవర్షంబునం గలవందు స్నానంబులు నాచరించుచు మనుష్యులు కీర్తిం జెందుదురు. మఱియు నీ భారతవర్షంబున జన్మించిన పురుషులు శుక్ల లోహిత కృష్ణవర్ణ రూపంబులుగు త్రివిధకర్మంబులం జేసి క్రమంబుగ దేవ మనుష్య నరకగతులను త్రివిధగతులం బొందుదురు. వినుము రాగద్వేషాదిశూన్యుండును ఆత్మారాముండును అనాధారుండును నగు శ్రీవాసుదేవ కూర్తియందు చిత్తంబు నిలుకడం జేసి భక్తియోగంబున నారాధించెడు వారు అవిద్యాగ్రంథిదహనంబు గావించుటం జేసి పరమభాగవతోత్తములు పొందెడు ఉత్తమగతినిం జెందుదురు. గావున భారతవర్షంబు మిగుల నుత్తమమని మహాపురుషులిట్లు స్తుతింపుచుందురు. (ఉ॥ భారతవర్షజంతువుల భాగ్యము లేమని చెప్పవచ్చు నీ భారతవర్షమందు హరిపల్కుల బుట్టు జీవకోటికిం। ధీరతతో దదత్త్వముపదేశము సేయుచుం జెల్మి సేయుచు। న్నారయ బాంధవాకృతిం గృతార్థులఁ జేయుచునుండు నెంతయున్॥ (క॥ తనజన్మకర్మములను। గొనియాడెడి వారికెల్లఁ గోరిన వంతన్। దనివొంగ నొసగుచు మోక్షం। బనయము కృపఁ జేయు కృష్ణుఁ డవనీనాథా॥ (వ॥ ఇట్లు భారతవర్షంబునందు జనంబులకు నెద్దియును సాధ్యంబు లేదు. నారాయణస్మరణ సకలదురితంబుల నడంచుఁ. దన్నామస్మరణరహితంబులయిన యజ్ఞతపోదానాదులు దురితంబుల నడంపలేవు. బ్రహ్మకల్పాంతంబు దాఁటి కెడియితర స్థానంబుల నుండినను జన్మభయంబున భీతిల్లుచు నుండుటకన్న భారతవర్షంబునందు క్షణమాత్రంబు మనంబున సర్వసంగపరిత్యాగంబు జేసిన పురుషశ్రేష్ఠునకు శ్రీమన్నారాయణపదప్రాప్తియను శుభంబున సంభవించుఁ గావున నట్టి యుత్తమమగు నీ భారతవర్షంబు గోరుచుందురు. మఱియు నెక్కడ వైకుంఠుని కథావాసన లేకుండు నే దేశంబున సత్పురుషులైన పరమభాగవతులు లేకుందురు. ఏ భూమిని యజ్ఞేశ్వరుని మహోత్సవంబులు లేకుండు నదియు నింద్రలోకంబైనను జందగదు. జ్ఞానానుష్ఠానద్రవ్యకలాపంబు చేత మనుష్యజాతిం బొందితపంబున ముక్తిం బొందకుండెనేని మృగంబుల మాడ్కి నతండు దనకుం దానె బంధనంబు నొందు. భారతవర్షంబునందు ప్రజలచేత శ్రద్ధాయుక్తంబుగా ననుష్ఠింపంబడ్డ యజ్ఞంబులయందు వేల్వంబడ్డ హవిస్సుల నుపేక్షనామంబులం బుండరీకాక్షుండందెఁ దనమీఁది భక్తియ నిక్కంబుగాఁ జేయునట్టి భారతవర్షంబునందలి ప్రజలమీఁద నంగరుణించి సర్వేశ్వరుండు అపరసౌఖ్యంబుల నొసఁగుచుండు. జంబూద్వీపంబున సగరాత్మజులశ్వమేధాశ్వంబు నన్వేషింపంబూని భూఖననంబు సేయుటం జేసి స్వర్ణప్రస్థ చంద్రశుక్ల ఆవర్తన రమణక మందేహారుణ పాంచజన్య సింహళ లంక యను నెనిమిదియుపద్వీపంబులుం గలిగె. (సీ॥ లక్షయోజనములు లవణాబ్ధిపరివృతమగుచు జంబూద్వీపమతిశయిల్లు। విను రెండులక్షలు విస్తృతముగను ప్లక్షద్వీపమిక్షురసాబ్ధిచేత। నావృతమయియుండు నారూఢముగ నందు వృక్షంబు ప్లక్షంబు విదితముగను। తనరు నా ద్వీపంబు తరునామమహిమ చేమిగులఁ బ్లక్షంబన మించి రహిని। యందు సంచరించునట్టి వారలకగ్ని। దేవుఁ డమరు నాదిదేవతయుగ। నందులోన నా ప్రియవ్రతసుతుఁ డగు। నిధ్మజిహ్వుఁ డను మహీవరుండు॥ (వ॥ నరేంద్రా! యా యిధ్మజిహ్వుండా ప్లక్షద్వీపంబు నేడు వర్షంబులుగ విభజించి యందు నా వర్షనామధారులుగా నుండఁ దనపుత్రులగు శివ యశస్య సుభద్ర శాంత క్షేమ అభయ అమృతులనియెడు నేడుగురనేడు వర్షంబులకధిపతులం గావించి యిధ్మజిహ్వుండు తపంబునకుం జనియె. నా వర్షంబులయందు మణికూట వజ్రకూట ఇంద్రసేన జ్యోతిష్మద్ధూమ్ర సువర్ణ హిరణ్యగ్రీవ మేఘమాలలను నామంబులం గల సప్తకులపర్వతంబులును అరుణయు నృమణియు ఆంగిరసయు సావిత్రియు సుప్రభాతయు ఋతంభరయు సత్యంభరయు నను సప్తమహానదులును నా నదులయందు స్నాతులగుచు గతపాపులైన హంస పతంగ ఊర్ధ్వాయన సత్యాంగులను నామంబులం గల చాతుర్వర్ణ్యంబు గలిగి యుండు. ఆ దేశంబునందుండెడు పురుషులు సహస్రవత్సరజీవులును దేవతాసములును దృష్టిమాత్రంబున క్లమస్వేదాది రహితంబగు నపత్యోత్పాదనంబు గల వారలగుచు వేదత్రయాత్మకుండును స్వర్గద్వారభూతుండైన భగవత్స్వరూపియగు సూర్యుని వేదత్రయమున సేవింతురు. ప్లక్షద్వీపంబాదిగా మీఁది ద్వీపపంచకమందలి పురుషులకు నాయురింద్రియ బలౌజస్త్వంబులును తేజోబలం

బులును తోడ నెజ నియింపుచుండు॥ క॥ ప్లక్షద్వీపము ద్విగుణిత। లక్షయుత సాధ్విసుట్టి రావిలసిల్లున్। ఇక్షురసోదద్విగుణం। బక్షయముగ శాల్మలీమహాద్వీపమిలన్॥ వ॥ అందు శాల్మలివృక్షంబు ప్లక్షాయామంబై తేజరిల్లు నావృక్షరాజంబునకు నధోభాగంబున పతత్త్రిరాజు గానుండు గరుత్మంతుని లకడ నివసించు నా శాల్మలివృక్షంబు పేర నాద్వీపంబు శాల్మలిద్వీపంబన విలసిల్లు నాద్వీపపతియైన ప్రియవ్రతాత్మజుండగు యజ్ఞబాహుపుత్ర నపుత్రులగు సురోచన సౌమనస్య రమణక దేవబర్హ పారిభద్ర ఆప్యాయనులనియెడు వారి పేర నావర్షంబుల నేర్పరచి యావర్షంబులయందే స్వకుమారులనభిషిక్తులం జేసె నా వర్షములయందు స్వరస శతశృంగ వామదేవ కుముద ముకుంద పుష్పవర్ష శతశ్రుతులను పర్వతసప్తకంబును అనుమతియు సినీవాలియు సరస్వతియు కుహూ రజని నంద రాకయనను సప్తమహానదులు శ్రుతధర విద్యాధర వసుంధర ఇధ్మధర సంజ్ఞలగు నావర్షపురుషులు భగవత్స్వరూపుండును వేదమయుండును ఆత్మస్వరూపియునగు సోముని వేదమంత్రంబులచే నారాధింతురు ఆద్వీపంబులక్ష చతుష్టయపరిమితయోజనవిస్తృతంబగు సురాసముద్రముచే నావృతమై తేజరిల్లు నంత॥ సీ॥ భూనాథ యా సురాంభోధికి జుట్టుగా నుండు కుశద్వీపమొప్పు మీఁద। దొరమై తద్ద్విచతుర్లక్ష యోజనంబులను విస్తారమై సాలు మిగుల। నందుఁ గుశస్తంభ మనిశంబు దేవతాకల్పితంబై నట్టి కాంతి చేత। దిక్కులు వెలిగించు ద్వీపంబునకుఁ దన పేరను సత్కీర్తి పెంపు సేయు। నట్టి దీవికి యధిపతియగు ప్రియవ్రతాత్మజుండు హిరణ్యరేతస్సనంగఁ। దనరు భూపతి దన సుత నామములను। వర్షములు సేసెనత్యంతహర్షమునను॥ వ॥ ఇట్లు హిరణ్యరేతస్సు వసుదాన దృఢరుచి నాభిగుప్త సత్యవ్రత విప్ర వామదేవులను నామంబులఁ గల పుత్రుల నామంబుల సప్తవర్షంబులం గావించి యాకుమారుల నందు నిలిపి తాను తపంబునకుం జనియె నావర్షంబునందు బభ్రు చతుశ్శృంగ కపిల చిత్రకూట దేవానీక ఊర్ధ్వరోమ ద్రవిణులను నామంబులం గల సప్తగిరులును రసకుల్యయు మధుకుల్యయు శ్రుతవిందయు మిత్రవిందయు దేవగర్భయు ఘృతచ్యుతయు మంత్రమాలయు ననుసప్తమహానదులును ఆనదీజలంబులఁ గృతమజ్జనులగుచు భగవంతుండగు యజ్ఞపురుషుని కుశల కోవిదాభియుక్తులను కులములఁ గల వర్షపురుషులారాధింపుచుందురు॥ సీ॥ ఆ కుశద్వీపంబు నరికట్టుకొని యుండు నెనిమిది లక్షల ఘనస్ఫురద్ధి యాఘృతసాగరంబవ్వల షోడశలక్ష యోజనముల లలితమగుచు। నుండు క్రౌంచద్వీపము ర్వీశ యందు మధ్యప్రదేశంబున నట్టి దీవి। పేరు గాఁ దన పేరఁ బెద్ద గాఁ జేసిన క్రౌంచాద్రి గల దానగంబు మున్ను। షణ్ముఖుండు దివ్యశరమున ఘనసితం। బంబు దూయ నేయఁ బాల వెల్లి। గరిమఁ దడపుచుండు వరుణుండు రక్షింప। నం దమిగుల భయము నొందకుండె॥ వ॥ నరేంద్రా యా క్రౌంచద్వీపపతియగు ఘృతపృష్ఠుండు దన కుమారుల పేరం గల యామ మోద మధువహ మేఘపృష్ఠ సుధామ భ్రాజిష్ఠ లోహితార్ణవ వనస్పతులను వర్షంబుల నభిషిక్తులం జేసి పరమకల్యాణగుణయుక్తుండైన శ్రీహరి చరణారవిందంబులు సేవింపుచుండ తపంబునకుం జనియె నావర్షంబులయందు శుక్ల వర్ధమాన భోజన ఉపబర్హణ ఆనంద నందన సర్వతోభద్రములను సప్తసీమాపర్వతంబులును అభయ అమృతౌఘయు ఆర్యకయు తీర్థవతియు తృప్తిరూపయు పవిత్రవతియు శుక్లయు ననుసప్తనదులయందు నుజ్జ్వలపవిత్రోదకంబుల ననుభవింపుచు గురు ఋషభ ద్రవిణక దేవక సంజ్ఞలం గలిగి వరుణదేవుని నుదకాంజలులం బూజించుచున్న చాతుర్వర్ణంబులం గలిగి యుండు॥ సీ॥ జగతీశ వినుము క్రౌంచద్వీపమును జుట్టి యుండు షోడశలక్ష యోజనముల। విస్తారమై పాలవెల్లి యందున శాకద్వీప మతుల ప్రకాశ మొందు। దండి మై ముప్పది రెండు లక్షల యోజనముల విస్తారమై యమరి యుండు। నందున శాకవృక్షము మోదమా ద్వీపమును సుగంధంబునఁ బెనఁగఁ జేసి। యంత దన పేర దీవి ప్రఖ్యాత మమరఁ। జేసి యం దనిమిషులఁ బ్రసిద్ధి కెక్క। నందు మేధాతిథియు కర్తయగుచు నుండె। తవిలి వేడుకతనము నందనులఁ జూచి॥ వ॥ మఱియు నా ప్రియవ్రతపుత్రుండయిన మేధాతిథి తనపుత్రుల పేరం గల పురోజవ మనోజవ వేపమాన ధూమ్రానీక చిత్రరథ బహురూప విశ్వధారులను సంజ్ఞలం గల సప్తవర్షంబులయందు వారలకుఁ బట్టంబు గట్టి శ్రీహరిపాదసేవ సేయుచుఁ దపోవనంబునకుం జనియె నా శాకద్వీపంబునందు ఈశాన ఉరుశృంగ బలభద్ర శతకేసర సహస్రస్రోతో దేవపాల మహానసములను సీమాగిరులును అనఘ ఆయుర్ద ఉభయస్పృష్టి అపరాజిత పంచనది సహస్రస్రుతి నిజధృతియు ననుసప్తనదులును ఆనదీజలంబులు పయోగింపనచ్చటివారలు ప్రాణాయామంబుఁ జేసి విధ్వస్తరజస్తమోగుణంబులం గల్గి పరమసమాధిని వాయురూపుండైన భగవంతుని సేవించు ఋతవ్రత సత్యవ్రత దానవ్రత సువ్రత నామంబులం గల చాతుర్వర్ణులనుం గలిగియుండు। సీ॥ అట్టి శాకద్వీపమరికట్టి తత్ప్రమాణంబున దధిసముద్రంబు వెలుఁగు। నందుకుఁ బరివృతంబై పుష్కరద్వీపమిలఁ జతుష్షష్టిలక్షల విశాల।

మున్మహాదేవియందయుత కాంచనపత్త్రములఁ గల్గి కమలగర్భునకు వాసనంబగు పంకేరుహంబుండు నాద్వీపమధ్యంబునను నొక్కమానసోత్తరంబనంగ బర్వతంబుండుఁ దనకుఁ బూర్వాపరములనుండు నట్టి వర్షములకు రెంటికి నెల్ల నిలచిన మర్యాద | యగమునంగఁ జాలసొగసు నొందు ||) వ|| ఇట్లుఁ గనకులోపలి వెలుపలి వర్షంబుల రెంటికి మర్యాదాచలంబునుం బోలియున్న మానసోత్తరపర్వతంబయుతయోజనవిస్తారంబును నంతియ యౌన్నత్యంబును గలిగియుండు నానగంబునకు నలుదిక్కులయందును నాలుగులోకపాలుర పురంబులుండు నామానసోత్తరపర్వతంబు తుద సూర్యరథచక్రంబు సంవత్సరాత్మకంబై యహోరాత్రంబులయందు మేరుప్రదక్షిణంబు సేయుచుండు నాపుష్కరద్వీపాధిపతియగు వీతిహోత్రుండు రమణక ధాతక నామంబులం గల పుత్రులిరువుర వర్షద్వయంబునందు నభిషిక్తులం జేసి తాను పూర్వజులేగిన తెఱంగున భగవత్కర్మశీలుండగుచుఁ దపంబునకుం జనియె నంత ||) క|| మనుజేశ్వర యావర్షం | బున నప్పుడు సంచరించు పురుషులు పద్మా | సనునిదఁగ నర్చనారా | ధన సేయుదు రచలబుద్ధి తాత్పర్యమునన్ ||) క|| ధరణీవల్లభ విను పు | ష్కరదీవిం దలప లేరు చాతుర్వర్ణ్యుల్ | పరగగ భేదములేకన్ | సరసతసములగుదు రందు సకలజనంబుల్ || వ|| మరియు నాపుష్కరద్వీపంబు చతుష్షష్టిలక్షల యోజనవిస్తారంబయిన శుద్ధోదకసముద్రముద్రితంబగుచుండు నవ్వల లోకాలోకపర్వతంబుండు శుద్ధోదకసముద్రలోకాలోకపర్వతంబుల నడుమ రెండుకోట్ల యోజనవిస్తారంబై నిర్జనభూమి దర్పణోదరసమానంబై దేవతావాసయోగ్యంబుగా నుండు నా భూమిం జేరిన పదార్థంబు మరలఁ బొందనశక్యంబుగా నుండు నటమీఁద లోకాలోకపర్వతం బెనిమిదికోట్ల యోజనంబులు సువర్ణభూమియు సూర్యాదిధ్రువాంతంబులగు జ్యోతిర్గణంబుల మధ్యంబున నుంచుటం జేసి లోకాలోకపర్వతంబనఁ దగియుండు పంచాశత్కోటియోజనవిస్తృతంబగు భూమండలమానంబునకు తురీయాంశ ప్రమాణంబు గల లోకాలోకపర్వతంబు మీఁద నఖిలజగద్గురువగు బ్రహ్మచేత చతుర్దిశలయందు ఋషభ పుష్కరచూడ వామన అపరాజిత సంజ్ఞలం గల దిగ్గజంబులు నాలుగును లోకరక్షణార్థంబు నిర్మితంబై యుండు నంత ||) సీ|| తనదు విభూతులై తనరిన యా దేవబృంద తేజశ్శౌర్యబృంహణార్థమై భగవంతుఁడునగు నాదిదేవుండునైన జగదీశ్వరుం డచ్యుతుండు | సరిలేని ధర్మవిజ్ఞాన వైరాగ్యములయిన విభూతుల నలరియున్న | యట్టి విష్వక్సేనుఁడాదిగా వెలుగు పార్షదులతోఁ గూడి ప్రశస్తమయిన | నిజవరాయుధదోర్దండ నిత్యసత్వుఁ | డగుచు నాపర్వతంబుపై నఖిలలోక | రక్షణార్థంబు కల్పపర్యంతమతఁడు | యోగమాయావిరచితుఁడై యొప్పుచుండు ||) ఇట్లు వివిధమంత్రగోపనార్థంబాన గాక్రంబున నున్న భగవంతుని దక్క లోకాలోకపర్వతంబునకు నవ్వల నెవ్వలకు సంచరింపనశక్యంబై యుండు బ్రహ్మాండంబునకు సూర్యుండు మధ్యగతుండై యుండు నాసూర్యునకు నుభయపక్షంబులయందు నిరువదేనుకోట్ల యోజనపరిమాణంబున నండకటాహంబుండు నట్టి సూర్యుని చేత నాకాశ దిక్స్వర్గాపవర్గంబులును నరకంబులును నిర్ణయింపఁబడు దేవ తిర్యఙ్మనుష్య నాగ పక్షి తృణ గుల్మలతాది సర్వజీవులకును సూర్యుండాత్మయగుచునుండు ||) క|| కరము మరాగంబున నీ | ధరణీమండలపు సన్నిధానం బెల్లన్ | నరవర యెఱుగం జెప్పితి | మరి జెప్పెద విను ముదవ్యమానం బెల్లన్ ||) ...

❀ భగోళవిషయము. ❀

గీ|| కమలజాండమధ్యగతుండైన సూర్యుండు | భరితమైన యాతపంబు చేత | మూఁడులోకములను మించి తపింపంగఁ జేసి కాంతినొందఁ జేయుచుండు ||) వ|| ఇట్లు భాస్కరుం డుత్తరాయణ దక్షిణాయన విషువులను నామంబులం గల మాంద్యతీవ్రసమానగతుల నారోహణావరోహణస్థానంబులయందు దీర్ఘహ్రస్వసమానంబులుగాఁ జేయుచుండు ||) గీ|| మేషతులలయందు మిహిరుండహోరాత్రు | లందు దిరుగు సమవిహారములను | పరగ వృషభాదిపంచమాసములను | క్కొక గడియ రాత్రి దక్కనడచు ||) గీ|| మింది వృశ్చికాది పంచమాసములను | క్కొక్కగడియ రాత్రి నిక్కనడచు | దివములందు నెల్లదిగజారు నొక్కొక్క | గడియ నెలకుఁ దప్ప | కారమునను ||) వ|| మరియు నివ్విధంబున దివసంబు లుత్తరాయణ దక్షిణాయనముల వృద్ధిక్షయంబుల నొంద నొక్కయహోరాత్రంబున నేకపంచాశదుత్తర నవకోటి యోజనంబుల పరిమాణంబు గల మానసోత్తరపర్వతంబున సూర్యరథంబు తిరుగుచుండు నామానసోత్తరపర్వతంబునం దూర్పున దేవధానియను నింద్రపురంబును దక్షిణంబున సంయమనియను యమనగరంబును పశ్చిమంబున నిమ్లోచనియను వరుణపట్టణంబును నుత్తరంబున విభావరియను సోమునిపుటభేదంబును తేజరిల్లుచుండు నా పట్టణంబులయందు ముదయ మధ్యాహ్నాస్తమయ నిశీథంబులనియెడు కాలభేదంబులను భూత ప్రవృత్తి నివృత్తి నిమిత్తం బచ్చటి జనులకుం బుట్టింపుచుండు సూర్యుఁ డెప్పు డింద్రనగరంబుననుండి గమని

యనుచును బలుకుదు రెల్లవారును స్వర్థ రేచ్ఛులగుచు। వంతలో నదినశశాంక మండలములఁ గరుణఁ బ్రోవఁ దలఁచి హారిసాద
ర్శనంబు వచ్చు ననుభయంబున నైదాఱు గడియలకును రా హువడఁగియుండుఁ॥ క॥ నరవర యారాహువునకును సరసతవా
క్రిందసిద్ధచారణవిద్యాధరులయుత యోజనంబులఁ దిరము గవసియుండిరీలఁ దిరుగుదురచటన్॥ క॥ పరికింప సిద్ధవిద్యాధ
రులకుపరి వేలు క్రిందదరిలక యక్షుల్। మరియును భూతప్రేతలు। జరియింతురు రాక్షసులు పిశాచులు గొలువన్॥ గీ॥ వారికిం
జదగిలి వాయువశంబునఁ జలయుచుండు మేఘమండలంబు। మేఘమండలంబుమీఁద గుచుండు భూమండలంబు క్రిందనుం
డునదెప॥ వ॥ అట్టి భూమండలంబు క్రింద యోజనాయుతాంతరంబున నడచి యాయాముంబు గలిగి క్రమంబున నొండొంటి
కిం గ్రిందగుచు నతల వితల సుతల రసాతల తలాతల మహాతల పాతాళ లోకంబులుండు నట్టి బిలస్వర్గంబులయందు నుపరిస్వర్గం
బునకధికంబైన కామభోగంబులను ఐశ్వర్యానందములను సుసమృద్ధవనోద్యాన క్రీడావిహారస్థానంబుల ననుభవింపుచు
దైత్యదానవ కాద్రవేయాది దేవయోనులు నిత్యప్రముదితానురక్తులగుచుఁ గళత్రాపత్య సుహృద్బంధు దాసీదాసపరిజ
నులతోఁ జేరుకొని మణిగణఖచితంబులగు నతిరమణీయగృహంబులందుండు నీశ్వరుని వలనం జేటులేని కాయంబులం గలిగి వివి
ధమాయావిశేషవినిర్మితనూతనకేళీసదనవిహారణమండపవిచిత్రోద్యానాదులయందు కేళీవినోదంబుల సలుపుచుండు
యుందురంత॥ సీ॥ అట్టి పాతాళంబులందు నమయకల్పితములగు పుటభేదనములయందు। బహురత్ననిర్మిత ప్రాకారభవ
నగోపురసభాచైత్యచత్వరవిశేష। ములయందు నాసురామలమిథునములచే శుక పిక శారికానికరసంకులములశోభిల్లుగృ
త్రిమభూములను గల గృహములచేనలంకృతములగుచు। కుసుమఫలసుగంధికిసలయస్తబకసం। తతులచేత నవనతంబులయి
న। వృక్షరాజంబులందుల వెలయుచుండు। శారికాకీరపికములు సంతతంబు॥ వ॥ మఱియు నానావిధజలవిహంగమమిథునం
బులం గలిగి నిర్మలజలపూరిలంబులై మత్స్యకులసంచారక్షుభితంబులయి నకుముదకువలయకల్హార లోహితశతపత్రాధి
కంబులఁ దేజరిల్లెడు సరోవరంబులం గలయుద్యానవనంబులయందుఁ గృతనికేతులై స్వర్గభూములనతిశయించిన వివిధవిహా
రంబులం గలిగియహోరాత్రాది కాలవిభాగభయంబు లేక మహాప్రవరుండైన శేషునిశిరోమణిదీధితులచే నంధకారోప
ద్రవంబు లేక యెల్లప్పుడు దివసాయమానంబుగా నుండు నాలోకంబునం దుండు నఖిలజనులు దివ్యౌషధిరసరసాయనంబుల ననవర
తంబు నన్నపానంబులుగా సేవించుటం జేసి యచ్చటి వారలకు నాధివ్యాధులును వళితపలితంబులును జరారోగంబులును శ
రీరవైవర్ణ్యంబులును స్వేదదౌర్గంధ్యంబులును గలుగక పరమకల్యాణమూర్తులగుచు హరిచక్రభయంబు దక్కనన్యం
బగు మృత్యుభయంబు నొందకనుందురదియునుంగాక॥ గీ॥ అట్టి పాతాళలోకంబునఁ జొచ్చి విష్ణుచక్రమెప్పుడేని యుఁ బ్రవే
శంబు నొందు నప్పుడెల్లను దైత్యకులాంగనలకు। గర్భసంపదలందందఁ గఱగుచుండు॥ చ॥ అతలములందునమ్మయుని యాత్మ
జుఁడయి బలాసురుండు సన్న్యతిజరియించు షణ్ణవతిమాయలఁ గూడి వినోదమందుచున్। సుతలములందు నేడు నొక కొంద
ఱు నచ్చటి మాయ జెందిసం। తతము జరించుచుండ దుగుదప్పని మోహనిబద్ధచిత్తులై॥ వ॥ అట్టి బలుని యావలింతలను స్వైరి
ణులు కామినులు పుంశ్చలులను స్త్రీగణంబులు జనియించిరా కామినీజనంబులు పాతాళంబు ప్రవేశించిన పురుషునికి హాటక
రసంబని యెడు సిద్ధరసఘుటికనిచ్చి రసిసిద్ధుం గావించి యతనియందు స్వవిలాసావలోకానురాగస్మితసల్లాపోపగూహనా
దులనిచ్ఛావిహారంబు సలుపుచుండ నా పురుషుండును మదాంధుండయి తానే సిద్ధుండనియును నాగాయుతబలుండనియును దలం
చి నానావిధరతిక్రీడలఁ బరమానందంబు నొందుచుండు॥ సీ॥ హాటకేశ్వరుఁడైన యంబికాధీశుండు వితలంబునందుల వేడ్క
నిలిచి। తనము పార్షదభూతతతులతో బ్రహ్మసర్గోపబృంహణమునకొక్కచోట। పార్వతీసంభోగపరుఁడగుచుండగా వార
లవీర్యంబువలనఁ బుట్టి। నట్టి మహాటకి యని యెడి నదియని లాగ్ని లుభక్షించి యంతనుమియు। నదియు హాటకమను పేరనతిశ
యిల్లి। వన్నెమీఱుచు శుద్ధసువర్ణమయ్యె। నా సువర్ణంబు నాలోకమందునున్న। జనులకెల్లను వినుతభూషణములయ్యె॥ సీ॥ ఆ
క్రిందసుతలంబునందు మహాపుణ్యుఁడగు విరోచనపుత్రుఁడయిన యట్టి। బలిచక్రవర్తి యాపాకశాసనునకు ముదమొసగఁగో
రి యదితిగర్భ। మున వామనాకృతిఁ బుట్టియంతటఁ ద్రివిక్రమరూపమున నలోకత్రయంబు। నాక్రమించిన దానవారా
తిచేత ముంగల వయియాబడిన యింద్రత్వమిట్లు। గలుగువాఁడు పుణ్యకర్మసంధానుఁడు। హరిపదాంబుజార్చనాభిలాషుఁ। డ
గుచు శ్రీరమేశు నారాధనము సేయు। చుండు నెపుడు నతిముదాత్సవమున॥ వ॥ నరేంద్రా సకలభూతాంతర్యామియును
తీర్థభూతుండునైన వాసుదేవునియందుఁ జిత్తంబు గలిగి బుద్ధిన భూదానంబున నసాక్షాత్కరించిన మోక్షఫలంబు గదు

గాని పాతాళస్వర్గరాజ్యంబులు ఫలంబులుగా నేరవైన నెవ్వరికి మోక్షంబు సాక్షాత్కృతంబుగాకుండుటం జేసి లోకప్ర
దర్శనార్థంబు పాతాళస్వర్గరాజ్యంబులిచ్చె। యుతపతనప్రస్ఖలనాదులందు నవివశుండయినను నా నామస్మరణంబు సేయుపు
రుషుండు కర్మబంధంబులవలన విముక్తుండగుచు సుజ్ఞానంబునం బొందు నట్టి వాసుదేవుం డాత్మజ్ఞానప్రమోషణము సేయు
మాయామయంబులయిన భోగైశ్వర్యంబుల నెల్ల నెట్లిచ్చు ననవలవదు భగవంతుండు యాచనఁ జేసి సకలసంపదలఁ జేకొని
శరీరమాత్రావశిష్టునిం జేసి వారుణపాశంబులం గట్టి విడిచిన నప్పుడు బలీంద్రుం డిట్లనియె॥)సీ॥ పరమేశ్వరునకు నెప్పటి పదార్థ
ములందుఁ దృష్ణ లేకుండుట దెలిసి వాఁడు। యింద్రాదులెల్లను పేంద్రునిఁ బ్రార్థించి యడిగిరి గాని శ్రీహరికిఁ గోరి। కలు లేవు
మిక్కిలి గంభీరమగు మహాకాలస్వభావంబు గలుగుచుండు। నరయంగ మన్వంతరాధిపత్యమును లోకత్రయంబును నెంత
గానఁ దలప। మత్పితామహుండు మానవంతుండు ప్రహ్లాదవిభునిఁ జూచి హర్షమంది। యెద్దియైన గోరుమిచ్చెదననుటకు। నం
తలోనయూశ్వరాజ్ఞఁ దెలిసె॥)వ॥ ఇట్లు గృతార్థుండై పిత్ర్యంబయిన రాజ్యంబు నెల్లఁ బరమేశ్వరదాస్యంబు కోరెనా ప్రహ్లా
దచరిత్రకథనావసరమున నీతండ్రికి నీకును విశేషముగా నేపురుషుండు భగవదనుగ్రహంబుఁ బొంద నోపునని పుండరీకా
క్షుండు నానతిచ్చిన వాక్యంబులు వక్ష్యమాణగ్రంథంబున విస్తరించెద నా బలిచక్రవర్తిగృహద్వారంబున నఖిలలోకగురుం
డయిన శ్రీమన్నారాయణుండు గదాపాణియును నిజజనానుకంపితుండును శంఖచక్రాద్యాయుధధరుండును నగుచు నిప్పుడు
ను తేజరిల్లుచుండు నట్టి బలిద్వారంబున లోకంబులఁ గెలువ నిచ్ఛయించె నుదగ్రీవుం డుల్లంఘితశాసనుండై ప్రవేశంబు గా
వింప నా యాదిపురుషుండు దన పాదాంగుష్ఠంబున యోజనాయుతాయుతంబులం బారఁజిమ్మె నంత॥)క॥ ఆసుతలమునకుఁ
గ్రిందై। భాసిల్లుఁ దలాతలంబు ప్రభవందు మయుఁ। డాసురపురనిర్మాతయు। వాసిగఁ బొగడొందియేలు వసుధాధీశా॥)చ॥
పురహరుచేర మేశ్వరుఁడు భూతహితార్థముగాఁ బురత్రయిం। బరుమగ నీరుఁ జేసె శరణాగతు నా మయుఁ గాచియెంతయుం।
గరుణ తలాతలంబునకుఁ గర్తగ నిల్పిన నున్నవాఁడు శ్రీధరుని సుదర్శనంబునకుఁ దప్పి విముక్తభయుండు గాఁ దగన్॥)క॥ తల
పగ నా క్రిందమహా। తలమునఁ గద్రువఘాటితనయులు సర్పం। బులు గలవు పెక్కుశిరములు। నలరంగాఁ గ్రోధవశగణావళి
యనఁ గన్॥)వ॥ మరియును కుహక తక్షక కాళియ సుషేణాదిప్రధానులైన వారలతులశరీరంబులం గలిగి యాదిపురుషుని
వాహనంబైన పతగరాజభయంబున ననవరతంబును ద్విజితులగుచు స్వకళత్రాపత్యసుహృద్బాంధవసమేతులై యుండుదు
రా క్రింద రసాతలంబున దైత్యులు దానవులును బణినివాత కవచ కాలకేయులను హిరణ్యపురనివాసులగు దేవతాశత్రువులు
మహాసాహసులును తేజోధికులునగుచు సకలలోకాధీశ్వరుండైన శ్రీహరి తేజంబునం బ్రతిహతులై వల్మీకంబు నందున్నడం
గియున్న సర్పంబుల చందంబున నింద్రదూతయగు సరమచే జెప్పఁబడెడు మంత్రాత్మకవాక్యంబులకు భయంబు నొందు
చుండుదురు॥)క॥ ఇందుకులోద్భవ వినుమా। క్రిందటి పాతాళమునను గ్రీడింపుచు నా। నందము నొందుచు నుండును। సందడిపడి
నాగకులము చతురతతో డగ॥)వ॥ ఇట్లు వాసుకిప్రముఖులయిన శంఖ కులిక మహాశంఖ శ్వేత ధనంజయ ధృతరాష్ట్ర శంఖచూ
డ కంబళాశ్వతర దేవదత్తాదులైన మహానాగంబులు అయిదు నేడు పది యునూఱు వేయు శిరంబులం గలిగి ఫణామణికాంతు
లం జేసి పాతాళతిమిరంబునుఁ బాపుచుండుదురు॥)సీ॥ పాతాళలోకంబు పాఁతున శేషుండు వెలయంగ ముప్పది వేలయో
జనంబుల వెడలుపునను నేకచుట్టుగాఁ జుట్టుకనుండు విష్ణుని మహోగ్రమయిన దాను శరీరమయిన యనంతాఖ్యసంకర్ష
ణుండుండు సంతతంబు। నట్టి యనంతనామాళి పూజ్యుని మస్తకమున సిద్ధార్థంబుకరణి ధరణి। యంత నా విభుండు నఖిలలోకం
బుల సంహరింపఁ గోరి చండకోపావేశత స్సృజనఁ జేయువరుస నేకాదశ। రుద్రమూర్తుల నెడు రౌద్రయుతుల॥)గీ॥ అట్టిరుద్ర
మూర్తులతుల త్రినేత్రులు। నఖిలశూలహస్తులగుచునుందు। రందుసున్న ఫణికులాధిపుల్ శేషుని। పాదపంకజముల భక్తి జే
రి॥)గీ॥ నమ్ములగుచు ననుదినంబును మౌళిరత్నముల చేతఁ గడు ముదంబు నొంది। కోరికలు దలిర్ప నీరాజనంబుల। నిచ్చుచుందు
రెప్పుడును ప్రీకలను॥)వ॥ మరియు నాసంకర్షణమూర్తిం జేరి నాగకన్నియలు కోరికలం గల వారలగుచు నెప్పెడి శరీరవిలాసం
బులం జేసి యగురు చందన కుంకుమ పంకంబులను లేపనంబులు సేయుచు సంకర్షణమూర్తి దర్శన స్పర్శనాదుల నుదోచ్ఛిత మక
రధ్వజావేశిత చిత్తంబులం గలిగి చిరునవ్వులోలలయన ధికాభిలాషం జేసి స్మితావలోకనంబుల సవ్రీడితలై యవలోకింపుచుం
డ ననంతగుణంబులం గల యనంత దేవుం డుపసంహరింపంబడిన క్రోధంబుఁ గలిగి లోకంబులకు క్షేమంబు గోరుచును దాను
రసిద్ధ గంధర్వ విద్యాధర మునిగణంబుల ననవరతంబు ధ్యానంబు సేయ సంతతసంతోషాతిశయంబున మ్రాన్గన్ను వెట్టుచు సల

తగీతవాద్యంబుల నానందంబు నొందుచుఁ దన పరిజనంబుల నతిస్నేహంబున నవలోకింపుచు నవతులసీగంధపుష్పరసా
మోదిత మధుకర వ్రాత మధురగీతంబులం గల వైజయంతీ వనమాలధరియింపుచు నీలాంబరధరుండును హాలధరుం
డునగుచు నితండు మహేంద్రుండో హరుండో యనుచుఁ జనంబులు వలుకుచుండఁ గాంచనాంబర ధరుండయి ముము
క్షువులు ధ్యానంబులు సేయ నధ్యాత్మవిద్యాయుక్తంబై నయానందహృదయగ్రంథిని భేదించునట్టి శేషుని స్వాయంభువుం
డగు నారదుండు తుంబురు ప్రభృతులగు ఋషిశ్రేష్ఠులతోఁ జేరుకొని కమలాసనుని సభాస్థానంబునందు నిట్లు స్తుతియించు
నంత॥ సీ॥ ఓలి మై యెవ్వని లీలావినోదముల్ జన్మ సంరక్షణక్షయములకును। హేతువులగుచుండు నెవ్వని చూపుల జనియిం
చు సత్వరజస్తమంబు। లెవ్వని రూపంబు లేకయు బహువిధంబులను జగత్తుల బ్రోచుచుండు। నెవ్వని నామంబు లెఱుఁగక
లచిన యంతన మరితంబులడగుచుండు। నట్టి సంకర్షణాఖ్యుండు ననవ్యయుండు। నైన శేషుని వినుతి సేయంగదరమె। తలప నెవ్వ
డు వాఙ్మనంబులకు నిక। మూడు లోకంబులందును భూతతతికి॥) గీ॥ మరియుఁ బెక్కగు తుల మాబోటి వారల। బ్రోవఁదలచి
శేషమూర్తి సాత్విక స్వభావమొందెఁ గణకతో నట్టి శేషునకు మ్రొక్కుచుండు మనుదినంబు॥) వ॥ మరియు నా శేషుని నెవ్వం
డేనియు నాకస్మికంబుగ నైనను నార్తుండగుచు నైన ననుస్మరించిన మాత్రమున నఖిలపాపంబులం బోలసి సకలశ్రేయస్సులం
బొందునట్టి శేషుని నేము ముముక్షువులాశ్రయించి ధ్యానంబొనర్చి భవబాధ నిర్ముక్తులగుమ రతని ఫణంబులయందు భూగోళరి
బణుమాత్రంబగుచు నుండు ననంతవిక్రమంబుగను సహస్ర జిహ్వలుగల పురుషుండై నాఁడని పలుకుచుందురు ఆయ
నంతుండు పాతాళంబుననుండి సకలలోకహితార్థంబు భూమిని ధరియించునని లోకతిర్యఙ్మనుష్యగతులను లోకస్థితియును
శుకయోగీంద్రుండు వినుపించి యింక నేమి వినుపింతు నెఱిగింపుమని నంబరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రునకిట్లనియె॥
క॥ మునివర లోక చరిత్రంబు నవ్యముగ మహావిచిత్రముగనట్లుగ నా। కును వినుపించితివంతయుఁ। బను పడి నాచిత్తమందుఁ బొ
డకనిలిచెఁ॥) అనిన శుకయోగీంద్రుండిట్లనియె॥) గీ॥ జంతుజాలములకు శ్రద్ధలు త్రిగుణాత్మ। కములుగాన వారి కర్మగతు
ల। తారతమ్యములను కలిగియున్నయు పిపి। ధంబులగుచు సంతతంబునుండు॥) వ॥ నరేంద్రా ప్రతిషిద్ధలక్షణంబగు నధర్మం
బాచరించు నరుని శ్రద్ధావిపరీతముగాఁ బ్రవర్తిల్లునట్టి వానికిఁ గలిగెడు కర్మఫలంబును విపరీతంబుగానె యుండుఁ గావున న
నాద్యవిద్యా కామ ప్రవర్తనలవల్లఁ బెక్కు తెఱంగులఁ గలిగెడు కర్మగతుల సంగ్రహంబుగ నెఱింగించెదనని శుకుని తోఁ బరీ
క్షిన్నరేంద్రుండిట్లనియె॥) గీ॥ మునివరేణ్య నరకములు ముజ్జగంబుల। యందో యంతరాళమందో వెలియో। యివియుఁ గా
దేశమందుండు భూవిశేషములో తెలియఁబలుకు సంతసమున॥) వ॥ అనిన శుకయోగీంద్రుండిట్లనియె॥ .. ..

శ్రీ శుకయోగి పరీక్షిత్తునకుపదేశరూపముగా నరకలోకవర్ణనమును దెలుపుట.

క॥ ఎడ తెగక ముజ్జగంబులఁ। గడపల నైయామ్యదిశను గదలక నిలుచుఁ। గడు ఘోరములుగ నరకము। లడరంగా నంతరాళ
మందుల నధిపా॥) వ॥ మరియును దక్షిణంబున నగ్నిష్వాత్తాది పితృగణంబులు తమ గోత్రజులకు మేలు గలుగుటకొఱకు సత్యం
బులగు నాశీర్వాదంబుల నొసగుచుండు మరచ్చోటి పితృపతియగు శమనుండు తనలోకంబునకుం జనుదెంచు జంతువుల కర్మం
బులకుం దగిన ఫలంబుల నిచ్చి శిక్షింపుచునుండు నందు తామిస్రంబును అంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును
కుంభీపాకంబును కాలసూత్రంబును అసిపత్రవనంబును సూకరముఖంబును అంధకూపంబును క్రిమిభోజనంబును సందం
శమును తప్తోర్మియును వజ్రకంటక శాల్మలియు వైతరణియు పూయోదయు ప్రాణరోధయు విశసనంబును లాలాభక్షము
ను సారమేయాదనంబును అవీచిరయంబును రేతఃపానంబును అను ఏకవింశతి మహానరకంబులును మరియును క్షారకర్దమం
బును రక్షోగణభోజనంబును శూలప్రోతమును దందశూకంబును అవటనిరోధనంబును పర్యావర్తనంబును సూచీముఖంబును
నసప్తవిధ నరకంబులతోఁ నష్టావింశతి నరకంబులు గలవని కొందరు నొడువుదురందు॥) క॥ పరపుత్ర కళత్రంబులఁ। బహిం
పగనపహరించు పాపాత్ముఁడు। ఘోరపాశబద్ధుఁడయి యమ। పురుషుల చేనధిక బాధ బొందుచునుండుఁ॥) వ॥ మరియు
వివిధంబున బాధితుండగుచు తామిస్రనరకంబునం బడి యనశనాద్రిపాతన దండతాడన తర్జనాది బాధలం జెందికడు భయం
బున మూర్ఛలం బొందుచుండు॥) క॥ పర కాంత నెవ్వఁడేనియు। పురుషుం డుండంగ మొఱఁగి పొందిన యమకిం। కరులతఁ బట్టి వ
చిత్తమునఁ బడవైతురంధతామిస్రమునఁ॥) వ॥ నరేంద్రా యెవ్వఁడేనియుఁ గుటుంబపోషణార్థంబు పరులకు ద్రోహంబు
సేయు నా నరుండు రౌరవ నరకంబునం బడు నెవ్వండిహలోకంబునందు స్వశరీరపోషణార్థంబున సంచరించు భూతద్రోహ

త్మసుఖంబులయియుండు పశుపక్షిమృగాదుల బాధించు నాయా మృగంబులు రురురూపంబులం దాల్చి యట్టి పాపిజనుల నా
నావిధయాతనల బాధించుటం జేసి రౌరవ మహారౌరవ నరకంబుల నంబడు నెవ్వండేనియు దేహపోషణార్థంబు మూఢుండై
బిలవిరోధంబుఁ జేసి వధించు వానిఁ గ్రూరుండై యప్పుడు సురిం గుంభీపాకనరకంబుల యందుఁ గాలతప్త తైలంబులం బెట్టు బా
ధలం బొందింతురు ॥ సీ ॥ తల్లిదండ్రులకును ధరణీసురులకును నహితంబు జేసిన యట్టి వాఁడు । కాలసూత్రంబను కడుఁదీవ్ర నర
కంబున నమసనంఖ్యయయుతయోజ । నాయతపాత్రాదులందు మలసూర్యుం పై మీఁద గ్రిందను వహ్నిమిగులమండ । నత్యం
తక్షుత్పిపాసల చేతను బాధితుండగుచుండుఁ బాయ కెపుడు । పరువు వెట్టుచున్నఁ బడియున్న నిలిచిన । గదలుచున్న జాల
మొదిగియున్న । బాధఁ బొందుచుండు పశురోమముల లెక్క । వరుసనపరిమేయవత్సరములు ॥ వ ॥ మరియు వేదమార్గంబు విడిచి
పాషండమార్గంబు లాచరించు పురుషుని నసిపత్రవనంబునందు యమకింకరులు తఱుమ నడచుచు పరిహసింపుచుండ నోలి వేధ
న్నాయసపత్రంబు లిరుగెలంకుల శరీరంబు ద్రెంపుచుండ నడుగడుగున మొఱపెట్టుచుండ బాధింపుచుండుదురు ॥ క ॥ దండింపఁ దగ
గని వారల । దండించిన విప్రవరుల తనువులు ముట్టం । దొడఁగించిన దుర్మతులం । దండింతురు కాలసూత్రనరకములందున్ ॥ గీ ॥ మఱి
యునట్టి మష్టమానవుఁ గింకరుల్ । విరిచి చెఱకుఁ గోల విరిచినట్లు । బాధ బెట్టుచుండ బడి మూర్ఛఁ జెందుచుఁ । బొరలు వెట్టుచుం
డు భూపవర్య ॥ వ ॥ నరేంద్రా యెవ్వండేనియు నీశ్వరకల్పితవృత్తిఁ గల జంతువుల హింసించునట్టి వాని నంధకూపంబను నర
కంబునం బడవైచిన నందు మనతండు వొల్లినాను జేసిన భూతద్రోహంబున వచ్చు వివిధ క్రూరపక్షిమృగపశుసర్పమశకమత్కు
ణమక్షికాముల చేత హింసం బొందుచు మహాంధకారంబునందు నిద్రానుభవసుఖలేశంబును లేక కుశరీరంబునందు జీవుం
డు నుంబోలె మృతప్రాయుండై యుండు నంత ॥ క ॥ తన కలిమి నెవ్వండేనియు । దన బాంధవవరులఁ గూడి తగఁ గుడువక తా । ను
ను వాయసంబు భక్షిం । చినవాఁ డిర్వందిన్న వానిఁ ఘనమెయి చలన్ ॥ క ॥ క్రిమిభోజనమవియెడి నర । కమునం బడి క్రిములె
తూఁడు గాఁ గుడుచు చుండా । గ్రిమియగుచు లక్షపరిమా । ణములఁ గల క్రిమికుండమునాటుక యుండున్ ॥ వ ॥ మఱియు నీ భూ
లోకంబున నెవ్వండేనియు నపిపన్నుండై చౌర్యవృత్తిచే బ్రాహ్మణాదుల హిరణ్యరత్నాది ద్రవ్యంబుల నపహరించునట్టి పు
రుషుని నగ్నివర్ణంబు లగునయఃపిండంబుల నగ్నితప్తంబు లగుకాలంబుల నతని శరీరంబునందు వియ్యుచుండుదురు మఱియు
ను మదనాతురులగుచు స్త్రీపురుషులగమ్యాగమనంబులు సేసినట్టి వారి నియమలోకంబున నతితీక్ష్ణకశాతాడితులం జే
సి యయఃమయంబులయిన యుష్ణప్రతిమల నాలింగనంబు సేయింతురు ॥ గీ ॥ సర్వజంతుజాలసంగమ మొందెడు । వానిఁ బట్టి క
ట్టి వజ్రదంష్ట్ర । కములు గలుగునట్టి ఘనతర శాల్మలీ । తరువులందు జేర్చి దంతు రెపుడు ॥ గీ ॥ పార్థివేంద్ర నరులు పాషండదర్శ
నములఁ గుచు ధర్మమార్గ మడచె నేని । వాఁడు నరకమందు వైతరణీనది । మునుఁగ కెపుడు బొరలిపడుచునుండు ॥ వ ॥ మఱియునట్టి వై
తరణీనదియందు జలగ్రాహంబులు దిగి విభక్షింపం బ్రాణంబులు నిర్గమింపఁదను పాపంబులు చ్చరింపుచు విణ్మూత్రపూయ
శోణితకేశనఖాస్థిమేదోమాంసవసావాహిని యగు నందుఁ దప్తుఁడగుచు నుండు నంత వృషలీపుత్రు కామినులం బొంది శౌచాచా
రంబులం బాసి గతలజ్జుండై పశువుం బోలి వర్తించు నెవ్వని యత్తం డను నరకంబునం బొందియందు పూయవిణ్మూత్రలాలా
శ్లేష్మపూర్ణార్ణవంబందు ద్రొబ్బంబడిన అతిబీభత్సంబులగు నా ద్రవ్యంబుల భక్షియింపుచుండు ॥ క ॥ శునకముల బెంచియె
వ్వం । డనయంబును వేఁటసలిపి యాత్మార్థము గాఁ । వనమృగముల హింసించెడు । మనుజాధమున స్త్రములను మర్దింతురొగిన్ ॥ గీ ॥
ద్రవ్యలోభమున మదాంధుఁడై పశు । వులను జంపి జన్నములను జేయు । వానిఁ బట్టి యమునివారలు గోయుచు । నుందు రెపు
డుమిగుల సందడిలుచు ॥ వ ॥ కామమోహితుండై యెవ్వండేనియు వనభార్యచేత రేతఃపానంబు సేయించు నా పాపాత్ముని
రేతోహ్రదంబునం ద్రోచియా రేతంబు నె పానంబు సేయింతురు రాజపుత్రులైనను చోరులైనను ధనికుల గ్రామంబు
లపై బడియందు గృహదాహంబు సేయువారలను విషాదుల వల్లనన్యులఁ జంపెడు వారలను వజ్రదంష్ట్రలం గల పంచశ
తసప్తశతశునకంబు లెడతెగక తెగి విభక్షింపుచుండు ॥ సీ ॥ లంచంబు గొని సాక్షి వంచించి యనృతంబుఁ బలికెడు పాపాత్ము బ
ట్టి కట్టి యంతమహావీచియను నరకమునందు శతయోజనోన్నత శైలశిఖర । మునఁదల క్రిందుగా నునిచి యధోముఖంబుగ బ
ట్టఁ ద్రొబ్బి పడఁబొబ్బలిడుచు । కల్లోలములు లేనికడులాకరము వ్రాలె వటుల మైయున్న పాషాణమందు । పడిన యంతన దేహం
బు వగిలి పెక్కు । తునకలై పాసియు విగూడికొనుచునుండు । నుండి యాకులమును నొందుచుండుఁ గాని । చావులేకుండు నా పాపా
త్ముఁడు నృపవరుఁడ ॥ గీ ॥ సోమయాజి భార్యఁ గామించి బొందిన । వానిఁ గపటమద్యపానసోమపానమును విడిచినవానిఁ గాసరంబు సేయు

స్త్రీయులనుబట్టిసంభ్రమమున॥ గీ॥ తెలుపు (వ్రో)కిల్ల హోమువితిష్మవట్టగమోచి। యలనముఖమునందునగ్నివర। యొ
గినుగాచివ త్త్ర ముసనుండగానుకల్ల। నీరు ప్రోతురే చినిష్ఠురమున॥ వ॥ మరియునీచవర్ణుండునీవ్రసలుపుచుండసోదానవి
ద్యాచారంబులంబెక్కలకవమానంబు సేయువాండు క్షారకర్దమంబనునరకంబునందునధోముఖుండగుచు బాధలంబొందు
స్త్రీపురుషులెవ్వరేనియుశరీరరతులాగ్యంబుపశువులంమానవులంబలియిచ్చి సేయువారలనునిరయంబునందు యమకిం
కరులుసురియలందునిమిత్తరక్తంబుపానంబు సేయుచుంబారాడుచుండుదురుగ్రామారణ్యంబులయందుజంతువు - శూ
లప్రోతలంగాపించిహింసంపుచుహర్షించుచున్నవారలనునరకంబునందుశూలప్రోతలం జేసి నల్కుప్పపాసాపరులగుచుం
డంగంకగృధ్రాదులుతీక్ష్ణతుండాగ్రంబునందిగిచిభక్షింపుచుండుమరియుఘోరస్వభావంబునంజంతుపీడనంబుగావించెడు
పాపాత్ములదందశూకంబనునరకంబునందునైదు నేడుముఖంబులసర్పంబులుదఱచుచునుండు॥ గీ॥ ఎనయదొడ్డిలోసనిడ్డ
లోనైననుపశుపతంగహారిణపక్షి నెల్లంబట్టిహింససేయుపాపాత్ము పిమ్మవహ్ని। ధూమశిఖలద్రొబ్బుదురువృపాల॥ క॥ త
నయింటికివచ్చినసుజనునిఛి గ్రోధదృష్టిజూచినవానిం। గనుంగివలవజ్రదంష్ట్రలం। దనరినయాకంకగృధ్రతతిభక్షిం
చుఱ॥ సీ॥ ధనవంతుండగుమానవుండుగణకంధన్యోపకారంబులం। ఘనతంజేయకయుండె నేనియమలోకంబందుసూచీము
ఖం। బనునాపద్గతిబట్టి త్రోచియుదిగాపైయున్న భూతంబటం। చును బాశంబులబట్టికట్టివడితో నొప్పింతురత్యుగ్రులై॥ గీ॥
నరవరేణ్యయిట్టినరకములు యమలోకమందుగలవుమరిసహస్రసంఖ్యలంమశనునకూతలనిశంబుబాధింతు। రవనిధర్మ
దూరులయిననరుల॥ గీ॥ ధర్మవంతులెల్లందప్పకస్వర్గంబు। నందుభోగసమితిబొందుచుండు। రెలమిఁబుణ్యపాపముల శేష
ములవల్లఁబుట్టుచుందురవనిపుణ్యచరిత॥ వ॥ నరేంద్రా మోక్షమార్గంబుమున్నెవినపించితినిప్పుడు నీకెరిగించిన వెల్లనుబ్ర
హ్మాండకోశంబునంగలవనిపురాణంబులువలుకుచుండునట్టి బ్రహ్మాండంబుశ్రీమన్నారాయణునిస్థూలశరీరం బగుటంజేసి
బ్రహ్మాండంబెవ్వరువర్ణింతు రెవ్వరువిందురు వారలకుసకలశ్రేయస్సులుంగలుగునీశ్వరస్థూలశరీరంబు దెలిసినవారికి శ్ర
ద్ధాభక్తులంజేసిస్థూలదేహంబు నెఱుంగవచ్చుభూద్వీపవర్షసరిదద్రినభస్సముద్రపాతాళదిఙ్నరకతారాగణలోకసంస్థి
తంబయినశ్రీహరిసకలజీవనికాయంబై యద్భుతంబైనస్థూలశరీరంబువినుపించితినని॥ చ॥ జలజభవాదిదేవమునిసన్నుత
తీర్థపదాంబుజాతనిర్మలనవరత్ననూపురవిరాజితకౌస్తుభభూషణాంగయుజ్జ్వలతులసీమరందమదవాసనవాసితదివ్య
దేహశ్రీనిలయశరీరకృష్ణధరణీధరభానుశశాంకలోచనా॥ క॥ శ్రీతరుణీహృదయస్థిత। పాతకహరసర్వలోకపావనభు
వనాతతగుణాశ్రయయతిపిఖ్యాతసురార్చితపదాబ్జకంసవిదారీ॥ మత్తకోకిల॥ దండితారిసమూహభక్తనిధానదానవి
హారమా। ర్తాండమండలమధ్యసంస్థితతత్వరూపగదాసికో। దండశంఖసుదర్శనాంకసుధాకరార్కసునేత్రభూమం
డలోద్ధరణార్తపోషణమత్తదైత్యనివారణా॥... ....

గద్య॥ ఇది శ్రీసకలసుకవిజనానందకరబొప్పనామాత్యపుత్ర గంగనార్యప్రణీతంబైన శ్రీమద్భాగవతపురాణం
బునందుభరతాత్మజుండైనసుమతికిరాజ్యాభిషేకంబును పాషండదర్శనంబును సుమతిపుత్రజన్మవిస్తారంబును
గయునిచరిత్రంబునుగయునిసంస్తుతియు భూద్వీపవర్ష సరిదద్రినభస్సముద్రపాతాళ దిఙ్నరకతారకాగణ
సంస్థితియును అనుకథలంగలపంచమస్కంధంబునందుద్వితీయాశ్వాసము. .. శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః. ...

శ్రీమదాంధ్ర భాగవతము - షష్ఠస్కంధ ప్రారంభము.

శ్రీవత్సాంకితకౌస్తుభస్ఫురితలక్ష్మీచారువక్షస్స్థల। శ్రీవిభ్రాజితనీలవర్ణశుభరాజీవాక్షుఁగంజాతభూ। దేవేంద్రాది
సమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభా। వ్యావిద్ధాంఘ్రిసరోజునచ్యుతుఁగృపావాసుం బ్రశంసించెదన్॥ ఉ॥ నిండుమతిం
దలంతుఁగమనీయభుజంగమరాజమండలీ। మండనుఁజంద్రఖండపరిమండితమస్తకుఁదారమల్లికా। పాండురవర్ణుఁజండతర
ఖండనుహేమగిరీంద్రచారుకోదండునుమహేశుగంధగజదానవభంజనుభక్తరంజనున్॥ ఉ॥ హంసతురంగముంబరమ
హంసమువందితదేవతామలోత్తంసమునాగమాంతవిదితధ్రువపుణ్యరమాతలంసముం। గంపజిఘాంసునంశమునుగర్భ

శతధాత్రసమావృతాంగసముఖ! హింసనడంచు బ్రహ్మముని హీనశుభంబులకై భజించెదన్॥) ఉ॥ మోదకహస్తునిం సమద
మూషకవాహను నేకదంతు లంబోదరు నంబికాతనయు నాశ్రితపుణ్యు గణేశు దేవతా। హ్లాదకరిష్ఠు దంతిముఖు నంచితభక్త
ఫలప్రదాయకుం। మోదముతోడ హస్తములు మోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్॥) ఉ॥ కల్లతనంబు గాక సొడగట్టిన సర్వపురీతి
నేడు నా। యుల్లమునందు నుండుము సమున్నత తేజముతోడ భక్తిరం। జిల్లిన చూపు కూడ విధి జెందిన ప్రౌఢబుధాళినీడమా। తల్లి
దయామతల్లి ప్రణత ప్రకటకల్పకవల్లి భారతీ॥) క॥ విలసత్కంకణరవరవ। కలితంబగు నభయవరదకరముల బేరయం। చెల
రేఁగి భక్తుల మనములు గలుములదయ నేలు జలధికన్యకఁ దలఁతున్॥) క॥ కాళికి బహుసన్నుతలో। కాళికి కమనీయవలయకరకీలి
తకం। కాళికి తాపసమానస। కేళికి వందనముఁ జేసి కీర్తింతు మదిన్॥) అని యిష్టదేవతా ప్రార్థనంబుఁ జేసి॥) చ॥ పరమసమాధిధు
ర్యుఁ బటుపావనకర్మవిధేయు దేవతా। వరవరవంద్యు సద్వినుతవాఙ్మయ జనార్దనకీర్తనక్రియా। భరణసమర్థు వేదచయపార
గు భవ్యుఁ ద్రికాలవేది భా। సురమణిఁ గొల్చు టొప్ప బుధశోభితుఁ బుణ్యుఁ బరాశరాత్మజున్॥) క॥ వ్యాసుని భగవత్పదసం।
వాసు యశోమాయపురాణవరవిష్ణుకథా। వాసుని నిర్మలకవితా। భ్యాసుని పదపద్మయుగము భావింతు మదిన్॥) సీ॥ వరకవితోద్వే
ద్రేకి వాల్మీకిఁ గొనియాడి భాగవతార్థవైభవముఁ బలుకు। శుకమంజులాలాపు శుకయోగిఁ బ్రార్థించి బాణు మయూరుల
ప్రతిభ నెంచి। భాసు సౌమిల్లికు భారవి మాఘుల బహువసుధామధురవాక్యములఁ దలచి। కాళిదాసుఁ గవీంద్రకల్పవృక్షముఁ గొ
ల్చి నన్నపాచార్యు వరనలఁ బొగడి। వెలయ దిక్కనసోమయాజుల భజించి। యెఱ్ఱనామాత్యు భాస్కరుని చ్చను నిచి। సుకవి
సోమునినాచనసోము నెఱిఁగి కవిన మోనాథు శ్రీనాథు నుఘువత మెచ్చి॥) ఉ॥ ఎమ్మెలు సెప్పనేల జగమెన్నఁగఁ బన్నగరాజశా
యికిఁ। సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు చేసిన వాని భక్తిలో। నమ్మిన వాని భాగవతనైష్ఠికుఁడై తగువానిఁ బ్రేమతో। బమ్మె
రపోతరాజుకవిపట్టపు రాజుఁ దలంతు మ్రొక్కెదన్॥) అని సకల సుకవి నికరంబుల కభిముఖకృతకరకమలుండనై॥) ఉ॥ ఎయ్యది
కర్మబంధముల నెల్ల హరించు విభూతికారణం। బెయ్యది సన్మునీంద్రులకు నెల్లఁ గవిత్వసమాశ్రయంబు ము। న్నెయ్యది సర్వ
మంత్రముల నేలిన దెయ్యది మోక్షలక్ష్మికిన్। బెయ్యది దానిఁ బల్కెద నుపాస్యము భాగవతాఖ్యతంత్రమున్॥) వ॥ అని శ్రీమ
హాభాగవతపురాణంబున షష్ఠస్కంధం బాంధ్రభాషఁ రచియింపఁ బూని యాకృతికిం బతిగా నెవ్వండు గలండని వితర్కిం
చి నా యంగకవిత్వమహత్వంబు సంప్రాప్తంబగు కాలంబుఁ దలంచి నారాయణుండే దైవంబని యెఱింగి మనోరథంబు సఫలం
బయ్యెనని యాకృతికి కృష్ణార్పణంబుఁ జేసితిని దియ్యెడ నిన నేను పద్యాభ్యాసంబు పండితగిరి కోందుకనై యుండ నొక్కనాడు ది
వంబున॥) చ॥ కలిత విశేష వస్త్రములు గట్టి హిమాంబు సుగంధ చందనం। బలదివి నూత్న భూషణములారయ దాల్చి పినోదలీ
లని। పులకవృద్ధశయ్యని దిదెఁ జెగఁ బొందిన శోకినుప లైపల్కరు। నల మానఁ గమ్మి క్రొమ్మెఱుగు దండము రూపున నిల్చు పోలి
కన్॥) సీ॥ ఉరువడ ప్రాగ్దిశ నుడయించు మార్తాండకోటిబింబచ్ఛాయఁ గూడినట్లు। వారిహారబ్రహ్మలయాత్మలలో నుబ్బిక
రుణయొక్కటయి మూర్తి బెరసినట్లు। ఇరకిరకి రతి వ్రగతనిగరంగుచు హేమాద్రి చెంగపెల్లిగ సినట్లు। ఫణిరాజఫణరాజమణి
గణపస్ఫూర్తి సుషిరంపు వెలివల చూపినట్లు। పుట్టిపడ్డట్లుకై టుల్లనూదినట్లు। తేజమెసగంగ నామ్రోల దివ్యవాణి। స్ఫూర్తి సాక్షా
త్కరించి నపూర్వదృష్టి। జూడి యిట్లనిపలికె మంజులము గాను॥) ఉ॥ ఆలు పాటలుం జమవులద్భుతముల్ విననొప్పు వాద్యము
ల్। సొంపదలంపరాని బలు సాములు మున్నగు విద్యలెల్లనీ। కాటలు పాటలయ్యె వినుమన్నిటికిన్ మెఱుగిడ్డ భంగి నా। చాయనఁ
జాటుకొరపదసాధుకవిత్వముఁ జెప్ప మింపుగన్॥) వ॥ అని యానతిచ్చు జగన్నాథకృపావలోకనసుశ్లోకుండనై నయే నొకశ్లో
కంబు నత్క్షణంబు నొడివి నది యెట్టిదనిన॥) శ్లో॥ హంసాయ సత్వనిలయాయ సమాశ్రయాయ నారాయణాయ నిఖిలాయ ని
రాశ్రయాయ। సత్సంగ్రహాయ సగుణాయ నిరీశ్వరాయ సంపూర్ణపుణ్యపతయే హరయే నమస్తే॥) వ॥ ఈ శ్లోకంబ నెవ్వండంగీ
కరించె నెంత మేలు కాంచి యానందభరితుండనై నాటనుండి చంద్రానుగతయగు చంద్రికనుంబోలె నారాయణాంకితంబ
యున కవిత్వతత్వజ్ఞానంబు గోచరంబయ్యె దానికి ఫలంబుగా గోపికావల్లభుని నుల్లంబున నిడుకొని॥) గీ॥ పలుకఁగలిగె మొదల
భాగవతార్థంబు। భర్త కృష్ణుఁ డాయె భాగ్య మొదవె। నమృతరసము గూరి నలరు చింతామణి। పాత్ర సంభవించు భంగి నిపు
డు॥) గీ॥ భాగవతము దేటపరుప నెవ్వఁడు చాలు। శుకుఁడు దక్క నగునిశఖుఁడు దక్క। బుద్ధితోఁ జదినంత బుధుల చే విన్నంత। భక్తి
నిగిడినంతఁ బలుకువాఁడ॥) ఉ॥ పుట్టిన నాటనుండియును బుట్టదు మొట్టియకట్టునైన జే। పట్టి నుతింపఁ జిత్తము శుభంబగు మద్వ
రవాక్యసిమకుం। బట్టము గట్టినాఁడ హరి బాయక తత్కథనామృతంబు నే। నుట్టిపడంగఁ జెప్పెద బుధోత్తములార సుధా శ్రీ త్ర

స్థితిన్॥) అని॥సీ॥ శ్రీవత్సగోత్రుండు శివభక్తియుక్తుఁ డాపస్తంబసూత్రుఁడు పారగుండు। నేర్చూరిశాసనుం డెఱ్ఱన పెగ్గడ
పుత్త్రుండు వీరనపుణ్యమూర్తి। కాత్మజుండగు నాచెయ్యామాత్యునకుఁ బోలమాంబకు నందను లమితయశులు। కసువనామా
ఖ్యుండు ఘనుఁడు పేరనమంత్రి శింగధీమణియును నంచితగుణాఢ్యు। లుద్భవించిరి తేజంబు లూర్జితముగ। సారదిమూర్తిత్రయం
బన శుభ్రకీర్తిఁ బరగి రందులఁ గసవన ప్రభువునకును। ఇమ్మడెమ్మను సాధ్వి యిమ్ములను వెలసె॥) ఉ॥ ఆడమభర్తమాట
కెమ్మడి దాడమవచ్చిన వారి వీడగా। నాడదు పెక్కుభాష లెడనాడదు వాకిలి వెళ్లి కల్లమా। టాడదు మిన్న కేనిసుగుణావళికిం ది
రగాక సాటియే। చేడియ లేమచూరికుల శేఖరుక స్వయముమ్మడమ్మ కున్॥) క॥ ఆకసవయమంత్రికిఁ బు। ణ్యాకల్పశుభాంగి
యిమ్మడమ్మయు నమ్మున। వ్యాకులచిత్తులనిరువురు। శ్రీకరగుణగణులఁ బుణ్యశీలురఁ గాంచెన్॥) క॥ అంగజసమలావణ్యశు
భాంగులు హరిదివ్యపదయుగాంబుజవిలసద్భృంగాయమానచిత్తులు। శింగయ తెలగయ్య యనుచు మంత్రిశేఖరుల నగన్॥) క॥
కందర్పజుండు శివపూజం దనరిన వాఁడు విష్ణుచరితామృతసుష్యందిపటువాగ్విలాసా। నందోచితమానసుఁడు నునయకోవి
దుఁడన్॥) వ॥ కావున న్కృష్ణపాదారవిందసందర్శనాదర్శితలాయమానచిత్తుండనై॥) షష్ఠ్యంతములు॥) క॥ శ్రీపతికి మత్పతి
కినుత। గోపతికిం ద్రిలోకపతికి గురుజనబుధసం। తాపనివారణమతికిని। బ్రాపితసనకాదితతికి బహుతరధృతికిన్॥) క॥
హరికి గురుకలుషకుంజరహరికి బలాభీలహరికి నంతస్థితగ। హ్వరికిన రహరికి రక్షిత। కరికి కరాగ్రస్థగిరికి ఘనతరకరికిన్॥) క॥
గుణికి సమాశ్రితచింతామణికి మహేంద్రాదిదివిజమండలచూడామణికిన్ బ్రకల్పితశయ్యా। ఫణికి నుహోభాగకౌస్తుభ
ప్రియమణికిన్॥) క॥ కంసాసురసంహారునకు। కంసాంచితకిరసుండలాభరణునకున్। హింసాపరపరమసక్త। మాంసకరాళిత
గదాభినుతహస్తునకున్॥) క॥ వరయోగిమానసాంత। కరణసుధాంభోధిభావకల్లోలలస। త్పరితత్వశేషశాయికి। జిరదా
యికి సకలభక్తచింతామణికిన్॥) వ॥ సమర్పితంబుగా నాయొనర్పంబూనిన షష్ఠస్కంధంబునకుం గథాప్రారంభక్రమంబెట్టిద
నిన హరిచరణస్మరణపరిణామవినోదులైన శౌనకాదులకు నిఖిలపురాణేతిహాసనిర్ణయవిఖ్యాతుండైన సూతుం డిట్లనియె॥) క॥
శ్రీరమణీరమణకథాపారాయణచిత్తుఁడగుచుఁ బలికెఁ బరీక్షి। న్నారమణుఁ డాదరంబున। వారిజనానందసాంద్రశుకయో
గీంద్రున్॥) సీ॥ షడ్గుణైశ్వర్యశాశ్వతమూర్తివైనట్టి మునినాథ దయితోడ ముక్తిపదము। మున్నుగా నేమార్గమున వినుపించితివా
రయన నపవర్గభూరిమహిమము। గ్రమయోగసంభవ బ్రహ్మంబుతోడ నయనుపొందనగు సని వినుతికెక్కె। మరియు సత్త్వరజస్తమః
ప్రభావంబులకడిది యయియున్నట్టి కర్మచయము। నప్పటప్పటి కణగనియట్టి ప్రకృతిఁ। గలుగుపురుషుని భోగార్థఘటన జేహ। కా
రణారంభ రూపమార్గంబు మొదలు। మాటిమాటికి నన్నియుఁ దేటపడఁగ॥) వ॥ మరియు ననేకపాపలక్షణంబులగు నానావిధనర
కంబులును వానికాద్యంతంబులును స్వాయంభువసంబంధియగు మన్వంతరంబును ప్రియవ్రతోత్తానపాదులవంశంబు సుత
చ్చరిత్రంబును ద్వీపవర్షసముద్రాద్రినదీద్యానవనస్పతులును భూమండలీసంస్థానంబును వాటిపరిమాణంబును జ్యోతిశ్చక్ర
ఛలనప్రకారంబును విభుండయిన పరమేశ్వరుండెవ్విధంబున నిర్మించెనా విధంబంతయు నెఱిఁగించితి నాఁడ విప్పుడు॥) గీ॥ కడది
వేదనలకుఁ గారణంబై యుండు। గురుతు లేని నరకకూపరాశి। పాలుగాక నరుఁడు బ్రతికెడుమార్గంబు। పరమపుణ్య తెలియఁ బ
లుకవయ్య॥ వ॥ అని నంబరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె॥) క॥ కట్టా త్రికరణమెఱుఁగక। బుట్టిన దురితములన
పుడ పాలియుంపనియెడ। కట్టడి దేహంబుడిగిన। గొట్టాడుచు బిట్టు నరకకూపంబులలోన్॥) ఉ॥ కావునఁ గాలకింకరవికారము
గానకమున్న మృత్యుదు। ర్భావనచిత్తముం జెడుగుపాటుగఁ జేయకమున్న మేనిలో। జీవము వెల్లుచుండి తనచెల్వము దప్పక
మున్న మున్నగా। భావనచిత్తుఁడై యఘముఁ బాయు తెఱంగొనరింపఁగాఁ దగున్॥) క॥ కాలం బెడగని పాపము। మూలముఁ
జెరుపంగవలయు ముమనరోగములన్। జేలిన దోషము నెఱుఁగుచు। వాలాయము దానినడచు వైద్యనిభంగిన్॥) సీ॥ అనవుడు
నాతనికని యె భూకాంతుండు కనుకవివినుకలిగిలిగినట్టి। పాపము దనకు నొప్పరిచాలఁ బరికించి పరితృప్తుఁడయ్యు గ్రమ్మరనెనే
ర్పు। మహాత్మునకుఁ దోషమోచనం బెయ్యదియా రయ నెఱిఁగింపుమదియుఁ గాక। కలుష మొక్కొకచోట గావించు నొకచో
టఁ గావింపకుండుట తత్కర్మమెఱిఁగి। యట్టి జనుఁడు పుణ్యమేరీతిఁ జేసె। నదిఫలింపనేందని తలంతు। సలిలమందు మేని మాలినం
బు వోవంగ। గజము గ్రుంకబెట్టు గతియు నైరాలె॥) అనిన నశు సండిట్లనియె। క॥ కర్మము కర్మము చేతను। నిర్మూలము గాదు తెలియ
నేరక తా నే। కర్మము జేసిన దత్ప్రతి। కర్మంబొనరింపవలయు కలుషవిదూరా॥) క॥ హితముగల తుదుపుమరియు। స్వితకుఁ బో
షమంగనీనివిధమున నతిప। ద్రవ్యత్యుండైనవాఁడు నిర్మలమతి వేనఘరాశి వెల్లమట్టుము సేయున్॥) చ॥ తపమున బ్రహ్మచర్యమున

దానములఁ దపముల సవనంబులఁ జపముల సత్యశౌచముల సన్నియమాదియమంబులఁ గృపా నిపుణులు ధర్మవర్తనులు ని
క్క ముహూర్తను వాక్యజంపు పాపపుగువి ద్రుంతు గగ్ని శతపర్వవనంబుల నేర్చు కైవడిన్॥ (అదియునుంగాక) ఉ॥ కొందఱు
పుణ్యవర్తనులు గోపకుమారపదారవిందజా నందమరందపానకలనారతషట్పదచిత్తులౌచు గో విందపరాయణుల్ విపు
ల వేషములు దోషము డుంతురాత్మలం జెందిన భక్తిచేత రవి చేకొని మంచును డించు కైవడిన్॥ క॥ హరిభక్తిచేతఁ గొందఱు బరి
మార్తురు మొదలు ముట్ట పాపంబులని స్ఫురతర కరముల సూర్యుం డురుమగ జెఱుమించు పెనుఁ దమము విన భంగిన్॥ క॥ దంతిపుర
పాథపిను మొక మంతని మెచ్చిఁ గింతుశమదమంబులనం ఘూ వంతుశుభవంతుఁ జేయవు కంతుని గురుభక్తిముక్తి గలిగిం
చు గతిన్॥ సీ॥ హరికి నర్పణము బ్రాణమర్పితంబుగ నుండువానికైవల్య మెవ్వనికి లేదు వనజలోచన భక్తవరుల సేవించిన వాని
కైవల్య మెవ్వనికి లేదు వైకుంఠ నిర్మల వ్రతపరుండైనట్టి వానికైవల్య మెవ్వనికి లేదు సరసిజోదరు కథా శ్రవణలోలుండై
న వానికైవల్య మెవ్వనికి లేదు లేదు తపముల బ్రహ్మచర్యాదినియతి శమదమాదుల సత్యశౌచముల దాన ధర్మముఖములను
స్థిరస్థానమైన వైష్ణవజ్ఞాన జనిత నిర్వాణపదము॥ గీ॥ అరయ నెన్నఁడు జేటు లేనట్టి యుక్తి వర్త్మ మీలోకమందు నెవ్వనికిఁ గల
దు సాధులును బుణ్యశీలురు సజ్జనులును హరిపరాయణ తత్పరులగుట గాక॥ క॥ అనుమగ నరహరిభక్తిం బొరయని యా పు
రుష సుకృతపుంజంబులు వేమరు పుణ్యుఁ జేయ నేరవు నరవర మధుఘటము పెక్కు నదులం బోలెన్॥ చ॥ సతతము కృష్ణపాద
జలజంబుల యందు మనంబు నిల్పు సు వ్రతులు తదీయ శుద్ధగుణ రాగులు కాలుని యుగ్ర పాశ సంహతుల ధరించు తత్సుభటవ
ర్గములం గలలోన గానరే గతుల నుమష్టకర్మములు గైకొని వారలఁ జెంద నేర్తురే॥ వ॥ కావున నీయర్థంబున కొంబు రాతనం

అజామీళోపాఖ్యానము.

బగు నొక్క యితిహాసంబుగలదది విష్ణుదూత యమదూత సంవాదంబను బరుదాని నెఱింగింతు నాకర్ణింపుము॥ సీ॥ నరనాథ వి
నుము కన్యాకుబ్జపురమునఁ గలఁడు బ్రాహ్మణుఁ డజామీళుఁడనఁగ పాతకుండతులనిర్భాగ్యుండు వఁజ్ఞుండు నష్టసదాచారకష్ట
రతుఁడు జూదంబులం దుమర్వాదంబులందు ను జౌర్యంబునందు మచ్చరముగలిగి తొత్త్రాత్మపత్నిగా మత్తుఁడై మరియుంచి కొ
డుకులఁ బదుగురం బడసె చాల మోహజలధిలోన మునిఁగి ముచ్చటఁ దీర బాలలాలనాదిలీలఁ దగిలి పెద్దగాల మతఁడు పెం
పొరసుఖియుండి ఫలితమెల్ల వదలి పతితుఁ డయ్యె॥ సీ॥ నిర్మలంబునఁ జాల నెరయు చిత్తంబు వనల్లని వెంట్రుకల్ దెల్లనయ్యె ద
గు మోహపాశబంధంబు జారినమాడ్కి పొవలినయంగంబు వదల వ్రాలెనింద్రియంబుల కూర్కి లికి నెల్లననుభంగి మడుఁగ
కతలచాలవడఁక జొచ్చెఁ దనకంబు ప్రాయంబు గలిసిపోయిన మాడ్కి లోచనంబుల మాడ్కి నీచమయ్యె వగరుపు ట్టైనంతఁ
బొగ లెదంతంబులు నుక్కసయును దగ్గు సక్కటిల్లె శిరసు నొవ్వఁ దొణఁగె చేకరెనునంబంత కడిదియైన ముప్పుకాలమునను॥
గీ॥ ఎనయ యనతని కెనబదెనిమిదివర్షంబు లంతనగుగుటయును భ్రాంతుఁడుచు కూపిన్నకొడుకు నారాయణాఖ్యుండు బా
లుఁడగుటమిగులభక్తిఁ జేసి॥ క॥ తనసకియుఁ దానుహాసమునను మునఁబె ంగొంగనక్కు మాయనిరశం మును ముద్దు సేయు
చుండెను జనవగ వాత్సల్యమాత్మసంకటిగొనఁగన్॥ క॥ బాలునికిల భాషణముఁ జన పాలు నిసి జనకబంధుపరిణామక లాశీ
లునిలోలతఁ గనుఁగొని యాలరి బ్రాహ్మణుఁడు మనంబు తాత్కుఁ డచుచున్॥ క॥ అత్యంతపానభోజన కృత్యంబుల పాత్రు గలిగి
క్రీడలఁ దత్సాంగత్యంబు వదల కాగత మృత్యువు పుగన నేవఁడయ్యె మిక్కిలి జడుఁడై॥ గీ॥ తెలియకీరీతి నతఁడు వర్తింపుచుండ
భయదమగు మృత్యుకాలంబు ప్రాప్తమయిన భూరివాత్సల్యవృత్తి నప్పుత్రుఁ గలఁప నాత్మఁ బ్రలపించె నారాయణా యటం
చు॥ అప్పుడు॥ క॥ కింకరులు ధర్మరాజవశంకరులు మరంతమరితసమధిక జవనాశంకతుల సకలలోకభయంకరులం గనియె నిం
ద్రియాకులుఁడగుచున్॥ క॥ ఘాతకులు దండచండితపాతకులు మహోగ్రకర్మభరనిష్ఠగుణా జాతములఁ బ్రేతనాయక దూ
తకసంతతులనతఁడు ఘోరమున నంతటన్॥ మ॥ కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున పీఠికంబోమహిష్ఠ్యాతలం ఘనపీనోష్ఠవి
శాగవక్త్ర విలసద్దంష్ట్రోత్కరో పేతులన్ జనసంత్రాసకరోద్యతాయతసుపాశశ్రేణికాహేతులన్ హననవ్యాప్తిపిశీకులత
మఃపురనాథాన్యతులన్ దూతలన్॥ వ॥ ఇట్లతి విస్రుతతుండగండ భాగపిఘాగవిషమవివృత్త నేత్రులు పుష్టనిష్ఠురతనుయష్టిసం
శేషితమహోగ్ర స్వరోములు నభ్యస్తసమస్తజీవాపహారణకరణ ప్రశస్తహస్తవిన్యస్తపాశధారులునగు యమభటులము
త్స్వరంగనుంగొని యజామీళుండు వికలేంద్రియుండును వికంపితప్రాణుండును వికృతలోచనుండును విహ్వలాత్ముండునై॥
క॥ దూరమున నాడు బాలుఁడు భోరనఁ దన చిత్తసమబోడకట్టిన నోనా రాయణ నారాయణ నారాయణ యనుచు నాత్మ

నందను నెలిచెన్॥) చ॥ మరణపువేళ నక్తనుజు మర్మ సంస్మరణంబు సేయఁగ । త్వరితగ వర్తుహాత్మపరిపాలకు నాఖ్యము నాలకించి । యురగతి నేల దెంచి సొడఁజూపు యుదిల్చిరి కొలు దాసులన్ । సుచితర భామలన్ పసిఁడి వెల్పిత వేసుల దీర్ఘరోచిషులన్॥) క॥ దాసీభర్తన జామిళ । భూసురు దత్తనువు వలన భోగుల వెలికిం । దీసి యమభటులఁ బారన్ । ద్రోసిరి శ్రీవరుని

విష్ణుదూతయమదూతల సంవాదము.

కూర్మి దూతలు కడిమిన్॥) వ॥ ఇట్లు విష్ణుదూతలవలన నిరాకృత ప్రయత్నులై యమదూతలిట్లనిరి॥) క॥ ఎవ్వని వారలు మా తోఁ । జివ్వకు నేఁగితి రేమి యిటు చిక్కని వారిం । గ్రొవ్వున నడపించితిరిక । నివ్వల కోజ యముని శాసనంబులు జగతిన్॥ సీ॥ ఎవ్వరు మీ రయ్య యీ భవ్యరూపముల్ కన్నులకు ప్రీతి క్రమము నొనర్చె । దివిజులో భువిజులో దేవతా ప్రవరులో సిద్ధులో సాధ్యులో చెప్పరయ్య । దళిత పాండురపద్మదళ దీర్ఘనేత్రులవఁ పీతకౌశేయ వాసులరయ । గండమండల నటత్కుండల ద్యుతులును మకుటకిరీట ప్రభా భాసితులును । భూరిపుష్కరమాలికా చారువక్షు । లమిత కోమలనవయౌవనాధికులును । బాహుకేయూరమణిగణ భ్రాజమాన । ఘనచతుర్బాహుజాలభ్ర సంకాశరుచులు॥) క॥ ఘనపుష్కరిషంగచయములు । కనదంబుజ శంఖచక్ర కౌమోదకిగదా సాధనములు ధరియించిన మీ । తనువులు లోకములకద్భుతఁ బొనరించెన్॥) క॥ శాంతంబులయిన మీ తను । కాంతులు జగముల దిశలఁ గ్రాలిగిరి బహుళ । ధ్వాంతములఁ బారఁదోలుచు । సంతసమొనరించె నిపుడు సర్వాంకషమై॥) వ॥ ఇట్లు లలోకానందకరకమ్రాకారులు నఖిలవిభ్రాజమాన తేజోవిరాజిత్యమానులును నఖిలధర్మపాలురు నగు మీరు సర్వపరిపాలురు మమ్ము నడ్డపెట్టంగ తఁ బేమియని నిందారు సర్వ రాజాంగనాగార నుతలంపు సమందస్మిత కందళిత ముఖారవిందులై గోవిందునికింపుగ సుందరింపు కావలివారలు వారి వాక్యంబుల నిట్లు పరిపోషణంబులై నపిశేష భాషణంబుల నిట్లనిరి॥) ఉ॥ మీరుప రేత నాయకుని మేలిమిదూతలు సేవకులు గాదా । ధర్మపు లక్షణము సమస్తాన్వితభావ ముదండకృత్యముఁ । బీరము తోడ నాతనికి భీష్టనివాసము పూనిదండ్యులె । వ్వారయ మాకు నీపాతకములు వారికి కొండలు పాపకర్ములో॥ అనిన యమభటులిట్లనిరి॥) క॥ వేదప్రణిహిత మేయను । మోక్షంబు గధర్మ మయ్యె మున్నతదన్యం । బేదియగు నదియధర్మం । బాదియుహరిరూపు వేదమనవినుకతనన్॥) సీ॥ ఎవ్వని చేతఁ దనయి ప్రపంచ త్రిగుణస్వభావన యిట్టియీప్రాణిచయము । ప్రసుగుణ నామక్రియారూపముల చేత నేర్పడి గతిఁదాన నెఱుఁగఁబడును । సర్వముండ రవి చంద్రులు నాకాశము సుప్రభంజనుఁ డగ్ని చయము మను శశధరుండు । సంధ్యలు దివములు శర్వరీచయములు కాలాంబువసుధా జాలములును । దేహధారి సాక్షులై తెలుపుచుండఁ దనస్వాభావికమును స్వకర్మగతియుఁ దగులమిఁ గ్రీనానురోధమున జేయు । యఖిల కర్ములు దండార్హులరయ నెపుడు॥) గీ॥ కోరికర్మంబునడ పెడువారికెల్ల । కలిత శుభములు నశుభముల్ గలుగుచుండు । నరయ గాదేహగుణసంగియైనయపుడె । పూర్వకర్మంబు సేయక మానరాదు॥) క॥ ప్రకృతమునఁ దానొనర్చిన । సుకృతము దుష్కృతము నెంత జూడఁగ నంతే । పికృతిగని యనుభవింపుచు । నాకృత మతిఁ దత్ఫలంబు నతినిపుణుండై॥) వ॥ మఱియు నీ సుంధర జన్మంబు శాంత ఘోరమూఢగుణంబుల చేత నైన సుఖదుఃఖ గుణంబుల చేతనయిన ధార్మికాదిగుణంబుల చేత నైన నుసకిలభూతంబులు త్రైవిధ్యంబునే ప్రకారంబునఁ బొందు నా ప్రకారంబున జన్మాంతరంబునం బొందుచుండు దేవుండైనయముండు సర్వజీవాంతర్యామియైన స్వాధర్మయుక్తుండైన పూర్వరూపంబుల పిశాచరూపంబుల చేతం జూచుచుండి వానికనురూపంబులఁ జింతింపుచుండు నవిద్యావశుండు జీవుండు తమోగుణయుక్తుండై ప్రాచీనకర్మంబుల చేత నేర్పడు వర్తమాన దేహంబు నే నని తలంపుచుండి పూర్వజన్మస్మృతిం గలవాఁడై పూర్వాపరంబులెఱుంగంజాలకుండు మఱియుఁ గర్మేంద్రియంబుల చేతఁ గర్మంబుల జేయుచుండి జ్ఞానేంద్రియంబుల చేతఁ దనోవిషయంబులై నశబ్దస్పర్శరూపరసగంధంబుల నెఱుంగుచుండి పదియారవదియైన మనంబుతోఁ గూడ పదియేడవవాఁ డగుచుండి షోడశోపాధ్యంతర్వర్తుండు యొక్కరుండై సజీవుండు సర్వేంద్రియ విషయ ప్రసంధానంబుగొని జ్ఞానేంద్రియకర్మేంద్రియముల విషయంబులఁ బొందుచుండి షోడశకళలం లింగశరీరంబనంబరగు నాత్రయ కార్యంబు నిమిత్తంబున హర్షశోకభయంబులఁ దెచ్చుచున్న సంసారంబు ధరియింపుచుండు విజితషడ్వర్గుండైన నాహి కర్మంబులొల్లనిబుద్ధి నెఱుంగియు వీనికర్మంబులు సేయుచుండి తనసంచారకర్మంబునఁ జుట్టుకొన్న పసిరికాయ పురువు నుంబోలె వెడలఁగనేరక మోహాయంబెఱుంగక నాశంబు నొందుచుండు వర్తమాన వసంతాది కాలంబు నూతన భావిపసంతకాలయోగ్యంబైన పుష్పఫలాదులు తజ్జ్ఞాపకంబునే యు సేయునట్లు భూత భావిజన్మంబుల ధర్మాధర్మంబులు నిదర్శనంబులు సేయుచుండు నొక్కనరుండు నొక్కక్షణంబును కర్మం

బుఁజేయకుండువాఁడు లేఁడు పూర్వసంస్కారంబులం గలగుణంబులచేతఁ బురుషుండు వశుండు గావున బలిమిఁ గర్మంబు సేయిం
చంబడుచుండు నవ్యక్తనిమిత్తంబునొందిత దనురూపంబులయిన స్థూలసూక్ష్మశరీరంబులు మాతాపితృసదృశంబులగుచుం
డు నిట్టి విపర్యయంబు పురుషునికిఁ బ్రకృతిసంగమంబునం గలుగుచుండు నా ప్రకృతి పురాణపురుషుండై నయప్పరమేశ్వరుని
సేవించినఁ దలంగుచుండు॥) సీ॥ కావున నితఁడు సత్కర్మవర్తనమున భూదేవకులమునఁ బుట్టినాఁడు। దాంతుఁడై శాంతుఁడై ధ
ర్మసంశీలుఁడై సకల వేదంబులఁ జదివినాఁడు। వినయంబు గురువుల నతిథుల వెద్దలఁ జేరి శుశ్రూషలఁ జేసినాఁడు। సర్వభూతము
లకు సమబుద్ధియై చాల బహుమంత్రసిద్ధులఁ బడసినాఁడు। సత్యభాషణనియమంబు జరపినాఁడు। నిత్యనైమిత్తికాముల నెఱపి
నాఁడు। దంభలోభాదిగుణముల దఱపినాఁడు। మంచిగుణములు దనయందు మరపినాఁడు॥) క॥ సతతాచారసమంచిత। మతి
యైన సుజ్ఞానమునకు మఱి గేహితరినా। యతఁ డతి నాతని కంగజ। మత మైన వయఃప్రావనాగమం బెడసొచ్చెన్॥) సీ॥ కడకంటయావనగ
ర్వంబు వెడఁగట్టె మదిలోన నుద్రేకమదము దోఁటెఁ। కడు మేనఁ గామవికారంబు దలసూపె ముఖమున జిలునవ్వు మొలకలె
త్తె। నతిపుష్టినిష్ఠురం బయ్యె దేహం బెల్లఁ గచభారమున నేఱఁ గప్పు మెఱసె। కటిభారమున నూరు కాండముల్ జిగిమీఱె బా
హుశాఖలు దీర్ఘభంగిఁ దోఁచె। నురము విపులమయ్యె నుల్లసద్వరకాంతిఁ బూరమంగకమునఁ బొందుపడియె। భూరితేజమయిన
భూసురాన్వయునకు। నభినవీనయావనాగమమున॥) క॥ హృదయమునఁ బొడము యావన। మదము వెలిం దోఁచు భంగి మాని
తరుచిత। వదనముననూఁగుమీసలు। పొదలుచుఁ గప్పడరి చూడఁ బొంకం బయ్యెన్॥ మఱియును॥) క॥ తమ్మివిరిమీద వ్రాలిన
తుమ్మెదపఙ్క్తియును బోలెఁ దోరపులీలం। గ్రమ్ముకొని విప్రతనయుని। నెమ్మొగమునఁ గానబడియె నెఱిమీసంబుల్॥) వ॥ అంత
ననంగ బ్రహ్మతంత్రంబునకు వసంతుండొనర్చు నంకురార్పణారంభంబునుం బోలె నసితకిసలయవిసరప్రసారభాసురబ
హుపాదపాది పురోపవనపవనజవనప్రభావపరికంపితవిటవిటీజనహృదయప్రఫుల్లపల్లవభల్లంబును నమ్లానప్రసూనని
ర్భరగర్భవిర్భూతసురభిపరాగపటలపటఘటిత నభోమండలంబును నమందనిష్యందమరందబిందుసందోహకందళితచి
త్తమత్తమధుపసంకులఝుంకారముఖరితసకలదిశావలయంబును నిరంతరధారాళరసభరితపరిపక్వఫలఫలానుభవప్రభ
వసమ్మోదవాదశుకప్రముఖపతంగకోలాహలంబునై మధుమాసంబు సర్వజనమనోహరంబునై నిఖిలవనపాదపంబుల
నలంకరించిన య య్యవసరంబున నజామిళుండు పితృనిదేశంబునం గుశసమిత్పుష్పఫలార్థంబు వనంబునకరిగి తిరిగి వచ్చుసమ
యంబున నొకకూలతాభవనంబున॥) క॥ బద్ధానురాగయై స్మర। యుద్ధంబునకలరు బుద్ధి నుద్ధతకేళిం। బద్ధయగు వృషలితోఁ బ్రి
య। వృద్ధిం దగఁ గూడియున్న విటు నెఱుఁగాంచెన్॥) క॥ భటునిం రతిశాస్త్రకళా। ర్భటునిం వగయావనానుభవమదవిశ్వో
।ద్భటునిం సురతేచ్ఛాసం।ఘటునిం విగతాంబరోరుకటునిం విటునిన్॥) శా॥ హేలాఘూర్ణితనేత్రతో మదనతంత్రారం
భసంరంభతో। ఖేలాపాలనయోగ్యభూవిభవతాశ్లిష్టాలకాజాలతో। హేలాలింగనభంగి వేపవతితో నిచ్ఛావతీమూర్తితో।
కేళిం దేలుచునున్నవానిఁ గనెఁ బుంఖీభూతరోమాంచుఁడై॥) క॥ కలికి వగ మదనకదనపు। పలుకులఁ గలకలము వెడఁగు బడు
మేఖలము। వ్వలరవళిఁ దగిలి గతిఁ గొనఁ। గలకంఠిరతంబు సలుపుఁ గమకముఁ గనియెన్॥) క॥ కవకవనై పదనూపుర। రవరవమయి
నుబ్బుకొన్న రతిపతిగతులం। చివచివనై విటు చెవులకు। రవళిం రతిసల్పు రతుల రవరవ గనియెన్॥) చ॥ కుఱులళికంబుపై మొగ
యఁ గ్రొమ్ముడి వీడఁగఁ గుబ్బదోయిపై। సరములు చౌకళింపఁగ కటిసంగటి మేఖల తాళగింపఁ। సత్కరరవకంకణావళులు గర్జితఁ
గానసియాడ మీఁదు గా। మురుని వినోదముల్ సలిపె మానినియావనగర్వరేఖతోన్॥) క॥ నువ్వుపుసుకమాంగిని। జవ్వనిను
వగూహనాదిసముచితరతులన్। నివ్వటిలు దానిఁ గనియెద। నువ్విళ్లూరంగ మన్మథోద్దీపనుఁడై॥) తరల॥ బహుళదుష్కరిపాక
మోహనిబంధుఁడౌచు మనంబులో। సహజకర్మము వేదశాస్త్రము సాత్త్వికంబుఁ దలంచిత। న్నిహితచిత్తము వట్టిపట్టఁగనేరఁడ
య్యె సదామనో। గహనమందు మరుండు పావకుఁడై వడిం జరియింపఁగాన్॥) శా॥ ఆలీలావతిఁగండపాళికలపై హాసప్రసా
దంబుపై। నాలోలాలకపఙ్క్తిపై నళికపై నాకర్ణదృగ్దీప్తిపై। హేలాపాదకుచద్వయోరుకటిపై నిచ్చల్ పిసాళింపఁగా।
జాలిం బొందుచు నాత్మఁ గుందుచు మనోజాతానలోపేతుఁడై॥) గీ॥ మఱిఁ గులాచారవర్తనమాటు సేసి। పరగు పిత్రర్థములు దా
నపాలు చేసి। సాధులత్తునగుణవృత్తిఁ జాలు చేసి। లోలలోచన పసఁ జెందిలోలుఁ డయ్యె॥) క॥ శ్యామంగు సుమాస్త్రకేల
వ। కామం సుగుణాభిరామఁ గమనీయగుణ। స్తోమ నిజభామ నెల్లక। ధామమున నటించెఁ గ్రించతనమునఁ జడుఁడై॥
శా॥ బంధుగులట్టి సజ్జనుల బాధలఁ బెట్టియు నాథకోటి వెం। బండెలు సుట్టియూరములు పట్టిపథంబులు గొట్టిదిట్టయై।

కొండలకోర్చి సాధులకు నిందితుఁడై గడియించు విత్తమా । సుందరికిచ్చి మచ్చికలు సొంపెనఁగూర్చి వసించెదతక్క ప్రవగా॥
సీ॥ నమువితశ్రుతిచర్చ చర్చింపనొల్లక సతికుచద్వయచర్చ చర్చ సేయు। తర్కకర్కశపాఠ తర్కంబుగాదని కలికితోఁ బ్రణ
యతర్కంబు సేయు। స్మృతిపదవాక్యసంగతి గాక తత్సతిపదవాక్యసంగతిపరగఁ జేయు। నాటకాలంకారనైపుణంబుడిగి త
న్నాటకాలంకారపాటి దిరుగు। బరగఁ జిరకాలమీరీతిఁ బాపనియతి। రమణ దాసీకుటుంబభారము వహించి। యదిగుటుంబిని
గాఁగ బాపాత్ముఁడగుచు। సతుదియును మష్టనష్టనండగుట జేసి॥ క॥ అటుగాన బాపకర్ముని। గుటిలుని సుజనార్దునార్తి
గ్రూరుని నేమారటమునఁగొని యేగెదముం। తటదండమువలన నితఁడు ధన్యత నొందున్॥ వ॥ ఇట్లు పలుకుచున్న యమదూత
ల వారించి నయకోవిదులయిన భగవద్దూతలిట్లనిరి॥ క॥ అవురా ధర్మవివేక। ప్రవరుల సభ గానఁబడియెఁ బాపము పుణ్యా। ధ్య
వుల నదండ్యుల దండన। వివరంబొనరింపఁబడియె విధి నెట్లుఁగమి చేసెన్॥ చ॥ సములును సాధులున్ విహితశాసనులున్ సదయా
త్మురున్ శుభో। త్తమగుణులయిన యట్టి తలితండ్రులు బిడ్డల కెగ్గు సేయుచో। క్రమమున వారలెవ్వరికిఁ గ్రక్కొని కుయ్యిడఁ జా
లువారు సం। భ్రమమున మీరు నంబులఁ దిరంబుగఁ జర్చ యొనర్చి చూడుఁడా॥ గీ॥ ఎఱుకగలుగు వారలేదియొనర్చిన। నదియ
చేకురి తరమయిన వారు। నలగి సత్యమిట్టిదని రేని లోకంబు। తత్ప్రవర్తనమునఁ దగిలియుండు॥ గీ॥ నెమ్మి దొడలమీద నిద్రించు
చెలి కాని। నమ్మదగిన వాఁడు నయము విడిచి। ద్రోహబుద్ధిఁ జంపఁజూడకు నేయెందైన। బ్రీతి లేక ధర్మదూతలారా॥ గీ॥ చిత్త
మెల్లనిచ్చి చెలితనంబున వచ్చి। నచ్చికలయ మెచ్చి నమ్ము వానిఁ। గరుణగలుగువాఁడు కడు సౌమ్యుఁడగువాఁడు। దింత సేయ కె
ట్లు చెరుప నేర్చు॥ అదియును గాక॥ ఉ॥ ఈతఁడు కోటిసంఖ్యలకు నెక్కుడు పుట్టువులందుఁ బుట్టియా। యాతములయిన పా
పనివహంబుల నన్నిటిఁ బాఱఁదోలి ప్రా[illegible]తమతింపవాని మరణకాలమునం హరిపుణ్యనామ సం। భూతసుధామయాచ్ఛత
విభూతికరాత్మరసంగ్రహంబునన్॥ సీ॥ [illegible]హ్మహత్యానేకపాపాటవులకగ్నికీలలు హరినామకీర్తనములు। గురుతల్పక
ల్మషక్రూరసర్పములకుఁ గేకులు హరినామకీర్తనములు। తపనీయచౌర్యసంతమసంబునకు సూర్యకిరణముల్ హరినామకీ
ర్తనములు। సుధుపానకిల్బిషమదనాగసమితికిఁ గేసరుల్ హరినామకీర్తనములు। మహితయోగగ్రాహ్యసమాధివిధుల। న
లరు బ్రహ్మాదిసురులకు నందరాని। సారినిర్వాణసామ్రాజ్యభోగభాగ్య। ఖేలనంబులు హరినామకీర్తనములు॥ సీ॥ ముక్తికాం
తై కాంత మోహనకృత్యముల్ కేలిమై హరినామకీర్తనములు। సత్యలోకానందసౌభాగ్యయుక్తముల్ కేలిమై హరినామకీ
ర్తనములు। మహితనిర్వాణసామ్రాజ్యాభిషిక్తముల్ కేలిమై హరినామకీర్తనములు। బహుకాలజనితతపఃఫలసారముల్
కేలిమై హరినామకీర్తనములు। పుణ్యమూలంబులనపాయపోషకంబు। లభిమతార్థంబులజ్ఞానహగణకరము। లాగమాం
తోపలబ్ధంబులమృతసేవ। లార్తశుభములు హరినామకీర్తనములు॥ క॥ కామంబు పుణ్యమార్గ। స్థేమంబు మునీంద్రసాంద్ర
చేతోసరసీ। ధామంబు విష్ణునిర్మల। నామంబుఁ దలంచువాఁడు నాథుఁడు గాఁడే॥ క॥ డెందంబు పుత్రు వలనం। జెందిన దనితల
తవలదు శ్రీపతిపేరే। చందమున నైన బలికిన। నందకధరుఁడం దెకలఁడు నాథుండగుచున్॥ గీ॥ బిడ్డపేరు వెట్టి బిలుచుట విశ్రా
మ। కేళి నైన మిగులఁ గేలి నైన। పద్యగద్యగీతభావార్థముల నైన। కమలనయనుఁ దలఁప కలుషహరము॥ ఉ॥ కూలిన చోటఁ గా
ట్టుపడి కుందిన చోట మహాజ్వరాదులం। దేలిన చోట సర్పముఖపీడలనందిన చోట నార్తులై। తూలిన చోట విష్ణుభవనామును నే
ర్తొని రేని మీఁదన। క్కాలుని యాతనావితతిఁ గానగుపూనరు మేఖభావముల్॥ సీ॥ అతిపాపములకుఁ బ్రయత్నపూర్వకమున న
దను పాపములకమితంబుగాఁగ। సన్మునివరులచే సంపాద్యమైయుండు నిర్మలంబగు పాపనిష్కృతములు। క్రమరూపమున ను
పశమనంబులగుగాని తద్భయచయములఁ దలుప లేవు। సర్వకర్మంబుల సంహారమొనరించి చిత్తంబునకుఁ దత్త్వసిద్ధి నెపుడు। నొ
సఁగునట్టి పుణ్యయోగమానససరో। వాసు సేవ హేమవాసు సేవ। వేదవేద్యు సేవ వేదాంతవిభు సేవ। పరమపురుష పాదపద్మ
సేవ॥ క॥ హరి నెట్టుఁగనియాడాలుఁడు। హరిభక్తులతోడఁ గూడి హరియును వాఁడు। సరిదైనదోషములఁ డుచును। కరువలితోన
గ్నితృణముఁ గాల్చిన భంగిన్॥ ఉ॥ ఆరయవీర్యవంతమగు నౌషధమెట్లు యదృచ్ఛఁ గొన్నఁ। దాఁచు సుగుణంబుఁ భోగములఁ జ
య్యనఁ బాపి సమాడ్కిఁ బుణ్యవి। స్ఫారుని నంబుజోదరుని బాపురుఁడజ్ఞుఁడు వజ్ఞుఁ బల్కినన్। వారకదత్ప్రభావము ధ్రువంబుగఁ దా
త్మగుణంబుఁ జూపదే॥ క॥ ధృతిఁ దప్పిన తరిఁ బురా। కృతమునఁ గాకెట్లు కొంచుఁ గేశవు శుభసాదిన్। మితిలేని జగము దాల్చిన। యా
తఁడొక్కఁడు నామములోనన నణఁగువాఁడే॥ సీ॥ నిరతంబై నిరవద్యమై నిఖిలచిన్మాత్రమై నిత్యమై। నిరహంకారగుణాఢ్య
మై నియమమై నిర్దోషమైనట్టి శ్రీ। హరినామస్మరణామృతంబు నిరతం బత్యంత[illegible]సేవించుచున్। [illegible]

సువిధర్మంబేల వ్యర్థంబగుఁ॥ వ॥ అని యిట్లు భగవద్దూతలు భాగవత ధర్మంబు నిర్ణయించి బ్రాహ్మణుని నతిఘోరంబయిన మృత్యుపాశబంధజనితభీతిఁ జేసి ముక్తునిం గావించిరంత నా యమదూతలా భగవద్దూతల సంభాషణ ప్రభావంబునఁ దమ మనంబుల శాంతి నొంది భగవత్తత్త్వజిజ్ఞాసితులయి చేయునది లేక నిరాకృతులై యమలోకంబునకుం జని పితృపతికి సర్వంబును నెఱింగించిరంత॥ క॥ అతఁడును బాశచ్యుతుఁడై। నిర్భయుఁడై ప్రకృతి నొంది కనుఁగొని వసఁ। గతిఁ జూచి మ్రొక్కె మదిలో। నతులితముద మొనవి సాదలి హరిదాసులకున్॥ గీ॥ నిలిచి కేలు మొగిచి పలుక నుద్యోగించె। చెలగుచున్న లోనితలపుఁ దెలిసి। చక్రధరుని కొల్చి సహచరులరిగిర। దృశ్యులగుచు దేవదేవు కడకు॥ క॥ వేదత్రయసంపాద్యము। మోదంబగు శాస్త్రయంబును। సుభగవద్ధర్మాదేశంబగు తత్పట। వాదంబున జామిఘుండు వడలక వినుచున్॥ క॥ శ్రీమన్నారాయణపద। తామరసధ్యాననలిలధౌతమహాఘ। స్తోముఁడై సద్భక్తికి। ధాముఁ డగుచుండె తెలిసి తత్క్షణమాత్రన్॥ క॥ బరవసమున నరికట్టిన। దురితంబులఁ దలఁచి తలఁచి తుదిఁ బావమునన్। హరి నీశుఁ నాశ్రయింపుచుఁ। బరితాపము నొంది పలికె బ్రాహ్మణుఁ డాత్మన్॥ సీ॥ వృషలియందును రాగవృద్ధి బిడ్డలఁ గని కులము గోదావరిఁ గూల ద్రోచి। రచ్చలకెక్కి పేర్రజ్జు సేతల సరివారిలోపలఁ దలవంపు జేసి కట్టడిముదుకనై కర్మబంధంబుల పుట్టనై నిందల బ్రోవనగుచు। గురుబుల రోతలఁ దవిలి భోగించి నకడిది యీ జన్మంబు గాలిపోయె। జపము చట్టువడియె శాస్త్రంబు మన్నయ్యె। బుద్ధి పురుపు మేసెఁ బుణ్యము ణఁగె। నీతి మట్టుపడియె నిర్మలజ్ఞానంబు। మొదలి కుడిగె బోధ మూఁటిపోయె॥ క॥ దిక్కని చక్కని చన్నుల। మక్కువ యిల్లాలి విడిచి మాయలుగల యీ। వెక్కసపు మద్యపానవు। తొక్కవఁ బడగిలి మర్త్యుఁడనై చెడితిన్॥ ఉ॥ అక్కట ఘోరదుష్కృతమహానలకీలలు నన్ను ముట్టి పే। ఱుక్కణఁగింపక క్లుప్తి నుండఁగ నిచ్చెవ చెఱుఁ దురాత్మునిం। గ్రక్కున తల్లిదండ్రులనకల్మషచిత్తులఁ బెద్దలన్ మరే। దిక్కును లేని వారిఁ జెనటిపులఁ బెట్టుచుఁ బారఁదోలితిన్॥ క॥ అకృతజ్ఞుఁడనై విడిచితిఁ। బ్రకృతింగల బంధువులను బాల్యమునననున్। వికృతిజనకుండ నెంచితి। సుకృతుల మజ్జనకవరుల శోభనకరులన్॥ అప్పుడు॥ గీ॥ పెక్కుపాతకముల భృశదారుణంబయిన। ఘోరనరకములఁ బడనన్ను। నావలకుఁ బాపి యరికట్టి రక్షించి। రిట్టి ధర్మపురుషు లెందువారో॥ శా॥ చోద్యంబై కలవోలె నీక్షణమునం దాజాకఁ బ్రత్యక్షులై। వేద్యంబయ్యెను నన్ను నీడ్చు సమహావీరుల్ భ్రుశోదగ్రులా। యుద్యోగంబుల వారు పాశధరులీయుత్సాహముల్ మాని సంపాద్యానేకవికారరూపకుటిలప్రఖ్యాతులెవ్వారలో॥ ఉ॥ దారుణపాశబంధనవిధానముల న్నరకార్ణవంబులోఁ। గూరి నన్ను నేఁడుఁ జెడకుండ నొనర్చిన పుణ్యమూర్తులం। బోగుహనేత్రులుజ్జ్వలనభోమణితేజులు లోచనోత్సవుల్। చారుదయాసమంచితవిచారులు నల్వురు నెందు కేగిరో॥ చ॥ నను రక్షించిన పుణ్యవంతులు కనన్నాళీకపత్రాక్షులుం। జనసంకాశులు శంఖచక్రధరులాజానూరుబాహుల్ స్మితా। ననులాలంబితకర్ణవేష్టనసువర్ణచ్ఛాయ దివ్యాంబరుల్। ఘనకారుణ్యగసైకపూర్ణ సమగ్రస్ఫూర్తి నెవ్వారలో॥ వ॥ పాతకుండనగు నాకు నివ్విబుధోత్తముదర్శనంబు పురాకృత మదీయ పుణ్యవిశేషంబునం గాని పొందశక్యంబు గాదు తత్సందర్శనంబాత్మకు నతిసుప్రసన్నంబై యొప్పునట్లు గాకుండె నేనికలుషవర్తనంబుల వృషలీభర్తనై యుండి మృతిఁ బొందుచున్న నా జిహ్వకు శ్రీమన్నారాయణ నామగ్రహణంబు సంభవింప నేరదు మఱియును॥ గీ॥ పాతకుఁడను జడ బ్రహ్మఘాతకుఁడను। మానలోభమోహమత్సరుండ। నాకు నెట్లు నోరుకు నారాయణ దివ్య। నామవిమలకీర్తనంబు వదికి॥ సీ॥ దారుణమోహాంధకారస్ఫూర్తిఁడను హరివిస్మయస్మరణాహర్హమతినె। పంచమహాతీవ్రపాతకోపేతుఁడ హరివిస్మయస్మరణాహర్హమతినె। కౌటిల్యకితవవికారపాటీఁబుండ హరివిస్మయస్మరణాహర్హమతినె। అఖిలదుఃఖైకఘోరార్ణవమగ్నుండ హరివిస్మయస్మరణాహర్హమతినె। నిందలకు వెల్లనెలవైన విఘ్నుండ। మందభాగ్యుండ నే నేడ మధువిదారి। దివ్యగుణనామకీర్తన తెరఁగదేడ। పూర్వసుకృతంబు లేకెట్లు పొందఁగలుగు॥ అని వితర్కించి॥ మ॥ యతచిత్తేంద్రియమారుతుండనగుచున్ యత్నంబొనర్తున్ హరి। వ్రతసంపత్తికిఁ బుణ్యతీర్థతతికిం దావానోష్మభాసక్తికిన్। యుతనిర్వాణపదానురక్తికి సుఖోద్యోగక్రియాశక్తికిన్। ధృతిలబ్ధోత్తమమూర్తికిం గలభాత్రధుర్యసద్భక్తికిన్॥ క॥ విడిచితి భవబంధంబుల। నడిచితి మాయావిమోహమయి యనతమంబు। న్నొడిచితి నరివర్గంబులఁ। గడిచితి నాజన్మదుఃఖకర్మార్ణవమున్॥ క॥ యోపి దురాపంబున నను। నేపుణముఖగహ్వరమున నెగ మ్రింగిక డు। దేవతులను గొలిచే జేసెనా చోపదయగు నాత్మమాయతో లంగంటిన్॥ వ॥ అని యిట్లు వైష్ణవజ్ఞానదీపంబాత్మస్నేహంబునం ద్రి... బ్రాహ్మణుండు। మ॥ భగవద్ధర్మపరాయణోత్తముల సంభాషైకమంత్రంబులన్। దిగులం జ్ఞానము పుట్ట మోహా...

...సమ్మొ ఘోరాత్మబంధంబులఁ దెగఖండించి సబంధుమిత్ర సుతపత్నీమోహవిభ్రాంతుఁడై జగతీనాథు రమేశుఁ గృష్ణుని దత్తైశ్వర్యంబులం గోరుచున్. (క. హరిభక్తులతో మాటలు ధర నెన్నఁడుఁ జెడవు పుణ్యధనముల మూటల్ వరముక్తికాంత కేటలు నరిషడ్వర్గంబు చొరనియరుగుల కోటల్. (సీ. అనుచు నా బ్రాహ్మణుండు అతత్త్వవేదియై భవబంధముల నెల్లఁ బారఁ దోలి మొనసి గంగాద్వారమునకేగి యచ్చటఁ బ్రబ్బిన దేవతాభవనమందు నాసీనుఁడయి యోగమాశ్రయించి వెలుంగు దేహేంద్రియామల తెరువు వలనఁ దనుఁ బాపుకొని పరతత్త్వంబుతోఁ గూర్చి మానుగా నాత్మసమాధిచేత గుణగణంబుఁ బాసికొని పొప్పిన భగవదనుభవాత్మయందు నాత్మఁ గలపి రమణఁ దన్ను మొదలఁ రక్షించినట్టియా పురుషవరులఁ గాంచి పాసగ మ్రొక్కె. (వ. అట్లు జామీళుండు యోగమార్గంబున దేహంబు విడిచి పుణ్యశరీరుండై యగ్రభాగంబునం బ్రాగుపలబ్ధులైన మహాపురుషకింకరులం గాంచి సముంచితరోమాంచితశలచ్ఛటాపింజరిత స్వేదబిందుసందోహమిషనిష్యందమానానందవల్లికామతల్లికాంకుర సంకుల పరిశోభిత తనుండును హర్షనికర్షమాణ మానసోద్యోగయోగప్రభావోత్సాహవిస్మయమందస్మితముఖారవిందకందళితుండును నిఖిలజగజ్జైగీయమానాఖండశుభప్రదశుభాకార సందర్శనసమాసాదితకుతూహల మానసుండై ప్రణామంబులాచరించుచు భాగీరథీతీరంబునఁ గళేబరంబు విడిచి తత్క్షణంబున హరిపార్శ్వవర్తనులైన దాసవరులన్ రూపంబుఁ దాల్చియా విష్ణుసేవకులతోఁ గూడి దివ్యమణిగణఖచితంబగు సువర్ణమయంబయిన యసమానవిమానం బెక్కి నిఖిలానందభోగభాగ్యానుభవాకుంఠితంబయిన వైకుంఠంబున శ్రీమన్నారాయణపాదారవింద సేవాచతుర పరిణామస్థితిం జనియె నిట్లు విప్లావితసర్వధర్ముండైన దాసీపతి గర్హితకర్మంబుల చేత పతితుండును నష్టవ్రతుండునై నరకంబునం గూలియుండి భగవన్నామగ్రహణంబున సద్యోముక్తుండయ్యెఁ గావున. (క. కర్మంబులెల్లఁ బాయను మర్మము దలపంగ లేదు మధురిపు పేరే పేర్మిని నెనుపుటకంటెను మర్మదమునఁ జిత్తమెన్ని త్రోవల నున్నన్. (ఉ. పాండవవంశ పాలన నృపాలక యీ యితిహాసమెవ్వఁడే నెందొక భక్తిలేక విన నెప్పు మెయుం బతియుంచు నాతఁడున్ దండతముక్తికామికిఁ బానక మయిదనారి లోకమం మందు మహావిభూతి యమదూతల చూడ్కికగోచరాకృతిన్. (గీ. అరయ పుత్రోపచారితమయిన విష్ణునామము వసానకాలంబున ననుభజించి శార్ఙ్గినిలయంబుఁ జేరె నజామిళుండు నిట్లు సద్భక్తిఁ దలచిన నేమి జెప్ప. (క. కోరిన వారలకెల్లను జేరువకై వల్యపదము సిరివరు నామదిం గోరని వారల కెల్లను దూరము మోక్షప్తి యెన్ని త్రోవలనైనన్. (వ. అని అంబరీషున్న కేంద్రుండిట్లనియె మునీంద్రా యాజ్ఞాభ్రష్టుండయ్యె యమధర్మరాజు శ్రీవిష్ణునిర్దేశకుల చేత విహతులయిన భటుల చేత వర్ణింపంబడ్డ నారాయణుని నామప్రభావంబాకర్ణించి వారలకేమని యెనరియు నెన్నఁడేనియు యమదండంబు విఫలంబయిపోయిన తెరంగు గలదేని వినవలయు నీసందేహంబు బాపమహాత్మా నీవు దక్క తక్కన వారలు సమర్థులు గారని తలంచుచున్నవాఁడ చిత్తంబును ప్రసాదాయత్తంబుగా భవదీయవచనసుధాధారలఁ బ్రసాదింపవలయు ననిన శుకుండిట్లనియె. (శ. శ్రీకృష్ణభటుల చేతని రాకృతులయి యామ్యభటులు యమునకు నాత్మస్వీకృతవిప్రకథాక్రమము మే క్రియము దెలిపి తయ్యు నెఱుఁగింపుతగన్. (గీ. చేరి త్రివిధకర్మలఁ జేయు జీవతతికి కర్మఫలములఁ దెలిపెడు కారణులుగ నగుచు శిక్షించువారలు యవనిమీర దేవ యెందఱు గలరయ్య తెలియవలయు. (క. దక్షిణదిశాధినాయక శిక్షింపఁగఁ జేయువారు క్షితి పెక్కండ్రే నిక్షయమున్న తలయముమ సాక్షాత్తుగ రెండు నెందు సంపన్నముగున్. (గీ. గట్టమయినట్టి కర్మబంధముల నెల్ల నాజ్ఞ పెట్టెడువారు పెక్కైనచోట యకట శాస్త్రార్థము పచారమయ్యెఁ గాదె శూరులయినట్టి మండలేశులకుఁ బోలె.) ఉ. కావున నీవ యొక్కఁడవ కర్తవు మూఁడు జగంబులందు సంభావిత భూతకోటిఁ బరిపాకవశంబున శిక్షసేయగా నీవరశాసనంబ ఖిలనిర్ణయమై దనరారుచుండ నేఁడీవల గ్రమ్మరింపమరి యెవ్వఁడు శక్తుఁడు ధర్మపాలనా. (క. చండకరతనయ యొరులకు దండధరత్వంబు గలదె తగ జగమునను ద్దండధరత్వ త్రైనెత్రిలి దండింతువు నిన్ను దండధరుఁడని పొగడన్. (సీ. ఇట్టి నీ దండంబు నీ మహాదు జగములఁ దెగువమాయి నేఁడు వర్తింపకుండె మనుజలోకంబున మహదద్భుతాకారసిద్ధుల మిగులఁ బ్రసిద్ధులయిన వారున నల్వురు వేగవచ్చి నిర్దేశంబు భంగించి మమ్ముం బారదోలి మీ శాసనంబున మేమీడ్చికొనివచ్చు క్రూరచిత్తుని పుచ్చికొని యుగ్ర... పాశబంధంబులీసునఁ బట్టి తెంచి బలిమిమిగులం గమమ్మున్ బారదోలి యిచ్చఁ జని నారు వారు వారెవ్వరో చటివార... మ్మున మాకు నేఁ బానతిమ్ము. (వ. అనిన నిమ్మరియుం శుకుండిట్లనియె నట్లు దూతలుపరితాపసమేతులై పలికిన దండధరుండు పుండ[illegible] [illegible] పద్ముఁ [illegible] నారల[illegible]

౨౦౧॥ సీ॥ కలఁడుమాదృశ్యుం డుఘనుఁ డొక్కఁ డతనుండు వెలికి గానక రాక విశ్వమెల్ల। నతిలీనమయి యుమహాద్భుత సమగ్రస్ఫూ
ర్తినుండుఁ గోకంమనాలు సన్నభంగి। దామెనఁ బశువులు దగిలియుండెడుమాడ్కి నామసంకీర్తన స్థేమమతుల। విహరింపు
నెవ్వఁడు విలసితమత్స్యాజ లెవ్వనిపనములనివ్వటిల్లు। కనుటమనుటచనుటగల్గు నెవ్వనిలీల। లందులోకమెవ్వనందుపొందు
నెన్నబడుచుపుడమి నెవ్వని నామముల్। కర్మబంధనములఁ బేర్మినడచు॥ తరల॥ వినుడు నేనుమహేంద్రుఁడప్పతివీతిహో
త్రుఁడు రాతుసుం। డనిలుఁడర్కుఁడు చంద్రుఁడుం గమలాసనుండు మరుద్గణం। బునుమహేశుఁ రుద్ర వర్గము భూరిసంయమి
సిద్ధులుఁ। మొనసిక గొనజాల రెవ్వనిమూర్తి విశ్రుతకీర్తిమై॥) క॥ సత్త్వేతరగుణపాశవ। శత్వంబునఁ బొందవీరుజల
జాతుసదై। కత్వంబుగాన నోపరు। సత్వప్రాధాన్యులితరజనులకుసరియే॥) చ॥ అభవున మేయునవ్యయుననంతున నార
సుఁబూని మేనిలో। నుభయము నై వెలుంగు బురుషోత్తము గానరుచిత్తకర్మవా। గ్విభవగరిష్ఠులయి వెదకివీఁడి ప్రాణులుస
ర్వవస్తువుల్। శుభగతిఁ జూడనేర్చితనుఁ జూడగనేరనికంటి పోలికన్॥) చ॥ పరమునిభక్తలోకపరిపాలునిశీలునిమష్టలోకసం
హారుఁ బతంగపుంగవవిహారుని మూరిమిమాతలామనో। హరులుసురేంద్ర వందితులు నాహరిరూపగుణస్వభావులై। తిరు
గుచునుందు రెల్లెడల దిక్కుల తేజము పిక్కటిల్లగన్॥) ఉ॥ లెక్కకు నెక్కువై కసటులేనిమహాద్భుత తేజమెల్లెడం। బిక్కటి
ల్లంజరింతు రతభీనుబలాఢ్యులు విష్ణుభూతముల్। చక్కనిధర్మశాంతులతిసాహసవంతులు దేవపూజితుల్। గ్రిక్కిరిసెజగం
బునను గేశవసేవకరత్నకారమై॥) క॥ నావలననుమీవలనను। దేవాసురగణమువలనద్రిజగంబులలో। నేవగలఁ బొందకుం
డఁగ। గావంగలవారుపుడమిగలవైష్ణవులున్॥) క॥ భగవత్ప్రణిహితధర్మం। బగపడదెవ్వారిమతికినిమిషగరుడో। రగసిద్ధ
సాధ్యనరసుర। ఖగతాపసయతులదివిజఖచరులకైనన్॥) క॥ ఎన్నఁడుఁ దెలియగ నేరరు। పన్నగపతిశాయితత్త్వభావము మేనం।
గన్నులవే వేల్పునుడాపల। సన్నుతిగలవేల్పు ముదురుచదువుల వేల్పున్॥) సీ॥ వరమహాద్భుతమయిన వైష్ణవజ్ఞానంబుతిర్థ
ముగా నెవ్వరు తెలియగలరు। దేవాదిదేవుండు త్రిపురసంహరుడొండె కమలసంభవుడొండె కార్తికేయ। కపిలనారదులొం
డెగంగాత్మజుండొండె మనువ్వొండెబలియొండె జనకుడొండె। ప్రహ్లాదుడొండె నేర్పాటుగా శుకుడొండె భాసురతరమతి
వ్యాసుడొండె। కాకయన్యులతరమెయీలోకమందు। నీసుబోధంబు సదొబ్బథమీవదార్థ। మీసదానందచిన్మయమీయగమ్య
మీవిశుద్ధంబు గుహ్యంబు నీశుభంబు॥) క॥ ఈపన్నిద్దరుదక్కగ। నోపరుతక్కొరులు దెలియనుపనిషదుచిత। శ్రీహరినామ
మహాద్భుత। దీపితభాగవతధర్మదివ్యక్రమమున్॥) గీ॥ పదిజపియింపనమృతమయియొసగుచుండు। నేదిసద్ధర్మపథమనియె
ఱుఁగఁదగిన। నదియొసద్భక్తియోగంబు నావహించు। మూర్తివంతంబుతో హరికీర్తనంబు॥) గీ॥ కంటిరే మీరుసుతులారకమల
నేత్రు। భవ్యమగు నామకీర్తనఫలము నేఁడు। తవిలి మృత్యువుపాశబంధములవలన। జాణతనమునవీఁడెనజామిళుండు॥) ఉ॥ ప
ట్టికిఁజాలిఁబొందనరు లేక్రియ కృష్ణునికీర్తనంబుపా। పాటవులందహింపఁగలపాటు కుసందియమేలయిప్పుడీ। ఠూటరిదోస
కారి పెనుదోసియజామిళుఁ డంత నొందుచుం। బాటిగవిష్ణునామమును బల్కుచు గేవలముక్తికేగడే॥) క॥ ఇంతయునుదక్ష
మఱిమడి। నెంతయుఁ దెలియంగలేరుహీనాత్ములుమ। ధ్వాంతతరఘటితమాయా। క్రాంతాత్యంతప్రకాశగౌరవజనులై॥
మంగళమహాశ్రీ వృత్తము॥) ఈవిధమునన్ విబుధులేకతముచిత్తముల నేకతములేక హరినీశుం। భావమున నిల్పితగు భాగవత
యోగపరిపక్వమున నెంచుమరువారిన్। దేవలమదండనగతిన్ జనదుమాకుగురిదిప్పరఘముల్ దలఁగుమీదన్। శ్రీవరునిచ
క్రముఁ విశేషగతిఁ గాచుసురసేవితులు ముక్తిఁ గడుపెద్దల్॥) ఉ॥ ఎవ్వరు సిద్ధసాధ్యఖచరేశులసత్పరిగీతగాథలం। దెవ్వరు
ముక్తిభోగతలహేమమనోహరచంద్రశాలలం। దెవ్వరు శంఖచక్రగురుహేతిగదారుచిరోగ్రపాణులా। మన్వపురూప
వంతులసమానులు ప్రోథరలోనివైష్ణవుల్॥) సీ॥ శ్రుత్యంతవిశ్రాంతమత్యనుక్రమణీయ భగవత్ప్రసంగతుల్ భాగవతు
లు। సకలసన్ముఖయోగిజనసదానందైకపరమభాగ్యోదయుల్ భాగవతులు। కృష్ణపదధ్యానకేవలామృతపానపరిణామ
యుతులు శ్రీభాగవతులు। బహుపాతకానీకపరిభవప్రక్రియాపరుషాగ్ర్యమూర్తులు భాగవతులు। భావతత్త్వార్థవేదు
లౌ భాగవతులు। బ్రహ్మవాదానువాదులు భాగవతులు। సిరులుదనరంగ నెన్నఁడుఁ జేటులేని। పదవి నొప్పారువారు పో భా
గవతులు॥) క॥ అదిగాన విష్ణుభక్తులఁ। గదియఁగ జనవలదు మీరు కరివరములస। త్పదపద్మ వినతివిముఖులఁ। దుదినంటఁగఁ గట్టి
తెండు ధూర్తులవారల్॥) సీ॥ ఏకసక్కమున కైననిందిరారమణునిఁ బలుకంగలేనిదుర్భాషితులను। కలలోన నైన శ్రీకాం
తు శ్రీపాదకమలముల్ సూడనికర్మరతులను। నవ్వచునైనఁ గృష్ణప్రశంసకుఁ జెవియాల వెయ్యనిదుర్మదాంధులను। మాధ

త్సవంబు గానే నరనీశుండగుడి త్రోవం ద్రొక్కంగ లేని మప్పుడులను। పరమభాగవతుల పాదధూళి సుస్నాత తీర్థసారసునుచుం డెడి
యుండు। వారి వారి వారి వారిం జేరం వారిం గొలుతం గట్ట తోడు మాతలారా॥ గీ॥ ఎల్లపాపములు చెల్లియును ఎల్లబట్ట
స్థలంగుచు మద్ధిం దలిగ। పరమహంసుల మగుటిం జెప్పవలెంచు। ఘోర్తిజనులం దెండి బాలలారా॥ గీ॥ అరయం దెంపు జిహ్వాహ
రి పేరు నుడువదు। చిత్త మాతని పాదచింతం జెందదు। తల వంచదు నుయు క్రతం గేటి జున్నకో। సకలపాపయున్న ఘనము గాం బోలె॥ గీ॥ పక్ష
వయమని దభక్తి యోగించెం। యుక్తయోగిన నుచు మొదలెఱుంగు। వారి వారి వారి వారిం జేరిన వారి। త్రోవ బోవవలదు
మాతలారా॥ వ॥ అని పలికెనని చెప్పి మరియు శుకుండిట్లనియె శ్రీకృష్ణనామకీర్తనంబు జగన్మంగళంబనియును జన్మోహసంబని
యును జన్మ గీ యమావంబనియును నిఖిలపాపనిష్కృతియనియును నిఖిలమహా నివారణంబనియును నిఖిలదారిద్ర్యని
వారణంబనియును నిఖిలనారాయణ గుణ విశేషణంబనియును మహానుభావు గుణవీర్యంబుల నాకర్ణింపు వారల చిత్తంబులకు ని
ర్మలంబులగు భంగిం దక్కిన వ్రతాదులు గావని నురు శ్రీకృష్ణపదపద్మంబులు హృత్పద్మంబులందుంచు వారలన్యపా
పంబులం జెందరనియు తపోదానవ్యసనంబులం బొరయనేరరనియును నిజస్వామియైన యమధర్మరాజు చేత నెఱింగింపబడ్డ భాగవతమహా
త్మ్యంబు నాలించి విస్మితులై కింకరులనాటనుండి యమ వైష్ణవజనంబులం దేరి చి మూడ నెరకునేరరు [illegible] పవమునుహ్యాం
బగు నీయుపహాసంబును ప్రాక్కాలంబున సకలవిజ్ఞానగరిమ గుండ మునిసంభవుండు [illegible] పాపసంచయవిలయంబును సకలపు
ణ్యాఖిలయంబును [illegible] పురాణపురుషుండు [illegible] తానాగాసనంబు సేయుచుండి నాకెఱుంగించె నని చెప్పి
నని విస్మయానందవ్యాదయుండై పరీక్షిజ్జనపాలుండిట్లనియె॥ క॥ స్వాయంభువమను వేళ నమీయయ్యసురాసురాండజో
రగాంబర [illegible] పాయా నదివిస్తరించి పలుకంగదే। క॥ ఉత్తరగాదొడుకి ట్లడిగిన। యుత్తరమునకు [illegible] నీం
ద్రుండు [illegible] చేసి [illegible] ఱుదనుందివ [illegible] రాపసులారా॥ సి॥ పూని ప్రచేతసపుత్రులు పమను
రుప్రాచీ బర్హి [illegible] ప్రా [illegible] లు। [illegible] వెల్వడివచ్చి [illegible] నధరణిం జూచి। మేదినీజముల
పై మిక్కిలి [illegible] దిలోన దీపింపు మన్యులగుచు [illegible] కృంబులను [illegible] యుతమయిన నయనలంబు [illegible] చియన
నిజములం। బెల్లువడ [illegible] దగ్గిడి [illegible] వారి కోపంబు వారించు వాండై పోలెం। బరికె జంద్రుండును యోగమహా [illegible]
లాక। నీములగు వృక్షములని [illegible] దెగుబడగునే॥ గీ॥ మొదలవరిషుల గుమిమ్ము [illegible] యహ్యా [illegible] లగు ప్రజాపతులను చూచ గ్గా
త్ముండెయి। [illegible] ప్రజాసృష్టికై నవారు। లీవనన్పతితతు [illegible] హింప [illegible] నే॥ సి॥ ఆదికాలంబున నా ప్రజాపతి [illegible] య
యు [illegible] కెవ్వరుండచ్యుతుం [illegible] దక్షనేత్రుం డవనస్పతులనోపి [illegible] జాతంబు [illegible] నూర్ధ్వంబు గూర్చి కల్పించె నందుము
ఖ్యంబు యునయున్నంబు యచరింయులైనట్టి యపపి మెల్లం। [illegible] చారెణు [illegible] లు గలిగిన జీవతతికి
హాస్తము [illegible] యా గతుష్పాపులెల్ల నన్న ముగంబూరి కాపించె [illegible] దియుగా। [illegible] భాగ [illegible] డచ్యుతుండాదరమున। మీ
తునసమ్మా [illegible] జో [illegible] చె॥ క॥ [illegible] జముగ దేవాధీశ్వరుండు। దజుండు ప్రజాసర్గమునకును నఘులమిమ్ము [illegible] సృజియించెనిట్టి
వారికి। [illegible] జనహాన మసేయు నెల్లి [illegible] కెవ్వడమె [illegible] ॥ చ॥ సతతమ హాత్మసత్వగుణసత్వు రుప్రగుణం బొందిరయ్య మీ। పితరు
లుసుంబి [illegible] పెద్దలు నెన్న [illegible] బొంగనటిమి। [illegible] తమైన గోపమున గిల్చు [illegible] మానరయ్య సం। భృత
కరుణావలోకమున భీకతనుప్రకరం [illegible] జూచుచున్॥ ఉ॥ తప్పకనర [illegible] వలికిం దల్లియు [illegible] యు నేత్ర పజికిం। [illegible] ప్పలు
నాకిం బరిపరేం [illegible] డులో [illegible] నరికి। నెం [illegible] పృహస్తమూడులను [illegible] ములెన్న [illegible] బంధువుల్। ము ప్పునం గావ లేని
కడుమూర్ఖులు [illegible] సమస్తబంధువుల్॥ సి॥ అఖిలభూతములం దేహాంతస్థనుగు నాత్మయీగు డచ్యుతుండనియె [illegible] వల
యు। నెఱింగి సర్వంబయి [illegible] చరించిన మునిలో [illegible] పిగా జూడవలయు। జూచి నత [illegible] సుస్థా [illegible] మిము నెరసి
న వేడ్కతో నిచ్చ మెచ్చు। మెచ్చి [illegible] సర్వాత్ముని మీరెఱిగి [illegible] గోప [illegible] బాపవలయు। పాపి [illegible] పాదపజాలం
బు దియ్యమెసగి బ్రతుకనీయవలయు। ననఘులార మీరలస్మదీయ స్వార్థసంబు పరగం జేకొనంగవలయు॥ ఇదె వృక్షసము
ద్భవయ [illegible] మారి [illegible] । వనుల కిపెన్నిగం జేకొని। ముగివ [illegible] పాదపముల మోసము వాయుగా॥
వ॥ అని యిట్లానం [illegible] నేం మారిషయను కన్యకను వారలకిచ్చి చంద్రుం [illegible] చనియె [illegible] ॥ క॥ వారలు పర్యాయంబు
న [illegible] జ [illegible] వరించి నెఱి [illegible] మియుం పం। భీగుండు ప్రాచేతసుండె। వారికి దక్షుండు పుత్రుండై వనజజసం [illegible] ॥ క॥ [illegible] వ [illegible]
[illegible] సంబులు। నివ్వటి [illegible] పసూన నెల్ల నెఱి నాడుట్టుం। డివ్వల్లన జగములన్నిట। ప్రవృజలు ముసిలి పిలిపి [illegible] ప్రజం బుట్టించె

ఉ॥ వారని వేడ్కతో మహిత వత్సలుఁ డక్కమలోదరుండు ప్రాచేతసదక్షుఁ గాంచి పరమేశ్వరుఁ డిట్టని పల్కె దక్ష నీ సంతతి వీర్యము చేతఁ గొన్ని టిం। భూరుహ శాఖి వర్గములు భూవర ముఖ్యుఁడ నేచి వంశముల్ చక్కఁగ వృద్ధిఁ బొందఁగ ప్రజాసృష్టి సేయుము॥) క॥ సురనర గరుడోరగ కిన్నర గాంధర్వ యక్ష పక్షి మృగవ్యాళములం దనిమిష ఋషియోగి సిద్ధముఖ్యుల ప్రజాపతి సృష్టికి నీ (క॥ బహువిధముల బహు ముఖముల బహు రూపములను ప్రబలు బహులోకముల । బహుళముగఁ జేసి మది । బహు నానా

మొందుము బ్రహ్మాండములు) గీ॥ అప్రజాపతి యిట్లు హరి యొసఁగిన వరమునకు దక్షుఁడు మదిలోనఁ దాప మొందక । హరియెడ జననము నొందుచు నతఁడు పరమ పురుషుని నారాధించెఁ । వ॥ ఇట్లు దక్షుఁడు ప్రజాపతి ప్రజాసర్గంబు సేయఁ జింతించి యిట్లు హరి యనుగ్రహమున సంతుష్టుం జేయ వాఁడై ॥) క॥ నా సంకల్ప మారిమాయ నా సంకల్ప శౌరి సాకారమ్ము కలికి దివ్య

శ్రీయుతుఁడై బహురూప పాపంబై యొప్పు విష్ణు పాదంబు సరసు ॥ వ॥ ఇట్లు వింధ్యపాద సమీపంబున నఘమర్షణంబను తీర్థంబు సర్వ దురిత హర బయి యొప్పు దాని యందుఁ బవనంబు సేవించి యతి ఘోరంబయిన తపంబు సేయుచు హరిం బ్రస న్నుం జేయ హంసగుహ్యంబను స్తవరాజంబున నిట్లని స్తుతియించె॥ ....

—— దక్షుఁడు స్తుతియించిన హంసగుహ్యంబను స్తవరాజము. ——

గీ॥ పరమునకు వందనము సేయం బరిఢవించి । మను పవిత్ర ధామునకుఁ గ్రొమ్ముక్కి కొమ్మ । మెఱయు గుణముల దేలు స్వామి సమాత్ర బంధుఁడై పత్తి వానికిఁ బ్రణతి సేతు) గీ॥ తపిని గుణ ములచేఁ జెప్ప నిమ్ముల చేత । నగిచు కానరాని నెంపువాని । మొదలఁ దాన కలిగి ముక్తిమానావధి । కామవధువు వాని ప్రాపుఁ గొందు ॥) గీ॥ ఎంత సువులం దుండు చుండి దితసతోడఁ । బొందు సేసినట్టి సాంద కాని । పొందు వ్రంద లేషపురుషు ఘనుడు సుణ మడా । మెరిసిం బోయునట్టి గుణశోభ జీవి కొ॥) ఉ॥ ప్రాణి మనంబు బుంద యువు భూతము లుండురిభియింద్రియంబు లుం । ప్రాణములు నా విధేంగితంబా యకర్వ్యము నంబు నెమ్మెయి । గాన గనేర వాగుణస కాయము లంబ లీకించు నట్టి యా । ర్వాను గతుల్ సమస్త మహిత నాదిమ పూరుషునాశ్రయించెద ॥) వ॥ మఱియు బహువిధ నామరూపని రూపణంబగు నవయవయుక్తంబగు దృష్టి స్మృతులు నాశంబువ నెగిలి గడ సుపరామంబుగు సమాధి యుందు కేవలజ్ఞాన స్వరూపంబునం దోచు నిర్మల ప్రతీష్ఠాయంగ తైన హంసస్వరూపక నమస్కరింతు దారువంప నిత రూపంబై సపీల వాయు త్రుటి బుద్ధి చేతం బ్రకా శంబు నొందించు భంగి బుద్ధి యంతు యుద్భావించు నంతరంగ యుననెవ్వ వేశుఁ డు పరిమాపు మునివాత్మ శక్త్రత్రయంబుల చేతం దేజరి ల్ల జేయు పుణ్యాత్మదేవుండు సకల మాయాంఛేదకంబు యసిర్వాణ సుఖానుభవంబున యాడియాఁ స్ఫురింపఁ గొలంది గాని శక్తి గలవిశ్వరూపి నావంబ్రసను డసు గాక వాక్బుద్ధీంద్రియ మనంబుల చేతఁ జెప్పనిట్టిని రూపణ పనల గాక ఎవ్వని గుణ రూపంబు యవర్తించు నెవ్వఁడు నిమిత్తము సుమ్పఁ యు నెవ్వనివలన నుత్పన్నంబగు నెవ్వని వలన స్థితింబొందు నెవ్వని వలన లయంబ నపరాప మంబు సంబ విధంబు యయినట్టి యంబై వర్త స్వచ్ఛంబై యవ్యాపకంబై యాది కారణంబై యున్న తత్త్వం బునాశ్రయించు నెవ్వని ప్రభావంబు మాటలాడెడు వారలు వాదంబు సేయు వారలు వివాదంబులు సేయుచు నప్పటప్పటి కి మోహంబు నొందఁ జేయుచుండు నట్టి యనంత గుణంబులు గలు మాహాత్మ్య సంబంధ గానంబు సేయుచు నస్తినాస్తియను వస్తు ద్వయనిష్ఠలం గలిగి యొక్కటిగ గలిగి యుండి పరస్పర విరుద్ధంబు లగుచుండు సాంఖ్య యోగ శాస్త్రంబులకు సమంబై వీక్షింపఁ దగిన పరమంబు నారాయణ నామంబగుఁ గాక నెవ్వఁడు జగదనుగ్రహంబు కొఱకు జన్మకర్మంబుల చేత నామరూపంబు లెఱుఁగంబడుచుండు నట్టి నామరూపంబులం గలిగి తేజరిల్లు పరమాత్ముండు భగవంతుండును ప్రసన్నుండగుఁ గాక నెవ్వఁడు జనులఁ బ్రాకృతజ్ఞానపదంబుల చేత నంతర్గతుండై మేదిని గలుగు గంధాది గుణంబుల నాశ్రయించిన వాయువు భంగి మెలఁ గుచుండు నా పరమేశ్వరుండు మదీయ మనోరథంబు సఫలంబు సేయుఁ గాక యనుచు భక్తిపరవశుండై యుక్తి పరశంబు సంస్తుతియింపుచున్న దక్షునకు భక్తవత్సలుండైన శ్రీవత్సలాంఛనుండు ప్రాదుర్భావంబు నొంది ప్రత్యక్షం బయ్యె నంత) సీ॥ భ ర్మాచలేంద్ర ప్రపాతద్వయంబు వఁ గలిగి పెనింపు గనుల నంగ । మొనసి రాక్షసనియిసు యూపు పైబట్లు పసుపుల కాంతులు పరిఢవింప । చండదిఙ్మండలసుండాల కరములై వడి నెనిమిది కరములమరి । చక్రశంఖాంబుజాసి శరాసన దండకపాశచర్మగదా దులసర విఁబూని । నల్లమేను మెఱయ నగుమొగంబు రంగఁ । జల్లమాపు విబుధ సమితి బ్రోవ । బసిడి కాశఁ బూని బహు భూషణ శ్రీ ఎక్కుండలముల కాంతి మెండుకొనఁగ ॥) సీ॥ కుండలములు శోభ పట్టి గండస్థలంబులు పూర్ణ చంద్రరాగంబు పొందుపఱప । దివ్యకిరీట ఛత్త్ర ప్రభలంబర రమాసతికిఁ గౌస్తుభ వస్త్రంబు కాఁగ । వక్షస్థలంబుపై వనమాలమాలికల్ శ్రీవత్సకౌస్తుభ శ్రీల మెఱయ । సీలా

ద్రిం బెరఁగొని నిలిచిన విద్యుల్లతల భాతి కనకాంగదంబులు మెఱయ। నఖిలలోక మోహనాకారయుక్తుఁడై। నారదాదిమునీంద్రు
లేఁ జేసొంపఁగ వసిష్ఠముఖ్యులు సొగడ గంధర్వకిన్నర। సిద్ధగాననివహము సెవులనలర॥ క॥ సర్వేశుండు సర్వాత్ముఁడు। సర్వగతుఁడ
చ్యుతుండు సర్వమయుండై। సర్వంబు చేరి గొలువఁగ। సర్వగుఁడై దక్షునకుఁ బ్రసన్నుండయ్యెన్॥ వ॥ ఇట్లు బ్రసన్నుఁడయిన
సర్వేశ్వరుని సర్వంకషంబయిన మహాదాశ్చర్యధుర్యంబయి తేజరిల్లు దివ్యరూపంబుఁ గాంచి భయంబును హర్షంబును విస్మయం
బును చిత్తంబున ముప్పిరిగొని నొప్పుదప్పింపం దెప్పరికప్పురపాటునం బుడమిపై నిడుసాగిలంబడి దండప్రణామంబు లాచ
రించి కరకమలంబులు మొగిడ్చి సెలయేరులతోఁ గొట్టువడియుట్టిపడుచాలుకట్టియొడిచి మున్నీరుదన్ని నిలిచిన పెన్నీరు
నుంబోలె సర్వాంగంబులుం దొంగలించి చిత్తంబు నాత్మాయత్తంబు జేసి పిక్కటిల్లిన సంతోషంబు చేత భగవంతుం బలుకసున
త్యంతమంగళసందోహపాదకంబులైన తన్నామంబులుగ్గడింపనతినిర్మలంబులైన తదీయకర్మంబులు దడువను విబుధహర్ష
కరంబులయిన తత్పౌరుషంబులు సొగడను నాత్మీయమనోరథంబు వాక్రువ్వనోపక ప్రజాకాముండయి యూరకున్న ప్ర
జాపతిం జూచి సర్వజీవదయాపరుండును సర్వసత్వహృదంతరస్థుండును సర్వజ్ఞుండునుం గావున నతని భావంబు దెలిసి జగ
న్నాథుండార్తపోషణంబులయిన భాషణంబుల నిట్లనియె॥ క॥ మెచ్చితి ప్రాచేతస తప। మిచ్చట ఫలసిద్ధమయ్యె నిట్టి భక్తిన్।
హెచ్చగు మత్పరవిభవము। నచ్చుపడం బొందనెవ్వఁ డర్హుఁడు జగతిన్॥ గీ॥ తపము చాలు నింకఁ దగభూతతతికిని। భూతులూన
రుగాక సొంపు వడయ। నిది యసుమ్ము మాకు నిచ్చలోఁ గలకోర్కె। సొసఁగ నీవలనఁ బొందు పడియె॥ వ॥ వినుము బ్రహ్మయు భ
ర్గుండును ప్రజాపతులును నింద్రులును వీరలు నిఖిలభూతంబులకు భూతిహేతువులయిన మద్విభూతివిభవంబులు మఱియు నాకు
యమనియమాదిసహితసంధ్యావందనాదిరూపంబగు తపంబు హృదయంబు సాంగజపధ్యానరూపంబగు విద్య శరీరంబు
ధ్యానాదివిషయ పుంవ్యాపారంబుగా నుండు భావనాదిశబ్దవాచ్యంబగు క్రియయాకృతియు క్రతుజాతంబు లంగంబులు
ధర్మంబాత్మ దేవతలు ప్రాణంబులు నిగమంబు మత్స్వరూపంబు జగదుత్పత్తికి నాదియందు నేనొక్కఁడన తేజరిల్లుచుం
టి బహిరంతరంబుల వేరొక్కటియు లేదు సుషుప్త్యవస్థయందు సర్వంబు లీనంబగుటం జేసి సంజ్ఞానమాత్రుండును నవ్య
క్తుండును గాను సంజీవుని భంగి నొక్కఁడ యుండుదు ననంతుండనయి యనంతగుణంబులం గల మాయాగుణంబువలన గుణ
విగ్రహంబగు బ్రహ్మాండంబును నయోనిజుఁడు స్వయంభువుండగు బ్రహ్మయును నుదయించిరి మదీయవీర్యోపబృంహితుం
డు మహాదేవుండగు నా బ్రహ్మ యసమర్థునింబోలె నకృతార్థంమన్యమానమనస్కుఁడయి సృష్టింపనుద్యమించు తరి తపం
బాచరింపుమని నా చేత బోధితుండయి యఘోరంబైన తపంబాచరించి తొలుత సృష్టికి కర్తృత్వము వహించిన మిమ్ము సృజి
యించె నంత పంచజనుండను ప్రజాపతి తనూజయగు నసిక్ని యను పేరటవినుతి నొందియున్న యక్కన్యకను నీకిచ్చి తదీనింబ
త్నిగాఁ గైకొని మిథునవ్యవాయధర్మంబుగలవాఁడవై మిథునవ్యవాయధర్మంబుగల యీ నాతియందుఁ బ్రజాసర్గంబు నతి
విపులంబుగఁ గావింపంగలవాఁడవు మఱియు నీకుఁ బిదప నీ దేక్రమంబున నిఖిలప్రజలును మన్మాయామోహితులయి మిథునవ్య
వాయధర్మంబునఁ బ్రజావృద్ధి నొందింతు మదారాధనపరులయి యుండఁగలవారని పల్కి విశ్వభావనుండయిన హరి స్వప్నో
పలబ్ధార్థంబునుం బోలె నంతర్ధానంబు నొందె నప్పుడు దక్షుండు విష్ణుమాయోపబృంహితుండయి పాంచజనియగు నసిక్ని
యందు హర్యశ్వసంజ్ఞల విసుతి జెందియున్న యయుతసంఖ్యాపరిగణితులయిన పుత్రులం గాంచె నప్పుడా ధర్మశీలురైన దా
క్షాయణులు పితృనిర్దేశంబునం బ్రజాసర్గంబుకొఱకు తపంబు సేయువారయి పశ్చిమదిశకుం జని యచ్చట సింధుసముద్రసం
గమంబున సమస్తదేవముని సిద్ధగణసేవితంబయి దర్శనమాత్రంబున నిర్ధూతకల్మషులను నిర్మలచిత్తులం జేయుచున్న నారా
యణసరస్సనం బరగు తీర్థరాజంబున నవగాహనంబుఁ జేసి నిర్మలాంతరంగులయి పరమహంసధర్మంబునందు నుత్పన్నమతుల
యి ప్రజాసర్గంబుకొఱకు తండ్రి యనుమతంబున నుగ్రతపంబు సేయుచుండ వారికడకు నారదుండే వచ్చి యిట్లనియె॥ సీ॥ మీ
రతిమూఢులు మీకటికతిగాన రెన్నంగఁ బసిబిడ్డలన్నలార। పుడమిఁ దానింతని కడపటికింపకు ప్రజలఁ బుట్టించనే ప్రతిభగలదు।
అట్లైన నొక్క మహాత్ముఁడు పురుషుండు బహురూపములఁగల భామ యొకతె। పుంశ్చలిగ రయము బరణింపను భయప్రవా
హంబుగల నదివరలఁగడల। అంచ యొక్కటి యిరువదైదింటి మహిమలఁ గలిగియుండు తెరవు గానరాక। వజ్రనిబిడమగుచువ
రుసదనంతన। రుగు గాఢబిలము దేటపడఁగ॥ క॥ వినుఁ డందులయనరూపము। ననువొందఁగ నెఱుఁగ కాత్మనాత్మగురూక్తిం
గోనసాగిం జెదమనుసుమీ। మ్మన నేమియు లేమమూఢులని తెలిసితగన్॥ వ॥ అని నారదుండు బోధించిన హర్యశ్వులు సహజబు

ణీచేత నారదవాక్యంబుల నుత్తమలో నిట్లని వితర్కించిరి॥ గీ॥ నారదిష్ట క్షేత్రజ్ఞుఁడనన తిసూక్ష్మమంది। యరయ నజ్ఞానబంధనం
బుగు చలింగ। దేహమున నన్నాదిగలదది దెలియకున్నఁ గలదె మోక్షంబు దుష్కర్మగతుల చేత॥ గీ॥ కలఁడు జగదేకసన్నుత కా
రణుండు। స్వామి భగవంతుఁ డభవుండు స్వాశ్రయుండు। పరముఁ డాతనిఁ జూడక బ్రహ్మకైన। గలుగునే ముక్తిపదము దుష్క
ర్మగతుల॥ గీ॥ పురుషుఁ డెట్లయేని పూనిబిలస్వర్గ। గతుఁడు వోలె వర్తకంబు మాను। నట్టి బ్రహ్మ మెఱుఁగు నయ్యకు స్వర్గోగ్యక
ర్మగతుల నేమి కానఁబడును॥ శా॥ తన్నిష్ఠాగతి లేని వానికి నసత్కర్మప్రచారంబు చే। మున్నే మయ్యెడి నాత్మబుద్ధిగుణసమ్మో
హంబునం దేచుచున్। వన్నెల్ వెట్టు కవింత బాగుల తరిం వర్తించు దౌర్గుణ్యసం। పన్న స్త్రీ యనుబోలె నెల్లగతులం బ్రఖ్యాతి
మై యుండఁగన్॥ సీ॥ అనువొంద సృష్టి నవ్యయముగఁ జేయుచుఁ బ్రచుర ప్రవాహసంపతితమయిన। నెరయ గూలంబను నిర్గ
మస్థానంబునందు వేగముగల క్రందుమాయ। కడలి యహంకారగతివశంబునఁ జాలవివశుఁడై బోధకపిపరిద్యైన। వానికి వీరి
తివలవంత కర్మప్రచారంబులను మీఁదఁ జక్కనైన। జన్మమరణముఖ్యజాడ్యంబుతోఁ బాసి। యఖిలసౌఖ్యపదవి నరసి కప్ర।
మార్గమయిన యట్టి మహనీయధామంబు। చిత్తమార నెట్లు చేరఁగలఁడు॥ గీ॥ దానిసంసర్గగుణములు దప్పినడచు। పుచ్చితపు
భార్యఁ జేకొన్న కుమతి నృపాలె। విరిసుఖదుఃఖములఁ గూడి తిరుగు జీవ। రూప మెఱుఁగని వారికిఁ బ్రాపుగలదె॥ మత్తకోకిల॥ పం
చవింశతితత్త్వరాశికి పారదర్పమణయ్యుదాఁ। గొంచమై పురుషుండు తత్త్వముఁ గోరిపట్టఁగ నేరకే। మంచుఁ దలఁచుచు నుండి
హేయకుమార్గకర్మము సేయఁగా। మంచిలోకము వానికేటికి మానుగా సమకూరెడిన్॥ క॥ బంధాను మోక్షణక్రమ। సంధా
నైశ్వర్యధుర్యశాస్త్రసమగ్ర। గ్రంథంబు మాను చిద్రూ। పాంధునకు సుకర్మగతుల నగు నే శుభముల్॥ మత్తకోకిల॥ చూడ
నీజగమంతయుఁ గావెసఁ జుట్టిపట్టుకలీల నే। జోడు లేక రయంబు సంగుడిచుట్టినట్టి స్వతంత్రముం। గూడియుండిన కాలచక్రము
గోరిచూడని వారికే। జాడగల్గును కర్మసంగతిఁ జాగు మోక్షపదంబిలన్॥ గీ॥ జన్మహేతువై సజనకనిర్దేశంబు। తనకు జెయ్య
రానిదనుచు దెలసి। గుణమయప్రవృత్తి ఘోరాధ్వశాస్త్రస। నిరతుఁడగుచు జెయ్య నేరఁడతఁడు॥ వ॥ అని తమలో వితర్కించి
యాకుమారులప్పుడు॥ సీ॥ వినవయ్య భూపాల మునివరేణ్యుని మాటలను వొందతలపోసి వినయములర। వలగొని యతనికి వం
దనం బొనరించి రిరి మోక్షమార్గ తెరవు పట్టి। చయ్యన నేగిరి సహజసత్త్వ బ్రహ్మమయమయిన పంకజనయను పాద। పద్మము
రందంబు పానంబు సేయుచు మత్తిల్లి నిలచిన మానసాళి। పరిణమింప విష్ణుఁ బాడుచుఁ గతిర్త్రి। నగణి మోయనుహతిసంఘ
టించి। నారదముండు గుణాశి శారదుండెందేని। జనియొ జగము దన్ను సన్నుతింప॥ క॥ అప్పు శుడ దక్షుఁడ తనయులు। దప్పిన హాపథ
ముగనుట తగ నారదుడే। చెప్పినఁ గప్పిన శోకము। ముప్పిరిగొని చిత్తవృత్తి మూరింబోవన్॥ చ॥ అడలు మనున్న వచ్చి కమలా
సనుఁ డూరడిలంగఁ బల్కె మున్। బడసిన లీల పుత్త్రుల నపారగుణాఢ్యులు గాంచుమన్న నా। పడతుక వల్లఁ గ్రమ్మరను బల్వు
రదాశబళాశ్వసంజ్ఞులం। బెడగగు వారి పుణ్యములఁ బేర్చిన వారి సహస్రసంఖ్యలన్॥ క॥ పుట్టించిన జనకోనిమదిఁ। బుట్టిన తల
పెటిఁగి వారు పూని కె ప్రజలం। బుట్టించు వ్రతము గైకొని। గట్టిగఁ దపమాచరింపఁగా జనిరి వెసన్॥ వ॥ ఇట్లు శబళాశ్వులు ప్ర
జాసర్గంబు కొఱకు తండ్రి పంపునం దపంబు సేయువారై యేతీర్థంబు తీర్థరాజంబయి సకలతీర్థ ఫలంబుల నాలోకనమాత్రం
బున ననుగ్రహించు సకలపాపంబుల నిగ్రహించు నే తీర్థప్రభావంబున నగ్రజన్ములు ఫలసిద్ధిం బొందుమట్టి నారాయణసర
స్సను పుణ్యతీర్థంబునకుం జని తదుపస్పర్శమాత్రంబున నిర్ధూతమలామలాత్ములై॥ శా॥ బ్రహ్మేంద్రాదులు నంద నేరని పర
బ్రహ్మంబుఁ జింతింపుచున్। బ్రహ్మానందము బొందె జిహ్వకల పై బ్రహ్మణ్యమంత్రంబున। ద్బ్రహ్మాలోకనవాంఛతో నిలు
పుచున్ బ్రహ్మంబితఁడంచు మున్। బ్రహ్మజ్ఞానగురున్ హరిం దపమునం బాటించి రబ్బాలకుల్॥ సీ॥ ఏకపాదాంగుష్ఠమిలమీఁ
దసవరించి విశ్చలకాయులై నిక్కి నిలిచి। కరములు గీలించి సరవి మీఁదికి నెత్తి గురుగుతు గాఁ బెను బయల్ గుట్టిపట్టి। నిడివిగా గ్రూర
మైనిగిడిన చూపులఁ గడు తీవ్రభానునిఁ బొదివి పట్టి। వడి గొంతకాలంబు వాయుభక్షించి యంతనుండియు నిరాహారులగుచు।
సకలలోకములకు సంహారకరమును। పేర్చి దేవతలకు భీతికరము। గాగ ఘోరతపము గావింపఁ దొడఁగిరి। మహితచిత్తు లక్కు
మారవరులు॥

——* నారదుండు శబళాశ్వులకు నివృత్తిమార్గంబు నుపదేశించుట. *——

వ॥ ఇట్లతిభయంకరంబయిన తపంబు సేయుచు నెడతెగక భగవన్మంత్రంబుల నొడువుచుఁ బ్రజాసర్గకాములై యున్న యచ్ఛి
న్నబాలుర కడకు నారదుండు సనుదెంచి పూర్వవిధంబున నంబలుకుచు నిట్లనియె భ్రాతృవత్సలులై యున్న మీరలు వేదాంత
శాస్త్రార్థంబు పలుకుచున్న నా వచనంబు లాదరించి తోఁబుట్టువులు సనిన మార్గంబున జనుండు ఎవ్వరేని యుదనయ గ్రజులు గన్న

మా ంబు వంగానుసుంకప్పక ర్చుంట్టివా పిశేషధర్మంబెఱుంగనవాడం ప్రసత్తం బును పుణ్యాబంమాడము సేవకలం గాడబుత్రంబుండుండ బలి నారదమండుసరియె వారలుస్వకర్మంబులయందునిర్మోహిఁకుచైప నవ ంబు ఁ నాస్పదంబు యైనదేవర్షి వాక్యంబులనాశ్రయించి॥ ఉ। అప్పుడు లజ్జకొడశబళాశ్వులు ఘోర్చజులెగసె బియా। వొప్పుచు నె న్నడుం దిరిగిచూడ క్రొవ్వవిశేషపక్షి। చెప్పకబోయిరయ్య గుణధాములు నేడును మళ్లరేమి నే। జెప్పెద గా గాకకడంజేరినరా ... బోల మావనా ॥ క। దక్షుఁడు కాకాలంబున। లక్షితమైయుండె ... లాడు మెత్తా। ... భ బు వారికి। మాటువ్య ధనొందియా ... నాశమునకు॥ క। నారదకృతమునియెఱిగిన। హారోషము తోడ నేగియాతని గని ... బారూఢవిశిష్ట మదిని ... రెగపు రేకసు ... చుకు। గీ। మోము జేవురింపముడవడ బొవ ... యి। చూపు వెంచ ... సుడగొ ... పె ... సె సెల గొలు ... తూ ... హించి ... బలి ... । వ॥ నేరయుగ సాధు ... నివ బాయం నా త్మజాల ... కుమారు ... సెప్పి వేల మూర్తి వై। ... యుండవచ్చునకుమా ... ఱితంబు నెడని।

శ్రీ దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గంబొనరించుట శ్రీ

న్మొరలగ ద్రోచుచాము ... గ్రమ హా ... హాశాపవహ్నులకు। వ॥ ఆదివొందఁ జేసిని దేవర్షిపశ ... బుణంబులు వీర్చకక ... చార ... సేయు ... బాలుగన ... నె హి ... కేచ్ఛ ... యంబు నె ... ... యుగలుగం జే ... మారుఁబ పదేశించి వారల ... కంబులయందుఁ జెందఁగల శ్రేయోహా నెనర్చితిపిట్టి పాతకం బన భగవత్తోత్తములలోఁ జాహిుండవై యు హా ... చరి ... గా నిరవ రాఘులై వైరంబు లేసినావు ... లప ... ద్రోహకృత్యంబొనర్చిన నిన్నుఁ డప్పలక నభాగవ ... త్తము ... సకల ... నేలోకంబునన్ను ... ... నిలుచుటకు ... వాక్యంబులకు లుగక అల్లకొవి ... నిసమ ... నియె ... తంక ... ... బుపదేశించినినా ప్రజాప ... ... క్రికలనగువవించె ... ... దేశించినను ... ధ ర్మ ... ... మా వే ... గాంగిర ... ... వె ... సానా ... ... రెస ... నామాంతర ... దా ... ... మాబు ... నా మా ... । గీ। ఎట్టి ... మెట్టి పవలు ... ... వదు ... పున బుట్టిరో। ... మెల్ల ... ॥ వ। వారియెప్పరని ... భాము పులంబయు ... ... విశ్వయుసాన్య యు ... ... హూ ... పుంబ ... బక్కు లై ... లంబడ ... వా రెవ్వరంటేని భా ను పు ... బు ... భుండ ... అ ... నుండి నుదయించె ... ... కిక ... ... దుర్గాభిమానులైన దేవతలు ... దిరిజామి ... భూములక ధిష్ఠాన దేవతయు ... దిరి ... విరిపి ... యు ... శ్వ ... చిరివా ... త్ర ... లన ... సాన్యయు ... బులుపుట్టి వా ... కీనర్థసిద్ధియను ... రుత్వ ... యును ... దానికి ... ... జయింతుండును వారలు ... దు ... జయంతుండు వాసుదేవాంశజుండైనయు పేం ... దబ డివినుతి ... మూర్తియ ... దానికి ... ... తంబు ... నా ... కాలంబుల ... నా యూ ఫలాపలంబుల ... హూ ... దేవ ... ణంబులు పుట్టి సంకల్పయు ... సంకల్పుండైన ... నిచెవ ... కును ... ను ప్రాణుండును ... వుట్టి ... యను ... నవ ... ఘనురు ... ... దయ ... ... భా ... భాగ ... మలుపుట్టి ప్రాణునకు భార్యయై యూ ... ... పుట్టి ... జవుడ ... వాసు ... భార్య ... ... విధులగు ... రెండి ... కి భార్య ... దులుగయించిరి అగ్నికి భార్య ... వసు ... విరి ... టెలు పు ట్టి ... కళ ... యు ... సుమారుండుదయించెను ప్తువు ... అంగిరసుయందు విశ్వకర్మయను శిల్పాచార్యుండుదయించె విశ్వకర్మకు

ఆకృతియనుసతియందు చాక్షుషుండనుమనువుజనించెను ప్రవలనపిత్స్వులు సాధ్యులను వారలు పుట్టిరి విభావసునకును ఉష
యను భార్యయందు వ్యుష్టియు రోచిస్సును ఆతపుండును జనించిరి అందు నాతపునికి పంచయాముండను దివసాభిమాని దేవత జ
నించెను అంకరాంశజుండు ఉన్నభూతునకు సరూపియను భార్యయందు కోట్లసంఖ్యలైనరుద్రగణంబులు దయించిరి రైవతుం
డు అజుండు భవుండు భీముండు వాముండు ఉగ్రుండు వృషాకపియు అజైకపాదుండు అహిర్బుధ్న్యుండను బహురూపుండు
ను మహాదుండను వారలు అభిభయంకరులగు రుద్రపార్షదులనుప్రేతలును వినాయకులు నుపుట్టిరి అంగిరస్సును
ప్రజాపతి స్వధయను భార్యయందు పితృగణంబులు పుట్టిరి సతియను భార్యయందు అథర్వణవేదాభిమానదేవతలు పుట్టిరి కృశా
శ్వునకు అర్చిస్సను భార్యయందు ధూమ్రకేశుండను పుత్రుండుదయించె వేదశిరస్సను ధిషణయను భార్యయందు దేవలుండును
వయునుండును మనువును బుట్టిరి తార్క్ష్యునకు వినతకద్రువు పతంగియామిని యనునాలుగు భార్యలయందు బతంగికిఁబతగ
ులు పుట్టి యామినికి శలభంబులు పుట్టెను వినతకు సాక్షాత్కరించిన యజ్ఞానివాహనంబైన గరుడుండును సూర్యునకు సా
రథియైన అనూరుండును జనియించిరి కద్రువునకు బెక్కుతెఱంగుల భుజంగసంఘంబులు పుట్టె చంద్రునకు కృత్తికాదినక్షత్రంబు
లు భార్యలు వారలయందు చంద్రుండు రోహిణియందు మాత్రము మోహితుండగుటం జేసి దక్షశాపంబునఁ క్షయరోగగ్ర
స్తుండై సంతానంబు వడయ నేరఁడయ్యె నంత నతఁడు ప్రసాదంబున క్షయపీడితంబులగు కళలమరలం బొందె మఱియును॥
సీ॥ కామితప్రదుఁడగు మునికశ్యపునకుఁ గలుగుభార్యల పేరు లెఱుఁగు రాజ॥ అఖిలలోకములకు నవ్వలయిజగమెల్లఁ బూజింప
నుండు రేవ పురుషోత్తముండు। బలియు లైపుత్రులు పౌత్రులు త్రిజగంబులేలంగ జాతులు చేయుచుండుమునులు। ముంగొంగు పసిడి
యై మూలపుణ్యంబు లపరిమితంబైన గోపుత్రికారాం త్రి। వారింగలుగంగఁ బడకుప్రకృతుల నేలువారల। అరిఁబడ్డలఁ బడసినచిరుమునకు
ల। నామములు నన్వయంబు వినుము నంబు। పూర్వజన్మమున విన వయ్యమానవేంద్ర॥ తరల॥ అదితియు దితి కాష్ఠయుందనువ
య్యరిష్టయు తామ్రయు నుర సాయక్రోధవశాఖ్యయు సురసాఖ్యయు సురభియు మునియు। మొదలుగాదిమి యున్నితిప్రియ
ముఖ్యగురువరమాదిగా। యుదితిలె న్న గల నన్నంచిత ప్రబల జగంబుల భూవరా॥ క॥ చాలంగఁ దిమికి నిజ ఉదరంబులు పుట్టనురి
కిరాతులు పరమనను ప్రజలు। సురభికి మహిషాదులు పుట్టగా తామ్రకు శ్యేనగృధ్రములుగలిగె। మునికిన ప్సరసల
మూకలు జనియించె నిళగ నైభూరుహములును గ్రోధవశకు సర్పంబులు ద్వారసర్పంబులు సనియా తుధానులు సురసకు రయ।
సుప్రతిల్లిరి గంధర్వులాకారమెగిరి। అస్త్రపతితం యిడుంనీరి త్రిదశముఖులు। పసి యా నే నబం ధ్రులయనట్టి విదితబలులు। వారి
నామాన్వయంబులు తెలిపెదను॥ వ॥ ద్విమూర్ధున్నె కండనుశంబరుండునరిష్టుండును హయగ్రీవుండును విభావసుండు
ను అయోముఖుండును శంకుశిరస్సును స్వర్భానుండును కపిలుండును అరుణుండును పులోముండును వృషపర్వుండును ఏకచ
క్రుండును అనుతాపనుండును ధూమ్రకేశుండును విరూపాక్షుండును విప్రచిత్తియు దుర్జయుండునను వారలు వీరలలోన స్వ
ర్భానునకు సుప్రభయను కన్యకపుట్టెదాని నముచి వివాహంబయ్యె వృషపర్వునకు శర్మిష్ఠయను కూతురుపుట్టెదానిని నహుష
పుత్రుండగు యయాతి పెండ్లియయ్యె వైశ్వానరునకు ఉపదానవి హయశిర పులోమ కాలకయను నలువురు పుత్రికలుద
యించిరి అందు ఉపదానవి హిరణ్యాక్షునకుఁ సంబంధయయ్యె హయశిర క్రతువు వివాహంబయ్యె పులోమ కాలకలను ని
రువుర్లను కశ్యప ప్రజాపతి చతుర్ముఖునివాక్యంబున నంగీకరించెను వారియందు సమరకోవిదులయిన దానవులు పౌలో
మ కాలకేయులనంబుట్టిరి మఱియు నాయిరువురకు నరువది వేలరాక్షసులు జన్మించిరి వారు యజ్ఞవిఘ్నంబులకు విఘాతకులయి
వర్తింప వారిని ఇంద్రునకుం బ్రియంబుగా నీవితామహుడవు నీ కతంబున చెనకిరి యు విప్రచిత్తిసింహికయను దానియం
దు రాహువు పుట్టెను శతంబుగా కలకేతువులంబడసె వారలు గ్రహత్వంబు గైకొనిరి మఱియు పురాణపురుషుండు శ్రీ
మన్నారాయణుం డంతనయంశంబున నేపరమభాగవతమౌళియయితయ విలిగర్భంబునను వయించె నాయదితివంశంబు నవిది
తంబుగానుపించెద సావధానుండవయి వినుము వివస్వంతుండును అర్యముండును పూషయు త్వష్టయు సవితయు భగుండు
ను ధాతయు విధాతయు వరుణుండును మిత్రుండును శక్రుండును ఉరుక్రముండు నననుపన్నులు జన్మించిరి అందు వివస్వం
తునకు శ్రాద్ధదేవుండను మనువు సంజ్ఞాదేవియందు సుకయించెనురి యమునయు యమయు యమునను కవల్లు కుమారుడు గాను
ధ్యయం అనిరి మఱియు నా సంజ్ఞాదేవి బడబారూపంబునొంది యశ్విని దేవతలంగనె ఛాయాదేవియందు శనైశ్చరుండు
నుసావర్ణిమనువును తపతియనుకన్యకయును బుట్టిరి అతపతిని సంవరణుండు వరియించె అర్యమునకు మాతృకయను పత్ని

యందు చర్వణంబు చేయించిరి వారి మూలంబున మనుష్యజాతి యీలోకంబున స్థిరంబుగా నుండునట్లు బ్రహ్మదేవుని చేఁ గల్పింపంబడెఁ బూషుండు భగ్నునిం జూచి దంతంబులు వివృతంబుగా నగిన నతండు క్రోధించి దంతంబులూడ నడచిన నాటనుండి యట్టి భగ్నదంతుండయి యనపత్యుండయి పిష్టాన్నంబు భక్షించుచుండెఁ ద్వష్టకు దైత్యానుజయైన రచన యను కన్యకకు నధిక బలాఢ్యుండగు విశ్వరూపుండు పుట్టె నంత నా దేవతలు బృహస్పతిం గోపింపనతఁడు తలఁగిపోయిన నందమకు నా విశ్వరూపుని నాచార్యునింగా వరియించిరని చెప్పిన విని శుకయోగీంద్రున కుంబరీక్షిన్నరేంద్రుండిట్లనియె. సీ॥ అరయంగ యోగీంద్ర యచ్యుతం బయ్యెడ సురలపై నేటికి సురగురుండు కోపించె నీతండు గురుభావమున దేవతలకేమి యాపకదలఁగఁ జేసె నెఱిఁగింపు మనవుడు నింద్రుండు త్రిభువనైశ్వర్యమదంబున సత్పథంబు గానక వసురుద్రగణములు నాదిత్యమరుదశ్వినీముఖ్యమండలములు సిద్ధచారణ గంధర్వ జిహ్మగాది సురలు మునులును రంభాదిసుందరాంగు లాడఁ బాడంగ వినుతి సేయంగఁ గొలువ నెక్కు భద్రాసనంబున సుఖమీఱి ॥ సీ॥ నిండు పున్నమ నాఁడు గండరించిన చంద్రమండల శ్రీలతో మారుమలయ భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలంగ మిన్నేటి తరగల మేలు గొలుపఁ గలిత దివ్యాంగనా కరతల చాతుర్య చామీకర శ్రేణి జాడపరిపఁ జింతామణిస్ఫుట కాంతరత్నానేక ఘటిత సింహాసనాగ్రంబునందు నూరుపీఠంబులో శచియుండ నుండి వరుస దిక్పాలకాది దేవతలు గొలువ సాటిఁ జెప్పంగ రాని రాజసము వొడమ నింద్రుఁ డొప్పారె వైభవసాంద్రుఁ డగుచు ॥ క॥ గురుతర ధర్మక్రియనయ గురుఁడు గురుఁడు మంత్రవిషయ గురుఁడు వచశ్శ్రీ గురుఁడు సమస్తామరగణ గురుఁడు గురుండరుగుదెంచె కొల్వునకు నృపా ॥ చ॥ అమితతపఃప్రభావు గురుణాత్ముని గీష్పతిఁ జూచి రాజ్యమద గ్రమున మదరేఖ నింద్రుఁడు వృథాసన గద్దియ లేవఁడండె నెయ్యమున నెమకొనంజనక యాసనమీయక గౌరవోపచారములఁ బ్రసన్నుఁ జేయకఁ దిరంబుగ దివ్యసభాంతరంబునన్ ॥ క॥ అప్పుడు సురపతి గన్నులఁ గప్పిన సురరాజ్యమదవికారంబునకుం జప్పుడు సేయక గృహమున కప్పుణ్యుఁడు దిరిగిపోయె నతిఖిన్నుండై ॥ చ॥ ఎఱుఁగమిఁ జేసినట్టి గురుహేళనమంత నెఱింగి యింద్రుఁ డచ్చెరువడి భీతి నొంది యతిచింతితుఁడై తలపోసి పల్కె నా పరమపవిత్రు లోకనుత భవ్యచరిత్రు విశేష పావనం గరుహము బూజ సేయక యకర్మము జేసితి నప్రబుద్ధినై ॥ క॥ త్రిభువన విభవమదంబున సభలో మద్గురువు వచ్చు బ్రసన్నను కులస త్ప్రభావునకు నెగ్గుఁ జేసితి శుభములు వోలఁగఁ గంగి నే నసురభావమునన్ ॥ గీ॥ పారమేష్ఠ్యమయిన పదవి నొందిన భూపు లెట్టివారికైన లేవవలదు విబుధులిట్లు సెప్పవిధము మెన్నవారలు ధర్మవేత్తలను చదలవఁబడరు ॥ గీ॥ కుపథవర్తులగుచు కుత్సితమనుర్వ్యాసకు నిపుణులయిన వారుని ఢివి దెలసి త్రోలఁగ లేక వారధోగతిఁ బడుదురు తప్పలేక రాతి తెప్ప భంగి ॥ ఉ॥ కావున లోకవందితుని కార్యవిచారుని యింటి కేగి తత్పావన పాదపద్మముల పై మకుటంబు ఘటిల్ల మ్రొక్కి సంసేవ యొనర్చి చిత్తము వసించి ప్రసన్నునిఁ జేతునంచు నా దేవవిభుండు వోయె నతి వ్రతతిం గురుధామసీమకున్ ॥ సీ॥ ఈరీతిఁ దనయింటికే తెంచు దేవతాపతి రాక యా బృహస్పతి యెఱింగి యధ్యాత్మమాయ చే నడఁగి యదృశ్యుఁడై పోయె నప్పుడు దేవపుంగవుండు సకలంబు వరికించి జాడ గానక గురు చింతించి తలపోసి చిన్నవోయె బోయిన విధమెల్ల దాయలు రాక్షసవీరులు వేగులవారివలనఁ దెలిసి మిక్కిలి తమలోనఁ జెలిమి నొంది యందఱును గూడి భార్గవు నాశ్రయించి తత్కృపాదృష్టిఁ దమశక్తి దిట్టమైన దేవతల మీఁది దాడికిఁ దెరువు వెట్టి ॥ క॥

దేవాసురయుద్ధము.

ధూర్తులు సమస్త కిల్బిష మూర్తులు వరధర్మకర్మమోచితమార్గా వర్తులు దుర్గయ నిర్గుణ కీర్తులు దానవులు సనిరి గీర్వాణులపై ॥ స్రగ్ధర॥ దండిం గోదండ కాండోద్ధత గఘ హయ వేదండ తండంబుతోడన్ దండెత్తె మెండుగా నద్దనుజనికరముల్ దేవతా కోటి మీఁదన్ జండ బ్రహ్మాండ భేదోద్యచ్ఛయ జయరవముల్ చండ దిక్కుంభగాను గ్గండ ప్రఖ్యాతలీలన్ దలపడిరి సురల్ దర్పులై వారితోడన్ ॥ చ॥ మదమున దేవదానవులు మచ్చరములదబిచ్చలించక పదలను గూరిపోరు నెడ భార్గవమంత్రకళా విశేషులై యెడగులు వాలియస్త్రముల నేయు మహాసురులేచి యేసి పెం గుములుగఁ గ్రువ్వ దేవతలు కొట్టలకోర్వకఁ బారిరయ్యెడన్ ॥ గీ॥ దనుజవీరులేయు దారుణ దివ్యాస్త్ర దళితదేహులగుచుఁ దలలు వీడ నోడి పారి రమ్ముతో పేతబలులైన త్రిదశవరులు బిట్టుదిట్టినట్లు ॥ క॥ ఒకమొగము గాక దివిజులు ఒకమొకరఁ గానివైగులెల్లఁ దీకొనదమ్ముం బకపకలై కనకనలై ఇకలుక బరువెత్తిరోడి యోగానుభీతిన్ ॥ చ॥ దనుజుల గర్వరేఖయును గానవపీరులయంప జొంకయున్ మనుజవిశేషభోజనుల మచ్చరికంబు నిశాటకోటి మేఁ దినబలశౌర్యముం డమకు సిగ్గును హానిమహాభయంబు నిర్ఘణకము జేయను స్వా

నికఁ గోల్తలకోపక పారిరార్తులై ॥ క॥ అమరులు విస్రస్తదానవ! సమరులు శరభిన్న దేహసంతాపగుణ! భ్రమరులు దైత్యకృ
తాతి శ్రమరుచుల కమలజునికడకుఁ జనిరి భయార్తిన్ ॥ ఉ॥ ధాతవు దేవతావిభవదాతవు పుణ్యజనానురాగసంధాతవు స
ర్వలోకహితధాతవు వైదికధర్మమార్గనిర్ణేతవు నుల్లసద్విభవనీతవు సర్వజగత్ప్రియాంగజ! భ్రాతవు పుణ్యరూపజనభావవిధా
తవు మ్రొక్కెదయ్య దర్ప ॥ క॥ ఆఖండలుండు మొదలుగ! లేఖానీకములు బ్రహ్మ లేసగి పునని! త్యాఖండల సత్ప్రాకారస! శేఖ
రవాక్యముల వారి సేదలు దేర్చెన్ ॥ వ॥ ఇట్లు బ్రహ్మదేవుండు దేవేంద్రప్రముఖులయిన దేవతలకనుకంపాతి విభవంబున
నభయంబొసంగి యిట్లనియె. ॥ ఉ॥ నేటన బాపకర్మమున నేరమి జేసితి రేమి చెప్పనిం! పుట్టిననాటనుండియును బుద్ధులు సెప్పి
యెగిఁబులేలఁగా! బట్టముగట్టి పెంచిన కృపానిధి బ్రహ్మకళాపధిజ్ఞుఁ జేఁ! బట్టకి గుట్టుజారి సిరి పట్టున వొట్టిన పాట్ర క్రొవ్వునన్ ॥
వ॥ బ్రహ్మిష్ఠుఁడైన బ్రాహ్మణు నాచార్యుం గైకొనక గురుద్రోహంబుఁ జేసిలిరి తద్దోషంబిప్పుడు మీకుఁ జేఁ జేతశత్రుకృ
తంబై యనుభవింపం జేసెన తిబలవంతులయిన మిమ్ము నతిక్షీణులయిన రాక్షసులు జయించుట తమయాచార్యుండైన శుక్ర
నారాధించి తన్మంత్రప్రభావంబున పునర్లబ్ధవీర్యులై యిప్పుడు మదీయంబయిన నిలయంబు నాక్రమింపంగల వారునై మదో
ద్రేకంబున నెవ్వరు లేక వర్తిల్లుచున్న రక్షోనాయకులు సంద్రిదివంబు గొనుట తృణప్రాయంబు లశేద్యాసంత్రబలంబుగల
భార్గవుని వారు శిష్యులగుటం జేసి విప్రగోవింద గవీశ్వరానుగ్రహంబుగల వారలెసదకఁ గండకిన రాజులకరిష్టంబగు
గావున మీరిప్పుడు త్వష్టయిన మునుపుత్రుండగు విశ్వరూపుండను ఋషిని శ్వాలత పోమహత్వ సత్వప్పభావుండు అతని నారా
ధించిన మీకు నభీష్టార్థంబుల నతండు సంఘటిల్లఁ జేయు నిట్టిమరశలతండఁడంచును నిచెప్పిన దిక్పాలకాములు డెందంబులు డిందువ
డి కమలగర్భుని వీడ్కొని విశ్వరూపు కడ కంజని యిట్లనిరి ॥ గీ॥ అన్న మేలగు నీకు నిన్నడుగఁ గోరి! వచ్చినారము భవదీయ వనమున
కును! తండ్రులకు నేము సమయోచితంబులయిన! కోర్కెలొనగూడఁ జేసి చేకొనుము యశము ॥ క॥ సుతులకుఁ బితృశుశ్రూష
ణ మమితపుణ్యము సేయుచుండు నార్యుజులు గుణ్నో! న్నతి బ్రహ్మచారులైనను మతితో గురుసేవ కిన్ని మరియుంగలదే ॥ అదియు
నంగాక ॥ సీ॥ అగ యినాచార్యుండు పరతత్వరూపంబు దండ్రి తలంపంగ ధాతరూపు! చూపింప భ్రాత మరుత్పతి రూపంబు దె
లియంగ తల్లి భూదేవి రూపు! భగిని దయారూపు భావంబు ధర్మస్వరూపంబు దానర్థిరూపు మొదల! సభ్యాగతుండు మున్నయ
గ్నిదేవుని రూపు సర్వభూతములు గేశవుని రూపు! గానఁ దండ్రి వేగఁ గడు నార్తులగు పితృ! జనుల మైన మమ్ముఁ జల్లఁ బ్రోచి! పర
భయంబు వాపని రుపసుంబగు తపో! మహిమ చేత మెఱపుము ముని వర్య ॥ వ॥ ఇప్పుడు బ్రహ్మనిష్ఠుఁడవైన నిన్ను నాచార్యు
నిఁగా వరించి భవదీయ తేజోవిశేషంబు చేత వైరివీరుల బరిమార్చెదము ఆత్మీయార్థంబయిన యుష్మత్పాదాభివందనంబు
నిందితంబు గాదని వేదవాక్యంబు గలదు గావున నీవు నమస్కరించుచున్న దేవతలం గైకొని పౌరోహిత్యంబు సేయుమనిన బ్ర
హ్మితవదనుండై యమ్మునీశ్వరుండిట్లనియె ॥ గీ॥ బ్రహ్మవర్చస్సు వోయెడి ప్రార్థనంబు! ధర్మగుణగర్హితంబని దానెఱింగి!
సారవినను బోటి తపసియు నసురల చేతఁ! బ్రకటమధురోక్తి నేటికిఁ బలుకఁ బడియె ॥ విశేషించి ॥ క॥ గురుధనము గూర్చ నేటికి!
గురుశిక్షుం గగిని మంత్రకోవిదులై సాధుగుధర్మ నిరతులేని యు! గురువులకును శిష్యవరులె కూర్చిన ధనముల్ ॥ సీ॥ అరయనకిం
చనులైనట్టి వారికిఁ దగు శిలోంఛనవృత్తి ధనము సుమ్ము! దాని చేసి రవ్రత్తిత ప్రియ సాధుసత్క్రియగల వారలై ప్రీతినొందె!
దరు గాన సద్ధర్మితాచారమయిన యాచార్యత్వమిపుడు మీ శాసనమునఁ! గైకొంటినేనిం గామంబు ప్రాణార్థ
వంచనములు లేక వడినెనతుణ! ననుచు విశ్వరూపుఁడనియెడి ముని ప్రతిజ్ఞోక్తి బలికె వారినూరడించి! మహితమైన తప్స
మాధి చేగురుభావ! మునర్జేనఁ దేవసమితికపుడు ॥ ॥ భార్గవవిద్యాగుప్తస్వశ్రీ ద్విగుణ దనుజసమధికసంపాద్వరముల
నిల్పుమాయానరశగతిఁ దెచ్చియింద్రునకుఁ జ్చెన్నృపా ॥ క॥ ఏవిద్య చేత రక్షితుఁడై వజ్రి మరంబులోన నసురల ద్రుంచెన్!
భావింపనట్టి విద్య! శ్రీహరిమాయాహతంబు చెచ్చెరఁ జెప్పెన్ ॥ ఉ॥ నావుడు పాండవాన్వయుఁడు నమ్మునిభక్తిజగన్నివా
సురా! జీవవళారుగృహుఁడ నచిత్తమునం భజియించిప లెక్కెనో! దేవగణార్చిశాంఘ్రి యుగ దివ్యమునీశ్వర విశ్వరూపుఁ
డు! పావనమైన విద్య సురపాలున కే క్రియ నిచ్చెఁ జెప్పవే ॥ ఉ॥ ఎందును రక్షితుండగుచు నింద్రుఁడు లీలయవోలె వైరిసేనం
దునుమాడి దేవతలు నమ్మి సుఖింప గనిష్టసంపదం! జెంగి సమస్తలోకములు జేకొనియే లెమునీంద్ర దాని నే! విందసుఖంబుగం

❊ శ్రీమన్నారాయణ కవచ ప్రారంభము. ❊

దునికవీనులు సంతసమందఁ బల్కవే ॥ క॥ వరనారాయణకవచము! నరిభీకర వజ్రకవచమా శ్రితసంపత్స్వరిణామకర్మసువ

చను। పురుహూతునకెట్లు మౌని బోధించె। ననఘ॥ అని నంబరీషి జనపాలునకు ముని నాథుండిట్లనియె॥ సీ॥ వినవయ్య నరనా
థ మునినాథుఁడింద్రునకనువొందు నారాయణాఖ్యమయిన। కవచంబు విజయసంకల్పంబు నప్రమేయస్వరూపంబు మహాఫ
లంబు। మంత్రగోప్యము హరిమాయావిశేషంబు సాంగంబుతోడ నెఱుంగఁజేసె। దాని నే వినిపింతు భూనాథ దేకాగ్రచిత్తం
బుతో మతఁ జిత్తగింపు। మొనర ధౌతాంఘ్రి పాణిద్వయుండై యుత్తరంబు। ముఖముగా సుత్తమాసనమున వసించి। కృతనిజాంగకర
న్యాసమతిశయిల్ల। మహిత నారాయణాఖ్య వర్మము నొనర్చె॥ వ॥ ఇట్లు నారాయణకవచంబు ఘటియించి పాదంబులను జా
నువులను నూరువులను నుదరంబునను హృదయంబునను నురంబునను ముఖంబునను శిరంబున నిట్లష్టాంగంబులఁ బ్రణవపూర్వ
కంబైన యష్టాక్షరమంత్రరాజంబు న్యాసంబు జేసి ద్వాదశాక్షరవిద్యచేతఁ గరన్యాసంబుఁ జేసి మంత్రమూర్తియై ప్రణవా
దియకారాంతము గు మహామంత్రంబుచేత నంగుళ్యంగుష్ఠపర్వసంధులయందు పన్యసించి మఱియును హృదయంబున నోంకా
రము వికారంబు మూర్ధయందు షకారంబు భ్రూమధ్యంబునం ణకారంబు శిఖయందు వేకారంబు నేత్రంబులయందు నకా
రంబు సర్వసంధులయందు మఱియు నస్త్రము నుద్దేశించి మకారంబును న్యసించె నేని మంత్రమూర్తియగు మఱియును అస్త్రా
య ఫట్ అను మంత్రంబున దిగ్బంధనంబుఁ జేసి పరమేశ్వరునిఁ దన భావంబున నిల్పి విద్యామూర్తియుఁ దపోమూర్తియునగు ష
ట్శక్తిసంయుతంబయిన నారాయణకవచాఖ్యమైన యీ మంత్రరాజంబు నిట్లని పఠించె॥ చ॥ గరుడుని మూపుపై పదయుగంబు ఘ
టిల్లగ శంఖచక్రచర్మరవిశార్ఙ్గఖడ్గశరరాజితపాశగదాదిసాధనో। త్కరనికరంబులాత్మకరకంజములం ధరియించి భూ
తిసంభరిత మహాప్రభావుఁడు కృపామతితో ననుఁ గాచుఁగావుతన్॥ గీ॥ ప్రకటముకగ వరుణపాశంబులం దమల। జలములం
దు నెందుఁ బోలయకుండ। గాచుఁగాక నన్ను ఘనుఁడు భక్తాకారుఁడైనట్టి మత్స్యమూర్తి విస్మయానకీర్తి॥ క॥ వటుఁడు సమాశ్రిత
మాయానటుఁడు బలిప్రబలశోభనప్రతిఘటనోద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు। చటులస్థలమందు నన్ను సంరక్షించున్॥
చ॥ అడవుల సంకటస్థలుల నాజిముఖంబుల నగ్నికీలలం। దెడరుల నెల్ల నాకు నుతికెక్కఁగ దిక్కగుఁగాక శ్రీనృసింహుఁ డకన
కశాత్రవ రాక్షసవక్షోగ్రుఁడు విస్ఫురితాట్టహాసవక్త్రుఁడు ఘనదంష్ట్రపావకవిధూతదిగంతరుఁ డప్రమేయుఁడై॥ చ॥ అగయ
గ నెల్ల లోకములు నంకిలి నొందవ మహార్ణవంబులో। నొరిగిని మగ్నమైన ధరనుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టి యా। కిరిపతి యగ్నికల్పుఁ
డురుఖేలుఁడు నూర్జితమేదినీమనో। హరుఁడు గృపావిధేయుఁడు సదాధ్వములన్ ననుఁ గాచుఁ గావుతన్॥ క॥ రాముఁడు రాజ
కులైకవిరాముఁడు భృగుసత్కులాభిరాముఁడు సుగుణస్తోముఁడు నను రక్షించును। శ్రీమహితోన్నతుఁడు నద్రిశిఖరములం
దున్॥ సీ॥ తాటకి మర్దించి తపసి జన్నము గాచి హరువిల్లు విరిచి ధైర్యమున మెఱసి। ప్రబలులైనట్టి విరాధకబంధోగ్రఖరదూ
షణాది రాక్షసుల మనిమి। వానరవిభు నేలి వాలిఁ గూలఁగ నేసి జలరాశి గర్వంబుఁ జక్కఁ జేసి। సేతువు బంధించి చేరి రావణకుం
భకర్ణాది వీరులఁ గడిమి ద్రుంచి। యలవిభీషణు లంకకు నధిపుఁ జేసి। భూమిసుతఁ గూడి సాకేతపురమునందు। రాజ్యసుఖములు
గైకొన్న రామవిభుఁడు। వరుస ననుఁ బ్రోచుచుండు ప్రవాసగతుల॥ వ॥ మఱియును అఖిలప్రమాదంబులైన యభిచారకర్మం
బులవలన నారాయణుండును గర్వంబువలన నరుండును యోగభ్రంశంబువలన యోగనాథుండగు దత్తాత్రేయుండును క
ర్మబంధంబులవలన గణేశుండైన కపిలుండును కామదేవునివలన సనత్కుమారుండును మార్గంబుల దేవహేళనంబు జేసుటవ
లన శ్రీహయగ్రీవమూర్తియును దేవతానమస్కారతిరస్కార దేవపూజాచ్ఛిద్రంబులవలన నాగముండును అశేషనిరయంబువ
లన కూర్మంబును అపథ్యంబువలన భగవంతుండైన ధన్వంతరియును జనాపవాదంబువలన యజ్ఞదేవుండును జననమరణాదు
లం గలఁ జేయు కర్మంబులవలన బలభద్రుండును కాలంబువలన యముండును సర్పగణంబులవలన శేషుండును అప్రబోధం
బువలన ద్వైపాయనుండును పాషండసమూహంబువలన బుద్ధదేవుండును శనైశ్చరునివలన కల్కియును ధర్మరక్షణప
రుండయిన మహావతారుండు నన్ను రక్షించుఁగాత ప్రాహ్ణ మధ్యాహ్న అపరాహ్ణ సాయం కాలంబులను ప్రదోషార్ధరా
త్రాపరరాత్ర ప్రత్యూషానుసంధ్యలను గదాద్యాయుధంబుల ధరియించి కేశవ నారాయణ గోవింద విష్ణు మధుసంహార త్రి
విక్రమ వామన హృషీకేశ పద్మనాభ శ్రీవత్సధామ సర్వేశ్వర ఈశ జనార్దన విశ్వేశ్వర కాలమూర్తియను నామరూపంబు
లం గల దేవుండు నన్ను రక్షించు ప్రళయకాలానలతీక్ష్ణసంభ్రమభ్రమణనిర్వక్రవిక్రమక్రమవక్రీకృత దనుజచక్రంబైన
సుదర్శననామ చక్రంబు మహావాయుప్రేరితంబై మహాతాశనుండు నీరసతృణాళిఁ భస్మీభూతంబు సేయు భంగి భగవత్ప్ర
యుక్తంబై మద్వైరిసైన్యంబుల దగ్ధంబులుగా వింపుము జగత్సంహారకాల ఘటిత చటుల మహోత్పాత గర్జారవ

వర్జన్యదిశాభివర్జితఘనఘనాంతరనిష్ఠ్యూతనిష్ఠురఘోషకణకోటిసంస్పర్శస్ఫురద్విస్ఫులింగ నిర్గమ స్వర్ణ భగభాగాయమా
నమూర్తివిస్ఫూర్తినారాయణకరకమలవర్తిగాయుధో ద్ధురగదీయ వైరిశుంభితండంబుల భండనంబులంజెండగొం
డించిగాఁగూశ్మాండవైనాయకరక్షోభూతగ్రహంబులంజూర్ణంబులు గాగొండొకవినోదమ్మునఁ బుపుమున రేఁపుమండ వైన
పాంచజన్యంబసర్వలోకజిష్ణుండయినశ్రీకృష్ణునిముఖపుఖ్కారకసదనవదన నిష్ఠ్యూతనిశ్వాసానరవేణుపరిపూరితంబవై
యున్మత్తభూతప్రేతపిశాచవిప్రగ్రహాదిక్రూరదుర్గ్రహంబులఁ ద్రావణంబుగానస్త్రత్వరవీరనుండంబుల గుండియ
లతోఁదవీయమానినీమర్భరగర్భంబులుగర్భస్థార్భకవివర్తితంబులుగానవియు బ్రహ్మాండభాండభీకరంబయినభూరినాదంబు

మోదముఅతితీవ్రధారాదళితనిశాటకోటికఠోరకంఠకరాళరక్తధారాధౌతమలీమసవిసరంబవైన నందకమహాసి
శేఖరంబజగదీశప్రేరితంబవయినుద్విద్విషవిమతప్యూహంబులమెండుఖండములుగఖండించిచెండాడుము నిష్కళంకని
రాతంకసాంద్రచంద్రాకారమండలపరిమండితసర్వాంగలక్షణపేచక్షుణక్షర్మనిర్మితంబవైనచర్మంబమర్మదమద్వైరిలో
ంబులకునసమాకులనిబిడనీరంధ్రనిష్ఠురతమఃపటలపటుఘటనంబులంగుట్టిలపరుపుమునిఖిలపాపగ్రహంబులవలన సకల
నరమృగసర్పక్రోడభూతాదులవలననగుభయంబులుబొందకుండభగవన్నామరూపయానదివ్యాస్త్రంబులు రక్షించుం
గాకబృహద్రథంతరాదిసామంబులచేతస్తోత్రంబు సేయంబడుచున్నఖగేంద్రమందురక్షణదక్షుండయినన్నురక్షించుగా
కశ్రీహరినామరూపవాహనదివ్యాయుధపారిషదోత్తమప్రముఖంబులస్మదీయబుద్ధీంద్రియమనఃప్రాణంబులసంరక్షిం
చుభగవంతుండైనశేషుండుసర్వోపద్రవంబులనాశంబుసేయుజగదైక్యభావంబైనధ్యానంబుగలవానికివికల్పరహితుం
డై భూషణాయుధలింగాఖ్యలగుశక్తులందనమాయచేతధరియించి తేజరిల్లుచుండులక్ష్మీకాంతుండుసకల్పవిగ్రహంబుల
వలననన్నురక్షించుగాకలోకభయంకరాట్టహాసభాసురవదనగహ్వరుండగుచుసమస్తతేజోహరణధురీణ తేజఃపుంజసం
జాతదివ్యనృసింహావతారుండగునప్పరమేశ్వరుండుసర్వదిగ్భాగంబులవలననురక్షింపుచుండుగాకయనినారాయణాత్మ
కకవచప్రభావంబిట్టిహాసరూపంబునసింద్రునకుఁదెలిసికొనిధ్యానంబుజేసితద్విద్యాధారణమహిమవలన నరాతుల నిర్జిం
చింగావున నెవ్వరేనినిర్మలాత్ములగువారలేతద్విద్యాధారణులై యనుదినంబునుబఠియించిననతిఘోరరణంబుల నత్యు
త్కటసంకటంబులనుసర్వగ్రహనిగ్రహకర్మమారణకర్మాదిదుష్కర్మజన్యక్లేశంబులనువదిలి అవ్యాకులమనస్కులయివి
జయంబునొందుదురుమఱియునుసర్వరోగంబులకునగమ్యశరీరులయిసుఖంబునొందుదురదియునుంగాక ॥) సీ॥ అతిభ
క్తిగౌశికుండనుబ్రాహ్మణుఁడుదొల్లియీవిద్యధరియించి యెలమి మించి । మరుభూమియందు నిర్మలచిత్తుఁడై యో
గధారణంబునవిస్ఫుటతనువువిడిచె। దానిపై నొకనాఁడుగంధర్వవరేణ్యుండుచిత్రరథాఖ్యుఁడఁ జేయుఁదొంటిఁ। జవలఁజనంగద
చ్ఛాయదదస్థిపైఁ గదసినసాతఁడుగళవళించి।యువిదపిండుతోడసవవిమానముతోడఁ జనదువిద్యతోడధరణిఁద్రెళ్లి। తిరిగి
లేవలేకతికమకగుడువంగ। వాలఖిల్యమౌనివానిఁజూచి॥)క॥ నారాయణకవచసమా। ధారణపుణ్యాస్థిదీనిదగ్గరనీసం। గూ
డెడినేవిప్లుభక్తుల। వారకచేరంగనెట్టివారికిఁదరమే॥)ఇంద్రవజ్రం॥) సంధించినీయంగకసంధులెల్లఁ। బంధించితన్మంత్ర
ఫలంబుపేర్మిఁ।అందంబుమాన్పింపదనస్యమేదీ। సింధుప్రవాహాహనక్షతిఁ చేశధీరుఁడ)వ॥ కావుననీపుణ్యశల్యంబులుభక్తి
యుక్తుండవైకొనిపోయి ప్రాఙ్ముఖంబునప్రవహించెడుసరస్వతీజలంబులనిక్షేపణంబుజేసికృతస్నానుండవై ఆచమనం
బుచేసిననీసర్వాంగ బంధనంబులుతుగుననినతండట్లచేసితనవిమానంబెక్కి నిజస్థానంబునకరిగెంగావున॥) క॥అనుదిన
మిదీనినెవ్వరు।వినిరేనిపఠించిరేనివిస్మయమొనవఁ।ఘనభూతజాలమెల్లను। మునుకొనివారలనుగాంచి మ్రొక్కుచునుం
డుఁ॥)గీ॥విశ్వరూపువలననైశ్వర్యకరమయిన। యిట్టివిద్యదాల్చియింద్రుఁడపుడు మూడులోకములకుముఖ్యమయినట్టి
శ్రీ।ననుభవించిమించెనధికమహిమ॥)సీ॥భూపాలయావిశ్వరూపునకగుడైనతలలుమూడనువృందఁదగిలియుండు।సార
విసురాపానసోమపానంబులునన్నాదమనగనునమరవరుల।తోఁగూడిభుజియించిఁగూకొనివారితోయజ్ఞభాగంబు ప్రత్య
క్షమొందు।కైకొనుచుండిమసర్తుడుయీయజ్ఞభాగంబురాక్షసప్రవరులకును।తల్లిమీఁదఁగలుగుతాత్పర్యవశమున।వి
విజవరులమొఱఁగితెచ్చియిచ్చు।వదియెఱింగియింద్రుఁడతిభీతచిత్తుఁడయి।తనకుఁగానియతనితలలుద్రుంచె॥)క॥ భాసురుఁడ
నకమహాస్త్రా।గ్రేసరుఁడనకమునవిభుఁడుప్రియకర్మకతఁ।వేసరుఁడనకమహేంద్రుఁడుభూసురుతలలపుడురోషమునఁ
దెగనడచెఁ॥వ॥ ఇట్లుద్రుమ్యంద్రుండు క్రోధంబుసహింపంజాలకవిశ్వరూపుతలలుఖడ్గంబునందెగనడచినసోమపానంబు

సేయు శిరంబు కపింజలంబయ్యె సురాపానంబు సేయు శిరంబు కలవింకంబయ్యె అన్నంబు భక్షించు శిరంబు తిత్తిరి యయ్యె ని
ట్లు త్రివిధపక్షిస్వరూపంబు దాల్చె బ్రహ్మహత్య యేతెంచి యింద్రునిం జుట్టుకొనిన తమ్ముం బరిగ్రహింపుమని సర్వభూతసంఘంబు లనఘుం డిం
ద్రుండు భీతచిత్తుండయి త్రిలోకనాయకుండయ్యును దాని దప్పించుకొనంజాలక అంజలి యొగ్గి యమ్మహాదోషంబు గైకొని
యొక్క సంవత్సరంబనుభవించి యంతం బాపుకొనువాఁడై భూజలవృక్షస్త్రీలం బ్రార్థించి మద్దురితంబు చతుర్వి
భంబులం బుచ్చుకొన్న మీకు భూమి తనయందుఁ జేయంబడ్డ ఖాతంబు తనంతన పూడునట్టి వరంబును జలంబులు సర్వంబు దన
యందుఁ బ్రక్షాళితంబయిన పావనంబగు ననువరంబును వృక్షంబులు ఛేదింపంబడియును బ్రరోహంబులు గలుగు ననువరంబును
స్త్రీ లెల్లప్పుడుం దమకు కామసుఖంబు గలుగు ననువరంబును గూర్చిన నతం డట్లకాక యని యొసంగిన నతని మహాపాతకంబు ధర
ణి యయ్యూషరక్షేత్రంబుల విధంబున నుదకంబులు బుద్బుదఫేనరూపంబున మహీరుహంబులు నిర్యాసభావంబున సతు
తులు రజస్వలావికారంబున నిట్లు చతుర్భాగంబులం బంచికొని రంత॥ ....

వ॥ హతపుత్రుండగు విశ్వరూపజనకుండా త్వష్ట మఖాయతనోద్ధతరోషానలదహ్యమానుండగుచుం దా నింద్రుపై మార
ణక్రతుహోమంబు నొనర్పం దమబోడ మెంగిలప్పంత కాకారవి। శ్రుతకీలానలనిష్ఠురేక్షణగుణ భూభృత్త్రిలోకకం
ప్రుం డై॥ సీ॥ యుగము గ్రుంగెడు నాఁడు జగములు వ్రేలియుండు నంతకుమూర్తి పై నింతయగుచు। బరభునుని పుపును బ్రతిది
వంబును నేఁ ఋశరపాతముం గంబావిరివిగొనచుఁ। గడు నగ్నిశైలసంకాశదేహమునందు కరము సంధ్యారాగకాంతి మెఱ
య। మును గాకి రాగి చేఁగను మించు మించులకె అసమాపలుక నాగ్రములు మెఱయ। దండధ్యాహ్నమార్తాండమండలోగ్
ర। చటులనిష్ఠురలోచనాంచలవిధూత। దశదిశాభాగుఁ డుజ్జ్వలతరకరాళ। భిదురనుశితదంష్ట్రోరువదనగుహుఁడు॥
ఉ॥ నింగికి నేలకుం బొడవు నిట్టలమై శిఖలం దుఁబర్వ సు। తుంగతరాగ్నిజాలముల దొట్రిలుచుం గ్రహపఙ్క్తి జారఁ సాస్సంగక
రాళశాతఘనసద్ధ్రుశిసుండల చండశూలము। గ్రాసించు కేఁగిలంగొని భూమి చలింపగ సోలియాడుచున్॥ సీ॥ పదపడి విరివి
గావననంబు దెరచుచు నాకాశమంతయు నప్పళించుఁ। గడు నాల్క సాగుడించి గ్రహతారకంబులనయ మెల్లఁ దిగజార నా
కొనుచు। అలనొకయను బోలెఁ బట్టహాసమునకు మేఱసె లోకములెల్ల మిడుంగ జూచు। తనరు దిగ్దంతదంతములు చెక్కలు వా
రను గ్రసంప్రలద్రిప్పాను సుస్స మిగిలి। త్వష్టబలితంపు గపటనసృష్టి నొంది యఖిలలోకంబులెల్లఁ దా నాక్రమించి। వృత్ర
నామాఖ్య దేవతాశత్రుఁడగుచు। దారుణాకారుఁ డఖిలదర్ముండు మెఱసె॥ మత్తకోకిల॥ అట్టి వృత్రుని మీఁద దేవత ల
ల్కతోఁ జెలమూకలై। చుట్టుముట్టి మహాస్త్రవిద్యలు చూపయుఁ బనిసేయనా। గొట్టువీరుఁడు వారలేసిన క్రూరశస్త్రము ల
న్నియుం। జుట్టిపట్టుక మ్రింగినూరతఁ జొక్కనాశ్చెమ్మం తా బ్రౌఢై॥ కం॥ భక్షితదివ్యాస్త్రుండగు। రక్షోనాయకుని నమర
రాజప్రముఖుల్। వీక్షింప వెఱచి పఱచిరి। రక్షఁ జింతించికొనుచు రయమొప్పారన్॥ వ॥ ఇట్లు సర్వసాధనంబులతోడ సాధు
జనంబులు వృత్రాసురుండు మ్రింగినన చ్చెరువడి చేయునది నేరక తత్తేజోవిశేషవిభవంబునకు భయంబు నొంది కందిన డెం
డంబునం గుందుచు పురందరప్రముఖులార్తరతుండ బ్ఫుండరీకాక్షునకుం గుయ్యిడువారలై॥ లయగ్రాహి॥ వీఁడు క
దుర్దముఁడు వాఁడి మనకైదువులు వాఁడిచెడ గా మొనగి యామింగినకు నాఁ। డేడ బ్రతుకింక వెనుకీపు బొడమేరగా నననదో
పడను క్రూరుఁడు దేవవైరిదక్కఁ। వేదముశ్రీధరు నిబోధము సద్వటులఁ బాపిద ముగీతములఁ జూడసమనంతన్। వా
డి చెసు త్రోవ దయతోడ నెఱుఁగించు ఘనుఁడోడక సుగాలయ ముపాసువడ వెంకన్॥ కం॥ అసితలవోయుచుఁ దమలో। ముత్త
కుచుఁ దికమకలు గొనుచు మురరిపుకడకున్। గినుకుచు వినుకుచు నేగిరి। సురరాజునుఁ గన్నకన్ను గవ బెగ్గలగన్॥ వ॥ ఇట్లు భ
యార్తులై యమర్త్యవ్రాతంబు చని [illegible]నిముందట నభంగిభంగురంగము తుంగడిండీరమండల సముద్దండాడంబర విడంబిత
నాగాయణనిరంతర కీర్తిలతాప్రసూనగుచ్ఛస్వచ్ఛంబును అనవరతగోవిందచరణారవిందసేవాసమాసలకలకల పలితమ
హాపుణ్యఫలాయమాన సముద్దీపితావర్తవర్తితదక్షిణావర్తరుచిరశంఖమండలమండితంబును నతినిష్ఠురకఠినపాఠీనపృథు
రోమరాజిసంఘల తిమితిమింగిలకర్కటకమకరకచ్ఛపముకరనక్రచక్రగ్రహగ్రహణఘుమఘుమారావదారుణగమనని
మితవిషమతరంగఘట్టనఘట్టితసముత్తుంగశీకరనికరనీరంధ్రతారకితతారాపథంబును మహోచ్ఛ్రాయశిలోచ్ఛయశి
ఖాగ్రప్రవహితదుగ్ధనిర్ఝరసమ్మార్జితపురాణపురుషవిశుద్ధగుప్తాంత విహారణధురీణనవసుధాధౌతధావళ్యధగద్ధగాయ
మానరమ్యహర్మ్యనిర్మాణకర్మంబును అతిపవిత్రగుణవిచిత్రనిజకళత్రప్రేమానందసందర్శితముకుందపరిస్రవదంతరంగ

శృంగారసపరిమిళితభావబంధురవిభ్రమవల్లీమతల్లికాంకుర శోభితంబును ప్రసిద్ధసిద్ధరసాంబువాహసంగమసముత్థితగంభీ
రాసపరిభూషితసకలరోధోంతరాళంబును సముద్రమేఖలాఖలప్రదేశవిలసితనవీనమకూలాయమానంబును హరిహ
యముఖదేవతానిచయపరిలబ్ధామృతమహాదైశ్వర్యదానాధారేయమహానిధానంబును వైకుంఠపురపౌరవరకామ్యఫల
నవమందారపారిజాతసంతానకల్పవృక్షహరిచందనఘనవనాసుకూలకూలంబు నై యొప్పుచుకుబేరుభాండాగారంబు
బోలె పద్మమహాపద్మశంఖమకరకచ్ఛపముకుందకుందనీలవరసమగ్రంబై పిసుకరకిములంబునుంబోలె సుదర్శనావర్తప్ర
కటంబై కైలాసమహీధరంబునుంబోలె నవ్యశశికళాసానశేఖరపగార్వణంబై యింద్రవైభవంబునుంబోలె కల్పవృక్ష
కామధేనుచింతామణిజనితంబై సుగ్రీవసైన్యంబునుంబోలె నపరిమితరవివిధహరిసంచారంబై నారాయణోదరంబునుం
బోలె నఖిలభువనభారిభరణసమర్థంబై శంకరుజటాజూటంబునుంబోలె గంగాతరంగిణీసమాశ్రయంబై బ్రహ్మలోకంబు
బోలె పరమహంసకుల సేవ్యంబై పాతాళలోకంబునుంబోలెనన శుభోగిభోగయోగ్యంబై నందనవనంబునుంబోలె
గాపతినాథవీరంభాదిసంజననకారణంబై రైదామినీనికరంబునుంబోలె భ్రమసంబైవిష్ణునామకీర్తనంబునుంబోలెనిర్మ
లభావంబై క్రతుశతగతుం కునుంబోలె హరిపదభాజనంబైయొప్పుచున్నట్టి నాగాశిదాసశ్వేతద్వీపంబున వసించుది
ంద్రసకందిక్పాలకాదిదేవతలు దేవసేవనాశ్రయించియిందిరమణుండియించినంత॥ సీ॥ పంచమహాభూతపరినిర్మితంబయిన
జగంబులకెల్లనాద్యజుండైన బ్రహ్మయునే యెవ్వనికై నంజలిఘటిలెపు । అట్టిసర్వేశ్వరుండాగ
వినుతుండు సర్వాత్మకుండుమాకుశరణమగును। అగ్నికాముకహంకారమూసమునిశాంతునికృపాస్పదముని గురుని।
గనియస్యుని సేవింప బూనువారి సటకేలునియ విపాకకర్మబుద్ధి । సునిక వాలంబువఘుంఘునతరాబ్ధి దరియ జూచుటగా
తాందాపుసపున॥ చ॥ ఉపకమయింబుంగవఱనూడజేసినశ్చకోయ్యునర । వదలకనంటగట్టినుసువల్లభుండా దిన
స్నేమూర్తిస। పదమునిపుశ్చుకభోచూచునమాని మానిగవ్వతేచేతియా। పదందోలగింది నేడునరపాలురపాని
భాగ్యదేవతై॥ మత్తకోకిల॥ రంతసేయుచువాతధూతకరాళభంగురభంగమ। గ్రాంతసంతతసాగరోపకతల్పనొంది
ంచున్న। హ్మాంతవానిని బొడ్డుదమ్మినియూదికాచిననేర్పరి। తతవాడపరానయొంటరియారరించుకుముంగృపర॥ గీ॥
వతలమ్ము మేమిట్టి దేవదే। సర్వలోకశరణ్యునిశరణు జొచ్చి। బలితమయిట్టిసీనియూపవలబాసి। మీరశుభములం
గొనువారమి వుడు॥ వ॥ ఇట్లు నుతియించుచున్న దేవతలకుభక్తవత్సలుండయు కైవల్యుండు ప్రసన్నుండయ్యెనప్పుడు॥
శంఖచక్రగదాధరుండగువాని శ్రీవత్సకౌస్తుభ చిహ్నంబులవాని। కనకాయమాశిక్యమకుటకిరీటమువాని దివ్యవిభూషణ
ములవాని। మండితకేయూరకుండలంబులవాని సిరియురస్థలమునం జెలంగువాని। తనబోలు సేవకతండంబుగలవాని జిలుగై
పచ్చనిపలువవాని। తెల్లదమ్మిపిరులదెగడుకన్నులవాని। నవసుధాశ్రవంబునవ్వువాని। కనియు వేల్పుపింఛకప్పురపాటు
గమ్మలమున్నకగుపుదీర॥ సీ॥ తనసేవకులలోన దడబడరూపంబు శ్రీవత్సకౌస్తుభశ్రీలు దెలుప। వికచాబ్జములతో
బిడ్డడుకన్నులకడుదైవారేపకగుణం దెలుప। నెల్లలోకములకునిల్లయినభాగ్యంబు కాపురంబుండెడుకమలం దెలుప।
నాడుమూర్తులకును మొదలయిన తేజంబుధాతబుట్టించినతమ్మి దెలుప। బుద్ధిబోల్పరానిపుణ్యంబుతత్వాక। కమలజనిత
సైనగంగదెలుప। క్రమేయు డుభవుడవ్యక్తుడవ్యయుండాదిపురుషుండఖిలమూదియొప్పె॥ వ॥ ఇట్లుజగన్మోహనా
కారుండయిననారాయణునిన్ కృపావలోకనస్తోదస్వభావచరితులై సాష్టాంగదండప్రణామంబులాచరించి ఫాలభాగసరి
చితకరకమలులై యిల్లనిరి॥ గీ॥ మంత్రంబులయినస్వర్గాదిఫలములబుట్టజేయజాలు పటిగుణము। గలిగి మెలగుచున్న ఘ
నుడవైననీ। రియమొక్కపరిమాదవుమహ॥ స॥ దండంబుయోగీంద్రమండలనుతునకుదండంబు శార్ఙ్గకోదండునకు
నుదండంబు మండితకుండలద్వయునకుదండంబునిస్తురభండనునకు। దండంబుమాత్రవేదండరక్షకునకుదండంబురాక్షస
ఖండనునకు। దండంబునాగారిమండలముఖునకుదండంబుతేజఃప్రచండునకును। దండమచ్యుతపుణ్యప్రధానునకును। దం
డమ్ముత్తమవైకుంఠధామునకును। దండమాశ్రితరక్షణతత్పరునకు। దండయురునాగనాయకతల్పునకును॥ ఉ॥ చక్రిగిదేవ
తావళులు విన్నవించిన రక్షచేయవే। సుకృతసాధ్యసంఘములు సోలరిపన్నగరాజి మామిలో। చక్రికిదివ్యకోటిగ
పక్రగిరియంత లుపక్రచేసెను। చక్రినవానికైనదయిసేయుము నెవ్వరియుండనోహరీ॥ క॥ మొగలారినగకఙ్గసులకు
మొగలైమాకాపదలనుమాలంబుచు। మదమొదలులేనరక్కసులతుదిమాపసదయ్యుతుడపుడుదిరమై నహరీ॥ గీ॥ ఒకటది

కులకెల్లనిక్కైకనాథుడ! నొక్కదిక్కును లేక కాలూరనైన! దిక్కుగావయ్య నేడు మా దిక్కు జూచి! దిక్కు లేకున్న వారల దిక్కు నీవ॥ క॥ నీదిక్కుగాని వారికి! నేదిక్కును వెతకనుండ దిహపరములకున్! మోదింపదలచు వారికి! నీదిక్కే దిక్కు సుమ్ము నీరజనాభా॥ గీ॥ అరయ మా తేజములతోడ నాయుధములు! మ్రింగి భువనత్రయంబును మ్రింగుచున్న! భీకరాకారు వృత్రు ఖండించవలయు! నెల్లభంగుల మా భంగ మీగు మభవ॥ గీ॥ పరమపురుష దుష్టభంజన పరమేశ! భక్తవరద దృష్టభవవికార! రాజలరుహాక్ష నిన్ను శరణంబు వేడెద! నభయమిచ్చి కావుమయ్య మమ్ము॥ వ॥ మఱియు నో భగవన్నారాయణా వాసుదేవ ఆదిపురుష మహాపురుష మహానుభావ పరమమంగళ పరమకల్యాణ దేవ పరమకారుణికుండవై పరమహంసలగు పరివ్రాజకులచేత నాచరితంబులగు పరమసమాధిభేదంబుల పరిస్ఫుటంబైన పరమహంసధర్మంబున ననువాదితంబగు పరమకపాల ద్వారంబున నావృతంబైన యాత్మలోకంబున నుపలబ్ధమాత్రుండవై నిజసుఖానుభవుండవై యున్న నీ వాత్మసమవేతంబులైన యపేక్షింపబడని శరీరంబుల సృష్టిస్థితిలయకారణుండవై యుండుదువు గుణసర్గభావితుండవై యపరిమితగుణగణంబులున్న నీవు దేవదత్తుని మాడ్కి పరతంత్రంబును నిచ్చి కుశలఫలంబుల ననుభవించి విరిలింతువు పదునైశ్వర్యసంపన్నుండవైన నీ వాత్మారాముండవై యుండుదువు గుణసర్గభావితుండవై యపరిమితగుణగణంబుల గ్రావీచిసవికర్తవిచార ప్రమాణభావంబులగు తర్కశాస్త్రంబులకు నకోచరుండవై ప్రజ్ఞలం గలిగి పరాగ్రహవాదులైన విద్వాంసుల వివాదానుసరణంబులయందు నుపరతంబులగు నస్తినాస్తిత్యాదివాక్యంబుల సమస్తమాయామయుండవై నిజమాయచేత గానంబడక యుక్తిగోచరుండవై సమస్తవిషయరూపంబులం బ్రవర్తింతువు దేవా రజ్జువునందు సర్పభ్రాంతి గలుగునట్లు ద్రవ్యాంతరంబులచేత బ్రహ్మంబై నీయందుం బ్రపంచభ్రాంతి గలిగెనని యిట్లతి మనోహరచతురవచనంబుల భక్తిపరవశులయి వినుతి సేయుచున్న దేవతలం జూచి యప్పరమేశ్వరుండు సమ్మతస్థాయంబులగు గంభీరభాషణంబుల నిట్లనియె॥ క॥ మదుపస్థానంబగు మీ! పదముల సుజ్ఞానమునకు సంతోషము నం! బొందెద మది బ్రీతి నొందితి! వదలక నాభక్తి వోడమి వ్యర్థంబగునే॥ వ॥ మఱియు నతి ప్రీతుండనైన నాయందు భక్తులకుం బొందరానియర్థంబు లేమి విశేషించి నాయందు నేకాంతమతియైన తత్త్వవిదుండన్యంబులం గోరకుండు గుణంబులయందు తత్త్వజ్ఞానగోచరుండయిన వాడు విషయనివృత్తుండై సంసారమార్గంబు నిచ్ఛయింపడు గాన మీకు శుభంబయ్యెడు మీరలు దధీచియను ఋషిసత్తముం డుగలండతని శరీరంబు మద్విద్యాతిశయమహత్త్వంబున దేజోవిశేషంబున సారంబయి యున్న యది యతని నడిగి తచ్ఛరీరంబుం బుచ్చికొనుండు పూర్వకాలంబున నశ్వినీదేవతలకు నశ్వశిరోనామంబను బ్రహ్మస్వరూపంబగు నిష్కళంకంబైన విద్య యుపదేశించిన వారలు జీవన్ముక్తత్వంబు నొందిరి మఱియుఁ ద్వష్టృపుత్త్రుండయిన విశ్వరూపునకు నాత్మకంబయిన యభేద్యకవచంబుగ నిచ్చెం గావున నతం డతివదాన్యుండు దేహంబు వంచింపక మీకిచ్చు నతని శల్యంబులు విశ్వకర్మనిర్మితంబులయి శతధారలం గలయాయుధశ్రేష్ఠంబై మత్తేజోబృంహితంబయి వృత్రాసుర శిరోహరణకారణంబయి యుండు దానం జేసి మీరు పునర్లబ్ధతేజోస్త్రాయుధసంపదలం గలిగి వెలింగెదరు విశేషించియు మద్భక్తవరులయినవారలకు లోకంబుల నెవ్వరికిన జేయులు కావున మీకు భద్రంబయ్యెడు నని భూతభావనుండయిన భగవంతుండదృశ్యుండయ్యె నప్పుడు దేవతలు దధీచి మునికడకుం జనిన నత్తరియింద్రుం డిట్లనియె॥ గీ॥ దేహిసుఖముం గోరు దేహంబు నుటియించి! దేహి విడువలేడు దేహ మెపుడు! దేహి యస్మదీయ దేహంబు కోరెడునని! దేహ మీగదయ్య దేవతలకు॥ ఉ॥ ఎక్కడ నెల్లలోకముల నెవ్వరుగోరని కోర్కె నేడు మా! కెక్కలిపాటుకై యివిరి దేహము వేడగ వచ్చినారమే! మెక్కడ తీవ్రకర్మగతి యెక్కడ దైవకృతంబు గాక నీ! త్రొక్కుడు దానమీవు మసదోయక వేడుమ రేజగంబులన్॥ క॥ నీచగతి యెల్లభంగుల! యాచకమని తెలిసి తగని దడుగుదు వేసీ! యాచకవర్గములోపల! నీచములనంబడ రిమ్మెంత నేర్పరులయినన్॥ క॥ అడుగంగ రానివస్తువు! లడుగరు బతిమాలి యెట్టి యర్థులు నిను నే! నడిగితిమి దేహమెల్లను! గడునడిగెడువాని కేడ కరుణ మహాత్మా॥ ఉ॥ నావుడు నా దధీచి యమనంబున సంతసమందిన వ్విసం! భావితవాక్యపద్ధతులం బలుకుచు నిట్లనె వేల్పులార ప్రాణులకుం దెక్కలి మృత్యుభయంబు పూనుటే! భావములందలంపగు కృపామతి నెన్నడు మీ మనంబులన్॥ గీ॥ ఎలమి బ్రతుకనిచ్చయించిన వారికి! దేహమెల్లభంగిం దీపు గాదె! యచ్యుతుండు వచ్చి యర్థించె నేనియు! నన్న నిచ్చునట్టి దాత గలండె॥ (అదియునుం గాక॥) సీ॥ అర్థంబు వేడెడు నర్థులు గలరు గాకంగంబు వేడెడి నర్థిగలండె! తగం గోరికలనిచ్చు దానశీలురు గద్దుతన దేహమీ నేర్చు దాతగలండె! యీ నేర్చు వాండు దన్నిచ్చి సరోయక చంపెడునట్టి యాచకుండు గలండె! చంపియు బోవక శల్యంబులన్నియు నేఱిపం

చుఁ బోవువాఁడుఁ గోరఁ గూర్చి లోకమెల్ల రక్షించువాఁడు గాని నీకు నిది యుచితంబు గాని దేహత్యాగమునకు ప్రాణంబు పైఁ బ్రీతి మఱపవలనదె (వలవదె)। నీవు యుక్తులు సంగ్రహించి ధర్మంబు లెఱిఁగిన మహాత్ముండవు నీ వర్తనలు గుణముల్ నీకు తగిన సత్కీర్తికాయుల కలుగు నిష్ఠుల, యెట్టి యిడుముల నెల్ల గెలుపు నీకు నగు వారలు గారావింపవలయు నీ వారలు నీవు నేఁడు ప్రాణంబులొసఁగి మము నిర్ధారణ దాపడెచ్చుగాని॥ వ॥ అని పరసంకటంబు వలంపక నిలిచిన యుకార్యపరత్వం నీపై యుంచి పరమపదంబు గోరినంతనే దధీచి మహాముని దండు యఖిలలోకధర్మంబెఱింగియు సుక్రుతము గోరి నిఖిల ప్రతివాక్యం బిచ్చి దివిజవరులార మీరు చేయుట వారలకు ప్రియంబగు నే నియెప్పుడైనఁ బిసవంగ నశరీరంబు విడుచుటయు దుర్లభంబు యుగ్రపఁజుటయో దేవాంబు చేతఁ గీర్తి సుకృతంబుల నెవ్వండు గాంపనేర్చు నతండు పాపజ్ఞానములు దంతకిరణుల భూతదయలు చేత నాకాంక్షింపంబడిన శరీరంబు ప్రమేయము నగ్నావృతము యుదెహంబు చేత నైనను సకలభూతంబులకు శోకానుభవంబున శోకంబు వారల సుఖవంబున హర్షించునట్టి మహాకృత్యుఁడై స్వీకరింపఁ బైనశరీరంబు రాబట్టక శ్వగాలాదుల పాలై డమేంపయ్యెనని నిశ్చితాత్ముండయి యధిచిత త్వావలోకనంబు చేత నిరసిత బంధనుండై బుద్ధీంద్రియమనంబులతోఁ బ్రాణంబుల నాత్మ నొనర్చి బ్రహ్మస్వరూపుండై సభావంబున నంతనే కీనూతంబుఁ జేసి యోగిజ్ఞానంబున శరీరంబు విడచెఁ బ్వడు పురందరుండు నిశల్యంబు విశ్వకర్మనిర్మితంబై నిశితశత ధారాసమావృతంబయి వెలుంగు వజ్రాయుధంబు గైకొని భగవత్తేజోపబృంహితుండు నైరావణమారూఢుండై సకలదేవోత్తమ గరుడ గంధర్వ ఖచర కిన్నర కింపురుష సిద్ధ విద్యాధరవరి సేవితుండయి సకలమునిజనంబులు వినుతింప త్రిలోకహర్షకారియై నగవనను గ్రహసంప్రాప్తమహా స్సహాసిక సితవన నారింపుండయి వృత్రాసురుపై నడచె నప్పుడు॥ ఉ॥ వృత్రుఁడు మానవాన్వయపవిత్రుఁడు లోకజిహీర్ష క్రియాసూత్రుఁడు నిగ్రహాగ్రహణ సుస్థిర వాక్యవివేకమానచారిత్రుఁడు దేవకోరగదరీకృతవక్త్రుఁడు దోషకాషితగాత్రుఁడు శత్రుధరాకగనిమ్ముక్తలియైన యుగాంతకాకృతిన్॥ క॥ మెండుగల దనుజనాయక మండలములు గొల్వ నడచె వహి మోద్ధతివే దండములనడుమ జనడ గొండయునుం బోలె నిబిడ సోత్సాహుండై॥ క॥ కాంగలుఁడడరి కడవడిఁ గాలుని పైఁ గవయు నూర్ష్మి ఖరతరరవసం చాలితఘూర్ణదిగంతరుఁడై నీలవమహేంద్ర మీకనతడరి గెర్పపా॥ వ॥ ఇట్లు రుద్రగణంబులు నరుద్గణంబులు నాదిత్యగణంబులు అశ్వినీదేవతలు పితృదేవతలు విశ్వేదేవులు వహ్నియు బుభువులు వరుణవాయు కుబేర నామలు సిద్ధ సాధ్య కిన్నర కింపురుష గరుడ గంధర్వ ఖేచర ప్రముఖులుం గనిం ద్రసైన్యంబుతోడ నముచియును శంబరుండును అనర్వుండును ద్విమూర్ధుండును వృషభుండును హయగ్రీవుండును శంకుశిరుండును విప్రచిత్తియు అయోముఖుండును పులోముండును వృషపర్వుండును హేతియు ప్రహేతియు ఉత్కటుండును ధూమ్రకేశుండును విరూపాక్షుండును విభావసుండును ఇల్వలుండును బల్వలుండును దందశూకుండును వృషధ్వజుండును కాలనాభుండును మహానాభుండును భూతసంతాపనుండును వృకుండును సుమాలియు మాలియు మున్నగు దైతేయ దానవ యక్ష రాక్షస సాధ్య సంఖ్యలగు వృత్రాసురబలంబులు దపడి సంహారంబు జేసిరప్పుడు॥ చ॥ అసురగలకుఁ సురావలికి నయ్యె మహారణ మప్పుడొప్పుగన్ ముసలగదానకుంతశరముద్గర తోమర భిండివాల పట్టిస పటుశూల చక్ర ముఖ దండంబులు జూపియ దల్చియార్చుచున్ మసలక కప్పిరి ప్రఖలమార్గ్గగి నంగులు మింటనంటగన్॥ క॥ బింబారులకుఁ గనివనేసిన కాండములా కాశపదము గప్పిను పెల్లాతండములు వ్రాలి నిష్కుర భండనముఖము స్వేఁజూడఁ బ్రళయోచితమై॥ చ॥ సురవగులేయు బాణములు సూక్ష్మక గోచరమైన భసలంబులు నిరిగిప్పి కెనిరెవ సాంతము జేనలింనాను కేశ్వరబలయూథవీరులురుసాయకపఙ్క్తుల చేత వానిరూపరశతధూళి జేసపరిపైనతవంబో నరిందిలార్చుచున్॥ చ॥ సమరముదాంధులై సురనిశాచరవీరులు నైనికాంఘ్రి సంక్రమికమహీపరాగములు గ్రమ్మి వనుమ్ములికం పుజేంటుల్ దమకనుదోయి కడ్డముగఁ దాకొని నిందజల మేది పోరిరా క్రమిత నిజాంతరంగపరిఘట్టితరోషమహాగ్ని పెంపునన్॥ క॥ అతిగళితరక్తధారా తతములతోఁగానఁబడిరి సైనికులు మహాహతరోషవహ్నికీలలు వికలంబై పెల్లగిల్లి వెలికురుభంగిన్॥ సీ॥ శవలించుశిఖినీటం కారరవములు భటసింహనాదంబు వరిఢవింప భీషణోత్తమహయ హేషావిఘోషంబు కరిబృంహితస్ఫూర్తిఁ గ్రందుకొలుప సమరనిశ్శంకాంక శంఖనినాదంబు నేమిస్వనంబుల నిహ్నవింపఁ దుములమై చెలఁగెడు దుందుభిధ్వానంబు లట్టహాసంబుల నాక్రమింప ఘటితశస్త్రాస్త్ర నిష్ఠురఘట్టనోత్థ ఖరకఠోరోరు విస్ఫులింగంబులడరి దివ్యకోటీరమణిఘృణి ధిక్కరింప

సంతసంబంద దంభోళికరుండై కాలాగ్నిపోలెఁ గనలుచుఁ గవిసె నాఖర్వగర్వోన్నతియగు। వృత్రరథీంద్ర నామి కంపింపఁగ దిశల ప్రబల ఖండనోద్దండవృత్తిన్॥ క॥ దొరకొని ప్రళయోదకమున। హరి పైఁ గైటభుఁడుఁ గవియు హంకారమునన్। సురనాథు మీఁద వృత్రా। సురుఁడు మదోద్వృత్తి నడచె శూలాయుధుఁడై॥ శా॥ కల్పాంతాగ్నియుఁ బోలె నుల్కలెగయంగా ద్రిప్పుచుం దీననోర్కల్పాంతోల్సితివంచు శూలము రయంబారంగఁ బై వైచినం। బోల్పం గోటిరవిప్రకాశ తదిపింబో వంపీక్షిందియా। వేల్పుల్ వొంగఁగ వజ్రధారమున మేల్విన్నాణ మొప్పారఁగన్॥ గీ॥ శూలమప్పుడ తత్తుండ్రు కొఱగ ఖండించి పిమ్మట నతనిఁ దునిక దసిభుజము ద్రుంచె। నసురగనలి యేకహస్తుఁడై పరిఘంబు। గొని మహేంద్రుఁ గొట్టి హనువు లడఁచె॥ వ॥ ఇట్లు ప్రళయకాలభీషణ పరివేషపోషంబుగా రోషంబున నంబరిఘంబు ద్రిప్పి కప్పించి గజకుంభస్థలంబు భగ్నంబు సేసి యింద్రు హనుప్రదేశంబులు నిష్ఠురాహతి నొప్పించిన॥ క॥ గజము మడముడిఁగి తిరుగుచు। గుజగుజనై మ్రొక్క వెట్టఁగుసిశము నేలం। బఱిమి చెడిపడ చెదరెం ద్రుండు। గజిబిజి తోఁ బెగడె నసుర కడిమి జగంబుల్॥ క॥ గరుఁడుఁడు వ్రేసిన నాగము। కరణిన్ వృత్రాసురేంద్రు కడిమికి లోనై। తిరుగుడు వడ్డహరిం గని। పురపుర నాహా యటంచుఁ బొగిలె జగంబుల్॥ అప్పుడు॥ గీ॥ గజము పాటుఁ జూచి కుందె నగలఁ జూచి। పరికరంబు జాలి పడుటఁ జూచి। యుద్ధధర్మ మెఱిఁగియున్న శత్రునిఁ జూచి। సిగ్గుతోడ వజ్రి శిరము వంచె॥ వ॥ ఇట్లు యుద్ధంబున శత్రుసన్నిధిం గరంబు జారిపడిన వజ్రంబుఁ బుచ్చికొనఁగ నిర్విణ్ణుండై యున్న పాకశాసనుం జూచి వృత్రుం డిట్లనియె॥ క॥ దురమున నైదువవలసి। శరణన్నను వైరిజనులఁ జంపక వైరిన్। వెరగొందనేల కులిశము। కరమరుమఁగఁ బుచ్చికొని ముకాంచి నింద్రా॥ సీ॥ వజ్రంబు గైకొని వైరినిర్జింపు మిబ్బంగి వేళ గావసురనాథ। యసురదేహాధీనులై సమూర్తుల కెల్లనీశులక్ష్మీశుని స్వేచ్ఛఁ బాసి। కడతేఁజయము లెల్లు నెయెందైన దలపోసి చూడుమా తత్వదృష్టి। నీలోకపాలురు నెవ్వని వశగతి వలబద్ధపశువుల వర్తనమున। జిక్కి చేష్టలు సేయుచుండ్రు జీవితము। సుట్టిమృత్యుబలంబుల నాత్మజయము। తమది గాదని యజ్ఞానతం త్రులగుచు। కపులలోచనులీలాపికారములను॥ గీ॥ మెఱయయంత్రపుయంబయిన మృగము భంగి। దారుమిర్మితమైన స్త్రీ కరణిఁ బోలెఁ। జక్రమొలుగు మిలభూత జాలమెల్ల। నళితపంకేరుహాక్షుతంత్రంబుగాఁగ॥ వ॥ మఱియు భూతంబుల చేతనింద్రియంబుల చేతన శుండయినపురుషుండు ప్రకృతి చేత వేరు సేయంబడిన యాత్మంబరమేశ్వరానుగ్రహంబు వాసినవాఁడు చున్నవిదేహ్వంసుండయిన వాఁడనవరతంబు తన్నుస్వతంత్రునిగాఁ దలంపుచుండు భూతంబువలన భూతంబు బుట్టుచుండు నా భూతంబులు భూతంబుల వలన భక్షింపుచుండు పురుషునకాయువు శ్రీయును కీర్తియు నైశ్వర్యంబు మొదలయినవి యనుభవింప నెంతకాలంబు ప్రాప్తంబంత కాలంబు నివసించు ప్రాప్తంబు దీరిన నంబురు షుండు జాలింబొందిన నదియుఁ డకబోవుచుండుఁ గావున గుణంబున వగుణంబును కీర్త్యపకీర్తులును జయాపజయంబులును సుఖదుఃఖంబులు నచావు బ్రతుకులును సమంబులు నుకలుగుచుండు అజ్ఞానివైన వానికి సత్వరజస్తమోగుణంబులు గలిగియుండు నట్టివాని గుణకాయంబులైన యింద్రియాదులే యాత్మ యని తోఁచుచుండుం గావున వాఁడా గుణంబుల చేత బద్ధుండగు నా గుణంబులకు సాక్షిమాత్రుండైన శరీరంబు వేరని యెవ్వఁడెఱుంగనోపు వాఁడా గుణంబుల చేత బద్ధుండు గాఁడు గావున గుణంబులు గుణియును నోక్తయును భోగంబును జయంబు నపజయంబును హర్తయును హార్యంబును నుత్పత్తిస్థితిలయకర్తయై సర్వోత్కృష్టుండయిన యప్పరమేశ్వరుండె కాని యన్యంబు లేమిఁ బ్రాయొక హస్తంబు నాయుధంబు నైనయిన నేను భవత్ప్రాణాపహరణంబునకు సన్నద్ధుండనగుచున్న నన్నుం జూడుమని మఱియు నిట్లనియె॥ గీ॥ వాహనంబులు సారెలు వాడిశరము। లర్థికాతులు సులసువులు నొడ్డుసుల। గాఁగఁ బోరెడినిక్కా కశకర్మమందు। నెసఁగ జయము నపజయ మెవ్వఁ డెఱుఁగు॥ చ॥ అనవుడు వృత్రుమాటలకు నద్భుతమంది సురేంద్రుఁ డెంతయు। దనమదిఁ గుత్సితంబుడిగి దైవము గానత నింభజించి కైకొని మెఁగరంబునం దిగ వంగూలినిష్ఠ ప్రముని నప్పుడాత్మలోఁదన రెజగంబులన్నియు ముదంబు నబొందిరి ఖేచరావళుల్॥ క॥ రాహుగ్రహ వక్త్రసహా। గేహాంతము వాసి వచ్చి కిరణావళిచే। ద్బాహుల్యమొప్ప వెలిగెడు। నాహరిదశ్వుండు పోలె హరియొప్పె నృపా॥ వ॥ ఇట్లు కరకలితవజ్రాయుధసుజ్యంభణమండితదిక్మండలుండయి జంభారి గంభీరవాక్యంబుల విస్మయహసితస్మితముఖారవిందుఁడయి వృత్రునకిట్లనియె॥ క॥ ఓ దానవేంద్ర! మతి। వేదాంతము పోలె తత్వవిజ్ఞానకళా। మోదమున నీవు భక్తుఁడ। వాదిమపురుషునకు హరికిఁ బ్రాపుకుఁ బరికన్॥ ఉ॥ లోకములెల్ల నిండిన నలానుగ సర్వముఁ జేసి ప్రాణులందిడుల బెట్టియొల్లడలఁ దీపులు సూపెడి విష్ణుమాయ నే। దేకమతిం దలంచితివి యీ బలమహాసురరూపుమానిసు। ల్లోకులు రాణపూరుమునిశోభసమూర్తి ధరింపుమిం పు

నర్క॥) ఉ॥ ఏనియమంబున సల్పితి నో నొకనాఁడు మహాతపమాచరించితో। పూని రజోగుణాభిరతిఁ బొందిన నీమతి శాంతదాంతమై। స్వా
నసమాన సానుభవ మత్తమ రాఘనిరోధ భావన। స్వామి నమేయు నాదనుజ సర్గను భక్తినెసంగియంతయుర్క॥) క॥ నారాయ
ణరూపామృత। పారావారమునఁ దేలు భక్తుఁడు దానా। దారకర ఖాతకోదక। పూరంబుల నేల తృప్తిఁ బొందు మహాత్మా॥)
వ॥ ఇట్లు వలుకుచున్న నింద్రునుపలక్షించి వృత్రాసురుండు యోధన దుర్మర్షణ సంఘర్షమాణమానసుండై వైరింబురి గొల్పుకొని
వామహస్తంబున పరిఘంబు ద్రిప్పుచు నప్పరంబున నంగుప్పించుచు బ్రహ్మాండకర్పరంబు వ్రక్కలుగ భైరవారావంబునం బగిలించు
చు సముత్తుంగ మత్త మాతంగపుంగవంబు వృషభంబు పైఁ గవియు భంగి సురవృషభు పై సురముపలక్షించి విభీషణాశనినిపాతవేగం
బున వంగొట్టిన నింద్రుండు కులిశధారనప్పరిఘంబుఁ దునిమి తోడనె శేషఫణావిశేషంబైన బాహు దండంబు ఖండించె నప్పుడు వృ
త్రుండు ఛిన్నబాహుద్వయమూలుండై రక్తధారలం దొరఁగుచు వజ్రి చేత పక్షహతంబై దివంబుననుండి జారుచున్న కులపర్వ
తంబు నం బోలెఁ జూపట్టె ప్రళయకాలసంహారనిటలచ్ఛటచ్ఛటార్చటక ఘోర కీలాక్షి భంగి సమాన కూర రసుటీల నిరీక్షణ
దుర్నిరీక్షణుండై భూనభోమండలంబులఁ గ్రింది మీఁది పెదవుల హత్తించి నభోమండలంబు నుం బోలె నెడ దెఱచి నోరు భయంకరాకవి
కృతంబు గావ వక్త్రంబు దెరచి యుండరమ కసముక్యమాన విషధర విషమ జిహ్వలంబుగు నాలుక నభంబు నాకుచు కాలసంహా
రకారణుండైన కాలుని భుజదండమండిత కాలదండంబు నుం బోలెడి దంష్ట్రలచేత జగత్త్రయంబును మ్రింగెడు వాని పోలెఁ
దన మహామహాకాయుండై పర్వతంబులందలం గదలించుచు నడగొండియుం బోలె నట్లు భాగభూభాగంబుల నాక్రమిం
చి యప్పుడు॥ ఉ॥ కాలమునాటి మృత్యువు ముఖంబు నబోలుచు విస్ఫులింగముల్। గ్రాలఁ దేవసంఘములు గంపమునొందఁ గజ
గంబులెల్ల నా। హాహరి దారవంబెసఁగ నభ్రగజంబును వాయుధంబుతో। నాలుకఁ జుట్టి పట్టి సురనాథుని మ్రింగెను మహోమ్మ
తాకృత్స్న॥) గీ॥ లోకులెల్లను బుచికొనుచ దేవముని। బడరె మునిగణంబులవి మీఁ। పోయె వాని గుండె సూర్యచంద్రాగ్ను
ల। దిక్కులు డిగెవిశ్వంభరము య్యె॥) అప్పుడు॥) ఉ॥ కుండదు భీతిఁ గుందడు ప్రకృతిఁ బెస నొందడు పెద్దపిరుఁ। జెందడు తత్తరింప
డు విశేషము చెప్పడు వైష్ణవీజయా। నందపరైక విద్యయు మనంబునఁ దాల్చుచు నింద్రుండు కానిసం। క్రందనుఁ డా నిశాత గుని
గర్భములో హరిరక్షితాంగుఁడై) వ॥ ఇట్లు కవచరూప శ్రీనారాయణ విద్యాప్రభావ రక్షితాంగుండై యోగబలంబున బలభేది యతని యు
దరంబు వజ్రాయుధంబున భేదించి నిర్గమించి వణసహితుండై యతనికంధరంబు తెగనడువ వజ్రంబు ప్రయోగించినను నతినిశిత వే
గంబున వృత్రాసురు కంఠనాళంబు నందిరుగు చుసూర్యాదిగ్రహనక్షత్రంబులకు దక్షిణోత్తరగతిరూపంబైన సంవత్సర సంధి
యందున హోరాత్ర మధ్యంబున వృత్రు శిరంబు పర్వతశిఖరంబు నుం బోలె ద్రుంపి కూలం ద్రోచె నప్పుడు॥) మ॥ మొర
సెం దుందుభులంబరంబునఁ గడుం మోదించి గంధర్వులున్। సురలుం సాధ్యులు సిద్ధులుం మునివరుల్ సొంపారవృత్రఘ్నుఁ శ్రీ
కరతేజోవిభవ ప్రకాశకర విఖ్యాతైక మంత్రంబులం। బరఁ మొప్పం బఠియించు చుం గురిసె రెం తేఁ క్రొత్త పూసోనల౯॥) గీ॥ ప
ని చెప్పనప్పుడు ఇంద్రారి తనువు నొక్క దివ్య తేజము వెడలి। లోకు లెల్ల జూడ లోకులు చూడఁ లోకమగ సెవిష్ణులోను సొ
చ్చె॥) వ॥ ఇట్లు లోకభీకరుండైన వృత్రాసురుం డు కూలిన నఖిలలోకంబులు పరితాపంబులు డిగి సుస్థితంబొందె దేవ ఋషిపి
తృగణంబులు దానవులతోడం గూడి యింద్రునకుం జెప్పక దమ తమ స్థానంబులకుం జనిరనిన విని పరీక్షిన్నరేంద్రుండు శుక
యోగీంద్రున కిట్లనియె॥) గీ॥ ఏమి కారణమున నింద్రుతోఁ బలుకక। సురలు వోయి రట్టి సురగణంబు। లెందుచేత సుఖముఁ జెం
దిరి వజ్రికి। జెప్పుకొలుగు నట్లు చెప్పుమయ్య॥) వ॥ అనిన శుకుం డిట్లనియె వృత్రప్రతాపాక్రమ చకితులయిన నిఖిల దేవతలును మ
హర్షిగణంబులును మున్ను వృత్రవధార్థంబింద్రునిం బ్రార్థించిన నతండు బ్రహ్మహత్యం జేయఁ జాలకఁ దొల్లి విశ్వరూపుని
జంపిన పాపంబు స్త్రీలయందును భూమియందును జలంబులందును ద్రుమంబులందును విభజించి పెట్టితి నిపుడీ హత్య యేరీతిం
బాపుకొనువాఁడ నాకశక్యంబనిన మహర్షులశ్వమేధయజ్ఞంబు సేయించి యజ్ఞపురుషుండైన శ్రీనారాయణదేవుని సంతుష్టు
నిం జేసి యీ హత్య బాపంగలవారము సర్వభావంబున బ్రాహ్మణపితృ గురు మాతృ సజ్జన హంతలైన వారలు దేవునిం గీర్తించిన
శుద్ధాత్ములగుదురు దైవపుని అశ్వమేధమహామఖంబున శ్రద్ధాన్వితుండవై సేవించితివేని కలుషుండైన యుష్మదాత్మ నిహింసించి
న హత్యయేమి సేయంగలదనియొకంబరచిన నింద్రుండు వల్లెయని యీ విధంబున శత్రుం బరిమార్చి బ్రహ్మహత్యం బొందియ
త్తాపంబు భరియింపనోపక దుర్దశం బొందె నప్పుడు॥ సీ॥ పాపంబు చండాల రూపంబుగల దాని ముదిమి చే నొడలెల్ల నగలు దా
ల్చి తుయ్యసన్నరోగ సంచయ ప్రాకంబగు దానిని సురక్తపూరంబు దొరఁగు దాని। నెఱసిన వెండ్రుకల్ బెఱసిన తలదాని నటపో

తపోసంపమునేమదాని। యెదురుకంపునఁ ద్రేవులదరఁ జేసెడుదానిఁ దానెందు పాటినఁదరముదాని। నాగుణంబులెల్లభో
గింపఁ గేరితి। నరుగ నెంతవాఁడవ నేడు దాని। బిట్టుతిరిగి జూచి భీతిల్లి సిగ్గుతో। దేవనాయకుండు దెరలి పరచె॥ వ॥ ఇట్లతివికృతంబు
తో బ్రహ్మహత్య వెనుతగుల నింద్రుండు నభోభాగభూభాగదిగ్భాగంబులెల్లం దిరిగి చొరం దెరవు లేక దీర్ఘనిర్ఘాతాటోపని
శ్వాససమాపీతుండై యీశాన్యభాగంబున కుంబరవియద్దేశనమేయపుణ్యగణ్యంబైన మానససరస్సునుం బ్రవేశించి యందు
నొక్కొక్క కమలనాళంబు సొచ్చి యందు దంతువుం గలసి రూపంబు లేక నలభ్యభోగుండై బ్రహ్మహత్యావిమోచనంబుఁ జిం
తించికొనుచు సహస్రవర్షంబులుండె నాచండాలి యునదిపరమేశ్వరదిగ్భాగంబు గటంజేసి యందుం జొరరాక కాచియుం
డె నంతగాలంబు త్రిదివంబున నహుషుండు విద్యాబలతపోబల యోగబలంబులం బాలింపుచుండె సంపదైశ్వర్యమదాం
ధుండై యింద్రపత్నిం గోరి యింద్రుండు వచ్చునందాక నాకంబత్ని విగమ్మని నాశచీదేవియును బృహస్పతిప్రేరితయై బ్ర
హ్మర్షివాహ్యశిబికంబు నెక్కి వచ్చిన నన్నుభోగింపుమని నన నండట్ల చే కుంభసంభవశాపహతుండై యజగరయోనియందుఁ
బుట్టెనంతనింద్రుండు బ్రహ్మర్షిగణోపహతుండై త్రిదివంబునకు వచ్చె నంతగాలంబు నారాయణచరణారవిందధ్యానప
రుండై యుండుటం జేసియు దిశాధినాయకుండు నిశ్శంకగు చేత రక్షింపంబడ్డవాఁడై యుండుటం జేసియు తద్దోషబలంబుడ
రిగి సహస్రాక్షుం బీడింపలేదయ్యె నప్పుడింద్రుండు నిజైశ్వర్యంబునుం బొంది బ్రహ్మర్షిపరివృతుండై మహాపురుషారాధనం
బు జేసి హయమేధాధ్వరంబునకుం దీక్ష గైకొని బ్రహ్మర్షులచేతఁ జేయింపంబడుచున్నవాఁడై సర్వదేవతామయుండైన నా
రాయణుం బరితృప్తుం జేసి మంచుపిరియించు మార్తాండుని చందంబునఁ ద్వాష్ట్రవధరూపపాపంబును నాశంబును నొందించి
సకలదివిజయక్షగంధర్వసిద్ధమునిజనసంస్తూయమానుండై త్రిభువనైశ్వర్యభోగభాగ్యంబులం గైకొనియె నప్పుడు) చ॥ సక
లమరీచిముఖ్యమునిసంఘముచేత యథోచితంబుగాఁ। గృతఘనవాజిమేధమునఁ గేశవునీశుఁ బురాణపూరుషున్। హితుజ
గదీశు యజ్ఞపతినిష్టఫలప్రదు నంతరంగసం। గతు భజియించి వజ్రిగతకల్మషుఁడై నెగడెన్ మహేశ్వరా॥) సీ॥ మరియుఁ బుట్టింపంగ
నూనసు వెట్టినయట్టి క్రూరకర్మాంభోధిసంభవుండు। అంగారములు సేయ నాహుతిగనో వుబహుపాపకాననపావకుండు।
కండకడిగ్రమ్మింగి క్లనం దేవ [illegible] ంతరములకాలూనని య్యని కలుపదుస్తరతమోగ్ర
గల్మషగరళగంగాధరుండు। ఘన
హావిభ్రంశ
యంధులుపదేశ్యసుంగ
సకలము క్తిలోకసామ్రాజ్యసహాధికసహజభోగభాగ్యసంగ్రహి। కారణాప్రమేయకంజాక్షునర్చన। కేశ
వాదినామకీర్తనంబు॥ సీ॥ అఖిలముఖైకసంహారాదికారణం బఖిలార్థసంచయాహ్లాదకరము। విమలభక్త్యుద్రేకవిభవసం
దర్శనంబను మహాభక్తవర్ణనరతంబు। విబుధహర్షానేకవిజయసంయుక్తంబు గ్రస్తామరేంద్రమోక్షక్రమంబు। బ్రహ్మహ
త్యానేకపాపనిస్తరణంబు కమనీయసజ్జనకాంక్షితంబు। నైనయీయితిహాసంబు నధికభక్తి। వినినఁ జదివిన వ్రాసిన ననుదినం
బు। నాయురారోగ్యభాగ్యభోగాభివృద్ధి। కర్మనాశము సుగతియుఁ గలుగు ననఘ॥) సీ॥ నావుడు రాజయోగీంద్రనామసంబీవృత్రు
వివగంబుని చేత విన్న మొదలు। కడు నద్భుతంబుఁ గళవళంబం దెడుగోరి రజస్తమోగుణములగము। వర్తించు నీపాదవర్తను
కేరితి మాధవపదభక్తి మదివసించె। సత్త్వస్వభావులై సమబుద్ధులై తపోనియమప్రయత్నులై నిష్ఠచేత। నిర్మలాత్ములై నట్టి
ధర్మపరులు। కమరులకుఁ బుణ్యమునులకు నంబుజాక్షు। భూరికైవల్యసంప్రాప్తిమూలమైన। భక్తిదీనికిఁ బోలె నేర్పాటుగా
దు॥) సీ॥ ఉర్వరగల రేణువులకన్న దట్టమై కడు నెవ్వజీవసంఘములు గలవు। ఆజీవములలోన నరయధర్మాయతమతి వసించి
నవారు మనుజజాతి। యా మనుష్యులలోన కామంబు లెడబాసి మోక్షార్థులగువారు మొదల నరిది। మోక్షమార్గంబాత్మ
మూలంబుగానుండు వారిలో ముక్తులు లేరు తరుచు। ముక్తులయినట్టి వారిలో యుక్తిదలప। జాలదుర్లభుఁ డమితప్రశాంతిప
రుఁడు। పరమసుజ్ఞాననిరతుండు భద్రగుణుఁడు। రమణ శ్రీవాసుదేవపరాయణుండు॥) గీ॥ సకలలోకోపకారి దుస్సంగతుం
డు। వృత్రుఁ డే క్రియ సుజ్ఞాననిరతుఁ డయ్యె। సమరమునఁ బౌరుషంబు చేనమరవిభుని। నెట్లు మెప్పించె దీని నాకెఱుఁగఁ జెపుమ॥

చిత్రకేతూపాఖ్యానకథాప్రారంభము.

వ॥ అని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున డిగెనని సూతుండు శౌనకాదిమునులకుం జెప్పి మఱియు నిట్లనియె నట్లు గజపుర
వల్లభుండు సంప్రశ్నంబు సేసిన బాదరాయణి హరిస్మరణశ్రద్ధాపరుండై యిట్లని యెందొల్లి కృష్ణద్వైపాయన నారదదేవల
మహర్షులు నాకెఱింగించిన యితిహాసంబు గలదు దాని నెఱింగించెద సావధానుండవై యాకర్ణింపుమని యిట్లనియె) చ॥ అమిత
విభూతిజాలన మరాధిపుబోలుచు శూరసేనదేశములకు భర్తయై ప్రజలు సంతసమందఁగ సార్వభౌముఁడై। కుమఁదమ

ల్లకాలమునఁ గామసుహంబుగఁ జిత్రకేతు నామమునఁ బ్రసిద్ధికెక్కి గుణమండనుఁ డంచితకీర్తికాముఁడై. ॥ సీ॥ మానిత తారుణ్యమదనతురంగులు కందర్పు జయమై కళాస్థలంబులు! సుదనసమ్మోహనసంతతాధిదేవతల్ పంచశిలీముఖుఁ బంచశరత్తే! లస సింహస్త్రుఁ డఖిలంబునణఁగించు బొమ్మలు నాత్మసంభవుని కట్టాయితములు! పుండ్రేక్షుకోదండ భూరితేజంబులు శంబరవిద్వేషి సాయకములు! నాఁగఁ బొలుపారు నొక్కకోటి కళితముఖులు! కనకుఁబ్బున్నలు గాఁగ నత్యంతవిభుల! కీర్తివైభవసన్మార్గవర్తి యగుచు! జగతిఁ బాలింపుచుండె నా జనవిభుండు ॥ గీ॥ కడిమి వేవేలు భార్యలు గలిగియుండఁ బరగ సంతతి యొక్కరునిఁ బడయలేక! చిత్తమునఁ జాలఁ బాయని చింత పుట్టెను! బడుఁజొచ్చెను వేసవివడువు నొంటె. ॥ ఉ॥ రూపము సత్త్వతాపము మరుత్పతి భోగము యౌవనంబు సందీపితచారువర్తనము దిగ్విజయంబును సత్యముం జగద్వ్యాపితకీర్తియున్ సతులు వైభవముఖ్యములెల్ల మాన్పగా నోపక సంశయ్యపతి నొందిన సంతతిలేని దుఃఖమున్ ॥ వ॥ ఇట్లు సంతతిలేక నతిదుఃఖమానసుండైన యా నరేంద్రుని మందిరంబునకు నాంగిరస మహాముని వచ్చి యతని చేత నతిథిసత్కారంబులు వడసి సుఖాసీనుండై రాజ్యంబు భవదధీనంబు కదా పృథివ్యప్తేజోవాయ్వాకాశమహదహంకారంబులని యెడి యేడింటిచేత రక్షింపఁబడిన జీవుండునుం బోలె నమాత్యజనపదదుర్గకోశసంచయదండమిత్రంబులనెడి సప్తప్రకృతులచేత రక్షితుండవయి ప్రకృతిపురుషులయందు భారంబు వెట్టి రాజ్యసుఖంబుల ననుభవింతువు కదా మరి యీ దారప్రజామాత్యభృత్యమంత్రిపౌరజానపదభూపాలురు నీకు వశవర్తులుగ దా సర్వంబునుం గలిగి సార్వభౌముండవై నీ వదనంబు విన్నదనంబు గలిగి యున్నయది గతం బేమి యనిన నా మునిప్రవరునకు నతండిట్లనియె మీ తపోబలంబున మీకు నెఱుంగరానియది యెయ్యది గల దేయని తలవంచి యూరకున్న నతని యభిప్రాయం బెఱింగి యా భగవంతుండయిన యాంగిరసుండు దయాళుండయి పుత్త్రకామేష్టి వేల్చి యజ్ఞశేషము నతని యగ్రమహిషియైన కృతద్యుతి కిచ్చి నీకుం బుత్త్రుండు గలిగెడి వాని వలన సుఖదుఃఖంబుల ననుభవింపంగలవని చెప్పి యమ్మహాత్ముండు సనియె నా కృతద్యుతియను దేవి గర్భంబు ధరియించి నవమాసంబులు నిండినంత కుమారుం గనియె నా కాలంబున రాజును సమస్తభృత్యామాత్యజనంబులు పరమానందంబు నొందిరి యప్పుడు చిత్రకేతుండు కృతస్నానుండయి సకలభూషణభూషితుండయి సుతునకు జాతకర్మంబు నిర్వర్తించి బ్రాహ్మణులకు నపరిమిత హిరణ్యరజతదానంబులును వస్త్రాభరణంబులును గ్రామంబులును గజంబులును వాహనంబులును ధేనువుల నార్వేసిన్యర్బుదంబుల ద్రవ్యంబును దానంబు సేసి ప్రాణిసముదయంబునకుం బర్జన్యుండునుం బోలె దక్కిన వారల కభీష్టకామంబులు వర్షించి పరమానందహృదయుండయి యుండె కుమారుండును మాతృపితృబంధుజనంబులకు సంతోషంబు సేయుచు దినదినప్రవర్ధమానుండై పెరుగుచుండె నంతం బుత్త్రమోహంబునం గృతద్యుతియందు బద్ధానురాగుండై మహీశ్వరుండు వర్తింపుచుండ దక్కిన భార్యలు సంతానసంతోషవికలలై యా మోహంబునకుం గారణంబు పుత్త్రుండ యని యీర్ష్యం జేసి దారుణచిత్తలై కుమారునకు విషంబిడిన సుఖనిద్రితుండునుం బోలె బాలుండు మృతిఁ బొందె నప్పుడు వేకువ యగుడు దాది బోధింపం జని యా కుమారుని వికృతాకారంబుఁ జూచి విస్మయశోకభయార్తయై పుడమిం బడి యాక్రందించె నప్పుడు ॥ తరల॥ పుడమి నిట్టకణిల్లు వ్రాలంబడి సొక్కుచుం గడు దీనయై! యడఁకు వేమియు లేని వాక్కుల నా పురంచు విలాపముం! దెడగుతోపభృశాతురోన్నతి నేడ్చినం గని భీతితోఁ! గడుపు బిట్టిలియంగ భూపతికాంత గ్రక్కున నేగుచున్ ॥ గీ॥ బాలు శోకాతురుం గుపరిణామశీలుండు! వంశకర్తత వసివదముఁ వలనఁ! బుట్టి మిన్నక ట్లు హాలిసి యున్నట్టి యా! కొడుకుఁ జూచి తల్లి యడలఁజొచ్చె. ॥ ఉ॥ కుంకుమరాగరమ్యకుచకుంభములం గడుకజ్జలంబుతోఁ! బంకిలమైన బాష్పములఁ బాల్పడ మజ్జనమాచరింపుచున్! కంకణపాణిపల్లవయుగంబున వక్షము నొంది కొంచు నా! పంకరుహాక్షి యేడ్చెఁ బరిభావితపంచమసుస్వరంబునన్ ॥ క॥ ఆయార్తరవమునకు భూనాయకుఁ డుభయంబు నొందిన యమ్ముడిగి సుతుఁ జూయఁగ వేగంబునఁ జని! పాయని మోహంబు తోడ బాలుని మీఁదన్ ॥ స్రగ్విణి॥ వ్రాలి యో పుత్త్ర నీ వార్తదంభోళినై! కూలగా ప్రేయసి కోర్తద్గిన నేట్టికి! జాలి నొందించె నా జాడ యుం కెట్టిదో! యూలు మీ తల్లి కిందుఃఖ మెట్లాఱునో ॥ వ॥ అని తలఁగొట్టుకొనుచుఁ గొని పలవించు భృత్యామాత్యబంధుజనంబులం గూడి యడలుచున్న యా రాజు దుఃఖం బెఱింగి యాంగిరసుండు నారదముని తోడం గూడి చనుదెంచి మృతుండైన పుత్త్రుని పదతలంబున మృతుండునుం బోలి పడియున్న యా రాజునుం గనుంగొని యిట్లనియె. ॥ సీ॥ నీకు నీఁ డెవ్వఁడు నీ వెవ్వనికి శోకసంతాపమందెదు సార్వభౌమ! పుత్త్రమిత్త్రాదులు పూర్వజన్మంబున నెవ్వని వారలో నెఱుంగఁగలరె! మొదల నదీవేగమున నాడకాడకు సికతంబు గూడుచుఁ జెదరుచుండు! నారీతిఁ బ్రాణులకతి కాలగతిచేతఁ బుట్టుట

చ్చటఁ బాసఁగుచుండు। గాన భూతములకుఁ గలుగు భూతంబులు। గూఢతత్త్వ దవిష్ణుమాయ జేసి। దీనికడ బ నేల ధృతి మూలగా నే
ల। బుద్ధిఁ దలపవల దెభూత సృష్టి॥) వ॥ మరియు నీవు నేము నుతికి - నవ్వారలును ప్రవర్తమాన కాలంబు గలిగి జన్మంబు హొంది మృ
త్యువు వలన విరామంబు నొందంగలవారై యిపుడ లేక పోవుదము చావు పుట్టువులు గని ధ్రువంబు గేము ఈశ్వరుండు దన మా
య చేత భూత జాలంబుల వలనం భూతంబులం బుట్టించు వాని నా భూతంబుల చేత నేం క్షీంచు వాని నా భూతంబుల చేతన పహ
రించు స్వతంత్రంబు లేనితన సృష్టి చేత బాలుండు నుంబో లెన పేక్షు లేక యుండు దేహియై నపిత్రు దేహంబు చేత దేహియైన
పుత్ర దేహంబు మాతృ దేహంబు వలనం గలుగు చుండు నా ప్రకారంబున బీజంబు వలన బీజంబులు పుట్టుచునుండు దేహికి నివిశా
శ్వతంబై జరుగుచునుండు బూర్వ కాలంబున సామాన్య విశేషంబులు సన్మాత్రంబైన వస్తువుం దేవిధంబునం గల్పింపంబడియె
నా ప్రకారంబున దేహంబునకు జీవునకు నన్యోన్య విభాగంబు పూర్వ కాలంబున నజ్ఞాన కల్పితంబయ్యె జన్మ ఫలంబులను జూచు
చున్న వారికి దహన క్రియల నగ్ని పెక్కు రూపంబులం గానంబడు భంగి నొక్కండై న జీవుండు పెక్కు భంగుల వెలుంగుచుండు గావి
యన్నియు నాత్మజ్ఞానంబు చాలక దేహి దేహ సంయోగంబు స్వప్నంబునందు భయావహంబైన ప్రయోజనంబు గడచుచుండి
మేలు కాంచియా స్వప్నార్థంబైన ప్రయోజనంబు తనది గాదని యెఱుంగు భంగి జీవుండే తాన నిజ్ఞాన గోచరుండయి తా నా
డెఱుంగుం గావునన్నియును మనోమాత్రంబని తెలిసి మోహ హతమంబు వాసి భగవంతుండయిన వాసుదేవుని యందుఁ
జిత్తంబు వెట్టి నిర్మలాత్మకుండవగుమని బోధించి నం జిత్రకేతుండు రేది వారలకిట్లనియె॥) సీ॥ యతి వేషములు పూని య
తిగూఢగతి నిందు నే తెంచినట్టి మీ రెవ్వరయ్య। కడగి నన్ను బోలిన గ్రామ్య బుద్ధుల నెల్ల బోధింప వచ్చిన పుణ్యమతులొ। సనక స
నకుమార నారద ఋభులాదులొ దేవల సితులైన ధీరమణులొ। వ్యాస వసిష్ఠ దుర్వాస మార్కండేయ గౌతమ శుక రామ కపి
ల మునులొ। యాజ్ఞవల్క్య యుదరణి యు నారుణియును। చ్యవన రోమశ యాసురి చత్వ దేవ। దత్త మైత్రేయ వర భరద్వా
జ బోధ్య। పంచశిఖులొ పరాశర ప్రభృతి మునులొ॥) క॥ వీరలలో నెవ్వరు సుర। చారణ గంధర్వ సిద్ధ సంఘంబులలో। వారలొ
యీ సుజ్ఞానము। కారణమయి యెవ్వరెందు గలుగు తలంపన్॥) క॥ పాంసు గ్రామ్య పశుత్వముఁ। బొంది మహాశోకతమము
గ్రుంగిన నాకున్। ముద్ధర దివ్య జ్ఞానముఁ। జెందించిన వారో మిమ్ము జెప్పుడు తెలియన్॥) వ॥ అనిన నాంగిరసుండిట్లనియె బు
త్రకాంక్షివైన నీకుం బుత్రుం బ్రసాదించిన యాంగిరసుండ నితండు బ్రహ్మపుత్రుండయిన నారద భగవంతుండు ముస్తరంబయి
న పుత్రశోకంబున మగ్నుండవైన నిను ననుగ్రహించి పరమ జ్ఞానం బుపదేశింప వచ్చితిమి మిమ్ము సుఖంబెఱింగి పుత్రు నిచ్చితిమేని
పుత్రవంతులయిన వారి తాపంబు నీ చేత ననుభవింపంబడె నీ ప్రకారంబున లోకంబున సుతులును గృహంబులును సంపదలును శ
బ్దాదులయిన విషయంబులును రాజ్య వైభవంబును చంచలంబులు మరియు రాజ్యంబును భూమియును బలంబును ధనంబును
భృత్యామాత్య సుహృజ్జనంబులును మొదలయిన విశోక మోహ భయ పీడలం జేయుచుండుం గాని సుఖంబులని నేరవు గంధ
ర్వ నగరంబునుం బోలె స్వప్న లబ్ధ మనోరథంబునుం బోలె నర్థంబుఁ బాసి కానంబడుచు ను మోభవంబులయిన యర్థంబులం
గూడి స్వార్థంబులయి కానంబడ నేరవు కర్మంబుల చేత ధ్యానంబులు సేయుచుండు మనంబులు నానా కర్మంబులగుచునుండు నీ
దేహి దేహంబు ద్రవ్య జ్ఞాన క్రియాత్మకంబయి దేహికి వివిధ క్లేశ సంతాపంబులం జేయుచుండుం గావున నిర్మలంబయిన మనం
బు చేత నాత్మగతి వెదకి ధ్రువంబయిన పదవి నొందుమని యె నప్పుడు నారదుండిట్లని యెనుపనిషద్గోప్యంబగు నే నిచ్చు మంత్రం
బెవ్వఁడేని సప్తరాత్రంబులు పఠియించు నతండు సంకర్షణుండైన భగవంతుని జూచు నెవ్వని పాదమూలంబు సర్వాశ్ర
యంబై యుండు నట్టి శ్రీమన్నారాయణుని పాదంబులు సేవించి యీ మోహంబు వదలి యతి శీఘ్రంబున నుత్తమ పదంబు సా
గుమిప్పుడి కుమారునకు నీకుం బ్రయోజనంబు గల దేని చూడుమని నారదుండా పుత్రుని కళేబరంబుఁ జూచి యో జీవుండ నీ
కుం శుభంబయ్యెడు నీవు ప్రవేశించి మిత్రులగు నీ తల్లిదండ్రులు బంధుజనులం జూచి వీరల దుఃఖంబులార్చి యీ కళేబరంబునందుఁ బ్ర
వేశించి ఆయుశ్శేషంబు ననుభవించి పిత్రార్జితం బయిన రాజ్యాసనంబునఁ గూర్చుండుమనిన నచ్చాలుం డిట్లనియె॥) గీ॥ కర్మవశ
మున నొందు సుఖంబు లేక। దేవ తిర్యఙ్మనుష్య యోనులఁ దిరుగు నాకు। వెలయ నే జన్మమున నాకు వీరు దల్లి। దండ్రులయి నారొ
చెప్పవే తాపసార్య॥) గీ॥ బాంధవ జ్ఞాతి సుతులును బగతులాత్మ। వరులు దాసీన మధ్యస్థ పక్షములును। సరవిఁ గనుచుండు కొంకొ
క జన్మమునను। నెరయఁ బ్రాణికి నొక వావి నిజముగలదె॥) గీ॥ రత్నములు హేమములనను గాగలీల। నమ్మకంబుల నీవల నా
వలయిన భంగి నరులందు జీవుండు ప్రాప్తుఁడగుచు। నెల మీఁదిఁ దిరుగుచునుండు దానెందుఁ జెడఁడు॥) సీ॥ ఒక్కఁడై నిత్యుఁ

డై యొకఁడు గడలేక పొరిది జన్మాదుల శూన్యుఁడగుచు। సర్వంబునందుండి సర్వంబు దనయందు నుండఁగ నాశ్ర
యుండవగు। సూక్ష్మమై స్థూలమై సూక్ష్మాధికములకు సామ్యమై స్వప్రకాశమున వెలిఁగి। యఖిలంబుఁ జూచుచు న
ఖిలప్రభావుఁడై యఖిలంబు దనయందు డఁచికొనుచు। నాత్మమాయాగుణంబుల నాత్మమయము। గాఁగ విశ్వంబు దన సృష్టి
ఘనతఁ జెందఁ। జేయుచుండును సర్వసంజీవనుండు। రమణ విశ్వాత్ముఁడయిన నారాయణుండు॥) క॥ పతులెవ్వరు సతులెవ్వరు।

చిత్రకేతుండు దపంబాచరించి భగవత్ప్రసాదంబు నొందుట.

సుతులెవ్వరు మిత్ర శత్రు సుజన ప్రియ సంగతులెవ్వరు సర్వాత్మకుఁ। గతుఁడై గుణసాక్షియైన ఘనుఁడొక్కనికిన్॥) వ॥ మఱి
యును సుఖదుఃఖంబులం బొందక సర్వోదాసీనుండై పరమాత్మయై యుండు నప్పరమేశ్వర రూపుండనైన నాకును మీకు నెక్క
డి సంబంధంబు నీకు దుఃఖంబునకుం బని లేదని పలికి యా జీవుండు వోయిన, జిత్రకేతుండును బంధువులును నతివిస్మితచిత్తులై
శోకంబులు విడిచి మోహంబులం బాసి యమునానదియందు నక్కుమారునకు నుత్తరకర్మంబులు నిర్వర్తించి చిత్రకేతుండు
గాఢపంకంబునం బడిన యేనుఁగునుం బోలె గృహాంధకూపంబు వెడలి కాళిందీనదికిం బోయి యుపవాసపూర్వకంబుగఁ గృత
స్నానుండై మౌనంబుతోడ నారదమునకు నమస్కరించిన నతండు ప్రసన్నుండై భగవన్మంత్రంబు విధిపూర్వకంబుగా నతనికిను
పదేశించి యాంగిరసుతోడం గూడి బ్రహ్మలోకంబునకుం జనియె। జిత్రకేతుండును నారదోపదేశమార్గంబున నిరాహారుం
డై సమాధినియతుండై నారాయణరూపంబయిన విద్య నాకాంక్షించి సప్తరాత్రాంతంబున నప్రతిహతంబయిన విద్యాధరాధి
పత్యంబును భాస్వద్రత్నదివ్యవిమానంబును నారాయణానుగ్రహంబునం బొందె నిట్లు యోగమనంబునం జరియింపుచుండఁ గొ
న్ని దినంబులకు నొక్కచోట॥) సీ॥ తారహారతపటీరధవళ దేహము వాని రమణీయ నీలాంబరంబు వాని। మణికిరీటస్ఫురన్మస్త
కంబుల వానిఁ గంకణ కేయూర కరము వానిఁ। గప్పురమయిద ప్రకటిమాత్రముల వానిఁ దరళ యజ్ఞోపవీతముల వాని। నళిన
ప్రసన్నవక్త్రాంబుజంబుల వానిఁ దరుణ వివృత్త నేత్రముల వాని। సిద్ధమండలంబు సేవింపఁ బుణ్యప్ర। సిద్ధి వెలసినట్టి యుద్ధచరి
తుఁ। బద్మలోచనునకుఁ బాదపీఠంబయిన। ఘనుని బన్నగేంద్రుఁ గాంచె నతఁడు॥) గీ॥ కన్నమాత్రన యతఁడు కల్మషంబులఁ బాసి।
విమలదివ్యుఁడగు మహితభక్తి నిట్లు రోమములను బట్టు గానంద। బాష్ప నేత్రుఁడగుచుఁ బ్రణుతిఁ జేసె॥) క॥ సంతోషాశ్రు
ల చేత నతం డెంతయు బాష్పముఁ జేయుచుఁ దా ప్రమోదం। బెంతయు నరికట్టిన నొక। కొంతయు బలుకంగ లేక కొండొకవడికిన్॥)
వ॥ మది నొకయింతమాత్రము సమంబుగఁ జేయుచు బాహ్యవర్తనం గదిసిన యింద్రియంబులను కంతకుఁ దెచ్చి నంబువా
క్యసంగమమునఁ దోచితత్వమునఁ గూర్చుచు శాశ్వత విగ్రహంబు నా। సద్వయుఁ బ్రశాంతలోక గురు సన్నుతిఁ జేయఁ దొడం
గెనిట్లు॥) క॥ జితుఁడవై భక్తుల చే। విజితుఁడవై నాడ వెపుడు వేడుక వారున్। విజితులనీ చేఁ గోర్కుల। భజియింపని వా
రలిచ్చఁ బడయుదు రెహరీ॥) ఉ॥ నీ విభవంబులీ జగము నిండుట యుండుట నాశమొందుటల్। నీ విమలాంశజాలములు నెమ్మి బ
గంబు సృజించు వారలో। దేవ భవన్మహాంబుధుల తీరముఁ గానక నీశ బుద్ధితో। వాదిరఁ జచ్చ సేయుదురు వారికి వారలు దొడ్డ
వారలై॥) క॥ పరమాణువు మొదలుగఁ గొని। పరమమహత్వము దిగాఁగ మధ్యపరిక్షి ర్తన చే। స్థిరుఁడవు ద్రిగుణహరుండవు। సమసత్వా
ద్యంతమధ్య సర్వసుగతివై॥) గీ॥ ఉర్వి మొదలగు నేడు నొండొంటికంటె। దశగుణాధికమయ్యుండు దానండ। నాశ మొందె
డు నాయనీశ కోటులెన్న। నందు నణుమాననమగు ననంతాఖ్యుఁడతఁడు॥) వ॥ మఱియును గామనొకచోట విషయతృష్ణాపశులై
నరపశువులు పరతత్త్వంబవైన నిన్ను మాని యైశ్వర్యకాములై తక్కిన దేవతలం భజియించు మనుజులు వారిచ్చు సంపదలు రాజకు
లంబునుంబోలె వారలం గూడి నాశంబునం బొందుచుండు విషయకాములై నిన్ను సేవింపలేని వారు వేఁచిన విత్తనంబునుంబో
లె దేహాంతరోత్పత్తి నొందకుండ దురు నిర్గుణుండవై జ్ఞానవిజ్ఞానరూపంబు నొందియున్న నిన్ను గుణసమేతునిగా జ్ఞానులు భా
వించుచుండురు నీ భజనంబే రూపున నైన మోక్షంబు ప్రసాదించు జితమతి వైన నీవు భాగవత ధర్మంబే ప్రకారంబున నిర్ణయించితి వా
ప్రకారంబున సర్వోత్కృష్టుండవైన నిన్ను సనత్కుమారాదులు మోక్షంబుకొఱకు సేవింపుచున్నారు ఈ భాగవతధర్మంబునందు
జ్ఞానహీనుండొక్కండును లేఁడు అన్య కామ్య ధర్మంబులందు విషమబుద్ధిచేత నేను నీవు నాకు నీకు నని వదింపుచున్న వాఁడు ధర్మ
విరతుండై తిఱుగుచుండు స్థావరజంగమప్రాణిసమూహంబునందు సముండైన భాగవతధర్మంబు వర్తింపుచున్న మనుజునికి భ
వద్దర్శనంబువలనఁ బాపంబు తొలఁగుటయేమి చిత్రంబు ఇప్పుడు భవత్పాదావలోకనంబున నిరస్తాశుండనైతి మూఢుండనైన
నాకుఁ బూర్వకాలంబున నారదుండనుగ్రహించి భగవద్ధర్మంబు దయఁజేసెనది నేఁడు నాకు వరదుండవైన నీ కతంబున దృష్టంబయ్యె

ద్యోతంబులచేత సూర్యుండు గోచరుండు గానిమాడ్కి-జగదాత్మకుండ వైన నీవు హస్తంబు నానుజులచేత నాచరింపఁబడిన ప్ర
సిద్ధుండ వైనది గాము ఉత్పత్తిస్థితిలయ కారుండ వై భగవంతుండ వై నీకు నమస్కరించెద నని వెండియు ॥ గీ॥ అరయ బ్రహ్మాదు లె
వ్వని ననయంబు భక్తియుక్తుల మనమున బ్రస్తుతింతు। రవని నెవ్వాని తలమీఁద నావగింజ। పోలు నా వేయుశిరముల భోగిఁ గొ
ల్తు ॥)క॥ ఈ విధమున వినుతింపఁగ। నా విద్యాధరులభర్తకు నెదురను నంతం। దేవికులబుద్ధి నీకగ। భావంబున దసమె ప్రీతిం బ్రి
యమారఁగ ॥)గీ॥ అరయ నారదమునిందు నాంగిరసుండును। తత్వ మొసగిన రుద్రాదికతన। నన్నుఁ జూడఁ గనెనా భక్తిం దగిలి గెలి। నా
పథంబు నీకు నబ్బె గలిగె ॥)సీ॥ స్థూలమై నా రూపంబు భూతజాలంబులు భూతపావనుఁడ పొందఁ బడఁగ। బ్రహ్మంబు నరియు శ
బ్దబ్రహ్మమును శాశ్వతంబయిన తనువులు దగిలె నాకు। సకలలోకంబులును నగతఁ బై యుండు లోకంబు నాయందుఁ జోకఁ
జెందు। నుభయంబు నాయందు నభిగతంబయ్యుండు నదిలీనమయ్యెనయ్యుభయము మందు। వెలయు నిద్రించువాఁ డాత్మ విశ్వ
మెల్లఁ జూచి మేల్కాంచి తా నొక్క చోటువాని। గాని వేకించు మాడ్కి నీ జీవ పేశ। మాయ డిగ నాడి పరమధర్మంబు దెలియు ॥)
గీ॥ నిద్రబోవు వేళ నిరతుఁడై దేహిందా। నెట్టి గుణము చేత నింద్రియముల। గడచి నట్టి సుఖముఁ నున్నట్టి బ్రహ్మంబు। కిడిమి మెలఁ
యనన్నుఁ గా నెఱుంగు ॥)గీ॥ స్వప్నమందు నెట్లు సంచారి మొనరించు। మేలు గాంచి దృష్ట మెల్ల నెఱుఁగు। నుభయ మెఱుగునట్టి
యుత్తమజ్ఞానంబు। తత్వమట్టిదైన తలపు నేను ॥)సీ॥ అరయంగ నెవ్వనికి లవిగానట్టియీ సలలిత మానుష జాతిఁ బుట్టి। యాత్మ
తత్వజ్ఞానహీనుఁడై నవానికిఁ గలుగు నేయంచు సుఖంబు లేక యెంత। వెలయఁ బ్రవృత్తి నివృత్తి మార్గంబుల సుఖమును నసుఖంబు సొర
ది తెలిసి। పనిచేసి సంకల్ప ఫలమూలముని దారుకడ సుఖ దుఃఖ మోక్షములకొ అన్న పెంపలి క్రియామతంబు వర్తింతురు। దాన
మోక్షమేలఁ దక్కఁ యుండు। నఖిలదుఃఖ హేతువై నయీకర్మంబు। నెఱిఁగి నన్నుఁ దలఁపఁ దిచ్ఛలోన ॥ వ॥ మఱియు విజ్ఞానాభి
మానులయిన మనుష్యులకును సూక్ష్మంబయిన యాత్మగతిని స్థానత్రయ లక్షణంబును చతుర్థాంశంబు నెఱిఁగి యైహికా
ముష్మిక విషయంబులచేతను వివేకబలంబుచేతను నియుక్తుండయి నజ్ఞానవిజ్ఞానసంతృప్తుండయి నపుడు నాకు భక్త
డగు నీవిధంబులు గలవారలు యోగనైపుణబుద్ధిగలవారలునై స్వార్థంబైన యాత్మచేతం బరమాత్మనుఁ దెలియుచుందురు
నీవును క్రమంబున మద్భక్తిశ్రద్ధాపరుండవై విజ్ఞానసంపన్నంబయిన వాక్కుల చేత నన్ను స్తోత్రంబుఁ జేసి ముక్తుండ వైతి వని
యాదేశ భగవంతుండు విద్యాధరపతియైన చిత్రకేతుంబలికి యతనికదృశ్యుండై పోయె నేదిక్కున సర్వాత్ముకుండయిన య
నంతుండంతర్థానంబు నొందె నాదిక్కునకు విద్యాధరాధిభర్త నమస్కరించి గగనచరుండై చని లక్షలసంఖ్యలయిన దివ్యవర్షంబు
లవ్యాహతబలేంద్రియుండై పరమయోగీంద్రపుసుషులు మదివ్య మునీంద్ర సిద్ధ చారణ గంధర్వులును వినుతిసేయం గుల
ద్రోణాది శైలంబుల నురమ్య ప్రదేశంబుల ను సంకల్ప సిద్ధప్రదేశంబులను వినోదింపుచు శ్రీనారాయణదత్తంబగు దివ్యవి
మానంబునందుఁ జరియింపుచునుండె ॥)శా॥ ఆసించున్ హరిదివ్య నాటకగుణవ్యాసారనృత్యంబులం। బాడించుం జలజాత
నేత్రు విగుదప్రఖ్యాతగీతంబులం। గూడించున్ సతతంబు జిహ్వలఁ ముకుందగోవింద నామావళుల్। గ్రీడం గిన్నరయక్ష కా
మినులచేఁ గృష్ణార్పితస్వాంతుఁడై ॥) సీ॥ వాసించు నాత్మ బోధై నవజ్ఞానంబు నాశించు భాగవతార్చనంబు। భూషించు నా
శ్రోత్రముగంబుండరీకాక్షుని భాషించు హరికథా ప్రౌఢిమెఱసి। ఘోషించు హరినామగుణనికాయంబులు బోషించు పరతత్త్వ
బోధమెఱసి। సేవించు శ్రీకృష్ణ సేవకనికరంబు సుఖమునఁ జేయు నీ సురకబంధులు। పాడుఁ బాడించు వైకుంఠభర్తనటన। రూప

శ్రీ విద్యాధరాధిపతియగు చిత్రకేతుండీశ్వరకథా కారణంబువలన శాపంబు నొందుట.

భర్తనగుణనామదీపికోరు। గీతజాత ప్రబంధసంగీతవిధుల। గేశవ ప్రీతిగాఁ జిత్రకేతుఁ డెపుడు ॥)సు॥ హరికీర్తింపుచు నల్ల నెల్ల
మదిలోన ద్విజాతుల సేవింపుచుం। బరమానందము నొందుచున్ జగములన్ బ్రఖ్యాతి వర్తింపుచున్। సురరాజాత్మజ సన్మునీంద్ర
యక్షగణముల్ సొంపార విద్యాధరా। ప్సరసల్ గొల్వఁగఁ బాడఁగా సితకరిప్రాంతంబున న్నేగుచున్ ॥)శా॥ ఆవిద్యాధరభర్త
శృంగారహారనీహారాద్రి హాసమున్। శ్రీవిభ్రాజితమున్ నిరస్తగిరిజా సేవాగతాయాసమున్। దేవానీకవికాసమున్
శుభమహాదేవాంఘ్రిసంవాసమున్। భూవిఖ్యాతవిలాసము న్నద్రిభవనీభూతంబు కైలాసమున్ ॥)క॥ అగజాతభూధరంబు
వతీశేజభవామరాదినికరము గొల్వన్। పేరోలగమున నుండి। గొనియుతుఁడైన హరుని గనియె నరేంద్రా ॥)సీ॥ తననిజరూ
పంబంతఁ దెలియక వాదంబు సేసెటి వేదరవము। కరుణావలోకనా కాంక్షితులయియున్న బ్రహ్మాదిసనకసద్ప్రముఖతరవ
ము। సారశివానందవల్లాపములమెప్పు ప్రమథగణాళియార్భటరవంబు। డమరువృందంగాదివమ్ము ధ్వనితోడఁ బటుభృంగి

భాట్యాని స్సారరవమ్ము మానుగాఁ జామరలువీవుమాత్ర కాది। కామినీజనమహితకంకణరవంబు। మెండుగఁ జెలఁగంగఁ గన్నుల
పండువయ్యె। కొండ రాచూలి పెనిమిటినిం దుకొల్వు॥) వ॥ ఇట్లు బ్రహ్మాదిసురనికర సేవితుండై యూరుపీఠంబుననున్న భవా
నిఁ గౌగిటం జేర్చికొని యొడ్డోలగంబుననున్న పరమేశ్వరుఁ జూచి చిత్రకేతుండు పకపకనగి యద్దేవి వినుచుండ నిట్లనియె॥) సీ॥
కొమరొప్పగా లోకగురుఁడనుగడలేని ధర్మస్వరూపంబు దానయగుచు। జడలు ధరించి యుసరి లేని తపము సంబోధవై నయా
యోగిపుంగవులును। బ్రహ్మవాదులు గొల్వ భాసిల్లు కొల్వులో మిథునరూపంబున మెలఁత తోడఁ। బ్రాకృతుండునుబోలె బ
ద్ధానురాగుండై లాలితుండయ్యె నిర్లజ్జతోడ। సకలప్రాకృతపురుషుఁ డయినఁ దానేకాంత। మందుసతులతోడ నలరుఁగాని।
యిట్లు ధర్మసభల నింతులతోఁ గూడ। పరిఢవింపవలదు భ్రాంతి నొంది॥) క॥ అనవినిసర్వేశ్వరుఁడా। తని నేమియు ననక నవ్వెఁ ద
త్సభ వారుం। గనుగొని యూరకయుండిరి। మనుజేశ్వర యీశుధైర్యమహిమ మెట్టిదయో॥) వ॥ ఇట్లు తనపూర్వకర్మవిశేషం
బునని ద్రియజయుండన నీపుట్టిన యహంకారంబున జగద్గురువుం బెక్కు ప్రల్లదంబులాడుచున్న చిత్రకేతుం జూచి భవాని
యిట్లనియె॥) క॥ ముముఁ బోటిలజ్జలుడిగిన। కుమతులకుం గర్తయగుచు గోపింపంగా। నమితాజ్ఞానిపుణుండగు। శమనుండా నే
డుపీఁడు జగముల కెల్లన్॥) క॥ భృగునారదకపిలాదులు। నిగమాంతజ్ఞులును యోగనిర్ణయనిపుణుల్। ద్రిగుణాతీతు మహేశ్వ
రు। నగరెన్నఁడు వారు ధర్మనయ మెఱుఁగరొకో॥) సీ॥ ఎవ్వని పదపద్మ మింద్రాది విబుధుల చూడాగ్రవర్తుల నీడ మాచు। నెవ్వని
తత్త్వంబు నెనయంగ బ్రహ్మాదియోగిమానసపద్మ నోలలాడు। నెవ్వనిరూపంబు నేర్పాటుగానక వేదంబులంవదద వాదమడఁ
చు। నెవ్వని కారుణ్యమీలోకముల నెల్లఁ దనిపియంతయు ధన్యతములఁ జేయు। నట్టి సర్వేశు పాపసంహారు ధీరు। శాశ్వతైశ్వ
ర్యవాస్తు సంసారునీశు। నెగ్గుఁబల్కిన పాపాత్ముఁ డెల్లభంగి। దండనార్హుండు గాకెట్లు తలఁగఁగలఁడు॥) గీ॥ నిఖిలలోకాశ్ర
యంబు సన్నిహితసుఖము। సకలభద్రైకసేవ్యంబు సాధుసేవ్య। మయిన కంజాక్షుపాదపద్మార్చనంబు। ననుసరింపంగ ఖ
లుఁడు వీఁ డగ్గుఁడగునె॥) వ॥ కావున నోరి దురాత్మ! కయీపాపంబున నతిపాపస్వరూపంబయిన రాక్షసయోనిం బుట్టుమని శపి
యించి యింతనుండియు మహాత్ములకు నవజ్ఞత సేయకుండుము అని పల్కినఁ జిత్రకేతుండు విమానంబు డిగ్గివచ్చి యద్దేవికిం దండ
ప్రణామంబులాచరించి కరకమలంబులు మోడ్చి యిట్లనియె యో జగన్మాత! భగవచ్ఛాప వాక్యంబు నట్లకైకొంటి। ప్రాచీన
కర్మంబుల ప్రాప్తంబైన సంసారచక్రంబు చేత నజ్ఞానమోహితులై తిరుగుచున్న జంతువులకు సుఖదుఃఖంబులు నైజంబు
లై ప్రవర్తిల్లుచుండు నట్టి యాత్మ సుఖదుఃఖంబులకు నెవ్వరు కర్తలీగుణంబుల నిమిత్తమై శాపానుగ్రహంబులును స్వర్గనరకం
బులును సుఖదుఃఖంబులును సమంబులు భగవంతుం డొక్కండు తనమాయచేత జగంబులు సృజియింపుచుండు వారి వారికి బద్ధా
నురాగంబులు గలుగఁ జేయుచుండు దాను వానికి లోను గాక నిర్లిప్తుఁడై యుండు నీవిధంబున బుట్టుచున్న నరునకుం బత్నీబంధుశ
త్రుమిత్రోదాసీనంబులెక్కడివి వారి వారి కర్మవశంబున నంబరమేశ్వరుండు సర్వసముండై యుండు నప్పరమేశ్వరునకు సు
ఖదుఃఖంబుల చేత రాగంబు లేమ రాగానుబంధంబున రోషంబు లేద తనిమాయాగుణవిసర్గంబు జంతువులకు సుఖదుఃఖంబుల
నొబరఁథమోక్షంబులం గల్పించుచుండుఁ గావున నీకు నమస్కరింపుచున్న నన్ను ననుగ్రహింపుము శాపభయశంకితుండం గా
ను జగన్మాతవై ననిన్నుఁ బలికిన దోషంబునకు శంకింపుచున్న వాఁడ ననిదండప్రణామంబులాచరించి పార్వతీపరమేశ్వరు
లం బ్రసన్నులం జేసి తనవిమానంబెక్కిచని యొనప్పుడు పరమేశ్వరుండు బ్రహ్మాదిదేవర్షి దైత్యదానవప్రమథగణంబులు విను
చుండఁ బార్వతికి నిట్లనియె నీకునిప్పుడు దృష్టంబయ్యెఁ గదా నారాయణదాసదాసానుచరులనిస్పృహభావంబు హరితు
ల్యార్థదర్శనులయి నిస్పృహులైన భాగవతులకు స్వర్గాపవర్గనరక భేదభావంబులు లేవు ప్రాణులకు దేహసంయోగంబున
భగవల్లీలం జేసియుండి ద్వంద్వాదిసుఖదుఃఖంబులాత్మయందు నజ్ఞానంబున భేదంబు సేయంబడియె నిట్టి విపర్య
యంబు భగవంతుం డయిన వాసుదేవుని భక్తిగలవారిం జెందవు మరియును॥) ఉ॥ నేనుఁ గుమారనారదులు నీరజగర్భుఁడు దేవ
సంఘముల్। మౌనితయోగివర్యమునిమండలమిట్లగువారమందఱుం। దానవవిద్విషాంశజనితంబులమయ్యుఁ దదీయతత్త్వ
ముం। గానఁగ నేరమీశుఘనగర్వమునం దలపోసి చూచుచున్॥) క॥ అతనికిని ప్రియుఁడ ప్రియుఁ। డే తెఱఁగున లేఁడు నఖిలమెల్ల
ముదానై। భూతములకాత్మయగుటయు। భూతప్రియుఁ డొక్కఁడావిపురుషుఁ డుదన్వీ॥) గీ॥ అరయఁ జిత్రకేతుఁ డతిశాంతుఁ
డఖిలలోక। సముఁడు విష్ణుభక్తిసంగతుండు। నితని నేమిచెప్ప నీశుండ నగు నేను। నువిదయచ్యుతప్రియుండ సుమ్మీ॥) క॥ కావున భ
గవద్భక్తుల। భావమునకు విస్మయంబుపని లేదు మహా। ధీపి భవశాంతచిత్తులు। పావనపరతత్త్వనిపుణభవ్యులు వారల్॥) వ॥ అని

తవినియద్రినందనవిస్మయంబుమానిశాంతచిత్తయయ్యెనట్లు పరమభాగవతుండయిన చిత్రకేతుండద్దేవికిం బ్రతిశాపం బీయ్య సమర్థుండయ్యును మరలశపింపక నతిశాంతరూపంబున శాపంబు శిరంబున ధరియించె నిట్లు సాధులక్షణంబులు వారాయణ పరాయణులయిన వారలకుం గాక నొరులకుం గలుగనేర్చునే యిపుడు శాపహతుండయిన చిత్రకేతుండు త్వష్ట సేయు యజ్ఞంబున దక్షిణాగ్నియందు దానవయోనిం బుట్టి వృత్రాసురుండన విఖ్యాతుండయిన భగవద్జ్ఞాన పరిణతుండయ్యెం గావున॥ సీ॥ నరనాథ యీ వృత్రునకు రాక్షసాకృతిం గలిగిన యీ పూర్వకారణంబు। చిరపుణ్యుండైనట్టి చిత్రకేతుని మహానుభావంబు భక్తితోం బరగవిన్న। జనివివవారికి సకలమహాకర్మములట్టి శిఖలంబులగుచును జెదరిపోవు సకలవైభవములు సమకూరుం దనయంతతొల్లాదుకోర్కులతోడ గూడి। నిర్మలాత్ములగుచు నిత్యసత్యజ్ఞాన। నిరతులగుచు విగతదురితుల గుచు। బంధుమిత్రపుత్రపౌత్రాదులను గూడి। యనుభవింపుచుందు రధికఫలము॥ ……………………………………

సవితృవంశాది ప్రవచనకథాప్రారంభము.

సీ॥ వినవయ్య నరనాథ విశదంబుగా త్వష్టృవంశంబు సెప్పితి వాని వెనుక। సవితయుం బృశ్నియు సావిత్రి వ్యాహృతియను భార్యలందు నింపారు వేడ్క। నగ్నిహోత్రంబుల సరయంగం బశుసోమపంచయజ్ఞంబులం బరగం గనియె। భగుండు సిద్ధికయను భార్యకును మహిమానుభవుని విభువులనిం దా బడసె మువ్వురం। దనయను నొకతెం గాంచె దదనంతరము నవా। దరళనేత్ర సద్వ్రతైకధామ। పుణ్యశీల సుగుణ ప్రాపిత చారిత్ర। యఖిలలోకస్ఫ్రాజ్య యాశిషాఖ్య॥ వ॥ మరియు ధాతకుం గలకుహూ సినీవాలి రాకానుమతులనియెడు నలువురు భార్యలలో కుహూదేవి సాయమనుసుతునిం గాంచె సినీవాలి దర్శాఖ్యునిం బడసె రాక ప్రాతరాఖ్యునిం గాంచె అనుమతి పూర్ణిమాఖ్యునిం గనె విధాత క్రియయను భార్యయందు నగ్నిపురీష్యాదులం గనియె వరుణునకు చర్షణి యను భార్యయందుం బూర్వకాలంబున బ్రహ్మపుత్రుండై న భృగువు పునర్జన్మంబున జనియించిన వాల్మీకియును దయించి రిమిత్రావరుణులకు నూర్వశియందు రేతోద్భవుండైన నదియుం గుంభంబునం బ్రవేశింపం జేయ నందు నగస్త్యుండును వసిష్ఠుండు జనియించిరి ప్రత్యేకంబ మిత్రునకు రేవతియందు నుత్సర్గసంభవులైన యరిష్టయు పిప్పలుండు నను వారలు జనియించిరి శక్రునకు పౌలోమియందు జయంతఋషభ మీఢుషులన మువ్వురు పుట్టిరి వామనుండైన యురుక్రము దేవునకుం గీర్తియను భార్యయందు బృహచ్ఛ్లోకుండు పుట్టెనా బృహచ్ఛ్లోకునకు సౌభగాదులు పుట్టిరి మరియును మహానుభావుండైన కశ్యప ప్రజాపతికి నదితియందు శ్రీనారాయణుండవతరించిన ప్రకారంబు వెనుకవివరించెద నిపుడీనుతులయిన దైతేయులవంశంబు సెప్పెద నే దైతేయవంశమునందైనను ప్రహ్లాదబలులు పరమభాగవతులై దైత్యదానవులందు మెలసరి దితికి హిరణ్యకశిపు హిరణ్యాక్షులను ప్రసిద్ధినొందరి యందు హిరణ్యకశిపునకు జంభాసుర తనయయైన దత్సు ప్రహ్లాద అనుహ్లాద సంహ్లాద హ్లాదులను నలుగురు కొడుకులును సింహిక యను కన్యకయుం జన్మించిరి ఆ సింహికకు రాహువు జనియించె నా రాహువు శిరంబమృతపానంబు సేయ హరి దన చక్రంబునం ద్రుంచె సంహ్లాదునకు గతియను భార్యయందు పంచజనుండు పుట్టె హ్లాదునకు ధమనియను భార్యయందు వాతాపియిల్వలులు పుట్టిరి వారలనగస్త్యుండు భక్షించె ననుహ్లాదునకు సూర్మియను భార్యయందు బాష్కలమహిషులు గలిగిరి ప్రహ్లాదునకుం దేవియను భార్యయందు విరోచనుండు పుట్టె నతనికి బలి జన్మించె నా బలికి నశనయను భార్యయందు బాణుండు జ్యేష్ఠుండుగా నూర్గురు కొడుకులు పుట్టిరి ఆ బలి ప్రభావంబు వెనుక వివరించెద బాణాసురుండు పరమేశ్వరునారాధించి ప్రమథగణంబులకు ముఖ్యుండయ్యె మరియు నాదిలి సంతానంబువలన నేకోనపంచదశకంబులు దయించె వారలందఱు ననపత్యులై యింద్రుతోం గూడి దేవత్వంబు నొందిరనిన విని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రునకిట్లనియె॥ గీ॥ ఏమిగారణమున నింద్రునకీ సుతు। ల్చయములా పుట్టగుచు శాంతినొంది। రరయం దత్సమానులగుచు వర్తించిరి। దీని వినంగవలయుం దెలుపవయ్య॥ అనిన శుకుండిట్లనియె॥ సీ॥ నరనాథ విను తననందనులందఱు నసురేంద్రు చేహతులగుచు నుండు। ఏకశోకంబులం గ్రుంగి చుందము లోనమండుచు దితి చాల మరుగందొణంగె। భ్రాతృహంతకుండతిపాతకునింద్రుని జంప కనా కేలసొంపు గలుగు। పీని భస్మము సేయువానిగా నొక సుతుం బడసెదనని చాంభర్తగూరి। ప్రియము సేయందొణంగెం జె కుప్రభావంబుల। భాషణములసధిక పోషణముల। భక్తియుక్తి చేతం బరిచర్యగం జేత। నుతులచేత నతులరతుల చేత॥ చ॥ కలికి కటాక్షవీక్షణవికారములం గాహృదయానురాగసం। కలితవిశేషవాఙ్మధుర గద్గదనలక్షలలితాననేందుమండలపరిశోభితహావవిడంబిత సస్మిత సుప్రసన్నతా। ఫలరుచిరప్రధానముల భామినిభర్తమనంబులోంగొనెం॥ గీ॥ అఖిలమెఱిగిన కశ్యపు

కాంత వానిఁ బ్రియవృత్తుల కెస్కరతుల సంగతుల చేత। నవశుఁ గావించె వెఱ్ఱిడిసజ్జవదన। పతుల భ్రమియింప నేరని సతులు గల
రె॥ క॥ పతులఁ బెఱుఁగక నిలిచెను। భూతంబులఁ జూచి యాత్మపురుషుల మనముల్। భీతిగొలుపంగ యువతీ। వ్రాతంబుస్సృ
జించెఁ బత్తులు వారలకరుదే॥ వ॥ ఇట్లు నిజసతి చేత నుపలాలితుండై కశ్యప ప్రజాపతి యా సతికిం బరమప్రీతుండై యిట్లనియె
నో తన్వి నీకుఁ బ్రసన్నుండనై యివరంబు గోరుమిచ్చెద నాథుండు ప్రసన్నుండయిన స్త్రీలకుం గోరిక సంభవించుటయేమి
గొరంతస? కింబతియె దైవంబు సర్వభూతంబుల మానసంబులకు వాసుదేవుండె భర్తనామరూపకల్పితులయిన సకలదేవ
తామూర్తుల చేతం బురుషుల చేత సుభర్తృరూపధరుండయిన భగవంతుండు సేవింపంబడుచుండు స్త్రీల చేతం బతిరూపంబు
న భజియింపంబడుచుండుం గావున పతివ్రతలయిన సుందరులు శ్రేయస్కామలై యేకచిత్తంబున నాత్మేశ్వరుండయిన యప్ప
రమేశ్వరుని భర్తృభావంబున సేవింపుచుండుదురు పను నీమభావంబున వరమండనై సమర్థులురై నవనితలకుం బొందరా
నివరంబు నీకిచ్చెద వేడుమనిన నా కశ్యపునకు దితి యిట్లనియె॥ గీ॥ వర యుగోర నాసువరిమంప వేనియు। నింద్రుఁ ద్రుంచునట్టి సిద్ధ
బలుని నమిత తేజుఁ దనయు నమరత్వసంప్రాప్తు। నెందుఁ జెడని వానిని మ్మునాథ॥ అనవుడు॥ క॥ ఉట్టిపడునట్టి వగనా। కట్ట
డిన న్నెట్టు వేడెఁ గటకట యనుచున్। మిట్టిపడి యతని మదిలోఁ। బుట్టిన తల్లడ యుశోద బొందుచు నండేన్॥ చ॥ ప్రకృతిని క
ర్మపాశములఁ బన్నుడనై తగదయ్యె నేడు నీ। వికటసతీస్వభావమును వేముఁ గొల్చి నమాయ నింద్రియా। ధికమతియైన వాండు
దన పెంపు వఁజిత్తము వెచ్చ బె[illegible]। తకములఁ గూలకు న్నననుదైవము నవ్వె బోలి తాత్మునిన్॥ సీ॥ ఖండశర్కర తోడఁ గ
లహించుఁ బదుకులు పద్మవిలాసమేర్పఱుపు మోము। తుహినాంశుకళతోఁ దులఁ దూగు చెవ్వులుచె పట్టఁ గ్రొన్నెత్తురు సే
యు మేను। నిలు వెల్లఁ గరగించు నింపులనేర్పులు పువ్వులకరుదైన ప్రోదిశాతి। తమకంబు పుట్టించు తరితీపు తలఁపులు నెనసిన
మదిలోని యిచ్చగింత। కలిగి కొనవసున్న కాలాహి పోలికె। జెలగుచున్న సతులఁ జిత్తవృత్తి। దెలియవశమె యెంత నృతిగల
వారికి। నాకె కాద నిఖిలలోకములకు॥ గీ॥ కొలిసతుల కెల్లఁ గూర్చరెవ్వరు పతులనైన సుతులనైన। బలిమిఁ జేసి
తౌఁ బరహస్తమున నైన। హింస సేతు గాత్మహితము కొఱకు॥ వ॥ అని చింతించి దితికి నేనసి ప్రతివాక్యంబిచ్చువాఁడ మదవ
చనంబెందును మోఘంబు త్రిలోకపరిపాలనశీలుండయిన భమరపాణివధార్థంబే డెయ్యనుపనికి నైన నదియొకటి గల్పించెద
నని దితిం జూచి యో తనుమధ్య నీసునట్లు దేవబాంధవుండయిన యింద్రహంతయగు పుత్రుం బడసెదు నొక్కసంవత్సరంబీ
వ్రతంబు చరియింపుము దీని ప్రకారంబు విను మెల్లజీవులవలన హింసాభావంబు లేక నతిధ్వని వాక్యంబులు డిగి కోపంబు మాని
యనృతంబు వలుకక నఖరోమచ్ఛేదనంబు సేయక నస్థికపాలాదియమంగళంబులు ముట్టక నదీనదతటాకాముల నవగాహ
స్నానంబకాని ఘటోదక స్నానోపకంబుల స్నానంబు సేయక దుర్జనసంభాషణంబులు వర్జించి కట్టిన కోకయును ముడిచిన పు
వ్వులును గ్రమ్మర ధరియింపక భోజనంబులయందు నుచ్ఛిష్టాన్నంబును చండికాలి వేదితాన్నంబును కేశశునకమార్జారకంక
క్రిమిపిపీలికాదిదూషితాన్నంబును ఆమిషాన్నంబును వృషలాహృతాన్నంబు నీపంచవిధనిషిద్ధాన్నంబులు వర్జించి దోయి
టనీళ్లు ద్రావక నుచ్ఛిష్టగాక సంధ్యాకాలంబుల ముక్తకేశిగాక మితభాషిణియై యలంకారవిహీనగాక వెలుపలం దిరుగక
పాదప్రక్షాళనంబు చేసుకొని కాని శయనింపక నార్ద్రపాదయై వవ్వళింపక పశ్చిమశిరస్సయ్యును నగ్నయయ్యును సంధ్యా
కాలంబుల నిద్రింపక నిత్యంబును ధౌతవస్త్రంబులుఁ గట్టి శుచియై సర్వమంగళసంయుక్తయై ప్రాతఃకాలంబున లక్ష్మీనారా
యణుల నారాధించి యావాహనార్ఘ్యపాద్యోపస్పర్శన సుస్నానవాసఉపవీతభూషణపుష్పధూపదీపోపహారాద్యుప
చారంబుల నర్చించి హవిశ్శేషంబుగా ద్వాదశాహుతుల వేల్చి నండ ప్రణామంబులాచరించి భగవన్మంత్రంబును దశవా
రంబులనుసంధించి స్తోత్రంబు జేసి గంధపుష్పాక్షతల ముత్తైదువులం బూజించి పతిని సేవించి పుత్రుఁ గుణశీలుండుగా భావించి
యివ్విధంబును మార్గశిరశుద్ధప్రతిపదారంభంబుగా నొక్కసంవత్సరంబు సలిపి యా ద్వాదశమాసాంత్యదివసంబున విధ్యు
క్తంబుగా నుద్యాపనంబు సేయవలయు నీవీపుంసవనంబని యెడి వ్రతంబు ద్వాదశమాసపర్యంతంబు చేసురకసల్పిన నీవు గోరి
నకుమారుండు గలిగెడునని దితిం గాంచి వ్రతంబుతోడ నెగర్భంబు ధరియించి వ్రతంబు సలుపుచునుండ నింద్రుండు మాతృభి
ప్రాయంబెఱింగి యామ్మ నహరహంబును రహస్యంబున సేవింపుచు వ్రతంబునకుం దగిన పుష్పఫలసమిత్కుశపత్రాంకు
రంబులు మొదలయిన వస్తువితతిం ద్రికాలంబునం దెచ్చి యిచ్చుచుం బుండరీకంబు హరిణికిం బొంచియున్న భంగి నాయమ్మ వ్ర
తభంగంబునకై కాచి శుశ్రూషఁ జేయుచు నాయమ్మ ధరియించిన తేజోవిశేషంబునకు వెగ్గలింపుచుఁ గృశింపుచునుండె నంత

నొక్కనాడు ॥ సీ॥ వామాక్షి యనుదిన వ్రతధారణోన్నతపరిచర్యవిధులఁ జేఁబడలి యలసి। యొంటి సంధ్యావేళ నుచ్ఛిష్ట
యై పదప్రక్షాళనాదులఁ బాసి యున్నది। తనకర్మమోహంబు తవిలి నిద్రింపఁగ నింద్రుండు చయ్యన నెదురుగాంచి। యోగ
మాయాబలోద్యుక్తుఁడై యాయింతియుదరంబుఁ జొఁబడియు గ్రుడఁగుచు। దితికి జేదీప్యమానమై తేజరిల్లు। నగ్భకు నివ
జ్రధారల నడచె నేఁడు। మనకలుగవాఁడు దునిసియుఁ జెనుకమునుకఁ। జెడఁగ నొక్కొక్క బాలుఁడై చెలఁగుచున్న ॥ క॥ వారే
డ్వ్యరఁగుచుఁ గుయ్యిడ। నో రేడ్వకుమనుచుఁ ద్రుంచె నొక్కొక్క నినా। మూఁకం డేడ్వఁగ దునకలు। గారయమున వారు పెడక ఖం
డితులయ్యెన్ ॥ క॥ ఖండములన్నియు నందఱు। చండాంశుసమప్రకాశ శాశ్వతులగుచున్। మెండుకొని నిల్చియుండఁగా। ఖండ
లు నకుఁ గరుణబుట్టు గతి మదిదోఁపన్ ॥ వ॥ అందఱు ముకుళితకరకమలులై నీసంహోదబుట్టువులము మమ్ము హింసింపఁ బనిలేమ
నీకుం బారిషదులమై మరుద్గణములమై నిన్ను సేవించెదము మమ్ము రక్షింపు మనిన నారాయణప్రసాదంబునఁ జెడని మరుద్గణం
బుల పలుకులకుఁ గృపాళుండై యింద్రుండు వారలసహోదరులుగాఁ గైకొని మరి హింసింపక మానె నశ్వత్థామశరాగ్ని
వలన నారాయణరక్షితుండవయిన నీవును బోలెఁ గులిశధారలశకలంబులయిన కుమారులన్ని రూపంబులై సంవత్సరంబున
కు నెక్కింత కడమగా హరిం బూజించిన వారుగావున నింద్రుతోడం గూడఁ బంచాశద్దేవతలయిన మరుద్గణంబులు దితిగర్భంబు
వెలువడి రంత దితి మేల్కాంచి యనలప్రకాశులై యింద్రుతోడం గూడి వెలుంగుచున్న కుమారులం జూచి సంతోషింపక నిం
ద్రుం జూచి నీ మృత్యురూపంబయిన పుత్రు ౯ గోరి దుస్తరంబయిన వ్రతంబు సలిపి సంకల్పించిన పుత్రుం డొక్కరుండు సప్త
సప్తసంఖ్యలం గల కుమారులగుటకేమి కతంబు నీ వెఱింగిన భంగి తథ్యంబుఁ బలుకు మనిన నింద్రుం డిట్లనియె నో తల్లీ భగవద్వ్ర
తంబుఁ జింతించి సమయవిచ్ఛేదనంబున గర్భంబుఁ జొచ్చి పాపచిత్తుండనై వజ్రధారల గర్భంబు విదళనంబుఁ జేసిన నా శకలం
బులు పెడక మహాశ్చర్యంబుగా నివ్విధంబున కుమారకులయి మహాపురుషపూజా సంసిద్ధికార్యానుషంగిగాకుండు నే భ
గవదారాధనంబు గోరికలఁ బాపి యెవ్వరు గావింతురు వారిహపరంబుల స్వార్థకుశలు లగుదురు తన్మహాపురుషవ్రతస
ముత్పన్న తేజంబున డంప నెవ్వండోపుఁ గావున మర్మదంబున బాలిశస్వరూపుండనై దోషంబు జేసిన నా దౌర్జన్యకర్మంబు స
హింపఁ దల్లికన్న నెవ్వరు సమర్థులు పాపాత్ముండనగు నన్నుం గావుము నేను వీరలతోఁ వాడనని నిష్కపటంబుగాఁ బ్రార్థించి
నన దేవి యట్లకాక యని శాంతచిత్తయయ్యె నింద్రుండును వారలం గూడి త్రిదివంబునకుం బోయి సోమపానహవిర్భాగంబు
లు వారలకుం బంచి పెట్టి కూడి సుఖంబుండె నని చెప్పి పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండు వెండియు నిట్లనియె ॥ క॥ హ
రివరముఁ డయిన వ్రతమట। హరివంశజులగుచు నెగడు మరుల జన్మ। స్ఫురణంబట పతియుం దిన। నరయఁగ నురుదీర్ఘపాపహర
ముగుటరుదే ॥ వ॥ అని విస్మయకథాశ్రవణకుతూహలాయమానమానసులైన శౌనకాదిమహామునులకు సూతుండు సెప్పె నని
శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుఁ జెప్పె ననుటయు ॥ క॥ రాజీవరాజపూజ్య। శ్రీజితగోపీకటాక్షభువనాంతరవి।
భ్రాజితమూర్తిమదోద్ధత। రాజకులోత్సాహ గామరాజాఖ్యనిధీ ॥ తరల॥ మురవిదారణ ముఖ్యకారణ మూలతత్త్వవిచార
ణా। మరితతారణదుఃఖవారణమర్మ దానవమారణా। కిరివిహారణకీర్తిపూరణకీర్తనీయమహారణా। ధరణిధారణ కర్మతార
ణతాపసస్తుతివారణా ॥ తోటకము॥ కరుణాకర శ్రీకరకంబుకరా। శరణాగతసంగతజాడ్యహరా। పరిరక్షితశిక్షితభక్త
హరా। కరిరాజశుభప్రదకాంతిధరా ॥ …… ……

గద్య॥ ఇది శ్రీ సకలసుకవిజనమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర కసువయామాత్యపుత్ర బుధజనప్రసంగానుషంగ సింగయనా
మధేయప్రణీతంబైన శ్రీమహాభాగవత పురాణంబునందు సజామీళోపాఖ్యానంబును ప్రచేతసుల చంద్రుండామంత్ర
ణంబు సేయుటయు దక్షోత్పత్తియు ప్రజాసర్గంబు దక్షుండు శ్రీహరిం గూర్చి తపంబు సేయుటయు నతనికిఁ బరమేశ్వరుం
డు ప్రత్యక్షంబగుటయు హర్యశ్వశబళాశ్వుల జన్మంబును వారల నారదుండు బోధించుటయు నారదు వచనప్రకారంబున
వారు మోక్షంబు నొందుటయు తద్వృత్తాంతంబు నారదువలన విని దక్షుండు దుఃఖాక్రాంతుండగుటయు తదనంతరంబు బ్ర
హ్మపదంబు దక్షుండు శబళాశ్వసంజ్ఞులగు సహస్రసంఖ్యాతంబు గల పుత్రులం గాంచుటయు సృష్టినిర్మాణేచ్ఛానిమిత్తం
బున దక్షుపంపున వారల గ్రజన్ములు సిద్ధిం బొందిన తీర్థరాజంబయిన నారాయణసరస్సుకుం జనుటయు వారికి నారదభగవం
తుండు బ్రహ్మజ్ఞానంబును పదేశించుటయును వారు పూర్వజులేగిన ప్రకారంబున మోక్షంబు నొందుటయును తద్వృత్తాం
తంబున దక్షుండు దివ్యజ్ఞానంబున నెఱింగి నారదోపదిష్టంబని తెలిసి నారదుని శపించుటయును నారదుండు దక్షుశాపంబు

ప్రతిగ్రహించుటయును నకుమారులు బ్రహ్మవరంబున సృష్టివిస్తారంబు గావించు కూతులవలన నఱువదిమంది జన్మించుటం జేసి కశ్యపునకు నిచ్చినపదమువ్వురివలన సకలలోకంబులు నిండుటయును దేవాసురనరతిర్యఙ్మృగఖగాదిజన్మంబు దేవేంద్రతిరస్కారంబున బృహస్పతియదృశ్యత్వమాయచేతం గానరాకుండుటయును తద్వృత్తాంబు రాక్షసులు విని ప్రబలితులయి వచ్చుటయును దేవాసురయుద్ధంబును నాచార్యతిరస్కారంబున దివిజరాజపలాయనంబును పలాయవలయి దేవతలు బ్రహ్మసన్నిధికిం జనుటయును బ్రహ్మవాక్యంబున త్వష్టృసుమారుండయిన విశ్వరూపు నాచార్యునిం గావించుటయును విశ్వరూపుప్రసాదంబున నింద్రుండు నారాయణవర్మంబనెడి కవచంబు ధరియించి రాక్షసుల జయించుటయును పరోక్షంబున రాక్షసులకు విశ్వరూపు వర్ధనంబును వృత్రాసురజన్మంబును సురలకు నారాయణుండు ప్రసన్నుండగుటయును విశ్వరూపువధానంతరంబున నింద్రునకు బ్రహ్మహత్యసంప్రాప్తంబైన నింద్రుండు స్త్రీభూజలద్రుమంబులయందు బంచిపెట్టుటయును విశ్వరూపుం జంపుటకు త్వష్టయింద్రవధార్థంబు మారణహోమంబు సేయ వృత్రాసురుండు జనియించుటయును వృత్రాసురయుద్ధంబున పరాజితులయి యింద్రసహితులయిన దేవతలు శ్వేతద్వీపంబునకు జనుటయును సంస్తుతిచేయ శ్రీహరి ప్రసన్నుండై దధీచివలన నభిమతంబు గైకొనుటయును యింద్రుండు వజ్రాయుధంబున వృత్రుని వధించుటయును నింద్రుండు బ్రహ్మహత్యాపీడితుండై మానససరస్సుం బ్రవేశించుటయును నహుషుండు శతాశ్వమేధంబులు జేసి యింద్రాధిపత్యంబు వడయుటయును నహుషుండగస్త్యశాపంబున సురరాజ్యచ్యుతుండై యజగరయోనింబొందుటయును నింద్రాగమనంబును నశ్వమేధంబును నింద్రుండు త్రిలోకాధిపత్యంబు వడయుటయును చిత్రకేతూపాఖ్యానంబును మరుద్గణంబుల జన్మప్రకారంబును నుకఫలంగల షష్ఠస్కంధము॥ .... శ్రీకృష్ణార్పణమస్తు. ....

శ్రీమదాంధ్ర భాగవతము - సప్తమస్కంధ ప్రారంభము.

శ్రీమద్విఖ్యాతిలతా। క్రామితరోదోంతరాళ కమనీయమహా। జీమూతతులితదేహా। శ్యామలరుచిజాల రామచంద్రనృపాలా॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠుల కఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండయిన సూతుండిట్లనియె. ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కవలోకించి॥ సీ॥ సర్వభూతములకు సముఁడు నెచ్చెలి ప్రియుఁడయిన వైకుంఠుఁ డనంతుఁ డాప్తుఁ డింద్రునికొఱకునై దైత్యేంద్రుల నేటికి విషమునికైవడి వెదకి చంపె। నసురులం జంపఁ గారణ మేమి కనకయేమియు లాభ మెంతయైన గలదె। నిర్వాణనాథుండు నిర్గుణుండగు తనకసురులవలని భయంబు వగయు। గలనేరఁ దట్టి నిష్కాముండు దైత్యులఁ జంపి సురలఁ గాచుచునికి చోద్యము నాచు। సంశయంబు నాకు జనియించె మునినాథ। ప్రజ్ఞ వెసి తెలియఁ బలుకవయ్య॥ అనిన శుకుండిట్లనియె॥ శా॥ నీసంప్రశ్నము వర్ణనీయము గదా నిక్కంబు గా జేంద్రులక్ష్మీసంవృద్ధుఁడు సచ్చరిత్రము మహావిచిత్రంబు చింతింపఁగ। ద్వ్యాసాఖ్యానములొప్పు విష్ణుచరణధ్యానప్రధానంబులై। శ్రీసంధానలై మునీశ్వరగణోద్గేయమానంబులై॥ క॥ చిత్రంబులు త్రైలోక్యపవిత్రంబులు భవలతాలవిత్రంబులు సన్మిత్రంబు మునిజనవనచైత్రంబులు విష్ణుదేవుచారిత్రంబుల్॥ వ॥ నరేంద్రా కృష్ణద్వైపాయనునకు నమస్కరించి హరికథనంబు సెప్పెద వినుము వ్యక్తుండు గాక గుణంబులు లేక ప్రకృతిం జెందక భవంబులనొందక పరమేశ్వరుండు తనమాయవలననైన గుణంబుల నావేశించి బాధ్యబాధకత్వంబుల నొందును తండు గుణరహితుండు సత్త్వరజస్తమంబులు ప్రకృతిగుణంబులు గాన బులకు నొక్కకాలంబున హానివృద్ధులుగలవా యీశ్వరుండు సత్త్వంబున దేవఋషులను రజోగుణంబున నసురులను తమోగుణంబున యక్షరక్షోగణంబులను విభజించె సూర్యుండు పెక్కుడులం గానంబడియు నొక్కరుండైన తెఱంగున నద్విభుండు సర్వగతుండయ్యును భిన్నుండు గాఁడు తత్త్వవిదులైన పెద్దలు దమలోన నంతరాత్మస్వరూపంబున నున్న యీశ్వరుని విప్రథంబున నెఱుంగుదురు జీవాత్మకుండయిన సర్వేశుం డుండు తనమాయచేత విశ్వంబు సృజియింపం గోరి రజంబు క్రీడింపం గోరి సత్త్వంబున నిద్రింపం గోరి తమంబును త్రాపించి వరమైన కాలంబున సృజియించుచు నాకాలమున సర్వదనుండైన యీశ్వరుండు కాలాహ్వయుండై సత్త్వగుణంబైన దేవానీకంబున సవృద్ధియు రజస్తమోగుణులైన రాక్షసుల హానియుం జేయుచుండు॥ క॥ జననాయక యీ యర్థము। ఘనయశుఁడగు ధర్మజునకుఁ గ్రతుకాలమునన్। మునునారదుం

సెప్పెను। వినుపించెద వినుము చెవులు పండువులగ నెందఱ్॥) వ॥ మును ధర్మరాజు సేయు రాజసూయయాగంబున బాలుండైన
శిశుపాలుండు హరి నిందించి నిశితనిర్వక్రచక్రధారాదళితమస్తకుండై తేజోరూపంబున వచ్చి హరిదేహంబు సొచ్చుటం
జూచి వెఱగుపడి ధర్మజుండు సభలో నున్న నారదమునీశ్వరుం జూచి యిట్లనియె॥) గీ॥ ఎట్టివారికైన నేకాంతులకునైన। వచ్చి పొరగరాని
వాసుదేవు। గర్వకాండు చెందె రాజుగూడ హేతువేమి। యొల్లు చొచ్చె ముని వలెన్న నేడు॥) ఉ॥ వెన్నుఁడు మాధవుం డెగడి
ప్రల్లదికుండ్రైన నొక్కనాఁడు కొల్లి పలుకని పుత్త్రుచే ద్యూఁడు పిన్ననాటనుండి। డేనియు మాధవున్ వినసహిం
ప శుభకీర్తి పహింపఁడ నివా। కేవిధ ప్రణావమునఁ దీపక మే గతి నంద జొచ్చెనో॥) మ॥ హరి సాధింతు హరిన్ గ్రహింతు
హరి ప్రాణాంతంబు నొందింతుఁదా। హరికిన్ వైరి నటంచు వీఁడు పలు రోషాయత్తుఁడై యెప్పుడున్। దిరుగుం బ్రవ్వదు
నోటఁ బ్రీనిపడకో దేహంబు దాహంబుతో। నగ కావాసము నొందఁ డేక్రియ జగన్నాథుం బ్రవేశించెనో॥) వ॥ అదియునుంగా
క దంతవక్త్రుండును వీఁడును నిరంతరంబుగ గోవిందు నిందసేయుదురు నిఖిల జనులు సందర్శింప నేడు వీరికి విష్ణుసాయుజ్యంబు గలు
గుటకేమి హేతువు వినుపింపుము పవన చలితదీపశిఖయునుం బోలె నా హృదయంబు చలింపుచున్నదనిన ధర్మనందనునకు నార
దుండిట్లనియె। దూషణ భూషణ తిరస్కారంబులు శరీరంబునకుంగాని పరమాత్మకు లేవు శరీరాభిమానంబునం జేసి దండవాక్పా
రుష్యంబులు హింసయై తోచు తెఱంగున నేను నాయది యని యొడంబడై వైషమ్యంబు భూతంబులకు శరీరంబునందు సంభవించున
భిమానంబు బంధంబు నిరభిమానుండై వధించిన వధంబు గాదు కర్తృత్వంబు గలిగిన వానికి హింసయు సిద్ధింపదు సర్వభూతాత్మ
కుండయిన యీశ్వరునికి వైషమ్యంబు లేదు గావున॥) గీ॥ అలుకనైనఁ జెలిమినైనఁ గామంబుననైన। బాంధవముననైన భీతి
నైనఁ దగిలి తలఁప నఖిలాత్ముఁడగు హరిఁ। జేరవచ్చు వేరు సేయఁడతఁడు॥) క॥ వైరానుబంధనంబునఁ। జేరిన చందమున విష్ణు
జిరతర భక్తిం। జేరఁగ గాదని కోచుసు నారాయణభక్తియుక్తి నా చిత్తమునన్॥) క॥ కీటకము దెచ్చి భ్రమరము। పాటవమున
బంభ్రమింప భ్రాంతంబై త। త్కీటకము భ్రమరరూపము। పాటించి వహించుఁగాదె భయయోగమునన్॥) ఇవ్విధంబున॥)
శా॥ కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుండు వైరక్రియా। సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్ సంబంధులై
వృష్ణులున్। ప్రేమన్ మీరలు భక్తి నేము నిదె చక్రింగంటి మెట్లయిననుఁ। ధ్యామద్ధ్యానగరిష్ఠుఁడైన హరిఁ జెందన్వచ్చు ధాత్రీ
శ్వరా॥

శ్రీవైకుంఠపురంబునకు సనకాదులు వచ్చి జయవిజయులకు శాపంబు సంభవించుట.

వ॥ మాతృష్వసృతనయులైన శిశుపాల దంతవక్త్రులు పూర్వంబున విష్ణుమందిర ద్వారపాలకులు విప్ర శాపంబునం బదభ్రష్టులై భూతలం
బున జన్మించిరని సవినయుండై ధర్మనందనుండు నారదునకిట్లనియె॥) వ॥ అలుగంగారణమేమి విప్రులకు మున్నావిప్రులెవ్వారు। శ్చలు
లేకాంతులు నిర్జితేంద్రియులు నిస్సంసారులు శాంతులు। దుర్లభులై కుంఠపురీనివాసుల నవిందుర్ వారికెట్లు బంగినీ। ఖలజన్మంబులు
వచ్చె నారద పినంగౌతూహలంబయ్యెడిన్॥) వ॥ అనిన నారదుండిట్లనియె నొక్కనాఁడు బ్రహ్మమానసపుత్త్రులయిన సనకస
నందనాదులు దైవయోగంబున భువనత్రయంబునందును సంచరింపుచు నైదాఱేండ్ల ప్రాయంపు బాలకుల భావంబున దిగం
బరులయి హరిమందిరంబునకు వచ్చి చొచ్చునెడ మొగసాలనున్న పురుషులిరువురు వారలం జూచి)క॥ డింభకులన నర్హళవి। స్రం
భకులర మాధినాథసల్లాపసుఖా। రంభకులము త్తమానస। దంభకులం జొరగనీక దండిమి నధీశా॥) క॥ వారించిన దమకంబున।
వారించుక నిల్వలేక వడిఁ దిట్టిరిదా। వారికులన సురయోనిన। వారితులై పుట్టుఁడనుచు వసుధాధీశా॥) వ॥ మఱియు నాపిన్న పె
ద్దలు వారలం జూచి విగారి యెడనుండనర్హులుగాదు నారాయణ చరణమూలంబు విడిచి విరజస్తమోగుణులయిన రాక్షసయో
నిం బుట్టుండని శపియించిన నా శాపవశంబునం బదభ్రష్టులై కూలుచు మొఱ యిడిన వనమ్మహాత్ములు యాచకులై క్రమ్మరం
గరుణించి మూడుజన్మంబులకు వైరంబున భగవత్సన్నిధానంబు గలిగెదరని నిర్దేశించిరి। ఇవ్విధంబున శాపహతులై హరిపా
ర్శ్వచరులైన పురుషులిరువురు హిరణ్యకశిపు హిరణ్యాక్షులన దితికి జన్మించిరందు కనిష్ఠుండయిన హిరణ్యాక్షుని హరి వ
రాహరూపంబున సంహరించె నగ్రజుండయిన హిరణ్యకశిపుండు నరసింహమూర్తియైన శ్రీహరిచేత విదళితుండయ్యె నతని
సూనుండు ప్రహ్లాదుండు దండ్రిచేత హింసితుండయ్యును నారాయణపరాయణుండై శాశ్వతుం డయ్యె రెండవభవంబున
వారు కైకసికి రావణకుంభకర్ణులయి సంభవించిన విశ్వంభరుండు రఘుకులంబున రాఘవుండయి యవతరించి వధిం

చైత్యుఁడీయజన్మంబున మీతల్లిచెల్లెలికొడుకై శిశుపాలదంతవక్త్రులనుద్భవించి) శా॥ వక్త్రంబింతయు లేక పాయని మహావైరంబుతో నిత్యజాగ్రత్క్రోధస్మరణంబులన్ విడిచి తద్గర్వాపసంఘాతులై । చక్రచ్ఛిన్నశిరస్కులై మునివచశ్శాపావధి ప్రాప్తులై । చక్రిం జెందిరి వారలె పార్శ్వచరులై సారూప్యభావంబునన్ ॥ (అని పలికి ధర్మజునకు నిట్లనియె) కం॥ బాలున్ హరిపదవింతాశీలున్ సుగుణాలవాలు శ్రీమన్మేధాజాలున్ సంతోషించక । నేలా శిక్షించె రాక్షసేంద్రుం డనఘా) కం॥ పరభూతవ్యథనంబులు । సౌపమునసంసారజలధిసంకథనంబుల్ । నరకేసరికథనంబులు । పరికీర్తితదేవయతుఘశోషణంబుల్ ॥) వ॥ మునీంద్రా వినుపింపుమనిన నారదుండిట్లనియె కమలోదరుచేత సహోదరుండు హతుండయ్యె నని విని హిరణ్యకశిపుండు రోషశోకదందహ్యమానమానసుండై ఘూర్ణిల్లు మనోభీలదావదహనజ్వాలావిశాలంబులయిన విలోకనజాలంబుల గగనంబునం బొగలెగయ నిరీక్షింపుచు తెల్లతాంబురసంకాశ గద్గరితదంతసంపష్టదశనచ్ఛదుండు నై భ్రూభయంకర భ్రుకుటితటఫాలభాగుండును నిరంతరశాంతపురంగ నైర వేదండస్థానై మహాప్రభాజ్వాలజటాజాలంబునుశూలంబుం గేలనందుకొని సభామంటపంబున నిలువంబడి త్రిమస్తక త్రిలోచన పంచవింశతిశతబాహువను విహాయుగ్రివపు లోపల విప్రజిత్త్రిప్రముఖులైన దైత్యదానవులనాలోకించి యిట్లనియె ॥) శా॥ నాసుందమ్ముఁడు మీదనె చెప్పిరి రణన్యాయైక దక్షుండు సాహసంరీకృతిదేవయక్షుఁడు హిరణ్యాక్షుండు వానిన్మహా । నాకగ్యాంగము దాల్చి దానవవధూసాకర్యముల్ సీమగా । వైరంతుండు వధించిపోయెనటయీవార్తాస్థితిన్ వింటిరే ॥) చ॥ వనములనుండఁ జొచ్చు మునివర్గములో పలసంచరించు సం । జననమెఱుంగ రెవ్వరును జాడ యొకింతయు లేదు మత్సురఁడా । సిరి యరి డాయు వెంటబడి చిక్కక జిక్కక యుపీనిమొక్కలీ । లునమున మెల్లలో బడక లోబడిపట్టుకొనంగవచ్చునే ॥) సీ॥ భుజశక్తినాతోడఁ బోరాడ శంకించి మున్నీటఁ జొచ్చినముసుగు గాక । అలయింది పెరగు నాయచలసంభ్రమమున కెఱిగి వెన్నిచ్చినని చ్చుగాక । జగడంబుపైఁ బక సౌకర్య కాంక్షియై యిలఁ గ్రింగనీగి నీగు గాక । క్రోధించి యటు గాక కొంత పౌరుషమున హరిభంగి నడరిననడుగు గాక । కరిశూలధారఁ గంఠంబు వదలించి । వానిశోణితమున వాడిమెఱసి । మత్సహోదరునకు సుహృద్దర్పణముఁ జేసి । మీసవత్తు మీకు మేలుదెత్తు ॥) క॥ ఖండితమూలద్రుమమున నెండెడి విటపములభంగి నీఁడువడ నా ఖండలముఖ్యులు వసుదురు । భండనమున విష్ణుఁడు మసంత్రాణములగుటన్ ॥) సీ॥ పొందుదానవులార భూసురక్షేత్రసంగతయైన భూమికిఁ గములుగట్టి । మహిఁ దపస్స్వాధ్యాయమానవ్రతస్థుల వెదకి ఖండింపుఁ డువిష్ణుఁడు వగ । నన్యుఁడొక్కఁడు లేఁడు యజ్ఞంబు వేదంబు నతఁడు వేదక్రియామూలుఁడు । మతఁడు దేవఋషిపిత్రాదిలోకములకు ధర్మాదులకు మహాధారుఁడతఁడు । యెస్థలంబున గోభూసురేంద్రవేదవర్ణధర్మాశ్రమంబులు వరుసనుండు । నాస్థలంబుల కెల్ల మీరరిగి చెఱచి విద్ధములు సేయరండు మీదర్పమొప్ప ॥ వ॥ అని యిట్లు నిర్దేశించిన విని విబుధవైరులు నిర్దేశంబులు శిరంబున ధరియించి రక్కసులు పెక్కండ్రు భూతలంబునకుం జని ॥) సీ॥ గ్రామపురక్షేత్రఖర్వటఘోషాశ్రమనగరాశ్రమాదికములు । గాలి చిక్కొలఁకులుగల దిప్రాకారగోపుర సేతువులు ద్రవ్విపుణ్యభూజ । వయములు ఖండించి సౌధప్రపాగేహపర్ణశాలాదులు పాడుఁ జేసి । సాధుగోబ్రాహ్మణసంఘంబుల హింసఁ గావించి వేదమార్గములు చెఱచి । సుతల మెల్లనిట్లు కోలాహలంబుగా । దైత్యులాచరింపఁ దల్లడిల్లి । నష్టమూర్తులగుచు నాకలోకము మాని । యడవులందుఁ జొచ్చి రమరవరులు ॥) వ॥ అంత హిరణ్యకశిపుండు దుఃఖితుండై మృతుండయిన సోదరునకు నుదకప్రదానాదికార్యంబులాచరించియతని బిడ్డలగు శకుని శంబర కాలనాభ మహోత్కచప్రముఖులనూరడించి వారల తల్లితోఁ గూడ హిరణ్యాక్షుని భార్యలనందఱ రావించి తమతల్లియైన దితిని వలోకించి యిట్లనియె ॥) శా॥ నీ రాగారసవిష్టశాంకులక్రియ యన్నిక్కంబు సంసారసం । చారుల్ వత్తురు మాడివిత్తురుసదాసంగంబు లేదొక్కచో । శూరుల్ స్రోయెడి త్రోవఁ బోయెను భవత్పుత్రుండు సల్లీమహా । శూరుం డాతఁడు దద్వియోగమునకున్ శోకింపనీ కేటికిన్ ॥) సీ॥ సర్వజ్ఞుఁ డీశుండు సర్వాత్ముఁ డవ్యయుండ గులుండు సత్యుఁ డనంతుఁ డాఢ్యుఁ । డాత్మరూపంబున నశ్రాంతమును తనమాయాప్రవర్తనమహిమవలన । గుణములఁ గల్పించి గుణసంగమంబున లింగశరీరంబు లీలఁ దాల్చి । కంపితజలములోఁ గదలెడి క్రియఁ దోచు పాదపంబులభంగి భ్రామ్యమాణచక్షువునఁ ధరిత్రి చలితమైకానంగఁ । బడినభంగి వికలభావరహితుఁ । డాత్మనుయుతుకంపితాంతరంగంబునఁ । గదలినట్లుఁ దోచు గదలఁడతఁడు ॥……

——❀ బాలవేషము దాల్చినయముండు దెలిపెడు సుయజ్ఞోపాఖ్యానము. ❀——

వ॥ అవ్విధంబున లక్షణవంతుండు గానియీశ్వరుండు లక్షితుండై కర్మసంస్మరణంబున యోగవియోగంబుల నొం

దించు సంభావనానాశశోకవివేకావివేకచింతాస్మరణంబులు వివిధంబులు ఈయర్థంబునకుఁ బెద్దలు ప్రేతబంధువులకు యమునకు సంవాదంబైన యితిహాసంబును దాహరింతురు వినుండు. ఉశీనర దేశంబునందు సుయజ్ఞుండను రాజు గలండు. అతండు శత్రువులచే తెగి యుద్ధరంగంబున హతుండై యున్న యెడ॥ సీ॥ చినిఁగిన బహురత్నచిత్రవర్మంబుతో రాలిన భూషణరాజితోడ భీకర బాణనిర్భిన్న వక్షము నుండి దొరఁగుచున్న శోణితంబుతోడఁ జీర్ణమై జారిన కేశబంధముతోడఁ గ్రోధసందష్ట దంతాధరంబుతోడ నిమిషహీనంబైన నేత్రయుగ్మముతోడ భూరజోయుత ముఖాంబుజముతోడ దునిసి పడిన దీర్ఘ దోర్దండములతోడ జీవరహితుండై సుశీనరేంద్రుఁ డుండ బంధుజనులు సారెకుఁ జూచి గని యు॥ క్రాంతలు చూచి తత్కాంతలెల్ల॥ శా॥ సంస్తోకంపితశోకబంధములతో సంభిన్నహారాళితో హస్తాబ్జంబులు సాదిమోదికొను మర్త్యానాథ యంచున్ బహుప్రస్తావోక్తులతోడ నేడ్చి విగతప్రాణేశు పాదంబుపై నస్తోక స్తనకుంకుమారుణవికీర్ణాస్రంబు వర్షింపుచున్॥ మ॥ అనఘా నిన్ను సుశీనరప్రజకు నానందసంధాయిగా మును నిర్మించిన బ్రహ్మ నిర్దయతను న్మానించె నేఁ డీరికిన్ దనయ శ్రేణికి నాథుఁ డిక్కడ గలదే ధాత్రీశ నీ పోటికిన్ జను నే పాసిన సంగ భ్రాతృజనులన్ సన్మిత్రులం బుత్రులన్॥ మ॥ జనలోకేశ్వర నిన్నుఁ బాసి నని మే మంబుల్ మహాదుఃఖంబులై చనుఁ బో కాంతరగామి వై సురలకీ చందంబునఁ జిన్నవు నీ వౌ నైన నెబ్భంగి జరింతు మొల్లము గదా యీ లోకవృత్తంబు నేఁడ నలజ్వాలలఁ జొచ్చి వచ్చెదము నీ యంఘ్రిద్వయిం జూడఁగన్॥ వ॥ అని యిట్లు రాజభార్యలా రాజవంశంబుడుగ విలపింపం బ్రొద్దు గ్రుంకెడు సమయంబున వారల విలాపంబులు విని బాలుండై యముండు సనుదెంచి ప్రేతబంధులఁ జూచి యిట్లనియె॥ ఉ॥ మెచ్చికి వీరికెల్ల బహుమాత్రము చోద్యము దేహపుట్టుచున్ జచ్చుచునుండఁ జూచెదరు చావకి మానెడువారి భంగినీ చచ్చినవారికేడ్చెదరు చావున నాల్లకడాఁగవచ్చునే యెచ్చట బుట్టెనచ్చటికి నేగుట నైజము ప్రాణికోటికిన్॥ క॥ జననీజనకులఁ బాసియు ఘనవృకముల బాధపడక గడపిన్నలమై యని యెద మెవ్వఁడు గర్భంబున మునుఁ బోషించె వాఁడె పోషకుఁడు డుర్విన్॥ క॥ ఎవ్వఁ డిసృజించుఁ బ్రాణుల నెవ్వఁడు రక్షించు ద్రుంచు నెవ్వఁడనంతుం డెవ్వఁ డుపభువుఁ డెవ్వఁడు వాఁ డిప్పిధమున నమసుపు బెంపు హేలారతుఁడై॥ గీ॥ ధనము వీధిఁ బడిన దైవవశంబున నుండుఁ బోవు మూలనున్ననైన యడపి రక్షితులేని యబలుండు వర్తిల్లు రక్షితుండు మందిరమునఁ జచ్చు॥ క॥ కలుగును మరి లేకుండును కలభూతములెల్ల కాలకర్మ వశములై నిలువ దు ప్రకృతిం బొందక కలితుండు గాఁడాత్మ మయుండు గమ్ముఁడు నలఁదన్॥ సీ॥ పాంచభౌతికమయి నభవనంబు దేహంబు పురుషుండు దీనిలోఁ బూర్వకర్మవశమున నొకవేళ వర్తించు విడిచి చుతెయ్యెడ నొక వేళ తలఁగి పోవు చెడు నేని దేహంబు చెడుఁ గాని పురుషుండు చెడఁ డాతనికి నింత చేటు లేదు పురుషునికిని దేహపుంజంబునకు వేరుగాని యేకత్వంబు గానరాదు దారువుల వెలుఁగు వహ్నిని క్రైవడి కాయములఁ జరించు గాలి భంగి నాశనమ్మైన నభము చాటున వేరు దెలియవలయు దేహిదేహములకు॥ అని మరియు నిట్లనియె॥ సీ॥ భూపాలుఁ డీతని ద్రసోయెడినెం డేమి పిలపింపనేటికి వెఱ్ఱులార యెవ్వఁడు భాషించు నెవ్వఁ డాకర్ణించు నట్టి వాఁ డెన్నఁడో యరిగినాఁడు ప్రాణభూతుండయిన పవనుఁ డాకర్ణింప భాషింప నేరఁడు ప్రాణదేహములకు వేరైన తాను ముఖ్యుఁడై యింద్రియవంతుఁడై జీవుండు వలన మెలఁగు ప్రాభవము భూతపంచకేంద్రియమనో లింగదేహములనులీలఁ గూడి విడుచు నన్యుఁ డొకఁడు విభుఁ డీదికి మసుపు వగల నేలవగలఁ బొరల నేల॥ క॥ ఎందాక నాత్మ దేహము నుండెడు నందాక కర్మయోగము లటపై జెంద వుమాయాయోగ స్పందితులయి రిత్తజాలిఁ బడ నేమిటికిన్॥ మ॥ చెలులుం దండ్రులు తల్లులాత్మజులు సంసేవ్యుల్ సతుల్ చాకిరిగృహగేహంబులటంచుఁ గూరుదురు మాహామాయాగుణభ్రాంతులై కలలో దోచిన యర్థముల్ నిజములేక ర్మానుబంధంబులం గలుగున్ సంగము లేక మాసు విడవన్ గర్మాంతకాలంబునన్॥ వ॥ మరియు మాయాగుణప్రపంచంబు నెఱింగెడి తత్వజ్ఞులు నిత్యానిత్యంబులుం గూర్చు సుఖదుఃఖంబులం జెందరు అజ్ఞులు గొందఱు యోగవియోగంబుల ననుకు దుఃఖంబుల నొందుదురు తొల్లి యొకకమహాగగనంబున విహంగంబుల కనంతకభూతుండైన యొక లుబ్ధకుండు ప్రభాతంబున నొకనాఁడు లేచి వాటంబైన వేటతమకంబున॥ క॥ వలలురులు జిగురుఁ గండెలు చలిదియు దిక్కంబు ధనువు శరములు గొనుచుం బులు సలబడ్డ వేషుక నలుసడు వెడలంగఁ దలియడవికినడచెన్॥ ఇట్లడవికిం జనిత త్ప్రదేశంబునందు॥ క॥ కట్టలుకల డకచా లిడి విట్టలనుడిగో లదిగి చిబిలు సునతాకలల్ పట్టి విటి చిదిక్కమునులోఁ బెట్టుచు విహరించె లోకభీకరలీలన్॥ వ॥ మరియు నానావిధంబులగు శకుంతంబుల ననంతంబు నొందింపుచు సకలపక్షిసంహారసంరబ్ధకరుండైన లుబ్ధకుండు దనముందటఁ గాలచోదితంబై సంచరిం

వుచున్నకులింగపక్షిమిథునంబుం గనుంగొని యందుఁ గులింగినం జిందిగి దియొక్క చిక్కంబులో వైచినం జూచి మఱి ఖిన్నుండై కులింగ పక్షి యిట్లనియె. గీ॥ ఎడపు మేత మేపి మనుచున్న పిల్లలకెన్నఁడు నెగ్గుఁ జేయక కడవిహరింప నేడకటకట్టడి బ్రహ్మ గిరాతు చేతులలో। బడమని వ్రాసె నేనుమటఁ బాపుదెవ యికటకింత నె। సృష్టబరువయ్యె నే బ్రతుకు కోమలి యేమన నేర్తుఁ జెల్లరే॥ క॥ ఒకమాటు మనల నుండఁ। బ్రకటించి కిరాతు వలలఁ బడఁ జేయకని। న్నొకటి వలఁబడ జేసిన। వికటీకృతదత్తమయి సవిధి నేమందున్॥ ఉ॥ అక్కట రాపుపిల్లలకు నే పటిపుండియు మేత గానమి। బొక్కుచు గూటిలో నెగసిపోవగ నేరవు మున్ను దల్లి యేదిక్కున నుండి వచ్చునని త్రిప్పని చూడ్కులనిక్కి నిక్కి నల్। దిక్కులు చూచుచున్న వడ దీనత నెట్లు భరింతు నక్కటా। అని యివ్విధంబున॥ క॥ కుంఠిత నాదముల దను। కంఠరము శోషింపవగచు చిగిమునుహాసనూ। త్కంఠయుండై నకిరాతుఁడు। కుంఠితగతి నేసె నెక్క కోలం గూలన్॥ క॥ కాలమువచ్చిన శబరుని। కోలం ధరఁ గూలె ఖగము ఘోషముతోడన్। కాలము డాసిన నేలం। గూలక పోవశమె యెట్టి గుణవంతులకున్॥ ఉ॥ కావున మీరు చచ్చుతఱిఁ గానరు చచ్చి ధరిత్రిఁ బడ్డధా। త్రీవిభు దేహముం గని పసిఁదీనత నేడువనేల పొందుచిం। తావశులార వత్సరశతంబులకైన నిజేశుఁ డక్కటా। బోఁపుట మశ్లభంబు స్మృతిఁ బొందిన వారలు సేరవత్తురే॥ వ॥ అని యిట్లు కపటబాలకుండై క్రీడించుచున్న యముని యుపలాలనాలాపంబులు విని సుయజ్ఞుని బంధువులెల్ల వెఱఁగుపడి సర్వప్రపంచంబు నిత్యంబు గాదని తలంచి శోకంబు మాని సుయజ్ఞునికి సాంపరాయిక కృత్యంబులు సేసి చనిరి అంతనంతకుండు అంతర్హితుండయ్యెనని చెప్పి హిరణ్యకశిపుండు తల్లిని దమ్ముని భార్యలం జూచి యిట్లనియె॥ క॥ పగఱు తెవ్వఁగుదామెవ్వరు। పరికింపఁగ నేమనుట భావింపుమతి। త్పరమం జ్ఞానము లేమిని। బరులును మేమనుచుఁ దోచు ప్రాణులకెల్లన్॥ వ॥ అని తెలియం బలికిన హిరణ్యకశిపుని వచనంబులు విని దితి కోడండ్రునుం దానును శోకంబు మాని తత్త్వవిలోకనంబు గలిగి లోకాంతరగతుండైన కొడుకునకు వగవక యుండెనని చెప్పి నారదుండు ధర్మనందనున కిట్లనియె॥ క॥ అజరామరభావంబును। నజగ్రాజ్యంబును బ్రతిద్వంద్వము లేని। ద్విజిత ఖిలశాత్రవమును। గజరిపు బల్మి హిరణ్యకశిపుఁడు గోరెన్॥ వ॥ ఇట్లు గోరి మందరాచల ద్రోణికిం జని యందుఁ గాలి పెనువ్రేల నేల నిలువంబడి యూర్ధ్వబాహుండై మిన్నుఁ జూచుచు వాడిన యంగంబులతోడ ప్రళయకాలభానుని భంగి నుంబోలె దీర్ఘజటారుణప్రభాజాలంబులతోడ నెవ్వరికిం జేరి చూడ రాక పరమదారుణంబైన తపంబు సేయుచుండె। వెరవు గని నిజస్థానంబుల వనుండిరంత॥ సీ॥ అదరెం గుంభినిసాద్రియై కలఁగె నేడంభోనిధుల్ తారకల్ చెదరెన్ సగ్రహసంఘమై దిశలు విచ్చెన్ అంతలై మండె బి। ల్లకరెన్ గుండెలు జంతుసంహతికిని గ్రాచారిదైత్యేంద్ర మూర్ధన్నది శోష్ఠాత సధూమ హేతిపటలోదంచత్తపో వహ్నిచేన్॥ వ॥ ఇట్లు త్రైలోక్యసంతాపకరంబయిన దైత్యరాజ తపోమహానివిజృంభణంబు సైరింపక వేల్పులు నాకంబు విడిచి బ్రహ్మలోకంబునకుం జని లోకేశ్వరుండగు బ్రహ్మకుం బ్రణతులయి యిట్లని విన్నవించిరి॥ సీ॥ దితికొడుకు తపము వేడిమి। నతితప్తులమై దిమింక నలజడి నవురా। వేఁ నుడవెరతుమెయ్యేది। గతిమాకును దేవదేవ కారుణ్యనిధీ॥ సీ॥ శంకా లేశము లేదు దేవ త్రిజగత్సంహారమున్ దేవతా। సంకోచంబును వేదశాస్త్రపదవీసంక్షేపమున్ జాలనే। వంకన్ జేతునటంచు మనస్సున తపోవ్యావృత్తి దిత్తంబులో। సంకల్పించె నిశాచరుండు ప్రతిసంస్కారంబుఁ జింతింపవే॥ శా॥ నీ వేరీతి తపోబలంబున జగన్నిర్మాణముం జేసియు। న్దేవాధీశుల కంటె నెక్కుడసి చిందీపించితిబ్బంగిఁ దా। నీవిశ్వంబు తపస్సమాధి మహిమన్ హింసించి వేతొక్కటిన్। శ్వావిర్భావక రత్వశక్తిమదిలో నర్థించినాఁడీశ్వరా॥ వ॥ అదియునుం గాక కాలాత్ములగు జీవాత్ములకు నిత్యత్వంబు గలుగుటం జేసి తపోయోగసమాధిబలంబునం దనకు నిత్యత్వంబు సంపాదింతునని తలంచినాడని మఱియు నిట్లనియె॥ సీ॥ భవదీయంబగు నున్నతోన్నతపదంబో బ్రహ్మ కైపీఠంబు సం। స్తవనీయంబగు భూతియున్ విభవమున్ సౌఖ్యంబు సంతోషమున్। భవబంధశ్రేణికి నిచ్చుదైత్యుని

——— ❁ బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరమిచ్చుట. ❁ ———

తపమహార్తి నివారించి యో। భవనాధీశ్వర కావవే భవనముల్ పర్యాప్తప్రసాదంబునన్॥ వ॥ అని దేవతలు విన్నవించిన స్వయంభూతుండును భగవంతుండు నైన నలుమొగంబుల వేల్పు ప్రోడ భృగుదక్షాదులతోడ మందరపర్వతంబునకు వచ్చి యందుని యమయుక్తుండును పిపీలికావృతమేదోమాంసచర్మరక్తుండును వల్మీకతృణవేణుపటలపరిచ్ఛన్నుండును నై తపఃప్రభావసంపన్నుండై నీరంధ్రనిబిడనీరదనికరనివిష్టనీరజబంధుండుం బోలె వసించియున్న నిర్జరారాతిం జూచి వెఱగుపడి నగుచు నిట్లనియె॥ మత్తకోకిల॥ ఓసురారిపులేంద్ర నీ క్రియ నుగ్రమైన తపంబు ముం। జేసి చూపినవారు లేరిక జేయువారును

తుల్ సురలార నేననసురేంద్రాశంకింపమీ కేటికిన్॥ వ॥ అని యిట్లు దనుజమర్దనుం డానతిచ్చిన నిలింపులు సంప్రీతులుగొని మ్రొ
క్కి రక్కసునిచే మ్రగ్గుపడి క్రుంగిన సితమతమునఁ దిరిగి తమ తమ నివాసంబుల కరిగి రంత హరికిఁ బవిత్రచరిత్రులు సులువుగఁ ద్రుటిఁ బ్రత్యు
వించిరంత॥

ప్రహ్లాదచరిత్రకథా ప్రారంభము.

సీ॥ తనయందు నఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరుగువాఁడు। పెద్దలఁ బొడగన్న భృత్యునికైవడిఁ జేరి నమ
స్కృతుల్ సేయువాఁడు। కన్నుదోయికి నన్యకాంత లడ్డంబైన మాతృభావముఁ జేసి మరలువాఁడు। తల్లిదండ్రుల భంగి ధ
ర్మవత్సలతను దీనులఁ గావఁ జింతించువాఁడు। సఖులయెడ సోదరస్థితిఁ జరుపువాఁడు। దైవతములంచు గురువులఁ దలఁచువాఁ
డు। లీలలందును బొంకులు లేనివాఁడు। లలితమర్యాదుఁ డైన ప్రహ్లాదుఁ డధిప॥ మఱియును॥ సీ॥ ఆకారజన్మవిద్యాధికుఁ
డై గర్వసంస్తంభసంగతుఁడు గాఁడు। పెక్కు ధనవాహనాది విషయసంపన్నుఁడై పంచేంద్రియములచేఁ బట్టుపడఁడు। భవ్యవయో
బలప్రాభవోపేతుఁడై కామరోషాదులఁ గ్రందుకొనఁడు। కామినీప్రముఖభోగము లెల్లఁ గలిగిన వ్యసనసంసక్తి నావంకఁ బోఁ
డు। విశ్వమందుఁ గన్నవిన్న యర్థములందు। వస్తుదృష్టి జేసి వాంఛ యిడఁడు। ధరణినాథ దైత్యతనయుఁ డీశతంత్రుఁ
డై హతాన్యతంత్రుఁ డగుచు॥ గీ॥ సద్గుణంబు లెల్ల సంఘంబులై వచ్చి। యసురరాజతనయు నాశ్రయించి। వాసిచనవు లిచ్చి
యనిశము నెప్పుడుఁ దగిలియుండు నిర్మలాత్మ॥ మ॥ పరవాదేన సురేంద్రులుక్తసభలం బ్రహ్లాదు ప్రకాశుఁడై। సుస
న్నోపేతుఁడు మంచి మేలు మంచు సద్వృత్తబంధంబులం। బొగడుం జొత్తురు సత్యవీరు లక్రియన్ నానాథమీ పోటి స
ద్గుణవర్తకులు దైత్యరాజతనయుం బాటించి వీక్షింపరే॥ క॥ గుణనిధియగు ప్రహ్లాదుని। గుణముల నెక్కువ గలవు గురుకా
లములన్। గణుతింపఁ నశక్యంబులు। ఫణిపతికిని బృహస్పతికిని భాషాపతికిన్॥ వ॥ అట్టి సద్గుణగరిష్ఠుండగు ప్రహ్లాదుండు మహాభాగవ
తుండయిన వాసుదేవునియందు సహజసంవర్ధమాన నిరంతర ధ్యానరతుండై॥ సీ॥ శ్రీవల్లభుఁడు దన్నుఁ జేరనియెడ్డైన చెలి
కాండ్ర నెవ్వరిఁ జేరమందు। నసురారిదన మ్రోల నాడినయట్లైన నసురబాలురతోడ నాడమందు। భక్తవత్సలుఁడు సంభా
షించిన లైన పరభాషలకు మారు బలుకవెఱచు। సురవంద్యుఁడు దనలోనఁ జూచినయట్లైన నొక్క సురూపంబుఁ జూడమందు।
హరిపదాంభోజయుగ చింతనామృతమున। సంతరంగంబు నిండినయట్లైన సతతఁడు నిత్యపరిపూర్ణుఁడగుచు నిరవధికాన
డత లేక యుండు సుజనునిభంగి॥ శా॥ పానీయంబులు ద్రావుచున్ గుడుచుచున్ భాషించుచున్ హాసలీలానిద్రాదులు
సేయుచుం దిరుగుచున్ లక్షించుచున్ సంతతశ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదనాంధానుండై సా
చెన్ సురారిసుతుఁ డేతద్విశ్వమున్ భూవరా॥ సీ॥ వైకుంఠచింతావివర్జితచేష్టుఁడై యొక్కఁడు నేడ్చుచు నొక్కచోట। న
శ్రాంతహరిభావనారూఢచిత్తుఁడై యుద్ధతుఁడై పాడు నొక్కచోట। విష్ణుఁ డింతియ కాని వేఱొండు లేదని యుఱక యెలుంగెత్తి యొదరుచుం
డు నొక్కచోట। నళినాక్షుఁ డను నిధానము గంటి నేనని యుబ్బి గంతులువైచు నొక్కచోట। బలుకు నొక్కచోటఁ బద్మేశు
గేశవుఁ బ్రణయహర్షజనిత బాష్పసలిలమిళితపులకితుఁడై నిమీలితనేత్రుఁడై యొక్కచోటఁ దొనుచుయూరకుండు॥ వ॥ ఇట్లు
పూర్వజన్మపరమభాగవతసంసర్గసమాగతంబైన ముకుందచరణారవిందసేవాతిరేకంబున నకుర్వనిర్వాణభావంబు నిస్త
రింపుచు నప్పటప్పటికి దుర్జనసంసర్గనిమిత్తంబున నడచిత్తంబు నాయత్తంబుగాఁ జేసి నిజాయత్తంబు సేయుచుఁ బ్రశాంతుండును
సంసారనివృత్తుండును బుధజనవిధేయుండును మహాభాగధేయుండును సుగుణమణిగరిష్ఠుండును బరమభాగవతశ్రే
ష్ఠుండును గర్మబంధలతాలవిత్రుండును బవిత్రుండునునైన పుత్రునియందుఁ బరోక్షించి సురవిరోధి యుపకంపలేక చంపం బంపెన
నిపలికిన నారదునకు ధర్మజుం డిట్లనియె॥ శా॥ పుత్రుల్ నేర్చిన నేరకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్। మిత్రత్వంబున బుద్ధి
జెప్పి మరితో నైష్కంబు వారింతురే। శత్రుత్వంబుఁ దలంపరెట్టియెడ నా సౌజన్యరత్నాకరుం। బుత్రున్ లోకపవిత్రుఁ దండ్రి
మిగులం బాధింప నెట్లోర్చెనో॥ ఉ॥ బాలుఁ బ్రభాపిశాలు హరిపాదపయోరుహ చింతనక్రియాలోలుఁ గృపాళు సాధుసు
రలోకపదాశ్రితపాలు నిర్మలశ్రీలు సమస్తసభ్యనుతశీలు విశీలిత మోహవల్లికా। జాలునిఁ దెల్లఁ దండ్రి వడిఁ జంపఁగఁ బం
మునీంద్ర చెప్పవే॥ అనిన నారదుండిట్లనియె॥ శా॥ లభ్యంబు యెనుఁ గారి రాజులకు ముల్ లక్షింప దత్రాంతమున్। సభ్యత్వం
బునను న్నవాఁడు లెల్ల జాడ్యంబు కోపించు పిడ్డా భ్యాసంబునఁ గాని ప్రమతి గాఁడంచున్ విచారించి దైత్యేభ్యుఁ డొక్క
దినంబు నం బ్రియసుతున్ వీక్షించి విద్యార్థుఁడై॥ క॥ చదువనివాఁడజ్ఞుఁడగు। జదివిన సదసద్వివేకచతురత గలుగున్। జదు
వఁగవలయును జనులకుఁ। జదివించెద నార్యులొద్దఁ జదువుము తండ్రీ॥ వ॥ అని పలికి యసురలోకపురోహితుం డగు శుక్రా చా

ర్యగ్రోక్షుసులఁ బ్రచండవిక్రములయినచండామర్కులఁ రావించి సత్కరించి యిట్లనియె॥)శా॥అంధప్రక్రియ నుండు రాదు ప
లుకం డస్మత్ప్రతాపక్రియా। గంధంబించుక లేదు మీరగురువుల్ కారుణ్యచిత్తుల్ మనో। బంధుల్ మాన్యులు మాకుఁ బెద్ద
లు మముం బాటించి యీ బాలకుం। గ్రంథంబుల్ చదివించి నీతికుశలుంగా జేసి రక్షింపరే॥)వ॥అని పలికి వారలకుం బ్రహ్లాదు న
ప్పగించి హిరణ్యకశిపుండనిన వారును దనుజరాజకుమారునిం గొనిపోయి యతనిసమానవయస్కులగు సహశ్రోతలయిన యసు
రసనూజులం గూడ నలంగూర్చి॥)ఉ॥అంచితభక్తితో డనసురాధిపు గేహసమీపమున్ బ్రవే। శించి సురారిరాజసుతుఁ జేకొని
శుక్రకుమారకుల్ పఠింపించిరి పాఠయోగ్యములు పెక్కులు శాస్త్రములా కుమారుఁడా। లించి పఠించె నన్నియుఁ జలింపని
వైష్ణవభక్తిపూర్ణుఁడై ॥)క॥ఏపగిది వారు సెప్పిన। నాపగిదిం జెప్పుఁ గాని యిట్టిట్టనియా। యేపింపఁడు తా నన్నియు। రూపించిన మిం
థ్యలనిశరూఢమనీష ॥)శా॥అంతం గొన్నిదినంబు లేగిన సురేంద్రారాతిశంకాన్వితా। స్వాంతుం డై నిజనందనుం గుతుకు లే
జాడం బఠింపించిరో। భ్రాంతుం డేమి పఠించెనో పిలిచి సంభాషించి విద్యాపరి। శ్రాంతిం జూచెదఁ గాక నేఁడనిమహాసౌధాంత
నాసీనుఁడై ॥)ఉ॥ మోదముతోడ దైత్యకులముఖ్యుఁడు రమ్మని చీరఁబంచె బ్ర। హ్లాదకుమారకుం భవమహార్ణవతారకుఁ గా
మరోషలో। భాదివిరోధివర్గపరిహారకుఁ గేశవచింతనామృత। స్వాదకరోరసుంగలుషజాలమహోగ్రవనీకుఠారకున్॥)
వ॥ఇట్లు వారలచేత నాహూయమానుండయి ప్రహ్లాదుండు సనుదెంచిన॥) శా॥ ఉత్సాహప్రభుమంత్రశక్తియుతమై యు
ద్యోగమారూఢసంపత్సంపన్నుఁడ వై తివే చదివితే వేదంబులున్ శాస్త్రముల్। వత్సా రమ్మని చేరఁజీరి కొడుకున్ వాత్సల్య
సంపన్నుఁడై। యుత్సంగాగ్రముఁ జేర్చి దానవవిభుం డుత్కంఠ దీపింపఁగన్॥)క॥అనుదినసంతోషణములు। జనితశ్రమతా
పమునఃఖసంశోషణముల్। తనయుల సంభాషణములు। జనకులకుం గర్ణయుగళసద్భూషణముల్॥)వ॥ అని మరియుఁ బుత్రా నీ
కు నెయ్యది భద్రంబై యున్నది చెప్పు మనినఁ గన్నతండ్రికిఁ బ్రియనందనుండిట్లనియె॥)చ॥ఎల్లశరీరధారులకు నిల్లను చీకటినూ
తిలోపలం। ద్రెళ్లక వీరు నేమను మతి భ్రమణంబున భిన్నులై ప్రవ। ర్తిల్లక సర్వమున్ దనదివ్యకళామయమంచు విష్ణునం। దు
ల్లముఁ జేర్చి నారడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ॥)వ॥ అని సమారుండాడిన ప్రతిపక్షానురూపంబులయిన సల్లాపంబులు
వినిదానవేంద్రుండిట్లనియె॥)క॥ఎట్టాడినఁ బట్టా మమ్మిట్టిట్టని పలుక నెఱుఁగ రితరులు శిశువుల్। దట్టించి యెవ్వ రేనియుఁ బట్టించి
రో బాలకుని సుపరపక్షంబున్॥)శా॥ నా పుత్రుండ గదా నన్యమయ్యెఁ గదా నాతండ్రి యీబుద్ధి దా। నీకున్ లోపలి వో చెనో
పలుమరుసర్వజ్ఞతుల్ పఠిం పించిరో। యే కాంతంబున భార్గవుల్ వలికిరో యీ దానవశ్రేణికిన్। వైకుంఠుండు కృతాపరాధుఁడ
తనిన్ వర్ణింపనే కేటికిన్॥)మ॥సురలం దోలుట యోగిరాదిపతులన్ స్రుక్కించుటో సిద్ధులం। బరివేధించుట యోమునిప్రవ
రులన్ బాధించుటో యక్షకిన్నరగంధర్వవిహంగనాగపతులన్ నాశంబునొందించుటో। హరియంచున్ గిరియంచు నేల చె
డనోహాటుఘుండవై పుత్రకా॥)వ॥అనినఁ దండ్రి మాటలకుఁ బురోహితు నిరీక్షించి ప్రహ్లాదుండిట్లనియె మోహనిష్ఫలనంబుఁ
జేసి యెవ్వనియందు దత్పరులయినయేలుక గలపురుషులకుఁ బరులు దారని యెడు మాయాకృతంబైన యసద్గ్రాహ్యంబు
గానంబడునట్టి పరమేశ్వరునకు నమస్కరించెద॥)శా॥అజ్ఞుల్ గొందఱు మేము దాము నను చుమాయం జెందిసర్వాత్మకుం। బ్ర
జ్ఞాలభ్యు నవరాన్వయక్రమములన్ భాషింపఁగా నేరరా। జిజ్ఞాసాపథమందు మూఢులు గదా చింతింప బ్రహ్మాదివే। దజ్ఞుల్ ద
త్పరమాత్మ విష్ణుని తమున్ దర్శింపఁగా నేర్తురే॥)గీ॥ఇనుము నయస్కాంతసన్నిధి నెట్లు భ్రాంత। మగు హృషీకేశుసన్నిధి నా విధమున
నగురుచున్నది హేవయోగమునఁ జేసి। బ్రాహ్మణోత్తమ చిత్తంబు భ్రాంతమగుచు॥)సీ॥మందారమకరందమాధుర్యము
నఁ దేలు మధుపంబు వోవునే మదనములకు। నిర్మలమందాకినీవీచికలఁ దూగు రాయంచ చను నెతరంగిణులకు। లలితరసాలప
ల్లవఖాదియై చొక్కుకోయిల సేరునే కుటజములకుఁ। బూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరకమరుగునే సాంద్రనీహారములకు।
అంబుజోదరుదివ్యపాదారవింద। చింతనామృతపానవిశేషమత్త। చిత్తమేరీతి యితరులఁ జేర నేర్చు। వినుతగుణశీల మాటలు
వేయు నేల॥)వ॥అనిన నిరోషించి రాజసేవకుండయిన పురోహితుండు ప్రహ్లాదుం జూచి తిరస్కరించి యిట్లనియె॥)ఉ॥ పంచ
శరద్వయస్కుఁడవు బాలుఁడ వించుకగాని లేవు భాషించెదు మతకర్కశవాక్యములఁ జెప్పినశాస్త్రములో నియర్థమొక్కించు
కయైన చెప్పవు సురేంద్రునిముందట మాకునేడ దలల్। వంచుకొనంగఁ జేసితివి వైరివిభూషణ వంశదూషణా॥)చ॥తనయుఁ
డుగాడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్యచం। దనవనమందుఁ గంటకయుతక్షితిజాతము భంగిఁ బుట్టినా। డనవరతం
బు రాక్షసులాంతకుఁ బ్రస్తుతి సేయుచున్నవాఁడు। దనము నంగానిశిక్షలకు దాయక పట్టుఁడు కొట్టుఁ డుద్ధతిన్॥)క॥నీపాపనఁ

జదివించెద నీ పాదములాన యింక నిపుణతతోడం గోపింతుము దండింతుము గోపంపకుమయ్య దనుజకుంజరసింహా. వ॥ అని పలికి యా నారాచపాపనికి వివిధోపాయంబులం బురోహితుండు వెఱపుఁ జూపుచు రాజసన్నిధిం బాపి తోడ్కొనిపోయి యేకాంతంబున. క॥ భార్గవనందనుఁ డసురకు మార్గము సెడఁ బెక్కుమాటలనిచ్చెన్ వర్గత్రితయముఁ జెప్పెను వర్గశాస్త్రకృతి విశేషములు సురవరేంద్రా. వ॥ మఱియు గురుండు శిష్యునకు సామదానభేదదండోపాయంబుల నేర్పించి నీతికోవిదుండయ్యెనని నమ్మి శిష్యుం జెప్పించి తల్లిక నెఱుంగించి తల్లిచేత నలంకృతుండయి సకలదీపసునవలోకించి. ఉ॥ త్రిప్పసమాన్న మానమతము దీర్ఘములైన త్రివర్గపాఠముల్ చెప్పకుమన్న నేడు మన దైత్యవరేణ్యుని మ్రోల నేమముం జెప్పినరీతిగాని మఱి చెప్పకుమన్న విరోధిశాస్త్రముల్ చెప్పకుమన్న దుష్టమగు విష్ణుచరిత్రకథాళిజాలముల్. వ॥ అని బుజ్జగించి దానవేంద్రు సన్నిధికిం దోడి తెచ్చిన. సీ॥ అమరగణ్యునకు మాధవాను ... లసుసుధామాధుర్యమున మేపునచు వాని నంభోజగర్భాదులభ్యసింపఁగలేని హరిభక్తిఁ బుంభావమైనవాని మాతృగర్భము జొచ్చియున్నది మొదలుగాఁ జిత్తమచ్యుతునికి జేర్చువాని శంకించి తనలోన నఖిలప్రపంచంబు శ్రీవిష్ణుమయమని చెలఁగువాని వినయకారుణ్యబుద్ధివివేకలతికాది గుణములకాటపట్టైనవాని శిష్యుబుధలోకసంభావ్యుఁ జిఱుతవానిఁ ముందటికిఁ దొబ్బెఁ దండ్రికి మ్రొక్కుమనుచు. ఆ॥ శిక్షించితిని న్యాయంబుగు పత్రంబులు మానిని తిపారగుఁడయ్యె ... దంశాధీశ్వర పరీక్షింపుము నీకుమారు విద్యాబలముల్. వ॥ అని పలికిన శుక్రకుమారకు వచనంబులాకర్ణించి దానవేంద్రుం డసనమునకుఁ దండప్రణామంబుఁ జేసి నిలుచున్న కొడుకును దీవించి బాహుదండంబులు సాచి దగ్గఱ డగ్గఱ గంధగిరి పెద్దవడువు గాఢాలింగనంబు సేసి తనతొడమీఁద నిడుకొని చుంచు ... శిరంబు మూర్కొని ప్రేమాతిరేకసంజనిత బాష్పబిందుసందోహంబుల నతని వదనారవిందంబుఁ దడుపుచు నందనుం డాలాపంబుల నిట్లనియె. శా॥ చోద్యంబయ్యెడ నింతకాలము ... శోధించియే మేమిసంవేద్యాంశంబులు సెప్పిరో గురువులే వెంటంబడిం బెంచిరో విద్యాసారమెఱింగఁ గోరెదవద్విజ్ఞాతశాస్త్రంబులో పద్యంబొక్కటిఁ జెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా. శా॥ నిన్నుం మెచ్చరు నీతిపారగులు ... తోటిద్దైత్యాగ్రజుల్ ... చెప్ప నేర్తురు గడాగ్రంథార్థముల్ ... యవ్వారిమెచ్చ ... నీ పునీతి ... తోదంచుట ... హా ... సువ్వాడన్న ... తండ్రి భవదీయోత్కర్షతన్ జూపవే. వ॥ అని తనంగన్న తండ్రికిఁ బ్రియనందనుం డయిన ప్రహ్లాదుం డిట్లనియె. క॥ చదివించిరి నను గురువులు చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులు నేఁ జదివినవి గలవు పెక్కులు చదువులలోఁ గల మర్మమెల్లఁ జదివితిఁ దండ్రీ. మ॥ తనువాఙ్మనఃపలుసఖ్యముల్ శ్రవణముల్ దాసత్వముల్ వందనార్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తియుం జింతనంబును నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్నమ్మి సజ్జనుఁడై యుండుట భద్రమంచుఁ దలతున్ సత్యంబు దైత్యోత్తమా. శా॥ అంధేందూదయముల్ మహాబధిరశంఖారావముల్ మూకసద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసకవధూకాంతల్ కృతఘ్నావళీబంధుత్వంబులు భస్మహవ్యములు లుబ్ధద్రవ్యముల్ క్రోడసద్గంధంబుల్ హరిభక్తివర్జితులరిక్తవ్యర్థసంసారముల్. సీ॥ కమలాక్షు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ సురరక్షకునిఁ జూచు చూడ్కులు చూడ్కులు శేషశాయికి మ్రొక్కు శిరము శిరము విష్ణునాకర్ణించు వీనులు వీనులు మధువైరిఁ దవిలిన మనము మనము భగవంతు వలగొను పదములు పదములు పురుషోత్తమునిమీఁది బుద్ధి బుద్ధి. ఆ॥ దేవదేవుఁ జింతించు దినము దినము చక్రహస్తుఁ బ్రకటించు చదువు చదువు కుంభినీధవుఁ జెప్పెడు గురుఁడు గురుఁడు తండ్రి హరిఁ జేరుమనియెడి తండ్రి తండ్రి. సీ॥ కంజాక్షునకుఁ గాని కాయంబు కాయమే పవనకుంభితచర్మభస్త్రి గాక వైకుంఠుఁ బొగడని వక్త్రంబు వక్త్రమే ఢమఢమధ్వనితోడి ఢక్క గాక హరిపూజనము లేని హస్తంబు హస్తమే తరుశాఖనిర్మితదర్వి గాక కమలేశుఁ జూడని కన్నులు కన్నులే తనుకుడ్యజాలరంధ్రములు గాక చక్రిచింత లేని జన్మంబు జన్మమే తరళసలిలబుద్బుదంబు గాక విష్ణుభక్తి లేని విబుధుండు విబుధుఁడే పాదయుగముతోడి పశువు గాక. సీ॥ సంసారజీమూతసంఘంబు విచ్చునే చక్రిదాస్యప్రభంజనము లేక తాపత్రయాభీలదావాగ్నులాఱునే విష్ణుసేవామృతవృష్టి లేక సర్వంకషాఘౌఘజలరాసు లింకునే హరిరతినిష్ఠబడబాగ్ని లేక ఘనవిపద్గాఢాంధకారంబు లణఁగునే పద్మాక్షునుతి రవిప్రభలు లేక. ఆ॥ నిరుపమాపునరావృత్తి నిష్కళంక ముక్తినిధిఁ గానవచ్చునే మురహరుని శరణకోట్యంశచింతనాంజనము లేక తామరసగర్భునకు నైనఁ దానవేంద్ర. వ॥ అని యిట్లు సభామధ్యంబున వెఱపు ... నెఱుంగక నులుపు ... పలికెడు కొడుకు పలుకులు చెవులకు ములుకులక్రియ నొదవినఁ గటములదరఁ బెదవులంగలుచుచు నదరిపడి

గురుసుతునింగనుంగొని వినుతకథనంబులు విని నాడవనిదానవేంద్రుండిట్లనియె॥ (చ॥ పటుతర నీతిశాస్త్రచయపారగుఁ జేసెదనంచు బాలకు విద్యకుఁ గొనిపోయి వానికననన్యములైన విరోధిశాస్త్రముల్ కుటిలతఁ జెప్పినావు భృగుప్రవరుండ వటంచు నమ్మితిం గటకట బ్రాహ్మణోత్తములకు గాని యథార్థము బ్రాహ్మణులు ఓ వే॥ (క॥ ధర్మేతర వర్తనులును వర్మంత్రులు నైన జనుల దురితములు మర్మములు గందిక ల్మషకర్ముల కోగంబులు వైర పదార్థ ప్రా॥ అనిన రాజునకుం బురోహితుండిట్లనియె॥ (ఉ॥ తప్పులు లేవు నా వలన దానవనాథ విరోధిశాస్త్రముల్ సెప్పము శత్రులైనగులు సెప్పము మీచరణంబులాన నసుర మీసుతు ... యింతయు నైజనీష సెవ్వరుఁ జెప్పడి పాటిగా ప్రతిదింప ... ంపుము నేర్పునైవడిన్॥ (క॥ మిత్రులము పురోహితులము పాత్రులమే సుదియు గాక భార్గవులము పుత్రు నిను వ జేయఁగ శత్రులమే దైత్యజలధిచంద్ర వింటే॥ (వ॥ అనినం గురుసుతులం గని ... దైత్యవల్లభుం డ్పగొడుకున వలోకించి ... యిట్లనియె॥ (క॥ ఒజులు సెప్పని యీ ... సుజ్ఞాతుండవై సనిసుమతి యెవ్వరి చే సుజ్ఞానయోగ్యబాల ... గొను మతగనా మోర లన్॥ (వ॥ అనినఁ దండ్రికిఁ బ్రహ్లాదుండిట్లనియె॥ (ఉ॥ అచ్చపు చీకటింబడి గృహవ్రతులై విషయవ్రతస్థులై వచ్చుచుఁ బుట్టుచుం జావుచుం జర్చిత చర్వణులైన వారికిం జెచ్చెరఁ బుట్టునే పరులు సెప్పిననైన నిజేచ్ఛనైన నేమిచ్చిననైన గానలకు నేగిననైన హరిప్రబోధముల్॥ (ఉ॥ కాననివాని నూఁతగొని కాననివాఁడు విశిష్టవస్తువుల్ గానని భంగిఁ గర్మములు గైకొని కొందఱు కర్మబద్ధులై ... ముర కించన వైష్ణవాంఘ్రి సంస్థానరజోభిషిక్త ... దానవేశ్వరా॥ (శా॥ ... శాస్త్రములు ... నాక వెయ్యేల కిన్ గాదల్ ... సాంగత్యంబునం గాక ముక్తి ధండా ... గవచ్చునే ... మీ ... వాంఛానుష క్రోధోల్లంఘిత ... హా ఘోరామితాంభోనిధిన్॥ (వ॥ అని పలికిన కొడుకు ... కరకర్మసుల ... బన్ దిగఁ ద్రోచి ... గు రోషంబు దీపింప ... యము ... యిట్లనియె॥ (శా॥ ... దంష్ట్రిజంపెన ... ధించి ... భంగి హరికిన్ విశేషిపికిన్ ... యోవేఁ ... ప్రాణవాయువు ... ంపించుచున్నాఁడు ... తోడన్ నెవ్వరము పట్టెనిట్టి ... గనుంగొంటి ... అని ... యిట్లనియె॥

హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని వధింప వివిధోపాయంబులు శిక్షించుట

(శా॥ పంచాబ్దంబుల వాఁడు దండ్రినని నాపట్టంబు ... యము లేక ... హరిం గీర్తించుచున్నాఁడు ... చుం జెప్ప ... కారతన్ వ్యాధి ... చెం ... విధంబున ... బుల్ ... బులన్॥ (శా॥ అంగ ... పుష్టాంగంబు ... దించి ... క్రియ ... హింస ... శవపతి ... ంజంపించి ... ప్రతో ... చెకంబు ... గావించెదన్॥ (క॥ హంత ... ఏమి ... నియంతవ్యుండుకఁ జంపిరండీవటునిన్॥ (వ॥ అని దానవేంద్రుండానతిచ్చిన వాఁడి ... కోఱలఁ ... సులు ... శూల ... సులై ... ంబులు ... చికొని ... బొబ్బలిడుచు ... హింసాదాన ... ంబులు ... బులు మెఱయ ... వాన ... ంబులు సేయుచు ... బాలుండు ... సాను ... లోకి ... ఁడు ... కర్కశ ... రవి ... శూలములందదంగములు ... ప్రహరించి ... చాతనంవ ... శత్రుండు వల్లనఁడయ్యెభూవరా॥ (చ॥ పలువురు దానవుల్ పొడువ బాలుని దేహము లేశమాత్రము ... రుధిరము ... శల్య సంఘము ... మగుష్టివై భవము ... భావము ... నూతన ... నవా॥ (ఉ॥ తన్నునిశాచరుల్ పొడువ దైత్యకుమారుఁడు మాటిమాటికిం బన్నగశాయి యో దనుజభంజన యో జగదీశ యో మహాపన్నశరణ్య యో నిఖిలపావన యంచు నుతించుఁగాని తా గన్నులనీరుఁ దేఁడు భయకంపసమేతుఁడు గాఁడు భూవరా॥ (ఉ॥ పాఱఁడు లేచిదిక్కులకు ... బాంధవు ... దూఱఁడు ఘోరకృత్యముని జేఱఁడు ... మిత్ర వర్గము ... మాతృసంఘము ... గృహంబులోనికిం దాఱఁడు కావరేయనఁడు తాపమునొందఁడు ... ఇట్లుస ... గ్వాత్మకంబై ... నిర్దేశింపరాని పరబ్రహ్మంబు దాన యైన మహావిష్ణుని యందు జిత్తంబుఁ జేర్చి తన్మయుండయి పరమానందంబున నుండు ప్రహ్లాదుని యందు రాక్షసేంద్రుండు దనకింకరుల చేతం జేయించుచున్న

కారణకర్మంబులు పాపకర్మనియంత్ర ప్రయుక్తంబులైన సత్కారంబులం బోలె విఫలంబు లగుటం జూచి॥) ఉ॥ శూలములన్ని
శాచరులు సుకర్కశదేహము సంగ్రహింపఁగన్। బాలుఁడు నేలపైఁ బడఁడు పాఱఁడు చావఁడు తండ్రినైన నా। పాలికి వచ్చి చక్ర
ధరుఁ బత్తు ఉమానితినంచు బాలుఁడున్। ఫాలము సోక మెఱుకఁ డనపాయత నొందుటకేమి హేతువో॥ అని శంకింపుచు॥) సీ॥
ఒకమాటు దిక్కుంభియూథంబుఁ జెప్పించి కెరలి బాలకునిఁ ద్రొక్కింపఁ బంపు। నొకమాటు పెనుభీకరోరగశ్రేణులఁ గఱవ వడి
సర్పుకఁ గఱువ బంపు। నొకమాటు హేతిసంఘోగ్రానలములోన విసరి కుమారుని వ్రేయఁబంపు। నొకమాటు కూలంకషో
ల్లోలజలధిలో ముక్కంది శౌబసు ముంచఁబంపు। విషము వెట్టఁబంపు విదళింపఁగాఁబంపు। దొడ్డకొండచరులఁ ద్రోయఁబంపు।
బట్టిగట్టఁ బంప బాధింపుఁడని పంపు। బాలుఁ గినిసి దైత్యపాలుఁ డధిప॥) సీ॥ ఒకవేళ నభిచారహోమంబు సేయించు నొకవే
ళ నెండల నెండఁబంపు। నొకవేళ వానల నుపహతి నొందించు నొకవేళ రంధ్రంబులుక్కఁ బట్టు। నొకవేళ దనుజమాయ నొన
రించి వెదించు నొకవేళ ఘుంచున నొంటి నిలుపు। నొకవేళఁ బెనుగాలి నున్ముఖుఁ గావించు నొకవేళఁ బాతించు నుర్వియందు। నీ
రు నన్నంబు నిడనీక నిగ్రహించుఁ గశలనడిపించు నువ్వించు గండశిలలఁ గదల వ్రేయించు నేయించు ఘనశరములఁ। గోడుకు
నొకవేళ నమరారి క్రోధియగుచు॥) వ॥ మఱియు ననేకమార్గంబులఁ బాపరహితుండైన పాపనిరూపుమాపలేక నే
కాంతంబున నసురంత చింతాపరిశ్రాంతుండై రాక్షసేంద్రుం డిట్లనియె॥) చ॥ మంచితి వార్ధులం గదల నొత్తితి శైలత
టంబులందుఁ ద్రొబ్బించితి శస్త్రరాజిఁ బొడిపించితి మీఁదనిభేంద్రపఙ్క్తిఁ ద్రొక్కించితి దిక్కరించితి శపించితి ఘోరదవాగ్ను
లందుఁ ద్రోయించితిఁ బెక్కుబాధనలయించితిఁ జావఁడిదేమి చిత్రమో॥) చ॥ ఎఱుఁగఁడు జీవనౌషధము లెవ్వరు భర్తలు లేరు
బాహులంబలఁడు నైజతేజమునఁ దథ్యము జాడ్యము లేదు మికిలి। న్మై అయుచున్న వాఁడొకనిమేషము దైన్యము నొంద
డింక నే। తెఱఁగున నేను వేసరితి దివ్యము వీని ప్రభావ మెట్టిదో। వ॥ అదియునుంగాక వోల్లినున శ్నేఫుండను మునికుమారుం
డు దండ్రిచేత యాగపశుత్వంబున కుద్యతుండై తండ్రి దనకు నపకారియని తలంపక బ్రతికినచందంబున॥) క॥ ఆగ్రహమునఁ
నే జేసిన నిగ్రహములు పరులతోడ నెఱనొకనాఁడున్। విగ్రహములను చుబాలుకిడ నుగ్రహములు గాఁదలంచు నొవ్వఁడు మన
దిలోన్॥) వ॥ కావున వీఁడు మహాతపఃప్రభావసంపన్నుండు వీని కెందును భయంబు లేదు వీనితోడి విరోధంబున దనకు మృ
త్యువు సిద్ధించు నని నిర్ణయించి విషణ్ణుం బోయి ఖిన్నుండై ప్రసన్నుండు గాక క్రిందుఁ జూచుచు విషణ్ణుండై చింతనంబు సేయుచు
న్న రాజునకు మంతనంబునఁ జండామార్కు లిట్లనిరి॥) శా॥ శుభ్రఖ్యాతి వినీ ప్రభావమున మాహోద్యంబుదైత్యేంద్ర రో। ష
భ్రూయుగ్మ విజృంభణంబున దిగీశవ్రాతముల్ బోరులన్। విభ్రాంతంబులఁ జేసి మేరిగిగదా విశ్వంబు వీఁడెంతయో। దభ్రో
క్తుల్ గుణదోషహేతువులు చింతంబొందనీకేటికిన్॥) ఉ॥ వక్రుండైన జనుండు వృద్ధగురుసేవం జేసి మేదానయో। పక్రాం
తిన్ విలసిల్లు మీఁదటవయఃపాకంబుతో బాలకుల్। శక్రద్వేషణబుద్ధిఁ జేయు మనఁ దింజాలింపు మీరోషముల్। శుక్రాచా
ర్యుఁ డు వచ్చునంతకితఁ డుర్గానుశ్రీయుతుండయ్యెడిన్॥) వ॥ అని గురుపుత్రులు పలికిన రాక్షసేశ్వరుండు గృహస్థులైన రాజు
లకు నుపదేశింపందగిన ధర్మార్థకామంబులు ప్రహ్లాదునకు నుపదేశింపుండని యనుజ్ఞఁ జేసిన వారును నతనికిఁ ద్రివర్గంబు నుప
దేశించిన నతండును రాగద్వేషంబుల చేత విషయాసక్తులయిన వారికి గ్రాహ్యంబులయిన ధర్మార్థకామంబులు దనకును గ్రా
హ్యంబులని యును వ్యవహారప్రసిద్ధికొఱకైన భేదంబు గాని యాత్మభేదంబు లేదని యును నర్థంబుల నర్థకల్పనంబు సేయుట ది
గ్భ్రమంబని నిశ్చయించి గురూపదిష్టశాస్త్రంబు మంచిదని తలంపక గురువులు దమతము గృహస్థకర్మానుష్ఠానంబులకుం బో
యిన సమయంబున॥) క॥ ఆటలకుఁ దన్నురమ్మని। పాటించి నిశాటసుతులు భాషించిన దో। షాటకులేంద్రకుమారుఁడు। పాటవ
మున వారిఁ జీరెఁ బ్రజ్ఞాన్వితుఁడై॥) క॥ చెప్పెదనొక చదువు నిజంబది। చెప్పెడి తగులములు చెవులు దింపరఁ గొనగాఁ। జెప్పెద
మన ఘోడనొజ్జలు। సెప్పెద నొకచదువు వినుఁడు చిత్తములలరన్॥) వ॥ అని గాచకుమారుండు గావునఁ గరుణించి సంగడికాం
డ్రతో నగియెడు చందంబునఁ గ్రీడలాడుచు సమానవయస్కులైన దైత్యసమూహుల కెల్ల నేకాంతంబున నిట్లనియె॥) ఉ॥ బాల
కులార రండు మన ప్రాయము బాలురుకొందఱుర్విలోఁ। గూలుటఁ గంటిరే గురుఁడు క్రూరుఁడు నర్థచయంబు నందుమ। శ్నేలత
నర్థకల్పనముఁ జెప్పెడి గ్రాహ్యము గాదు శాస్త్రముల్। మేలెఱిగించెదన్ వినుఁడు మీకు నిరంతరభద్రమయ్యెడిన్॥…………

వ॥ వినుఁడు సకలజన్మంబులందును ధర్మార్థాచరణకారణంబయిన మానుషజన్మంబు దుర్లభంబందుఁ బురుషత్వంబు దుర్లభం
బదియు శతవర్షపరిమితంబయిన జీవితకాలంబు నియతంబై యుండు నందు సగము అంధకారబంధురంబయిన రాత్రి రూపంబున

నిద్రా దివ్యవహారంబుల నిరర్థకంబయినను జిక్కిన పంచాశద్వత్సరంబులందును బాల్య యౌవన కౌమార కైశోరవయోవిశేషంబుల వింశతిహాయనంబులు గడచు కడమ ముప్పదియబ్దంబులును ఇంద్రియంబులచేతఁ బట్టువడి దురవగాహంబయిన కామక్రోధలోభమదమోహమదమత్సరంబులను పాశంబులఁ గట్టువడి విడివడ సమర్థుండు గాక ప్రాణంబులకంటె మధురాయమానయైన తృష్ణవలోనై భృత్యతస్కరవణిక్కర్మంబులఁ బ్రాణహానియైన నంగీకరించి పరగార్థంబుల నర్థింపుచు రహస్యసంభోగచాతుర్యసౌందర్యవిశేషంబుల ధైర్యవల్లికాలవిత్రంబులయిన కళత్రంబులను మహనీయమంజులమధురాలాపంబులం గలిగిన సుతులును శిశువులును శీలవయోరూపధన్యలగు కన్యలను వినయవివేకవిద్యాలంకారులయిన కుమారులను కామితఫలప్రదాతలగు భ్రాతలను మనుత్సప్రేమదైన్యజనకులయిన జననీజనకులను సకలసౌజన్యసింధువులయిన బంధువులను ధనకనకవాహనసుందరంబులయిన మందిరంబులను సుకరంబులయిన పశుభృత్యనికరంబులను వంశపరంపరాయత్తంబులయిన విత్తంబులను వర్జింపలేక సంసారంబు నిర్జింపను పాయంబుఁ గానక దంతువర్గంబు నిర్గమద్వారశూన్యంబయిన మందిరంబుఁ జేరి చిక్కువడి వెడలలేక పాటవంబు సాలక తగులువడు కీటకంబు చందంబున గృహస్థుండు స్వయంకృతకర్మబద్ధుండయి శిశ్నోదరాదిసుఖంబులఁ బ్రమత్తుండయి నిజకుటుంబపోషణపారవశ్యంబున విరక్తిమార్గంబుఁ దెలియ నేరక స్వకీయపరకీయభిన్నభావంబున నంధకారంబు నం బ్రవేశించుఁ గావునఁ గౌమారసమయంబున మనీషాగరిష్ఠుండై పరమభాగవతధర్మంబనుష్ఠింపవలయు దుఃఖంబులు వాంఛితంబులు గాక చేరుభంగిని సుఖంబులు గాలానుసారంబులై లబ్ధంబులగుం గావున వృథాప్రయాసంబున నాయువ్యయంబు సేయందగదు మహాభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు సుహృదుండగు దేహికి దేహావసానపర్యంతంబు నారాయణచరణారవిందంబు సేవనంబు కర్తవ్యంబు. సీ॥ కంపసేయునవారు గుణములు గృహస్థులై విఫలులై గాకొన్న వెత్తకనము। భద్రాఢ్యులై యుండి పాయరుసంసారపథంబు నూరక పట్టువడిరి। కలయోనులందెల్ల గర్భావ్యవస్థలఁ బొరయుచుండు దేహియై పుట్టుచుండు। దన్నెఱుంగడు కర్మతంత్రుఁడై కడపటి ముట్టడు భవశతములకు నైన। దీనిశుభము లేదు దివ్యకీర్తియు లేదు। జగతి బుట్టి పుట్టి చచ్చి చచ్చి। సారలనేలవనముఁ బుట్టని చావని। త్రోవ వెదకికొను వివేకబుద్ధి॥ శా॥ హాలాపానవిజృంభమాణమదగర్వాతీత దేహాల్లస। ద్బాలాలోకనశృంఖలాసిచయసంబంధాత్ములై లేశముల్। వేలానిస్సరణంబుఁ గానక మహావిద్యాంసుడుం గామినీ। హేలాకృష్ణకురంగశాబకములై హీనస్థితిం బొంటిరే॥ గీ॥ విషయసక్తులయిన విబుధాహితులతోడి। మనికి వలదు ముక్తిమార్గ వాంఛ। నాదిదేవు విష్ణునాశ్రయింపు డుముక్తి। సంగజనులఁ గూడి శైశవమున॥ వ॥ కావున విషయంబులఁ జిక్కువడిన రక్కసులకు హరిభజనంబు శక్యంబు గాదు కమ్యానుయ్యాను బహుతరప్రయాసగమ్యమని తలంపరేని జెప్పెద సర్వభూతాత్మకుండైన సర్వదిక్కాలసిద్ధుండు బ్రహ్మాదులు గాకలచరాచరస్థూలసూక్ష్మజీవసంఘంబులందును అంభోవాయుసంభిన్నీగగనతేజంబులనియెడు మహాభూతంబులందును భూతవికారంబులయిన ఘటపటాదులందును గుణసామ్యంబయిన ప్రధానమందును గుణవ్యతిరిక్తంబయిన మహత్తత్త్వాదియందు రజస్సత్త్వతమోగుణంబులయందును భగవంతుండవ్యయుండీశ్వరుండు పరమాత్మ పరబ్రహ్మ మనియెడు వాచకశబ్దంబులం గేవలానందస్వరూపకుండు నవికల్పితుండును నిర్దేశ్యుండునను పరమేశ్వరుండు త్రిగుణాత్మకంబయిన తనదివ్యమాయచేత నంతర్హితైశ్వర్యుండై వ్యాప్యవ్యాపకరూపంబులం జేసి దృశ్యుండును ద్రష్టయు భోగ్యుండును భోక్తయునై నిర్దేశింపందగి వికల్పితుండై యుండు దత్కారణంబున నాసురభావంబు విడిచి సర్వభూతంబులందును దయాసుహృద్భావంబులు కర్తవ్యంబులు దయగలిగిన నధోక్షజుండు సంతసించు ననంతుండాద్యుండు హరి సంతసించిన నలభ్యంబెయ్యదియు లేదు జనార్దనచరణసరసీరుహయుగళస్మరణసుధారసపానపరవశులమై తిమేటి మనసులై వవశంబున కాంక్షితంబులై సిద్ధించు ధర్మార్థకామంబులు ను కాంక్షితంబై సిద్ధించు మోక్షంబున నేలఁ త్రివర్గంబును నాత్మవిద్యయుం దర్కదండనీతియు జీవికాదులన్నియును త్రైగుణ్యవిషయంబులయిన వేదంబులవలనం బ్రతిపాద్యంబులు నిస్త్రైగుణ్యలక్షణంబున నంబరమపురుషుండయిన హరికి నాత్మసమర్పణంబు సేయుటయే పరమాత్మతత్త్వజ్ఞానోదయంబున నంజేసి స్వపరభ్రాంతి జేయక పురుషుండు యోగావధూతత్వంబున నాత్మవికల్పభేదంబు నంగలలోఁ గన్నవిశేషంబు భంగిఁ దథ్యంబనక మిథ్యయని తలంచు నని మరియు బ్రహ్లాదుండిట్లనియె॥ మ॥ నరుఁడుం దానును మైత్రితో మెలఁగుచో నారాయణుండింతయుఁ। వరుసన్నారదసంయమీశ్వరునకుం వ్యాఖ్యానముం జేసెముల్। హరిభక్తాంఘ్రిపరాగశుద్ధతను లేకాం

తుల్ ప్రవహింపఁ జనుల్ పరతత్త్వజ్ఞులు గాని నేరరు మదిన్ భావింప నీ జ్ఞానమున్॥)వ॥ తొల్లి నేను దివ్యదృష్టిగల నారదమహాము
నివలన సవిశేషంబయిన యీ జ్ఞానంబును బరమభాగవతధర్మంబును వింటిననిన వెఱఁగుపడి దైత్యబాలకులు ప్రహ్లాదున
కిట్లనిరి॥)ఉ॥ మంటిమి కూడి భార్గవకుమారకులొద్ద ననేకశాస్త్రముల్ । వింటిమి లేదు సద్గురుఁడు వేఱొకఁ డెన్నఁడు రాజశాల
ము। కంటికి నైన రాఁడు సొరఁగా వెలికిం జనరాదు నీకు నీ। కొంటిక వృత్తి నెవ్వఁడు ప్రగల్భుఁడు నీ కెఱిఁగించె నేర్పునన్॥
క॥ సేవింతుము నిన్నెప్పుడు । భావింతుము రాజవనుచు బహుమానంబుల్ । గావింతుము తెలియుము మాకింత నిజప్రకాశ మేక్రి
య గలిగెన్॥)వ॥ అని యిట్లు దైత్యనందనులు దన్నడిగినఁ బరమభాగవతకులాలంకారుండయిన ప్రహ్లాదుండు నగుచు నప్పు డపూ
ర్వంబునందు వినంబడిన నారదు మాటలు దలంచి యిట్లనియె॥)శా॥ అక్షీణోగ్రతపంబు మందరముపై సల్పం దివౌకస్సుధా
శౌంతిం జనియుండ జీమ గమిచేతన్ భోగి చందంబునన్ । భక్షింపంబడెఁ బూర్వపాపముల చేఁ బాపాత్ముఁ డుండంచు ముల్ । చ
క్షుస్సంఘము మీఁ గనిర్జరులు సంరంభించి యుద్ధార్థులై॥) శా॥ ప్రస్థానోచిత భేరీ భాంకృతులతోఁ బాతాళ రియుండా ఎశౌ । ర్య
స్థైర్యంబున నేఁగు దెంచినఁ దదీయాటోపవిభ్రాంతులై । స్వస్థానంబుల్ దిగనాడి పుత్రధనయోషామిత్ర సంపత్, ప్రస్థా
నంబులు డించి పాఱి రసురుల్ ప్రాణావనోద్యుక్తులై॥) మత్తకోకిల॥) ప్రల్లదంబున వేల్పులుకదిఁ బా) రాజనివాసమున్ ।
గొల్లపెట్టి సమస్తవిత్తముఁ గూరతంగొనిపోవఁగా । నిల్లుఁ జొచ్చి పిశంకుఁ డైయును రేశ్వరుం డదలించిమా । తల్లి దా జెఱ బ
ట్టి సగ్గునతప్తయై విలపింపగాన్॥)వ॥ ఇట్లు సురేంద్రుండు మాతల్లిని జెఱఁగొనిపోవుచుండ నప్పుడు దయారసంబున నరుగు
యు మోఱయిడిన తెరవు రదైవయోగంబున నారదుండు వచ్చి యిట్లనియె॥)ఉ॥ స్వర్గనివాసాధినాథ సురసత్తమ వేల్పుల
లోనమిక్కిలి । నిర్భర పుణ్యమూర్తి వినునీతి విమానిని బట్టనేల నీ । కగ్గలినాతురన్ విడువు కల్మషమాననరాలు గామునీ మ
ర్యరరోషమున్ నిలుపు కుర్రయుండై నని లింప వైరిపై॥) అనిన వేల్పులతపసికి వేయికన్నులరవ రయిట్లనియె॥) ఉ॥ అంతనిధాన
మైన దితిజాధిపు వీర్యము దీనికుక్షిని । త్యంతసమృద్ధినొందెడిమహాత్మకుఁ గావున దత్ప్రసూతిపర్యంతము బద్ధఁ జేసి జనితా
ర్భకు వజ్రపుధారఁ ద్రుంచిని । శ్చింతుఁడనై తుది న్విడుతు సిద్ధము దానవరాజవల్లభన్॥) అనిపలికిన వేల్పు ఱేనికిఁ దపసి యిట్ల
నియె॥)శా॥ నిర్భీకుండు ప్రశస్తభాగవతుఁ డున్నిద్రైకరాజన్యాంతరా । విర్భూతాచ్యుతపాదభక్తిని మహామావిష్ణుండు దై
త్యాంగనా । గర్భస్థుండు సుబాలసుండు బహుసంగ్రామాన్యుపాయంబులన్ । మర్త్యభావంబునఁ బొందిచాఁ ద్రిభవస్థోర్ద్ధర్ష
విక్రాంతుఁడై॥)వ॥ అని దేవమునినిర్దేశించిన నతనివచనంబులు మన్నించి నాను హరిభక్తుండుగావున దేవేంద్రుండు భక్తి
భావంబున మాయవ్వను విడిచి వనంగోను యగలోకంబునకుం జనియె మునీంద్రుండు మజ్జననియందుఁ బుత్రికా భావంబుఁ జేసి
యూరడించి నిజాశ్రమంబునకుం గొనిపోయి నీవు పతివ్రతవు నీయుదరంబునఁ బరమభాగవతుండయిన ప్రాణియున్నవాఁ
డుతపోమహత్వంబునం గృతార్థుఁ డయి నీ పెనిమిటి రాఁగలండం దాఁక నీ వెక్కడనుండుము నీకు సమ్మతించి॥)శా॥ యోషారత్న
మునాఁడు దేవతపిశాలోద్యోగమాత్రల్లి యై । ర్య్వమున్యంబున నాథురాక నదిలో వాంఛించి నిర్దోషయై । యీపద్ధ్వతి యులేక గ
ర్భపరిరక్షేచ్ఛన్ విచారించి తా । శుశ్రూషం జేయుచుండె నారదునకున్ సువ్యక్తశీలంబునన్॥) వ॥ ఇట్లు దపమునకుఁ బరిచర్యఁ జే
యుచున్న దైత్యరాజకుటుంబినినాశ్రితరక్షావిశారదుండయిన నారదుండు నిజసామర్థ్యంబున నభయంబిచ్చి గర్భస్థుండ
యిన నన్నునుద్దేశించి ధర్మతత్త్వంబును నిర్మలజ్ఞానంబును నుపదేశించిన నమ్మునీంద్రుని యనుగ్రహంబువలనఁ జిరకాలంబునాటి విని కియుం గావు
న నాఁడు వినియుండుటం జేసి పరిపాటిఁ దప్పి సూటి లేక వఱచె నారదుండు నాయెడఁ గృప గలిగిమిత్రంబున॥...... ....
క॥ వెల్లిగొనినాటనుండియు । నుల్లసితంబయిన దైవయోగంబునఁ శోభిల్లెడు మనిమిత సంతతియు । నుల్లంబున మఱుపుఁ బుట్టదో
కనాడైనన్॥)గీ॥ వినుఁడు నాదుపల్కు విశ్వసించితిరేని । సతులకైన బాలజనులకైన । దెలియవచ్చు మేలు దేహాద్యలంకార ।
దళన నిపుణమైన తపసి మతము॥)వ॥ అని నారదోక్తప్రకారంబున బాలకులకుఁ బ్రహ్లాదుండిట్లనియె నీశ్వరమూర్తియైన కాలం
బు వంజేసి వృక్షంబులకు గలుగుచుండఁ ఫలంబున కు జన్మసంస్థానవర్ధనాపక్షయ క్షయ) పాక నాశంబులు ప్రాప్తంబులయిన తెఱం
గున దేహంబునకుం గాని షడ్భావవికారంబు లాత్మకు లేవు ఆత్మ నిత్యుండు క్షయరహితుండు శుద్ధుండు క్షేత్రజ్ఞుండు గగనా
దులకనాశ్రయుండు గ్రియాశూన్యుండు స్వప్రకాశుండు సృష్టిహేతువు వ్యాపకుండు నిస్సంగుండు పరిపూర్ణుండు నొక్కరుండనిని
వివేకసమర్థంబులగు నాత్మలక్షణంబులు పండ్రెండు నెఱుంగుచు దేహాదులందు మోహజనకంబులగు నహంకారమమకా
రంబులు విడిచి పసిండిగనులు గల నేలలు నవిద్యాజ్ఞానకనక లేశంబుల పాషాణాదులందుఁ బుటంబు వెట్టి వహ్నియోగంబు

నగు లింగమాది హేమకారకుండు పాటవంబున హాటకంబుఁ బడయు భంగి నాత్మకృత కార్యకారణంబుల నెఱింగెడి నేర్పరి దేహంబునందాత్మసిద్ధిఁ బొందు నైన నయ్యది యెట్లనిన మూలప్రకృతియు మహదహంకారంబులు పంచతన్మాత్రంబులు నను నెనిమిదియుఁ బ్రకృతులనియు సత్త్వరజస్తమంబులు మూఁడును బ్రకృతిగుణంబులనియుఁ గర్మేంద్రియంబులైన వాక్పాణిపాదపాయూపస్థలును జ్ఞానేంద్రియంబులైన శ్రవణత్వక్చక్షురసనాఘ్రాణంబులును మనంబును మహీసలిలతేజోవాయుగగనంబులును నను పదాఱును వికారంబులనియుఁ గపిలాది పూర్వాచార్యులచేతం జెప్పంబడియె సాక్షిస్వరూపంబున నీ యిరువదెనిమిదింటిని నాత్మ గూడియుండు సెక్కంటి కూటువ దేహమాదియు జంగమస్థావర రూపంబుల రెండువిధంబులగు మూలప్రకృతి మొదలైన వర్గంబులకు వేఱై మణిగణంబులు జొచ్చియున్న సూత్రంబు చందంబున నాత్మ యిన్నిటియందును జొచ్చి దీపించు నాత్మకు జన్మస్థితిలయంబులు గలవను మిథ్యాతత్త్వరులుగాక వివేకశుద్ధమైన మనంబు నవిచారించి దేహంబునందాత్మ వెదకవలయు నాత్మకు నవస్థలు గలయట్లుండుఁ గాని యవస్థలు లేవు జాగరణస్వప్నసుషుప్తుల ననువృత్తులెవ్వని చేత నెఱుంగంబడు నతండాత్మ యండ్రు సుసుమధర్మంబులు మనగంధంబుల చేత గంధాశ్రయుండైన వాయువు నెఱింగెడు భంగిఁ ద్రిగుణాత్మకంబులై కర్మజన్యంబులైన బుద్ధిభేదంబుల నాత్మ నెఱుంగందగునని చెప్పి॥

సీ॥ సంసారమిది బుద్ధిసాధ్యము గుణకర్మగణబద్ధ మజ్ఞాన కారణంబు। కలవంటిదింతియ కానిని క్కముగాదు సర్వార్థములు మనస్సంభవములు। స్వప్నజాగరములు సనుము బుద్ధిశూన్యుఁడగు పరమునికి గుణాశ్రయమున। భవవినాశంబులు పాటిల్లిన ట్లుండు పట్టి మూఁడిరలేవు బాలురార। కడఁగి త్రిగుణాత్మకములయిన కర్మములకు। జనకమైవచ్చు నజ్ఞానసముదయమును। ఘనతరజ్ఞానవహ్నిచేఁ గాల్చి పుచ్చి। కర్మవిరహితులై హరిఁ గనుట మేలు॥ వ॥ అదిగావున గురుశుశ్రూషయు సర్వలాభసమర్పణంబును సాధుజనసంగంబును ఈశ్వరప్రతిమారాధనంబును హరితత్పరత్వంబును వాసుదేవుని యందలి ప్రేమయును నారాయణగుణకర్మకథానామకీర్తనంబును వైకుంఠ చరణకమలధ్యానంబును విశ్వంభరమూర్తి విలోకనపూజనంబులును మొదలైన విజ్ఞానవైరాగ్యలాభసాధనంబులయిన భాగవతధర్మంబులఁ జేయు నతిగ గలిగి సర్వభూతంబులయందు నీశ్వరుండు భగవంతుం డాత్మగలండని సన్మానంబు సేయుచుం గామక్రోధలోభమోహమదమత్సరంబులం గెలిచి యింద్రియవర్గంబును బంధించి భక్తి సేయుచుండ నీశ్వరుండై సవిష్ణుదేవునియందు మలగతి సిద్ధించు॥ సీ॥ దనుజారిలీలావతారంబులందును శౌర్యకర్మంబులు సద్గుణములు। విని భక్తుఁడగువాఁడు వేడ్కతోఁ బులకించుఁ గన్నుల హర్షాస్రుకణములొలుక। గద్గదస్వరమునోఁ గనులాతఁ వైకుంఠవరద నారాయణ వాసుదేవ। యనుచును త్రిలిపాడు నాడు నాక్రోశించు వగు చింతనము సేయు నతియోగ్యుఁ డుఁ అలుకొని యుండుఁ దనలోన మాటలాడు। వేల్పు సోకిన పురుషుని వృత్తిఁ దిరుగు। బంధములు వాసి యజ్ఞానపటలిఁ గాలి। విష్ణుఁ బ్రాపించుఁ దుదిభక్తి వదలఁడగుచు॥ వ॥ కావున రాగాదియుక్తమనస్కుండై నశరీరికి సంసారచక్రనివర్తకంబైన హరిచింతనంబు బ్రహ్మమంగళ నిర్వాణసుఖమని బుధులు దెలియుదురు హరిభజనంబు సుకరంబుగాదు హరి సకలప్రాణిహృదయంబులయందు ననంతరస్వామియై యాకాశంబు భంగిను న్నాఁడు విషయారాధనంబుల నయ్యెడిదిలేదు నిమిషభంగుర ప్రాణంబు లును మర్త్యులకు నానాస్పదంబులగు చంచలంబులయిన పుత్రమిత్ర కళత్ర పశుభృత్య బలబంధు రాజ్యకోశ మణిమందిర మంత్రి మాతంగ వాజి ప్రముఖ విభవంబులు నిరర్థకంబులు యాగప్రముఖ పుణ్యలబ్ధంబులయిన స్వర్గాదిలోకభోగంబులు నశ్వరంబులు నక్షయంబులుగా నిత్యంబులుగాఁ బునరుత్పాద్యంబులుగావని యభివర్ణించి కర్మంబులాచరించి యమోఘంబులయిన ఫలంబుల నొందుకర్మంబులు గోరకం జేయు నయ్యుఁ గోరి చేసిన మంఖంబులు ప్రాపించు బురుషుండు దేహంబునోఁ అసనోగంబు లనపేక్షించు దేహంబు నిత్యంబు గాదు తోడరాదు మృతుండయిన దేహమును శునకాదులు భక్షించు దేహి గర్మంబులాచరించి కర్మబద్ధుండయి క్రమ్మఱం గర్మానుసారంబైన దేహంబుఁ దాల్చు నజ్ఞానంబునం జేసి పురుషుండు గర్మదేహంబుల విస్తరించు నజ్ఞానతంత్రంబులు ధర్మార్థకామంబులు జ్ఞానలభ్యంబు మోక్షంబు మోక్షప్రదాతయగు హరి సకలభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు దన చేత నైన మహాభూతంబులతోడ జీవసంజ్ఞితుండయి యుండు నిష్కాములై హృదయగతుండయిన హరిని జభక్తిని భజింపవలయు॥ క॥ దానవదైత్యభుజంగమ। మానవ గంధర్వ సుర సమాజములో లక్ష్మీనాథు చరణకమల। ధ్యానంబున నెవ్వఁడయిన ధన్యత నొందున్॥ క॥ దివిజుఁడు వ్రతములఁ గ్రతువులఁ। జీకొం కుదానముల శౌచశీలతపములఁ। జీకఁడు వృత్తిని భక్తిని। జిక్కున్ నక్కయ నచ్యుతుండు సిద్ధము సుండీ॥ క॥ [illegible]

ము। చాలదు దేవత్వమధిక శాంతత్వంబున్। జాలదు హరి మెప్పింపన్। జాలోద్యములారభక్తి చాలిన భంగిన్॥ గీ॥ దనుజభుజ
గ యక్ష దైత్య మృగాభీర। సుందరీ విహంగ శూద్ర శబరు। లయినఁ బాపజీవులైన ముక్తిని బొందరే। యఖిలజగము విష్ణుఁ డనుచుఁ ద
లది॥ క॥ గురువులు మిమునులోఁబడి। తెరువులు సెప్పెదరు విష్ణుదివ్యపదవికిన్। దెరువులు సెప్పరు చీకటిఁ। బరువులు వెట్టంగ
నేల బాలకులారా॥ క॥ తేజస్సులు సకలంబుల। నిండాచార్యులకుఁ బలనేకతము నకున్। రండు విశేషముఁ జెప్పెద। సొంపుగ
ల్లవి వారుకర్మపుంజము పాలై॥ క॥ ఆడుదము మునునము హరిరతి। బాడెద మేప్రొద్దు విష్ణుభద్రయశంబుల్। వీడఁద ముదనుజ
సంగతిఁ। గూడక ముకుంద భక్తికోటర్ సూటిన్॥ క॥ విత్తము సంసృతి పటలము। వృత్తము కామాది వైరివర్గంబులనే। చిత్త
ము చిత్తము హరికిని। జొత్తము నిర్వాణపదము శుభ నుగుమానకుఁడా॥ వ॥ అని యిట్లు రహస్యంబునఁ బ్రహ్లాదుండు నయ్యా వేళ
లరాక్షసకుమారులకు నపవర్గమార్గంబు నెఱుంగించిన వారును గురుశిక్షితంబైన చదువులు సాలించి నారాయణభక్తిం జిత్తం
బులం గీలించియుండుటం జూచి వాగలయే కొంత భావంబుఁ దెలిసి వెఱచి వచ్చి శుక్రాచార్యనందనుండు శక్రవైరి కిట్లనియె॥
శా॥ ఎక్కో బాలుర నెల్లనీ కొడుకు చేరంజీరి లోలోన నా। శిక్షామార్గము లెల్లఁ గల్లలనియా తేపించి తానందఱన్। మోక్షో
యత్తులఁ జేసినాఁడు మనసున్ మోసంబు వాటిల్లెనీ। శత్రుత్వంబునఁ జక్కఁ జేయవలయుం దైతేయవంశాగ్రణీ॥ క॥ ఉల్లసిత
విష్ణుకథనము। లెల్లప్పుడు మాకుఁ జెప్పఁడీగురుఁ డనిన। న్నుల్లంఘించిక మారకు। లొల్లగు చదువంగ దానవోత్తమ వింటే॥ క॥
ఈ తుగఁదుద మధురిపుకథనము। పీడువఁడు జడుపగిదిఁ దెలుగుపిక సనమున నే। నొడిపిన నొడువులు నొడవఁడు। మడుకనిఁ జదివిం
పమాకు దుర్లభ మధిపా॥ క॥ పొక్కఁ పురక్కఁ సభలమునఁ। బెక్కురుజ స్వాంచిరిం మఁ జీరాఁ బనిని। నిక్కఁ ఫుమస్కఁ వఁగొలి
చెడు। నెక్కఁడి సుతుఁ గంటి రాక్షసేశ్వర వింటే॥ వ॥ అనియిట్లు గురుసుతుండు సెప్పిన యాత్మజు విరోధ వ్యవహారంబులు
కర్ణరంధ్రంబులం దుగ్రప్రహారంబులై సోఁకిన ముమిట్టిపడి పాదతాడితంబై భుజంగంబు భంగిఁ బవన ప్రేరితంబైన దవా
నలంబు చందంబున దండతాడితంబై కేసరి వంబు గ్రిపడి రోషావేశ జాజ్వల్యమాన చిత్తుండును పుత్రసంహారో
ద్యోగియుక్తుండును కంపమాన గాత్రుండును నరుణకృత నేత్రుండునై కొడుకు నురప్పించి సమానకృత్యంబులు దప్పించిని
ర్దయుండయి యశనిసంకాశ భాషణంబుల నదల్చుచు॥ శా॥ సూనున్ శాంతగుణప్రధానునిఁ సంశుద్ధాంచితజ్ఞానునిన్। జ్ఞానా
రణ్యాకృశానువంజలిపుటీసంభాజమానున్ సదా। శ్రీనారాయణపాదపద్మయుగళీ చింతామృతాస్వాదనా। ధీనున్ ధిక్కృ
రణంబుఁ జేసి పలికెం దేవాహితుండు గ్రుద్ధుఁడై॥ సీ॥ అస్మదీయంబగు నాదేశమునఁ గాని మిక్కిలి రవి మింట మెఱయ వెఱచు। న
న్ని కాలములందు ననుకూలుఁడయి గాని విన్వేషమునఁ గాలి వీవ వెఱచు। మత్ప్రతాపానలమందీకృతార్చియై వచ్చలవిడిన
గ్ని వెలుగ వెఱచు। నతిభీతుఁడయి నా యాజ్ఞనుల్లంఘించి శమనుండు ప్రాణులఁ జంప వెఱచు। నింద్రుఁ డాదలనా మ్రోల నేత్ర
వెఱచు। నమరకిన్నర గంధర్వ యక్ష విహగ। నాగవిద్యాధరావళి నాకు వెఱచు। నేల వెఱవవు కృపలు వనీకేదిదిక్కు॥ ....
శా॥ ప్రజ్ఞావంతులు లోకపాలకులు శుంభద్వేషులై యుండుదీ। యాజ్ఞాభంగము సేయనోపరు మహోపాసాంగ వృష్టిన్వ వే।
కజ్ఞానచ్యుతమై జగత్త్రితయముం గంపింపనిట్టిన్నా। నాజ్ఞోల్లంఘన మెట్లు చేసితివి సాహంకారతన్ దుర్మతీ॥ శా॥ కంఠక్షో
భము గాఁగ నెత్తిలి మహోగాఢంబు గాడింభవై। కుంతుం జెప్పెదు దుర్గయుండనుచు వైకుంతుండు పీర వ్రతో। తర్కింతాబంధురు
డేని నేసముల ఖండింపఁ దండింపఁ గాఁ। గుంతీభూతుఁడు గాక రావలదె మద్ఘోరాహవ క్షోణికిన్॥ శా॥ ఆచార్యోక్తము
మాని బాలురకు మోక్షాసక్తిఁ బుట్టించి నీ। వాచాలత్వముఁ జూపి విష్ణుని హితున్ వర్ణించి మద్దైత్యవం। శాచారంబులు నీరు జే
సితివి మహాధాత్ముంగులద్రోహి నీ। న్నీ చుంజం పుట మేలు చంపి కులమున్నిర్దోషముం జేసెదన్॥ క॥ దిక్కులు గెలిచితిని న్నియుం
దిక్కెవ్వఁడు రోరి నీకు దేవేంద్రాదుల్। దిక్కుల రాజులు వెఱతురు। దిక్కెఱుఁగక కొలుతురితఁడె దిక్కని నన్నున్॥ క॥ బలవం
తుఁడ నే జగముల। బలములతోఁ జనకవీరభావమున మహా। బలులం జయించితి నెవ్వని। బలమున నాడెదవు నాకుఁ బ్రతివీరుఁడ
వై॥ అని చండ్రికి మెల్ల మెల్లన వినయంబుతోఁ గొడుకిట్లనియె॥ క॥ బలయుతులకు దుర్బలులకు। బలమెవ్వఁడు నీకు నాకు బ్ర
హ్మాదులకున్। బలమెవ్వఁడు ప్రాణులకును। బలమెవ్వఁడటి విభుఁడు బలము సురేంద్రా॥ క॥ దిక్కులు కాలములో నే। దిక్కు
న లేకుండుఁ గలుగు దిక్కులు మొదలై। దిక్షుగలేఁ వారికి। దిక్కెవ్వఁడు దియదియనాఁ దిక్కు మహాత్మా॥ సీ॥ కాలరూపంబు
లఁగల విశేష బులన లఘుగణాశ్రయుండు మునవిభుఁడు। సత్వబలేంద్రియ సహజప్రభావాత్ముఁడై వినోదంబుల నఖిలజగ
ముఁ గల్పించు రక్షించు ఖండించు నవ్వయుఁ డన్నిరూపములందు నతఁడు గలఁడు। చిత్తంబు సమముగాఁ జేయుము మార్గంబుఁద

ప్పివర్తించు చిత్తంబుకంటె। వైరులెవ్వరు చిత్తంబు వైరిగాక। చిత్తమును నీవు వశముగాఁ జేయుమయ్య। మదయుతాసుర భా
వంబు మానుమయ్య। యయ్య నీ మ్రోల మేలాడరయ్య జనులు.॥ ఉ॥ లోకములన్నియుం గడియలోన జయించినవాఁడ విం
ద్రియానీకము చిత్తముం గెలువ నేరవు నిన్ను నిబద్ధుఁ జేయు నీ। భీకర శత్రులార్వురఁ బ్రభిన్నులఁ జేసినఁ బ్రాణికోటిలో। నీకు
విరోధి లేఁడొకఁడు నేర్పునఁ జూడుము దానవేశ్వరా॥ క॥ పాలింపుము శేముషి నను। న్మూలింపుము కర్మబంధములు సమదృష్టిం।
జాలింపుము సంసారము। గీలింపుము హృదయమందుఁ గేశవు భక్తిన్॥ అనినఁ బరమభాగవత శేఖరునకు దోషాచర శేఖరుం
డిట్లనియె.॥ క॥ చంపినఁ జచ్చెద ననుచును। గంపింపక నోరిపలువక తినోక్తులనం। గుంపించెను చాపురుషం। దెంపరివై పదరు వా
నిఁ దెలియఁగునఁ గుమతీ॥ శా॥ నాతోడం బ్రతిభాషలాడెదు జగన్నాథుండు నాకంటె నీ। భూతశ్రేణికి రాజు లేఁడొకఁడు సంపూర్ణ
ప్రభావుండునా। భ్రాతం జంపిన మున్నె నే వెదకితిం బల్మారు నారాయణుం। డేతద్విశ్వములోన లేఁడు మరి వాఁ డెందుండు
రా దుర్మతీ॥ క॥ ఎక్కడఁ గలఁడే క్రియ నే। చక్కి నివర్తించు నెట్టి జాడను వచ్చుం। జిక్కఁడు తున్నున విష్ణుని। బెక్కులు ప్రేలెదవు
వాని భృత్యుని పగిదిన్॥ వ॥ అని యిట్లు హరికింకరుండు శంకింపక హర్షపులకాంకుర సంకలిత విగ్రహుండై యాగ్రహంబు లేక హృ
దయంబునఁ గేశవు నిండలంచి నమస్కరించి బాలవర్తనంబుల నర్తనంబులు సేయుచు నిట్లనియె॥ మ॥ కలఁడంభోధిఁ గలండు గా
లిఁ గలఁ డాకాశంబునం గుంభినిం। గలఁ డగ్నిం దిశలం బగళ్ల నిశలం ఖద్యోత చంద్రాత్మలం। గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రి
లింగవ్యక్తులం దంతటం। గలఁ డీశుండు గలండు తండ్రి వెదకంగా నేల యీ యా యెడన్॥ క॥ ఇందుఁ గలఁ డందు లేఁ డని। సందేహము
వలదు చక్రి సర్వోపగతుం। డెందెందు వెదకి చూచిన। నందందే గలఁడు దానవాగ్రణి వింటే॥ అని యిప్పథంబున॥ మ॥ హరి స
ర్వాకృతులం గలం డనుచుఁ బ్రహ్లాదుండు భాషింప స। త్వరుఁడై యెందును లేఁడు లేఁడని సుతున్ దైత్యుండు దర్జింప శ్రీనరసిం
హాకృతి నుండె నచ్యుతుఁడు నానాజంగమస్థావరో। త్కరగర్భంబుల నన్ని దేశముల నుద్దండ ప్రభావంబునన్॥ అయ్యవస
రంబున దానవేంద్రుండు॥ క॥ డింభక సర్వస్థలముల। నంభోరుహనేత్రుఁ డుండు ననుచు మిగుల సం। రంభంబునఁ బలికెద వీ।
స్తంభంబునఁ జూపఁ గలవె చక్రిం గికురన్॥ క॥ స్తంభమునఁ జూపవేనియుఁ। గుంభిని నీ శిరముఁ ద్రుంచి కూల్పఁగ రక్తారంభంబున
వచ్చి హరి ప్రారంభంబున నడ్డపడఁగ శక్తుఁడగునే॥ అనిన భక్తవత్సలుండగు శ్రీహరికిఁ బరమభక్తుండగు ప్రహ్లాదుండిట్లని
యె॥ శా॥ అంభోజాసనుఁ డాదిగాఁ దృణపర్యంతంబు విశ్వాత్ముఁడై। సంభావంబున నుండు ప్రోడ విపులస్తంభంబులో నుండఁ
డే। స్తంభాంతర్గతుఁ డయ్యు నుండుట యసేనం జేహామున్ లేదని। స్తంభత్వంబున నేఁడు గానఁబడుఁ బ్రత్యక్ష స్వరూపంబు
నన్॥ వ॥ అని పలికి కరాళించి గ్రద్దన లేచి దిగ్గి యడిగ్గనుచుఁ గికియొత్తి శేకినఖడ్గంబుఁ గేలనమర్చి ర్యులిపించుచు మహాభాగవ
తశిఖామణియైన ప్రహ్లాదుని నిరాకరించుచు॥ మ॥ వినరా డింభక మూఢచిత్త గిరిసుర్వీ పుంపువిశ్వాత్మకుం డని భాషించెదవై
ష్ణవింపుఁ గలఁ డేయెంచుక మహోద్రేకివై। నను జేంద్రుండర చేతఁ ద్రెసెను సహాన గ్రప్రభా సంభముం। జన సృగ్భీషణ

శ్రీనరసింహావతారకథాప్రారంభము.

దంభముఁ హరిజనుస్సంరంభమునన్ స్తంభమునన్॥ వ॥ ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమాణ వైరుండును వైరానుబంధజా
జ్వల్యమానరోషానలుండును రోషానలజఘన్యమానజ్ఞానవినయుండును వినయగాంభీర్యధైర్య జేగీయమానహృదయుం
డును హృదయచాంచల్యమాన తామసుండును తామసగుణచంక్రమ్యమాణస్వైర్యుండునై విస్రంభంబున హుంకరించి
బాలుని ధిక్కరించి హరి నిముఁ జూపుమని కనత్కనకమణిమయకంకణక్రేంకారశబ్దపూర్వకంబుగ దిగ్దంతిదంత భేదనపా
టవ ప్రశస్తంబగు హస్తంబున సభామంటపస్తంభంబు వ్రేసిన వ్రేటులోడన దశదిశలును మిణుగురులు సెదరఁ జిటిలిపడి బంభజ్వ
మానంబగుచు నమ్మహాస్తంభంబువలన బ్రళయవేళాసంజాతసప్తస్కంధబంధుర సమీరణసంఘటితరజోఘుష్యమాణ మహా
బలాహకవర్గనిర్గతనిబిడనిష్ఠురదుస్సహనిర్ఘాతసంఘనిర్ఘోషనికాశంబులయిన ఛటచ్ఛటస్ఫటస్ఫటధ్వని ప్రముఖభయంకరా
రావపుంజంబులు జంజన్యమానంబులై యెగసి యాకాశకుహరాంతరాళంబు నిరవకాశంబు జేసి నిండినం బట్టుచాలక దో
ధూయమానహృదయంబులై పరవశంబులయి నపితామహమహేంద్రవరుణవాయుశిఖిప్రముఖచరాచరజంతుజాలం
బులతోడ బ్రహ్మాండకటాహంబు పగిలి పరిస్ఫోటితంబుగాఁ బ్రఫుల్లపద్మయుగళసంకాశభాసుర చక్రచాపహలకులిశజలచ
రరేఖాంకిత చారు చరణతలుండును చరణచంక్రమణ సునపీనమితవిశ్వవిశ్వంభరాభారధౌరేయదిక్కుంభికుంభీనసకుంభి
నీదరకూర్మకులశేఖరుండును దుగ్ధజలజాతశుండాలశుండాదండమండిత ప్రకాండ ప్రచండ మహోరుస్తంభయుగళుం

ఝణుఝణఝణాయమానమణికింకిణీగణముఖరితమేఖలావలయవలయితపీతాంబరశోభితకటిప్రదేశంబును నిర్ఝరనిమ్నగావర్తవర్తులకమలాకారగంభీరనాభీవివరంబును ముష్టిపరిమేయవినుతతనుతరస్నిగ్ధమధ్యంబును కులాచలసానుభాగసదృశకర్కశవిశాలవక్షంబును దుర్నదనుజభటధైర్యలతికాలవిత్రాయమానరక్షోరాజవక్షోభాగవిశంకటక్షేత్రవిలేఖనచంచలలాంగలాయమానప్రతాపజ్వలనజ్వాలాయమానశరణాగతనయనచకోరచంద్రరేఖాయమానవజ్రాయుధప్రతిమానభాసమాననిశాతనఖరతరముఖనఖరంబును శంఖచక్రగదాకుంతతోమరప్రముఖనానాయుధమహితమహోత్తుంగమహాశైలశృంగసన్నిభవీరసాగరవేలాయమానమాలికావిరాజమాననిరర్గళానేకశతభుజార్గళంబును మంజుమంజీరమణిపుంజరంజితమంజులహారకేయూరకంకణకిరీటమకరకుండలాదిభూషణభూషితంబును త్రివళీయుతశిఖరిశిఖరాభపరిణద్ధబంధురకంధరంబును ప్రకంపనకంపితపారిజాతపాదపపల్లవప్రతీకాశకోపావేశసంచలితాధరంబును శరత్కాలమేఘజాలమధ్యమధగద్ధగాయమానతటిల్లతాసమానదేదీప్యమానదంష్ట్రాంకురంబును కల్పాంతకాలసకలభువనగ్రసనవిలసనవిజృంభమాణసప్తజిహ్వజిహ్వాతులితతరళతరాయమానవిభ్రాజమానజిహ్వంబును మేరుమందరమహాగుహాంతరాళవిస్తారవిపులవక్త్రనాసికావివరంబును నాసికావివరనిస్సరన్నిబిడనిశ్వాసనికరసంఘట్టనసంక్షోభితసంతప్యమానసప్తసాగరంబును పూర్వపర్వతవిద్యోతమానఖద్యోతమండలసదృక్షసమంచితలోచనంబును లోచనాంచలసముత్కీర్యమాణవిలోలకీలాభీలవిస్ఫులింగవితానరోరుద్యమానతారకాగ్రహమండలంబును శక్రచాపసురుచిరోదగ్రమహాభ్రూలతాబంధబంధురభయంకరవదనంబును ఘనతరగండశైలతుల్యకమనీయగండభాగంబును సంధ్యారాగరక్తధారాధరమాలికాప్రతిమానమహాభ్రంకషతంతన్యమానపటుతరసటాచ్ఛటంబును సటాజాలసంచాలనసంజాతవాతడోలాయమానవైమానికవిమానంబును నిష్కంపితశంఖవర్ణమహోర్ధ్వకర్ణంబును మంథదండాయమానసమంథరవసుంధరాధరపరిభ్రమణవేగసముత్పద్యమానవియన్మండలమండితసుధారాశికల్లోలశీకరాకారభాసురకేసరంబును పర్వాఖర్వశిశిరకిరణమయూఖగౌరతనూరుహంబును నిజగర్జననినదనిర్దళితకుముదసుప్రతీకవామనైరావణసార్వభౌమప్రముఖదిగిభరాజకర్ణకోటరంబును ధవళధరాధరదీర్ఘమదవలోకనీయదేహంబును దేహప్రభాపటలనిర్మథ్యమానపరిపంథియాతుధాననికురంబగర్వాంధకారంబును ప్రహ్లాదహిరణ్యకశిపురంజనభంజననిమిత్తాంతరంగబహిరంగజేగీయమానకరుణావీరరససంయుతంబును మహాప్రభావంబును నైన శ్రీనృసింహదేవుం డావిర్భవించిన నంగనుంగొని॥

క॥ నరమూర్తి గాదు కేవల। హరిమూర్తియుఁ గాదు మానవాకారము కే। సరియాకారము నున్నది। హరిమాయారచితమగు యథార్థము సూడన్॥ (ఉ॥ తెంపున బాలుఁ డాడినసుస్థిరతసర్వగతత్వముం బ్రద। ర్శింపఁ దలంచియుండు నరసింహశరీరముఁ దాల్చి చక్రి శి। క్షింపఁగ వచ్చినాఁడు హరి చేష్టితి యంచుఁ దలంతు నైన నా। సొంపు మఁ దెంపునం దఱుము జూచెదఁ బంతము హారింతుశత్రు నిన్॥

——— ❀ హిరణ్యకశిపు వధ. ❀ ———

వ॥ అని మెత్తంబడని చిత్తంబున గదయెత్తికొని తత్తరంబున నార్చుచు నసంకలితకంఠీరవంబు డగ్గఱు గంధసింధురంబు చందంబున నక్తంచరకుంజరుండు నరసింహదేవుని కెదురు నడిచి తదీయ దివ్య తేజోజాలసన్నికర్షంబునం జేసి దావానలంబు డగ్గఱిన ఖద్యోతంబునుంబోలెఁ గర్తవ్యాకర్తవ్యంబులు దెలియక నిర్గతప్రభుండై యుండె నంత॥ (సీ॥ ప్రకటంబై ప్రళయావసానమున ముర్బ్రహ్మాండభాండావళి। నక మ్రింగియున్న తమిస్రముం జగమును ద్రావించుచోఁ డ్రాక్ సా। త్త్వైకతేజోనిధియైన విష్ణు నెడ నుద్దీపించు నేనష్టమై। వికలంబై చెడుఁగాక తామసులప్రావీణ్యంబు రాజేశ్వరా. వ॥ అంత నద్దానవేంద్రుండు మహాగ్రదండంబగు గదాదండంబుఁ ద్రిప్పి నరహరి గేంపుమి వ్రేసిన నతండు దర్పంబున సర్పంబు నొకసెప్పుఁ సర్పపరిపంథి నేర్పున దితిపట్టిం బట్టుకొనిన మిట్టిపడి నట్టింటి విట్టుకట్టులు కనయ్యసురవరుం డుదృఢబలంబున నిట్టట్టు మిడిసి పట్టు దప్పించుకొని పిడివడి దిటవుం ఖ్వకఁ గుప్పించి యుప్పరంబున కెగిసి విహంగకులరాజచరణనిర్గళిత భుజంగంబు చందంబునఁ దలంగ నంటికి తనభుజాటోపంబు నరకంఠీరవుండు సంతసించి తుండయ్యో వనితలం బికలంగఁ జెలంగుచుఁ దన్ను నిబిడనీరదనికరంబులమాటు వనిలింపులు గుంపులుగొని డాగి మూగి గ్రస్మ్మరనాస్మియజీవనశంకాకళంకితులై నంతనంబుఁ జింతనంబులు సేయుచు నిరీక్షింప దక్షిణ సనుదుడ త్తాడి శేషంబు పలక్షించి ఖడ్గవర్మంబులు ధరియించి భూనభోభాగంబుల విపిధ విచిత్ర లఘునానానువంబులఁ బరిభ్రమణభేదంబులం గరాళవదనుండయి యంతరాళంబున సాళువ డేగ చందంబున సంచరించిన సహింపక (సీ॥ పంచాననోద్ధూత

పావకజ్వాలలు భూనభోంతరమెల్లఁ బూరితములగు। దంష్ట్రాంకుర శ్రేణి ధగధగాయిత దీప్తితో సొంపు నేత్రములందములు
గల। నకనకనగు భోత్కటకేసరగాహతిన భ్రసంఘము విచ్ఛిన్నములయి చెదరఁ। బ్రళయార్క భ్రూచంచలాంచిత భాస్వరములై ఖ
రనఖరోచులు గ్రమ్ముకొనఁ। పెలుచుఘూర్ణిల్లఁ జదిసి భ్రమించి దృష్టిసారించి బోమ గుబులుకొని కెరలి। జిహ్వాయామ సంచలిం
పంచి వేయి నెలుఁగులప ట్టునఁ రసంహరించఁదామించఁ పెంచి॥ క॥ సరసిగొని కేళీలోలుఁడై గోముఖుఁడు దైత్యసంఘంబు నొడిసి యదభంగి॥
న్నరకేసరి పనినొడిసి। యురవిపు నెంచుఁబట్టి నిఖిలసురపడి యొప్పనా॥ క॥ సురద్రాజ వైరిఁ గోఁబడు। బహుభావిత సాధుభక్త
పటలాంబుజము నిల్ల। నరసింహరూపమును వంచ। నిరంతరజిహ్వాసముగ్రతరరంహరణము॥ అంత॥ మ॥ సహాగెం మ్రొడుపా వ్ర
చ్చుకైవడిని బూరా పెల్లు గొన్న సంహరించి నా। గ్రహుసైయామసుపులంమ జేర్చి నిశిసంఘాతంబులఁ గ్రవ్వి చెండ। స్వ
సంబంభోళికితోఁ దమరు చలాత్సాహకుఁడు హోబాహువిరి। ద్రహుతాళాంతకశేఖరుఁ ఘనకృపాలుఁడై త్యాన్వయ శ్రీ
కరుఁడు॥ శా॥ వింధ్యహృశ్రాంతలంబు యోజితముగ వంచుజరాము వలిచె। దెంచుం గదకళనాను కాపకు ద్యైఁబెంచుమ్మహా
వక్షుని। ద్రుంచు న్మాంసము సూత్ర్మయిందు యిలుగాఁచుస్సాసురుఁ వ్రచ్చిదరిఁ ప్పించు ప్రేవులు కంఠమాలికెలుగఁ బ్రేంచున్న
క్రోధ్వాసిరయై॥ వ॥ వక్షుశిర వాడంబు వ్రక్కలు సేయుచో ఘనసకుతారంబులక రుణిమొప్ప। సుభీరవహ్యా కయపంకజము భేదించు
పోఁ గుర్దాలముల భంగిఁ గొమరు మీఱుల। ధననీని దానంబుఁ దగిలి ఖండించుపోఁ బుసువితంబులపగిది మెఱయ। జఠరవిశా
లాంత్రజాలంబుఁ దెంచుపోఁ గ్రకచసంఘంబుల గరిమెఁ జూపు। వంకగతుఁడయిన దైత్యునినాగ్రహామునఁ। శస్త్రచయము
లనొంపఁ సంహరించి। యిమ్మగునరసింహునశిరంబులఁ విచిత్ర। సమరముఖరంబులయి యుండె జనవరేణ్య॥ క॥ స్ఫురితవి
బుధజనముఖములు। పరివిదళితదనుజనివహపతి ముఖములుఁ। గురుతరవిజితశిఖిశిఖములు। నరహరికరనఖములమరునతజనసుఖముల్॥ వ॥ ఇట్లు దేవలపుర మనుష్యరూపంబునుం గాని నరసింహరూపంబున రేయునుం బగలునుం గాని
సంధ్యాసమయంబున నంతరంగంబునుం బాహ్యరంగంబునుం గాని సభాద్వారంబున గగనంబునుం భూమియును గాని యూరువ
ర్యంబున బ్రాణసహితంబును బ్రాణరహితంబునుం గాని నఖంబులం ద్రైలోక్యజనహృదయభల్లుండయిన దైత్యవల్లుని
వధియించిన హరి సహసకీలాఖిలపర్ణుండమునుక రాళవదనుండును లేలిహానభీషణజిహ్వుండును శోణితపంకాంకితకేసరుం
డునై ప్రేవుల మాలికలుగ ధరించి కుంభికుంభవిదళనంబుఁ జేసిన పంచాననంబునుం బోలె దనుజకుంజరహృదయక
మలవిదళనంబుఁ జేసి నాఁడీయరక్తసిక్తంబులయిన నఖంబులు సంధ్యారాగరక్త చంద్రరేఖల చెలువు వహింప సహింపక లేచి
తనకట్టెదుర ననాయుధంబులై ప్రకోపితకరంబున రణంబున కనుదెంచు రక్కసుల బెక్కుసహస్రంబులం జక్రాదినిర్వ
క్రసాధనంబుల జిక్కక చెండడంచి చెరలి పృథంబున॥ శా॥ రక్షోవీరుల నెల్లఁ ద్రుంచి రణసంరంభంబు చాలించి దృష్టి దే
పంబు భయంకరంబుగ సభాసింహాసనారూఢుఁడై। యక్షీణాగ్రహుఁడయి నృసింహుఁ డుకరాళాస్యంబుతో నొప్పె దర్వీ
క్షింపం బరికింపనోడి గనరుల్ విభ్రాంతులై దాగఁగన్॥ క॥ సురచారణవిద్యాధర। గరుడోరగయక్షసిద్ధగణములలో నొక్క
రుఁడయినఁ దాయఁ వెఱచును। నరహరి నయ్యవసరమున నరలోకేశా॥ క॥ తగ్గంబుల నరసింహుని। హస్తంబులఁ జూచి నిర్జరాం
గనలు మహానందమ్మునఁ గుసుమంబుల। వర్షంబులు గురిసి రుత్సవంబున నధిపా॥ వ॥ మఱియు నయ్యవసరంబున మింటను
నేక దేవతావిమానంబులును గంధర్వగానంబులును నప్సరోగణనర్తనసంవిధానంబులును దివ్యకాహళశంఖపటహమురజా
దివాద్యనినాదంబులు నుప్రకాశమానంబులయ్యె। సనందనకుముదాదులయిన హరిపార్శ్వచరులును మహేశ్వర విరించి మహేం
ద్ర పురస్సరులగు త్రిదశకిన్నరకింపురుషపన్నగసిద్ధసాధ్యగుహ్యకగంధర్వచారణవిద్యాధరాదులును బ్రజాపతులును నరసిం

——— ప్రహ్మాది దేవతలు నృసింహమూర్తిని వేర్వేఱుగా స్తుతించుట. ———

హరవదర్శనోత్కంఠితులయి చనుదెంచి॥ క॥ కరకమలయుగళకీలిత। శిరులయి దూరంబుననె భక్తి జేసి బహుసంభావనాభ్యర్థితరిక్తనఖ
శేఖరవరభోజనవహ సింహనరకేసరికిన్॥ వ॥ ఆసమయంబునం దేవతలందఱు వేఱువేఱ నుతించిరందు మొదల నలువ యిట్లనియె॥ మ॥ ఘనలీలాగుణచాతురి భువనముల్ గల్పించి రక్షించి భేదనముం జేయుమరంతశక్తికి ననంత జ్యోతికిం జిత్రవీర్యునికి న్నిత్యపవిత్రకర్మునికి నేను త్కంఠతో నవ్యయాత్మునికిన్ వందనమాచరించెద గృపాముఖ్యప్రసాదార్థినై॥ రుద్రుం
డిట్లనియె॥ చ॥ అమరవరేణ్య మీదట సహస్రయుగాంతమునాడు గాని కోపము నకు వేళ కాదు సురబాధకుఁడై నతమస్విని
వసమరమునం వధించితిపో చాలుఁ దదాత్మజుండైన వీఁడు సద్గుణుఁడు నీకు భక్తుఁడు పవిత్రుఁడుగావు ముభక్తవత్సలా॥

ఇంద్రుఁ డిట్లనియె) సీ॥ ప్రాణిసంఘములహృత్పద్మసద్మంబులనవరతంబు భోగ్యంబులయ్యె నఖిలయజ్ఞభాగంబులు దీనికాలము దానవేశ్వరుచే బాధపడి విక్రియనున్న యజ్ఞభాగంబులు రక్షించి మమ్ము రాతఁ నైశ్వర్య జగత్పతి యిప్పుడు మాకుఁ గలిగెను అల మంటిమి నీ సేవమఱిగినవారలు కైవల్యవిభవంబు గామ సేయ। ఇతరములెల్లనిచ్చుయి మగనేఁ గారంబులివియనంత భక్తిఁ గొలువని మ్మునిన్న ఘోరదైత్యానీక। విత్తభయకర హరి నృసింహా॥ (ఋషు లిట్లనిరి॥) వ॥ భగవదీయ ఉదారలీలలలోకములను బ్రోదించిరి తపోబలమును దైత్యేశునిచేత భేదితములై నష్టంబులై యుండ నీ యనీశున్న రసింహరూపమున సంహారంబు నొందించి వేదవిధిం గ్రమ్మ అనుకరించితివి గానఁ గృతార్థులమైతిమి॥ (పితృదేవత లిట్లనిరి॥) శా॥ చండక్రోధముతోడ దైత్యుఁడు వర్షశ్రాద్ధంబులన్ మాత్సుతుల్ పిండంబుల్ సలోలకంబులుగ నర్పింపఁ తా మారగించియు ధుండత్వంబునఁ దానె వైకొనును ప్రహ్లాద గృహంపువీఁడికమున్ దండింపంగ నీ నఖంబులను సుర లొ గావించితువు త్రైశ్వరా॥ (సిద్ధు లిట్లనిరి॥) క॥ శుద్ధుండై యణిమాదికసిద్ధులు గైకొనిన దైత్యు జీల్చి విపాటు యోగవృత్తిపహాసు। సిద్ధులు అలంగఁ గలిగె శ్రీ నరసింహా॥ (విద్యాధరు లిట్లనిరి॥) క॥ దానవుఁడు జంపియంత ర్ధానాదిక విద్య లెల్ల దయతో నల యంగానిచ్చె విపిధిత్రము। నీ రూపము వైభవంబు నిజము నృసింహా॥ (భుజంగు లిట్లనిరి॥) క॥ రత్నములను మా కాంతా రత్నంబులఁ బుచ్చుకొన్నరి కరుసనుసముర। యత్నమున వ్రచ్చివేసి యసున్నలురత్నములుగలిగెఁ బ్రకటితమీశా॥ (మనువు లిట్లనిరి॥) క॥ మరయు ని దైత్యుం బోరిగొని వర్ణాశ్రమ ధర్మ సేతువగు మువరలం బూర్ణముఁ జేసితి వేశా నిర్వర్తింతుము కొలిచి బ్రతుక వారము దేవా॥ (ప్రజాపతు లిట్లనిరి॥) మ॥ ప్రజలం జేయుటకై సృజించి మము బాటించి దైన్యాచ్ఛే। బ్రజలం జేయక నింత గాలమున మహాభారంబుతో నుంటిమీ। విజయుఁడ వసుమఁ జీఁచ పితవిసంకోచంబు లేకుండుచో। బ్రజలం జేయ చునుంటి మో వారము జగన్నాథా యనూనోదయా॥ (గంధర్వు లిట్లనిరి॥) క॥ ఆడుదుము పాడుదుము గాని బాహుబలము నిశాటు నొంచి బాధించుఁ గాయఁ జూడఁడ నీ చేజమునఁ గూడెన మహాపాతకునికిఁ గుశలము గలదే॥ (చారణు లిట్లనిరి॥) క॥ భువనజనహృదయభల్లంపువి జేప్రవికోపిని సేయఁ దెగెనీ చేత భవరోగనివర్తకమగు భవదంఘ్రియుగంబుఁ జేరెదము తిరికమీశా॥ (యక్షు లిట్లనిరి॥) మ॥ భృశములే నీ భటులభంగి విముక్తుల మమ్ము నెక్కొనిన స్వంతయవృత్తిదికకల్ల బ్రచారముఁ జేయుచునుంటి వీఁడు నిత్రాంతము తోడ పేని గడఁ దేర్చితి వాపన మా నెమ్మోచతుర్వింశతితత్త్వశాసన త్రివిష్టప ముఖ్య జగన్నివాసకా॥ (కింపురుషు లిట్లనిరి॥) క॥ పురుషోత్తమ నేరముకిం పురుషుల మల్పబలము నిన్ను భూషింపఁగను। పురుషాధముఁడు సుజనహృత్పరుషుండు జడిసి జగము బ్రతికెను దీశా॥ (వైతాళికు లిట్లనిరి॥) క॥ త్రిభువనశత్రుఁడు వడి యొడ। సభలందును నుడువు ముఖ్యజగదీశ్వరనీ। శుభగీతములు పఠించుచు। సభయుల మై సంచరింతు మాత్తశరణ్యా॥ (కిన్నరు లిట్లనిరి॥) క॥ ధర్మము దలపకుల ఘుతరికమెఱ సేయించుచును య్యుగలు మాత్మకుమ। ష్కర్మునిం జంపితివు నుత। శర్మములమైని సుభక్తి సలిపెద మీశా॥ (విష్ణు సేవకు లిట్లనిరి॥) ఉ॥ సంచితవిప్రశాపమునఁ జండనిశాచరుఁడైన వీని శిక్షించుటకేఁడుగాదు కృపఁ జేసితి పీశ్వర భక్తితోడ సేవింపుచుటకంటె వైరమున వేగమె జేరగవచ్చు నిన్ను నీ। యంచిత నారసింహ తనువమ్మున మాపనఁ బాసి జంటి మున్॥ వ॥ ఇట్లు బ్రహ్మ రుద్రేంద్ర సిద్ధసాధ్యపురస్సరులయిన దేవముఖ్యులందరు నేప్రకారంబుల వినుతించిరం దురోష విజృంభమాణుండయి నరసింహదేవుని డగ్గర బెగడి లక్ష్మీదేవిం బిలిచి యిట్లనిరి॥ క॥ హరిరింబకును జేవివి। హరిసేవానిపుణమతివి హరిగతివి సదా। హరికి నతి నీవు పనినరి। హరి కోపము డెంపవమ్మ హరివరమధ్యా॥ వ॥ అని నియ్యకోనిమ మహాత్కంఠతోడ నాకలక్ష్మి నరకంఠీరవుని యుపకంఠంబునకుం జని॥ సీ॥ ప్రళయార్కబింబంబువగిది నున్న దిగాని నేమ్మోము ఘనావ్రకంగనిభముగాదు। శిఖిశిఖాసంఘంబు చెలువుఁ జూపెడుగాని చూడ్కి ప్రసాదభాసురము గాదు పేరరౌద్రాస్ఫుత వేళ నొప్పెడుగాని భూరికృపారస స్ఫూర్తిగాదు। భయదదంష్ట్రాంకుర ప్రభలు గప్పెడుగాని దరహాసితాంబుజాతంబుగాదు। కిరకఠోరనారసింహవిగ్రహము గాని। కామినీజనసులభవిగ్రహముగాదు। విన్నదియు గాదు తొల్లి నేవిష్ణువలనఁ గన్నదియు గాదు భీషణాకారమునుచు॥ క॥ పలికెద నని గముకము గొను। బలికింపఁగ నునలిగివి భుఁడు ప్రతివచనములు। బలుకఁడని నిలుచు శశిముఖి। బలుపీడీహృదయమునఁ జను పుభయమును గమర॥ వ॥ ఇట్లు నరహరి రూపంబు వారిజనివాసినివీక్షించి శంకించి శాంతుండు మున వెనక డగ్గరి మొగనని వింటంపుచున్న వారిజసంభవుండు దైవునిరోషంబు నివారింపనితరులకలవి గాదని ప్రహ్లాదుఁ జీఁజేయి ట్లనియె॥ క॥ తీండ్రనగు కోపమున నీ। తండ్రినిమిత్తమునఁ జక్రి దారుణమూర్తిన్। వేండ్రమువిడువఁడు మెల్లనఁ దండ్రీ శీతలునిఁ జేసి దయసేయఁగదే॥ వ॥ అనిన నౌగాక యని మహాభాగవత శ్రే

ఖిరుండైన బాలకుండు కరకమలంబులు ముకుళించి మందగమనంబున వినయ వివేకంబుల నరసింహదేవుని సన్నిధికిం
జని సాష్టాంగదండప్రణామంబు జేసిన భక్తపరాధీనుండగు నయ్యీశ్వరుండాలోకించి కరుణాయత్తచిత్తుండై ॥ ఉ॥ ప్రా
భవ మొప్పఁగాఁ గొని కృపామతియై కదియంగ జీరి సం।శోభితదృష్టిసంఘములఁ జూచుచు బాలుని మౌళియందు లో।కాభిను
తుండు వెట్టెను సురాంతకదుఃఖపటకాలసర్పభీ।తాభయదానశస్తము ననర్గళమంగళహేతుహస్తమున్ ॥ వ॥ ఇట్లు హరికర
స్పర్శనంబున భయవిరహితుండును బ్రహ్మజ్ఞానసహితుండును పులకితదేహుండును సముత్పన్నసంతోషబాష్పసలిలధా
రాసమూహుండును ప్రేమాతిశయగద్గదభాషణుండును వినయవివేకభూషణుండు నేకాగ్రచిత్తుండును భక్తిపరాయత్తం

ప్రహ్లాదుండు నరసింహమూర్తిని స్తుతించుట.

డునై యద్దేవుని చరణకమలంబులు దన హృదయంబున నిలిపికొని కరకమలంబులు ముకుళించి యిట్లనియె ॥ మ॥ అమరుల్ సిద్ధు
లు సంయమీశ్వరులు బ్రహ్మాదుల్ సతాత్పర్యదీ।ప్తమతుల్ నిన్ను బహుప్రకారముల నిత్యంబున్ విచారింపఁ బా।రము ముట్ట
న్నుతి సేయనోపరట నేరతు స్తనూజుండ గర్వమదోద్రిక్తుఁడ బాలుఁడన్ జడమతిన్ వర్ణింపఁ శక్తుండనే ॥ మ॥ తపమున్ వంశ
ము తేజమున్ శ్రుతము సౌందర్యంబు నుద్యోగము।న్నిపుణత్వంబు ప్రతాపపౌరుషములున్ నిష్ఠాబలప్రజ్ఞలున్।జపహో
మంబులు సాలవీశ్వర భవత్సంతుష్టికై దంతియూ।థపుచందంబున భక్తి సేయవలయుం దాత్పర్యసంయుక్తుఁడై ॥ మ॥ అమ
లజ్ఞాన సదాన ధర్మరతి సత్య క్షాంతి నిర్మత్సర।త్వములన్ యజ్ఞతపోనసూయలఁ గడున్ దర్పించు ధాత్రీసురో।త్తముకంటెన్
శ్వపచుండు ముఖ్యుఁడు మనోర్థప్రాణవాక్కర్మముల్।సమతన్నిన్నర్పించె నేనిభగవత్సంతోషకుండౌఁ గదన్ ॥ సీ॥ అ
జ్ఞుండు సేసిన యపరాధములను జేబట్టడీశ్వరుఁడు కృపాళుఁడగుటఁ। జేపట్టు నొకచోట సిద్ధమీశ్వరునకు నర్థంబు లేకుండున
తఁడు పూర్ణుఁ। డైయజ్ఞములు నీశ్వరార్పణంబులు గాఁగఁ జేయుటధర్మంబు సేసె నేని।నద్దంబుఁ జూచిన నళికలలామంబు ప్ర
తిబింబితంబగు పగిదిమాఱు।నర్థములు దోఁచుఁ గావున నధికబుద్ధి।భక్తి సేయంగవలయును భక్తిగాని।మెచ్చఁడర్థంబులొసఁగెఁ
డు మేరలందు।బరమకరుణుండు హరి భక్తిబాంధవుండు ॥ క॥ కావున నల్పుఁడ సంస్తుతిఁ। గావించెద వెఱపు లేక కలనేరుపు
న।న్నీవర్ణనమున ముక్తికిఁ। బోవునవిద్యను జయించి పురుషుఁ డనంతా ॥ సీ॥ సత్త్వాకరుఁడవైన సర్వేశ నీయాజ్ఞశిరములనిడు
కొని చేయువారు।బ్రహ్మాదులమరులు భయమొందుచున్నారు నీభీషణాకృతి నేఁడు జూచి। రోషంబు మాను నీ రుచిరవిగ్ర
హములు కళ్యాణకరములు గాని భీకరములు గావు లోకములకు వృద్ధికిఁ బన్నగంబుల భంగి భయముఁ జేయు।నసురమర్దిం
చితి సాధుహర్షము వొ్యోనవతరించినపని దీరెను లుకయేలఁ। గలుషహారి విసంతోష కారి వగుచు। నిన్నుఁ దలతురు లోకులు వి
ర్మలాత్మ ॥ మ॥ ఖరదంష్ట్రా భ్రుకుటీసటానఖయును గ్రధ్వానయున్ రక్తకే। సరియుం దీర్ఘసుతగాంత్రమాలికయు భాస్వ
న్నేత్రయునైన నీ।నరసంహాకృతిఁ జూచి నే వెఱవఁ బూర్ణక్రూరమత్వోరమ।త్సరసంసారదవాగ్నికిన్ వెఱతు నీపాదాశ్ర
యుంజేయవే ॥ వ॥ దేవా సకలయోనులందును సుఖవియోగదుఃఖసంయోగజనితంబైన శోకానలంబున దందహ్యమానుం
డునై దుఃఖనివారకంబుగాని దేహాద్యభిమానంబున మోహితుండనై పరిభ్రమించుచున్న యేను నా సుప్రియుండవు సఖుం
డవు పరమదేవతయునైన నీయొక్క బ్రహ్మగీతంబులయిన లీలావతారవిశేషంబులఁ బఠియించుచు రాగాదినిర్ముక్తుండనై
దుఃఖపుంజంబుల దరియించి భవదీయ చరణకమలస్మరణనిపుణులయిన భక్తులం జేరియుండెద బాలునికిఁ దల్లిదండ్రులును రో
గికి వైద్యదత్తంబయిన యౌషధంబును సముద్రంబున మునింగెడు వానికి నావయును దక్షారులు రక్షింప లేని తెఱంగున సం
సారతాపసంతప్యమానుండై నీచేత నుపేక్షితుండయిన వానినుద్ధరింపనెవ్వఁడు సమర్థుండు గాఁడు జగంబుల నె
వ్వం డేమి కృత్యంబు నెవ్వనిచేతం బ్రేరితుండయి యేయింద్రియంబులం జేసి యేమిటికొఱకు నెవ్వనికి సంబంధియై యేస్థలంబు
న నేసమయంబున నందేమి రూపంబున నేగుణంబయిన నేపరంబున నైనజనకాది భావంబున నుత్పాదించి పరంబైన బ్రహ్మాది
భావంబున రూపాంతరంబు నొందించు నట్టి వివిధప్రకారంబులన్నియు నీవ నిత్యముక్తుండవు పురుషుండవు నీయంశంబయిన పురు
షునికి నీయనుగ్రహంబున గాలంబు చేతం బ్రేరితయైకర్మమయంబును బలయుతంబును ప్రధానలింగంబును నైన మనంబును
మాయ సృజించు నవిద్యాన్వితవికారంబును వేదోక్తకర్మప్రధానంబును సంసారచక్రాత్మకంబయిన యామనమున నిన్ను సే
వింపక నియమించితరియింప నొక్కండును సమర్థుండు లేఁడు విజ్ఞాననిర్జితబుద్ధిగుణుండవు నీవు నీవలన వశీకృతకార్యసాధనశక్తి
యైన కాలంబు మాయతోడం గూడ షోడశవికారయుక్తంబయిన సంసారచక్రంబుఁ జేయుచుండు సంసారదావదహనసంత

భృత్యమానుండనగు నన్ను రక్షింపుము॥ సీ॥ జనులు దిక్పాలుర సంపదాయుర్విభవములు గోరుదురు భవ్యంబులనుచు। నవి యంత
యును రోషహాసజృంభితమైన మాతండ్రి బొమముడి నాహింసఁ జేసె। నహితంబులగునట్టి వీరుంగు నీచేత నిమిషమాత్రంబున
నేఁడు మడిసెఁ। గావున నధ్రువములు గావు బ్రహ్మాదుల శ్రీవిభవంబులు జీవితములు। కాలరూపకుఁడగు నురుక్రముని చేత। విదళి
తములగు నిలువవు వేయునేల। నితరమేనొల్ల నీమీఁది యలుక కొంతఁ గలిగి యున్నది గొలుతుఁ గింకరుఁడనగుచు॥ మత్తకోకి
ల॥ ఎండమావుల వంటి భ్రమములెల్ల సార్థములంచుమా। ర్త్యుండు రోగనిధాన దేహముతో విరక్తుఁడుఁ గాకయు। గ్గండమన్మథవ
హ్ని నెప్పుడు దప్తుఁడై యొకనాడు చేరండు పారము దుష్టసౌఖ్య పరంపరాక్రమణంబునన్॥ ఉ॥ శ్రీమహిళా మహేశస
రసీరుహగర్భులకైన నీమహాప్రేమాకరంబు చే నభయదానము సేయవు నేను బాలుఁడం। దామసవంశసంభవుఁడ దై
త్యుఁడ నుగ్రరజోగుణుండ నీ। స్సీమదయం గరాంబుజము శీర్షముఁ జేర్చుట చోద్యమీశ్వరా॥ వ॥ మహాత్మా! సుజనులైన బ్ర
హ్మములందను మగ్నులైన మాయందును సేవానురూపంబునం బక్షపాతంబులు లేక కల్పవృక్షంబు చందంబున ఫలప్రదా
నంబు సేయుదువు। కందర్పసర్పసమేతంబగు సంసారకూపంబునం గూలుచున్న మూఢజనులం గూడి కూలెడి నేను భవదీయ
భృత్యుండగు నారదముని యనుగ్రహంబునం జేసి నీకృపకుం బాత్రుండనైతి; నన్ను రక్షించి జనకుని వధియించుట నాయందుల
పక్షపాతంబు గాదు। దుష్టజనసంహారంబును శిష్టభృత్యమునిజనరక్షాప్రకారంబును నీకు నైజగుణంబులు। విశ్వంబు నీవగు
దాత్మకంబైన విశ్వంబు సృజియించి యందుం బ్రవేశించి హేతుభూతగుణయుక్తుండవై రక్షకసంహారకాది నానారూపంబు
లనుండుదువు సదసత్కారణకార్యాత్మకంబైన విశ్వంబునకుం బరమకారణంబు నీవ; నీమాయ చేత వీఁడు వాఁడని యెడబుద్ధి
వికల్పంబు దోఁచుంగాని నీకంటె నొండెద్దియు లేదు బీజంబునందు వస్తుమాత్రభూతసత్త్వంబు వృక్షంబునందు నీలత్వా
దివర్ణంబునుం గలుగు తెఱంగున విశ్వంబునకు నీయందు జన్మస్థితిప్రకాశనాశంబులుం గలుగు నీచేత నైన విశ్వంబు నీయందు నిలు
పుకొని తొల్లి బ్రళయకాలపారావారంబునఁ బన్నగేంద్ర పర్యంకంబునఁ గ్రియారహితుండవై నిజసుఖానుభవంబు సే
యుచు నిద్రితుని భంగి యోగనిమీలితలోచనుండవై యుండుచుం గొంతకాలంబునకు నిజకాలశక్తిచేతఁ బ్రేరితంబులై ప్ర
కృతిధర్మంబులైన సత్త్వాదిగుణంబుల నంగీకరించి సమాధి చాలించి వెలుంగుచున్న నీనాభియందు వటబీజమువలన నుద్భవిం
చు వటంబు తెఱంగున నొక్క కమలంబు సంభవించె నట్టి కమలంబున నాల్గుమోముల బ్రహ్మ జన్మించి దిక్కులు వీక్షించి కమలంబు
నకు నొండైన రూపంబు లేకుండుటం జింతించి జలాంతరాళంబుఁ బ్రవేశించి జలంబులం దనూనవత్సరంబులు వెదకి తన
జన్మంబునకును పాదానకారణంబైన నిన్ను దర్శింప సమర్థుండు గాక మగుడి కమలంబు కడకుం జని విస్మయంబును బొంది హిరణ్య
గర్భుండు చిరకాలంబు నిర్భరతపంబుఁ జేసి పృథివియందు గంధంబు గలుగు చందంబున తనయందు నానాసహస్రవదనశిరో
నయన నాసాకర్ణవక్త్ర భుజ కర చరణంబులును బహువిధాభరణంబులును మాయాకలితంబులును మహాలక్షణలక్షితంబులును నిజ
ప్రకాశదూరీకృతతమంబులునుఁ బురుషోత్తమంబునైన నిన్ను దర్శించె నయ్యవసరంబున॥ క॥ ఘోటకవదనుఁడవై సాధు! కై
టభులం ద్రుంచి నిగమగణముల నెల్లం। బాటించి యజునకిచ్చిన। కూటస్థుఁడవీశ్వరుఁడవు కోవిదవంద్యా॥ వ॥ ఇవ్విధంబునఁ
గృత త్రేత ద్వాపరంబులను మూఁడు యుగంబులందును దిర్యఙ్మానవముని జలచరాకారంబుల నవతరించి లోకంబుల నుద్ధరిం
పుచు ధరియింపుచు హరియింపుచు యుగానుకూలధర్మంబులం బ్రతిష్ఠింపుచుండుదువు దేవా యవధరింపుము॥ సీ॥ కామ
హర్షాదిసంకలితమై చిత్తంబు భవదీయచిత్తంబు పదవి సొరదు। మధురాదిరసములపై నిగిడి పోఁజూచు జిహ్వ నీవర్ణనమునకు నిగు
డనీదు। సుందరీముఖములఁ జూడఁ గోరెడి చూడ్కి దావకాకృతులపైఁ దగులువడదు। వివిధదుర్భాషలు వినఁ గోరు వీనులు వి
నవు యుష్మత్కథావిరచనములు। ఘ్రాణము రువడిం దిరుగు దుర్గంధములకుఁ। దనువు గొలువదు వైష్ణవధర్మమునకు। నణఁగి
యుండవు కర్మేంద్రియములు పురుషుఁ। గలచు సవతులు గృహమేధిఁ గలచునట్లు॥ వ॥ ఇవ్విధంబున నింద్రియంబులచేతం జి
క్కువడి స్వకీయపరకీయశరీరంబులందు మిత్రామిత్రభావంబులు సేయుచు జన్మమరణంబుల నొందుచు సంసారవైతరణీని
మగ్నంబైన లోకంబు నుద్ధరించుట లోకసంభవస్థితిలయకారణుండవైన నీకుం గర్తవ్యంబు భవదీయ సేవకులమయిన మా
యందుఁ బ్రియభక్తులయిన వారల నుద్ధరింపుము॥ మ॥ భగవద్దివ్యగుణానువర్ణనసుధాప్రాప్తైకచిత్తుండనై। బెగడన్ సంసా
రోగ్రవైతరణికిం భిన్నాత్ములై తావకీ। యగుణస్తోత్రపరాఙ్ముఖత్వమున మాయాసౌఖ్యభావంబులన్। సుగతిం గానని
మూఢులం గని మదిన్ శోకింతు సర్వేశ్వరా॥ వ॥ దేవా! మునీంద్రులు నిజవిముక్తికాములై విజనస్థలంబులందు తపంబు లాచరిం

తుగు కాముకత్వంబు నెల్లక నుండు వారికి నీకంటె నొండు శరణంబు లేమి నిన్ను నుపచరింతురు గాని కాముకులు కరద్వయ
కండూతి చేతం దనియని చందంబున మద్యమాంసపశుపక్షి క్రిమికీటసామాన్యంబైన స్త్రీసంగాదిగృహమేధిసుఖంబులం దని
యక కడపట నతిదుఃఖవంతులగుదురు నీ ప్రసాదంబున నుంగల సుగుణంబులు గోచరంబు గాని యుండు మౌనవ్రత జపతప శ్రుతా
ధ్యయనంబులును నిజధర్మ వ్యాఖ్యాన విజనస్థలనివాసనియమంబులును మోక్షహేతువులగు నైనను పవిత్ర నిర్జితేంద్రియజ
యంబు లేని వారికి భోగార్థంబులై పరిశ్రమించు వారికి జీవనోపాయంబులై డాంభికులకు వ్యాపారంబులై యుండు సఫలంబు
లుగావు భక్తిలేక భవదీయజ్ఞానంబు లేమికూపరిహితుండవైన నీకు బీజాంకురంబుల కైవడిఁ గారణకార్యంబులయిన సదస
ద్రూపంబులు రెండును ప్రకాశమానంబులగు నారెంటి యుంకువ నుభక్తియోగంబున మధించు పురుషులు మధనంబున దారువుల
దువహ్నింగని యెడి తెఱంగున నిన్నుం బొడగందురు పంచభూత తన్మాత్రంబులు ప్రాణంబు నింద్రియంబులును మనోహంకా
రచిత్తంబులును నీవ సగుణంబును నిర్గుణంబును నీవ గుణాభిమానులయిన జన్మాదులనొందు బుధులాద్యంతంబులు గాన
కందుపాధిగుండవైన నిన్నెఱుంగ గుత్తత్త్వజ్ఞులయిన విద్వాంసులు వేదాధ్యయనాది వ్యాపారంబులు మాని వేదాంత ప్రతిపా
ద్యుండవగు నిన్ను సమాధివిశేషంబుల నెఱింగి సేవింతురు గదవే గావున॥ సీ॥ నీగృహాదులఁ జెందు నిఖిలంబు మ్రోవంగ మోదించి వి
త్యంబు మ్రొక్కఁడే నీ మంగళ స్తవనీరవర్గంబులు పలుమారు నాలుకఁ బలుకఁడే నీయందు ధీనముల నఖిలకృత్యంబులు
ప్రియభావమున సమర్పింపఁడే నీపదాంబుజములఁ నిర్మలహృదయుఁడై చింతింపఁ డెక్కడఁ జిక్కఁడేని నిన్నుఁ జెవులార
వినఁడే నీ సేవఁ జేయరాఁడేని బ్రహ్మంబుఁ జెందఁగలఁడె యోగియై యెందఁ గోవ్రతయోగియైన వేదియైన మహాతత్త్వ వేది
యైన॥ వ॥ కావున భవదీయ దాస్యయోగంబు కృపఁ జేయుమని ప్రహ్లాదుండు యథాప్రకారంబున నిట్లు నుతివర్ణనంబులకు మెచ్చి నిర్గుణుండ
యిన హరి రోషంబు విడిచి యిట్లనియె॥ శా॥ సంతోషించితి నీ చరిత్రములకుం సద్భద్రమౌఁ గాక నీ యంతర్వాంఛితలాభ మె
ల్లఁ గరుణాయత్తుండనై యిచ్చెదఁ జింతింపఁ జెందు సుభక్తికామదుఁడ నే సిద్ధంబు మర్త్యోత్తముండంతు శ్రేష్ఠికి నన్నుఁ జూచిన పున
ర్జన్మంబు లేదర్భకా॥ గీ॥ సకల భావములను సాధులు విద్వాంసు లఖిల భద్ర విభుఁడనైన నన్నుఁ గోర్కు లిమ్మటంచుఁ గోరు
దురిచ్చెద గోరుమెయ్యదైన గోరికలు నీవు॥ వ॥ అనిన పరమేశ్వరునకుఁ బ్రహ్లాదుండు నియమంబుఁ గలుగ కామత్వంబుఁ దెలియుకొని వం
చించి యిట్లనె తద్భిన్నతరంబు నిష్కాముండైన యే కాంతభక్తుండు గావున గామంబు భక్తియోగంబునకు నంతరాయంబని త
లంచి యిట్లనియెను తృప్తి మొదలు కామాద్యనుభవాసక్తిగల నాకు వరంబు లిచ్చెదనని వంచింప నేల సంసారబీజంబులును హృ
దయబంధకంబులు నైన కామంబులకు వెఱచి ముముక్షువనై నే నిర్వేదంబున నిన్నుం జేరితి కామంబులు నింద్రి
యంబులును మనశ్శరీర ధైర్యంబులును మనీషా ప్రాణ ధర్మంబులును జ్ఞాన స్మరణ లక్ష్మీయుస్సత్య తేజోవిశేషంబులును నశిం
చు లోకంబులం దు భృత్యులర్థకాములయి రాజుల సేవింతురు రాజులుం బ్రయోజనంబులర్థించి భృత్యులకు నర్థంబులొసంగు
దురిట్టి విధంబున గామనాహం గామంబు లేవు నీకుం బ్రయోజనంబు లేదైన దేవా వరము డవయ్యెదవేని కామంబు వృద్ధిఁ బొం
దని వరంబు కృపఁ జేయుము కామంబులు విడిచిన పురుషుండు నీతోడ సమానవిభవుండగు నరసింహ పరమాత్మ పురుషోత్తమా య
ని ప్రణవపూర్వకంబుగా నమస్కరించిన హరి యిట్లనియె॥ ....
సీ॥ నీవంటి విజ్ఞానవిపుణులేకాంతులు గోరికలు నాయందుఁ గోరరెల్ల రక్కైవడిఁ బ్రహ్లాద యసురేంద్ర భక్తుఁడవై సాగు మన్వం
తరసమయమెల్ల నిఖిలభోగంబులు నీవు భోగింపు ముక్తి బుద్ధి నాకథలు వినుము సకలభూతములందు సంపూర్ణుఁడగు న
న్ను యజ్ఞేశు నీశ్వరు నాత్మ నిలిపి కర్మచయము లెల్ల ఖండించి పూజింపు మాచరింపు మీశ్వరార్పణముగ భోగములన శించు పు
ణ్యంబు వ్రతములఁ బాపసంచయములు పాపు నిన్ను ॥ వ॥ మరియును బహుకాల వేగంబున గళేబరంబు విడిచి త్రైలో
క్యపూజ్యమానంబును విబుధరాజవేగీయమానంబును పరిపూరిత దశదిశంబును యశంబుతోడ ముక్తబంధుండవై న
న్నుడగ్గరి మెదవు వినుము॥ గీ॥ నరుఁడు ప్రియముతోడ నా యవతారంబు నీయుదారగీతనికరములను మానసించి నేని మరి
సంభవింపఁడు కర్మబంధచయము విడిచిపోవు॥ అనిన బ్రహ్లాదుండిట్లనియె॥ సీ॥ దంష్ట్రివై లోల్లి సోదరుని హిరణ్యాక్షుని నీవు
సంపుటఁ జేసిన గ్రహమున మాతండ్రి రోషనిర్మగ్నుఁడై సర్వలోకేశ్వరుఁ బరముని నిన్నెఱుంగలేక పరివంచిపగిది నీ భక్తుండ
నగు నాకు నపకారములు సేసె నతఁడు నేఁడు నీ శాంతదృష్టి చే నిర్మలత్వము నొందెఁ గావున పాపసంఘంబు వలన వాసి శుద్ధా
త్ముఁడు గాఁగ భవ్యగాత్ర వరము వేడెద నాకిమ్ము వనజనేత్ర పద్మసంఘాతముఖ పద్మపద్మమిత్ర భక్తకల్మషవల్లి కాటుల

మిత్ర॥)అని భక్తవత్సలుండిట్లనియె॥)మ॥నిజభక్తిన్ దృఢసంపదను నిన్నుఁ గనుగొంటి నీతండ్రి త్రిస్సప్తపూర్వజులం గూడి పవిత్రుఁ
డై శుభగతిన్ వర్తించు విజ్ఞానదీ! పజితానేకభవాంధకారులగుమద్భక్తుల్ పిమోచించుదురు జగుల్ మద్గుణులయిన శుద్ధులు
సుమీ సత్యంబు దైత్యోత్తమా।(సీ।ఘనమహత్త్వభూతసంభూతంబులౌ పలనెల్లవాంఛలు మానియెవ్వరయిన। నీవందమున
నన్ను నెఱయ సేవించినమద్భక్తులగుదురు మత్ప్రియులు। గుడి సేయనీవయోగ్యుఁడవైతవిటమీఁద వేదప్రోదితమయిన విధ
ముతోడఁ జిత్తంబు నామీఁదఁ జేర్చి నీతండ్రికిఁ బ్రేతకార్యములు సంప్రీతిఁ జేయు। మత్తదురణమున నేఁడు నాయంగమర్శనమున
మునిర్మలదేహుఁడై నవ్యమహామనవగతాఖిలకల్మషుఁడై తనప్రపుణ్యలోకంబులకు నేఁగు బుణ్యచరిత॥)వ॥అని యిట్లు
నరసింహదేవుండానతిచ్చినఁ బ్రహ్లాదుండు హిరణ్యకశిపునకు బరలోకక్రియలు సేసి భూసురోత్తములచేత నభిషిక్తుండ
య్యెననయ్యెడం బ్రసాదపూర్ణుండయిన శ్రీనరసింహదేవునిఁ జూచి దేవతాప్రముఖసహితుండయి బ్రహ్మదేవుండిట్లనియె॥
సీ॥దేవదేవాఖిలదేవేశ భూతభావన వీఁడు నాచేత వరమువడసి। మత్సృష్టిజనుల చేమరణంబు నొందక మత్తుఁడై సకలధ
ర్మములఁ జెఱచి। నేఁడు భాగ్యంబున నీచేత హతుఁడయ్యెఁ గళ్యాణమాయెను లోకములకెల్ల। బాలునీతని మహాభాగవతశ్రేష్ఠు
బ్రోచి కించిదవిమృత్యుభయము వాపి। వరముఁ గృపఁ జేసితివి మేలు వారిజాక్ష। నీనృసింహావతారంబు నిష్ఠతోడఁ। దగిలి చిం
తించువారలు దండధరుని। బాధనొందరు మృత్యువు బాధపడరు। నవ్యవైభవ నీరితుఁణముఁ జేసి॥)అని నృసింహదేవుండి
ట్లనియె॥)క॥మన్నించి దేవశత్రుల కెన్నఁడు నిటువంటి వరము లీయకు మీ పాపోన్నతులకు వరములిచ్చుట। పన్నగములకమృత
మిడుట పంకజగర్భా॥)వ॥అని యిట్లానతిచ్చి బ్రహ్మాదిదేవమునులచేతం బూజితుండయి భగవంతుండగు శ్రీనరసింహదే
వుండంతర్హితుండయ్యెఁ బ్రహ్లాదుండును శ్రీకంబ్రణమిల్లి నమ్మహాత్మకి వందనంబాచరించి ప్రజాపతులను మొక్కి భ
గవత్కళలయిన దేవతలకు నమస్కరించినఁ జూచి బ్రహ్మదేవుండును శుక్రాదిమునిసహితుండయి దైత్యదానవరాజ్యంబున
కుఁ బ్రహ్లాదునిఁ బట్టంబు గట్టి యతనిచేతం బూజితుండయి కీవించెనంత నీశానాదినిఖిలదేవతలు వివిధంబులగు నాశీర్వాదం
బులచేత నాప్రహ్లాదునిఁ గృతార్థునిగాఁ జేసిరమ్మహాత్ముండు నరసింహుని తనమనమున వాసంబుగఁ జేసికొనియె నిట్లు విష్ణుదేవుపా
ర్శ్వచరులిద్దఱు బ్రాహ్మణశాపంబునం జేసి ప్రథమజన్మంబున దితిపుత్రులయిన హిరణ్యాక్షహిరణ్యకశిపుల వరాహనా
రసింహరూపంబుల నవతరించి వధియించె ద్వితీయభవంబున రాక్షసజన్మంబు దాల్చిన రావణకుంభకర్ణులను శ్రీరామరూపం
బున సంహరించెఁ దృతీయజన్మంబున శిశుపాలదంతవక్త్రులను పేరఁ బ్రసిద్ధినొందినవారలం గృష్ణావతారంబున సంహరించె
నివ్విధంబున మూఁడుజన్మంబులు గాఢవైరానుబంధంబున నిరంతరసంభావితధ్యానులై వారలు నిఖిలకల్మషవినిర్ముక్తులై హ
రిం గలిసిరని చెప్పి నారదుండిట్లనియె॥)ఉ॥శ్రీరమణీయమైన నరసింహవిహారము నింద్రశత్రుసంహారము పుణ్యభాగవతు
డైన నిశాచరనాథపుత్రసచ్చారము నెవ్వఁడైన సువిచారత విన్నఁ బఠించిన శుభాకారముతోడ నేభయము గల్గని
లోకముఁ జెందు భూవరా॥)మ॥జలజాతప్రభవాదులున్ మనములోఁ జర్చించి భాషావళిం బలుకన్ లేని జనార్దనాహ్వయ
పరబ్రహ్మంబు నీయింటిలోఁ జెలియై మేనమఱందియై సచివుఁడై చిత్తప్రియుండై మహాసంధాయకుండై చరించుట

త్రిపురాసురసంహారము.

మహాభాగ్యంబు రాజోత్తమా॥)క॥బహుమాయుఁడైన మయు చే। విహితంబగు హరుని యశము విఖ్యాతజయావహము
గనీ భగవంతుఁడు। మహితాత్ముఁడు మున్నెట్లిచ్చెను సుజనరేణ్య॥అనిన ధర్మనందనుండిట్లనియె॥)క॥ఏకర్మంబున విభుఁడగు।
శ్రీకంఠుని యశము మయుని చేఁ జెడి వడియెన్। వైకుంఠుఁ డెవ్విధంబునఁ। గైకొని సత్కీర్తి చక్రిగా నొనరించెన్॥ అనిన నార
దుండిట్లనియె॥)క॥చక్రాయుధబలయుతులగు। శక్రాదులకోహటించి శమనుని సురుల్। సక్రోధంబున నరిగిరి। విక్ర
మములు మాని మయుని వెనుకకు నగధిపా॥)వ॥ఇట్లు రక్కసులు దన వెనుకఁ జొచ్చిన మాయావిలయుండు నమర్దముండు నైన
మయుండు దనమాయాబలంబున సమోరజతసువర్ణంబులై నెవ్వరికి నిలుకింప గాని గమనాగమనంబుల నవితర్కింపరాని
కర్కశపరిచ్ఛదంబులను గలిగిన త్రిపురంబులు నిర్మించి యిచ్చిన నక్కంచరులందులు నెమ్ముం బ్రవేశించి కామసంచారులై పూ
ర్వవైరంబు దలంచి నాకనాయకానీకంబులయిన లోకంబుల నస్తోకంబులయిన బలాటోపంబుల శోకంబుల నొందించిన॥
క॥లోకాధినాథులెల్లను। శోకాతురులగుచు నేగి శోచ్చిరి దుష్టానీకవిదళనాకంఠుఁ। శ్రీకంఠు భవభయగణచిత్తోత్సుకుఁ॥
వ॥ఇట్లు సకలలోకేశ్వరుండగు మహేశ్వరుం జేరి లోకపాలకులు ప్రణతులై పూజించి కరకమలంబులు ముకుళించి॥)క॥త్రిపు

రాలయముల గని దానవులపగాజముల గుచు మాయనశ్రాంతంబుగ । ఏపురారిఁ బీడఁ జేసెద । రవ రాధికుల నువధింపుమ గజాధీశా ॥
॥ మీమాయ గాక యుష్మదధీనులమై యుండు మేము దేవాహితవో । లీనులమయి నారము బల । హీనులమగుచున్నము గావు
మీ రానిశివా ॥ వ॥ అనిన భక్తవత్సలుండగు పరమేశ్వరుండు శరణాగతులయిన గీర్వాణుల వెఱవకుండని మఱ్వార బలంబున బా
ణాసనంబు గేలం దివికొని యొక్క దివ్యబాణంబు సంధించి త్రిపురంబుల పై నేసిన మార్తాండమండలంబున వెలువడు ను
యూత్రజాలంబుల చందంబున దద్బాణంబువలనం దేదీప్యమానంబులయిన యనేకబాణసహస్రంబులు సంభవించి భూన
భోంతరాళంబులం గడిమిం గడిచి పవ్వలు గొని త్రిపురంబుల పైఁ గప్పిన వ్వటిత ద్బాణపావకహేతి సందోహదందహ్యమాను
లైగతాసులయిన త్రిపురనివాసులం దెచ్చి మాయయోగి మ్యైనమయుండు సిద్ధరసకూపంబున వైచిన ॥) క॥ సిద్ధామృతరసను
పూనను । శుద్ధన హవజ్రతుల్యశోభితతనులై । వృద్ధింబొందిరి దానవు । లుద్ధత నిర్ఘాతపావకోపములగుచున్ ॥) క॥ కూపామృ
తరసనంగని । దీపితులై నిలిచియున్న దేవాహితులన్ । రూపించి చింతనొందెను । గోపధ్వజుఁ జూచి చక్రి కుహనాన్వితుఁడై ॥
శా॥ ఉత్సాహంబున నొక్క పాడిమొదవై యూగంబు ఘ్రాణించుచున్ । వత్సంబై తన వెంట బ్రహ్మనడువన్ వైకుంఠుడే
తెంచి యా । ద్యత్సత్త్వంబునఁ గూపమధ్యరసముం ద్రావెన్ విలోకింపుచున్ । దత్సౌభాగ్యనిమగ్నులై మఱచి రాదైత్యుల్ ని
వారింపఁగన్ ॥ వ॥ ఇట్లు విష్ణుండు మోహనాకారంబున ధేనువై వచ్చి త్రిపురమధ్యకూపామృతరసంబుఁ ద్రావిన నెఱిఁగి శో
కాయత్తచిత్తులయిన రసకూపపాలకులం జూచి మహాయోగిన్యాయుండు మయుండు వంగపడినవారు గనం జింతించి శోకింపక నిట్లనియె ॥
గీ॥ అమరులసురులు మనుజులు యక్షసురగులయిన । నెంతవారలయిన నెవ్వరయిన । దైవికార్థమయముఁ జెప్పఁ దగాలేదు వలను
గను జాలరెవ్వ రవనిలోన ॥) వ॥ అనిపలికెనంత విష్ణుండు నైజబలంబయిన ధర్మజ్ఞానవిద్యాతపోవిరక్తిసమృద్ధిక్రియాశక్తివిశే
షంబులచే శంభునకుఁ బ్రాధాన్యంబు సమర్పించిరి రథసూత కేతువర్మ బాణాసన ప్రముఖ సంగ్రామసాధనంబులు చేసి సంగ్రా
కొని ॥) మ॥ హరిన్మై కార్ముకికైన హరకవచియై సన్నాహియై వాహనాయై । సరథుండై ససియంతయై సబలుఁడై సత్త్రాతన
చ్ఛాతుఁడై । సిగిశేశుండొక బాణముం విడిచెఁ దద్బాణానలజ్వాలలం । బురముల్ గాలె జనచ్ఛటాఘ్వనిసభోభూమధ్య
మున్నిండఁగన్ ॥) వ॥ ఇట్లు హరుండు మహారణాహంబున త్రిపురంబులనభిజిన్ముహూర్తంబున భస్మంబుఁ జేసి కాల్చిన న
గరదగ్ధనరసాహస్యుండై వ్రయఁ దివ్యవిమానంబులుంచి జయజయశబ్దంబులు సేయుచుఁ గుసుమవర్షంబులు గురిసిరి ప్రజలుహ
ర్షించిరి బ్రహ్మాదులు గీర్తించి రప్సరసలు నర్తించిరి దివ్యకాహళమృదంగదుందుభినినదంబులును మునిజనస్తోత్రంబులు ప్రచురం
బులయ్యె నిట్లు విశ్వజనీనంబగు త్రిపురాసురసంహారంబున నఖిలలోకములు సంతసిల్లియుండ నయ్యవసరంబున ॥) గీ॥ శ్రీపినాక
పాణులర్థంగి త్రిపురంబుల దహించి । పరమపదవ్యయుండు భద్రయశుండు । శివుండు పద్మజాదిచే గీయమానుఁడై । నిజనివాస
మునకు నేగ్గె జనియె ।

వర్ణాశ్రమధర్మనిర్ణయోపదేశము.

వ॥ ఇట్లు నిజమాయావిశేషంబున సర్వలోకంబులను మోహింపఁజేయుచున్న హరి నవతారకృత విధానంబులు మనుజుల వంద్యమా
నంబులై సకలలోకకళ్యాణప్రధానంబులై యుండును నీకు నివి నారదముని ధర్మనందనునకుం జెప్పి యిట్లనియె ॥) సీ॥ అనఘాత్మ సకల వర్ణా
శ్రమాచారసమ్మతధర్మ మెయ్యది మానవులకు । నేధర్మము వలనం దక్షవిజ్ఞానము భక్తియుఁ బ్రాపించుఁ బద్మజుండు । సాత్త్వ
త్సునుండవు సర్వజ్ఞుఁడవు నీకు నెఱుంగరానిది ధర్మమింత లేదు నారాయణపరాయణస్వాంతులనఘులు శాంతులు సదయులు
సాధువృత్తి । మెఱయుచున్న ఘనులు మీవంటివారలై । పరమధర్మమనుచు భక్తిఁ దలంతురు । రక్షితధర్మరూపమఖిలంబు నెఱింగింపు ।
విశ్వగణిచ్ఛగలమహీనలచరిత ॥) వ॥ అనిన నారదుండు ధర్మరాజుం జూచి దాక్షాయణీయందు నిజాంశంబున జన్మించి భువనశో
భనంబుకొఱకు బదరికాశ్రమంబునందు తపోనిరతుండయి యున్న నారాయణునివలన నాలకించిన ధర్మంబు వింటినది చెప్పెద సకల
వర్ణంబులజనులకు సత్యంబును దయయును ఉపవాసాదితపంబును శౌచంబును నైర్మల్యమును సదసద్వివేకంబును మనోనియమం
బును బహిరింద్రియజయంబును హింసలేమియును బ్రహ్మచర్యంబును దానంబును యథోచితజపంబును సంతోషంబును మార్ద
వంబును సమదర్శనంబును సుహృజ్జనసేవయు గ్రామ్యంబులైన కోరికలు మానుటయును నిష్ఫలక్రియలు విడుచుటయును మితభా
షిత్వంబును దేహంబుగానితన్ను వెదకికొనుటయును నోదకంబులు ప్రాణులకుం బంచియిచ్చుటయుఁ బ్రాణులందు దేవతా
బుద్ధియు నాత్మబుద్ధిం జేయుటయు శ్రీనారాయణచరణస్మరణకీర్తనశ్రవణసేవార్చనవందనదాస్యాత్మసమర్పణసఖ్యం
బులనియెడి త్రింశల్లక్షణంబులు గలుగవలయును మఱియు సత్కులాచారుండయి విధిచోదితంబులైన గర్భాధానాదిసంస్కారంబు

లవిచ్ఛిన్నంబులుగాఁగల వాఁడు సద్విజుండు ద్విజునకు యజనంబు యాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహంబులను షట్క-
ర్మంబులు విహితంబులు రాజునకు బ్రతిగ్రహవ్యతిరిక్తంబులైన యజనాది కర్మంబులైదును ప్రజాపాలనంబును బ్రాహ్మ-
ణులు గానివారివలనం గరదండశుల్కాదులు గొనుటయు విహితకర్మంబులు వైశ్యునకుఁ గృషివాణిజ్య గోరక్షణాది కర్మంబులును
బ్రాహ్మణానుసరణంబును విహితంబులు శూద్రునకు ద్విజశుశ్రూష సేయవలయు॥ (వ॥) వినుము కర్షణాదిక వృత్తికంటెను
మేలయినది యాచితవృత్తి యయాచితవృత్తి ప్రాప్తంబు గైకొని బ్రతుకుటకంటెను తెల్లయిన దినంబును ధాన్యము ఉగిఁ గొనుట । యాయా-
వరముకంటె ధీనికర్ణంబు ఫలగొనుట యీ పన్నులధాన్యభక్షణంబు। సిలజీవనముకంటె శ్రేయమాపణములఁ బడ్డగింజలు దిని
బ్రతుకగను । యుగ్రపు పోటు నృపణి నాలుగవృత్తులు పైకుఁ బ్రతిగ్రహంబు పెలఁ పదగడ । నాపదవసరములనధముఁ డుత్క-
ష్టజాతివృత్తిసున్నదోషవిధము గాదు॥ (వ॥) వినుము సింపవృత్తియును ఋతవృత్తియు బుఱుత మనియు నయాచితవృత్తి యమృత
మనియు యాచ్ఛావృత్తియు మృతమనియు కర్షకవృత్తి ప్రమృతమనియు నెన్నఁదగు ట్టి వృత్తులఁ జీవించుచుం మేలు శ్వవృత్తి నీచ
సేవయనియును సమరు సర్వవేదమయుండు బ్రాహ్మణుండు సర్వదేవమయుండు క్షత్రియుండు బ్రాహ్మణక్షత్రియుల నీచ
సేవనంబు గర్హ్యంబు గాదు। (క॥) దమమును శౌచమును శమమును మార్దవము కృపయుఁ జ్ఞాన । మును ఋషభముహరి
భక్తియు హా । గ్నము నిజలక్షణములగు గ్రజాతికి నధిపా॥ (ఉ॥) శౌర్యము దానశీలము ప్రసాదము హ్యాక్షయంబు తేజము । ధై-
ర్యము బ్రహ్మనిష్ఠయు ధర్మము స్థిరము కామము బుధా । చార్యము కుంపసేవలు యంత్ర యుంబరి ణంబున । ద్విపంక్తి
ముచేముణంబు నృపీపవరశేఖర గాజవిహ్నముల్॥ (క॥) ధర్మార్థకామవాంఛయు । నిర్మలగురు దేవవిప్రసవహార్చనముల్ । నిర్మ-
ల భావము ప్రముదము । శర్మకరత్వములు వైశ్యజనలక్షణముల్॥ (ఉ॥) స్తేయము లేని వృత్తియును విత్తము సన్నుతియున్ని-
జేసల్ । మాయలు లేక డాయుటయు మంత్రముఁ జెప్పక పంచయజ్ఞముల్ । సేయుట యున్నరాధిపా నగుల సేవయు గోపు-
రక్షణంబు । న్యాయము లేమియుర్వినృపనాథ వినుండు శూద్రధర్మముల్॥ (సీ॥) నిలయము వాటి పనిన్యల గేహమైత్రి-
శృంగారమే ప్రొద్దు జేయవలయు । సత్య ప్రియాలాపవతులయి పతి హేశచిత్తంబు ప్రేమ రంజిపవలయు । దాక్షిణ్య సంతోష
ధర్మ మేధామిలదైవతసత్ప్రియాంగల పలయు । నాథు డేపదవాండుము నాపవ నడు సద్గుణులనడపవలయు । మార్దవము
సపటికిని జ్ఞ భోజ । శయనవాసగతులంజరిపవలయు । భర్తఁడుపతితుఁడైన వెండిపాల వ్రత్య । మహామంబుఁ జనవు సుప-
వలయు॥ (ఆ॥) తనకు ప్రాణవల్లభుం హరిభావముగా భజించి యతఁడు నుదారుల్ । గరికై వడవరించును । హరిలోకమునం-
దనతో తాం రంపెమునర్॥ (క॥) ఉపవాసంబులు వ్రతములు । పపములు వెయ్యంభరి ద్వైవతము సిని । కులపుత్రగోష్ఠి సా-
ధ్వీకపుత్రులు పెనధిభయు లేమువిఖిలజాతుల్॥ (వ॥) మరియు సంకరజాతులై యుండు వర్ణాంతరకులుఁ గుడక వైవర్ణక హోచ్చ-
జాతులేద్వర నుచండాలపుల్కస మాతంగజాతులవారు నాయా లాగితంబులై వృత్తులఁ జౌర్యహిం-
సాదులు వర్జింపవలయు। నాపదులఁ బ్రతియుగంబునను నైసర్గికములైన ధర్మంబులు రెండులోకంబులందు సుఖక-
రంబులని పలికిమైన మెప్పెలు సెప్పనరు కాలు కాలునను న్నెహయుత్రంబులఁ బుచేసునఁ జల్లిన పీజంబులుని స్తైజంబు-
లైయుండఁ తెస్సగసంపరింపపుంరంత రిష్ఠృతధారా వస్సంబు దహనంబునకు దాహకత్వంబు లేకశాంతించెందునంపు వేల్చి
సహాయ్యంబులు ఫలింపవు తద్విధంబున ననవరత కామానుసంధానంబునఁ గామోపభోగ్యంబైనవిత్తంబు కామంబులందనిసని
పాపంబై విరక్తినొందు గావున సత్వస్వభావంబు గోఁడ నెప్పుడుఁ దప్పక నిజవర్ణానతవిహితకర్మంబునవర్తించునగుం
డు మెల్లనస్వాభావికకర్మపరత్వంబు విడచి యుక్తినొందుజాతిమాత్రంబునఁ బురుషు నిర్ణయించుటని ర్దేశింప లేగువదమాదివర్ణల
క్షణవ్యవహారంబులఁ గనవలయుననినారదుండు చెప్పిసియె॥ (క॥) క్రమములు వర్ణంబుల ధర్మములెల్లను జెప్పఁబడియె నాశ్రమ
ధర్మక్రమము లెఱింగించెదనన్నియు । సమనోహితవ్యాకములు శూద్రసమానశీలా॥ (వ॥) వినుము బ్రహ్మచారియగువాడు మౌంజీకౌపీనయ
జ్ఞోపవీతకృష్ణాజినపాలాశదండకమండలుధరుండును సంస్కారరహితశిరోజుండు దర్భహస్తుండును శిలప్రశస్తుండు
ను కాని యుప్తైత్రి సంధ్యంబుల బ్రహ్మగాయత్రి జపియించుచు సాయంప్రాతరవసరంబుల నగ్నిహోమగురుదేవతోపా
సనంబులు సేయుచు గురుమందిరంబున కుంజనిదాసునిచందంబున భక్తిపినయశౌచసత్వంబులు గలిగి వేదంబులు సమభ్యసించు
చు సంధ్యయనొనర్పిమావసానంబుల గురుచరణంబులకు నమస్కరింపుచు రేపుమాపు సువిహితగృహంబుల భిక్షించి భైక్షంబు
గురువునకు నివేదించి యనుజ్ఞఁగొని మితభోజనంబు గావింపుచు విహితకాలంబుల నుపవసింపుచు నంగనయందు సంగనాసక్త

లందుం బ్రయోజనమాత్ర భోజనంబులు ... పరాంగనలవలన నస్యాంగనకేశ ప్రసాధనశరీరమార్జన మజ్జనరహస్యయోగంబులు వర్జించుచు ... జలక్రియ యిత్యంబు సత్యంబు ... చరింపవలయు। గీ॥ ... దాజ్యకుంభ ... రామి ... బ్రహ్మయై ... మారకు। వనితకిచ్చు తువలదు వలదు॥ వ॥ విను మప్పురాణ ... దేహంబు ... క్రియాంశ ... మాత్రంబు గాని శశ్చయింద్రియంబు దా జీవుం డప్పటం ... యాత్మ ... దడపులగ మెల్లయున్ ... యొడిబుద్ధి మానుట కర్తవ్యంబు గావు బ్రహ్మచారియు గృహస్థుండు దేవ్యుడైన ... చింపవలయు ... సన్ధానంబు సేసినముూఢుండు ... ఖాట్పంబు ... యతిక్రాంతుడవలయు। చ॥ శరము ... సేవకుల యజ్ఞ కృతులు సేయుచుం దపస్సు మాకు ... కరణము ... నిజభార్యం బొందవచ్చు। దగును ... జాడ బారక కృష్ణవ్రతుం డై మధుమాంసవర్జనయై గురువరవ ... యిమ్మహాగ్రహస్థు ... నుని॥ వ॥ మరియు గృహస్థుండు ... పుత్రులవలననుపనిషుపంగిసహితుండై వేసవి ... బెతియు ... దినిజాధికారాస సాధం ... తనబలంబు కొలందిగ పుణ్యనక్షత్రంబులలోని గృహంబునుండు ... యింద్రియంబు లతోడ జీవింపుచు సర్వభూతములందునచ్యుతదర్శన ... జేయుచు నింద్రియవ్యసనాదిమగ్నుం డుగాక ... పరబ్రహ్మంబునొందు॥ కం॥ వినుమువన ప్రస్థవర్గ। మునికథితములైన నియమములుగల వాఁడు। ... తెలుపెదను ... లోకము ... నిచ్చు నృపా॥ వ॥ అటుగాక గృహస్థాశ్రమంబు విడిచి వనంబునకుం జని ... దేవాసాదికంబు లగ్నిపక్వంబు ... నైన ... శాలాముల ... లైనఫలాదుల ... నివ్యాహారంబుల నిత్యకృత్యంబులైన ... చరుపురోడాశంబులు ... దినంబున ... చితంబు ... నూతన ద్రవ్యంబులు సంగ్రహింపుచు ... బర్ణశాలకం గరంబై ... నాశ్రయింపుచు హిమవాయువహ్ని వర్షాతపంబులు సహింపుచు నఖశ్మశ్రు కేశతనూరుహంబులు ప్రసాధితంబులు జేయక జటిలుండై వసియింపుచు కందాజినకమండలువల్కలపరిచ్ఛదంబులు ... పండ్రెండై ... నాలుగైన రెండైన నొక్క వత్సరంబయిన ... ప్రయాసంబు ... చరింపుచు వయోగంబుల ... రోగంబులచేతం జిక్కి ... ప్రాణాపాయంబులు సేసి పన్న్యసించియాకాశంబునందు శరీరరంధ్రంబులను గాలియందు నిశ్వాసంబును తేజంబునందు ఊష్మంబును జలంబున రసంబును ధరణియందు శల్యమాంసప్రముఖంబులును వహ్నియందు వాక్కును ఇంద్రునియందు శిల్పంబుతోడ కరంబులును విష్ణుని యందు గతితోడ బదంబులును బ్రజాపతియందు ... నుపసంయుగంబును ... విసర్గంబుతోడ నాయువును దిక్కులందు శ్రోత్రంబుతోడ శ్రోత్రంబును వాయువునందు స్పర్శంబుతోడ త్వక్కును సూర్యునియందు రూపంబుతోడ జక్షువులను సలిలంబులందు ప్రచేతస్సహితయై జిహ్వయు ... గంధసహితంబై ఘ్రాణంబును ... సోంఘ్రంబులతోడ మనంబును ... బ్రహ్మయందు బోధంబుతోడ బుద్ధియు ... నహంకారంబుతోడ నహంత్వంబును క్షేత్రజ్ఞునియందు సత్వంబుతోడ జిత్తంబును జెందించి యుర్వి ... జలంబును తేజంబునందు తేజంబును వాయువందు వాయువును గగనమందు గగనము నహంకారతత్త్వమున నహంకారమును మహత్తత్త్వంబునందు మహత్తత్త్వమును ప్రకృతియందు ప్రకృతి నట్టి పరమాత్మయందు విలయంబు నొందించి విద్యావశేషితుండయి క్షేత్రజ్ఞుండ ... పరమాత్మ ... నెటి గిప్పయు ... దగ్ధ ... పరమాత్మ ... బ్రహ్మంబునందు లీనుండు గావలయు॥ కం॥ అనఘ వనప్రస్థుండై। ... తపస్సులు ... సలుపుచు మరి యుర్వ్యా। ... సన్న్యసింపం జనుటనె మోక్షసంగత్వము నృపా॥ వ॥ ఇట్లు వానప్రస్థాశ్రమంబు జలిపి సన్న్యసించి దేహమాత్రావశిష్టుండై ... నిర నపేక్షుండును ... శాంతుండును ... సమచిత్తుండును నారాయణపరాయణుండునై ... కౌపీనంబును నాచ్ఛాదనమాత్రంబు వస్త్రంబు ధరియించి దండాదివ్యతిరిక్తంబులు విసర్జించి యాత్మపరంబులు గాని శాస్త్రంబు లవలంబించక ... జీవింపక భేదవాదంబులయిన తర్కంబుల నవలంబింపక యెందును పక్షీకరింపక శిష్యులకు గ్రంథంబులు వచించి యుపన్యసింపక బహువిద్యల జీవింపక నక్షత్రాది వ్యాపారంబు

లనుల్లసిల్లఁ బెక్కుదినంబులొక్కయెడ వసియింప నూరూఁగి సుక్కాకర రాత్రి నిల్చుచుండు గార్హ్య కారణహేతుభూత స్థానంబు యుప
రమాత్మ యందును విశ్వంబు దర్శించుచు మనస్సన్మయంబయి విశ్వంబు నానాఁడుంబర బ్రహ్మానియునియాత్మ నవలోకింపుచు జాగ
రణస్వప్న సంధిసమయంబుల నాత్మ నిరీక్షణంబుఁ జేయుచు నాత్మ సంబంధ మొనర్చుచు బాలుని మాయామాత్రంబులుగా నివసించు ప్ర
కారంబున దేవనియమంబు చేయాంబునం బరజీవితంబు ధ్రువంబగు ననియు సుస్ముకృత్య ప్రద్రువంబని యెఱుంగుచు నూతన దేహంబుల
సంభవ నాశనంబుల సమూలంబుల నకాలంబు ప్రతీక్షించుచు నివిఘ్నంబున జ్ఞానోత్పత్తి పర్యంతంబు సంచరించి యిటమీఁద
విజ్ఞానవిశేషంబు సంభవించిన బగ మహాంసుండై దండాది చిహ్నంబులు ధరియించి యెందెఁ ధరియింపక నుండె బహిరంగ
వ్యక్తచిహ్నుండు గాక నంతరంగ వ్యక్తుండయిన యాత్మానుసంధానంబు గలిగి మనీషియై బాహ్యానుసంధాన భావంబున మ
నుష్యులకుఁ దనవలన నున్మత్త బాలమూకుల తెఱంగునఁ జూపుచుండవలయు॥ (క॥ మునివల్లభుఁ డజగరుఁడను। మునియుం బహ

ప్రహ్లాదాజగర సంవాదము.

రణ్యకశిపుసూనుఁడును ము। న్నొనరించిన సంవాదము। విను మీ యర్థంబునకును వెలయు నరేంద్రా॥ (వ॥ తొల్లి భగవత్ప్రియుం
డయిన ప్రహ్లాదుండు సకలతపయామాత్యసహితుండై లోకతత్త్వంబు నెఱుంగ గోరి యనేకలోకంబుల సంచరింపుచు నొక్కనాఁడు
కావేరీతీరంబున సహ్యపర్వతతటంబున భూళిధూసరితంబులైన కరచరణాద్యవయవంబులతో దనుధూతంబయిన నిర్మలతేజం
బుతోఁ గర్మాకారవర్ణాలింగవర్ణాశ్రమాదుల నెవ్వరికి నెఱుంగఁబడక నేలను దొరలుచున్న జగర వ్రతధరుండైన మునిం గని దా
యం జని విధివత్ప్రకారంబున నర్చించి ముని చరణంబులకు శిరంబు మోపి మ్రొక్కి యతని చరిత్రంబులు దెలియనిచ్ఛయించి
యిట్లనియె॥ (సీ॥ భూమిను దేవ్యోగినై భోగివై యుండె విసినరుని కెవడెను నీకున్ నీవు। మునిశరీర ముందాల్చి కదలవు చిత్రమున్నది
మయి పుష్టనుండగానిధనము లేదు। ధనవంతున కుండగానిత సుభోగములు లేవు భోగికిం గాన సంపూర్ణ దేహమై। తనువు లేమ దేవ్యోగిధ
నభోగనులు లేక నేలనూరక పడియున్నవాఁడవు। నీకు నెట్లు గలిగెఁ దృఢమగు దేహంబు। నీవు జ్ఞానవాఁడవు విశారదుఁడవు। బుద్ధి
నిధివి జనులఁ బొగడవు వెగడవు। నిద్ర ప్రవిదినంబు నీ లువనేల॥ (వ॥ అనియిట్లు ప్రహ్లాదుండడిగిన విని సితముఖుండై మునీంద్రుం
డసురేంద్ర యమధురాలాపసుధారసప్రవాహంబులు గర్ణంబులఁ బరిపూర్ణంబులయిన నతని నవలోకించి యిట్లనియె। ......
సీ॥ అంతరంగ దృష్టి నంతయు నెఱుంగుదు వార్యసమ్మతుఁడవు నివర్య। విశ్వజంతువుల ప్రవృత్తి నివృత్తి లక్షణములు నీవె
ఱుంగని వి లేవు। భగవంతుఁడగు హరి బాయక నీ మనోవీథి రాజిల్లుచు వెలుఁగు గాని। తమమున బహిరంధకారంబు బోనిమా
ర్చు పరమసాత్త్వికుఁడవు భద్రబుద్ధి। వైన నీవు నన్నడిగెదు గావున। విన్నదర్థ మెల్ల విస్తరింతు। నిన్నుఁ జూడఁగలిగె నీతోడి మా
టలు। నాత్మ శుద్ధి గలిగెఁ దనఘచరిత॥ (వ॥ వినుము ప్రవాహకారి యయ్యె విషయంబుల చేతంబూరింపరాని తృష్ణ చేతం బడి కర్మం
బులఁ బరిభ్రామ్యమాణుండనైన నేను నానావిధయోనులం బ్రవేశింపుచు వెడలుచు నెట్టకేలకు మనుష్యదేహంబు ధరి
యించి యధర్మంబు స్వర్గద్వారంబును నధర్మంబు నరకసూకరాది తిర్యగ్జంతుయోని ద్వారంబుల నొందిక్క మ్మరమ
నుష్యుండై పుట్టవలయు ననివివేకించి సుఖరక్షణ దుఃఖమోక్షణంబులకొఱకు నసత్కర్మంబులు సేయు పశుల వ్యవహారంబుఁ గ
నిసర్వక్రియానివృత్తిం గలిగిన జీవుండు స్వతంత్రుండై ప్రకాశించు నని నిర్ణయించి భోగంబులు మనోరథజాతమాత్రంబులు
గాని శాశ్వతంబు గావని పరీక్షించి నివృత్తుండనై యుద్యోగంబు లేక నిద్రించుచుఁ బ్రారబ్ధభోగంబుల ననుభవింపుచు నుండుదు
నివ్విధంబునఁ దనకు సుఖరూపంబయిన పురుషార్థంబు తనయందు మఱుఁగు పడియుండ నెఱుంగక యుఱుగుఁ బుంపు శైవాలజాలపరివృతంబు
లయిన శుద్ధజలంబులు విడిచి యెండమావుల జలంబులని పాఱెడి మూఢుని తెఱంగున సత్యంబు గాని ద్వైతంబుఁ జొచ్చి ఘో
రసంసారచక్రపరిభ్రాంతుండై దైవతంత్రంబులయిన దేహాదుల చేత నాత్మకు సుఖంబును దుఃఖనాశంబునుం గోరుచు
నిరీశుండైనవాని ప్రారంభంబులు నిష్ఫలంబులగు నదియునుం గాక మర్త్యునకు ధనంబు ప్రాప్తంబైనన దియు దుఃఖకరంబు గా
ని సుఖకరంబు గాదు లోభవంతులైన ధనవంతులు నిద్రాహారంబులు లేక రాజచోరయాచక శత్రు మిత్రాదుల సర్వస్వంబు
లంచు శంకింపుచు దానభోగంబుల మఱచియుండుదురు ప్రాణార్థవంతులకు భయంబు నిత్యంబు శోక మోహ భయ క్రోధ
రాగ శ్రమాదులు వాంఛా మూలంబులు వాంఛ లేకుండవలయు॥ (మ॥ సరఘల్ గూర్చిన తేనె మానవులకుం జా సంప్రాప్తమైన
ట్లు లోభగతుల్ గూర్చిన విత్తముల్ పగులకుం బ్రాపించుం బ్రాప్తాశనై। యెంబోనిమ మోహారగంబు బ్రతుకన్ దీర్ఘాంగ
మై యుండియుఁ। జిరకాలంబును వాసివర్తనములం జింతించి దివ్యకాంతినై॥ (క॥ అజగరమును జుంటీఁగయు। నిజగురువులుఁ గాఁ

దలంచినిశ్చింతుఁడనై। విజనస్థలిఁగర్మంబుల। గజిబిజిలేకున్నవాఁడఁగౌరవవృత్తిన్॥ సీ॥ అజినవల్కలముకూలాంబరంబులుగ
ట్టియొండెగట్టకయుండెనుండుచుందు। నాందోళికారథహయనాగములనెక్కి-యైననెక్క-కనైననరుగుచుందుఁ। గర్పూర
చందనకస్తూరికాలేపమైనభూరజమైననలదికొందు। భర్మశయ్యలనైనఁబర్ణశిలాతృణభస్మంబులందైనఁబడుచునుందు।
మానయుక్తమైనమానహీనంబైనఁ। దీయనైనమిగులఁదిక్తమైన। గుడుతుసగుణమైనగుణవర్జితంబైన। నల్పమైనజాలనధి
కమైన॥ క॥ ఏఁడనియెవ్వరినడుగను। రాదనివింతింపఁబరులురప్పించినచో। గాదనియెన్నియుమాననుఖేదముమోదమునులే
కఁగృశింతుసదిన్॥ క॥ నిందింపఁబరులనెన్నఁడు। వందింపననేకపీడవచ్చినమదినా। క్రందింపవిభవములకా। నందింపఁబ్రకా
శవర్తనంబుననధిపా॥ వ॥ ఇట్లుకోరికలేకయొక్క-సమయంబునదిగంబరుండనై పిశాచంబుచందంబుననుండుచుఁ జెక్క-
డినంబులుంగోలెపెనుబాముువర్తనంబుగైకొనినిమీలితలోచనత్వంబుననేకాంతభావంబువిష్ణునియందుఁజేర్చి భేదగ్రా
హకచిత్తవృత్తులనర్థరూపపరిభ్రమంబుగలమనంబునందుమనంబునహంకారంబునందహంకారంబునుమాయయందు
నుమాయనాత్మానుభూతియందునులయంబునొందించిసత్యంబుదర్శించుచువిరక్తినొందిస్వానుభవంబున నాత్మస్థితుండ
నైయుండుదునీవుభగవత్పరుఁడవుగాపునరహస్యంబైనపరమహంసధర్మంబుస్వానుభవగోచరంబైనతెఱంగుననీకుహృ
ద్గోచరంబగునట్లుచెప్పితినననవిని॥ క॥ ఘనునజగరమునివల్లభు। దనుజేంద్రుఁడుపూజచేసితగఁబీడ్కొని నె। మ్మనమునసంతో
షించుచుఁ। జనియెన్నిజగేహమునకుశశికులతిలకా॥) అనినయుధిష్ఠిరుండిట్లనియె॥) క॥ ననుబోటిజడగృహస్థుఁడు। మునివల్ల
భయిట్టిపదవిమోదంబుననే। యనువునఁజెందును వేగమ। వినుపింపుము నేఁడునాకువిజ్ఞాననిధీ।) వ॥ అనిననారదుండిట్లనియె
గృహస్థుండైనవాఁడువాసుదేవార్పణంబుగాగృహోచితక్రియలనుసంధించుచు మహామునులసేవించివారలవలన
నారాయణదివ్యావతారకథాశ్రవణంబుఁజేయుచునయ్యైవిహితకాలంబులశాంతజనులంగూడియుండుచుఁబుత్రమిత్ర
కళత్రాదిసంగంబులుగలలవంటివనియెఱుంగుచులోపలనాసక్తిలేకసక్తునికైవడి వెలుపలఁబురుషాకారంబులొనర్చుచుఁ
దగులంబులులేకవిత్తంబులిచ్చిజనకసుతసోదరసఖిజ్ఞాతిజనులచిత్తంబులుసమ్మతాయత్తంబులుగావింపుచుధనధాన్యనిధా
నదైవలబ్ధంబులవలననభిమానంబు మానియనుభవింపు గృహక్షేత్రంబులఁజొచ్చియుదరపూరణమాత్రంబుదొంగిలిన
వానిదండింపకభుజగవ్యాఘ్రమూషకమర్కటమక్షికాఖరోష్ట్రంబులహింసింపకఁబుత్రులభంగినీక్షింపుచుదేశకాలదైవం
బులకొలఁదినిధర్మార్థకామంబులఁబ్రవర్తింపుచు శునకపతితచండాలాదులకైనభోజ్యపదార్థంబులుతగినభంగినిచ్చుచుని
జవృత్తిలబ్ధంబులగునశనాదులచేత దేవఋషిపితృభూతమానవులసంతర్పించుచు పంచమహాయజ్ఞావశేషంబుల నంత
ర్యామిపురుషయజనంబునాత్మజీవనోపాయంబునుసమర్థింపఁ చునుండవలయు॥ గీ॥ జనకగురులనైనఁజంపునర్థమునకై।
ప్రాణమైనవిడుచుభార్యకొఱకు। నట్టిభార్యఁబురుషుఁడతిథిశుశ్రూషఁజేయించికొలుచునజితునీశునైన॥ గీ॥ పరముఁడీ
శ్వరుండుబ్రాహ్మణముఖమున। నాహరించితుష్టుఁడయినభంగి। నగ్నిముఖమునందుహవ్యరాసులుగొని। యైనతుష్టినొందఁడ
నఘచరిత॥) వ॥ కావునగృహస్థుండుబ్రాహ్మణులందునుదేవతలందునుమర్త్యపశుప్రముఖజాతులందునునంతర్యామి
యుబ్రాహ్మణాననుండైనక్షేత్రజ్ఞునందునయ్యైభోగికలుసమర్పించిసంతర్పణంబుఁజేయవలయు భాద్రపదంబునఁగృ
ష్ణపక్షంబునందునుదక్షిణోత్తరాయణంబులందు [illegible]యింబగలుసమమైనకాలంబులందును వ్యతీపాతంబులందును దిన
క్షయంబులందునుసూర్యచంద్రగ్రహణంబులందునుశ్రవణద్వాదశియందునువైశాఖశుక్లతృతీయయందును కార్తికశు
క్లనవమియందును హేమంతశిశిరంబులలోననాలుగష్టకలందునుమాఘశుక్లసప్తమియందునుమాసనక్షత్రంబులతోడంగూ
డినపున్నములందునుద్వాదశితోడంగూడినయుత్తరాశ్రవణానురాధలందునుత్తరాత్రయసహితలైనయేకాదశీతిథులం
దును జన్మనక్షత్రయుక్తదివసంబులందునుమఱియుప్రశస్తకాలంబులందును జననీజనకబంధుజనులకుశ్రాద్ధంబులునుజప
హోమస్నానవ్రతంబులును దేవబ్రాహ్మణసమారాధనంబులు నాచరింపవలయు భార్యలకుఁబుంసవనాదికంబులప
త్యంబునకుజాతకర్మాదికంబునుతనకుయజ్ఞదీక్షాదికంబును ప్రేతజనులకుదహనాదికంబునుమృతదివసంబునసాంవత్సరి
కంబునుజరుపవలయు॥) వ॥ వినుమేదేశములందయాగుణతపోవిద్యాన్వితంబైనవి। ప్రసిద్ధికాయంబువసించు నేస్థలములగ
భాగీరథీముఖ్యవా। హినులుండుహరిపూజలెయ్యెడలభూయిష్ఠప్రకారంబులం। దనరుభూవర యిట్టిచోటులఁదగుగ
ధర్మంబులంజేయగన్॥) క॥ హరియందుజగములుండును। హరిరూపముసాధుపాత్రమందుండుశివం। కరమగుపాత్రముగలి

౧౭౫ నరయంగనవిపుణ్యదేశము లనఘచరిత్రా॥ వ॥ కురుక్షేత్రంబును గయాశిరంబును ప్రయాగంబును పులహాశ్రమంబును నైమిశంబును ఫాల్గునంబును సేతువును ప్రభాసంబును కుశస్థలియును వారాణసియును మధురాపురియును పంపాబిందుసరోవరంబులును నారాయణాశ్రమంబును సీతారామాశ్రమంబును మహేంద్రమలయాదులైన కులాచలంబులును హరిప్రతిమార్చనప్రదేశంబులును హరిసేవాపరులగు భాగవతులు వసించెడు పుణ్యక్షేత్రంబులును గల్యాణకాములైనవారు సేవింపవలయు॥ గీ॥ నావరేంద్ర యిట్టి పుణ్యప్రదేశంబు లందు నరుండు సేయునట్టి ధర్మ మల్పమైన నది సహస్రగుణాధిక ఫలము నిచ్చు హరికృపావశమున॥ వ॥ వినుము చరాచరంబైన విశ్వమంతయు విష్ణుమయంబగుటం జేసి పాత్రనిర్ణయనిపుణులైన విద్వాంసులు నారాయణుండు ముఖ్యపాత్రం బని పలుకుదురు దేవఋషులును బ్రహ్మపుత్రులైన సనత్కుమారులునుండ భవదీయ రాజసూయంబున నగ్రపూజకు హరి సమ్మతుం డయ్యె ననేకజంతుసంఘాతసంకీర్ణంబైన బ్రహ్మాండపాదపంబునకు నారాయణుండు మూలంబు తన్నిమిత్తంబున నారాయణసంతర్పణంబు సకలజంతుసంతర్పణం బగు నెఱుంగుము ఋషినరతిర్యగమరశరీరంబులు పురంబులు వానియందు దారతమ్యంబులతోడ జీవరూపంబున భగవంతుండైన హరి వర్తించుటం జేసి పురుషుండన ప్రసిద్ధుం డయ్యె నందు దిర్యగ్జాతులకంటె నధికత్వంబునం బురుషునియందు విలసిల్లుటం జేసి పురుషుండు పాత్రంబు పురుషులలోన హరితనువైన వేదంబుల ధరించుచు సంతోషవిద్యాతపోగరిష్ఠుండైన బ్రాహ్మణుండు పాత్రంబు బ్రాహ్మణులలోన నాత్మజ్ఞానపరిపూర్ణుండైన యోగి ముఖ్యపాత్రం బని పలుకుదురు పరస్పరపాత్రంబులు సహింపని మనుష్యుల సంపూజనార్థంబు త్రేతాయుగంబునందు హరిప్రతిమలు గల్పింపంబడియె కొందఱు ప్రతిమార్చనంబు సేయుదురు పురుషద్వేషులైనవారల కట్టి ప్రతిమార్చనంబు మిథ్యార్థప్రదంబుగాని మందాదికాములకుం బ్రతిమార్చనంబు పురుషార్థప్రదంబగును॥ గీ॥ అఖిలలోకములకు హరిదైవతము సూడ హరికి దైవతము ధరాధినాథ పదపరాగలేశపవిత్రీకృతత్రైలోక్యపావనంబు సేయు బ్రాహ్మణుండు॥ వ॥ అట్టి బ్రాహ్మణజనులందు గర్మనిష్ఠులు తపోనిష్ఠులు వేదశాస్త్రనిష్ఠులు జ్ఞానయోగనిష్ఠులు నై కొందఱు వర్తింతురందు జ్ఞాననిష్ఠునికి ననంతఫలకామి యైన గృహస్థుండు పితృజనుల నుద్దేశించి కవ్యంబులును దేవతల నుద్దేశించి హవ్యంబులును బెట్టుట ముఖ్యంబు దైవకార్యంబునకు నిరువుర నైన నొకరి నైన బిత్ర్యకార్యంబునకు మువ్వుర నైన నొకరి నైన భోజనంబు సేయింపవలయు ధనవంతుండైన శ్రాద్ధవిస్తారంబు గర్తవ్యంబుగాదు దేశకాలప్రాప్తంబైన మునిఫలాదికంబైన హరినైవేద్యంబున విధిచోదితప్రకారంబుగా శ్రద్ధతోడం బాత్రంబునందుం బెట్టిన యన్నంబు కామదంబై యక్షయఫలకారి యగు ధర్మతత్త్వవేది యైనవాడు శ్రాద్ధంబులందు మాంసప్రదానంబు జేయక భక్షింపక చరింపవలయు కందమూలాదిదానంబున నయ్యెడి ఫలంబు పశుహింసనంబున సంభవింపదు ప్రాణిహింసం జేయక వర్తించుటకంటె మిక్కిలి ధర్మంబు లేదు యజ్ఞవిదులైన నిష్కాములై బాహ్యకర్మంబులు విడిచి విజ్ఞానాత్మజ్ఞానదీపంబులందుఁ గర్మమయంబులయిన యజ్ఞంబుల నాచరింతురు॥ క॥ పశువులఁ బొరిగొని మఖములు విశదములుగఁ జేయు బుధులఁ బీడించి తమకున్ విశసనముఁ జేయుదురో యని కసిమసి బెగడొందు భూతగణములు నరేంద్రా॥ వ॥ అవిగావున ధర్మవేదియైనవాఁడు దైవప్రాప్తంబులైన కందమూలాదికంబులచేత నిత్యనైమిత్తికక్రియలఁ జేయవలయు నిజధర్మబాధకంబయిన ధర్మంబును పరధర్మప్రేరితంబైన ధర్మంబు నాభాసధర్మంబును పాషండధర్మంబును కపటధర్మంబును ధర్మజ్ఞుండైనవాఁడు మానవలయు నైసర్గికధర్మంబు దురితశాంతిసమర్థంబగు నిర్ధనుండు ధర్మార్థంబు యాత్రఁ జేయుచున్న ధనంబు గోరవలవదు జీవనోపాయంబునకు నిట్టట్టు తిరుగక కార్పణ్యంబు లేక జీవించు మహాసర్పంబు తెఱంగున సంతోషంబున నాత్మారాముండై యెవ్వనియుం గోరక ప్రసిద్ధికెడసినవానికిం గలసుఖంబు కామలోభంబుల దశదిశలం బరిధావనంబు సేయువానికిం గలుగదు పాదరక్షలు గలవానికిం గర్కర శర్కర కంటకంబులవలన భయంబు లేక మెలంగు భంగిఁ గామంబులవలన నివృత్తిగలవానికి నెల్లకాలంబును భద్రంబగును సంతుష్టుండై కాసినీరు ద్రావి సంచరింపక ఉపస్థజిహ్వాదైన్యంబునను బురుషుండు గృహపాలకశునకంబు తెఱంగున వశివసించు సంతుష్టి లేక విప్రుని విద్యాతపోవిభవయశంబులు నిరర్థకంబు లగు నింద్రియలోలత్వంబున విజ్ఞానంబు నశించు సకలభూలోకభోగంబులు భోగించియు నెవ్వఁడును జయంబు సేయఁజాలఁడు బుభుక్షా పిపాసలవలనం గామపారంబును హింసవలనఁ గ్రోధపారంబును జేరుట మర్త్యలంభంబు సంకల్పవర్జనంబునఁ గామంబును కామవర్జనంబున గ్రోధంబు నర్థానర్థదర్శనంబున లోభంబును దైన్యానుసంధానంబున భయంబు నాత్మానాత్మవివేకంబుల శోకమోహంబులును సాత్త్విక సేవనంబున దంభంబును మానంబును యోగాంతరా

యంబును శరీరవాఙ్మనోమయంబులైన ధర్మాచరణంబు [illegible] బుధాత్ముని ధర్మంబులంబున దైవికవ్య
ధలును ప్రాణాయామాదికంబుల [illegible] [illegible] [illegible] [illegible] రజసమంబు
నగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
భక్తి [illegible] శ్రమమ్మోచ [illegible] [illegible] జాతి [illegible] వేదపాఠ
బ్రహ్మణ [illegible] [illegible] [illegible] [illegible] యోగ [illegible] [illegible] వలన్నరుడంచు
[illegible] జూచ [illegible] తిలక [illegible] కేంద్ర చంద్ర మా॥వ॥ విను [illegible] [illegible] నుపటియుండ
త్పరులై యిచ్చ [illegible] [illegible] [illegible] యోగంబు సాధింప లెరుక్క
మీ ప్రముఖంబు సంసారసాధనంబులు గాని మోక్షసాధనంబులు గావు [illegible] బంగంబు [illegible] జితవిజయ
త్రయ [illegible] [illegible] [illegible] వర్తించి మితంబయిన [illegible] ప్రదేశంబున నొక
[illegible] [illegible] సుస్థిరత్వంబున బ్రణవోచ్చారణంబు జేయుచు రేచకపూరక కుంభంబుల బ్రాణాపానంబుల నిరోధిం
చి కామ హతంబయిన చిత్తంబు పరిభ్రమణంబు మాని కామవిసర్జనంబు జేసిన [illegible] నిజ నాసాగ్ర నిరీక్షణంబు జేయు
చు నివ్విధంబున యోగాభ్యాసంబు జేయువాని చిత్తంబు కాష్ఠరహితంబయిన వహ్ని లె [illegible] శాంతిం జెందు [illegible] మాముల
చేత వేధింపంబడక ప్రశాంత సమస్తవృత్తంబయిన చిత్తంబు బ్రహ్మసుఖసమ్మర్శనంబు చేతం [illegible] నేయ నేరదు॥
మ॥ ధరణీదేవుడు సన్న్యసించియు [illegible] కామంబుల [illegible] విపులత్వంబు నొంద [illegible] నేడ్పు [illegible] భర
[illegible] వాండ్రికనుచు భిక్షింపంజేసెంచుము [illegible] మనహాస్యజీవను డపగతాహంకారంబుల॥ క॥ మ
లము [illegible] [illegible] [illegible] నొకలాత్మగాను హేయంబసుచున్ దలచు [illegible] [illegible] వలసత నొక
లాత్మయనుచు [illegible] లేశా॥ గీ॥ [illegible] సుక్ష్మకిని [illegible] యలు [illegible] కుప
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] యగణమున [illegible]
లు [illegible] ప్రాణా [illegible] వ్యర్థ [illegible] బహు [illegible] చిత్తంబు
[illegible] మానసంయుతు [illegible] [illegible] [illegible] [illegible] బాణం
బు [illegible] బ్రహ్మతుండి [illegible] మోహ॥ [illegible] గుణములు
[illegible] వేంద్రా॥ వ [illegible] శరీరరూపంబు [illegible] [illegible] భాగవతచరణ [illegible] సేవాసిత్వం
బయిన విజ్ఞానదృఢంబు [illegible] శ్రీమన్నారాయణ [illegible] గాదిశ [illegible] నంబు గావించి ప్రణవ
బాణాసనంబున [illegible] జీవశరంబును సంధించి బ్రహ్మ [illegible] వేసినవహం [illegible] రథికత్వంబు మా
[illegible] [illegible] [illegible] సంపాదింప [illegible] [illegible] [illegible] శ్రీయ [illegible] బు
[illegible] సాభిమానరత [illegible] నొందింది [illegible] యశ [illegible] సాధ్యంబున
[illegible] విన యశ [illegible] సంసార
రూప [illegible] గనిప॥ వ॥ విను వైదిక [redacted] ప్రవృత్తంబును నివృత్తంబు నన రెండు తెఱంగులయ్యె నందు బ్రవృ
త్తంబు [illegible] నివృత్తంబు మోక్షం [illegible] బ్రవృత్తకర్మంబుల [illegible] [illegible] డుమా
ర్గంబులుగలవ [illegible] ద్రవ్యమయకామ్యరూపంబు [illegible] [illegible] వైశ్వదేవబలిహరణ ప్రముఖం
బులయి [illegible] కంబులిష్టంబులు దేవతాలయ [illegible] ప్రముఖంబులు పూర్తంబులు ప్రవృత్తకర్మంబున దేహం
బువిడచి దేహాంతరారంభంబున దేహిహృదయాగ్రంబున వెలుంగు వానితోడ నింద్రియంబులం గూడి [illegible] యుక్తుం
డై ధూమ దక్షిణాయన కృష్ణపక్ష రాత్రి దర్శంబుల వలన సోమలోకంబు జేరి భోగావసానంబున విలీన దేహుండై వృష్టిద్వా
రం [illegible] ఓషధిలతాన్న [illegible] బులం బాపించి [illegible] ఏక రూపంబయి [illegible] పితృమా
ర్గంబు [illegible] జ్ఞానదీప్తులయిన [illegible] యజ్ఞంబు [illegible] యం
[illegible] సంకల్ప రూపంబయిన మనంబును [illegible] యందు [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కాంబును వెలింపవండు నిప్పును నాకంబున సునాసంబును ప్రాణంబున నపానంబును ఘ్రాణంబును బ్రహ్మమందు నిలుపవలయు నివమార్గంబులయిన యుత్తరాయణ శుక్లపక్ష దివా ప్రాహ్ణ పూర్ణిమా రాకల వలన సూర్యబ్రహ్మలోకంబులం జేరి భోగావసానంబున స్థూలోపాధిరహితుండై సూక్ష్మంబునం దులయించి సూక్ష్మోపాధియైన తైజసుండై సూక్ష్మంబును గారణంబునం దులయించి కారణోపాధియైన ప్రాజ్ఞుండై కారణంబును సాక్షిస్వరూపంబునం దులయించి తురీయుండై సాక్షిలయంబునం దు శుద్ధాత్ముండై యివ్విధంబున ముక్తుండగును ॥ గీ॥ అసురస్మృతంబులై యొప్పు పితృదేవ సరణు లెవ్వఁ డెఱుఁగు శాస్త్రదృష్టి నట్టివాఁడు దేహియై మోహమునఁ బొందఁ డుశయించుబుద్ధి నవనినాథ ॥ వ॥ వినుము దేహములకుఁ గారణత్వంబున నాదియంతమున వధిత్వంబున నంత్యమందు మనుగలుగుచు బహిరంగంబున భోగ్యంబును నంతరంగంబున భోక్తయుఁ బరంబునఁ బరమును జ్ఞానంబున జ్ఞేయంబును వచనంబున వాచ్యమును ప్రకాశమునఁ బ్రకాశంబునై నవస్తువునకు వేఱొండు లేమ ప్రతిబింబాదికంబు వస్తుత్వంబునం జేసి వికల్పితంబై తలంపంబడు భాగికైంద్రియకంబయిన సర్వంబును నర్థత్వంబున వికల్పితంబై తోఁచుఁగాని పరమార్థంబుగాదు దేహాదికంబులు వినాశ్యంబులు వానికి హేతువులయిన క్షిత్యాది ప్రముఖంబులు వినాశ్యంబులగుట సిద్ధంబు పరమాత్మకు నవిద్యచేత నెంతదడవు వికల్పంబు దోఁచు నంతదడవును భ్రమంబు దోఁచు నవిద్యానివృత్తియైన సర్వంబును మిథ్యయని శాస్త్రవిధినిషేధంబుల నెఱింగి కలలోపల మేలుగన్న తెఱంగులగు భావాద్వైత క్రియాద్వైత ద్రవ్యాద్వైతంబులు మూఁడుగలవందుఁ బటతంతున్యాయంబునఁ గార్యకారణంబులందు వస్తువొక్కటియై యుండు నని యెఱింగి యేకత్వాలోచనంబు చేసి వికల్పంబు లేదని భావించుట భావాద్వైతంబు మనోవాక్కాయకృతంబులయిన సర్వకర్మంబుల సుఫలభేదంబుఁ జేయక పరబ్రహ్మార్పణంబు జేయుట క్రియాద్వైతంబు పుత్ర మిత్ర కళత్రాది సర్వప్రాణులకుం దనకును దేహంబున సంబంధభూతాత్మకత్వంబున భోక్తయొక్కండను పరమార్థత్వంబున నర్థకామంబులయెడ నైక్యదృష్టిఁ జేయుట ద్రవ్యాద్వైతంబు నేర్పున నాత్మతత్త్వానుభవంబున నద్వైతత్రయంబును విలోకించి వస్తుభేదబుద్ధియు స్వకీయ పరకీయబుద్ధియు స్వప్నంబులుగాఁ దలంచి ముముక్షుయైన వాఁడు మానవలయు ॥ క॥ వాదములు వేయునేటికి । వేదోక్తవిధిం జరించు విబుధుఁడు గృహమునఁ । గాసరమున నారాయణ । పాదంబులఁ గొలిచి ముక్తిపదమున కేగున్ ॥ శా॥ భూపాలోత్తమ మీకు భక్తి గిరిసూనుస్ఫూర్తి సరోజేక్షణ । శ్రీపాదాంబుజ యుగ్మమున్నియతులై సేవించి కాదే సుహృ । త్ప్రాపత్సంఘములోనఁ జిక్కక సమస్తాశాంతనిర్జేతలై । మేపారంగ మఖంబు జేసితిరి దేవేంద్రప్రభావంబునన్ ॥ వ॥ వినుము పోయిన మహాకల్పంబునందు గంధర్వులలోన నుపబర్హణుండను పేర గంధర్వుండనైన నేను సౌందర్య చాతుర్య మాధుర్య గాంభీర్యాది గుణంబుల సుందరులకుఁ బ్రియుండనై క్రీడించుచు నొక్కనాఁడు విశ్వస్రష్టలయిన బ్రహ్మలు దేవసత్రమునియెడి యాగంబులోన నారాయణకథలు గానంబు చేయుకొఱకు నప్సరోజనులను గంధర్వులనుం జీరిన ॥ గీ॥ క్రతువులోని కేను గంధర్వగణములోఁ । గలసిపోయి విష్ణుగాథలు చదువఁ । గొన్నిఁ బాడి సతులఁగూడి మోహితుఁడనై । తలఁగిచనితి నంత ధరణినాథ ॥ క॥ వారిజగంధుల సోత్తుమ । వారిం గ్రక్కొనక దలఁగవచ్చిన బుద్ధిన్ । వారెఱిఁగి శాపమిచ్చిరి । వారింపఁగ రాని రోషవశమున నధిపా ॥ గీ॥ పంకజాతుని నటఁబాడక కామినీ । గణముఁగూడి చనిన కల్మషమున । దగ్ధకాంతివగుచు ధరణీతలంబున । శూద్రజాతి సతికి సుతుడవగుము ॥ వ॥ అనియిట్లు విశ్వస్రష్టలు శపియించిన నొక్క బ్రాహ్మణదాసికిఁ [illegible]ండనై జన్మించియుం బ్రహ్మవాదులయిన పెద్దలకు శుశ్రూష చేసిన భాగ్యంబున నిమ్మహాకల్పంబునందు బ్రహ్మపుత్త్రుండనై జన్మించితి ॥ గీ॥ కౌశలమున మోక్షగతికి గృహస్థులే ధర్మమాచరించి తగిలి పోవు । నట్టి ధర్మమెల్ల నతివిశదంబుగాఁ । బలుకఁబడియె నీకు భవ్యచరిత ॥ మ॥ అఖిలాధారుఁడజాదిదుర్లభుఁడు బ్రహ్మంబైన విష్ణుండు నీ । మఖమందర్చితుఁడై నివాసగతుఁడై మాధుర్యసంభాషియై । సఖియై చారకుఁడై మనోగమయితుఁడై సంబంధియై మంత్రియై । సుఖదుండయ్యె భవన్మహోన్నహిమఁ దాఁబోద్యంబు ధాత్రీశ్వరా ॥ వ॥ అని యిట్లు నారదుండు సెప్పిన వృత్తాంతంబంతయు విని ధర్మనందనుండు ప్రేమవిహ్వలుండై వాసుదేవునిం బూజించె వాసుదేవ ధర్మనందనుల చేతం బూజితుండై నారదమునియు దేవమార్గంబునం జనియె నని శుకయోగీంద్రుండు పాండవపౌత్త్రునకుం జెప్పెనని సూతుండు శౌనకాదులకుం జెప్పె ॥ క॥ రాజీవసదృశలోచన । రాజీవభవాదిదేవరాజీనుతపద । భ్రాజిత కీర్తిలతావృత । రాజీవభవాండభాండ రఘుకులతిలకా ॥ మాలినీ ॥ ధరణిదుహితృరంతా ధర్మమార్గావగంతా । నిరుపమనయవంతా నిర్జరారాతిహంతా । గురుబుధసుఖకర్తా కుంభినీచక్రభర్తా । సురభయపరిహర్తా సూరిచేతోవిహర్తా ॥ ....

గద్య॥ ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రి పుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతంబయిన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు ధర్మనందనునకు నారదుండు హిరణ్యాక్షహిరణ్యకశిపుల పూర్వవృత్తాంతంబు సెప్పుటయు హిరణ్యకశిపు దితి సంవాదంబును సుయజ్ఞచరిత్రంబును యమసల్లాపంబును బ్రహ్మవరలాభగర్వితుండయిన హిరణ్యకశిపుచరిత్రంబును ప్రహ్లాదవిద్యాభ్యాసకథయును ప్రహ్లాదహిరణ్యకశిపు సంవాదంబును ప్రహ్లాదు వచనంబు ప్రతిష్ఠించి హరి నరసింహరూపంబున నావిర్భవించి హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదునకు నభయంబిచ్చి నిఖిల దేవతా నివహ ప్రహ్లాదాముల చేత స్తూయమానుండై తిరోహితుండగుటయు త్రిపురాసుర వృత్తాంతంబును ఈశ్వరుండు త్రిపురంబులం దహించుటయు వర్ణాశ్రమ ధర్మ వివరణంబును ప్రహ్లాదాజగరముని సంవాదంబును నారదు పూర్వజన్మ వృత్తాంతంబును నను కథలం గల సప్తమస్కంధము.... ... .శ్రీకృష్ణార్పణమస్తు. ....

శ్రీమదాంధ్రభాగవతము-అష్టమస్కంధ ప్రారంభము.

శ్రీమన్నానుపమేయ। శ్యామలధరాభృల్లలామ జగదభిరామా। రామాజన కామమహో। ద్దామగుణ స్తోమధామ దశరథపుల్లా రామా॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండై న సూతుండిట్లనియె నవ్విధంబు ప్రాయోపవిష్టుండై న పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రుం గనుంగొని॥ క॥ వినబడియెను స్వాయంభువ। మనువంశము వర్ణధర్మమర్యాదలతో। మనుజులకనుజుల వేల్పుల। జననంబులు సృష్టియెల్ల జనియించుటయున్॥ ఉ॥ ఏమను కాలమందు ముకుం హరి యీశ్వరుండేటికి సంభవించెనే। మేమియొనర్చె నమ్మనువు లెవ్వరు నే క్రియఁ జేయుచున్నవా। డేమిన టంచు మీదగు తపసము లెయ్యది సజ్జనులైన వారు ము। న్నేమని చెప్పుచుందురు మునీశ్వర నాకెఱిఁగింప వేఁడెదన్॥ అనిన శుకుం డిట్లనియె॥ క॥ ఈకల్పంబున మనువులు। ప్రాకటముగ నార్వురైరి పమనలువురలో ... ...నుఁ బదిగువ। తనదు ... బ్రహ్మలు। లోకోత్తములయ్యె వరుసన్న మొప్పన్ ములు నృపా॥ వ॥ ప్రథమంబున స్వాయంభువునకు నాకూతి దేవహూతు లను నిరువురు కూతులుం గలుగు వారికిం గ్రమంబున కపిల యజ్ఞనామకంబుల లోకంబులకు ధర్మజ్ఞానబోధంబు సేయుకొఱకు హరి పుత్త్రత్వంబు నొందెనందుఁ గపిలుని చరిత్రంబు మున్ను సెప్పంబడియె యజ్ఞుని చరిత్రంబు సెప్పెద వినుము॥ మ॥ శతరూపాపతి కామభోగనిరతిన్ సంత్యక్తభూభారుఁడై। సతియుం దాను వనంబు కేఁగి శతవర్షంబుల్ సునందానదీ। ప్రతిరమ్మై యేకపదస్థుఁడై నియతుఁడై వాచంయమిస్ఫూర్తితో। గతదోషుం డుపంబు సేసె భువనఖ్యాతంబుగా భూవరా॥ వ॥ ఇట్లు తపంబు సేయుచు స్వాయంభువమనువు దనమనంబులోన॥ సీ॥ సృష్టిచే నెవ్వఁడు చేతనపడకుండు సృష్టి యెవ్వని శాత చేజనించు। జగములు నిద్రింప జాగరూకతనుండి యెవ్వఁడు బ్రహ్మాండమెఱుఁగుచుండు। నాత్మకాధారంబు నఖిలంబు నెవ్వఁడు నెవ్వని నిజధనంబింతవట్టు। పొడగానరాకుండు పొడగను నెవ్వఁడు నెవ్వని సృష్టికి నెదురు లేదు। జననవృద్ధివిలయసంగతిఁ జెందక। నెవ్వఁడెడపకుండు నెల్లయెడల। దనమహత్త్వసంజ్ఞతత్త్వమెవ్వఁడు దానె। విశ్వరూపుఁడనఁగ విస్తరించు॥ వ॥ అని మఱియు నిరహంకృతుండును నిరాశయపరిపూర్ణుండును ననన్యప్రేరితుండును నృశిక్షాపరుండును నిజమార్గసంస్థితుండును నిఖిలధర్మభావనుండునై న పరమేశ్వరునకు నమస్కరించెద ననియుపనిషదర్థంబులు పలుకుచున్న మనువుం గనుంగొని॥ క॥ రక్కసులు దినఁగఁ గదిసిన। వెక్కసముగ యజ్ఞనాముఁ విష్ణుఁడు వారిం। జక్కడచె జక్రధారల। మిక్కుటముగ వేల్పు లెల్ల మేలని పొగడన్॥ వ॥ ఇది ప్రథమమన్వంతరంబింక రెండవ మనువు వినుము॥ సీ॥ స్వారోచిషుండన సప్తార్చిబిడ్డఁడు మనువు వానికి నాద్యమత్సుషేణ। రోచిష్మదాద్యులారూఢపుత్త్రులు ధాత్రి యేలిరి రోచనుఁడింద్రుఁడయ్యె। నధికులు తుషితాదులమరులూర్జ స్తంభముఖ్యులాద్యులు సప్తమునులు నాఁడు। వేదశిరుండను విప్రునిదయితకుఁ దుషితకుఁబుత్త్రుఁడై తోయజాక్షుఁ। డవతరించె విభుఁడను నశీత్యష్టసహస్రమునులు నధికులైన వారు। మునులను వ్రతంగౌమారకబ్రహ్మ। చారియగుచునతఁడు సలిపె వ్రతము॥ తదనంతరంబ॥ సీ॥ మనువుమూఁడవవాఁడు మను జేంద్ర యుత్తముండన ప్రియవ్రతునకు నాత్మజుండు। పాలించె నిల యెల్ల పవనసృంజయ యజ్ఞహోత్రాదులాతని పుత్త్రులధిక। గుణులు వసిష్ఠుని కొడుకులు ప్రముఖాద్యులై రి సప్తఋషులు నమరవిభుఁడు। సత్యజిత్తను వాఁడు సత్యభద్రాద్యులు సురలు ధర్మునికును సూనృతకును। బుట్టి సత్యనియతిఁ బురుషోత్తముఁడు సత్య। సేనుఁడనఁగ దుష్టశీలయుతుల। దనుజయక్షపతులఁ ఖండించె సత్య-

గజేంద్రమోక్షణకథా ప్రారంభము.

మిత్రుఁ డనఁగ జగము మేలనంగ॥) వ॥ చతుర్థమనువు కాలప్రసంగంబు వివరించెద॥) సీ॥ మానవాధీశ్వర మనువు నాలవవాఁడు దామసుఁ డనఁగ నుత్తముని భ్రాత। పృథ్వీపతులు కేతు పృథు నర ఖ్యాతాము లతని పుత్రులు పదు రధికబలులు। సత్యక హరి రవంజ్ఞులు వేల్పులు త్రిశిఖ నామము వాఁడు దేవవిభుఁడు। మునులు జ్యోతిరోర్ధ్వ ముఖ్యులు హరి పుట్టె హరిమేధునకుఁ బ్రీహరిణియందు। గ్రాహనిబద్ధుఁడౌ నగజరాజు విడిపించి। ప్రాణభయమువలనఁ బాపి కాచె। హరి దయాసముద్రుఁ డఖిలలోకేశ్వరుఁ డనిన శుకునిఁ జూచి యవనివిభుఁడు॥) క॥ నీ రాటవ నాటులకుం। బోరాటం బెట్లు గలిగెఁ బురుషోత్తముచే। నా రాట మెట్లు మానెను। ఘోరాటవిలో నిభప్రకాండము నకు నా॥) క॥ మునినాథ యీ కథాసుధ। వినుపింపుము వినఁగ నాకు వేడుక పుట్టెన్। వినియెదఁ గర్ణేంద్రియములు। సెనుబంధువు సేయు మనము ప్రీతిం బొందన్॥) క॥ ఏ కథలయందుఁ బుణ్య।శ్లోకుఁడు హరి సెప్పఁబడు ను సూరిజనముచే। నా కథలు పుణ్యకథలని। యాకర్ణింపుదురు పెద్ద లశ్రాంతమునన్॥) వ॥ ఇవ్విధంబున బ్రాయోపవిష్టుండగు పరీక్షిన్నరేంద్రుండు బాదరాయణి నడిగెనని చెప్పి సభాసదులయిన మునుల నవలోకించి సూతుండు పరమ హర్షసమేతుండై చెప్పె నట్లు శుకుండు రాజున కిట్లనియె॥) సీ॥ రాజేంద్ర విను సుధారాశిలో నొక పర్వతము త్రికూటం బనఁ దనరుచుండు। యోజనాయుత మగు నున్నతత్వంబు నునంతియ వెడలుపు నతిశయిల్లు। కాంచనాయస్సార కలధౌతమయములై మూఁడు శృంగంబులు మొనసియుండుఁ। దటశృంగ బహురత్నధాతుచిత్రితములై దిశలు భూనభమునఁ దేజరిల్లు। భూరిభూజలతాకుంజపుంజములను। మ్రోసి పరతెంచు సెలయేటి మొత్తములను। మలసి తిరుగు దివ్యవిమానములను। జరులఁ గ్రీడించు కిన్నరచయములు గలిగి॥) వ। అది మఱియు ను మామిడులుం గలవంగలుం గచూత కేతకీ భల్లాత కామ్రాత సరళ పనస బదరీ వకుళ వంజుళ వట కుటజ కుంద కురవక కురంటక కోవిదార ఖర్జూర నారికేళ సింధువార చందన పిచుమంద మందార జంబు జంబీర మాధవీ మధూక తాల తక్కోల తమాల హింతాల రసాల సాల ప్రియాళు బిల్వామలక క్రముక కదంబ కరవీర కదళీ కపిత్థ కాంచన జైవ శాఖ శిరీష శింశుపా శోకపలాశ ... శతపత్ర మరువక మల్లికా మతల్లికా ప్రముఖ నిరంతర వసంతసమయ సౌభాగ్య సంపదంకురిత పల్లవిత కుసుమిత ఫలిత లలిత విటప విటపి వీరుగ్నివహాలంకృతంబును మణివాలుకా నేక విమల పులిన తరంగిణీ సంగత విచిత్ర విద్రుమలతామహోద్యాన శుకపిక నికర నిశిత సమందిత చంచూపుట నిర్దళిత శాఖా శాఖాంతర పరిపక్వ ఫలరంధ్ర ప్రవర్షిత రసప్రవాహ బహుళంబును కనకమయ సలిల కాసార కాంచన కుముద కల్హార కమల పరిమళ మిళిత కబళాహార సంతతాంగీకార భారవిశ్రాంత కాంతా సమాలింగిత కుమార మత్త మధుకర విట సముదయ సమీప సంచార సముదంచిత శకుంతల కలహంస కారండవ జలకుక్కుట చక్రవాక బలాహక కోయష్టిక ముఖర జలవిహంగ విసర విధ కోలాహల బధిరీభూత భూనభోంతరాళంబును తుహినకర కాంత మరకత కమల రాగ వజ్ర వైడూర్య నీల గోమేధిక పుష్యరాగ మనోహర కనక కలధౌత మణిమయా నేక శిఖర తట దరీ విహార రమమాణ విద్యాధర విబుధ సిద్ధ చారణ గంధర్వ గరుడ కిన్నర మిథున సంతత సరస సల్లాప సంగీత ప్రసంగ మంగళాయతనంబును గంధగజ గవయ గండ భేరుండ ఖడ్గ కంఠీరవ శరభ శార్దూల చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష మర్కట మహోరగ మార్జాలాది నిఖిల మృగ నాథ సమూహ సమర సన్నాహ సంరంభ సంచకిత శరణాగత శమన కింకరంబును నైయొప్పు నప్పర్వత సమీపంబునందు॥) క॥ భిల్లీ భల్లులు లాయక। భల్లూక ఫణి ఖడ్గ గవయ బలిముఖ చమరీ। ఝిల్లీ హరి శరభక కిరి కిటి। మల్లాద్భుత కాక ఘూక మయమగు నడవిన్॥) శా॥ అన్యాలోకన భీకరంబులు జితాశానేకపానేకముల్। వన్యేభంబులు గొన్ని మత్తతనులై వజ్యాకృతిన్ గాఢతో। దన్యత్వంబున భూరిభూధర దరీ ద్వారంబులందుండి సౌ।జన్య క్రీడల నీరు గాలివడిఁ గాసారావగాహార్థమై॥) గీ। అంధకార మెల్ల నద్రిగుహాంతర। వీథులందుఁ బగలు వెఱచి డాఁగి। యుదయవేళ విసంక్యని మఱు మువ్యక్తత ... । వెడలె ననఁగ గుహలు వెడలెఁ గరులు॥) క॥ తలఁగవు కొండలకైనను। మలఁగవు సింగములకైన మార్కొను కడిమిం। గలఁగవు పిడుగులకైనను। బలసంపన్నవృత్తి నేఁగుచున్నల్॥) సీ॥ పులుల మొత్తంబులు పొదరిండ్లలోఁ దూఱు ఘోర భల్లూకముల్ గుహలు సొచ్చు। భూదారములు నేల బొఱియలలో డాఁగు హరిదంతములకేఁగు హరిణచయము। మడువుల కరుగు బాసరమహిష సంఘంబు గండశైలంబులఁ గపులు ప్రాఁకు। వల్మీకములు సొచ్చు వనభుజంగంబులు నీలకంఠంబులు నింగి కెగయు। వెఱచి చమరీమృగంబులు విసరు వాలచామరంబుల సురభాణ శ్రమము వాపి। వాయు వపువోల విహరించు వనకరులు। గాలి వారిన మాత్రాన జాలి బొంది॥) క॥ మదగజ దానామోదము కదలని ...

తా। గుసుంబుల సుఖకర్త ...

ములఁ ద్రావి కాంతపుష్పలనిండన్ । బొదలుచు మధుకరవిసరములు । కనుపులు జుంజుమ్మటంచు గానము సేసెన్ ॥ క॥ తేఁటియొ కటి
యొరుప్రియునకు । మాటికిమాటికిని నాగమసజలగంధం । బేటికియనితను బొండెడి । బోటికినందిచ్చునిండుబోటితనమునన్ ॥ చా
క॥ అంగీకృతరంగన్మా । తంగీమదగంధమగుచు దద్దయు వేడ్కన్ । సంగీతవిశేషంబుల । భృంగీగణమొప్పె మ్రానుపెట్టెన్ శ్రీపు
ష్పిన్ ॥ క॥ వల్లభులు వాఱుమున్నడ । వల్లభయనిముసరిగేనివారణదానం । బొల్లరు మధుకరవల్లభు । లుల్లంబున బొందిరైన
యుల్లాసంబున్ ॥ అప్పుడు ॥ మ॥ కలభంబుల్ చెరలాడుపల్వలములం ఘ్రాణించిమట్టాడుచున్ । ఫలభూజంబులు రాయు రా॥
జిపుసఁజొంపంబుల్ వడిన్ వేయుచుం । బులులన్ గాఱెనుబోతులన్ మృగములన్ బోనీక శిక్షింపుచున్ । కొలఁకుల్ సొచ్చిచ్చఁ
లంపుచున్ గిరులపైఁ గ్రొవ్విళ్లుగోరాడుచున్ ॥ క॥ తొండంబుల మదజలవృత । గండంబుల గుంభములను ఘట్టనసేయం । కొప
డుకొలక్రిందైపడు । బెండుపడున్ దిశలుసూచి బెగడున్ జగముల్ ॥ క॥ ఎక్కడఁజూచిన లెక్కకు । నెక్కుడువైయొయడవినేనుఁ
గుగిభయూథములో । నొక్కకరినాథుఁడెడతెగి । చిక్కెనొకకరేణుకోటి సేవింపంగన్ ॥ వ॥ ఇట్లు వెనకముందఱనుభయసాఁగు
యపార్శ్వంబులఁ దృష్ణాధిక్యంబుతో యఱుగుదెంచు నేనుంగుగములంగూడికొని తెలుంగుకప్పితోలంగువడి యూశ్వరార్జన
త్తంబునఁజిత్తంబుసంవిత్తంబుగాసంతసంబుంజేసి తానునుఁదనకరేణుసముదయంబును నొక్కతెరువై పోవుచు ॥ సీ॥ పల్వల
ములులేఁతపచ్చికమచ్చికఁజెలులకందిచ్చునచ్చికములేక । నివురుజొంపములఁ గ్రొవ్వెలయపూగొమ్మలఁ బ్రాణవల్లభల
కుఁజాలు వెట్టు । ఘనదానశీతలకర్ణతాళంబులదయితలచెమటార్చుతనువులరసి । మృదువుగాఁగొమ్మలమెల్లనెగళములక్రి
నివురుము బ్రేమతో నెరపుకరపు । పిఱుమచక్కల్లదగ్గరి ప్రేమతోడ । డాసినూర్పొనిదివికిదొండంబుసాపు । వెదకి వేకంచునె
గ్గ్రీడించువిశ్రమించు ఉత్తమాతంగమల్లంబు మహిమతోడ ॥ సీ॥ తనకుంభములపూర్ణతకుడిగ్గియువతులకుచములుపయ్యెదకొంగులీవ । తనయానగంభీరతకుఁజాలకబలలయానంబులందెలనందగొనఁగ । దనకరశ్రీఁగనితలఁగిబాలలచిఱువోడలక
మేఖలదీప్తిఁదోఁచఁబిలువ । వనదంతరుచికోటితగూఱులనగస్త్రాలు ముఖచంద్రదీప్తులమసకదిగువ । తనదుల[illegible]
బుఁదలచిమాడ । నంజనాభ్రముకపిలాదిహరిణీభేంద్ర । క[illegible] కుంభివిభుఁడొప్పె నెవ్వాలు
కుప్పఁబోలి ॥ వ॥ మఱియునానాగహనవిహరణమహిమతో మదగజేంద్రంబుమార్గంబుదప్పిపిపాసాపరాయత్తచిత్తంబునమో
మత్తకరేణువులనొత్తంబునుండా యనుసంజనిచని ॥ మ॥ అటకాంచెన్ గరిణీవిభుండునవఫుల్లాంభోజకల్హారము । న్నటదిం
దిందిరవారమున్ గమఠమీనగ్రాహదూర్వారమున్ । వటహింతాళరసాలసాలసనవోవల్లీలటీతీరమున్ । చటులోద్ధూయన
ముగాళచక్రబకసంచారంబు కాసారమున్ ॥ వ॥ ఇట్లు వన్యపురుషసంచారంబును నిష్కళంకంబయి నయప్పంకజాకరంబుఁ
బొడగని ॥ సీ॥ తోయజగంధంబుదోఁగినచల్లని మెల్లనిగాడ్పులమేనులలర । కమలనాళాహారవిమలవాక్కలహంసరవములు
సెవులపండువులుసేయ । ఫుల్లదిందీవరాంభోరుహామోదంబు ఘ్రాణరంధ్రంబులగారవింప । నిర్మలకల్లోలనిర్గతాసారంబు
వననగహ్వరములవాడుదీర్పఁ । ద్రిజగదభినవసౌభాగ్యదీప్తమైన । విభవమీక్షణములకునుపిండుసేయ । నతిగిపంచేంద్రియ
వ్యవహారములన । మఱి అదిమత్తేభయూథంబుమడుఁగుఁజొచ్చె ॥ క॥ తొండంబులఁబూరింపుచు । గండంబులఁజల్లుకొనుచు గళగళ
రవముల్ । మొండుకొనవలునకముపు । నిండన్ వేకండకోటినీరుం ద్రావెన్ ॥ అప్పుడు ॥ మ॥ ఇభలోకేంద్రుఁడుహస్తరం
ధ్రములనీరెక్కించిపూరించిచండభమార్గంబునకెత్తినిక్కవడిమ డాడించిపైజిమ్మనా । రభటిన్నీరములోనఁజెల్లెసినా
క్రగ్రాహపాఠీనముల్ । నభమందాడెడుమీనకర్కటములన్ బట్టెన్ సునల్ ప్రాన్పడన్ ॥ మఱియునగ్గజేంద్రంబునీర
రగ్గళవిహారంబున ॥ సీ॥ కరిణీకరోజ్ఝితకంకణచ్ఛటతోఁగ సెలయేటనీలాద్రిచెలువుదెగడు । హస్తినీహస్తవిన్యస్తపద్మంబుల
వేయుకన్నులవానిపెంపు హేపు । గలభసమ్ముక్తకల్హారరజమునఁగనకాచలేంద్రంబునతదాల్పు । గుంజరీపరిచితశౌ
ముదకాండంబులఫణిరాజమండనప్రభహించు మదకరేణుసముక్తనూత్నకలితస్రుల । మొసగమొగులతోడమేలమాడు ।
నెమలులేఁగరిమనిభరాజమల్లంబు । వనజగేహకేళి వాలుపుడు ॥ వ॥ మఱియునాసరోవరలక్ష్మి మదగజేంద్రవివిధవిహా
రవ్యాకులితనూతనలక్ష్మీవిభవయై యరంగవిద్యానిరూఢపల్లవప్రబంధపరికంపితశరీరాలంకారయగు కుసుమ కైవారమలి
యుఘంబారి వెన్నాకీర్ణచికురమత్తమధుకరనికరయు వికటరసపదనకమలయు నిజస్థానచలితకుచరథాంగయు గళయులంపటి
తజఘనపులినతలయునై యుండెనంత ॥ సీ॥ భుగభుగాయితభూరిబుద్బుదచ్ఛటతోఁగదలు మదివికిభంగంబులెగయ ।
భువనభయంకరపూత్కారరవముతో ఘోరనక్రగ్రాహకోటిబెదరు । వాలవిక్షేపమున్ ద్వారజంఘానిలవశమునఘుమఘు

వర్తమానదరఁ గల్లోలజాలసంఘట్టనంబుల తటీతరులతామూలంబుతో ధరణిఁ గూల। సరసిలోనుండి పొడ[illegible] సంభ్రమించి
కరికపింపి విలంపింపి హుంకరించి। భానుఁ గబళింపవచ్చు స్వర్భాను వగిది। నొక్క మకరేంద్రుఁ డిభరాజు నొడిసిపట్టె॥)
(తేజిపస్ఫురం వికరీంద్రుఁ డుఁపెఁ। నిషుడకరంబె త్తైవె వనీరాటంబుం। బొడవడఁగ నట్లు జలములఁ। బడికడువడిఁ బట్టెఁ బూర్వపద
రాగ్ర[illegible]బుల॥) వ॥ పదములఁ బట్టినం మలకుఁ బాటొక యింతయు లేక శూరతన్। మదగజవల్లభుండు ధృతిమంతుఁడు దంత
యుగ్గాంతసృష్టనన్। జెదరకఁ జిమ్మె నప్పు కరిచిప్పలు పొదలు లుప్పుసుప్పరన్। వదలిజలాగ్రహంబు కరివాలము మూలముఁ జీ
రాంపులన్॥) క॥ కరిదిగుచు మకరి సరసికిఁ। గరి దరికిని మకరిఁ దిగుచుఁ గరికరి బెరయన్। గరిమకరి మకరి కరికిం గరి। భరమున నిట్లుత
న్నితలభటులు వరిపడన్॥) వ॥ ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ సముద్దండంబులై తలపడి నిఖిలలోకాలోకనభీ
కరంబులై యన్యోన్యవిజయశ్రీవశీకరంబులై సంక్షోభితకమలాకరంబులై హరిహరియును గిరిగిరియును దాకి పిగుడవియక
నంగు లైలంగు ననీరాటంబయిన పోరాటం బెట్టుచు వెలికి లోనికిం దిగుచుచుం గొలంకు కలంకంబందఁ గడువడి నిట్టట్టు పడ త
డబడక బుడబుడ రవంబులై భుగులు భుగుల్లను చప్పుళ్లతో నుగ్గులుగట్టుచు జలంబు లుప్పరంబున కెగయం జప్పరింపు
దప్పక వదనగహ్వరంబుల నప్పళింపుచు నిశితనితాంతమరంతదంతకుంతంబుల నింతింతలు మనియలై నప్పళంబున బునుక
ప్పలు కుదుళ్లు దప్పిరక్తంబులు గ్రమ్ము దేరహుమ్మని యొక్కమ్మడి జిమ్ముచు నితరేతరసమాకర్షణంబులం గదలకఁ బదం
బులు మొదలిపట్టువదలక గుములై యుండుచుఁ బరిభ్రమణవేగంబున జలంబులం దిరుగుచు మకరకమఠకర్కటగండకమం
డూకాదిసలిలనిలయంబులు ప్రాణంబులు క్షీణంబులుగా నొక్కటొక్కటిం దాపరభసంబున నిక్కవడ ప్రక్కలం ద్రొక్కుచు
ఘంటాచేడి బెండువడి నాచు ప్రల్లదిప్పతండంబులఁ బరస్పరతాడనంబులకు నడ్డంబుగా నొగ్గుచు నోలమాస గొనక గెలుపుత
లంపులు బెట్టిదంపులై రెట్టింపన హోరాహోరం త్రిబులం బోలెఁ గ్రముక్కముపిజృంభమాణంబులై బహుకాలకలహవిహారంబులై
చతనిద్రాహారంబులై యవక్రపరాక్రమ ఘోరంబులై పోరుచున్న సమయంబున॥) క॥ జవమును చలమును బలమును। వివిధ
విమహాకౌ[illegible]కమును బవిన్। దివిమకరగమనానకరత్ము। నివహములో కటనమిత్రనిలయము బొందెన్॥) శా॥ ఆటోపం
బున జిమ్మె కొమ్మ గలవజ్రాభీలదంతంబులన్। దాటించున్ మెడఁ జుట్టిపట్టి హరి దోర్దండాభశుండాహతిన్। నీటన్ మాటికి మా
ర్కొందిగువ గానీరాటము న్నేటిపో। రాటంబోటమి పాటుజూపుట కరిన్ గ్యాటంబు వాచాటమై॥) అప్పుడు॥) గీ॥ మకరితోఁ డబో
యి మాతంగవిభుని నొక్కరుని డించిపోవ కాల్లు రాక। గోరిచూచుచుండెఁ గుంజరీయూథంబు। మగలు తగులుగారె మగువల
కును॥ అంత॥) గీ॥ జీవనంబు తనకు జీవనంబై యుంట। నలవు బలము నంతకంత కెక్క। మకరము వ్పొడసెనుత్తేభ మల్లంబు। బ
హుళపక్షసితభానుపగిది॥) మ॥ ఉఱుకుం గుంభయుగంబుపై హరిక్రియన్ హుమ్మంచు పాదంబులం। దిఱుగుం గంఠము వా
న్నదన్న నెగయున్ హేలాగతిన్ వాలముం। జఱుచున్ నగ్గ గఁ దాకు ముంచు మునుగున్ శల్యంబులుం దంతముల్। విఱుగన్
వ్రేయుచు హొంచి పొంచి కదియున్ వేదండయూథోత్తమున్॥) మ॥ పాదగ్రాసంబడకుండ డాగు వెలికిం బోవంగఁ దానడ్డమై। పొడ
మాపుం జరణంబులం బెనఁగొనుం బోరాకరారాక బెగ్గడిలంగూలఁగ దాటు లేచు తరిసుద్ఘాటించు లంఘించుబల్। విడిజీరుండ
లగున్ మలంగు మెడియున్ వేధించుఁ గ్రోధించుచున్॥) వ॥ ఇట్లు విస్మితనక్రచక్రంబై నిర్వక్రవిక్రమంబున నల్పహృదయ
జ్ఞానదీపంబున నతిక్రమించు మహామాయాంధకారంబునుం బోలె నంతకంతకు నుత్సాహకలహసన్నాహబహువిధజలావ
గాహంబయిన గ్రాహంబును మహాసాహసంబున॥ ....

॥ పాదద్వంద్వము నేల మోపి పవనుం బంధించి పంచేంద్రియో। న్మాదంబుం బరిమార్చి బుద్ధిలతకున్ మారాకు హత్తించి ని।
ష్ఖేదబ్రహ్మపదావలంబనగతిం గ్రీడించు యోగీంద్రు మ। ర్యాదన్నక్రముపిక్రమించెఁ గరిపాదాక్రాంతనిర్వక్రమై॥
॥ వనగజంబున గుచు వనచారిఁ బొడగని। వనగజంబే గాన వజ్రిగజము। వెల్లనైన సురేంద్రు వేచి సుధాంధులఁ। బట్టుపట్టనీక బ
యలు వ్రాకె॥) ఉ॥ ఊహ కలంగి జీవనపుటోలమునం బడి పోరుచున్న మహా। మోహలతానిబద్ధపదముం విడిపించుకొనంగ లేక
సం। దేహముఁ బొందు దేహిక్రియ దీనదశన్ గజముం డెభీషణ। గ్రాహదురంతదంతపరిఘుటితపాదఖురాగ్రశల్యమై॥) ఇ
వ్విధంబున॥) క॥ అలయక సొలయక వేసట। నొలయక కరిమకరితోడ నుద్దండతరా। త్రులు సంధ్యలు దివసంబులు। సలిపెన్
బొకొక్క వేయుసంవత్సరముల్॥) మ॥ పృథుశక్తిన్ గజమా జలగ్రహముతోఁ బెక్కేండ్లు పోరాడి సం। శిథిలంబై తన లావు
పై రిబలముం జింతించి మిథ్యామనో। రథమిం కేటికి దీని గెల్వ సరిపోరం జాలరాదంచున। వ్యథమై యిట్లను పూర్వపుణ్యఫలది

వ్యజ్ఞానసంవర్తితోర్॥) శా॥ ఏరూపంబున దీని గెల్తు నిట మీఁదే వేల్పుఁ జింతింతు నే। వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిక నెవ్వారిం బ్రచా
రోత్తములు। వారిం బంపెదను వారలెవ్వ రఖిలవ్యాపారపారాయణుల్। లేరే మ్రొక్కెద దిక్కుమాలిన మొఱాలింపం బ్రభు
స్వాత్మకుల్॥) శా॥ నానానేకపయూథముల్ వనములోనం బెద్దకాలంబు స। న్మానింపన్ దశలక్షకోటి కరిణీనాథుండనై
యుండితి। స్నానాంభఃపరిపూర్ణచండవలతాంతచ్ఛాయలందుండలే। కీనీరాశికి నేల వచ్చితి భయంబెట్లోక దేయీశ్వరా॥
ఉ॥ ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీనమై। యెవ్వనియందు డిందు పరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం। బెవ్వఁ
డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు సర్వముఁ దానయైనవాఁ। డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్॥) క॥ ఒకప
రి జగములు వెలినిడి। యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ దానై। సకలార్థసాక్షియగు న। య్యకలంకుని నాత్మమూలు నర్థిఁ
దలంతున్॥) క॥ లోకంబులు లోకేశులు। లోకస్థులు దెగిన తుది నలోకంబగు పెం। జీకటి కవ్వలనెవ్వఁడు। నేకాకృతి వెలుఁగు
నతని నే సేవింతున్॥) క॥ నర్తకుని భంగి బెక్కగు। మూర్తులతో నెవ్వఁడాడు మునులుం దివిజుల్। కీర్తింప నేర రెవ్వని। వర్తన
మొరులెఱుఁగ రట్టివాని నుతింతున్॥) గీ॥ ముక్తసంగులైన మునులు దిదృక్షులు। సర్వభూతహితులు సాధుచిత్తు। లసదృశవ్ర
తాఢ్యులై కొలు రెవ్వని। దివ్యపదము వాఁడు దిక్కు నాకు॥) సీ॥ భవము దోషంబు రూపంబు కర్మంబు నాహ్వయము గుణ
ము లెవ్వనికి లేక। జగములు గలిగించు సమయించు కొఱకునై నిజమాయ నెవ్వఁ డిన్నియునుఁ దాల్చు। నా పరేశున కనంతశక్తి
కి బ్రహ్మకిద్ధరూపికి రూపహీనునకును। చిత్రచారునకు సాక్షికి నాత్మరుచికిని బరమాత్మునకుఁ బరబ్రహ్మమునకు। మాటల నె
ఱుకలమనములఁ జేరంగఁ గానిశుచికి సత్త్వగమ్యుఁ డగుచు। నిపుణుఁడైన వాని నిష్కర్మతకు మెచ్చు। వానికే నొనర్తు వందన
ములు॥) సీ॥ శాంతునకపవర్గసౌఖ్యసంవేదికి నిర్వాణభర్తకు నిర్విశేషు। నకు ఘోరునకు మూఢునకు గుణధర్మికి సౌమ్యునకధిక
విజ్ఞానమయునకు। నఖిలేంద్రియద్రష్టకధ్యక్షునకు బహుక్షేత్రజ్ఞునకు దయాసింధుమతికి। మూలప్రకృతికాత్మమూలునకు
జితేంద్రియజ్ఞాపకునకు దుఃఖాంతకృతికి। నెరిన సత్యమనెడు నీడతో వెలుఁగుచు। నుండు నొక్కటికి మహోత్తమునకు। నిఖిల
కారణునకు నిష్కారణునకును। నమస్కరింతు నన్ను మనుచు కొఱకు॥) క॥ యోగాగ్నిదగ్ధకర్ములు। యోగీశ్వరులే మహాత్ము నెందె
డు నొకస। ద్యోగవిశేషానస తమనములఁ బాగుగ వీక్షింతు రట్టి పరముభజింతున్॥) సీ॥ సర్వాగమామ్నాయ జలధికి నపవర్గమయు
నికి నుత్తమునకుఁ దిరుగనకు। సకలగుణారణిచ్ఛన్న బోధాగ్నికిఁ దనయంత రాజిల్లు ధన్యమతికి। గుణలయోద్దీపితగురుమానసున
కు సంవర్తితకర్మనిర్వర్తితునకు। దిశలేని నా బోటి పశువుల పాపంబులణఁచువానికి సమస్తాంతరాత్ముఁ। డై వెలుంగు వానిక
చ్ఛిన్నునకు భగవంతునకుఁ దనుజసువస్తుదేశ। దారసక్తులైన వారికందగరాని। వానికాచరింతు వందనములు॥) మఱియు
ను॥) సీ॥ వరధర్మకామార్థవర్జితాకాములై విబుధులెవ్వానిఁ సేవించి యిష్ట। గతిఁ బొందుదురు చేరి కాంక్షించు వారికవ్యయదేహ
మిచ్చు నెవ్వాఁడు కరుణ। ముక్తాత్ము లెవ్వని మునుకొని చింతింతు రానందవార్ధిమగ్నాంతరంగు। లేకాంతు లెవ్వని నేమియుఁ
గోరక భద్రచరిత్రంబుఁ బాడుచుండు। రామహేశు నాద్యు నవ్యక్తు నధ్యాత్మ। యోగగమ్యుఁ బూర్ణు నన్నతాత్ము। బ్రహ్మము
యైన వానిఁ బరు నతీంద్రియు। నీశు స్థూలసూక్ష్ము నే భజింతు॥) అని మఱియు నిట్లని పితగ్రాంచె।) సీ॥ పావకుండర్చుల భానుం
డు దీప్తుల నెట్లు గ్రక్కుచుఁ డింతురట్లు డంతు। గాక్రియనాత్మకరావళిచేత బ్రహ్మమల వేల్పుల నఖిలజంతు। గణముల జగముల
ఘననామరూపభేదములతో మెఱయించి తగనడంచు। నెవ్వఁ డుమనము బుద్ధీంద్రియములు తానయై గుణసంప్రవాహంపుబర
పు। స్త్రీనపుంసకపురుషమూర్తియును గాక। తిర్యగమరసరాదిమూర్తియును గాఁగ। గర్మగుణభేదసదసత్ప్రకాశిగాక। వెనుక
కనన్నియుఁ దానగు విభుఁదలంతు॥) క॥ కలఁడందురు దీనులయెడఁ। గలఁడందురు పరమయోగిగణముల పాలం। గలఁడందుర
న్నిదిశలను। గలఁడు కలండనెడు వాఁడు గలఁడో లేఁడో) సీ॥ కలుగఁడే నా పాలి కలిమి సందేహించి కలిమిలేములు లేక గలుగువాఁ
డు। నా కడ్డపడ రాఁడె నలిన సాధువులచే బడిన సాధుల కడ్డపడెడు వాఁడు। చూడఁడే నా పాటు చూపులఁ జూడక చూచు వార
లకృప జూచువాఁడు। లీలతో నా మొఱాలింపఁడే మొఱఁగుల మొఱ లెఱుఁగుచుఁ దన్ను మొఱఁగువాఁడు। నఖిలరూపులు దన
రూపమైనవాఁడు। నాదిమధ్యాంతములు లేక నడరువాఁడు। భక్తజనముల దీనుల పాలివాఁడు। వినఁడె చూడఁడె తలఁపఁడె వే
గరాఁడె॥) క॥ విశ్వకరు విశ్వదూరుని। విశ్వాత్ముని విశ్వవేద్యు విశ్వు నవిశ్వున్। శాశ్వతు నజు బ్రహ్మప్రభు। నీశ్వరుని నంబరము పు
రుషు నే భజియింతున్॥) వ॥ అని పలికి తన మనంబున నగ్గజేంద్రుం డీశ్వరసన్నిధానంబు గల్పించికొని యిట్లనియె॥) శా॥ లావొ
క్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్। ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చెఁ దనువున్ డస్సెన్ శ్రమంబయ్యె

డిన్ని వేతప్పనితఃపరం బెఱుఁగ మన్నింపందగున్ దీనునిన్। రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా ॥ క॥ వినుదటజీవుల మాటలు। జనుదటచన రానిచోట్ల శరణార్థులకో। యనుదటపిలిచిన సర్వము। ననుదట సందేహమయ్యెఁ గరుణావార్ధీ॥ ఉ॥ ఓ కమలాత్మ యో వరద యో ప్రతిపక్షవిపక్షదూర కుయ్యో కవియోగవంద్య సుగుణోత్తమ యో శరణాగతామరానోకహ యో మునీశ్వర మనోహర యో విమల ప్రభావ రా। వే కరుణింప వే తలప వే శరణార్థిని నన్నుఁ గావవే॥ వ॥ అని పలికి మఱియు నరసీతరత్నుండయిన యీశ్వరుం డావచ్చి నన్నుం గాచుగాక యని నింగి నిక్కి చూచుచు నిట్టూర్పులు నిగుడింపుచు బయలాలకింపుచు నగ్గజేంద్రుండు మొఱ సేయుచున్న సమయంబున॥ గీ॥ విశ్వమయత లేమి వినియు నూరకయుండి। రంబుజాసనాదు లడ్డపడఁగ। విశ్వమయుఁడు విభుఁడు విష్ణుండు జిష్ణుండు। భక్తియుతున కడ్డపడఁ దలంచి॥ మ॥ అల వైకుంఠపురంబులో నగరిలో నా మూల సౌధంబు దాపల మందారవనాంతరామృతధర ప్రాంతేందుకాంతోపలో। త్పల పర్యంక రమావినోదియగు నాపన్న ప్రసన్నుండు వి। హ్వల నాగేంద్రము పాహిపాహి యనఁ గుయ్యాలించి సంరంభియై॥ మ॥ సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁ డే। పరివారంబును జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం। తరధమ్మిల్లము చక్క నొత్తఁడు వివాదప్రోత్థిత శ్రీకుచో। పరి చేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై॥ వ॥ ఇట్లు భక్తజనపాలన పరాయణుండును నిఖిలజంతుహృదయారవిందసదనసంస్థితుండును నగు నారాయణుండు కరికులేంద్రవిజ్ఞాపిత నానావిధ దీనాలాపంబులు కర్ణించి లక్ష్మీకాంతావినోదంబులం దనివి సాలించి సంభ్రమించి దిశలు నిరీక్షించి గజేంద్రరక్షాపరత్వంబు నంగీకరించి నిజపరికరంబును మరల నవధరింపక గగనంబున కుద్గమించి వేంచేయునప్పుడు॥ మ॥ తన వెంటన్ సిరి లచ్చి వెంట నవరోధవ్రాతముం దాని వెన్కను బక్షీంద్రుఁడు వాని పొంత ధనుఃకౌమోదకీ శంఖ చ। క్రనికాయంబును నారదుండు ధ్వజినీకాంతుండు రావచ్చి రొ। య్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాలగోపాలమున్॥ వ॥ తదనంతరంబ ముఖారవిందమకరందబిందుసందోహపరిష్యందమానానందేందిరయ ఘనయ్యుం చిరాదేవి గోవిందకరారవిందసమాకృష్యమాణసంవ్యాన చేలాంచలయై పోవుచు॥ మ॥ తన వేంచేయు పదంబుఁ బేర్కొనఁ డనాథ స్త్రీజనాలాపముల్। వినెనో మ్రుచ్చులు ముచ్చిలింపిరొ ఖలుల్ వేదప్రపంచంబులన్। దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో భక్తులం। గని చక్రాయుధుఁ డేడి చూపుఁడని ధిక్కారింపరో దుర్జనుల్॥ అని వితర్కింపుచు॥ శా॥ తాటంకాచలనంబుతో భుజనటద్ధమ్మిల్లబంధంబుతో। శాటీముక్తకుచంబుతో నదృఢచంచత్కాంచితో శీర్ణలా। లాటాలేపముతో మనోహరకరాలగ్నోత్తరీయంబుతోఁ। గోటీందుప్రభతో సరోజభరసంకోచద్విలగ్నంబుతోన్॥ క॥ అడిగెద నని కడువడిఁ జను। నడిగిన దను మగుడ నుడువఁ డని నడయుడుగున్। వెడవెడ సిడిముడి తడఁబడ। నడుగిడు నడుఁగిడదు జడిమ నడుగిడు నెడలన్॥ సీ॥ నిటలాలకములంటి నివురఁ జుంజుమ్మని ముఖసరోజము నిండ ముసరు తేఁటి। నఱుఁ బజోపఁ గెలఁకుల నల్లనల్లనఁ జేరు బింబోష్ఠబింబమ్ము పలుకులాడఁ నునుసు। పుకములఁ దోలఁ జక్షుర్మీనములకు మందాకినీ పాఠీన। లోకమెసఁగు మీనప ప్రాభవ దాడి మునీంద్ర గాథాయశఃపాలతలు మింటఁ బరఁగెఁట్టు। శంపలను జయింపఁ జక్రవాకంబులు। కుచయుగంబు డాసి క్రొవ్వు చూపు। మొలకమెఱుఁగులపిరుదు మెఱుఁగునీ గెయిబోలె। జంధవన్ము మెను కఁజను పఁడు॥ క॥ విను వీధింజను దేవుఁ గాంచి రమరుల్ విష్ణుండు రారాడిజీ। వనసంపత్తి నిరాకరిష్ణుఁ కరుణావర్తిష్ణు యోగీంద్ర హృ। ద్వనవర్తిష్ణు సహిష్ణు భక్తజనబృందప్రాభవాలంకరి। ష్ణు నవోద్యోగసదిందిరాపరిచరిష్ణుం జిష్ణు రోచిష్ణునిన్॥ ఇట్లు సోడ నిలిచి॥ చను దెంచెఁ గనుఁడు మ్రొక్కుఁడు దేవాదిదేవుఁ డంటి రేలక్ష్మీశం బుద్ధినాధం బడె చక్రముల్లదె భుజంగధ్వంసియున్నాఁడె క్రన్నన నేతెంచెన। టంచు వేల్పులు నమో నారాయణాయేతి నిస్వనులై మ్రొక్కిరి మింటఁ బహుస్తిమిరవస్థావక్రికిం జక్రికిన్॥ వ॥ అయ్యవసరంబునఁ గుంజరేంద్రపాలనపారవశ్యంబున దేవతానమస్కారంబు లంగీకరింపక మనస్సమానసంచారసంపన్నుఁడై పోయిపోయి కొంత దూరంబున శింశుమారచక్రంబునుం బోలె తెగుడ్మనుక్షరక్షలీనమనక్షుమక్షుల్లైకిన్నరేంద్రుమిథాంగనాగారంబునుం బోలె సప్తవరకచ్చపంబయి భాగ్యవంతుని భాగధేయంబునుం బోలె సరాగజీవనంబయి వైకుంఠపురంబునుం బోలె శంఖచక్రకమలాలంకృతంబయి సంసారచక్రంబునుం బోలె ద్వంద్వసంకులపంకసంకీర్ణంబయి యొప్పు నప్పంకజాకరంబు పొడగని॥ మ॥ కరుణాసింధుఁడు శౌరి వారిచరముం ఖండింపఁ గాంచెన్ వెసన్। దరిచక్రస్ఫుటభూరిచక్రము మహాదావాగ్ని దుస్స్ఫులింగచ్ఛటా। పరిభూతాంబరశుక్రము బహువిధ బ్రహ్మాండభాండచ్ఛటాం। తరనిర్వక్రము పాలితాఖిలసుధాంధశ్చక్రముం జక్రమున్॥ ఇట్లు పంచిన॥ శా॥ అంభోజాకరమధ్యనూతననళిన్యాలింగనక్రీడనా। రంభుండై నవెలుంగు రేని చెలువారన్ వచ్చి

నీటఁ గుభుల్ గుంభధ్వానముతోఁ గొలంకు పుకలంకంబొందగాఁ జొచ్చెదు। పాంభోవర్తి వసించు చక్రటికి డాయంబోయి
హ్యాప్పెగ్రమై)శా॥ భీమంబై తలఁద్రుంచి ప్రాణములఁ బాపెం జక్రమాశుక్రియన్। హేమక్ష్మాధరదేహముం జకితవన్యే
భేంద్రసందోహముం। గామక్రోధనగేహముం గరటిరక్తస్రావగాహంబుని। స్సీమోగ్రస్పృహము వీతదాహము జయశ్రీ
మోహముం గ్రాహమున్॥)వ॥ ఇట్లు నిమిషస్పర్శనంబ నసుదర్శనంబు మకరితలద్రుంచు నవసరంబున॥)క॥ మకర మొకటి
రవిఁ జొచ్చెను। మకరము మరియొకటి ధనదు మాటున డాఁగెన్। మకరాలయమునఁ దిరిగెను। మకరంబులు కూర్మరాజు మాటు
వునకఁ దిరిగెన్॥)మ॥ తమముం బాసిన రోహిణీపభంక్రియన్ దర్పించి సంసారమః ఖముక్తోన్నపిరక్తచిత్తుని గతిన్ గ్రాహంబు
పట్టూడ్చి పాదములల్లార్చి కరేణుకావిభుఁడు సౌందర్యంబుతో నొప్పెను। భ్రమదాశాకరిణీకరోజ్ఝితసుధాంభఃస్నానవి
శ్రాంతుడై॥)శా॥ పూరించెన్ హరి పాంచజన్యము కృపాంభోరాశి సౌజన్యమున్। భూరిధ్వానచలాచలీకృత మహాభూత
ప్రచైతన్యమున్। సారోదారశిత ప్రభావకితపర్జన్యాదిరాజన్యమున్। దూరీభూతవిపన్నదైన్యము నిర్ధూతద్విషత్సైన్య
మున్॥)మ॥ మొఱ సెన్ నిర్జరదంతి భుగ్ జలగుమహామోదంబులై వాయుపుల్। దిరిగెన్ బున్నపులవానజల్లు గురిసెన్ దేవాం
గనాలాస్యముల్। పరగెన్ దిక్కులయందు జీవజయఘోషధ్వానముల్ నిండెసా।గర ముప్పొంగె దరంగచుంబితనభోగంగాము
ఖాంభోజమై॥)క॥ నిడుదయగు కేల గజమును। మడుఁపున వెడలంగదిగిచి మదజలరేఖల్। దుడుచుచు మెల్లఁ నివురుచు। నుడి
పెన్ విష్ణుండు దుఃఖము ర్వినాథా॥)క॥ శ్రీహరిసంస్పర్శనమున। దేహము దాహంబు మాని ధృతికరిణీసం। దోహమును దాను
గజపతి। మోహనఘీంకారశబ్దములతో నొప్పెన్॥)క॥ కరమున మెల్లన నివురుచుఁ। గరమనురాగమున మెఱసి కలయఁబడు
చున్। కరిణీకరతమున బ్రతుకుచు। కరిపీడనమాచరించెఁ గరిణులు వరుసన్॥)సీ॥ జననాథ దేవలశాపవిముక్తుండై పటుతర గ్రా
హరూపంబు మాని। ఘనుఁడు హూహూనామగంధర్వుడప్పుడుఁ దనతొంటి నిర్మలతను వహించి। హరికి నవ్వ్యయునకు నతిభక్తి
తో మ్రొక్కి తవిలి గీర్తించి గీతములఁ బాడి। యా దేవు కృప నొంది యంగనమతిఁ దనవినతశిరస్కుఁడై వేడ్కతోడ। దళితపాపుఁ
డగుచుఁ దనలోకమున కేగె। నపుడు శౌరి కేలనంటనడవ। హస్తిలోకనాథుఁడజ్ఞానరహితుడై। విష్ణురూపుఁడగుచు వెలుగుచుం
డె)మ॥ అవనీనాథ గజేంద్రుఁడాకరితో నాలంబుగావించె మున్। ద్రవిళాధీశుఁడు ఇంద్రద్యుమ్నుండు నాముం
డు వైష్ణవముఖ్యుండు గృహీతమౌనవ్రతి యతిన్ సర్వాత్ము నారాయణున్। సవిశేషంబుగఁ బూజ సేసె మహాశైలాగ్రభా
గంబునన్॥)మ॥ ఒకనాఁడా నృపుఁడచ్యుతున్ మనములోనూహింపుచున్ మౌనియై। యకలంకస్థితి నున్నచోఁ గలశజుండ
చ్చోటికిన్ వచ్చి లేవక పూజింపక యున్న వానిఁ గని వ్యక్రోధుండై మూఢు। డీ కరీంద్రోత్తమ యోనిఁ బుట్టు మని శాపంబి
చ్చె భూవల్లభా॥)క॥ ముని పతి నవమానించిన। ఘనుఁడింద్రద్యుమ్నవిభుఁడు కుంజరయోనిం। జననంబందెను విప్రులఁ। గనియవ
మానింపదగదు మును వుణ్యులకున్॥)క॥ కరినాథుఁడన్యోనాతఁడు। కరు లైరిభటాము లెల్ల గజమై యుండిన్। హరిచరణసేవక
తమునఁ। గరివరుఁ డధికముక్తిఁ గనిరెం డెంద్రా॥)గీ॥ కర్మతంత్రుఁడగుచుఁ గమలాయుఁ గొల్చుచు। నుభయమిథ్య తవృత్తి
నుండెనేని। చెనుక కర్మ మెల్లఁ శిథిలమై మెల్లన। బ్రబలమగు మఱి విష్ణుభక్తి చెడదు॥)క॥ చెడుఁ గరులు హరులు ధనములు। చెడుదు
రు నిజసతులు సుతులు చెడుఁ జెట్టులు సక్। జెడకమును నెరసు గుణులు సుఁ। జెడని పదార్థములు విష్ణుసేవానిరతుల్॥)వ॥ అప్పుడు
జగజ్జనసందగుఁ నప్పరమేశ్వరుం డు దరహసితముఖుఁడై కమలయ సనకి మలకిట్లనియె॥)క॥ బాలా నా వెనువెంటను। హేలన్ వి
ను వీధినుండి నే తెంచుచు నీ। చేలాంచలంబుఁ బట్టుట కాలో నేమంటి నన్ను వంభోజముఖీ॥)క॥ యెఱుఁగుదు తెరవా యిప్పుడు।
మఱువ మునకలంబు నన్ను నవదిన యెడలన్। నఱుతున నిమొఱగి మొఱఁగక। నఱువక మొఱ ముఱియెరయొఁ మరియన్యములన్
వ॥ అని పలికిన నరవింద మందిరయగు నయ్యిందిరాదేవి మందస్మితచంద్రికావదనారవిందయగుచు ముకుందున కిట్లనియె॥)క॥
దేవా దేవరయడుగులు। భావంబున నిలిపి కొలుచుఁ బని నాపనిగా। గోవల్లభ యేమనియెద। నీ వెంటన వచ్చుచుంటి నిఖిలాధిప
తీ॥)క॥ దీనులఁ గుయ్యాలింపను। దీనులరక్షింప మేలు దీవెనఁ బొందన్। దీనావన నీకొప్పును। దీనపరాధీన దేవదేవ మహేశా॥)వ॥
అని మఱియు ననుచితసంభాషణంబుల నంకింపుచున్న పరమవైష్ణవీరత్నంబును సాదరసరససల్లాపమందహాసపూర్వకం
బుగా నాలింగనంబు గావించి సపరివారుండై గంధర్వసిద్ధవిబుధగణజేగీయమానుండై గరుడారూఢుండగుచు నిజసదనంబున
కుం జనియెనని చెప్పి శుకయోగీంద్రుం డిట్లనియె॥)సీ॥ నరనాథ నీకును నాచేత వివరింపఁబడినయీ కృష్ణానుభావమైన। గజరా
జమోక్షణకథ వినువారికి యశము లిచ్చును గల్మషాపహంబు। దుస్స్వప్ననాశంబు మఃఖసంహారంబు ప్రొద్దున మేల్కాంచి

ప్రాతవృత్తి॥నిత్యంబుఁబఠియించునిర్మలాత్మకులైనవిప్రులకునుబహువిభవములును।సంపదలుగల్గుపీడలుశాంతిఁబొందు
ఖముసిద్ధించువర్ధిల్లుశోభనములు। మోక్షమునచేతిదయ్యెంపుమాదముచేరు।ననుచుఁదుష్టుండుఁ బ్రీతుఁడై యానతిచ్చె॥వ
నిమురియునప్పరమేశ్వరుండిట్లనియానతిచ్చె నెవ్వరేనియునపరరాత్రంబున మేల్కాంచి సమాహితమనస్కులై శ్వేతద్వీప
బును నాకుంబ్రియంబైన సుధాసాగరంబును హేమనగంబును నగ్గిరికందర కాననంబులను వేత్ర కీచక వేణులతాగుల్మ స
పాదపంబులను నేనును బ్రహ్మయును శివుండును నివసించియుండు నక్కొండశిఖరంబులను కౌమోదకీ కౌస్తుభ సు
ర్శనపాంచజన్యంబులను శ్రీదేవిని శేషగరుడ వాసుకి ప్రహ్లాద నారదాది ఋషులను మత్స్యకూర్మవరాహాద్యవతారం
బులను తదవతారకృతకార్యంబులను సూర్యసోమపావకులను ప్రణవంబును ధర్మతపస్సత్యంబులను వేదంబును వేదాంగంబు
ను శాస్త్రంబులను గోభూసురసాధుపతివ్రతాజనంబులను చంద్రకాశ్యపజాయాసముదయంబును గౌరీగంగా సరస్వ
తీ కాళిందీ సునందా ప్రముఖపుణ్యతరంగిణీచయంబును నమరులను నమరతరువులను నైరావతంబును నమృతంబును ధ్రు
వుని బ్రహ్మర్షినివహంబును పుణ్యశ్లోకులయిన మానవులను సమాహితచిత్తులై తలంచువారలకుఁ బ్రాణావసానకాలంబున మ
దీయంబగు విమలగతినిత్తునని హృషీకేశుండు నిర్దేశించి శంఖంబు పూరించి విహంగపరివృఢవాహనుండయి వేంచేసె విబుధానీ
కంబు సంతోషించె నని చెప్పి శుకుండు రాజునకిట్లనియె॥ క॥ గజరాజమోక్షణంబును। నిజముగఁ బఠియించునట్టి నియతాత్ముఁ

క్షీరసాగరమథనకథా ప్రారంభము.

కున్। గజరాజవరదుఁ డిచ్చును। గజతురగస్యందనములు గైవల్యంబున్॥ క॥ తామసుతమ్ముఁడు రైవతు। నామనుఁడై వెలసె
మనువు నలువురమీఁదన్। భూమికిఁ బ్రతివింధ్యాగ్నుల। నామములు నృపులు మనువు నందనులు నృపా॥ సీ॥ మనువులు హిరణ్యరో
ముఁడును నూర్ధ్వబాహుండును వేదశీర్షుండును వీరు మొదలు। నమరులు భూతరథాములు శుభ్రుని పత్ని వైకుంఠాఖ్య పరను సాధ్వి।
యాయింద్రరకుఁ బుత్రుఁడై తనకళంతో వైకుంఠుఁ డనఁబుట్టి వారిజాక్షుఁ। డవనిపై వైకుంఠ మనియెడిలోకంబుఁ గల్పించె
నెల్లలోకములు మ్రొక్క। రమయెదుర్తౌయీలు చేకొనె రాజముఖ్య। తదను భావగుణంబులు దలఁపఁ దరమె। యూధరా రేణుప
టలంబు నెఱుఁగవచ్చుఁ। గాని రావయ్య హరిగుణగణము సంఖ్య॥ తదనంతరంబ॥ సీ॥ చక్షుస్తనూజుండు చాక్షుషుండను వీ
రుఁడారవమను వయ్యెనవనినాథ। భూమీశ్వరులు పురుః పురుష సుద్యుమ్నాదులాతని నందనులమరవిభుఁడు। మంత్రద్రుమా
ఖ్యుఁడమర్త్యులాప్యాదికులాహవవృషభీకరాదిమునులు। మునులందు విభుఁడు సంభూతికి నాత్మజుండై పుట్టి యజితుండునా
గను పెప్పె। నతఁడె కాడెకూర్మమై మందరాద్రి యు। సుదధిజలములోననుండి మోసె। నతఁడు సువ్వేదివిజులర్థింపనమృతా
ప్తిఁ ద్రచ్చియిచ్చె నాసుధారసంబు॥ వ॥ అనిపలికినం బరీక్షిన్నరేంద్రుండు మునీంద్రునకిట్లనియె॥ మ॥ వినుము వెన్నెటికిఁ ద్ర
చ్చెపాలకడలిన్ విష్ణుండు కూర్మాకృతిన్। వనధిం జొచ్చియ దెట్లు మోసెం బలుకవ్వంబైన శైలంబు దే। వనికాయంబమృతం
బు నెట్లువడసెన్ వారాశి నేమేమి సం। జనితంబయ్యె మునీంద్ర చోద్యముగ దాసర్వంబుఁ జెప్పంగదే॥ క॥ అప్పటనుండియు
శ్లోకోత్తమ। చెప్పఁడు భగవత్కథావిశేషంబులు నా। కెప్పుడు దనివి జనింపదు। సెప్పఁగదే చెవులనిండ శ్రీహరికథలన్॥ వ॥ అని
మునియునడుగంబడినవాఁడై యతనినభినందించి హరిప్రసంగంబు చెప్ప నుపక్రమించె నని సూతుండు ద్విజులకిట్లనియె నట్లు శు
కుండు రాజుం జూచి॥ క॥ కసిమసఁగియసురవిసరము। లసిలతికలసురల నెగువనసువులు వెడలం। బసఁజెడి పడిరి గెడసిరి। య
సమసమరవిలసనములననువెడలి నృపా॥ క॥ సురపతి వరుణాములతో। సురమునులుం గొలువఁగదలి సురశైలము పై। సురనూ
తుఁడగు నజుఁగాంచిరి। సురదుష్కృతిఁ జెప్పిరపుడు సొలయుచు నతులై॥ క॥ దుర్వాసు శాపవశమున। నిర్వీర్యత జగము లెల్లని
శ్శ్రీకములై। పర్వతరిపుతోఁ గూడఁగ। పర్వత మైయుండె హతసుపర్వావళులై॥ గీ॥ నెలవు వెడలియున్న నిస్తేజులైనట్టి। వేల్పుఁగ
ములఁ జూచి వేల్పుపెద్ద। పరమపురుషుఁదలఁచి ప్రణతుఁడై సంఫుల్ల। పద్మవదనుఁడగుచుఁ బలికెఁ దెలియ॥ క॥ పసును మీకును
గాలము। మానవతిర్యఙ్నర ద్రుమ స్వేదజములు। మానుగ నెవ్వని కళలము। వానికి మ్రొక్కెదము గాక వగవఁగ నేలా॥ క॥ అ
వ్యయుఁ డరక్షకుండున। నావ్యయుఁ డమాన్యుఁ డలోకసర్గత్రాణాం। తాద్యాదులోనర్చుఁ దతఁ। డాద్యంతవిధానములకు సర్వుండు
మనసున్॥ క॥ వరమునిఁబరముజగద్గురుఁ। గరుణాపరతంత్రుమననుగను గొనదుఃఖ। జ్వరములు చెడునని సురలకుఁ బరగఁగ
బద్మజుఁడు సెప్పి పరమప్రీతిన్॥ వ॥ అంతఁ దానును దేవతాసమూహంబును నతిరయంబున నంజనివినయంబునఁ గానంబడని
యప్పిభుసుద్దేశించి దైవికంబులగు వచనంబుల నియతేంద్రియుండై యిట్లని స్తుతియించె॥ సీ॥ ఎవ్వని మాయకు నింతయు మో

హించుఁ దరమె నెవ్వానిమాయ దాఁటఁగాదు। తనమాయ నెవ్వఁడింతయుఁ గెల్చె నెవ్వాఁడు నెవ్వనిఁ బొడగాన రట్టిమునులు।
సర్వభూతములకు సమవృత్తి నెవ్వఁడు వరియించు నతఁడె పో జనితమయిన। ధరణిపాదములు చిత్తము సోముఁ డగ్నిముఖంబు
నకన్నులు కమలహితులు। చెవులు దిక్కులు రేతంబు సిద్ధజలము। మూఁడు మూర్తుల పుట్టిల్లు మొదలి నెలవు। గర్భమఖిలంబు
మూర్ధంబు గగనమగుచు। మలయు నెవ్వని వానిని మనస్కరింతు॥) వ॥ మఱియు నెవ్వని బలంబున మహేంద్రుండును బ్రసాదం
బున దేవతలును కోపంబున రుద్రుండును బురుషంబున విరించియు నింద్రియంబుల వలన వేదంబులు మునులును మేఢ్రంబున
బ్రజాపతియు వక్షంబున లక్ష్మియు ఛాయవలనఁ బితృదేవతలు స్తనంబుల వలన ధర్మంబును పృష్ఠంబు వలన నధర్మంబును శిరం
బు వలన నాకంబును విహారంబు వలన నప్సరోజనంబులును గుహ్యంబు వలన బ్రహ్మంబును ముఖంబు వలన విప్రులు భుజంబుల
వలన రాజులు నూరువుల వలన వైశ్యులును పదంబుల వలన శూద్రులును అధరంబున లోభంబును సుపర్వరంధ్రంబు వలనఁ బ్రీ
తియు నాసాపుటంబు వలన ధృతియు స్పర్శంబునఁ గామంబును భ్రూయుగళంబున నియమంబును వక్షంబునఁ గాలంబును సం
భవించె నెవ్వని యోగమాయానిర్మితంబులు ద్రవ్యవయఃకర్మగుణవిశేషంబులు చతుర్విధసర్గంబెవ్వని యాత్మతంత్రంబు నె
వ్వని వలన సిద్ధించు లోకంబులును లోకపాలురుం బ్రతుకుచుందురు పెరుగుచుందురు దివిజులకు నాయువు బలంబునై నజగం
బులకు నీశుండై పరమమహావిభూతియగు నప్పరమేశ్వరుండు మాకుం బ్రసన్నుండగు గాక యనియు మఱియు నిట్లనిరి॥ మొదల జలమి
డిన భూజము। మదినడుమను జల్లనను డొరకొన మాడ్కిన్। మొదలన హరికిని మ్రొక్కిన। ముదమొందుదు రెల్ల వేల్పు మూ
కలు నేము॥) క॥ ఆపన్నులగు విద్యుల్కకు పుణ్యభవన్ముఖాబ్జము యొయ్యన తనితోఁ। బ్రాపింపఁ జేయు సంపద। నో పరమదయా
నివాస యుజ్జ్వలతేజా॥) వ॥ అని యిట్లు దేవగణసమేతుండై యనేకవిధంబులం గీర్తింపుచున్న పరమేష్ఠియందుఁ గరుణించి
దయాగరిష్ఠుండగు విశ్వగర్భుండావిర్భవించె॥) మ॥ ఒక వేయర్కులు గూడి గట్టిక దుపై యుద్యత్ప్రభాభూతితో। నొకరూ
పై చనుదెంచుమాడ్కి హరి దానొప్పారె యా వేల్పుల్। వికలాలోకనులై విషణ్ణమతులై విభ్రాంతులై మ్రోలఁగా। నక
శంకించిరి కొంత ప్రొద్దు విభుగానంబోలు నే వారికిన్॥ అప్పుడు॥) సీ॥ హారకిరీటకేయూరకుండలపాదకటకకాంచనరత్నకంక
ణాది। కౌస్తుభోపేతంబు కౌమోదకీశంఖచక్రశరాసనసంయుతంబు। మరకతశ్యామంబు సరసిజనేత్రంబు కర్ణాభరణ
కాంతిగండయుగము। కలితకాంచనవర్ణకౌశేయవస్త్రంబు శ్రీవనమాలికాసేవితంబు। నైపునో హారంబునై దివ్యసౌభా
గ్య। మయిన యతని రూపు హర్షమెసఁగఁ। జూచి బ్రహ్మ రుద్రాది సురలును దానును। బొంగి మ్రొక్కులగుచుఁ బొగడఁ దొడఁగె॥
క॥ జననస్థితిలయకారుని। మునినుతు నిర్వాణసుఖసముద్రుని సుగుణుం। దనుతనునిఁ బృథులఁ బృథులుని। వనఘుఁడగు మహాను
భావు నభినందింతున్॥) క॥ పురుషోత్తమ నీరూపము। పరమశ్రేయంబు భవనప్తుల కెల్లన్। స్థిర వైదిక యోగంబున। వరుసను
మీ యుండుఁగాన వచ్చె మాకున్॥) క॥ మొదలను నీలోఁ దోచెను। దుదియున్నట దోచెను మదోచెను నాపై। మెడలును న
డుము దుదిసృష్టికి। గదియఁ గఘటమునకు మున్ను గతియగు మాడ్కిన్॥) క॥ నీమాయ చేత విశ్వము। వేమారు సృజింతువనుచు
విష్ణుఁడ వనుచున్। ధీమంతులు గుణపదవిని। నేమంబున సగుణుఁడయిన నినుఁ గాంతురొగిన్॥) గీ॥ అన్నమవనియందు నమృ
తంబు గోవులయందు వహ్ని సమిధలందు నమరు। యోగవశతఁ బొందు మోజను బుద్ధిచే। నగుణు నిన్నుఁ గాంతు రధికగుణు
లు॥) మత్తకోకిల॥) పట్టులేక బహు ప్రకారవిపన్నచిత్తులమై తిమే। మెట్టకేలకు నిన్నుఁ గంటిమభీప్సితార్థము వచ్చు బెన్। వెట్ట
నైన దవానలంబున వేగు నేనుగు నొత్తుము। న్నిట్టవేదిన గంగలోపల నీరుఁ గాంచిన చాడ్పునన్॥) మత్తకోకిల॥) నీకు నేమని
విన్నవింతుము నీవు సర్వమయుండవై। లోకమెల్లను నిండియుండఁగ లోకలోచన నీపదా। లోకనంబు శుభంబు మాకును లోక
పాలకులేను నీ। నాకవాసులు నీ పవహ్నిఁ దనర్చు లాతితతి క్రియన్॥) వ॥ అని కమలసంభవప్రముఖులు వినుతి సేసిరని చెప్పిన
శేంద్రునకు శుకుఁ డిట్లనియె॥) శా॥ ఈ రీతిం జతురానానాది నుతుఁడై యే పారజీమూతగం। భీరంబైన వరంబునం బలికె సం
ప్రీతాత్ముఁడై యీశ్వరుం। డారో మాంచిత కాయులన్నవవిము క్తాపాయులన్ శ్రేయులం। బ్రారబ్ధోగ్ర మహోర్ణవోన్మ
థన వాంఛానల్పులన్ వేల్పులన్॥) క॥ ఓ నలువ యో సురేశ్వర। యో నిటలతటాక్షుయో సురోత్తములారా। దానవులతోడ
నిప్పుడు। మానుగఁ బోరామిఁ గలిగినను టయొప్పున్॥) అది యెట్లంటి రేని॥) క॥ ఎప్పుడు దనకును సత్త్వము। వొప్పదు నందాకరి
పులఁ జూచియుఁ దనమై। కప్పికొని యుండవలయు। న్నొప్పగన హిమూషకమునకొదిగిన భంగిన్॥) క॥ అమృతోత్పాదనయ
త్నము। విశదమతిం జేయుటొప్పు వేల్పులు వినుఁడీ। యమృతంబు ద్రావి జంతువు। లమృతగతిం బ్రతుకుచుందు రాయుర్వృ

ద్ధిగా॥) సీ॥ పాలమున్నీటిలోపల సర్వతృణలతౌషధములు దెప్పించి చాల వైచి। మందరశైలంబు మంథానముగఁ జేసి తి
వాసుకిఁ దరిత్రాడుగఁ జేసి। నాసహాయంబున నెలమి నందఱు మీరు తరువుఁడు వేగ నతంద్రులగుచు। ఫలము మీదయ్యె
హుళదుఃఖంబులఁబడుదురు దైత్యులు పాపమతులు। అలసటయును లేక నఖిలార్థములు గల్గు। విషధిలోన నెక్కు విషవ
ట్టుఁ గడఁగి చెఱుప లేవు కామరోషంబులు। వస్తుచయమునందు వలయుఁ జేయ॥) అని యుపదేశించి॥) క॥ అంతర్హితహరి
చ్యుతుఁ డంతర్ధానంబు నొందెను అజఫాలాక్షుల్। సంతోషంబునఁ దమతమ। కాంతాలయములకుఁ జనిరి గౌరవ మొప్ప
క॥ కయ్యంబు సేయ నొల్లక। నెయ్యంబున నతులు వెట్టి నిర్జరనికరం। బియ్యప్పనములు వెట్టుచుఁ। దియ్యంబునఁ గొల్చె బలి
విద్వేషిగా॥) క॥ పనిచెడి తనకును వశమై। నసురముతో గొల్చుచున్న సురసంఘములన్। గసిమసఁగి చంపఁ బూనిన। నసు
వారించె బలి నయవినయయుక్తి॥) వ॥ అట్లు వారించి వైరోచని రాక్షసనముదయంబునకిట్లనియె) క॥ పగవారు శరణు
చ్చిన। నగతనములు నెఱపఁ దగమునుగ వారలకున్। దగు సమయమెఱుఁగవలదే। నగఁటిమి పాటి పవల దసుర్యులతోడ
వ॥ అని పలికి కొలువుకూటంబున సురనికరపరివృతుండై నిఖిలలోకరాజ్యలక్ష్మీసహితుండై యఖిలవిబుధవిజయాహంక
నిజాలంకారుండై సుఖంబునం గొలువున్న విరోచననందనుం గవిశచీవిభుండు తమసచివుండును భోలె సాంత్వవచనంబ
శాంతిం బొందించి పురుషోత్తమశిక్షితంబయిన నీతిమార్గంబు నశంబకునికిం బ్రియంబు సెప్పి యిట్లనియె నని నను రయుంచి శ్రీ
రీవాసులగు దానవుల నొడంబఱిచి జంభని సంహతంబు చేసికొని హయగ్రీవుని విగ్రహంబు మాన్చి సముచితాకార బాణా
లతో సఖ్యంబు నెఱపి విప్రజిత్తునకుం బొత్తుహత్తించి శకుని విరోచన ప్రణిహేతు కుంభోగామి జాపెను యమమాలి సుమా
ప్రముఖులకు మైత్రి యెఱుంగించి కుంభనికుంభులకు సౌజన్యంబు గైకొనిపి పౌలోమ కాలకేయ నివాతకవచాదుల యెడ బా
ధవంబు ప్రకటించి వజ్రదంష్ట్రికి నశక్తుండై యితర దానవ దైత్యసమూహంబు వలన నతిస్నేహంబు సంపాదించి మనక
కఱచెలియని బిడ్డలకు నొడ్డారంబు లేమిటికి నేక కార్యపరత్వంబున నడ్డంబు లేక బతుకనన్యోన్యవిరోధంబు లేలఁ దో
న్యోన్యవిరోధంబున నలంగితిమి విని మొదలు దనుజదివిజసముదయంబులకు రాజు విరోచననందనుండు ననుమందఱు తని
వుఁ జేయంగలవారము భాగ్యఫలంబు నవసిల్లునట్టి యుపాయం బెఱింగింతునని యమృతజలధిమథన ప్రారంభకథనం
బెఱియం జెప్పినట్లు సురాసుర యూథంబులు బలాగ్రాతి బలి ప్రముఖంబులై పరస్పరోద్యోగంబున సుధాసంపాదనాయత్త
త్తులై సఖ్యంబునొంది మందగమనంబున మందరనగంబు కుం జని॥) సీ॥ వాసవుఁ గదిసి వాడి గాఁజఱచి పసుర్గాల ముఖ
లఁ గొంతఁ ద్రవ్వి ముసలాగ్రములు సొన్పి మొదలి పాతగలించి దీర్ఘపాశంబులఁ దింటు సుట్టి పెకలించి బాహుల పీడించి కదల్
చి పెల్లార్చి తమతమ పేరు వాసి పెఱికి నూఁదికి నెత్తి పృథులహస్తంబులఁ దలలు భుజంబులఁ దరలనుండ। నాని మెల్ల నెకుటు
ప్పటడుగులిడుచు భారమధికంబు నుఱువకఁ బట్టుఁడనుచు మందరనగంబు దెచ్చిరనుందగనిని దేవదైత్యులు జలరాశి తెం
వుపట్టి॥) క॥ మందరము మోవనోపమి నందఱు పైఁబడి యొదిగుటు నతిచోద్యముగాఁ। గొందఱు నేలం గలసిరి। కొందఱును
యిరిచనిరి కొండదు భీతిన్॥) క॥ పలాహారికడ కేగితి। మేరాడొరకొంటి నధిక హేలన శైలో। న్మూలనము చేసి తెచ్చితి। మేల
పెకలింద్రు నుడిసి రేలానడుమన్॥) క॥ పటికి నుముఁ బనిఁబంచె। నేఁటికిఁ దగఁ బోటి వారికింత లుపనులిం। కేటికి రాఁడుఁ
హేశ్వరుఁ దేటికుపేక్షించె నుఱవనేటికిమనలన్॥) వ॥ అనికులకు ధరపతనజన్యంబగు వేదన సహింపనోపక బలవించు
న్న దివిజదితిజుల భయంబు మనంబున నెఱింగి సకలవ్యాపకుండగు హరి దత్సమీపంబున॥) మ॥ గరుడారోహకుఁడై గదాది
రుఁడై కారుణ్యసంయుక్తుఁడై హరికోటిప్రభతో నెప్పారా వెలుఁగుఁడయంచు మబ్రదీపించి తద్గిరిఁ గేలనెన్నవకుండ కంద
కము మాడ్కి నుంచె ఖైబత్తింద్రు పైఁ గరుడాలోక సుధారసు రాసురలు ప్రాణంబుల్ సమర్థింపుచున్॥) క॥ వారలు గొలువఁ
హరియును వారధికరికడకు నేగె వసుధాధరమున్। వారిజనయనునిఁ గొంచున। వారిత గతిఁ జనిలెవిహగవల్లభుఁడుఁ
కన్॥) క॥ చనిజలరాశితటంబున। వనజాక్షుని గిరిని డించి వందనములు స। ద్వినతులు సేసి ఖగేంద్రుఁడు। పనివిని మనాత్మ
క్తిభవనంబునకున్॥) అప్పుడు॥) సీ॥ భూనాథ వినుమయ్య భోగీంద్రు వాసుకిఁ బిలుపించి యతనికిఁ బ్రియము సెప్పి। ఫలభా
మీ నొడఁబడి సమ్మతునిఁ జేసి మెల్లనఁ జేతుల మేనునివిరి। నీవ కాకెవ్వరు నేర్తురీ పనికి యొమ్మని యతనిఁ గైకొలువడ కవ్వ
పుగొండ నిమ్కుంటకంబుగఁ జేసి గర్జించు నతని భోగంబుఁ జుట్టి। కడగి యమృతజలధిఁ గలశంబుగావించి। త్రచ్చునవసరమున
దలఁపులమర। బద్ధవస్త్రకేశభారులై యారెండుగముల వారు తరువఁ గదిసిరచట॥) తదనంతరంబ॥) క॥ హరియును దేవ

నీకము। నురగేంద్రునిఁదలలువట్టనుద్యోగింపన్। హరిమాయా ... లె।సుకవిమతులుగూడిపలుకఁజొచ్చిరికడిమిన్॥ మత్తకోకిల॥ స్వచ్ఛమైన ఫణంబు వారలు దక్కఁ బట్టి ... మేటికిమాకుఁబట్టను బూరుషత్వము గల్గి మే। ముచ్చమైన తపోబలాఢ్యయశాన్వయంబుల వారమై। యుచ్చ ... కీలి పుచ్ఛము ఫణాగ్రముల్॥ అని పలుకు దనుజులంజూచి॥ క॥ విస్మయముఁబొంది దానవ।ఘస్మరుఁ డమ్మాటలకును గ్గకొని యసురుల్। విస్మితముఖులై యార్చి య।విస్మితముగఁగొలువ మేటిపీఁకం దొడఁగెన్॥ వ॥ ఇట్లు సమాకర్షణస్థాన భాగనిర్ణయంబు తేర్చుకొని దేవతలు పుచ్ఛంబును పూర్వదేవతలు ఫణంబులం బట్టి పయోరాశిమధ్యంబునం బర్వతంబు నెట్టి పరిభ్రమింప ... యమృతార్థంబు ద్రచ్చుచున్న సమయంబున॥ విశువిడుఁడని ఫణిపలుకఁగ।కడుభరమున నొకలఁకమాసగలగమి వెసఁగై। బుడబుడరవమున నఖిలము।వడవడ వణఁకగ మహాద్రి వననిధి మునింగెన్॥ ఉ॥ గౌరవమైన భారమునఁ గవ్వపుఁగొండ ధరింపలేక దో। స్సారవిహీనులై యుభయసైనికులుం గడుసిగ్గుతోనకూ। పారితటంబునం బడిరి పాపమునుం జెడి పొండ వేయనే। వ్వారికి నేరఁబోలు బలవంతపు దైవము నాకమింపఁగన్॥ క॥ వననిధిజలములలోపల।ననిఁగూడి గిరింజూచి దుఃఖమునఁ జింతాబ్ధిన్। మునిఁగెడి వేల్పులఁ గనుఁగొని।వనజాక్షుఁడు వార్ధి నడుమ వారలు చూడన్॥ ....

❀ కూర్మావతార ప్రారంభము. ❀

సీ॥ నవరనై లక్షయోజనముల వెడలుపై కఠినకర్పరమై ... నైన బ్రహ్మాండమైన నావహించు ఘనతరంబగు ముఖగహ్వరంబు।సకలచరాచరజంతురాసుల నెల్ల మ్రింగిలోఁగొనునట్టి మేటకడుపు।విశ్వంబుపై వేఁడు విశ్వంబు పైఁబడ్డ నాగవఁగదలని యట్టి కాళ్లు। వెలికిలోనికి ... చుపు ... తుండ।మంబుజంబుల బోలెడి యక్షియుగము।సుందరంబగువిష్ణుమునురలతోడ।కూర్మిచెలువొందనొక మహాకూర్మమయ్యె॥ వ॥ కమఠంబై జలరాశిఁజొచ్చి లఘుముక్తాశుక్తి చందంబున। న్నమరద్రీంద్రము నెత్తి వాసుకి మహానాగంబు ... దేవతారేంద్రాదులు మౌళికంపములతో నానాగదే బాపురే। కమలాధారణంబు భూభారంబు నాకాశంబున్ ... నైరా ... ఇవ్విధంబున॥ ... గిరిగాంభీర్యాన నొకఁడట। తరికడవ సిడుదుగు నాక త్రాడు చేరుఁ। దరిగవ్వంబును గానరా। హరి హరి హరి విత్రలీల హరి యేమొయొ గుర్॥ గీ॥ జలధిఁగడవ సేయ శైలంబు కవ్వంబు। సేయభోగి త్రాడు సేయఁదగువ। సిరియు సుధయుఁబడయు శ్రీవల్లభుఁడు దక్క। నొరుఁడు శక్తిమంతుఁ డౌనె కమఠ లఁడె॥ గీ॥ గొల్లవారి బ్రదుకు గొంత నవచ్చునె। గొల్లరీలఁ బాలు కుప్ప ద్రచ్చి। గొల్లలైరి సురలు గొల్లయ్యె విష్ణుండు। చేటులేని మందు సిరియుఁ గరిరి॥ వ॥ ఇట్లు సురాసురయూథంబులు హరిసనాథంబులై కవచంబులు నెట్టంబులు వట్టికొని పుట్టంబులు పిరిచుట్లు చుట్టికొని కరంబులు కరంబులు నప్పళించుచు భుజంబులు భుజంబుల నొఱయుచు లెండు లెండు దరవ వోడంగు రండని యమందకతిం బెరుకుచు ద్రచ్చుచుండ గొల్లలచందంబున మహోన్నత ... బున మంథాయమాన మందరమహీధరవిలగ్న భోగిభోగావ్యంతంబు లంగరంబులం దెనుల్చుచుం బెబ్బొబ్బలం బ్రహ్మాండ కటాహంబు నిర్భరంబై గుబ్బుగుబ్బనియురులు కొండక వ్వంబు గుత్తిజిఱజి ... వేగంబున ... చ్ఛటాయమానంబు లెభుగులు భుగుల్లను చప్పుళ్లను ప్పరంబెగసి లెక్కకుమిక్కిలిచుక్కలంగొమ్మలనిక్కలు వడుమి మిమి కలమీది ... గడ పా... తే ... నిగుడుచుం పరలపరంపరల వలననిజకరక్రమాక్రమాకర్షణపరిభ్రాంతఫణిఫణాకర్పసముద్భూతనిర్భరవిషకీలికీలజాలంబు లప్పటప్పటికి నుప్పతిల్లి నప్పి నొందక మందగతిం జెందక నకూపారవేలాకటకుటజసుమనుగుచ్ఛపుచ్ఛ స్వచ్ఛ మకరందసుగంధిగంధవహోవహనంబున గ్రొంజెమటపిట్టిలి పెనవరదగములొడల్లని గుడనొండొరులఁబరిహాసింపుచు బేఁజు వాడి విలసింపుచు మేలు మేలని యగ్గింపుచు గామశాదనిభంగించుని చ్ఛమెచ్ఛనిమచ్ఛరంబుల వలన వనధివలమాన వైశాఖవసుంధరాధర ప్రవర్తనసంజనిత ఘుమఘుమారావంబును మథనగుణాయమాన మహాహీంద్ర ప్రముఖ ముహుర్ముహురుచ్చలిత భూరి ఘోరఫూత్కార ఘోషంబును కులకుధర పరిఘోషణక్షోభిత సముల్లంఘనసమాకులితంబులై వెఱవి చెఱవిగు బుగుబుగుగుబులై యొకలుకమతకకర్కటకాకూరరమకరతిమితిమింగిలములాళ చక్రవాక బలాహక భేక సారసానీకంబుల మొఱలును గూడి కొనిముప్పిరిగొని దనుజవిబుధభటాట్టహాసతర్జనఘర్జనధ్వనులనలువురి మైమొత్తిన ట్లై నదశదిగంతభిత్తులును బెడెత్తి పెల్లగిల్లం ద్రుళ్లుమగి కురుపాడుచు చునొకని నొకనికంటె వడియునుం దడవునుంగలుగఁ ద్రచ్చుచుఁ బంతంబులిచ్చుచు సుధాజననంబుఁ జింతింపుచు నూతనపదార్థంబులకు నెదుళ్లుచూచుచు నెంతఁదడవు ద్రచ్చుమని హరి నడుగుచు నెడపడని తమకంబుల నంతకంతకు మురువడింపఁ ద్రచ్చు సమయంబున॥ క॥ అ

చ్చాల వెల్లిలోపల । నప్పటి కప్పటికి మందరాగము దిరుగం । జప్పుడు నిండెన్ జాండము । చెప్పెడిదేమి జనుని చెవులు చిందరగొని
యెన్ ॥ అంత నప్పయోరాశి మధ్యంబున ॥) క॥ ఎడమం గుడి మును పుడు దిరుగుచుం । గుడి నెడమను వెనుకకుం దిరుగుచుం గులగిరి కదలెన్ ।
గడకెడపం సురలు నసురులు । దొడిదొడి ఫణిఫణము మొదలు తుదియును దిరుగన్ ॥) క॥ వడిం గొని కులగిరి దిరుగంగ । జడనిధి ఖగము
కరకమఠరుచిరఘన ఫణిగణముల్ । సుడివడి తడబడి కెలంకుల । బడి భయ పడి నెగసి బయలం బడుచు నరిలి పడన్ ॥) క॥ అమరాసు
రకరవిహిత భ్రమణభరాసురభర కేంద్ర భ్రమణంబునం దాం । గమఠేంద్రపీపు తీటను । శమియింపంగం జాలదయ్యె జగతీనాథా ॥
తదనంతరంబ ॥) క॥ ఆలోనజలధిలోపల । నాలోనహి విడిచి దిసుగలు నసురులు బలువం । గీలాకోలాహలమై । హాలాహలవిషము
పుట్టెను జనినాథా ॥) వ॥ అదియును బ్రళయకాలాభీల ఫాలలోచనలోచనానల శతంబు చందంబున నసమంద్రంబై విలయద
హనసహస్రంబులకై వడివడి నేకడ పటపట్టపగిటింటి వెలుంగు లతు కెలంకుల నమర్లితి తెంబై తుదిరేయు వెలింగిన మొగులుగ
ములనంబడి బలుపిడుగుల వడువున బెడిదంబై పంచభూతంబులుం దేజోరూపంబులైన చాట్పున దుస్సహంబై భుగభుగా
యమానంబులైన సొగలును చిటచిటాయమాన విస్ఫులింగంబులును దగద్ధగాయమానంబులైన నెఱమంటలుం గలిగి మహా
ర్ణవమధ్యంబున మందరనగంబు కందరంబునం దిరుగు నెడ జనియించి పెటపెటాయమానంబయి నింగికిం బొంగి దిశలకుం గే
లసాదిబయల్లి ప్రబ్బికొని తఱచి గప్పు గప్పుకొండ నందంగొనక నలుగడల కుంబడి చదరులకు జికి సురాసుర సముదయంబులం ద
టిగొని గిరివరగహ్వరంబులను డవడకి కులశిఖరి శిఖరంబుల నెఱుగి లివడి గహనంబులు దహించి కుంజమంజరీపుంజంబు
ల భస్మంబు చేసి జలపక్షంబులేర్చి నదీనదంబులెడియించి దిక్కుంభికుంభంబులు నిక్కులువడ నికర తరణి తారామండలంబుల
పై మిట్టించి మహర్లోకంబున కెక్కొని యుపరిలోకంబులకు మాఱుగొని లిడిసుడివడి ముసరుకొని బ్రహ్మాండగోళంబు చిటిలివ
డం దాటి పాతాళాదిలోకంబులకు వెళ్ళువారి సర్వాదిక్కులం బై శక్యంబుగాక నెక్కడం జూచిన దానయై సరంగంబు క్రియం
గ్రెళ్లుఱుకుచు భుజంగంబు విధంబున నుడియుచు సింగంబు భంగి లంఘింపుచు మహాంగంబు పగిది నెగయుచు మాతంగంబు పోలికె ని
లువంబడుచు నిల్లుహాలాహలదహనంబు జగంబులం గోలాహలంబు సేయుచున్న సమయంబున మెలకు సెగల మిడకం జా
లక నీరైన దేవతలును నేలం గూలిన రక్కసులును దుల్లిన తారకంబులును గీటణంగిన కిన్నర మిథునంబులును కమలిన గంధ
ర్వ విమానంబులును చీకాకుపడ్డ సిద్ధచయంబులును దిస్కవడిన గ్రహంబులును చిందరవందరలైన వక్త్రాస్త్రంబులును గగిరి
పోయిన నదులును ఇంకిన సముద్రంబులును కాలిన కాననంబులును హాగలెడి పురంబులును సొమ్మువడిన పురుషులును సొక్కప
డిన పుణ్యాంగనా జనంబులును పగిలిపడిన పర్వతంబులును భస్మంబులైన ప్రాణిసంఘంబులును వేగిన లోకంబులును వివశలై
న దిశలును నష్టగెడవులైన భూజచయంబులును నఱపఱలైన భూములును నైయ కాలవిలయకాలంబై తోచుచున్న సమయం
బున ॥) క॥ ఒడ్డారించి విషంబున । కడ్డముచను జెందికావ నధిపులు లేమిన్ । గొడ్డేలు ప్రాందెగాలన । బిడ్డన నెడ లేక జనులు పృ
థ్వీనాథా । యప్పుడు ॥) మ॥ చని కైలాసముం జొచ్చి శంకరుని వాసద్వారముం జేరి యూ । శనిదవ్వారికులడ్డపడ్డం దలమాంచుం జొ
చ్చి కుయ్యో మొఱో । వినుమాలింపుము చిత్తగింపుము దయన్ వీక్షింపు మన్నంబుజా । సనముఖ్యుల్ గని రుత్తరత్తఱక ఖా
సంరంభునిన్ శంభునిన్ ॥) క॥ వారలు దీనత వచ్చుట । గూరిమితో నెఱిగి కరుణ కూరుతు గుదానున్ । బేరోలగమున నుండెను । యా
రతుండై చంద్రచూడుం డవసరమిచ్చెన్ ॥) వ॥ అప్పుడు భోగిభూషణునకు సాష్టాంగదండప్రణామంబులు గావించి ప్ర
జాపతిముఖ్యులిట్లని స్తుతియించిరి ॥) సీ॥ భూతాత్మ భూతేశ భూతభావనరూప దేవ మహాదేవ దేవవంద్య । యీ లోక
ములకెల్ల నీశ్వరుండవు నీవ బంధమోక్షములకుం బ్రభుండ నీవ । యార్తశరణ్యుండ వగు గురుండవు నిన్నుం గోరి భజింతురు కుశల
మతులు । సకలసృష్టిస్థితిసంహారకర్తవై బ్రహ్మవిష్ణుశివాఖ్యం బరగుదీవు । పరమగుహ్యమయిన బ్రహ్మంబు సదసత్త । మంబు
నీశక్తినయుండవీవ । శబ్దయోని నీవ జగదంతరాత్మవు । నీవ ప్రాణమరయ నిఖిలమునకు ॥) క॥ నీయందె సంభవించును । నీయం
దవసించి యుండు నిఖిలజగంబుల్ । నీయందె లయముం బొందును । నీయుదరము సర్వభూతనిలయము రుద్రా ॥) సీ॥ అగ్నిముఖం
బు పరాపరాత్మకమాత్మ కాలంబు గతి రత్నగర్భ పదము । శ్వసనంబు నీయూర్పు రసన జలేశుండు దిశలు కర్ణంబులు దివము నాభి ।
సూర్యుండు కన్నులు శుక్లంబు సలిలంబు జఠరంబు జలములు చదలు శిరము । సర్వౌషధులు రోమచయములు శల్యంబుల మ్ర
లు మానసము అమృతకరుండు । ఛందములు ధాతువులు ధర్మసమితి హృదయ । మాన్య పంచకము ఉపనిషదాహ్వయంబు । లయి నీ
రూపు పరతత్త్వమై శివాఖ్యమై స్వయంజ్యోతియై యొప్పు నాద్యమగుచు ॥) క॥ కొందఱు కలండందురు నిను । గొందఱు లేడం

దురతఁ బుగుణిగాఁడనుచుఁ గొందఱు కలఁడని లేఁడని కొందలమందుదురు నిన్నుఁ గూర్చి మహేశా॥ సీ॥ తలపఁ బ్రాణేంద్రి యద్రవ్యగుణస్వభావుఁడవు కాలక్రతువులును నీవ సత్యంబు ధర్మాక్షరము ఋతంబును నీవ ముఖ్యుండవు నిఖిలమునకు ఛందోమయుండవు సత్త్వరజస్తమశ్చక్షుండవై యుండు సర్వరూప కామపురాధ్వరకాలగరాదిభూతద్రోహభయము చోద్యంబు గాదు లీలలోచనవహ్నిస్ఫులింగశిఖల నంతకాదులఁ గాల్చిన యట్టి నీకు రాజఖండావతంస పురాణపురుష దీనరక్షక కరుణాత్మ దేవదేవ॥ గీ॥ మూఁడుమూర్తులకును మూఁడులోకములకు మూఁడుకాలములకు మూలమగుచు భేదమగుచు దీన భేదమై యొప్పారు బ్రహ్మమనఁగ నీవ ఫాలనయన॥ క॥ సదసత్తత్త్వచరాచర సదనంబగు నిన్నుఁ బొగడ జలజభవాదుల్ పెదవులు గదలుప వెఱతురు వదలక నిను బొగడ నెంతవారము దేవా॥ మత్తకోకిల॥ బాహుశక్తి సురాసురుల్ సని పాలవెల్లి సమథింప హాలాహలంబు జనించె నేరికలంఘ్యమై భువనంబు కోలాహలంబుగఁ జేసి చిచ్చునలాలనం గొని ప్రాణిసందోహముం బ్రసికింప వేఁదయఁ దొంగలింపఁగ నీశ్వరా॥ క॥ లంపటము నివారింపను సంపదకృపఁ జేయ జయము సంపాదింపన్ జంపెడివారి వధింపను సొంపారఁగ నీకె చెల్లు సోమార్ధధరా॥ క॥ నీకంటెను నొండెఱుంగము నీకంటెం బరులు గావ నేరరు జగముల్ నీకంటెను నెడయుఁ డెవ్వఁడు లోకంబులకెల్ల నిఖిలలోకస్తుత్యా॥ ....

ఈశ్వరుండు దేవబృంద ప్రార్థితుండై హాలాహలమును బానము చేసుట.

వ॥ అని సురలు నభినందింపుచున్న ప్రజాపతిముఖ్యులం గని సకలభూతసముండగు నద్దేవుండు దన ప్రియసతి కిట్లనియె॥ క॥ కంటే జగముల దుఃఖము వింటే జలజనితవిషము వేడిమి ప్రభులై యుంటకు నార్తులయాపదఁ గెంటింపఁగ ఫలముగాదె కీర్తి మృగాక్షీ॥ క॥ ప్రాణేశ్వర వచ్చి పొచ్చిన ప్రాణుల రక్షింపవలయు ప్రభువులకెల్లన్ బ్రాణుల కీర్తురు సాధులు ప్రాణంబులు నిమిషభంగురములని మగువా॥ క॥ పరహితము సేయు నెవ్వఁడు పరమహితుండగును భూతపంచకమునకుం బరహితమె పరమధర్మము పరహితునకు నెదురు లేదు పర్వేందుముఖీ॥ క॥ హరి మది నానందించిన హరిణాక్షి జగంబులెల్ల నానందించుఁ హరియును జగములు మెచ్చఁగ గరళము వారింపు టొప్పుఁ గమలదళాక్షీ॥ క॥ శిక్షింతు హాలహలమును భక్షింతును మధురసూక్ష్మఫలరసము క్రియన్ రక్షింతుఁ బ్రాణికోట్లను వీక్షింపుము నీవు నేఁడు వికచాబ్జముఖీ॥ వ॥ అని పలికిన బ్రాణవల్లభునకు వల్లభ యిట్లనియె దేవా చిత్తంబు కొలందిని వధరింపు మని పలికెనని చెప్పిన యమ్మునీంద్రునకు నరేంద్రుండిట్లనియె॥ మ॥ అమరన్ లోకహితార్థ మంచు నభవుం డౌఁ గాక యంచాడెఁ బో యమరుల్ భీతిని మ్రింగుమీ యనిరి వో యంభోజగర్భాదులుం దముఁ గావన్ హర లెమ్ము లెమ్మనిరి స్తోత్రాఁ జూచి కన్గొంటన యయ్యా మమ్ము ప్రాణేశ్వరు నెట్లు మ్రింగుమనె నయ్యుగ్రానల జ్వాలలన్॥ అనిన శుకుండిట్లనియె॥ క॥ మ్రింగెడివాఁడు విభుండని మ్రింగెడిదిం గరళమనియు మేలని ప్రజకున్ మ్రింగుమనె సర్వమంగళ మంగళసూత్రంబు నెంత మదినమ్మినదో॥ మ॥ తన చుట్టున్ సురసంఘముల్ జయజయధ్వానంబులన్ బొబ్బిడన్ ఘనగంభీరరవంబుతో శివుఁడు లోకద్రోహిహుంపోకరమ్మని కెంగేలఁ దెమల్చి కూర్చి కడిగా నంకించి జంబూఫలంబు సర్వంకషమున్ మహావిషము నాహారించె హేలాగతిన్॥ అతిఘోరంబుగ నాపానసమయంబున॥ మ॥ కదలం బారవు పాపపేరులాడలన్ ఘర్మాంబుజాలంబు పుట్టదు నేత్రంబులు నెఱ్ఱగా నునిజజూటార్ధేందుఁ డుష్ణగంఁ డున్ వదనాంభోజము వాడ దా విషము నాహ్వానించుచోఁ డాయుచో బదిలుండై కడిసేయుచో దిగుచుచో భక్షింపుచో మ్రింగుచోన్॥ క॥ ఉదరము లోకంబులకును సదనంబగు టెఱిఁగి శివుఁడు చటులవిషాగ్నిన్ గుదురుకొనఁ కంఠబిలమునఁ బదిలంబుగ నిలిపె సూక్ష్మఫలరసముక్రియన్॥ క॥ మెచ్చిన మచ్చికగలిగిన నిచ్చిన నీవచ్చుగాక నిచ్చె మొరులకుం జిచ్చుఁ గడిగొనఁగ వచ్చునె చిచ్చరకూపచ్చుపడిన శివునకుఁ దక్కన్॥ గీ॥ హరుఁడు గళమునందు హాలాహలము పెట్టఁ గప్పుగలిగి తొడవు కరణి నొప్పె సాధురక్షణంబు సజ్జనులకు నెన్న భూషణంబుగాదె భూవరేంద్ర॥ తదనంతరంబ॥ క॥ గరళంబు కంఠబిలమున హరుఁడు ధరించుటకు మెచ్చి యానౌననుచున్ హరియు విరించియు నుమయును సురనాథుఁడు బ్రొగడి రంత సుస్థిరమతితోన్॥ క॥ హాలాహలభక్షణకథ హేలాగతి విన్ననైన నెలమిఁ బఠింపన్ వ్యాళానలవృశ్చికములు పాలై చెడ రెట్టిజనులు భయవిరహితులై॥ వ॥ మఱియు నా

పాలకడలి తఱుచు నెడ నైరావతాదులు జనియించుట.

రత్నాకరంబు సురాసురులు ద్రచ్చు నెడ॥ క॥ తెల్లని మేనును నమృతము ఝల్లున జల్లించు పొదుగు శితశృంగములున్ బెల్లుగ నర్థులకోర్కెలు వెల్లిగొలుపు మొదవు పాలవెల్లిని బుట్టెన్॥ గీ॥ అగ్నిహోత్రి యనుచు నా సురభిని దేవమునులు పుచ్చుకొ

నిరీసుదముతోడ।విబుధసంఘములకు వెరవుతో నధ్వర। హవులు వెట్టుకొను నవని నాథ॥మరియు రాజ [illegible]
సచ్చంద్ర పాండురంబై।యుచ్చైశ్శ్రవమను నగంధురగ ముదధిజనించె।బుద్ధిఁ గొని యా బలి సైత్యుం।డిచ్చఁగొన [illegible] యమ్యానిం
ద్రుండీశ్వరు శిక్షన్॥)క॥ ఒఱపగు నురము నుపి బుద్ధు। నె శిరోక యుముఖము శిరియు నిర్మల ఖురముల్। బలవ చెప్పఁగ దె
లిగన్నులు।కఱచు నకంఠంబు చూడఁదగు నాహరికిన్॥అంత నా పాలకుప్పయందు॥)క॥నంతచరు సౌహార్దసై। దాంతంబులు
వితిగి పడగ నవదాతరుచ్య।గ్రాంతంబగునై గావ।దంతావళ ముద్భవించె ధరణీనాథా॥)క॥ తడలేని పదంపవశికు।యొ
డలును బెనునిడుకరములు సుకుంభములున్।బెడఁగై యువతుల మురిపెపు।నడతలకున్ నూల్గు సువసంగజ మొప్పెన్॥మ
రియు నతరంగిణీవల్లభు మథింపు నయ్యెడ॥)గీ॥పల్లవులు తువులంద నెలరారిపరువమై।యుంత్రవిధు [illegible] కేంద్రం దిగొరివ
చ్చువారికోర్కెలనీనెడు। వేల్పుమ్రాను సాల వెల్గెఁబుట్టె॥మరియు నంగౌండ గవ్వంబు నింగడలిన ధిఁవనప్సరోజనంబు జ
నించె నంత॥)క॥క్రొక్కారు మెఱుఁగు మేనులు।గ్రిక్కిరిసిన చన్నుగవలు గ్రిస్సిన నడుముల్।బిక్కటి [illegible] సలు।స
క్కని మొగములు నుదివిజసతులప్పెన్॥)వ॥ మరియు నారత్నాకరంబునందు సుధాకరుం డుద్భవించి విరించి యనుమతంబు
న నయథాస్థానంబున ప్రవర్తించుచుండె నంత॥)క॥ తొలుకారు మెఱుఁగు కైవడి।తళతళయని మేను మెఱయ ధగ
ధగ యనుచున్।కలుములనీనెడు చూపులు।చెలువంబుల మొదలి టెంకి సిరిపుట్టెన్ నృపా॥)సీ॥పాలమున్నీటిలోపలి మీఁది మీఁగడ మి
మిజిస్తనఁ జేసి మేను వెడ।క్రొక్కారు మెఱుఁగుల కొనలత కుటిలమేని చేగలమెఱుఁగు చేసి।నాడు నాటికిఁ బోధనవ
పుతీగెలను పసోర నెయ్యంబునూలు కొలిపి।క్రొక్కారు కెందమ్మి కోలున గ్రాస్తనంబొలసిన వలపులఁ బ్రోదిచేసి।పసిడిచం
పకదామంబు బాగుఁ జెట్టి। వ్రాలు క్రొన్నెలచెలువునవాడి దీర్చి।జాణతనము వంజేతుల జాడ దీర్చి।నలువ యీ కొమ్మ నొగిఁ
జేసినాడు నేఁడు॥)క॥కెంపారెడు నధరంబును। జెంపారెడి నడుముసతికి శొంపాలరుచుల్। సొంపారు మోము గన్నులు।
పెంపారుచు నొప్పు గప్పు పిఱుఁదును కుచముల్॥)అనిజనులు చూచుచుండ॥) సీ॥ తరుణికి మంగళ స్నానంబు సేయింతు ?
పె తెచ్చెనింద్రుండనర్ఘమైన। మణిమయపీఠంబు మంగళప్రదులైన వేలుపుగరితలు వేఁగులలోయ। పూర్ణంబులై యున్న పుణ్యా
హకలశంబుల నిడి శిప్లవములనిచ్చె భూమి।గడిమి గోవులు పంచగవ్యంబు నొసఁగెను వసంతుండు మధుపు మొసఁగెను
ములు కల్పంబు జెప్పిరి మొగులగములు।పణవ గోముఖ కాహళ పటహమురజ।శంఖవల్లకి వేణువిస్వనము లిచ్చె। పాడిరాడిరి
గంధర్వపతులు సతులు॥)క॥పండిత రూపుల కోరంత।తుండంబులు సాదితీర్థతోయ ముతెల్ల। మండను లనుంది దిగ్వేద్వ।దం
డంబులు జలకమార్చెఁ దరుణీమణికిన్॥) సీ॥కట్టంగ పచ్చని పట్టుపుట్టముదోయి నుదధి తానెచ్చిన మున్ద్రుఁడిచ్చె।మత్తాళినిక
రంబు మధువాసమూఁగిన వైజయంతిక మాలవరుణుఁ డిచ్చె। గాంచన కేయూర కంకణ కింకిణీకటకాదులు సువిశ్వకర్మ యి
చ్చె భారతి యొక మంచి తారహారము నిచ్చె బాణిపద్మము నిచ్చె బద్మభవుఁడు।సండగీ వజ్రజాబు కుండలములనిచ్చె। శ్రుతు
లు భద్రమైన సుతులు సేసె। నెల్లలోకములకు నేలికసాని వై।బ్రతికెదనుచు దిశలు పలికె నధిప॥)మరియును॥) సీ॥పలుకుల న
న్యపరంబు వినక నెవ్వానితో భాషించునతఁడె పో బ్రహ్మయనఁగ। నెలయించి కెంగేల నెవ్వని వరియించె వాఁడె లోకముల
కు వల్లభుండు।మైదీగె యెవ్వని మేనితోఁగదియించె వాఁడె సో పరమసర్వజ్ఞమూర్తి। నెలఁతుక యెప్పుడు నేయింట వసియించె నా
యిల్లు పరమ పునర్భవపదము। నెలఁత చూపు బాఁగు నెవ్వ్చోటికిఁ బోవు।జిష్ణుఘనదశ కర్మజీవితంబు। కొమ్మ పిన్ననగవు సుగుత్తర
దుర్గి।వారణంబు సృష్టి కారణంబు॥)మరియు నక్కొమ్మ నెమ్మనంబున॥ సీ॥ భావించి యొకమాటు బ్రహ్మాండమంతయు నా
టలబొమ్మరిల్లని తలంచుఁ। బోలించి యొకమాటు భువనంబులన్నియు తనయింటి కోనలని తలంచుఁ। బ్రాపించి యొక
మాటు బ్రహ్మాదిసురలను నాయింటి బొమ్మలని తలంచుఁ।గొనకొని యొకమాటు గంభీర వక్త్రంబు నలవడ బొమ్మ సీటని త
లంచు। సొలసి యొక్కమాటు సూర్యేందురోచుల।నచటి దీపకళికలని తలంచు।భావ యొక్కమాటు భారతీముఖ లనాత్మ
సఖుల ననుచు నాదరించు॥)తదనంతరంబ॥గీ॥చంచరీకనికర ఝంకార నినదంబు।కనకుసుమ్ముల మాలదండ వెట్టి। మేఘకోటి న
డుమి మెఱుఁగు పుట్టడి నాటిక।సురల నడుమ నిల్చె సుందరాంగి॥)క॥ఆకన్నులు నాచన్నులు। నాసులులాపములు నాచను మోముల
మురిమాట।వ్యాకారముఁగని వేల్పులు।చీకాకున పడిరి కలఁగి శ్రీహరి దక్కన్॥వ॥ అప్పుడిందిర దశదిశలం బరివేషించి యుం
న్నయక్షరక్షస్సిద్ధసాధ్యదివిజగరుడగంధర్వచారణప్రముఖయూథంబులం గనుంగొని పురాణ సా క్షికన్య గారవంబుప
నమసంబున నిట్లని వితర్కించె॥)సీ॥ఏనువనై యుండ దలవడ దొకచోట నొకచోట నవతితాసోర। ॥ నగనొకచోటనంత

తవె భవంబు గాదొకచోట వేడిమి యుండఁబోలు। వొకచోటఁ గరుణ లేదొక్కచోట వెనకకి నొకచోట దగ్గరియుండఁ బెట్టు। నెర యంగ నొకచోట నిలుకడ నాముచ్చింప నొకచోట జడతగలదు। కొన్నిచోట్లఁ గామగుణ గరిష్ఠంబులు। కోర్కెసంయుతములు కొన్ని మొదలు। కొన్ని మోహ లోభసంగిశంబులు కొన్ని। ప్రమదమాత్సరాను భావకములు॥ వ॥ అని సకల సత్పురుష జనన వర్తనంబులు [illegible] సీ॥ అగణిత [illegible] యుండవ [illegible] లెవ్వరును లేరు। వెలయగ నశ్రాంత విభవమీ [illegible] సేవిం చవచ్చు। [illegible] గృహీ [illegible] నాథు [illegible] నేనిన [illegible] ఇందీవరదామము [illegible] గీ॥ మోహాకు [illegible] ప్రాణదయి తా జూచి॥ క॥ హరి [illegible] చూపులఁ జూచి [illegible] చ॥ జగము [illegible] దత్త [illegible] కరుణార్ద్ర దృష్టిఁ జేఁ బ్రజల్ [illegible] నెగడిన లోకముల్ [illegible] భంబులఁ బొందిరత్తరిన్॥ వ॥ అట్టు మున్న యబ్ధిరాజు తనయం దున్న [illegible] కౌస్తుభం [illegible] మణి రాజంబును [illegible] శ్రీవత్స కౌస్తుభ వైజయంతీ వనమాలికా [illegible] శా॥ మో [illegible] శంఖ [illegible] వేణు [illegible] బ్రహ్మ దేవ [illegible] క॥ ఆపాల వెల్లి [illegible] బ్రజల్ [illegible] క॥ పా [illegible] మేలా [illegible] క॥ వారి [illegible] వారిజలో [illegible] వారిజ నేత్రన్॥ సీ॥ తరుణుండు [illegible] రత్నమంజీర [illegible] గీ॥ [illegible] వేల్పు [illegible] గీ॥ చూపు లేని [illegible]

శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబునొందుట.

[illegible] వ॥ ఇట్లు శరణాగతులైన వేల్పులకై [illegible] నమయంబున [illegible] యమృతపూరంబు [illegible] సుధాభాగంబు [illegible] బుధి [illegible] నిశాచరులు [illegible] ఒకని చేత నుండ నొకఁడు బలిష్ఠుడై [illegible] సీ॥ [illegible] గారు జాఘవుల [illegible] నిబింబ ముఖము [illegible] సంతలంబును [illegible] కేయూర హారకం [illegible] వాదము [illegible]

త్వంబులఁ జక్కఁ బోకొట్టుకొనుచుండ సురపతులు లక్షణగింప నాడురూపంబు దాల్చి॥) అయ్యవసరంబున జగన్మోహనాకారంబున॥) సీ॥ పాలిండ్లపై నున్న పయ్యెద జారించు జారించి మెల్లన జక్క నొత్తుఁ। దట్టుపట్టు నుగండఫలకంబు లాలయించు నొలయించి తెంగేల సుగ్గరించు। గిరిమేఖలంగులు వాయించి సన్నులల్లార్చి నల్లాని తెప్పలనెడఁ గోలుపు। సవరించి సరిహాసచంద్రిక విరికించు జిల్లించి కెమ్మోవి చిమ్ము పఱచు। శిలతఫమ్మిల్లకుసుమసుగంధమ్ము నెఱపు। కెంకేళాదిరత్నకంకణంబుల్ గదలుకొలుపు। నొసలి కుంకుమ తిలకంబు వారి। సన్నవెలి పెంపు పయ్యెద చౌకళింపు॥) వ॥ ఇప్పగిది మానసకర్షణంబై యువతీరత్నంబు జగన్మోహనదేవతయునుం బోలెనె నెమ్మొగంబు దాపికిను లెల్లి సుందెటి మొత్తంబులం గెలిచి చివురుజొంపంబుల నెడగలుగంజడియుచు మురియుచుం దరాపన పాలు పసుఁగొని॥) సీ॥ ఔరా చెలా! వన్యానాగదే మాధుర్యపరాగ దే సతి నవయౌవనాంగి। యొటనుండి వచ్చితి వేమి గోరెదు నీ నామమెయ్యది సరిజాక్షి। యమరగంధర్వసిద్ధాసురచారణమనుజకన్యలకు నీ సమానగలదె। ప్రాణప్రియంబునపతి గావు దాయాదులైనట్టి చెలిబోపిడివన్నగరుణా। వనితకశ్యపసంతతివారమేము। భ్రాతలము సురలకేమి ప్రసాదములము। జ్ఞాతులకుమాకు నేకార్థసంగతాలు లేదు। బాలుదీవంశ యుద్ధంబు పంచియిమ్ము॥) క॥ సభద్యమైయుండెడ వింత దాసు భయంబున వచ్చుకొలఁదిన మృతంబు సునీ। విభజింపుమీ పరులకు పరహితవరుడవై॥) వ॥ అని వామంత్రించిన దైత్యులంగని మాయాయువతీరూపుండగు హరి తన వాడిచూపుటంపరలవలన వారలచాలు ములనించు చిరునగవు లెగయ మొలమెత్తియిట్లనియె॥) క॥ సుందరులగు పురుషులం గని। పొందెడు నాయందు బుద్ధిబుట్టు నెమీకున్। బృందారకరిపులారా। చెందుదురు కామినుల విశ్వసింపరు పెద్దల్॥) క॥ పలుకులు మధురసధారలు। తలఁపులు నానాప్రకారదావానలముల్। సెలుము లుసాలావృకములు। చెలుపులనిమ్ముంగి వేదసిద్ధాంతములే॥) క॥ నాచేసినకొలఁది మీకును। మానుగ విభజించియిత్తి మానుండు శంక। లోగాలింపనవునని చ్చిరి। దానవులమృతంబుకడవ దరుణీమణికిన్॥) క॥ అశాంతాలోకినములు। నాకోలభాషణములు నాలాంబితములున్। రాకేందువదనపలుకుచు। పాకయుతలై వారినొల్లబంధించెన్నొపా॥) వ॥ ఇట్లు సుధాకలశంబు కేల సందుకొని మందస్మితభాషణంబులసుందరీరూపుండమ్ముంబుడుండు మేలుకీడనక సంబంధియిచ్చిన తెఱంగునసంగీకరించుటగ ర్ధ్యంబసపు షునసింగాకయుని సురాసురదైత్యదానవసమూహంబు వసించిక్రతస్నానులై హోమంబులాచరించి విప్రులకు గోభూహిరణ్యాదానంబులు సేసి తదాశీఃప్రవచనంబులు గైకొని ధవళపరిధానులై గంధమాల్యధూపదీపాలంకృతంబగు కనకరత్నశాలావధ్యంబున ప్రాగగ్రకుశపీఠంబులం బూర్వదిశాభిముఖులై పఙ్క్తులు గొనియున్న సమయంబున॥) క॥ శ్రోణీభరమున పయుగభరో। వేణీభరములన డస్సి విపిధాకణీ। క్వాణన యయుపదవచ్చెను। పాణిసరోజమున నమృతభాండము గొంచున్॥) క॥ భాసుర కుండల భాసిత। నాసాముఖకర్ణగండనయనాంచలయై। శ్రీపతి యగుసతిఁ గనిదే। వాసవరిపుయూథంబు మోహావాప్తిన్ సేంద్రా॥ అప్పుడు॥ క॥ అసురులకమృతమువ్వోయుట। పోసగిదు పాముల కుంబాలు పోసినమాడ్కిన్। కోసగదు రంచును వేతెఱుంగ। దెసనుంగూర్చుండఁ బెట్టె దేవాహితులన్॥) ఇట్లు రెండుపఙ్క్తులుగా నేర్పఱించి॥) సీ॥ వేగిరపడకుఁడీ వినుఁడు దానవులార తడవు సేయక వత్తు దైత్యులార। యటుచక్కఁ గూర్చుండుఁడనికన్నులల్లార్చి చనుగవ ప్రవ్యేదజాఱఁదిగివిదివరి నెన్న అంకలి వావులు గల్పించి మర్గంబు లెడలించి మటుకుగుఁ జేసి। మొల్లనిసగవుల మేనులు మఱపించి కడుజాణమాటలఁ గాపఱచి। యసురవరుల నెల్లనణగించి సురలను। సడవు సేయవలదు ప్రాపుఁడనుచు। వచ్చుకొలఁదిఁ నమృతవారికి భాగించి। తగునాదివిజులెల్లఁ గనిసి పొగడ॥) అయ్యవసరంబున॥) సీ॥ మనకు వేల్పులకును మారాటములు రాకఁ బంచి పెట్టెదననిపణంపూనె। దానేలతప్పును దప్పదు తరళాక్షి గాక రమ్మనుచునుగణకఁ బిల్వ। మాటుమాటలాడదోమగి చూడకుండు నొమ్మాచనుగవగప్పనోచాలుననుచు। నొండాడకలుగుచునొక్కంత సోలయునోటునవెడగండు నోమగువయనుచు। నెలత చూపుగములనీరైకలంగుచుఁ। బ్రణయభంగిభీతిబద్ధులగుచు। నూరకుండ్రి గాని యుపిదతే తెమ్మని। యడుగజాల రైరి యసురవరులు॥) అప్పుడు॥) మ॥ అసురవ్రాతములోనఁ జొచ్చి దివిజుండై రాహువేయూఢపాః। నము సేయంగని చంద్రభాస్కరులు సన్నల్ సేయ నారాయణుం। డమరారాతిశిరంబుచక్రహతిఁ దున్మాడెన్ సుధాసిక్తమై। యమరత్వంబునుఁ జెందె దమూర్ధన్నమతదన్యాంగంబు నేలంబడెన్॥) గీ॥ అజుఁడు వానిశిరమునంబరవీథిని। గ్రహము సేసి పెట్టెగారవించె। వాఁడు పర్వములను వైరంబు దప్పక। భానుచంద్రులను బట్టుచుండు॥) క॥ ఒకబొట్టు చిక్కకుండగ। సకలసుధారసమును నమరసంఘముబులకుం। బ్రకటించి పోసి హరిదన। సుకరాకృతిఁ దాల్చె నసురశూరులు బెగడన్॥ ……… ……… ………

దేవాసురయుద్ధకథాప్రారంభము.

మ॥ అసురుల్ రక్కసులుం బయోనిధిబల హేతిత్వరాభిమానంబులన్ | సములై లబ్ధవికల్పులైరి సురలున్ సంశ్రేయసంయుక్తులై | పను రారుల్ బహుముఖాయుంగసిరి తావత్సంత దోర్గర్వులై | కమలాక్షున్ శరణంబు వేడనిజనుల్ గల్యాణసంయుక్తులే॥ క॥ దానవులకమృతము ద్రావం బూనిపయోరాశి ద్రచ్చి పాగిలిన మాడ్కిన్ | శ్రీ నాకపరాజ్యముఖులగు | హీనులు వృందంగ జాలరి స్వార్థములన్ ॥) క॥ శోధించి జలధి నమృతము | సాధించి నిలింప వైరిచయమూర్ఖతులన్ | రోధించి సురలకిడి హరి | బోధించి ఖగేంద్రు నెక్కి పోయెను కేంద్రా ॥) క॥ శుద్ధములగు సురలకమృతము | సిద్ధించిన నసురవరులు సిడిముడిపడుచున్ | గ్రుద్ధులు నానాయుధసన్నద్ధులునై యుద్ధమునకు నడిచిరి బలిమిన్ ॥) క॥ ధన్యులు వైరోచని శత | మన్యుప్రముఖులును దాభిమానులు దమలో నన్యోన్యరణము బాహావిన్యాసంబులను జేర్చి వెలసిరి కడిమిన్ ॥) మ॥ అరుదై కామగమై మయాసురకృతంబై లోకితాలోక్యమై వరశస్త్రాస్త్రసమేతమై తరళమై వైహాయసంబై నహా | సురయోధాన్వితమై నయానమున సంశోభిల్లె బూర్ణేందు సుస్థిర కాంతిన్ బలి చామరధ్వజచయమూది పస్థితిన్ ముందటన్ ॥) వ॥ మఱియు నముచియు శంబర బాణ ద్విమూర్ధ కాలనాభ శకుని నికుంభ కుంభాదియోముఖ ప్రహేతి హేతిభూత సంతాప హయగ్రీవ కపిల మేఘ దుందుభి మయ త్రిపురాధిపవిప్రచిత్తి విరోచన వజ్రదంష్ట్ర తారక అరిష్ట అరిష్టనేమి శుంభ నిశుంభ శిరోముఖ ప్రముఖులును పౌలోమ కాలకేయులును నివాతకవచప్రభృతులును తక్కనదండయోధులును గూడికొని యరదంబులం దురంగంబుల మాతంగంబుల హరిణంబుల హరికిటి కీటజలచరంబులును శరభ మహిష గవయ ఖడ్గ గండభేరుండ చమరీ జంబుక శార్దూల గో వృషాది మృగంబులను కంక గృధ్ర కాక కుక్కుట బక శ్యేన హంసాది విహంగంబులను తిమి తిమింగిలాది జలచరంబులను నరులను నసురసుర నికర వికృత విగ్రహరూపంబులగు జంతువులనారోహించి తమ తమ నడియాలంబులగు గొడుగులు పడిగెలు జోడుకైదువ పక్కెర బొమిడికంబులు మొదలగు పోటు ముట్టాయితంబులగైకొని వేలు వేలు మొనలై విరోచననందనుండగు బలి ముందట నిలువంబడిరి దేవేంద్రుండునై రావణారూఢుండై నైశ్వానర వరుణ వాయు ముండు గరావనేక నిర్జర వాహినీ సందోహంబులును దానును సేనలు పడిపించితివియక మోహరించె నట్టి సంరంభసన్నాహ సముత్సాహంబుల రెండు దెఱంగుల వారుం బోరాడు వేడుకలమీఱగు మాటలు సందడింపుచున్న సమయంబున ॥) సీ॥ వజ్రదంష్ట్రాంచితవ్యజనంబులును బర్హా మరంబులు సితచ్ఛత్రములును | చిత్రవర్ణధ్వజచేలంబులును వాతచలితోత్తరోష్ణీష జాలములును | చప్పళ్ల మెఱుగు కంకణభూషణంబులు చండాంశురోచుల శస్త్రములును | వివిధ ఖేటకములు వీరమాలికలును బాణపూర్ణములైన తూణములును | నిండి పెచ్చు రేగి నిర్జరాసురవీర | సైన్యయుగ్మకంబు చాల నొప్పె | గ్రాహ తతులతోడఁ గలహంబునకు వచ్చు | సాగరముల భంగి జనవరేణ్య ॥) క॥ భేరీ ఝాంకారంబులు | వారణ ఘీంకారములును వరహరి హేషల్ | భూరథ నేమీరవములు | ఘోరములై పెల్లగిల్లె గులశైలంబుల్ ॥ వ॥ ఇవ్విధంబున నుభయబలంబులు మోహరించియుండ నింద్రుండు బలియుం దారకునితోఁ గుహుండును హేతితో వరుణుండును ప్రహేతితోడ మిత్రుండును గాలనాభునితోడ యముండును మయునితో విశ్వకర్మయుత్వష్టతో శంబరుండును సవితతోడ విరోచనుండును పరాజిత్తుతో నముచియు వృషపర్వునితో నశ్వినీ దేవతలును బలిశత బాణాదిపుత్రశతంబుతో సూర్యుండును రాహువుతో సోముండును పులోమతో ననిలుండును నిశుంభ శుంభులతో భద్రకాళీ దేవియు జంభునితోడ వృషాకపియును మహిషునితో విభావసుండును బ్రహ్మపుత్రులతోడ నిల్వలవాతాపులును కామదేవునితోడ మర్కగణుండును మాతృగణముతోడను తక్కలుండును శుక్రునితోడ బృహస్పతియు నరకునితో శనైశ్చరుండును నివాతకవచులతో మరుత్తులును కాలేయులతోడ వసువులు నిముసులును క్రోధవశులయిన పౌలోములతో రుద్రవిశ్వేదేవగణంబులును నివ్విధంబున గలసి పెనంగి ద్వంద్వయుద్ధంబు సేయుచు నతిరయంబున దెసలు రథికులను పదాతులు పదాతులను వాహనారూఢులు వాహనారూఢులం దాకి సింహనాదంబులు సేయుచు నట్టహాసంబు లిచ్చుచు నాహ్వానంబులొసంగుచు నన్యోన్యతిరస్కారంబులు సేయుచు బాహునాదంబుల విజృంభించుచు బెబ్బొబ్బలను బ్బొరగుచు హుంకరింపుచు నహంకరింపుచు ధనుర్గుణంబుల టంకరింపుచు శరంబుల నాటింపుచుం బరశువులనఱకుచుం జక్రంబులం ద్రెక్కుచు శక్తులం దునుముచుం గశలం బెట్టుచుం గుఠారంబులం బొడుచుచు గదలనడచుచుం గిరంబులం బొడుచుచు కరవాలంబుల వ్రేయుచుం బట్టసంబుల నొంచుచుం బ్రాసంబులం దెంచుచు బరశువుల నఱుకుచుం బాశంబులం గట్టుచు పరిఘంబుల మొత్తుచు ముసలంబుల మోదుచు ముద్గరంబులం జదియుచు ముష్టివలయంబుల ఘట్టింపుచుం దో

ఘోరంబుల సుఖము మునుమూలంబుల జిక్కుచు రథంబులం జిక్కుచు నరులు శైలంబుల నవ్వుచు నుల్కంబులం జెండాడుచు మనిష్ఠులు బహు
విధంబులం గేళి పాటవంబుల సలుపునవసరంబున భిన్నంబులయిన శిరంబులును విచ్ఛిన్నంబులయిన పాదంబులును విక
లంబులయిన హస్తంబులును జిక్కులువడిన కేశబంధంబులును భగ్నంబులయిన దంతంబులును త్రుంచంబులయిన భుజంబులు
ను ఖండితంబులయిన కరంబులును విదళితంబులయిన మధ్యంబులును విస్తృతంబులయిన పింఛంబులును శకలంబులయిన
నయనంబులును శీర్ణంబులయిన కర్ణంబులును విశీర్ణంబులయిన నాసికలును విరిగిపడిన యూరుమధ్యంబులును పతనంబుల
యిన పదంబులును జిగిన కంకటంబులును వ్రాలిన కేతనంబులును కూలిన ఛత్రంబులును స్రుక్కిన గజంబులును నుగ్గిన రథ
ంబులును నుఱుమైన హయంబులును జిందరవందరలయిన భటసమూహంబులును బ్రాణంబోవ అలసి మేనులును సుబ్ర
యంపుఘాతంబులును బారెడు రక్తప్రవాహంబులును గట్టలుకట్టిన మాంసంబులును నెగసిన అగడిక భేరీరవంబులును
గళకళంబులు సేయు కంకగృధ్రాదివిహంగంబులునై యొప్పు సమరోర్వి ఘోరంబయ్యె నప్పుడు. శా॥ నాకాధీశు నెదిర్చి
మూడుశరముల్ నాల్గింట నుగ్రంబులన్ నైకాస్త్రంబుల సారథిన్ శితశరవ్రాతంబు వీరెక్కుచున్ లోకాధీశు డదల్చి
నన్నిటికి దోడ్తో నన్ని భల్లంబులన్ గాకుండన్ రిపువర్యు డలిగి మెచ్చగా నార్చియుగించగన్. సీ॥ తనదుమాయలన్నియు నెరమి
డిశ్రుతుడ నటికి నజోడు విన్ననగ మెఱసి బలిమహాశక్తి చేబట్టి వనదియు మునుకొడుకుఖండించె నత్యద్భుతముగ। మరి ప్రాంశు
శూలతోమరములుగై కొన్న దోట్తో నవియును ముమ్మయి వ్రైచె। నంతబహుక యెయ్యడవారిసాయించె తోడనె తానదయు
నతుమరు సేసె। నసురభర్తవిరథుడై తప్పరిచె। గాంబడకవివిధప్రపంచ్చ ప్రేపె మెఱసి మాయాన్వితముచె మెముంబను। వే
ల్పుగములు మూదివెఱకుపడగ। వ॥ ఇట్లు దానవేంద్రుని మాయావిశేషవిధానంబున సురానీకంబుపైఁ బర్వతంబులు పడి
యెడు దావాగ్నిదందహ్యమానతరువిస్ఫులింగంబులు గురియు సెశిఖిశిఖాసారంబు మిగస్పే నచ్చుహూంకరించ హంకంబులు గల
చెవ్వశ్ర్వంబులు మీలవ గాహ వ్యాఘ్రసింహంబులు దిసిపిడవి పంచోరికోనియెవ నగజంబులు పట్టి నల్లాడ జొచ్చె శూ
లహస్తు ఖడిగంబులు నైబలురక్కసులు శతసహస్ర సంఖ్యలు భేదనభేదన ధ్వానంబులాడ దోడ గిరి విక్రమవనముగ
దాన డధానులు నాంబి వికేశభాగులు నైయనేక రాక్షసపరాయణ సోనిసినిసుతువమిండని వేసుతగలి రివ్వ గంభీరనిర్ఘాత
సమేతంబులయిన జీమూతసంఘాతంబు వాతాహతంబై యుప్పొంగి నిప్పులు నిప్పులు గంటలజోర్వులుగురిసె నప్పపవి
జృంభితంబులయి కార్చిచ్చు ప్రళయానలంబుచందంబున దరిసె నంత ప్రచండజఘూర్ణ ప్రేరితసముత్తుంగతరంగా
విరభీషణంబయిన మహార్ణవంబు చెలియలికట్టగాటి వెల్లిగొని సర్వలోకనాశనమయ్యె బ్రళయకాలసమేతంబులైయుం
డెమిన్నుమన్ను రేయింబగలని యెఱుంగరాదయ్యె నయ్యవసరంబున ॥) క॥ అయిమహేంద్రాదిబహుశర। మాయాజాలం
బుల సరనమోహెఱుంగక వా। జాయువముఖరాదిత్యులు। పాయంబును బొంది దిశలు పడిరసురేంద్రా ॥ అప్పుడు ॥ క॥ఇయ్యా
సురులచే జిక్కితి। మెయ్యది దెస వేదముజొత్తుమి మవ్వెయగదే। యయ్యా దేవజనాగ్రణి। యెయ్యెడ మొక్కులేయటంచును
గూయిడిర సురల్ ॥) అని మొఱయిడునవసరంబున ॥) మ॥ విహగేంద్రాసనరూఢుడై ఘనశరీరమూర్తి భా జికోరసుడై। బ
హుశస్త్రాస్త్రగదాంగసంకలితుడై భాస్వత్కిరీటాదివి। స్ఫుటుడై నవ్యపిశంగచేలధరుడై సంఫుల్లపద్మాక్షుడై। వి
హితాలంకృతితోడ మాధవుడు సందర్శించె సైన్యోచ్చయున్ ॥) చ॥ అసురుల మాయలన్నియు నవార్యదశాంశుడు వచ్చి యంత
టలిగి సిరివిన్నెనికక్షముననగ్రకుప్యన బోయెనిద్రనొందినట। తసమున మేలుకొన్న గతిగాంచిచె గంగి నేల్పులంతలున్।
బసచెడకేయుండుహరిపాదపరిష్కృతిసేయ నాపదల్ ॥) అయ్యెడ గీ॥ కాలనేమి ఘోరకంఠీరవము నెక్కి। శాస్త్రశ్రైశిర
ముశూలధారబొడువ నతని పోటు మొట్టు హరికేలనంకించి। దాని జావ బొడిచె దానవుని ॥) క॥ పగపడి మాలినుమాలులు।
బెదరించి రదలలు క్రొంచెంప్రుధునక్రహతిన్। గదగొని గరుడని రెక్కలు। చెదరించె నమాల్యవంతుశిరమున్ వేసెన్॥
వ॥ ఇట్లు పరమపురుషుండగు హరికరుణాపరతత్వంబున బ్రతుకుపంబిన సస్తులయి వరుణ వాయు వాసవ ప్రముఖులు పూ
ర్వంబున నెవ్వరెవ్వరితోడ నయ్యంగము సేయుదురు వారు వారలం దలపడి మెప్పించి రయ్యవసరంబున ॥) క॥ బాహుబలంబున
నింద్రుడు। సాహసమున బలిని గెలువ పనికట్టి వసి। న్నాహమున వజ్రమెత్తిన। హాహానినదంబు సేసె రక్షోజంబుల్ ॥) వ॥ ఇట్లు
సమ్యగ్ధైర్యమహాస్థుండై యింద్రుండు దనపురోభాగంబునం బరాక్రమించుచున్న విరోచననందనునుపలక్షించి యిట్లని
యె.॥) మ॥ జగతిన్ వైరి మొఱంగి గెల్చునని శౌర్యశ్రీ జెత్తైత్య - బెతా। మగవాడయ్యు మదస్సుదానెఱిగిసామర్థ్యంబు

సంగలియుఁ। బగవానిననిఁ డాయనేఁ మెయిసూపఁ జాలఁ డేనింగటా। నగరే బంధులు విట్టరే బుధులు కన్నులార్తరే దానవా॥ ఉ. మాయలు సేయఁగ రాదు పూనగవులు మాటలఁ కపోగాటముల్ । దాయాదికి తప్పెంచఁ గనదంభోళిధారాహతి । స్నాయు ప్రాగ్రములెల్లఁ జూపుము వెసన్ వారింపఁ గాకున్న నీయాటోపము ఁబెట్టెం డుడుగు స్నాదాజిం గోరుమర్తి॥) అనిపలికిన వజ్రి తోపరోచననందనుం డిట్లనియె॥) శా। నీ వేసోటం వేము రేంద్ర తెంపున్ గల గూలొప్పట ముల్ । లె వేయెవ్వరిపాలఁబోయిఁ దివేల్కి కుల్ పిరించాముల్ । ప్రోవఁ జాలుపు లెవ్విధాన ముసంతోషింప శోకంపనా। దైవం బేమికి రక్షలాపులకు మేకకొప్పెల్లులుంబాపియే॥ గీ॥ జయము పజయము ములుసంపలాపకు లనిచలితదీపి కాంచలములు। చంద్రకళలు మేఘుచయము తరంగలు। మొలుకులమనివవ్యమిట్టిపడకు॥) అనియిట్లాడేపంచి)॥ సీ॥ కుదానవనాథుకు। నారసములునిం ము మేన నాటించినుహా। ఘోరాయుధకల్ప ములగు। శూంగాలరపములు సెపులఁ జొని పెరాటు॥) ఇట్లు నద్ద్వాది నైనబలి చేసి రాలంకృసుండై॥ క॥ శతృవునా యేవంబున। సోత్రాహతగజ ముభంగి మూర్ఛిల్లెబొనా। నృపారిపీఁదివైదివి। గోత్రాకృశనత రమనేలఁగూలెను దేంద్రా॥ క॥ చెలికాండ్రామ సంగోని। పలికు ఘుఁడు జభుండనే। బాహాశక్తిఁ। జెలితనము సాల నెఱపుచు। నిలునిలుమనిపీఁకి దాకెనిర్జరనాథు॥ సింహానన వాహనుండై। వంచ్చ గజభండ త్తైశైలాంబిందా। కించి సురేభంబు మనపెప్పింపవివిజృంభించియా। పేర్చెంగడిమిన్ ।) క॥ పీఁకె చెడిఘునుపని దాహాకి। పోకయుంగడలింప లేకమసన్న హపీడన్ । మోకరిలంబడియె నేలను। సోకోర్వకదిగ్గజంబును సేసిడగోంచున్।) - య్యెడ) సారథి వేయుహాయంబులు। తేరాయతంబు సేసెదేవేంద్రుఁడుదా। నాసోహం చెనుదైత్యుకు। గారతమాతలినిశూలధారంబొడిచెన్॥ గీ॥ శూలనిహతినొందిమూర్ఛమున్సోచ్చి। మాతు పెఱసహించుచునుండి విభుంకు। వానిశిరముదునిమెవజ్రమాతంబున। దైత్య సేనలెల్ల కల్లడిలఁగ॥ చ॥ పసురనాథు చేఁగలనజంభుఁడునచ్చుట నారదుండు చెప్పినినివాని భ్రాతలుకశ్ బలాధిపుండాబలుండుపాకనముచులాపుగందరుఁగా విభుఁ గోస్తులఁగూలనామచున్ । సునజలధారలన్నగ మున్కప్పినచాప్పునఁగప్పిరమ్ములన్॥) సీ॥ విబుధలోకేంద్రుని వేయుహయంబుల పన్నికేపొంబులఁపరవేఁ । మున్నూటమాతలి సున్నూటరథమును నారీతినింద్రుప్రత్యంగకముల । వేఁధించెబాణంబుపంటవాఁడ్ల స్తంపలేయుటదేశము నయొ ముకరాము । కనకపుంఖంబులఁగాఢంబులగు పదియేనింటనముచియు నేలంగూర్చె। బనిమిపిట్టుముకు సవగవానిరథమాతా। పహితము గనుశ్రజాలములను। వననతకసముపివాన కాలంబున। మొపలగముల మునుగమాగెన్ను) అయ్యవసరంబున॥ వా॥ అసురాగాతుల బాణజాలములపాలై పోయేనే చెల్లరే। యసురాధీశ్వరయంచు ఘనంతసుతైయ। భోనిలోకంచ। శ్వమునింద్రుండు పోతెగ్గనంముల క్రియంద్రైతావ్యసవ్యాహమ। గృమునఁజెక్కరి వేప్పుంగలుకపడ్వానంబులం జేయుచున్॥) శా॥ ఓహో దేవతలారకయ్యుడుపు డేనునా డవంచంబుభ్రు। ద్వాహము ండాకెబదవజరమునంతంజి। తేజంబురన్ । నాహా పేతకంబుతోడ వెలికిన్ దచ్చెన్। నిశాంతోల్లసన్। నాహాళ్ళంబుపంగూర్చపంబొమచునా మానాద్రాంప చంపంబునన్॥) ఇట్లు కెలువడ॥) చ॥ విజగినసేనగాంచిమపీముఁడొహామాయనివిట్టు జీకికి। నా బుకొల్పి సాకబలపునకఁ ముల్ కశితా స్త్రధారల। నైఅపెపతీ క్ష్మవజ్రముపనేలపవ్వాల్చెమవారిచ్చుకుల్ । చెంది కెతద్భ్రమాపకుల విహ్వలులై చెడిపారగాగ్రిరోల్॥) అప్పుడు సనము చినిలువంబడి॥) వా॥ సాచుట్టుంబుఁ జం పెపీడనుచుసుక్ష్మ క్షోధతో కాన్పురై। కనంతంబును జ్ఞసారసాయముల్ ఘనంటూకమేతంబునై। జపుకస్సహ నైరకూలము నౌగిన్ । సాకించిన్నా చెన్ సుదే। మునిసై దీపహపుండ కాపనివ్వగేంద్రుం బోలిగర్జించుచున్॥) శా। ఆకాశంబునవచ్చుశూలముదజంభాగాతిఖండించినా। నాకాండంబుల వానికంఠముదెగన్ దంభోళియున్ వైచె। స్తోత్రేంద్రా యనవ్యులకు సుకాలశముల్ వృంపగలేకయో। వాని డాంపిపస్కత్పదేవభుండ త్యాశ్చర్యముం బొందగన్ । వ॥ ఇట్లనిగిదియున్నదముచింగనుంగొని వజ్రంబు సంహతంబు టకటకింపబల భేదినానబుదన॥) సీ॥ కొండలఱెక్కలుఖండించి నాచుగోవజ్రమిస్మడునింతవానిఁ చెఱపు। వ్రాయన సవిపలించెపెపదిలుగదెన్నఁడు పగదీప్పకాని। యింద్రుడగారకోయేనుదంభోళియుంగాదకొ। ముని ప్రయోగంబు చెడెను। దనుజాధమునకు నొనతాకుడప్పించెనో భిమరంము నేడే పడుకువిడి మొ। దనుచువజ్రివగవనాద్రినుసకంబులఁ। జావనుడదవమునులిపెనకటము తరమెన్నిమైనరనింద్ర ప్రయోగింపు। నైశనునుచుదివ్యవాణివలికె॥) ఇట్లుపదేశించినదివ్యవాణిపలుకులాకర్ణించియిట్లనియె॥ గీ॥ ఆత్మబుద్ధదలచెనా ద్రింబుశుష్కంబు। గానసాధనంబు ఫేనముగుచునద్దియువైచె। దాననసురులు మెచ్చంగ। నముచిశిర

ముఁద్రుంచె నాకవిభుఁడు॥ (అయ్యవసరంబున) సీ॥ పుడమి హూంకారమునఁ గ్రుంగి విపుష్పాంజలులు సేసి మునులు దీవించిరి ముదమునఁ దోఁప। గంధర్వముఖ్యులు గానంబు సలిపిరి సురవరు సన్నుతించె నెయ్యి బాడి। రసగోష్ఠి నాజనులాడిరి దేవతావాద్యములను భూలును మ్రోసె సమర ముల్లోన। వాయువహ్ని కృశానుతవ సిగణాదులు సుబ్రిత్వ పుమ్మలఁ గెల్చిరి సుష్టుఁడవ్వ స్తినల్ప మృగములసింహాంబు ల్లవోలె। పెనుపవ్యులు దనుజులనదుటు వాయు। నజుఁడంపు శ్రేరనారదుడు ఁ బనుదెంచె। దైత్యసంహారణంబు వారింప ధరణీనాథ॥ వచ్చి సురలకు నారదుం డిట్లనియె) శా॥ సిద్ధించెన్ సురలార మీకు నమృతం బిక్ శ్రీనాథ సంప్రాప్తులై। వృద్ధిం బొందితి రెల్లవారలును విద్వేషుల్ మృతింబొందిరి। యుద్ధం బేటికి నింకఁ జాలుఁ బనిలేదో చూపు రేయుంచు సం। బంధాలాపములాడ మాన్చె సురలం బాండవ్యవంశాగ్రణీ!)వ॥ ఇట్లు నారదవచనని యుక్తులై రాక్షసులతోడి సంగ్రామంబు సాలించి సకలదేవ ముఖ్యులు సుం ద్రిపష్టపంబునకుం జని రిహతశేషులైన దైత్యదానవులు పిమ్ముందైన బలిం దోడ్కొని పశ్చిమశిఖరిశిఖరంబు జేరిరి విధ్వంస మానకుండుటనైన వినష్టదేహులు సంయామినీ వరుల నెల్లను శుక్రుండు మృతసంజీవనమ్మునం దన విద్య పెంపుఁ జేసి బ్రతికించె బలి యును భార్గవానుగ్రహంబున విగతశరీరవేదనుండై పరాజితుండయ్యును లోకకాలపవరతత్త్వ తెలుపుకుండు దుఃఖింపకుం డెననిచెప్పి రాజునకు శుకుండిట్లనియె॥) సీ॥ కైలాసగిరిమీఁద ఘంటలు వేఁగ నాఁడు కొలువున్నవేళ। సంగనయోని ష్ఠుఁడను గురులు వంచించి సురలకు నమృతంబు చూరలిపోటు। విని దేవియును దానువృషభేంద్రగమనుండై కడు వేడ్కభూతసం ఘములు గొలువ। మధుసూదనుండున్న మందిరంబున కేగి పుష్పోత్తమునిచేతఁ బూజలొంది। తానుగూర్చుండి పూజించె నవ్వైరి। నభల మేమి సమాసను కుశలమనుచు। మధురిభాషలహాని మీన మైత్రి నెఱపి। హరుఁడు పద్మాక్షుంజూచి యిట్లనియెం బ్రీతి॥ సీ॥ దేవ జగన్మయ దేవేశ జగదీశ లాలజగన్మయ నత రూప। యఖిలభూతములకు నాత్మహేతువునైన యాదియాశ్వ రుఁడవాన్యంతయులోని। సత్యంబు బైలును నాదియు నంతయు లేక బాగ్ద్వనమై యుసృష్టమై భూరిసత్త్వ। మానందచిన్మాత్ర మాకార రహితమై నన్యమోక్షంబు సకలాణ సంభవ స్థితిలయములను గాఁగ హితమైన బ్రహ్మంబు నీవ నీయపరి యాగము। ను భయసంగవిస్పష్టులై యున్నవారలు। గోలక్ష్మి వ్యక్తములై కోల్లు దెపుడు॥ సీ॥ భావించి కొందఱు బ్రహ్మంబు నీవని తలపో సి కొందఱు ధర్మమనియుఁ। బల్కించి కొందఱు పరమేశ్వరుఁడ సరస గొందఱు శక్తిసహితుఁడనియుఁ। బిలిచి కొందఱు విరత గుండవ్యయుఁడాత్మ తన్త్రుఁడుపవను డగు దనియు। పోడియూహింతురు కుదినద్వయ ద్వయసదసద్విశిష్టసంభ్రయుఁ డవీకృతలఁ బనొక్కటం తవస్తుభేదంబుగల దె। కంకణాదులు పసిడి యొక్కటియుగాదె। కడలు వేఱైన వార్ధి యొక్కటియు గాదె। భేదమంచు నిను సేకన్పింపవలదు॥) సీ॥ యద్దెలా సముద్ర భాగ్యమ తెలుంగ నిత్యుఁడనై యున్న నేను నెఱుఁగ। యన్నాయ నంధులై యనారాసురాసులు వనరెనరటయున్న వారలెంత। నేరూపమునఁ బొంద కే పౌరుమపు నీవు రూపివై నకలంబు హాపు సేయు। గక్షింపఁ జెలుపఁ గారణమైనసచరాచరాశ్వమై విలసిల్లునం బరమున। ననిలుఁడేరీతి విహరించు నట్ల నీవు। గల సివస్త్రింతుసర్వాత్మకత్వ మొప్ప। జగములకు నెల్లబంధ మోక్షంబు నీవ। నీవసర్వంబు దలపోయ నీవ జూతు॥) మ॥ ఘన నీ న్నినుఁ గపోషముల్ పలుమారుం గన్నారగన్నారమే। నిను విన్నారము చూడమెన్నడును మున్నీయంచపచందంబు మో। హినివై దైత్యుల గన్నఁ బ్రామియమృతంబిం ద్రాది దేవాళికిన్ ద్విసీరూపము జూపుమా కుతుకముల్ చిత్తంబునం బుట్టెడిన్॥) క॥ మగ వాఁడనై జగంబులఁ దగిలి దివిసోకలను బెట్టుదంటవు నీశుల్। మగువతనంబున జగములఁ దగులము బొందింప నెంతదడవు ముకుందా॥) వ॥ అని బలుకుచున్న శూలపాణిచేన పేక్షితుండై విష్ణుండు భావగంభీరంబుగ నవ్వునవ్వటిల్లన వ్వామదేవునకిట్ల యె॥) శా॥ శ్రీకంఠా నినునీవ యే నజుమీఁది తంబురంజించెద। న్నొక్క డెవ్వుఁడవు లెదాగురించుటకునై నాఁడేను గైకొన్నకాం। తాకారంబు జగన్నిమజ్జనమునీకే చూచెదే చూపెదన్। గైకోనర్హములెంత శృంగారము సంకల్పప్రభావంబులన్॥) వ॥ ఆ

శ్రీహరి తన మోహినీరూపంబుచేత నీశ్వరుని మోహింపఁజేయుట.

నిపలికికమలలోచనుం డంతర్హితుండయ్యె నయ్యుమాసహితుండ యున భవుండును విష్ణుం డేడఁబోయెనో యనుచుం జూచ్చుచు నో యనిమిష దిశలుం గలయ నవలోకించి చూచుచుండం దనపురోభాగంబున॥) సీ॥ ఒకయెడదోటలో నొక్క వీథి నొక్క నీడ పూచనంభ ములమీఁదఁ గొంగువోలఁగ। గబరికాబంధంబు గదలింపనపటిన్న చికురజాలంబులు చిక్కువడఁగ। ననమాన మైమధ్యవల్లా డఁ జెక్కులఁ గర్ణకుండలకాంతి గంతులిడఁగ। నారోహభరమున నసుగలుడడవడఁ గృగ్గి చీసనమలు దిశలు గప్ప। వామకరమున జారినవలువ పట్టి। కనకనూపురయుగళంబు ఘల్లనంగఁ। గంకణంబులు ఝణఝణత్కార మెసఁగ। బంతి చేనాడు ప్రాయంపుటిం

గనియె.॥) వ॥ కని మున్ను నాగవమరిగిసగమాయిన మాగవాఁడమ్మగువవయోరూపగుణవిలాసంబులుఁ దన్ను సూరింపఁగను వె ట్టకఁ దప్పకఁ జూచి మెత్తనయినచిత్తంబున॥) శా॥ ఈ కాంతాజనరత్న మెవ్వరిదొకో యీయాడురూపంబుమున్నేకల్పంబు లయందుఁ గానము జగద్యోనిన్ సృజింపంగఁ దా। లేదం జెల్లనిజంబువల్లభతనీలీలావతిం జేరఁగా। నే కాంతుండు గలండొ క్రీడల నాకీయింతి సిద్ధించునే॥ వ॥ అని మాయింతి యందెలుకు విలుతుని కోలలు మేఁ అమ్మీటి దఱు నెఱబిఱుదు వెఱఁగుపడం దెరవమతి మిన తలఁపును ఱిగి ముడివదలి కదలి భుజములు మెడలనదరి చెదరి నకులు నొసలి కస్తూరి తిలకంబు టసలనంసలవిసవిసనగు మొగము మెఱుంగులు దశదిశలం బసలుగొలుపఁ జిఱునగవు మెఱయ నునుజనుఁటఁ దడంబడి పులకలు గొన హృదయానం దకందంబగు కమకంబు కరారవిందంబునం దెమల్చి యక్కునఁ జేర్చి చెక్కునఁ హత్తించి చుబుకంబు మోపి మూచుకంబులం గదియించి నఖంబులమీటుచు మెల్ల మెల్లనఁ గెల్లాడుచుఁ గరకమలములకనకమణివలయములు ఘుణఘుణంబునం గుచకలశ ములు నొకటి కొకటి నెఱయ నెడమకుడినిండడంబడఁ గ్రమ్మున నెగరఁజిమ్ముచు నెగరఁ జిమ్మితనకుఁ దా నెకొన్నిచిన్నిపన్నిదంబు లు చేసుకొని బహుగున మమ బెడఁగి వడవడవడంకనరుతిసరులు కలయం బడుచుఁ దిఱుగుచుఁ బెనుకువలు గొనఁ జెవులవొడవు లరుచులు గటములనటనములు సలుపఁ బవిరి తిఱిగి యొడయుచు నెడసి కెలంకులకుం జడియుచు జడిసి జడనుపడక వలువ నెల వు వదలి దిగంబడం గటిస్థలంబునం గాంచీకనకమణికింకిణులు నొఱయఁ జరణకటకములు ఘలుఘల్లుమనంగ మితి దప్పిన మో హాతిరేకంబును స్ఫాంగ వెనుకొనియురికి పట్టుచుఁ బట్టుపడమిఁ బడవై చిపాటు వెంట నెమింటి కెగసినం గెంటకఁ గరంబునం గ రంబు దిరఁబై పలుమాఱునడఁచుచు నెగయు నెడ దిగంబడుతఱి నిలింపు మెఱుంగునిగ్గు సోగ పగ్గంబులు వలలువై చి రాదిగి దినవ గిది వెనుకొనం గవిలోకనజాలంబులు నిగుడించుచుఁ గరలాఘవంబున నొకటి నూఱు వేయు సేసి నేర్పు వాటింపుచు నరుణచర ణకమలరుచులన దయిశిఖరిశిఖరతరళికరణి సేయుచు ముఖచంద్ర చంద్రికలు మండలంబులుగా వింపుచు నెడనెడ నురోజ దుర్గనిర్గత చేలాంచలంబుఁ జక్క నొత్తుచుఁ గపోలఫలకాలోలఘర్మజలబిందుబృందంబులు నఖాంతంబుల నోసరింపుచు నధ రబింబారుణసంభ్రాంతసమాగతరాజకీరంబులం జోపుచు ముఖరసరోజపరిమళాసక్తమత్తమధుపంబుల నివారింపుచు మందగమనాభ్యాసకుతూహలాయత్తమరాళయుగ్మంబులకుం దలంగుచు విలాసవీక్షణానందితమయూరమిథునంబులకు నెడగలుగుచుఁ బొదరిండ్ల యోరంబులకుం బోకమలంగుచుఁ గరకిసలయాస్వాదకాముకకలకంఠదంపతులకు దూరింపుచుఁ దీగెయుయ్యాలల నూగుచు మాధవీమంటపంబు లెక్కుచుఁ గుసుమరేణుపటలంబుల గుబ్బళ్లు వ్రాయుచు మకరందస్యందబిందు బృందంబుత్తరింపుచుఁ గృతకశైలంబుల నారోహింపుచుఁ బల్లవపీఠంబులం బరిశ్రమంబు పుచ్చుచు లతాసౌధభాగంబుల బో టుఁ జూపుచు నున్నత కేతకీస్తంభంబుల నెక్కుచు బుష్పదళఖచితవాతాయనంబులఁ దొంగి జూచుచుఁ గమలషండపాలిక లనాలంబించుచుఁ జంపకగేహాళీమధ్యంబుల నిలువంబడుచుఁ గదళీకాపత్రవాతంబుల నొఱగుచు బరాగనిర్మితసాలభంజి కానివహంబుల నాదరింపుచు మణికుట్టిమంబుల మురియుచుఁ జంద్రకాంతవేదికల నెలయింపుచుఁ రత్నపంజరశారికానివ హంబులకు జవుఁ జెప్పుచుఁ గోరినక్రియఁ జూచుచు జూచిన క్రియ మెచ్చుచు మెచ్చిన క్రియ వెఱగుపడుచు వెఱగుపడి న క్రియ మఱచుచు మఱవక నేకాంతంబగు నవ్వనాంతంబున ననంతవిభ్రమంబుల జగన్మోహినియై విహరింపుచున్న సమ యంబున॥) గీ॥ వాలుగంటి వాఁడి వాలారుచూపుల। శూలి ధైర్యమెల్లఁ గూలిపోయి। తలిరుబోణి మేలు దలపోయ లేక మఱచె గుణంబుల। నాలి మఱచె నిజగణాలి మఱచె॥) అప్పుడు॥) గీ॥ ఎగరవైచి పట్టనెడ లేమిచే దప్పి। వ్రాలు బంతిఁగొనఁగ వచ్చునెడను। బడతి వలువ వీడిపడి మోమాటుతమటౌ। చంద్రధరుని మనము సంచలింప॥) మ॥ రుచిరాపాంగి నివస్త్రబంధనపరిరోమాంచవిభ్రాజితఁ। గుచభారానమితం గరద్వయపుటీగూఢీకృతాంగిం జల। త్కచబంధం గని మన్మథాతురత నాకంపించి శంభుండు ల। జ్జ చలింపం దన కాంత సూడఁగ దిసెం జంద్రాస్యకేల్లమ్మికిన్॥) గీ॥ పదము సేరవచ్చు ఫాలాక్షుఁ బొడగని। చీరవీడిపడిన సిగ్గుతోడ। మగువ నగుచుఁ దరుల మాటున డాగెను। వేల్పుఱేఁడు మనబల వెంటఁబడియె॥ ………………………………

మ॥ ప్రబలోద్యత్కరిణిం గరీంద్రుఁ డురమింపన్వచ్చు లీలన్ శివుం। డబలా పోకుము పోకు వేయనుచు డాయం బారి కెంగేలఁ దా। గబరీబంధము వట్టి సంభ్రమముతోఁ గౌగిళ్లనూరార్చె నం। తబహిఃప్రక్రియ నెట్టకేలఁ గదియం దద్బాహు నిర్ముక్తయై॥) సీ॥ వీడి వెన్నున నాడు వేణీభరంబుతో జఘనభారాగత శ్రాంతితోడ। మాయావధూటియై మఱి చూచుచుఁ బారు విష్ణుఁ దద్భూతకర్ము వెంటఁ దగిలి। యీశానుమత్తుఁ డజయుం డమరుండనఁ గరిణి వెన్నను కరికరణిఁ దాల్చి। కొండలు నేఱులు కొలఁకులు వన

ములు దాటి శంభుఁడు సనందన్మహాత్మ్య | నిర్మలా మోఘవీర్యంబు నేలమీఁద | బడి పడో [illegible] నెండి యిట్లు పై [illegible] యన్యో | న్య [illegible] వీర్యం
బువడ వన్నుఁ దానెఱుంగి | దేవమాయా [illegible] త్వంబు దెలిసె హరుఁడు ॥ క॥ జగదాత్మకుఁడగు నా [illegible] | [illegible] హరి నె [illegible]
గితనదు మహాత్మ్యము నర్థి | [illegible] గత త్రపుఁడై నిలిచెను | భగవతనంబుడిగి హరియు భగవానుఁ డన్యుఁ ॥ గీ॥ [illegible] గె బువవ
చ్చు కాలాని గావచ్చు | [illegible] జయము గెలిగి మెఱయవచ్చు | నాఁడు వారి చూపు [illegible] గెల్వంగ | వశము గాదు త్రిపురవైరి
కైన ॥ ఇట్లు పురుషాకారంబు వహించి విహరింప [illegible] ॥ సీ॥ [illegible] దేవ [illegible] నెవ్వఁడు నామాయ
నెఱుఁగ నేర్చు | మాయ [illegible] నామాయచే [illegible] నుఁగ కస్తృతి మోహితుండవై తెలిసితివి | కాలరూపంబుఁ గాలంబుతో పొంత
నాయంశ మీమాయ [illegible] చు | నీమాయ యన్నన [illegible] నేరము నిజ [illegible] కృతాత్ములకు నెట్లు [illegible] ప భవ్య | మిపుడు [illegible]
నని విడిచెను చు | సత్కరించిన సఖ్యంబు [illegible] నెఱిఁ | [illegible] తనయగణంబులుఁ దన్నుఁ గొలువ | భవుఁడు వి [illegible] జననిజభవన
మునకు ॥ శా॥ పారావారము ద్రచ్చు [illegible] గిరిసముద్ధ [illegible] మెకచ్ఛపా | [illegible] మేఘవ [illegible] నముననాకర్షిఁ [illegible]
న | సాగరాంభోనిధి [illegible] ముదం [illegible] జనుల్ సంశ్రేయముం బొందిరి | స్థానోద్ధారసుఖంబుఁ [illegible] బెంతయుఁ
భావరా ॥ సు॥ ఎలమిఁ దైత్యుల నాఁడు రూపమున మోహింపంబి పీయూషమును | జలి గావన్నలకును [illegible] లకుం
[illegible] భాగించి | [illegible] విలసిల్లు శ్రీ విభుని [illegible] యా మాయా రూపము | [illegible] ముఖ్యుఁడు నాత్మలోన మది తధ్యా
లో [illegible] ॥ అని చెప్పి శుకుండిట్లనియె ॥ గీ॥ సరవ [illegible] యిప్పుడు నను మను [illegible] | వాఁడు [illegible] సు [illegible] వు నై [illegible]
డి | [illegible] దేవుఁడు [illegible] రనిక్ర [illegible] టంబులు ॥ వ॥ వాని [illegible] నభ [illegible]
[illegible] సూర్య [illegible] శ్రాద్ధదేవుఁడు [illegible]
[illegible] రాజులు [illegible] దేవతలును [illegible]
[illegible] విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజ [illegible] వారు [illegible] నామధేయ [illegible] గర్భం [illegible]
డు వామనరూపుండై [illegible]
లును శ్రీహరి [illegible] జెప్పె [illegible] డై [illegible] వినుము నీవు [illegible] ॥ సీ॥ [illegible]
[illegible] | [illegible] సంజ్ఞ [illegible]
[illegible] సావర్ణి [illegible]
[illegible] సావర్ణి [illegible]
[illegible] ॥ క॥ [illegible] విరోచ [illegible] దిను [illegible]
టు వేసెను [illegible] ॥ వ॥ సూర్య సావర్ణి మన్వంతరంబున నతనికి తనయులు నిర్మోక
విరజస్కాద్యులు రాజులును సుతపో విరజామృత ప్రభులను వారు దేవతలును [illegible] గాలవుండు దీప్తిమంతుండు
రాము [illegible] ద్రోణపుత్త్రుండగు నశ్వత్థామయుఁ గృపుండును ఋష్యశృంగుఁడు బాదరాయణుఁ [illegible]
న వారు సప్తర్షులయ్యెదరు వారలిప్పుడు తమతమ యోగబలంబులం [illegible] జరియించుచున్న వారు [illegible]
[illegible] బలియింద్రుఁ డయ్యెడి నని చెప్పి శుకుండిట్లనియె ॥ సీ॥ [illegible] నాకంబు బలి [illegible] నా [illegible] హరి
చ్చి వేడ | బాకత్రయంబిచ్చి భవబంధ [illegible] | సుతలలోకంబున [illegible] నున్నాఁడు
కనిట [illegible] | నాసనన్న [illegible] సావర్ణి [illegible] హరి నాక విభుని | [illegible] బలి
[illegible] బలియింద్రుఁడు [illegible] హరికి [illegible] ॥ వ॥ అటమీఁద
[illegible] కాలం [illegible] దక్షసావర్ణి [illegible] మనువయ్యెడి [illegible] కేతు దీప్తకేతు [illegible]
[illegible] మరీచిగర్భాదులు [illegible] ఋతుండను వాఁడింద్రుండును ద్యుతిమత్ప్రముఖులగు వారలు [illegible] దేవతలయ్యెద
రండు ॥ గీ॥ [illegible] హరియను [illegible] ధారకాయుష్మంతుఁడు [illegible] దేవ [illegible] | [illegible] నేలు
[illegible] నెప్పటికి విభుండు ॥ వ॥ [illegible] బ్రహ్మసావర్ణి [illegible] మనువయ్యెడి [illegible]
[illegible] విష్వక్సేను [illegible] శంభుండను వాఁడింద్రుండును [illegible]
రండు ॥ గీ॥ విశ్వజిత్తు నింట విభుండు [illegible] | సంభవించు నంశసహితుండగుచు | [illegible] శంభుతోడఁ జేయు విష్వక్సేను | డను

గజగమనుఁ గాంచు నవనినాథ॥ వ॥ మఱియుం బదాఁగ భవిష్యత్కాలంబున ధర్మసావర్ణి యనఁ బదునొండవ మనువు వయ్యెడి నతని తనూజులు సత్యధర్మాదులు పదుండ్రు ధరణీపతులును విహంగమ కామగమ నిర్వాణరుచులను వారు సురలును వైధృతుం డింద్రుండును నరుణాదులు ఋషులయ్యెదరందు॥ గీ॥ అంబుజాక్షనేత్రుఁ డా సూర్యసూనుఁడై । ధర్మసేతు వనఁగఁ దగ జనించి । త్రైభవాఖ్యుఁ డనుచు వైధృతుఁ డుర్విఁ [illegible] త్రిజగములను గావఁగలఁడు॥ వ॥ మఱియు నందు భవిష్యత్సమయంబున రుద్రసావర్ణి పండ్రెండవ మనువయ్యెడి నతని తనయులు దేవవను దేవశ్రేష్ఠాదులు వసుధాధిపతులును ఋతధాముం డను వాఁ డింద్రుండును హరితాదులు వేల్పులును తపోమూర్తి తపస్వ్యగ్నీధ్రకాదులు ఋషులయ్యెదరందు॥ గీ॥ జలజలోచనుండు సత్యతపస్సూనృతలకు సంభవించు దనయుఁ డగుచు । దిశలఁ గాచు వందితస్వధామాఖ్యుఁడై । మనువు సంతసింప మానవేంద్ర॥ వ॥ మఱియు భవిష్యత్కాలంబున నాత్మవంతుం డను దేవసావర్ణి పదమూఁడవ మనువయ్యెడి నతని తనూజులు చిత్రసేన విచిత్రాదులు జగతీనాయకులును సుకర్మ సుత్రామ సంజ్ఞలంగల వారు బృందారకులును దివస్పతి యను వాఁ డింద్రుండును నిర్మోహ తత్త్వదర్శ్యాదులు ఋషులయ్యెదరందు॥ గీ॥ అవని దేవహోత్రుఁ డై నగిష్కృతికిని । యోగవిభుఁ డనఁగ నుద్భవించి । వనజనేత్రుఁ డా దివస్పతి కెంతయు । సఖ్య మాచరించు జగన్నాథ॥ వ॥ మఱియు భవిష్యత్కాలంబున నింద్రసావర్ణి పదునాల్గవ మనువయ్యెడి నతని తనయులు ఉరుగంభీర వస్వాదులు రాజులును పవిత్ర చాక్షుషులను వారు దేవగణంబులును శుచి యను వాఁ డింద్రుండును అగ్నిబాహు శుచి శుక్ర మాగధాదులు ఋషులయ్యెదరందు॥ గీ॥ తనరఁ సత్రాయణునకు వితానయందుఁ । దనయుఁ డై బృహద్భానుఁ డనఁగ । విస్తరించుఁ గ్రియాతంతువిసరములను । నాకవాసులు మద మొందఁ నరవరేణ్య॥ క॥ జగతీశ త్రికాలములను । బొగడొందు మనుప్రకారములు సెప్పంబడె । [illegible] మనువులు । [illegible] యుగములు వేయు నవదివసము వనజునకగుఁ॥ వ॥ అని సంబీక్షిన్నరేంద్రునకు యోగీంద్రుం డిట్లనియె॥ గీ॥ ఈ పదంబులందు నీ మనుప్రముఖుల । నెవ్వఁ డనుపువాఁ డతఁ డెవ్వఁ డు [illegible] విభువులై రీ [illegible] జగములఁ జెలఁగి బలుసు మహానుసిద్ధచరిత॥ వ॥ అని [illegible] ట్లనియె॥ సీ॥ మనువులు మనుసుతుల్ మఱి యింద్రులును సురలు హరియాజ్ఞ నడచువారు । యజ్ఞాదులం దెల్ల హరి [illegible] యనశక్తి జగములు నడుపుచుండ్రు కొన్ని నాళ్లు యుగములఁ దుదఁ గాలసంగ్రస్తమైన నిగమచయంబును [illegible] ఋషివరులు గాంచిరి [illegible] నాలుగు పాదములను । గలిగిన ధర్మంబు మనువులు గనుల నేత్రు । నాజ్ఞ [illegible] వనిపై । జన [illegible] భాగంబు తన [illegible] ॥ వ॥ మఱియుం బ్రాప్తులైన వారలనింద్రపదంబుల [illegible] ప్రకారంబుల సేవింతురు హరి [illegible] ముందు వారలు విహితకర్మంబుల జగత్త్రయంబును బరిపాలింతురు లోకంబులు సువ్యక్తంబు లయి యుండు నంత॥ సీ॥ యోగీశరూపుఁడై యోగంబు చూపుచు [illegible] సర్గంబు సేయు ప్రజాపతిరూపుఁడై [illegible] దస్యుల నేపడంచు । జ్ఞానంబు నెఱిఁగించు [illegible] సిద్ధరూపమున [illegible] సేయు । నానావిధాకార [illegible] । [illegible] రూపములను [illegible] యుండు [illegible] విష్ణుఁ డవ్యయుండు విమల చరిత॥ అనిన నా వనుం డిట్లనియె। ....

వామనచరిత్ర ప్రారంభము.

మ॥ బలినంభోరుహనేత్రుఁ డేమి కొఱకై బాదత్రయం బీవే వేఁడె । [illegible] బూని [illegible] కాము [illegible] సంపన్నుఁడై । [illegible] తా వేఁడె నిలఁ [illegible] మేలుగఁ జేసెను [illegible] మహాలంబ య్యెడిన్॥ అని మునినందను డిట్లనియె॥ సీ॥ పురుహూతు చే నొచ్చిపోయి భార్గవులచే బలి యెట్లు కొలువఁబడి తిరిగి వారి । [illegible] కొల్చి శిష్యుఁడై వర్తింప వారు నా తనిచేత [illegible] మెచ్చి । విశ్వజిద్యాగంబు విధితోడఁ జేయింప నవ్వ కాంచనపట్టబద్ధరథము । నర్వాజులం బోలు హరులు కంఠీరవ ధ్వజయు మహాదివ్య ధనువు పూర్ణ । తూణయుగంబుఁ గవచంబు దొలుత [illegible] పావకుండిచ్చె నమ్లానపద్మమాల । [illegible] తన తాతగఁ [illegible] శంఖంబు శుక్రుఁ డిచ్చె॥ ఇట్లు ధరంబున॥ క॥ పాశియు కథియుఁ గృపాణియు । శూలియుఁ గవచియు ధన్వియు దేహ । [illegible] వరూథియుఁ దూణియుఁ [illegible] పాశియు సమర॥ మ॥ పలు [illegible] విప్రులం దనిపి [illegible] స్తుతింబొంది [illegible] ముక్తి విశిష్ట దేవతలనంత [illegible] భక్తిం బూజించి [illegible] బ్రహ్మణ [illegible] రాజప్రధానుఁడై । వెలిగెన్ దానవభ

శ్రీశైలశిఖరోద్వేలదవాగ్ని ప్రభన్. ॥ క॥ దండితమృత్యుకృతాంతులు । ఖండితసురసిద్ధసాధ్యగంధర్వాదుల్ । పిండితదిశలు మహాహిత । దండాధీశ్వరులు సములు దనుజుం గొలువన్ ॥ క॥ చూపులఁ గదనము ద్రింగుచు । నేపున దివిభువియు నావలీవలఁ జేయన్ । రూపింపుచు దనుజేంద్రుఁడు । ప్రాపించె సురవిజయనగరపథమున నరేంద్రా ॥ వ॥ ఇట్లు బలవంతుండగు బలి సురేంద్రనివాసాధిపపునకట్టి దండగమనంబు సేసి నిడుదపయనంబులం జనిచని ॥ మ॥ కనియెం బుణ్యజనౌకముం విగతరోగస్వప్నపీడాస్పృహా । దనసంకేతము పుష్పపల్లవఫలోద్యానద్రుమానీకమున్ । స్వనితోద్ధూతపతాకమున్ బవిచరద్వైమానికానీకమున్ । ఘనగంగాసలిలైకమున్ మఘవయుక్తశ్రీకమున్ నాకమున్ ॥ వ॥ కని గగనంబుల తేఁకువెక్కసంబై చాల్పుగల వేల్పుల నెలవు దరియం జొచ్చి చెచ్చెరముం గటకుం జనిచని ముందట నేడపడక మొసమొప్పై యున్న చిగురుతలిగాకు జొంపంబునను మొగుడమొగ్గయు బవిరి నెఱవిరిగుత్తిపిందెపూపకోరగాయపండుగెలంక శంఖంబుల వ్రేగున వ్రేగులాగ వేకమూఁగవీఁగి వ్రేకలగు మ్రాకులుప్రోకలకుఁ జెంటలగు పెందోటలును తోటలగాటంబులై నివ్వటిల్లును వ్వంపుగ్రొవ్వేరులకుఁ గవలుపివ్వక కసిమసలుగలిగి ముసరికోసరి పూని పాకొని తేనియలానివిసరుగలిగిన సరుగవిసక్రివ్వితెమ్మ గోరఘుమ్మ ఘుమ్మ ఘుమ్మను చురుఘుమ్మని ఘూటించు తేటిదాటులును దాట్లువడక నాటుకొని కూడి జోడువిడువక క్రొమ్మావులకమ్మనికొమ్మలనిమ్ములమునరిపసమిగల కిసలయంబులు సాసగ మెసంగి కిసరువడక కసరు చెడి విటురట్టడి దనంబులమించి కరాళించు కోయిలల మొత్తంబును మొత్తంబులై చిత్తంబులు మత్తంబులుగఁ దత్తరంబున నందీయనిపండ్లను గదియంబడి కయ్యంబు సేసి యాసతేగి బేసంబులు గాసంబులు గొని వాసి కెక్కి పలు బాసలాడుచు బహుప్రకారంబులగు కీరంబులును కీరంబుల కనలిగడచిమింటనంట నెగసి పిటలపట్టు చీరి నయిట్టుచనక నెట్టువ్రాలుచు నింపుగలరవములఁ గలుగు కలరవంబులును కలరవంబుల లరంవలంక నికొలంకుల కెలంకులకు డపలంబ్రియలని మకొని క్రమ్మి వొమ్మి చేసియలవమ్మి గూండ్లవాండ్లను చంచువులంజించి మెక్కి చొక్కి రెక్కలమిక్కిలికలకలపడుచు నలబలంబులు సేయు హంసంబులును హంసరుచిజనితవికసనములకు వికనగు చుంబనగలిగి మిసమిస మెలచు పసిడి కెందమ్ములిందిరానుందిరంబుల చందంబులగు కొలంకులును కొలంకుల కరల్లఁదడసి వడవడవడంకుచున్నల్లిబిల్లురుగొని పాగిన తీగెయిండ్లు గండ్లయూరములందురు ములు సెడిపలువిగుల కమ్మవలపుం ప్రేగునంమారలే యాడికలంబకుగాడ్పులును గాడ్పులవలన నెగసి గగనమున విరిసిపలువన్నెలం జెన్నగు మేలుకట్టుపుట్టంబుల తెఱంగులదటంబులయిన కుసుమపరాగంబులును పరాగంబుల సరాగంబులగు వ్రాగువంతుల చెంతలగుఁ బులుగొని నెమల్లు వెట్టుచు నెదవుగలపొదువులుగదుల వాడలజాడలంబరుగు లిడు కూడ క్రీడల వేడుకలంగూడుకొని యుండ్లవాకిళ్ల సంజేరిపారుల కోరి కెలుసారి కెలగుచునమృతంబు గురియు కామధేనువులును కామధేనువులకు నిలువనీడలగుచు నడిగిన జనముల కుధనములు ఘనముగఁ బుడుకు కల్పతరువులును కల్పతరువుల పల్లవపంజరులఁ గుంజరులకు విటి చియిచ్చుచు నుచ్చికలకలిమిని మెచ్చుచుఁ జరమగిరిచరులనడుపడంతుల నడలకు గురువులగు మత్తేభంబులును ఇభంబుల సరసమెసరుకొని వరుసఁబరుపదనము వెడలి సుకరములగు మకరతోరణస్తంభంబులును తోరణస్తంభంబుల చేరువ చేరువ నిలిచి చెరుకువిలుతుండొలవెజొకినం జెడిన ములగు నవకంపు మెరుగుజిగురుటడిదముల తెఱంగున నిలుకడ సంపదలుగలుగు శంపలసొంపునం గగచరణాదిశాఖలం గలచంద్రరేఖలపోడిమిని వాహినిగల మోహినీవిద్యలగద్దన చూపులకుం దీపులొదవించుచు సర్మకర్మంబులయశంబుల వశంబు గలిగియనూనంబులగు విమానంబులెక్కి చక్కవచ్చిన సచ్చరిత్రులకుం జెచ్చెర నెమలుసనిగూఁగొని తోకొనిపోవు రంభాదికుంభికుంభకుచలకలకలంబులును కలహంసకావండవకోకసారసబృందసుందరసుందరియు నిందీవరారవిందనందదిందిందిరయునభంగయు సభంగయునగు గంగనింగికింబొంగి మిగులదిగులువడ బొగడ్తల కెక్కినయగడ్తలును అగడ్తలమిన్నేటితేటనీటనీటులేని పాటిసూటిచల్లులాటల మేటికూటువలుగొనుచు నేచిన ఖేచరకన్యకావారంబులును వారవనితాసుప్రాణిత దేహళీపాటవంబులగు గోపురకనకకవాటంబులును కవాటవేదికాఘటితమణిగణకిరణోదారంబులగు నింద్రనీలస్తంభగంభీరంబులును వీరరసజలధివేలాకారంబులగు శుద్ధస్ఫటికబద్ధమహాస్థానంబులగు సోపానసుకుమారంబులును గంభీరవిమలకములగాగ పాలికామాలికావారంబులగు చతుర్ద్వారంబులును ద్వారదేశంబుల సావళ్లం గావల్లుండి ప్రాద్దువోక రక్కసుల వేల్పులకయ్యంబులు నెయ్యంబులు సెప్పికొనుచున్న యస్త్రశస్త్రధారులును శూరులునైన మహాద్వారపాలకవీరులును మహారజతప్రదీపంబులునగు వజ్రివజ్రంబులును వప్రోపరివప్రమహదృశిరోభాగ్యచంద్రకాంతాకాంతారుణహిమకరకిరణముఖరంబులగు సాలశిఖరంబులును శిఖరస్తోమధామనిక్షం

తతారకంబులును తారతారమణిశిలాకారకతోరంబులగుచు మిగులగరితయగునగరిసిరిమీరనమరమొగులుపొదగనినిలు
కడలకునలువనడిగికొనిపడసినపసిడితెరవలవకువునచెడంగునందోరంబులగు ప్రాకారంబులును ప్రాకారకాంచనాంచి
తయుపసన్నద్ధమహోఖర్వగంధర్వవాహినీపాలకంబులగుమరకతాట్టాలకంబులునుఅట్టాలకోత్తుంగవజ్రమయస్తంభో
దంచనంబులునుపరభటప్రాణవంచనంబులును సముదంచనంబులనగునుదంచనంబులతుదలురథంబులయిఉసులాఉసు
కొనంగోటంబులవలావల కావలిదివియలకరణిరుచిరములగుచున్న దినకరహిమకరమండలంబులునుహిమకరమండలం
బునిద్దంపుటద్దంబనిమూగితొంగిచూచుచునలికఫలకఫలములగుకలములుగొనునలకములందరమితిలకములందెరగుపరచు
కొనిసమయములవెనుకనెదిగిక దిసిముకురమునంబ్రతిఫలితులైనపతులితరసతులరతులకనుమతులనికన్నుచెన్నుమఅల
పీడతలంగికలంగిచనికాంతులసోలయముగుదలకునేకాంతంబులై గగనసముచ్ఛేదనంబులయినరాజసౌధంబులునుసౌధం
బులసిరులకు ఉయ్యపుసరులతోడినిబ్బరపుగుబ్బచన్నులచెన్నులంబ్రక్కలంజుక్కలపదవులుండమండిత సౌధశిఖరంబు
లకుశృంగారంబులయినశృంగారంబులును భృంగారశయనజాలకడోలికానిశ్రేణికాదివిశేషరమ్యంబులైనహర్మ్యం
బులునుహర్మ్యనికనకగవాక్షరంధ్రనిర్గతకర్పూరకుంకుమాగరుధూపధూమంబులును ధూమంబులుజీమూతస్తోమంబుల
విభ్రమంబునగొబ్బునపాటువబ్బులచ్చైననిపురులుగొనిపురులువన్నియలసిరులుగొనంగుటవిటపములందటవెటనటింపు
చుంబురుజూపిడసకొనురుప్రేమచుచువలరేనిమరుపుచదువులట్టీకలనంగెకలిడునెమళ్లునునెమళ్లపురులనారలునారలగువిం
డ్లనినదములందలంపులుగండోకలువడసిపీకలుమెఱసమూకలుగొనిదివికెగిరిరవికింగవిసినరాహుపుక్రియందివిందడబడు
బడుపడగలునుపడగలుంగొమ్ములును దమకుహారంబులగునడియాలంబులుగదోరంబులైనసారంబులబీరంబులుమెఱసి
వెబ్బులుల గ్రబ్బునంగరులసిరులసింగంబులభంగంబులశరభంబులరభసంబులధూమకేతువులరీతులవైరింజీజికింగొన
కశంకలుడగఱలుంకెలిమచురంకెలైలెక్కకుమిక్కిలగుచురక్కసులచక్కటియక్కటికయ్యములదయ్యము లెఱుంగంది
ఱుగుచువీరభటులకదంబంబులునుకదంబకరవాలశూలాదులమెఱుంగులు మెఱుపులతెఱంగులదిశలచెరుగులందుఱంగ
లింపనేమీనినదంబులుతుఱుములగునుఱుములుగనడమొగుళ్లపెళునంబ్రవర్షితరథికమనోరథంబులగురథంబులగములు
నగములుగొనిగమనవేగములవలనహరిహరులనగిగాలింజాలింబడగేలిగొనిఘనంబులగు మనంబులందెగడినెగడుసురం
గంబులగుతురంగంబులునురంగముత్తుంగవిశదమదకలకరికటతటజనితమదసలిలకణగణవిగణితదశశతనయనభుజసరళ
మిళితలలితనిఖిలదిగధిపతిశుభకరకరకనకకటకఘటితమణిసముదయసముదితరేణువర్గమార్గంబులయినదివ్యక్రమార్గం
బులునుమార్గస్థలోకపరిగతాగతశతాయుతానేకగణనాతీతరోహణాచలతటవిరాజమానంబులగువిమానంబులునువిమా
నవిహారమాణసుందరసుందరీసందోహసంపాదితభూరిభేరీవీణాపణవమృదంగకాహళశంఖాదివాదనానూనగానసాహి
త్యనృత్యవిశేషంబులునువిశేషరత్నసంఘటితశృంగార శృంగాటకవాటికాగేహదేహళీప్రదీపంబులునుదీపాయమాన
మానితసభామంటపఖచితరుచిరచింతారత్నంబులునుం గలిగిరత్నాకరంబునుంబోలెననిమిషకౌశికవాహినీప్రశ్రుతంబయి
శ్రుతివాక్యంబునుంబోలెనకల్మషసువర్ణప్రభూతంబయిభూతపతికంఠంబునుంబోలెభోగిరాజకాంతంబై కాంతాకుచంబు
నుంబోలెసువృత్తంబై వృత్తజాతంబునుంబోలెసద్గురులఘునియమాభిరామంబయిరామచంద్రుని తేజంబునుంబోలె
ఖరదూషణాదిపోషచరానుపలబ్ధంబయిలబ్ధవర్ణచరిత్రంబునుంబోలెవిమలాంతరంగద్యోతమానంబయిమానధనునినడవ
డియునుంబోలెసన్మార్గఖ్యాతిసుందరంబయిసుందరోద్యానంబునుంబోలె రంభాంచితాశోకపున్నాగంబయి పున్నాగంబు
నుంబోలెసురభిమనూమానవిశేషంబయి శేషాహివృతంబునుంబోలెనున్నతక్షమాపిశారదంబై శారదసముదయంబునుం
బోలెధవళజీమూతప్రకాశితంబై సతీతరాజీనదానంబునుంబోలె సరసతిలోత్తమంబై యుత్తమపురుషవచనంబునుంబో
లెననేకసుధారసప్రవర్షంబై వర్షాదియునుంబోలె సుల్లసదింద్రచాపంబై గోపతిమూపురంబునుంబోలెపవకుురార్యాలం
కృతంబై కృతార్థంబై నయమరావతీనగరంబుచేరంజని కోటచుట్టునుంబట్టుగలుగబలంబునజలంబులవిడియించిపొంచిమా
ర్గంబులెల్లనడికట్టికొనియేమఱకయుండెనంత॥ (క॥ మాయరునగవులకునుకను। మూయరుకాలంబుకతనముదియరుఘలు
లం। డాయరుపుణ్యజనంబులం। బాయరుసురరాజువీటిప్రమదాజనముల్ ॥ అప్పుడు॥ (క॥ దుర్బలదానవశంఖారావోద్భూతధ్వ
నులునిండివిబుధేంద్రవధూ। గర్భములువగిలిలోపలి। యర్భకతతులావురనుచునాక్రోశించెన్ ॥ అంత॥ (సీ॥ బలివచ్చివిడియు

టబలభేదిఁ జూచి గట్టిగాఁ గోటకుఁ గాపు వెట్టి దేవవీరులు దాను దేవగురుమంత్రి నిగప్పించి సురవైరి రాకఁ జెప్పి। ప్రళయానలుని భంగి భాసిల్లుచున్నాఁడు ఘోర రాక్షసులను గూడినాఁడు। మునుకోడి చని నేఁడు మఱల వీఁడే తెంచెఁ నేతపంబున వీనికింతవచ్చె నీమహాత్మ్యమునకు నెవ్వఁడు దోడమ్యె। నింక వీనిఁ గెల్వ నేవిచిత్రోపాయము చేయుదు నాగ మెక్కుడి మాగుటమి। యెమముతో మోహరింప నెవ్వఁడోపు ।।క।। మ్రింగెడు నాకాశంబును। బొంగెడునను రాద్రికంబు బోడవై వీఁడున్। మ్రింగెడు కాలాంతకు క్రియ। భంగించుచు సురలఁ బడ్డఁ బంకజగర్భున్ ।।క।। ఈ రాదు రాజ్యమెల్లను। బోరాడు రణంబు సేయఁబోయితి మేనిన్। రా రాముదనుజు చేతను। జారాదిటమీద నేమి జాడ మహాత్మా ।। అనిన సురరాజునకు నాచార్యుం డిట్లనియె ।।సీ।। వినవయ్య దేవేంద్ర వీనికిసంపదబ్రహ్మవాదులు భృగుప్రవరులెల్ల నిచ్చిరి రాక్షసు నెదురింప వాఁడింపహరియు నీశ్వరుఁడు దక్క నన్యజనులు। నీవు మనీసముల్ నీకంటెనధికులు చాలరు రాజ్యంబు సాలు నీకు। విడిచి పోవుట నీతి విబుధనివాసంబు విడుతులు వెలగెడు వేళ సూచి మఱలి మఱలి నాడు వచ్చుట మాకుమతంబు। విప్రబలమున వీనికి వృద్ధివచ్చె। వారిఁ గైకొనకిటమీద వాఁడు చెడును। దలఁగుమందాకరిపు పేటు దలవవలదు ।।క।। పరు గెలువవలయు నుండెను। సరిపోరఁగవలయు నుండెఁ జావలెనుండెన్। సరి గెలుపు మృతియు నోటమి। సరసంబుగ ముందె తోలఁగిచన వలెనుండెన్ ।।వ।। అని కార్యకాలసదర్శియగు బృహస్పతి వచనంబులు విని కామరూపులై దివిజులు త్రివిష్టపంబు విడిచి తమతమ సౌంపు పట్లకుం జనిరి బలియును బ్రతిభటవివర్జితయగు దేవధాని నధిష్ఠించి జగత్త్రయంబు నుం దనవశంబు చేసుకొని విశ్వవిజయుండై పెద్దగాలంబు రాజ్యంబు సేయుచుండె శిష్యవత్సలులగు భృగ్వాదులతని చేత శతాశ్వమేధంబులు సేయించిరి తత్కాలంబున ।।శా।। అర్థుల్ వేఁడరు దాతలుం జెడరు సర్వారంభముల్ పండు బ్రాత్యర్థుల్లేరు మహోత్సవంబులను దేవాగారముల్ వేల్చుబూ। గ్రాధ్యుల్ విప్రులు వర్షముల్ గురియఁగా లాఘ్యంబులై ధాత్రికిన్। సార్థంబయ్యె వసుంధరత్వము సురేంద్రారాతి సురాజ్యంబునన్ ।।అంత।। సీ।। తనతనూజుల ప్రోలు దనుజులు గొనుటయు వేల్పులెల్లను డాఁగి వెడలుటయును। భావించి సురమాత పరితాపమునుఁ బొంది వగననాథాకృతి వనరుచుండ। నాయమ్మ పెనిమిటి యగు కశ్యపబ్రహ్మ మునిరియొక నాడు సమాధిమాని। తనకుటుంబిని యున్న ధామంబునకు నేగి నాతి చేసిన హితార్చనములు వడసి। వందిన్రాలి కుంది వాడిన యిల్లాలి। వదనవారిజంబు వంతుఁ జూచి। చేరఁదిగి దిగు వచుబు కంబుపుణుకుచు। వారిజాక్షి యేలవగచె ననుచు।। అమ్మహాత్ముం డిట్లనియె।।మ।। తెఱవా విప్రులు పూర్ణులే చెలఁగునే దేవార్చనాచారముల్। తత్తో వేలుతురే గృహస్థులు సుమధ్ధర్మానుసంధానులే। నెఱినభ్యాగతకోటి కన్నమిడు దేనీరంబునుం బోయదే। మఱిలేక గ్గుల దాసులన్సు జనులన్ మన్నింపుదే పైపలీ ।।గీ।। అన్నమైనఁ దోయమైన ద్రవ్యంబైన। శాకమైనఁ దనకుజరుగుకొలది। యతిథిజనులకడ్డ మాడక యిడరేని। లేనివారు పుడమిలేని వారు ।। మఱియు ।।గీ।। నెలత విష్ణునకు నిఖిలదేవాత్మున। కాననంబు శిఖియు నవనిసురులు। వారు దనియ దనియు వనజాతలోచనుఁ। డతఁడు దనియ జగములన్నిఁ దనియు ।।క।। బిడ్డలు వెఱతురె నీకర। గొడ్డంబులు సేయ రెల్లకోడండ్రు నుమా। రౌడ్డారింపక నడతురె। యొడ్డము గాకున్నదే మృగేక్షణ యింటన్ ।। అని పలికిన నంబతి కిసతియిట్లనియె ।।ఉ।। ప్రేమ యొకింతలేక దితిబిడ్డలు బిడ్డల బిడ్డలున్ మహా। భీమబలాఢ్యులై తనదు బిడ్డలనందఱఁ దోలి సాహసా। క్రామితవైగుబంయ్యునమరావతి నేలుచునున్న వారు నీ। కేమని విన్నవింతు హృదయేశ్వర మేలు దలంచి చూడవే ।।క।। అక్కా చెల్లెండ్రయ్యును। దక్కరు నాతోడి పోరు దనుజులు దితియున్। రక్కసులు సురల మొత్తఁగ। నక్కట వలదనదు చూచు నానానను చున్ ।।సీ।। ఎండకన్నెఱుఁగని యింద్రుని యిల్లాలు పలుపాటులను జాలిబడియె నేఁడు। త్రిభువనసామ్రాజ్యవిభవంబు గోల్పోయి దేవేంద్రుఁడడవులఁ దిరిగెనేఁడు। కలిమిగారాపుబిడ్డలు జయంతాదులు శబరార్భకుల వెంటఁ జనిరి నేఁడు। నమరుల కాధారమగు నమరావతి యసురుల కాటపట్టయ్యె నేఁడు। బలి జగముల నెల్ల బలియుచున్నాఁడు। వాని గెలువరాదు వాసవునకు। యాగభాగమెల్లనతఁడు హరించెను। కడఁగి సురలకొక్క కడియు నీఁడు ।।క।। ప్రజలకు నెల్లను సముఁడవు। ప్రజలను గడుపారఁ గన్న బ్రహ్మవు నీవుం। బ్రజలందు ముష్టసుతులను। నిజముగ శిక్షింపవలదె నీవు మహాత్మా ।।మ।। సురలన్ సభ్యుల నార్తులన్ విరథులన్ శోకంబు వారించి నిర్జర ధాని న్నిలుపంగ రాత్రిచరులన్ శాసింపనర్హార్యమే। వెరవేరీతి ఘటించు నట్టి క్రమముల్ వే వేగఁ జింతింపవే। కరుణాలోక సుధార్ద్రహృదయ నవ వే కల్యాణ సంధాయకా ।।వ।। అనిన మనోవల్లభి పలుకులాకర్ణించి ముహూర్తమాత్రంబు చింతించి విజ్ఞానదృష్టి నవలంబించి భావికాలకార్యంబు విచారించి కశ్యపబ్రహ్మ యిట్లనియె ।।మ।। జనకుం డెవ్వఁడు జాతుఁ డెవ్వఁడు జనస్థానంబు లెచ్చోటు సంజననంబెయ్యది మేను లేకోలది సంసారంబు లేయూనముల్। వినుమాయంతయు విష్ణుమాయ నలపన్ వేతే

మియ్యర్ లేమ మో! హానిబద్ధంబవిమూలమింతటికి జాంయూవిన్నబో నేటికిన్ ||) అగు నే సనుంగాలోచిత కార్యంబు సెప్పెద
వు|| భగవంతుం బరముఁ జనార్దనుఁ గృపాపాథోనిధి సర్వాత్మకుఁ | జగదీశుఁ హరి సేవ సేయుము హితంబుఁ సాంగత్యముం బొం
దినీ | కగు నిష్టార్థము లెల్లనిచ్చు నిఖిలార్థావాప్తి చేకూఱెడిన్ | భగవత్సేవలఁ బొందరాదె బహుసౌభాగ్యంబులం బ్రేయసీ
అనిన గృహస్థునకు గృహిణి యిట్లనియె || క|| నారాయణుఁ బరమేశ్వరు | నేరీతిఁ దలంతు మంత్ర మెయ్యది విహితా | చారంబులే
ప్రకారము | లారాధనకాల మెద్దియానతియీవే || వ|| అనినఁ గశ్యప ప్రజాపతి సతికిఁ బయోభక్షణంబను వ్రతంబుపదేశించి
తత్కాలంబునుఁ దన్మంత్రంబునుఁ దద్విధానంబునుఁ దదుపవాస దాన భోజన ప్రకారంబులెఱింగించిన నదితియును ఫాల్గున
మాసంబున శుక్లపక్షంబునఁ బ్రథమదివసంబునం దొరకొని పండ్రెండు దినంబులు హరిసమర్పణంబుగా వ్రతంబు సేసి వ్ర
తాంతంబున నియతయై యున్న యెడఁ జతుర్బాహుండును బీతవాసుండును శంఖచక్రగదాధరుండును నై నేత్రంబులకు
గోచరుండైన నారాయణదేవుండు ప్రత్యక్షుండైన నంగనుం గొని || క|| కన్నులు సంతోషాస్రులు | చన్నుల పైఁ బరవఁ బులక
జాలము లెసఁగన్ | సన్నుతులు సుసన్నుతులు | న్నున్నశరుచిఁ జేసెను బలయుక్తాంజలియై || క|| చూపుల శ్రీపతి రూపము | నా
పోవకఁ ద్రావి త్రావి హర్షోద్ధతయై | వాపుచ్చి సుందర మధురాలాపంబులఁ బొగడెను దితి లక్ష్మీనాథున్ || సీ|| యజ్ఞేశ విశ్వంభ
రాచ్యుత శ్రవణమంగళ నామధేయ లోకస్వరూప | యాపన్నభక్తజనార్తివిఖండనాదీన లోకాధారతీర్థపాద | విశ్వోద్భవ
స్థితివిలయకారణభూత సంతతానంద శశ్వద్విలాస | యాయువు దేహంబు ననుపమలక్ష్మియు వసుధయు దివము త్రివర్గముల
ను | వైదిక జ్ఞానయుక్తియు వైరిజయము | నిన్నుఁ గొలువని నరులకు నెఱయఁగలరె | వినుత మందారగుణహార వేదసార | ప్రణు
తవత్సల పద్మాక్ష పరమపురుష || గీ|| అసుర వరులు సురలనదలించి బెదరించి | నాకమేలుచున్న నాటనుండి | కన్నకడుపుగానకం
టకు రాదు | కడుపు సొక్కమాన్పి కావవయ్య || వ|| అనిన విని దరహసితవదనుండగు నాశ్రితకామధేను వైన యప్పరమే
శ్వరుండిట్లనియె || శా|| నీకోడండ్రును నీకుమారవరులున్ నాథుండున్నీవును | శ్లోకింపన్ సతులున్ బతుల్ మిగుల సంతోషిం
పరాత్రించరుల్ | శోకింపన్ భవదీయగర్భమునఁ దేజోమూర్తి జన్మించెదన్ | న్నాకున్ స్నేహకవృత్తి నీసుతుఁడనై వర్తించి నర్తిం
పగాన్ || మ|| బలిమిన్ దైత్యులఁ జంపరాదు వినయోపాయంబులం గానిసం | చలనం బొందకు నేను నీ నియతికిన్ సత్కృత్తికిన్
మెచ్చితిన్ | బలివిద్వేషుఁడు నాసిలింపగణముం బౌలోమియు న్నెచ్చెలై | త్యలరాజ్యంబు హరింతు నింద్రునికి నిత్తున్ దుః
ఖమింకేటికిన్ || క|| నీరమణుని సేవింపుము | నారూపము మానసించి వినళినీ గర్భా | గారంబు వచ్చి చొచ్చెద | గారవమునఁ బెంప
వమ్మ కరుణవ్వన్నన్ || క|| పలింతు దివము సురలను | బాలింతు మహేంద్రు నువిభాగ్య శ్రీలన్ | కూలింతుఁ దానవుల నీ | ర్మూ
లింతు రిపుప్రియాంగముల భూషణముల్ || వ|| అని యిట్లు భక్తజనపరతంత్రుండగు పురాణపురుషుండానతిచ్చి తిరోహితుం
డయ్యె నయ్యదితియుఁ గృతకృత్యయై సంతోషంబునఁ దనమనోవల్లభుండగు కశ్యపునాశ్రయించి సేవింపుచుండెనంతనొ
క్క దినంబున || గీ|| ఘనసమాధినుండి కశ్యపుఁడచ్యుతు | నంశ మాత్మ నెలయ నదితియందు | దనదు వీర్యమధికతరము సేర్చె
నుగాలి | శిఖిని దారువందుఁ జేర్చినట్లు || వ|| ఇట్లు కశ్యపచిరతర తపస్సంభృతవీర్య ప్రతిష్ఠితగర్భయై సురలతల్లి యుల్లంబున ను
ల్లసిల్లుచుండెనంత || క|| చలచల నైపెపపినై | కలంబై కనుపట్టి కళ నాళయుతోఁ | జలయేర్పడి గర్భంబై | నెలమసలం
జీరజీక్కి నెలతసనధిపా || క|| నెలతకుఁ జూలై నెలరె | న్నెలలై మూడును నాల్గు నెలలై వరుసన్ | న్నెలలంతకంత కెక్కంగ
నెలలును డగ్గఱియె నసురనిర్మూలతకున్ || క|| మహితతర మేఘమాలా | పిహితాయుత చండభానుబింబ ప్రభతో | విహితాం
గంబులు కశ్యపు | గృహిణీగర్భమున శిశువు క్రీడించె నృపా || క|| తనకడుపున నొక వెలుఁగున | వనరుహగర్భాండభాండ వసతిచ
యంబుల్ | గొనకొని జగములు నిండుకొని | దనుఁ గతిగ కుమణఁగి మునిగి తవరెను బెగడై || వ|| అంతన క్కాంతాతిలకంబు క్రమ
క్రమంబున || మ|| నిలిపెన్ రెప్పలబృందిమన్ విశదముల్ నేత్రంబులుం జూచుకం | బులనాకాలిమ మేఖలం ద్రఢిమనర్
మోముఁ సుధాపాండిమన్ | బలిమిం జన్నుల శ్రోణిపాళిఁ గరిమన్ మధ్యంబునం బృంహిమన్ | లలితాత్మన్ లఘిమన్ మహా
మహిమ మేనన్ గర్భమర్భాగమై || క|| పెట్టుమురునుచుట భూతిని | బొట్టిడుమురు మేనఁ బట్టుపుట్టము దోయున్ | వెట్టుమరు వే
ళ్ళుట స్మఘుఁ | కట్టుము సుముగతపడతి గర్భంబునకున్ || ఇవ్విధంబున || గీ|| విశ్వగర్భుఁ గుఁ దనగర్భవివరమందుఁ | బాటవ ప్రాట
కుఁబూర్ణుడై సాంకరింప | శ్రీకఁ జాలాలితనమున వేల్పు పెద్ద | పొలతి కంతఁ జనీల్లామ ప్రొద్దులయ్యె || వ|| తదనంతరంబున
సురానుండరుసదెంచి యదితిగర్భపరిభ్రమ విభ్రముండగు నప్పరమేశ్వరునుద్దేశించి యిట్లని స్తుతియించె || సీ|| త్రిభువ

నమోయరూపదేవ త్రివిక్రమ పృథులాత్మ శిపివిష్ట పృశ్నిగర్భ! ప్రీత త్రిణాక త్రిపృష్ఠ జన్మంబుల కాద్యంతమధ్యంబులరయనీ
వు! జంగమస్థావరజనకాది హేతువునీవ కాలంబవై యఖిలమాత్మ! లోపలధరియింతు లోనిజంతుల నెల్ల స్రోతంబులోఁ గొనిపోవు
ధరతన! బ్రహ్మలకు నెల్ల సంభవభవనమీవ! దివ్యులకుఁ బాసదుర్గదశ దిక్కులేక! శోక వార్ధిమునింగిన సురలకెల్లఁ! దెలియనా
ధారమగుచున్న తెప్పవీవ॥)క॥ పిచ్చియుమదితిగర్భము! చొచ్చిర వెలువడుమహాత్మ చిరకాలంబుల్! విచ్చలవిడి లేకమరులు

వామనమూర్త్యావిర్భావ ఘట్టము

ముచ్చటపడియున్న వారముదమందింపన్॥)అనియిట్లు కమలసంభవుండు వినుతి సేయనయ్యవసరంబున॥)మ॥ రవిమధ్యా
హ్నమునం జాతింపఁ గ్రహతారాబద్ధచంద్రస్థితిన్! శ్రవణద్వాదశి నాడు శ్రోణనభిజిత్సంజ్ఞాతలగ్నంబునన్! భువనాధీశుం
డువుపై వామనగతిం బుణ్యవ్రతోపేతకున్! దివిజాధీశ్వరుమాతకుం బరమసంతోషాత్మ వ్యక్తి ఖ్యాతకున్॥)వ॥ మరియు నద్దేవుం
డు శంఖచక్రగదాకమలకలితచతుర్భుజుండును బిశంగవర్ణ వస్త్రుండును మకరకుండలమండితగండభాగుండును శ్రీవత్స
వక్షుండును నలినచక్షుండును నిరంతర శ్రీవిగా[illegible]దోలంబక దంబకిలిత వనమాలికాపరిష్కృతుండును గనక కంకణ
కాంచీవలయాంగదనూపురాలంకృతుండును గమనీయకంఠశాస్తుభాభరణుండును నిఖిలజనమనోహరుండునై యవత
రించిన సమయంబున॥)శా॥ చింతంబాసిరి యక్షతార్క్ష్యసుమనస్సిద్ధోరగాధీశ్వరుల్! సంతోషించిరి సాధ్యచారణమునీశబ్ర
హ్మవిద్యాధరుల్! గాంతింజెందిరి భానుచంద్రములు వంగద్గీత వాద్యంబులన్! గంతుల్ వైచిరి మింటఁ గింపురుషులున్ గంధ
ర్వులుం గిన్నరుల్॥)క॥ దిక్కులకావిరి వాసె! న్నెక్కువతక్కువలు లేక నేఁడు పయోధుల్! నిక్కమునయి నిలిచె ధరణియుఁ! జు
క్కలతో వయును విప్రసురసేవ్యంబై॥)క॥ ముంపుగొనికి గులవానల! జొంపంబులు గురియసురలు సునానో ఘనముల్!
తుంపర లెగయఁబరాగపు! రొంపులభూభాగమున నిరూపితమయ్యెన్॥)తదనంతరంబ)గీ॥ ఈన హోను భావు డెన్నఁ డీయా
కాల! ముదరమందు నిలిచియుండెననుచు! నదితి వెలుగువడియె నానందభయశబ్ద! ములను గశ్యపుండు మొగిననుఁ జొచ్చె॥)వ॥ అం
తనవ్విభుండు సాయుధసాలంకారంబగు తన దివ్యరూపంబును జగింత రూపాంతరంబుగ గైకొంచి కపటవటుని చందంబున ను
పనయనవయస్కుండై బాలకుండు తల్లిముందట సముచితాలాపంబులాడుచుఁ గ్రీడించుసమయంబున నదితియుం దనయవిలో
కనపరిణితపారవశ్యంబున॥)గీ॥ నన్నుఁగన్న తండ్రి నాపాలిదైవమా! నాతపఃఫలంబ నాకుమార! నాదు చిన్నివడుగ నాకుల
దీప! రాగదయ్య భాగ్యరాశి యగుచు॥)క॥ అన్నా రమ్మని దగ్గరి! చన్నుల పాలేఱు వారసంశ్లేషిణియై! చిన్నారి మొగము ని
వురుచు! గన్నారం జూచెఁ గన్నకడుపై యుండన్॥)క॥ పురుడీబోటికి నిందిర! పురుడంబిక గాక యొరులు పురుడే యనుచున్!
బురుటాలికి పదిదినములు! పురుడు ప్రవర్తించిరెలమిఁ బుణ్యపు గరితల్॥)వ॥ అంతనబ్బాలున కుపనయనంబున మహర్షులుగ
శ్యపప్రజాపతిం బురస్కరించుకొని సముచితోపనయనకర్మకలాపంబులు సేయించిరి సవిత సావిత్రి నుపదేశించె బృహస్పతి
యజ్ఞోపవీతంబును గశ్యపుండు ముంజియుఁ గౌపీనంబు ధరిత్రియు ధరణిగృహాజినంబును దండంబు సోముండును గగనాధిష్ఠానదేవ
తఛత్రంబును కమండలంబు బ్రహ్మయును సరస్వతి యక్షమాలికయును సప్తర్షులు కుశపవిత్రంబులు నిచ్చిమరియును॥)క॥ భిక్షా
పాత్రికనిచ్చెను! యక్షేశుండు వామనునకు నక్షయ మనుచున్! సాక్షాత్కరించి పెట్టెను! భిక్షునకు భవాని పూర్ణభిక్ష న
రేంద్రా॥)క॥ శుద్ధబ్రహ్మర్షిసమా! రాధ్యుండై విహితమంత్ర రాజి జపువుచు! సిద్ధంబగు ననలంబున! వృద్ధాచారమున వ

బలిచక్రవర్తి కడకు వామనమూర్తి యేతెంచుట.

టుఁడు వేల్చెం గడిమిన్॥)వ॥ ఇట్లు కృతకృత్యుండై మాయామాణవకుండు దేశాంతరసమాగతులగు బ్రాహ్మణులఁ గొందఱ
నవలోకించి యిట్లనియె॥)క॥ వత్తురె విప్రులు వేడను! న్నిత్తురె దాతలును వేడ్క నిష్టార్థంబుల్! దెత్తురె మీరును సంపద! లిత్తె
ఱఁగున దానవీరుఁడెవ్వఁడో చెప్పుఁడా॥)వ॥ అనిన నఖిలదేశీయులగు భూసురులిట్లనిరి॥)మ॥ కలరున్ దాతృవరుల్ వెసన్ ధన
ములుం గామ్యార్థముల్ గొంచు వి! ప్రులు నేతెంతురు గాని యీవిని బలింబోలన్ వదాన్యుండు లేఁడు లఘుండై యొనగించు నే
ధ్వరశతంబా భార్గవానుజ్ఞతో! బలి వేడన్ బడయంగ వచ్చు బహుసంపల్లాభముల్ వామనా॥)వ॥ అని తెలియఁ జెప్పిన బ్రా
హ్మణవచనంబులాలకించి లోకంబులకుం ద్రిలోకపుట్టింపఁ బయనంబయి లాభవచనంబులుగై కొని సత్కల్లితం ద్రములవిడ్డా నిమ్ముల
ముహూర్తంబున నంగదలి॥)క॥ త్రక్షీణదివిజవల్లభ! రక్షాపరతంత్రుఁడగుచు రాజీవాక్షుం! డక్షీణమున బలియింటికి! భిక్షాగ
మనంబు సేసె భేదజికములోన్॥)క॥ హరిహరిసిరియురమునఁగల! హరిహరి సాయుకొలకుదనుజునడుగం జనియెన్! బర

హితరతనాలియుతులగు।దొరలకునడుగుటయునెడలితొడవులుపుడమిన్॥)క॥సర్వప్రపంచగురుభర। నిర్వాహకుఁడగు
టఁజేసనెఱిజనుదేరన్। ఖర్వుని వ్రేఁగుసహింపక।నుర్విస్థలిఁగ్రుంగి మ్రొగ్గెనురగేంద్రుఁడొరన్॥)ఇట్లుచనిచని॥) క॥ శర్మద
యమదండక్షత।వర్మదనటికతినముక్తివనితాచేతో।మర్మదనంబునివారిత।దుర్మదనర్మదఁదరించె ద్రోవఁ వటుఁడున్॥)తా
టితత్ప్రవాహంబునకుత్తరతటంబునందు॥) శా॥ చండస్ఫూర్తివటుండుగాంచెబహుధాజల్పన్నిశాటంబునన్। ఢంఢా
కాంతమునీభ్యభీభ్యదమృతాంధస్సిద్ధకూటంబువే। దండాశ్వధ్వజినీకవాటమును మహోద్యద్ధూమసంఛన్నమా। స్ఫా
దస్యందనఘోటమున్ బలిమఖాంతర్వేదికావాటమున్॥)వ॥కనిదానవేంద్రునిహయమేధవాటికదాటిదరియంజొచ్చున
య్యవసరంబున॥)శా॥ శంభుండోహరియోపయోజభవుఁడోచండాంశుఁడోవహ్నియో। దంభాకారతవచ్చెఁగాకధర
ణీధాత్రీసురుఁడెవ్వఁడీ।శుంభద్యోతనుఁడీమనోజ్ఞతనుఁడంచున్ విస్మయభ్రాంతులై। సంభాషించిరి బ్రహ్మచారిఁగని
తత్సభ్యుల్ రహస్యంబునన్॥)క॥గుజగుజలువోవువారును।గజిబిజిఁబడువారుచాలఁగలకలపడుచున్।గజిబిజియైరిసభా
స్థలిఁ।బ్రజలెల్లనుబొట్టివడుగుఁజూపనిరాకన్॥ఆసమయంబునబలిసభామంటపంబుదరియంజొచ్చి॥)సీ॥చవులుగాఁజెవుల
కుసామగానంబులుసదివెడుమాణవకులచవువినుచు।మంత్రతంత్రార్థసంబంధభావంబులు గొనియాడుయాజులఁగూ
డికొనుచు।హోమగుండంబులందున్న త్రేతాగ్నులవెలిఁగించుయాజకవితతిఁగనుచు। దక్షులై బహువిధాధ్వరవిధా
నంబులుసెప్పెడుసభ్యులఁజేరఁజనుచుఁ। బెట్టుగోరెడు వేడుకపట్టుపడఁగ।నదితిపుట్టువులచ్చికినాటపట్టు।కోరిచరియించెనస
భలోనఁగొంతతడవు।పుట్టులెన్నడు నెఱుఁగనిపొట్టివడుగు॥)మఱియును॥క॥వెఱచుచువంగుచు వ్రాలుచు।నఱిమఱిగుబురు
లకుఁజనుచుహరిహరియనుచున్।మఱుగుచునులుకుచుదిఱదిఱ।గుఱుమట్టపుపొట్టివడుగుగొంతనటించెన్॥) క॥ కొందఱి
తోఁజర్చించును।గొందఱితోఁజటలుసెప్పుఁగోష్ఠిం జేయుం।గొందఱితోఁదర్కించును।గొందఱితోముచ్చటాడుఁగొందఱన
వ్వున్॥)వ॥మఱియునానేకవిధంబులనందఱికినన్నిరూపులై వినోదించుచు॥)క॥ వెడ వెడ నడకలు నడుచుచు। నెడనెడ నడుగిడక
నడరియిలదిగఁబడఁగన్। బుడిబుడి నెడుపులు నొడువుచుఁ। జడిముడిఁదడఁబడఁగ వడుగు సేరెన్ రాజున్॥)ఇట్లుడగ్గరిమాయా
భిక్షుకుండురక్షోవల్లభుం జూచియిట్లనియె॥)మ॥ఇతఁడేదానవచక్రవర్తి సురలోకేంద్రాగ్నికాలాదిది।క్పతిగర్వాపనయ
ప్రవర్తిగతలోభస్ఫూర్తి నానామఖ।వ్రతదానప్రవణానువర్తిసుమనోవామామనోభేదనో।ద్ధతచంద్రాతపకీర్తిసత్య
కరుణాధర్మోల్లసన్మూర్తిదాన్॥)ఇట్లుకుశపవిత్రాక్షతసంయుతంబగుదక్షిణహస్తంబుసాచియిట్లనియె॥)ఉ॥స్వస్తిజగత్త్ర
యీభువనశాసనకర్తకుహాసమాత్రవి।ధ్వస్తనిలింపభర్తకునుదారవదాన్యవిహర్తకున్ మునీం।ద్రస్తుతమంగళాధ్వరవి
తానవిహర్తకునిర్జరీగళ।న్యస్తసువర్ణసూత్రపరిహర్తకుదానవలోకభర్తకున్॥)వ॥అనిదీవించికరచరణాద్యవయవంబులు
ధరియించినవేదరాశియునుంబోలెముందటనకుటిలుండునుజటిలుండునుసదండఛత్రుండునుకక్షాలంబితభిక్షాపాత్రుండు
నుకరకలితజలకమండలుండునుమనోహరవదనచంద్రమండలుండునుమాయావాదనవటుండునునగువటునింగనిదినకర
కిరణపిహితంబులైనగ్రహంబులచందంబునఁదిరోహితులయిభృగువులుగూర్చున్నయెడలేచి సేమంబడిగితియ్యనిమాటల
నాదరించిరిబలియునునమస్కరించితగినగద్దియనునిచిపాదంబులుదుడిచితనప్రాణవల్లభపసిండికలశంబున నుదకంబులు
వోయవడుగుకొమరునిచరణంబులుగడిగితడియొత్తితత్సమయంబున॥)గీ॥ వటునిపాదశౌచవారిశిరంబునఁ। బరమభద్ర
మనుచుబలివహించె। నేజలముగిరీశుఁడిందుఁజూటుఁడు దేవ।దేవుఁడుద్వహించెధృతిశిరమున॥) మఱియునయ్యజమానుండ
భ్యాగతునకిట్లనియె॥)మ॥ వడుగాయెవ్వరివాఁడవెవ్వఁడవుసంవాసస్థలంబెయ్యది। య్యెడకున్నీవరుదెంచుటల్ సఫలమ
య్యెన్ వంశముల్ జన్మముల్।గదుధన్యాత్ముఁడనైతినీమఖములున్ధన్యంబులయ్యెన్నాకోరికెల్।గడతేరెన్సుహుతంబులయ్యె
శిఖులుంగల్యాణమెక్కాలమున్॥)మ॥వరచేలంబులొమాడలోఫలములోవన్యంబులోగోవులో।హయములోరత్నములోరథం
బులొవిశిష్టాన్నంబులోకన్యలో।కరులోకాంచనమానికేతనములోగ్రామంబులోభూములో। ధరణీఖండమొకాకయేమి
డిగెదోధాత్రీసురేంద్రోత్తమా॥)వ॥అనిధర్మయుక్తంబుగాఁబలికినవైరోచనివచనంబులువిని సంతోషించియీశ్వరుండి
ట్లనియె॥)సీ॥ఇదినాకునెలవనియేమనిపలుకుదు।నొకచోటనకనిండియుండనేర్తు। నెవ్వనివాఁడనంచేమనిపలుకుదు।నాయం
తవాఁడనైనడవనేర్తు।నీనడవడియని నెట్లువక్కాణింతుఁబూనిముప్పోకలఁబోవనేర్తు।నదినేర్తునిదినేర్తుననియేలఁజెప్పంగ
నేరుపులన్నియునేవనేర్తు।నొరులుగారునాకునొరులకునేనాడు। నొంటివాఁడఁజుట్టమొకఁడులేఁడు। సిరియుఁదొల్లిగలదు

చెప్పెదనా వెంట। సుజనులందఁ దలఁచుచుఁ జొచ్చియుండు॥) అదియట్లుండనిమ్ము॥) సీ॥ జననాథ నీమాట సత్యంబు సత్కీర్తివం
బుగులార్హంబు ధర్మయుతము। కరుణానువర్తులు ఘనసత్త్వమూర్తులు గాని మీకులమందు గలుగ రొరులు। రణభీరువులు వితర
ణభీరువులు లేరు ప్రత్యర్థు లర్థులు ప్రహ్లాదుని। దానశౌండులగుచుఁ దనరు మహారథికులై మీ తాతలందఱు మేటిమగలు। మీకు
లంబునందు మెఱయఁ బ్రహ్లాదుండు। మింటిచందురు మాడ్కి మేలిరుచులఁ। బ్రథితకీర్తిఁ బొడ భవదీయవంశంబు। నీరరాశిభం
గి నెగడుచుండు॥) వ॥ తొల్లి మీమూఁడవ తాత హిరణ్యాక్షుండు విశ్వవిజయంబు సేసి గదాయుధుండై భూతలంబునఁ బ్రతివీరు
లం గానక సంచరింప విష్ణుండు వరాహరూపంబున నతని సమయించెఁ దద్భ్రాతయగు హిరణ్యకశిపుండు విని హరిపరాక్రమం
బునకు నాశ్చర్యంబు నొంది తనజయంబును బలంబును బరిహసించి గద్దననుద్దవిడి నద్దనుజముఖ్యుండు మందిరంబునకుం జనియె న
ప్పుడు॥) క॥ శూలాయుధహస్తుండై। కాలాకృతి వచ్చు దనుజుఁ గని విష్ణుం డుర్వీ। గాలజ్ఞత మాయాగుణ। శీలత నిట్లని తలంచెఁ జిత్త
ములోనన్॥) మ॥ ఎదురై పోరఁ జయింపరా దితని గాఁకెం దేనియుం బోవ భీ। ప్రదుఁడై ప్రాణులఁ దోలు మృత్యువు క్రియం బైవ
చ్చునం చుం గ్రియా। విముఁడ వాతుఁడు సూక్ష్మరూపమున నావేశించి నిశ్వాసరంధ్రదిశ న్దైత్యహృదంతరాళమునఁ బ్ర
త్యక్షక్రియాభీరుఁడై॥) వ॥ అంతన దైత్యవల్లభుండు వైష్ణవాలయంబు సొచ్చి వెదకి హరిం గానక మిన్నుమన్నున న్వేషించి త్రి
దివంబున నరసె దిశలం బరికించి భూవివరంబులు వీక్షించి సముద్రంబులు వెదకి పురంబులు శోధించి వనంబులు విమర్శించి పాతా
ళంబు పరీక్షించి జగంబున నదృష్టశత్రుండై మార్గణంబు సాలించి తనలోన నిట్లనియె॥) క॥ పగవాఁడు మడియనోపును। దెగఁ జేసి
యు నెమలుపడఁడె తెగువ నరులకుం। దెగినయెడ పగఱ మీకను। పగఁ గొనఁ దగదనుచు మానెఁ బ్రాభవశక్తిన్॥ అతం డమ్మీ ప్రపి
తామహుం డతని గుణంబు లనేకంబులు గలవది యట్లుండనిమ్ము॥) క॥ అసురభూసురగతిఁ బురు। హూతాదులు దన్ను వేడ నొగిఁ
గొమ్మనుచున్। మీ తండ్రి యిచ్చె నాయువు। నేతన్నా శత్రుఁడవెని వృతి లోకమునన్॥) క॥ పనిఁ తివి మూఁడు జగములు। దోలితివి యింద్రాది
సురలఁ దొల్లిటి వారిం। బోలితివి దానగుణముల। సోలి పిశాచ రాక్షసుల రక్షింపన్॥) అదియునుంగాక॥) క॥ రాజ్యంబు గని
నేనియుఁ। బూజ్యులకును యాచకులకు భూమిసురులకున్। భాజ్యముగ బ్రతుకఁ డేనియు। త్యాజ్యంబులు వాని జన్మధనగే
హంబుల్॥) క॥ మున్నెన్నఁడు నెవ్వరు। నెన్నఁడుచో నిన్నుఁ ద్రిభువనేశుఁడ వనుచున్। న్నిన్నిదినంబుల నుండియు। నెన్న
డు నిను బెట్టుమనుచు నీంద్రము సేయన్॥) గీ॥ ఒంటివాఁడ నాకు నొకటి రెండడుగుల। మేర యిమ్ము సొమ్ము మేర యొల్లఁ। గో
ర్కె దీర బ్రహ్మకూకటి ముట్టెడ। దానకుతుక సాంద్ర దానవేంద్ర॥) అనినఁ బరమయాచకునకు దాత యిట్లనియె॥) గీ॥ ఉన్న
మాటలెల్ల నొప్పును విప్రుఁడ। సత్యగతులు వృద్ధసమ్మతంబు। లడుగఁ దలఁచి కొంచె మడిగితి వ్యౌ చెల్ల। దాత పెంపు సొంపుఁ దలఁ
పవలదె॥) మ॥ వసుధాఖండము వేఁడితో జగములన్ వాంఛించితో వాజులన్। వెసనూహించితొ కోరితో యువతులన్ వీక్షించి
కాంక్షించితో। పసిబాలుండవు నేరవీవడుగ నీ భాగ్యంబు లీ పాటి గా। కసురేంద్రుం డుపదత్రయంబడుగ నీ యల్పంబు నీ నేర్చు
నే॥) అనిన మొగంబున నగవు మొలకలొత్త గృహమేధికి మేధావి యిట్లనియె॥) మ॥ గొడుగో జన్నిదమో కమండలమొ
నాకున్ముంజియో దండమో। వడుగే నెక్కడ భూము లెక్కడ కరుల్ వాహాకు లశ్వంబులె। కడుసంతోషితకర్మ మెక్కడ
మదాకాంతాసమేతంబై నమూఁడడుగుల్ మేరయ త్రోవ కిచ్చుట యొబ్రహ్మాండంబు నా పాలికిన్॥) అదియునుంగాక॥) క॥
వ్యాప్తిం బొందక వగవకఁ। బ్రాప్తంబగు లేశమైన నఁబడి వేలనుచుం। దృప్తిం జెందని మనుజుఁడు। సప్తద్వీపములనైన జక్కం
బడనే॥) శా॥ ఆశాపాశము దాఁ గడున్నిడుపు లేదంతంబు రాజేంద్ర వా। రాశిప్రావృత మేదినీవలయ సామ్రాజ్యంబు చేకూ
డియుం। గాసిం బొందిరి గాక వైన్య గయ భూకాంతాదులున్నర్థకా। మాశన్ బాయఁగ నేర్చిరే మును నిజాశాంతంబులం జూ
చిరే॥) సీ॥ సంతుష్టుఁ డీమూఁడు జగముల పూజ్యుండు సంతోషి కెప్పుడుఁ జరుగు సుఖము। సంతుష్టి గాకున్న సంసారహేతువు సం
తసంబున ముక్తిసతియు దొరకుఁ। బూటపూటకు జగంబున యదృచ్ఛాలాభతుష్టిని దేజంబు తోన పెరుగు। పరితోషహీనతఁ
బ్రభ చెడిపోవును జలధారననలంబు సమయునట్లు। నీవు రాజవనుచు నిఖిలంబు నడుగుట। దగవు గాము నాకుఁ దగినకొలఁది।
యేను వేఁడికొనిన యూపదత్రయమును। చాలదనక యిమ్ము చాలు చాలు॥) వ॥ ఇట్లు పలుకుచున్న బ్రహ్మచారునకు నుర్వీశ్వరుం డుర్వీదా
నంబు సేయందలంచి కరకలితసలిలకమండలుండైన వితరణగుణము ఖరుసింగని నిజవిచారయుక్తదనుజరాజ్యాచార్యుండగు శుక్రుం
డిట్లనియె॥) సీ॥ దనుజేంద్ర యీతఁడు ధరణీసురుఁడు గాఁడు దేవకార్యంబు సాధించుకొఱకు। హరి విష్ణుఁ డవ్యయుం డదితిగర్భంబు
నఁ గశ్యపసూనుఁడై గలిగె నకట। యెఱుఁగవీ విరికోర్కె యొప్పదనంటివి దైత్యసంతతికుపద్రవము వచ్చు। నీ లక్ష్మి తేజంబు నెలవునై

శ్వర్యంబువం దించియిచ్చును వాసవునికి। మునసిజగము లెల్లమూడుపాదంబుల। నఖిల కాయుఁడగుచు నాక్రమించు। సర్వధనము విష్ణుసంతర్పణము సేసి। బడుగుపగిది యెట్లు బ్రతికెదీవు॥ క॥ ఒక్క పదంబున భూమియు। నొక్కటఁ ద్రిదివంబుఁ దొక్కి యున్నతమూర్తిన్। దిక్కులు గగనము దానై। వెక్కసమై యున్న నెట్లు వెడలెదు చెపుమా॥ సీ॥ ఇచ్చెద నని పలికి యీకున్న నరకంబు దో వనీవును సమర్థుడవె దేవ। యేదానమున నాశమే తెంచు నదియు దానంబు గాదండ్రు తత్త్వవిదులు। దానంబు యజ్ఞంబు దపము కర్మంబులు దావిత్తవంతుఁడై దలఁపవలయు। దనయింటగల సర్వధనమెల్లనై దు భాగములు గా విభజించి కామమునకు। నర్థములకు ధర్మయశములకాశ్రిత। బృందములకు సమత బెట్టునట్టి। పురుషుఁడిందు నందుఁ బూర్ణుఁడై మోదించుఁ। దన్ను మాని దాత దగవు గాదు॥ వ॥ అదియునుం గాక నర్థంబునం ను బహుభంగి బహ్వృచగీతార్థంబు గలదొక్కటి సావధానుండవై యాకర్ణింపుము॥ సీ॥ అంగీకరించిన నఖిలంబు పోవుఁ గానన్నృతంబు గాదు లేదనిన నధిప। యాత్మవృక్షమునకు మూలమనృతంబు నిశ్చయ మాత్మ మూలముగల్ల నాత్మ చెడదు। పుష్పఫలంబాత్మభూజంబునకు సత్యమామ్రాను బ్రతుక మిన దియు చెడును। ఫలపుష్పములు లేక పసచెడి వృక్షంబు మూలంబుతో వృద్ధిఁ బొందదు గాదె। చేటు గొంతసయు నెఱిఁగియు జెందకుండ। నిచ్చు పురుషుండు చెడకుండు నిద్ధచరిత। కాక నంచిత సత్యసంగతి నటంచు। నిజగనంబ్కికిచ్చిన నీకు లేము॥ గీ॥ సర్వమయిన చోట సర్వధనంబులు। నడుగ లేద టంచు ననృత మాడు। చెనటి పంద నేమి చెప్ప బ్రాణముతోడి। శవము వాఁడు వాని జన్మ మేల॥ మరియు నొక్క విశేషంబు గలదు వివరించెద॥ గీ॥ వారిజాక్షులందు వైవాహికములందుఁ। బ్రాణవిత్తమాన భంగమందుఁ। జకిత గోకులాగ్రజన్మరక్షణమందు। బొంకవచ్చు నఘము పొందఁ డధిప॥ మ॥ కులముం రాజ్యము దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం। డలిం బోషు త్రివిక్రమస్ఫురణ వాఁడై నిండు బ్రహ్మాండముం। గల దేహా నొకంబు నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్। వలదీ దానము గీనముం బనుపు మీ వర్ణిన్ వదాన్యోత్తమా॥ వ॥ అని యిట్లు హితంబు పలుకుచున్న కులాచార్యు నవలోకించి క్షణమాత్ర నిమీలితలోచనుండై యశస్వి యిట్లనియె॥ సీ॥ నిజమానతిచ్చితి నీవు మహాత్మక మహిని గృహస్థధర్మంబు నిదియు। నర్థంబుఁ గామంబు యశమును వృత్తియు నెయ్యది ప్రార్థింప నిత్తు నని యర్థలోభంబున నర్థిఁ బొమ్మను టెట్లు పలికి లేదనుకంటె పాప మెద్ది। యెట్టి మహాత్ముని నే భరించెదఁ గాని సత్యహీనుని మోవఁ జాల ననుచుఁ। బలుకదే తొల్లి భూదేవి బ్రహ్మతోడ। సమరమందు దిరుగఁబడక చచ్చుకంటెఁ। బలికి బొంకక నిజమునఁ బట్టుకంటె। మానధనులకు భద్రంబు మఱియుఁ గలదె॥ క॥ ధాత్రి నిహలికునకును సు। క్షేత్రము బీజము నెప్పఁ జేకుఱు భంగిన్। గాత్రంబు గల రాజునకును। బాత్రము సమకూడుటెట్టి భాగ్యము గలదే॥ శా॥ కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే। వారేరీ సిరి మూటఁగట్టుకొని పోవం జాలిరే భూమిపైఁ। బేరైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై। యీరే కోర్కులు వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా॥ క॥ ఉడుగని క్రతువుల వ్రతములఁ। బొడగనఁ జన కట్టి పొడవు పొడవునఁ గుఱుచై। యడిగెడి నటననుబోటికి। నిడరాదె మహానుభావ యిష్టార్థంబుల్॥ శా॥ ఆదిన్ శ్రీసతి కొప్పుపైఁ దనువుపైఁ నంసోత్తరీయంబుపైఁ। బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ బాలిండ్లపై నూత్నమ। ర్యాదం జెందు కరంబు గ్రిందగుట మీఁదై నా కరం బుంట మేల్। గాదే రాజ్యము గీజ్యముం సతతమే కాయంబు నాపాయమే॥ మ॥ నిరయంబైన నిబద్ధమైన ధరణీనిర్మూలనంబైన దు। ర్మరణంబైనఁ గులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో। హరుఁడైనన్ హరియైన నీరజభవుండభ్యాగతుండైన నౌఁ। దిరుగన్ నేరదు నాదుజిహ్వ వినుమా ధీవర్య వేయేటికిన్॥ గీ॥ నుడివినంత వట్టు నొసలక యిచ్చుచో। నేల కట్టువడుఁ డేటి మాటఁ। గట్టనేని దానకరుణించి విడుచును। కీడు వపుండనిమ్ము విమలచరిత॥ క॥ మేరువు దలక్రిందైనను। బారావారంబు లింకఁ బాఱిన లోలో। ధారుణి రజమై పోయినఁ। దాఁ దధ్వరఖండనాయి వఁ దప్పక నిత్తున్॥ మత్తకోకిల॥ ఎన్నఁ డుంబరు వేడఁ బోడట యేకలంబటకన్నవా। రన్నదమ్ములునై న లేరట యన్ని విఘ్నలమూలగోష్ఠి। నన్నెఱింగిన ప్రోడ గుజ్జటు చేతులొగ్గి వసింపనీ। చిన్ని పాప నిరోసి పుచ్చగఁ జిత్తమొల్లదు సత్తమా॥ వ॥ అని యిట్లు సత్యపదవీ ప్రమాణతత్పరుండును వితరణకుతూహల సత్వగుణుండును విమలయశస్కుండును దృఢమనస్కుండును నియతసత్యసంధుండును నర్థిజన కమలబంధుండును నై న బలిం జూచి శుక్రుండు గోపించి మదీయశాసనం బతిక్రమించుటం జేసి శీఘ్ర కాలంబునం బదభ్రష్టుండవు గమ్మని శపియించిన బలియును గురుశాపతప్తుండయ్యును సూనృతమార్గంబునకు విముఖుండై యుండడయ్యె నప్పుడు॥ గీ॥ బ్రతుకవచ్చుఁగాక బహుబంధనములైన। వచ్చుఁగాక లేమి వచ్చుఁగాక। జీవధనములైన జెడుఁగాక పడుఁగాక। మాటఁ దిరుగ లేరు మానధనులు॥ అనునవసరంబున॥ గీ॥ దనుజలోకనాథుఁ డుదయవింధ్యావళి।

రాజవదనయు దమ్మరాళగమన। వటుని కాళ్లు గడుగ వరహేమఘటమున। జలము దెచ్చె భర్తసన్న వేళ॥ వ॥ అయ్యవసరంబునఁ గపటవటునకు నద్దానవేంద్రుం డిట్లనియె॥ క॥ రమ్మా మాణవకోత్తమ। లెమ్మా నీ వాంఛితంబు లేనిచ్చెద। దెమ్మా యడుగులు నిటు రా। నెమ్మా కడుగంగ తలయు నేటికి దడయన్॥ మ॥ బలిదైత్యేంద్రకరద్వయీకృతజలప్రక్షాళనవ్యాప్తికిన్। జలజాతాక్షుఁడు సాఁచె యోగిసుమనస్సంప్రార్థిత శ్రీదముం। గలితానమ్రరమాలలాటపదవీకస్తూరికాశ్యామమున్। నలినామోదమురత్ననూపురిత నానావేదముం బాదమున్॥ క॥ సురలోకసముద్ధరణము। నిరత శ్రీకరుణ మఖిలనిగమాంతాలం। కరణము భవసంహరణము। హరిచరణము నీటఁ గడిగె నసురోత్తముఁడున్॥ వ॥ ఇట్లు ధరణీసురదక్షిణచరణప్రక్షాళనంబు సేసి వామపాదంబు గడిగి తత్పావనజలంబు శిరంబునం జల్లుకొని వార్చి దేశకాలాదిపరిగణనంబు సేసి॥ శా॥ విప్రాయ ప్రకటాయ విశ్వభవతే విష్ణుస్వరూపాయ వేద ప్రామాణ్యవిధే త్రిపాదధరణిన్ దాస్యామి యంచుం గ్రియా। క్షిప్తుండై దనుజేశ్వరుం డువశగుం జేజాచి పూజించి బ్ర। హ్మప్రీతం బని ధారవోసె భువనం బాశ్చర్యముం బొందఁగన్॥ తత్కాలంబున॥ గీ॥ నీరధారఁ బడఁగనీక నడ్డంబుగాఁ। గలశరంధ్రమాపగాను దెలిసి। హరియుఁ గావ్యునేత్ర మటకుశాగ్రంబున। నడవ నొక్కనేత్రుఁ డయ్యె నతఁడు॥ అంత॥ ఉ॥ అమరారాతికరాత్తతోజ్ఝితపవిత్రాంభఃకణశ్రేణికిం। గమలాధీశ్వరుఁ డొడ్డెఁ జెందితదినాకస్వామిజన్యస్తముం। గమలాకర్షణసుప్రశస్తము రమాకాంతాకుచోపాస్తమున్। విమలశ్రీకుచశాతచూచుకతటీవిన్యస్తముం హస్తమున్॥ క॥ మునిజననియమాధారను। జనితామరపతిసునేత్రజలకణధారన్। దనుజేంద్రనీరధారను। వనజాక్షుఁడు గొనియె బలివివర్జితధారన్॥ గీ॥ కమలనాభు నెఱిఁగి కాలంబు దేశంబు। నెఱిఁగి శుక్రుమాట నెఱిఁగి నాశ। మెఱిఁగి పాత్రమనుచు నిచ్చె దానము బలి। మహిత వదాన్యుఁ డొకఁడు మఱియుఁ గలఁడె॥ క॥ క్షితిదాన మిచ్చునతఁడును। నతికాంక్షం బరిగ్రహించునతఁడును దురిత। చ్యుతులై శతవత్సరములు। శతమఖలోకమునఁ గ్రీడసలుపుదు రెలమిన్॥ వ॥ అట్లుగావున నే దానంబును భూదానంబునకు సదృశంబుగా నేరదు గావున వసుంధరాదానం బిచ్చి యుభయలోకంబులఁ గీర్తిసుకృతంబులు వడయుమని పలికి యమ్మాయావర్ణివటుం డిట్లనియె॥ క॥ ఇది యేమి వేఁడితని నీ। మది తనకధారఁబోయుమా సజ్జనుబెం। సామువంగఁగొరికెయర్థం। విడిచి యిచ్చుట యుజ్జగంబు నిచ్చుటమాకున్॥ వ॥ అని పలికిన పలుకులకు హర్షనిర్భరచేతస్కుండై వైరోచనుం డ॥ గీ॥ పుట్టనేర్చుకొని నెపుట్టక నేర్చెనో। చిట్టిబుద్ధు లెట్లు సాటివడుగు। పొట్టనున్న వెల్ల భూములు నడిగితి। వేమి ధరణిదాన మిచ్చెన పుడు॥ క॥ బలి చేసిన దానమునకు। వలినాక్షుఁడు నిఖిలభూతనాయకుఁ డగుటం। గలకలనై దశదిక్కులు। భళిభళి యనిమ్రోగెడె భూతపంచకమనఘా॥ గీ॥ గ్రహమునీంద్రసిద్ధగంధర్వకిన్నర। యక్షపక్షిదేవతాహిపతులు। పొగడి రతని పెంపుఁ బుష్పవ

వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట.

ర్షంబులు। గురిసె దేవతూర్యకోటి మొరసె॥ ఇట్లు ధారాపరిగ్రహంబు చేసి॥ శా॥ ఇంతింతై వటుఁ డింతయై మఱియుఁ దానింతై నభోవీథిపై। నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై। నంతై చంద్రునికంతయై ధ్రువునిపై నంతై మహర్వాటిపై। నంతై సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై॥ మ॥ రవిబింబం బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై శిరోరత్నమై। శ్రవణాలంకృతమై గళాభరణమై సౌవర్ణకేయూరమై। ఛవిమత్కంకణమై కటిస్థలినుదంచద్వస్త్రమై నూపుర। ప్రవరంబై పదపీఠమై వటుఁడు దా బ్రహ్మాండమున్నిండుచోన్॥ వ॥ ఇట్లు విష్ణుండు గుణత్రయాత్మకంబగు విశ్వరూపంబు ధరించిన నభంబును దివంబును భువనంబును దిశలును సముద్రంబులును జలదచలదఖిలభూతనివహంబులుం దానయై యేకీభవించి క్రమక్రమంబున భూలోకంబునకుం బొడవై భువర్లోకంబు నతిక్రమించి సువర్లోకంబునుం దలకడచి మహర్లోకంబు దాటి జనోలోకంబున కెక్కుడై తపంబునకును చ్చ్ఛ యుండై సత్యలోకంబుకంటె నౌన్నత్యంబు వహించి యెడ నిరుములు సందులు రంధ్రంబులు లేకుండ నిండి మహాదేహమహితుండై చరణతలంబున రసాతలంబును బాదంబుల మహియును జంఘల మహీధ్రంబులును జానువుల బతత్రిసముదయంబులును నూరువుల నింద్రసేన మరుద్గణంబులును స్కంధంబున సంధ్యయు వసనంబునఁ జంద్రుండును గుహ్యంబునఁ బ్రజాపతులును జఘనంబున దనుజులును నాభిని నభంబును నుదరంబున నుదధిసప్తకంబును నురంబునఁ దారకానికరంబును నురోజలంబుల ఋతుషట్కంబును నుదరంబున ధర్మంబును వక్షంబున నంగనల హస్తయగు లక్ష్మియుఁ గంఠంబున వేదములును భుజంబులం బురందరాది దేవతలును గర్ణంబుల దిశలును శిరంబున నాకంబును శిరోజంబుల మేఘంబులును నాసాపుటంబున వాయువులును నయనంబుల సూర్యుండును వదనంబున వహ్నియు

ప్రాణిసఖిలఛందస్సముదయంబును బృష్ఠంబున నధర్మంబును రసనంబున జలేశుండును భ్రూయుగళంబున విధినిషేధంబులును
రెప్పల నహోరాత్రంబులును లలాటంబునఁ గోపంబును నధరంబున లోభంబును స్పర్శంబునఁ గామంబును రేతంబున జ
లంబును గ్రమణంబున యజ్ఞంబును ఛాయవలన మృత్యువును నగవులవలన ననేక మాయావిశేషంబులును రోమంబుల నోషధు
లును నాడీప్రదేశంబుల నదులును నఖంబుల శిలలును బుద్ధిని నజుండును బ్రాణంబుల దేవర్షిగణంబులును గాత్రంబున జంగమ
స్థావరజంతుసంఘంబులునుం గలవాఁడై జలధరనినద శంఖ శార్ఙ్గ సుదర్శన గదాదండ ఖడ్గాక్షయబాణతూణీరవిభ్రాజి
తుండును మకరకుండల కిరీట కేయూర హార కటక కంకణ కౌస్తుభమణి మేఖలాంబర వనమాలికా విరాజితుండును సునంద నం
దజయవిజయ ప్రముఖపరిచరణవాహినీసందోహపరివృతుండును నసమాన తేజోవిలసితుండును నై బ్రహ్మాండంబు దన మేని
కప్పు తెఱంగున నుండ విజృంభించె. (మ.) ఒకపాదంబున భూమిఁ గప్పి యసురీ వేఱొంటన్ స్వర్గోధించి యొండొకటన్ మీఁది జగంబు లె
ల్లవడి నొండొంటన్ విలంఘించి పట్టక బ్రహ్మాండకటాహముం బగిలి వేంద్రంబై పరుల్ గానరా నొకఁడై వర్ధిల్లెఁ గలభ్యుఁ
డై హరివిభుం డొప్పారె విశ్వాకృతిన్. (గీ.) ఒకపదంబు క్రిందనుర్వి పద్మమునంటి కొనినఁ బంకలవము కొమరుఁ దాల్చె నొక
టిమీఁదఁ దమ్మి కొదిగిన తేఁటి నా వెలసె మిన్ను నృపతి విక్రమమున. (వ.) తత్సమయంబున (గీ.) జగము లెల్ల దాటి చనిన త్రివిక్ర
ము చరణనఖరచంద్రచంద్రికలను బొనరు వడి మెసత్యమున బ్రహ్మతేజంబు దివసకరుని రుచుల దివియ భంగి. (సీ.) భవబం
ధములఁ బాసి బ్రహ్మలోకంబునఁ గాపురంబులు సేయు ఘనులు రాజు లాహురీచ్యాదులు నాసనందాదులు నా దివ్యయోగీం
ద్రులు చటనెపుడు మూర్తివంతంబులై మేయు పురాణ తర్కామ్నాయ నియమేతిహాస ధర్మ సంహితాదులు గురుజ్ఞానా
గ్నినిర్దగ్ధకర్ములై మరియుం గలుగునట్టి వారలెల్లఁ జొచ్చి వచ్చి సర్వాధిపు నంఘ్రిఁ జూచి మ్రొక్కి రధిక భక్తిఁ దమమనంబు
లందుఁ దలఁచు నిధానంబుఁ గంటిమనుచు నేఁడు మంటిమనుచు. (మ.) తనపుట్టిల్లిదె సాష్టాంగంబున జాఁడుం దన్నాభిపంకే
రుహంబు నిరీక్షించి నటించి యున్నత పదంబుం జూచి తత్పాదసేచనముం జేసెఁ గమండలోదకమునం జల్లించి తత్తోయముల్ వ
విను వీథిం బ్రవహించె దేవనది నా విశ్వాత్ము కీర్తి ప్రభన్. (వ.) తత్సమయంబున (సీ.) యోగమార్గంబున నూహించి బహువిధపు
ష్పదామంబులఁ బూజ సేసి దివ్యగంధంబులు దెచ్చి సమర్పించి ధూపదీపములఁ దోడ్తోడ నిచ్చి భూరిలాజాక్షతంబులు సల్లి ఫల
ములు గానుకలిచ్చి గాగములఁ బొగడి శంఖాదిరవముల జయఘోషములు సేసి కరుణాంబునిధి త్రివిక్రమ యటంచు బ్రహ్మ
ముఖులు లోకపాలురు గొనియాడి రెల్లదిశల వనచరేశ్వరుండు జాంబవంతుఁ డటఁగి చాటె భేరిధ్వని వెలయఁ జేసె విష్ణువి
జయము నుచు. (క.) అన్ని జగంబుల దానై యున్న జగన్నాథుఁ జూచి నొగి భావింపం గన్నందక మునమందక సన్నుతులుం జేసి
రపు సభ్యులు బలియును. (వ.) అంత నయ్యానఁ బూర్వప్రకారంబున నున్న వామనునిం గని పదత్రయవ్యాజంబున నితండు స
కలమహీమండలంబు నాక్రమించె గపటవటురూపతిరోహితుండగు విష్ణుండని యెఱుంగక మన దానవేంద్రుండు సత్యసం
ధుండు గావున మాటదిరుగక నిచ్చె నతని వలన నేరంబు లేదీ సుబ్జుండ ప్రతిహత తేజః ప్రభావంబున నిజ్జగంబులఁ బరిగ్రహించి
వాసవునకు నీయఁ దలంచియున్న వాఁడీ వటుని మారి పొరనీక నిర్జించుట కర్జనంబని తర్జనంబులను గర్జనంబులు సేయుచు విప్ర
చిత్తిగాహుహేతిముఖ్యులగు రక్కసులు మిగిలి యుద్ధంబునకు సన్నద్ధులై పరశుపట్టిసభల్లాదిసాధనంబులు ధరియిం
చి కసిముసంగి ముసరికొని దశదిశలం బ్రసరించినం జూచి హరి పరిచర్యులగు సునంద నంద జయ జయంత విజయ ప్రబలోద్బలకు
ముదకుముదాక్ష తార్క్ష్య పుష్పదంత విష్వక్సేన శ్రుత దేవ సాత్వతులను దండనాథులు యుత వేసండ సేనాబలులై శతసహ
యూధంబుల నాయుధంబులతోఁ గూడికొని దానవానీకంబు లంబరలోకంబునకనుపువారలై యుండ వారలెమ్మెకొని క
దనంబునకుం బరవసంబు సేయుచున్నం గనుంగొని శుక్రశాపంబు దలంచి దనుజవల్లభుం డిట్లనియె. (సీ.) రాక్షసోత్తములార
రండు పోరాడఁ గాలంబు గాదిది కలహమునకు సర్వభూతములకు సంపదాపదలకుఁ బ్రభువైన దైవంబు వరిభవించె మున
నో పుణ్యమెకొల్లినకు రాజ్యంబును సురలకు నాశంబు సొరిది నిచ్చి విపరీతముగఁ జేయు వేల్పు నేఁడుం దుము మమ్ము పాటి భా
గ్యంబు మహిమగాక వెఱచి పలువురు బారెడి విష్ణుభటులు మిమ్ముఁ గెలుచుట దైవంబు మేరగాదె మనకు నెప్పుడు దై
వంబునుం దిదగు నునాఁడు గెలుతము పగవారి నేఁడు వలదు. (క.) అదియునుం గాక (క.) బలువర్థంబులు నదివురు బలముల మం
త్రౌషధంబు బహుశేముషియుం గలిగియు సామోపాయంబుల కాలం బెఱిగి నృపుఁ డుపోరుట యొప్పన్. (వ.) అట్లు గాన శ్రీ
నర్జుణంబునకిప్పుడ శత్రుల మోహరించుట కార్యంబు గాదు మనకు నందగు కాలంబున జయింతము నలిరంగఁ దలంగు

తలంగి భాగవతభటభీతులయి చిక్కరక్కసులు రసాతలంబునకుం జనిరప్పుడు హరిహృదయం బెఱింగి తార్క్ష్యనందనుండు
యాగసుత్యాహంబున వారుణపాశంబుల నసురవల్లభుని బంధించె నంత॥)క॥ బాహువులు వదములు గట్టిన। శ్రీ హరి కృపగాక
శేమి సేయుదు ననిసం। దేహింపక బలినిలిచెను। హాహారవ మెసఁగె దశదిగంతములందున్॥)క॥ సంపద చెడియును దైన్యము
గండంబును లేక దొంటికంటెను బెంపుం। దెంపును నెఱుకయు ధైర్యము। వంపనిసురవైరిఁ జూచి వటుఁడిట్లనియెన్॥)సీ॥ దాన
శ త్రిపదభూతలమిత్తునంటి విధరణిఁ జంద్రార్కు లెందాక నుండు। రంతభూమియు నొక్కయడుగయ్యె నాకును స్వర్లోకము
నొక్కచరణమయ్యె నీసొమ్ము సకలంబు నేఁడు రెండడుగులు గడవఁ బాదమున్నఁగల దెభూమి। యిచ్చెదనన్న యర్థమీనివాఁడు
శాస్త్రంబు నిరయంబు నొందుట నిజముగాదె। కానదుర్గతికి నీఁ గొంతకాలమరుగు। గాక నిచ్చెద వేని వేగంబు నాకు। నిపుడు
మూఁడవపదమునకిమ్ము చూపు। బ్రాహ్మణాధీనములు ప్రోవ బ్రహ్మవశమె॥)వ॥ అనియిట్లు వామనుండు వలుకఁ సత్యభంగసంతా
పి ఎదిగ్ధశల్యనికృత్తహృదయుండయ్యును భీతుండుగాక వైరోచని ప్రసన్నవదనంబుతోడ నిట్లనియె॥
గీ॥ సూనృతంబు గాని నుడియదు నాజిహ్వ బొంకఁజాల నాకు బొంకు లేదు। నీతృతీయపదము నిజము నాశిరమున। నెలవు సేసి పెట్టు నిర్మలాత్మ॥)గీ॥ నిరయమునకు బ్రాప్తనిగ్రహంబునకును। బదవిహీనతకు నిబంధమునకు। నర్థభంగమునకు నఖిలదుఃఖమునకు
వెఱవ దేవ బొంక వెఱచినట్లు॥ అదియునుంగాక॥)సీ॥ తల్లిదండ్రులు నన్నదమ్ములు చెలికాండ్రు గురువులు శిక్షింపఁగో ఱతవము
నైపికపమే లగుఁగాక పృథుసదాంఘులకును దానవులకుమాకు దరియెఱింగి। విస్రంభశత్రువు ల్వైలయని చ్చుటఁ జేసి గురు
వులలో నాదిగురుఁడవీవ। నీవు బంధించిన నిగ్రహమో లజ్జయో నష్టియో బాధయో తలంప। నిన్ను నెఱిఁగించి పోరాడి నిర్జరారు
లా యోగీంద్రులందెడునట్టి యెంకి। నందతేఁ తొల్లి పెక్కండ్రు హర్షమూర్తి। వైరిభక్తులు గట్టి గావలయుఁగాక। నీకనీయొడ మర్ధ
భమేమి గలదు॥)మ॥ చెలియే మృత్యువు చుట్టమే యెముఁడు సంసేవార్థులే కింకరుల్। శిలలం జేసెనె బ్రహ్మదన్నుదృఢమే జీ
వంబు నోచెల్లరే చలితంబౌట నెఱుంగరే కపటసంసారంబు నిక్కంబుగాఁ। దలఁచున్మాధుఁడు సత్యదానకరుణాధర్మాదినిర్ము
క్తుఁడై॥)సీ॥ చుట్టాలు దొంగలు సుతులు ఋణస్థులు గాంతలు సంసారకారణములు। ధనములస్థిరములు తనువతిచలనంబు గా
ర్హస్థులన్యులు గడఁచుగాల। మాయువ్వ మైశ్వర్యమతిశీఘ్రమని గాదె యనఘుఁడు వనుతండ్రి నధికరించె। మా తాత సాధు
సమ్మతుఁడు ప్రహ్లాదుండు నీపాదకమలంబు నియతిఁ జేరె। భద్రుఁడతనికి మృతి లేమి బ్రతుకు గలిగె। వైరులై కాని తొల్లిమా వా
రు గాన। రర్థివై వచ్చి నీవు నన్నడుగుటెల్లఁ। బద్మలోచన నాపుణ్యఫలము గాదె॥ అని యిట్లు పలుకుచున్న యవసరంబున॥)శా॥
అద్వైత్యేంద్రుఁడు పీనవక్షు నవపద్మాక్షుం బిశంగాంబరా। చ్ఛాదున్నిర్మలసాధువామఘనసంసారాదిచ్ఛేదు సం। శ్రీ
దుర్గభక్తిలతాతిరోహితు హరిం శ్రీవామనిం జేసె ప్ర। హ్లాదుం డర్థబోధకళాభినామం గనియెం హర్షంబుతోముందటన్॥)వ॥
ఇట్లు సమాగతుండగు నతనిం దాతం గనుంగొని విరోచననందనుండు వారుణపాశబద్ధుండు గావునఁ దనకుం దగిన నమస్కా రం
బు సేయరామిం జేసి సంకులాశ్రువిలోలలోచనుండై సిగ్గువడిన తశిరస్కుండైన మ్రభావంబున మ్రొక్కి చెల్లించెనంతఁ
బ్రహ్లాదుండును మఖమంటపంబున సునందాదిపరికరసమేతుండయి కూర్చున్న వామనదేవునిం గనియానందబాష్పజలంబు
లుం బులకాంకురంబులు న్నెలయ దండప్రణామంబాచరించి యిట్లని విన్నవించె॥)సీ॥ ఇతనికి మున్ను నీ యింద్రపదం బిచ్చి నేఁడు
త్రిప్పుటయును నెఱయ మేలు। మోహనాహంకృతి మూలంబు గర్వాంధతమసవికారంబు దానిమాన్పి। కరుణ రక్షించుట
గాక బంధించుటఁ తత్త్వజ్ఞానకును హేంద్రత్వమేల। నీపాదకమలంబు నియతిఁ గొల్చిన దానఁ బోలు నేసురరాజ్యభోగపరత।
గర్వమే పారఁగన్నులఁ గానరాదు। చెవులు వినరాదు చిత్తంబు చిక్కువడును। వాఁడు నీ సేవలన్నియు వహిమమాన్పి। మేలు
చేసితి నీమేటి మేలు సూపి॥)వ॥ అని పల్కి జగదీశ్వరుండును నిఖిలలోకసాక్షియు నగు నారాయణదేవునకు నమస్కరించి ప్ర
హ్లాదుండు పలుకుచున్న సమయంబున॥)కు॥ తతమత్తద్విపయానయై కుచవిరుంధ వ్యోచ్ఛళసంవ్యానయై। ధృతబాష్పాంబువి
ధానయై కరయుగాధీనాళికస్థానయై। పతిభిక్షాం మమ దేహి కోమలమతే పద్మాపతే యంచుఁ దా। ప్రతివింధ్యావళి సేరవ
చ్చె దిగత్రపాయత్తమై వామనున్॥)వ॥ వచ్చి యట్లు చేడియ తచ్చరణసమీపంబునం బ్రణతయై నిలువంబడి యిట్లనియె॥)కం॥
నీసంక్రీడారమునకు। లోకంబులజూదివరులు లోకులు కుమతుల్। లోకాధీశుల మనుదురు। లోకములకు రాజవీవ లోకస్ర
ష్టా॥)కం॥ కాదనఁ దుము హమ్మ లేదు। గాదన దుజగత్త్రయంబు రాజ్యము నిచ్చె। వ్వాదయి కొంగట్ట నేట్టికి। శ్రీదయితాదిత్య చరిత్ర శ్రీ
తరుణీశా॥)వ॥ అని యిట్లు వింధ్యావళియు నంబ్రహ్లాదుండును విన్నవించు నవసరంబున హిరణ్యగర్భుం డరుగుదెంచి యిట్లని

తెను ॥ సీ॥ భూతలోకేశ్వర భూతభావన దేవ దేవ జగన్నాథ దేవవంద్య। తనసొమ్ము సకలంబు దత్తంబు నీకిచ్చె దండనార్హుఁడె యీ
దానవరుఁడు। కరుణింపవలయుఁ గాంచుకమలలోచన నీకు విను పింపు మీఁకని విలువు దీర్చి। తోయపూరము చల్లి దూర్వాంకురా
తంబులఁ జేరి నీపదము లర్చించునట్టి। భక్తియుక్తుండు లోకేశ పదమునందు। నీవు ప్రత్యక్షముగ వచ్చి నేఁడు వేఁడ। నెట్లెఁగిత నా
యుకుంత యునిచ్చినట్టి। బలికిఁ దగునయ్య దృఢపాశ బంధనంబు ॥) అనిపలికిన బ్రహ్మవచనంబులు విని భగవంతుండిట్లనియె ॥
సీ॥ ఎవ్వానిఁ గరుణింప నిచ్ఛయించితి వాని నఖిలవిత్తంబు నేనపహరింతు। సంసారగురుమదస్తబ్ధుఁడై యెవ్వఁడు జగతిలోక
మునన్నధిక్కరించు నతఁడెల్లకాలంబు నఖిలయోనులయందుఁ బుట్టుచుండు దుర్గతిఁ బొందు విదప। విత్తవయోరూపవిద్యా బ
లైశ్వర్య కర్మ జన్మంబుల గర్వముడిగి। యేకవిధమున విమలుఁడై యెవ్వఁడుండు। వాఁడు నాకూర్చి రక్షింపవలయు వాఁడు। స్తంభ
లోభాభిమాన సంసార విభవ। మత్తుఁడై చెడనొల్లఁడు మత్పరుండు ॥) శా॥ బద్ధుండై గురుశాపతప్తుఁడు ము తాబంధు ప్రజాత్యక్తుఁ
డై। సిద్ధైశ్వర్యము గోలుపోయి విభవక్షీణుండునై పేదయై। శుద్ధత్వంబును సత్యముం గరుణయుం జొంపేమి యుండ న్వృథా।
దృఢమండై యజయాఖ్యమాయ గెలిచెం బుణ్యుండితండల్పుఁడే ॥) గీ॥ అసురనాథుఁ డనుచు నఘుని మర్యాద। యేను జూతు
నుచు నింత బెలుక। నిజము వలికె నితఁడు నిర్మలాచారుండు। మేలు మేలు నాకు మెచ్చువచ్చు ॥) క॥ సావర్ణి మనువు వేళను। దేవేం
ద్రుండగు నితఁడు దేవతలకు సంభావితుఁ డగు నాచోటికి। రావించెద నంతమీఁద రక్షింతు దయన్ ॥) క॥ వ్యాధులు దప్పులు నొప్పి
లు। బాధలు చెడి విశ్వకర్మ భావిత దనుజా। రాధిత సుతలాలయమున। నేధిత విభవమున నుండు నితఁ డంభోజా ॥ అనిపలికి బలిం
జూచి భగవంతుండిట్లనియె ॥) సీ॥ సేమంబ నీకింక సేనమహారాజ। కలవసు మేలు నీ వితరణంబు। వేలుపులం జూడ వేడుకఁ బడసు
దురుసుఖంబులు లేని సుఖములు దుర్మరణములు లాతురతలు నొప్పులుం జూడ వారికి నొందవు సుతలమున నీవు। నీవంపు సేయని
దుర్రాగాతుల నాచక్రమే త్రుంచి వెరుకుచుండు। లోకపాలకులకు లోను గావక్కడ। నన్నులెంత వారి నచట నున్న। నెల్ల ప్రొద్దు
వచ్చి నేను రక్షించెదఁ గరుణతోడ నీకుఁ గానవత్తు ॥) క॥ దానవ దైత్యుల సంగతిఁ। బూనిన నీయసుర భావమును వోద్రోమ। ధ్యా
నమునఁ దలఁగిపోవును। మానుగ సుతలమున నుండు మామాయాజ్ఞన్ ॥) వ॥ అని యిట్లు పలుకుచున్న మహామూర్తి గ్రుల ముమక వేల్పుతి
య్యాని నెయ్యంపు పలుకులు చెవులు సరసంబు సోనలు పీనుల తెరవుల జొచ్చి లోబయలు నిండి తెప్పలకప్పు తప్పం ద్రొబ్బికొనిక
నుఁగవకోలంకుల నలుగులు వెడలి చందంబు సంతసంబు సంగన్నిరుమున్నై పరపమురశిఖలకంబు వంబులకంబులు సులకం
బులైతిలకంబులొత్తఁ గేలు మొగిడ్చి నెక్కొన్న వేడుకం ద్రొక్కువడుచుఁ జిక్కని దిక్కంబున జక్కని మాటల రక్కసుల ఱేఁ డిట్లనియె ॥) ఉ॥
ఎన్నఁడు లోకపాలకుల నీకృప సూడని నీవు నేఁడు నన్నున్నతిఁ జేసి నా బ్రతుకునోజమునా వతియిచ్చి కాచితీ। మున్న నలీదయా
రసము మాటల పెద్దఱికంబు చాలదే। వన్నగలబ్బని న్నెఱిఁగి పట్టిన నావ వగల్పనేర్చునే ॥) వ॥ అని పలికి బంధవిముక్తుండై హరికిన
మస్కరించి బ్రహ్మకుం బ్రణామంబు సేసి యింద్రునకు వందనంబాచరించి తనవారలతోఁ జేరికొని బలి సుతలంబునకుం జ
నియె నంత హరికృపావశంబున గృతార్థుండై కులోద్ధారసుందుఁడగు మనమునం గనిసంతోషించి ప్రహ్లాదుండు భగవంతునకి
ట్లనియె ॥) సీ॥ చతురాననుఁడు నీ ప్రసాదంబు గానఁడు శర్వుఁ డీలక్ష్మి లజాడఁ బొందఁ। డస్యుఁ డెక్కడి దసుకులకును మాకు
నబ్రహ్మాదిపూజితపదుఁడవైన। దుర్గభుండవు నీవు దుర్గపాలుఁడవైతివప్పజాముల భవత్పావపద్మ। మకరంద సేవనమహిమ
నైశ్వర్యంబులందిరి కాక మేమల్పమతులము। అధిక దుర్యోధులము కుక్షి తాత్మకులము। నీకృపాదృష్టి మార్గంబు నెలవు సేర। నే
మితపమాచరించితి మెన్నఁగలమె। చుమ్ముఁ గాచుట చిత్రంబు సంగళాత్మ। అదియునుంగాక ॥) గీ॥ సర్వగతుఁడవయ్యు సమదృ
ష్టుఁడవయ్యు। నొకటవిమలవృత్తి నుండుదరయ। నిచ్చలేని వారికీవు భక్తులుగోరు। తలపులిత్తు కల్పతరువు మాడ్కి ॥) వ॥ అ
నవిన్నవించుచున్న ప్రహ్లాదుంగని జనార్దనుండిట్లనియె ॥) గీ॥ వత్స ప్రహ్లాద మేలు నీ వారు నీవు। పౌరలోకమున నివేదో
సుతలమునకుఁ దోడ నేనాగ పాశి నగుచుఁ జేరి రక్షింతు దురితంబు చెందఁ దడచట ॥) వ॥ అని యిట్లు నియమించిన నంబర
మేశ్వరునకు నమస్కరించి వలఁగొని కరకమలపుటఘటితాటలలతుండై బలిం దోడ్కొని సకలాసుర యూథంబు
తోడ దాను నొక్క మహాబిలద్వారంబు సొచ్చి ప్రహ్లాదుండు సుతలలోకంబునకుం జనియె నంత బ్రహ్మవాదులగు నాయాగంబున
సద మధ్యంబున గూర్చున్న శుక్రుం జూచి నారాయణుండిట్లనియె ॥) గీ॥ ఏమిగొఱతవడియె నీతనియాగంబు తీర్చింపు
విప్రవర్య। విషమమయిన కర్మ విసరంబు బ్రాహ్మణ। జనులు సూడ విషమతఁ బొందదు ॥) అనిన శుక్రుండిట్లనియె ॥) సీ॥ క
ర్మకర్మంబులకధినాథుఁడవు నీవు యజ్ఞేశుఁడవు నీవు యజ్ఞపురుష। [illegible]

ములకు । ప్రదేశ కాలార్హ మంత్ర తంత్రంబుల గొఱంతలు నిన్నుఁ జేర్చిన సమానములై సంగపింతు సీయానతి భవదాజ్ఞ మెలఁగు
టకుఁ గలయంబుగా దె । యింతకంటె శుభము నాకెవ్వలుగలుగు । ననుచు హరిపంపు శిరమున నానపెంచి । కావ్యుఁడను రెండు బ్రా
హ్మణులకు గొనుచు దెచ్చి । మునులు విప్రులు సాహాయ్యమున జరిపె ॥ వ॥ ఇట్లు ంబున వామనుండై హరి బలి నడిగి మహిం బరిగ్ర
హించి తన యనుజన్ముండయిన సురేంద్రునకుం ద్రిదివంబు నిచ్చిన యనంతరంబు ప్రజాపతులును భవుండును
సనకాదులును దేవర్షి పితృగణంబులును రాజులును దానును గూడికొని చతురాననుండు కశ్యపునకు నదితికి సంతోషంబుగా
లోకంబులకును లోకపాలురకును వామనుండు వల్లభుండని యిమ్మహిం జేధర్మంబునకు యశంబునకు లక్ష్మికి శుభంబులకు దేవత
లకు వేదంబులకు స్వర్గాపవర్గంబులకును పేంద్రుండు ప్రధానుండని సంకల్పించి రానసమయంబున ॥ క॥ కమలజుఁడు లోకపా
లురు నమరేంద్రుని గూడి దేవయానంబున నయ్యుపేంద్రుని వామనుని నమరం గొనిపోయిరంత నటమీఁద నృపా ॥ గీ॥ బల్లి
దంపు బోసిన స్వామిపువునింద్రునికిం ద్రపదము చేసి యిల్లు గలిగె । నంతకు నామ్యాడయిత తమ్ముఁడు గలిగెఁ । గోర్కు లన్న కేలఁ
గొలువనోము ॥ క॥ పాలసుగఁడు మేలసుగఁ । డేలఁడు శిక్షించి యన్నకిచ్చెఁ ద్రిజగము । వేలుపుల తల్లి గడపటి । చూలుకా
బోలంగల రెసౌల యనితమ్ముల ॥ గీ॥ కడుపు బంపుగాఁగ గొడుకులు గనుకంటె । తల్లికొకఁడె చాలు బల్లిమండు । త్రిదశగణము
గన్న యదితి కానుపు నెప్పి । దిన్నమేటి వడుగుఁ గన్నయట్లు ॥ వ॥ ఇట్లు దేవేంద్రుండు వామనభుజపాలితం బగు త్రిభువనసా
మ్రాజ్యవిభవంబు నంగీకరించె నప్పుడు బ్రహ్మయు శర్వుండును గుమారుండును భృగుప్రముఖులైన మునులును బి
తృదేవతలును ప్రజాపతులును సిద్ధులును వైమానికులును మొదలయిన వారంతా పరాక్రముండైన విష్ణు
ప్రభావంబులకు నాశ్చర్యంబు నొందుచు బ్రశంసించుచు నాడుచుం బాడుచు వామనావతార చరితంబులు చెప్పి కొనుచుం
డిరి నరేంద్రా ॥ గీ॥ మనుజనాథ త్రివిక్రమ మహిమ కొలఁది గణింపలేక గణింప నెవ్వఁడోపు । భూమి రేణుగణములు గ
ణుతు వెట్లు । వాఁడు నేరఁడు దక్కిన వారి వశమె ॥ క॥ అద్భుతవర్తనుఁడగు హరి । సద్భావిత మాయి చరిత విన్నవారు । సు
ద్భుటవిక్రముఁడై తుద । నుద్భాసితలీలఁ బొందుదురు సద్గతులన్ ॥ గీ॥ తగిలి మానుష దైవ పైతృకము వేళ । లందుఁ ద్రివిక్ర
మ విక్రమంబు । లెక్కడెక్కడఁ గీర్తింతు రెవ్వరేని । బొందుదురు నిత్యసౌఖ్యంబు భూవరేంద్ర ॥ వ॥ అని యిట్లు శుకుండు రాజు
నకు వామనావతార చరితంబు సెప్పెనని సూతుండు మునులకుం జెప్పె నని వారలతనికిట్లనిరి ॥ ....

మత్స్యావతారకథా ప్రారంభము.

సీ॥ ఉపలార్త్మ వినతాను వేదవేద్యున్ను హరి మత్స్యమైన వృత్తాంత మెల్ల । కర్మబంధమునిభంగి ఘనుఁడీశ్వరుఁడు లోకనిం
దితంబైన తామసలయమైన । మనరూపము నేల మేదిని ధరియించె నెక్కడ వర్తించె నేమి చేసె । నాశ్చర్యమై వెలయు నయ్యవతార
ము నెవ్వని కారణంబుగా దాల్చె మొల్లు నీవు దగుదు మాకు నిఖిలంబు నెఱిఁగింప । దెలియఁ జెప్పవలయు దేవదేవు । చ
రితము లోకసౌభాగ్యకరణంబు । గాదె విస్తరింపు క్రమముతోడ ॥ వ॥ అని మునిజనంబులు సూతు నడిగిన నతండు మీరలడి
గినయట్టి యర్థంబుఁ బరీక్షిన్నరేంద్రుండడిగిన భగవంతుండగు బాదరాయణి యిట్లనియె ॥ సీ॥ విభుఁడీశ్వరుండు వేదవిప్రగో
సురసాధుధర్మార్థములుగా వపువులు దాల్చి । గాలి వడిం బుననమనరూపములయందుఁ దగిలి యుం
డు । నెక్కువ తక్కువ నెన్నఁడు నొందక నిర్గుణత్వంబున నెఱయు ఘనుఁడు । గురుతయుఁ గొఱయు గుణసంగతి వహించుచు
నుండెవాఁడ్య మేమత్స్యమగుట । మును ముప్పోయిన కల్పాంత వేళఁ దొల్లి । ద్రవిడదేశపు రాజు సత్యవ్రతుండు । నీరుఁ ద్రావుచు
హరిఁ గూర్చి నిష్ఠతోడఁ । దపముఁ గావించె నొక యేటితటమునందు ॥ వ॥ అనిమిషియు నొక్కనాఁడు కృతమా
లికయను నేటిపొంతను హరిసమర్పణంబుగా జలతర్పణంబు సేయుచున్న సమయంబున నా రాజు దోసిటిని నొక్క మీను పట్టి
దపిలి వచ్చినఁ బడిన యలంద రంగిణీజలంబునం దుశకులశాబకంబు పడి చేడ్పడి నీటిలోనుండి జలపోతంబు మాత లేశ్వరు
నక్కిట్లనియె ॥ మత్తకోకిల॥ పాటువచ్చిన జాతిఘాతులు పాపజాతి యఘాంబులీ । యేటఁ గొండొక మీనుపిల్లల నేఁచి పట్టి వధింపన ।
ల్పొంబసు దక నీదు దోసిలి వచ్చి చొచ్చిన నన్ను న । ట్లేటఁ ద్రోవఁగఁ బాడియే కృపయింత లేకదయానిధీ ॥ గీ॥ వలలు దారుసింక వ
చ్చి బాలకి వేఁట । కాఱు వేఁటుగల దితారు వెట్టి । మిడిసిపోవ నీకె మొదవట్టుకొనియె ప । విప్పు డెంచుఁ జొత్తును నఘచరిత ॥ క॥ భక్షిం
చు నెండొరుఁ బమున । శిక్షింతురు ఘూర్జులైన చెడఁ దండనమున్ । రక్షింపు దీనవత్సల । ప్రత్యక్షము లంగాఁచు కంటె భాగ్యము గలదే ॥
వ॥ అని శికరు కొక రుండసునప్పు భుండు మెల్లన శాబకడింభకంబును గమండలుజలంబునం బెట్టి తన నెలవునకుం గొనిపోయె నా

డియు నొక్క రాత్రంబునం గుండ నిండి తనకు నుండ నిమ్ము చాలక రాజున్యనకిట్లనియె.) క॥ ఉండనికి గొంచె మెంతయు। నొం
డొకటిం దెమ్ము భూవరోత్తముయనుచున్। గండకము దెచ్చి విడిచెను। మండలపతి కలశసలిలమధ్యమునందున్॥) వ॥ అదియు
ను ముహూర్తమాత్రంబునకు మూడు చేతులనిడుపై యు నంచనంబు నిండినం బట్టు లేక వేఱొండు దెమ్మనవుడు నా రాచప
ట్టికగుణాగుణంబులకు నాటపట్టు గావున గండకంబు నొక్క చిఱుతమడుగున నునిచె నదియును నాసరోవరజలంబులకు నగ్గ
లంబై తనకు సంచరింపనది కొంచంబని పలికినం బుడమి ఱేడు మంచివాడగుటం జేసి యాయుదకచరంబును దంచిత జలాస్ప
దంబైన హ్రదంబునందు నిడియె నదియును జలాశయంబునకు నధికంబై పెలుగ నిమ్ము లేదని చెప్పికొనిన నప్పుణ్యుండొప్పి
దినడవడి దప్పనివాడై నకతంబున నమ్మహామీనంబును మహార్ణవంబున విడిచె నదియును మకరాకరంబునం బడి పెనుముసళ్ళు
ముసరి గొనక సముసంగ్రమింగెడి నింతం గాలంబున డపిక డపటదిగ విడువక వెడలందిగవు నని మొఱంగింపన న్నిటి ప్రోడకుం బు
డమిఱేడు దెలిసి యిట్లనియె॥) సీ॥ ఒకదినంబున శతయోజనమాత్రము విస్తరించెదు నీవు వినము చూడ। మిటువంటి ఝషముల
నెన్నఁడు నెఱుఁగము మీనజాతులకిట్టి మేను గలదె। యేమిటి కెవ్వఁడ వేలఁ గ్రవ్వించెదు కరుణ నాపన్నులఁ గావవే। యంభ
శ్చరంబైన హరివి నీ వేటి గతినవ్యయ నారాయణాభిధాన। జననసంస్థితిసంహారచతురచిత్త। దీనులగు భక్తులకు మాకు దిక్కు
నీవ। నీ మహిమావతారంబు నిఖిలభూత। భూతిహేతువు మ్రొక్కెదం బురుషవర్య॥) క॥ ఇతరులము గదా చిత్సం। గతులము
మాపాల నీవు గలిగితి భక్త। స్థితుఁడవగు నిన్ను నెప్పుడు। నుతిసేసిన వాని కేల నాశము గలుగున్॥) క॥ శ్రీలలనాకుచపీఠీ। కేళీప
రతంత్రబుద్ధి క్రీడించు సుఖాలోలుఁడవు దామసాకృతి। నేలా మత్స్యంబవైతి వేఁగింపు హరీ॥) వ॥ అనిపలుకు సత్యవ్రతుం
డను మహారాజునకు నయ్యుగంబు గడపటం బ్రళయ వేళ సముద్రంబున నేకాంతజనప్రియుండై విహరింప నిచ్ఛయించు మీన
రూపుండైన హరి యిట్లనియె॥) సీ॥ ఇటమీఁద నిరాత్రి కేడవదినమున బ్రహ్మకర్మునకొక్క పగలు నిండు। భూముఖ్యవాదిక జగంబు
లు నుమూర్తిపిలయాబ్ధిలోన మునుంగు నాలోనఁ బెద్ద। నావ చేరఁగవచ్చు నాపంపు సేఁపున దానిపై నౌషధతతులు బీజ। రాసు
లునిడి పయోరాశిలో విహరింపఁగలవు సప్తఋషులుఁ గలసి తిరుగ। మొలఁగాన రాక ముంచుఁ జీకటి। మునుఁగుచుండు
మునులమేని వెలుఁగు। నోలుసుచుండు జలధి దోధూయమానమై। నావ తేలుచుండు నరవరేణ్య॥ వ॥ మఱియు నన్నావ మున్నీ
టికరళ్ళ సోలున గాకుండ నలుగెలంకుల వెనక ముందఱ నేమఱకుండ పెన్నెఱులగు నాగులం జడియుడుచుఁ బొడచు వచ్చిన
బలుగ్రాహంబుల నొడియుచు సంచరించెదనొక్క పెనుబాము చేగువ నాయను మతింబొడచూపెదు దానం జేసి సుడిగాడ్పు
లకతంబున నావ వడిఁ దిఱుగకుండ నాకొమ్ముతుదిం బదిలంబుగఁ జేసి నీవును మునులకు నలజడిం జెందకుండ మున్నీటనిప్పాటం
దమ్మి చూలిరేయి వేగునంతకు మెలంగెదనది కారణంబుగా జలచరరూపంబునై కోటి నూరియును బ్రయోజనంబుగలమ
నామహిమ పరబ్రహ్మంబని తెలియుము నిన్ననుగ్రహింతు ననిసత్యవ్రతుండు సూడ హరి తిరోహితుండయ్యె నయ్యవసరం
బున॥) గీ॥ మత్స్యరూపియైన మాధవు నడుగులు। తలఁచికొనుచు గాచ తపసియొక్క। దర్భశయ్యఁ దూర్పుదలకడగాఁ బడి। కా
చియుండె నాటికాలమునకు॥) అంత కల్పాంతంబు డాసిన॥) క॥ ఉల్లసితమేఘపఙ్క్తులు। ఝల్లించిన మహోగ్రవృష్టి జడిగొని
గురియన్। వెల్లివిరిసి జలరాసులు। సెల్లెలికట్టలను దాటి సీమల ముంచెన్॥) తదనంతరంబ॥) గీ॥ మున్ను బోయిన కల్పాంతము
నన రేంద్ర। బ్రాహ్మమనఁగ నైమిత్తిక ప్రళయ వేళ। నింగి సైనిట్టలోకము మున్నీటిలోనఁ। గూలె భూతాళి జగములఁ గొలమ
వెడలి॥) అంతనమ్మహారాత్రియందు॥) మ॥ నెఱి నెల్లప్పుడు నిల్చి ప్రాణచయము న్మీలింపనిర్మించి వీ। పెఱయన్నీల్గుచు నొవ్వు
లింపుచునజుండీసృష్టియు న్నానిమే। నొఅంగెన్ దెప్పలు మూసి కేల్దలగడై యుండంగ నిద్రింపుచున్। గుఱువెట్టం నోడఁగ్రేగ
లన్ గనుచు నిగ్లోషింపుచున్ భూవరా॥) గీ॥ అలసి సోలసి నిదురనందిన పరమేష్ఠి। ముఖమునందు వెడలి మొదటిశ్రుతులు। నప
హరించె నొక హయగ్రీవుఁడను దైత్య। భటుఁడు దొంగ దొడరఁ బరులవశమె॥) క॥ చదువులు దనచేబడెనని। చదువుచుఁ బెక్కా
బయలనుండ శంకించి వడిన్। జదువుల ముదుకడుగూరుక। చదువులతస్కరుఁడు సొచ్చె జలనిధికడుపున్॥) వ॥ ఇటు వేదంబు
లు దొంగిలి కొంగరక్కసుండు మున్నీటమునింగిన వాని జయింపవలసియు న్నారుం దీగెలయందు విత్తనంబుల పెన్నీట నానిం
జెడకుండను పవలసియు నెల్లకార్యంబులకుం గావలియగు నాపురుషోత్తముండప్పుడ రేఖబొరువలయందు॥) క॥ కఱుగ
రులు వలువమీసలు। విఱుదోకయుఁ బసిడి మొడలు సిరిగల సొడలు। న్నెఱి మొగము నొక్కకొమ్మును। మిఱుచూపులు గలిగి వి
భుఁడు మీనంబయ్యెన్॥) వ॥ ఇట్లు లక్షయోజనాయతంబై విశ్వంభరుండు జలధిసొచ్చి॥) సీ॥ ఒకమాటు జలజంతుయూథంబు

తోఁగూడ నొకమాటు దరులకును జికివచ్చు। నొకమాటు మింటికిన దగియుల్లంఘించు నొకమాటు లోపల నొదిగియుండు। నొ
కమాటు వారాశి నొడలు ముంపమి చూపు నొకమాటు బ్రహ్మాండ మొఱయఁ దలఁచు। నొకమాటు ఝుషకోటి నొడసియాహా
రించు నొకమాటు జలములనుమిసి వైచు। గిరులు సారించు మీసలు గడలు గొలుపు। బొడలు మెఱపించు గన్నులసోలుపు సూ
ర్చు। నొడలు ఝుళిపించుఁ దళతళ నోలయు మీన। వేషి పెన్నిటి నిగనిగ వేషియగుచు॥)వ॥ అంతకు మున్న సత్యవ్రతుండు మహా
ర్ణవంబులు మహీవలయంబు ముంచు నవసరంబున భక్తపరాధీనుండగు హరిం దలంచుచునుండ నారాయణ ప్రేరితయై యొక్క
నావ వచ్చిన నంగనుఁగొని॥)మ॥ చని సత్యవ్రత మేదినీవయిఁ దుఁ డోజంబూని మార్కండీగెc। తనముల్ వెక్కుడు నావ నైనడిమ
రిధ్యానంబుతో దానిపై। మునిసంఘంబులు దాను నెక్కె వెఱగోము నీటిపైఁ దేలుచున్। గనియెన్ ముందట భక్తలోక హృ
దలంకర్మీణ మొర్మీ మీనమున్॥)వ॥ కని జలచరేంద్రుని కొమ్మున నొక్క పెను బాము త్రాట నావగట్టి సంతసించి డెందంబు
నిలిపికొని తపస్సులతోడఁ గూడికొని యారాచపెద్దమీనాకారుండగు వేల్పు దేనినట్లు నిసాగి డెనప్పుడు॥)మ॥ తమలోఁ బుట్టున
విద్యఁ గప్పికొనఁగన్ దన్మూల సంసార వి। భ్రములై కొందలు దేలుచుం గలఁచు మర్త్యబల్మిం బలంపై వయో। గమునం దేవర
మేలుఁ గొల్చి ఘనులై కైవల్య సంప్రాప్తులై। ప్రమదంబందెదరట్టి నీవు గురుడన్ పాలింపుమీ యీశ్వరా॥)ఉ॥ కన్నులు లేని
వాఁడు మరి కానని వానికిఁ ద్రోవ సూపగాఁ। జన్న తెఱంగు మూఢునకు సన్మతిఁ దాగురుఁడౌట సూర్యుఁడే। కన్నులుగాగ భూ
తములఁ గాంచుచునుందు రమేశ మాకు ము। క్త్యన్వయమూర్తివై గురుడవై యలసద్గతిఁ జూడఁ జూపవే॥)క॥ ఇంగలముతోటిసం
గతి। బంగారము వన్నెగలుగు భంగిని నీ సే। వాంగీకృతులయఘంబులు। భంగింబులఁ బొంగుముక్తిఁ బ్రాపించు హరీ॥)క॥ హృద
యేశ నీ ప్రసన్నత। పదివేలవపాలి లేశభాగము కతనం। ద్రిదశేంద్రత్వము గలదట। యదిని నుమెప్పింప నెదివొ ఱకమ శ్రీశా॥)
క॥ పెఱవాఁడు గురుఁడటంచును। గొఱగాని పదంబు చూపఁగ జనుండు సునీ। నెఱతో వరశువనెర్చిన। నఱ అలేపన్న పద
మునం పురయాక్షీ॥)మ॥ చెలివై చుట్టమవై నన్మితుఁడవై చిన్మూర్తివై యాత్మవై। వల్లనై నీకొరలెపంట వైవిభుఁడవైవ రిల్లు
నీ సొమ్ములు లక్ష్మీపలు వెంటంబడి లోపల కొట్టవ్వధాబద్ధాశులై పోయెడి। న్నిలువన్నెగ్గునె హేమరాశిఁ గనియున్న ద్భాగ్యుఁడం
భశ్మయా॥)గీ॥ నీరరాశిలోన నిజార్మ్యబద్ధమై। యుదితనిద్రఁ బొందియున్న లోక। మే మహాత్ము చేత నెప్పటి మేల్కాంచు। న ట్టినీ
వు గురుఁడవధిపమాకు॥)క॥ ఆలింపుము విన్నపము రె। వేలుపుగమి రేని నిన్ను వేడికొని యెద। న్నాలోని చిక్కు మానిచి। నీ గోనికి
గొంచు సొమ్ము నిఖిలాధీశా॥)వ॥ అని యిట్లు సత్యవ్రతుండు వలికిన సంతసించి మత్స్యరూపంబున మహాసముద్రంబున విహరిం
చు హరి పురాణ పురుషుండగుటం జేసి సాంఖ్య యోగక్రియా సహితయగు పురాణసంహితను పదేశించె నమ్మహారాజు ముని
సమేతుండై భగవన్నిగదితంబైన సనాతనంబగు బ్రహ్మస్వరూపంబు దెలిసికొని కృతార్థుండయ్యె నిమ్మహాకల్పంబున వివ
స్వతుండనం బరగిన సూర్యునకు శ్రాద్ధదేవుండన జన్మించి శ్రీహరి కృపావశంబున నేడవ మనువయ్యె నంత నవ్విధంబునం బెను రే
యినిండు నంతకు సంచరించి జలచరాకారుండగు నారాయణుండు దన్ని శాంత సమయంబునందు॥)మ॥ ఉరుదంభోనిధి సొ
సి వేదముల నొయ్యం దైత్యముం జూచి వేగ రులాడించి ముఖంబు సాచి బలువీఁకం దోకసారించి మేన్। మొగయుం బొడలు గీరి
మీసల డస్మినాకృతి నిష్ఠుఁడు। కరటింగాకివధించె ముష్టి కలిత గ్రావుడన్ హయగ్రీవునిన్॥) అంత ప్రళయావసాన సమ
యంబున॥)సీ॥ ఎప్పుడు వేఁగునంచె మొఱు చూచుచునుండు మునుల డెందంబులు ముదము నొందఁ। గాలికి తోఁబుట్టి క్రిందు
భారతి లేచి మోరపయ్యద చక్కనొత్తికొనఁగ। మలినమై పెను రేయి ముగ్గక్కిన తేజంబు తొంటిచందంబునఁ దొంగలింపఁ।
బ్రాణుల సంచిత భాగధేయంబులు గన్నులకొలఁకులఁ గానఁబడఁ। నవయవంబులు గదలించి యావులించి। నిదుర దెప్పిరి వే
ల్పాంచి నీల్గి మఱగి। యొడలు విఱుచుచుఁ గనుఁ గవ నుదుకుకొనుచు। ధాత గూర్చుండె సృష్టి సంధాత యగుచు॥) అయ్యవసరంబు
న॥)గీ॥ వాసవారిఁ జంపి వాని చేఁ బడియున్న। వేదకోటి దిక్కువిచ్చి తెచ్చి। నిదుర మానియున్న నీరజాసనునకు। నిచ్చెఁ గరుణతో
డ నీశ్వరుండు॥)క॥ జలరుహనాభుని కొరకై। జలతర్పణమాచరించి సత్యవ్రతుఁడా। జలధి ప్రతికి మనువయ్యెను। బలజా కూ
నిఁ గొలువ కెందు సంపద గలదే॥)గీ॥ జనవిభుండు తపసి సత్యవ్రతుండును। మత్స్యరూపి యైన మాధవుండు। సంచరించినట్టి సత్
మలాఖ్యానంబు। వినిన వాఁడు బంధవిరహితుండు॥)క॥ హరిజలచరావతారము। బరువడి ప్రతిదినము సమువఁ బరమపదంబు
న్నగుచుందు వారికోర్కులు। ధరణీశ్వర సిద్ధి వొందుఁ దథ్యము సుమ్మీ॥)మ॥ ప్రళయాంభోనిధిలోన మేన్మఱచి నిద్రం జెందు వా
ణీశు మోముల వేదంబులు గొన్న దైత్యునిమ్మలింబొందించి సత్యవ్రతుం। డలరన్ బ్రహ్మము మాటఁ దానిలిపెసగ్నాప్తధారు

దైత్యమీనమై జలధిఁ గ్రుంకుచుఁ దేలుచు నైలగు రాజన్మార్తిఁ జెప్పె నైకరెను ... జెప్పె॥ రాజేంద్ర! దైత్యదానవరాజమహాగహనదహన! రాజస్తుత్యా! రాజావతంసమానిత! రాజద్రాజన్యగుణాశ్రయ! రాఘవ రామా!॥ మాలినీ॥ దివిజరిపువిదారీ! దేవలోకోపకారీ! భువనభరనివారీ! పుణ్యరక్షానుసారీ! ప్రవిమలశుభమూర్తీ! బంధుపోషప్రవర్తీ! ధవళబహుళకీర్తీ! ధర్మనిత్యానువర్తీ॥ గద్య। ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబయిన శ్రీమహాభాగవతపురాణంబను మహాప్రబంధంబునందు స్వాయంభువస్వారోచిషోత్తమతామసమనువుల చరిత్రంబును కరిమకరియుద్ధంబును గజేంద్రరక్షణంబును రైవతచాక్షుషమనువుల వర్తనంబును సముద్రమథనంబును కూర్మావతారంబును గరళభక్షణంబును అమృతాదిసంభవంబును దేవాసురకలహంబును హరి కామినీరూపంబున సురులవంచించి దేవతలకమృతంబు పోయుటయు రాహువధంబును హరిహరసల్లాపంబును హరి పలుకామినీరూపవిభ్రమణంబును వైవస్వతసూర్యసావర్ణి దక్షసావర్ణి బ్రహ్మసావర్ణి భద్రసావర్ణి దేవసావర్ణి ఇంద్రసావర్ణి మనువుల వృత్తాంతంబును బలియుద్ధయాత్రయును స్వర్గవర్ణనంబును దేవపలాయనంబును వామనావతారంబును శుక్రబలిసంవాదంబును త్రివిక్రమవిస్ఫురణంబును రాక్షసనిగ్రహంబును సత్యవ్రతోపాఖ్యానంబును మీనావతారంబును ననుకథలుంగల యష్టమస్కంధము. .....

శ్రీమదాంధ్ర భాగవతము నవమస్కంధ ప్రారంభము.

శ్రీరాజితమునిపూజిత! వారిధిగర్వాతిరేకవారణబాణా! సూరిత్రాణసుపోషణ! భద్రనరేంద్రా!॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యాతయైన సూతుండిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుండయిన పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రునిం గని యిట్లనియె॥ మనువింటి మన్వంతరంబుల మాధవుచే। దిరిగి నజాడలు దెలిసె సత్యవ్రతుండనుగా కల్పాంతమునవిష్ణు సేవించి విజ్ఞానమునఁ బొంది వెలుఁగు తేని। యతఁడు వైవస్వతుండై పుట్టెనట। నాగ। పదురుకొడుకులు గలరందుఁ బరగ వారి। వంశమేరీతి వర్తించె వారిలోన। జనినవారినిజ వ్యాసనందనచిత్తగించి॥ క॥ చెప్పులార నేఁడు విని యొక। రవివంశమునందు గలుగు రాజుల కీర్తుల్ విపుణ్యుల చరితవినినపుణ్యము గాదే॥ వ॥ అనిన నంబరీశరమునిమానముం డిట్లనియె॥ గీ॥ వినుమ తేంద్లను। బరగ విస్తరించి పలుకరాదు। నాకు దోఁచినంత నరనాథ వేఁబ। యెఱుఁగఁబడఁగఁ బ్రీతి నేర్పఁ కుఱవసాడనుల। నెక్కుడ మొదలయి నపురుషుండెంతయఁ జెడదా। నెక్కుడగు గల్పాంతంబున। నక్కజమై దైయుండె॥ సీ॥ భూమీశ యస్మహాపురుషు నినాభిపద్మము నబంగారు కెందమ్మి మొలిచె। నాతమ్మి సగ్గా దనయంత నాలుగు మోములనలువ పుట్టె। నా బ్రహ్మ మనమున నట మరీచి జనించె। గశ్యపుండనికి గలిగె నంత నదితికి గొమరుండై దీటి గొంగవాఁడ మె। జంజబంధుని పెండ్లాము సంజ్ఞయందు। శ్రాద్ధదేవుండు మహాగ్రామున జాతుఁడయ్యె। మనువు నతని శ్రద్ధ యనియెడి సుగుణవతియందుఁ బదురు కొడుకులు గలిగి రిభద్రయశులు॥ వ॥ వారలిక్ష్వాకుండును నృగుండును శర్యాతియు దిష్టుండును ధృష్టుండును కరూశకుండును నరిష్యంతుండును పృషధ్రుండును నభగుండును కవియును ననగఁ జెలఁగిరటమున్న మనువు కొడుకులు లేనివాఁడై మిత్రావరుణులను ద్దేశించి॥ సీ॥ మనువు బిడ్డలు పుట్టమి యాచరించు చోనతని భార్యయు హోతనాశ్రయించె। కూతురుపుట్టనాకును జేయుమనిపల్కి వరభక్తితోఁ బయోవ్రతముసలిపె। నాసతి సెప్పినట్లధ్వర్యుఁడును హోమ శమగుగాక వేల్పుమనను చుఁబలికె। హవియందుకొని కూతురగుగాక యని వషట్కారంబు సెప్పుచుఁ గదిసి వేల్వ। హోతపెడచేతనిలయను నువిద పుట్టె। దానిఁ బొడగని మనువు సంతాపమంది। కొడుకు మేల్గాక యేటికి కూఁతురనుచుఁ। జెప్ప వేయనిసోమవసిష్ఠు కడకు॥ చనియిట్లనియె॥ క॥ అయ్యా కొడుకులకో అర్థి। యీయాగము సేయ మజ్జనే జేయుంగా। నీయాడ దేలబుట్టెను। నీయంతటివారికొం మేరయుగల దే॥ వ॥ అదియునుం గాక మీరు బ్రహ్మవాదులరు మంత్రవాదులరు పాపంబులందకుండం జేయించువారిది యేమియనవుఁడు వసిష్ఠుండు హోతృవ్యభిచారంబైనదని తనుపు వకట్లనియె॥ గీ॥ అధిపసంకల్పవైషమ్యమగుటఁ జేసి। హోతకల్లదనంబున నువిద గలిగె। నే నయ్యయి బుద్ధి చేసెద

త్నకుజులను నీవు మెచ్చంగఁ జూడు నా నేర్పు బలిమి॥ (వ॥ అని పలికి భగవంతుండగు వసిష్ఠుండు గీర్తితతపస్సంపన్నుండు గావున మనువు కోర్కెఁ బూని మగతనంబుకొఱకు నేకచిత్తంబున నాదిపురుషుండగు హరిం బొగడిన నప్పరమేశ్వరుండు మెచ్చి తపసి కోరిన వరం బిచ్చె నది నిమిత్తంబున నిలాకన్యక సుద్యుమ్నుండను కుమారుండై రాజ్యంబు సేయుచు॥) సీ॥ ప్రౌఢుఁడై యొకనాఁడు పోయి పే రడవుల వెంట వేటాడుచు వేడ్కతోడఁ। గొందఱు మంత్రులు గూడ రా సైంధవంబయిన గుఱ్ఱము నెక్కి యడవి కేఁగి। బలువిల్లు గేల వ్రాల్చి బాణంబులును దాల్చి పెను మెకంబుల వెంటఁ బడి యుసుఱు దీయ। నుత్తరదిశకు మహోగ్రుఁడై యేతెంచి మేరువు సొంతఁ గుమారవనముఁ। జేరె నెందు మహేశుండు శివయు నెపుడు। రతియు సలుపుచు రమణ నా రాజు సొర। నాఁడ యయ్యెను దోడనే యనుచరులును। పడఁతులై రితరదిశ్వంబులు బడబ లయ్యె॥ (వ॥ ఇట్లు మగతనంబు సెడి మగువలై యొండొరుల మొగంబులు సూచి మగుడుచుండిరని వినిశుసనకు రాజిట్లనియె॥ గీ॥ రాజు తోడి వారు రమణులై రంటివి। కాంతలయిరి యేమి కారణము నిట్టి దేశ మెఱుంగ నెన్నఁడా కథలెల్ల। వేడ్కఁ దీర నాకు విస్తరింపు॥ (అదియునుంగాక॥ గీ॥ మగువతనము మాని మగవాఁడు గా వచ్చుఁ। గాక పేలు పెంపు గాసి గాఁగ। మగతనంబు మాని మగువ గా వచ్చునే। మానవంతుఁ డయిన మానవునికి॥) అనిన విని యనఘుని పౌత్రునకు వ్యాసపుత్రుం డిట్లనియె॥) సీ॥ పురమునై రికొకనాఁడు సాధు యోగులు వేడుకఁ గపము బుధిసఖులత నుము లెల్ల। తమతమ వెలుఁగులు దగిలి గొందులు సొరఁ గొందఱు మానులు గోరి రాఁగ। శ్రీ శేషతోడలసై భాసిల్లు నంబిక వారలఁ జూచి మై వలువ లేమి। సిగ్గు బుట్టిన లేచి చీర గట్టినఁ జూచి దేవియు దేవుండు దిగ్గనేల। నెంటితమలోనఁ గ్రీడింపుచున్న వారు। మనకు సగతి [illegible] బుగాదని మఱి మునులు। నరుఁడు నారాయణుఁడున నారితంబు। మెలఁగు చోటికి నడచిరి మేదినీశ॥) అది గారణంబు యేశ నీ ప్రసన్న [illegible] పడి లపవాల లెం రాలి వేడుకలకో యనునిట్లనియె॥) క॥ ఈ నెల వెవ్వఁడు సొచ్చిన। మానిని యగు నని నతోం క॥ పెఱ వాఁడుగుఁడ టంచును। గోఅాడిమి। మాకు పేఱడవులందు మఱి యుండిటిగెౌ॥ (వ॥ ఇట్లు చెలికత్తియలను త్తం మునంపు దయార్ద్ర॥) మ॥ చెలివై చుట్టపుఁడిమి చూపుల నాడు పోడిమి నెఱపు చుండై వయోగంబున సోమసుతుండను భగవంతుం [illegible] లీలు వెంటంబడి లోసుజేరి మెలఁగుచున్న యెడ॥) గీ॥ రాజు కొడుకుఁ జూచె రాజీవదళనేత్ర। రాజవదన సూచె రాజు భర్తయగు॥) గీ॥ నీరగాశిలోనని జవిగు రాసు। వాలు వెతికియాటికి వారి నొత్తె॥) వ॥ ఇట్లలరుపిల్లులు నెఱిబిరుసు దిగురుటడిదం పుగురుఁడ వధిపమాస॥) క॥ రవి సుపురుంబై పడి వేడుకలకుం జొచ్చిన వారలకుం బురూరవుండను కుమారుండు పుట్టె నివ్విధం గొంచు సొమ్ము నిళాధీశుమగఁడు మగనాలితనమునఁ। గొడుకుఁ గాంచి పిసిపి కుందికుంది। చింతఁ బొందిగురు వసిష్ఠ నిభాషింప। చు హరి పురాణపురుషుం వచ్చె॥) వ॥ వచ్చి సుద్యుమ్నుండు మగవాఁడయ్యె నటో యను నమ్ముని పుంగవుండు శంకరునారాధిం సమేతుండై భగవన్నిప్రయాసంబు నకు సంతసిల్లి యిట్లనియె॥) మ॥ తన మున్నాడిన మాట యున్నిజము గాఁదన్యానికిం బ్రీతిగా స్వతుండ వంబరి నెలనెలంబురుషుఁడై మాసాంతరంబై నకా। మినివై యూగటీ పీడఁ పాటమై భూమిం దానరక్షించుఁ యునిండు సంవచ్చె వసిష్ఠుఁడా మనుసుతుం డారీతి రాజ్యస్థుఁడై॥) గీ॥ మగువ యగుచు నలమగవాఁడు నగుచును। భూతధాసి వేదముల తోడ దేలె। ప్రజలు సంతసింప బాహాబలముతోడ। గురుని కరుణ జేసి కువలయేశ॥) వ॥ అతనికి సుత్కలుండును గయుండును విమలుండునను కొడుకులు ముగ్గురు గలిగి నర్మపరులై దక్షిణపథంబునకు రాజులైరి సుద్యుమ్నుండు ముసలివాఁడై ప్రతిష్ఠానపురంబు విడిచి పురూరవునకు భూమి నిచ్చి వనంబునకుం జనియె నివ్విధంబున॥ (సీ॥ కొడుకు సుద్యుమ్నుండు ఘోరాటవుల కేఁగ వంశము మనువు వైవస్వతుండు। తనకు బిడ్డలు గల్గఁ డపమాచరించెను హరిఁ గూర్చి నూఱేండ్లు యమునలోన। హరి యంత నిక్ష్వాకుఁడాదిగాఁ బదుగురు పుత్రుల నిచ్చెను బోసఁగ వారి। యందు పృషధ్రాఖ్యుఁ డనువాఁడు గురునాజ్ఞ మలధర్మంబులు వెలయఁ బూని। పసుల కమపులు గాచు చు బలు మొగుల్లు వచ్చినడు రేయి జోరున వాన గురియ। మందపిడియుం డిచుటు నేమ యుండె। నసమ మెకము యుసొత్తుసుండన రసికొనుచు॥) అంత॥ క॥ ప్రబ్బిరో నిని పెంజీకటి। నిబ్బరమున నడికి నడికి నింగికి వడితో। గొబ్బున నెగసి తటాలున। బెబ్బులి మందా వుఁబట్టెఁ బెల్లురినలవః॥) క॥ ఉల్లములు గలఁగి మొదవులు। వెల్లువ లన్నియును లేచి పెల్లుల బడితో। జెల్లాచెదరై పాఱెను। బెల్లుగ సంభ్రాయటంచు బెబ్బులి గాని॥) అయ్యవసరంబున॥) శా॥ ఆ పెంజీకటి (వ్రాన)గాన కడిదంబుం గేలి విశార్దూలమున్। చాపుల్లావు శిరంబు ద్రుంచి తెగ దోయ్యించుఁ బులిఁ బెండియుఁ। వాపోవం దెగి వ్రేసె భూవరుఁడు క్రోవర్షిష్ఠ రక్తంబు చే। బైపై గీయుచుఁ జేరి చూచె దళద్రవ్యంబడ్డు యద్దేనుపుఁ॥ (వ॥ మూదిమకు ఖిత్తుం [illegible] కులగురుండగు వసిష్ఠుండు గోపించి నీవు రాజత్వంబు వాసి యీయపరాధంబున శూద్రుండవు

ష్యానికి సేయించె నతండు సుగృహీతాంజలియై తనకులాచార్యునివలన నియమంగ్గైకొలువడసి యతని యనుమతంబున॥ సీ॥ అఖి
లాత్మకుండగుచున్న హరియందు మహనీయభక్తితో జాలతత్పరత మెఱసి। యూర్ధ్వరేతస్కుఁడై యున్న ప్రాణుల కెల్లనా
ర్త్యుఁడై సర్వేంద్రియములు గెల్చి। సంగంబు నెడబాసి శాంతుండు నపరిగ్రహుండునై కోరక నుండుఁదనకు। వచ్చినయది
యుదేవవనముఁగా వించుచుఁదను దాననిలుపుచు ధన్యబుద్ధి। జడుని తెఱంగున నెమ్మనమునిచ్చ దమునను। జెవిటిభంగి నిమ్మహిని నెల్లఁ
జెల్లఁదిరిగి। యిడపులకు నేగి కార్చిచ్చుపాలంబఁజొచ్చి। చిక్కనియతుండై బ్రహ్మంబు జెందె నతఁడు॥ క॥ కవియను కడపటికొ
మారుఁడు। భవమున రాజ్యంబు విడిచి బంధులతో నే। గి వనమునఁ బరమపురుషునిఁ। బ్రవిమలమతిఁ దలఁచి తలఁచి పరముం బొం
దెన్॥ వ॥ మఱియుఁ గరూశుండను మానవుని వలనఁ గారూశులు గలిగి ధర్మంబుతోడ ప్రియంబున బ్రహ్మణ్యులై
యుత్తరాపథంబు నరసికి దిక్పాలురై ధృష్టునివలన ధార్ష్టంబను క్షత్త్రవంశంబు గలిగి భూతలంబున బ్రహ్మభావంబు నొంది నెగ
డెన్। నృగుని మూలంబున సుమతి గలిగె నతనికి భూతజ్యోతి పుట్టె నతనికి వసువు జనియించె వసువునకుఁ బ్రతీకుండు గలిగెఁ బ్రతీ
కునికి నోఘవంతుండతనికి కూతురోఘవతియనుకన్యక నుసుదర్శనుండు వివాహం బయ్యె నరిష్యంతుండను మనుపుత్త్రునికిఁ జిత్ర
సేనుండాతనికి దక్షుండాతనికి మీఢ్వాంసుండాతనికి కూర్చుండాతని కింద్రసేనుండారాజునకు వీతి
హోత్రుండాతనికి సత్యశ్రవుండాతనికి నురుశ్రవుండాతనికి దేవదత్తుండాతనికి నగ్నివేశుండను సు
తుండు జనియించి కానీనుండన నెగడె జాతకర్ణుండను మహర్షియై వెలసె నతనివలన నాగ్నివేశ్యాయనంబను బ్రహ్మకులం
బు నంగలిగె నిప్పుడమంబున॥ క॥ తెలుపఁబడె నరిష్యంతుని। కులమెల్లను నీకు విస్పష్టముగఁ దెలియఁగా। వెలిపెదరాజేంద్రోత్త
మ। తెలియుము సర్వంబు నీకుఁ దేటపడంగన్॥ వ॥ దిష్టునికొడుకు నాభాగుండను వాఁడు కర్మవశంబున వైశ్యత్వంబు నొందె
నా నాభాగునికి హలంధనుండు గలిగె నతనికి వత్సప్రీతి వత్సప్రీతికిఁ బ్రాంశువు నతనికిఁ బ్రమతి ప్రమతికి ఖనిత్రుండు ఖనిత్రునికిఁ
జాక్షుషుండతనికి వింశతి వింశతికి రంభుండు రంభునికి ఖనినేత్రుండు నతనికిఁ గరంధముండు గరంధమునకు నవీక్షిత్తు నాకవి
క్షిత్తునకు మరుత్తుండు జనించి చక్రవర్తియయ్యె నతని చరిత్రంబు వినుము॥ సీ॥ అంగిరస్సుతుఁడు మహాయోగి సంవర్తుఁడత
నియాగమునకు యాజకుండు। తరిగియుండెడి మరుదాఖ్యగణంబులో వారు విశ్వేదేవులు చట్టసభ్యు। లధికలక్షణులఁ బ్రాహ్మ
ణకోటికిఁ దృప్తిగా సోమపానంబున సురవరుండు। మంత్రియై బంగారుమయముగావించె యాగవస్తువులెల్ల నధిక నియ
తి। నామరుత్తుఁడు సేసిన యట్టిభంగి। నీరభావంబున సురంగఁ జెంపుగలిగి। సుఖము సేసెన వారికి మఱియు నెఱుఁగ। మెల్లలోక
ములందు నరేంద్రముఖ్య॥ వ॥ ఆమరుత్తునకు దముండు దమునకు రాజవివర్ధనుండును రాజవివర్ధనునకు సుధృతి సుధృతికి
సౌధృతేయుండును సౌధృతేయునకు కేవలుండును కేవలునకు బంధుమంతుండతనికి వేగవంతుండును వేగవంతునికి బంధుండు
సంభవించె॥ క॥ అచ్చరకన్యయలంబుస। యిచ్చర నాబంధుఁ జూచి కామించి తుదిన్। బచ్చవిలుకాని యమ్ముల। ముచ్చిచ్చున వ
చ్చి పొందె మోహాతురయై॥ వ॥ ఆదంపతులకుఁ దృణబిందుండను మహారాజు సంభవించె నిలబిలయను కూఁతురు జన్మించె నా
కొమ్మ విశ్రవసుం బొందిన నైలబిలుండను కుబేరుండు వుట్టె నా తృణబిందునకు విశాలుండును శూన్యబంధుండును ధూమ్ర
కేతుండును వారు మువ్వురు కొడుకులు గలిగిరి యందు విశాలుండు వంశవర్ధనుండై వైశాలియను నగరంబు నిర్మించె నా రాజున
కు హేమచంద్రుండాతనికిం ధూమ్రాక్షుండాపుడమితేనికి సంయముండా సంయమునకు సహదేవుండాబలిష్ఠుని
కిఁ గృశాశ్వుండాతనికి సోమదత్తుండు జనించె నందు॥ గీ॥ అమరవిభుఁడు మెచ్చ నశ్వమేధముఁ జేసి। భూరిపుణ్యగతికిఁ బోయె
నేలమి। సోమదత్తుకొడుకు సుమతికి జనమేజ। యుండనంగ గొమరుఁ డుప్పతిల్లె॥ వ॥ వీరలు వైశాలులనం బరగి తృణబిందుని కీర్తి
వహించి రాజ్యంబు సేసిరి మఱియు॥ సీ॥ శర్యాతియను రాజు జనియించె బ్రహ్మవిదగ్రగణ్యుండై మనువు కూఁతుతోడ। నతఁడంగిర
సుసత్త్రమందు రెండవనాటి విహితకర్మములెల్ల వెలయఁజెప్పె। నతనికిఁ గూఁతురు సుకన్యక యనువనజాక్షి తండ్రితోఁ జ్యవనుని తపో
వనముకడకేగె। చ్యవనాశ్రమము చేరి సఖులును దానును ఫలపుష్పములు గోయఁ బారి తిరిగి। యొకపుట్టలోన నెప్పారు
జ్యోతులు। రెంటిఁగాంచి వాటి ముంటఁ బొడిచె। కన్యముగుదగు మూఢవిఖద్యోతయుగమంచు। దైవవశమునఁ దనఁదమకియగుచు॥
క॥ జ్యోతులు ముంటం బొడిచిన। వాతుల నెత్తురులు గురిసె వసుధేశభటు। వ్రాతములకెల్ల నచ్చట। నాతరిమలమూత్రబంధ
మయ్యె నరేంద్రా॥ వ॥ వారలం జూచి రాజర్షియగు శర్యాతి విస్మితుండై యిమ్మారలీ యాశ్రమదూషణము సేయ నోపుదు రది
కారణంబుగా మీ పనుపు విరోధంబు సిద్ధించె నని పలుకు నవసరంబున దండ్రికి సుకన్యక యిట్లనియె॥ గీ॥ అయ్య యీ పుట్ట చేసువ

నాడియాడి। యుందుబో రెండుజ్యోతుల నేనుగాంచి। కంటకంబునఁ బొడువ రక్తంబు గురిసె। నేవిధంబున గురిసెనో తెలుపుమీవు.)వ॥ అనిన విని శర్యాతి భీతుండై కూతుం దోడ్కొని వల్మీకంబు కడకుం జని యందు లోఁదపంబు సేయుచున్న చ్యవనునిం గని తన నేర్పున నతని వలనఁ బ్రసన్నత వడసి తపసిచిత్తంబు నెఱింగి తన పుత్రిక నిచ్చి యెట్టకేలకుం బ్రతికినవాఁడై మునీశ్వరుని వీడ్కొని పురంబునకుం జనియె నంత॥) గీ॥ పరమకోపుఁడు మును భార్గవుఁ బతిఁ జేరి। మిగుల బనులయెడల మెచ్చఁ దిరిగి। యతని పర్ణశాలనా సుకన్యక యను। మగువ గొన్నియేండ్లు మనువు మనియె॥)వ॥ అంత నొక్కనాఁ డయ్యాశ్రమంబునకు వేల్పువెజ్జులయి న యశ్వినులిద్దఱు వచ్చిన వారలం బూజించి తన ముదిమి సూపి చ్యవనుం డిట్లనియె మీ కెమ్మున్న యాగభాగంబు లేని సోమపానంబు నేను గల్పించి యిచ్చెద సోమపానసమయంబునఁ బానపాత్ర మీకు నందిచ్చెద నా ముదిమి మానుపుం డని యిట్లనియె॥ క॥ నవకంబగు ప్రాయంబున। జవరాండ్రు గరంచు మేని చక్కఁదనంబుల్। శివతరముగఁ గృప సేయుఁడు। దివిజాధిప వైద్యులార దీవింతు మిముల్॥) అనిన నశ్వినీదేవతలు సంతోషించి సిద్ధనిర్మితంబయిన యామడుఁగున మునుఁగుమని పలికి॥) సీ॥ ముసలి తాపసి వట్టి మొగి నెత్తుకొనిపోయి ముగురు నా మడుఁగున మునిఁగి లేచి। వనితాజనుల కెల్ల వలపించు వారలై సుందరమూర్తులై సుభగులగుచుఁ। గమలమాలికలతోఁ గనకకుండలములు గాఁ బుష్పసాయకుతోడఁ బోలి తుల్యులై సూర్యతేజస్కులై యున్నవారలము వ్వురఁ బొడగాంచి ముగుదపాల। నందుఁ దెవ్వఁడొ మిటి వీఁడని యెఱుఁగలేక। గరితగావున నిజనాథుఁ గానఁ గోరి। సుభగవతులార నా నాథుఁ జూపుమనుచు। నశ్వినీదేవతలకు నయ్యబల మ్రొక్కె॥) వ॥ వారలా పతివ్రత నిజగరితనంబునకు మెచ్చి వయోరూపసంపన్నుండైన చ్యవనుం జూపి దంపతుల వీడ్కొని విమానారూఢులై వేలుపుల పోలికిం జనిరంత॥) సీ॥ యాగంబు సేయంగ నర్థించి శర్యాతి చ్యవనమునీంద్రు నాశ్రమము కడకుఁ। గూఁతురు నల్లునిఁ గొనిపోవ వేడుక వచ్చి పుత్రికెపుఁ బార్శ్వంబునందు। సూర్యతేజంబున సొంపారువరుఁ గని వీఁ డెవ్వఁడో దీనివిభుఁడు గాఁడు। చెల్లఁ జేయని పుత్రి సేసిన ప్రియములు మ్రొక్కులు నొల్లక మోము వాంచి। మాఱుమాటాడ దివిఁపమనసు తెలిసె। చ్యవనుఁ డధికుండు మునిజనసత్తముండు। భువనసన్నుతుఁ డతఁ డెందుఁ బోయె నాతఁ। డెట్లు వంచింపఁబడియె వీఁ డెవ్వఁ డబల॥) ము॥ తగవే ధర్మమె శీలమే కులజవై దర్పించి మోహింప నా। జగదారాధ్యునిఁ బుణ్యశీలుఁ దపసిన్ సాధ్వీమనస్సమ్మతున్। మగనిన్ మానిభుజంగుఁ బొందఁ దగునే మానంబు వాటింపఁ గాఁదగదే మర్గతిఁ ద్రోచి తేక తినవై తండ్రిం బతిం గూఁతురా॥) గీ॥ పద్మనయన మగఁడు ప్రాయంపువాఁ డయ్యె। గాపుఁ బెట్టి కొంతఁ గావ నేర్చుఁ। గపటిముసలితపసి గావంగ నేర్చునే। యువతి ముసలిఁ గూర్పుటొప్పదెందు॥) వ॥ అని పలికిన నప్పరమపతివ్రతాలలామంబు చిఱునగవు చెక్కుటద్దంబుల సిడిముడిపడం దండ్రి కిట్లనియె॥) క॥ నీ యల్లుఁడితఁడు భార్గవుఁ। డయ్యా జారుండు గాఁడు హర్షముతోడ। న్నెయ్యంబు సల్పుమంచును। నొయ్యలి సర్వంబు దండ్రితో వినుపించెన్॥) వ॥ అంత శర్యాతియు నప్రమత్తుండై కూతురిం గౌఁగిలించికొని గారవంబున నైచుపుగమ్మసదీవించె నంత భార్యాసహితుండయి చ్యవనుండు సనితనమామకు నయ్యాగంబు సేయించి యొక్కపాత్రంబున సోమభాగంబుఁ బట్టి నిజతపోబలంబున నశ్వినీదేవతల కిచ్చినఁ జూచి॥ క॥ కోపముతో దుత వాసవుఁ। డేపున మునిపై వవజ్ర మెత్తిన మఱల్। దాపసుఁడు వజ్రిభుజమున। నాపవి నిలిపెన్ జగంబు లాశ్చర్యపడన్॥) వ॥ ఇవ్విధంబున నశ్వినీదేవత లిద్దఱు సోమపానంబు లేనివారయ్యును చ్యవనసామర్థ్యంబునఁ బ్రాప్తభాగులై చనిరి శర్యాతికి నుత్తానబర్హియు నానర్తుండును భూరిసేనుండు నను ముప్వురు కొడుకులు గలిగి రందు॥) సీ॥ ఆనర్తునకు రైవతాహ్వయుం డుదయించె నతఁడు కుశస్థలి యను పురంబు। నీరధిలోపల నిర్మించె దెంపుతో నానర్తముఖవిషయంబు లేలెఁ। గనియెఁ గకుద్మిముఖ్యంబయిన నందనశతముఁ గకుద్మి విశాలయశుఁడు। తనకూఁతు రేవతి ధాతముందటఁ బెట్టి తగువరు నడిగెడి తలఁపుతోడఁ। గన్యఁ దోడ్కొని బ్రహ్మలోకమున కేఁగి। యచట గంధర్వకిన్నరులజుని మ్రోల। నాటపాటలు సలుపఁ గనవసరంబు। గాక నిలుచుండె నతఁ డొక్కక్షణము దడవు॥) అంత నవసరంబయిన నజునికి నమస్కరించి కకుద్మి యిట్లనియె॥) గీ॥ చాల ముద్దరాలు జవరాలు గోమరాలు। నీసుభాత్మరాలి కెవ్వఁ డొక్కొ। మగఁడు సెప్పుమనిన నుడిఁ జూచి పకపక। నవ్వి భూమిపతికి నలువ పలికె.) సీ॥ మనుజేశ దీనికై మదిలోనఁ దలఁచిన వారలెల్లను గాలవశగఁ జనిరి। వారల బిడ్డల వారల మనుమల వారల గోత్రంబువారి నైన। వినము మేదినిమీఁద విను మునీ వచ్చిన యీలోన నిరువదియేడు మార్లు। నొండొండ నాలుగు యుగములు సనియెనటుగాన ధరణికి నరుగుమిపుడు। దేవదేవుండు హరిబలదేవుఁ డనఁగ। భూమిభారంబు మాన్పంగఁ బుట్టినాఁడు। సకలభూతాత్మకుఁడు నిజాంశంబుతోడ। యువతిమణి నిమ్ము జనమణికున్నతాత్మ॥) వ॥ అని యానతిచ్చిన బ్రహ్మకు నమస్కరించి

భూలోకంబునకుం జనుదెంచి సోదరస్వజనహీనంబగు తననగరంబునకు రాజువచ్చి బలభద్రుంగాంచి రేవతీకన్యనతనికిచ్చి
నారాయణాశ్రమంబగు బదరికావనంబునకు నియమంబునఁ దపంబు సేయుటకుం జనియె.॥) క॥ నభగుఁడను మనుజపతికిని శు
భమతి నాభాగుఁ డనఁగ సుతుఁ డుదయించెన్। బ్రభులై వెలయుతలం పున। విభజించిరి భ్రాతలతని విత్తము నధిపా.॥) వ॥ అంత
నాభాగుండును బ్రహ్మచారియై తనతోడంబుట్టువులను ధనంబు పాలడిగిన వారలు దండ్రి చెప్పిన క్రమంబున నిచ్చెదమనిన
నాభాగుండు తండ్రియగు నభగుకడకుం జని విభాగంబు సేయుమని పలికిన నతండిట్లనె నంగిరస్సులు మేధగల వారలయ్యును
సత్రయాగంబు సేయుచున్నా రవ్విధంబున నర్హకర్మంబులు చోపకమూఢులయ్యెదరు వారలకు నీవును వైశ్వదేవసూక్తంబు
లు రెండెఱింగించిన నగవియనం బ్రసిద్ధికెక్కెడు వారలు దానంబు సేసి కృతకృత్యులై స్వర్గంబునకుం బోవుచు సత్రావసి
ష్టంబైన ధనంబు నీకిచ్చెదరని పలికిన నం దండ్రి వీడ్కొని నాభాగుండును నియట్లు సేసిన నంగిరస్సులు సత్ర పరిశేషధనంబు లతనికి
చ్చి నాకంబునకుం జనిరంత॥) క॥ అంగిరసులిచ్చు పసిఁడికి। మంగళమతిఁ జేయునృపుని మానిచి యొకఁడు। త్తుంగుఁడు జలదనిభాం
గుఁడు। ముంగలనిలుచుండి విత్తముం జేకొనియెన్॥) వ॥ వానిం జూచి నాభాగుండు దనకు మునులిచ్చుటం జేసె తనధనంబని పలికిన
నమ్మహాపురుషుం డిట్లను మీతండ్రి సెప్పిన క్రమంబు గర్తవ్యంబనిన నాభాగుండు నభగునడిగిన నతం డిట్లను యజ్ఞపరిశిష్టంబగు ధనం
బు దొల్లి మహామునులు రుద్రునకిచ్చిరది కారణంబుగా నాదిదేవుండు సర్వధనంబులకు నర్హుండనిన విని వచ్చి నాభాగుండు మ
హాదేవునకు నమస్కరించి దేవా యీధనంబు నీయధీనంబని మాతండ్రి సెప్పె నేనపరాధంబు సేసితి సహింపుమనవుఁడు భక్త
వత్సలుండగు నమ్మహాపురుషుండు నభగుసత్యవచనంబులకు నాభాగునిని జంబునకు మెచ్చి నీవు దప్పకఁ బలికితివి కావున సత్రప
రిశేషితంబగు ధనంబు నీకునిచ్చితినని పలికి యంతర్దర్శిత్వంబును సనాతనంబగు బ్రహ్మజ్ఞానంబును పదేశించి తిరోహితుండయ్యె
నివ్విధంబున॥) క॥ భువిలో నాభాగునికథ। ధవళమతిన్ దేపు మాపుఁ దలచిన మాత్రన్। గవియగు మంత్రజ్ఞుండగుఁ। బ్రవిమలగ
తిఁ బొందు నరుఁడు భద్రాత్మకుఁడై॥

❋ అంబరీషోపాఖ్యానము. ❋

వ॥ అంత నాభాగునకు నంబరీషుండు జనియించె నతనియందు జగదప్రతిహతంబైన బ్రాహ్మణశాపంబు నిరర్థకంబయ్యె నేమి
కారణంబున మరంతంబయిన బ్రహ్మదండంబువలన నితండు విడువంబడియె ననిన నప్పుడమి తేనికిట్లనియె॥) శా॥ సప్తద్వీ
పవిశాలభూభరము దోస్తంభంబునం బూనిసం। ప్రాప్తశ్రీయుతుఁడై మహావిభవసంపచ్చాతురిం గల్గియు। న్వ్యాప్తిం జెంద
కవైష్ణవార్చనల మేరం గాలముం బుచ్చుచున్। సుప్తింబొందక నెప్పె సజ్జనగరిష్ఠుండంబరీషుండిలన్॥) సీ॥ చిత్తంబు మధు
రిపుశ్రీపాదములయందుఁ బలుకులు హరిగుణపఠనమందు। కరములు విష్ణుమందిరమార్జనములందు శ్రవములు హరికథాశ్రవ
ణమందు। చూపులు గోవిందరూపవీక్షణమందు శిరము కేశవనమస్కృతులయందు। పదములీశ్వరగేహపరిసర్పణములందు కా
మంబు చక్రికైంకర్యమందు। సంగమచ్యుతనిజగుణసంగమందు। ఘ్రాణము సురారిభక్తాంఘ్రికములందు। రసనతులసీదళ
ములందు రతులు పుణ్య। సంగతులయందు నయ్యారాజచంద్రమునకు॥) మరియు నమ్మహీవిభుండు॥) సీ॥ ఘనవైభవంబున గల్మష
దూరుఁడై యజ్ఞేశుని సునజ్ఞాత్ముఁ గూర్చి। మొనసి వసిష్ఠాది మునివల్లభులతోడఁ దగిలి సరస్వతీతటమునందు। మేధతో బహువా
జిమేధంబులొనరించి గణుతింపరాని దక్షిణలు వెట్టి। సములోష్టహేముఁడై సర్వకర్మంబులు హరిపరంబులు గాగ నవనియేలె।
విష్ణుభక్తులం విష్ణునందుఁ గలంక మెడలమనసులం కెపెట్టి। సహిత రాజ్యవృత్తి విడువని వాఁడునై। యతఁడు రాజతపసి
యనఁగ నెప్పె॥) వెండియు నమ్మహాభాగవతుండు॥) క॥ హరియనిసంభావించును। హరియని దర్శించునంటు నాఘ్రాణిం
చున్। హరియనిరుచిగొనఁదలఁచును। హరిహరియనునంబరీషునలఘియె సాగఁదన్॥) వ॥ ఇట్లు పుణ్యచిత్తుండీశ్వరాయత్తం
డును నై యల్లనల్లన రాజ్యంబు సేయుచున్న సమయంబున॥) గీ॥ అతనికి హమ్మా నెహరులందుఁ గరులందు। ధనములందుఁ జేలీవ
నములందుఁ। మిత్రులందు బంధుమిత్రులయందును। బురములందు నంతిపురమునందు॥) వ॥ అంతఁ గొంతకాలంబునకమ్మేది
నీకాంతుండు సంసారంబు వలని తగులంబు విడిచి నిర్మలుండై యేకాంతంబున భక్తిపరవశుండై యుండ నారాచతపసికి భక్త
లోకవత్సలుండగు పురుషోత్తముండు ప్రతిభటశిక్షణంబును నిజజనరక్షణంబును నిఖిలజగదవక్రంబగు చక్రంబిచ్చి చని
యెనంత॥) క॥ తనతోడినీడకైవడి। ననురూపగు నాధ్యయైన యాత్మమహిషితో। జనవిభుఁడు ద్వాదశీవ్రత। మొనరఁగ హరిఁ
గూర్చి చేసె నొకయేఁటివరకున్॥) వ॥ ఇట్లు వ్రతంబు సేసి యావ్రతాంతంబున గార్తికమాసంబున మూఁడురాత్రులుపవసించి
కాళిందీజలంబుల సుస్నాతుండై మధువనంబున మహాభిషేకవిధానంబుల విహితపరికరసంపన్నుండై హరినభిషేకంబు సే

నీ నాలోకహితంబులై నగర్య బలుపు నర్పించి యుగ్గినా మోదంబులై నిత్యసుఖంబులు గాంచి యనంతరంబు॥ శా॥ పాంచే
తోప్రవహించు నమ్ము లోచనంబుల యంబులు మాపు నీ। హేంట ఘోర నిలు గాంచి నడిగొనడి హేమనాంగ గ్రంబులన్।
గ్రాలం గ్రాలు నిప్పులు నాలుగు దిక్కుల యుగ్రాలు నింపి రాజన్య గర్వంబు మిచ్చి ప్రభుమన్నించె నవకీర్తి॥
క॥ వైకల్పాంతప్రవరుండు। క్రతు నవనిధి క్షేత్రంబుల నింపు నిండుగ। లోకము పూర్వంబి దివిభుం డా కృతహర బాలలను
సేయుమనోజ్ఞగంధ॥ అయ్యవసరంబున॥ భూసురవరుండు దుర్వాసుండు సుత సోలమానుండై సమస్తమాగాధ్యాయసుం
డగు భూసురుండు। దుర్వాసుండ తేజంబు నిన్నవాసంబు చేర॥ వ॥ వచ్చి యమ్మునిపల్లజనుల బ్రహ్మస్థానంబు సేసి నిర్వాహం
బు ద్వాదశి యుక్తముగ ఉపవాసమున నిల్లు జేసి పారణ సేయ నిచ్చగించి నమ్మహాత్మునుం
బోషించి భోజనంబునకు నంగీకరించి నిర్మలంబగు కాళిందీజలంబుల జలకమాడ ధ్యానంబు సేయుచునుండి గెలిచి రాకుండిన
నిన యుమహా ద్వాదశి యగు ద్వాదశి యందు పారణ సేయవలయునని యందుఁ బ్రాహ్మణాజ్ఞఁ గ్రమమునఁ దోషంబునకు శంకించి
విద్వజ్జనంబులఁ రావించి వారలను ప్రశ్నించి॥ క॥ మునీంద్రుఁ డిప్పుడు వచ్చె తెలియుచున్న మును ద్వాదశి యుండెను గొనఁ దెలియా॥ మున
పారణ యుక్తలయొ। వినుఁడు కర్మంబైన ధర్మ మిది మొదటియా॥ అని పలికిన నా రాజునకు బ్రాహ్మణ జనులిట్లనిరి॥ గీ॥ అతిథి
ప్రాయి రాకముందుగ నిపుడు యోగ్యానుశీల పారణంబు మాని బాడిగ మాని తీర్థోదకంబున సలిలపారణంబు
బు నమ్మతంబు॥ వ॥ అని ధర్మసందేహంబు వాపిన నా రాజర్షి శ్రేష్ఠుండు మనంబున హరిఁ దలంచి ఉదకపారణంబు సేసి జలం
బులఁ ముట్టి గనక పవిత్రాక్షతైన సహాయచున్న సమయంబున॥ సీ॥ యమునా తీరంబు నుండి సద్గుణంబులఁ తనర్చి పద్ధతిగా రాజున్ సేవించ
రాజర్షి తపోధనుండు బుద్ధిలో నూహించి భోజనంబు చేసెనో యని కోపించి దేహము మండిపడ నాగ్రహించి। రోషించి నయనాంబు లిరు గన్నులును
గనీసి మహాత్ముఁ డౌర్వరంబు నిజమహాత్మ్యంబున గాంచి నెంట జటాజూటంబు పెరికి భూమిపై నేసిన నక్రమంబున గరికలును బుట్టి
డి దివ్యశక్తి కృత్యయను సేన పుట్టి యడుగిడి నిప్పులు రాలఁ బెనచినట్లి నడచి నేనుదోషి నన్నుఁ జంపనేల వరా నడచుచు॥
చ॥ పెను పెను బొబ్బలు సెట్టుచు నుదీర్ఘకరంబునఁ శూలమెత్తుకొని। పాయఁ బారక నిలువరింపఁ దరమరి సెరిపి పట్టి సంహరింప
చుఁ। జగమును కలఁచుచు గాని దారుణస్వరూప యగు కృత్య। కరంబున శూలము హస్తమునఁ గొని సమీపించి ఇంచె రాజు
పైన్॥ క॥ కాలానల సన్నిభమై జ్వాలా ముఖహస్తయగుచు నుజ్జృంభించి। న్నలంబునఁ బ్రోవుచు। దానిని మహా
కృత్యను జవసల్లభం జేసెన్॥ గీ॥ అప్పు డా రాజమోళికి హరి విశ్వరూపుండు। వెండి దాపు సేయ వేదబంబు। చక్రమై యమగుచు
చక్రంబు బంధించి వచ్చు నదిగొని భ్రశయ విస్ఫులింగము॥ వ॥ వచ్చి యమ్మునీంద్రుని కృత్యను దహించి నిలిచి నదిక మునిని వెంటఁబడిన
మునినాథుఁ డేమి సేయుదునని పొచ్చి సనదియు న్యాసంబు వెనుక నవవానలంబు చందంబున వెంట సోచ్చె మునియుఁ॥ మ॥ భయసంభ్రాంత
స్వాంతుఁడు మునీంద్రుండు సారసంబులోనచ్చు మహేద్రిగుహ। నావ్యార్కఁ దివి వారిధి దిక్కులకుం బోవ దిగ్వలయంబు బోవు జొక్కి వెరవఁ గ్రుంకి నం
గ్రంగ నులఁ బోవుచుఁ గేడించి ప గేడించు నెందు హా పరిగా దాపున వెంట నంటె హరి చక్రంబు దుర్వారమై॥ శా॥ ఏలోకంబున కైన
వెంటఁబడి తోనే తెంచు చక్రానల జ్వాలల్ మానుపువారు లేమి జనదేవ శ్రేష్ఠుల లోకేశు వాఁ। లోకింపఁ దాత విశ్వజన
నవ్యాపార పారీణ రే। మంటి రేఁచుచుఁ గావవే కమలజ చక్రంబు నివారింపవే॥ అనిన బ్రహ్మ యిట్లనియె॥ మ॥ కరమర్థిం ద్విపరార్ధ
సంజ్ఞగల యీ కాలంబు గాలాత్ముఁడై। సౌరగతిన్నిండఁ జేసి లోకములనా లోకించి భూముల్ డెప్పఁడో। పరిపూర్తిం గను
శ్రీ పదాంబుజములు కల్పాంతము బాసంగా జేయునా। హరిచక్రంబు నిన్ను కనస్య దోషి దుష్టంబుగా నేర్చునే॥ గీ॥ ఏను భవుఁ
డును భూదేవతా మనుప్రజాపతులు భూసుర భూత పతులు శిరసు। లందుఁ గారుణ్యంబుల తమ యాజ్ఞల గద్ధితం బంచు భూరి కా
ర్యమంతులఁ సుచు॥ వ॥ కావున సుదర్శనాది వారణంబునకు నోపనని పలికిన దుర్వాసుండు కైలాసంబునకుం జను దెంచి
శరణాగతుఁ గాచు నిలంబు దేవా లేడు గిరిజాధినాథ మహాదేవుఁ డిట్లనియె॥ సీ॥ విను మయ్య శంకర శ్రీ యుగాది శ్రేష్ఠగుణి యందు
జనుల రాశిచేద కోశములు పెక్కు। వేల సంఖ్యలుగా గూడి వేళలతోఁ గ్రాంగి నగుచుం జనుచుం జనుచుండురు। నే బ్రహ్మాది దేవా దిక్పాల
నేమంచుచున్నార మేము దేవులు మును లెంద్రసుతులు। నారదుఁడు జడుఁడు సనత్కుమారు కపిలుఁడును మరీచ్యాదుల
ఖిలసిద్ధులును నీశ్వరు వహా మెవ్వరు నమాయ। తెలుగలేము మాయలమిట్టి పనుచు। సర్వేశుని నాథు నాయుధ శ్రేష్ఠంబు। దొలఁగఁ
జేయమా కుమరశ్రమంబు॥ వ॥ మునీంద్రా నీవు నమ్మహాత్ముని శరణంబు వేఁడుమా తండు మేలు సేయంగల వాఁడని పలికిన నీశ్వరుని
వలన నిరాశుండై దుర్వాసుండు వైకుంఠనగరంబునకుం జని॥ శా॥ ఆ వైకుంఠములోని నిగ్గంగి నాట సింహాసనంబుపై లక్ష్మీ దా।

నేవర్ణ మెల్లనగమ్య భావణములన్ గ్రీడింపఁబుణ్యుల్ హరిన్। దేవాధీశ్వరుఁగాంచియో వరదయో దేవేశయో భక్తర। క్షాపిద్యాపరతంత్రమానసుఁగ దేచ క్రానలజ్వాలలన్॥) ఉ॥నీమహిమార్ణవంబుమదినిక్కముఁగానెఱుఁగంగలేకనీ। క్షే మంబువచ్చెఁదాసునకుఁబిచ్చతనంబున నెగ్గుజేసితి। న్నానఁ అపుణ్యసహింపుమటనారకుఁడైనమనంబులో భవ। న్నామము చింతసేసిననంతసుఖస్థితి నొందకుండునే॥) వ॥అనిపలికి పాదకమలంబులకు మ్రొక్కి లేవకనున్న దుర్వాసునింగని హరియి ట్లనియె।) చ॥చలమునబుద్ధిమంతులగుసాధులు నాహృదయంబులీలఁదొం। గిలిగొనిపోవుచుండుదురకిల్బిషభక్తిలతాచయం బులన్నిలువంగబట్టికొట్టుదురు నేరుపుతోమదకుంభికైవడిన్। వలలకుఁజిక్కి భక్తజనవత్సలతంజనుచుందుఁదాపసా॥) గీ॥ నాకు మేలుగోరు నాభక్తుఁడగువాఁడు। భక్తజనులకేను పరమగతియు। భక్తుఁడెందుఁజనినఁబఱతెంతు వెనువెంట। గోవువెం టఁదగులుకోడెభంగి॥ అదియునుంగాక॥) గీ॥తనువుసువుపిడిచితనయులఁజుట్టాల। నాలివిడిచిసంపదాలివిడిచి। వచ్చి నాని యన్యమెన్నఁడు నెఱుఁగని। వారివిడుతనెట్టివారినైన॥) క॥పంచేంద్రియముల కెఱకుల। వంచించి మనంబునందు వరమతులు ప్రతిష్ఠించిపహింతురునన్నను। మంచివరుల్ బుణ్యసతులుపఁజగినభంగిన్॥) క॥సాధులుహృదయము నాయది। సాధుల హృదయంబు నేను జగముల నెల్లన్। సాధుల నేనే యెఱుఁగుదు। సాధులెఱుంగుదురు నాదుచరితము విప్రా॥) గీ॥ భాగుణీసురుల కుఁదపము విద్యయు రెండు। ముక్తిచేయుచుండు మదముతోడ। దుర్వినీతులైన దుర్జనులకు మీఁదు। నిదియుఁగీడుగాక నేలయుం డు॥) క॥నాతేజము సాధులలో। నాతతమైయుండు వారినలచుకుజనులన్। హేతిక్రియఁభిరిసిచ్చును। చేతోమోదంబుచెఱచు సిద్ధము సుమ్మీ॥) క॥అదెపో బ్రాహ్మణ నీకును। సదయుఁడు నాభాగసుతుఁడు జనవినుతగుణా। స్వముఁడిచ్చునభయమాతని। కు దిసంతసపడివేడుమా శరణంబున్॥) మ॥అని శ్రీవల్లభుఁడానతిచ్చినసహేలాహ్యచ్చక్రకీలావళీ। జనిత్యాయాసుఁడు నిర్వికా సుఁడుదితస్వాంతుండు దుర్వాసుఁడల్లన నేతెంచిన భక్తిఁగాంచెఁగరుణాలావణ్యవేషున్విదో। షునయోదారమనీషుసం జుమితభాషున్నంబరీషున్వెసన్॥) వ॥కనిదుఃఖితుండై సహేవల్లభుపాదంబులువట్టివిడవకున్న నానరేంద్రచంద్రుండు చ రణస్పర్శనంబునకు నోడుచుఁగరుణారసభరితహృదయుండై హరిచక్రంబుహృదయంబునఁనిట్లని స్తుతియించె) సీ॥నీవపా వకుఁడవు నీవ సూర్యుండవు నీవచంద్రుండవు నీవ జలము। నీవ నేలయు నింగినీవ సమీరంబు నీవ భూతేంద్రియనికరములును। నీవ బ్రహ్మంబును నీవ సత్యంబును నీవ యజ్ఞంబును నీవ ఫలము। నీవ లోకేశులు నీవ సర్వాత్మవు నీవ కాలంబును నీవ జగము। నీవ బహు యజ్ఞభోజివి నీవ నిత్య। మూలతేజంబు నీవ నేమ్రొక్కువాఁడ। నీరజాక్షుండు చాలమన్నించు నట్టి। శస్త్రముఖ్యమ కావవే చా లు మునిని॥) మ॥హరిచే నీవు విసృష్టవై చనగ మున్నాలించి నీధారలన్। ధరణిన్ వ్రాలుట నిక్కమంచు మును పేర్దైత్యేంద్ర సంఘంబులన్। శిరముల్ పాదములున్ భుజాయుగళముల్ ఛేదింపదంగంబులన్। యొరలన్ ప్రాణసమీరముల్ గదలు నీ యుద్ధంబులం జక్రమా॥ గీ॥కలఁగినిద్రవోవఁగలలోనవచ్చిన। నిన్నుఁజూచిదీర్ఘనిద్రవోదు। రసురవరులు శయ్యలందున్న సతులు ప్రభాతమందు లేచిపలువరింప॥) ఉ॥ చీకటివాపుచున్వెలుఁగు సేయుచుసజ్జనకోటి నెల్లస। శ్రీకుల జేయునీ రుచులు చెల్వగధర్మసమేతులైనరున్। వాకుననిట్టినట్టిదనివర్ణన సేయవిధాత నేరఁడు। స్తోకమనీమహోమహిమదోషనివారిషశాప రాద్యమే॥) గీ॥కమలలోచనుండుఖలులశిక్షింపంగ। బాగుసేయనీవుపాలుపడితి। వైననింకఁజాలు నాపన్నుఁడైయున్న। తప సిగావునీవు ధర్మవృత్తి॥) వ॥అనిపలికి కేలుదమ్మిదోయి నొసటంగదియించియిట్లనియె॥) గీ॥ ఏనమస్కరింతు నింద్రశాత్రవధూ మ। కేతువునకు ధర్మసేతువునకు। విమలరూపమునకు విశ్వదీపమునకుఁ। జక్రమునకు గుప్తశక్రమునకు॥ అనిమరియు నిట్లనియె॥ గీ॥విహితధర్మమందు విహరింతునేనియు। నిష్టమైనద్రవ్యమిత్తునేని। ధరణిసురుఁడుమాకుదైవతంబగునేని। విప్రునకుశుభం బు వెలయుగాక॥) క॥అఖిలగుణాశ్రయుఁడగుహరి। సుఖియైనాకొలువువలనఁజొక్కెడినేని। న్నిఖిలాత్మమయుండగుటసు సుఖమందుంగాక భూమిసురుఁడిప్పెళన్॥)వ॥ అనియివ్విధంబున నంబరీషుండు పుడమిఱేని వలన మన్నించి తపసికిఁదాహంబు నొందింపక రక్కసులగొంగ చక్రంబు తిరిగి చనియె నంత దుర్వాసుండు శాంతింబొంది మెల్లని మాటల నారాజుం దీవించి యి ట్లనియె॥) మ॥నరనాథోత్తమ మేలుసేసితి కదా నాతప్పు మన్నించి శ్రీ। హరిపాదాబ్జములెంత ముట్టఁగొలుతే యాశ్చర్యమా నైనచో। ననుఁదంత్రీనిమబోటిసాధులసదాఁనై యిచ్చుటల్ గాచుటల్। నారదినైజగుణంబులై సరసవచ్చుంగా జెమి త్రాకృతిన్॥ అదియునుంగాక॥) మ॥ఒకమాటెవ్వని పేరుకర్ణములలో నొయ్యారమై సోకినన్। సకలాఘంబులుపల్లటిల్లి తొలఁగున్ సభ్రాంతితోనట్టిస। త్సుకరుస్మంగళతీర్థపాదుహరివిష్ణున్ దేవదేవేశుదా। నకలంకస్థితిఁగొల్తుభక్తులకు లేదభ్రష్టం

ఋగాజాగ్రణీ॥) మత్తకోకిల॥ తప్పులుం గొని చక్రపావకదాహమున్ బెడఁబాపితో । నొప్పు నెప్పు భవద్దయారస మెటాన రేశ్వ
రప్రాణముల్ । చెప్పు మున్ను నఁబోయి క్రమ్మఱఁ జేరెదన్యుఁడనై తిటీ । కెప్పుడుం శుభ మేను గోరెద నింక బోయెద భూవరా॥
క॥ అనిన విని రాజముఖ్యుఁడు । మునివల్లభుపాదములకు మ్రొక్కి కడున్ మన్నన సేసి యిష్టభోజన । మునవ్రుగ్గఁ బెట్టించి తృప్తుఁ
య్యెన తండ్రుల్ ॥) మరియు నమ్మునీంద్రుం డిట్లనియె ॥) శా॥ కంటిన్నేఁటికి నిన్ను నీ వచనముల్ గర్ణద్వయింబ్రీతిగా । వింటిన్నన్నము
గొంటి నీగృహమునన్ వేడ్కన్ ఫలంబందెనే । మింటం బోయెడ నీచరిత్రమమరుల్ మర్త్యుల్ సుఖాసీనులై । మింటన్ మేది
నిసన్నుతింపఁగలరీ మీ దన్న రేంద్రాగ్రణీ॥) వ॥ అని చెప్పి దుర్వాసుండంబరీషుని దీవించి కీర్తించి మింటి తెరువున బ్రహ్మలోక
మునకుం జని మునీశ్వరుండు తిరిగి చను వేళకు నొక సంవత్సరంబు నిండి వ్రతంబు పరిపూర్ణంబయిన॥) గీ॥ అవనిసురుఁడు గుడు
వనది పవిత్రంబైన । వంటకంబు భూమివరుఁడు గుడిచె । నవసి మెలుగు మాన్పఁ దానెంత వాఁడను । హరికృపామహత్త్వ మను
చుఁదలఁచి॥) క॥ హరిఁ గొల్చు చుండు వారికిఁ । బరమేష్ఠి పదంబు మొదలు పరభోగంబుల్ । నరకసమంబ తలంపున । ధరణీరా
జ్యంబుతోడి తగులము మానెన్॥) ఇట్లు విరక్తుండై ॥) గీ॥ తనకు సదృశులైన తనయుల రావించి । ధరణిభరము వారిఁ దాల్పఁబం
చి । కాననంబు సొచ్చి కామాది విజయుఁడై । నరవిభుండు హరిసమానుఁడగుచు॥) క॥ అయ్యంబరీష చరితము । తియ్యంబున వి
న్న జనుఁడు వదీసంపన్నుండై యుండును భోగపరుండై యుండును నరుఁడు పుణ్యుఁడై యుండు నృపా॥) వ॥ వినుమయ్యంబరీ
షునకు విరూపుండును కేతుమంతుండును శంభుండను వారు మువ్వురు కొడుకు లందుఁ గేతుమంతుండును శంభుండును హరిం
గూర్చి తపంబు సేయువారై వనంబునకుం జనిరి విరూపునికిం బృషదశ్వుఁడును బృషదశ్వునకు రథీతరుండు న్మహాత్మునికి సంతతి
లేకున్న నంగిరస్సను మునీంద్రుండు తని భార్యయందు బ్రహ్మతేజోధనులయిన కొడుకులం గనియె వారలు రథీతర గోత్రులును

ఇక్ష్వాకువంశానుక్రమము.

నాంగిరసులను బ్రాహ్మణులునై యితరులందు ముఖ్యులై ప్రవర్తిల్లి రని చెప్పి శుకుం డిట్లనియె॥) క॥ ఒకనాఁడు మనువు దుమ్మి
న । వికలుఁడు గాక తని ఘ్రాణరంధ్రము వెంటం । బ్రకటయశుఁ డిక్ష్వాకుఁడు నకలంకుఁడు పుట్టెఁ గవికులాధీశుండై ॥) సీ॥ ఇ
క్ష్వాకునకుఁ బుత్రులేల మిఁబుట్టిరి నూర్వురమర వికుక్షియు నిమియు దండకుండును నాతని పెద్దకొడుకులు మువ్వురార్యావర్త
మందు హిమాచలంబు । వింధ్యాద్రి మధ్య మూర్వీమండలము కొంత నేలిరి యిరువదియేగురొక్క । పొందుగ నా తూర్పు భూమి
పాలించిరి యందఱుపడమటికధిపులైరి । యున్న నలుబది యేడ్గురు నుత్తరోర్వి దక్షిణోర్వియుఁ గాంచిరి తండ్రి యంతనష్ట
కా శ్రాద్ధ మొనరింతు ననుచు నగ్రసుతు వికుక్షి నిరీక్షించి శుద్ధమైన । మాంసఖండంబు దెమ్మనె మహితయశుఁడు ॥) మ॥ అగు
గాకంచు వికుక్షి వేఁటసని ఘోరారణ్యభూమిందగన్ । మృగసంఘంబులఁ జంపి విట్టలసి తా మే నెల్లఁ బోనాకటన్ । సగమై
యొక్క శశంబు పట్టి తిని శేషంబైన మాంసంబు శీఘ్రగతిం దండ్రికిఁ దెచ్చి యిచ్చె నకలంకస్ఫూర్తి వర్తిల్లగాన్ ॥) తరల॥ కుల
గురుండు వసిష్ఠుఁడంత వికుక్షికుం డెఱుఁ గింటిలో । పల నెఱింగి యవర్హమంగిలి పైతృకంబొనరింపఁగా । వలదు వీఁడు మహాత్మకుం
డనఁ బానితండ్రి యువాని జెం । తలను జేరఁగనీక దేశము దాటి పోనడఁచెన్ వడిన్ ॥) గీ॥ కొడుకు వెడలఁ గొట్టి గుణవంతుఁ డిక్ష్వా
కుఁ । డా వసిష్ఠుఁ డేమి యానతిచ్చె । నది యొనర్చి యోగియై వనంబునఁ గలేఁ । బరము విడిచి ముక్తిపదము నొందె ॥) చ॥ జనకుఁడు
ముక్తిఁ బొందన యశాలి వికుక్షి శశాదుఁడంచు భూ । జనులు నుతింప నీ ధరణిచక్రము శేషము నేలి యాగముల్ । గొనకొని చేసి
శ్రీహరిఁ గూర్చి పురంజయ పుత్రుఁ గాంచె నే బేర్కొనియమ్మ హేంద్రవాహుఁడు కకుత్స్థుఁడునంచును వానిలోకముల్ ॥) సీ॥
కృతయుగాంతంబున దితిసుతామరులకు రణమయ్యె నందుల రాక్షసులకు । నమరవల్లభుఁ డోడి హరితోడఁ జెప్పిన జలజనేత్రుఁ
డు పురంజయుని యందు । వచ్చి నే నుండెద వాసవ వృషభంబవై మోపు నిపక్కనమరవిభుఁడు । గోరాజమూర్తి కకుత్ప్రదే
శంబున నా పురంజయుఁ డెక్కెనంత నతఁడు । విష్ణు తేజంబు దన యందు విస్తరింప । దివ్యచాపంబు చేపట్టి దీర్ఘ నిశిత । బాణములఁ
బూని వేల్పులు ప్రస్తుతింప । నంతఁ గాలాగ్ని చాడ్పున నని కినడచె ॥) చ॥ సదదిశ రావళిం దనుజనాథుల మేనులు చించి శాంతము
ల్ । తొడితొడిఁ ద్రుంచి కాలుపురిత్రోవకుఁ గొందఱిఁ బుచ్చి కొందఱిన్ । వడి నురగాలయంబున నివాసము సేయఁగఁ ద్రోలి
యాతనమ్మి రడక విశాచకేంద్రులపురంబులు గూల్చె పురంజయాఖ్యతన్ ॥) వ॥ ఇవ్విధంబున శశాదపుత్రుండు రాక్షసులపు
రంబులు జయించిన కతనంబున పురంజయుండును వృషభరూపుండైయింద్రుండు వాహనంబగుటం జేసి యింద్రవాహుం
డని మూపురం బెక్కి రణంబు సేసిన కారణంబునఁ గకుత్స్థుండన నీ మూఁడు నామంబులఁ బ్రసిద్ధి కెక్కి దైత్యుల ధనంబులన్

ద్రునికి చ్చెనస్వారంజయుఁడు పుత్త్రుండు నేననస్వతనికి పుత్త్రుండు పృథుండు పృథునకు విశ్వగంధుండు విశ్వగంధునకుఁ జంద్రుండు చంద్రు
నకుండు యువనాశ్వుండు యువనాశ్వతనూభవుండు శబస్తుండతండు శాబస్తినామనగరంబు నిర్మించె శబస్తతనయుండు బృహ
దశ్వుండు బృహదశ్వునకుఁ గువలయాశ్వుండు దాన రేంద్ర చంద్రుండు) క॥ లావుమెఱసి యిరువదియొక । వేవురు నందనులు దా
ను వీరుఁడతఁడు భూ । దేవు నుదంకుఁడు వనుపను । రావహులు దైచంపె నుంధునమరాబంధుల్) వ॥ అదికారణంబుగా ధుంధుమా
రుండన నెగడెనయ్యసురముఖానలంబునఁ గువలయాశ్వకుమారులందఱు భస్మంబులైరందు దృఢాశ్వుండును కపిలాశ్వుం
డును భద్రాశ్వుండునను వారలు ముగ్గురు వికిరం దృఢాశ్వునకు హర్యశ్వుండును హర్యశ్వునకు నికుంభుండును నికుంభు
నకు బర్హిణాశ్వుండును బర్హిణాశ్వునకుఁ గృశాశ్వుండును గృశాశ్వునకు సేనజిత్తు సేనజిత్తునకు యువనాశ్వుండు జనియించె
నతండు గొడుకులు లేక నూర్వురు భార్యలుండాన నునివ్వె అవడియుండె నా రాజునకు మునులుం గృపఁ జేసియిం ద్రునిఁ గూ
ర్చి సంతతికొఱకై నైంద్రయాగంబు సేయించిరందు) సీ॥ భూమీశు భార్యకుఁ బుత్త్రలాభమునకై పోయి తలంపున భూమిసుర
లు । జలము నుమంత్రించి జలకలశము దాఁచిరి యమ్ముతోఁ గూడి నిద్ర నొంవ । ధరణీశ్వరుఁడు నీరు దప్పితో నారాత్రి ధృతిలే
క యజ్ఞమందిరముఁ జొచ్చి । యా నీరు ద్రావిననంత మేల్కని వార లెవ్వఁడు ద్రావెనీ రెందుఁబోయె । ననుచు రాజు ద్రావుట
తయు భావించి । యెఱిఁగి సోద్యమందియీశ్వరాజ్ఞ । యెవ్వఁడోపుఁ గడవ నీశ్వరుననఁ । సారమనుచు నేది కార్యమనుచు ॥)
వ॥ వారలు మఱిఁ బరిచుండ నంతఁ గొంతతడవునకు యువనాశ్వునికడుపు వ్రక్కలించికొని చక్రవర్తి చిహ్నంబులు గలకుమా
రుండు జన్మించి తల్లిలేనికతంబునఁ గుడుపునకు లేక నేడ్చుచుండ నింద్రుండు వచ్చి శిశువునకు నాకలిదీరుకొఱకు వాని నోటం దన
ప్రేలిడి నంద్రా వెడికతంబున వాని పేరు మాంధాత యని నిర్దేశించి చనియె నివ్విధంబున ॥) గీ॥ కడుపు వగలముద్దు కొడుకు జన్మిం
చిన । ధీరుఁ డన్యోదం ద్రిదేవవిప్ర । కరుణవల్లఁ గాదె కడిచి దైవములావు । కలుగువాఁడు బ్రతుకుగాక చెడునె ॥) వ॥ ఇట్లు బ్ర
తికియున్న యువనాశ్వుండు గొంత కాలంబునకుఁ దపంబు సేసి సిద్ధింబొందెనంత ॥) సీ॥ పడమట నుదవెడు బాలచంద్రుని మా
డ్కిఁ బూర్వపూర్వకవృద్ధిఁ బొందె బాలుఁ । డల్లనఁ బరిపూర్ణుఁ డై రావణాదిరిపుల రాజవసులు । దండించి త్రసద
సస్యుఁ డంచును శక్రుఁ డంకింప శూరుఁడై యఖిలదేవ । మయునతీంద్రియు విష్ణుమాధవు ధర్మాత్ము నజుని యజ్ఞాధీను నా
త్మఁ గూర్చి । చేసి క్రతువులు భూరిదక్షిణలనిచ్చి । ద్రవ్య యజమాన విధిమంత్ర ధర్మ యజ్ఞ । కాలబుత్విక్ప్రదేశ ముఖ్యంబు లెల్ల । వి
ష్ణురూపంబులను చు భావించె నతఁడు ॥) క॥ బలిమి నడంచుచు నరులం । జలి వెలుఁగు న్వేఁడి వెలుఁగు జయచోటెల్లన్ । జలరుహ
నయనుని కరుణను । జెలువుగ మాంధాత యేలె సిరి నిండారన్ ॥) వ॥ అంత రాజు నకు శశిబిందు కూఁతురగు బిందుమతి యందుఁ బు
రుకుత్సుండును నంబరీషుండును ముచుకుందుండునను వారు ముగ్గురు కొడుకులు నేబండ్రు కూఁతులుం జనించి పెరుఁగుచున్నయెడ ॥
సీ॥ యమునాజలములలోనన తపముఁ జను సౌభరి తపము సేయుచు జలస్థలములందుఁ । బిల్లలు దన ప్రాణవల్లభయును గూడి మెలఁ
గ నానందించు మీనరాజుఁ । గనుఁగొని సంసారకాంక్షియై మాంధాత నొక కన్య నడుగన్నృపోత్తముండు । దరనాకర్షిత్తుమవ్వయం
వరమునఁ జేకొనుమన వృద్ధుననుఁ జూచి యీ వనాంగి । యేలె ముసలి గూరునిట్టువడఁ కెడి । వాఁడ జాలన రెపె వాని మొఱులఁ
గి యుఖిసియు లేని శిఖలుండగరగింపఁ । జాలదిగి దికొనును పాయమెట్లు ॥) అదియునుం గాక ॥) గీ॥ బాలపుప్పఁ బోణి ప్రాయం
పు వానిని । జెన్ను వానిధనముఁ జేర్చువాని । మఱిగె నేనికొంత మఱుఁగుగా కెదిరిఁద । న్నెఱిఁగి ముసలితపసి నేలమఱుఁగు ॥) వ॥ అ
నివిచారించి సౌభరి తపోబలంబునం జేసి ముసలితనంబు విడిచి వెలద్రా యంపు కొమరుండయి యలంకరించికొని మంకట
నిలువంబడిన మాంధాతయు గన్నియలనగరుగాఁ జికొనియున్న వారికి సెలవు సేసిన వాఁడ కమ్మనీం ద్రుని నారాజపుత్త్రికలు
న్న తెఱకుం గొనిపోయి చూపిన ॥) ఉ॥ కోమలులార వీఁడు నలకూబరుఁడో మరుఁడో జయంతుడో । యేమని విచ్చి వీనిఁ దడ వేల వ
రింతుము నేము నేమనుచుం । గాముని నాథుఁ జూచి చలి గాత్ర్యులై సౌభరి వరించిరా । భామలందఱుం గుసుమ బాణుఁ కుషీ
యనిఘంట వ్రేయఁగన్ ॥) ఇట్లు రాజకన్యకలనంకరిం జేకొని సౌభరి నిజతపఃప్రభావంబున ననేక లీలావినోదంబులు గల్పిం
చి యుండె ॥) సీ॥ గృహారామములయందుఁ గుసుమవల్లులయందుఁ గోలాహలంబైన నక్కొలఁకులగముఁ । గలకంఠ శుక మధుకర ని
నాదముల శృంగారియములయిన వనభూములందు । మణివేదికలయందు మహనీయ పర్యంక పీఠ లీలాశైలవిపినములందు । శృంగా
రవతులగు వనితలు వలపు రతిరసాంచు సేయ సుస్థలములందు మాల్యానులేపనువస్త్రహార । భూషిసంపదనిష్టాన్న భోగ
ములు కనుమీఱఁ బాటపూటకు నిత్యకొంత వేలుపు దాల్చి రాజకన్యలనందఱురతులఁ దేల్చె ॥) క॥ పంక్తిరథ రాజముఖులెల్ల

నొక్కఁడు మగఁడయ్యుఁ దనియఁ డండ్రు మునీంద్రుం। డొక్కఁడు ఘృతధారలచే। నక్కజమై తృప్తిలేని యనలుని భంగిన్॥ ఇ
వ్విధంబున॥ ఆ రామంబున మునివరుఁ। డా రామలతోడ బహువిహారపరుఁ డై। గారామున లఁకనకట్లు। సో రాములు సేసి
కొన్ని సంవత్సరములు పుచ్చెన్॥ వ॥ అంత నొక్కనాఁడు మేదినీవల్లభోత్తముండగు మాంధాత మునీశ్వరుం డెంపు వోయెఁ గూఁ
తు లెక్కడ వెలజడిపడుచున్న వాఁ గలో యని తలంచి వెదకవచ్చి యొక్క మహానగంబున మణిమయ సౌధంబులం జక్రవర్తి
యుం బోలెఁ గ్రీడించుచున్న తాపసరాజుం గని సంతసించి వెఱఁగుపడుచున్న నలంబొందె మెల్లనఁ గూఁతులఁ బొడగని సత్కరించి
యుల్లసిల్లె॥ క॥ నాతోడి లారి మీపతి। మీతోడి సపత్నులయెడల మేలేయనుచున్। నాతోడి సనాతోడిదె। తాతా మేలనుచు ననిరి
తనయలు వరుసన్॥ వ॥ అంతఁ గొంత కాలంబునకు భాగ్యాచర్యుండగు సౌభరియే కాంతంబునఁ దన్నుఁ దానె చింతించికొని
మీనమిథునసంగదోషంబున నంగాపురంబు దనకు నగుపడుటయుఁ దెలిసి పశ్చాత్తాపంబున నిట్లనియె॥ మ॥ ఉపవాసంబుల డయ్యు
టో విషయసంయోగంబు వర్జించుటో। తపముం బూనిచరించుటో హరిపదధ్యానంబున నిల్చుటో। యపలాపంబున నేలఁ
బొందితి హతంబయ్యెం దపంబెల్ల నీకపట స్త్రీపరిరంభముల్ మునులకుం గైవల్యసంసిద్ధులే॥ చ॥ మునియటఁ దత్త్వవేదియట
మోక్షముగాని సుఖంబు లెవ్వియుం। జనదట కాంత లేఁబదట సౌధచయంబట వాసదేశముం। దనయులు నైదు వేలట నిదాన
మునీ నకటుంబి సౌఖ్యముఁ। గనుఁగొనుట చెల్లరే నగవు గాక మహాత్ములు మెత్తురే॥ గీ॥ తపము సేయువాఁడు తత్త్వజ్ఞుఁ డగు
వాఁడు। నెలమి మోక్షమిచ్ఛయించు వాఁడు। నేకతంబు విడిచి యెవ్వడ నేరడు। కాపురంబు సేయుకరటిసపసి॥ వ॥ అని మఱియుం
చితసుఁ డానచింతించికొని తపోవేషంబులు వేదింపుచు నిహపరసాధకుం డై కాపురంబు విడిచి సతులుం దానును వానప్రస్థ
ధర్మంబున నడపికొంచు ఘోరతపంబు సేసి శరీరము గుదియించి యగ్నిసహితుం డై పరబ్రహ్మంబు సొచ్చె నంత॥ క॥ మునిపతి వన
మునకుఁ జేగిన। వనితలు తోనరిగి ప్రాణవల్లభు గతికిం। జనిరి వెనుదగిలి పిడువక। ననలమునను శిఖలు నిలువ కరిగిన భంగిన్॥ వ॥
అంత మాంధాత పెద్దకొడుకగు నంబరీషుండు వాని పితామహుండగు యువనాశ్వునకుఁ బుత్రుఁడుగా వల
యున్న ... యువనాశ్వుండతనికి హరితుండు జనియించె నది కారణంబున నంబరీష యౌ
వనాశ్వ హరితులు మాంధాతృ గోత్రంబునకుం బ్రవర్తలయిరి మాంధాత రెండవ కొడుకు పురుకుత్సుం డతని నురగలోకంబున
కుం గొనిపోయి భుజంగకుమారులు తమ చెల్లెలగు నర్మద యనుకన్యక నిచ్చి వివాహంబు చేసిరి పురుకుత్సుండును రక్కడ నేకగం
ధర్వనాయకుల వధించి తన నాగలోక సంచరణంబు దలంచు వారికి నురగభయంబు లేకుండ వరంబు వడసి మఱలి వచ్చెఁ బురుకు
త్సునకుఁ ద్రసదస్యుండు పుత్రుండు ద్రసదస్యునకు ననరణ్యుండు ననరణ్యునకు హర్యశ్వుండు హర్యశ్వునకు నరుణుండు నరుణునకుఁ ద్రి
బంధనుండు త్రిబంధనునకు సత్యవ్రతుండు సత్యవ్రతునకుఁ ద్రిశంకుండు జన్మించె నతండు॥ సీ॥ గురుశాపవశమునఁ గూలి చం
డాలుఁ డై యనఘాత్మ కౌశికు నాశ్రయించి। యతని లావున దివిజాలయంబున కేగ నమ్మింపక సురలు నమల ద్రొబ్బి। తల
క్రిందుగాఁ బడి దైన్యంబుతో రాఁగ గౌశికుఁ డప్పటి ఘనత మెఱసి। నిలిపె నాకసమున నేఁడు నున్న త్రిశంకుఁ డాతఁడు హరి
శ్చంద్రుఁ గనియె। నా హరిశ్చంద్రు గౌశికుఁ డధ్వరమున। యాగదక్షిణ మిషమున నఖిలధనము। గొల్లగొని మీఁదఁ గులహీనుఁ గొలువ
వఁ బెట్టి। బొంకకలజడి బొందె నా భూవరుండు॥ వ॥ ఇట్లు విశ్వామిత్రుండు హరిశ్చంద్రు నెగులుపఱచుట విని వసిష్ఠుండు విశ్వా
మిత్రుని గృధ్రముగ మ్మని శపించె విశ్వామిత్రుండును వసిష్ఠుని బకంబుగ మ్మని శపించెఁ బక్షిరూపులయ్యును నాయిరువురు యు
ద్ధంబు సేసి రంత హరిశ్చంద్రుండు పుత్రులు లేక నారదుని యుపదేశంబున వరుణోపాసనను భక్తితోఁ జేయ నా వరుణుం డప్ర
త్యక్షుం డయి యతనికి నొక్కఁ డిట్లనియె॥ గీ॥ వరుణదేవ నాకు వరనీరగుణములఁ। గొడుకు పుట్టె నేని కొడుకుఁ బట్టి। పశువుఁ
జేసి నీకుఁ బరిణమింపఁగ వేల్తు। కొడుకు నీఁగదయ్య కొఱఁత లేక॥ వ॥ అని పలికిన నగుం గాక యని వరుణుండు వరమిచ్చి చ
నియె నంత హరిశ్చంద్రునకు వరుణప్రసాదంబున రోహితుండను కుమారుండు జన్మించె వరుణుండును హరిశ్చంద్ర కుమారు
ను ద్దేశించి॥ సీ॥ పుట్టిన పాపల వచ్చి పుత్రు వేలువు మన్నఁ బురుటి పురుడు వెళ్లినఁగాని సాఁగదనియెం। బలుగాకముసువచ్చి బాలు వే
లువుమన్నఁ బండ్లు లేనినర భావ్యుఁ డనియెం। బండ్లు రాఁ జూచి డింభకుని వేలువుమన్నఁ బడిపండ్లు రామిన భావ్యుఁ డనియెం। బ
డిపండ్లు వొడమినఁ గొడుకు వేలువుమన్నఁ బోరులకోమకకసోనఁ గదనియెం। తొడరి యిట్లు కొడుకుతోడి మోహంబునఁ। బొంక
గడపుచుండె భూవరుండు। కంద్రి తలఁపు కోలఁది డనలోనఁ జింతించి। యింట నుండక డవికేగె వటుఁడు॥ వ॥ ఇట్లు వనంబునకుం జ
ని శరశరాసనధరుండై రోహితుండు దిరుగుచుండె వరుణగ్రస్తుండై హరిశ్చంద్రుండును మహోదర వ్యాధిచేఁ బీడితుండు

గానుం గుటిలవిధి పురంబునకుం దిఱిగి రాఁగ మఱియు నింద్రుండు మసలితపసి రూపై వచ్చి యిట్లనియె॥) గీ॥ పుణ్య[illegible] తీర్థంబులఁ గ్రుంకుపుణ్యజనులఁ గోరి యూను పుణ్యకథలు విను మహీపాలపుత్రక। మేలు గలుగునట్టి మేలు గలదు॥) [illegible] నిట్లు మనుగడింపి నందిఱిగి వచ్చి రోహితుండొక్క కాన వనంబునందిఱిగి క్రమ్మఱ జనుదేరనింద్రుండు మఱచ్చి తొంటియట్లన వారించెనివ్విధంబున॥) సీ॥ వి దేంద్రుమఱలించెనమరేంద్రుఁ డాబాలు నాఱవయేఁట వాఁడ డవినుండి। యంటికి వచ్చిన నేల మిత్తోనజగర్తు సుతుఁ డమ్మునుపుత్రు సన్మాన్య చరితు। శునశ్శేపునిఁ గొనియాఁగ పశువుగ నా హరిశ్చంద్రున కొసఁగె నిచ్చె। [illegible] రుమ మేధము సేసి భూపాలవర్యుఁ డు వరుణుఁ డాదిగ దేవతలను దనిపె। హోతకౌశికుఁ డధ్వర్యుఁ డౌ నరభృగుఁడు। బ్రహ్మ జమదగ్ని సామంబు పాడువాఁడు। మునివశిష్ఠుండు మఖమున ముదముఁ బొందె। కనకరథమిచ్చె నింద్రుఁ డా మనుజపతికి॥) వ॥ శునశ్శేపు నివ్రభావంబు వెనకవివరించెద నంత భార్యాసహితుండయిన హరిశ్చంద్రు వలనం బ్రీతుండై విశ్వామిత్రుం డతనికి ముఖ్య జ్ఞానంబు కృప సేసిన మనంబన్నమయంబుగా పునమనంబున నన్నరూపమైన పృథివి నెఱింగి పృథివి నిజయంబు వలన నణంచి విలంబు దేజంబు వలన నింకించి తేజంబు వాయువు వలనం జేర్చి వాయువు నాకాశంబునం గలపి యాకాశంబు దామసాహంకారంబు నందు లయంబు సేసి యహంకారంబు మూఁటిని మహత్తత్త్వంబు నందుడించి పరతత్త్వంబునకు లోకంబు నున్మీలించెద ననుతలంపై నమహత్తత్త్వంబునందుల విషయాకాశంబు నిర్వర్తించి విషయవివర్జితుండై మహత్తత్త్వంబును బరతత్త్వంబుగా నెఱుంగుచు నవ్యోలుకవలన సంసారహేతువైన ప్రకృతిని భస్మంబు సేసిన వ్యోలుకను నిర్వాణసుఖపారవశ్యంబునం బరిహరించి సకలబంధవిముక్తుండై హరిశ్చంద్రుండ వాఙ్మానసగోచరంబయిన నిజరూపంబుతో వెలుంగుచుండెనతనికి కుమారునకు హరితుండు హరితునకుఁ జంప నామధేయుండతండు దన పేర జంపానగరంబు నిర్మించెఁ జంపునికిసు దేవుండు సుదేవుని కి విజయుండు విజయునకు రురుకుండు రురునకు వృకుండు వృకునకు బాహుకుండు జనియించె నతండు॥) సీ॥ దండించి వగవారు

సగరచక్రవర్తి కథా ప్రారంభము.

తన భూమిఁ జేకొన్న నంగన తును దానునడవి కేఁగి। యడవిలో ముసలి యై మృతుండైన నాతని భార్య దానను గమింపఁగని యుచో నా స్త్రీ కి గర్భంబు గలుగుట యౌర్వమునీశ్వరుఁ డాత్మ నెఱిఁగి। వారించె నంత నవ నజాతి సవతులు సాలువిం దాని నఁ జాడఁ జాలక త్రిసన్నంబు గుడుచు చోనందు గలిపి। విషము వెట్టిరి పెట్టిన విడిసి పడక। గరముతోఁ గూడ సగరుండు ఘనుఁడు పుట్టె। వర యశస్ఫూర్తితో జక్రవర్తి యయ్యె॥) శా॥ చండస్ఫూర్తి నతండు దండిపగకై సంగ్రామరంగంబులన్। జెండాడె హైహయబర్బరాదుల వధించెన్ దాళజఘూముల। ముండీభూతులుగా నిరంబగులుగా మూర్ఖుల్ సభీభత్సులై। యుండం జేసిన జారులన్ సగర నామోర్వీ విభుండల్పుఁడే॥) క॥ శకరాజ రుచులుగలయుల। యగరాజులనడఁచి యమేలె బాహాశక్తిన్। సగరాజకీర్తి ధూర్తుల్। సగరుల్ హతవినుత నిఖిలజనులు నుతింపన్॥) సీ॥ ఔర్వుండు సెప్పఁగ నమర వేదాత్మకు హరినీశు నమ్మతుననంతు నూర్చి। వాజిమేధంబులు వసుధీశ్వరుఁడు సేసెనందొక్క మఖమున హయము విడువ। నగభేది గొనిపోయి నాగలోకంబునఁ గపిలుని చేరువఁ గట్టి తొలఁగె। నంత గుఱ్ఱము గానక రాజు దనపుత్ర నివహంబు దిశలకు వెదకఁ బంపె। వారు నీయెడ [illegible] వరుస వెతకి। తుఱతురంగంబు లేకున్న మగుడి రాక। ప్రాభవంబునఁ దోర్దండబలము మెఱసి। క్రొవ్వి కూరాడి త్రవ్విరి కలిల మెల్ల॥) వ॥ ఇట్లు సుమతికొడుకులు నేలఁ ద్రవ్వి పాతాళంబునం దూర్పు మట్టియున్న యుత్తరభాగంబునం గపిలముని [illegible] న్న తురంగంబుఁ గని॥) చ॥ ఎఱిగితి మద్ది రయ్యతడ వేటికి గుఱ్ఱపు దొంగ యీతడే। గుఱుతుగఁ బట్టి చంపుఁ డతి ఘోర [illegible] డు మ్రూలె నేత్రముల్। దెఱవక నున్న వాఁడితనిఁ దెంపుగఁ బై సిగవట్టి వంచుడం। చఱువది వేవురున్ని జక తాయుధముల్ ఝళిపించి డాయుచున్॥) చ॥ కపిలుఁడు నేత్రముల్ దెఱవఁ గాఁదమ మేనుల మంటపుట్టి తా। రపగత ధైర్యులై [illegible] కరణం బమాధి త్తులై। నృపసుతులందఱుం ధరణి నీఱయి రత్తుణ సుందసాధుల। దపసులఁ గాసి చె [illegible] త్ములు నిల్వనేర్తురే॥) సీ॥ కొందఱు కపిలునికోపానలంబున వ్రందిరి సగరకుమారులనుచు। నందు రామునికాంతుఁ డానందమయ మూర్తి [illegible] హింప నేమవ్వ నేల। గాక జన్మించు నేగగనస్థలంబున నే సాంఖ్యమతము ననిద్ధ మతులు। భవసముద్రము మృత్యుపథము సాలం [illegible] రాబుద్ధిఁ జేయువ రాత్మభూముఁ। డఖిలబోధకుఁ డతనికి నరసి చూడ। శత్రుఁ బుమిత్రుఁ బు నెవ్వరు సగరసుతులు। తామదమ [illegible] అనలకీలలు పుట్టి నీ రైరి కాక॥) వ॥ మఱియు సగరుం [illegible] గన్న [illegible] [illegible] శ్వరం బైయుండు [illegible]

నై సగరునకు జన్మించి జాతిస్మరణజ్ఞానంబు గలిగి లోకులకు ప్రియంబుగు వర్తనంబునం దిరుగుచు నొక్కనాఁడు॥ వ॥ పురుసను శౌధ్యలోనగలవారల నాఁడెదుపిన్నవాండ్ర నా సరయువులోన వైచిన జనసంఘము దండ్రి యొద్ద దిట్టుచుండ వాఁడు పురుమ సింగొన్ని ప్రాద్ధులకు యోగబలంబునఁ జేసి బాలురం దిరిగి పురంబులోపలికిఁ దెచ్చిన నిచ్చ యగంది రండఱు॥ వ॥ అంతసగరుండు దనమనమ్మునినంశుమంతుని నశ్వంబు వెదకి తెమ్మని పంచిన నతండు దమతండ్రులచే ద్రవ్వనంజని వారలు ద్రవ్విన మహాఖాతంబు సొచ్చి యందు భస్మరాసుల పొంతనున్న హయంబునుం గని హయసమీపంబున నున్న కపిలాఖ్యుండయిన విష్ణునికి దండప్రణామంబు సేసి యిట్లని స్తుతియించె॥ సీ॥ మతిచిక్కఁబట్టి సమాధిగౌరవమున వాసిగా దనకు నవ్వల వెలుంగు దిను నొక్కనాఁడైన నెఱుఁగు నే యజబ్రహ్మ యజుని మనంబున నవయవములఁ బుట్టి జన్మించిన భూరి జంతువులం దమహీనుల మైనమాకెఱుఁగవశమె తమలోననీవుండఁ జూడ మెఱుంగరు నిన్ను గుణములు చూతురు గుణములైన గావనొక చోటఁ జేకటిఁ గందు రాత్రులందు దెలియరు వేలుపులరయఁ బోఁడు లరయమరు దేహధారుల త్యంధులగుచుఁ గడిదినీమాయ నెన్నఁడుఁ గడవలేక॥ వ॥ అని నుతి సేయుచు హయంబు విడువు రుని చెప్పకఁ దనతండ్రులు నీరగుటం దడవక మొక్కనిలుచున్న యంశుమంతునికిఁ గరుణావిపులుండగుచుఁ గపిలుండిట్లనియె॥ క॥ గుఱ్ఱము గొనిపో బుద్ధుల కుఱ్ఱడ మీ తాతయొద్దకున్నీ తండ్రుల్ వెఱ్ఱులు నీరైరఁ దెయుఁ గాఁ మిఱ్ఱున గంగాజలంబు మెలఁగుట శుభ మగుఁ॥ వ॥ అని పల్కిన నమస్కరించి తురగంబు గొనివచ్చి యాసగరునికిచ్చిన సగరుండా పశువువలన జన్నంబు కడముట్టించి యంశుమంతునకు రాజ్యంబిచ్చి ముక్తబంధనుండై యౌర్వుం డుపదేశించిన మార్గంబునను త్తమగతిం జెందెనంత॥ క॥ జనకులు స్వర్గగ్నిచోటికి ననిమిషనది దెత్తునను చునటవీస్థలికిం జనితపము సేయఁగాలకు మనమునవంశ లాలయనంశుమంతుఁడు దీర్ఘ॥ క॥ అతనికొడుకు దిలీపుఁడు భూతలముకుఁ గంగఁ దెచ్చి పొందించుట కై చీవిదపంబు సేయుచు భాతిఁగదే లేక కాలవశమునఁ దయ్యె॥ క॥ అతనిసుతుండు భగీరథుఁ డతితప మొనరించి కని యనమ్మాతా పాంగన్నత రంగా ముఖకరుహా రతభృంగా శివజటాగ్రరంగా గంగా॥ వ॥ కవిన నమస్కరించి నగంగ కృపఁ జేసిత ర్తంబు వేఁడు విన నా రాచపట్టియిట్లనియె॥ క॥ మా వారి భస్మరాసుల పై వారింగలపి కొనుము వేడి మా వారల్ పీ వారిగలయ నాకమును మా వారికిఁ గలుగుచు ది ప్రమాణము దల్లీ॥ ఉత్పల॥ ఇంద్రదవజ్రముగ చెల్లా పుదిన్నిన్ను భజింతు గంగా పుల్లాంతరంగా బహుపుణ్యసంగా కల్లోలలక్ష్మీ జితకాశవల్లీ దల్లీ సుధీకల్పలతా మతల్లీ॥ అని వినుతులు సేయుచున్న రాజకుమారునకు లోకపావని యిట్లనియె॥ మ॥ విను వీథింబర తెంచి నేఁ బడ నా వేగంబు నున్నిల్పవో పిన వాఁ డెవ్వఁడు మేదినీతలము నే భేదించి పాతాళముం జనుదుఁ గావచ్చెది నేని నా జలములన్ స్నాతులై మానవుల్ । నిముఖొందింపఁ గవ్రజంబెచట నే నాశంబుఁ బొందింతుఁ॥ వ॥ అదిగారణంబు గావిశాం చెననని పలుకుచుఁ జలోకపావను రాజన్యవర్యుండగు భగీరథుం డిట్లనియె॥ మ॥ పరతత్త్వజ్ఞులు శాంతచిత్తులుదపశ్శాలీనులార్యుల్ ఘనుల్ । పురుషశ్రేష్ఠులు భవద్భిత్తల్లి భవదంభోగాహముల్ సేయఁగా । నరసంఘాఘము నిన్నుఁ బొందనెజగన్నాథుండు నాథాఘసం । హరుఁడు అఘనుఁడు వారి చిత్తములఁ దానై యుంటవు మంచి॥ మ॥ తనలోనిన్ని జగంబులుం గలుగులం దానిన్నిటం జెందుటన్ । జనసీత(?) తంతువులందు జీవగలయా చందంబున గావి శ్వ భావమున శైవముపు నీవుందు గాక మరినీ వాతింప నే ప్పన వా రెవ్వరుఁ గాధరించుకొలుకై శ్రీకంఠుఁ గంగోత్పద॥ వ॥ అని రొయుఁగింది వీక్షానిధి భగీరథుండు మహేశ్వరు ద్దేశించి యగ్రస్థన దపంబు సేసిన॥ సీ॥ భక్తవత్సలుం డుఫాలాక్షుఁడా భగీ । రథు మెచ్చి నిజశిరంబున నొడుము । శౌరి పాదపూత సలిలమై దివిమండి । ధరకు వచ్చుగంగదాల్చె నపుడు॥ ... .

—— శ్రీపరమేశ్వరజటాజూటవినిర్గతగంగానదీప్రవాహమహిమానువర్ణనము. ——

వ॥ ఇట్లమ్మహానది పురారాతిజటాజూటాంతరంబు వలనదిగంబడి నిరర్గళప్రవాహంబై విలసిల్లించి నెలసినింతి చెల్లున పెల్లు వంగొని పెచ్చు పెరిగి విచ్చలవిడిఁ గ్రేవు వెంబడి నుఱుక కేల్లు ఘుమఘుమరవ ప్రాయంపు కాదంబధేనువు చందంబున ... విసువుచు ముక్తపందము తోడి నెయ్యంబు వదలియ్యైన వెడలి చొప్పడద్పక సౌగతము దెంపు సుథారవంబున ... మహేశ్వరు ... ... పాలతిలకంబు తెరువు వెంటనంటి ... ... దుకొని సాధ ... ... బకంబుల ... ...

ర్లనునుల్ల కెలంకుల ధవళజలధర రేఖాకారంబుల భాగు మెచ్చనీక దుస్సహయోజనంబులు నేలంగలసి వాయువశంబున మొండొం
టిం దాకి విట్టువిట్టించి మీఁది కెగయుచు మరితభంగంబులై నతరంగంబులు సుభంగంబులకోనల భిన్నభిన్నంబులై కప్పించియున్న
తంబెగయుచు మ్రోయుచు పసరులవఱవున మల్లికాదామంబుల తెఱంగున గర్పూరఖండకదంబంబుల చెలువంబున నిండుశశ
లంబుల తేజంబున దారకానికరంబుల పోలువున మెఱయుచు ముక్తికన్యావశీకరంబులై నశీకరంబులు నంకలిగి మధ్యమలో
క శ్రీకరంబై శ్రీకరంబు తెఱంగున విష్ణుపదంబు ముట్టి విష్ణుపదంబు భాతి నుల్లసిత హంసగుదిరంబై సితపత్త్రంబు రీతి నతిశోభిత
కువలయంబై కువలయంబు చెన్నున బహుజీవనంబై జీవనంబులాగున సుమనోవికాస ప్రధానంబై ప్రధానపర్వతంబు పో
లుపున నేకచక్రబకభీమ మహాభంగసుభద్రాగ్రజచరితాభిరామంబై రామచరిత్రంబు మెలుపున దండనవారిలోముఖోచ్ఛిన్న
దోషాచరాభయప్రదానచణంబై మృత్యుంజయుపోలికె విభూతిసుకుమారంబై కుమారచరిత్రంబు తెఱవున క్రౌంచప్రముఖ
విజయంబై విజయరథంబు భాతి హరిదయానుందరంబై మందరవిచారంబు గద్దన మహారామగిరవప్రవేశకామంబై కామ
కేతనంబు పెల్లున నుద్దీపిత మకరంబై మకరకేతనబాణంబులై వడి నిలీనపదవాహినీకలితశంబరంబై శంబరారాతి చిగురు
గొంతంబు సూటిన ధ్వగవేదనాశమనంబు శమనదండంబు జాడని మొన్నతసమవృత్తంబై వృత్తశాస్త్రంబు విధంబున
వడిఁగలిగిన జాగురులఘువాక్యచ్ఛటాపరిగణితంబై గణితశాస్త్రంబు కోలఁదిని ఘనఘనమూల వర్గసంకలితభిన్నమిత్ర
ప్రకీర్ణహూతభీష్మంబై భీష్మపర్వంబు పెంపున నేకభగవద్గీతంబై గీతశాస్త్రంబు చిలుకదను మహాసుషిరతను ఘనవా
నాశ్రయంబై శబ్దశాస్త్రంబు మర్యాదనచ్చవడి హల్లుగలిగి మహాభాష్యరూపాతతారవృత్తివృద్ధిగుణసమృద్ధంబై యర్థ
శాస్త్రంబు నహిమను బహుప్రయోజనప్రమాణదృష్టాంతరంబై దృష్టాంతరంబు తెరంగున సర్వసామాన్యగుణవిశేషం
బై ఈషావ్యాపారంబు కరణీసుస్ఫిరోద్ధరణతత్పరంబై పరబ్రహ్మంబు గరిమనతిక్రాంతానేకనిగమంబై నిగమంబునతి
వడిఁ బ్రహ్మవర్ణపనక్రమసంగ్రహంబై గ్రహశాస్త్రంబు పరిపాటిని గర్కటమీనమిథునమకరసుందరంబై సుందరీము
ఖంబు పోడిమి నిర్మలచంద్రకాంతంబై కాంతాధరంబు రుచిని శోణితభాయావిలాసంబై విలాసవతీకొప్పుచొప్పున గృష్ణాల
కాధికంబై యధికమతిశాస్త్రసంవాదంబు సొంపున పారసరస్వతీవిజయవిభ్రమంబై విభ్రమవతిచనుదోయి వసిది ని
రంతరపయోవ్యాప్తాఖిలలోకజీవనప్రదతురంగభద్రాతిరేఖాసంకలితంబై లలితవతీనగవు మించుననవహాసితచంద్ర
భాగధేయంబై భాగధేయవంతుని విహారంబు లీలమహామేఖలాకన్యకావిస్తారంబై తారకేంగేలిమౌక్తికంబుననతిక్రాం
త సూర్యతనయంబై సూర్యతనయ శరవర్షంబు పోలిక భీమరథ్యాటోపవారణంబై వారణంబు బిరుసునంబుష్టరోన్నత
సంరంభంబై రంభ నెమ్మోము డాలున సురతనాతిశయదశంబై దశరథతనయుబోటు మడిచాద్పునసింధుగర్వ ప్రభంజ
నంబై ప్రభంజనతనయుగిదపెట్టుమాడ్కి నిసమీపగత మహాసనమర్మదని వారకంబై వారకన్యక యుంజేతిగలవి మహా
ర్ఘ్యహూచుచ్చలితకంకణాలంకృతంబై కృతయుగంబు నోజ నపంకంబై పంకజాసనముఖంబు నెఱపున ప్రభూతముఖ్యా వ
ర్ణంబై వరగుణితంబు తెరవున బహుదీర్ఘబిగమవిసర్గంబై సర్గబంధకావ్యంబు విన్ననువున గంభీరభావమధురంబై మధురా
పురంబు పొబగున మహానందంబై నందనవనంబు పొందువున విహారమాణకౌశికంబై కౌశికహయంబు రీతినుదరధ్రువంబై
ధ్రువుతలంపు క్రియ నుపరికీలితవిశ్వంభరంబై విశ్వంభరుని శంఖంబు రూపున దక్షిణావర్తరంబై యుత్తరావి వాహంబు
చందంబునఁ బ్రముదితనలవరంబై నరసింహనఖరంబుల భాతి నాశ్రితప్రహ్లాదగురుతు విభవప్రధానంబై దానకాండంబు సి
రింగామధేమకల్పల కాద్యఖినవంబై నవసూతికాముచంబు పేర్మి నిరంతరపయోవర్గనంబై ధనసాలయంబు లోనికనతి
గతమకరమహాపద్మకచ్ఛపంబై కచ్ఛపకర్పరంబు బలిమి నిపతితశైలసముద్ధరణంబై ధరణీధరంబు సొంపున తుంగతటము
ఖ్యంబై ముఖ్యవరాహంబు గరిమ మన్నతతుషంబై తుహినాసురహస్తంబు గతి కేలిసత్త్వవిత్రమనోరామంబై రా
మశరము వ్రతాణంబు కడింది నఖ్యాగతఖరదూషణము హాపహారముఖరంబై ముఖరకామకుకారంబు రీతి విభూతిభృన్మాల
ధేవన ప్రబలంబై బలరాముహలంబు భాతిని బ్రకీమాలసన్నికర్షణప్రవర్తంబై బుద్ధదేవుని మేని యొఱపున ఖింయాలివ
ర్షితామహోహారంబై హారతాండవంబు మేలున నుల్లసితానదిమంబై యనిమిషావతారంబు కీర్తిని శ్రుతిసంగత ప్రదం
బై ప్రతాతయాగి సూటిన రవతంపరావాముసంబై వాముసదగణరేఖను బలిమంతవ్యతనయంబై నయశాస్త్రంబు మా
ర్గంబున సామభేదదానదండోపాయచతురంబై చతురాననానంబు భావంబున నవవిధభజనజనరూపాల సేవ్యమానంబై

మానినియనలోఁదూపకగరితయననలిచప్పుడుసేయక ముగుదయనబయలుపడక ప్రమదయన గ్రయ్యంబుఁ జారుచుఁ ప
తివ్రతయనఁగిటుకుటుసనకతల్లియన నెవ్వియైనలోఁగొనుచు దైవంబనభక్తమనోరథంబులిచ్చుచునంతకంతకుఁగుఱిగిడించియు
వాఙ్మనసగోచరంబయి ప్రవహించె॥)మ॥జగతీనాథురథంబుపజ్జబహుదేశంబుల్ వడిందాటిత । త్సగరత్మాపకుమారభ
స్మములుంబ్లావితంబుసేసి తత్సగరావాసము వారుపొందిరినవీన శ్రీలతోఁగంగనీ । రుగతింగాంగమహామరంతసుజన ద్రో
హాకులంబారునే॥)వ॥హరిఁదెప్పించిమహాతపోనియతుఁడై యాకాశగంగానదిన్ । ధరకుందెచ్చినతాంతకీర్తిలతికాస్తం
భంబుగానవ్యసుస్వరవిలంబితకృత్యమంతయు నెవ్వఁడేనిఁ దానేకచు । స్తరవంశ్యమఁడాభగీరథుఁడు నిత్యశ్రీకరుండ
ల్పుఁడే।)క॥హరిఁదనమనమున లోనిడి । హరిపాదాంభోజజనితమయిననదిన్ సుస్థిరులై గ్రుంకిమునీంద్రులు । హరిగలసిరి
గ్రుంకిముదిహితులై యవ్వేళన్॥)వ॥అంత నాభగీరథునకు శ్రుతుండను శ్రుతునకు నాభావరుండును నాభావరునకు సింధు
ద్వీపుండు సింధుద్వీపునికి నయుతాయువు నయుతాయువునకు ఋతుపర్ణుండ సుజనియుఁ జెనెందె॥)గీ॥నయనిశాలబుద్ధి నళ
చక్రవర్తితో । సంగడీనితనము చాలఁ జేసి । యక్షహృదయమతనికవ్యస్తమేగనిచ్చి । యశ్వవిద్య నేర్చెనతనివలన॥)వ॥ఆఋ
తుపర్ణునకు సర్వకాముండును సర్వకామునకు సుదయంతీవల్లభుండగు సుదాసుండు పుట్టెనా రాజశేఖరుని మిత్రసహుండు
ను కల్మాషపాదుండునని చెప్పుదురా భూవరుండు వసిష్ఠుని శాపంబున రాక్షసుండై తనకర్మంబున ననపత్యుండయ్యెననిన విని
పరీక్షిన్నరేంద్రుండేమి కారణంబున సుదాసునకు గురుశాపంబు ప్రాప్తంబయ్యెననిన నిట్లనియె.)సీ॥ ఆసుదాసుఁ
డు వేటకై వనంబునకేగి గర్వించియొక్క రక్కసునిఁజంపి । వానితోఁబుట్టినవానిఁబోవిడిచిన వాఁడును దనతోఁటివాని మృతికి
నతిదుఃఖితుండునై యారాజగృహమున సూదభావంబున సొంపునొంది । యుండ వసిష్ఠున కర్పింప నొక్కనాఁడన్నంబు సే
యంగనతనిఁ బనుప । వాఁడు మానవమాంసంబు వండి తెచ్చి । మునికి వడ్డింపఁ గోపించి ముని నరేంద్రుఁ । డిల్చి మానవమాంసం
బుఁ బెట్టితనుచు । నటుకతో రాక్షసుఁడవు గమ్మని శపించె॥)వ॥ ఇట్లు రాక్షసుండు వండి తెచ్చుటయు సుదాసునికి యెఱుఁగమి
యుఁ దనమనంబున నెఱిగి వసిష్ఠుండపం ద్రెండేండ్లు రక్కసుండవై యుండుమని శపియించె నయ్యవసరంబున॥)మ॥గురు
వున్ మాఱు శపింతునంచు జలముల్ గోపంబుతోఁ దోయిలిన్ । న్నరనాథుండు ధరింప దత్సతి పతిన్ వారించి మున్నుం దిశల్ । ధర
యున్ జీవమయంబు గాన ఖిలమున్ దాఁ జూచి చల్లెన్ ధరా । వరుఁ డాత్మీయపదంబులం గరపుటీవాఃపూరమున్ మున్నుచున్॥)
వ॥ఇట్లు మిత్రసహుండు గావునఁ గళత్రానుకూలుండై శపియింప నొల్లక సుదాసుండు రాక్షసభావంబునొంది కల్మాషవర్ణం
బులయిన పాదంబులతో నడవులందిరుగుచు॥)క॥ఆకటమటమటమాడుచు । వీఁకినతం డడవినున్న విప్రమిథునమున్ । దాకత
టాలున విప్రునిఁ । గూకటిచేపట్టి మ్రింగఁగొనిపోవుతఱిన్॥)వ॥ అంత నా బ్రాహ్మణుని భార్య మోదికొనుచుం బెగ్గడిల్లి డగ్గుత్తి
కతోఁ బతికి నడ్డంబువచ్చి యేడ్చుచు గాచరక్కసునకిట్లనియె॥)క॥మానుషదేహము గలుగుట । భూనాయక దుర్లభంబు పుట్టి
న మీఁదన్ । దానము పరోపకారము । భూనుతకీర్తియును వలదె పురుషునకెందున్॥)మ॥ రవివంశాగ్రణివై సమస్తధరణీరా
జ్యానుసంధాయివై । భువనస్తుత్యుఁడవై పరార్థరతివై పుణ్యానుకూలుండవై । వివరంబేమియు లేక నా పెనిమిటిన్ విప్రుం
దపస్విలుని । ప్రవరున్ బ్రహ్మవరున్ జగద్భరణులన్ భక్షింపఁ గాఁ బాడియే॥)శా॥ తండ్రీ నీ మది నేశవంశజులకున్ దై
వంబనా బ్రాహ్మణుం । డం ద్రామాటలు లేవె భూమిసుర గోహత్యాభిలాషంబు గా । కొంద్రే మీ యటువంటి సాధువులు ర
క్షోభావమిట్లెల్లనా । తండ్రుల్ తాతలు బూర్వులందలఁప వేశాస్త్రంబునం బోఁగదే)శా॥అన్నా చెల్లెలనయ్యెదన్ సదువునీకన్నంబు
వెట్టం గునా । హ్యనాథున్ ద్విజుఁ గంగిక ట్లనకటా హింసింప నేలయ్యనీ । వెన్నం డింతులతోడఁ బుట్టవె నిజం బిట్టయ్యె నమ్ముమ్నట్ల
నా । పన్నన్ నన్ను శిరంబు ద్రుంచి మఱి మత్ప్రాణేశు భక్షింప వే॥)క॥అని కరుణఁ బుట్టనాడుచు । వనితావణి పలువరింప వసుధా
దేవుం । డిని యొనరఁ డుపులివసువుం । దినుక్రియ శాపంబుకతన దీరహితుండై॥)వ॥అంత నాబ్రాహ్మణి కోపించి కామార్తనైన
నాదు పెనిమిటి భక్షించితివి గావున నీవు నెలతలం బొందఁ జేరిన వేళ మరణంబునుం బొందుమని కల్మాషపాదుని శపించి పతిశ
ల్యంబులతో నగ్నిప్రవేశంబు సేసి సుగతికిం జనియె నంతఁ బండ్రెండేండ్లు సనిన నా రాజు ముని శాపనిర్ముక్తుండై॥)గీ॥రతుల
కొఱకు భార్య గావింపవదియును । జెవరి విప్రసతి శపించుటెఱిఁగి । మగని నడ్డపెట్టి మైథునకర్మంబు । మాన్చె సతుల గోష్ఠి మాని యెన
తఁడు)క॥అది గారణముగఁ బుత్రా । భ్యుదయము లేదాసుదాసభూపాలునకుం । దదనుగుణ నవ్వసిష్ఠుఁడు । మదయంతికి సదు
పుసేసె మదనక్రీడన్॥)వ॥ఇట్లు సుదాసుని భార్య యగు మదయంతి వసిష్ఠువలన గర్భిణియై యేడేండ్లు గర్భంబు ధరియించి

నిల్లాడ సంకటపడుచున్న వసిష్ఠుండు వాడియగు నస్త్రమున నా గర్భంబు జీర్ణించిన నశ్మకుండను కుమారుండు పుట్టె నతనికి నారీకవచుండు పుట్టె నాతండు నారీసహాయంబున) క॥ వీరుండగు పరశురాముండు ఘోరకుఠారమున నృపులం గూలుచు వెళ్ల నారీజనములు దాఁచి నారీకవచుండను పేరం బరఁగె) వ॥ ఆ నారీకవచుండు నిర్మూలంబైన రవివంశంబునకు మూలంబగుటం జేసి మూలకుండ య్యె నమ్మూలకునకు దశరథుండు వానికి నైడబిడుండు వానికి విశ్వసహుండు వానికి ఖట్వాంగుండు పుట్టి చక్రవర్తియయ్యె నతండు) సీ॥ అమరులు వేడిన నసురనాథుల జంపి సురలతో నాయువు కాల మెంతనియడిగిన నిదె నిండుచున్న దితఁడవు లేదే మైన నడుగు మనిన వరములు గోరక విమానమెక్కి తన పురికేతెంచి తత్త్వబుద్ధి బరమేశ్వరుని యంఘ్రి భావంబు గీలించి కులదైవత ద్విజకులముకంటె నంగనాప్రాణరాజ్యపుత్రాదులెల్ల నా వుప్రియములు ధర్మంబు గడచి నాదు మతి ప్రవర్తింపదెన్నఁడు మది నెలుంగ నన్యమాయాశ్వగుణికిఁ బెనుచుచు నుండు నెపుడు॥ ఇలమీఁద నంబ్రతుకేల వేల్పులవరంబేలా ధనంబేల చంచలగంధర్వపురీవిడంబనము లైశ్వర్యంబులేలా జగంబుల నుట్టించుచు తలంపు నం బ్రకృతితోఁ బొత్తై తుదిం బాసి నిర్మలనై వాఙ్మనసామితంబగు పరబ్రహ్మంబు నేఁ జెందెదన్॥) ఇని నిశ్చయించి॥) మ॥ కలుషసంఘము లెల్లఁ బాసి నియమిత్ ఖట్వాంగుఁడు శ్రాంతమై కలిగెం డైవమరి పైన చేదనేడి దైకల్యాణమై సన్మతిం దలఁపం బల్కఁగరానిదై పరమమై తత్త్వజ్ఞులూహించి హృజ్జలజాతంబుల వాసుదేవుఁడనిసం

—— ✿ శ్రీరామచరిత్రము. ✿ ——

స్థాపించు నా బ్రహ్మమున్॥) వ॥ అట్టి ఖట్వాంగునకు దీర్ఘబాహుండు దీర్ఘబాహునకు రఘువు రఘువునకు బృథుశ్రవుండు పృథుశ్రవునకు నజుండు నజునకు దశరథుండు దశరథునకు సురప్రార్థితుండై పరబ్రహ్మమయుండయిన హరి నాల్గువిధంబులై శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్ననామంబుల నిజాంశసంభూతుండై జన్మించె నతచ్చరితంబు వాల్మీకిప్రముఖులయిన మునులచే తవర్ణితంబయినదియైన నం జెప్పెద సావధానమనస్కుండవై యాకర్ణింపుము॥) మ॥ అమరేంద్రప్రార్థకుఁ బూర్ణచంద్రుఁ డుదితుండై నట్టి నారాయణాంశమున నంబుజైన దాంధ రావణశిరస్సంఘాతసంఛేదన క్రమణోద్దాముఁడు రాముఁ డాగరితకుం గౌసల్యకున్ సన్నుతా సమానై ర్మల్యకతుల్యకం దిత మనస్సంసారసాఫల్యమున్॥) మ॥ సవనత్రాణార్థము నింద్రవంశజని విశ్వామిత్రుఁ డుండోడగా నవలీలం దనుమూడె రాముఁడదయుండై బాలుఁడై కుంతల చ్ఛవిసంపజ్జితహాటకన్ గపట భాషావిస్ఫురన్నాటకన్ జవభిన్నార్యమఘోటకన్ గరవిరాజత్ఖేటకన్ దాటకన్॥) క॥ గారాముగ కౌశికముఖ మారాముఁడు గాచి దైత్యనధిపుని బాహున్ ఘోరాజిఁ ద్రుంచితోలెను మారీచున్ ముంచుఁ గపటమంజులరోచున్॥) మ॥ శివుని న్నాలుగురెట్లు తెచ్చిన లలాటోగ్రాక్షుచాపంబు బాలకరీంద్రుంబు సలీలమై చెఱకుఁ గోలం ద్రుంచు చందంబునన్ సకలోర్వీశులు సూడఁగా విఱిచె వోశ్మక్త్రి విదేహక్షమాపకగేహంబున సీతకై గుణమణిప్రస్ఫీతకై లీలతోన్॥) క॥ భూతలనాథుఁడు రాముఁడు ప్రీతుండై పెండ్లియాడె భృగుగణమణిసంఘాతన్ భాగ్యోపేతన్ సితన్ ముఖకాంతివిజితశీతఖద్యోతన్॥) క॥ రాముఁడు నిజబాహుబలస్థేమంబున భంగపఱిచె బేసి నుతధారాభ్రామున్ విదళీకృతనృపభామున్ రణసంగభీమున్ భార్గవరామున్॥) క॥ దశరథుఁడు మును గైకకు వశుఁడై తానిచ్చినట్టి వరముకతన వాగ్దశచెడక యడవికిఁ జెచె దశముఖముఖకమలతుహినధామున్ రామున్॥) క॥ జనకుఁడు పనిచిన మేలని జనకజయును లక్ష్మణుండు సంసేవింపన్ జనపతి రాముఁడు విడిచెను జనపాలారాధ్యదివ్యపదసౌధ్యన యోధ్యన్॥) క॥ భరతున్ని జపదసేవా నిరతున్ రాజ్యమునను నిదిన్నపమణియే కెరఁగెన్ సురుచిరరుచిపరిభావితగురుగోత్రాచలముఁ జిత్రకూటాచలమున్॥) ఉ॥ పుణ్యుఁడు రామచంద్రుఁ డటఁ బోయి ముదంబునఁ గాంచె దండకారణ్యము దాపసోత్తమశరణ్యము నుద్ధతబర్హిబర్హలావణ్యము గౌతమీవిమలవారికణపర్యటనప్రభూతసాద్గుణ్యము నుల్లసత్తరునికుంజవరేణ్యము నగ్రగణ్యమున్॥) సీ॥ ఆవనంబున రాముఁడనుజసమేతుండై సతితోడ నొకపర్ణశాలనుండ రావణు చెల్లెలు రతిఁ గోరి వచ్చిన నొగిలక్ష్మణుఁడు దాని ముక్కుఁగోయ నది వినిఖరదూషణాదులు పదునాల్గువేవురు రా రామవిభుఁడు కలన బాణానలంబున భస్మంబుగావింప జనకనందన మెచ్చ కర్కదనము వినిదశగ్రీవుండంగజవివశుఁడగుచు నర్థిబంచినఁ బసిఁడిలేడియై నటించు నీచమారీచు రాముఁడు నేటవధించె నంతలో సీతఁ గొనిపోయె నసురవిభుఁడు॥) ఉ॥ ఆయసురేశ్వరుండు వడినంబరవీధి నిలాతనూజ న న్యాయము సేసి నిష్ఠురుండై కొనిపోవఁ గనడ్డమైన ఘోరాయతహేతిఁ ద్రుంచె నసహాయత రామునకేమి కార్యమం చాయువు గ్రుంగి పక్షి వేగ పరిహాసిత వాయువునజటాయువున్॥) వ॥ అంతనా రామచంద్రుండు లక్ష్మణసహితుండై సీత వెదకి నరుగెంచి నిజకార్యసహితుండై నజటా

యుపుకమంబరలోకక్రియలుగావించిబిముత్యమూకంబునకుంజని॥)క॥ నిగ్రహమునీకువలదిక నగ్రజు వాలిన్ వధింతున నిరియమముతోనగ్రేసరు. గా నేలెను సుగ్రీవుని చరణఘాతచూర్ణ గ్రావుని॥)క॥ లీలన్ రాముడు విభుడొక్క కోలం గూలం గనే సెగుసయశాలిన్ శీలిన్ సేవితశూలిన్ మాలిన్ వాలిం దశాస్య మానోన్మూలిన్॥)క॥ ఇలమీదసత వదకగనలఘు పగరఘుపుడెవని చెహనుసుతునిల చ్ఛలవంతుని మతియుంతుని బలవంతుని శౌర్యవంతుని భావవంతున్)క॥ అల వాయునొనక మారుతి లలితామితలాఘవమున లంఘించెను శైవలినీగణసంబంధిని జలపూరితధరణిగగనసంధిని గంధిన్ వ॥ ఇట్లు సముద్రంబుదాటిసీతనుంగనిహనుమంతుండుదిరిగిచనుదెంచుచు తుమమా రాముల వధియించి॥)క॥ సముద్రతన నిలసుతుండు రఘురామహితసత్త్వాలహ సాక్షులభస్మము సేసెనిరాతంకన్ సముదాసురసుభటవికటశంకన్ లంకన్॥ వ॥ ఇట్లులంకాదహనంబు సేసివచ్చివాయుజుండు సీతాకథనంబు సెప్పినవినిరామచంద్రుండు వనచరనాథయూథంబులుం దానునుజనిచని॥)శా॥ ఆరాజేంద్రుడుగాంచెశారిపిధరిక్తాగారమున్ మీనకుంభీరగ్రాహకరోరమున్ విపులసంభీరర వాభ్రభ్రమణోర్మ్యాన్యోన్యపిభిన్నభంగభవనిర్ఘోషచ్ఛటాంభరంబు ప్రాయద్ధాంబరపారమున్ లవణపారావారమున్ జేరువన్॥)వ॥ కనిత నకు ప్రోవయిమ్మని వేడిననదియునూర్జంబుసూపకమిన్నందిననారామచక్రవర్తి కటకటంబడి కోపంబున॥)క॥ పెల్లలినగపులనయనములల్లలార్చిశరంబు విల్లునందిన మాత్రం గుల్లలు నాచులు చిప్పలు బెల్లలునైజలధి పెక్కుభీమైయుండెన్॥ వ॥ ఇట్లువివన్నుండగు సముద్రుండు వనములతో మూర్తిమంతుండై చనుదెంచి రామచంద్రుని చరణంబులు శరణంబుసేసి యిట్లని స్తుతియించె॥)శా॥ ఓ కాకుత్స్థ సలేశ మోహనిధీ యోదీనమందార నే నీ కోపంబునకెంతవాడజ ముడస్నీ వేమి భూపుండవే లోకాధీశుడవాదినాయకుండపీలోకంబు నెల్లప్పుడు నీ కుక్షిన్ బ్రభవించుచుండునడగుచున్నక్రంబుస గోప్తృకా॥)క॥ ధాతలరజమునదేవ వ్రాతము సత్త్వమున భూతరాశిదమమునన్ జ్ఞాతులు గానొనరించుచు నీ తలంపులనకాలంకారా॥)క॥ కట్టుము సేతువులంకకుజొట్టుము నీబాణశిఖలసురవైరితలల్ గొట్టుము నేలం బడజే పట్టుము నీయ బలనధికభాగ్యప్రభలన్॥) గీ॥ హరికిమానాననుమునటమీదశ్రీదేవితండ్రి నూరకేలతాగడింప కట్టుకట్టిదాటుకమలాప్త కులనాథ నీయశోలతలకు నెలవుగాగ ॥)అనిపిన్నవించిన రామచంద్రుండు సముద్రునింబూర్వప్రకారంబున నుండుమని సొప్పు నివీడుకొల్పెనంత॥)క॥ ఘనశైలంబులు పరువులు ఘనజవమునదెచ్చికపిపులనాథుల్ ఘనజలరాశిం గట్టిరి ఘనవా హప్రముఖదివిజగణము నుతింప॥ వ॥ ఇట్లు సముద్రంబుదాటి రామచంద్రుండు రావణు తమ్ముండైన విభీషణుండు శరణం బువేడిననభయంబిచ్చికూడుకొనిలంకకుంజని విడిసి వెడ వెట్టించి లగ్గలు పట్టించిన॥)సీ॥ ప్రాకారములద్రవ్వి పరిఘలనిండించి కోటకొమ్ముల నేలంగూలద్రోచి వప్రంబులగలించి వాకిళ్ల బెకలించి చితలుపులవిరిచియంత్రములద్రుంచి ఘనవిటంకంబుల ఖండించి గోపురంబుల చిప్పవలభులపొందు చెఱిచి మకరతోరణములమహిం గూల్చి కేతనంబుల జించి సోపానములం గరంచి గృహములెల్లవ్రచ్చిగృహరాజములగ్రొచ్చి భర్మకుంభచయము పాలువైచి కరులు కొలనుజొచ్చికలదినకైవడి కపులులంకజొచ్చి కలచిరపుడు॥)వ॥ అంతనయ్యసురేంద్రుండు పంచిన కుంభనికుంభధూమ్రాక్షవిరూపాక్షసురాంతక నరాంతక దుర్ముఖప్రహస్త మహాకాయప్రముఖులగు దనుజవీరులు శరశరాసనతోమర గదాఖడ్గశూలభిండివాలపరశు పట్టసప్రాసముసలాదిసాధనంబులు ధరియించి మాతంగతురంగస్యందనసందోహంబుతో బవరంబు సేయ సుగ్రీవపవనతన యపనసగజగవయగంధమాదననీలాంగదకుముదజాంబవాదులారక్కసులనెక్కటికయ్యంబులం మదరులగిరులకరాఘాతంబుల నుక్కడించి త్రుంచిరంత॥)క॥ ఆయెడలక్ష్మణుడు జ్వలసాయకములద్రుంచెశైలసమకాయుసురాజేయున నగణిశమాయోపాయున్నయగుణవిధేయునతికాయున్॥)గీ॥ రామచంద్రవిభుడు రణమున ఖండించె మేటిపిడిమి నీలమేఘవర్ణు బాహుశక్తిపూర్ణు బటుసింహనాదసంకుచితదిగిభకర్ణు కుంభకర్ణు॥)క॥ అలవునలక్ష్మణుడాజిస్థలిగూల్చెన్ మేఘనాదుజటులాహ్లాదున్ బలభేదిజయవినోదున్ బలజనితసుపర్వసుభటభాషవిషాదున్॥) అంత॥) క॥ తనవారందఱు మ్రగ్గిన ననిమిషపతివైరి పుష్పకారూఢుండై యనికిన్ నడిచి రామునితో ఘనరౌద్రముతోడ నంపకయ్యము సేసెన్॥) అయ్యవసరంబున॥)క॥ సురపతిపంపున మాతలి గురుతరమగు దివ్యరథము గొనివచ్చిననా ధరణీవల్లభుడెక్కెను ఖరకరుడుదయాద్రి నెక్కుకైవడిదోపన్॥)ఇట్లు దివ్యరథారూఢుండై రామచంద్రుండు రావణునికిట్లనియె॥)చ॥ చపలత్వంబున డాగి హేమమృగముల్ సంప్రీతిబుత్తెంచుటో కపటబ్రాహ్మణమూర్తివై యబలనాకాంతారమధ్యంబునం దపలాపించు

టయోగమునఁ దీయశితదివ్యామోఘబాణాగ్నిసంతపనంబేగతి నోర్చువాఁడవు దురంతంబెంతయుఁ గా రావణా॥) క॥ నీ చేసిన పాపములకు నీ చాతుర్యకయుడగవలదు నేఁడిటు నానా । రాచములఁ ద్రుంచి వైచెద ఖేచరభూచరులుఁ గూడి క్రీడన్ జూడన్॥) అని పలికి॥) సు॥ బలుపీఁబం సుణువుం కృతంబుని గుడన్ బ్రహ్మాండభీకుంబుగాఁ । బ్రళయోగ్రానలసన్నిభంబగు మహాబాణంబు సంధించి రా । జలలాముండు సురాముఁడే సెఖరభాషా శ్రావణున్ దేవతా । బలవిద్రావణు వైరిదారజనగర్భస్రావణున్ రావణున్॥) క॥ దశరథసూనుఁడేసిన విశిఖము హృదయంబు నాటి యవివశుండగుచున్ । దశకంధరుండు గూలెను । దశవదనంబులను రక్తధారలు వొఁగఁగన్॥) అంత నా రావణుండు దెగుటవిని॥) సీ॥ కొప్పులు విగివీడ సుసుమమాలికలతోఁ ననుస భాగంబుల నాతరింప । సెసముత్యంబులు చెదరి కర్తికలూడ కంఠహారంబులు గ్రుంకుకొనఁగ । వదనపంకజములు వాడి వాతెఱలెండఁగ నీళ్లవలదలంగములు దముప । సన్నపునడుములుఁ జవ్వాడఁ బాలిండ్ల బరువులు నడుములఁ బ్రబ్బికొనఁగ । నెత్తిమోదికొనుచు నెఱిబయ్యెదలు జార । నట్టునిట్టుఁ దప్పటడుగులిడుచు । నసురసతులు వచ్చి రటభూత బేతాళ । సదనమునకు ఘోరకదనమునకు॥) వ॥ ఇట్లు వచ్చిన తమతమ నాథులంగని శోకించి రంతమండోదరి రావణుంజూచి యిట్లనియె॥ ……………………………………
ఉ॥ హా దనుజేంద్ర హా సురగణాంతక హా హృదయేశ నిర్దయం । ద్రోహముఁ గెల్చి నీవు కుసుమాస్త్రుని కోలల కోర్వలేకపో । న్నాదము న్నరఘుప్రవరు మానిని నేటికిఁ దెచ్చితప్పుడున్ । గాదని చెప్పి నన్ని నకఁ గాలవశంబునఁ బొందితక్కటా॥) గీ॥ ఎండగాయ వెఱచు నినుఁడు వెన్నెలగాయ । వెఱచు పథుడు గాలి వీవ వెఱచు । ందిపై నిదానిట్టిలంకాపురికి మాకు । నధిపవిధవభావమయ్యె నేఁడు॥) క॥ మరితము దలపకుగా నరు । జరుగుదు రెట్లైన నిమిష సౌఖ్యంబులకై । పరవనితాసక్తులకును । బరధనరక్తులకు నిహముఁ బరముం గలదే॥) వ॥ అని విలపింపనంత విభీషణుండు రామచంద్రుని చేతఁ బంపువడసి రావణునకు దహనాది క్రియలు గావించె నంత రాఘవేంద్రుండు నశోకవనంబునకేగి శింశుపాతరు సమీపంబునందు॥) శా॥ దైతేయ ప్రమదాపరీతనతిభీ తన్ గ్రంథిబంధాలకన్ । వాతంబిశ్వసనానలాశ్రుకణజీవన్ జీవదా రాముభూ । జాతం శుష్కక పోలకీలితకరాబ్జాతన్ బ్రభూతన్ గృశీ । భూతన్ బ్రాణసమేత సీతఁ గనియెన్ భూమీశుఁ డా ముందటన్॥) వ॥ కని రామచంద్రుండును దాపంబునొంది భార్యవలన దోషంబు లేకుండుట వహ్నివలనం బ్రకటంబు సేసి దేవతల పంపున దేవిం జేకొని॥) ఉ॥ శోషితదానవుండు నృపపోషుఁడు రాముఁడు రాత్రి సేంద్రతా । శేషవిభూతి గల్పసమజీవి విగమ్మని నిల్పె నర్థిసం । తోషణుఁ బాపశోషణు నదూషణు శిష్టదపోషణున్ సమితా । భాషణు నార్యపోషణు గృపాగుణభూషణు విభీషణున్॥) వ॥ ఇట్లు విభీషణ సంస్థాపనుండై రామచంద్రుండు సీతాలక్ష్మణసమేతుండై సుగ్రీవహనుమదాదులం గూడికొని పుష్పకారూఢుండై వేల్పులు గురియు పువ్వులసోనలం దడియుచుఁ దొల్లి వచ్చిన జాడలు సీతకు నెఱిగించుచు మఱలి నందిగ్రామంబునకు వచ్చినయ్యవసరంబున॥) గీ॥ రామచంద్ర విభుని రాక వీనుల విని । భరతుఁడు న్సహించి పాదుకలను । మోచికొనుచు వచ్చె ముదముతోఁ బురజనుల్ । గొల్చుచుండ సన్నకెదురు వచ్చె॥) వ॥ వచ్చి పాదుకలు ముందటనిడికొని యెడనెడ సాష్టాంగదండప్రణామంబులు సేయుచు మెల్లన డాసి రామచంద్రుని పాదంబుల మొసలంగ దియుంచి తచ్చరణరేణువులు ముడిచి శిరంబునంజల్లికొని తనివిలేక మరియు నప్పదకమలంబులక్కున మోపికొనుచు సంతసంబునం గన్నీటం గడిగి సేమంబులరయుచుండ సీతాలక్ష్మణసహితుండై విభుండు తనదెసకు నెదురువచ్చిన బ్రాహ్మణజనంబులకు నమస్కరించి తక్కిన వారల చేత మన్ననలు వొంది వారల మన్నించె నయ్యవసరంబున॥) చ॥ నృపవర పెక్కు నాళ్లు గొలెనిన్ గనకుండిన యట్టి నేఁడు మా । తపములు పండె నిందఱము ధన్యులమై తిమటంచు బుట్టముల్ । చపలతఁ ద్రిప్పి పువ్వులవసంతములాడుచుఁ బాడుచున్నతి । త్రపులయి యాడుచుం బ్రజలు దద్దయు బండుగ జేసి రెల్లెడన్॥ సీ॥ కవగూడి యిరుదెసఁ గపిరాజు రాక్షసరాజును నెక్కుడు జామరములు వీవ । హనుమంతుఁ డతిధవళాతపత్రము పట్టఁ బాదుకల్ భరతుండు భక్తి దేర । శత్రుఘ్నుఁ డమ్ములు చాపంబు గొని రాగ సౌమిత్రి భృత్యుఁడై చనువు సూప । జలపాత్ర చేపట్టి జనకజఁ గూడి రాఁ గాంచనఖడ్గము నంగదుఁడు మోవ । బసిడిగద్దె సెప్పభల్లూకపతి మోవ । గొలువఁ బుష్పకంబు నెలయ నెక్కి । గ్రహములెల్ల వెలయఁ గడు నొప్పు సంపూర్ణ । చంద్రు పగిది రామచంద్రుఁ డొప్పె॥) వ॥ ఇట్లు పుష్పకారూఢుండై కపిబలంబులు చేరి కొలువ రామచంద్రుండయోధ్యకుం జనియె నంతకమున్న యప్పురంబునందు॥) సీ॥ వీథులు సక్కఁ గావించి తోయంబులు సల్లి రంభాస్తంభచయము నిలిపి । పట్టుచీరలు సుట్టి బహు తోరణంబులు గలువడంబులు మేలుకట్లు గట్టి । వేదికల లికించి వివిధరత్నంబుల ముగ్గులు పలుచందములుగఁ బెట్టి । కలయ గోడల రామకథలెల్ల వ్రాయించి ప్రాసాదములు దేవభవనములను । గోపురం

ము. బంగారు పండ్లెత్తి యెల్లవాకిండ్ల కానుక లేర్పరించి జనులు కైసేసి గౌరవ ఘోషములతోడ నెదురుగ నడచిరి యారా
మచంద్రునకు. క. సురుచిర గజదానధారల ముదమునులై యున్న పెద్ద త్రోవ [illegible] రమణీయ [illegible] నవ్వు నప్పగిరి రసజ్ఞు
[illegible] వచ్చిన నగరంబు రమణియుం బోలెన్. గీ. రాముఁ భూపాల చంద్రుఁ గాక [illegible] తో [illegible] రాజుతోడ నమరె
బురము చంద్రుఁ డమదేఁ ఘూర్ణిల్లు జంతుభంగి మిళితజలధి భంగి. వ. ఇట్లొప్పుచున్న యయ్యోధ్యాపురంబు ప్రవేశించి గాన చంద్రుం
[illegible] చున్న సమయంబున. మ. ఇతఁడే రాముఁడు నరేంద్రుఁ డీయబల [illegible] లక్ష్మణుండు [illegible] సుగ్రీవుఁ డే [illegible]
[illegible] వాఁడే హనుమంతుఁ డదె విభీషణుఁ డంచు [illegible] జూపుచున్ సతులెల్లం బరికించి మెచ్చిరి సౌ
ధ ప్రాంతములన్. వ. ఇట్లు జనులు చూచుచుండ రామచంద్రుండు రాజమార్గంబున జనుచు [illegible] పటిక [illegible]
[illegible] లుగులు నెలయఁగలిగి కమనీయ [illegible] సంభృతములు [illegible]
[illegible] బహుళమాల్య బద్ధ చేలంబులఁ జిగురు తోరణములఁ జెలువు మీఱి పుష్పదామ [illegible] భూరి వాసన [illegible]
[illegible] మెఱసి మారు వేల్పుల భంగి [illegible] చున్న [illegible] నెప్పారు [illegible]
[illegible] ప్పలున్న రాజసదనంబునకు వచ్చె రామవిభుఁడు. ఇట్లు వచ్చి. ఉ. తల్లుల [illegible] మ్రొక్కి [illegible] గించి [illegible]
[illegible] బుధాళికిన్ వినతు [illegible] కాంచి ప్రమదమ్ములం బ్రసరిల్లఁ గౌఁగిలించి [illegible] జా
[illegible] లు సేసె రమాత్యుల బూర్వభృత్యులన్. తత్సమయంబున. చ. [illegible]
నెత్తి చేతులన్ [illegible] నందిలలు ఘోరతమము [illegible] వేరి [illegible] జేసి నేత్ర
[illegible] వెడలిన ప్రాణముల్ దగ ప్రవృత్తములయ్యె [illegible] బుచున్. వ. అంత వసిష్ఠుండు శ్రీరామచంద్రు [illegible] జటాబం
ధంబు విడిపించి కులవృద్ధులుం దానును సమంత్రంబుగ దేవేంద్రుని [illegible] స్నానంబు సేయించు బృహస్పతి చందంబున సము
ద్ర నదీజలంబుల నభిషేకంబు సేయ [illegible] పుట్టంబులు గట్టి [illegible]
పుష్ప [illegible] సుగంధంబులల [illegible] భరతుండు సమర్పించిన రాజసింహాసనంబునం గూ
ర్చుండ [illegible] కౌసల్యయుం బ్రియ [illegible] సయ్యుచు జగత్సామ్రాజ్యంబుగ రాజ్యంబు నేలుచుండె నప్పుడు. సీ. [illegible] లన్నెల్ల
[illegible] లేదింటికిఁ జలనంబు [illegible] భూచక్రమునకు [illegible] జలజలోచనునకు [illegible] ప్రాభవము [illegible]
లకు [illegible] యుండుటయు [illegible] నెదిగి [illegible] నుడిగిపోవుటమానె [illegible]
[illegible] త్రేతాగ్నులకును గడగి [illegible] కొమరము [illegible] ప్రజలకు [illegible] రామచంద్ర విభుని రా
జేంద్రరత్నంబు ధరణీభరణ [illegible]. సీ. పొలతుల వాలుచూపులయందుఁ జాంచల్యము [illegible]
మలేమి [illegible] కాంతాలకములం దకౌటిల్య సంచారిణుల [illegible] యందు జడిమ [illegible] ముగుదల పరిరంభములయందు బీడనము
నాకుచములయందు పోరు [illegible] బుసతుల బాయుటయందె సంజ్వరంబు ప్రియులు ప్రియుగాం
త్రమనముల బెరుగుతార్చు [illegible] చౌర్యంబు వల్లభలాత్మ సతుల [illegible] వట్టిటందక్రమంబు రామచంద్రుఁడు పా
లించు రాజ్యమందు. క. తండ్రి క్రియ రామచంద్రుఁడు [illegible] దండ్రులవలె [illegible] ప్రజలు [illegible] దండ్రులనంటమనుచు [illegible]
[illegible] గదా రామచంద్ర [illegible] నుచున్. వ. మఱియు నా రామచంద్రుండు రాజర్షి చరితుండు [illegible] ధర్మనిరతుండు
[illegible] ప్రతుండును సర్వలోక సమ్మతుండును నగుచు ధర్మవిరోధంబు గాకుండ [illegible] లనుభవించు [illegible] త్రేతాయుగంబై
[illegible] యుగధర్మంబు గాపించుచు బాలమరణంబు మొదలగు నరిష్టంబులు ప్రజలకుఁ గలుగకుండ రాజ్యంబు సేయుచుండెను
[illegible] గీ. సిగ్గు [illegible] సింగారమును గల్గి భక్తి గల్గి చాల భయము గల్గి నయము ప్రియము గలిగి నరనాథు చిత్తంబు సతత [illegible]
[illegible] సేసె [illegible] అనినవిని పరీక్షిన్నరేంద్రుండిట్లనియె. గీ. భ్రాతృజనులయందు బంధువులందును బ్రజలయందు రాజ
భావ [illegible] మెల్లమెలఁగె రాముఁ డీశ్వరుండగుతన్నుఁ గూర్చి క్రతువులెట్లు గోరి చేసె. అనిన శుకుండిట్లనియె. సీ. భగవం
తుడగు రామభద్రుండు ప్రీతితో దేవోత్తముని సర్వదేవమయుని దనుదాన [illegible] సెను [illegible]
[illegible] త్తరంబు సామగాయకునికి శమన దిగ్భాగంబు బ్రహ్మకుఁ గ్రతువుననఁ బడమ [illegible] వ్వర్యునకు శేషమాచార్యున
[illegible] సొమ్ములు పంచి భూసురులకొసగి తనదు రెండు పుట్టంబులు [illegible] మైన [illegible] బుని [illegible]
[illegible] యుండెనా రామవితరణంబు పొందు వెలోత్తమునే మనిపలుక వచ్చు. వ. అంత నా రామచంద్రుని దాసశీలత్వంబున

కుమెచ్చి విప్రవరులు దమతమభూములు మరల నిచ్చియుల్లసిల్లిరి॥ గీ॥ ధరణిపల దుమాకుఁ దపసులకేలనీ । వఖిలలోకగురుఁడ వైన హరివి । మాకు నంబులంపు నాలఁగు చీకటి వాపు । భవము దాఁపు చుల పార్థివేంద్ర॥ వ॥ అనిపలికి బ్రహ్మణ్యదేవుండయిన రామచంద్రుని పినయోస్థిలంబు జిందియునులుసని రిట్లు పెక్కు కాలంబు రాజ్యంబు సేసి రాఘవేంద్రుం డొక్కదినంబున॥ సీ॥ వసుధపైఁ బుట్టిపు వార్తలాకర్ణింపఁ జూచుకొని అపనై రాత్రియందుఁ గాఢవృత్తి । నడురేయిఁ దిరుగుచుఁ బోనాగరజనులలో నొక్కఁడు దధనసఁ బొప్పునన్ను । నెగునింట గాపురంబున్న చంచల రాని బాయంగరేఁ జేపట్టనేని । తా వెళ్లినగు రామధరణీశ్వరుండ నే బేల సామ్యసుమాట బిట్టు వలుక । నాలకించి మరియు నామాటచాటల । వలన జగములోన గలుగఁ జెలిసి । సీత నిద్ర వోవఁ జెప్పక వాల్మీకి । పర్ణశాలఁ బెట్టఁబనిచె రాత్రి॥ వ॥ అంత సీతయు గర్భిణి గావునఁ గుశలవులను నిద్దఱుకొడుకులం గనియె వారికి వాల్మీకి జాతకర్మంబులొనరించె లక్ష్మణునకు నంగదుండును చంద్రకేతుండును భరతునకుఁ దక్షుండు పుష్కలుండును శత్రుఘ్నునకు సుబాహుండును శ్రుతసేనుండును సంభవించిరయ్యెడ॥ కం॥ బంధుర బలుఁడగు భరతుఁడు । గంధర్వచయంబుఁ ద్రుంచికిన కాములను । స్కంధుఁడగు నన్నకిచ్చెను । బంధువులును మాతృజనులు ప్రజలును మెచ్చన్॥ గీ॥ మధువనంబులోన మధునందనుండగు । లవణుఁ జంపి భుజబలంబు మెఱసి । మధుపురంబు సేసె మధుభాషి శత్రుఘ్నుఁ । డన్న రామచంద్రుఁ డౌ ననంగ॥ వ॥ అంత రామచంద్రుం డగొంత కాలంబున కందఱకొమారులయిన కుశలవులిద్దఱును వాల్మీకివలన వేదాదివిద్యలయందు నేర్పరులై పెక్కు సన్నలను సుతానకంబుగా రామునికి థా శ్లోకంబులు వాడుచు నొక్కనాడు రాఘవేంద్రుని యజ్ఞశాల సంజని॥ మ॥ స్వరలోకి గాని వస్త్రమాసలు ప్లవింపవ వారి వైమధుధారదా నుట్ట బాడిన వారిపాటుకు సుర్వగాధిపుఁ డుర్విప్రజల్ । బిట్టు సంతసమందిరయ్యెడ శ్రీరంగస్నుల బాష్పముల్ । దొట్టనౌదలలూచి వారలతో డిమక్క వపుట్టఁగాన్॥ అంత నా రామచంద్రుండమ్మాఱులకిట్లనియె॥ గీ॥ చిన్నియన్నలార శీతాంశుముఖులార । నళినదళవిశాలనయనులార । మధురభాషులార మహిమీకు నెవ్వరు । దల్లి యెవ్వ తండ్రి మీకు నన్నలార॥ వ॥ అనిన వారలేము వాల్మీకిపౌత్రులము రాఘవేశ్వరుని యాగంబు సూడవచ్చితి మనపుడు మెల్లన నగియెల్ల ప్రొద్దున మీ తండ్రి నెఱింగెదరుండుండని యొక్కని వాసంబునకు సత్కరించి పనిచె నంతనాడు సీత యందో కొనికుశలవుల ముంగటనిడుకొని వాల్మీకి వచ్చి రఘుపుంగవునిం గని యనేక ప్రకారంబుల స్తుతియించి యిట్లనియె॥ గీ॥ సీత ముద్దరాలు చిత్తవాక్కర్మంబు । లందు సత్యమూర్తి యమలచరిత । పుణ్యసాధ్వి పడఁవఁబోలదు చేకొను । రవికులాబ్ధిచంద్ర రామచంద్ర॥ వ॥ అని వాల్మీకి పలుక రామచంద్రుండు పుత్రార్థియై విచారింప కుశలవులను వాల్మీకికి నొప్పగించి రామచంద్రచరణధ్యానంబు సేయుచు సీత రాశయ్యె సీత భూవివరంబు సొచ్చెనయ్యెడ॥ మ॥ ముదితా నేఁటికి గుఱ్ఱంకి తీవు మనలో మోహంబు చిందింపవే । వదనాంభోజము సూపవే కృప మనీ వాక్యంబు వినిపింపవే । మది సేయం దగవచ్చునీశ్వగుడు నైమఃఖించె భూపాలుఁడా । పనగా దే ప్రియురాలిఁ బాసిన యెడన్ భాషింప నెవ్వారికిన్॥ వ॥ అని వగచి రామచంద్రుండు బ్రహ్మచర్యంబు ధరియించి పదుమూఁడు వేలయేండ్లు దెగకుండ నగ్నిహోత్రంబులు సెల్లించి తానీశ్వరుండు గావునఁ దన మొదలి నెలవునకుం జనియె నివ్విధంబున॥ గీ॥ ఆదిదేవుఁడైనయా రామచంద్రుని । కబ్ధి గట్టు టెంతయసురకోటిఁ । జంపు టెంత కపులసాహాయ్యమది యెంత । సురలకొఱకుఁ గ్రీడ చూపెఁ గాక॥ చ॥ వసుమతిఁ గమ్మకేరెదన్ లవణవార్ధివిజృంభణ తారవర్తికిన్ । దశదిగధీశమౌళిమణిదర్పణమండిత దివ్యకీర్తికిన్ । దశశతభానుమూర్తికి సుధాంశువిభాషికి సాధుపోషికిన్ । దశరథరాజుపట్టికిని దైత్యపరంపరభారిగొన్నసెట్టికిన్॥ ఉ॥ నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు మహాశుగంబులన్ । విల్లున దాల్చువాఁడు గడువిప్పగు వక్షమువాఁడు మేలుఁ పైఁ । జల్లెడువాఁడు నిక్కిన భుజంబుల వాఁడు యశంబు దిక్కులం । జల్లెడువాఁడు నైన రఘుసత్తముఁడీవుత మాకభీష్టముల్॥ గీ॥ రామచంద్రుఁ గూడి రాకలపోకలఁ । గదిసి యిలుగువారు గన్నవారు । నంటికొన్న వారు నాకోసలప్రజ । లరిగిరాదియోగులరుగు గతికి॥ కం॥ మంతనములు సద్గతులకుఁ । బొంతనములు ఘనములైన పుణ్యములకుఁ దా । నింతనములు పురార్వాణుని । కృంతనములు రామునామకృతి చింతనముల్॥ వ॥ ఆ రామచంద్రునకుఁ గుశుండును గుశునకు నతిథి యతిథికి నిషధుండును నిషధునకు నభుండును నభునకుఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధన్వుండును క్షేమధన్వునకు దేవానీకుండును దేవానీకునకు నహీనుండును నహీనునకుఁ బారియాత్రుండును బారియాత్రునకు బలుండును బలునకుఁ జలుండును చలునకు నర్కసంభవుండగు వజ్రనాభుండును వజ్రనాభునకు శంఖణుండును శంఖణునకు విధృతియును విధృతికి హిరణ్యనాభుండతండు జైమినిశిష్యుండయి నయాజ్ఞవల్క్యమునివలన నధ్యాత్మయోగంబు నేర్చి హృదయకలుషంబులం బాసి యోగచ

ర్యుండయ్యె నా హిరణ్యనాభునకుఁ బుష్యుండు పుష్యునకు ధ్రువసంధియు ధ్రువసంధికి సుదర్శనుండు సుదర్శనునకు నగ్ని
వర్ణుండు నగ్నివర్ణునకు శీఘ్రుండు శీఘ్రునకు మరువను రాజశ్రేష్ఠుండు పుట్టె నా రాజు యోగసిద్ధుండై కలాపగ్రామం
బుననున్నవాఁడు కలియుగాంతంబున నష్టంబయ్యెడు సూర్యవంశంబు గ్రమ్మఱం బుట్టింపఁగలవాఁడా మరువునకుఁ బ్రసు
శ్రుతుండా ప్రసుశ్రుతునకు సంధియు నతనికి నమర్షణుండాయమర్షణునికి మహస్వంతుండా మహస్వంతునకు విశ్వసాహి విశ్వసా
హికి బృహద్బలుండు జనియించె వాఁడు భారతయుద్ధంబున నీ తండ్రియగు నభిమన్యుని చేత హతుండయ్యె వినుము ॥ గీ॥ పరగని

భవిష్యద్రాజేతిహాసవర్ణనము.

క్ష్వాకుఁడును బృహద్బలుఁడు మొదలు। దుదయుగాఁగల రాజులఁ దోడుతోడ। వెలుఁగఁ జెప్పితి నే వారి నింక మీఁదఁ। బుట్టఁగ
లవారిఁ జెప్పెద భూవరేంద్ర ॥ వ॥ ఆ బృహద్బలునకు బృహద్రణుండును బృహద్రణునకు నురుక్రియుండు నాతనికి వత్సప్రీతుం
డును వత్సప్రీతునకుఁ బ్రతివ్యోముండును బ్రతివ్యోమునకు భానుండును భానునకు సహదేవుండును సహదేవునకు బృహ
దశ్వుండును బృహదశ్వునకు భానుమంతుండును భానుమంతునకుఁ బ్రతీకాశ్వుండును బ్రతీకాశ్వునకు సుప్రతీకుండును సుప్ర
తీకునకు మేరుదేవుండును మేరుదేవునకు సునక్షత్రుండును సునక్షత్రునకు బుష్కరుండును బుష్కరునకు సుతపుండును సుత
పునకు నమిత్రజిత్తు నతనికి బృహద్వాజియు నతనికి బర్హియు బర్హికి ధనంజయుండును ధనంజయునకు రణంజయుండు నతనికి సృంజ
యుండును సృంజయునకు శాక్యుండును శాక్యునకు శుద్ధాముండును శుద్ధామునకు లాంగలుండును లాంగలునకుఁ బ్రసేనజిత్తు న
తనికి క్షుద్రకుండును క్షుద్రకునకు ఋణకుండును ఋణకునకు సురథుండును సురథునకు సుమిత్రుండును సుమిత్రుని యనం
తరకాలంబున సూర్యవంశంబు నశింపఁగలదు వీరలు బృహద్బలుని నుండి క్రమంబునం బుట్టంగలవారలని చెప్పి శుకుండిట్లని
యె ॥ సీ॥ ధన్యుఁడా యిక్ష్వాకుతనయుఁడా నిమి యాగమాచరింపఁగఁ గోరి యా వసిష్ఠు। నార్త్విజ్యమునకుఁ దా నర్థింపఁగ
నియాతఁ డింద్రుని మఖము సేయింపనియ్య। కొని నాఁడ మరి వత్తుఁ గొదవ లేదన వచ్చి సంసారమెంతయుఁ జంచలంబు। కాల
యాపన మేలఁ గ్రతువు సేసెద నని యన్యఋత్విక్కుల నతఁడు గూర్చి। సేయ నింద్రుని యాగంబు చెల్లఁ జేసి। గురుఁడు చను
దెంచి శిష్యుపై కోపమెత్తి। యోరి నా వచ్చునందాఁక నుండవనుచు। నతని దేహంబు వడుఁగాక యని శపించె ॥ వ॥ ఇట్లు వసిష్ఠుం
డు శపించిన నిమియును వసిష్ఠుని దేహంబు వడుఁగాక యని శపించిన వసిష్ఠుండు మిత్రావరుణుల వలనఁ గడపట నూ
ర్వశికి జన్మించె గురుశాపంబున బ్రహ్మజ్ఞానియైన నిమి విగతదేహుండైన నతని దేహంబు మునీశ్వరులు గంధవస్తువులం బొది
వి దాచి పోఁ జేకొన్న సత్రయాగంబు చెల్లించిరి కడపటను దేవగణంబులు మెచ్చి వచ్చిన వారలకు నిమి దేహంబు చూపి బ్రతుకం
జేయుండనవుడు వారలు నిమి ప్రాణంబు వచ్చుంగాక యని పలికిన నిమి తన దేహంబు సొర నొల్లక యిట్లనియె ॥ మ॥ అతి మోహా
కులితంబు సాంద్రనుమతాహంకారమూలంబు సంతత నానాసుఖదుఃఖపీడితమనిత్యంబిట్టి దేహంబు సం। సృతి నాకేటికి మీ
నజీవనము భంగిం భీతి బాహుళ్యమం। చితరుల్ పెద్దలు దీనిఁ జేకొనరు సర్వేశున్మదిం గొల్చెదన్ ॥ వ॥ అని పలికిన నిమి మాటలు
గ్రమ్మఱింప నేరక శరీరులు గన్నులు దెఱచినప్పుడును మూసినప్పుడును నిమి గానవచ్చుంగాక యని పల్కి దేవతలు సనిరంత ॥ గీ॥
పెద్దలైన మునులు పృథివీస్థలికి రాజు। లేమి జూచి నిమి కళేబరంబు। దఱువ నొకఁడు పుట్టెఁ దనయుండు వానికి। జనకుఁడను చు బలి
కె జగములెల్ల ॥ వ॥ మరియు నతండు విగతదేహుండు గావున వైదేహుండనియును మథనజాతుండు గావున మిథిలుండనం బరగె
నమ్మిథిలుని చేత నిర్మితంబైనది గావున మిథిలానగరంబనాఁ బరగె నా జనకునకును దావసుండును దావసువునకు నందివర్ధనుం
డును నందివర్ధనునకు సుకేతుండును సుకేతువునకు దేవరాతుండును దేవరాతునకు బృహద్రథుండు పుట్టె నతనికి సుధృతియు న
తనికి ధృష్టకేతుండును నతనికి హర్యశ్వుండు నతనికి మరువు నతనికిఁ బ్రతింధకుండును నతనికిఁ గృతరథుండు నతనికి దేవమీఢుం
డును నతనికి విధృతుండును నతనికి మహాధృతియు నతనికిఁ గీర్తిరాముండు నతనికి మహారోముండును నతనికి స్వర్ణరోముండును న
తనికి హ్రస్వరోముండును నతనికి సీరధ్వజుండును బుట్టె ॥ గీ॥ అతఁడు మఖము సేయ నవని దున్నింపంగ। లాంగలంబు కొనను లతను
కాంగి। సీత జాతమయ్యె సీరధ్వజుండన। దానఁ జెప్పఁబడియె ధన్యుఁడతఁడు ॥ వ॥ ఆ సీరధ్వజునకుఁ గుశధ్వజుండును గుశధ్వజున
కు ధర్మధ్వజుండును ధర్మధ్వజునకు గృతధ్వజ మితధ్వజులను వారిద్దఱు పుట్టిరి యందుఁ గృతధ్వజునకుఁ గేశిధ్వజుం డతండు దన్ను
దా నెఱింగెడి విద్య యందు నేర్పరి యయ్యె మితధ్వజునకు ఖాండిక్యుండను వాఁడు జన్మించి తండ్రి వలన నెఱుకగలవాఁడై కర్మ
తత్త్వంబు నేర్చి కేశిధ్వజుని వలన భీతుండై యా ఖాండిక్యునకు భానుమంతుండును భానుమంతునకు శతద్యుమ్నుండును శతద్యు

ష్మునికిశుచియుశుచికిసనద్వాజుండుసనద్వాజునకునూర్ధ్వకేతుండునూర్ధ్వకేతునకునజుండునజునకుఁగురుజిత్తుకురుజిత్తునకునరిష్టనేమియునరిష్టనేమికి శ్రుతాయువుశ్రుతాయువునకుఁ బార్శ్వకుండును బార్శ్వకునకుఁజిత్రరథుండునుఁజిత్రరథునకు క్షేమాపియు క్షేమాపికి హేమరథుండును హేమరథునకుసత్యరథుండునుసత్యరథునకునుపగురుండునుపగురునకునగ్నిదేవుప్రసాదంబుననుపగురుడ్వుండునునుపగురుడ్వునకుసావనుండును సావనునకుసువర్చసుండునతఁడెసుభూషణుండనిపించబడునాసుభూషణునకుజయుండునుజయునకువిజయుండునువిజయునకుఋతుండునుఋతునకునవఘుండు ననఘునకు వీతిహవ్యుండునువీతిహవ్యునకుధృతియుధృతికిబహులాశ్వుండునుబహులాశ్వునకుఁగృతియుకృతికిమహావశియును వారసుజన్మించెవీరలు మైథిలురగురాజులనిచెప్పంబడుదురుయోగేశ్వరప్రసాదంబున గృహస్థులై యుండియు బంధనిర్ముక్తులై యాత్మజ్ఞానంబుగలిగినిరంతరబ్రహ్మానుసంధానంబు సేయుచునుండుదురనిపలికిశుకయోగీంద్రుండిట్లనియె॥... ....

చంద్రవంశ్యులగురాజులయితిహాసము.

గీ॥ చంద్రగౌరవమునఁజంద్రవంశమునందుఁ।జంద్రకీర్తులతోడజనితమైన। యట్టిపుణ్యమతులు నై రాజరాజులు।నింకవినుమమానవేంద్రచంద్ర॥) సీ॥ఒకవేయుతలలతోనుండుజగన్నాథుబొడ్డుతమ్మినిబ్రహ్మపుట్టెనుమొదల। నతనిగుణంబులనతనిఁబోలెడుదట్టుఁడత్రియుసంజాతుఁడయ్యెనత్రి।గడకంటెసూక్ష్మలఁగలువలసంగడీఁడుదయించెవిప్రులకోషధులకు॥నంబుగర్భములకునజునిపంపుననాథుఁడై యుండిరాజసూయంబు సేసె। మూడులోకములనుగెల్చిమోదముననుః జనిబృహస్పతిపెళ్లాముఁజారుమూర్తి।దారనిలుసొచ్చిగొనిపోయితన్నుగురుఁడు। వేఁడనందాకనయ్యింతివిడువఁడయ్యె॥) వ॥అంతవేల్పులతోరక్కసులకుఁగయ్యంబయ్యెబృహస్పతితోడివైరంబునంజేసికావ్యుండురాక్షసులతోఁజేరికొనిచంద్రునింజేపట్టెసుగాచార్యునింబోఁదోలినహరుండుభూతగణసమేతుండై యతనిగురుపుత్రుండైనబృహస్పతినిఁజేపట్టెదేవేంద్రుండునసురగణంబులుందానునుబృహస్పతికినడ్డంబువచ్చెనయ్యవసరంబునబృహస్పతిభార్యానిమిత్తంబునరణంబుసురాసురవినాశకరంబయ్యెనాలోనబృహస్పతితండ్రియగునంగిరసుండు సెప్పినవిని బ్రహ్మదేవుండుచంద్రునింగోపించిగర్భిణియైయునతారనుమరలనిప్పించినంజూచిబృహస్పతిదానికిట్లనియె॥) ఉ॥ సిగ్గొకయింతలేక వెలచేడియభంగినిధర్మకీర్తులన్।బొజ్జలుసేసెజారుశశిఁబొందికటాకడుపేలఁదెచ్చుకొం।టెగ్గుదలంపగాఁవలదెయిప్పుడుగర్భముడించుకొమ్మనిన్।మగ్గఁజేసెదన్ జెనటిమానవతుల్ నినుఁజూచిమెత్తురే॥) వ॥ అనికోపించుచుండనాచెలువకుఁబసిండిచాయమేనుంగలకుఱ్ఱపుట్టెవానింజూచిమోహంబుచేసెబృహస్పతిదనకొడుకనియునుంజంద్రుండుదనకన్నవాడనియునుజగడించిరప్పుడు॥) గీ॥ వారివాదుచూచివారింపఁగావచ్చి।యేర్పరింపలేకనెల్లమునులు।నమరవరులనడుగనావేడుకలకత్తె।యెఱుఁగుఁగాని యితరులెఱుఁగరనిరి॥) ఆపలుకులువినిసిగ్గుపడియున్నతారకుఁజిన్నికొమరుండిట్లనియె॥) క॥ఇలువగుసచెడగబంధులు। దలవంపఁగనుగఁదుతెలాయఁదల్లీకట్టా।వెలినేలఁదన్నుఁగంటివి।కలిగించినవాఁడుశీతకరుడోగురుడో॥) వ॥ అనిపలుకుచున్నకొడుకునకుమఱుమాటలాడనేరకున్నతారనేకాంతంబునంజీరియంతనంబునబ్రహ్మయిట్లనియె॥) మ॥ చెలువానీయెలసిగ్గువాపిగురుఁడో శీతాంశుఁడోయెవ్వఁడీ।లలితాకారుఁగుమారుఁగన్నయతఁడేలాదాపనీపాటునీ।తలనేబుట్టెనెవెచ్చనూర్పుకుముకాంతల్ గామినుల్ గారెమా।టలనిందేమియుఁబోదుసోదరులతోడంజెప్పివిన్పింపవే॥) వ॥అనిపలికినబ్రహ్మకునెదుఱుమాటాడవెఱచిమంతనంబుననయ్యింతిచంద్రునికింగన్నదాననవుఁడాబాలకునకుబుధుండనుపేరువెట్టిచంద్రునికిచ్చిబ్రహ్మసనియెనంత॥) గీ॥ బుద్ధిమంతుఁడయినబుధుడుపుత్రుండైన। మేనఁబొంచిరాజుమిన్నుముట్టె।బుద్ధిగలసుతుండుపుట్టినచోఁదండ్రి।మిన్నుముట్టకేలమిన్నకుండు॥) వ॥ఆబుధునకుఁబొల్లిచెప్పినయిలాకన్యకవలనఁబురూరవుండువుట్టెనాపురూరవునకుఁగలశౌర్యసౌందర్యగాంభీర్యాదిగుణంబులునారదునివలననింద్రసభలోననూర్వశివినిమిత్రావరుణశాపంబున మనుష్యస్త్రీరూపంబుదాల్చిభూలోకంబునకువచ్చిమందటనిలువంబడి॥) తరల॥సరసిజాక్షుమృగేంద్రమధ్యువిశాలవక్షుమహాభుజున్।సురుచిరాననచంద్రమండలశోభితున్సుకుమారునా।పురుషవర్యుఁబురూరవుంగనిపువ్వుటంపరజౌదుచే।దొరుగుక్రొవ్విరితూపులన్మదిఁదూలఁబోవఁగభ్రాంతయై॥) ఊర్వశినిలిచియున్నంత॥) ఉ॥ భావజుకోలయో మొగులువాసివెలుంగుమెఱుంగుమోహినీ। దేవతయోనభోరమయొనీనికరగ్రహణంబులేనిచో।జీవనమేటికంచునురుచేఁజిగురాకడిదమ్ముజిమ్ములం।దావడకెన్బురూరవుఁడుదామరపాకుజలంబుకైవడిన్॥) వ॥ఇట్లూరాచపట్టిచెలువువింటివానిదాడికినోంచి

యొక్కరేయి నుసైరణ చేసిరి లుఁ బెదెబ్బి కొనియచ్చెను వకిల్లనియె ,ఉ॥ ఒకపడి రోజునకు దక్కి దిక్కి దగనీసిఁ కొక నీ ముక్కు డివచ్చెనో యిలగుల కులవాఁడ షివంబుద్ధి ప్పనే। కస్య నెలుఁగ నెయబల హాము బెహాము గెలఁగె నీ। చె ల్లా న జెప్పు మోపితగఁ జెయ్యుఁ వలనన్నుఁ విపస్నుఁ గావవే) నిపం బ్రోడ చేసియు యిట్లనియె మ॥ ఇదిన కూర్పు తెగిల్లు రేఁ షధ గనీవ్వెల్పప్పు కంగాఁచె రే। బపవ స్తుంపవు గాక నాం డంగ దానీవు గుడేఁ కనివే । కనుకాలంకృతే నీవు నావ తము నిక్కంబు య్యె నేనీ మనో। జ్ఞనోపంబులనిన్నుఁ దేల్చుదగు నే వంద్రాస్యయ గ్రామణీ) - నిపలికిన వేల్పుల వెంయూరి ప్రతిమాటకి యిత్త్యర్థోనితనమానంబున॥) క॥ మంచిదటట్ల సంతసి। నంచిత దేవగతికి యటమును చేతన్ । పంచలితదిట్టునను గా। మించిన నఖ యంతకంటె మేలుం గలదే॥)జనినిశ్చయించి పోని॥ గీ। రాజు రాజముఖి నిచ్చె దెచ్చె బంగారు। మేడలందు దరులనీడలందు దోటలందు రత్నకూటంబులందును। గొలకులందు గిరుల కెంగేలందు॥)వ॥ అంతనయ్యుర్వశి కుంభులంబు నెలకొని న॥) క॥ ఒకదిక్కు నేగుమను వా। రొకచోటను గానినిలిచి యుండదు పహలో। నొక టియె మనమును నెంచుదు। రొకనిమిషము పాయసంమదుపిదయుండాదుర్॥)క। దయ్య మెఱుంగను వారలు। నెయ్యంబును వక్షవలు సనిజగతి తనముల్ । వియ్యము గలసంవదడి। బయ్యకకొంగడ్డ మైనఁ బ్రాణము వెడలున్॥ వ॥ ఇట్లూర్వశియుం బురూరవుండు నొండొరులపలన వ్యక్తవలు చేపట్టలో తంబులల్లు కేలు నెల్లెడలఁ బిహారింప నొక్క నాఁడు దేవలోకంబున దేవేంద్రుం డుగొలువుండి తిరిఁగొలువున నూర్వశి లేకుండుటం జూచి॥)క॥ ఇన్ని దినంబులలో మన। యున్నసభానర్తకియగు నూర్వశిరేమి। విన్నదనముతో నున్నది। యెన్నదటేగియున్న దిపుడేపుడు వనుచున్॥ వ॥ ఇంద్రుం డంగగంధర్వులం బనిచిన వారునడురేయి జనిచీకటి నూర్వశి పెంచుకొన్న యేడకంబులంబట్టికని పిరిచియ నుమోఱపెన వాని మొఱవినిక్షనున్న నొడెమేను మఱచి కాంతులుచున్నపురూరవుం డెగసి ముందియూర్వశి యిట్లనియె॥)మ॥ అదె నాబిడ్డలఁ బట్టిపోయిరులు పోహంకారుల్ కొంచును॥ బదసై పోయిరిరిదరాపాటు వసాహత్యంబున హీనుడై । కదలండే మగవాఁడు నన్నుఁ గినిసి తెల్వటుచున్ । వనులంజాలఁడు నాద కౌగిలి యందా వంధ్యాస్తుఁడై చెల్లరే॥ క॥ పతులు దమ్ముంబోతే పగనులు ఁటిమివాటిపలేకనగతపమ్మొల్ । మగువల కొంగిటం జూపెక। మగవాఁడ ఏకంబె మగఁడు మగువపటొప్పన్॥ గీ। అదయుఁడయి నవాని కాలు రెకం బెనె। ప్యాధిపునింటఁ దాసియగుట మేలు। హీనుఁబొందనో నిహింసింపఁగానే లు। యువజనులకు గగనంబ లెస్స॥)క॥ పటిశిని రాచరికము। బోటులు మొఱ పెట్టఁబసువుభోగనియుండుంవన్। వేఁటలనీడ్చె హావొంగఁ। గీటణపవ వెడలి శవము క్రియనుండెదిదే॥)క॥ విని యువినవ్వు రణభీరు వు। మనుజాధమునిమరబో కుమంద్రమునిచిక టా। యిసుఁజ క్రవర్తిఁజేసిన। యవజ్ఞానసుకం బెవ్వెర్తి నాఁడును గలఁడే॥ వ॥ అని పెక్కుభంగుల వయ్యింతి పరుషోక్తులను కరవాలమ్ములు చెవులఁ జొనుపనా రాజశేఖరుండు ఖరోశంబు పోటన డంగు మదగజంబు చందంబున మఱి దిగంబరుండై వాలు కేలనంకించి పడురేయి దొంగలనటికపై చి మేషంబుల విడిపించుకొని తిరిగివచ్చె నెడ॥ గీ॥ దీప్రలేని మగని జెలువ దానీక్షించి। కన్న మొఱఁగిపోవ కాల్లురాక। వెల్లి వానిభంగి వివశుడై పడిలేచి। పొగిలి తేఱలి స్రుక్కి పొక్కపడియె॥)వ॥ మఱియుఁ బురూరవుండు మునసాతుఁడై వెదకుచు సరస్వతీతీరంబునఁ జెలికత్తెలతోఁ గూడియున్న యూర్వశిం గనివికసితముఖుండై యిట్లనియె॥)మ॥ తనుమధ్యా యివియేల వచ్చితకటా ధర్మంబె శౌర్యం బెయున్। మనలోనుంకువలాడికొన్న పలుకుల్ మర్యాదలుం దప్పెనే। నిను నేఁ బాసినయంతనుండి తనువున్నేలంబడం బారెడున్। దినుమగ్రంపు కృపాగాఢీ దీనిఁ గరుణాకృష్టి విలోకింప వే।)అనిన నూర్వశి యిట్లనియె॥) క॥ మగువలపై నింతలాంగెదు। మగవాఁడ వెనీవుపశువుమాడ్కిన్ వగవం। దగ వేమానుషపశువు। మృగములుగనితిను గాక మేలని వినవే॥)అదియునుంగాక॥) మ॥ తలఁపుల్ దిచ్చులు మాటలుజ్వలసుధాధారల్ విభుండయ్యెనో। విలుతున్ మెచ్చరు యయ్యలందల తు విశ్వాసమ్ము లేదు క్రూరుల పొత్తున్ బలినైనఁ జంపుదురు ధర్మల్ నిర్దయల్ చంచలుల్ । వెలయాండ్రకేడవారి వేడబములా వేదాంతసూత్రంబులే॥ ఉ॥ ఇంకొక యేడువోయిన నరేశ్వర యాతలి రేయి నీవు నా। లంకెల వచ్చియాత్మజుల లక్షణవంతులఁ గాంచె దేమియున్। గొంకకుమమ్మునాపుఁడును గొమ్మనుగర్భిణి గాఁ దలంచుచున్। శంకయొకింత లేక నృపసత్తముఁడట్లనపోయెవీటికిన్॥) వ॥ ఇట్లు మఱి వనితనపురంబున నొక్కయేఁ డుండి పిదప నూర్వశికడ కేగి నొక్క రేయి పురూరవుండు యుంతికడనున్న నావెలఁది యుగంధర్వుల వేఁడికొనుమత న్నిచ్చెదరనవుడు నతండు గంధర్వులను బ్రార్థించిన వారలతండ సొగడుటకు మెచ్చియగ్నిస్థాలినిచ్చిన నయ్యగ్నిస్థాలినూర్వశిం గాఁ దలంచుచు దానితోనడవిం దిరుగుచుండి యొక్క నాఁడగ్నిస్థాలియ విడిచి యొట్ఁ గివచ్చె

బునందిగవిడిచియింటికిఁజనుదెంచినిత్యంబురాత్రి దానిఁజింతింపుచుండెఁ ద్రేతాయుగంబుసొచ్చిన నారాజుచిత్తంబునఁ గర్మబోధంబులు నై వేదంబులుమూఁడుమార్గంబులైతోఁచిననాభూవరుండుస్థాలికడకుంజనియందుశమీగర్భజాతంబైనయశ్వత్థంబుఁజూచియశ్వత్థంబుచేతనరణులురెండుగావించిముందటియరణియుఁదానును వెనకటియరణినూర్వశియును రెంటినడుమనున్నకాష్ఠంబుపుత్రుండనియునుమంత్రంబుచెప్పుచుమంథించుచుండజాతవేదుండననగ్నిసంభవించెనతఁడువిహితారాధనసంస్కారంబునంజేసియాహవనీయాదిరూపియైనెగడిపురూరవునిపుత్రుండనికల్పింపంబడియెనాయగ్నిపురూరవునిఁబుణ్యలోకంబునకుంబనుపంగారణంబగుటంజేసి)క॥అయగ్నిచేఁబురూరవుఁ। డాయజ్ఞేశ్వరుననంతుహరి వేదమయుం। శ్రీయుతుఁగూర్చియజించెను। నాయుతుఁడూర్వశిగనంగనతిగేహుఁడై॥)ఉ॥ఒక్కటివహ్ని వేల్పుఁబురుషోత్తముఁడొక్కఁడు వాఙ్మయం। బొక్కటివేదమాప్రణవమొక్కటివర్ణముదొల్లి త్రేతయం। దొక్కటిమూఁడుమూఁడుగనుదోరముగాఁ జనరించె బుద్ధిచేఁ। జక్కననాపురూరవుఁడశక్తులకుం సులభంబులెట్లగుం॥)వ॥ఇట్లు వేదవిభాగంబుగల్పించియాగంబుసేసిపురూరవుండూర్వశియున్నగంధర్వలోకంబునకుంజనియెనతనికినూర్వశిగర్భంబుననాయువు శ్రుతాయువు సత్యాయువు రయుండును జయుండును విజయుండన నార్గురుపుత్రులుంగలిగిరంద శ్రుతాయువునకు వసుమంతుండును సత్యాయువునకు శ్రుతంజయుండును రయునకు శ్రుతుండును నేకుండుననఁ నిరువురు గలిగిరి జయునకమితుండు విజయునకు భీముండు జనించె రాభీమునకుఁ గాంచనుండును కాంచనునకు హోత్రుండును హోత్రునకు గంగాప్రవాహంబుపుక్కిటం బెట్టిన జహ్నుండును జహ్నునకుఁ బూరుండు పూరునకు బాలకుండు బాలకునకు నజకుండు నజకునకు కుశుండు కుశునకుఁ గుశాంబుండు ధూర్తయుండు వసువు కుశనాభుండనన నలువురు సంభవించిరందుఁ గుశాంబునికి గాధియను వాఁడు గలిగెనా గాధి రాజ్యంబు సేయుచుండ॥)సీ॥ సత్యవతిని గాధిజాతను కన్యను విప్రుఁ డృచీకుండు వేడికొనిన। గాధియు సుతకీడు గాడన తెల్లనివకంబు మేనులు నల్లచెవులు। గలగుఱ్ఱములు వేయు కన్యకు నీవుంకునిచ్చినఁ గూఁతురు నిత్తుననిన। వసుధామరుండును వరుణుని కడకేగి హయములఁ దెచ్చినఁ గూఁతు నాతఁడిచ్చె। నామహాత్మ సతియు నంతను గొడుకులఁగోరి యడుగనీయకొని యతండు। విప్రరాజ మంత్రవితతుల వేల్పించి। చరువు చేసి గ్రుంకఁ జనియె నదికి॥)వ॥అయ్యెడం దల్లియడిగిన సత్యవతి బ్రహ్మమంత్రంబుల వేల్పించిన చరువు దల్లికిచ్చి క్షాత్రమంత్రంబులం దల్లికి వేల్పించిన చరువు దానంగొనియుండ నాముని సనుదెంచి చరువు వీఁడ్వడుట యెఱింగి భార్యకిట్లనియె॥)గీ॥ తల్లిచరువు నీవు దాచ్చిన చరువేల। తల్లి పాలనిడితి తరళనేత్ర। కొమ్మ నింక నీకుఁ గ్రూరుఁడు పుట్టుమీ। యమ్మ బ్రహ్మవిదుని ననఘుఁ గాంచు॥)వ॥అనిన నయ్యింతి వెఱచి మ్రొక్కి వినయంబు లాడినం బ్రసన్నుండై నీకొడుకు సాధువై మనముండు క్రూరుండగుం గాకయని యృచీకుండనుగ్రహించిన నాసత్యవతికి జమదగ్ని సంభవించె నాసత్యసతియును గౌశికనదియై లోకపావనియై ప్రవహించె నాజమదగ్నియు రేణుపుకూఁతురు రేణుకను వివాహంబై వసుమనాది కుమారులం గనియె నందు॥)క॥పురుషోత్తము వంశంబున। ధరజమదగ్నికి జనించె ధన్యుఁడు రాముం। డిరువదియొకమఱి నృపతుల। శిరములు చక్కడిచెదనదుచే గొడ్డం

భగవదంశసంభూతుండగు శ్రీపరశురామునిచరిత్రము.

బుం॥)అనిన విని భూవరుండు శుకునకిట్లనియె॥)ఉ॥ ఏటికిఁ జంపె రాముఁ డవనీశులఁ బల్వుర వారియందుఁ ద। ప్పేమిటి విప్రుఁ డయ్యు నతఁ డేటికి రాజస తామసంబులం। బాటముఁ బొందె భూభరము వారి తప్పాటది యేవిధంబునా। మాటకు మానిచంద్రముఖు మాట ప్రకాశముగాఁగ జెప్పవే॥)అనిన విని శుకుండిట్లనియె॥) సీ॥ హైహయాధీశ్వరుండర్జునుండను వాఁడు ధరణీశ్వరులలోనఁ దగిన వాఁడు। పురుషోత్తమాంశాంశుఁ బుణ్యు దత్తాత్రేయు నారాధనము జేసి యతని వలనఁ। బరిపంథి జయము సుబాహు సహస్రంబు నణిమాదిగుణములు యశము బలము। యోగీశ్వరత్వంబు నోజయుఁ దేజంబు చెడని యింద్రియము లుసిరియుఁ బడసి। గాలికైవడి సకలలోకంబులందుఁ। దనకుఁ బోరామి రారామి తలము లేక। నెట్టిదో నైన తనయాజ్ఞ యేఁపు మిగిలి। ధరణి వెలుఁగొందె విను పీఁధి దరణి మాడ్కి॥)మ॥ ఒకనాఁ డాతను జేంద్రుఁ డంగనలతో నుద్దాముఁడై వీటనుం। డక రేవానదికేగి యందుఁ దెలినీటం జల్లుఁ బోరాడి దో। ర్బకరాబ్జంబున నానదీజలములం గట్టెఁ వడిన్నీరు మ్రో। లక పెల్లుబ్బి రణాగతుండయిన యాలంకేశు పయిం గొట్టఁగన్॥)వ॥ఇట్లు దిగ్విజయార్థంబు వచ్చిన రావణుం డా రాజు చెంగటం దొట్టిన యేటినీటి పటిమంపక రోషంబునం బోటరియు నాఁ బోలెన మ్మేటిమగనితోటి పోరాటమునకుం జనినఁ బాటింపకఁ దన బాహుపాటవంబున॥)క॥వీఁక మయనల తను రావణు। కూకుటులఁ గలించి పట్టికొని మ్రోకాళ్లం। దాకించి కోతికై వడి। నాకం బెట్టించెఁ గింకరాజు

చేరెన్ ॥ (అంతనర్జునుండు మాహిష్మతీపురంబునకేతెంచి) క॥ ఆ రాజేంద్రుఁడు రావణు । నోరి యిటు మీద నూరఁ బంపుము జగ
తీ । వీరుండ వనినుఁ గాఁచితి । బోర యనిసిగ్గుపడఁగ విడిచెను మతిఁ గలఁకన్ ॥ (అంత) సీ॥ ధరణీశుఁ డొక నాఁడు దైవయోగంబున
వేఁటకై కాంతారవీథికేఁగి । తిరిగి యాఁటల శ్రాంతదేహుఁడై జమదగ్ని మునియాశ్రమముఁ జేరి మ్రొక్కి నిలువ । నా మునీం
ద్రుఁడు రాజు నర్థితోఁ బూజించి యా రాజునకు రాజు ననుచరులకు । దన హోమధేనువుఁ దడయక రప్పించి యిష్టాన్నములు
గురియింపఁ దడవఁ । గుడిచి మహోత్సుఁడై మొదవుపైఁ గోర్కె జేసి । సంపదేటికి నీ యావు చాలుఁ గాక । యిట్టి గోవు నెన్నఁడు నే
ఱుఁగ మనుచుఁ । బట్టి తెమ్మని తన యుద్ధభటులఁ బనిచె ॥ (వారలు దర్పంబునం జని) క॥ క్రేపుం దాపసుఁ డంచును । నా పసలం బ
డి తిమ్మనుచు నంభాయంచుం । జూపోర్పరు నృపులంచును । వాపోవఁగ మొదవుఁ గొనుచు వచ్చిరి పురికిన్ ॥ (అంతనర్జునుఁడును
మాహిష్మతీపురంబునకు వచ్చు నెడ రాముండాశ్రమంబునకేతెంచి) గీ॥ అద్దిర యయ్య యింటి యశనంబు గుడిచి మా । యయ్య వల
దనంగ నాక్రమించి । కోరి మొదవు రాజు గొనిపోయి నాఁడట । యేను రాముఁ డౌట యెఱుఁగఁ డొక్కొ ॥ (అని పలికి) మ॥ ప్రళ
యాగ్నిచ్ఛటభంగిఁ గుంభివిదళింపం బాఱు సింహాకృతిం । జెలుచన్ రాముఁడు లేఁడు వెంటనడిచెన్ బృథ్వీతలం బెల్లనా । కులమై
గ్రుంగఁగ తూణియై కవచియై కోదండియై కాండియై । బలియై సాహసియై మృగాజినయుతోజ్ఞశ్రోణియై తూణియై ॥ (వ
ని మాహిష్మతీపురంబుఁ జేరి నిలుచున్న సమయంబున) మ॥ కనియెన్ ముందటఁ గార్తవీర్యుఁడు సమిద్ధాముం బ్రకామున్ శరా
సనతూణీరసుతారభీమునతిరోష ప్రాంచలద్భ్రూయుగా । ననునేత్రాంచల సీమునైన పటనానామాలికోద్ధామునా । తన
సంరంభనరేంద్రదారకశుభసూత్రప్రామునిన్ రామునిన్ ॥ (కని కోపించి) ఉ॥ బాలుఁడు వెఱ్ఱి బ్రాహ్మణుఁడు బ్రాహ్మణుఁడై వడి నుం
టమా నిభూ । పాలుర తోడ భూరిజయభవ్యలతోడ భయంబు దక్కి కే । యాళ్యలకు వచ్చినాఁడు మన యందిఁక పాపము లేదు లెం
డు లెం । డే సహింపఁ భూసురుని నేయుఁడు ప్రేయుఁడు గూల్పుఁడీ మహిన్ ॥ వ॥ అని కదలించి దండనాయకులంబురికొల్పిన వారు
సురథగగజతురగపదాతి సమూహంబులతో లెక్కకు బదియేడు తోహిణులతో నెదురు నడచి శరగచక్రగదాభిండివాలము
లప్రముఖ సాధనంబుల నొప్పించిన నవ్విప్రుండుఁ గన్నులకోలంకుల నిప్పులుకుప్పలుగొన రెంటించిన కట్టలుమిట్టిపడి యక్షోపపీతం
బు చక్కనిడికొని కరాళించి బిట్టు రెట్టించి కఠోరం బగు కుఠారంబు సారించి మూకలకు నెక్కి తొలి యాడి మొనంబున గ్రొత్తయఖు
కనెట్టంగ చెట్టులు గొట్టు కృషీవలుని తెఱంగున రంబకంబులు ద్రెంచుచును కరికంభంబులఁ ద్రెగనడచు నారామకారుని పగిది ను
గ్యంబులఁ ద్రుంచుచు తాళఫలంబులు రాల్చు వృక్షారోహకుని కైవడి శిరంబులఁ ద్రుంచుచు శృంగంబుల ఖండించు సూపకారు
ని భంగి నవయవంబులఁ జెక్కుచు నంతటం దనివిసనక విలయకాలకేలికేళి నమంటలు మిడుచు విల్లందివి యెల్లెడం బికుగు సోన
లుగురియు బలు మొగుళ్ళ వడుపున నప్రమాణంబులగు బాణంబుల పఱపి సుభటసైన్యంబులకు దైన్యంబులిచ్చుచు నడ్డంబు లేని
యార్భాటంబులు గల బాణవర్షవ్యసనంబుల చేఁ గోపానలంబున కాహుతులు సేయుచు తుంగంబులు నిరంగంబులు గావించు
చు రథంబులు వితథంబులుగా నొనర్చుచు ద్విరదంబులు నరదంబులపైఁ బడఁద్రోయుచు నిష్ఠ్వరంబున సేసలనంప వానల
ముంచి రూపుమాపిన) క॥ నుత్తిల్లి భూతజాలము । చిత్తంబులఁ జొక్కి వేడ్కఁ జిందులు వారన్ । జొత్తిల్లి సమిత్తలమున । నెత్తురు
మేదంబువలల నికరంబయ్యెన్ ॥ (అయ్యవసరంబున) క॥ మేలీ బ్రాహ్మణుఁ డొక్కఁడు । నేలం గూలిచె సైన్యనిచయము నె
ల్లన్ । బాలార్పనే లనీ తనఁ । గూలించెద గాక నా దోర్బలము వడిన్ ॥ (అని పలికి) ఉ॥ ఒకయేనూఱుకరంబులన్ ధనువులత్యు
ల్లాసియై దాల్చి వేఁ । యొకయేనూట గుణధ్వనుల్ నిగుడ శౌతోగ్రాస్త్రముల్ గూర్చి విప్రకుఠారంబున నిన్నఁ గూల్తు నను
చున్ భర్జించి పుంఖానుపుంఖ కఠోరంబుగ నేసె యార్చి రయరేఖోద్దామునిన్ రామునిన్ ॥ క॥ వడిఁ దూపు లెగయఁ గుసుమలు ।
పడి కార్ముకపంచశతము పట్టగ నిభుఁడు సొంపడరఁ బరివేషచయమున । వడచుకరమ్యుతు వెలయు నినివి నాప్రక్రియన్ ॥ (అర్జు
నుండు బహువిలాసంబులు చూపిన) మ॥ ధరణీదేవుఁడు రాముఁ డాధ్యుఁడు జగద్ధానుష్కరత్నంబు ముష్కరచాపంబొక టెక్కు
వెట్టి శరముల్ సంధించి పెల్లేసి భూవరు కోదండము లొక్క చూడ్కిఁ దునిమెన్ వాఁ డంతటం బోక వేఁ తరువుల్ ఱువ్వఁగ శా
తధారనరికెన్ దర్పాహుసందోహమున్ ॥ క॥ కరములు దునిసిన నతనికి । శిర మొక్కటి చిక్కె శైలశిఖరము భంగిం । బరశువు
ననది యుఁ ద్రుంచె మఁ । బరసూదనుఁడై నఘనుఁడు భార్గవుఁడు వడిన్ ॥ గీ॥ తండ్రి వడినఁ దనయులు పదివేలు । కలఁగి పోయి
రతనిఁ దాకలేక । బరభయంకరుండు భార్గవుఁ డంత నా । గోవు క్రేపుతోడఁ గొనుచుఁ జనియె ॥ ఇట్లు హోమధేనువుం
బుఁ దెచ్చి యిచ్చి తన పరాక్రమంబు తండ్రికిం దోఁబుట్టువులకుఁ దెలియఁ జెప్పిన జమదగ్ని రామునకిట్లనియె ॥ ......

క॥ కలవేల్పులెల్లఁ దమతను। చెలువంబులు దెచ్చి రాజు చేయుమరకటా। బలు వేల్పు గాజు వ్రాల్చెం। జలమునవి శ్లేలపోయిచెడ
పితృపుత్రా॥ క॥ తాలిమి మనుజుల ధర్మము। తాలిమి మూలంబు మనుజధన్యత్వమునకుం। దాలిమి వదలనియీశుం। డేలించును బ్ర
హ్మపదము నెల్ల మునలార॥ క॥ క్షమగలిగిన సిరిగలుగును। క్షమగలిగిన వాణిగలుగు సౌఖ్యము లెల్లన్। క్షమగలుగఁ దానగలు
గును। క్షమగలిగిన మెచ్చు శౌరి సగయుఁడు గండ్రీ॥ క॥ పట్టపు రాజును జంపుట। కట్టలుకన్ బ్రహ్మవధముకంటెను పాపం। బట్టి
ట్టనకుము నీవీ। జిట్టపెడ దీర్థసేవ సేయుము కనయా॥ క॥ అని తన్నుఁ గండ్రి పంచినఁ। బనిపూని త్రిసాధనానుచు భార్గవుఁడు
రయంబున నొకయేఁడు ప్రయాణము। చని తీర్థములెల్ల నాడి చనుదెంచె నృపా॥ ఉ॥ ఆమెడ నొక్కనాఁడు సలిలార్థము రేణుక
గంగలోనికిం। బోయి ప్రవాహమధ్యమునఁ బోల్పు గనచ్చర లేమ పింఛుతోఁ। దోయవిహారముల్ సలుపు దుర్లభుఁ జిత్రరథుం
సరోజమాలాయుతుఁ జూచుచుండెఁ బతియాజ్ఞ నలంపక కొంత సేపు తోన్॥ వ॥ ఇట్లు గంధర్వవల్లభు నీక్షించుకారణంబు
నఁ దడసి॥ ఉ॥ అక్కడ వచ్చి పెద్దతడవై యొడి హోమము వేళదప్పె నే। నిక్కడ నేల సుండితి మునీశ్వరుఁ డేమనునో యటం
చుఁ దాఁ। గ్రక్కునఁ దోయకుంభము శిరస్థలమందిడి తెచ్చి యిచ్చి వే। మ్రొక్కి కరంబు మోడ్చి పతిముందట నల్లన నిల్వఁ జూచు
చున్॥ అప్పుడు॥ క॥ చిత్తమున భార్య దడసిన। వృత్తాంతంబెఱిగి తపసి వేగ సుతులన్। మత్తండ్రీ నంజావఁగ। మొత్తుం డన మొ
త్తరైరి మునుఁగుచు వారల్॥ క॥ కడుఁగోని పెండ్లముం జంపని। కొడుకుల సెంగ్లాముఁ జంప గురుఁడొసఁగినఁ దా। నడుగులకు నె
అఁగి రాముం। డడుగిడ కుండంగఁ ద్రుంచె నన్నలఁ దల్లిన్॥ శా॥ తల్లిన్ భ్రాతల నెల్లఁ జంపు మనునోఁ దా జంప గాకున్నఁ జెం। పె
ల్లుం బోవ శపించుఁ దండ్రి తనపెంపే చేయుచున్ మెచ్చి వా। తల్లిం భ్రాతల నిచ్చు రిక్క ముత పోధన్యాత్ముఁ డండంచు వేఁ। దల్లిం
భ్రాతలఁ జంపె భార్గవుఁడు వేదాఁ జంపఁ జెయ్యాడునే॥ ఇవ్విధంబున॥ క॥ అడ్డము చెప్పక కడపటి। బిడ్డఁడు రాముండు సుతులఁ
బెండ్లము నచటన్। గొడ్డంటం దెగనడచిన। జడ్డన నలయూది మెచ్చి జమదగ్ని మదిన్॥ క॥ మెచ్చిన తండ్రిని గమఁ గోని। చచ్చి
రనీ పడిన వారి జీవంబులు నీ। విచ్చితి నను మని మ్రొక్కిన। నిచ్చెన్ వారలును లేచి రెప్పటి భంగిన్॥ గీ॥ పడిన వారి మృతిని బ్రతి
కింప నోపును। జనకుఁ డనుచు జంపెఁ జామదగ్ని। యనఁ దమసం చెనను చునన్నలఁ దల్లిని। జనకు నాజ్ఞమైనఁ జంపఁ దగదు॥ సీ॥ పర
శురాముని క్రోడి పగ గుగులు వెట్టిన యగ్నిసుపుత్రకులాశ్రయమునఁ। దండ్రి మ్రగ్గుటకు సంతప్తులై పొగలుచు నంతటనంతటన
జగులేదిది యవిరియాడుచు నొక్కదివసమందా రాముఁడడవికన్నలతోడ నరుగుపిదపఁ। బగఁ దీర్పఁ దరియని పరతెంచి హోమా
మాలయంబున సర్వేశు నాత్మ నిలిపి। కరుపమ ధ్యానమున వృత్తి నిలిచియున్న। పుణ్యు జమదగ్ని నంకలు సాదివిపట్టి। కదలకుండం
గఁ దల దెంచికొనుచుఁ జనిరి। యడ్డమే తెంచి రేణుక యడవికొనఁగ॥ మ॥ జనకున్ జంపిన వైరముల్ మనక రాజన్యాత్మజుల్
నేడు మీ। జనకుం జంపిరి రామ రామ రిపులన్ శాసింతు రమ్మంచు న। య్యనిపై వ్రాలె లతాంగి మోదికొనుచున్ ముయ్యేడు మా
రుల్ రయంబున రాముఁడరుదెంచి యొల్లికొన నాపన్నార్తాపదాక్రాంతయై॥ వ॥ ఇట్లప్పుడు దల్లి మొఱవిని జమదగ్ని కుమార
లు వచ్చి యుల్లని విలపించిరి॥ క॥ వాకిలి వెడలఁ బుకొమకులు। రాకుండఁ గనట్టి నీవు రాజసుతుల్ చేఁజిక్కావు మొందిపోవఁగ। నీకా
ళ్లోలాడెదం డ్రి నిర్దయులరికిన్॥ అని విలపించుచున్న యన్నలం జూచి రాముండిట్లనియె॥ ఉ॥ ఏడువ నేల దండ్రి తన వేమముకుం
డుఁడు దోషులార నే। జూడుమ నేడటంచు బరశువ్యతిభీముఁడు రాముఁడుగ్రుఁడై। యోడక నర్గు నాత్మజులనొప్పు పురంబు
నకేఁగి చొచ్చి కో। ఢాడకపట్టి చంపె వడి నర్గునిజ్ఞాతుల బ్రహ్మఘాతులన్॥ క॥ ఖండించి రిపుల శిరములు। గొండలుగాఁ బ్రో
గులిడియె గురురక్తనదుల్। నిండికొని పాసియా బ్బెను। భండనమున నృపులు గుపులు భయము దిన్నృపా॥ మఱియు నంతటం బో
క॥ గీ॥ అయ్యపగకు రాముఁడలయక రాజుల। నిరువదొక్కమాటు వఱపిచంపె। జగతిమీఁద రాజశబ్దంబు లేకుండ। సూనుదీర్చ
భేదిష్ణుఁ డుసుసుఁ దే॥ వ॥ మఱియు నా రాముండు శమంతపంచకంబున రాజరక్తంబులం దొమ్మిది మడుగులుగా వించి తండ్రి
శిరంబు దెచ్చి శరీరంబుతో సంధించి సర్వదేవమయుండగు దేవుండు తాన కావునఁ దన్ను నుద్దేశించి యాగంబు సేసి హోత
కుం గూర్పను బ్రహ్మకు దక్షిణభాగంబును నున్నవారలకవాంతరదిశలును నుపద్రష్టయైన కశ్యపునకు నార్యావర్తనంబు
నమధ్యభూమియును సదస్యులకుం బంచి గవయొడ లంగలయు నిచ్చి బ్రహ్మనదియైన సరస్వతియందవభృథస్నానంబు సేసి కల్మషం
బులం బాపి మేఘవిముక్తుండైన సూర్యుండునుంబోలె నొప్పుచుండె నంత॥ క॥ ఆపుడుకుపుత్రువలనను। బ్రాప్తతనుండగు
చుఁ దపము బలిమి మిమిటన్। సప్తర్షిగణంబులంబున। సప్తముఁడై వెలుగుచుండె జమదగ్ని నృపా॥ క॥ ఆ జమదగ్నితనూజుఁడు।
రాజీవాక్షుఁడు రాముఁ డకృథినస్థై। యోజను వేదస్థలలో। రాజిల్లెడు మహీ దమనువు రాన వ్వేశన్॥ గీ॥ శాంత చిత్తుఁడగు

ష్టుసంగవిముక్తుఁడై। భవ్యుఁడై మహేంద్రపర్వతమున। నున్నవాఁడు గాముఁడో జలో గంధర్వ। సిద్ధవరులు నుతులు సేయు
చుండ॥)క॥ భగవంతుఁడు హరి యీ క్రియ। భృగుకులమునఁ బుట్టి యెల్లపృథివీపతులన్। జగతీభారము వాయఁగ। బగఁ గొని వ
లు మాఱుఁ జంపెఁ బవరమునన్ నృప॥)వ॥ అంత గాధికి నగ్నితేజుండగు విశ్వామిత్రుండు జన్మించి తపోబలంబున రాజధర్మంబు
ను మాని బ్రహ్మర్షియై యేకశతసంఖ్యాగణితులగు కొడుకులం గనియె నవ్వేడ భృగుకులజాతుండయిన యజగర్తునికొడుకు శు
నశ్శేఫుం డను నల్లిదండ్రుల చేత హరిశ్చంద్రుని యాగపశుత్వంబునకు నమ్ముడువడి బ్రహ్మాదిదేవతల వినుతి సేయుచు మెప్పిం
చి పితృదేవతల చేత బంధవిముక్తుండయిన వానియందుఁ గృపగలిగి విశ్వామిత్రుండు పుత్రులకిట్లనియె॥) క॥ కన్నులఁ గంటిరి వీ
నిని। మన్నన కొమరుండు నాకు మఱి యువ్వీ తో। నన్నన్న యనుచు నతనిన్। మన్నింపుం డనినఁ జూడి మదసంయుతులై॥)క॥ ఇతఁ
డన్నట వ్రోమాకున। గృతకృత్యుల మైతి మనుచు గేలి యొనర్పన్। సుతులన్ మ్లేచ్ఛులు గమ్మని। ధృతిలేక శపించి తపసి తిట్టుగ
డవడఁగన్॥)వ॥ అయ్యేడ నతని శాపంబునకు వెఱచి మధ్యముండయిన మధుశ్ఛందుండే బండ్రు దమ్ములుం దానును నమస్క
రించి తండ్రీ నీ చెప్పిన క్రమంబున శునశ్శేఫుండు మాకన్న యని నమస్కరింపం గలవారము నవ్వుఁడు సంతసించి మంత్రద్రష్టులై
న శునశ్శేఫుని వారల యందుఁ బెద్దఁ జేసి మధుశ్ఛందునకిట్లనియె॥)గీ॥ పాడి సెడక మీఁడు నేఁడు నీకతమునఁ। గొడుకుఁ గలిగె నేను
కొడుకులార। కొడుకులార మీరు గొడుకులఁ గనుఁ డింకఁ। బ్రీతితోడ దేవరాతిఁ గూడి॥)వ॥ అని పలికెనట్లు శునశ్శేఫుండు దేవత
ల చేత విడివడుటం జేసి దేవరాతుండయ్యె మధుశ్ఛందుండు మొదలయిన యేబండ్రును దేవరాతులకుఁ దమ్ములైరి పెద్దలయిన
యష్టక హారీత జయంత సుమద హామ లేబండ్రును వేఱజనిరి క్రమంబున విశ్వామిత్రు కొడుకులు రెండు విధంబులయిన ప్రవ
రాంతరంబు గలిగెనని చెప్పి శుకుండిట్లనియె నా పురూరవు కొడుకగు నాయువునకు నహుషుండును క్షత్రవృద్ధుండును రజియు
సురంభుండు నేనస్సు ననువారు పుట్టిరంత క్షత్రవృద్ధునకుఁ గుమారుండగు సుహోత్రునకు కాశ్యుండు కుశుఁడు గృత్సమ
దుఁడను ముగ్గురు గలిగి రా కృత్సమదునకు శునకుండు శునకునకు శౌనకుండు నమ్మహాత్ముండు బహ్వృచప్రవరుండై జన్మిం
చి తపోనియతుండై చనియెఁ గాశ్యునకుఁ గాశియుఁ గాశికి సురాష్ట్రుండును సురాష్ట్రునకు దీర్ఘతపుండు జనియించె॥) క॥ ఆదీ
ర్ఘతమునికి ధన్వుఁడు। శ్రీదైవతాంశమునఁ బుట్టె సేవ్యుండాయు। ర్వేదజ్ఞుఁడు ధన్వంతరి। ఖేదంబులు వాయు నతనికీర్తన సే
యన్॥)వ॥ వాసుదేవాంశసంభూతుండగు నా ధన్వంతరి యజ్ఞభాగంబునకర్హుండతనికిఁ గేతుమంతుండు కేతుమంతునకు భీమ
రథుండతనికి దివోదాసుండ నంబరగు ద్యుమంతుండు జనియించె నా ద్యుమంతునకుఁ బ్రతర్దనుండు జన్మించె నా ప్రతర్దనుండు శ
త్రుజిత్తనియును ఋతధ్వజుండనియుం జెప్పంబడె నతనికిఁ గువలయాశ్వుండు సంభవించె॥)గీ॥ వసుమతీశ వినుకువలయాశ్వ
భూభర్త। లలితపుణ్యఘను నలర్కుఁ గనియె। నాతఁడే లె నేల నఱువదియాఱు వే। లేండ్లు వానిభంగ నేలె నెవఁడు॥)వ॥ అయ్యా
లర్కునకు సన్నతియు నతనికి సునీతుండు నతనికి ధర్మకేతువు నతనికి సత్యకేతువు నాతనికి ధృష్టకేతువు నా ధృష్టకేతువునకు సుకు
మారుండును సుకుమారునకు వీతిహోత్రుండును వీతిహోత్రునకు భర్గుండును భర్గునకు భార్గభూమియు జనియించె॥)గీ॥
వాఁడుదయుగాగ వసుమతీశుండాది। మైన వారు గాశులనఁగ నెగడి। రవనిమీద వారలా క్షత్రవృద్ధుని। వంశజాతులగుచు
వంశవర్య॥)వ॥ మఱియు క్షత్రవృద్ధునికి రెండవ కొడుకగు కుశునికిఁ బ్రీతియను వానికి సంజయుండు సంజయునికి జయుండు జ
యునికిఁ గృతుండు కృతునికి హర్యద్వనుండు హర్యద్వనునకు సహదేవుండును సహదేవునికి భీముండు భీమునకు జయత్సేనుం
డు జయత్సేనునకు సంకృతియు సంకృతికి జయుండు జయునికి క్షత్రధర్ముండును బుట్టె వీరలు క్షత్రధర్ముని వంశంబునం గల రాజు
లు రంభునికి రభసుండు రభసునికి గంభీరుండు గంభీరునికిఁ గృతుండు కృతునికి బ్రహ్మకులంబు పుట్టె నయ్యేనసునికి శుద్ధుండు శు
ద్ధునకు శుచి శుచికి రజస్సు పుట్టె నతనికిఁ ద్రికకుత్తు జనించె నతనికి శాంతవిజ్ఞానవంతుండయిన కృతకృత్యుండు పుట్టి విరక్తుండై
చనియె॥)సీ॥ రజియను వానికి రాజేంద్ర యేనూఱు కొడుకులు గలిగిరి ఘోరబలులు। వేల్పులెల్లను వచ్చి వేడిన నారజి దైత్యులఁ
జెక్కడంద్రఁ ధరణిఁ గూల్చి। నాకంబు దేవేంద్రునకు నిచ్చి నిచ్చిన రజికాళ్లకెరఁగి సురప్రభుండు। వెండియు నతనికి విబుధగేహ
ము నిచ్చి సంతోషబుద్ధి నర్చన మొనర్చె। యంత నారజి మృతుఁడైన నతని పుత్రు। లమరవిభుఁడు దమ్ము నడిగి కొనిన। నీక యింద్రు
లోకమేలిరి యాగభాగములు పుచ్చికొనిరి గర్వమున దైత్యు॥)క॥ వేలుపుల జేజెగురుచే। వేలిమి కొప్పించి బలిమి వెలయఁగ నదరన్
భోరిని రజిసుతులను నిర్మూలముగా వించి స్వర్గము గైకొనియెన్॥)వ॥ అది యట్లుండె నహుషునకు యతియు యయాతియు
సంయాతియు నాయాతియు వియతియుఁ గృతియు నన నార్వురు కొడుకులు దేహికి నింద్రియంబుల చందంబున సంభవించి రం

డుఁ బెద్దవాఁడు గుణయుతికి రాజ్యంబిచ్చిన నతఁడు విరక్తుండై॥ క॥ రాజ్యంబు పాపమూలము। రాజ్యముతో నెడలెఱుంగరా
డు సుమతియుఁ। రాజ్యమున పూజ్యు నెఱుఁగడు। రాజ్యము నిర్జ్యంబు ముక్తిరతులకు దేలా॥ అని పలికి వాఁడు రాజ్యంబునకుఁ రో
వాసించెననియె॥ క॥ ఆనహుషునకు నఖిల శతమును। మానుగ గావించి యింద్రమాసిని గలియంబూని మునీంద్రులు మోవ చిన। యా
నము పై నుండి క్రూలెను హిమ్మై నేలన్॥ ఉ॥ అన్నయదండ్రి యుం జనయయాతి మహీపతియై చతుర్దిశల్। పన్నుగఁ గావఁ ద
మ్ములఁ బాలిడి శుక్రుని కూతురన్ సుసఁ। పన్నగుణాభిరామ వృషపర్వుని కూతురనోలి నాంచ్రగా। సన్నయశాలియై ధర
ణీచక్ర ధురంధరుఁడయ్యెఁ బెక్కు తోన్॥ అనిన విని పరీక్షిన్నరేంద్రుం డిట్లనియె॥ గీ॥ పార్థివుఁడ యయాతి బ్రహ్మర్షి భార్గవుఁ
డల్లుఁడగుట మానుయి గుటయెట్లు। రాజు రాచకూతురతి సేయఁదగుఁగాక। విప్రకన్య నొంచ విహితమగునె॥ అనిన శుకుండిట్ల
నియె॥ సీ॥ దనుజేంద్రు కూతురు తరళాక్షి శర్మిష్ఠ పురములో నొక నాఁడు పొన్నపూవోక। వేలసంఖ్యను చెలుల్వెంట రాగురుసుత
యగు దేవయానతో నాటమాడగి। ప్రాచినయ లతోట పాంతజొంపము గన్న క్రొమ్మావి చేరువ కొలఁకుఁ జేరి। యందుఁదమ్ము
ల దేనెలాని పొక్కుచు మ్రో యనలరు ఝంకృతులకు నదరిపడుచు। వలువలూడ్చి కొలకువడి జొచ్చి తమలోనఁ। జెల్లు తేఁగి
నీళ్ళఁ జల్లులాడ। నంది నెక్కి మాళి నింపు గోచులు పర్వ। శూలి వచ్చెఁ గొండ చూలితోడ॥ చ॥ మలహరుఁ జూచి సిగ్గువడి మానినులం
దఱు సంభ్రమంబునన్। వలువలు గట్టుచో దనుజవల్లభు కూతురు దేవయానదు। వ్వలువ ధరించి వేగమున వచ్చినఁ జూచి రోషమున్
జెంగి కెంగి నా। వలువిదియేల గట్టికొని వచ్చుఁ దానవి యంచు దెప్పుచున్॥ దేవయాన యిట్లనియె॥ శా॥ ఆలోకింపుము ఖం
బులం గలిగె బ్రహ్మణ్యంబు బ్రహ్మంబునా। మేలై వైదిక మార్గముల్ దెలుపుచున్ మిన్నందినం దున్మహా। శీలుర్ భార్గవు
లందు నెప్పుడును నీ సేవ్యుంబు సేవాకిన్। జాలన్నా వలు వెళ్ళు గట్టితి రక్షోజాతివై చేటికా॥ క॥ శుభహేమవతుల్లై న
యాసుని। మహిళల విత్తంబులు నై యమగు వలకగునే। మహిఁ బసిడి గొలుసు లిడినన్। విహితము లేకుక్కలకు హవిర్భాగరచన
ల్॥ క॥ మీ తండ్రి మాకు శిష్యుఁడు। మా తండ్రి గురుండు గొంతమాత్రంబయినం। బ్రీతుం గావింపకమరి। భూతులఁ జేయుమె
వాతులు వసోడిమి చెనటీ॥ వ॥ అని భర్త్సించుచున్న దేవయాన పలుకులు విని కరాళించి మ్రోగుచున్న భుజంగి పగిదిని ట్టూర్పులు
నిగుడించి పెదవులు గొఱుకుచు శర్మిష్ఠ యిట్లనియె॥ శా॥ భిక్షుండై తమతండ్రి మా జనకునిన్ భిక్షించి యుండంగ సం। రక్షింపం
బుది నింతయై నను అపుతో రాజప్రమత్తాకృతిన్। రక్షోరాజతనూజతో సుగుణతో నాక్షేపముం జేసెదే। గుక్షిస్ఫోటము
గాఁగ దీనిఁ జెలులీ కూపంబునం ద్రోవరే॥ అని పలికి॥ గీ॥ చోటి పింపు చేతఁ బొమ్మ వంగఁ బట్టించి। రాజసమున దైత్యరాజతన

—— శుక్రాచార్యుల తనూజయగు దేవయాన యయాతిని వరియించుట. ——

య। తొడరి దేవయానఁ ద్రోపించె వలువీక। గుక్క నూతిలోనఁ గుదిలి కొనఁగ॥ వ॥ ఇట్లు సేసి శర్మిష్ఠ పోయిన వెనక యయా
తి భూపాలుండు వేటమార్గంబున నడవి నిం దిరుగుచు దైవయోగంబున నా దేవయాన యున్న నుయ్యి చేరం జని దెంచినందును॥
క॥ బంధువుల నెల్లఁ జీఱుచు। నంధజలామగ్నమధ్యయై వగచుచుఁ। ర్బంధమునఁ జిక్కి పీడా। సింధువున మునింగి యున్న చేడియఁ
గనియెన్॥ కనుంగొని॥ శా॥ సప్తాంభోనిధి మేఖలావృత మహా సర్వంసహా కన్యకా। ప్రాప్తోద్యద్వరదక్షిణకర ప్రాలంబ
ముం జేసి ప్రోత్క్షిప్తం జేసె యయాతి గట్టుఁ గొనఁ బైచేలంబు మున్నిచ్చి పల్యాప్తస్వేదజలాంగి వారి సముదాయాలంకృత
స్నార్ణవిన్॥ ఇట్లు నుయ్యి వెడలించిన రాజునకు రాజవదన యిట్లనియె॥ మ॥ నను బాణిగ్రహణంబొసంగితి గదా నాథ ర్తవుర్నీవ
దై। వనియోగంబిది దప్పదప్పురుష తావాక్యంబు సిద్ధంబు సౌ। ఖ్యనివాసున్ని సుమాసి యొండువరునిం గాంక్షింపనే నోర్తునే। వ
న్నజంబా నెడి లేటి యాశ్యకుసుమా వాసంబు పేక్షించునే॥ అదియునుం గాక॥ సీ॥ సుగుణాఢ్య వినుము నేను శుక్రుని కూతుర దేవయా
న సుమ్మీ దేవమంత్రి। తనయుండు కచుఁడు మా తండ్రి చేఁ బొల్చి సంజీవనీ దాన భ్యసించు వేళ। నతని గామించిన నతఁ డొల్లనన
న్నుఁ డునతఁడు నేర్చిన విద్య యణగిపోవ। నతని శపించిన నతఁడు నాభర్త బ్రాహ్మణుఁడుగాకుండెడు మని శపించె। నదినిమిత్తం
బు నాప బ్రాహ్మణుఁడు గాడు। ప్రాణనాథుఁడ వీవని పడఁతి వలుకఁ। గనము హ్మాకయాంబు నెలత పైఁ దగులువడినఁ। దమక
ము కయ్యింతయును లేక వలఁచిమాఁడి॥ మత్తకోకిల॥ దైవయుక్తము గాక విప్రసుతన్ వరించునె నామనం। బీవిధంబున నీశ్వ
రాజ్ఞమ నిట్టిదంచు వరించెదా। త్రీవరుండును దేవయానను ధీరబుద్ధులకున్ మనో। భావ మొక్కటియున్ ప్రమాణము భావ
స్థావపరీక్షకున్॥ వ॥ ఇట్లు వివరించి యంగీకరించని వెనక దేవయాన శుక్రునికడకుం జని శర్మిష్ఠ సేసిన వృత్తాంతంబంతయుం జె
ప్పి కన్నీరు మున్నీరుగా వగచిన॥ క॥ క్రూరాత్ముల సుందరములఁ। బౌరోహిత్యంబు కంటెఁ బాపంబీసం। సారముకంటెఁ కలల్పిని।

యూరక కాపోతవృత్తియుండుట యొప్పుగా॥ (వ॥ అని వృషపర్వుక డనుండుటయు నిందించు శుక్రుండా పురంబు వెడలి చనన సుర్యాసురవల్లభుం డెఱింగి శుక్రుని బ్రార్థింపం దలంచి తెరువునకడ్డంబు వచ్చి పాదంబులపైఁ బడి ప్రసన్నుం జేసిన నా కోపంబు మాని శుక్రుండు శిష్యున కిట్లనియె॥) తరల॥ చెలులు వేవురుఁ దానునీ సుత చేటికై తడి నా సుతం। గొలుచుచుండను దీరుగోషము గొల్వఁ బెట్టద వేనినీ। వెలదిఁ దోడ్కొని వత్తు నావుఁడు వేగ రమ్మని భార్గవిం। గొలువఁ బెట్టను రాచవర్యుఁడు గూతు నెచ్చెలి పింపుతోఁ॥) మ॥ చలమిం గేలని తన్నుదండ్రి వనుపన్ శర్మిష్ఠ సన్నిష్ఠతో। జలజాతాస్యలు సద్వయస్యలు సహస్రంబున్న జస్రంబుఁ। దైలగం దాసియు దాసియయ్యె వివిధామేయోగ్ర కోపాసనా। కలితగ్లానికి దేవయానికి మహోగ్రోద్వృత్త మస్థానికిన్॥) అంత॥) ఉ॥ ఆతతమయిన వేడ్కఁ దనుజాధిపమంత్రి సుతారి నందనో। పేతతనూభవం బిలిచి పెండ్లి యొనర్చె శుభోవిభూతికిం। బ్రీతిమహోగ్ర జాతికి నభీతికి సాధువినీతికిన్ సిత। ఖ్యాతికి భిన్నదుఃఖబహుకార్యభియాతికి నయ్యయాతికిన్॥) వ॥ ఇట్లు యయాతికిఁ దేవయాని నిచ్చి శుక్రుండు శర్మిష్ఠాసంగమంబు సేయకుమని నియమించి చనిన మెచ్చి దపన ద్దేవయాని యయ్యయాతి వలన యదుతుర్వసులను కుమారులం గనియె నొక్కనాఁడు సముచితగా ఋతుమతియైన శర్మిష్ఠ యదరు లేచి యేకాంతంబున యయాతి కడకుం జని చెలువు పంటి చందమున వ్యభిచారకోహాటించి తన తలంపు సెప్పిన॥

——— శుక్రాచార్యులు యయాతికి శాపంబొసంగుట. ———

ఉ॥ ఆజవ గాలి చూచి మనమాపఁగలేక తనూభవార్థినై। యాజనభర్తముమున్నుఁగనియాడిన మాటఁ దలంచి యైన నంజే। తోజసుఖంబులందని పెఁద్రోవగవచ్చు నెదైద వయోగిమిల్। రాజపస్త్రహాస్యమటరాజకుమారిని వానా నేర్చునే॥) వ॥ ఇట్లు యయాతి వలన శర్మిష్ఠ గర్భంబయి నంగ్రమంబున ద్రుహ్యుండు ననువును పూరువునను వారిం గాంచెనంత దేవయాని యుఁదద్వృత్తాంతంబంతయు నెఱింగి కోపించి శుక్రు కడకుం జని క్రోధమూర్ఛితయై యున్న సమయంబున యయాతి వెంటం జని యిట్లనియె॥ గీ॥ మాను కేలఁ జెప్పమానుసహోజాతి। దనుజతనయఁ బొందితప్పవడితిఁ। గామినైన నన్నుఁ గరుణింపు పతిమాట। దండ్రిమాటకంటెఁ దగును నీకు॥) అని పలికి పాదంబుల కెఱగిన నయ్యింతి యొడంబడక సుతుఁడైనంత నెఱింగి శుక్రుండిట్లనియె॥) క॥ నా మాటఁ ద్రోచి మానవ। భామను బొందితివి ధరణిపాలక తగువే। యేమాటయే నిరూపము। కాముని లోకులకు నెచ్చటగల వేనిజముల్॥) అని పలికి నీ పువలి తాజనహేయంబయిన ముదిమి బొందెదవని శపియించిన యయాతి యిట్లనియె॥) క॥ మామా నాపైఁ గోపము। మామా నీ పుత్రియందు మానవు నాకుం। గామోపభోగవాంఛలు। ప్రేమన్ రమియించి ముదిమి బిలిచి పొందాల్తున్॥) అని పలికి యనుజ్ఞం గొని దేవయానం దోడ్కొని పురంబునకుం జని పెద్దకొడుకగు యదువుం బిలిచి యయాతి యిట్లనియె॥) శా॥ నీ తల్లిం గనునట్టి శుక్రువలన న్నేఁడీ జరం బొందితిం। బ్రాంతం డ్రీయదు నామధేయ తనయా నా వృద్ధతం దాల్పవే। నీ తారుణ్యమున న్సునిమ్ము తనివో నింకారఁ గొన్నాళ్లనే। జేతోజాతసుఖంబులం దిటి గెదన్ శృంగారినై పుత్రకా॥) అనిన విని తండ్రికి యదు పిట్లనియె॥) శా॥ కాంతాహేయము దుర్వికారము దురాకండూతి మిశ్రంబు హ్రస్వచ్ఛింగామూలము పీనసజ్వరము ప్రస్వేదవ్రణాకంపన। శ్రాంతి స్ఫోటకయుక్త మీ ముదిమి వాంఛం దాల్చి నా వానుబో। పాత్తంబయిన వయోనిధానమిది యయ్యా తేరయీ వచ్చునే॥) వ॥ అని యమంగ్రాడంబడకున్న యయాతి దుర్వసు ద్రుహ్యాదులన డిగిన వారును యదువు పలికినట్లు బలికినఁ గడగొట్టు కుమారుండైన పూరువున కిట్లనియె॥) ఉ॥ పిన్నవుగాని నీవు కడు పెద్దవు బుద్ధులయందు రమ్మునా యన్న మహాజ్ఞఁ దాటవు గదన్న పినీతుఁడవన్న నీవు నీ। యన్నలు సెప్పినట్లు పరిహాసము సెప్పకుమన్న నా జరన్। మన్ననఁ దాల్చి నీ తరుణమంబొవఁగూర్పుము నాకుఁ బుత్రకా॥) అనిన విని గురుభక్తిగుణాధారుండైన పూరుండిట్లనియె॥) శా॥ అయ్యా యన్నిటు వేడ నేల భవదీయాజ్ఞా సముల్లంఘనం। బయ్యుం డంబరిహారము న్నెనవవేన న్యాయినే నీజర। న్నెయ్యంబొప్పఁగఁ దాల్చి నా తరుణత న్నీకిచ్చెదన్ బంపినన్। గయ్యం బాడెడి పుత్రకుం డు త్రిమిస్రం బ్రాణంబుగా గంటు నే॥) అదియునుం గాక॥) క॥ మునివృత్తిఁ దయ్యనేటికి। జనపాలక సుగతిఁ గోరు సత్పుత్రుల కుం। దనుఁ గన్న తండ్రి సెప్పిన। పని చేసిన సుగతి గొంగ పసిడియగాదే॥) క॥ పనుపకఁ జేయుదురధికులు। పనిచిన మధ్యములు సోమపరతురు తండ్రుల్। పనిసెప్పి కోరి పనిచిన। ననిశము మాఱాడు పుత్రులధములు దండ్రీ॥) అని పలికి పూరుండు ముదిమి చేకొని తన లేత ప్రాయంబు యయాతి కిచ్చిన యయ్యయాతి యుల్లసితుండై॥) ఉ॥ పదువ్వీపములేడు వాడలు నసర్వ్వాతలం బెల్లబెట్టె। వీడై లోనుగ నేలుచుం బ్రజల నన్వేషించి రక్షింపుచుం దోడ భార్గవి రావ నోజ సుఖసంతోషంబులం దేలుచుం। గ్రీడించెన్నియతేంద్రియుండగుచు నాక్రీడావి శేషంబులన్॥).

ధర్మంబులనతిసాధ్వి। ధర్మంబుల దేవయాని దన ప్రాణేశు। న్నర్మములమనోవాక్కుల। గర్మంబులు నెంచు లేకఁ గడు మెప్పించెన్॥) శా॥ ఆకాశంబున మేఘబృందము ఘనంబై సన్నమై దీర్ఘమై। యేకంబై బహురూపమై యెఱుఁగున ట్లే దేవు గర్భంబులో। లోకశ్రేణి జనించుచున్ మెలఁగుచున్ లోపించు నా దేవుని। శ్రీకాంతున్ హరిఁ గూర్చి యాగములు సేసె న్నాహుషుం డిమ్ములన్॥ మణులును) మ॥ చెలి కాద్రిస్తనరుల్ రథమ్ములు భటశ్రేణిన్ మతంగంబులున్। గలలోఁ గన్నధనావళిన్ సమమనంగా జూచుచున్ భార్యతోఁ। బలు వేలేండ్లు మనోజభోగలహరీపర్యాప్తుఁడై తేలియున్। బలుతృష్ణం గడగాన కెంతయు మహాబంధంబులన్ బ్రుక్కుచున్॥) వ॥ ఒక్కదినంబున నాత్మజ్ఞానంబునం జేసి కాంతానిమిత్తంబున మోసపోవుట నెఱింగి యయాతి యతివిషాదంబునొంది దేవయానికి నిట్లనియె॥ —§ యయాతి దేవయానకు బస్తోపాఖ్యానము నే వ్యాజంబు దెలుపుట. §—

క॥ మనచారిత్రము వంటిది। వినుమితిహాసంబు గలదు వృద్ధజనంబుల్। మునులును మెత్తురు నీవును। మనమున నంగీకరింపు మంబుజలవాణీ॥) అది యెట్టిదనిన॥) సీ॥ అజ మొక్కటి యువనమం దేగుచును గర్మఫలమున నూతిలోపలికి జారి। లోఁగిడి ఛాగి నాలోకించి కామియై తొమ్ము సదరి కొంత గ్రాలఁ ద్రోచి। వెడలింప నచ్ఛాగి విభునిఁగాఁ గోరిన నగుగాక యని తాను నదియు దిరుఁగ। వెన్నియేని యుడుస్సు నెంతఁ గామించిన నన్నిటికి విభర్తయై దనర్చి। వాని నేర్పు ప్రౌఢరతుల నవశులఁ జేసి। సొరది క్రీడించి క్రీడించి సొక్కి సొక్కి। కాముఁడని యెడి మస్సహాగ్రహము కతన। జిత్తమే మఱచె తల్లి చెల్లెఁ జికి॥) క॥ వెడవిలుతు కేళి విసరా। కడిదపు వేటునకు లొంగి యతి మోహితుఁడై। విడువక సతులం దగిలెడు। జడునకు నెక్కడిది బుద్ధిచాతుర్యంబుల్॥) వ॥ అంతన చ్ఛాగంబు దనపిఁ కసపం దగిలిన ఛాగినివహంబులోపలం జూడ నొప్పెడి ఛాగియందుఁ దగిలి క్రీడింపం గనిన నూతిలోపలం బడి వెలువడిన ఛాగి తనపతి వలని నెయ్యంబు లేకుండుటకు విన్ననై తనమనంబున॥) క॥ పలికిన పలుకులు పలకఁడు। కలచు న్నవకాంతఁ జూచి దానిం జేకొని సంచయుఁడై। విలిచి చోట న్నిలువఁడు। నిలు వెల్లను గల్ల కామినిజమతిగలఁడే॥) వ॥ అని పలికి విడిచి చన నయ్యజవల్లభుండు సురతపరతంత్రుండై మిసమిసియను శబ్దంబు సేయుచు నచ్ఛాగి వెంటం జని యొండం బడుపం జాలకుండె నంత దానికిఁ గర్త యైన బ్రాహ్మణుండు దోషంబున రతిసమర్థంబు గాకుండ నల్లాడుచున్న ఛాగవృషణంబు డించి వేసిన నచ్ఛాగంబు గ్రిందుఁ బడి వేడుకొనిన ప్రయోజనంబు వ్రెడగని యోగవిదుండు గావున బ్రాహ్మణోత్తముండు గ్రమ్మఱ నయ్యజవృషణంబులు సంధించిన॥) క॥ వృషణయుగళం గలిగిన। సుషముండై ఛాగవిభుఁడు సుందరితోడన్। విషయసుఖంబులఁ బొందుచుఁ। దృషతు దిగనడ యెన్నో దివసములయ్యెన్॥) అని యివ్విధంబున యయాతి దేవయానికి నిజవృత్తాంతంబు గథారూపంబున నెఱింగించి యిట్లనియె॥) మ॥ అబలా నీనిబిడాతిముగ్ధ యసలజ్జాపాంగభల్లంబులం। బ్రబలంబయిన మనంబు భగ్నముగ నా ప్రావీణ్యముం గోలుపో। యి బవిష్టుండగు కాముబాణంబడి నే నెట్లో శ్చిదర్ బందికా। త్రెఁబడిం బాపపుతృష్ణ యిప్పుడకటా దీర్ఘాకృతిన్ జెలువొప్పెడిన్॥) క॥ వదలవు ప్రాణములవలెనఁ। గదలవు సర్వాంగకములు గదలుచునుండన్। వదలవు బిగువులు వదలినఁ। ముది లేదీ తృష్ణ దీనిఁ ద్రుంపఁగవలయున్॥) క॥ వెయ్యేండ్లు నీతో। గ్రయ్యంబడి యున్నవాఁడ గావు సుఖములం। గ్రుయ్యాడొక యింతకైనను। డయ్యెదు కొనలిడి యెదృష్టశవశవతోడన్॥) క॥ ముదిసెను దంతావళియును। ముదిసెను కేశములు దనువు ముదిసెం దనరున్। ముదియని వి రెండు దిక్కులను। బ్రతికెడి పీపియును విషయపతుస్పృహయున్॥) క॥ కడ లేదాశాలతకును। గడఁ జూడఁగఁ గాన రాదు కడగని శేనిన్। గడుముదమున సంసారము। గడగందురు తత్త్వవిదులు గమలదళాక్షీ॥) క॥ మండన హాటకపశు మేవండాశ్వవధూదుకూలధాన్యాదులు పెక్కుండియు నాశాపాశము। వీడింపఁగ లేవు జగతి నిజము వినుమీ॥) క॥ కోమోపభోగసుఖములు। వేమాఱును బురుషుఁ డనుభవింపుచునున్నం। గామంబు శాంతి బొందదు। ధూమధ్వజుఁ డాజ్యవృష్టిఁ ద్రుంగుడు వమనే॥) గీ॥ అక్కతల్లి చెల్లెలాత్మజ లెక్కన। పాను పెక్కఁ జనదు పద్మనయన। పరమయోగికైనఁ బలిమి నింద్రియగ్రామ। మధిక పీడ గలుగఁగఁ జేయు॥) క॥ వెంగలివి తృష్ణ యుడిగి యింగితలీలల ముక్తి నాశించు నతం। డంగనలతోడ విషయవి సంగతులు వదలవలయు జలజాతముఖీ॥) వ॥ అది యునుం గాక నేను మొదలు తృష్ణాఖండనంబు జేసి నిర్ద్వంద్వుండనై యహంకారంబు విడిచి విమృగంబులం గల సివనంబున సంచరించెద పరబ్రహ్మంబునందుఁ జిత్తంబు చేర్చిన బ్రహ్మనిష్ఠ మనుష్యుల కనాశాని వారణ యగుటం జేసి యేనందుఁ దత్పరుండనై యామోదని ద్రా జిరయోగంబులం బరిహరించెద నాత్మవిమండము. సంసారనాశంబు దలంచిన వాఁడె విద్వాంసుండని తలంచి పలికి పూరుని యౌవనంబిచ్చి ముదిమి తానకై కొని విగతలోభుండై కీలభుజశక్తి పాలితంబగు భూమండలంబు విభాగించి ద్రుహ్యునకుఁ బూర్వభాగంబును యదువునకు దక్షిణభాగంబును తుర్వ

మునకుఁ బశ్చిమదిగ్భాగంబును ననువునకు నుత్తరదిగ్భాగంబును సంరక్షింపుండని యిచ్చి వారల సమ్మతంబున॥ క॥ నాలుగు చెరఁగుల నేలయుఁ। బాలింపుండనుచు నగ్రభవులకుఁ బంచెన్। భూలోకమేలు మనుచును। బాలార్కోదారుఁ బూరుఁ బట్టము గట్టెన్॥ వ॥ ఇట్లు పూరునికి రాజ్యంబిచ్చి పెక్కువర్షంబులయందు ననుభూతంబులైన యింద్రియసుఖంబులు విసర్జించి॥ క॥ విక్కలి విజ్ఞానంబునఁ। జక్కఁగ దిగవిడిచి వైరిషడ్వర్గంబున్। ఱెక్కలు వచ్చిన విహగము। గ్రక్కున నీడంబు విడుచు కరణి నివృత్తుఁడై॥ క॥ కారుణికోత్తముఁడగు హరి। గారుణ్యము కలిగి ననఘుఁడై గెలిచెం। గ్రూరములగు విషయంబుల। నూరక గెలువంగ శక్తుఁ డొకఁ డుగలఁడే॥ వ॥ మఱియు నిర్మూలితసంగుండై సత్త్వరజస్తమోగుణంబులం దిగనాడి నిర్మలంబైన వాసుదేవాభిధాన బ్రహ్మంబునందు యయాతిభూపాలుండు స్వసిద్ధియైన భాగవతగతిం జెందె నంత॥ సీ॥ ప్రాణేశుఁ డాడినవలుకులు నగవులు గాఁ జూడక కంతరంగమున సిలిపి। పక్షికులై పోవుచుఁ బాసీయు శాలలఁ జల్లఁగా నుండెడి జనులనెల్ల। సంసారమునఁ గర్మసంబంధులై వచ్చు యాలుబిడ్డలుమ గాంచుచుఁ గూడి। యుండుట గాని సంయోగంబు నిత్యంబు గాదీశ మాయాప్రకల్పితంబు। దీని విడుచుట దగవని తెగువ మెఱసి। నిద్రసాలించి మేల్కొన్న నెలవు చాలఁ గలిగి భార్గవి సర్వసంగములు విడిచి। హరిపరాధీనయై ముక్తి కరిగె నధిప॥ వ॥ అని యిట్లు యయాతి చరితంబు చెప్పి భగవంతుండును సర్వభూతనివాసుండును శాంతుండును వేదమయుండు నైన వాసుదేవునికి నమస్కరించె నని శుకుం డిట్లనియె॥ క॥ భారత నీవు జనించిన। పూరునివంశంబునందుఁ బుట్టిన వారిన్। జారుయశోలంకారుల। ధీరుల వినుపింతు నధికతేజోధనులన్॥ వ॥ పూరునకు జనమేజయుండు జనమేజయునకుఁ బ్రాచిన్వంతుఁ డతనికిఁ బ్రవీరుఁ డతనికి మనస్యుఁ డతనికిఁ జారుపదుండు నాచారుపదునకు సుద్యువు సుద్యువునకు బహుగవుండును బహుగవునకు శర్యాతి శర్యాతికి సంయాతి సంయాతికి రౌద్రాశ్వుండు రౌద్రాశ్వునకు ఘృతాచి యను నచ్చరలేమయందు ఋతేపువు కక్షేపువు స్థండిలేపువు కృతేపువు జలేపువు సన్నతేపువు ధర్మేపువు సత్యేపువు వ్రతేపువు వనేపువులను వారు జగదాత్మభూతుండగు నప్రాణునకు నింద్రియంబుల చందంబునఁ బదుగురు కొడుకులు జన్మించి రందు ఋతేపునకు నంతినారుండు నంతినారునకు సుమతియు ధ్రువుండు నప్రతిరథుండును నను మువ్వురు పుట్టి రందు నప్రతిరథునికిఁ గణ్వుండు కణ్వునకు మేధాతిథియు నతనికిఁ బ్రస్కన్నుండు మొదలగు బ్రాహ్మణులు జన్మించి రా సుమతికి రైభ్యుండు రైభ్యునకు దుష్యంతుండును బుట్టె॥ క॥ పారావారపరీతో। దారధరాభారకలనదక్షిణహస్తా। శ్రీరాజిల్లగ నొక నాఁ। డారాజేంద్రుండు వేఁటయందభిగతుఁడై॥ క॥ గండకకంఠీరవ భే। రుండశశ వ్యాళ కోల రోహిషరురు వే। దండ వ్యాఘ్ర మృగాదిక। చండశరభ భల్ల భల్లచయమురాటవులన్॥ క॥ చప్పుడు సేయుచు మృగముల। నొప్పుచు నీరములయందు రోజుచు వలలం। ద్రిప్పుకొని పడఁగఁ జొప్పుచు। నప్పక నేయుచును వేఁటతమకంబొప్పన్॥ క॥ మృగయూథంబుల వెంటను। మృగలాంఛనసన్నిభుండు మృగయాతురుఁడై। మృగయులు గొందఱు గొలువఁగ। మృగరాజపరాక్రమంబు మెఱయఁగ వచ్చెన్॥ వ॥ ఇట్లు వచ్చి వచ్చి దైవయోగంబునఁ గణ్వమహాముని తపోవనంబు చేరం జని॥ సీ॥ ఉరుతరక్రాంతాహియుగళంబులకుఁ బింఛములు విసరెడి కేకిముఖ్యములను। గరుణతో మదయుక్తకలభంబులకు మేఁతలిడుచు మున్నాడు మృగేంద్రములను। ఘనమృగాదనముల గాపుగా లేళ్లతో రతులు సాగించు సారంగములను। నవపుగాహారామ ధేనువుల కంఠంబులు మువ్వుచు నాడు శార్దూలములను। డాక కలహించు మూషిక దర్వకులకు। మైత్రి నంకించు మార్జాలమల్లములను। మఱియు జాతివైరంబులు మాని మాని। కలసి క్రీడించు మృగములఁ గాంచె నతఁడు॥ క॥ ఇత్తెఱఁగున మృగజాతుల। పొత్తులు మేమెఱుఁగ మనుచు భూవల్లభుఁ డుం। జిత్తములోపల నాముని। సత్తము సద్వృత్తమునకు సంతసపడుచున్॥ క॥ హల్లక బిసరుహ సరసీ। కల్లోలోత్ఫుల్లయూథికా గిరిమల్లీ। మల్లీ సురువక కురువక। సల్లలితానిలము వలన సంతుష్టుండై॥ దుష్యంతుండు వచ్చు నవసరంబున॥ క॥ ఇందిందిరాతిసుందరి। యిందిందిర చికుర యున్న దిందిం దశుభాం। బిందిం దువంశయను క్రియ। నిందీవరవీథి నొప్పె నిందిందిరముల్॥ క॥ మాకందద్రుమ నిసాయక। మాకందములగుటఁ జేసి మాకందంబుల్। మాకందములన కైవడి। మాకందాగ్రముల చిలుక నేమాజ మునిలిచెన్॥ అంత॥ క॥ ఇందు మన్న కణ్వమునికిని। వందన మొనరించి తిరిగి వచ్చె దనను చుం। బొందుగ నను వరులను దా। నందనందనందనలిపియట చని నొప్పెన్॥ శా॥ ఆకణ్వాశ్రమమందు నీరజనివాసాంతరదేశంబులన్। మాకందంబుల నీడ కల్పలతికామధ్యంబులన్ మంజురం। భాకాంతాంచిత శాలలో గుసుమసంపన్నస్థితిం జూచె వా। భూకాంతుండు శకుంతలన్ వనటల్పాపర్యటత్కుంతలన్॥ క॥ దటపటతరుమున మీఁదికి బిట్టించిన చన్నుఁగవ యుయిమిటిచూడ్కుల్। నట్టాడు నడుము దేనియలు ట్టిపడు మోవి యును వనమున నారింపంగన్॥ వ॥ అం

తనా రాజకుమారుండలరుటమ్ముల విలుకాని వెడవింటిఘుణఘుణాయమానమ్మై మ్రోయుఘంటలసంబబ్బరించితనమనంబున॥)శా॥ వన్యాహారము లర్జితేంద్రియత నావాసించు నాకణ్వుఁడీ। కన్యారత్నము నేగతింగనియెడింగాదీకురంగాక్షి రాజన్యాపత్యము గానోపున భిలాషంబయ్యెఁ గాదేని నీ। యన్యాయత్తములందుఁ బౌరవుల కెట్లాశించు నే చిత్తముల్॥)క॥ అడిగిన నృపసుత గానని। నొడి వెడినోవ దేనునంబు నొప్పననివిభుఁ। డుడురాజవదనడుగక। నెడుమన నొకకొంత స్రాద్దుదడబడఁ జొచ్చెన్॥)మరియు నెట్టకేలకుఁ దనచిత్తసంచలనంబు సత్యంబుగానలంచి యిట్లనియె॥)క॥ భూపాలకకన్యకవని। నీపైఁజిత్తంబు నాకుఁ నీవారేరీ। నీ పేరేది నిర్జనవన। భూపర్యటనంబుదగ వెప్పూర్ణేందుముఖీ॥)వ॥ అనిపలుకుచున్న రాజకుమారునివదనచంద్రికారసంబు నేత్రచకోరంబువలనం ద్రావుచునయ్యువిదవిభ్రాంతయై యున్నసమయంబున॥)క॥ కంతేకాళుని చేతం। గుంతితుఁడగు లెల్లనుగుఁడుగుసుమాస్త్రంబు। ల్లుంతించితగుణనినాదము। శంతమ్మునబాల నేసెరవరశ లేమిన్॥)ఇట్లువలరాజు వాడిక్రొవ్వాడికోలల వేడిమిదాలిమిపోడిమి చెడియా వాలుగంటియిట్లనియె॥)మ॥ అనివార్యప్రభమున్న మేనకయు విశ్వామిత్ర భూభర్తయున్। గనిగా మేనికడించి శోయెడవీకన్ ఖ్వుండున న్నింతగా। మునిచే సర్వము నామునీంద్రుఁ డేటుఁగున్న ద్భాగధేయంబున।న్నినుఁగంటింబిడపంగృతార్థనగుదు న్నేఁడీవనాంతంబునన్॥)క॥ నీవాగము ప్రజలేమును। నీవారము పూజగొనుము నేడిట నీవు। న్నీ వారుసుమా యింటను। నీవారాన్నంబుగుడుఁడు నేడున శేంద్రా॥) అనిపలికినదుష్యంతుండు మెచ్చిమచ్చుకంటి యిచ్చవెుఱింగి యిట్లనియె॥) గీ॥ రాజతనయవగుదు రాజీవదళనేత్ర। మాటనిజము లోనిమాట లేదు। తనకుసదృశుఁడయినతనయునిఁ గైకొంటి। రాజసుత కుదగవు రాజవదన॥)అనిమరియుఁ దియ్యని నెయ్యంపుపలుకులవలననయ్యువిదనియ్యకొలిపి॥)క॥ బంధురయశుఁడు జగన్నుత। సంధుఁడు దుష్యంతుఁడుచితసమయజ్ఞుండై। గంధగజగమన సప్పుడు। గాంధర్వవిధిన్

భరతుని చరిత్రము.

వరించెగహనాంతమునన్॥)వ॥ ఇవ్విధంబునన మోఘవీర్యుండగు నా రాచపట్టి తపసి రాచూలికిఁ జాలునిలిపి సు నాడు తన వీటికింజనియెనయ్యింతియుం గొంతకాలంబునకు గొడుకుం గనినఁ గణ్వమునీంద్రుండా రాచపట్టికి జాతకర్మాదిమంగళాచారంబులొనర్చె నాడింభకుండు నుదినదినంబులకు బాలచంద్రుండునుంబోలె నెమగుచు॥)క॥ కుంఠితుఁడుగాక వాఁడు। సింహంబునఁ బిన్ననాఁడె కణ్వవనచర। కంఠీరవముఖ్యంబుల। కంఠములఁ బిట్టియడచుఁ గాననవీథిన్॥) అంత నా కణ్వమునీంద్రుండు బాలకుంజూచి శకుంతలకిట్లనియె॥)ఉ॥ పట్టపురాజు నీమగఁడు పాపఁడు నన్నిట నెక్కుడంతకుం। బట్టపుదేవి వై గిరిసు బాగుగనుండకవారివారితో। గట్టువనంబులో నవయగాఁ బనిలేదిటతల్లి పొగ జే। పుట్టిన యింటనెమ్మానివతిఁ బొందకనిట్లనిశంబునుండుటే॥)అనిననియ్యకొని॥)క॥ ఆపిన్నవానినతుల। వ్యాపారుని దారువైష్ణవాంశోద్భవుని। జూపెదనంచు శకుంతల। భూపాలునికడకు వచ్చె బుత్రునిగొనుచున్॥)వచ్చిదుష్యంతుండున్న సభామంటపంబునకుం జనినిలిచియున్న యెడ॥)మ॥ వలకేలన్ గుగుచక్రరేఖయుఁ బదద్వద్వంబు సంబద్ధరేఖలనొప్పారఁగ నిండువచ్చినరమాకాంతుండనా గాంతిన। గ్గలమై యున్నకుమారు మారుసదృశాకారున్ విలోకించి రాఁ। బలుకండయ్యె విభుండెఱింగి సతి విభ్రాంతాత్మయై యుండగన్॥)ఆ సమయంబున॥)శా॥ ఆ దేవీవల్లభి వాఁడు నీసుతుఁడు భార్యా పుత్రులన్ బ్రోతలన్। వదలంగావల నాటి కణ్వవని కావై వాహికారంభముల్। మదినూహించవ శకుంతలావచనముల్ మాన్యంబు తో భూవరేం। హృదయం జేకొనుమంచు మ్రోసెనువియద్వాణీవధూవాక్యముల్॥)వ॥ ఇట్లశరీరవాణిసర్వభూతంబులకుం దేటపడ భరింపుమనిపలికిన నాకుమారుండు భరతుండయ్యెనంత నా రాజు రాజవదన నంగీకరించి తనూభవుం జేకొని కొంతకాలంబు రాజ్యంబు జేసి పరలోకంబునకుం జనియెఁ దదనంతరంబు॥ క॥ రెండవహరిక్రియధరణీ। మండలభారంబు వేససమంచితబాహా। దండమునం నిలిపితనకును। భండనమున నెదురు లేక భరతుండొప్పెన్॥)వ॥ మరియు నా గార్వ్యంతియమునాతటంబున దీర్ఘతపసుని బురోహితుండుగా డెబ్బదియేని మిదియును గంగాతీరంబున నేబదియైదు నిట్లు నూటముప్పదిమూఁడశ్వమేధయాగంబులు సదక్షిణంబులుగా నొనర్చి దేవేంద్రవిభవంబున నతిశయించి పదమూఁడు వేలు న్నేనబది నాలుగుకమపుధేనువులు గలయద్వంద్వంబనం బఱగునట్టి వెయ్యిద్వంద్వంబులు పాడియావులు క్రేపులతోడ నలంకారసహితలంజేసి వేవురుబ్రాహ్మణులకిచ్చి మహాప్రదంబను పుణ్యతీర్థకూలంబున విప్రముఖ్యులకు రత్నభూషణశోభితంబులై ధవళదంతంబులు గలవంతావళులంబదునాలుగులక్షలొసంగె దిగ్విజయకాలంబున శకశబర్బర్వరకమకిరాతకహూణమ్లేచ్ఛదేశంబులరాజుల పెంపణంబడంచిరసాతలంబున రాక్షసకారాగృహంబులందున్న దే

ల్పుల గరితలం బెక్కండ్ర విడిపించి తెచ్చి వారలవల్లభులం గూర్చెఁ ద్రిపురదానవుల జయించి విబుధుల నిజమందిరంబులను నిలిపె నతని రాజ్యంబున గగనధరణీతలంబులు ప్రజలు గోరినకోరిక లిచ్చుచుండె నివ్విధంబున॥(గీ॥ సత్యచరితమునను చలమునందు బలమునందు భాగ్యమందు లోకపతులకంటె। నెక్కుడయిన పేర్మి నిరువదియేడు వే। లేండ్లు ధరణి భరతుఁడేలె నధిప॥) క॥ అర్థపతి కంటెఁ గలిమిం గృతార్థుండై యమరు శౌర్యమలవడియు నతం। డర్థములను బ్రాణములను। వ్యర్థములని తలఁచి శాంతుఁడయ్యె నరేంద్రా॥) క॥ భరతుని భార్యలు మువ్వురు। వరుసం బుత్రులఁ గాంచి వల్లభుతోడన్। సరిగారని దోడ్తోడను। శిరములు దునుమాడి రాత్మశిశువుల నధిపా॥) వ॥ ఇట్లు విదర్భరాజపుత్రికలు శిశువులం జంపిన భరతుండు పుత్రకుం గోరి మరుత్స్తోమంబను యాగంబు పుత్రార్థియై చేసి దేవతల మెప్పించె నయ్యవసరంబున॥) సీ॥ అన్నయిల్లాలు జాలాలి మమతాఖ్యఁ జూచి బృహస్పతి సురతమునకు। గోరఁ గోనిపై (బడఁ) ద్రొల్లి గర్భంబున నున్న బాలుఁడు భయంబొదవ వివలము। తగదని మొఱసేయఁ గోపాకంబుతో వానిఁ గంధుండవగు మన్న నలిగి వాఁడు। యోనిలోపలి వీర్యము వాఁడు గన్నిన నేలఁబడి బిడ్డడై యున్నఁ బాయలేక। నితని పెంపఁ గొఱకు నిరువురు జన్మించి। రనుచు వెలయఁ జేయుమనిన దమమతఁ। బెంపఁ జాల నీవ పెంపు భరింపుమీ। ద్వాజ ననుచుఁ జనియె దాని విడిచి॥) వ॥ ఇట్లు ఉచథ్యుని భార్యయగు మమతయు బృహస్పతియు శిశువుం గని ద్వాజుండయిన వీనిం భరింపుమని వదినెమరఁదు లొండొరులు పలికిన కారణంబున వాఁడు భరద్వాజుం డయ్యె గర్భస్థుండయిన వాఁడు బృహస్పతి శాపంబున దీర్ఘతముండయ్యె నంత నా బృహస్పతియు మమతయు నుదయించిన వాని విడిచి చనినఁ జేచ్చఁ గని మరుత్తులు వానిం బోషించి పుత్రార్థియైన భరతున కిచ్చిరి భరతుండును వానిఁ జేకొని వితథంబయిన భరతవంశంబునకు నా భరద్వాజుండు వంశకర్తయగుటం జేసి వితథుండనం బరగె నా వితథునికి మన్యువు మన్యువునకు బృహత్క్షత్ర జయ మహావీర్య నర గర్గులను వా రేవురు సంభవించి రందు నరునికి సంకృతి సంకృతికి గురుండును రంతిదేవుండనని యిరువురు జన్మించి రందు॥ . ...

రంతిదేవుని చరిత్రము.

సీ॥ రాజవంశోత్తమ రంతిదేవుని కీర్తి యేలఁ జెప్పఁగఁ బడు నిమ్మనందు। నా రాజు దనసంచితార్థంబు లన్నియు నెడపక దీనుల కిచ్చి యిచ్చి। సకుటుంబుఁడై ధైర్యసంయుతుండై పేదయై కూడు నీరు లేక దనువు శీర్ణ। నెందేని నలుబదియెనిమిది దివసములు చరియింప నొకదివసంబు రేపు। నెయ్యి బాయసంబు నీళ్లును గలిగిన। బహుకుటుంబ భారభయముతోడ। నలసి నీరువట్టు నాకలియును మిక్కిలి యొదవఁ జూచి కుడువ నుత్సహించె॥ అయ్యవసరంబున॥) సీ॥ అతిథి భూసురుఁ డొక్కఁ డాహార మడిగినఁ గడపక ప్రియముతోఁ గారవించి। హరిసమర్పణముగ నన్నంబులో సగమిచ్చిన భుజియించి యేగె నాతఁ। డంతలో నొకశూద్రుఁ డశనార్థియై వచ్చి పొడసూప లేదనిపోక తనకు। నున్న యన్నములోన నొకభాగ మిచ్చిన సంతుష్టుఁడై వాఁడు చనిన వెనక। కుక్కగమియు తాను నొక్కఁడే తేరనా। యన్నశేష మిచ్చె నన్నయమున। వాని మ్రొక్కి పంపవరుసతో చండాలుఁ। డొక్కఁ డరుగుదెంచి చక్కనిలిచి॥) క॥ హీనుఁడ చండాలుండను। మానవకులనాథ పిపాసమున నలంబో। నేరనీకుఁ జిక్కన। పానీయము నాకుఁ బోసి బ్రోకింపఁగదే॥) అని దీనాలాపంబులకుఁ గరుణించి రాజిట్లనియె॥) ఉ॥ అన్నము లేదు కొన్ని మధురాంబువు మాత్రము ద్రావవన్న గా। వన్న శరీరధారులకు నాపద వచ్చిన వారియాపదల్। గ్రన్నన దాల్చి వారికి సుఖంబులు సేయుటకంటె నొండుమే। లున్నదె నాకు దిక్కు పురుషోత్తముఁ డొక్కఁడె సుమ్ము పుల్కసా॥ అని పలికి॥) మ॥ బలహతంబగు నీరువట్టున నిజప్రాణాంత మైయున్నచో। నలయం దేమి యుద్ధీనిహృజ్జ్వరము నాగాటంబు శోకంబు నా। జలదానంబున నేఁడు మానుననుచున్ సర్వేశ్వరాధీనుఁడై। జలము ల్వోసెను రంతిదేవుఁడు దయం జండాలపాత్రంబునన్॥) వ॥ తదనంతరంబున బ్రహ్మాది దేవతలు సంతోషించి రంతిదేవునికి మేలు సేయం దలంచి నిజాకారంబుతో ముందట నిలువంబడి యా రాజు ధైర్యపరీక్షార్థంబు దమరు సేసిన వృషలాదిరూపంబులగు విష్ణుమాయ నెఱింగించిన నానరేంద్రుం డందఱకు నమస్కరించి॥) క॥ వారల నేమియు నడుగక। నారాయణ భక్తిదనమునంబున వెలుఁగన్। ధీరుండాతఁడు మాయా। పారజ్ఞుండగుచుఁ బరమపదముం బొందెన్॥) క॥ ఆ రాజు సంగతిం గొలిచిన। వారెల్ల దదీయయోగ వైభవమునఁ శ్రీ। నారాయణ చింతనులై। చేరిరి యోగీశులగుచు సిద్ధపదంబున్॥) వ॥ ఇట్లు రంతిదేవుం డావిజ్ఞానసంశ్రేణియగు భక్తివలనఁ బరమపదంబునం జనియె నంత గురునకు శినిజన్మించె శినికి గార్గ్యుండు గలిగె నాతని నుండి బ్రాహ్మణులంబయ్యెను మహావీర్యునికి దురితక్షయుండు పుట్టె నతనికి త్రయ్యారుణి కవి పుష్కరారుణి యనను మువ్వురు సంభవించిరి వారు బ్రాహ్మణులై చనిరి బృహత్క్షత్రునికి సుహోత్రుండును సుహోత్రునికి హస్తి జనించె నతండు దన పే

హస్తినాపురంబు నిర్మించె నా హస్తికి నజమీఢుండును ద్విమీఢుండును పురుమీఢుండు ననుముగ్గురు జనియించిరి యయ్యజమీఢుని వంశంబునఁ బ్రియమేధాదులు గొందఱు పుట్టి బ్రాహ్మణులైవరిరి యయ్యజమీఢునికి బృహదిషువను పుత్త్రుండు బృహదిషువునకు బృహద్ధనువ తనికి బృహత్కాయుండు తనికి జయద్రథుం డాతనికి విశ్వజిత్తు విశ్వజిత్తునకు సేనజిత్తు సేనజిత్తునకు రుచిరాశ్వుండు దృఢహనువు కాశ్యుండు వత్సుండు ననలుగురు జనియించిరందు రుచిరాశ్వునకుఁ బ్రాజ్ఞుండు నతనికిఁ బృథుసేనుండు పృథుసేనునికిఁ బారుండు వానికి నీపుండు నీపునికి నూఱ్వురు కొడుకులు పుట్టిరి మఱియును॥ గీ॥ శుకుని కూతురైన సుందరి సత్కృతిఁ। బొందె వేడ్క నీపభూవిభుండు। విమలయోగవిత్తు విజ్ఞానదీపితో। దారచిత్తు బ్రహ్మదత్తుఁ గనియె॥ వ॥ బ్రహ్మదత్తుండు జైగిషవ్యోపదేశంబున యోగతంత్రంబు నంజేసి గోదేవి యను భార్యవలన విష్వక్సేనుండను కుమారునిం గనియె విష్వక్సేనునకు నుదక్సేనుండు నుదక్సేనునకు భల్లాటుండు వీరలు బార్హద్రిషవులను రాజులైరి ద్విమీఢునకు యవీనరుండు యవీనరునికిఁ గృతిమంతుండు కృతిమంతునికి సత్యధృతి సత్యధృతికి దృఢనేమి దృఢనేమికి సుపార్శ్వకృత్తు సుపార్శ్వకృత్తునకు సుపార్శ్వుండు సుపార్శ్వునకు సుమతి సుమతికి సన్నతిమంతుండు సన్నతిమంతు కొడుకు కృతియను వాఁడు హిరణ్యనాభునివలన యోగమార్గంబెఱింగి శోకంబు విడిచి తూర్పు దేశంబున సామసంహిత పఠియించె నతనికి నుగ్రాయుధుండు నుగ్రాయుధునకు క్షేమ్యుండు క్షేమ్యునకు సువీరుండు సువీరునకుఁ బురంజయుండు పురంజయునకు బహురథుండు జన్మించె హస్తి కొడుకు పురుమీఢునికి సంతతి లేదయ్యె నయ్యజమీఢునికి నళిని యను భార్య యందు నీలుండు నీలునికి శాంతి శాంతికి సుశాంతి సుశాంతికిఁ బురుజుండు పురుజునికి నర్కుండు నర్కునికి భర్మ్యాశ్వుండు భర్మ్యాశ్వునకు ముద్గల యవీనర బృహదిషు కాంపిల్య సృంజయులను వారేవురు పుట్టిరి॥ క॥ మించిన భర్మ్యాశ్వుఁడు సుత। పంచకము నుజావి విషయపంచకమును వ। ర్తించితి మే సునిపక్తి నఁ। బాంచాలుర నాఁగ సుతులు పరఁగిరి ధరణిన్॥ వ॥ అంత ముద్గలుని నుండి బ్రాహ్మణకులంబై ముద్గలగోత్రంబనా నెగడె భర్మ్యాశ్వపుత్త్రుండైన యా ముద్గలునికి దివోదాసుండు నహల్య యను కన్యకయు నుం బుట్టిరి యహల్య యందు గౌతమునికి శతానందుండు పుట్టె శతానందునికి ధనుర్వేదవిశారదుండును సత్యధృతి పుట్టె యతం డొకనాఁడు వనంబున నూర్వశిం గని యతనికి రేతఃపాతంబై తద్వీర్యంబు శరస్తంభంబున బడి మిథునంబయ్యె నయ్యవసరంబున॥ క॥ చపలరతి శంతనుండను। నృపవరుఁ డడవికిని వేఁట నెపమున జనుచుం। గృపతోఁ జేకొని యుగళముఁ। గృపియుఁ గృపుండనుచుఁ దెచ్చి గృహమునఁ బెంచెన్॥ వ॥ ఆ కృపి ద్రోణునకు భార్య యయ్యె దివోదాసునకు మిత్రాయువు మిత్రాయువునకుఁ జ్యవనుండు చ్యవనునకు సుదాసుండు సుదాసునకు సహదేవుండు సహదేవునకు సోమకుండు సోమకునకు సుజన్మకృత్తు సుజన్మకృత్తునకు నూఱ్వురు కొడుకులుం గలిగిరి వారిలో జంతువను వాఁడు జ్యేష్ఠుండు కడచూలు పృషతుండు పృషతునకు ద్రుపదుండు ద్రుపదునకు దృష్టద్యుమ్నాదులైన కొడుకులును ద్రౌపది యను కూతురుం గలిగిరి దృష్టద్యుమ్నునకు దృష్టకేతువు పుట్టె వీరలు పాంచాలరాజులని యెఱుంగుము మఱియు నయ్యజమీఢుని కొడుకు ఋక్షుండు ఋక్షునకు సంవరణుండు సంవరణుండు సూర్యకన్యక యందుఁ గురుఁ గనియె నా కురువు పేరఁ గురుక్షేత్రంబయ్యె నా కురువునకుఁ బరీక్షిత్తు సుధనుస్సు జహ్నువు నిషధుండు నను వారలు నలువురు పుట్టిరందుఁ బరీక్షిత్తు కొడుకులు లేక చనియె సుధనుస్సునకు సుహోత్రుండు నతనికి చ్యవనుండు చ్యవనునకుఁ గృతి కృతికి వసువు వసువునకు బృహద్రథ కుసుంభ మత్స్య ప్రత్యగ్ర చేదిపాదులు పుట్టిరందు బృహద్రథునకుఁ గుశాగ్రుండు కుశాగ్రునికి ఋషభుండు ఋషభునికి సత్యహితుండు సత్యహితునికిఁ బుష్పవంతుండు పుష్పవంతునకు జహ్నువను వాఁడు మఱియును॥ సీ॥ ఆ బృహద్రథునకు నన్య భార్యాగర్భమున రెండు తగ ఖండములు జనించె। తునకలు గని తల్లి తొలఁగంగ వైచిన సంధించె నొకటి గా జర యనంగ। నొక్క దైత్య కాంత వాఁడొప్పె జరాసంధుఁ డనఁగ గిరివ్రజపురమాఁ డేలె। నతనికి సహదేవుఁ డతనికి సోమాపి తనయుఁ డాతనికి శ్రుతశ్రవుండు। జహ్నుపుత్త్రుండు సురథుండు జనవరేణ్య। యతనికొడుకు విదూరథుఁ డతని పట్టి। సార్వభౌముండు వానికి సంభవుండు। వినుజయత్సేనుఁ డను వాఁడు విమలకీర్తి॥ వ॥ ఆ జయత్సేనునికి రథికుండు రథికునకు నయుతాయువు నయుతాయువునకుఁ గ్రోధనుండు క్రోధనునకు దేవాతిథి దేవాతిథికి ఋక్షుండు ఋక్షునికి భీమసేనుండు వానికిఁ బ్రతీపుండు ప్రతీపునకు దేవాపి శంతన బాహ్లీకులను ముగ్గురు కొడుకులు పుట్టిరందు॥ సీ॥ దేవాపి రాజ్యంబు దీర్ఘనొల్లక వనంబునకేగె తమ్ముండు పూర్వజన్మ। మందు మహాభిషుఁ డనియెడు వాఁడు శంతనుఁ డయ్యె వాఁ డెయ్యెడ ధాత్రి నెల్ల। నేలుచుఁ గరముల నెవని ముట్టినఁ గాని వాఁ డెల్ల నిండు జవ్వనమునందు। నతిశశాంతి ప్రాప్తుఁడై యున్న దానఁ బండ్రెండేండ్లవజ్రివర్షింపకున్న। వృష్టిలేని చొప్పు విప్రుల నడిగిన। నన్నయుండఁ దమ్ముఁడ

గ్నిహోత్ర। దారసంగ్రహంబుఁ దాల్చిన పరివేత్త। యగ్రజుఁడు దాననీవ యతఁడవైతి॥ వ॥ అది కారణంబుగా నన్నయుండఁగ మ్ముఁ బెరాజ్యాభిషిక్తుండవుగాఁ నీవు పరివేత్తవు మీ యన్నకు రాజ్యంబిచ్చిన నావృష్టి కోపంబు చేకునని బ్రాహ్మణులవల్ల న శంతనుండు వనంబునకుం జని దేవాపికిఁ బ్రియంబు చెప్పి రాజ్యంబు చేసుకొమ్మని పల్కె నంత సమున్నవాసితంత్ర దేవాపి రాజ్యంబునకష్టంబు జేయఁగలం చవిప్రులం బిలిచినవారి విప్రులు పాషండగత వాక్యంబులు దేవాపికి నుపదేశించిన దేవాపి వేదంబులు నింధించిన పాషండుండు నుండు దేవకూపకుండును గావున దేవాపికి రాజ్యంబు లేదని బ్రాహ్మణులు చెప్పిన శంతనుండు సుఖంబుండి వచ్చి రాజ్యంబుఁ జేకొనె నంత వర్షంబులు గురిసెనివ్విధంబున॥ క॥ దేవాపి కలాపపురంబు। బావాసముగా గయోగియై యున్నాఁడుఁ దీర్ప వరికలి నష్టంబగు। నై వాతఁడు కులము మీఁద సంస్థాపించున్॥ వ॥ బాహ్లీకుండను వానికి సోమదత్తుండను పుత్రుండు సోమదత్తునకు భూరియు భూరిశ్రవస్సు శలుండను వారు మువ్వురు పుట్టిరి॥ క॥ భాగీరథి శంతనునకుఁ। జ్ఞాతుండై గంగయందు జనియించె ముముక్షుఁ। విమలకీర్తులచే। నా తతవ్యాముండు భీష్ముఁ డాత్మజ్ఞుఁడు గాన్॥ గీ॥ పరశురాముతోడ బ్రహ్మఘుటించి జయించె। నన్యుఁ డొకఁడు నెఱుఁగ నుతుఁడు దక్ష। వీరయూథపతి వివేకధర్మజ్ఞుండు। వివిజనదిసుతుండు దేవసముఁడు॥ వ॥ ఆ శంతనునకు దాశకన్యకయైన సత్యవతియందుఁ జిత్రాంగద విచిత్రవీర్యులు పుట్టిరందుఁ జిత్రాంగదుండు గంధర్వులచే నిహతుండయ్యె మఱియును॥ ఉ॥ సత్యవతీ వధూటి మును శంతను పెండ్లము గాని నాఁడు సాంగత్యముగాఁ బరాశరుఁడు గర్భము జేసిన బాదరాయణుఁ। డత్యధికుండు శ్రీహరి కళాంశజుఁడై ప్రభవించె నిత్యముల్। సత్యములయిన వేదముల సాంగముల న్విభజింపఁ దక్షుఁడై॥ గీ॥ బాదరాయణుండు భగవంతుఁ డనఘుండు। పరమగుహ్యమయిన భాగవతము। నందనుఁడవయిన నాకుఁ జెప్పెను శిష్య। జనుల మొఱఁగి యేను జనవునొంటి॥ వ॥ ఆ విచిత్రవీర్యునికిఁ గాశిరాజు కూతులం బంబికాంబాలికల భీష్ముండు బలాత్కారంబున దెచ్చి వివాహంబు సేసిన విచిత్రవీర్యుండు వారలం గిరిని మనోజరాగమత్తుండై చిరకాలంబు నానావిధక్రీడల విహరింపుచు రాజయక్ష్మపీడితుండై మృతుండయ్యె నంత॥ క॥ అతని సతివలన సుతులను। సుతునవత్తరి దళ్లివను పసారదిం గనియె। ధృతరాష్ట్ర పాండు విదురుల। నుతచరితుఁడు బాదరాయణుం డీ నరేంద్రా॥ వ॥ అంత ధృతరాష్ట్రునికి గాంధారియందు దుర్యోధన నాములగు కొడుకులు నూర్వురును దుశ్శలయను కన్యకయు నుదయించె విప్రగశాపభయంబునం జేసి భార్యం బొంద వెఱచిన పాండునకుఁ గుంతీదేవియందు ధర్మానిలేంద్ర ప్రసాదంబున యుధిష్ఠిర భీమార్జునులను మువ్వురుసు మాద్రీదేవివలన నాసత్య ప్రసాదంబున నకుల సహదేవులను వారిద్దఱును గా నేవురు పుట్టిరయ్యేవురికిని ద్రుపదరాజపుత్త్రియైన ద్రౌపదియందుఁ గ్రమంబున బ్రతివింధ్యుండును శ్రుతసేనుండును శ్రుతకీర్తియు శతానీకుండును శ్రుతకర్ముండునన నేవురు పుట్టిరి మఱియు యుధిష్ఠిరునకు బౌరవతియందు దేవకుండును భీమసేనునికి హిడింబియందు ఘటోత్కచుండును గాళియందు సర్వగతుండును సహదేవునికి విజయయందు సుహోత్రుండును నకులునకు రేణుమతియందు నిరమిత్రుండును నర్జునునకు నులూచియను కన్యకయందు నిలావంతుండును మణిలూరుపతి పుత్త్రికయగు చిత్రాంగదయందు బభ్రువాహనుండును సుభద్రయందు శౌర్యధైర్యతేజోవిభవంబుల నఖిలరాజనికరంబునఁ బ్రఖ్యాతుండైన యభిమన్యుండును జన్మించిరందు బభ్రువాహనుండర్జునుని యోగంబున మాతామహుని గోత్రంబునకు వంశకర్తయయ్యె॥ ఉ॥ అన్యసుపూజ్యనీజనకుఁడై యభిమన్యుఁడు భూవరేంద్రము। ధన్యుఁడు ధన్యమార్గణకరంబ విదారిత వైరివీరరా। జన్యుఁడు జన్యభీతకురుసైన్యుఁడు సైన్యసమూహనాథదృ। గ్మాన్యుఁడు మాన్యకీర్తి మహిమందన తాం గురువంశకర్తయై॥ ఆ యభిమన్యునకు నుత్తరయందు నీవు జన్మించితి॥ క॥ ద్రోణసుతు గూపు వేఁడిమి। బ్రాణంబులఁ బాసి హరికృపాదర్శనసం। త్రాణంబున బ్రతికితె కా। ర్ణీశ్వరము న్ననిశిశుత్వము వేళన్॥ వ॥ నీ కుమారులు జనమేజయ శ్రుతసేన భీమసేనోగ్రసేనులను నలువురు వీరలు నీవు తక్షకుని చేత నిధనంబు నొందితివని విని సకలసర్పలోక సంహృతముగ సర్పయాగ మింక జనమేజయుండు సేయఁగలఁడు ఘార్వరోపసహితుఁ డగుచు మఱియు నతండు సర్వధరణీమండలంబును జయించి కావషేయుండు పురోహితుండుగా నశ్వమేధంబు సేయఁగలవాఁడు వానికి శతానీకుండు జనియించి యాజ్ఞవల్క్యునియందు వేదంబులు పఠియించి కృపాచార్యునివలనఁ దత్త్వజ్ఞానంబు నేర్చి శౌనకునివలన నాత్మజ్ఞానంబును గలవాఁడౌ శతానీకునికి సహస్రానీకుండు వానికి నశ్వమేధజుండు నశ్వమేధజునకి నాసీమకృష్ణుండు నాసీమకృష్ణునకు నిచక్షుండు నిచక్షునకుఁ గౌశాంబియందు నుష్ణుండు నుష్ణునికిఁ జిత్రరథుండు చిత్రరథునకు శుచిరథుండు శుచిరథునికి వృష్టిమంతుండు వృష్టిమంతునికి సుషేణుండు సుషేణునికి సునీథుండు సునీథునికి న్నృచక్షుండు నృచక్షుని

స్నకు సుఖానిలుండు సుఖానిలునికిఁ బరిప్లవుండు పరిప్లవునకు మేధావి మేధావికి సునయుండు సునయునికి నృపంజయుండు నృపంజయునికి దూర్వుండు దూర్వునికి నిమి నిమికి బృహద్రథుండు బృహద్రథునకు సుధాంశుండు సుధాంశునికి శతానీకుండు శతానీకునకు దుర్దమనుండు దుర్దమనునికి వహీనరుండు వహీనరునికి దండపాణి దండపాణికి మితుండు మితునకు క్షేమకుండు క్షేమకునకు బ్రహ్మక్షత్రుండు వాఁడు నిర్వంశుండై దేవర్షిసత్కృతుండై కలియుగంబునందుఁ జనఁగలవాఁడు॥ క॥ జగతి నిట మీఁదఁ బుట్టెడు। మగధాధీశ్వరుల నిఖిలమనుజేశ్వరులన్। నిగమాంతవిమలఁ జెప్పెద। సుగుణాలంకార ధీర శుభగవిచారా॥ వ॥ జరాసంధపుత్రుండైన సహదేవునికి మార్జాలి మార్జాలికి శ్రుతశ్రవస్సు శ్రుతశ్రవస్సునకు నయుతాయువు నయుతాయువునకు నిరమిత్రుండు నిరమిత్రునకు సునక్షత్రుండు సునక్షత్రునికి బృహత్సేనుండు బృహత్సేనునికిఁ గర్మజిత్తు కర్మజిత్తునకు శ్రుతంజయుండు శ్రుతంజయునకు విప్రుండు విప్రునకు శుచి శుచికి క్షేముండు క్షేమునికి సువ్రతుండు సువ్రతునకు ధర్మనేత్రుండు ధర్మనేత్రునకు శ్రుతుండు శ్రుతునకు దృఢసేనుండు దృఢసేనునికి సుమతి సుమతికి సుబలుండు సుబలునకు సునీతుండు సునీతునకు సత్యజిత్తు సత్యజిత్తునకు విశ్వజిత్తు విశ్వజిత్తునకుఁ బురంజయుండును జన్మించె వరుసఁ జెప్పి మరియు నిట్లనియె॥ గీ॥ వినుము మగధదేశవిభులు జరాసంధ। ప్రముఖధరణీపతులు ప్రబలయశులు। వీరు కలియుగమున వెయ్యేండ్లలోపల। పుట్టి గిట్టఁగలరు భూవరేంద్ర॥ వ॥ యయాతికొడుకనువునకు సభానరుండు చక్షుస్సు పరోక్షుండు ననువారు ముగ్గురు పుట్టిరందు సభానరునికిఁ గాలనాథుండు కాలనాథునకు సృంజయుండు సృంజయునకుఁ బురంజయుండు పురంజయునకు జనమేజయుండు జనమేజయునకు మహాసాలుండు మహాసాలునికి మహామనస్సు మహామనస్సునకు నుశీనరుండు తితిక్షువను నిరువురు జన్మించిరందు నుశీనరునకు శిబియు వనుండు నుక్రిమియు దర్పుండు ననునలువురు జన్మించిరందు శిబికి వృషదర్పసువీరమద్రకేకయులు నలువురు పుట్టిరి తితిక్షునకు రుశద్రథుండు రుశద్రథునకు హేముండు హేమునకు సుతపస్సు సుతపస్సునకు బలి పుట్టె నా బలివలన నంగవంగకళింగసింహపుండ్రఆంధ్రులను పేళ్లుగలవారు ఆఱుగురు కుమారులు పుట్టిరి వారలు తూర్పుదేశంబునకు రాజులయిరి తక్కిన దేశంబులకుఁ గ్రమంబునఁ దన్నామధేయంబు లిడె [illegible]నకు సత్యరథుండు సత్యరథునికి దివిరథుండు దివిరథునికి ధర్మరథుండు ధర్మరథునకుఁ జిత్రరథుండు పుట్టె వాఁడు రోమపాదుండనం బరఁగె॥ క॥ సంతతి లేనికతంబునఁ। జింతింపుచు నుండ నతనిచెలికాఁడగు ధీమంతుఁడు దశరథుఁ డతనికి। సంతతిగా నిచ్చె నాత్మజను శాంతాఖ్యన్॥ వ॥ అంత రోమపాదుండు తనకూఁతురు శాంతయని చేకొని మెలంగుచుండ నా రాజు రాజ్యంబున నొక్కింత కాలంబు వర్షంబు లేమికిం జింతించి విభాండకసుతుండయిన ఋశ్యశృంగుండు వచ్చిన వర్షంబు గురియునని పెద్దలవలన నెఱింగి॥ క॥ ఆ రాజు ఋశ్యశృంగుని। ఘోరతపోనియము దెచ్చుకొఱకై పనిచెన్। వారసతుల నేర్పరులను। దారస్తనభారభీరుతరమధ్యగలన్॥ గీ॥ కాంతలార మెకము గన్నది మొదలుగా। నాఁడువారి నెఱుఁగఁ డడవిలోన। గోచి బిగియఁ గట్టుకొని నావమృగుని। మెత్తగా నిరతికి నురుపవలయు॥ అని పలుకనంత॥ క॥ ఆడుచుఁ జౌలకు నింపుగ। బాడుచు నాలోకనిశితబాణౌఘములన్। వీడుచు డగ్గఱ నడుచుచు। జేడియలా తాపసికడకుఁ జేరిరి కలవన్॥ అయ్యవసరంబున వారలఁ జూచి॥ సీ॥ మిళితాళినీలధమ్మిల్లభారంబులు చారుజటావిశేషంబులనియు। భర్మ్యాంచలోజ్జ్వలప్రభ దుకూలంబులు తనుచర్మవస్త్రభేదంబులనియు। బహురత్నకీలితభాసుర దామంబులనికర రుద్రాక్షమాలాములనియు। మలయజమృగనాభిసంహిత లేపంబులు బహువిధభూతిలేపంబులనియు। మధురగానంబు శ్రుతియుక్తమంత్రజాతు। లనియు వీకొలు దండంబులనియు సతుల। మూర్తు లెన్నఁడు నెఱుఁగని ముగుదతపసి। వారి దాపసులని డాయవచ్చి మ్రొక్కె॥ ఇట్లు వచ్చి మ్రొక్కిన ఋశ్యశృంగుం జూచుచు నగుచు డగ్గఱి॥ సీ॥ సేసమేయని సతుల్ చేకులఁ గ్రుచ్చి కర్కశకుచంబులు మోపి కౌఁగిలించి। విరతపోనియతి డస్సితిగదా యని మోము గంఠంబు నాభియుఁ గలయఁ బుణికి। క్రొత్తగా మమ్ముఁ జేకొను మని వీనులపొంత వాలుకలు చప్పుళ్లు చేసి। మావనంబుల పండ్లు మంచివి తినుమని పెక్కు భక్ష్యంబులు ప్రీతి నొసఁగి। చర్మవస్త్రము వదలించి భర్మ్యకాంతి। మించి చెలఁగు పీతాంబర మిచ్చి వేసి। మనము సొక్కంగ నతనిఁ జేకొనఁగ వారి। మరుగునకుఁ జేరె నతఁడు వేమఱుఁగి ఖారిన్॥ వ॥ ఇట్లు హరిణీసుతుండు కాంతాకటాక్షపాశబద్ధుండై వారలవెంటం జని రోమపాదుకడకుం బోయిన నతండు దన ప్రియనందన యయిన శాంత నిచ్చి పురంబునను నిలిచికొని యునిచె నమ్మునీశ్వరుండు వచ్చిన వర్షదోషంబు చెడి వర్షంబు గురిసె నంత॥ గీ॥ ఆనృపాలచంద్రుఁ డనపత్యుఁడై యుంట। నెఱిఁగి మునివరేంద్రుఁ డింద్రుఁ గూర్చి। యిష్టి చేసి సుతుల నిచ్చె నాతనికృపఁ [illegible]థుఁడు పిదపఁ బడసె సుతుల॥ వ॥ ఆ రోమపాదునకుఁ జతురంగుండును చతురంగునకుఁ బృథులాక్షుండు పృథులాక్షుని

కిఁ బృహద్రథుండును బృహత్కర్మయు బృహద్భానుండునను వారు ముగ్గురు పుట్టిరందు బృహద్రథునకు బృహన్మనస్సు బృహన్మనస్సునకు జయద్రథుండనంబరగె జయద్రథునకు విజయుండు విజయునకు సంభూతియను భార్యయందు ధృతియు నా ధృతికి ధృతవ్రతుండు ధృతవ్రతునకు సత్యకర్ముండు సత్యకర్మునకు నతిరథుండును జన్మించె॥ గీ॥ కుంతి పిన్ననాఁడు కొడుకు సూర్యునిచేఁ బొంది బిడ్డఁడు దిగ్గుఁడైన పెట్టెఁ బెట్టి। గంగ[illegible] వఁగని యతిరథుఁడంతఁ। గర్ణుఁడనుచుఁ గొడుకుగా రవించె॥ వ॥ ఇట్లతిరథునకు గానీనుండైన కర్ణుండు కొడుకయ్యెఁ గర్ణునకు వృషసేనుండు పుట్టె నయ్యయాతి కొడుకైన ద్రుహ్యునకు బభ్రుసేతువు బభ్రుసేతువునకు నారబ్ధుండు నారబ్ధునకు గాంధారుండా గాంధారునకు ధర్ముండు ధర్మునకు ధృతుండు ధృతునకు దుర్మదుండు దుర్మదునకుఁ బ్రచేతస్సు ప్రచేతస్సునకు నూర్వురు పుట్టి మ్లేచ్ఛాధిపతులయి యుదీచీదిశ నాశ్రయించిరి తుర్వసునకు వహ్ని వహ్నికి భర్గుండు భర్గునకు భానుమంతుండు భానుమంతునకుఁ ద్రిసానువు త్రిసానువునకుఁ గరంధముండు కరంధమునకు మరుత్తుండతనికి యయాతిశాపంబున సంతతి లేదయ్యె వినుము॥ ....

యదువంశచరిత్రము.

చ॥ అనఘ యయాతి పెద్దకొడుకైన యదుక్షితిపాలువంశము౯। వినినఁ బఠించినన్ నరుఁడు వెండియుఁ బుట్టఁడు ముక్తిఁ బొందనయ్యును పరమాత్మ శ్రీహరి మనుష్యుఁడపరాకృతిఁ బొంది జనించెఁ గావున౯। వినుము సురేంద్ర నా పలుకు వీనుల పండువుగాఁ జెప్పెద౯॥ వ॥ యదువునకు సహస్రజిత్తు క్రోష్టువు నలుండు రిపుండు నను వారు నలువురు సంభవించిరందుఁ బెద్దకొడుకైన సహస్రజిత్తునకు శతజిత్తు గలిగె నా శతజిత్తునకు మహాహయ వేణుహయ హైహయులను వారు ముగ్గురందు హైహయునకు ధర్ముండు ధర్మునకు నేత్రుండు నేత్రునకుఁ గుంతి కుంతికి మహిష్మంతుండు మహిష్మంతునకు భద్రసేనుండు భద్రసేనునకు దుర్మదుండు దుర్మదునకు ధనకుండు ధనకునికిఁ గృతవీర్యుండు కృతాగ్ని కృతకర్మ కృతౌజస్సులను నలువురు సంభవించిరందుఁ గృతవీర్యునికి నర్జునుండు జనియించె॥ సీ॥ హరికళాసంజాతుఁడైన దత్తాత్రేయు సేవించి సద్యోగసిద్ధి బొంది। బహుయజ్ఞదానతపంబులు గావించి సకలదిక్కులు గెల్చి జయముతోడ। సతతంబు హరినామసంకీర్తనము సేయు ధనములనొందియు దారవృత్తి। యేఁబదియైదు వేలేండ్లు భూచక్రంబు ఘనకీర్తి దనరఁ బేలుగాఁగ నేలె। ముదిమి లేక తరుణమూర్తియై యుండె కీర్తి। నను రంగా రక్షియ్యఁడవనఁగ విభుఁడు। నిజము వానిభంగి నేలయేలినయట్టి। రాజు నెఱుఁగ మెందు రాజముఖ్య॥ వ॥ అర్జునునకుం గల పుత్రసహస్రంబునం బరశురాముని బారికిం దప్పిన జయధ్వజుండు శూరసేనుండు వృషణుండు మధువు నూర్జితుండను వారేవురుం బ్రతికిరి జయధ్వజునకుఁ దాళజంఘుండు తాళజంఘునకు నౌర్వముని తేజంబున నూర్వురు కొడుకులు గలిగిరందుఁ బ్రథముఁడు వీతిహోత్రుండు మధువునకు వృష్ణుండు వృష్ణునకుఁ బుత్రశతంబు పుట్టె నందుఁ బ్రథముండు వృష్ణియగాన నావంశంబు వారు వృష్ణులు యాదవులనం బరగిరి యదుపుత్రుండగు క్రోష్టువునకు వృజినవంతుండు వృజినవంతునకు స్వాహితుండు స్వాహితునకు రుశేకుండు రుశేకునకుఁ జిత్రరథుండు చిత్రరథునకు శశిబిందుండు పుట్టె నతండు॥ మ॥ కృశమధ్యల్ పదివేవురంగనలతోఁ గ్రీడం బ్రమోదింపఁ దత్తుశలుండై పదివేలు లక్షలు సుపుత్రుల్ భక్తి సేయం జతుర్దశరత్నంబులను యోగి నాఁబరగి సప్తద్వీపరాజేంద్రుఁడై। శశిబిందుండురునీతిమంతుఁడవనిం రేఁగ సత్కాంతిఘనాంగుఁడై॥ వ॥ అతని కొడుకుల నుత్తంబులగు ముఖ్యులయిన యాఱువేలలోఁ బృథుశ్రవుండను వానికి ధర్ముండు పుట్టె ధర్మునకు యుశనస్సు పుట్టి నూఱశ్వమేధంబులు చేసె నయ్యుశనస్సునకు రుచికుండు పుట్టె నా రుచికునకుఁ బురుజిత్తు రుక్ముండు రుక్మేషుండు పృథువు జ్యామఘుండనను వారేవురు పుట్టిరందు జ్యామఘుండు॥ సీ॥ తొట్రుగొల్పెడు శైబ్య తోడి భీతిని సంబున నపుత్రుఁడయ్యును నన్యభార్య। గైకొనక యొకకొంత కాలంబునకుఁ బోయి పగవారి యింటను బలిమిఁ బట్టి। యొక కన్య దేరిపై నునిచి దోడ్తేరంగ జననాథు కన్యను శైబ్య సూచి। కోపించి యీ నవకుహకయీ పడుచును దెచ్చియు నేసుండఁ దేరిమీఁదఁ। బెట్టినాఁడవనుచుఁ బిట్టు సలువలుక। నతఁడు వలికె నింతి నయముతోడ। నా కోడలయ్యె నమ్ము యీ బాలిక। సవతి గాదు నీకు సత్యమనుచు॥ వ॥ అయ్యవసరంబున శైబ్య కొడుకుం గాంచునని యెఱుఁగి పితృదేవతలును పితృదేవతలును సంతసించిరి వారల ప్రసాదంబున॥ క॥ తనసవతి మొఱఁగి సిరి। తనుఁ బొందిన శైబ్య మఱి పిదప గర్భసిరి నిర్ణయ। దనయుఁ గని జ్యామఘుఁడు నుదను దెచ్చిన కన్యఁ దెచ్చి తనయునకిచ్చె౯॥ వ॥ ఆ కన్యకయందు విదర్భుఁడను కొడుకు కుశుండును క్రథుండును రోమపాదుండును బుట్టిరి రోమపాదునకు బభ్రువు బభ్రువునకు విభువు విభువునకు కృతి కృతికి నుశికుండు నుశికునకు చేది చేదికి చైద్యాదులు పుట్టిరి క్రథునకుఁ గుంతి కుంతికి ధృష్టి ధృష్టికి నివృతి నివృతికి దశా

ర్హుండు దశార్హునకు వ్యోముండు వ్యోమునకు జీమూతుండు జీమూతునకు వికృతి వికృతికి భీమరథుండు భీమరథునకు నవరథుం డు నవరథునకు దశరథుండు దశరథునకు శకుని శకునికిఁ గుంతి కుంతికి దేవరాతుండు దేవరాతునకు దేవక్షత్రుండు దేవక్షత్రు నకు మధువు మధువునకుఁ గురువశుండు కురువశునకు ననువు ననువునకుఁ బురుహోత్రుండు నతనికి నంశువు నతనికి సాత్వ తుండు సాత్వతునకు భజమానుండు భజియు దివ్యుండు వృష్ణియు దేవావృధుండు నంధకుండు మహాభోజుండు నన నే డ్గురు పుట్టిరందు భజమానునకుఁ బ్రథమ భార్యయందు నిమ్లోచి కింకణ వృష్ణియు నను మువ్వురును రెండవ భార్యయందు శత జిత్తు సహస్రజిత్తు అయుతజిత్తులు మువ్వురు పుట్టిరంత దేవావృధునికి బభ్రుఁడు పుట్టె వారి గుణప్రభావంబులఁ బెద్దలు శ్లోక రూపంబునఁ బఠియించుచుందు రట్టి శ్లోకార్థం బెట్టిదనిన॥ గీ॥ వినుము దూరంబు నాటి వినుచునుండు। మరియుఁ జూడ మదగ్రమున దేవుచాటనములలో బభ్రుకంటె నెన్నఁదగువాఁడు లేఁడు। దేవతాజ దేవావృధునకు సైన నెనయఁగలఁడె॥ క॥ పదునాలుగు వేవురు నరువ ది నాలుగు నరులు ముక్తి వడసిరి బభ్రుం। డెదిరించు దేవావృధు నొసఁగి। బభ్రువడయోగంబుఁ దెలియఁబలికిన కతన॥ వ॥ మ హాభోజుండతి ధార్మికుండు వాని వంశంబువారు భోజులని పలుకంబడిరి వృష్ణికి సుమిత్రుండు యుధాజిత్తును జన్మించిరందు యుధాజిత్తునకు శినియు ననమిత్రుండును జనించిరి యనమిత్రునికి నిమ్నుండు నిమ్నునికి సత్రాజిత్తుండు ప్రసేనుండు ననిరువురు పుట్టిరి యనమిత్రునికి శినియను వాఁడు వేఱొకండు గలఁడతని పుత్రుండు సత్యకుండు నతనికి యుయుధానుండను బరగిన సాత్యకియు నా సాత్యకికి జయుండు జయునకుఁ గుణియు నా కుణికి యుగంధరుండును మఱియు ననమిత్రునకు బృశ్నియను వే ఱొక కొడుకు గలఁడు వానికి శ్వఫల్క చిత్రకులు గలిగిరంత శ్వఫల్కునకు గాందినియందక్రూరుండును అసంగుండును సార మేయుండును మృదురుండును మృదువిద్గిరుండును వర్మదృష్టియు సృష్ణవర్ముండును క్షత్రోపేక్షుండును అరిమర్దనుండును శ త్రుఘ్నుండును గంధమాదుండును ప్రతిబాహువను వాఁడును పన్నిద్దరు కొడుకులు గలిగిరందు సుచారువను కన్యకయుం జనించె వారి యందక్రూరునికి దేవకుండును అనుపదేవుండును బుట్టిరి మఱియు చిత్రకునకు పృథుండును విదూరథుండును మొదలుగాఁగల వారు పెక్కండ్రు వృష్ణివంశజాతులైరి భజమానుండు కుకురుండు శుచియు కంబళబర్హిషుండు నంధకునికిఁ బుట్టిరి కుకురునకు వృ ష్ణి వృష్ణికి విలోమతనయుండు విలోమతనయునికిఁ గపోతరోముండు కపోతరోమునికి తుంబురుసఖుండైన యనువు ననువున కు దుందుభి దుందుభికి దవిద్యోతుండు దవిద్యోతునకు బునర్వసువు పునర్వసునకు ఆహుకుండను కుమారుండును ఆహుకియను కన్య యుం గలిగిరి యాహుకునికి దేవకుండు నుగ్రసేనుండు ననువారిరువురు జనించిరి యందు దేవకునికి దేవకుండు అనుపదేవుండును దేవుండు దేవవర్ధనుండు ననువారలు నలుగురు కొడుకులు గలిగిరి వారలకు ధృతదేవయు శాంతిదేవయు ఉపదేవయు శ్రీదేవయు దేవరక్షితయు సహ దేవయు దేవకియు ననఁ దోబుట్టువు లేడ్వురు గలిగిరి వినుము॥ క॥ ఆ సప్తకన్యలు శశిముఖులు। కిసలయకరలు దేవకీముఖ్యల నా। విసరుహనయనలు లలనలా। వసుదేవుఁ బెండ్లియాడె వసుధాధీశా॥ వ॥ ఉగ్రసేనునకుఁ గంసుండును న్యగ్రోధుండును సునామకుండును కహ్వుండును శంకుండును సుభుండును రాష్ట్రపాలుండును విసృష్టుండును తుష్టిమంతుండును నను కొడుకులు ను కంసయు కంసవతియు సురభూమియు రాష్ట్రపాలికయు ననుకూఁతులుం బుట్టిరి వారు వసుదేవానుజ భార్యలైరి భజమానునికి వి దూరథుండును విదూరథునికి శినియు నతనికి భోజుండు భోజునికి హృదికుండు దేవమీఢుండు శతధనువు కృతవర్మయు నను కొడు కులు గలిగిరి యా దేవమీఢునికి మారిష యను భార్యయందు వసుదేవుండును దేవభాగుండును దేవశ్రవుండును ఆనకుండును సృం జయుండును శ్యామకుండును కంకుండును శమీకుండును వత్సకుండును వృకుండును నను వారు పదుగురు కొడుకులును పృథయు శ్రుత

వసుదేవుని వాశక్రమానువర్ణనము.

దేవయు శ్రుతకీర్తియు శ్రుతశ్రవస్సు రాజాధిదేవియు ననుకూఁతు లేవురుఁ బుట్టిరంత॥ ఉ॥ ధీనయశాలియైన వసుదేవుఁడు పు ట్టిన వేళ మింటిపై। నానకదుందుభుల్ మొఱసె నచ్యుతుఁ డేతనికిం గుమారుఁడై। మానుగఁ బుట్టునంచు గిరిమంబున దేవతలు బ్బరాజసం। జారన తన్నిమిత్తమున నానకదుందుభి యయ్యె వాఁ డిలన్॥ క॥ తన చెలికాఁడగు కుంతికిఁ। దనయులు లేమిన్నఁ జూచి తనతనయ పృథన్। దనయగ నిమ్మని శూరుఁడు। దనయం బొనమైత్రి నిచ్చె ధరణీనాథా॥ వ॥ అయ్యింతి గుంతిభోజుని యింటం బెరుగుచుండ నొక్కనాఁడు దూర్వాసుండరుదెంచిన నమ్మహాత్మునకుఁ గొన్ని దినంబులు పరిచర్యలు చేసి వేల్పులం జేరంజీరు విద్య వడసి యాసద్యఃఫలాపేక్షయై యొక్కనాఁ డేకాంతంబున వెలుంగు తేని నాకర్షించిన నా దేవుండు వచ్చినం జూచి వెఱగుపడి యున్నదియై॥ క॥ మంత్రపరీక్షార్థంబయి। మంత్రించితిఁ గాని దేవ మదనక్రీడా। తంత్రంబుఁ గోరి చీఁకను। మంత్రించినతప్పు సైచి

మాలంటిది నేశా॥) అనిన నయ్యూర్వశి యుబ్బి నీవల్లభుం డిట్లనియె॥ మ॥ తెఱవా నీ పలుకల్ల యోగా వినుము లేదే స్త్రీత్వమాహాత్మ్యము
ల్। మొఱగింబోలు నె కేల్పులం బడయుటల్ మోహంబు లేని కునీ। తఱిగర్వంబు నుపత్త్రపుం గలుగ నీ సౌగుణ్యముం బూజ్యా
మా। వెతవం గార్యము లేమ సిగ్గు కగునే స్త్రీ ఢాపిన మ్మానవా॥) చ॥ జగతిఁ గనియ్య కొన్పి లని తాంగిక గర్భము సేసి మింటికిం। జ
నియె వినేశ్వరుండు పురుచక్రుని రెండవ సూర్యుఁడో యనం। కనకెడు పుత్త్రుఁ గాంచి కృపఁ జిప్పి జగజ్జన వాక్ఛితయై। తనయు
ని నీటఁ బోవిడిచి తా నరిగెం బృథ దంబ్రియుంటికిన్॥) వ॥ అట్టి యవివనుని ప్రపితామహుండయిన పాండురాజు వివాహంబయ్యె
నయ్యంగనకు బాండురాజువలన ధర్మజ భీమార్జునులు పుట్టిరి నమ్మగువ చెల్లెలగు శ్రుతదేవను గారూషకుండైన వృద్ధశర్మ పెం
డ్లియాడె నయ్యింతి యందను ముని శాపంబున దంతవక్త్రుండను దానవుండు జన్మించె దానితోడంబుట్టువగు శ్రుతకీర్తిని గేకయుం
డు పెండ్లియాడె నాదంపతులకుం బ్రతర్దనాదు లేవురు పుట్టిరి దాని భగినియైన రాజాధిదేవిని జయత్సేనుండు పరిణయంబయ్యె
వాని కన్నంబున విందానువిందులు సంభవించిరి చేదిదేశాధిపతియైన దమఘోషుండు శ్రుతశ్రవస్సును బరిగ్రహించె వా
రలకు శిశుపాలుండు పుట్టెను వసుదేవుని తమ్ముఁడైన దేవభాగునికిం గంసయందుఁ జిత్రకేతుబృహద్బలులు ఇరువుర్ జనించిరి
వాని భ్రాతయగు దేవశ్రవస్సును వానికిం గంసవతియందు వీరుండును సుమనాంతుండును పుట్టిరి వాని సోదరుండైన కంకునికిం
గంక యను దానికి బకుండును సత్యజిత్తు పురజిత్తును వారు జనించిరి వాని సహజుండైన సృంజయునికి రాష్ట్రపాలి యందు వృష
దుర్మర్షణాదులు జనించిరి వాని యనుజుండగు నశ్యామకుండు సురభూమి యందు హరికేశహిరణ్యాక్షులు ప్రభవించిరి
వాని తమ్ముండైన వత్సుండు మిశ్రకేశి యను నప్సరసయందు వృకాదిసుతులం గనియె వాని యనుజుండైన వృకుండు దూర్వాక్షి
యందుఁ దక్షపుష్కలసాళ్వాదుల నుత్పాదించె వాని యనుజుండయిన యనీకుండు సుదామని యను దాని యందు సుమిత్రా
ర్జునపాలాదులయిన కొడుకులం బడసె వాని యనుజుండైన యానకుండు కర్ణికయందు ఋతధామజయులం గాంచె వసుదే
వునివలన రోహిణియందు బలుండు సుగంధుండును సారణుండును దుర్మదుండును విపులుండును ధ్రువుండును కృతాదులును పౌ
రవియందు సుభద్రుండును భద్రబాహుండును దుర్మదుండు సుభద్రుండును భూతాద్యులం గూడ బన్నిద్దఱును మదిరయందు
నందోపనందకృతకశ్రుతశూరాదులును కౌసల్యయందుఁ గేశియును రోచనయందు హస్తహేమాంగాదులును నిళయందు య
దుముఖ్యులైన యురువల్కలాదులును సహదేవియందుఁ బ్రీపృష్ఠుండును శాంతాతిదేవాత్మజయందుఁ బ్రశమప్రశ్రితా
దులును నుపదేవియందుఁ గల్పవృష్ట్యాదులు పదుండ్రు సుశ్రీదేవియందు వసుహంససువర్చాదు లాఱుగురును దేవరక్షితయందు
గదాదులు దొమ్మండ్రును సహదేవయందుఁ బౌరూతశ్రుతముఖ్యు లెనమండ్రును దేవకీదేవియందుఁ గీర్తిమంతుండును
సుషేణుండును భద్రసేనుండును ఋజువును సమదనుండును భద్రుండును సంకర్షణుండను వారేశ్వరుఁ బుట్టిరి మరియును॥
క॥ దుష్టజననిగ్రహంబున। శిష్టజనానుగ్రహంబు సేయుట కొరకై। యష్టమగర్భమునఁ గనో। త్కృష్టుండై దేవకికి విష్ణుదే
వుఁ డుద్భవిల్లె॥) గీ॥ విష్ణుఁ డుదితుఁడైన వెనుక నా దేవకి। భద్రమూర్తి యగు సుభద్రఁ గనియె। నా గుణాఢ్య ముత్తమగుణసన్నుని।
దయితయగుచుఁ జేసె ధరణినాథ॥) క॥ ఎప్పుడు ధర్మక్షయమగు। నెప్పుడు పాపంబు లొదవు నీలోకములో। నప్పుడు విశ్వేశుండు
హరి। దప్పక విభుఁడయ్యుఁ దన్నుఁ దా సృజియించున్॥) క॥ తనమాయ లేకఁ బరునకు। ననునికుని నీశ్వరున కాత్మకర్తకు హరికిన్।
జననములకుఁ గర్మములకును। ఘనుఁ జేశ్వర కారణంబు గలియును గలదే॥) క॥ తలపఁగ నెవ్వని మాయా। విలసనములు జననవృద్ధి
విలయంబులకున్। గలిమి కనుగ్రహమోక్షం। బులకును జీవునికి మూలములు నాకెపుడున్॥) సీ॥ అట్టి సర్వేశునికరయంగ జ
న్మాదిపరతంత్ర భావ మెప్పాటి గలదు। రాజలాంఛనముల గాఁ దుసవల్లభులమని హింసకులై యవనిఁ బుట్టి। జనుల నుబాధింప
శాసించుకొఱకునై సంకర్షణునితోడ జననమంది। యమరులమనముల కైన లెక్కింపఁగరాకుండునట్టి కర్మములఁ జేసి। కలి
యుగంబున జన్మింపఁగలుగు నరుల। మఘజాలంబులన్నిటి గొలఁగ నడఁచి। నేలఁ బ్రేగ్గల వారించి నిఖిలదిశల। విమలకీర్తులు వె
దఁజల్లి వెలసె నధిప॥) క॥ మంగళహరికీర్తిమహా। గంగామృతమించుకైన కర్ణాంజలులన్। సంగతము సేసి త్రావఁ బో। లంగు
నుకర్మంబు లావిలంబగు నృపా॥) క॥ వనజాక్షుని మంగళ్మశ। ఘనకుండలదీప్తిగండ కలితాననమున్। వనితలు పురుషులు
సూచుచు। ననిమిషభావంబు లేమి కలఁయు మరధిపా॥) సీ॥ జనకునిగృహమున జన్మించి నందలోఁ బెరిగి శత్రుల నెల్ల బీచమణఁచి।
పెక్కండ్రు భార్యలఁ బెండ్లియై సుతశతంబులఁ గాంచి తన నాదిపురుషుఁ గూర్చి। శరణన్న వారినిఁ గరుణించి పాండవకౌరవుల
కునంతఁ గలహమైన। సందడి సమయించి నర్జును గెలిపించి యుద్ధవునకుఁ దత్త్వ మొప్పఁ జెప్పి। మగధపాండవసృంజయ మధుధి

శార్ఙ్గ। హ్సోజవృష్ణ్యంధకాదిసంఘాజ్యుండగుచు సుస్థిరముని వారించియుండ నెల్ల। కామహామూర్తి నిజమూర్తియందుఁ బొందె॥) చ॥ నగుమొగముం సుమధ్యమును నల్లని దేహము లచ్చికాటపట్టగునురముం మహాభుజములంచితకుండలకర్ణముల్ మదేభగతియు నీలవేణియుం గృపారసదృష్టియుఁ గల్గు వెన్నుఁడింపుమిగుఁ బొడసూపు గాత కనుమూసినయప్పుడు విచ్చినప్పుడున్॥) అని చెప్పి॥) క॥ జనకసుతాహృచ్చోరా। జనకవచోలబ్ధవిపినశైలవిహారా। జనకామితమందారా। జనకాతిమహోశ్వరాలిశయసంచారా॥...

మాలిని॥ జగదుపవనచారీ సర్వలోకోపకారీ। సుగుణగుణవిహారీ సుందరీమానహారీ। విగతకలుషదోషీ వీరవిద్యాభిలాషీ। స్వగురుహృదయపోషీ సర్వదాసత్యభాషీ॥ ....

గద్య॥ ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబయిన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు సూర్యవంశారంభంబును వైవస్వతమను జన్మంబును హైమవచంద్రకథనంబును సుద్యుమ్నాదిమనుసూనులచరిత్రంబును మరుత్తుతృణబిందుశర్యాతికకుత్స్థసగరనాభాగప్రముఖులచరిత్రంబు నంబరీషునియందుఁ బ్రయోగింపఁబడిన దుర్వాసునికృత్య నిరర్థకయగుటయు నిక్ష్వాకుకుక్షిమాంధాతృపురుకుత్సహరిశ్చంద్రసగరభగీరథప్రముఖులచరిత్రంబును భాగీరథీప్రవాహవర్ణనంబును కల్మాషపాదఖట్వాంగప్రముఖులవృత్తాంతంబును శ్రీరామచంద్రకథనంబును తదీయవంశపరంపరాగణనంబును నిమికథయును చంద్రవంశారంభంబును బుధపురూరవులకథయును జమదగ్ని పరశురాములవృత్తాంతంబును విశ్వామిత్రనహుషయయాతిపూరుదుష్యంతభరత రంతిదేవ పాంచాలబృహద్రథ శంతనుభీష్మపాండవకౌరవప్రముఖులవృత్తాంతంబును ఋశ్యశృంగవ్రతభంగంబును ద్రుహ్యానుతుర్వసులవంశంబును యదుకార్తవీర్యశశిబిందుజ్యామఘాదులవృత్తాంతంబును శ్రీకృష్ణావతారకథాసూచకంబును ననుకథలంగల నవమస్కంధము సంపూర్ణము. ....

శ్రీమదాంధ్రభాగవతము నవమస్కంధము సమాప్తము.

రుక్మిణీసత్యభామాసమేత శ్రీగోపాలకృష్ణార్పణమస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

శ్రీరుక్మిణీసత్యభామాసమేతశ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీమదాంధ్రభాగవతము దశమస్కంధప్రారంభము.

పూర్వభాగము.

శ్రీకంఠచాపఖండన|పాకారిప్రముఖవినుతభండనవిలస|త్కాకుత్స్థవంశమండన|రాకేందుయశోవిశాలరామనృపాలా॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన సూతుండిట్లనియె నట్లు పరీక్షిన్నరేంద్రుండు శుకయోగిం గనుంగొని॥) క॥ తెలిపితివి సోమసూర్యుల|కులవిస్తారంబు వారికులముధరిత్రీ|శులనడవళ్లను వింటి|మి కలరూపము లెల మాకుఁ గడు వెఱగులుగన్॥) క॥ శీలము గలయదుకులమున|నేలా పుట్టెను మహాత్ముఁడీశుఁడు విష్ణుం|డేలీల మెలఁగె నెయ్యె|వేళల నేమేమిఁ జేసె వివరింపుతగన్॥) క॥ భవములకు నౌషధము చిత్త|శ్రవణానందము ముముక్షుజనపదము హ|రిస్తవము పశుఘ్నుని దప్పను|చెవులకు దనివయ్యె నని నెడి చెవటి యుఁగలఁడే॥) క॥ మాపెద్దలు మును వేల్పులు|నోపని భీష్మాదికురు|కులోత్తమసేనా|కూపారము నేకోలమ|ప్రాపున లంఘించిరొక్కబాలపదముగాన్॥) క॥ మాయమ్మ కుక్షి గురుసుత|సాయకపీడితుఁడనై నజకునన్నుంగాం|తేయకురుకులము మొదలగు|నాయుత్తముఁడాత్తచక్రుఁడై రక్షించెన్॥) గీ॥ కలసి పురుషమూర్తి కాలరూపములను|లోకజనుల వెలియు లోననుండి|జన్మమృత్యువులను సంసారముక్తుల|నిచ్చునతని చరితమెల్లఁ జెపుము॥) సీ॥ ఊహించి రాముఁడు రోహిణికొడుకంచు నప్పుడు యోగీంద్ర చెప్పితీవు|దేవకి కడుపున నే వెరవున నాతఁడుండె ను దేహంబు నొండు లేక|తన తండ్రియిలు వాసి వనజాక్షుఁడే రీతి మంద సుబోయ నేమందిరమున|నుండి నెయ్యది సేయుచుండె నుతన మేనమామ కంసుని నేలనామహణఁ జె|ఎన్నియేండ్లు మనియె నిలమీద మనుజుఁడై|యెందఱైరి భార్యలెట్లు మెలఁగె|యు నేమిఁ జేసె మాధవు సంచార|మెంతగలము నాకు నెఱ్ఱరింపు॥) అని మఱియు నిట్లనియె॥) గీ॥ నీ ముఖాంబుజాతనిర్ముక్త హరికథా|మృతము ద్రావఁ ద్రావ మే నవకలు|వంతమానె నీరువట్టు నాకలియును|నూరనున్నె మునముతొంగలించె।) అని పలుకుచున్న రాజుమాటలు విని వైయాసి యిట్లనియె॥) క॥ విష్ణుకథారతుఁడగు నరు|విష్ణుకథల్ చెప్పుమనుచు వినుచుండు నరున్|విష్ణుకథాసంప్రశ్నము|విష్ణుపదీజలము భంగి విమలుఁ జేయున్॥) సీ॥ రాజేంద్ర విను తొల్లి రాజలాంఛనముల వేలసంఖ్యల దైత్యవిభులు నన్ను|నాక్రమించిన భారమాగఁ జాలక భూమి గోరూపమై బ్రహ్మఁ జేరఁబోయి|కన్నీరు మున్నీరుగా రోదనము సేయఁ గరుణతో భావించి కమలభవుఁడు|ధరణిని నూరడఁబల్కి ధాత్రియు వేల్పులు గదలి రా విష్ణునిగాననేగి|పురుషసూక్తంబుఁ జదివి యచ్యుతసమాధి|నుండ నొక మాట విని వారి జొగ్గ వుండు|వినుఁడు వేల్పులు ధరయు నే విన్నయట్టి|పలుకు వివరింతు నని ప్రీతిఁ బలికె దెలియ॥) క॥ యాదవకులమున నమరులు|మేదినిపైఁ బుట్టఁ జనుఁడు మీయంశములన్|శ్రీదయితుఁడు వసుదేవున|కాదరమున బుట్టి భారమంతయుఁ బాపున్॥) క॥ హరిపూజార్థము బుట్టుఁడు|సురకన్యలు భూమియందు సుందరతనులై|హరికగ్రజుఁడై శేషుఁడు|హరికళతో బుట్టుఁదత్ప్రియారంభుండై॥) గీ॥ ఈ ప్రపంచమెల్ల నే మాయచే మోహి|తాత్మయగుచునుండు నట్టి మాయ|కమలనాభునాజ్ఞ కార్యార్థమై నిజాం|శంబుతోడ బుట్టు జగతియందు॥) వ॥ అని యిట్లు వేల్పులని య్యకొలిపి పుడమి మన్నించి యనెడంబరచితమ్మిచూలి తన మొదలి నెలవునకుం జనియె నంత యదువిభుండైన శూరసేనుండను వాఁడు మధురాపురంబు తనకు రాజధానిగా మాధురంబులు శూరసేనంబులనియెడు దేశంబులేలెం బూర్వకాలంబున॥) క॥ మధురయందుఁ బ్రియము తోఁ శ్రీమన్నారాయణుండు చెలఁగు నిత్యం|బా మధుర సకలయాదవ|భూమీశులకెల్ల మొదలిపురియయ్యె నృపా॥) సీ॥ ఆ శూరసేనున కాత్మజుండగు వసుదేవుఁడా పురి నొక్కదినమునందు|దేవకిఁ బెండ్లియై దేవకియును తానును కడువేడ్కరథమెక్కి కదలు వేళ|నుగ్రసేనుని సుతుండుల్లాసి కంసుఁడు చెల్లెలు మఱఁదియు నల్లసిల్ల|హరులపగ్గములఁ జేనం

వివాహోత్సవం బొనరింగ నిట్లు భేరులు మురజములును శంఖపటహములును జడిగొని మ్రోయంగ సూతుతోడ వేడ్క గొనలు సాఁ
గ। దేవకుండు సుతయగు దేవకీదేవికి నరణము వలంతియై యొసంగె॥ వ॥ స్వర్ణంబులైన రథంబుల వేయి న్నేనబన్నూటి నికనక దాసు
సంయుక్తంబులైన మాతంగంబుల నన్నూటి నిరువది వేల తురంగంబుల సలలిత వస్త్రాభరణ భూషితలైన దాసీజనంబుల నిన్నూటి నిచ్చి యనిచి
సంగరించి వివాహపరిణాయము గళంబు తెరవున జనుసమయంబున॥ క॥ పగ్గములు వదలి వేగిర। మగ్గలముగ రథము నడపు నాకంసుఁ
గాంచెన్। బెగ్గిలి యెగ్గని తలపఁగ। విగ్గననశరీరవాణి విపిన ట్లని యోర్॥ క॥ ముద్దియ గుర్భగిరి మెచ్చగ। నిద్దుఁడ వైరథము నడపె దెలు
గక్రుమ్మనెద। శిష్టయగు నీ తలోదరి। యష్టమగర్భంబు నిన్ను హరియించుసుమీ॥ వ॥ అని యిట్లాకాశవాణి పలికిన నులికిపడి భోజ
కులపాంసనుండైన కంసుండు సంచలదంసుండై యడిదంబు బెడిదంబుగఁ బెఱికి నిష్కోషించి పెప్పరంబున ననుజఁ గొప్పు బట్టిన
స్ఫాలి బాలికనెప్పరం దిగిచి యొడిసి పట్టి తోబుట్టువని తలంపక తెంపుఁ జేసి తెగ వ్రేయఁగ నంకించు సమయంబున వసుదేవుం డు
డురి॥ ఉ॥ ఆపాపచిత్తు మత్తు। గోపాగ్నిశిఖానువృత్తుఁ గోపకోపాశనసంల్లాపామృతధాగావి। క్షేపణమునఁ గొంత శాంతుఁ
జేయుచుఁ బలికెన్॥ ఉ॥ అన్నవు నీవు చెల్లెలికి నక్కట మాడలు చీరలిచ్చుటో। మన్నన సేయుటో మధురమంజుల భాషల నా
దరించుటో। మిన్నుల మ్రోత లేని జము మేలని చంపఁ దగున్న మాని గా। వన్న సహింపు మన్న శరదన్నవ షంపదనున్న వేడెదన్॥
అది యునుం గాక॥ మ॥ చెలియల్ కన్నియ ముగ్ధ రాలబల నీసేమంబెదెంచు। గ్రలదీనన్ బయలాడు మాటలకునై మాన్యా
దన్యా గోట్టుసద్వకులజాతుండవు పుణ్యమూర్తివకటా కోపంబు పాపంబు నేర్చ్చైనినో యూయూ తెగ వ్రేయఁ బాడియె నేదిం
లించు భోజేశ్వరా॥ సీ॥ మేనితోడ నె బుట్టు మృత్యువు జనులకు నెల్లి నేఁడైన నూఱేండ్లకైన। తెల్లంబు మృత్యువు దేహంబు పంచ
త నొందఁగ రా నుసుండై శరీరి। నాగు దేహముఁ జొచ్చి నరి తొంటి దేహంబుఁ బాయును శనపదగార్ద్వభాగ మెట్ల। పేరొంటి నైన దె
ట్టి వెనక భాగంబె తగనునించు తృణజలూకయు సుబోలె। నె టవచ్చు కల్పిస రంబునను మేలుఁ గన్న వేళ నమరిం గన్న విస్స్
తలపబడిన కార్యసంతంబు కలలోనఁ బాడితోడ గాంచబడిన యట్లు॥ క॥ తనతోంటి కర్మగాఢికిఁ దనుచరమై బహువికారమై
మన మెవడెం। జననింద్రియములతో నపులి ఘనపులు పెకైకొనఁ జెడపుత నీ కర్మంబుల్॥ గీ॥ జలఘటాముల నెడు చంద్రసూ
ర్యాములు। గాన బడుచు గాలికి పలుభంగి। నాత్మ కర్మనిర్మితాంగంబులను బాశిగ పలుము రాగకలితుఁడగుచు॥ క॥ కర్మ
ములు మేలునిచ్చును। కర్మంబులు కీడు నిచ్చు కర్తలు కనఁగన్। కర్మములు బ్రహ్మకైనను। కర్మగుండై పలుల డవగా నేమిటి
కిన్॥ క॥ కావున పరుల సహింసలు। గావింపఁగ వలదు తనకు కల్యాణము గా। భావింపు దివసునొందిం బోవు నెతల్లము పిడ
పఁబొందకయున్నె॥ మత్తకోకిల॥ వావిఁ జెల్లెలు గాన కూతురు వంటి మత్తను రాలు సం। భావనీయ చరిత్ర శ్రీ సుఖ బాలనూ
త్న వివాహ ను। శ్రీవిలాసిని దీని కంపిత చిత్త నీకిది మొర్రె కేదఁ। గావవే కరుణాసముద్ర కంసమానవ వల్లభా॥ వ॥ అని ను
రియును సామభేదంబుల గుపలుకులు పలికిన వినియు వాఁడు వేఁడి మాపుల రాలు నిప్పుల నప్పులు గొనసను కంపలేక తెంపు జేసి చం
పఁ గంధిపడు వజ్రాముటయు నెఱింగి మొఱంగిడి తెఱంగు విచారించి తనలో నిట్లని యె॥ క॥ ఎంతయు నెఁగాలము నిజమునకి। పంవత
నంబును బుద్ధి బాయక ఘనులై। యెందాక బుద్ధినెగడెడి। నందాక జరింపవలయు నాత్మబలమునన్॥ అని నిశ్చయించి॥ సీ॥ ఆ
పన్నురాలైన యంగన రక్షించి సుతుల నిచ్చెదనన్న శుభము నేఁడు। మీఁదెవ్వఁడెఱుఁగును మేలు ప్రాణము తోడ నిలిచిన మరునా
డు నేఁడు గాదె। సుతులు బుట్టిరి యేని సుతులకు మృత్యువు వాలాయమై వెంటవచ్చె నేని। బ్రహ్మ చేసిన పీడ పాసేమి యును లే
కయుండదే నేనుపాయ మొకటి లేదె సొంత మాకులఁ గాల్పక పోయి వహ్ని। యొగసి దప్పుల వాని దహించు భంగి। కర్మవశ
మున భవ్యమునకు కారణంబు। కూరగతి బొందు నిదియేల తొందరపడ॥ క॥ కొడుకుల నిచ్చెద ననిసతి। విడిపించుట నీతి పిడ విడిచిన
మీఁదన్। కొడుకులు బుట్టిన కార్యము। పడబడదే నాటికొక్క దైవము లేదే॥ క॥ ఎడి మిక వచనాలు వీనిన్। మనుమాడెడి వసుచుమిం
ట కోరు ఫలుకున్। వినబడియె నేల తప్పను। వనితను విడిపించుటొప్పు వైళంబనుచున్॥ క॥ తన్నని పలుకులు వలుకుచు। గ్ర
న్న నవగ బూజ జేసి కంసున్ మన్నించి చిత్తమెరియఁ బ్రసన్నాననుఁడగుచుఁ బలికె శౌరి నయమున్॥ క॥ లలన
కు బుట్టిన కొమరుల। వలనం జెఱకను చుగగన వాణి పలికె నం। దలిగెద వేని మృగాక్షికిఁ గల కొడుకులఁ జంప నిత్తుఁ గ్రమమున నీ
కున్॥ వ॥ అని యిట్లు పలికిన నికంసుండును కంపితాపవతంసుండై సంతసించి గుణగ్రాహిత్వంబున శౌరి కొండలమందు చెలియలి
పైఁ గలంపి పిడి విడచి నిజగృహమున కేగె. వసుదేవుండును బ్రతుకు పమాంచల గంటిననుచు సుందరియుం దానును మందిరంబున కేఁబోయి డెందంబు
న నానందంబు నొందియుండె నంతఁ గొంతకాలంబు చనిన సమయంబున॥ క॥ విడువక కంసుని యొగ్గుల। బడి దేవకి నిఖిల దేవ భా

వముదన కే। ర్పడ నేట నొకని లెక్కసేయను। కొడుకుల నేనమంద్ర నొక్కటితోతుం గనియెద॥) అందు॥) గీ॥ సుదతి మున్నుగన్న సు
తుఁగీర్తిమంతుని। బుట్టినడవ కంసభూవరునకు। దెచ్చియిచ్చెఁ జాలధృతిగల్గి వసుదేవుఁ। డాసపడక సత్యమందు నిలిచి॥)క॥ పలి
కినపలుకులు దిరుగక। సొలయక వంచనము లేక సుతుల రిపునకున్। గలగక యిచ్చినధీరుం। డిలవసుదేవుండు దక్క నితరులు గల
రే॥)గీ॥ మాన వేంద్ర సత్యమతికి మక్కరమెయ్య। దెఱుఁగ నేర్చువానికిష్టమెయ్య। దీశభక్తిరతునకీరాని దెయ్యది। నెఱుఁగ
లేనివానికేవికీను॥)ఇట్లు సత్యంబు దప్పక కొడుకు నొప్పించిన వసుదేవు పలుకులు విని యలుక డక్కి మెచ్చి కంసుండిట్లనియె॥)గీ॥కొ
డుకు నీవు మరలఁ గొనిపొమ్ము వసుదేవ। వెఱపులేము నాకు వీనివలన। నష్టవీనికి భవదష్టమపుత్రుండు। మృత్యువటవధింతు మీకన
తని॥)వ॥ అనిన నానకదుందుభి నందనుంగొనిచని యు నానందంబు నొందక దుష్టభావుండగు బావపలుకులు విని యునులుకుచుం
డెనంత॥)సీ॥ ఒకనాడు నారదుండొయ్యన కంసునియింటికి జనుదెంచి యేకతమున। మందలో పలనున్న నందాదులును వారి
భార్యలు పుత్రులు బాంధవులును। దేవకి మొదలగు తెఱవలు వసుదేవుడాదిగాఁగల సర్వయాదవులును। సురలుగాని నిజంబు
నరులుగారని చెప్పి కంసుండ నీవు రక్కసుఁడవనియు। దేవమయుఁడు చక్రి దేవకీదేవికి। పుత్రుఁడై జనించు భూతలంబు। చె
ఱుపఁ బుట్టినట్టి చెనటిదైత్యుల నెల్ల। చంపు ననుచుఁ జెప్పిచనియె దివికి॥)క॥ నారదుమాటలు విని పెల్లారాటము బొందియు యదువు
లనిమిషులని యుర్వి। నారాయణకరశ్రీడప। దారితుఁడగు కాలనేమి దాననియు మదిన్॥)క॥ కలగంబారి మఱందిం జెల్లెలి నుగ్ర
క్రోధుండై పట్టి బద్ధులుగావించి హరిం దలంచి వెసనొత్తో వారు గన్నట్టి పుత్రుల జంపెన్ గురుసుగ్రసేను యమతద్భోజాం
ధకాధీసుని। ర్మలు బట్టె గడువారి యే లెచల మార్గశూరసేనంబులన్॥)గీ॥ తల్లిదండ్రులైన దమ్ములనన్నల। సఖులనైన బం
ధుజనులనైన। రాజ్యకాంక్షఁ జేసి రాజులు చంపుదు। రవనిఁ దరుచు జీవితార్థులగుచు॥)వ॥ మఱియు బాణభౌమ మాగధ మహా
శన కేశి ధేనుక బక ప్రలంబ తృణావర్త చాణూర ముష్టికారిష్ట ద్వివిద పూతనాది సహాయ సమేతుండై కంసుండు కదనంబున
మదంబు లణంచిన వదనంబులు వంచికొని సదనంబులు విడిచి యదువ్రజైయమవులు వనవులు వదిలి నిషధ కురు కోసల విదేహ వి
దర్భ కేకయ పాంచాల సాల్వ దేశంబులు చొచ్చి రిపు చ్ఛిరంబులు విడిచి కొందఱు కంసునిం గొలిచిరంత॥)క॥ తొడితొడి కంసుఁ
డు దేవకి। కొడుకుల నార్వుర వధింపఁగ నుశేషాఖ్యం। బొడవగు హరి రుచియా సతి। కడుపున నేడవది యై నగర్భం బయ్యెన్॥)అ
య్యవసరంబున విశ్వరూపుండగు హరి తన్ను నమ్మిన యదువులకు కంసునివలన భయంబు గలుగునని యెఱింగి యోగమాయా
దేవికిట్లనియె॥)సీ॥ గోపికాజనములు గోపాలకులును న్నపసులమందకు బొమ్ము భద్ర నీవు। వసుదేవు భార్యలు వరుస కంసుని చే
తనాకులబడియుండ నమ్మహాగక। తలఁగి రోహిణియను తరళాక్షి నందగోకులమందునున్నది గుణగణాఢ్య। దేవకికడుపున
దీపించు శేషాఖ్యమైన నా తేజమీవు మరబుచ్చి। నేర్పుమెఱసి రోహిణీదేవి కడుపున। జొనుపు దేవకికిని సుతుఁడ నగుదు। నంశ
భాగయుతుఁడనై యశోదకు నందు। సొలతి కడుపునందు బుట్టెదీవు॥)క॥ నానావిధ సంపదలకుఁ। దానకమై సర్వకామదాయి
నివగుదీ। మానవులు భక్తిఁ గొలుతురు। కానుకలును బలులు నిచ్చి కల్యాణమయీ॥)వ॥ మఱియు నిన్ను మానవులు దుర్గ భద్ర
కాళి విజయ వైష్ణవి కుముద చండిక కృష్ణ మాధవి కన్యక మాయ నారాయణి ఈశాన శారద అంబిక అను పదునాలుగు నామంబు
లం గొనియాడుచు రాయాస్థానంబులయందని యెఱింగించి సర్వేశ్వరుండగు హరి సొమ్మనియానతిచ్చిన మహాప్రసాదంబని
యయ్యోగనిద్ర యియ్యకొని మ్రొక్కి చయ్యన నయ్యలకయ్యోడ వాసి వచ్చి॥)గీ॥ దేవకీదేవి కడుపులోఁ దేజరిల్లు। దీప్తగర్భం
బు మెల్లనఁ దిగిచి తెచ్చి। యోగనిద్ర రోహిణి కడుపున నిలిపిచనియె। కడుపు దిగెనంచుఁ బౌరులు గలఁగబడఁగ॥)అంత॥) గీ॥ బలముమి
గులఁగలుగ బలభద్రుఁడనలోక। రమణుఁడగుటఁ జేసి రాముఁడనఁగ। సతికిఁ బుట్టెఁ గర్భసంకర్షణమున సం। కర్షణుండనంగ ఘనుఁ
డు సుతుఁడు॥)తదనంతరంబ॥)క॥ ఆనకదుందుభి మనమున శ్రీనాథుండంశభాగశిష్టత చొరఁగన్। భానుని వినతఁడు వెలిగెను।
కానఁగఁబట్టయ్యె భూతగణములకు నృపా॥) ఉ ॥ ఆవసుదేవుఁడంతఁ దనయందఖిలాత్మకమాత్మభూతమున్। బావన రేఖ
యున్ । భువనభద్రము నై వెలుగొందుచున్నల। క్ష్మీ విభు తేజమచ్చుపడఁజేర్చిన దాల్చి నవీనకాంతితో । దేవకియొప్పె
పూర్వ యగు దిక్కతిచంద్రుని దాల్చుకైవడిన్॥) వ॥ అనిన విని తరువాత వృత్తాంతం బెట్లయ్యెనని రాజడిగిన శుకుండిట్లనియె॥
క॥ గురుతరముగ దనకడుపున। సరసిజ గర్భాండ భాండచయములు గలయా। హరి దేవకి కడుపున భర। భరణార్థము వృద్ధిఁ బొం
దె బాలార్క క్రియన్॥)అంత॥)సీ॥ విమతుల మొగములు వెలవెలఁ బారంగ విమలాస్య మోము వెల్వెలకఁ బారె। మలయు వై
రుల కీర్తిమాసినట్లన గాఁగ నాతి చూచుకములు నల్లనయ్యె। మష్టాలయంబుల ధూమరేఖలు పుట్ట లేషయా మన రోమలేఖ మెఱ

సీ॥ నరిమానసముల నాహార వాంఛలు దప్పవనజాక్షి కాహార వాంఛ దప్పె। శ్రమము సంధిల్లె రిపులకు శ్రమము గమర। జడత్వ
వాటిల్లె శత్రులు జడను పడగ। మన్ను గుదియ యెవ్వెపగతు మన్ను చోరగ। వెలది యుదరంబులో హరి వృద్ధిబొంద॥) మరియు
ను॥) సీ॥ సలిలమా యెలనాగ జఠరార్భకునిఁ గానజనినకై వడి ఘర్మసలిలమొప్పె। నొగి తేజమా యింతి యుదరడింభకుఁ గో
ల్పోఁగదసిన క్రియ దేహకాంతి మెఱసె। పవనుఁడా కొమ్మగర్భస్థుని సేవింపనొప్పుతో మిక్కిలి యూర్పులమరె। సంభ్రమి యా
లేమకుక్షిగునర్చింప జొచ్చు భంగి నిమంటి చారువదనరె॥) గీ॥ గగనమిఁదువదన కడుపులో బాలుసే। వలసురూపు మెఱపె వచ్చి
నట్లు। బయలు వంటి నడుము బహుళమయ్యెను పంచ। భూతమయుఁడులోనఁ బొదలసతికి॥) తదనంతరంబ॥) సీ॥ అఁట వకాంచీ
గుణంబల్లన బిగియంగ వైరివనూగుణ ప్రజము వదలె। మెల్లనతన్వంగి మెయిడిగె మెయిగెక్కుదుష్టాంగనాతనుమ్మ్యుతు లణంగె।
నాతికల్లన భూషణములు పల్వలకఁగా పరసతీ భూషణపజ్ఞు లెడలె। కలకంఠి కొయ్యన గర్భంబు వొడ్డు గాపరిపంథిదారగర్భ
ములువగిలె। సాలతికంతంతనీల్లాడ ప్రాప్తమెముగ। నహితవల్లభలైదువలైతనర్చు। ప్రాప్తులన్నియుఁ గ్రమమునఁ బోవదొణఁ
గె। నుపిదకిడుపునన సురారియుంట చేసి॥) ఇవ్విధంబున॥) గీ॥ జ్ఞానఖలు విలోని శౌరదయినుసోలె। ఘటములోని దీప లీక వో
లె। భ్రాతయుంట నాకఁబడియుండె దేవకీ। కాంత విశ్వగర్భగర్భ యగుచు॥) వ॥ అంత నక్కాంతాతిలకంబు నెమ్మొగంబు దెలివి
యును మేని మెఱుంగును మెలంగెడి సొబగునుం జూచి వెఱఁగుపడి తలఁచు వెఱచుచు కంసుండు తనలోనిట్లని యె॥) క॥ కన్నులకుఁ
జూడబరువై। యున్న దియెలనాగగర్భముల్లమ గలఁగన్। మున్నెన్నడు నిట్లుండదు। వెన్నుఁడు నా రజొలుగర్భవివరములోన్
నన్॥) ఉ॥ ఏమితలంచువాఁడనిక నెవ్వ్యొదిగార్యము నాకు నాటికిన్। గామిని మాలు పెంపెసఁగె గర్భిణి జెల్లెలి నాఁడుఁ జేవ
నే। నేమని చంపువాఁడ తగవేలని చంపితి నేని శ్రీయును। శ్యామయశంబు నాయువును ధర్మమునుం జెడిపోవ సుండు నే॥) క॥ వావి
నెఱుంగని క్రూరుని। జీవన్మృతుఁడనుచు నిందసేయుదురతఁడు। నోవ్వపునునరకమునకుఁడు। ర్భావముతో బ్రతుకుటొక్క బ్ర
తుకే తలపన్॥) అని నిశ్చయించి క్రౌర్యంబు విడిచి ధైర్యంబు నొంది గాంభీర్యంబు వాటించి శౌర్యంబు ప్రకటించుకొనుచు దిగ్గ
నం జెలియలింజంపునగ్గలిక యొగ్గని యుగ్గలించి మానిపోనియుంబోలెనూరకుండియు॥ గీ॥ పాపరాని దొడ్డపనిబుట్టెనిక నెట్టు।
లిందుముఖికి చక్రియెప్పుడు బుట్టుఁ। బుట్టినపుడె పట్టిపురిటింటిలోఁ దెగఁ। జూతుననుచు నెదురుచూచుచుండె॥) మరియు వైరా
నుబంధంబున నన్యానుసంధానంబులమఱచియతండు॥) క॥ తిరుగుచుఁగుడుచుచు నిద్రావుచు। నరుగుచుఁ గూర్చుండి లేచుచ
నవరతంబున్। హరిఁదలచి తలచి జగమా। హరిమయమని చూచె కంసుఁడారని యలుకన్॥) వెండియు॥) సీ॥ శ్రవణరంధ్రముల
నేశబ్దంబు విసఁబడు నది హరిరవమని యాలకించు। నక్షిమార్గమున నెయ్యెది చూడబడు నది హరిమూర్తిగా నెంపునంచుఁ జూ
చుఁ। దిరుగునో దేహంబు తృణమైన సోఁకిన హరి కరాఘాత మోయనుచుఁ గలఁగు। గంధంబులేమైన ఘ్రాణంబు సోకిన హరి
మాలికాగంధమనుచు వదరు। బలుకు లెవ్వియైనఁ బలుకుచో హరిపేరు। పలుకబడియెననుచు భ్రమసిపలుకుఁ। దలఁపులెట్టివై
నఁదలచియాతలపులు। హరితలంపులనుచు నలఁగఁదలఁచు॥) వ॥ అయ్యవసరంబునననుచరసమేతులైన దేవతలును నార
దాదిమునులును గూడి నభవనలువయును ముక్కంటియు నక్కడికి వచ్చి దేవకీదేవిగర్భస్థుండగు పురుషోత్తము నిట్లని స్తుతి
యించిరి॥

బ్రహ్మ మొదలగు దేవతలు దేవకీగర్భస్థుఁడగు స్వామిని స్తుతించుట.

సీ॥ సత్యవ్రతుని నిత్యసంప్రాప్తసాధనుఁ గాలత్రయమునం దమరఁగలుగువాని। భూతంబులైనను పుట్టు చోటగువాని నైదు
భూతంబులందమరువాని। నైదుభూతంబులునణఁగినపిమ్మటఁ బరగువాని నిసత్యభాషణంబు। సమదర్శనంబును జరిపెడు
వానిని నాశ్రయింతుము నీయధీన। మాయచేత నెఱుకమాలిన వారలు। పెక్కుగతుల నిన్నుఁ బేరుకొందు। రెఱుక నేర్పు వి
బుధులేక చిత్తంబున। నిఖిలమూర్తులెల్లనీవ యంద్రు॥) అదియునుంగాక॥) సీ॥ ప్రకృతియొక్కటి పాదుఫలములు సుఖదుఃఖ
ములు రెండు గుణములు మూఁడు వేళ్లు। రసంబులు నాల్గు ధర్మార్థముఖరంబులైదుగిడి విధములైదు ఇంద్రియంబు। లాఱుస్వ
భావంబులాకాశ మోహాదులు మ్ములు ధాతువులొక్కయేడు। పై పొరలెనిమిది ప్రంగలు భూతంబులైదు బుద్ధియును మనో
హంకృతులును। రంధ్రములు తొమ్మిదియు గోటరములు ప్రాణ। పత్రదశకంబు జీవేశపక్షియుగము। గలుగుసంసారవృక్షం
బుగలుగఁజేయఁ। గావనణగింపరాజవైక్కడపీవ॥) క॥ నీదెసఁదమచిత్తములిడి। మేదెసలం బొక్కకమును రెఱుకగలుగువా।
రాఁమాటయసుగు క్రియసీ। పాదంబన్ను నావకతనభవసాగరమున్॥) గీ॥ మంచివారికెల్లమంగళప్రదమగుఁ। గల్లరులకు మే
లుగానియట్టి। తనువులెన్నియైనఁ దాల్చి లోకములకు। సేమమెల్ల ప్రాప్తసేయుదీవు॥) క॥ ఎఱిగినవారంబనుచును। గొంజనా

ళినయెఱుక లెఱిఁగికొందఱు నీపే । రెఱిఁగి యుతలపగ నొల్లరు । పఱతురధోగతుల జాడపద్మదళాక్షా ॥) క॥ నీవారలైన దేవద వా । భావంబులు నిలిపి ఘనులు భయవిరహితులై । యే విఘ్నంబులఁ జెందక । నీవరయఁగ మేటిప్రోట నెగడుదు మురారీ ॥) క॥ నిను నాలుగాశ్రమంబుల । జనములు సేవింప నఖిలజగముల సత్త్వంబును శుద్ధంబును శ్రేయంబు నగు గాత్రంబు నీవు పొందుదువు హరీ ॥) సీ॥ నళినాక్ష సత్త్వగుణంబు నీ గాత్రంబు గాదేని విజ్ఞానకలితమగుచు । నజ్ఞానభేదనం బగు టెట్లు గుణములయందు నను వెలుగు నీవు సుమహితం । బగు మహా మృదుసత్త్వరూపంబు సేవింపంగ సాక్షాత్కరింతువు సాక్షివగుచు । వాఙ్మనంబులకు నవ్వలనైన మార్గంబు గలుగు నీ గుణజన్మకర్మరహిత । మైన రూపును పేరు సత్యజ్ఞానఘనబుద్ధి । తెలిసి పలుమరు నిన్ను గొల్వ నూహించుకొనుచు । వినుచుఁ దలఁచుచు బొగడుచు వెలయువాఁడు । భవము నొందఁడు నీపాదభక్తుఁ డగుచు ॥ క॥ ధరణీభారము వాసెను । పురుషోత్తమ యీశ నీవు పుట్టుట భవ । చ్చరణాంబుజముల ప్రాపున । ధరణియు నాకసముగాఁ జెలఁగెను వీక్షరుణన్ ॥) ఉ॥ పుట్టువు లేని నీకు భవపుట్టుట క్రీడయె కాక పుట్టుటే । వెట్టసుఖంబు భవాబ్ధి దరి యెల్లను జీవులు నందవిద్యఁ దాఁ । బుట్టుచునుండు గాని నిను బుట్టిన దింబ లె పొందనుండియుం । జుట్టఁగ లేని తత్త్రయలఁ జొక్కని యొక్కటి గాదు నీశ్వరా ॥) మ॥ గురుపాఠీనమవై జలగ్రహమవై కోలంబవై శ్రీనృకేసరివై భిక్షుఁడవై హయాననుఁడవై క్ష్మాదేవశాభర్తవై । ధరణీనాథుఁడవై దయాగుణగణోదారుండవై లోకముల్ । పరిరక్షించిన నీవు మెచ్చెదమిలా భారంబు వారింప వే ॥) క॥ మ్రుచ్చిలియున్నదిలోకము । నిచ్చలు కంసాదిఖలులు నిర్దయులే పెన్ । మచ్చికఁ గావఁగవలయును । విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా ॥) మత్తకోకిల॥ తల్లి నీ యుదరంబులోనఁ బ్రధానపూరుషుఁ డున్నవాఁ । డెల్లి పుట్టెడి కంసుచే భయమింత లేదు నిజంబు మా । కెల్ల వారికి భద్రమయ్యెడు నింక నీకడుపెప్పుడున్ । జల్లగావలె యాదవావళి సంతసంబునఁ బొందఁగన్ ॥) వ॥ అని యివ్విధంబున హరిం బొగడి దేవకీదేవిని దీవించి దేవతలు నిజ నివాసంబులకుం జనిరంత ॥

❋ శ్రీకృష్ణావతారఘట్టము. ❋

వించి దేవతలు నిజ నివాసంబులకుం జనిరంత ॥) క॥ పంకజముఖి నీల్గాడకు । సంకటపడఖలుల మానసంబుల నెల్లన్ । సంకటము నొంచె మెల్లన । సంకటములు లేమి కోలె సత్పురుషులకున్ ॥) సీ॥ స్వచ్ఛంబులై పొంగెజలరాసులేడును కలఘోషణములు మేఘంబులు చేసె । గ్రహతారకలతోడ గగనంబు రాజిల్లె దిక్కులు మిక్కిలి తేటఁ బాఱె । కమ్మని చల్లని గాలి మెల్లన వీచె హోమానలంబు చెన్నొందివెలిఁగెఁ । గొలఁకులు కమలాళి కలములై సిరి యొప్పె ప్రవిమలతోయలై పాఱె నదులు । వదపురగ్రామ ఘోషనగ్రామవసుధ యొప్పె । విహగరసపుష్పఫలముల వెలసె వనము । లలరుసోనలు గురిసిరయ్యమరవరులు । దేవదేవుని దేవకీదేవి గనఁగ ॥) క॥ పాడిరి గంధర్వోత్తము । లాడిరి రంభాదికాంతలానందమునన్ । గూడి రి సిద్ధులు భయముల । వీడి రి చారణులు మొరసె వేల్పుల భేరుల్ ॥) క॥ సునుఁగనె దేవకి వడుగే । యతిశుభగతిఁ దారలును గ్రహంబులుఁ దం...ర్ । దితిసుత నిరాకరిష్ణున్ । శ్రితవనవాలంకరిష్ణు జిష్ణున్ విష్ణున్ ॥) క॥ వెన్నుని నతిప్రసన్నునిఁ । గన్నను గని మెఱుఁగు బోణి కడు నొప్పారెన్ । బున్నమనాఁ డుకళానిధి । గన్నను పూర్వాశ చెలువుఁ గలిగిన పోలెన్ ॥) అప్పుడు ॥) సీ॥ జలధరదేహు నాజానుచతుర్బాహు సరసిజపత్రవిశాలనేత్రు । జారుగదాశంఖచక్రపద్మవిలాసుఁ గంఠకౌస్తుభమణికాంతిభాసు । గమనీయకటిసూత్రకంకణకేయూరు శ్రీవత్సలాంఛనాంచితవిహారు । నురుకుండలప్రభాయుతకుంతలలలాటు వైడూర్యమణిగణవరకిరీటు । బాలు పూర్ణేందుముఖుని బాలార్కలోక । పాలుసు గుణాలవాలుఁ గృపావిశాలుఁ । జూచి తిలకించి పులకించి చోద్యమంది । యుబ్బి చాలరేఁగి వసుదేవుఁ డుత్సహించె ॥) క॥ స్నానము సేయఁగ మనసా । నానందరసాబ్ధిమగ్నుఁడై విప్రులకున్ । ధేనువుల నుబది వేలను । మానసమున ధారవోసె మఱి యిచ్చుటకున్ ॥) మఱియును వసుదేవుం డు) క॥ ఈపురిటియింటికుడ్యప్రదీపంబులు మబ్బులిచాల దీపించ నిజంబు । నీ పాదమునలు మొగములు । యా పాపని గనిన మేటియగు వనిభక్తిన్ ॥) గీ॥ సాగి మ్రొక్కి లేచి సరగున నెసగి పైకేలు కమ్మి దోయిలి గీలుగొలిపి । పాపఁ డనఁ వెలుఁగు పాపని మొకలింటి । సోకలెల్లఁ దలఁచి పొగడఁ దొడఁగె ॥) క॥ పనిన్నని నఖిలదర్శను । జ్ఞానానందస్వరూపు సంతతు నపరా । నీ నును నిమాయామానుని । పూనుని గాఁ గంటి నిట్టి భోగ్యము గలదే ॥) క॥ అచ్చుగ నీమాయలమునుఁ । జెచ్చెర త్రిగుణాత్మకముగఁ జేసిన జగమున్ । జొచ్చి నక్రియఁ జొరకుండువు । జొచ్చుటయును లేమ లేమ నారకుం బయ్యున్ ॥) సీ॥ అవియును నెట్లన మహదాదులబాలెడివై వేఱు వేఱమై యున్నవిధము । లగుపూత్మభూతంబుల మఱ షోడశవికారములతోఁ గూడి విరాట్టనంగ । పరమాత్మ నదినీవు బరపైన మేను సంపాదించి యందు లోఁబడియు పడక । యుండుదు సృష్టికిలోనను న్నకారణమున వానికిలోనిభవంబుగలుగ । బట్టిబుద్ధియొయ్యగనను వైనలాగునఁ । గలుఁగు నింద్రియములకర్తలనుం

డి। వానిపట్టు లేక వరుస జగంబులఁ। గలసి యుండియైనఁ గలయ వెపుడు॥) క॥ సర్వము నీలోనిది గా। సర్వాత్ముఁడ వాదివస్తుసం
పన్నుఁడవై। సర్వమయుఁడవగు నీకును। సర్వేశ్వర లేవు లోను సంధులు వెలియున్॥) గీ॥ ఆత్మవలనఁ గలిగియమరు దేహములు।
నాత్మకంటె వేఱు లవియటంచుఁ। దలచు వాఁడు మూఢతముఁడు గావున నీశ। విశ్వమెల్ల నీవు వేఱు లేమ॥) అదియునుం గాక॥ సీ॥
గుణము వికారంబు గోరిక యును లేని నీవల్ల జగములు నెరిజనించుఁ। బ్రబ్బ లేదగు నంచుఁ బలుకుట తప్పు గా దీశుండవై బ్రహ్మ
మీవరైన। నినుగొల్చు గుణములు నీయానతులు సేయ భటుల శౌర్యంబులు పతికి వచ్చు। పగిది నీ గుణముల బాగులు నీవని తోచు
ను నీ మాయతోడఁ గూడి। నీవు రక్తధవళనీలవర్ణంబుల। జగము సేయఁగావ సమయఁ జూడఁ। దనరు నట్లు నేడు దైత్యుల సండింప।
పృథివిఁ గావ నవతరించితీశ॥) శా॥ మింటన్ మ్రోసిన మ్రోత తాలిమి విరింగో మేఁడ్రింప మున్నీవు నా। యింటం బుట్టెదవంచుఁ గం
సుఁడు మదోద్రేక హింసించె నీ యన్నలన్। గెంటం గూరుచుఁ దేడు నీ యుదయ మీ కారాజనుల్ సెప్పగాఁ। బంటం బంపెద రే గు

దేవకీదేవి స్వామిని స్తుతించుట.

డెంచువడి నీపై నేఁడు సన్నద్ధుఁడై॥) వ॥ అనుచు దేవకీదేవి మహాపురుషలక్షణంబుల నువిచక్షణుం డనుసుకుమారాంసుండును
నైన కుమారునిం గని కంసునివలని వెఱపున శుచిస్మిత యై యిట్లనియె॥) సీ॥ అవ్యక్తమవ్యయం బగునాద్యమై యెల్లెడం గలదై వెలుగుచు
గుణము లేనిదై యొక్క చందంబుదై కలదై నిర్విశేషమై క్రియలేక చెప్పరాని। దీరూప మగుని శ్రుతి తెప్పుఁ గనుఁగొని వెడియా
రూపము గుచు నధ్యాత్మదీపమై బ్రహ్మ రెండవ యర్ధంబు తుది జగంబులు నశియింపంగ సూన గను। సూక్ష్మభూతమ్ముఁ జో
రగ నాహూతంబు। ప్రకృతిలోనఁ జోరఁగఁ బ్రకృతి వ్రాయి। వ్యక్తముఁ జొరగ వ్యక్తమణంగను। శేషసంజ్ఞ నీవు చెలఁగ వగు
దు॥) ఉ॥ విశ్వము లీలఁ ద్రిప్పుచు నవిద్యకు జుట్టమవైన నీకు నా। శాశ్వతమైన కాలమిది సర్వము వేడబమం ధరఁ బోవి। శ్వేశ్వర మే
లు సప్పనిను నెప్పుడుఁ గోరి భజించు వాఁడె సో। శాశ్వతలక్ష్మి మృత్యుజయ సౌఖ్యయుక్తుండు భయంబు మాధవా॥) మత్తకోకిల॥
ఒంటి నిల్చి పురాణయోగులు యోగమార్గని రూఢులై। కంటి నుండరు గాని నిక్కము గాన నీ భవదాకృతిన్। గంటి భ్రమగం
టి మాంసపు కన్నులం గనబోలనీ। తొంటి రూపుఁ దొలంగ బెట్టుము తోయజేక్షణ మ్రొక్కెదన్॥ గీ॥ విలయకాలమందు విశ్వం
బునీ పెన్ని। కడుపులోన దాఁచు కడిమి మేటి। నుండ వీవు నేఁడు నా గర్భజుండ వౌట। పరమపురుష వేడబంబు గాదె॥) తరల॥ నళి
నలోచన నీవు నిక్కము నాకు బుట్టెద వంచు నీ। కలుడు కంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె నా। గ్గలిన చిత్తమువి నాజ్ఞ సే
యుము మమ్ముఁ గావు ముఖీశులన్। నులుసు లేక ఫలించెనో చిననోము లెల్లను నీవయై॥) వ॥ అనియిట్లు దేవకీదేవి విన్నవించిన నీ
శ్వరుం డిట్లనియె నవ్వా నీవు తొల్లి స్వాయంభువ మన్వంతరంబున పృశ్ని యను పరమపతివ్రతవు వసుదేవుండు సుతపుండను
ప్రజాపతి మీరిరువురు సృష్టికాలంబున బ్రహ్మ పంపున నింపున నింద్రియంబులం జయించి తెంపున వాన గాలి యెండ మంచుల
కు సైరించి యేకలంబులై యాకలంబులు దిని యేకలంకంబును లేక వేంద్రుంబున పండ్రెండు వేల దివ్యవర్షంబులు తపంబుల నె
పంబుల మీరూపంబులు మెఱయ యోజ నా జపంబులు సేసి డాసి సేర్చి యర్చింప మీకు నాపుంగల రూపుజూపి యేను తీరంబులగు
వరంబులు వేఁడుమనిన మీరు నామాయం బాయని మోహంబున బిడ్డలు లేని దొడ్డ యడ్డంబున మగ్గమంబగు నపవర్గంబు గోరక నా
యూడుకొడుకు నడిగిన మెచ్చి యట్ల వరంబిచ్చితి మీ కేను పృశ్నిగర్భుండను నర్భకుండ నైతి మఱియును॥) క॥ అదితికి కశ్యపుఁ
డనగా। విదితులరగు మీకుఁ గుఱుచ వేషంబున నే। నుదయించితి వామనుఁడన। త్రిదశేంద్రానుజుఁడనై ద్వితీయభవమునన్॥
క॥ ఇప్పుడు మూఁడవ భవమునఁ। దప్పక మీకిరువురకు నుదనయుఁడ నైతిన్। జెప్పితిఁ బూర్వము మీ యం। దెప్పటికిని లేమ జన్మ
మిట సై నాపై॥) క॥ నందనుఁడని యుంబరమా। నందంబగు బ్రహ్మగ నియు నను దలచుచు నా। పెం దెరువు నొందెదరు నా।
యందమల ప్రేమమున భవమునందవు మీరున్॥) అనియిట్లు పలికి యీశ్వరుండా రూపంబు విడిచి॥) క॥ తెప్పలిడక తలిదండ్రు
లు। తప్పకఁ దనుఁ జూడ మాయఁ దనరి లలితుఁడై। యప్పుడు ముగన్న పాపని। యొప్పున వేడుకలు సేసి రొక్కకొన్ని నృపా॥) వ॥ అం
త వసుదేవుండు దనకుం జేయవలసిన పను లీశ్వరుండైన హరివలన నెఱింగినవాఁడు గావున॥) క॥ ఆపురిటి యిల్లు వెలువడి। పా
పని దరలించుకొనుచుఁ బరచెదననుచున్। రూపించి నందు భార్యకుఁ। బాపయగుచు యోగమాయ ప్రభవించె నృపా॥) అయ్యా
వసరంబున॥) క॥ బిడ్డలఁ గరములరొమ్మున। నడ్డంబుగ బట్టి పదములల్లన నిడుచున్। జెడ్డనఁ గావలి వారల। యొడ్డగడ దిపురిటి సా
ల యొయ్యన వెడలెన్॥) అంతనట॥) క॥ నందుని సతికి యశోదకు। సొంపుగ హరియోగమాయ బుట్టినమాయా। స్వందముననొ
కరుఁ డెఱుఁగమి। క్రందుకొని యెనూరి వారిఁ గావలివారిన్॥) వ॥ అప్పుడు చప్పుడు కాకుండ తప్పుటడుగులిడుచు నినుపగొలు

సులమెలసులువీడినతాళంబులునాహూతాస్త్రాలుండైనబిడ్డనికినడ్డంబుగాకకీలూడివీడిపడియరళంబులువిరళంబులైనపరళం
బులు మొగసాలలంగడచిపోవ శేషుఁడు వార్షికధారలమూయుచుపడగవెడఁగలుగవిప్పికప్పియేచికాచికొని వెంటనంటరాఁగ
గడంగినడుచునెడ॥)క॥ ఆశౌరికిఁ దెరవొసగెన్ బ్ర। కాశోద్ధతతుంగభంగకలితధరాశా। కాశ యగుచుంయమునమునుసీ। తేశున
కుంబయోనిధిత్రోవనిచ్చినభంగిన్॥ వ॥ ఇట్లు యమునదాఁటి కూతిచననందునిమందంజేరియందఱుంగనిద్రంబొందియుండ శౌరియుం
గనిగొల్లఁగదెల పన్నొల్లకనిత్యప్రసాదయగుయశోదశయ్యనెయ్యనచిన్నినల్లనయ్యనునిచిచయ్యననయ్యవ్వపొత్తునెత్తు
కొనిమరలఁ ద్రికబంటిఁ బకవచ్చి యచ్చెరుతపాపను దేవకిప్రక్కం జక్కనిడి॥)క॥ పదములసంకెలలిడుకొని। మదిఁదలఁకుచు
శూరసుతుఁడునయుండును న్రోలెన్। బెదరుగలరీతి దేహము। గదలించుచు నెదిగియుండె గరువతనమునన్॥)క॥ వనజాక్షుని
దెచ్చుటయును। తనసుతఁగొనిపోవుటయును దానెఱుఁగక మూఁగినని ద్రంజొక్కుచుండెన। వనజాక్షియశోద రేయివసుధా
ధీశా॥)సీ॥ అంతబాలికయేడ్పురనియేడ్పుచుఁ వాటాలించివేగనాకయింటి। కావలివారు మేల్కనిచూచితలుపులతాళ
ముల్లొంటివిధమున నుండ। దెలిసి చక్కనవచ్చి దేవకికిన్ బిడ్డ డెరమ్ము రమ్మని భోజరాజుతోడఁ। జెప్పిననాతఁడు చిడిముడిపా
టుతోఁదల్పంబుపై లేచి తత్తరమున। వెంట్రుకలువీడఁ బైచీర వ్రేలిజీర। తాల్మికీలూడ హోమాగ్ని దర్పమాడ। భూరివైరంబు
తోఁగూడపుట్టియుంటి। జాడఁజను దెంచియాపాపఁ జంపగదియ॥)అంత దేవకీదేవియడ్డంబువచ్చియిట్లనియె॥)ఉ॥ అన్నశమిం
పుమన్నతగదల్లుఁడుగాడిది మేనగోడలౌ। మన్నన సేయుమన్న వినుమానిని జంపుట గాచ సాడిగా। దన్నసుకీర్తివైమనగద
న్నమహాత్ములు వ్రోవు త్రోవఁ బో। వన్న భవత్సహోదరి గదన్న నిరూఢ శరణంబు వేడెదన్॥)క॥ కట్టాయాఱుగురుకొడుకు
లఁ। బట్టి వధించితివి యాడుబడుచిడికోడల్। నెట్టన జంపగవలెనే। కట్టడివిగదన్నయన్న కరుణింపఁగదే॥)క॥ పుత్రుఁడు నీ ప్రతుక
నకున। శత్రుండని వింటిఁ గాని సమయింపఁదగున్। పుత్రులకు నోమనైతిని। పుత్రీదానంబు సేసిపుణ్యముగనవే॥) వ॥ అనిప
య్యెదచక్కఁగ నవరింపుకొనుచు బలవరింపుచు భ్రాంతిపడికూతుంగ్రక్కునక్కునంజక్కహత్తుకొని చెక్కుచెక్కున
మోపిచక్కనను తరీయాంచలంబున సంచలతంత్రిప్పి చప్పుడుగాకుయ్యడనయ్యేడంగ్రయ్యఁబడివాఁడు పోడిమిచెడతోఁబు
ట్టువుందిట్టిదిట్టిపట్టియాపురిని వాసోవగా వరంబుననడుగులాడిసి త్రిగిచివడిం బెడిసిపడంబుడమిపయింబడ వ్రేసిననబ్బాల
యు నేలంబడక నవ్విల నెక్కిన వ్యక్తమాలికాగంధబంధురమణిహారాంబరాద్యలంకారన నోహారిణియు గదాశరశంఖ
చక్రచర్మచాపాసిశూలంబులెనిమిదికరంబులం గరంబొప్ప నెప్పుచుసిద్ధచారణకిన్నరగరుడగంధర్వాదివైమానికులుకా
నుకలిచ్చి సొగడనెగడుచు నచ్చరలయాటపాటలకు మెచ్చుచు మింటనుండి కంటఁబడి కంటుపడకంసునకిట్లనియె॥)ఉ॥ తెంపరి
వై పొరింబోరిని దేవకిబిడ్డలఁ జిన్నికుఱ్ఱలన్। జంపితివింకనైననుపశాంతివహింపంకరాలమీఁదనన్। నొంపితివిస్సిరోయిదియువీ
రమె నాసరసన్ జనించిరి। జంపెడివీరుఁడొక్కెడ నున్నతక్కృతినొందెడు వాఁడుమర్మ తీ॥)అనిపలికి॥) క॥ మహనీయగుణా
స్పదయై। మహిలోనా దేవిజనము మన్నింపంగా। బహునామనివాసంబుల। బహునామములంజరించె భద్రాత్మికయై॥)వ॥
అంత నాబోటిపలికినకలికిపలుకులుములుకులై చెవులఁజిక్కినులికిపడి యఘమునకుంగదరినమనంబునఘనంబుగ వెఱఁగందికంది
కుందెడు దేవకీవసుదేవులరావించియాదరంబున గారవించి చేరి వారితో నిట్లనియె॥)ఉ॥ పాపుఁడ బాలఘాతకుఁడ బంధువిర
క్తుఁడ దుష్టచిత్తుఁడన్। కోపనుఁడన్ జరన్మృతుఁడ క్రూరుఁడ బ్రాహ్మణహంతభంగి మీ। పాపలఁ జంపితిన్ బ్రియలిపల్కులన
మ్మితి సాధులారనా। పాపములుగ్గడింపక కృపాపరులై కనకే శమింపరే॥)ఉ॥ ఒక్కెడఁ బ్రాణులందఱు నిజోచితకర్మములో
లిఁ ద్రిప్పగా। నెక్కొక మేనులంబొడమి యొక్కొక త్రోవల రాకపోకలం। జిక్కులఁబొందుచుండుదురు చేరరు సంసృతితోడబా
యలే। రెక్కడిహంతమీశిశువులెక్కడిహన్యులు మారనేటికిన్॥)క॥ పగతుర జెరిచితినని యును। పగతుర చేఁ జెడితినని యు
బాలుఁడు మసలచున్। పగచెలుములులేవాత్మకుఁ। బగచెలుములుకీడుకర్మబంధముసుండీ॥)వ॥ అనిపలికి కన్నీరునించి వగచి వెగ
చుచు దేవకీవసుదేవులపాదంబులఁ బట్టుకొని సంకెలలు విప్పించి మిక్కిలియక్కఱగల వాక్యంబులనైక్యంబులు నెరపినవా
రును పరితప్తుండైన కంసుని జూచి రోషంబును బాసి రంత నా వసుదేవుండు భావకిట్లనియె॥)శా॥ భావానీవచనంబు నిక్కము
సుమీ ప్రాణుల్ హతజ్ఞానులై। నీ వేఱంచు మఱి లోభమోహమదభీ నిర్మిత్రశత్రూ మోదశో। కావేశంబులనొంచు రెరుంబోఁడుదుర్కరే కా
కారుఁడై సర్వరూ। పావిష్టుండగు నీశ్వరుం దెలియలేరన్యోన్యవిభ్రాంతులై॥)వ॥ అనియిట్లు ప్రసన్నులైన దేవకీవసుదేవు
లయనుజ్ఞవడసి కంసుండింటికిం జనియారేయి గడపిమఱునాఁడు సుగ్రద్దన బ్రాహ్మనందనసంబరతంత్రులను మంత్రులరావించి

యోగనిద్రవలనం దావిని నవ్వృత్తాంతం బంతయు నాతనంబున నెఱింగించిననపుడు వారలతనికిట్లనిరి॥)క॥ఇట్టి నడపయనే
టికి పట్టణములమందలందుమపల్లెల నెల్లన్। పుట్టెడి పెరిగెడి శిశువులం।బట్టివధించెదము ముమ్మ్యం బంపుమ ధీరా॥) మ॥ భవదీ
యోజ్జ్వలబాహుచాపవిలసద్బాణావళీభగ్నులై।దివిజాధీశ్వరులేక్రియంజనిరో యేదేశంబులందాగిరో।శివుఁ బంజొచ్చి
రొబ్రహ్మం జెందిరో హరిం సేవించిరో నూఱివృ।త్తివనాంతంబుల నిచ్చిరో మునకుశోధింపందగుం గావల్లభా॥)క॥మెచ్చిరిశాత్ర
వులనుచుచు। విచ్చలవిడిఁదిరుగవలమవివిధాకృతులన్।మ్రుచ్చిలివత్తురువారలు। సచ్చినయందాక నాఱవఁజనదధిపున
కిన్॥)క॥ఒత్తికొనుచు రానీజన।దెత్తినరోగములరిపులనింద్రియములను।తృత్తిసమయములఁజేయుపక। మెత్తనఁగా రామ
రామునిమాఱఁజయింపన్॥)స॥అసురశ్రేణికి నెల్లఁజక్రిముఖ్యుండాచక్రిధర్మంబునం।దమరుల్గోవులుభూమిదేవతలుదీయా
మ్నాయకారుణ్యసత్యములున్ యాగతపోదమంబులును శ్రద్ధాశాంతులున్ విష్ణుదేహములివ్నింటిని సంహరించిననతం
డంతంబునుం బొందెడిన్॥) కావున॥)ఉ॥చంపుదుమే నిలింపులనుజంకెలరం కెలఁ దాపసావలిం।బంపుదుమే కృతాంతకునిపా
లికిఁ గ్రేపులతోడ గోవులన్।ద్రుంపుదుమే ధరామరులఁదోలుదుమే నిగమంబులన్ వ్యధా।రింపుదుమే వసుంధరహరింపుదుమే
జననాథ పంపుమా॥)వ॥అనిపలుకు మంత్రులను మంత్రంబులనిమంత్రితుండై బ్రాహ్మణనిరోధంబు నిషేధంబని తలంపక కాల
పాశబద్ధుండై విప్రాదిసాధుమానవులఁ జంపన్ దానవులఁ బంపియంతిపురంబునకుం జనియె ననంతరంబ యారక్కసులు
వెక్కసంబులగు మొక్కలంబుల సజ్జనులపజ్జలంబడి తర్జన గర్జన భర్జనాది దుర్జనత్వంబుల నిరించి పాపంబులార్జించిరి॥)గీ॥ వె
దకి వెదకి దైత్యవీరులు సాధుల।నణప వారిబలము లణఁగిపోయె।యశము సిరియుధర్మమాయువు భద్రంబు। నార్యహింస సేయ
నణఁగుగాదె॥)వ॥అంతమందలో నందుండు నందనుం డుపుట్టుటయు జగిగి మహానందంబున నెఱువాములగు వేదవిదులం బిలుపిం
చి జలంబులాడి సువిన్యోస్తశృంగారించుకొని స్వస్తిపుణ్యాహ వాచనంబులు జదివించి జాతకర్మంబులు సేయించి పితృదేవతల
నర్చించి క్రేపులతోడం గూడఁగైసేసిన పాడి మొదవుల రెండులక్షలను కనకకలశ మణివసనవిశాలంబులై నతిలశైలంబులే
డింటిని భూదేవతలకిచ్చిన॥)క॥ఈయాభీరకుమారుఁడు।శ్రీయుతుఁడై వీరవైరిజేతయునై దీ।ర్ఘాయుష్మంతుండగు ననిపా
యక దీవించిరపుడు బ్రాహ్మణజనముల్॥)క॥మంగళరవములు మొరసెగాయక। సందోహము బాడె సూతసముదాయముతో।
వందిజనులు గీర్తించిరి।క్రందుగవీతెంచె భద్రకాహళరవముల్॥)క॥పల్లవతోరణములు దిరి।వల్లిధ్వజరాజినూపవాసనముల
తో।నల్లలితములైయొప్పెను।వల్లవవల్లభులయిండ్లవాకిళ్లెల్లన్॥)క॥పసపులునూనెలునలదిన।పసఁదనరిసువర్ణబర్హిబర్హప్ర
భతోఁ।బసిమిగలిగి వెలుగొందుచుఁ।బసులన్నియునందలంపఁ బ్రభవించెన్నృపా॥)క॥కెల్లుబికిన సలెలేగలు।మల్లడిగొనిరం
కెలిడి యెనుద వృషభంబుల్। పెల్లగు నొకవులసామగులఁ।జల్లించెం బాలుబాలుసంభవవేళన్॥)క॥ఆరగఁజదివెడిసాగడెడి।
వారికివిద్యలను బ్రతుకువారికిలేమిం।జేరినవారికి నెల్లను।గోరకమును నందుఁడిచ్చె గోధనచయముల్॥) ఆసమయంబున॥
క॥ కంచుకములు తలచుట్టలు। కాంచనభూషాంబరములుగడు మెఱయగనే। తెంచిరిగోపసలందఱు।నంచితపదార్థములుగొ
నుచు మాధవుఁజూడన్॥)క॥ఏతెంచి చూచి చెలఁగుచు। నేతులఁబెరుగులను బాలనీళ్లను వెన్నన్। ప్రీతివసంతములాడిరి। యా
తురులై సరసభాషలాడుచుగొల్లల్॥)తదనంతరంబ॥,గీ॥ఏమినోముఫలమొ యింతప్రొద్దొకవార।వింటిరే బలలారపీనుల
లర।మనయశోదచిన్నిమగవానిగ నెనట।చూచివత్తమమ్మ సుదతులార॥)వ॥అనియొండొరులలేపి గోపికలోపికలు లేనివిత్తం
బులనెత్తిన తత్తరంబులొత్తుకొనను దారంబులగు శృంగారంబులనిండ్లు వెలువడి॥)క॥జడగతులును బలుపిరుదులు।బిడికెడు
నడుములు సువలుదబిగిచనుగవలుం। వెడదనయనములు సిరికడ।బడుమోములు భ్రమరచికురభరములు నమరన్॥)ఉ॥ వేడు
కతోడఁగొమ్మలు మదుల వీడఁగు చోపరిహార రేఖల।హ్లాదంగసోంపాలికె హారకప్రగుచుల్వెనోంచన। బాడపటాంచలం
బులసియాడుచుం జేరి యశోదయింటికిన్। జేడియలేగమాదిరొగిజిష్ణువిష్ణుని జిష్ణుకృష్ణునిన్॥)చూచిసంతసించి తెచ్చిన కా
నుకలిచ్చి॥)గీ॥పాపనికినూనె తలయంటి పసపుబూసి।బోరుకాడించి హరికథలు సాంసోత్సటంచు। జలమ లొక్కకొన్నిచుటిరాజిలె
డుతొట్లనునిదీవించి పాడిరయ్యువిదలెల్ల॥)క॥జోజో కమలదళేక్షణ।జోజో మృగరాజమధ్య జోజో కృష్ణా।జోజో పల్లవ
కరపద।జోజో పూర్ణేందువదన జోజో యనుచున్॥) ఇవ్విధంబు॥) క॥ పలుదోయంబులజగములఁ।బలుదోయములందు
ముంచిభాసిల్లెడియా।పలుదోయగాఁడువల్లవ।లలనాకరకోయములఁ జెలంగుచు నిడియెన్॥)క॥ లోకములు నిదురవోవ
న।జోకొట్టుచు నిదుర వోనిసుభగుండురమణుల్।జోకొట్టి పాడనిదురం।గైకొను క్రియనూరకుండెఁగనుఁదెఱవకయున్॥

సీ॥ ఏబాము లెఱుఁగకయే పాఱుగంటికిఁ బసులగాపరి యింట బాముగలిగె। నేకర్మములు లేకయె వయఃచక్రాకిని జాతకర్మంబు
లుసంభవించె। నేతల్లిచను బాలు నెఱుఁగని ప్రోడ యశోద చన్నుల పాలఁ జాగవయ్యెఁగె। నేహోనివ్యములు నెఱుఁగని బ్రహ్మంబు
పాఁగిటిలో వృద్ధిఁ బొందఁజొచ్చె। నేతపములనైన నెలమి పండని పంట। వల్లవీజనముల వాడఁ బండె। నేచదువులనైన నసిట్టిట్టిదన
రాని। యర్థమవయవములనంద నొందె॥ మ॥ చెయువు ల్సేయుతలైనిధాతకరణి న్వైన్నెంవసంతోషదృష్టియుతుం డైనగు
చ్చున్నాన్సునిమాటిక్రింబోల్చు బోషించియు। న్నయెడన్ రుద్రనిభంగి నొప్పనుసుఖానందంబునుం బొంపెశ। న్మయుండై బ్ర
హ్మము భాతి బాలుఁడను నున్నాబహుళ్య బాల్యంబునన్॥ అయ్యవసరంబున॥ గీ॥ కొడుకుఁగన్న వేడ్క గొనసాగరోహిణిఁ। జీ
రబంధవిచిత్ర చేలములను। మండనములనిచ్చి మన్నించననుడా। యంబుజాక్షి ప్రీతయై చరించె॥ వ॥ అది మొదలు మొదవుల
కదుపులు సాదువులుగలిగియుండె నంతనందుండు గోపకుల నేపుల గోకులరక్షకులుదక్షులైన వారిని నియమించి మధురకుం జని
కంసునికి నేఁటికట్టెకట్టెడి యరింబెట్టి పీట్లాని వసుదేవునికడకుం జనియ ఖోచితంబుగ వస్సించిన॥ క॥ నందునిఁ బొడగని ప్రాణము।
బొందిన బొందియును బోలె బొలుపారుచు నా। నందాశ్రులు గడకన్నులఁ। గ్రందుకొనంగేలు సాచి కౌఁగిట జేర్చెన్॥ వ॥ మఱి
యుంగౌఁగలించుకొని సుఖాసీనునింగా జేసి వసుదేవుండు తనకొడుకువలని మోహంబు దీపింప నందునకిట్లనియె॥ క॥ సంతతి లే
దని యెడిఁపువ। చింతనముల మునిగి మునిసి చిక్కిన నీకున్। సంతతిగలిగెను భాగ్యము। సంతతిహీనునికి సౌఖ్య సంతతిగలదే॥ క॥
పొడగంటి నిన్ను బ్రతికితి। గడచితి నాపదలనింకఁ గార్యములందే। యెడమఱుగులేని నెచ్చెలి। పొడగాంచుట చచ్చి మఱలఁ బుట్టు
టగాదే॥ క॥ పలుబాములబడు జనులకు। నిలనొకచో నుండఁగలదె యేకుల వెంటన్। గలసిచను మాత్రుకులన్నియు। బలుపెంటలఁ
బోవుగాకఁ బాయకయున్నే॥ మ॥ బలుఁ రోగంబుల నొందవున్న వెపసుల్ పాలిచ్చునే ధేనువుల్। కొలఁకుల్ పాఁగులు వారిపూ
రితములే గోష్ఠప్రదేశంబులం। బులులుం దుప్పులు సంచరింపవు గదా పాల్పారునే ఘోషము। లక్కల వేపచ్చని ఘాసరిజొంపము
లుతత్కాంతార భాగంబులన్॥ క॥ తనపుత్రమిత్ర బంధులఁ। దనుపక చూడక యువారు దఱిగి వశింపన్। మనుచు గృహమేధియా
శ్రమమునను దుండెడి వానికొక్క మోదము గలదే॥ క॥ నీకాంత యొద్దనీవును। నీకాంతయు గారవింపనిను దండ్రిగ నా। లోకింపు
చు నీసుంతను। నాకొడుకున్నాఁడు నందనందాన్వితుఁడై॥ అనిన నందుం డిట్లనియె॥ శా॥ నీకుం దేవకికిం జనించిన సుతానీకంబు దో
ష్మోడము। న్నీకంసుండు వధించె మీసుతఁ దుదిన్ హింసింపఁ జేతప్పి తా। నాకాశంబునకేఁగె బాలయుదిదైవాధీనమా పద్దశన్।
శోకంబందు నెతజ్ఞుఁ డూరడిలు నాసూనుండు నీసూనుఁడే॥ అనిన వసుదేవుండు నందున కనుమతియై యిట్లనియె॥ క॥ జనపతికరియి
డితి విమనుఁ। గను గొంపి మే మునిన్నుఁ గంటిమి మేలయ్యె నుపొమ్మింక ను గోకుల। మునను త్పాతములు దోఁచెమునుకొనవల
యున్॥

కంసుని పంపున పూతన యను రాక్షసి రేపల్లెకు వను దెంచుట.

వ॥ అని పలికి వసుదేవుం డునందాదులైన వల్లవులను వీడ్కొలిపిన వారలు గొబ్బున వశింగల గిబ్బలంబూనిన శకటంబులు ప్రక
టంబులుగ నెక్కి తమతమపల్లెల త్రోవలు బట్టి చని రానందుండు ప్రతీతంబులైన యుత్పాతంబులు నుం దర బొడగని శౌరిత
నతోబలికిన పలుకులు దప్పవనుచు దలంచుచుండెనంత॥ సీ॥ కంసుపంపున బాలఘాతిని పూతన పల్లెల మందల పట్టణముల। నిల
యెల్లనో బాలహింసగావించుచుఁ జనుచు నెవ్వని పేరు శ్రవణవీథిఁ। బడిన యంతన సర్వభయనివారణమగునట్టి దైత్యాం
తకుండవతరించి। యున్న నందుని పల్లెకొకనాఁడు ఖేచరియై వచ్చి యందు మాయాప్రయుక్తిఁ। గామరూపిణియై చొచ్చి కాన
కుండ। నరిగియిల్లిల్లుఁ దప్పక యరసికొనుచు। నందగృహమున బాలుని నాదమొకటి। విని ప్రమోదించి సుందరీవేషయగుచు॥
మత్తకోకిల॥ క్రాలుగన్నులు గుబ్బచన్నులు గంద నొందని చందరుం। బోలు మోము మెకుల్గు లేదనుబుద్ధి మానని కౌను హే।
లాళమైన పిఱుందు పల్లవరాగపాదకరంబులున్। చాలదొడ్డగు కొప్పు నొప్పగ సర్వమోహనమూర్తితోన్॥ మానినీవృత్తము॥
కాంచనకుండల కాంతులు గండయుగంబున కెల్లలుకన్ జడపై। మించిన మల్లెల మేలిమి తావులు మెచ్చమ దాళులు మిన్నున
రా। నంచిత కంకణహారరుచుల్ చెలువారగఁ బైవలువంచలమిం। చించుక జారగ నింమనిభాననయే గెంగుమాయలియింటికి నై॥
ఆసమయంబున॥ మ॥ సిరిమమ్మున్ బ్రతుకంగఁ జూమటసనై శృంగార వేషంబుతో। నరుదే నోఁపునటంచు గోపికలు జిహ్వా
గ్రాకమోహింపిత। త్పగులై చూడఁగ శాఁగి బోయికని యొంబశ్యంకమధ్యంబునం। బరు భస్మానల తేజుమర్జనవధ ప్రారంభ
కుండింభకున్॥ కనికదియ వచ్చు సమయంబున॥ శా॥ ఆలోకేశ్వరుఁడా చరాచరవిభుండా బాలగోపాలుఁడా। బాలధ్వంసి
నిగాంటిఁ గంటికిడి వేసన్బాలింత చందంబున। న్బాలిఁ డ్లస్తివిషమా నివచ్చుటమదిన్బావించి లోనవ్వుచున్। కాలుంగేలు నెఱుంగ

కున్న కరణి(గనొప్పుచు క్రొత్తుచున్॥)క॥ ఆపాపజాతి సుందరి।యాపాపని పాన్పు(జేరనరిగి కరములన్।లేపి చనుంగవనిడు
వున్।మోపుచు బిగ్గాడి కరము మోహిని పలికెన్॥)క॥చనునీసు(గుడువ జాలెదు।చనువారలు లేరు నీవు చనవు లెవను చున్।చ
నుబడపి మీ(దనికడ।జనుదాననని సంగి వేడ్క(జన్నుడుగుడుపన్॥)క॥నా చను బాలారగించు।నోచిన్ని కుమారత్రాపు
నొయ్యన పిడపన్।నీ చెలువమెఱుగ వచ్చును।నా చెలువము సఫలమగును నీకు సకేళీ॥)వ॥ ఇట్లు బాలును దేశించి ముద్దాడె
డిభ(గిమా(టలాడెడు చేసియంజూడి॥)మ॥ వని రాముఱ్లకు నమ్మదన్నగుడు పన్ వల్లంతనీ చన్నుచూ।తనయుండొల్లడు వాసి
పొన్మనియశోదా రోహిణుల్దగ్గఱగ కొనకీక్షింపుచు మాయ(బన్ని పెనుచన్ కోశంబులో(బాలు చే।బ్బిన రాజిల్లు చుమాటమె
త్తదనము స్లో వాడియు న్నేర్పడన్॥)వ॥ కదిసి కలికి పలుకు పలంబలుకు చును లుకు చేసి యఘుసంసారక యొదురని మరలగదిరిన ఫణి
యని యెఱుంగక గుణమఱి(దిగుచు జడమతి తెరంగున నరిదిజరభీ తెరవపటమ్మునకునానౌరపు గిలిగి మెరయుచుకనుంగ
వందెరివి వెలుపుకూరుపు నెఱుంగక కొమరుమిగులు చిఱుతకొనరు గిలిగి దితోడలన నమానిసుకొని యొసలు నివురుచునెడ
నెడ సుమనతండ్రులుకొలుపుచు నాకొన్న చిన్ని యన్నచన్నుగుడుపుమని చన్నిచ్చు సమయంబున॥)క॥ మేల్లోనున్న తెలుగువ(
మెల్లన(గనుపిచ్చి క్రేగంట(జూచుచు(గిదికినీన్॥ యావలింపుచు చేతులాకసంబున(జాచి యొదిగిలి యాకొన్న యోజనూడి।
ఓగిచన్నుగవ గే(బీడించి కబళించి గ్రుక్కగ్రుక్కకు గుటుగుటు సనుచు।నొక్క రెండు గ్రుక్కలనపిదప్రాణంబులు సై
తము మేనిలోపత్సమెల్ల। త్రావెనదియును గుండెలు వ్రల్లడిల్ల(।జిహ్మదిరుగుచునిలువక శిరము వ్రాలనితర బాలురక్రియ వా
డవీపు గాపు। చన్నువిడువు మువిడువుము చాలు ననుచు॥)క॥నిబ్బరపుదప్పిగొంటలు।ప్రబ్బిన నృత్తిలేక నేత్రపదహస్తంబుల్
గొబ్బున వివృతములగుచును।కబ్బను చున్నట్టి మూత(గూలె న్నేలన్॥)మ॥ఉదరేగ గొండలతోడ భూమిగ్రహతారానీకము
ల్మింటిపై।బెదరెన్ దిక్కులమారు మ్రోతలెసగెన్ భీతిల్లె లోకంబులుం।గదలంబారెను వజ్రభిన్న గిరి రేఖంబూర్వ దేహం
బుతో(। ద్రిదశ ధ్వంసిని కూలె(గుయ్యిడ గడబ్దిన్నోసు ఘోషంబునన్॥)క॥ అప్పుడు దెప్పరపుగు నా। చప్పుడు హృదయముల
జొచ్చి సందడిబెట్టన్।ముప్పిరిగొని పడి రెటుకలు।కప్పిన గంగొల్లి లెల్లదల్లడపడుచున్॥)క॥ఆ జక్కీ భీరండ రక్కసి।నైజశరీరంబు
నేలనలియ(బడినన్।యోజన మున్నతమై ధర।రాజంబులు నుగ్గులయ్యె రాజవరేణ్యా॥)సీ॥ దాగుణాలాంగాల దండ కాంతం
బులు నగగహ్వరము బోలు నాసికయును।గండశైలాకృతి(గల కుచయుగము నురిసి బోలె డుపల్ల వెంట్రుకలును।చీకటినూ
తుల(జెనయు నేత్రంబులు పెనుదిబ్బ బోలెడి పెన్నపిఱుదు। చాలుకట్టల(బోలు చరణోరు హస్తంబులింకి నహ్రదపుతో నెన
యు(గడుపు।గలిగి పట్టో శదీర్ఘమై కదిసి చూడ।భయదమగు దానిఘనకళేబరము జూచి। గోపగోపీజనంబులు గుంపుగూ
డి।బెగడుచుండిరి మనములు బెదరుగదిరి॥ఇవ్విధంబున॥)క॥ఆతరి(గుఱ్ఱవగ నడచెను।నూతనఫుల్లాబ్జలోచను(డు హరి మృత్యు।
ద్యోతన(గృతముని సముదయు।యాతన(బూతన నెఱింగి యాతను లీలన్॥)క॥ విషధరరిపుగమనునికిని।విషగళ సఖునికిని విమ
లవిషశయనునికిన్।విషభవ భవజనకునికిని।విషకుచ చను విషముగొనుట విషమే తల(పన్॥)వ॥ అంత నాగోపగోపీజనంబు
లు దెలసి రోహిణీయశోదలం గూడుకొని చెక్కడిలకడగ్గరి॥)శా॥ నేలంగూలిన మేటి పెన్నురము పై నిర్భీతి గ్రీడించునో। బాలా
రమ్మని మూపు(జేర్చుకొని సంస్పర్శించి నూగార్చుచున్। గోలాంగూలము(ద్రిప్పి గోపురజమున్ గోమూత్రము(జల్లి తా।
ద్వాలాంగంబుల గోమయంబలది రాపం(డ్రెండునామంబులన్॥) రక్షా వచనము॥మఱియు నంతం దనియక గోపికలాచ
మనంబులు సేసి దక్షులై మునుదమకు రక్షాకరంబగు బీజన్యాసంబు చేసుకొని చిన్నియన్న నీయడుగులజుంకును జానువుల
ణిమనుమనుతొడలయజ్ఞుండును కటితలంబచ్యుతుండును కడుపు హయాస్యుండును హృదయంబు కేశవుండును ఉరము నీశుం
డును కంఠంబు నినుండును భుజంబుల జతుర్భుజుండును ముఖంబు త్రివిక్రముండును శిరం బీశ్వరుండును రక్షింతురు ముందు చ
క్రియు వెనక గదాధరుండైన హరియు పార్శ్వంబున ధనుర్ధరుండైన మధువైరియు అసిధరుండగు నజనుండును కోణంబుల
శంఖచక్రధరుండైన యురగశయనుండును మీదను పేంద్రుండును క్రిందు తార్క్ష్యుండును అంతటను హలధరుండగు పురు
షుండును కాతురు ఇంద్రియంబుల హృషీకేశుండును ప్రాణంబుల నారాయణుండును చిత్తంబును శ్వేతద్వీపపతియును మ
నంబును యోగీశ్వరుండును బుద్ధిని పృశ్నిగర్భుండును అహంకారంబును భగవంతుండైన పరుండును పాలనంబు సేయుదురు
నీవు క్రీడించు నెడ గోవిందుండును శయనించుతఱిని మాధవుండును నడుచువేళ వైకుంఠుండును కూర్చున్న సమయంబున శ్రీ
పతియును సుఖుంచు కాలంబున సర్వభక్షకుండైన యజ్ఞభుజుండును సమరకుండుమరు నిన్ను(జేకొని నదుస్స్వప్నవృద్ధబాలగ్ర

హంబులునుకూశ్మాండఢాకినీయాతుధానులునుభూత ప్రేతయక్షరాక్షసపిశాచవినాయకులునుకోటరామలును జ్యేష్ఠా
దిభూతనాథులునుమాతృకాదిగణంబులు నశియించుచుండు నీయందు ప్రాణేంద్రియశరీరవిరోధంబులై నయున్మాదంబు
లునుఅపస్మారంబునుమహాభూతోత్పాతంబులునుబొందకుండంగావునని రక్షచేసిదీవించిరంత॥)క॥ఆపెద్దవేడబంబుల। పా
పనికిన్ జన్నుఁగుడిపి పానుపుపైనం। బ్రాపించికప్పికూరుకు। మోపాపఁడయనియశోదయొయ్యనఁబాడెన్॥)వ॥అంతనం
దుండు మొదలైనగోపకులుమధురనుండివచ్చిరక్కసిమేనుఁగని వెఱఁగుపడిమున్ను వసుదేవుండుత్పాతంబులెఱింగిచెప్పె
వతండు మహాయోగియనిపొగడికఠోరంబగుపూతనయొడలుకుఠారంబులనరికితమకుటీరంబులకుం దవ్వగుప్రదేశంబున
పటీరంబులదహనంబుసంగ్రహించిదహించిరి॥)గీ॥పొగలిపొగలి కాలుమగువదేహంబున। నగరుపరిమళములపొగలువెడ
లె। దేహకల్మషములు శ్రీహరిముఖమున। ద్రావబడుటఁజేసిభూవరేణ్య॥)క॥హరిదనమీఁదంబదములు। గరములు నిడి చన్ను
గుడిచికదసినమాత్రన్। హరిజననిపగిదిఁబరగతి। కరిగెను దురితములఁబాసియసురాంగనయున్॥)క॥ వెన్నునికొకమరివిష
ముగు। చన్నిచ్చినబాలహంతిచనెనటదివికిన్। వెన్నునిఁగని పెంపుచుఁదన। చన్నిచ్చినసతికిమఱియుజన్మముగలదే॥)క॥ హ
రిఁగనిచన్నులుగుడిపెడు। తరుణులు బ్రాపించుపదముతలపన్ వశమే। హరియారగించుటకుఁబా। ల్గురిసినధేనువులుముక్తి
కొనలఁజరించున్॥)క॥ఆపూతనమెయిగంధము। గోపాలురెఱింగియిట్టిసువనితయొడలం। దీపాటిస్వాదుగంధము। ప్రాపిం
చు నెయనుచుఁజనిరిపల్లెలకధిపా॥)వ॥అంతనంనందుడు పరమానందంబుననింటికిఁజని వ్రేతలచేత రక్కసి సేతలన్నియు నె
ఱింగి వెఱఁగుపడి పాపని లేపి శిరంబుమూర్కొని ముద్దాడి ముదంబుననుండెనని చెప్పిన పరీక్షున్నరేంద్రుం డిట్లనియె॥)క॥పరమేయ
వతారంబుల। నేమేకర్మములుచేసెనీశుఁడు హరిభ। ద్రాయతనములన్నియువినఁ। బాయమచిత్తంబుసెవులపండువుల
య్యెన్॥)క॥ఉరుసంసారపయోనిధి। తరణంబులు పాపపుంజదళనంబులు శ్రీ। కరణంబులుముక్తిసమా। చరణంబులు బాల
కృష్ణసంస్మరణంబుల్॥)వ॥ అనితరువాత బాలకృష్ణుం డేమిచేసెనాయందుం గృపగలదేని చెప్ప వేయనియడిగిన రాజునకుశు

—— ❁ బాలుండగుకృష్ణుండు చెంతనున్నశకటము నుతనపాదముల చేగూలదన్నుట. ❁ ——

కుండిట్లనియె॥)సీ॥బాలకుఁడొదిగిలఁబడ నేర్చిననిజజన్మనక్షత్రమున నొక నాఁడునంద। పొలతి వేడుకతోడఁబొగుగు వ్రేతలఁజీరి
వాదిత్రగీతాగవంబు చెలఁగ। విప్రులతోఁగూడ వేదమంత్రంబులనభిషేచనాదికమాచరించి। వారిదీవెనఁబొంది వారికి నొ
దవులు నన్నంబు చీరలు నడిగినట్టు। లిచ్చి బాలుఁదియ్యమెసగఁ బానుపుఁజేర్చి। నిమురఁబుచ్చి గోపనివహమునకు। గోపికలకుఁ
బూజఁగొమరారఁజేయుచు। జనని కొడుకుమరచె సంభ్రమమున॥)ఆసమయంబున॥)క॥నిమురించినశిశువాకొని। కిదుకుచు
చనుఁగోరికెరలికిసలయవిలసన్మృదుచక్రచాప రేఖా। స్పదపదమునఁదన్నెనొక్కబండిన్ దండిన్॥)క॥ శకటము హరిద
న్నినదివి। ప్రకటంబై యెగసియిఱుసుభరమునఁగుండ్లున్। వికటంబుగనేలంబడె। నకటాయని గోపబృందమాశ్చర్యపడన్॥
వ॥అప్పుడందున్నసరసపదార్థంబులువ్యర్థంబులై నేలంగూలుటఁజూచి యశోదానందముఖ్యులైన గోప గోపికాజనంబు
లుపనులుమరచి ప్రబ్బంబులుమానియుబ్బుచెడి వెఱపులఘనంబులగుమనంబులందు॥)క॥ మిన్నునకూరక నెగయఁ। ద
న్నసమర్థుండుగాఁడు తల్పగతుండీ। చిన్నికుమారుఁడు తేరే। విన్నను వున నెగసెదీనివిధమెట్టిదయో॥అని వితర్కించుసమయం
బున॥)క॥బాలకుఁడాకొనియేడ్చుచుఁ। గాలెత్తినఁదాకియెగసెఁగానిశకటమే। మూలమున నెగయదనిత। ద్బాలునికడనా
డుచుండిపలికిరిశిశువుల్॥ఇట్లు శిశువులపలుకులువిని॥)శా॥బాలుండెక్కడబండియెక్కడనభోభాగంబుపై చేడ్పడన్। గా
లందన్నుటలెక్కడాటపడుచుల్ గల్లాడిరిజక్షుబ। లేక్కలోకంబునైనఁజెప్పబడునే యేచందమో కాకయం। చాలాపించు
చు ప్రేలు వ్రేతలు ప్రభూతాశ్చర్యలై రంతటన్॥)వ॥అప్పుడాబాలునిరోదనంబువిని యశోదపరతెంచిన॥)గీ॥అలసితివిగద
న్నయాకొంటివిగదన్న। మంచియన్న యేడ్పుమానుమన్న। చన్నుగుడువుమన్న సంతసపడుమన్న। యనుచు చన్నుగుడిపె న
ర్భకునకు॥)వ॥అంతనబ్బాలునిమేనబాలగ్రహంబుసోకునుగదాయని శంకించి గోపకులనేకుల నేకబలివిధానంబులుసేసిరి బ్రా
హ్మణులుదధికుశాక్షతంబులహోమంబులాచరించిరి ఋగ్యజుస్సామమంత్రంబులనభిషేచనంబులుసేయించి స్వస్తి
పుణ్యాహవాచనంబులు చదివించి కొడుకునకభ్యుదయార్థంబునంమండలంకరించిన పాఁడి మొదవులవిద్వజ్జనంబులకిచ్చి వా
రలయాశీర్వాదంబులుగైకొని ప్రమోదించెనని చెప్పి శుకుండిట్లనియె॥) క॥కొడుకునొకనాఁడు తొడపై। నిడుకొని ముద్దాడి
తల్లియొలమినివురుచో। గడుదొడ్డకొండశిఖరము। వడువున వ్రేగయ్యెనతఁడు వసుధాధీశా॥)క॥బరువైనకొడుకుమోవను। వె

రఁ డిడియిలమీఁద బెట్టి వెరచి జనని దా। ధరఁ గావఁ బుట్టిన మహా। పురుషుఁడు గాఁబోలు ననుచు బుద్ధిఁ దలంచెన్॥ (అప్పుడు॥) క॥ ఖర

తృణావర్తుఁ డను రాక్షసుఁడు సుడిగాలియై కృష్ణుని నెత్తుకొనిపోవుట.

మతి కంసుని పంపున। నరిగి తృణావర్తుఁ డనికతిచోద్యముగా। సురగురువలి యై విసవిస। నరుదరుదన యుసరివిసరి హరిఁ గొనిపో యెన్॥ క॥ సుడియై యెగిరి హరి సుడివడ। సుడిగాలి తెఱంగు రక్కసుఁడు విసరెడియా। సుడిగాలి ధూళి కన్నుల। సుడిసిన గోపకులు బెగడి సుడివడి రధిపా॥ వ॥ మఱియును లయపవననసుజుంఝవిలయపవను తెఱంగునకసిమసంగి యుసరి యుసరు కవిసి విసరెడి సురగురువలిం బొడమి నపుడమి రజంబు వడి నెగసి గగనము మొఱసి తరణికిరణములకు మరుగు వడిన నిబిడ సుగు బెడిదంపు టిమిరమున వశదిశ లెఱుంగఁ బడక గోకులంబు గాములం బునొందె నొండొరుల నెఱుంగక బొందువడుచున్న జనంబుల జనంబుల ఘనంబగు భయంబును రయంబున నందె వనస భ్రపరిభ్రమణశబ్దంబునఁ దిగంతంబులు చెవుడు పడి వరిభ్రాంతంబులుగ నొక్క యుహూర్తమాత్రంబున భువనభయంకరంబు చేసె నాసమయంబున॥ ఉ॥ పాపనిఁ జూడఁగానక విపద్దశనొంది కలంగి తల్లి యో। పాప డబాల సూర్యనిభ బాలశిరోమణి నేఁడు గాలికిన్। జేపడిపోయి తే యనుచుఁ జీరుచు దైవముఁ జాలఁ గూరుచున్ దాపము నొంది నెవ్వగ లడయ్యెఁ జుగుంమచు బిట్టు గుయ్యిచున్॥ క॥ సుడిగాలి వచ్చెఁ గన్నె। సుడిగొని కొనిపోవ మిన్నుల సుడి వడిగొనుచున్। బెడఁగడరెడి నా ముద్దుల। కొడుకా యేమైతివనుచు ఘోరం బనుచున్॥ ఉ॥ ఇక్కడఁ బెట్టితిం దనయుఁ డిక్కడ నాడుచునుండె గాలి దా। నెక్కడ నుండి వచ్చె శిశు వెక్కడి మార్గము పట్టిపోయెనే। నెక్కడఁ జొత్తు నంచుఁ గనలేక్షణ గ్రేపు వోలెఁ గిన్నయై। సొక్కుచు వ్రాలు గోపుక్రియ భూస్థలి వ్రాలె మరంత చింతయై॥ క॥ పాపని కైయి యుసొగలెడి। యాపాపని తల్లిఁ జూచి యాకటపడుచున్। గోపాలసతులు బాష్పజలాపూరిత నయనలై రియార్తింబడుచున్॥ శా॥ ఆలోఁ జక్ర సమీరదైత్యుఁ డునవూహూంకారుఁడై మింటికిన్। బాలుం గొని పోయి తుదిత ద్వారంబు మోవన్ బల। శ్రీ లేమిం బరిశాంతి దీనుఁ డగుచున్ జేష్టింపగా లేక యు। న్నీలాగర్భుకుఁ జూడ నంచు నిటమీఁ దెట్లంచుఁ జింతింపుచున్॥ (అట్లు దనుజుండు చింతింపుచున్న సమయంబున॥) క॥ బాలద్విరదకరంబులఁ। బోలెడి కరములఁ సురదనుజుఁ బొడగిగి విగియఁగాఁ। గీలించి త్రేలబడియెను। బాలకు డోకకొండభంగిఁ బరువై యధిపా॥ క॥ మెడ విగియఁ బట్టుకొనిడిగ। బడియెండె బాలకుని చేతఁ బర్వతనిభుఁ డై। విడివడఁ జాలక వాఁ డురిఁ। బడి బెగడె ఖగముఁ భంగి భయముం బొందెన్॥ క॥ హరికరతల పీడనముచఁ। బరవశుఁడై రాలమీఁద భగ్నాంగుఁడై। సురవైరిభటుఁడు గూలెను। పురభంజనుకోలఁ గూలు పురముం బోలెన్॥ వ॥ అంత గోపకాంతలంతయుం గని రోదనంబులు మాని సమ్మోదంబు నపిక్కవిరిసె రక్కసుని యురమునము సుపుఁ గలిగి బరువు లేక వ్రేలు బాలుం గొనివచ్చి ముద్దాడుచున్న తల్లికిచ్చి రప్పుడు గోపగోపికాజనంబు లందఱు నమలోకిల్లనిరి॥ క॥ రక్షణము లేక సాధుఁడు। రక్షితుఁ డగు నసహతఁ జేసె రాయిడులం జుర్। రక్షణము వేయి గలిగిన। శిక్షితుఁ డగు ఖలుఁడు పాపవిస్ఫూర్తుండగుటన్॥ సీ॥ గత జన్మంబుల నేము పుట్టితిమొ యొయారాగ శ్రేణులే మేమి జేసితిమో యెవ్వరికేమి పెట్టితిమొ యేమేదింతా రసింబో ద్రవు। చ్చితి మో పత్యము లేమి బలికితిమొ యే సిద్ధప్రదేశంబులందో। క్రితి మో యిప్పుడు చూడఁగంటిమి చటం గృష్ణార్భకున్ నిర్భయున్॥ వ॥ అనిపలికి రంత నంతం దుమున్నుఁ దనసువసుదేవుఁడు సెప్పిన మాటలకు వెఱఁగుపడుచుం డె మఱియు ను॥ సీ॥ జననాథ యొకనాఁడు చన్ను చేపినఁ దల్లి దిన్ని యుస్తనులకృష్ణుఁ జేరఁ డిగి వి। యెత్తి పెందొడలపై నిడికొని ముద్దాడి చన్నిచ్చె నెమ్మోము చక్కనివిరి। యుల్లన నగవుతో నావలించిన బాలు వదనగహ్వగమున వారినిధులు। దిశలు భూమియు వనద్వీపశైలంబులు నేఱులు గాలియు నినుఁడు శశియు। గహనుఁ డాకసంబు దారలు గ్రహములు। నఖిల లోకములు చరాచరంబు। నైనభూతగణములన్నియు నుండఁ। జూచి కన్నుమోడ్చె చోద్యపడియె॥ వ॥ అంత నొక్కనాఁడు వసుదేవు పంపున యాదవపురోహితుండైన గర్గుండు నందకుంజము దెందినఁ గలుమండ తనిఁ గనుంగొని లేచి నిలచి కృతాంజలియై॥ క॥ కోరి భజింతె యనందుఁడు। సారగుణాధారనాగ్నుసత్యాంసగురున్। ఆ గాధితభగునృతి। కూరితపద్యగ్నుఁ దునసుస్వర్గగురున్॥ వ॥ నుతియించి తగిన సత్కారంబులు చేసి యిట్లనియె॥ క॥ ఊరకె గారు మహాత్ములు। వారధముల యిండ్లకడకు వచ్చుటయెల్లన్। కారణము మంగళములకు। నీ రాక శుభంబు మాకు నిజము మహాత్మా॥ శా॥ జ్యోతిశ్శాస్త్రులకెల్ల మేటరివి తేజోమూర్తివి శాంతవి। ఖ్యాతశ్రుతి నిబ్రహ్మబోధనుఁడవాకర్ణింపు నాపల్కులన్। నీతం డైన గురుండవై మానవులకున్ శ్రోత్రము దంత్రంబునీ। చాతుర్యంబున నీసుమా కులసంస్కారంబు గావింప వే॥ వ॥ అని రామకృష్ణులం జూపిన గర్గుండు మును కంసుని చేత త్రేటుబడి దివి కెగసిపోయిన తెఱవ చెప్పిన తెఱంగు తేటపడ దివి దేవకీదేవి కొడుకని కృష్ణుని కంసుండు దలఁచు గావు

నరహస్యంబున సంస్కారంబు సేయుట కార్యంబని నందానుమతంబున రోహిణీకుమారు నుద్దేశించి॥ (క॥ జనుల రమియింపఁ దిరిగెడి। యనువున బలిమి రాముఁ డని యదుసంకర్షం। బున సంకర్షణుఁ డనియును। ఘనబలమున బలుఁ డనియు గణుతించెప్పె నృపా॥ (వ॥ మఱియుం గృష్ణు నుద్దేశించి యిల్లాలి యీశిశువు శ్వేతారుణపీతవర్ణుండై యిప్పుడు నల్లనైన కతంబునఁ గృష్ణుం డయ్యె వసుదేవునకు నొక్కెడ జన్మించిన కారణంబున వాసుదేవుం డయ్యె నీ పాపనికి గుణరూపకర్మంబు లనేకంబులు గలుగుటం జేసి నామంబు లనేకంబులు గల వీశాబకుని వలన మీకు దుఃఖంబు లందరి యించు మురుయీ యర్భకుని చేత దుర్గమశత్రుజయంబు నగు నీకుమారుండు నారాయణసమానుం డని చెప్పి తన గృహంబునకు మునీశ్వరుండు చనియె నందుండును బరమానందంబున నుండె నంత॥

శ్రీకృష్ణబలరాముల బాలక్రీడాభివర్ణనము.

సీ॥ జానుభాగముల హస్తములు పీడ్పడ జేసి నిడుచు డిగ్గనఁ బోదు రింతనంత। నవ్వుల మొగ్గలందిజ న్నాపు మురాల క్రేపుల తోఁకలలమి బట్టి విడువ నేరక వాని వెను వెంట జరుగు మసౌరి బిపంకములఁ మంజొత్తు రెలమి। యెత్తి చన్నిచ్చుచో నిరుదెసఁ బాలింప్లి చేతులఁ బుణుకుచుం జేపు గలుగ। మాటుమురు క్రుక్కు క్రుక్కు కను దోరమగుచు। నాడుమరు ముద్దుబలుకుల వ్యక్తముగ సురగరముల ల్లార్చి కోరిక గడలుకొలుప। రామకృష్ణులు శైశవరతులఁ దగిలి॥ (క॥ తడవాడిరి బలకృష్ణులు। దడవాడిరి వారిఁ జూచి తగ రంభామల్। దడవాడి రరులు భయమునఁ। దడవాడిరి యింతవములఁ దపసులు వేడ్కన్॥ (సీ॥ తలలెత్తి మెల్లనఁ దడవి యూడెడు వేళ పన్నగాధీశుల పగిది దాల్తు। రంగసన్మృష్టపంకాంగరాగంబుల నేనుగుగున్నల సెత్తువత్తు। రసమంబులై సజవ్వాది లేశంబుల సింగంపుకొదమల సిరి వహింతు। రాననంబుల కాంతులంతంత కెక్కంగ బాలార్కచంద్రుల పగిది దోతు। రెలమి కల్లులు చన్నుబాలెల్లఁ ద్రావి। పరమయోగోద్ఘవామృతపానలీల। సోలి యోగుల విధమున సొంపుగందు। రాకుమారులు జనమనోహరులగుచు॥ (క॥ చూడని వారల నెప్పుడు। చూడకి లోకములు మూడుమూపులఁ దిరుగన్। జూడగ నేర్చిన బాలకు। చూడామణి జనుల నెఱిఁగి చూడఁగ నేర్చెన్॥ (క॥ నగవుల విద్యల పోడిమి। నగుబాటుగఁ జేయ నేర్చుతగ వరియెంతన్। నగుమొగముతోడ మెల్లన। నగుమొగముల సతులఁ జూచి నగ నేర్చె నృపా॥ (క॥ అవ్వల నెఱుఁగక మువ్వురి। కవ్వల వెలుగొందు బరముఁ డర్భకుఁ డై యా। యవ్వలకు సంతసంబుగ। నవ్వా యవ్వా యనంగ నల్లన నేర్చెన్॥ (క॥ అడుగులు వేయుగలిగెరం। డడుగుల నేమన్నమిన్న నలమిన బాలుఁ। డడుగిడఁ డోడ రెసు శ్రాత్రవు। లడుగులు సడుగులును వవలి యడుగ వనిబడన్॥) మఱియును॥

సీ॥ తనువు ప్రసంట వధరణీపరాగంబు పూసిన నెరిభూతిపూత గాఁగ। ముందట వెలుగొందు ముత్యాలలాపంబు తొగలసంగడికానిలుక గాఁగ। ఫాలభాగంబుపైఁ బరగు గావలిబొట్టు కాముని గెల్చిన కన్ను గాఁగ। కంఠమాలికలోని ఘననీలరత్నంబు కమనీయమగు మెడకప్పు గాఁగ। హారవల్లులు గఘహారవల్లులు గాఁగ। బాలులీల ప్రౌఢ బాలకుండు। శివుని బగిది నొప్పె శిశునికిఁ దనకును। వేఱులేమిఁ దెలుపవేయు నట్లు॥ (క॥ ఆపాపల విహరణములు। తీపులు పుట్టింప మఱియుఁ దేఁపవలెకా। గోపాలసతులు సక్కన। నేపనులును మఱచి యుండిరీక్షణపరలై॥ (వ॥ ఆసమయంబున బాలకుల తల్లులు గూఱిగోరులు కొమ్ములుగల జంతువులవలన నేఁటకజలదహనకంటకాదులయెడ నొరసపోక బాలసంరక్షణంబు సేయుచు నుల్లంబులు మొల్లంబులైన ప్రేమంబు లభిరామంబులుగా విహరింపుచుండె॥ (క॥ తనయీడు గోపబాలురు। తనుఁ గొలువఁగ రాముఁ గూడి తనువుగలుగుచున్। దనదనంబులఁ గృష్ణుఁడు। తనుమధ్యలు మెచ్చ నీలతనురుచి వనరెన్॥ (మఱియు నాకుమారుండు దినదినంబు ననుసంచారసంభాషణదక్షుండై॥ (ఉ॥ చప్పుడు సేయకుం డుమని జంకెయొనర్చి వనల్లి పోవగా। నప్పుడు బారసాచి తననవ్వుల విందులు వచ్చి రంచు నా। కొప్పుప్పఁగఁ జీఱుఁ దల్లి దెసకొత్తిని కృష్ణుఁ డురంతు సేయుచు। న్నప్పుడు వచ్చచన్నుడుచు నవ్వులయన్ మొలగంట మ్రోయఁగన్॥ (క॥ వల్లవగృహ నవనీతము। లెల్లను భక్షించి వచ్చి యెఱుఁగని భంగిన్। దల్లిఁ గదసి చిట్టాడుచు। నల్లనఁ జనుబువ్వ వెట్టుమవ్వా యనుచున్॥ మఱియు గోపకుమారులం గూడికొని కృష్ణుండు॥ (సీ॥ గోవల్లభుఁడ నేను గోవులు మీరని వడి రంకెవైచుచు వంగి యాడు। రాజు నే భటులు మీరలు రంగుడ ప్రాభవంబున పెక్కుపనులు పనుచు। నేతస్కరుండ మీరింటి వారని నిద్రపుచ్చి సొమ్ములు గొని పోయి డాగు। నేసూత్రధారి మీరిందఱు బహురూపులని చెలంగుచు నాటలాడఁ బెట్టు। మూలలు నుసును డాగిలి మూతలాడు। నుయ్యాలలనూఁగుఁ జేబంతులాన నవ్వుచు। జారచోరులఁజాడలఁ జాల నిగుడు। శౌరి బాలురతోనాడు సమయమందు॥ (వ॥ మఱియు నాకుమారశేఖరుండు కపటశైశవంబున దొంగజాడలం గ్రీడింపఁ గోపికలోపికలు లేక యశోదకడకు వచ్చి యిట్లనిరి॥ (క॥ బాలురకుఁ బాలు లేవని। బాలింతలు మొరలువెట్టపకపక నగి యా। బాలుండాలము సేయుచు। నాల

పస్త్రపుఁబనుపడిచెరంభోజాక్షీ॥)క॥పడఁతీనీబిడ్డఁడుమా।కడవలలోనున్నమంచి కాఁగినపాలా। పశువులకుఁబోసి దిక్కున కడవలఁబోనడచె నాజ్ఞకలదో లేదో॥)క॥మీపాపఁడుమాగృహమున।నాఁపోవఁగఁబాలుఁ ద్రావి యుగపడకున్నన్।గోపింపఁ జిన్నపశువుల। వాపోవఁగఁజిమ్ముకొనుచువచ్చెన్ దల్లీ॥)మత్తకోకిల॥పుట్టిపుట్టఁడు నేఁడుదొంగిలఁబోయిమాయిలుఁజొచ్చితా। నట్టికిందొకరోలుపీఁటలునెక్కి ప్రోవిడియెక్కి చేఁ।బెట్టఁజాలకకుండకిందొక పెద్దతూఁటొనరించిమీ। పట్టిమీఁగడపాలుచే యలఁబట్టి త్రావె వెదలోదరీ॥)క॥ఆడంజనిమీఁగడ పెరు।గోడక నీసుతుఁడు త్రావి యొక్కించుక దాఁ। గోడలిమూతింజరిమిన। గోడలు మ్రుచ్చనుచు నత్తగొట్టెఁ లతాంగీ॥)క॥వారిల్లుజొచ్చి కడవలఁ।దోరంబుగ నెయ్యిఁ ద్రావి తుదినాకడవల్ ।వీరింటను నీసుతుఁడిడ। వారికివీరికిని వొద్దవాదయ్యె సతీ॥)క॥ వేలుపులకైనాకంబైన। వేలుపుటీమెవ్వడనుచు వికవికనగిమా। వేలుపుల గోడపై నో। హేలావతి నీతనూజుఁ డెంగిలిఁజేసెన్॥) క॥ వెన్నఁదినఁగఁబొడగనిమా।పిన్నదియడ్డంబువచ్చి పిరిదికిఁదీయన్।జన్నొడసిపట్టిచీఱెను।జిన్నికుమారుండె యితఁడు శీతాంశుముఖీ॥)క॥ ఇమ్ముగనవతన్నవాకిటఁ। గ్రుమ్మరుచోఁ జీవీసి లుపుకొని పేనదుర్గన్।గెమ్మోవిఁగఱచివడిఁజనె।నమ్మాయీముద్దుకుఱ్ఱఁడల్పుఁడె చెపుమా॥)క॥ చేబంతితప్పిపడెనని। ప్రాబల్యముతోడవచ్చి భవనము వెనకన్। మాబిడ్డజలకమాడఁగ।నీబిడ్డఁడు వలువఁదెచ్చె నెలఁత తగునే॥)క॥ఇచ్చెలువఁజూచి మ్రుచ్చిలి।యచ్చుగమఱికించుకొనుచునరిగెద నాతో। వచ్చెదకవాయనియన్నా।డిచ్చెలువుఁడసుదతి చిత్ర మిట్టిది కలదే॥ క॥కొడుకులు లేరనియొకసతి।కడువగవఁగఁదన్నుమగని గావైకొనినన్। గొడుకులుగలిగెదరని పై।బడినాఁడిది వినుము శిశువుపను లేతల్లీ॥)క॥తలఁగినదానందలఁగన।కలఁగక నేతలఁగనంచుఁదగఁబలుకుచునీ।తలఁగిన వోఁ పెయ్యే దియని। తలయూఁచెన్ నీసుతుండుతగ వెన్నృగాక్షీ॥)క॥ వ్రాలఁగవచ్చిననీసతి।చూలాలందలఁగుమనినఁజూలఁగుటకు నే। మూలంబుచెప్పుమనెనీ। బాలుడు చెప్పఁడు రెసతులుపర్వేందుముఖీ॥) క॥మగువానీకొడుకు మా।మగవారటుఁబోవఁజూచి మంతనమునర్మిన్। దగజీరి సొంపునడిగెను।జగములమున్నిట్టి శిశువు చదువంబడెనే॥)గీ॥నమ్మినిదురబోవ నాపట్టిచుంచుమా। లేఁగతోఁకతోడఁ గీలుఁగట్టి। వీధులందుఁదోలె వెలఁదినీకొమరుఁడు। రాచబిడ్డలైన నరవ్వమేలె॥) క॥నాపట్టిపొట్టనిండఁగ।బైపడినీపట్టి వెన్న బానెండిడినా।డూపిరివెడలమివాని।జూపెద నేమైన నీవసుమ్ము లతాంగీ॥)క॥ తెఱవయొకతె నిద్రింపఁగ। నెఱిఁగట్టినవలువవిడిచి నేఁడొక తేలుం।గఱపించెనీకుమారుఁడు। వెఱచుచునదిపరవనగుటవిహితమె సాధ్వీ॥)క॥నాకొడుకును నాకోడలు। నేకతమునఁబెనగఁబాముని తఁడు వైవం।గోఁక లెఱుంగక బారినఁ।గాకలి డెన్నిసుతుండుగుణమెగు గాథ్యా॥)గీ॥తరుణియొకతె పెరుగుఁదఱచుచుమడవంగి। వెన్నదియ్యనెమ్మ వెనకఁగదిసి। మగువనీసుతుండుమగపోఁడుములు సేయ। సాగినాఁడు తగదె చక్కఁజేయ॥)సీ॥కలకంఠిమావాడఁగరి తెల మెల్లనీపట్టి రాగలఁడనిపాలు పెరుగు।నిండ్లలోపలనిడియే మెల్లన త్రోవఁజూచుచోఁ నెప్పుడుంజొచ్చినాఁడొ।తలుపులుముద్రలుదాళంబులును పెట్టియున్నచందంబుననున్నవరయ। నొకయింటిలోఁబాలు నొకయింటిలో నాఁడు నొకయింటిలోనవ్వునొకటఁదిట్టు।నొకట వెక్కిరించు నొక్కొక్కవోమ్రుగ। పక్షి ఘోషణములు పరగఁజేయు। నిట్లు చేసి వెనక నెక్కడఁబోవునో। కానరాఁడు రిత్త కడవలుండు॥)క॥కడులచ్చిగలిగె నేనియు। గుడుతురు గట్టుదురు గాక కొడుకుల నగుచున్।బడుగులవాడలపై బడ।విడుతురె రాకాంత లెందు విమలేందుముఖీ॥) క॥ఓయమ్మనీకుమారుఁడు। మాయిండ్లను బాలు పెరుగు మననీఁడమ్మా।పోయెద మెక్కడికైనను।మాయన్నల సురభులాన మంజుల వాణీ॥)వ॥ అనిమఱియు ననేకవిధంబులైన బాలకృష్ణుఁడు సేయువినోదంబులు దమయందు జేయు కుహోప్రహాసంబులనియెఱుంగక గూరుచున్నయట్టిగోపికలకు యశోదయిట్లనియె॥)క॥చన్నువిడిచి చనఁడొకపరి।యెన్నఁడు సారెగిండ్ల త్రోవ లెఱుంగఁడు నేఁడుం।గన్నులు దెరవనిమాయీ చిన్నికుమారకుని నరవ్వ సేయందగునే॥) గీ॥ అన్యమెఱుంగఁడు తనయంత నాఁడుచుండు।మంచివాఁడితఁ డెగ్గులుమానరమ్మ।దాపలార త్రిలోకాభిరామలార।తల్లులార గుణవతీమతల్లులార॥)వ॥అని యశోద వారల నొడంబరచి పంపి కొడుకుం గోపింప జాలక యుండె నిట్లు॥)ఉ॥కాంతలు దల్లితోఁ దనవికారము లెల్లగణింపఁ భీతుఁడై। శాంతుని సొంపు రన్ పరమసాధుని పెంపున గలమాటకుంవి। భ్రాంతుని గైవడిన్ జనని భంగి కుమారకుఁ డూరకుండెనే।వింతయు లేక తల్లికుచ వేదికపైఁ దలమోపి యా

మృద్భక్షణవిశ్వరూపప్రదర్శనాద్యభివర్ణనము.

డుచున్॥)వ॥అంత నొకనాఁడు బలభద్ర ప్రముఖులైన గోపకుమారులు వెన్నుఁడు మన్ను దినెనని చెప్పిన యశోద బాలుని కేలు పట్టికొని యిట్లనియె॥క॥మన్నేటికి భక్షించెదు।మన్నియ పుము లేల నీవు మన్నింప వనీ।యన్నయు సఖులును జెప్పెద।రన్నాము

న్నేలమరిపదార్థము లేదే॥) వ॥ అనిపలికిన ముగుదతల్లికి నేరదంటర్మైన కొడుకిట్లనియె॥) శా॥ అమ్మా మన్ను దినంగ నే శిశువునో యాఁకొంటినో వెఱ్ఱినో। నమ్మం జూడకు వీరిమాటలు మదిన్నన్నీవు గొట్టంగ వీ। రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కాదేని న్మదీ। యాస్యాఘ్రాణము జేసి నా వచనముల్ దప్పైన దండింపవే॥) వ॥ అనిపలికి నెయ్యంబున నయ్యవ్వ నియ్యకొలిపి శ్రీదానుజబాలకుండై నయీశ్వరుండు తన నోరు దెరచి ముఖంబుఁ జూపిన॥) క॥ ఆలలితాంగి గనుంగొనె। బాలుని ముఖమందు జలధి పర్వత వన భూ। గోళ శిఖి కరణి శశి ది। క్కాలాదికరండమైన బ్రహ్మాండంబున్॥ కనుంగొని॥) మ॥ కలయో మోహమొ మాయయో యితర సంకల్పార్థమో సత్యమో। తలపన్నేరకయున్నదాననొ యశోదాదేవిగానో పర। స్థలమో బాలకుఁడెంతయీతని ముఖస్థంబై యజాండంబు ప్ర। జ్వలమై యుండుటకేమి హేతువొ మహాశ్చర్యంబు చింతింపఁగన్॥) గీ॥ బాలమాత్రుఁడగు సతీలుని ముఖమందు। విశ్వమెల్ల నెట్లు వెలసియుండు। బాలుభంగి నితఁడు భాసిల్లుగాని స। ర్వాత్ముఁడాదివిష్ణుఁడగుట నిజము॥ అని నిశ్చయించిన) గీ॥ ఏమహాత్ము వలననీ విశ్వరూపంబు। గానబడిన బుద్ధి కంపమయ్యె। నామహాత్ము విష్ణు నఖిలలోకాధారు। నాగులెల్లబాయ నాశ్రయింతు)క॥ నా మొగఁడు నేను గోవులు। నీమందలు సతులు బతులు నీభవనంబుల్। మోమందున్న విధముగ నీ। యేమరతిమి గాని యీశుఁడితఁడే మాకున్॥) వ॥ అని తన్ను పరమేశ్వరుండని తలంపుచున్న యశోదయందు మనాకృష్ణుండు వైష్ణవమాయం బొందించిన॥) క॥ జడనువడి మోహమున నా। పడఁతుక సర్వాత్ముఁడనుచుఁ బలుకక యతని। గొడుకని తొడపైనిడుకొని। కడువేడుకతోడ మమతగావించె నృపా॥ అనిన విని రాజిట్లనియె)గీ॥ జగదధీశ్వరునకుఁ జన్నిచ్చుఁదల్లిగా। నేమినోము నోచె నీయశోద। పుత్రుఁడనుచు నతనిఁ బోషించుఁదండ్రిగా। నందుఁడేమి చేసె నంది తాత్మ॥)క॥ ప్రబ్బిన భక్తిని హరిపై। కబ్బంబులు సెప్పి కవులు కైవల్యశ్రీ। కబ్బుదురట హరిపోషణ। మబ్బిన తలిదండ్రులెచటి కబ్బుదురో యనఘ॥)అనిన విని రాజయోగికి శుకయోగీంద్రుండిట్లనియె॥) సీ॥ అవనీశ విను ద్రోణుఁడను వాఁడు వసువులయందు ముఖ్యుఁడు ధరయతని భార్య। వారినిద్దరి బ్రహ్మ వసుధపై జన్మించుఁడంచుఁ బంపిన వారలతనిఁ జూచి। విశ్వేశ్వరుండైన విష్ణుసేవా రతి మాకిచ్చితేని యుము హీజనింతుమనవు మనట్ల కాకనియె వేల్పులపెద్దయా ద్రోణుఁడీ నందుఁడై జనించె। ధరయశోదయయ్యెదనుజేంద్రవైరియు। కమలగర్భు మాటఁ గారవించి। తల్లిదండ్రు లనుచుఁదగ వారిమన్నించె। నధికభక్తితోడ నలరి రిట్లు॥) వ॥ అంతనొకనాఁడు తన

—— ❁ కృష్ణుఁడు దధిభాండవికలనాములు చేసుటవలన యశోదయతని వెంటదిరిగి పట్టుకొనుట. ❁ ——

యింటి పాపలందఱు నయ్యై యిపనులందు పంపువడిపోయిన నందసుందరి సంరంభంబునం దరిగంభంబు కడకు మరునొక్కకుంభంబు వెట్టి మిసిమిగల మీఁగడ పెరుగులు కూడంబోసి వీఁక నాఁక త్రాడుకవ్వంబున నలవరించి॥) సీ॥ కరకమలారుణకాంతిఁ గవ్వపుత్రాడు పవడంబు మనుసుడీ గెవగిది మెఱయఁ। గ్రమముతో రజ్జువాకర్షింపఁ బాలిండ్లు వీడ్వడ నొండొంటి వీఁక నొత్తఁ। గుచకుంభములమీఁదికొంగు జాఱఁగఁ జిక్కు బడుచు హారావళుల్ బయలుపడఁగ। బొడమిన చెమటతోఁ బొల్పారు నెమ్మోము వంచు పైఁబడిన పద్మంబు దెగడ। కౌనుసులియంగ కంకణక్వణన మెసఁగఁ। దుఱుము విగివీడఁ గర్ణికాద్యుతులు మెఱయ। బాలు నంకించి యవ్వ మృదుపాటఁ వాడఁ। దరువులిగురొత్తఁ బెరుగింటి దఱువఁ జొచ్చె॥) ఆసమయంబున॥) క॥ సుఱియుచు వ్రాలుచుఁ గిదుకుచు। సడిగొట్టుచు నమ్మరమ్ము చన్నిమ్మనుచున్। వెడవెడఁ గంతులువైచుచుఁ। గడువఁ గదసి బాలకుండు కవ్వము బట్టెన్॥) క॥ కవ్వము బట్టిన ప్రియసుతు। నవ్వనరుహనేత్ర దిగిచి యంకతలమునన్। నవ్వుచు నిడుకొని కౌఁగిటి। మవ్వపుఁ జన్నిచ్చె నతఁడు దూఁడుచుఁ గుడిచెన్॥) మ॥ కడుపారం జనుబాలు ద్రావని సుతుం గంజాక్షి పీఠంబుపై। నిడి పొంగారెడు పాలు డించుటకుఁ బోవం జూచి తత్పాలుఁడె। క్షుడుకోపంబునఁ వాడి ఱాత దధి మత్కుంభంబు వ్రొగ్గొట్టి తె। ంపడరం గుంభములోని వెన్నఁ దినె మిథ్యాసంకులత్వాస్యుఁడై॥) వ॥ అంత నాలోలలోచన పాలు డించి వచ్చి వికలంబులయిన దధికుంభశకలంబులఁ బొడగని తుంటకొడుకు వెన్నఁదింటనెఱింగిన గుచునాకలభగామినియతని గానక చనిచని॥) గీ॥ వికచకమలనయన వేరొకయింటిలో। వెలయ రోలు దిరుగవేసి యెక్కి। యుట్టిమీద వెన్న నులుకుచు నొకకోఁతి। కొలుసేయుచున్న బాలుఁగనియె॥) మ॥ కని చేతం సెలగోల వట్టికొనుచుం గానిమ్ము కానిమ్ము రా। తనయా యెవ్వరియందుఁ జిక్కువడ నేదండంబునుం గాననే। వినివారంబునుఁ బొందనే వెఱపు నేవిభ్రాంతి యుఱఁ జెందము। న్ననియన్నీవిటు నన్ను గైకొనవు నే డారీతి సిద్ధించునే॥) వ॥ అనియదలించుచుఁ గొడుకునడవడిం దలంచి తనమధ్యతనమ్మనంబున॥) సీ॥ బాలుఁ డీతండని భావింతునందునా యేపెద్దలును నేరరీక్రమంబు। వెఱపెట్టుంగుటకునై వెఱపింతునందునా కలిగి లేకొక్కఁడుగాని లేఁడు। వెఱపుతో నాబుద్ధి వినిపింతునందునా తనుదానరైబుద్ధి తప్పకుండు।

నొండెఱుంగకనింటనుండెడినమ్మనాచొచ్చిచూడనిదొకచోటులేదు।తన్నునెవ్వరైనతలపోయబారెడు। నోజలేమభీతి యొకటెఱుంగ। డెలమినూరకుండడెకసక్కెములనాడు।పట్టిశాస్తిసేయుభంగియెట్లు॥)అనివితర్కించి॥)క॥లాలనమున బహుదోషము।లోలింబ్రాపించుఁదాడనోపాయములన్।చాలగుణంబులుగలుగును। బాలురకునుఁదాడనంబుపథ్యంబరయన్॥)వ॥అనినిశ్చయించికేలనున్నకోలఝళిపించిబాలానిలునిలుమనిభగ్నభగ్నసదల్పితల్లిడగ్గరినబెగ్గడిలిచ చందంబున నగ్గలికచెడిరోలుడిగ్గనుఱికి॥)క॥గజ్జలుఘల్లనిమ్రోయగ।నజ్జలుదొర్లుకటలుమానియఁజవమునయో।షిజ్జనములునగఁద ల్లియు।పజ్జనుదేరనతఁడుపరువిడెనధిపా॥)అప్పుడు॥మ॥స్తనభారంబునడస్పెగ్రస్సియసదైజవ్వాడుమధ్యంబుతో।జని తస్వేదముతోఁజలత్కబరితోస్రస్తోత్తరీయంబుతో।వనజాతేక్షణపాఱికూడవిరిగెన్వారించుచున్నాకిటన్।ఘనయో గీంద్రమనంబులున్వెనుకొనంగాలేనిలీలారతున్॥)ఇట్లుగూడంజని॥) సీ॥ సంభాదికంబులుదనకునడ్డంబైననిట్టట్టుజనిపట్టనీ నివాని।నీతప్పుసైరింపుమింకదొంగిలఁబోవనేననిమునిముట్టనేడ్చువాని। గాటుకనెరియంగగన్నులునులుముచువెడలుక న్నీరుతోవెగచువాని।నేదెసవచ్చునోయివియనపలుమారుసొరుగుచుఁగ్రేకంటఁజూచువాని। గూడబాఱిపట్టుకొనివెంపిం చుచు।జిన్నివెన్నదొంగచిక్కెననుచు।నలిగికొట్టఁజేతులాడకపూబోఁడి।కరుణతోడబాలుఁగట్టఁదలఁచె॥)క॥ పీఠవ్వగుశ్రీ కృష్ణులు।గారామెన్నపనువెన్నగానరటకదా। వోరత్వంబించుకయును। నేరరటధరిత్రినిట్టినియతులుగలరే॥)క॥పట్టినప ట్టడకనినిను।బట్టెదనునిచలముగొనినబటుఁబటెటు।పట్టుబడవంత్రపటీ।పటుగొనన్నాసంగాకపసులనువశమే।)క॥ఎక్క డనైననరదిరిగెన।వ్రేకయొదన్గుణముగలిగియుండవునియమం।బెక్కడిదినీసమారచివ।జక్కగబోయెదవుపెక్కజా డంబుల్రా॥)సీ॥ తోయంబులివియనితోలఁగకచొచ్చెదుతలచెదవెట్లైనదరలనొత్తి। నంటికోనాటలుమానవుకోరాడె దున్నతస్తంభంబులూపబోయె। నన్యులనల్పంబులడుగంగబారెదురాచవేటలచాలఁగవ్వదెచ్చె।కలయవునీళ్లసడ్డంబు గట్టెదుముసలిపైహరివృత్తిమొనయజూచె।సంబరంబుమొలకునడగవుకిరిగెద।వింకగలిగిసేతలేలపుత్ర।నిన్నువంపవ్రాల్ప

——❀ ఉలూఖలబంధన-యమళార్జునభంజనాద్యభివర్ణనము. ❀——

నేనేరనని యునీ।విష్ణుక్రమునిమామనెఱుఁగకునికి॥)అనిమార్గంబులెత్తిపలికి॥)క॥ఆలలనగట్టెరోలం।లీలన్నవనీతచౌర్యశీలుం బ్రియవాగ్జాలుంబరివిస్మితగో।పాలుంముక్తాలలామఫాలున్బాలున్॥)క॥రోలనగట్టువడియుచ।బాలుఁడువిలసిల్లెభ క్తపరతంత్రుండై।యాలానసన్నిబద్ధవి।శాలమదేభేంద్రకలభసదృశదినధిపా॥)క॥వెలిలోను మొదలుతుదినడు।ములులేక జగంబుతుదియు మొదలున్నడుమున్।వెలియున్లోనగునీశ్వరు।నలవడనేకట్టఁబడెనతుగాఁగానుప్పన్॥)గీ॥ పట్టియలగు బోడిపట్టియీతండనిగట్టితలపుతోడఁగట్టెగాక।పట్టికడుపుపెక్కుబ్రహ్మాండములుపట్టి।చెంతిగెనైనిశల్లియేలకట్టు॥)క॥వి కచఁడుసిరికౌగిటిలోఁ।జిక్కఁడుసనకాదియోగిచిత్తాబ్జములన్।జిక్కఁడుశ్రుతిలతికావళిఁ।జిక్కెనతఁడులీలఁదల్లిచేతన్రో లన్॥)వ॥ఇట్లుగ్రద్దననాముద్దియమద్దుకొడుకునియుదరంబుకట్టనడుగుచుచగరంబుగచక్క నొక్క త్రాడుంబుట్టిన నది రెండంగుళంబులకడమంబడియెమఱియునొక్క బంధంబుసంధించివలగొనినదంతయయ్యె। వెండియునొక్క పాశంబుగూర్చిపరివేష్టించినవెల్తిజూపెనిట్లు॥)క॥తజననిలోగిటంగల।రజ్జుపరంపరలుగ్రంథనగ్ననుకుఁగట్టన్। బొజ్జదిరి గిరాకయ్యెజ।గజ్జాలములున్నబొజ్జగట్టన్వశమే॥)వ॥అప్పుడాయవ్వయుగోపికలునువెఱఁగుపడిరితదనంతరంబ॥)గీ॥ఒడలఁ జెమటలెగయనుత్తరీయముజాఱ।వీడియున్నకొప్పువిరులురాల।కట్టరానితన్నుగట్టెదనని చింత। గటుకొన్నతల్లిగరుణఁ జూచి॥)క॥బంధవిమోచనుఁడీశుఁడు।బంధింపఁబెరంగుజననిపాటోర్చి సుహృ।త్సింధురగామునజననీ। బంధంబునఁగట్టువ డియెపాటించిన్నృపా॥)క॥సంగడితిరిగెడుశంభుఁడు।నంగాశ్రయమైనసిరియునాత్మజుడైన యు। సొంగెనపద్మజుఁడును గో।పాంగనకిచ్చినకరుణవడయరఖిలేశ్వరుచేన్॥)క॥జ్ఞానులచేనూమలచే।దానులవేషముల సంవిధానులచేతన్।బూని నిబద్ధుండగునే। శ్రీనాథుఁడుభక్తియుతులచేతంబోలెన్॥)వ॥అంతనయ్యశోదయుంటికడపనులవెంటందిరుగకృష్ణుండుతో ల్లినారదుశాపంబునఁదిరుసద్దులైయున్ననలకూబరమణిగ్రీవులనుగుహ్యకులనిద్దరింగనరొలీడ్చుకొనిచనియెనని చెప్పినశు కయోగివరునకుభూవరుండిట్లనియె॥)క॥నారదుఁడేలశపించెను। వారావృత్తత్వమునకువచ్చినపనికిం। గారణమెయ్యది యోగికులారాధ్యమునుంజెప్పుమయ్యనఘయొకన్॥)వ॥ అనినశుకుండిట్లనియెమున్నకుబేరునికొడుకులిరువురు శంకర కింకరులైయహంకరించి వెండికొండమీఁదవిరులతోటలంబాడిచేడియలంగూడుకొనికరేణుసంగతంబులైనయేనుంగుల

భంగి సురంగంబులైన మందాకినీతరంగంబులం గ్రీడింప నారసంబువచ్చిన నచ్చెలువలు చెచ్చెర వలువలు ధరియించిరి మదిరాపానపరవశులు గావున వారలిరువురు వివస్త్రులై మెలంగుచున్న నా మునీశ్వరుండు చూచి శపియించువాఁడై ప్రతీతంబగు గీతంబు వాడె వినుము॥ శా॥ సంపన్నుం డొరుఁగానలేఁడు తనువున్ సంసారమున్ నమ్మి హిం।సింపం జూచు దరిద్రుఁ డెత్తువడి శుష్కీభూతుఁడై చిక్కి హిం।సింపం డన్యుల నాత్మకుం సములుగాఁ జింతించు సత్పాంథుఁ డా।త్సంపన్నాంధున కంజనంబు వినుమీ దారిద్ర్య మూహింపఁగన్॥ అని గీతంబు వాడి తన మానంబున॥ క॥ కలవాని సుతుల మనుచును।కలకంఠులతోడఁ గూడి కానరు పరులన్।గలలోనైనను వీరల।కలక్రొవ్వడఁగించి బుధులఁ గలుపుట యొప్పున్॥ వ॥ అని చింతించి విజ్ఞానవిశారదుండగు నారదుండు నలకూబరమణిగ్రీవులం జూచి మీరలు శ్రీమదాంధులరు గావున భూలోకంబున నర్జునతరువులై నూరు దివ్యవర్షంబు లుండుం డటమీఁద గోవిందచరణారవిందపరిస్పందంబున॥ క॥ ముక్తులరై నారాయణ।భక్తులరై పరమసాధుభావశ్రీసం।సక్తులరై సురలోక।వ్యక్తులరయ్యెదరు నాదు వాక్యము కతనన్॥ వ॥ అనియిట్లు పలికి నారదుండు నారాయణాశ్రమంబునకుం జనియె వారిరువురు సంగడమద్దులైరి పరమభాగవతుండైన నారదు మాటలు వీటఁబుచ్చక పాటించి॥ క॥ ముద్దుల తక్కరిబిడ్డఁడు।మద్దులు గూల్పం గఁదలచి ముసలకఁడౌ నా।మద్దికవయున్న చోటికి।గ్రద్దన రోలీడ్చుకొనుచు గడకన్ జనియెన్॥ వ॥ చని యాయూర్జితమహాబలుఁడు నిజోదరదామసమాకృష్యమాణతిర్యగ్భవదులూఖలుండై యా రెండు మ్రాకుల నడుమునం జొచ్చి ముందరికి నిగుచుచు॥ క॥ బాలుఁడు రోలడ్డము దివ। మూలంబులు పెకలి విటపములు విరిగి మహా।భీలధ్వని గూలెను శా।ఖాలస్యవివర్ధనములు యమళార్జునముల్॥ వ॥ ఇట్లు నిర్మూలంబులై పడిన సాలంబులలోనుండి కీలికీలలు వెల్వెడలు పోలికనెన్నడు తేజంబున దిక్కులు పిక్కటిల్లం బ్రసిద్ధులైన సిద్ధులిద్దరు వెడలివచ్చి ప్రబుద్ధులై భక్తలోకపాలకుండైన బాలునకు మ్రొక్కి లేచి కరకమలంబులు మొగిచి యిట్లనిరి॥ క॥ బాలుఁడవె నీవు పసుఁడవె। నాలంబుఁడ వధికయోగివాద్యుఁడ వతను।స్థూలాకృతియగు విశ్వము।నీలీలారూపమండ్రు నిపుణులు కృష్ణా॥ సీ॥ ఎల్లభూతంబులకింద్రియాహంకృతిప్రాణంబులకు నధిపతివి నీవ। ప్రకృతియుం బ్రకృతిసంభవమహత్తును నీవ వీనికన్నిటికి విభుఁడ వీవ। ప్రాకృతగుణవికారములఁ బొందక పూర్వసిద్ధుఁడవగు నిన్నుఁ జింత సేయ। గుణహీనుం డోపునే గుణహీన నీయందు కలగుణంబుల నీవ కప్పబడుదు। మొకల నెవ్వని యవతారములు శరీరులందు సరికొద్దిలేని వీర్యముల తనరుపుఁడ రజన్మించి వారలయందు జిక్క।పట్టి పరమేశ, మ్రొక్కెదమయ్య నీకు॥ క॥ భువనములు సేయఁ గావఁగ। నవతీర్ణుఁడవైతిగాదె యఖిలేశ్వర యో।గివరేణ్య విశ్వమంగళ।కవిసన్నుత వాసుదేవ కల్యాణనిధీ॥ ఉపేంద్రవజ్రము॥ తపస్వివాక్యంబులు దప్పవయ్యెన్। నెపంబునం గంటిమి నిన్నుఁ జూడన్।దపంబులా ప్పెన్ మముఁ దావకీయ। ప్రపన్నులం జేయుము భక్తిమిత్రా॥ శా॥ నీపద్యావళు లాలకించు చెవులున్ నాథ నీవాక్యంబులన్।నీ పేరుం బలి సేయు హస్తయుగముల్ నీమూర్తిపై చూపులున్।నీ పాదంబుల పొంత మ్రొక్కు శిరముల్ నీసేవపై చిత్తముల్। నీపై బుద్ధులు మాకు నిమ్ము కరుణన్ నీరేజపత్రేక్షణా॥ వ॥ అనియిట్లు కీర్తించిన గుహ్యకులం జూచి నగుచు నులూఖలబద్ధుండై హరి యిట్లనియె॥ క॥ తమతమ ధర్మము దప్పక।సములైన నసత్పురుషుస।భ్యులకనుబం।ధమునన జూచిన విరియును। గమలాప్తుఁ జూడ విరియును తమము క్రియన్॥ క॥ కారుణ్యమానసుండగు। నారదు వచనమున జేసి నను బొడగనుటన్।మీరు ప్రబుద్ధులరైతిరి। చేరెన్నాయందుఁ దలఁపు పిదపు మీకున్॥ వ॥ అనియీశ్వరుండు మీకు మీ నెలవులకుం బోవచ్చునని యానతిచ్చిన మహాప్రసాదంబని వలగొని పెక్కు మ్రొక్కులిడి నలకూబరమణిగ్రీవు లుత్తరభాగంబున కరిగిరంత నందాదులైన గోపాలకులు నిర్మూలంబులై పడిన సాలంబుల చప్పుడు పిడుగుచప్పుడని శంకించి వచ్చి చూచి॥ క॥ ఈ పాదపములు గూలఁగ। నీ పాపఁడు లూఖలమున నిట బద్ధుండై। యేపగిది బ్రతికెఁ గంటిరే। వాపోవఁడు వెలువఁడెట్టివాఁడో యిశకున్॥ గీ॥ పిడుగు వడమ గాక పెనుగాలి విపరము। ఖండితంబులనుట గానగాదు। బాలుఁడీశకుపట్టి పడద్రోయఁజాలఁడు। తరువులేలఁ గూలె ధరణిమీఁద॥ వ॥ అని పెక్కండ్రు పెక్కువిధంబుల నుత్పాతంబులు గావలయునని శంకించి చనకక్కడనున్న బాలురిట్లనిరి॥ క॥ నందుని కొమరుఁడు వినుఁడీ। సందున ముసమారి రోలు సరినడ్డముగా।ముందఱికీడ్చిన మద్దులు।గ్రందుకొనం గూలె జనులఁ గంటిమి రువురన్॥ వ॥ అనియిట్లు పలికిన బాలకాలాపంబులు విని మిథ్యారూపంబులని కొందఱందురు కొందరు నానావిధంబుల సందేహించిరంత నందుండు వికసితవదనారవిందుండగుచు పట్టి కట్టుసడిచె నట్టియెడఁ దనచెలంగు ఎవ్వరు నెఱుంగకుండవలెనని కపటకుమారుండు॥ ఉ॥ పాటునమ్మఁదుని భంగి గోపవనితల్ పాటిప్పనుల్ సేయఁగా। నాడున్ జంత్రముకైవడిన్ బరవశుండై హస్తముల్ ద్రిప్పుచున్। జూడన్నేరని వానిభంగి దలయూ

చున్నసుఁ బాలురన్ | గూఁకున్ వెన్నలపంపు సేయఁ జను డాగున్ మట్టి బిట్టాడుచున్ (క॥ చుంచొదవు బాలు ద్రావుము | దంచితముగఁ ననుఁడు పాలు ద్రావి జననితో | చుంచొదగదనుచు లీలా | చుంచుం డై యతఁడు చుంచు జూపెన రంద్రా ||) క॥ సెలగోల పట్టుకొని జల | కలశము లో నీడఁ జూచి కలశము తుంటై | సెలగోల పాపఁ డొకడిదె | తల చెన్నను గొట్టననుచు దరల్లికి జెప్పెన్ ||
క॥ భిక్షులు వచ్చిన రేడ్చిన | భిక్షా పాత్రమున వేసి బెగడించినన్ | శిక్షించెద రని చెప్పిన | భిక్షుల గని తల్లి గవియు భీతిల్లె నృపా ||

నందాదులు బృందావనంబునకు నరుగుట.

వ॥ ఇట్లు కృష్ణుండు బహువిధంబులగు కపట బాలలీలల వినోదింప బృహద్వనంబున నందాదు లైన గోపవృద్ధులు మహోత్పాతంబులగుటయు వాని వలన బాలుండు దరించుటయుం జూచి యేకాంతంబున నొక్కనాడు విచారించి యుపనందుం డను వృద్ధగోపకుఁడు తన యెఱుక మెఱసి యిట్లనియె ||) ఉ॥ ఇక్కడ నుండు రేము నజులీము నకృష్ణుని కెగ్గు సేయగా | రక్కసు గాలుచన్నొసఁగె గాలపయున్ సుడిగాలి వీచె పై | గ్రక్కున రెయందరున్ పడియె గేశవు సత్కృప వఁదప్పె జాలునే | డక్కడికైన బోవలయు నింకిట గోపకులార వింటిరే ||) క॥ కసవు గలదిర వు పసులకు | లసదద్రి నదీ మహీజ లతికావలి బెం | పెసగును నగాపురమునకు ను | బోసగును బృందావనంబు పోదడచ్చటికిన్ ||) వ॥ అను పలుకుల కార్యులైన గోపకులిది యకార్యంబు మందల యనికొందలమందక యామందలా మందగమనంబున ముందఱ నడవం బంచి పిఱుంద గ్రందుకొనక ఁడ బాలవృద్ధ నారులెక్కిన తేరులు సాగించి తనుత్రాణ తూణీర బాణధరులై వింటులు పట్టుకొని నడువ బండ్ల వెనక కొమ్ములు లు కొలంబూరింపుచు నవార్యంబులగు తూర్యరవంబుల నార్యపురోహిత సమేతులై వేడుకలు కొనలు నిగుడ మొనలేర్పరచుకొని పావనంబగు బృందావనంబునకుం జని రప్పుడు ||) తరల॥ పసపు లాడి యరోజ సంకుమ పంకశోభితలై లసద్వసనలై కచ భార చంపక దామలై సులలామలై | పసిడి మాడల కాంతులల్లులబర్వఁ దేరుల మీద సెం | పెసగ బాడిరి ప్రేతలాహరి హేలలింపగు నేలలన్ ||) వ॥ అప్పుడు రోహిణీ యశోదలేక రథంబునం బరిపూర్ణమనోరథలై రామకృష్ణుల ముందట నిడుకొని వారగల వినోదంబులకు ప్రమోదంబు నొందుచుండిరి ఇట్లు గోపకులు బృందావనంబు సొచ్చి యందర్ధ చంద్రాకారంబుగ శకటసందోహంబు నిలిపి మందలు విడియించి వసియించిరి ||
క॥ చెందిరి బలమాధవులభి | నందించుచుఁ బరమ పావనము డంచిత కా | ళిందీ సంజీవనమున్ | బృందావనమున్ మనీంద్ర బృందావనమున్ ||) వ॥ ఇట్లు బృందావనంబు చేరి కొంత కాలంబునకు రామకృష్ణులు సమానవయస్కులై గోపబాలకులం గూడుకొని వేడుకలాడుకొన దొడఁగాచుచు ||) సీ॥ వేణువులూదుచు వివిధ రూపములతో గంతులు వైతురు కౌతుకమున | గరుకంబళాదుల గోవృషంబులు బన్ని పరవృషభములని ప్రతిభటింతు | రల్లులు దట్టించి యంఘ్రులగజ్జెలు మొరయ దన్నుదురోలి మయూరముగ | పన్నిదంబులువైచి పలకుంజరులు గూర్చి వేటులాడుదురు ప్రావీణ్యమొప్ప | వన్యజంతు చయంబుల వానివాని పదురు వదురుచు వంచించి పట్టఁబోదు | రంబుజాకరముల జల్లులాడఁ జనదు | రా కుమారులు బాల్యవిహారులగుచు ||) క॥ పోటు దురు గిసరు బొడుచుచు | మాటు మరు భయంబు లేక తోకపుటిరువున్ | జాటుమరు ఘనశిలాతటి | మీటుదు రెన్నంగరాని మెల

వత్సాసుర బకాసురుల వధ.

కువల నృపా ||) వ॥ అంత నొక్కనాడు యమునా తీరంబున నా కుమారులు గోపకుమారులందఱును గ్రేపుల మేప నొక్క రక్కసుండు క్రేపు రూపంబున వచ్చి వారలఁ హింసింప దలంచి ||) క॥ క్రేపుల యట్టుల నాకుచు | గ్రేపుల లోనిదియు మంచి క్రేపన గగనున్ | జూపట్టి భక్తిసంగతి | క్రేపై చను మోరలవాఁడు క్రేపై తిరిగెన్ ||) వాని నెఱింగి కృష్ణుండు రామునకుం జెప్పెన ||) చ॥ ఇది యొకమంచి లేగవినుఁ డెంతయు నొప్పెడి వంచుఁ దానెత | త్పదములు తోఁకయున్ బిగియఁ బట్టి చెలంగి వెలంగమానుతోఁ | జదియగ నొక్కపెట్టు గొనిజంపెఁ గుమారుఁడు లేఁగ రక్కసుం | గుములుకొనంగ బాలకులు కోయని యార్వ నఖర్వలీలతోన్ ||
వ॥ ఇట్లు రక్కసుండు పట్టుబడి విశాలంబగు సాలంబుతో నేలం గూలె నప్పుడు ||) క॥ గొంగడు లెగరఁగ వైచుచు | జంగున దాటుచు మనుఁ జెలఁగి చప్పటలిడుచున్ | బొంగుచు కృష్ణునిఁ బొగడుచుఁ | ద్రుంగిన రక్కసుని జూచి త్రుళ్ళిరి గోపకుల్ ||) వ॥ ఆ సమయంబున వేలుపులు విరులవానలు గురియించి రప్పుడు ||) క॥ వత్సముల పగిది జగముల | వత్సలతన్ మనుపఁ జూచువాఁడై యుంటన్ | వత్సముల మేపుచుండియు | వత్సాసురుఁ జంపె భక్తవత్సలుఁ డధిపా ||) వ॥ మఱియు నొక్కనాడు రేపకడ గోపకుమారులు క్రేపులం గొంచు నడపి కిం జని యొండంబడి మెండుకొనిన దప్పిం బెండువడిన తమతమ లేగకదుపుల నేర్పటించి నిలువరించుకొని కలంకంబు లేని యొక్కకొలంకున నీరుం ద్రావించి తారును నీరు పానంబు చేసి వచ్చునెడ నంత ||) క॥ అకలంకులు బాలురు గని | దక

టిల్లడంభోళిహతసితాద్రిశిఖరరూపకమ్ముఁ హరిహింసారంభకమ్ముఁ బకమ్ముఁ విశాలభయదాంబకమ్మున్॥) వ॥ కని దానియొడలిపొడవునకు వెఱఁగుపడి చూచుచుండ॥) గీ॥ ఎల్లపనులు మాని యేకాగ్రచిత్తుఁడై। మానివృత్తి నితరమతము విడిచి। వనములోన నిలిచి వనజాక్షుపై దృష్టిఁ। జేర్చి బకుఁడు తపసి చెలువు దాల్చె॥) ఇవ్విధంబున నెమ్ముగఁ బెట్టుకొని యుండిన॥) ఉ॥ చంచువు దీటి పక్షములు ఝల్లున విచ్చి పదంబులెత్తి కుప్పించి నభంబుపై కెగసి భీషణఘోషణవక్త్రుఁడై విజృంభించి గరుత్సమీరమున భిన్నములై తరులోలిఁ గూలఁగా। మించి బకాసురుం డడిసి మ్రింగె సహిష్ణుని జిష్ణుఁ గృష్ణునిన్॥) క॥ సంగడిలోకములన్నియు। మ్రింగుచు గ్రక్కుచు నుబయల మెలఁగించుచు నుప్పొంగెడు వేడుక కాఁడటు। మ్రింగుడువడె బకుని చేత మీ దెఱిఁగి నృపా॥) క॥ దనుజుఁడు మ్రింగిన గృష్ణునిఁ। గనలేక బలాదిబాలకప్రముఖుల చేతనులై వెఱఁగందిరి చ। య్యన ప్రాణము లేని యింద్రియంబుల భంగిన్॥) ఇట్లు మ్రింగుబడి లోనికిం జనక॥) శా॥ కంఠోపాంతము దొడలు న్నేరియుచున్ కాలాగ్ని చందంబునన్। కుంఠీభూతుఁడు గాక వేంద్రమగు నాగోపాలబాలుం జయో। త్కంఠుం బ్రహ్మగురున్ మహామహిము జక్కన్ మ్రింగ రాదంచు సోల్లుంఠం బాడుచు వాఁడు గ్రక్కె వెడలన్ లోకంబశోకంబుగన్॥) క॥ కక్కి మహాఘోషముతోఁ। జక్కఁగఁ దను బొడవ రాఁగ చంచులు రెండున్। ప్రుక్కఁగఁ బట్టి తృణము క్రియ। గ్రక్కన హరి జీఱె బకునిఁ గల బాలాత్మకునిన్॥) వ॥ అప్పుడానందనందను మీఁద వేలుపులు చాలుపులుగా నందనమల్లికాదికుసుమవర్షంబులు గురిసియు దేవవాద్యంబులు మొరయ గామాది గోపకుమారులు ప్రాణములతోఁ గూడిన యింద్రియంబులుం బోలె క్రమ్మర గృష్ణునిం గని రమ్మని కౌఁగిలించుకొని కృష్ణసహితులై లేఁగదాటుల మరల దాటించుకొని మందగమనంబున మందకరిగిన వారల చేత నా వృత్తాంతం బంతయు విని వెఱఁగుపడి గోపగోపికాజనంబులు॥) క॥ ఆపదల మీఁద నాపద। నీ పాపని జెందితొలఁగెనీయర్భకునిం। బై పడిన ఖలులు దహనుని పై బడు శలభముల పగిది పడిరి ధరిత్రిన్॥) వ॥ అని పలికి మరియు నాగామకృష్ణులు క్రేపులం గాచుతరిని॥) సీ॥ కపుల మై జలరాశి కట్టుదమాయని కట్టుదు గడ్డంబు కాలువలకు। మునుల మై తపములు మొనయుదమాయని మానుల యుందురు మాటలేక। గంధర్వవరుల మై గానవిద్యలు మీఱఁ బాడుదమాయని పాడ జొత్తు। రప్సరోజనుల మై యాడుదమాయని యాడు రూపము దాల్చి యాడఁ జనుదు। రమరదైత్యవరుల మై యబ్ధి ద్రచ్చుదమా। యని సరోవరములయందు మహాస్త। దండచయము ద్రిప్పి తరుతురుతమయి యాడు। కోమటుల ననుసరింపఁ గోమరుమిగుల॥)

శ్రీకృష్ణుండు గోపకులతోఁ జేరి బంతిచల్దులు కుడువఁ గాంతారంబునకేఁగుట.

వ॥ అంత నొక్కనాఁడు కృష్ణుండు కాంతారంబున బంతిచల్దులు గుడువ నుద్యోగించి ప్రొద్దున లేచి గ్రద్దన తన యింటి లేఁగకదుపులం గదలించి సురంగంబగు శృంగంబు పూరించిన విని మేలుగొని సంరంభంబున గోపడింభకులు చలిది కావళ్లు మూపున వహించి సజంబులగు ఖంజబులు గట్టుకొని పదత్రాణ వేత్రదండధరులై లెక్కలకు వెక్కసంబై నతమతమ క్రేపుకదుపులం జప్పుడించి రొప్పుకొనుచు కాననంబు సొచ్చి కాంచనమణిపుంజగుంజాదిభూషణభూషితులయ్యును ఫలకుసుమగోరకపల్లవవల్లరులతోడవులు గానిడుకొని కొమ్ములి మ్ముగఁ బూరింపుచు వేణువులూదుచు తుమ్మెదలం గూడి పాడుచు మయూరంబులతోడం గూడి యాడుచు పికంబులం గలసి కూయుచు శుకంబుల జేరి రొదలు సేయుచు పులుగుల నీడలం బాఱుచు సోదరిండ్లం గూరుచు సరాళంబులగు వాగుల గడచుచు మరాళంబుల చెంత నడచుచు పికముల గని నిలుచుచు సారసంబులం జొచ్చి మెలఁగుచు నదీజలంబులం దోఁగుచు తీగె యుయ్యెలలూఁగుచు పల్లంబులం డాఁగుచు కపుల సంగడిదరువు లెక్కుచు ఫలంబుల మెక్కుచు రసంబులకుం జొక్కుచు నింగికి నిక్కుచు నీడలు చూచి నవ్వుచు కయ్యంబులకుం గాలుద్రొవ్వుచు చెలంగుచు మెలంగుచు వ్రాలుచు సోలుచు బహుప్రకారంబుల శరీరవికారంబులు సేయుచు నరియును॥) క॥ ఒక నొకని చల్ది కావడి। యొకఁడొకఁ డణగించి దాచు నొకఁడొకఁడది వే। రొకరొకరి మొరగికొనిచను। నొకఁడొకఁడది దెచ్చి యిచ్చు నుర్వీనాథా॥) క॥ ఒక్కఁడు మున్నే మరిచన। నొక్కఁడు బలుబొబ్బవెట్టు నులికిపడన్ వే। రొక్కఁడు మిఱితటాలున। నొక్కని కనుదోయి ముయ్యు నొక్కఁడు నగఁగన్॥) క॥ తీపులగు ఖజ్జమన్యుఁడు। కోపించి కనొడిసిపుచ్చుకొనుచున్ వాఁడున్। బై పడియడుగఁగ నొక్కఁడు। క్రేపులలో నట్టునిట్టుఁ గికురించు నృపా॥) క॥ వనజాక్షుఁడు మున్నరిగిన। మునుపడగా నతని మేము ముట్టెద మనుచున్। జనిమును ముట్టని వానిం। మును ముట్టిన వాఁడు నవ్వు మొనసిన రేంద్రా॥) ఇవ్విధంబున॥) ఉ॥ ఎన్నఁడునైన యోగివిభులెవ్వని పాదపరాగమింతయున్। గన్నలగానరట్టి హరిఁ గౌఁగిటఁ జేర్చుచుఁ జెట్టబట్టుచున్। దన్నుచు గ్రుద్దుచు న్నగుచుఁ దద్దయు పై పడి కూడియాడుచున్। మన్నన సేయు వల్లవకుమారుల భాగ్యము లింత యొప్పునే॥) క॥ పింఛులకును బ్ర

హ్మసుఖానందంబై భక్తగణమునకుఁ దైవతమై। నందునికి బాలుఁడగు హరి। పొందుగ నిరి గొల్లలిట్టి పుణ్యులు గలరే॥) అని పలి

అఘాసురవృత్తాంతము.

కి శుకయోగీంద్రుండు మఱియు నిట్లనియె॥) క॥ అసురుల నమృతపానంబున। నమరిన వారయ్యు నేని శాటును పంచ। త్వమునకు నె మ్మిల్లు హాతురు। తమునమ్మక యట్టియఘుఁడు దర్పోద్ధతుఁడై॥) క॥ బకునికిఁ దమ్ముఁడు గావున। బకమరణము తెలిసి కంసు పంపున గోపా। లక బాలుగతో గూడన్। బకవైరినిఁ ద్రుంతు ననుచుఁ బటురోషమునన్॥) క॥ బాలురు ప్రాణంబులు గో। పాలురకు మదగ్రజాతు ప్రాణము మారీ। బాలురఁ జంపిన నంతియ। చాలును గోపాలు లెల్ల సమసిన వారల్॥) వ॥ అని నిశ్చయించి యోజనంబు నిడుపును మహాపర్వతంబు పొడవును కొండశిఖరముల మీరిన కోరలును మిన్నందన్ని పన్నిన నల్లమొగుళ్ల పెల్లుగల పెదవులును బిలంబుల పసన్నగలంబైన యిగుళ్ల సందులును అంధకారబంధురంబైన వదనాంతరాళంబును దావానలజ్వాలాభీలంబైన దృష్టిజాలంబును వేడిమికి నివాసంబులయిన యుచ్ఛ్వాసనిశ్శ్వాసంబులును మెఱయ నేల నాలుక లుపరచుకొని ఘోరంబగు నజగరాకారంబున॥) క॥ జాసెరము లేక యిప్పుడు। క్రేపులతోఁ గొల్లసుతులఁ గృష్ణుని దొరలన్। గీపెట్టఁగ మ్రింగెద నని। పాపపుఁ గక్కసుఁడు నేలఁబడి యుండె నృపా॥) ఆ సమయంబున॥) మ॥ ఒకవన్యాజగరేంద్రమల్ల దెగిరిం గ్రోత్సేధమై దావపావకకీలాపరుష ప్రచండతరనిశ్వాసంబుతో ఘోరవా। హ్వాకరాళాతతజిహ్వతోడ నానలన్ హింసింప నీక్షింపుచున్। వికటంబై పడి సాగియున్న దివి గోవీథింగనుంగొంటిరే॥) అని యొండొరులకుం జూపుచు॥) మ॥ బకునిం జంపిన కృష్ణుఁ డుండ మనకుం బామంచుఁ జింతింప నేటికి గాబోదము దాటి కాకయని కౌటిల్యంబుతో మ్రింగు డన్। బకువెంటన్ జను గృష్ణు చేతనను చున్ బద్ధాయూనీక్షించియు। శుకులై చేతులు వ్రేసికొంచు నగుచున్ దుర్గాగ్నులై పోవరన్॥) వారల జూచి హరి తన మనంబున॥) మ॥ అర్భకులెల్లం బాము దీని జాంతయు డాటనేలుం గరక్కటా। నిర్భయులై గొను గ్లాని నేగలనంచు విమూఢులంచు నా। విర్భవదాగ్రహాత్మమున వేగ నగులన్ దమ లేగపిండుతో। దుర్భర ఘోరసత్వఘనతుండబిలాంతము సొచ్చి రంకలున్॥) అయ్యవసరంబున॥) శా॥ వేల్పుల్ చూచి భయంబునొంద గ్రసనావేశంబుతో నుజ్జ్వల। త్కల్పాంతోజ్జ్వలమాన జిహ్వ సహనాకారంబుతో మ్రింగెనా। స్వల్పాహీంద్రము మూఢవార్పితనమోవ్యాపారసంచారులన్। స్వల్పాకారుల శిక్యభారులఁ గుమారాభీరులం ధీరులన్॥ ఇట్లు పెనుబాముచేత మ్రింగుడుపడు సంగడి కాండ్రఁ గమిం జూచి కృష్ణుండు॥) ఉ॥ పడుచులు లేఁగలుం గలసి పైకొని వత్తురు తొల్లి కృష్ణ మా। కొడుకుల దేలరారనుచు గోపిక లెల్లను బల్కనేక్రియ। న్నొడివెద నేడు పన్నగము నోరికి వీరికి నొక్కలంక గా। నొడఁబడ నేలచేసె విధి యొండక సేయు గదయ్య క్రౌర్యముల్॥) వ॥ అని తలపోసి నిఖిలలోచనుండును నిజాశ్రితనిగ్రహమోచనుండునైన తమ్మికంటి తెరువరులు మొదలిదరక్కసులు సుక్కుమిగుల వెక్కసంబగు నజగరంబు సత్తుకముం బొత్తుగా నినుమొత్తంబు వెంటనంటం జనితమ్మునంత నవిం దరవందరచేసి మ్రింగ నగ్గలించు నజగరంబు కంఠద్వారంబున సమీరంబు వెడల కుండ తన శరీరంబు పెంచి గద్దనమి డ్డైన రచినట్లుండ॥) క॥ ఊపిరి వెడలక కడుపున। వాపోవఁ బెనుబాము ప్రాణవాతంబులు సం। తాపించి శిరము వ్రక్కలు। వాపికొనుచు వెడలి చనియెఁ బటుఘోషముతోన్॥) శా॥ క్రూరవ్యాళపిశాలకుక్షిగతులన్ గోవత్ససంఘంబుతోఁ। గారుణ్యామృతదృష్టితోడ బ్రతుకంగా జూచి వత్సంబులున్। వారుం దానును దదాస్యవీథిఁ దిరుగన్ వచ్చెన్ ఘనోన్మత్తుఁడై। తాగానీకముతోడ నొప్పెసగు నాతారేశు చందంబునన్॥) గీ॥ అసురవరుల కోరకు కసుల జాండఁ బెల్లు బలివిరస్కరించి బలియువ తుగు। గోపసుతుల కొఱకు బాపఁపు పెనుబాము। గళము నూటుఁ గట్టి బలియకున్నె॥) ఉ॥ ఆ పెనుబాము మేనను నొకయద్భుతమైన వెలుంగు దిక్కులన్। దీపకమై వడి న్వెడలి దేవపథంబునఁ దేజరిల్లుచున్। క్రేపులు బాలురుం బెదరఁ గృష్ణుని దేహము వచ్చి చొచ్చె నా। పాపఁడు చొచ్చి ప్రాణముల బాపిన యంతన శుద్ధసత్త్వమై॥) క॥ తన రూపాకమ్మాయై సను। ఘనము నిడికొని నవఁ బాపమంతయుఁ దనలోఁ। గొనిచను హరి తను మ్రింగిన। దనుజుని గొని పోవకున్నె తనలోఁ బలికెన్॥) వ॥ ఆ వసరంబున సురలు కుసుమవర్షంబులు గురియించిరి రంభాదులాడిరి మేఘంబులు మృదంగంబుల భంగి ఘోషించె సిద్ధగంధర్వులు జయజయ భాషణంబుల భాషించిరంత॥) శా॥ ఆ వాద్యంబులు నానాహా జయరవంబా పాటలా యాటలన్। దేవజ్యేష్ఠుఁడు పద్మజుండు విని ప్రీతిన్ వచ్చి కే తెంచె నే। డీవత్సార్భకులం భుజంగపతిహింసింపంగనీ బాలకుం। డీ వెంటన్ బ్రతికించె మేలనుచు నా హించెన్ గడున్ నిచ్చలున్॥) వ॥ అంతనయ్యజగర చర్మంబు కొన్ని దివసంబులకెండి పెద్దకాలంబు గోపాలురకుం గేళీబిలంబై యుండె నిట్లు కౌమారవిహారంబున నయిన యేటకృష్ణుండు అఘాసురునిం దెగఁజూచు టయుత మ్ముంగాచుట

యనా యవ్వనమేటి వృత్తాంతంబని చిత్తంబులం గోపకుమారులు పౌగండమున దలఁచుచుండురని చెప్పిన నప్పుడమితేఁడప్పరమ యోగీంద్రున కిట్లనియె॥ సీ॥ అయిదేండ్లకౌమారమాటమీఁద నయిదేండ్లు పౌగండమనియెదుపాయమందు నయిదేండ్ల వాఁడై నయ బాలకుచరితంబు పౌగండమున గోపబాలు రెల్లఁ దలతురంట దిట్లు తలఁతురు వారలు విసువు చేసెనసని నేఁటిదనఁగ। వచ్చునే యిది నాకు వవురసతో నెఱిఁగింపుమనవుఁడు యతిచంద్రుఁడైన శుకుండు। యోగదృష్టిఁ జూచి యొక్కింత భావించి। వినుము రాజవర్య వినయధుర్య। పరమగుహ్యమను చుబలుకుసురార్యులు। శిష్యజనులకీవు సేయుతలపు. క॥ ప్రియురాలి వలని వార్తలు। ప్రియజనులకు నెల్ల ప్రొద్దు ప్రియమగుభంగిన్। ప్రియుఁడగు హరిచరితంబులు। ప్రియభక్తుల కెల్లయెడలఁ బ్రియములుగావే। వ। అని పలికి యోగీంద్రుండు రాజేంద్రున కిట్లనియె। నట్లఘాసురుని యొక్కెంబువలనంగడచి లేఁగల గోపవరులం బ్రతికించి వారునుండ నునుంజరించని॥

—— శ్రీగోపాలబాలురు కృష్ణునితోఁ గూడి చద్దులారగించుట. ——

మ॥ కనియెం గృష్ణుఁడు సాధునీరమును మహాగంభీరముం బద్మకో। కనదస్వాదువినోద మోదమదభృంగద్వంద్వఝంకారముఁ। ఘనకల్లోలలతావితానవిహరత్కాదంబకోలాహలం। స్వనవిస్ఫారము నంద వాయుజకణాసారంబు గాసారముఁ॥ వ॥ కని తమ్మికంటి తమ్ములయింటి సొబగునకు నిచ్చ మెచ్చుచు చెచ్చెర గాలింగదలెడు కల్లోలంపు తుంపురుల జల్లు పెల్లున నెడపగగురుసొమువ కొలంకు కెలంకున గాయపండుల గోలల వ్రేగున వీగి పట్టుగల చెట్లుతుయిమునీడ నొప్పుచున్న యిసుకతిప్పలప్ప చూచి వేడుకపిచ్చలింపచ్చులులకిట్లనియె। శా॥ ఎండల్ మ్రగ్గితిరాకటంబడితిరింకేలా విలంబింపగా। రండో బాలకులార చల్దినుడు వర్గరమ్యస్థలంబిక్కడీ। కండల్ లేఁగలు నీరు ద్రావియురవందంబచ్చికల్ మేయుచుం। దండంబై విహరించుచుండ ఘనమందప్రీతిభక్షింతమే। వ॥ అనిన నగు గాక యని వత్సంబుల నుత్సాహంబుల నిర్మలంబులగు జలంబులు ద్రావింపి పచ్చికల నెల్లంబులుగల పల్లంబుల నిలిపి శోకర్పంబులగు చల్దులచిక్కంబులు చక్కడించి। మ॥ జలజాంతస్థితకర్ణికం దిరిగి రాసంఘంబులై యున్నరే। కులచందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ గూర్చుండి వీక్షింపుచుఁ। శిలలున్ బల్లవముల్ తృణంబులు లతల్ చిక్కంబులున్ బువ్వులాకులు కంచంబులుగా భుజించిరచలన్ గోపార్భకుల్ భూవరా॥ సీ॥ మాటిమాటికి వ్రేలు మడిచి యూరించుచు నూరుగాయలు దినుచుండు నొకఁడు। ఒకనికంచములోని దొడిసి చయ్యన మ్రింగి చూడు లేదని నోరు జూపునొకఁడు। ఏఁగురార్వురి చల్దు లెలమిఁ బన్నిదమాడి కూర్కొని కూర్కొని విసుకుచునొకఁడు। తిన్ని యుంబోరు మలిమచు నెచ్చెలితనమను చుబంతిన గుండ్లు నాకునొకఁడు। కృష్ణుఁ జూడుమనుచు గిరికించి వడి మ్రోల। మేలిభక్ష్యరాశి మెసఁగునొకఁడు। నవ్వునొకఁడు సఖుల నవ్వించునొకఁడు। ఇచ్చటాఁడునొకఁడు మురియునొకఁడు॥ అయ్యవసరంబున॥ సీ॥ కడుపునదిండుగాఁ గట్టిన వలువలో లాలిత వంశనాళంబు జొనిపి। వినుతశృంగంబును వేత్రదండంబును జాఱిరానీక డాచంకనిఱికి। మీఁగడ పెరుగుతో మేళవించిన చల్దిముద్ద డాపలిచేత మొనయనునిచి। చెలరేఁగి కొసరి తెచ్చిన యూరుగాయ వ్రేళ్లసందులను దా వెలయనిఱికి। సంగడీల నడుమ జక్కనఁగూర్చుండి। నర్మభాషణముల నగవు నెఱపి। యాగభోక్త కృష్ణుఁ డమరులు వెఱగందఁ। శైశవంబు మెఱసి చల్దిగుడిచె॥ వ॥ ఇట్లు కృష్ణసహితులైన గోపకుమారులు చల్దులు గుడుచు నెడ క్రేపులు మేపులకుం జొచ్చి పచ్చికగఱికె జొంపంబులగుంపుల కుఱికి లంపులు మేయుచు ఘోరంబగు వనంబునడుమ కోరంబగు దూరంబు చనిన వానిం గానక వెఱచుచున్న గోపడింభకులకు

—— బ్రహ్మ గోవత్సములను గోపాలకులతోఁ గూడ అంతర్ధానము చేయుట. ——

నంభోజనయనుండిట్లనియె। మ॥ వినుఁడో బాలకులార క్రేపులటవీవీథిన్ మహాదూరముం। జనియెన్ గోమలఘాసఖాదనరతోత్సాహంబుతో నెందుఁబోయెనొ యేమయ్యెనొ క్రూరజంతువులచే నే యాపదం బొందెనో। కని తెత్తుం గుడువుండు చల్దిఁ గొఱకల్ గాకుండుఁ డీ కందువన్॥ అని చెప్పి। శా॥ కర్ణాలంబితకాకపక్షములతో గ్రైవేయహారాళితో। స్వర్ణాభాసితవేత్రదండములతో సస్పింఛదామంబుతోఁ। బూర్ణోత్సాహముతో ధృతాన్నకబళోత్ఫుల్లాబ్జహస్తంబుతోఁ। మూర్తత్వంబున నేఁగె లేఁగలకునై కూరాటవీవీథికిన్॥ క॥ ఇచ్చోఁ బచ్చిక మేసెన। విచ్చోఁ ద్రావిన వితోయ మేఁగిన విచ్చో। నిచ్చోట మందఁ గొన్నవి యిచ్చో బాసిన విజాడ యిదె యిదె యనుచున్॥ క॥ కంజదళాక్షుఁడు వెదకెను। గొంజక లేఁగలన పారగురుతృణవనికాపుంజంబుల భీరమ్యకుంజంబులఁ దరులఁ గిరులఁ గొలకుల నదులన్॥ అంత। శా॥ బాలుండయ్యు బకాసురాసుర జముఁడు గ్రంపదాబాసురన్ గ్రేపులన్। మేలుల్ బ్రతికించె నొక్క భువిని హింపంగ దుం జోద్యమునఁ। జాలన్ నంబుజసంభవుండు చని మాయా బాలు సంభద్యులం। బాలోకింపదలంచి డాచె నొకచో నాలేఁగలన్ బాలురన్॥ వ॥ ఆ సమయంబున మాడలు పో

యీజాడ లెఱుంగక తప్పి యప్పద్మజుండు చనుం డెప్పటికొలంకు కడకు వచ్చి యచ్చోట నెచ్చెలులం గానక వారిం జీరి లేకుండుట
నిశ్చయించి గోవిందుండు విశ్వవిదుండు గావున యిది విరించి మొఱంగని యెఱింగి తిరిగి పోవుచు॥) శా॥ వంచింపం బనిలేదు బ్ర
హ్మకిం జట్టవత్సంబులన్ బాలురన్। వంచించెం గను భ్రామి తన్ను మరలన్ వంచించుటాశ్చర్యమే। వంచింపన్ దన కేల తె
చ్చుటయున్ వల్లంచు బ్రహ్మాండమున్। వంచింపన్ మరలింప నేర్చు హరిలీలన్ మందహాసాస్యుఁడై॥) క॥ గోపాలసుతు లు
లేరని। గోపికలకుఁ జెప్ప నేల గోపాలకులున్। గోపికలు నలర బాలురి। క్రేపుల రూపముల నేఁ జరించెద ననుచున్॥) మ॥ కర
ముల్ పాదములున్ శిరంబులవలగ్నంబుల్ ముఖంబుల్ భుజా। తగముల్ ముక్కులు గన్నులున్ శ్రవణముల్ దంతావళుల్
దండకాంబర స్రగ్వేణు విషాణ భూషణ వయోభాషా గుణాఖ్యానతా। త్వరతల్ వ్రీడ్వడకుండ దాల్చెఁ భువం డావత్సార్భకాకా
రముల్॥) క॥ రూపంబు లెల్ల నగు బహు। రూపుఁ డిటు బాలవత్సరూపంబులతో। నేపారు టేమి చోద్యము రూపింపఁగ నతని కితర
గు రూపము గల దే॥) క॥ నరులు పుమానియె శుకర్త్రయు। మరలించుక మారకులును మరలెడి క్రేపుల్। ప్రేరేకింపఁ దాన య్యై హరి। పు
రలంజ నేలీలతో డఘ నందకు నధిపా॥) వ॥ ఇట్లు బాలవత్సరూపంబులతో విహరించుచు మఱంది కువచ్చి వారి వారి దొడ్లన య్యై వ
త్సంబుల ముందటికి ంమవ వలనీ పితత్తద్బాలరూపంబుల నందరి గృహంబుల బ్రవేశించి వేణునాదంబులు చేసిన॥ చ॥ కొడుకుల
వేణునాదములు గొబ్బున వీనులకుం బ్రియంబులై। ముడివడ లేచి యెత్తుకొని మూర్కొని తల్లులు గౌఁగిలించుచుం। జడిగొనఁ జే
పు వచ్చి తమ చన్నులయం మసుధాసమంబులై। వెడలెడు పాలు నిండుకొను వేడుక నిచ్చిరి తత్సుతాళికిన్॥) వ॥ మఱియు తల్లులు
ల్లంబుల బెల్లుగ వెలిగొను వేడుకలం దమ నందనులకు నలుంగు లిడి మజ్జనంబులు గావించి గంధంబు లలంది తొడవులు దొడిగి నిట
లతటంబుల రక్షాతిలకంబులు వెట్టి సకలపదార్థసంపన్నంబులైన యన్నంబు లొసంగి సన్నములు గాని మన్ననలు చేసిరి॥) క॥
పతల్లులకే బాలకు। లే తెఱఁగున దిరిగి ప్రీతి యొసగింతురు మున్। నాతల్లులకా బాలకు। లా తెఱఁగున బ్రీతిఁ జేసి రవనీనాథా॥) ఆ
సమయంబున॥) ఉ॥ పాయని వేడ్కతో మునికి పట్లుల కుంజని గోవు లెల్లనం। భాయని చీఱి హుమ్మనుచుఁ బైపడి మూర్కొని బం
చటి లెల్లెపి। ల్లె యతిరేకమై పొదుగులం దెడలేక స్రవించుచున్న పా। లాయెడ నాకుచున్ సుముఖలై యొసగెన్ నిజవత్సకోటి
కిన్॥) క॥ వ్రేతలకును గోవులకును। మాతృత్వము చాలఁ గలిగె మరి మాధవుపై। మాతల నిహరియు నిర్మల। కౌతూహలమొ
ప్పదిరి గెంగదు బాల్యమునన్॥) గీ॥ ఘోషజనుల కెల్ల గొల్లలపై వేడ్క। పూటపూట కెలమిఁ బొటమరించె। నిచ్చ క్రొత్తలగు
చు నీరజాక్షుని మీఁద। వేడ్క దమకుఁ దొల్లి వెలసినట్లు॥) వ॥ ఇట్లు కృష్ణుండు బాలవత్సరూపంబులు దాల్చి తన్ను దాను రక్షించు
కొనుచును డేఁడు వనంబులన మందమహిమంబున నొక్కయేఁడు క్రీడించె నా యేటికి నయిదాఱు దినంబులు కడపడియుండ
నందొక్కనాఁడు బలభద్రుండు నుం దానును వనంబునకుం జని కుందచేయు వలేఁగల మేపన తిమూరంబునం గోవర్ధనశైలశిఖ
రంబున ఘాసంబులు గ్రాసంబులు గొనుచున్న గోవులా లేఁగలం గని॥) చ॥ ముదమున హుంకరింపుచును మూపులపై మెడలె
త్తి చాపుచున్। బదములు నాల్గు రెండయిన బాగునఁ గూడఁగ బెట్టి దాటుచున్। వదనములన్ విశాలతర వాలములన్ వడినెత్తి
పారియా। మొదవులు చన్నులం గుడిపె మూఁతుల ద్రింగెడి భంగి నాకుచున్॥) వ॥ అంత గోపకులు గోవులని వారింపనలవి
గాక దిగ్గన నలుకతో డెసిగ్గులగ్గలంబుగ దుర్గమార్గంబున వాటి వెంటనంటి వచ్చి లేఁగల మేపుచున్న కొడుకులం గని॥) ఉ॥ అయ్యలగం
టిమంచుపుల కాంకురముల్ వెలయంగ గుఱ్ఱలన్। చయ్యన డాసి యెత్తుకొని సంతసమందుచు గౌఁగలించుదా। రయ్యెడ నౌదల
ల్ మనములారఁగ మూర్కొని ముద్దు సేయుచున్। దయ్య మెఱుంగు గోపకులు తద్దయు నుబ్బిరి నిబ్బరంబుగన్॥) వ॥ ఇట్లు బాల
కాలింగనంబుల నానందబాష్పపూరితనయనులై గోపకులు గోవుల మరలించుకొని తలంగి చను వారలం జూచి బలభద్రుం
డిట్లని తనలో తలంచె॥) సీ॥ చన్నుమానిన యట్టి శాబకశ్రేణిపై। గోగణంబులకును గోపకులకు। నిబ్భంగి వాత్సల్య మేటువలె
ను దయించె హరి తొల్లి మన్నించునట్లు వీరు। మన్నించుచున్నారు మనఁగూతఁ జేయుచుఁ బ్రీతి నంబుజాక్షుని గన్నయట్లు నాకుఁ
బ్రేమ మయ్యెడి డింభబృందంబు గనుఁగొన్న నిదియ మోహంబుగ మొందు నెఱుఁగరాదు। మనుజ దైవత దానవ మాయయొక్కొ। కాక
నాభర్త యగుచున్న కమలనయను। మాయయో గాక యితరుల మాయ నన్నుఁ। గలువ నోపదు విభుమాయగాఁ (నోపు)॥) క॥
అని మున్ను ముగ్ధుఁ డయ్యును। దనయందుల దివ్యదృష్టిఁ దప్పక బుద్ధిన్। దన చెలికాండ్రను క్రేపుల। వనజాక్షుండనుచుఁ జూ
చె వసుధాధీశా॥) వ॥ ఇట్లు విజ్ఞానదృష్టిం జూచి యెఱింగి యావస్సక కృష్ణుం జూచి మహాత్మా తొల్లి యెల్ల క్రేపులను ఋషుల
యంశంబని యును గోపాలకులు వేల్పుల యంశంబని యును దోఁచుచుండు నిపుడు వత్సబాలక సందోహంబు సందేహంబు లేక

నీవేయనితోఁచుచున్నదియిదియేమియనియడిగిననన్నకుసున్నయూపంబువెన్నుండమున్ననజేసిక్రన్ననవెఱింగించెనంతఁ దు
ను నెఱింగెనిఖిలంబునహరిబాలవత్సంబులుదానయై సంచరించినయట్టివిరించికితనమానంబునఁనొకత్రుటిమాత్రంబైన
విరించిచనుదెంచివత్సపాలకుండై నకృష్ణబాలకుంజూచి వెఱంగుపడియిట్లనివితర్కించె॥ శా॥మందన్ గల్గినవత్సబాలకులు
నామాయాగుహలోన సుప్తులై।యున్నారు పోవరు లేవ రెప్పుడును లేరే జేయనాకన్యులాం। డెందున్ లేరువిధాతలుంబరులువీ
రెవ్వారలెట్లైరొకో।యెందేతెంచిరొ కృష్ణుతో మెలగువారెందయ్యెడిన్నేటికిన్॥మత్తకోకిల॥బ్రహ్మవంపునఁ గానిపుట్ట
దు ప్రాణిసంతతియెప్పుడున్।బ్రహ్మనొక్కఁడగాని వేరొకబ్రహ్మలేఁడుసృజింపగా। బ్రహ్మ నేనుసృజింపనుండక బాలవత్స
కదంబమే।బ్రహ్మనుండుజనించెనొక్కఁడబ్రహ్మమయినదిచూడగాన్॥వ॥అనియిట్లుసకలంబునుహరిరంబుగ వెరవెఱింగె
డినెఱవాదిముదుక యెఱుకగలప్రోగు వెఱఁగుపడి గ్రద్దన పెద్దప్రొద్దు తద్దయుందలపోసికర్గంభుమందలయోఱుంగకకొండల
పోకుచునాందోళంబున॥క॥మోహము లేక జగంబుల। మోహింపఁగఁజేయ నేర్పుమొనసినవిష్ణున్। మోహించెద నేననితా
ను। మోహమునవిధాత తానె మోహితుఁడయ్యెన్॥గీ॥పగలుఖద్యోతరుచి చెడుపగిదిరాత్రి। మంచుచీకటిలీనమై మాయు
మాట్కి।విష్ణుపైనన్యమాయలువిశదమగునె।చెడినిజేసలగరిమంబు చెడుచుగాక॥ మరియును॥క॥పుట్టితిబుద్ధియెఱింగితి
బుట్టించితిజగములనగముపోయెను ప్రాయం।బిటిదినూతనసృష్టులు।పుట్టుటలేదౌరయిట్టిబూమెలుభూమిన్॥ వ॥అనియిట్లు
తలవాకిటవాడిమిగలవాఁడిపోడిమిచేవాడికెక్కినపలుమొగంబులతక్కరిగొంటుపెనుదంటపలు తెంటలైనతననగనంబున
వితర్కించి చాంచుచునెడసతండుగనుంగొనుచుండనబ్బాలకులు మేఘశ్యాములునుహారకుండలకిరీట వనమాలికాభిరా
ములును శ్రీవత్సమంగళాంగదనూపురకనకకటకకంకణకటిఘటితకాంచీగుణోద్దాములునుఆపాదమస్తకతులసీనవదా
ములునువిలసదంగుళీయకస్తోములునుశంఖచక్రగదాకమలహస్తులునుచతుర్భుజప్రశస్తులునుపీతకౌశేయవాసులును
చంద్రికాధవళహాసులునుఅరుణకటాక్షవీక్షణవిలాసులును అనంతసచ్చిదానందరూపమహితులునువిజాతీయభేదరహి
తులునై తమకుఁబరతంత్రంబులగుచున్నతత్తగీతాదిసేవావిశేషంబులకుంజొచ్చిమెలంగుచుమూర్తిమంతంబులైనబ్రహ్మా
దిచరాచరంబులునుఅణిమామహిమాదిసిద్ధులునుమాయాప్రముఖంబులైనశక్తులునుమహదాదిచతుర్వింశతితత్త్వంబులును
గుణక్షోభకాలపరిమాణహేతుసంస్కారకామకర్మగుణంబులును సేవింప వేదాంతవిదులకైన నెఱుంగరాని తెఱంగున మెఱ
యుచుగానంబడినవారలంగనుంగొని॥ఉ॥ బాలురగంటి నాముదికిఁ బాసినవారినిమున్నువారినేఁ। బోలఁగఁజూచునంతటన
భూరినిరర్గళమగ్నమప్రభా।జాలముతోడఁ జూపులకుఁజాలమిఁదెచ్చుచునున్నవారలే।మూలము మోమార్గమెయ్యదియొ మోహ
మువచ్చెఁగదే విధాతకున్॥వ॥అనిసకలేంద్రియంబులను వెక్కసంబులైన స్రుక్కి॥ఉ॥పవరమేశు తేజమున వీసచరాచరమై
నలోకము।దీపితమయ్యె నట్టివిభుతేజము గన్నులఁజక్కఁజూడఁగా। నోపక పారవశ్యమును నొందుచు సంస్తిమితాఖిలేంద్రి
యుం।డై పరమేష్ఠి మైమఱచె నప్పుడు చిత్రపుఁబొమ్మకైవడిన్॥వ॥ఇట్లుమాయాతీతుండును వేదాంతవిజ్ఞానదుర్లభుండును
స్వప్రకాశానందుండును నైన తనప్రాభవాతిశయ్యంబుఁజూచి విభ్రాంతుఁడైన బ్రహ్మంగనియీశ్వరుండు॥ శా॥బాలుండై చతురా
ననుండతనయాబ్రహ్మాభిమానంబునన్।లోలుండై మతిఁదప్పి వాఁడహహమాయాలోకింపనేతెంచెఁదా। నాలోకింపఁగ వెం
తవాఁడనుచుమాయాజాలముల్ విప్పె నీలీలారూపము తెల్లదాఁచెనటకేళీచాతురీధుర్యుఁడై॥వ॥ అంతలోనఁగర్త్రీపుంభుసజీ
వుండైనతెఱంగున నెనిమిదికన్నులుగలవేల్పు గనుకాకతెలితెప్పిఱిలికాలు గెలుగదలించిచిత్తరంగున్నఁదెలిసి చూడస
మస్తుండై ముందఱగని వెనకఁజూచిదివివిలోకించిదిక్కులువీక్షించియెల్లయెడలంగలయదర్శించితనపురోభాగంబునహరిసం
చరింపుటంజేసిజాతివైరంబులేనినరపశుమృగాదులకునాటపట్టై సిరిగలిగి కామక్రోధాదిరహితులకుజీవనంబైనబృందా
వనంబుసాదగాంచియుండు॥సీ॥తనకన్యములులేక దనరాదిమయ్యులవిభుడయ్యుగ్రేపులవెదకువాని। నఖిలజ్ఞుఁడై యొ
కఁడయ్యునజ్ఞాకృతిఁజెలికాండ్రఁవెదకుచుండువాని।బహిరంతరాద్యంతభావశూన్యుండయ్యునంతంతనడుగుచా
ప్పరయువాని।గురుఁడుధీరుండయ్యుఁబరుపులుపారుచునట్టిట్టుపాతరలాడువాని। జాతిరహితుఁడయ్యుఁజతురగోపార్భ
క।భావమెల్లనచ్చుపడిమేని।చెలువువానిహస్తశీతాన్నకబళంబు।వానిఁగాంచెనపుడువాణిమగఁడు॥వ॥కనిసంభ్రమించి
విరించిరాయంచడిగ్గనుఱికికనకదండమునుమాత్రంబైననశరీరంబుతోడనేలజాగిలంబడిమణిగణసుప్రకాశంబులైన [illegible]
శిఖరప్రదేశంబులాకుమారునిపాదంబులుమోవమ్రొక్కితోరంబులగునానందబాష్పజలపూరంబులనడుగులుగడిగి వ

రియాన॥)క॥ అడుగులపైఁ బడు లేచుచు। బడు గ్రమ్మఱ లేచు నిట్లు భక్తిన్ మునుఁ దాఁ। బొడగనిన పెంపు వలపుచు। నుడుగని
మహిమాబ్ధి నజుఁ డుదుడుకడఁ జెన్నృపా॥)వ॥ అంత నల్లనల్లన లేచి నిలుచుండి నయనారవిందంబులు దెఱచి గోవిందమూర్తి సందర్శిం
చి చతుర్ముఖుండు ముఖంబుల వంచి కృతాంజలియై దిగ్గన డగ్గుత్తికె యిఱుకొనుచు నేకచిత్తంబున చతుర్ముఖంబుల నిట్లని స్తుతి
యించె।)సీ॥ శంపాలతికతోడి జలదంబు కైవడి మెఱుఁగు టొల్లియ తోఁటి మేనివానిఁ। కమనీయమృదురాన్నకబళ వేత్రవిషాణ
వేణుచిహ్నంబుల వెలయువాని। గుంజావినిర్మితకుండలంబులవాని శిఖిపింఛ వేష్టితశిరమువాని। వనపుష్పమాలికా వ్రాతకంఠ
మువాని నళిన కోమలచరణములవాని। గరుణ గడలుకొనిన కడకంటి వాని గో। పాలుబాలుభంగిఁ బరగువాని। నగుమొగం
బువాని ననుఁ గన్న తండ్రిని। నిను భజింతు మ్రొక్కి నీరజాక్ష॥)మ॥ నను మన్నించి భవజ్జనంబులకు నానందంబు నిండించి నీ। తను
రూపంబిదె నామనంబునకచింత్యం బయ్యె నీ యుల్లస। ద్ఘనవిశ్వాకృతి నెవ్వఁ డోపు నెఱుఁగన్ గైవల్యమై యొప్పు నా। త్మనివే
ద్యంబగు నీ మహావైభవము చందం బెట్టిదో యీశ్వరా॥)క॥ విజ్ఞానవిధము లెఱుఁగక। తద్జ్ఞులు నీ వార్తఁ జెప్పఁ దనువాఙ్మనముల్।
యజ్ఞేశ నీకు నిచ్చిన। యజ్ఞులు నినుఁ బట్టి గెలుతు రజితుఁడ వైనన్॥)క॥ శ్రేయములకు ఱియు భక్తిని। జేయక కేవలము బోధసిద్ధికిఁ
దపముల్। జేయుట విఫలము పొల్లం। దాయము చేకుఱునె తలపనధికం బైనన్॥)క॥ నిజముగ నిన్నెఱుఁగరు మును। నిజవాంఛలు
నిన్నుఁ జేర్చి నీకథ వినుచున్। నిజకర్మలబభక్తిన్। సుజనులు నీ మొదలి టెంకిఁ జొచ్చిరధీశా॥)సీ॥ విక్రియాశూన్యమై విషయత్వ
మున్ లేనిదగుచు నాత్మాకారమై తనర్చు। నంతఃకరణ మొక్కయతికి సాక్షాత్కారవిజ్ఞానమునఁ బట్టి వేఱొరులకు। నెఱుఁగంగ
రానిదై యే పాటియుండుట జేసి నీ నిర్గుణ శ్రీవిఖ్యాతి। బహిరంగవీధుల బారకదిరములై యమలంబులగు నింద్రియముల చేత।
నెట్టకేలకైన నెఱుఁగంగనగు గాని। గుణవిలాసివగుచు గొమరుమిగుల। నీగుణవ్రజంబు నేరరా దెఱుఁగంగ। నొక్కమితము లే
కయుంట నీశ॥)క॥ తారా తుషార శీకర। భూరజముల కైన లెక్క బుధులిడుదురు భూ। భారావతీర్ణ వారును। నీ రమ్యగుణంబు
లెన్న నేరరు గణ్యా॥)శా॥ ఏ వేళం గృపఁ జూచు నెన్నఁడు మహాత్మా నీ ప్రీతుం డౌదునంచాద్యుఁడై। నీ వెంటన్ బడి తొంటి కర్మచయముల్ ని
ర్మూలముం జేయుచున్। నీవాఁడై తనువాఙ్మనోగతుల నిన్సేవించు విన్నాణివో। కైవల్యాధిపలక్ష్మి నుద్దవడి తా గైకొన్నవాఁ
డీశ్వరా।)ఉ॥ మాయలు గల్గువారలను మాయలు వెట్టెడి ప్రోడ నిన్ను నా। మాయఁ గలంచి నీ మహిమ మానముఁ జూచెద నంచు
నేరముల్। జేయఁగఁ బూనితిన్ గరుణ సేయుము కావుము యోగిరాజ వా। గ్నేయ దవాగ్నిఁ దజ్జనితకీలము గెల్చి వెలుంగ నేర్చునే॥
సీ॥ సర్వేశ నీ రజోజనితుండ మూఢుండ ప్రభుఁడనో యని వెఱ్ఱి ప్రల్లదమున। గర్వించినాఁడను గర్వాంధకారాంధనయనుండ
కృపఁ జూడు మనుప్రథానా। మహదహంకృతినభోమరుదగ్ని జలభూమి పరివేష్టితాండకుంభంబులోన। నేను జానల మేన నెవ
యున్నొకండ నే నీదృగ్విధాండంబు నేరికైన। సంఖ్య సేయంగరాని విసంతతంబు। నీ లోఁ బరమాణువుల భంగి మెడలి రోమ। వి
వరములయందు వర్తించు విపులభాతి। నెనయుచున్న నీ వెక్కడ నేనెంత కెంత॥)తరల॥ కడుపులోపల నున్న పాపఁడు కాలఁ దన్ని
నఁ గిన్కతో। నడువఁ బోలునె కాఁగి తల్లికి నాథ సన్నము దొడ్డునై। యణగి కారణకార్యరూపము నైనయీ సకలంబు నీ। కడుపు
లోనిది గాదె పాపఁడఁ గాక నే మఱి యెవ్వఁడన్॥) క॥ భూరిలయజలధి నిద్రిత। నారాయణ నాభికమల నాళమున నజుం। డార
య బుట్టెననుట నిజ। మో రాజీవదళాక్ష పుట్టనో పుఁదలంపన్॥)సీ॥ నళినాక్ష నీ వాదినారాయణుండవు జలము నారము జీవ
చయము నార। మందు నీ వుంట నీయందవి యుంటను నారాయణుండను నామమయ్యె। సకలభూతములకు సాక్షివధీశుండ వఖి
ల నిద్రించు నారాయణుండవు। నీమూర్తి యిది నీకు నిజమూర్తియన రాము నళిననాళముత్రోవ నడచి మున్ను। కడగి నూఱేండ్లు వె
దకి నే గాననైతి। నేకదేశస్థుఁడవు గావ నేకరుచివి। జగములోనుండు నీలోన జగము లుండు। నరుఁడ నీ మాయ నెట్లైన నగుచు
నుందు॥)మ॥ వినుమాయీశ్వర వేల్పుల న్వెలుగు నీ విశ్వంబు నీ మాయ గా। క నిజంబైన యశోద యెట్లు గనియెన్ గన్నార నీ కుక్షి
లో। గనెబో గ్రమ్మఱ గాంచె నే భవదపాంగశ్రీ ప్రపంచంబు చ। క్కనలోనా వెలినుండు లోను వెలియా పేక్షింప ధన్యం బ
గున్॥)మ॥ ఒకఁడై యుంటివి బాలవత్సములతో నొప్పారి నీ వంతటన్। సకలోపాశ్రితులై చతుర్భుజులునై సంప్రీతితో గో
ల్పగా। బ్రకటశ్రీ గలవాడవై త్రివిధుల్ బ్రహ్మాండముల్ సూపితో। ల్లకయిట్లొక్కఁడవైతి నీ విధ లీలత్వం బెఱుఁగం దే॥
క॥ ఎఱుఁగని వారికిఁ దోఁపవు। నెఱిఁ బ్రకృతిన్ గేరి జగము నిర్మింపఁగ నా। తెఱఁగున రక్షింపఁగ నీ। తెఱఁగున నబ్రహరింప రుద్రు తెఱఁగున
నీశా॥)క॥ జలచర మృగ భూసుర నగ। కులములఁ జన్మించితీవు కుజనులఁ జెఱుపన్। జెలిమిని సుజనులఁ బనుపను। వలపోయఁగ రావు
నీ విధంబు లనంతా॥)గీ॥ మ్రప్పగొలిపె యోగమాయ నిద్రించెద। వోపరాత్మ భూమ యోగరాజ। యే తెఱంగు లేని యొంత నె

పోల్పనీ హేలనెవ్వఁడెఱుఁగు నీశ్వరేశ॥ సీ॥ అదిగాననిజరూపమున రామకలవంటివై బహువిధ మహిమ మైపిమీప సంజ్ఞానమై
యున్న జగము సత్సుఖబోధతనుఁడవై తుదిలేక తనరుదీవు। మాయచేఁ బుట్టుచు నడఁగుచు లేసంకుచున్న చందంబున నుండు
చుండు। నొకఁడ వాత్మవుఁడవితరోపాధిశూన్యుఁడ వాద్యుఁడవమృతుండవ తఁగుండ। వస్వయంజ్యోతివా పూ
ర్ణుఁడవు పురాణపురుషుఁడవు నిత్యాంత। సౌఖ్యనిధివి నిత్యసత్యమూర్తివి నిరంజనుఁడవీవు కలవజుఁడ నెనిన్ను॥ వ॥ దేవా యిట్టు
వంటి నీవు జీవాత్మస్వరూపకుండవు సకలాత్మలకు నాత్మ యైన పరమాత్మస్వరూపకుఁడవని యెవ్వ రెఱుంగుదురు వారు గురు
రుపవని యెడు దినకరునివలనఁ బ్రాప్తంబైన యుపనిషదర్థజ్ఞానంబను నేత్రంబునం జేసి సంసారమిథ్యాసాగరంబు తరించిన
చందంబున నుండుదురు రజ్జువందు రజ్జువని యెఱింగెడి యెఱుక లేకుండ నయ్యెఱుంగమి నది సర్పరూపంబై తోఁచిన పిదప నెఱిం
గిన వారివలన రజ్జువని తెలుపుచుండ సర్పరూపంబు లేకుండుకైవడి నాత్మ యప్పరమాత్మ యని యెఱుంగరు వారి కయ్యెఱుఁగ
మివలన సకలప్రపంచంబులు గలిగి తోఁచు నాత్మ యప్పరమాత్మ యని యెవ్వ రెఱుంగుదురు వారి కయ్యెఱుకవలన ప్రపంచంబు
లేకుండు నజ్ఞానసంభావిత నామకంబులైన సంసారబంధమోక్షంబులు జ్ఞానవిజ్ఞానంబులలోనివి గావు కావున గమలమిత్రున
కి రాత్రంబులు లేని తెఱంగున పరిపూర్ణజ్ఞానమూర్తి యగు నాత్మయందు నజ్ఞానంబు లేమి బంధంబును జ్ఞానంబు లేమి
మోక్షంబును లేము ఆత్మవైన నిన్ను దేహాదికంబని తలంచియు దేహాదికంబు నిన్నుగా దలంచియు నాత్మ వెలి నుండు నంచు మూ
ఢులు మూఢత్వంబున వెదకుచుందురు వారి మూఢత్వంబు జెప్ప నేల బుద్ధిమంతులై పరతత్త్వంబు గాని జడంబు నని షేధింపుచు
న్న సత్పురుషులు తమతమ శరీరంబుల నిన్ను నరయుచుందురది గావున॥ శా॥ దేవా నీచరణప్రసాదకణలబ్ధింగాక లేకున్న నెం
దే వెంటన్ననునీ మహామహిమ నూహింపంగ నెవ్వారికిన్। నీవారైచను వారిలోనొకఁడనై నినెల్చు భాగ్యంబు గా। కీ వేయెప్ప
టిజన్మమందయిన నుండెం దైవమున్నీశ్వరా॥ తరల॥ క్రతుశతంబులఁ బూర్ణకుక్షివి గావు నీ విటు క్రేపులున్। సుతులునైచను బా
లు ద్రావుచుం జొక్కియాడుచుం గౌతుకస్థితిం జరింపఁగ దల్లులై విలసిల్లు గోవులు గోపికా। సతులు ధన్యత లెట్లు జెప్పఁగ జాలు వా
డ కృపానిధీ॥ క॥ పరిపూర్ణంబు పురాణము। పరమానందంబు నైన బ్రహ్మమె చెలి కాఁ। డగు నరుమనంద ఘోష। స్థిరజనముల
భాగ్యరేఖ చింతింపంగన్॥ సీ॥ ఏకాదశేంద్రియాధీశులు చంద్రుదు లేను ఫాలాక్షుఁ డున్నిట్టి కూడ। ఘనముప్పరము నెడ
పడకనింద్రియపాత్రములనీ పదాంభోజములమరంద। మామృతంబు ద్రావియు నమర నేకైకేంద్రియాభిమానులునయ్యు
నతికృతార్థభావుల మైతిమి పరగ సర్వేంద్రియవ్యాప్తులు నీమీఁద వ్రాల్చితిరుగు। గోపిగోపకజనములగురువిశిష్ట। భాగ్యసం
పదఁదలపోసి ప్రస్తుతింప। నలవిగాదెవ్వరికినెనసంబుజాక్ష। భక్తవత్సల సర్వేశ పరమపురుష॥ శా॥ ఏలా బ్రహ్మపదంబు
వేదములకున్నీక్షింపగా లేని నీ। నీలోకంబున నీవనాంతరమునం దీమందలోఁ గృష్ణ యం। చాలాపాది సమస్తభావములు నీ
యందే సమర్పించి నీ। శ్రీలంబ్రొక్కిన పాదరేణువుల పై వేష్టించినం జాలదే॥ మ॥ నినుహింసించిన పూతనామలకు మున్నీ
మేటి సంకేతమిచ్చితి నీకున్నగ దారపుత్ర గృహగో స్త్రీ ప్రాణదేహాను లెల్లనువంచింపక నిచ్చు గోపకులకున్ లక్షింప నేమి
చ్చెదో। యనిసందేహము దోఁచుచున్నది ప్రపన్నాళీకరక్షామణీ॥ క॥ దేహము కారాగేహము। మోహము నిగళంబు రాగ
ముఖరములురిపు। వ్యూహములు భక్తితో ని। న్నూహింపఁగ నెంతదడవు నోకమలాక్షా॥ గీ॥ ఆశ్రయించు జనుల కానందసం
దోహ। మీకలంచి వివిధ హేలతోడ। న ప్రపంచకుండవయ్యు ప్రపంచంబు। వెలయఁ జేయుదీవు విశ్వమూర్తి॥ క॥ ఎఱిగినవార లె
ఱుంగుడు। రెఱుగన్బహు భాష లేల నీశ్వర నీ సొం। పెఱుఁగను నోవాక్కులకున్। గుఱి సేయం గోలదిగాదు గుణరత్ననిధీ॥
క॥ సర్వము నీవ యెఱుంగుదు। సర్వవిలోకనుఁడవీవ జగదధిపతివిన్। సర్వాపరాధి నన్నున్। సర్వేశ యనుగ్రహించుచ నియెద
నింకన్॥ క॥ జిష్ణునిశాటవిపాటన। వృష్ణికులాంభోజసూర్య విప్రామరగో। వైష్ణవసాగరహిమకర। కృష్ణా పాషండధర్మగృ
హదావాగ్నీ॥ వ॥ దేవా నీకుఁ గల్పపర్యంతంబు నమస్కరించెదనని యివ్విధంబున సంస్తుతించి ముమ్మాటువలగొని పాదంబు
లపైబడి వీట్కొని బ్రహ్మ తన నెలవునకుంజని యెనతని యనుజ్ఞ నంది భగవంతుండైన హరి తొల్లి చెడి తిరిగి వచ్చిన వత్సబాలకుల గ్ర
మ్మరంగ కొని పులినంబుకడ కేత్రైనిట్లు॥ క॥ క్రించుదనంబున నధిపయు। వందించిన యేఁడు గోపవరనందనులా। క్రీడించుక కా
లంబుగ నీక్షించిరి రాజేంద్ర బాలకృష్ణుని మాయన్॥ గీ॥ ఏమహాత్ము మాయనీ విశ్వమంతయు। మోహితాత్మ యగుచు మునిఁ
గియుండు నట్టి విష్ణుమాయ నర్భకులొక్కరో। తెలియకుండిరనుట యేమి కొఱఁత॥ అప్పుడు॥ క॥ చెలికాండ్రాయరు [illegible] లే
యుచటికి నేమంబునఁ గ్రేపులున్। నెలపుల్చి రెనరణ్యభూమివలన నీవచ్చునందాకఁ జల్దులు మీరించుక యెవ్వరు [illegible]

రాలోకింపు రమ్మంచు నా|జలజాక్షుండు నగన్ముఁ జిందిర చటుల సంభాషలన్ డింభకుల్ ॥)వ॥ ఇట్లు బాలకులతోడ వనిఁ గ్రీడించి
వ్వారలకు నజగర చర్మంబు చూపుచు వనంబుననుండి తిరిగి॥)వనమయూరవృత్తము॥ ప్రసన్నపింఛమాలికాప్రభావిభాసితాం
సుఁడుం|బ్రసిద్ధశృంగ వేణునాదపాశబద్ధలోలుఁడుం| బ్రసన్నగోపబాలగీతబాహువీర్యుఁడయ్యు ను|ల్లసించి యేగె గోప|
పల్లెలం గిచూడ నందరున్॥)ఆ సమయంబున॥)క॥ పెనుబాము దమ్ము మ్రింగిన|ఘననందసుతుండు బాముఁ జర్దించి మమ్మున్|
మనిచెన్ నరణ్యములోపల|నని ఘోషించిరి కుమారులా ఘోషములోన్॥)వ॥ అనిన విని నరేంద్రుండిట్లనియె॥) ……… …. …
క॥ కనినది యెత్తి పెంచిన|తనుజన్ములకంటె నందతనయుం డా ఘో|షనివాసులకు మనోరం|జనుఁ డెట్లయ్యెను బుధేంద్ర
చను నెఱిఁగింపన్॥)అనిన శుకుండిట్లనియె॥)సీ॥ అఖిలజంతువులకు నాత్మ వల్లభుఁడైన భంగి బిడ్డలు నిండ్లు పసిఁడి మొదలు|వస్తుప్ర
తేక్యయు వల్లభంబులు గావు సకలాత్మకుండైన జలజనేత్రుఁ| డఖిలజంతువులకు నాత్మ గావున ఘోషవాసుల కెల్ల సువల్లభ
త్వ|మును మికిలొప్పెను మూఁడులోకములకు హితము సేయఁగ జలజేక్షణుండు|మాయతోడ మూర్తిమంతుఁడై యొప్పా
రు|కలఁడ తండు నిఖిలగణములందు|భవవిధాత లెల్లు భావార్థమై సత్వ|ధాతుగణమునందుఁ దనరునట్లు॥) క॥ శ్రీపతిపదమ
ను నావను| ప్రాపించు భవాబ్ధి వత్సపదము గధీరు| లూపించి దాఁటఁ జేసురు|రాపత్పదరహితులగుచు నమృతపదంబున్॥) గీ॥
అఘుని జంపి కృష్ణుఁ డాప్తులు దానును|చల్దిగుడిచి జలజసంభవునకుఁ|జిద్విలాసమైన చెలువు జూపిన కథఁ| జదువ విన్నఁ గో
ర్కెలు ఫలముగును॥)అని చెప్పి మఱియు వ్యాసనందనుండిట్లనియె॥)క॥ రాగంబుల బలకృష్ణులు| పౌగండవయస్కులగుచు బలుబా
లకులతో|నోగంబున బృందావన|భాగంబునఁ గాచి రంతఁ బసువుల నధిపా॥)వ॥ అయ్యెడఁ గృష్ణుండొక్కనాఁడు వేణువు పూరిం
చి బలభద్రసహితుండై గోపకుమారులు దన్ను బహువారంబులు గైవారంబులు సేయ మ్రోలనాలకదుపులనిడికొని నిరం
తరఫలకిసలయకుసుమంబులు మకరందనిష్యంద పానానంద దిందిందిర కదంబంబును కదంబాది నానాతరులతా
గుల్మసంకులంబును కులవిరోధరహిత మృగపక్షిభరితంబును భంగితరససరోగుహ పరిమళ మిళితపవనంబును నైన వనంబు గని
యందు వేడుకం గ్రీడింపఁ దలఁచియుండి వెన్నుఁ డన్నకిట్లనియె॥ శా॥ శాఖాపుష్పఫల ప్రభావనతలై చర్చించిరో దేవ మా|శా
ఖిత్వంబు హరింపు మంచు సుకభాషఁ నీకెఱుఁగింపుచున్| శాఖాహస్తములన్ బ్రసూనఫలముల్ చక్కన్ సమర్పింపుచున్|
శాఖిశ్రేణులు నీపదాబ్జములకాజ్ఞన్ మ్రొక్కెడిన్ జూచితే॥) సీ॥ నిఖిలపావనమైన నీకీర్తిఁ బాడుచు నీకు మ్మోడలు వెంట నేగు
దెంచె|నడవిలో గూఢుండవైన యీశుఁడవని ముసరి కొల్వఁగ వచ్చె మునిగణంబు| నీలాంబరము తోడ నీవు జీమూతమవని నీల
కంఠంబులాడఁ గోణగె|బ్రియము తోఁ జూచు గోపికలచందంబున నినుఁ జూచెనదె హరిణీచయంబు|నీవు విందవనుచు నిర్మలసూ
క్తుల|పలుకుచున్న వి చటపరభృతములు| నేఁడు పిన చగులు నీవు వచ్చితి నన్యులై రిగా దెతలఁచి చూడ॥)సీ॥ నీపాదములు
సోకి నేఁడు నీరు నతృణపుంజంబు తో భూమి పుణ్యయయ్యె| నీ నఖంబులు దాకి నేఁడు నానాలతాతరుసంఘములు కృతార్థంబుల
య్యె|నీకృపాదృష్టిచే నేఁడు నదీశైలఖగమృగంబులు దివ్యకాంతిఁ జెందె|నీ పెన్నురము మోవ నేఁడు గోపాంగనాజనముల పు
ట్టువు సఫలమయ్యె|నని యరణ్యభూమి నంకించి పసులను|మిత్రజనులు దాను మేపుచుండి| నళినలోచనుండు నదులందు గిరు
లందు|సంతసంబుమెఱయ సంచరించె॥)మఱియు నయ్యీశ్వరుండు॥)సీ॥ ఒకచోట మత్తాళియూథంబు ఝుమ్మని మ్రోయం
గ ఝుమ్మని మ్రోయుచుండు|నొకచోట కలహంసయూథంబు గూడి కేంకృతులు సేయం గేంకృతులు సేయు|నొకచోటను
దకేకియూథంబు లాడంగ హస్తాబ్జములు ద్రిప్పి యాడవోడఁగు| నొకచోట వనగజయూథంబు నడవంగ నయముతో మెల్లన
నడవఁ జొచ్చు| క్రౌంచచక్రముఖర ఖగములొక్కొక చోటఁ| బలుక వానియట్ల పలుకుఁ గదసి| పులుల సింహములను బొడగని
యొకచోట|బెదరు చున్మృగములందు దలుచుగూడి॥)మఱియును॥)సీ॥ రా పూర్ణచంద్రిక గా గౌతమీగంగ రమ్ము భగీరథ రాజత
నయ|రా సుధాజలరాశి గా మేఘమాలిక రమ్ము చింతామణి రమ్ము సురభి | రా మనోహారిణి రా సర్వమంగళ రా భారతీదేవి
రాధరిత్రి|రా శ్రీమహాలక్ష్మి రా మందమారుతి రమ్ము మందాకిని రా శుభాంగి|యనుచు మఱియుఁ గలుగు నాఖ్యలుగల గోవు|ల
డవిలోన దూరమందు మేయ|ఘనభక్తిగభాషఁ గడు నొప్పఁ జీరునా|భీరజనులు వ్రేఁగఁ బెంపు నెగడ॥) క॥ కాంతారవిహరణ
ము॥ శ్రాంతుండై గోపకాంతశయనుండగుఁ డన్|సంతుష్టిఁ బొందఁ జేయుచి| రంతరకరచరణ సుత్మ వాహులనధిపా॥)క॥ పా
డుచు నాడుచు మచ్చటలాడుచు నొండొరుల దాఁకి నా పుంగవిభి| ట్టాడుచుఁ జేతులు వ్రేయుచుఁ| గీడింతురు నగుచుబలుఁ
డు గృష్ణుఁడు నొకచో ॥)ఇవ్విధంబున॥)సీ॥ వేదాంతవీథుల విహరించు విన్నాణి విహరించు కాంతారవీథులందు|ఫణిరాజశ

య్యపై బవళించుసుఖభోగిపల్లవశయ్యలఁ బవ్వళించు। గురుయోగిమానసగుహలఁ గ్రుమ్మరుమేటి గ్రుమ్మరు నద్రీంద్ర గుహలలోన। గములతోడఁ జెలంగికడ డయ్యువతురుఁడాభీరజనులతోడఁ జెలఁగి డయ్యు। నఖిలలోకమునకు నాశ్రయుండగు ధీరుఁ డలసితరుల నీడ నాశ్రయించు। యాగభాగచయము లాహరించు మహాత్ముఁ డడవిలో ఫలములాహరించు॥ అనుచు యుండె॥ సీ॥ అలసి పోఁ గొండొకయెడ మోదమున వీఁపులెక్కించుకొని పోవు ...

బునిఘ దురు కొండ ... కలిగి, చెమరించియున్న నో జిగురుటాకులఁ గొని ... ఉత్సహించి ... లు

...ఁడయ్యెక గొండెలుపసులలో ... రతిబాంధవమున। గోపవరులు ... మాధవునకు ...

గార్దభాకారుండైన ధేనుకాసురుని వధ

మార్గములను। బసులు సేవించుభవములఁ జేసి। పాపసంచయములు భస్మములుగ॥ ... శ్రీరాముఁ డా ... యుండై ... గోపాలుండు ... జూచియిట్లనియె॥ క॥ ... పరమపతి దాసుపతి। ... ఫలసహితమై ... ధేనుకుఁడు ... ॥ వ॥ ... గోపాలకులు ...

... సమానసత్వసమేతులై నిజజాతులుం దానును మనుష్యులం బట్టి ... బరువులు ...

... సంబ్యాతంబులుగ గలవు ... ॥ క॥ ... ఫలములు ... దొంగిలి ... బలభద్రుఁడు ... సంబ్రమింప ... ॥ క॥ తత్తఱము ... బలభద్రుఁ ... భుజబలసం ... కుర్వు ... భ ... మహాసారాల్పెన్॥ వ॥ ... మ॥ పదవిక్షేపములన్ సవృత్తధరణీభాగంబు గంపింప ... తురగ ... నొక్కటఁ ... ... రాముఁడు ...

మ్ముదన్నె వెసనై ... కోరంబుగన్॥ క॥ వ ... రాముని ... కలఁచు ... జూచి ... ॥ వ॥ అంత బలభద్రుండు రౌద్రా కారంబున గార్దభాసురుపదంబులు నాలుగు ... బట్టి ... త్రిప్పి ... జేసె॥ మ॥ ఒక తాళాగ్రముదా ... తాళాగ్రము పైఁబడెన్ ... తాళాగ్రముపై ... గొట్టి ... ముదాక ... చందంబునన్॥ ఉ॥ తంతువులందు ... త్యము ... జగదీశుఁడు ... పై ... తన ... బంధులు ... ॥ క॥ బలకృష్ణులు ... దైత్యభటుల ... శిఖరంబుల ... ॥ ... అలమున ... దైత్యతనుఖండములన్। గలితమై ... జలధర। మాలావృతమై ... ॥ క॥ ... వనము ... ఫలములు ... ॥ వ॥ ఆస ... వానలు ... గోపసమూహంబు ... గోపగణంబులం బిల్చుకొని ... ॥ ఉ॥ గోపదరేణుపంకిలితకుంతలబద్ధ ... పింఛము ... దృష్టిల సమ్ముఖ ... గోపజనులాలిత వేణురవ ... రాముని ... గోపసతులు ... యనోత్సవము ... ॥ గీ॥ ... కమలము ... వియోగతాపం

గోపాలకృష్ణుండు కాళియమర్దనము గావించుట.

బు మానిరి। గోపకాంతలెల్ల గోరుతలలర॥ వ॥ ఇట్లు గోపకులాదరంబున ... చుండ శ్రీదామ ... డైన ప్రౌఢగోష్ఠంబు ప్రవేశించె నంత ... జలములవలన ... వేళ ... వించిరి వారును ... గంధంబులు ... చేతులంబట్టుకొని ... పాపన్నంబు ... లైనయన్నంబులు ... ॥ సీ॥ ఒకనాఁడు బలభద్రుఁ డొక్కఁడు రాకుండ గోపాలకులు దానుఁ గూడి ... గోవులును గోపకులు ...

తోయముఁ ద్రావి ప్రాణానిలంబున బాసి పడిన। యోగీశ్వరుండును యోగివంద్యుండు కృష్ణుండు ఈక్షణామృతధార లెలమిఁ గురి
సి పసుల గోపకులను బ్రతికించె మరలంగ। వారు దమకుఁ గృష్ణువలన మరలఁ। బ్రతుకు గలిగె ననుచు భావించి సంతుష్ట। మానస
ములఁ జనిరి మానవేంద్ర॥(క॥ కాళియఫణిదూషితయగు। గాళిందిఁ బవిత్రఁ జేయఁగా నుత్సుకుఁడై। కాళిందీజలమధ్యుఁడు। కా
ళియు వెడలంగ నడఁచెఁ గౌరవముఖ్యా॥(వ॥ అని యనయ్యగాధజలంబువలన మహాప్రభావుం డెట్టి నేర్పున సర్పంబు దర్పంబు మాపి వె
డలించె నది పెద్దకాలంబు వ్యాళి మేలయుండె నెఱుఁగింపుము॥(క॥ తొల్లి యలఁగా చేసినందుకు। చల్లనిచరితామృతంబు గ్రోలన
నోపఁ జెవులకు। జొల్లంపుటిసిపిగిల్లునె। వెల్లులకై ననుఁ దలఁపవి ప్రవరేణ్యా॥(అని యశుకుండిట్లనియె॥(సీ॥ మానవేశ్వర యొక్క
మడుఁగు కాళిందిలోఁ గలదది యెప్పుడుం కాళియాహి। విషవహ్నిశిఖలచే వేల్చుచుండును మీఁద బరితెంచు నంతనఁ బక్షులైన।
బడి మృతిఁ బొందుచుండు నింగికేఁకిరియుక్తపవనంబు సోకినఁ బ్రాణులెవ్వి। యైన నప్పుడె చచ్చునట్టి యా మడుఁగులోనుదకంబు పొం
గుచునుడుకుచుండు। జూచి వెఱఁగందికుజనుల సుఖ్యకఁ జేయ। నవతరించినబలుమీఁద దాగ్రహించి। భుజగవిషవహ్నిదోషం
బు పొలియఁ జేయ। సుజలగాఁ పింపఁ దియ్యావదిఁ జూతుననుచు॥(వ॥ కృతనిశ్చయుండై పూర్వజన్మభాగ్యంబు నందన చరణసంస్పర్శ
నంబునకు యోగ్యంబైతత్సమీపంబున విశాలవిటపశాఖాకదంబంబుతో నున్న కదంబభూజంబు నెక్కి॥(మ॥ కటిసూత్రంబు
బిగించి ఇంచుమించుగ గొప్పబంధించి వినో। స్తటసంస్ఫాలనమాచరించి చరణద్వంద్వంబు గీలించి। తుంటశాఖాగ్రము
మీఁదనుండి యుఱికెన్ గోపాలసింహంబు ది। క్తటముల్ మ్రోయ హ్రదంబులో గుభగుభధ్వానంబు నానంబుగన్॥(ఉ॥
భూరిమహాప్రతాపపరిపూర్ణ భయంకర గోపబాలక। ఈరితపాతవేగపరిటీకృతమర్దిత భీషణోర్మి సం। పూరితమై వడిం గ
లగి పొంగి ధనుశ్శతమాత్ర భాగవి। స్తారము బొందె నమ్మడుగు తప్తపయఃకణబుద్బుదోగ్రమై॥(శా॥ పాఠీనాకృతిఁ దోయ
రాశిని మును భాసిల్లి మున్నాథ్యుఁడై। కాఠిన్యక్రియ నీమనేర్పు దనర్పంగ్ మిక్కిలి భుజంగేంద్ర హృత్ప్రేతాగ్రంబున రోషవ
హ్ని లెగయన్ భీమంబు గానీ దెను। ల్లుంఠోత్తుంగతరంగమై మడుగు మర్లోక్యంబు గా బాహులన్॥ అసమయంబున॥(శా॥
బంబుంబు కొఁడు పీఁడు నామడుగు విభ్రాంతోచ్ఛలత్పూర్ణకల్లోలంబై కలగన్ జరించెనిట నేలోనుంటఁ జూడండు। మత్తీక్ష్ణా
క్షిబపశాలమస్సహా విషాగ్నిజ్వాలలన్ భస్మమై। కూలంజేసెద నేఁడు లోకులకు నాకోపంబు దీపింపగన్॥ అని తలంచి విజృంభించి॥
ఉ॥ ఘోరవిషానలప్రభలు గొబ్బునఁ గ్రమ్మఁగ సర్వసైన్య వి। స్ఫారుఁడు గాళియోరగుఁడు పారి వడిన్ గఱచెన్ బయోధరా। కా
రు బయో మహాసుభయకంపవిహారుని హాగభీరునా। భీరకుమారు వీరు నవపీతశుభాంబరధారు ధీరునిన్॥(క॥ కఱచి పెఱతిరవక్ర
మాడ్కి యును। వెఱవక నిజవదనజనితవిషదహనశిఖల్। మెఱయ తనని డదయోడలను। నెఱి హరి బెనఁగొని యె భుజగనివహాప
తివడిన్॥(వ॥ ఇట్లు భోగిభోగవేష్టితుండై చేష్టలు లేనివాని తెఱంగున గానంబడుచున్న ప్రాణసఖునిం గనుంగొని తత్ప్రభావం
బు లెఱుంగక తత్సమర్పితధనదార మనోరథమానసులు గావున॥(చ॥ అదె మన కృష్ణునిం గఱచె నంతట బోక భుజంగమంబు మ
ర్మనమున మేనుఁ జుట్టుకొని మానక యున్నది యింక నేమి సే। యుదమెటు సొత్తమే పురుషులో పుమకేయహి నడ్డపెట్టనే। య్యా
డిసము పాయమంచుఁ బడి రార్తరవంబులఁ దూలి గోపకుల్॥(క॥ గోపకుమారక శేఖరు। నేపున సర్పంబు గఱచుట చీక్షించి వగన్।
మేపులు మఁదోలఁగి గోవులు। వాపోవుచునుండె వృషభవత్సంబులతోన్॥(క॥ భూతములు వణఁకెనుల్కా। పాతంబులు మింట
గానఁబడె ఘోషములో। ప్రేతలు మనుగోపకసం। ఘాతములకు నదరె నుగడ కన్నులిలే శా॥(వ॥ అంత నా దుర్నిమిత్తంబులు పొడ
గని బెగడుం గదిరిన చిత్తంబులను త్తలపడుచు మఁదసున్ననందయశోదాముల్లై న గోపగోపికాజనంబులు హరి దిశ సరియె ఱుంగ
క గోపాలగోగణపరివృతుండై న కృష్ణుండెక్కడనై నంజిక్కునో యంపుననిపొక్కుచుం బెక్కువలైనమక్కువలు చెక్కులొ
త్తనొక్కఁ బెట్ట బాలవృద్ధసమేతులై మహాఘోషంబున నా ఘోషంబు వెలువడి॥(క॥ వారిబ్బంగి నెఱుంగని। వారై హరిజా
డబోవవడి గొనిన గుచులన్। వారింపఁ డయ్యె రాముఁడు। వారిని హరిలావెఱుంగువాఁడయ్యు నృపా॥(వ॥ అంతలోన వారును
గాంతారమార్గంబువట్టి పోవుచు నెడనెడ గోపగోప్పదంబుల సందులనంతనంత నక్కడక్కడ కీయవాంకుశకమలకులిశచ
క్రచాపకేతనాదిరేఖాలంకృతంబులై మార్గాభరణంబులై న హరిచరణంబుల జాడఁ గని చొప్పు సప్పకచని మర్గటంబైన య
మునాతటంబు చేరి వారి మధ్యంబున నితరులకసాధ్యంబైన సర్పంబుచేత కాటుపడి దర్పంబు చూపక భోగిభోగపరివృతుండైన
శ్రీకృష్ణునిం గని కృష్ణకృష్ణ యని విలాపంబులుదాపంబులం బొందుచు దత్కాలంబున నంప్రతికూలంబయ్యెననుచు దైవంబు దిట్టు
గోపికలును గోపికలుంగలసి మే తలుడిగి తెప్పు నిడకక మసింద మకచూచుచునో [illegible]

యశోదం బట్టుకొని విలపింపుచు కృష్ణు నుద్దేశించి యిట్లనిరి॥ సీ॥ ఎమఱువచ్చినఁ జాల నెదురుగాఁ జనుదెంతు వేమఱువచ్చిన నేఁ డేల రావు। పూవినఁ గృపతోడఁ జూచుచుందువు నీవు పూవినఁ గనువిచ్చి చూడ వేల। డాసిన నలుకలేక డాయంగ వచ్చిన నేటికి డాయవిచటఁ। జేటిన నోయని చెంతకేఁగి పలుకుదు మిది యేమి పిలిచిన నెలుఁగు సూప। తలపు సేయుదు వంతతఁ బాయని మించువు। తలఁప సేయవేమి తలఁపవకట। యనుచు భక్తి వివశులై పడి। వ్రేత లెల్ల వాడ వివశులై రి॥ వ॥ ఆ సమయంబున నంద యశోదాదులు హరిం జూచి యనేకంబులు సశోకంబున నిట్లనిరి॥ క॥ విషకుచ యగు గయ్యగురక। విషకుచ దుగ్ధంబు త్రావి విష విజయుండవై। విషరుహలోచన యమ్మృత। విషయుండగు నీకు సర్పవిష మెక్కెఁ గదా॥ క॥ కట్టా క్రూర భుజంగము। గట్టలుకఁ గఱ్ఱని న్నుఁ గఱవ గరపి విధి నేర్తో। పుట్టిరి నేర్తో పాపపు పిడి। బట్టీ మాముదలఁ జికాకు పలవించితి నేర్తో॥ క॥ పన్నగము మమ్ముఁ గఱువక। నిన్నేటికి గఱచె పట్టె నెమ్మిఁ గలిగినీ। వున్నను సుఖము రక్షింతువు। నిన్నుం రక్షింప నేము నేరము తండ్రీ॥ ఉ॥ చూడవ దేమి గారవపు చూపు లసమ్మ్య సఖాలితో డమా। యాడవదేమి సుర్మ్యముగ నందెలు పాదములందు మ్రోయ నే। డాడవ దేమి నర్తనములవ్వల మ్రోలను గోప కావళిన్। గూడవ దేమి సవ్వలను గోపకుమారవరేణ్య చెప్పుమా॥ సీ॥ శ్రవణరంధ్రంబులు సఫలత బొందంగ నెలమి భాషించు వారెవ్వరింకఁ। గరచరణాదులకలిమి ధన్యత నొందనెగఁ పై బ్రాకువారెవ్వరింక। నయనయుగ్మంబులు స్నేహ ఘములు గానవ్వులు చూపువారెవ్వరింక। జిహ్వలు గౌరవ శ్రీఁ జేర బాటలఁ గొనబరికించువారెవ్వరింక। నంద్రి నీవు సర్పవిషము పైయున్న నిచట మాకుఁ బ్రభువు లెవ్వరింక। మరిగి పాయలేము మాకు నీతోడిదలోకి మీవు లేని లోక మేల॥ వ॥ అని యొండొరులం బట్టుకొని విలపించుచుం గృష్ణుని తోడనె మడుగుజొత్తుమనుచు కృష్ణవిరహ వేదనానలభారతప్తులై మడుఁగు జొరంబోవుచున్న వారలం గనుంగొని భగవంతుండైన బలభద్రుండు మీరు మీ దెలుగరు ధైర్యంబు విడుచుట కార్యంబు గాదు సహించి చూడుఁడనుచు వారించె వారింది॥ క॥ తనుగూర్చి యివ్విధంబున। వనితలు బిడ్డలును దారు వాపోయెడి ఘో। షనివాసులఁ గని కృష్ణుండు। మనుజుని క్రియ నొకముహూర్తమాత్రము జరిపెన్॥ శా॥ అంతన్ గృష్ణుఁడు మేను బెంచ భుజగుండా వృత్తులన్ బాసి తా। సంతప్తాయత భోగుఁడై కటచు బల్పాలించి నిట్టూర్పుతో। శ్రాంతుండై తలలెత్తి మర్విషము నాసాపీథులం గ్రమ్ముచు। శ్చింతన్ దిక్కులు సూచుచున్ దలగి నిల్చెన్ ధూమ కాపాకృతిన్॥ చ॥ వెఱపున లేని మేటి బలువీరుఁడు కృష్ణుఁడు పాంరుఁడాక్క చేజఱుఁ విఖగేంద్రు చందమున చక్కనఁ బాదలు పట్టె కన్నులన్। జోఁక కొఱమర్వి షానలము జొబ్బిలుచుండగ యెత్తి లీలతో। జిఱజిఱ ద్రిప్పి వైచెఁ బరిశేషిత దర్పను క్రూరసర్పమున్॥ వ॥ ఇట్లు వేగంబున నాగంబు వీచి వైచి జగజ్జెట్టియైన నందు నిపట్టి రెట్టించిన సంభ్రమంబున॥ సీ॥ ఘనయమునా నదీకల్లోల ఘోషంబు సరసమృదంగ ఘోషంబు గాఁగ। సాధుబృందావన చరచంచరీక గానంబు గాయక సుగానంబు గాఁగ। కలహంస సారస కమనీయ మంజుశబ్దంబులు తాళ శబ్దములు గాఁగ। దివి సండి వీక్షించు విబుధగంధర్వాదిజనులు సభాసీన జనులు గాఁగ। పద్మరాగాది రత్న ప్రభాసమాన। మహిత కాళియ ఫణి ఫణా మండపమున। నళినలోచన విఖ్యాత నర్తకుండు। నిత్యనైపుణమున జేసె నృత్యమపుడు॥ శా॥ ముల్లోకములున్న గౌరవముతో గోపాకృతిన్ సున్నయా। రక్షోహంత పడిన్ మహోగ్ర ఫణి ఫణాగ్ర ప్రదేశంబుపై। నక్షీణోద్ధతి నాడుచుం బాడుచున్ జెలఁగెన్ హాసంబుతోడం బద ప్రక్షేపంబులు సేయుచు గేళి గతులన్ బ్రాణైకశేషంబుగన్॥ క॥ ఘనతర సుషిరానక। స్వనములతో సిద్ధసాధ్య చారణ గంధర్వ నిలింప మునిసతులు చయ్యన గురిసిరి విరుల వానలాడుచు హరిపై॥ వ॥ ఇట్లు ముష్టజనదండధరావతారుండైన హరి వడిగలిగిన పడగలమీద తాండవంబు సలుప బెండు పడియొండొంటి ముఖంబుల రక్తమాంసంబులు ఉమియుచు గన్నులవిషంబు గ్రక్కుచు నుక్కు చెడి దిక్కు దిక్కులు చూచుచుం గంఠగత ప్రాణుండై ఫణీంద్రుండు తన మనంబున॥ ఉ॥ వేలుపు లావు చెడి వేదనఁ బొందుచు నా విషానల। జ్వాలలు సోకినంతట నెచట్టురు నెడి వియేమి చోద్యమా। భీలవిషాగ్ని హేతి భయముడకునోర్చియు గ్రమ్మ అంగనీ। బాలుఁడు మత్ఫణాశతము భగ్నముగా వెస ద్రొక్కియాడెడిన్॥ క॥ ఈతఁడు సర్వచరాచర। భూతేశుఁడు పరమయోగి పురుషుఁడు సేవా। ప్రీతుఁడు శ్రీహరి యనుచుని। భీతిన్ శరణంబు వేడె బిట్టుల సన్నృపా॥... ......

కాళియుని భార్యలైన నాగకాంతలు స్వామిని స్తోత్రము చేయుట.

వ॥ ఇట్లు క్రూరంబులైన హరిచరణ ప్రహారంబులం బడగలు డిసినొచ్చి చచ్చిన క్రియం బడియున్న పతిం జూచి నాగకాంతలు మురంతంబైన వింతాభరణంబు విశ్వ లెల్లను నెవ్వగల నెల్లం బోయి పల్లటిల్లిన యుల్లంబుల॥ ఉ॥ కచబంధంబులు వీడ భూషణములాఁచిపిపడఁగా దిగెలుగా। సుచయుగ్మంబుల ... జారఁగా। ప్రచుర భ్రాంతిఁ గ్రంగి ముంపబరు

సిద్ధ్యాలావలిం గొంచు నుగ్రాస్యు చుభక్తిం బనికాంచి రాగుణమణిక గోపాలచూడామణీ॥) వ॥ అని దండప్రణామంబు లాచ
రించి నిటలతటఘటితకరకమలలై యిట్లనిరి॥) క॥ క్రూరాత్ముల దండింపఁగ। ధారుణిపై నవతరించితనకెడ నీకీ। క్రూరాత్ము నిదం
డించుట। క్రూరత్వము గాదు సాధుగుణము గనాథా॥) క॥ పగవారిసుతులయందును। బగయించుక లేక సమతఁ బరగెడి నీకుం
బగగలదె ఖలుల నడచుట। జగదవనము కొఱకుగాదె జగదాధారా॥) క॥ నిగ్రహమె మనుము విషాస్యుల। నుగ్రుల శిక్షించుటెల్ల
నూహింపఁగ హా। నుగ్రహము గాక మాకీ। నిగ్రహము విషాస్యభావనిర్గతిఁ జేసెన్॥) ఉ॥ ఎట్టి తపంబు చేసెనొకొ యెట్టి సుకర్మ
ములాచరించెనో। యెట్టి నిజంబు బల్కెనొకొ యీ ఫణి పూర్వభవంబునందుము। న్నెట్టి మహానుభావులకు నెన్నఁడు చేరువ
గాని నీవు నేఁ। డిట్టి వినోదలీలఁ దల లెక్కి నటించెద వీ ఫణీంద్రుపై॥) మ॥ బహుకాలంబు తపంబు చేసి వ్రతముల్ పాటించి కా
మించినీ। మహనీయోజ్జ్వల పాదరేణుకణసంస్పర్శాధికారంబు శ్రీ। మహిళారత్నము తొల్లి కాంచె నిదె నేఁడుం బేమియుక్
రేకినీ। యహినీపాదయుగాహతిన్ బడసె నేఁడత్యద్భుతం బీశ్వరా॥) ఉ॥ ఒల్లరు నిర్జరేంద్రపద మొల్లరు బ్రహ్మపదంబు నెం
గా। నొల్లరు చక్రవర్తిపద మొల్లరు సర్వరసాధిపత్యముల్। నొల్లరు యోగసిద్ధిమకి యొందు భవంబుల నొందనీని నీ। పల్లవితాం
ఘ్రిరేణువుల సంగతి నొందిన ధన్యులెప్పుడున్॥) క॥ ఘనసంసారాహితులగు। జనులాకాంక్షింపఁగడు నశక్యంబగు శో। భన
ముసమతుంబు ననహి। గని యొందామసుఁడు దోషకలితుండయ్యున్॥) వ॥ దేవా సకలపురుషాంతర్యామిరూపత్వంబు వలన
బురుషుండవయ్యు నపరిచ్ఛిన్నత్వంబు వలన మహాత్ముండవయ్యు నాకాశాదిభూతసమాశ్రయత్వంబు వలన భూతవాసుం
డవయ్యు భూతమయత్వంబు వలన భూతశబ్దవాచ్యుండవయ్యు గారణాతీతత్వంబు వలన పరమాత్ముండవయ్యు జ్ఞానవిజ్ఞాన
పరిపూర్ణత్వంబు గలిగి నిర్గుణనిర్వికారంబుల వలన బ్రహ్మంబవయ్యు బ్రకృతిప్రవర్తకత్వంబు వలన ననంతశక్తివై అప్రాకృ
తుండవయ్యు గాలచక్రప్రవర్తకత్వంబు వలనఁ గాలుఁడవయ్యు గాలశక్తిసమాశ్రయత్వంబు వలనం గాలనాభుండవయ్యు
సృష్టిజీవనసంహారాదిదర్శిత్వంబు వలనం గాలావయవసాక్షివయ్యు నొప్పు నీకు నమస్కరించెదము మఱియును॥) సీ॥ విశ్వం
బు నీవయ్యు విశ్వము జూచుచు విశ్వంబు సేయుచు విశ్వమునకు। హేతువవై పంచభూతమాత్రేంద్రియములకు మనఃప్రాణబు
ద్ధిచిత్తముల కెల్లనాత్మవై మొనసి గుణంబుల నావృతమగుచు నిజాంశభూత। మగు నాత్మచయమున కనుభూతి సేయుచు మూ
ఢుహంకృతుల చే ముసుగువడక। నెఱి ననంతుఁడవై దర్శనీయరుచివి। కారసూక్ష్ముఁడవై నిర్వికారమహిమఁ। దనరి కూటస్థుఁ
డన సమస్తంబు నెఱుఁగు। నీకు మ్రొక్కెద మాలింపు నిర్మలాత్మ॥) వ॥ మఱియు సకలంబు లేక సర్వంబు నెఱుంగు నించుక యెఱుం
గునించుక బద్ధుండ విముక్తుండొకండ నేకుఁడ ననుని వి మొదలుగాఁగల వాదంబులు మాయవలన ననురోధింపుచుండుగావున నా
నా వాదానురోధకుండవయ్యు నభిధానాభిధేయశక్తిభేదంబు వలన బహుప్రభావప్రతీతుండవయ్యు చక్షురాదిరూపంబు
ల వలన ప్రమాణరూపకుండవయ్యు సిరసేతుజ్ఞానంబు గనిమింగవివయ్యు వేదమయ నిశ్వాసత్వంబు వలన శాస్త్రయోనివ
య్యు సంకర్షణవాసుదేవప్రద్యుమ్నానిరుద్ధరూపంబుల వలనఁ జతుర్మూర్తివయ్యు భక్తజనపాలకుండవయ్యు నంతఃకరణప్ర
కాశత్వంబు గలిగి నీవ సజ్జనఫలప్రదానంబు కొఱకు గుణాచ్ఛాదకుండవయ్యు వృత్తివిపర్తనంబుల గానఁదగిన గుణంబులకు సా
క్షివై యొరుల కెఱుంగరాని నగోచరుండవయ్యు దరిగింప గాని సెంపువలనన వ్యాహతవిహారుండవయ్యు సకలకార్యహే
తువవయ్యు నంతఃకరణప్రవర్తకత్వంబు వలన హృషీకేశుండవయ్యు ను సాధనవశంబు గాని యాత్మారామత్వంబు వలన ముని
వయ్యు నధికసూక్ష్మగతుల నెఱుంగుచు నెందుం జెందక నీవు వశ్యంబుగాక యు విశ్వంబు నీవయయ్యు సువిశ్వభావాభావసం
దర్శనంబు సేయుచు విద్యావిద్యలకు హేతువైన నీకు బ్రణామంబు లాచరించెద మవధరింపుము॥) క॥ లోకజనస్థితిలయములు।
గైకొని చేయుచు త్రిగుణకలితుఁడవై కాలా। కాలమున మోఘశ్రీకలితుఁడవగుచు నిచ్చ జెందక నీశా॥) క॥ ఈ శాంతలు
గాని తనువు। లీశా యీ మూఢజాతు లీసజ్జాతుల్। నీ శాంతతనువులందు బ్రకాశింతువు ధర్మహితముగా సుజనులలోన్॥) ఉ॥
నేరము లెన్న నెక్కుడివి నేముదలంచు దలంపులందు లో। నేరుపులున్న వే సుతుల నేరమిఁ దండ్రులు ద్రోచిపుచ్చరే। నేరము
సేయువారి ధరణీపతు లొక్కొకమాటు గావరే। నేరమిగల్గు మద్విభుని నేఁడిటు గావఁగదే కృపానిధీ॥) శా॥ బాలుం డీతఁడు మంచి
వాఁడనుచు జెప్పన్ రాము ప్రారుండు। ముక్కోలుండౌటయునైన నేము సుభగశ్రీ బాసి వైధవ్యము। ప్తాలంకారము బొందనో
పొదను నాథాలాప మాలింపవే। చాలున్నీపదతాండవంబు పఱిభిక్షం బెట్టి రక్షింపవే॥) సీ॥ అనలమయ్యె భోగమిదే యీడలల
స్నియు వ్రస్సె జ్రుంబుముల్। రాకలనోకలన్ బొలిసె రాయడి పెట్టక మాని జేసుపై। నీకరుణాకటాక్షములు నిల్వఁగ దేతగ

నోనేను స్తుతులో । కైకశరణ్య యోయభయకారణ యోకమలాక్ష మోహరా ॥ గీ॥ మమ్ము(బెండ్లి సేయుము మా ప్రాణవల్లభు । ప్రాణమిచ్చి కావు భక్తవరద । నీవు సేయు పెండ్లి నిత్యంబు భద్రంబు । పిన్ననాటి పెండ్లి పెండ్లి కాదు ॥ ఇంద్రవజ్రము॥ నీయానవయో వ్వారిని నిగ్రహింపం । డాయుగ్రపాపాకృతి నంతడించెన్ । నీయాజ్ఞలో నుండెడు నేటనుండిన్ । మాయీశు ప్రాణంబులు మాకునీవే ॥ వ॥ అనియిట్లు తనపెనిమిటి బ్రతుకుం గోరెడి భుజగసతుల యంజలి శరణాగతవత్సలుండైన పుండరీకాక్షుండు కరుణించి చరణఘట్టనంబు చాలించి తలంగిన నెట్టకేలకు బ్రాణేంద్రియంబులు మరలంబడసి చిదిసిన లగిన తలలు సవరించుకొని వగపు గదుర భుజగపతి జలజనయనునికి నంజలి చేసి మెల్లన నిట్లనియె ॥ చ॥ మలకలు మాప్రచారములు మాముఖముల్ విషవహ్నిఘోరముల్ । ఖలులము రోషజాతులము గర్వుల మేమొక మంచివారమే । నళినదళాక్ష ప్రాణులకు నైజగుణంబులు మాననేర్చునే । వెలయ వికారములు ఇంతలె మేలోనరించితీశ్వరా ॥ సీ॥ వివిధ భావాకారవీర్య బీజాశ్రయ జనయోనియుతముగా జగములెల్ల । నీవ చేసితి మున్ను నేమా జగంబులో సహజకోపనులము సర్పములము । దుర్వారమైన నీతోరంపుమాయ నే మెటిగెదా ముదుపని నెంతవార । మంతకు గారణమఖిలేశ్వరుండవు సర్వజ్ఞుడవు నీవు జలజనయన । నాకిచ్చ దేనియు నన్నుం జినమువుడు నన్ను । నిగ్రహించెదవేని యనుగ్రహింపు । మింక సర్వేశ మాయిష్ట మెందుగలదు । చిత్తమందున్న క్రమమునం జేయదగును ॥ క॥ నా పుణ్యమేమి జెప్పను । నీపాదరజంబు గంటి నేసన కామల్ । నీపాదరజము గోరుదు । రేపవమందున్న నైననిట మేలు హరీ ॥ వ॥ అనివిన్నవించిన గాళియు పలుకులు వినవధరించి కార్యమానుసుండైన సర్వేశ్వరుండతని కిట్లనియె ॥ క॥ గోవర్గముతో మనుజులు । ద్రావుదురీ మడుగునీరు తగదింకుండన్ । నీవును నీ బాంధవులును । నీవనితలు సుతులు జనుడు నేడంబుధికిన్ ॥ క॥ నిను నే శాసించిన కథ । మనమున జింతించి రేపుమాపును గీర్తిం । చిన మనుజులు నీభయమున । విను మెన్నడు బొందరెందు విషపీడ యమితోన్ ॥ చ॥ ఇది మొదలెవ్వరైన నరులీ యమునానది నీహ్రదంబులో । వదలక దోగి నన్నుపవాసముతో డదలంచి కొల్చుచున్ । గదలక దేవతాదులకు గాజలతర్పణమాచరించిరే । సదమల చిత్తులై దురితసంఘము బాయుదు రాక్షణంబునన్ ॥ గీ॥ గరుడభీతి రమణకద్వీప మొల్లక । మడుపు జొచ్చితీవు మత్పదాబ్జ । లాంఛనములు నీతలలనుంటం జూచి యా । పక్షిరాజు నిన్ను బట్టడింక ॥ వ॥ అనియిట్లు విచిత్ర విహారుండైన గోపాలకృష్ణకుమారుండానతిచ్చిన నీయకొని చయ్యన నయ్యాహీంద్రుండు తొయ్యలులుం దానును నెయ్యంబున నయ్యీశ్వరునకు నవ్య దివ్యాంబరాభరణరత్నమాలికానులేపనంబులు సమర్పించి తెటికండంబులకు దండయగు నీలోత్పలంబుల దండ నిచ్చి పుత్రమిత్రకళత్రసమేతుండై బహువారంబులకై వారంబు చేసి వలగొని మొక్కి లేచి వీడ్కొని రమణకద్వీపంబునకుం జనియె నిట్లు ॥ క॥ వారిజలోచనుడెవ్వరు । వారింపగలే

❖ కాళియుని పూర్వకథ. ❖

నిఘనిని వాసత్వంబున్ । వారించిన యమునసుధా । వారింబోలుపారు నెల్లవారికి బ్రియమై ॥ వ॥ అనిన విని మునీంద్రా యేమి కారణంబున కాళియుండు భుజగనివాసంబయిన రమణకద్వీపంబు విడిచె నతండొక్క గుండును గరుడున కేమి వలంచెనని నరవరుండడిగిన మునివరుండిట్లనియె ॥ సీ॥ సర్పభీరువులైన జనులెల్ల నెలనెల సరసభక్ష్యములు వృక్షముల మొదల । సర్పంబులకు బెట్టసర్పంబులును మున్ను సర్పాంతకుడు దమ్ము జంపకుండ । బ్రతిమాసమును నవభాగభక్ష్యంబులా పక్షిరాజునకిచ్చి బ్రతుకుచుండ । విషవీర్యమద్యదావిష్టుడై కాళియుడహికులాంతకుని పాలపహరించి । యీకతన పాలిభాగంబులెల్ల దినిన । వినిఖగేంద్రుడు కోపించి వీనితలలు । వ్రేటి చెండాడి భోగంబు చించివైచి । ప్రాణములబాపి వచ్చెద బట్టియనుచు ॥ క॥ అతికనకనకసన్నిభ । పతుయు గోద్ధూత ఘోరపవమానమహా । విక్షేపకంపితానే । కక్ష్మాధరేంద్రుడగుచు గరుడుడు వచ్చెన్ ॥ ఉ॥ వచ్చిన సర్పవైరిగని వ్రాలక లేచి మహాఫణావళుల్ । విచ్చి దృగంచలంబులన విషాగ్నికణంబులు రాలగా । నుచ్చలనద్రజిహ్వలును హూంకృతి దిప్పుచు నార్పులందుగా । ర్చిచ్చెగయంగ దారికలు చెన్ను పహాగెంద్రు నహీంద్రుడుగ్రతన్ ॥ క॥ కఱవ భుజగముగదములు । విఱుగగ వదనములు విషము వెడలగ శిరముల్ । పఱియలుగ నడచె గరుడుడు । తఱిమి కనకరుచులుగలుగు తనవలతి రెక్కన్ ॥ వ॥ ఇట్లహికులారాతి చేత వ్రేయుబడి వెఱచి వచ్చి కాళియుండీ ఖరంబైన మడుగు జొచ్చె మరియు నొక్క విశేషంబుగలదు ॥ సీ॥ మున్ను సౌభరియనుముని యీహ్రదంబున తపము చేయుచునుండ ధరణిలోన । నాకలిగొనియున్న గాంతకుండొక నాడు చనుదెంచి యందుల జలచరముల । నోడిసి భక్షించిన నున్న మీనములెల్ల ఖిన్నంబులై వగ్రిస్సియున్న । జూచి యా మునిరాజు శోకించి కోపించి గరుడుడు నేడాదిగాగ నింక । జొచ్చి మీనంబులను మ్రింగ జూచెనేని ।

జచ్చుగావుత యనియుగ్రశాపమిచ్చెఁ। గాళియుం డొక్కఁడా శాపకథ నెఱుంగు। నితరభుజగంబు లెవ్వియు నెఱుఁగవధిప॥) వ॥ అది కారణంబున కాళియుండా మడుఁగుఁ జొచ్చిన గోమనుజరక్షణార్థంబు కృష్ణుం డతని వెడలించె నిట్లు దివ్యగంధాంబరసువర్ణమణిగణమాలికాలంకృతుండై మడుగు వెడలి వచ్చిన మాధవుం గని ప్రాణలాభంబులం బొందిన యింద్రియంబులం బోలె యశోదారోహిణీసమేతలైన గోపికలును నందసునందాదులైన గోపకులును మూర్ఛలం బాసి తేటతెప్పఁటిలి లేచి పరమానందంబులం బొందిరి బలభద్రుండు తమ్ముని నాలింగనంబు సేసె నప్పుడు॥) క॥ రంకెలు వైచె వృషభము। లంకారముతోడ లేగలట్టిట్టుఁ జెంగెఁ। హుంకములనొప్పె ధేనువు। లంకురితములయ్యెఁ దరువులా హరి రాకన్॥) క॥ నీ సుతుఁ డహి చే విడివడె। నీసురుచిర భాగ్యమహిమ నిశ్చలమనుచున్। భూసురులు సతులు దారును। భాసురవచనముల నందు బలికిరి లేశా॥) శా॥ నిన్నా యుగ్రభుజంగమంబు గరవన్ నీ వాపదం బొందుచున్। నన్నే మంటి తనూజ యోడవు కదా నా తోన నా తండ్రి రా వన్నా యంచు శిరంబు మూర్కొని నిజాంకాగ్రంబుపై నిల్పుచున్। గన్నీ రొల్కఁగఁ గౌఁగిలించె దనయుం గారాబుతో దల్లి దాన్॥) వ॥ ఇట్లు పరమ

గో గోప గోపికా సంఘమును కార్చిచ్చు చుట్టుకొనుట.

సంతోషులై ఘోషజనులా రేయి కాళిందీతటంబున నాఁకలి నీరువట్టుల డస్సి క్రుస్సి గోవులుం దారును నుండ నగణ్యంబగు నయ్యరణ్యంబున నొక్కఁ దవానలంబు పుట్టి చుట్టుముట్టుకొనిన నడురేయి నిద్రిత వ్రజంబైన వ్రజంబు మీఁద గదసిన నదరిపడి లేచి దందహ్యమాన దేహులై సకలజనులును మాయామనుజబాలకుండైన హరికి శరణాగతులై యిట్లనిరి॥) మ॥ అదె వచ్చెన్ దవవహ్ని ధూమకణకీలాభీలమై ర్వారమై। యిదె కప్పెన్ మము నెల్లవారి నిట మీఁ దేలాగు రక్షింపు నీ। పదపద్మంబులు గాని యొండెఱుఁగ మో పద్మాక్షుయో కృష్ణ మొ। క్కెద మో రామ మహాపరాక్రమ దవాగ్నిన్ వేగ వారింపవే॥) క॥ నీ పాదంబులు నమ్మిన। నాపద లెక్కఁడవి జనులకు త్యుగ్రమహా। దీపిత తాపజ్వలనము। పైఁ బడకుండెడు విధంబు భావింపఁగదే॥) వ॥ అని ఘోషించు ఘోషజనులం గరుణించి యప్పద్మలోచనుండగు ననంతుం డనంతశక్తియుతుండై గహనంబు నిండిన దావదహనంబు పానంబు చేసి విజయగానంబు పశదిశల నిగుడ నంత కృష్ణుండు గోగణజ్ఞాతిసమేతుండై మందయానంబున నిండ్లకుం జనిరిట్లు రామకేశవు

గ్రీష్మఋతు వర్ణనము.

లు గోపాలవేషంబుల గ్రీడించు సమయంబున॥) సీ॥ దినములంతంతకు దీర్ఘంబులై యుండె దిననాథుఁ డుత్తరదిశఁ జరించె। నాఁడు నాఁటికి వెండ నవ్యమై ఘనమయ్యె వెచ్చనిగాడ్పులు విసర జొచ్చె। మేదినీ రేణువుల్ మింట సంకులమయ్యె నేఱులు గొలఁకులుసిగిరి సోయెఁ। బానీయశాలలఁ బథికసంఘము విచ్చెఁ జప్పరంబుల భోగిచయము డాగె। దరులు సుమచయముదళములతో వాడె। మిథునకోటికి రతి మెండుదోఁచె। నఖిలజంతుభీష్మమైన గ్రీష్మము రాక। గలిగి యడవులందుఁ గెలిసలిపె॥) గీ॥ వాడిరుచులు గలుగు వాఁడు వేఁడిమి గ్రీష్మ। కాలమందు జగము గలయఁబడియె। బ్రహ్మజనులకొఱకు బ్రహ్మోడఘటమున। నుష్ణరసము దెచ్చియునిచె నన(గ॥) వ॥ ఇట్లు లాభీలంబైన నిదాఘకాలంబు వర్తింప బృందావనంబు రామగోవిందమందిరంబైన కతంబున నిదాఘకాలలక్షణంబులం బాసి నిరంతరగిరినిపతితనిర్ఝరశీకరపరంపరాభాసిత పల్లవితకుసుమిత తరుతలంబయ్యును తరులతాకుసుమపరిమళమిళితమృదులపవనంబయ్యును పవనచలితకమలకల్హారసరోవరమహాగభీరనదీహ్రదంబయ్యును నదీహ్రదకల్లోలకంకణప్రభూతపంకంబయ్యును పంకసంజనితహరితాయమానతృణనికుంజంబయ్యును జనమనోరంజనంబై వసంతకాలలక్షణంబులు గలిగి లలితమృగపక్షిశోభితంబై యొప్పుచుండె మఱియు నందు॥) క॥ పికముల కోలాహలమును। శుకసంఘము కలకలంబును భగమయూర। ప్రకరము కేకారవము। ళినికరము రొదయును జెలంగె నెరి నయ్యడవిన్॥) క॥ ఆతతయమునా సరసీ। జాతతరంగాభిషిక్తజలరుహగంధో। పేతానిలమడఁచె నిదా। ఘూతతదావాగ్ని పీడ నవ్వనములరున్॥) వ॥ ఇట్లు మనికంచువ తెఱంగు గల్గి సుందరంబైన బృందావనంబున బలకృష్ణులు గోవులం గొప్పికొని చని గోవులుం దారును నొండొరులతో నగుచు దెగడుచు జెలంగుచు మదలంగుచు జీఱజీఱం దిరుగుచు తరులనందులను నుఱుకుచు దాగరమూతలాడుచు గీతంబు పాడుచు వేణునాదంబులు ఘటియింపుచు నటియింపుచు గతులు దప్పిన క్రియ నెగుగుచు నుప్పులు ఉఱుకుచు చప్పట్లు వెట్టుచు కందుకంబులు దట్టుచు నుప్పరం బెగసి దర్దురంబుల చందంబున దాటుచు నామలక బిల్వాది ఫలంబుల మీటుచు కుటవిటపంబులు గదల్చుచు మృగంబుల నదల్చుచు పెరల రేపుచు మధుమక్షికంబుల జోపుచు తేనియలు ద్రావుచు సొమ్ముసిలం బోవుచు గురుశిష్యకల్పనంబులం బనులు సేయుచు కాకపక్షధరులై ముష్టియుద్ధంబుల డాయుచు పన్నిదంబులు చఱుచుచు పులుగుల భంగి

నఱచుచుబహురూపంబులబన్నుచు నెగరితన్నుచు సేవ్యసేవకమిత్రామిత్రభావంబులువహించుచునుత్సహించుచుమరియునసేకవిధంబులఁగ్రీడించిరంత॥(క॥మాపాలికిబలకృష్ణులు। భూపాలకులంచు నెగరిబొబ్బలిడుచునా। గోపాలురుమోకరుచుబ్రసు। దాపాదసులగుచువల్లి కాందోళికలన్॥(క॥గోపకులందరు నాడుచు। దీపింపగ రామవాసుదేవుల వెనుకన్। గైకొనిపాఠకగాయక। రూపంబులుబొగడుచురునిరూఢాత్మకులై॥(క॥ ప్రీతిన్ గోపకులందఱు। గీతంబులు వాడఁదరుల క్రిందనునగుచున్। జేతులు ద్రిప్పుచు వెడవెడ। పాతరలాడఁగ యశోదపాపండడరెన్॥(మ॥జలజాతుండును రాముఁడున్ నటనముల్సల్పంగగోపాలమూ। ర్తులతో వారలగొల్చునిర్జరులుసంతోషింప వేణుస్వనం। బులుగావించుచుఁగొమ్ములూదుచుశిరంబుల్ ద్రిప్పుచున్ బాడుచున్। వలనొప్పన్ వినుతించిరప్పుడునటుల్వర్ణించుచందంబునన్॥(వ॥ ఇట్లు రామకృష్ణులునదనదీ

❀ బలభద్రుండు ప్రలంబాసురునివధించుట. ❀

తీరంబులఁగొలంకులసమీపంబులగిరులచెరువులసెలయేఱులమడుగులనీడలసొంతలపసిమిగలకసవుజొప్పంబులపసులను మేపుచుండఁ బ్రలంబుండనురక్కసుండొక్కఁడు మిగిలిగోపాలరూపంబునవచ్చివారలహింస సేయందలంచుచుండనయ్యఖిలదర్శనుండగు సుదర్శనధరుండెఱింగియు నెఱుగనితెఱంగున॥(క॥ ఆరామునిసహజన్ముఁడు। రారమ్మనివానిజేరి రాకన్వొకన్। గారాముచేసి మెల్లనఁ। బోరామియొనర్చెబిదపఁబొరిగొనుకొఱకున్॥(వ॥ ఇట్లు ప్రలంబునితోఁ జెలిమి సేయుచుఁగృష్ణుండు గోపాలకులకునిట్లనియె॥(గీ॥ మనము బొమ్మవోము మనమిందఱము రెండుగముల వారమగుచుకందుకములశిలలుగుఱులు చేసి చెరిక్రీడింతము। రండువలయుజయముపరాజయములు॥(వ॥అనియిట్లుపలికి తానుబలభద్రుండు పెన్నుద్దులైయితరవల్లవులెల్లనుదిప్పించుకొనినిద్దుద్దులైవచ్చినసమయంబునవి భజించికొని రెండుగములవారై మార్గంబులఁ మతృణదారుశిలాకల్పితంబగుగుఱులొడ్డికందుకశిలాదిప్రక్షేపణంబులలక్ష్యంబులఁదాకవైచి జయపరాజయనిర్ణయంబులుగని వాహ్యవాహకలక్షణంబులం జేతులు చేతులవహించి క్రీడించుచుబలరామునికి వానిచందంబురహస్యంబున నెఱిఁగించి పసులంబిల్చుచు భాండీరకంబనువటంబుచేరి రాక్రీడయందుఁబిదపకృష్ణుని శ్రీదామనామధేయుండైనగోపకుండువహించె భద్రసేనుండు వృషభునెక్కించుకొనియె బలభద్రుండు ప్రలంబునారోహించెనప్పుడు॥(మ॥ వనజాక్షున్బలిమిన్బలాఢ్యుడుత్తుఱావ ద్రుంచుటయిప్పటికిన్। గొనిపోఁ జాలకి జిక్కనాడతనినాపం మోవ రాదంచునా। దనుజారిన్గొనిపోదలంపకవడిన్ దైత్యుఁడయ్యాలోనలో। గొనిపోయెన్గిరిదాటి రామునఖిలక్రూరక్రియోద్దామునిన్॥(వ॥ ఇట్లు క్రీడాకల్పితవాహనుండైన ప్రలంబుండు బలభద్రునిం గొనిపోవుచు॥(మ॥గురుశైలేంద్రసమానభారుఁడగునా గోపాలకున్మోవలే। కరయోద్రేకముమానిదైత్యుఁడునరాకారంబుసాలించిభీ। కరదైత్యాకృతి నేఁగెహేమకటకాకల్పంబుతోరాముతో। మెఱుపున్ గ్రప్పంగతటిల్లతేంయుత జీమూతంబుచందంబునన్॥(ఉ॥ మోసము లేక వాని పెనుమూపుననుండుచు నాహలాయుధుం। డాసమయంబునంగనియెహాటకరత్నకిరీటకుండలో। ద్భాసితమస్తకున్ భ్రుకుటిభాసురదారుణనేత్రునుగ్రదం। ష్ట్రా సహితుం బ్రలంబునురుశౌర్యవిలంబుసుదావలంబునిన్॥(క॥నినక్తంచరుండనియించుక శంకించి వెఱవక॥(క॥కడువడిదమవెసగొనిచని। యొడుదనుజునిశిరముపగుల నెగరిహలధరుం। డడరిపడిచటులతరముగు। పిడికిట వెసవిసరిపొడిచెబిఱుసుననలుకన్॥(క॥హలధరుబలుపిడికిటిపాటిఁ। దలపగిలినరుధిరజలముతనువివరములం। దొలుకమొఱయిడుచుదనుజుఁడు। బలరిపువవినిహతనగముపగిదింబడియెన్॥(తరల॥ మేలుమేలుగదయ్య రాముఁడు మేటిరక్కసునొక్కనిన్। నేలఁగూలిచెనొక్కపోటున నేమువిస్మయమంచుగో। పాలకుల్గనివచ్చిచచ్చినభ్రాతఁగన్నవిధంబునన్। జాలదీవెనలిచ్చి రామునిసత్కరించిరి వేడుకన్॥(క॥బలవంతుఁడగుప్రలంబుఁడు। బలుముష్టిన్ నిహతుడైన బ్రతికితిమనుచున్। బలసూదనాదిదివిజులు। బలుపై కుసుమములవానఁ బఱ

❀ శ్రీకృష్ణుండు దావాగ్నిని మ్రింగి గోపక గోసంఘమును గాపాడుట. ❀

గించిరొగిన్॥(వ॥ ఇట్లుగోపకులుక్రీడింపగోవులంతంతంగాంతారంబునవింతకసవులుమెసవుచు మేతవడినొండడవికిమూరంబుచనియందుదవదహనపవనసంస్పర్శంబుపైరింపకకంపించిదప్పినొప్పుసెడిఘోషించిన॥(శా॥ ఆగోపాలకులందఱున్బసులనయ్యాలించికామారకే। లీగాఢత్వముమానిగోఖురరచావిచ్ఛిన్నమార్గంబుతోఁ। బోగై యున్నపథంబునన్ జనిదవాపన్నంబుగాకుండవే। వేగంగోగణముల్ మ్రొక్కిపిల్చిరటవీవీథింజవంబొప్పఁగన్॥(క॥జలధరగంభీరరవము। లసమనళినదళాక్షుండు దమ్ముల్నామాంకములన్। బిలిదినవిని ప్రతిఘోషణ। ములు సేయుచుఁబసులు [illegible]ఱిగె [illegible]ద మునఁధిపావ॥(వ॥ అంతనవ్వనంబు

నదై వయోగంబున కార్చిచ్చుపుట్టి వెట్టువిస రేఁగి కరువలితోఁ గలసి మిన్నుముట్టి మిట్టిపడి గట్టుచెట్టునకు దరికొని వట్టికాలు చూఁ జుట్టు కొని పరవశనివహంబు లంటి ప్రిలిన యుల్లంబుల వల్లవు లెల్లఁ దల్లడిల్లి ప్రబలుండైన హరికి భృత్యులభీతుల గీతింజక్కనై మొఱయిడ నిట్లనిరి ॥) క॥ అభ్రంకషధూమాయిత । విభ్రాంతమహాస్ఫులింగవిసరోగ్రశిఖా । విభ్రష్టదగ్ధగోకా । దభ్రంబై వచ్చెఁ జూడు దవశిఖి కృష్ణా ॥ శా॥ నీ చుట్టాలము నాపదం గలుగు నేనే మెల్లనీ వారము । న్యాచారంబు లెఱుంగ మీశుఁడవు మా కాభీల దావాగ్నినే । డే చందంబున నింక దాటుము ముమమ్ము క్షించి రక్షింపవా । న్నాచంద్రాభ విపన్నులన్ శిఖివితానచ్ఛన్నులన్ ఖిన్నులన్ ॥) అని మఱియును ॥ ఉ॥ బంధుజనంబు వేఁడ నిటు ప్రార్థితుఁడై హరి విశ్వరూపుఁడో । బంధువులార మీ నయనపంకజముల్ ముకుళింపుఁ డగ్ని నిస్సంధి గడంచు నేననినఁ జక్కఁగ వారలు నట్ల సేయుఁడున్ । బంధురదావపావకము బట్టి ముఖంబున ద్రావెఁ లీలతోన్ ॥) వ॥ ఇట్లు నిజయోగవైభవంబున దావదహనంబు పానంబు చేసి నిమిషమాత్రంబున గోపకులను దక్షులును భాండీరకవటసమీపంబునకుం దెచ్చి పడిచిన వారు సువికసితనయనకమలులై కృష్ణుని యోగమాయాప్రభావంబున నెఱిఁగి లిచ్చు తప్పెనని యెఱుంగించుచు వనమునంబులందు ॥) క॥ కార్చిచ్చార్చు పటుత్వము । నేర్చునె నెవ్వఁడొకఁడు శౌరి నేఁడిదె కార్చిన్ । వ్యార్చి మనలఁ రక్షింపఁగ । నేర్చె నితఁడజుఁడో హరియో నిటలాక్షుండో ॥) వ॥ అని వితర్కించి రంత కృష్ణుండు సాయాహ్నసమయంబున రామసహితుండై వంశనాళంబు పూరించుచు గోపజేగీయమానుండై గోష్ఠంబు ప్రవేశించె నప్పుడు ॥) క॥ కమలాక్షునెడ్సనుండఁ । నిమిషముయుగశతము గాఁగ నెగడిన గోపప్రమదలు సంభ్రమమున నా । కమలాక్షు నిజాదినుడుము గనిరి మహేశా ॥) వ । అసమయంబున గోపకులిండ్లకడ నున్న వృద్ధకాంతాజనంబులకు రామకృష్ణుల చిత్రచరిత్రంబులు చెప్పిన విని వారని కార్యా

వర్షఋతువర్ణనము.

ర్థులై వచ్చినవియ చ్చరవకులని తల చిరంత ॥) సీ॥ పూర్వవాయువులు ప్రభూతంబులై పోఁ జొచ్చె పడమట నింద్రచాపంబు దోఁచె । పరివేషయుక్తమై భానుమండలము ప్పె మెరుము లుత్తరదిశ మెఱవఁదొణఁగె । దక్షిణగాములై తనరె మేఘంబులు జలచరానీకంబు సంతసించెఁ । జాతకంబుల పిపాసలు కడఁబలఁజే రేఁగాంతారవహ్నులు గప్పుకొనఁగె । నిజకరాళి వలన నీరజబంధుం డెఁ దొల్లి పుచ్చుకొన్న తోయ మెల్ల । మరల నిచ్చుచుండె మహికిఁ గృష్ణకానంగ । కందమైన వానకందు వంద ॥) క॥ వర్షాకాలభుజంగుఁడు హర్షముతో నిడినవనఖాంకములని యుక్తాభింపభూమిపతిపై । కర్షకహలరేఖలమరె గహనాంతములన్ ॥) క॥ చెలువుఁడు ప్రావృట్కాలుఁడు । పొలసిరంగుల కించుభూమిపులకములనఁగా । మొలచితలలెత్తనిక్కెఁచు । సలలితగతిఁ జాలువారె సస్యములధిపా ॥) వ॥ మఱియుం జటులపవనచలితంబులై పన్ని మిన్ను దన్ని లెక్కలకు మిక్కిలియై యెక్కులుగలనీల గిరులసిరుల మీఱి కారుకొని తెరపిపడక నిబిడంబులై శిశిరకిరణతరణిమండలంబు చొప్పు నప్పింపక వ్వాగలిగిచ దలుగప్పుకొనిన నీలమేఘంబులును మేఘవిముక్తంబులై జలదసమయవిటుం డను సరసగతి ధరణీసతియురమున దప్పించి నేర్పున సమర్పించు కర్పూరఖండంబుల వడువుఁ బడమింబడు కరకములును కరకానుగతంబులై యసితభోగిభోగంబుల బాగున నీలమణిమాలికా విశేషంబుల విధంబున నెడపడక బడుసలిలధారలును ధారాధరవిగళితవిమలసలిలంబులం దోఁగుచు మదజలాభిషిక్తమాతంగంబుల సొబగు సముండు కొండలును కొండలతుదలనుండి గండశైలంబులపైఁ బడి వికీర్ణమానంబులగు గిరినిర్గమంబుల శీకరంబులును శీకరసరంపరలచామకులు మసుగులు గొనిన పిడపిడనగుచు చిదుసు చిమకుమను రొంపులును రొంపులు ద్రొబ్బి క్రచ్చఱను చ్ఛలితంబులై పఱచువఱ వలవలన మొలకలికదలిపారెడి యేఱులును యేఱులవెంట గరులు ద్రిప్పుచు గములు గొని ప్రొన్నటి కెమ్మటను నమ్మచు మీనంబులును మీననయనలమేనుల మెఱుంగు సొంపు పెంపు సైరింపక కంపించి సురిగి దిరిగి చని యెడిక గణీ మేఘనాధ్యంబులం బోలసి మలసి నిలువక మరలి చను గ్రొమ్మెఱుంగులును మెఱుంగుల పగిది మగువలు పుష్పములందగిలి నిలువర నిజనులకొఱుంగ నలువనె లయి డీనతెరంగున నొఱయు నుఱుములును ఉఱుముల కులికి పడక కిశురు పాడుచు మబ్బిఁ ఘంబులు గొంచెంబులు సేయఁ దిప్పె దెప్పరంబుగ తెలుప్పుచు నర్తనంబులు సేయు మయూరంబులును మయూరఘోషంబులు భీషణంబులై చెవులకు సోకన నూనంబులైన మానంబుల నాసలు చేసి మొందొగులకుం గ్రిందుపడి క్రందుకొను విరహిజనులును జనులకు రేపుమాపు గూసింప గాకమాలతీకుసుమవిసరవికసనవిదితావసానంబులగు దుర్దినంబులు సుదినావసానసమయంబున మినుకు మినుకుమని మెఱుచుచుం దిరుగు ఖద్యోతంబులును ఖద్యోతసంపర్కంబు గోరుచును దాఁగకపిదావక గుఱియు జడిబడి వలగొనివణకుచున శపయత్నంబులు వర్జించి ఖర్జూరజంబూఫలభక్షణంబుల దేహసంరక్షణంబులాచరించు వనచరులును వనచరానందకారణం

లై కాలాంతర ఘనాఘనంబులు విసరువరతభుజగసమేతలగు కేతకులును కేతకీకదంబయూథికా కుటజకుసుమపరిమళ మిళితంబులగు
లునమ్మానాథుపైఁ జేర్చి వే। చనిరయ్యామున సైకతాగ్రమునకున్ సంత్యక్తగేహేచ్ఛలై॥) చనిగోపికలు హరిసుద్దేశించి

గోపికాగీతలప్రారంభము.

యిట్లనిరి॥)క॥ నీవుజనించినకతమున। నోవల్లభ లక్ష్మిమందమొప్పెనధికమై। నీవెంట నేప్రాణములిడి। నీవారరసెదరుచూపు
నీరూపంబుల్॥)క॥ శారదకమలోదరరుచి। హారకమగుచూపువలన సుందరముమ్మున్। గోరి వెలయీనిదాసుల। ధీగతనొ
ప్పించుటిది వధించుటగాదే॥)గీ॥ విషజలంబువలన విషధరదానవు। వలనఁ గాలివానవలన వహ్ని। వలన మిగులువానివలన
నుఁ రక్షించి। కుసుమశరుని బారిఁ గూల్పఁదగునె॥)ఉ॥ నీవుయశోదబిడ్డడవె నీరజనేత్ర సమస్తజంతుచే। తోవిదితాత్మవీశుఁడ
వుతొల్లి విరించి వలంది లోకర। క్షావిధమాచరింపుమని సన్నుతిసేయగ సత్కులంబునన్। భూవలయంబుఁ గావనిటు బుట్టితిగా
దె మనోహరాకృతిన్॥)గీ॥ చరణసేవకులకు సంసారభయమును। బాపి శ్రీకరంబుపట్టుగలిగి। కామదాయియైన కరసరో
జంబుమా। మస్తకములనునిచి మనుపుమీశ॥)ఉ॥ గోవులవెంట ద్రిమ్మరుచుఁ గొల్చినవారలపాపసంఘముల్। ద్రోవఁగజా
లి శ్రీదనరి నుష్టభుజంగఫణాలతాగ్రసం। భావితమైన నీచరణపద్మము చన్నులమీఁద మోపిక। న్ద్భావజపుష్పభల్లభవబాధ
హరింపు వరింపు మాధవా॥)క॥ బుధరంజనియును సూక్తయు। మధురయునగు నీమువాణి మఱిగించెను నీ। యధరామృతసంసే

వన।విధినంగజతాప మెల్లవిడిపింపగదే॥)క॥సుగుణవలయెడనీశౌర్యము। తగునేనిజభక్తభీతిదమనుఁడవకటా।తగవుభవద్దాసులకును। నగుమొగముంజూపికావు నళినదళాక్షా॥)మ॥ఘనలక్ష్మీయుతమై మహాశుభదమై కామాదివిధ్వంసియై।సనకాదిస్తుతమై నిరంతరతపస్సంతప్తసన్మార్గజీవనమై యొప్పెడునీకథామృతము ద్రావంగల్గు నేభూరిదా। ననిరూఢత్వము లేనివారలకుమానారీసమోహారకా॥)క॥నీనగవులునీచూపులు।నీనానావిహరణములునీధ్యానంబుల్।నీనర్మాలాపంబులుమానసములనాటినేడుమసఁగెడుకృష్ణా॥)గీ॥ఘోషభూమి వెడలిగోవుల మేపంగ। నీరజాభమైననీపదములు।కసవుశిలలుదాకికందునొచ్చునోయని।కలఁగుమాదుమనములు కమలనయన॥) ఉ॥ మాపటివేళనీవువనమధ్యము వెల్వడివచ్చిగోష్పదప్రాపితధూళిధూసరితభాసితకుంతలమై సరోరుహాభా।దీపితమైననీ మొగముధీరజనోత్తమమాకువేడ్కతోఁజూపిమనంబులన్ మరునిఁజూపుముగాదె క్రమక్రమంబునన్॥)గీ॥భక్తకామదంబు బ్రహ్మసేవితమిలా।మండనంబుదుఃఖమర్దనంబు।భద్రకరమునైనభవదంఘ్రియుగముమా।యురములందురమణయునుపఁదగదె॥)గీ॥సురతవర్ధనంబుశోకాపహరణంబు।స్వనితవంశనాళసంగతంబు।నన్యరాగజయములైననీసుధరాధ।రామృతమునఁదాపమార్పుమీశ॥)ఉ॥నీవడవింబగల్దిరుగనీకుటిలాలకలాలితాస్యమి।చ్ఛావిధిఁజూడకున్ననిమిషంబులుమాకుయుగంబులైచనుం।గావునరాత్రులైననినుఁగన్నులనెప్పుడుజూడకుండలక్ష్మీవరరెప్పలడ్డముగజేసెనిదేలవిధాత క్రూరుఁడై॥) ఉ॥ అక్కటబంధులన్ మగలునన్నలుదమ్ములుబుత్రకాదులన్। నిక్కానిరాత్రిఁబోఁడనినీమృదుగీతరవంబువీనులన్।వెక్కసమైనవచ్చితిమి వేగమె మోహామునొందినాథనీ। వెక్కడబోయితోయెఱుఁగమీక్రియనిర్దయుఁడెంతుగల్గునే॥)గీ॥మదనుఁడార్పంగనీవాడుమంతనములు।నవరసాలోకనంబగునగుమొగంబు।కమలకిరవైనమహితవక్షస్థలంబు।మామనంబులలోఁగొనిమరపెఁగృష్ణ॥)మ॥అరవిందంబులకంటెఁగోమలములై యందంబులై యున్ననీ।చరణంబుల్ కఠినంబులై మొనయుమాచన్నుంగవన్మోవగా। నెరియంబోలునటంచుఁబోఁకనుమునయ్యో కర్కశారణ్యభూ। పరిసంచారముకృష్ణనీప్రియలకుంబ్రాణవ్యథంజేయదే॥ క॥కట్టానున్మనుకోలలు।నెట్టుననోనాటబెగడినీపాదంబుల్।పట్టికొనఁగవచ్చినమము।నట్టడవినిడించిపోవన్యాయమెకృష్ణా॥)క॥హృదయేశ్వరమాహృదయము।మృదుతరముగఁజేసితొల్లిమిక్కిలికడునీ।హృదయముకఠినముచేసెను। మదీయసౌభాగ్యమిట్టిదనంగమగుడదే॥)ఉ॥క్రమ్మినిశాచరుల్పురనికాయములన్పడిఁదాకిపేఁకవా। లమ్ములతెట్టెముల్వరపనడ్డమువచ్చిజయింతువండ్రుర్విన్।నమ్మినముగ్ధలన్ రహితసాధ్వులనక్కట నేడురెండుమూ। డమ్ములమేటుకాఁడెమఱనడ్డమురాదగదేకృపాంనిధీ॥)క॥తియ్యవిలుకాఁడుడీకొని। వ్రయ్యలుగాఁగాఁడనేసెవనితలమనముల్।నియ్యానయుంకనైనం।గుయ్యాలింపంగదయ్య గోవిందహరీ॥)మ॥అనియిట్లంగనలంచితస్వరముతోనంకింపుచున్ బాడుచున్।దనుగావేయనిచీరియేడువజగత్త్రాణుండుత్రైలోక్యమోహనుఁడైసన్మథమన్మథుండమనోజ్ఞాకారియై యంతటన్।ఘనపీతాంబరధారియై పొడమెఁదత్కాంతాసమీపంబునన్॥)క॥వచ్చినవల్లభుఁగనుఁగొని।విచ్చేసెనటంచుసతులువికసితముఖలై। యచ్చుగనిల్చిరిప్రాణము।వచ్చిననిలుచుండునవయవంబులభంగిన్॥) సీ॥ అబలయొక్కతెభక్తినంజలిగావించిప్రాణేశుకెంగేలుఁబట్టుకొనియె।నింతియొక్కతెజీవితేశ్వరుబాహువుమూపుననిడుకొనిముదమునొందె।వనితయొక్కతెతనవల్లభుతాంబూలచర్వితమాత్మహస్తమునఁదాల్చెఁ।బడఁతియొక్కతెప్రియుపదములువిరహాగ్నితప్తస్తనంబులఁదాపుకొనియె। భామయొక్కతెభ్రుకుటిబంధంబుగావించి।ప్రణయభంగకోపభాషణమున।దష్టదశనయగుచుదండించుకైవడి।వాడిచూడ్కిగములవర్షిఁజూచె॥)క॥హరిముఖకమలముజూచుచుఁ।దరుణియొకతెరెప్పలిడకఁదనియకనుండెన్।హరిపదకమలముజూచుచు। మరిగితనివిలేనిసుజనుమాడ్కినరేంద్రా॥)ఉ॥ఒక్కలతాంగిమాధవునియుజ్జ్వలరూపముచూడ్కితీగెలం। జిక్కగబట్టిహృద్గతముఁజేసివెలింజనకుండనేత్రముల్।గ్రక్కునమూసిమేనఁబులకంబులుగ్రమ్మగఁగౌగిలించుచున్। జొక్కముపైనలోచపులఁజొక్కుచునుండెనుయోగికైవడిన్॥)సీ॥ఎలయించిప్రాణేశయెందుఁబోయితివనితోరంపుటలుకతోఁబలుకునొకతె। జలజాక్షునమ్మఁబాసిచనగనీపాదంబులెల్లాడెదనివగనేడ్చెనొకతె। నాదనీవరిగిననాప్రాణమున్నదిసూర్మిమేయుదియనినిందెనొకతె।యిఖాశ్వరనసునిన్నుయిందాకబాపెనేపాపపువిధియనిపలుకెనొకతె। తలఁగిపోవుదట్టితప్పేమిచేసితి।నధిపపలుకుధర్మమనియెనొకతె।యేమినోముఫలమొహృదయేశనీమోము।గంటిననుచుముసలెనొకతె॥)క॥ పలికినప్రతిపల్కకనెప్పుడి।బలికించినగానిరమణుఁబలుకనటంచున్।గలకంఠియొకతెచెలితోఁ।బలుకులనమృతములుఁగురియుపలుకులుపలికెన్॥

క॥ పట్టిన గానిము నోము విభుఁ। బట్టఁగ దాయంచు నొక్క బాలిక సఖి చేఁ। బట్టుకొని చెప్పె ధైర్యము। పట్టెల్లను మరుని టెంకిపట్టుగ
నధిపా॥ క॥ చెలువుఁడు చెప్పక పోయి। నొలపున నొక ముగ్ధ మున్ను జూడని సుమనో। దలవంచియుండ జాలక। దలయెత్తెను
లోన మరుఁడు తలఁగ నెత్తన్ నృపా॥ ఇవ్విధంబున॥ క॥ హరిసురుచిర లలితాకృతిఁ। గరుణులుగని ముక్తవిరహతాపజ్వరలై। పర
మోత్సవంబు సఖిపిరి। పరమేశ్వరుఁ గనినముక్తబంధులభంగిన్॥ వ॥ అంతన క్లాంతుండు కాంతాజనపరిక్రాంతుండై వాంత
రంబు సశక్తినికర సంయుక్తుండైన పరమపురుషుండునుంబోలె వారలం బోఁడ్వాని మందార కుంద కుసుమ పరిమళ మిళితపవ
మానమానిత మధుకర నికర ఝంకార సుకుమారంబును శరత్కాల చంద్రకిరణ సందోహ సందళితాంధకారంబును యమునా
తరంగ సంగత కోమల వాలుకా సారంబును నై యమలినంబైన పులినంబు ప్రవేశించె వారు నజ్ఞానకాండంబున నీశ్వరుంగ
ని శ్రుతులు ప్రమోదంబున నంగామానుబంధంబుల విడిచిన విధంబున హరిం గని విరహవేదనల విడిచి పరిపూర్ణ మనోరథలై॥
క॥ పాఠీనయన లెల్లన। కాఠిన్యపటాంచలములఁ గౌతుకములు హృ। త్పీఠములసంఘటింపగ। పీఠముఁ గల్పించిరంత ప్రియున
కు నధిపా॥ గీ॥ పరమయోగి హృదయభద్రపీఠంబుల। నుండు మేటి వ్రజవధూత్తరీయ। పీఠమునవసించి పెంపారెఁ ద్రిభువన।
దేవలక్ష్మి మేనఁ దేజరిల్ల॥ మ॥ మదనోద్దీపితుఁడైన నాథునికి సన్మానంబు గావించుచున్। ముదితభ్రూసవిలోకవిభ్రమము
లన్ మోదింపుచుం జేరతత్పదముల్ హస్తతలంబులన్ బిసుకుచున్ బై యొత్తుచున్ దూఱుచున్। చమరుల్సల్లుచుఁ గూర్చి నిట్ల
నిరియా పత్నోపదీప్తాస్యలై॥ క॥ కొలిచినఁ గొలుతురుఁ గొందఱు। గొలుతురుఁ దముఁ గొలువకున్నఁ గొందఱు పరులఁ। గొలి
చినను గొలువకున్నను। గొలువరు మఱి కొందఱేల మిగోపకుమారా॥ వ॥ అనితన్నను ద్దేశించి రహస్యంబు గాఁ బల్కు నసుంద
రులపలుకులు విని గోపాలసుందరుం డిట్లనియె॥ సీ॥ కొలిచినఁ గొలుతురు గొందరుపశువుల భజనము భంగి ఫలముకొఱకు నై
సఖ్యధర్మములం దసిద్ధింపవు కొందఱుత్తమగుణము దాక్షి। దయఁగలవారును దగినసుహృత్తులుఁ గొలువని వారలఁ గొల్తు
రెపుడు। ధర్మకామంబులు తనరఁగఁ గొందఱు కొలువని వారినిఁ గొలుచువారిఁ। గొలుచుతలఁపు లేమి గొలువ రాత్మారాములు।
లాపకాములజ్ఞులతికఠినులు। వారియందు పిదప వానిగా జింతించి। యేలతాంగులార యిట్టులనుట॥ క॥ పనిం దెవ్వఁడనైన నం।
గానంగనలార పరమకారుణ్య సుందర్। మానవబంధుఁడ నిత్య। ధ్యానము మీకొనరవలసితలఁ గిటి సుఁడీ॥ మ॥ నను సేవింపుచును
న్నవారలను నేనారూపముం జూపఁ జూ। చిన జాలించి మదించి వారు మదినన్ సేవింపఁ బోయంచు నిర్ధనికుం డాత్మధనంబు చెడ్డ
నెపుడున్ దద్వారవశ్యంబుదా। ల్చినభంగిన్ నను బాసిమ స్ప్రియుఁడు దా జింతించు నారూపమున్॥ తరల॥ తగవుధర్మము
చూడనొల్లక దన్ని వంద్యుల బంధులన్। మగలబిడ్డల బాసి వచ్చిన మన్నిషక్తలమిమ్ము నే। దగిదు పాసితి దప్పునై పుదు తద్వి
యోగభరంబునన్। వగలఁ బొందుచు మీరలాడిన వాక్యముల్ విను చుండితిన్॥ ఉ॥ పాయని గేహశృంఖలముఁ బాసి నిరంతర
మత్పరత్వమున్। జేయుచునున్న మీకుఁ బ్రతిసేయ యుగంబులనైన నేరనే। బాయక గొల్చు మానసము ప్రత్యుపకారము
గాదలంచినా। పాయుటదప్పుగాగొనక భామినులార కృపన్ శమింపరే॥ క॥ చక్కగ హరి యిటు పలికినఁ। జక్కని వాక్యముల

రాసక్రీడాభివర్ణనము.

సతనిసంగమమునలో। నిక్కినవియోగతాపము। లొక్కట విడిచిరి లతాంగులుర్వీనాథా॥ ఉ॥ ఆసమయంబున న్విభుఁడనంతుఁ
డు కృష్ణుఁడు చిత్రమూర్తియై। చేసెను మండలభ్రమణశీలపరస్పరబద్ధబాహుకాం। తాసువిలాసమున్ బహువిధస్ఫురితాన
నహస్తపాదవి। న్యాసము రాసమున్ గృతవియచ్చరనేత్రమనోవికాసమున్॥ వ॥ ఇట్లు బహుగతులం దిరుగ నేర్పరియగు హరి
దర్పించిత నయిరు కెలంకులన లంకృతలై కళంకరహిత చంద్రవదనలిద్దఱు ముద్దియలందుకొని వీణలం బ్రవీణలై సొంపు మెరసి
యింపుగ వాయింపుచు నానందలహరీనిధానంబగు గానంబు సేయన పిరశంబై తరళంబు గాని వేణుకసరళంబగు మురళంబు
లీలం గేలనంది కొని మధురంబగు నధరంబునం గదియించి మించి కామినీజన కబరికా సౌగంధిక గంధబంధుర కరాంగుళీకిసల
యంబులు యతిలయంబులం గూడి వివరంబుగ మురళీవివరంబుల సారించి పూరించుచు సరిలేని భంగిన్ ద్రిభంగియై యొకపులకర్ణి
కాకారంబున నడుమ నిలిచి మరియు గోపసుందరులెండఱందఱకు నంతఱయి సుందరుల కవలి నొండలం దాను నుదనక వలి యొప్ప
లసుందరులును తేజరిల్ల నృత్యవిద్యామహార్ణవ వేలావలయ వలయితంబై విస్మితాఖండలంబైన రాసమండలంబు గల్పించి వే
ల్పులు హర్షంబున గుసుమవర్షంబులు గురియ నంమ ప్రసూనమంజరీ సహచరంబులైన చంచరీకంబుల మించు ప్రకటించు
సువర్ణమణిమధ్యగంబులైన మహేంద్రనీలంబుల తెఱంగు వెలుపుచు గరిణీవిహార బంధురంబులైన సింధురంబుల చెలువు గై

కొలుపుచుఁ బల్లవితకుసుమితలతానుకూలంబులైన తమాలంబుల సొబగు నిగుడించుచు మెఱుపుతీఁగలవోడ నెడనెడం గడలుకొనల్లి మొగుళ్ల పెల్లు సూపుచు దరంగిణీసంగతంబులై నరోహణాచలశృంగంబుల బాగులాగించుచు జగన్మోహనుండై యుండి రక్తకమలాయమానంబులును చంద్రశకలనిర్మలనఖరసంస్ఫురణంబులును శ్రుతినితంబినీసీమంతవీథి కాలంకరణంబులును సనకసనందనాదియోగీంద్రమానసాభరణంబులును నైన చరణంబులు గదియనిడి సమస్థితి నంజలిపుటంబులం బుష్పంబు లుల్లసిల్ల జల్లి సల్లలితకమలప్రశస్తంబులైన హస్తంబులు వల్లవీజనుల కంఠంబులపై నిడి గీతానుసారంబుగ విచిత్రపాదసంచారంబులు వలుపుచు వర్తులాకార రాసబంధంబుల నర్తనంబు నం బ్రవర్తించి వెండియు వ్రేతలుం దానును శంఖపద్మవజ్ర కంమక చాసుస్మ్కఖచక్ర వాళ చతుర్భద్ర సౌభద్ర నాగనంద్యావర్త కుండలీకరణ మురళీబంధ ప్రముఖంబులైన విశేష రాసబంధంబులం జొక్కి యేకపాదసమపాదవినివర్తిత గతాగతవలితవైశాఖ మండల త్రిభంగి ప్రముఖంబులైన తానకంబుల నిలుచుచు గనత్కింకిణీపుంజుల మంజీరసింజనంబులు జగజ్జనకర్ణరంజనంబులై చెలంగ ఘటితమర్దితపార్శ్వగ ప్రముఖంబులైన పాదకర్మభేదంబులు సేయుచు సమపాద శకటవదన మత్తల్లిసుక్తి ప్రముఖంబులైన పార్థివచారివిశేషంబులును అపక్రాంత డోలాపాదసూచీ ప్రముఖంబులైన వ్యోమచారివిశేషంబులం జూపుచు సురేంద్ర శాఖిశాఖా మనోహరంబులును అవహసితదిక్కరీంద్రకరంబులును త్రిలోకక్షేమంకరంబులును నగు కరంబులం దిరంబులగు రత్నకటకంబుల మెఱుంగులు నింగి చెఱుంగులం దలుచుకొన నర్ధచంద్రకర్తరీముఖకపిత్థకటకాముఖశుకతుండ లాంగూలపద్మకోశపతాకా ప్రముఖంబులైన స్వస్వభావసూచక నానావిధకరభావంబు లాచరింపుచు కటినిబద్ధసువర్ణవర్ణచేలాంచనప్రభానికరంబులు సుకరంబులై దిశాంగనాముఖంబులకు హరిద్రా లేపనముద్రాలంకారంబులొసంగుచు నాస్కందిత భ్రమరశకటాసన ప్రముఖంబులైన స్థానమండలభేదంబులును అలాతదండవాతలలితవిచిత్ర ప్రముఖంబులైన దైవమండలంబు లొనర్చుచు గమనీయకంబుకంఠాభిరామంబులును గ్రావతేజస్తోమంబులు నైన నీలమౌక్తికవజ్రవైడూర్యదామంబులు రుచులిందిరాసుందరికి మందిరంబులై సుందరంబులయిన యురంబులం దిరుగుడువడి కలయం బడి నంగాంతారవాహ్యాలకషత్ర ప్రముఖంబులైన భ్రమరవిశేషంబుల విలసించుచు స్నిగ్ధంబులగు చెక్కుటద్దంబుల నుద్దవిడి తద్దయుం బ్రభాజితచంద్రమండలంబులగు కుండలంబుల మెఱుంగు ముత్తంబులు నృత్యంబులొనరింపగ టిభ్రాంతదండరచితలలాట తిలక మయూరలలితచక్రమండలనికుంచితగంగావతరణప్రముఖంబులైన కరణంబు లెఱింగింపుచు వెలిదమ్మి విరులసిరుల చెన్ను మిగులు కన్నులవలన దీనజనదైన్యకర్కశంబులై తనరు కటాక్షదగ్ధనజాలంబులు జాలంబులై కామినీజన నయనమీనంబుల నావరింపలలితకుంచిత వికాసముకుళ ప్రముఖంబులైన చూపులం దేజరిల్లుచు నేకపరిపూర్ణచంద్రసౌభాగ్యసదనంబులగు వదనంబులఁ బ్రసన్నరాగంబు ప్రకటించుచును దంచితపింఛమాలి కామయూఖంబుల కాలశక్రచాపంబుల సొంపు సంపాదింపని కుంచితానుంచితకంపితాకంపితపరివాహితపరావృత్తప్రముఖంబులైన శిరోభావంబులు నెరపుచు మృగనాభితిలకంబులు గల నిటలఫలకంబులఁ జికురంబుల నికరంబులు గప్పన పరాజితసూచికావిద్ధపరిచ్ఛిన్నవిష్కంభరేచిత ప్రముఖంబులగు నంగహారంబుల విలసిల్లుచు చరణకటికరకంఠరేచకంబు లాచరించుచు నొప్పెన ప్పుడా రాసంబు సంజనితసకలజనమానసోల్లాసకరంబై సుధార్ణవంబునుం బోలె నుజ్జ్వలరసాభిరామంబై రామరాజ్యంబునుం బోలె రాగపరిపూర్ణంబై పూర్ణచంద్రమండలంబునుం బోలెఁ గువలయానందంబై నందనవనంబునుం బోలె భ్రమరవిరాజమానంబై మానధనుని చిత్తంబునుం బోలె ప్రధానవృత్తిసమర్థంబై సమర్థకవివిలసనంబునుం బోలె బహుప్రబంధభాసురంబై సుగలోకంబునుం బోలె వసుదేవనందనవిశిష్టంబై శిష్టచరితంబునుం బోలె ధరణీగగనమండలసుందరంబై సుందరీరత్నంబునుం బోలె నంగహారమనోహరంబై హరవధూనిలయంబునుం బోలె ననేకచారిసుకుమారంబై సుకుమారవృత్తంబునుం బోలె నుద్దీపితవంశంబై యుండె నంత॥ చ॥ నడుములు పీఁగియాడఁ జిఱునవ్వులు నివ్వటిలంగ హారముల్। సుడివడ మేఖలల్వదలఁ జాడ్కి మెఱుంగులు బర్వ ఘర్మముల్। పొడమఁ గురుల్చలింప శ్రుతిభూషణముల్మెఱువం సకృష్ణలై। పడతుకలాడుచుం జెలఁగి పాడిరి మేఘతటిల్లతాప్రభన్॥ క॥ అంకరహితేందువదనలు। పంకజలోచనుని గూడి పరగ నటింపన్। గింకిణులనూపురంబుల। కంకణముల మ్రోత లెసఁగెఁ గర్ణోత్సవమై॥ క॥ హరిణీనయనలతోడను। హరి రాసక్రీడ సేయ నంబరవీథిన్। సురనాథులు భార్యలతో। సారిది విమానంబులెక్కి చూచిరి లేశా॥ క॥ కురిసెన్ బువ్వులవానలు। మొరసెన్ దుందుభులు మింట ముదితలు దారున్। సరసన్ గంధర్వపతుల్। వరుసన్ హరిఁ బాడిరపుడు వసుధా

ధీశా॥ (క॥ రాములతోడను గానము। రామానుజుఁ డాఁడ జూచి రాగిల్లిమనో। రాములమీఁద వియచ్చర। రాములు మూర్ఛిల్లి పడిరి రామవినోదా॥ (క॥ తారాధిపవిభవదనలు। తారాధిపవంశుఁ గూడి తారు నటింపన్। దారలనిచ్చి సుధాంశుఁడు। దారుని వీక్షింప రేయి తడవుగఁ జరిగెన్॥ (మ॥ యమునాకంకణచారియై వనజపుష్పామోదసంచారియై। రమణీఘర్మనివారియై మదవతీరాసశ్రమోత్తారియై। ప్రమదామానసనవ్యభవ్యసుఖసంపత్కారియై చేరి యా। కమలాక్షుం డలరంగఁ గాలి విసరెన్ గళ్యాణభావంబునన్॥ అప్పుడు॥ (మ॥ ప్రమద యొకర్తె మాధవుఁడు పాడ విపంచి ధరించి కేల సం। భ్రమమునఁ దంత్రి మీటుచు దిరంబుగ గానము చేసె యొక్కొరా। గముతగ నాలపించి సుభగస్వరజాతులు వేరు వేర కా। నమరఁగ బాడె దర్పరమణుండౌనని దానువులంకరింపఁగన్॥ (క॥ ఆడుచుఁ బాడుచు నందొక। చేడియ మంజీరమంజుశింజితమధురం। గూడి హరికి రముచనుఁగవ। పైఁ దాయఁడిగి చెడఘనభారాలసయై॥ (క॥ చందనలిప్తంబై యగరొందామోదమున నెప్పు హరిభుజము గో। విందుఁ డొకతరుణి మూపున। బొందించిన నది పెమల్చి పులకించె నృపా॥ (సీ॥ చెలువ యొకర్తె చెక్కుఁ జెక్కుతో మోపి సంభుఁడు తాంబూలచర్వితము పెట్టె। నాడుచు నొక లేమ యలసినఁ బ్రాణేశుఁ డున్నతదోస్స్తంభము తఁజేసె। జెమరించి యొక భామ చేరి సంగడ గూర జతురుఁడు కుచఘర్మజలము వాపె। నలకంబు లొకయింతి కలికచిత్రకరేఖ నటింపఁ బ్రియుఁడు పాయం జమ్వె। బడఁతి యొకతె పాటఁ బాడిడస్సిన యన। రమృతము నాథుఁ డాదరించె। హారి నొకర్తె సకినం సావృతంబైనఁ। గాంతుఁడు రముఁ జెర్చి కౌఁగిలించె॥ (క॥ హాసంబులఁ గరతలవి। న్యాసంబులదర్శనములనాలాపములన్। రాసశ్రాంతలకా హరి। సేసెన్ మున్ననలుకరుణఁ జేసిన రేంద్రా॥ (క॥ హరితనుసంగసుఖంబునఁ। బరవశలై శ్రేతల్సెఁ బయ్యెదలును జాం। బరములు నెఱుఁగమి సోద్యమె। సురసతు లీక్షించి కరఁగి చొక్కిరి మింటన్॥ వ॥ ఇట్లు భగవంతుం డైన కృష్ణుండాత్మారాముం డయ్యును గోపసతులెందఱందఱు ననందఱై నిజప్రతిబింబంబులతోడం గ్రీడించు బాలురపోలికె రాసకేళి సలిపిన॥ (క॥ సంగఁ గూడియాడి మనములు నగేఁ జూచెంబలి కెనందనందనుఁ డనుచున్। మగువలు పెన్నిరికముతో। బొగడిరి తమపూర్వజన్మపుణ్యశ్రేణిన్॥

జలక్రీడాభివర్ణనము.

వ॥ ఇట్లు హరి రాసకేళిసాలించితలంగుతట్లైతల చెలువున ఘర్మసలిలాక్రాంతలగు కాంతలం గూడి జలక్రీడాకుతూహలుండై యమునాజలంబు సొరనందు ముందట సుందరులు సొచ్చిపదప్రమాణంబు జానుదఘ్నంబు కటిదఘ్నయంబు మధ్యమాత్రంబు కుచంబుల బంటియనిబలుకుచుం గుచనయనాభివివరఘంతలంబులు చక్రవాకజలచరావర్త శైవాలంబులుగ నందంబుగ నందంబుగ నీఁదు పొందిన యోషలనికి లిందనందన కరంబులు సాచి పరిరంభంబులకు నారంభించుచు కైవడి నెదు రెఁజను దెంచి తామత్తరంగంబులకునులుకుచు సారసంబులకుం గరంబులు సాచుచు మగాళంబులం జోఁపుచు జెన్నుమిగిలిన చన్నులయొత్తువత్తుమను నెపంబుల తపంబులు నీటగావించు మాడ్కి నిసంచరించు చక్రవాకంబులం దోలుచు నితాంత కాంతిసదనంబులగు వదనంబులకు నోడి వ్రీడం జెంది కందిచందురుఁడు చలముడిగి జలమువంబడి కంపించు కరణి నిజకరకలితజలప్రతిఫలితుండై కదలు చంద్రు నింగని మెచ్చి సోలుచు సలిలావగాహసమయసముచ్ఛలితవారిశీకరపరంపరల వలనముకరంద పానమత్తమధుకరపక్షవిక్షేపణసంజాత వాతసముద్ధూతకుసుమ దాదిపరాగపటలంబులం జేరుచు మోముదమ్ములకమ్మతనంబులకు మూఁగి ఝుమ్మరను తుమ్మెదలకు వెఱచుచుఁ గరంబుల నీరెగయం జఱచుచు నీలనీరదవివతితపయోబిందుసందోహంబులం దడయుచు పుష్పదీవియలబాగునగృష్టుకరద్వయంబునం జెక్కుతోయంబులం దడియుచుఁ గ్రమ్మ మకోనిమడియుచుఁ దనమ బాణుని పులు కడిగిన కుసుమబాణంబులపగిది మేనులు మెరవ సలిలావగాహనపరాయత్తచిత్తలగుచు మొత్తంబులై సరసభాషణంబులం దుల్లసించు బాహులం నీరు నించుచు హరిమీఁద జల్లుచు చల్లునెడం గడపడదాఁటుచు దాటిచనక నిలువరించుచు వినోదింపంగ రేణుకరపికీర్ణ నీరధారాభిషిక్తంబగు శుండాలంబు లీలనా భీరకామినీకరసముద్ధూతజలాసారంబులం దోగుచు వ్రజవధూజనహస్తప్రయుక్త కల్హారకైరవపరాగపటలంబువలన భూతిభూషణుసిరి వహించుచు గోపికాజనపాణికిసలయసముత్క్షిప్తకమలదళంబులవలన సహస్రనయను నిరూపుఁ జూపుచు గోపాలబాలికాకుచకలశకుంకుమపంకంబువలన ప్రభాతభానునిభంగి భాసిల్లుచు ఫేలావయోషాకటాక్షవిక్షేపణంబులవలన మధుపపరివృతహరిచందనసౌందర్యంబు నొందుచు వల్లవీహాసరుచులవలన చంద్రికాప్రభాభాసితనీలశైలంబు క్రియ ననురెనంత॥ (చ॥ సతులుం దానున నీటితో వెడలి భూషాగంధచేలాద్యలం గృతుఁడై కుంభికరేణుయూథములతోఁ గ్రీడించు చందంబునన్। లతలం దుందరులందు బుష్పమయలీలాశయ్యలందున్

సుఖోన్నతుఁ డెవ్వఁడు శ్రీ డలర్ దని పెనానారీలలామంబులన్ ॥ (వ॥ ఇట్లు శరత్కాలంబున వెన్నుఁ డింద్రియస్థలనంబు సేయక గోపికలతోడ రమించెనని చెప్పిన మునివరునకు నరపతి యిట్లనియె (మ॥ మహితశ్లోకుఁడు ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తియునైన సత్కర్ముఁ డీశుఁడు ధర్మశిక్షయు ధర్మరక్షయుఁ జేయఁగా నర్మిలిన్ ధరమీఁద బుట్టి పరాంగనాజనసంగమే। ధర్మమంచు దలంచి జేసెనదాత్తమానస చెప్పవే ॥ (అనిన శుకుండిట్లనియె ॥) గీ॥ సర్వభక్షకుఁ డగ్ని సర్వంబు భక్షించి। దోషి గాని పగిది దోషమైనఁ। జేసి దోషపదముఁ జెందదు తేజస్వు। లగుటఁ జంద్రవాసవాదులధిపా ॥ (క॥ ఈశ్వరుఁడు గాని వాఁడు న। రేశ్వరపరకాంతఁ గలఁచి యోడ్లుబ్రతుకఁగా। నీశ్వరుఁడు సకృష్ణుఁడు। విశ్వభయదవిషము మ్రింగి వెలయంగలఁడే ॥ (క॥ సత్యము ప్రభువుల వచనము। నిత్యము తద్వచనవిధిని నిలుతురు పెద్దల్। సత్యాసత్యము గావున। సత్యముఁ జనుచుఁ జనరు వారి చరితము నృపా ॥ (మ॥ ఘనులై యెవ్వని పాదపంకజపరాగధ్యానసంప్రాప్తయో। గనిరూఢత్వముచే మునీంద్రులు మహాకర్మంబులం బాసి బం। ధనిరోధంబులు లేక విచ్చలవిడిం దర్పింతురా నిత్యశో। భనుఁ డెట్లుండిన నుండెఁ గాక కలవే బంధంబులు సర్వేశ్వరా ॥ గీ॥ గోపజనములందుఁ గోపికలందును। సకలజంతులందుఁ సంచరించు। నాతఁ డాత్మ నకుప గాంగన లెవ్వరు। సర్వమయుఁడు లీల సలిపెఁ గాక ॥ (వ॥ అని చెప్పి శుకుండిట్లనియె నంత బ్రాహ్మ్యముహూర్తంబున కృష్ణుని వీడ్కొని గోపికలిచ్ఛ లేక యునిండ్లకు నడకేగి సంకృష్ణమాయామోహితులై గోపకులు వారలం గోపింప నెఱుంగ నేరరైరి ॥ (ఇంద్రవజ్రము॥ గోపాలకృష్ణుండను గోపకాంతల్। ప్రాపించి క్రీడించిన భంగులెల్లన్। రూపించి వర్ణించిన రుంచు హృత్సం। తాపంబులన్ బాయును దప్పు సక్తిన్ ॥ (వ॥ అంత

—— సర్పరూపియగు సుదర్శనుండను గంధర్వుని శాపవిమోచనము. ——

నొక్కనాఁడు నందాదులైన గోపకులంబికావనంబునకు శకటంబులెక్కి జాతరసంజని సరస్వతీనదీజలంబుల స్నానంబులు సేసియుమామహేశ్వరుల నర్చించి కానుకలిచ్చి బ్రాహ్మణులకు గోహిరణ్యవస్త్రాన్నదానంబులొసంగి జలప్రాశనంబు సేసి నియమంబున నుండ దైవయోగంబున నాఁటిరేయి యొక్క మహోరగంబు నిదురవోయిన నందుని నంగుష్ఠము మ్రింగ నగ్గలింపన తండు కృష్ణ కృష్ణ యని వచనంబులం దన్నుఁ బిడిపించుమని మొరయిడిన విని ॥ (క॥ గోపకులందరు మేల్కని। కోపముతోఁ బెద్దగుదెలఁ గొఱవుల మొత్తన్। దాపము నొందియు వదలక। పాపపు పెనుబాము నందుఁ జుట్టె నృపాలా ॥ (వ॥ అయ్యవసరంబున కృష్ణుండు దర్పించి పాదతాడనంబు సేసినతోకిలి నసర్పంబు సర్పరూపంబు విడిచి విద్యాధరేంద్రరూపంబు దాల్చి హరికి మ్రొక్కి నన్నతనికి హరి యిట్లనియె ॥ (ఉ॥ పండితమూర్తితోఁ గనకమాలికతో శుభలక్షణుండవై। యుండెదు నీవు దుష్టపు మహోరగదేహమిదేల వచ్చె నీ। వ్వఁడవు నాకు మెయ్యది భవంబునకెద్దిమితంబు నాకు నెం। డొండ నెఱుంగ జెప్పుము బుధోత్తమ నీవని చోద్యమయ్యెడిన్ ॥ (వ॥ అనినఁ వాఁడిట్లనియె. నే వాయువు రుకర్ణుఁ డను విద్యాధరుండ విమానారూఢుండనై రూపసంపద్గర్వంబునం జొక్కి దిక్కులం జరించుచు నొక్కయెడ నాంగిరసులను ఋషులం గురూపులైనవారలం గని నగిన వారును నీవు రూపదర్పంబున నదమ్మున నగితివి గావున మహాసర్పంబవై యుండుమని శపించిన పిదప నే వేడుకొనిన నట్లనిరి ॥ (చ॥ యదుపుంగవుండు భక్తుల భయంబు హరించుటకుం జనార్దనుం। డు దయ నొందినయది యడవిక్కొక్కదినంబున రాఁగలండు తత్పద। మున నీవు దన్నఁబడి పన్నగదేహము తోడ బాసి నీ। మొకలిటి మేను గాంచెదవు మూఢ పన్నని రా దయానిధుల్ ॥ (మ॥ నిను జింతించిన విన్నఁ జేకొనిన నిర్మలులై కృతార్థులైరి పా। పని కాయంబు [illegible] నా మీద వెంటనే [illegible] బ్రాహ్మణశాపసంజనిత కౌటిల్యంబు దానిల్లు నే। వనజాతేక్షణ నేఁడు వాసెను రగత్వంబెల్ల నే బోయెదన్ ॥ (వ॥ అని విన్నవించి హరికిఁ

—— శ్రీ కుబేరభటుండగు శంఖచూడుండనే గుహ్యకుని సంహరించుట. ——

ప్రదక్షిణంబు వచ్చి మ్రొక్కి సుదర్శనుండు దివంబునకుం జని యె సర్పంబువలన నందుండు విముక్తుండయ్యెఁ దత్ప్రకారంబు విని వెఱఁగుపడి గోపకులు దేవతాను [illegible] సమాప్తి నొందించి కృష్ణకీర్తనంబు సేయుచు మరల మందకుం జనిరంత ॥ (చ॥ ఘనిరొక నాఁటిరాత్రి బలమాధవులుజ్జ్వలవస్త్రమాలికా। ధరులు అనులేపనాభరణధారులునై చనిమల్లికాదిపు। ష్పగన సుమగంధమైన మధుపంబుల గీతము వించుదర్వనాం। తరమున వెన్నెలన్ వ్రజనితంబినులుండఁగ బాడి రింపుగన్ ॥ (క॥ ఆ పాట చెవుల సోఁకిన। నే పాటియు దేహలతల నెఱుఁగక దృగ్వ్వా। చా పాటవముల చెడిపడి। రా పాటలగంధులెల్లనటవీవీథిన్ ॥ (వ॥ ఇట్లు సకలభూతసమ్మోహంబగు గానంబు సేయుచు నిచ్ఛావర్తనంబుల నుమత్తులచందంబున రామకృష్ణులు క్రీడింపఁ గుబేరభటుండు శంఖచూడుండను వాఁడు రామకృష్ణరక్షితలగు గోపికలం దనయోగబలంబున నుత్తరపుదిక్కునకుం గొనిపోవనయ్యె

పలుగాముకృష్ణేతి భాషణంబులు వలుకుచుఁ బులికిం గనఁబడిన మొకవుల క్రియ మొరయిడిరని॥) ఉ॥ గ్రద్దన సాలవృక్షములు గైకొని బల్లిదులన్న దమ్ములా। యుద్దరు కాలమృత్యుసదృశులయేపున వేచి రోయోడ సంశ. డో। ముగ్ధియలార యంచు నసమాటినఁ జూవికలంగి గుహ్యకుం। డుద్ధవడిం గతిం బరచె నుత్తరమింతుల డించిభీరుఁడై ॥) ఇట్లు గుహ్యకుని చేత విడివడిన గోపికల రక్షించుకొని యుండ మనని బలభద్రునిం బలికి॥) శా॥ ఓరి గుహ్యక పోకు పోకుమని రోషోద్రేకి బకారాతి వాఁ। డేరూపంబున నెందుఁ జొచ్చె నెటఁ బోయెం దోడఁ దానేగి మ। త్సారోదంచితముష్టి వానితల ద్రెవ్వంబట్టి తద్దీర్ఘరుక్కో। టీర భ్రాజితరత్నముం గొని యెదం డించెం గోపికల్ చూడఁగన్ ॥) వ॥ ఇట్లు శంఖచూడునిం జంపి వానిశిరోరత్నంబుఁ దెచ్చి బలభద్రునకిచ్చి మెప్పించె మఱియు నొక్కదినంబునం గృష్ణుండు వనంబునకుం జనిన నతనిలీలలు వాడుచు నింతులు దద్విరహ వేదనానల భరంబు సహింపక గోపికలు తమలో నిట్లనిరి॥) శా॥ భ్రూవిక్షేపముతోడ దావలిభుజంబుం జెక్కుఁ గీలించి కెం। మోవిం వేణువు గూర్చి సుస్వరముగా మ్రోయించుచున్నాఁ డలీ। ప్రావీణ్యంబు విభుండు సూపఁగని సప్రాణేశలై యుండియున్। గీర్వాణాంగనలెల్ల నీవిబంధములూడం జొక్కుచున్ పోరం గిన్నరులెల్ల పాడఁగనలే ॥) మ॥ నవమాధుర్యము గల్గు కృష్ణుమురళీనాదామృతస్యందముల్ । చెవులం జొచ్చి హృదంతరాళముల భాసిల్లం జవస్సంబులై । యువిదా మేపులు కుందొరంగి వృకగోయూథంబులుత్కంఠతో। దివికిం గంఠములెత్తిం గ్రొవ్వలుబోదే హేమంత్రియ వ్యాప్తులన్ ॥) శా॥ ఓకంజేక్షణ కృష్ణుఁడుజ్జ్వలితహారోద్దాముఁడై గానవి। ద్యాకౌతూహలతన్ మనోజ్ఞ మురళీధ్వానంబు గావింపగా। నాకర్ణించి సశంకమై నెుకయునీలాభ్రంబుగాఁ జూచుచున్ । గేకారావములిచ్చుచున్ మురియుబో కేకీంద్రసంఘాతముల్ ॥) మ॥ లలనా యేటికి తెల్లవారెరవ యేలా వారె చెబ్బారాత్రి । కలకాలంబున హంబుగా కనిశిగాఁ గల్పింపఁడా బ్రహ్మ దావల రేడుం గృపలేడ కీరములు మర్యాదంబులెట్లో కదే। కలదే మాపటి కాలమందు మనకుం గంజాక్షుసంభోగముల్ ॥) ఉ॥ ఎప్పుడు ప్రొద్దు గ్రుంకు హరి యెప్పుడు గోవుల మేపివచ్చునో। చెప్పుడు తన్ముఖాంబుజసమీక్షణముబ్బునఁ తండువచ్చిన। న్నెప్పుడు గారవించుమది నెప్పుడు మద్విరహాగ్ని గాశికిన్। జెప్పఁగదమ్మ బోటివరు సేతలను ల్లముదల్లడిల్లెడిన్ ॥) మ॥ చెలియా కృష్ణుఁడు నన్నుఁ బాసి వనముం జేరంగ నయ్యాతఁడుఁ। బులునాకన్నియునుండ నుండగఁదగన్ బూర్ణంబులై సాగిలో। పలఁదోఁచుం బ్రహరంబులై దినములై పక్షస్వరూపంబులై। నెలలై యబ్దములై మహాయుగములై నిండారు కల్పంబులై ॥) వ॥ అనిమఱియుఁ గృష్ణవిరహదుఃఖంబున బహువిధంబులఁ బశ్చాత్తాపంబు నొందుచు గోపికలో పికలు లేక నెట్టకేలకు దివంబుగడపి దినాంతసమయంబునందు ॥) మ॥ అదె భానుండపరాద్రిఁ జేరెని దె సాయంకాలమే తెంచె వల్లె దె గోపాదపరాగ మొప్పెసఁ గెబ్బృందారణ్యమార్గంబునం। బదె వీతెంచె వృషేంద్రఘోషము ప్రియుం డేతెంచె రం డంచుఁ దా। మెము రేతెంతురు మాపు గృష్ణునికి నయ్యింతుల్ పరిభ్రాంతలై ॥) వ॥ ఇట్లు తన కెదురువచ్చిన మచ్చికెనచ్చెలువల

వృషభాసురునివధ.

నచ్యుతుండిచ్చా విస్తరనంబుల గారవించె నంతనొక్క నాఁడు ॥) సీ॥ ఎవ్వని మూపురమీక్షించి మేఘంబు లద్రిశృంగంబని యాశ్రయించు। నెవ్వని రంకెకు కర్ణేంద్రియంబులు సోకి గర్భపాతనమగు గర్భిణులకు। నెవ్వని పదహతినెగయు పరాగంబు లంధకారారాతి నావరించు। నెవ్వఁడు కొమ్ముల నెమరించి దిమ్మిఁ బృథ్వీధరంబులు పెల్లగిల్లు। నట్టివృషభాసురేంద్రుఁడు హుంకరించి। వాలలత నెత్తి పెనురంకె వైచి నేలఁ। గాలు ద్రవ్వుచు నిశితశృంగములు సాచి। మందపైఁ గడంగ వి సెనమందుఁడగుచు ॥) వ॥ ఇట్లు వృషభాకారంబున నరిష్టుండు హరికి నరిష్టంబు సేయందలంచి పైకుఱికిన ॥) ఉ॥ క్రేపులు వారె గోవులకు గ్రేపులు గోవులు గోవృషంబులం। బైపడె వత్సధేనువృషభంబులు గోపకులందుఁ జొచ్చె నా। గోపకులా వృషేంద్రములు గోవుల లేగలు విచ్చిపారగా। గోపచమూవిభుండగ నె గోవృషదైత్యుఁడు వెంటనంటఁగన్ ॥) వ॥ ఇట్లుభయభ్రాంతులై కాంతలుం దారును కృష్ణ కృష్ణ రక్షింపుమని యొడి గోపకులకు నడ్డంబు వచ్చి దీనజనరక్షకుండైన పుండరీకాక్షుండిట్లనియె ॥) ఉ॥ బాలురతనింతులం బసులఁ బారఁగఁ దోలుట బంటుపంతమే। చాలు వృషాసురేంద్ర బలసంపదఁ జూపఁగ నెల్లఁబాడి గో। పాలురమందగాఁ జనుపైపడి తేనిఁ బ్రచండ కృష్ణశార్దూలము నే కుమారగళము ద్రుంపక చంపకఁ బోవనిచ్చునే ॥) గీ॥ అనుచు ధిక్కరించి హస్తతలంబులఁ జప్పరించి వగుచు సఖుని మీఁద। బన్నగేంద్రభయద బాహుదండము సాచి। దండిమెరసి దనుజ దండి నిలిచె ॥) అప్పుడు ॥) చ॥ ఖురముల నేలద్రవ్వుచు నకుంఠిత వాలసమీరణంబులన్ । విరవిర బోయి మేఘములు విప్పవిషాణములొడ్డి కొంచుమ। స్థిరతరమూర్తియై వృషభదైత్యుఁడు కన్నుల నిప్పులాల్కఁగా। దురదురవచ్చి తాకె రిపు మత్త్యదమోదసుఁ బన్నలోచనన్ ॥) ఉ॥ యా

దవకుంజరుండు వృషభాసురు కొమ్ములు రెండుఁబట్టి యష్టాదశ పాదమాత్రము గజంబు గజంబును ద్రొబ్బుకైవడిఁ ద్రొబ్బి లద్రొ
బ్బనయ్యసురపిక్కటనొందిచమర్చి మ్రొగ్గిదుగ్ర్గాదముతోడఁ డీకొనెఁ బ్రమత్తవిమర్దను నాజనార్దనుఁడు॥)గీ॥అంత గోపసిం
హుఁడసురఁ గొమ్ములువట్టి ధరణిఁ ద్రొబ్బి త్రొక్కి దైత్యభటులు కొమ్ము వీఁగ సురలకొమ్ము వర్ధిల వాని కొమ్ము వెరికి మొత్తి
తూల్చెనతఁడు॥)క॥ఉక్కు చెడి రొజి నెత్తురు ముక్కున వాతను స్రవింపమూత్రశకృత్తుల్ మిక్కిలి విడుచుచు బసరపు రక్క
సుడసెసపసెఁ బ్రజకు రాగములమరన్॥)వ॥ఇట్లు వృషభాసురుం జంపిన నిలింపులు గుంపులుగొని విరులు వర్షింప గోపకులు
హర్షింప గోపసతులు తర్కింప బలభద్రుండును వారును గోవిందుండును పరమానందంబున మందకుం జనిరంత॥)చ॥ మునుఁ
జో నారదుఁడు కంసునితో యశోదకూతురుం గనుట యెఱుఁగ జక్రి దేవకికి గర్భజుఁడౌటయు మున్ను రోహిణీ తనయుఁ
డు రాముఁడౌటయు నుదద్విభులిద్దరు మందనున్నవారని యెఱుఁగం జెప్పిన మహోద్భుతమంచుఁ జలించుఁ గిన్కతోన్॥)చ॥
కొడుకుల మందలోననిడి కొంటుతనంబున మోసపుచ్చె నీ బడుగని బట్టి చంపుటిది భావ్యమటంచుఁ గృపాణపాణియై వసుదేవ
సు దేవునింప నుమవచ్చిన కంసునిఁ జూచి నారదుం డుడుగుము చంపబోలదని యొడకమానిచి పోయె మింటికిన్॥)వ॥మరియు
నలుఁదీరక కంసుండు దేవకీవసుదేవుల లోహపాశబద్ధులం జేసి కేశియను వానిం బిలిచి రామకేశవులం జంపుమని పంపి మంత్రి
భటగజారోహక చాణూర ముష్టిక సాల్వ కోసల ప్రముఖుల రావించి యిట్లనియె॥)శా॥ఎందున్నన్నెదిరించి పోరుటకు దేవేం
ద్రాదులుం జాలరీ బృందారణ్యము మందనిప్పుడు మదాభీరార్భకుల్ రామగో విందుల్ వర్ధిలుచున్నవారట రణోర్వింగం
సునెప్పింతుమం చుందర్పంబులు వల్కుచుందురట యీ చోద్యంబులన్ వింటిరే॥)క॥ పట్టణజనములు చూతురు దట్టంబుగ
మల్లరంగతల పార్శ్వములన్ బెట్టింపుడు తమకంబులు పుట్టింపుడు వీట మల్లుపోరను మాటల్॥)శా॥విన్నాణంబులఁ బోరనే
ర్తురు మహావీర్యప్రతాపాదిసంపన్నుల్ మీరలు మేటిమంతనములన్ బ్రఖ్యాతులై పెంపుతో మన్నారా బలకృష్ణులం జెనకు
నన్మర్దించి మత్ప్రీతికా సన్నుల్గండు పురీజనుల్ పొగడ నో చాణూర హో ముష్టికా॥)శా॥ రారా హస్తిపకేంద్ర గండమదధా
రాగంధలోభాంధగంధేభాళి గాలి వ్రజమై నమత్కువలయాపీడద్విపేంద్రంబు మద్వారోదంచిత దేహళీపరిసర స్తంభంబు డా
యంగ నాభీరుత్రా నవలం చిడీకొలుపు నీవీరంబు తోరంబుగన్॥)క॥పశువిశసనములు సేయుఁడు పశుపతికిం బ్రియముగా
గ భావించి చతుర్దశి నాడు ధనుర్యాగము విశదంబుగఁ జేయవలయు విజయము కొరకున్॥) వ॥అని తనవారినందఱ నయ్యైవ
నులకు నియమించి యదుశ్రేష్ఠుండగు నక్రూరునిం బిలిచి చేపట్టుకొని యిట్లనియె॥)శా॥ అక్రూరత్వముతోడ నీవు మనగాన
క్రూరనామంబు నిర్వక్రత్వంబునఁ జెల్లె మైత్రి సలుపన్ వచ్చునీనుం జేరినీ వక్రోధుండవు మందలోన బలకృష్ణాభీరులస్మ
ద్వినాశక్రీడారతులై చరింతురట యోజం దెచ్చి యొప్పింపవే॥)గీ॥ నాకు వెరచి సురలు నారాయణుని వేడికొనిన నతఁడు వచ్చి
గోపకులము నందు కృష్ణమూర్తి నానకదుందుభి కుదితుఁడయ్యెనన నెకటి వింటి॥)వ॥కావున నీవు గోపకుల చేత నరులు గొని
ధనుర్యాగంబుఁ జూడరండని వారలం డగ్గొని రమ్ము తెచ్చిన॥)శా॥ కొండల్ఘూలఁగఁ ద్రొబ్బ కొమ్ములతు దింగోపించి కోరాడు
చో దండిందండి నధిక్కరించు నొక వేదండంబు నా యింట బ్రహ్మాండంబై నఁగిదల్పనో పుబలకృష్ణాభీరులన్ బోరిలో ఖండిం
పన్ దడవెంత దానికదియుం గాదేని యక్రూరకా॥)శా॥చాణూరుండును ముష్టికుండును సభాసంఖ్యాతమల్లుల్ జగత్ప్రాణు
లైచ్చెరు సత్త్వసంపదల బాహాబాహిసంగ్రామపారీణుల్ వారలు రామకృష్ణుల బలోద్రేకంబు సైరింతురే క్షీణప్రాణు
లఁ జేసి మాపుదురు సంసిద్ధంబు యుద్ధంబునన్॥)సీ॥ ఆరామకేశవుల వధరించి వసుదేవముఖ్యులఁ జంపి తెగువ మెరసి వృష్ణి
భోజ దశార్హవీరులఁ దెగటార్చి ముదుక యౌదు రాజ్యకాముకుఁడు ఖలుఁడు నగు నుగ్రసేను మాయయ్యఁ గీటణగించి పినతండ్రి
దేవకు బిలుకుమార్చి మఱియు వైరుల నెల్లమర్దించి నే జరాసంధ నరక బాణ శంబరాది । సఖులతోడ భూమిచక్రమేలెదఁ
బొమ్ము తెమ్ము వేగమా వసుదేవసుతుల మఖము పేరుజెప్పి మంత్రభేదము సేయ వలదు మెంపఁ జనదు వైరిజనుల॥) అనిన న
క్రూరుండిట్లనియె॥)ఉ॥ పంపిన బోనివాఁడ నృపాలక మానవులైన తమ్మునా హింపరు దైవయోగములనించుక గానరు
తోఁచినట్లు ని ష్కంపగతిన్ జరింతురది గాదనవచ్చునె యీశ్వరేచ్ఛఁ దప్పింపగరాదు నీపగతు బిడ్డలఁ దెచ్చెదఁ బోయివచ్చె
దన్॥

—→ శ్రీకృష్ణుండు - కేశి - వ్యోమాసురుల సంహరించుట. ←—

వ॥అనిపలికి రథమెక్కి యక్రూరుండు చనిన సకలజనులను వీడుకొలిపి కంసుండంతిపురంబునకుం జనియె నంత కంసప్రేరితుం
డై॥)సీ॥ఖురపుటాహతిధూళిసంభినీచక్రంబు ఫణిరాజఫణులకు బరువుసేయ భీషణహేషావిభీషితులై మింటనమృతాం

ధూళింజూరునండఁగొనఁగ। చటులచంచలసటాచ్ఛటలగాడ్పుల మేఘములువిమానములపైముసుగుపడఁగ। వివృతాస్యగ
హ్వరవిపులదంతంబులు ప్రళయాగ్నికీలలపగిది మెరయఁ। గాలపాశలీలఁగా వాలమేపార। వాహామగుచుగరిథవాహ గ
తుల।విజితశక్ర పాశివీర్యపయోరాశి। కేశివచ్చెమందక్లేశమంద॥) క॥ భీషణఘోటకదానవ। హేషానిర్ఘోషభిన్నహృదయ
నిఖిలగో। యోషాపురుషార్భకమై। ఘోషముహరిచూడ దైన్యఘోషంబయ్యెన్॥) అయ్యవసరంబున॥) ఉ॥ పేదల ఘోష
గోపసులబిట్టదలించుటవీరధర్మమా। కాదు వ్రజంబులోదనుజఘస్మరుఁ డేడనితన్నురోయుక్ర। వ్యాదునిఁజూచిగోపసులక
ష్టమువచ్చెనిశాటయింకబో। రాదనిశౌరిచీతెమృగరాజుక్రియన్నెదిరించెదైత్యుఁడున్॥) గీ॥ నిష్ఠురోగ్రసింహానినదంబు
తోనింగి।మ్రింగుభంగినోరుమిగులదెరచి। కరువడాగనతఁడుకాటుదప్పించినఁదన్నె నెగసితురగదానవుండు॥) ఉ॥ తన్నిన
తన్నునందడకదానవహంతసమీకరంతయై। కన్నులఁగెంపుపెంపెనయ గ్రక్కున ఘోటనిశాటుపాదముల్। వన్నెచెడం
గఁబట్టిపడవైచెననుశ్మతమాత్రదూరముల్। బన్నగడింభమున్విసరిపారఁగవైచుఖగేంద్రుకైవడిన్॥) ఉ॥ వైచిన మ్రొగ్గి
లేచి వెసవాజినిశాటుఁడుహుంకరించిసం। కోచములేకపైబడినగోపకులేంద్రుఁడుదిగ్గజేంద్రశుం। డాచటులప్రభాబలవి
డంబకమైనభుజార్గళంబుదో। షాచరునోటిలోననిడెఁ జండఫణిన్గుహనించుకైవడిన్॥) శా॥ శంభోళిప్రతిమానకర్కశ
మహోమాద్యద్భావమదోత్స్తంభముల్। శుంభల్లీలనఘూరివానిరదముల్ చూర్ణంబులై రాలగా। గంభీరంబుగఁగుక్షిలోఁజొనిపి
వీకన్వృద్ధిబొందింపుచున్। గుంభించెన్భవనంబుపిక్కటిలఁదక్కుక్షిన్సురేంద్రోత్తమా॥) క॥ వాయువు వెడలకనిలిచినఁ।
గాయంబుచెమర్పఁగన్నుగవ వెలికుఱుకన్। మాయఁజెడితన్నుకొనుచును। గూయుచునశ్వాసురుండుఁగూలెన్నేలన్॥) గీ॥
ఘోటకాసురేంద్రుకుక్షిలోఁగృష్ణుని। బాహువధికమైనఁబట్టలేమిఁ। బగిలిదోసపండుపగిదిఁగద్దేహంబు। వసుమతీశ రెండు
వ్రయ్యలయ్యె॥) క॥ నళినాక్షుఁడులీలాగతి। విలయముబొందించెనిట్లువీరావేశిన్। బలలాశిన్జగదభినవ। బలరాశిన్ విజిత
శక్రపాశిన్గేశిన్॥) వ॥ వ॥ ఆసమయంబునంబుష్పవర్షంబులుగురియించి సురలువినుతించిరంతహరిభక్తివిశారదుండైన
నారదుండువచ్చిగోవిందునిసందర్శించిరహస్యంబుననిట్లనియె॥) సీ॥ జగదీశ యోగీశ సర్వభూతాధారసకలసంపూర్ణయో
శ్వరమహాత్మ। కాష్ఠగతజ్యోతివై వడినిఖిలభూతములందునొకఁడవై తనరుదీవు। సర్గాధ్యుఁడవుసుహాశయుఁడవుసాక్షివినీ
యంతవాఁడవై నీవుమాయఁ। గూడికల్పింతువుగుణములవానిచేబుట్టించిరక్షించిపాలియజేయు। దీప్రపంచ మెల్లఁగట్టనీవిప్పు
డు। రాజమూర్తులై నరాక్షసులను। సంహరించిభూమిచక్రంబురక్షింప।నవతరించినాడవయ్యకృష్ణ॥) వ॥ దేవా నీచేతనింక
చాణూరముష్టికగజకంసశంఖయవనమురనరకపౌండ్రకశిశుపాలదంతవక్త్రసాల్వప్రముఖులుమడిసెదరుపారిజాతం
బపహృతంబయ్యెడినిన్నృగుండుశాపవిముక్తుండగుశమంతకమణిసంగ్రహంబగుమృత బ్రాహ్మణపుత్ర ప్రదానంబు సిద్ధిం
చునర్జునుసారథివై యనేకాక్షౌహిణీబలంబులవధియించెదవుమరియును॥) శా॥ కృష్ణానీవ్వెనరించు కార్యములు లెక్కింపన్
సమర్థుండెవ్వఁ డింద్రుండైనవిధాతయైనమహదుగుణముల్దీపించులోపించురో। విష్ణుత్వంబుననుండనీవలననిస్సీమంబునీరూపముల్।
విష్ణున్ జిష్ణుసహిష్ణునీశునమితున్ విశ్వేశ్వరుం మ్రొక్కెదన్॥) వ॥ అనివినుతించివీడుకొనినారదుండరిగెనంత నొక్కనా
డుకృష్ణసహితులై గోపకుమారులడవికింజనిపసుల మేపుచునొక్కకొండవండనిలాయనక్రీడచేసిరందు॥) క॥ కొందఱుగొఱి
యలమంచును। గొందఱుపాలకులమంచుఁగుటిలత్వమునన్। గొందఱుదొంగలమనుచునుఁ। జెందికుమారకులుక్రీడఁజేసిరి
తమలోన్॥) శా॥ ఆలోనొంగలలోమయాసురసుతుండామ్యుండువ్యోముండుగో। పాలుండై చని మేషకల్పనలతోభాసి
ల్లిక్రీడించుచుఁ। ద్బాలవ్రాతమునెల్లమెల్లనచతుఃపంచావశిష్టంబుగా। శైలాంతర్గుహలోనికింగొనిచనెన్ జౌర్యంబువార్యం
బుగన్॥) వ॥ ఇట్లుకొండగుహలోనఁగ్రమక్రమంబునగోపకుమారులనిడియొక్కపెనురాతఁదద్వారంబుగప్పియెప్పటియ
ట్లవచ్చిన॥) ఉ॥ వీరుఁడుమాధవుండఖిల వేదినిశాచర భేదినవ్వుతో। నౌరనిశాటదొంగతనమచ్చుపడెన్ నెరదొంగవౌదువా।
భీరులనెల్లశైలగుహఁబెట్టితిదిక్కినవారిఁబెట్టరా। రారయటంచుఁబట్టెమృగరాజువృకాఖ్యముఁబట్టుకైవడిన్॥) ఉ॥ పంకజ
లోచనుండొడిసిపట్టినశైలనిభాసురాకృతిన్। బింకముతోడఁబొంగివిడిపించుకొనంగబలంబులేమిలో। శంకవిట్టుగను క్రొ
నఁజక్కనఁ నారణభీముఁ వ్యోముని। గొంకకఁగూల్చెనవ్విభుఁడుకోయనిమింటసుపర్వులార్వఁగన్॥) గీ॥ ఘోరదనుజునేలఁ
గూల్చిపర్వతగుహా। వాతమున్నరాయివ్రయ్యఁదన్ని। గుహచరించుచున్నగోపాలకులఁగొంచు। బల్లిమంద గోపవల్లికిటిగె॥
వ॥ అంతనారాత్రి మథురానగరంబున నక్రూరుండువసియించినియతుండై రేపకడరథంబెక్కికదలినందగోకులంబునకుం

❀ కంసునిపంపునన క్రూరుండు బృందావనంబునకు జనుదెంచుట. ❀

జోవుచుం డెరువునదనలోనిట్లనియె॥) ఉ॥ ఎట్టితపంబు సేయఁబడె నెట్టిచరిత్రములబ్బెనొ యెట్టిధనంబులర్థులకు నీఁబడెనో తొలుబామునందు నా। యట్టివివేకహీనునకు నాదిమునీంద్రులు యోగదృష్టులన్। బట్టఁగలేనియీశ్వరుని బ్రహ్మముఖ్యాహరిఁ జూడఁగల్గెడిన్॥) ఉ॥ సూరులు దొల్లి యేవిభునిశోభితపాదనఖప్రభావళిన్। జేరి భవాంధకారముల జిక్కక దాటుచు రట్టి దేవునిన్। వైరముతోడనైన నలిబిల్వలననుబంధి శుభంబుఁ జేసెని। స్ఫారణప్రేమతోడని దెకంసుని జోలుసఖుండు గల్గునే॥) మ॥ ఇతఁడాకంసునిచేతఁబంపువడినన్ హింసింప నేతెంచినా। డతిదుష్టుండని చూచునో సకలభూతాంతర్బహిర్మధ్యసం। గతుఁడౌటం దలపోసి నన్ను సుజనుంగాఁ జూచునో యెట్టియు। న్నతి గావించునొ యేక్రియంబలుకునో నా భాగ్యమెట్లున్నదో॥) అని మరియును॥) మ॥ అలకభ్రాజితమై సుధాంశుసిభమై హాసప్రభోద్దామమై। జలజాతంబయి కర్ణకుండలవిరాజద్గండమై యున్నయా। జలజాక్షుని ముఖంబు చూడఁగలుగున్ సత్యంబు వ్రోనాకు నా। వలదిక్కేఁగుచునున్న యీవనమృగవ్రాతంబులీత్రోవలన్॥) ఉ॥ మాపటివేళ నేను జని మాధవుపాదసమీపమందు దం। డాపతితుండనైనన తఁడాశుగ కాలభుజంగవేగసం। తాపితభక్తలోకభయదారుణమైన కరాబ్జమాదల। న్మోపి హసించి నాకభయముల్ కృపతోడుత నీయకుండునే॥) వ॥ అని మరియు నక్రూరుండనేకవిధంబుల గోవిందసందర్శనంబు గోరుచున్న మందగమన సుందరస్యందనారూఢుండై చనిచని॥) క॥ ముండటఁగనె ఘనచందన। కుందకుటజతాలసాలకురవకవటమా। కందనందిత బలగో। విందన్ వికచారుణారవిందన్ బృందన్॥) వ॥ కని బృందావనంబు దరియం జొచ్చి యంత సాయంకాలంబున నడవికి నెరిగల మేతల వెంబడి దిగంబడి రాక చిక్కిన కుర్రకోడెపడ్డతండంబులం గానక పొదయిరువు మిట్టు పల్లంబులనకయూఁటి పారి వెదకి చీటెడు గోపకుల యాహ్వానశబ్దంబులాకర్ణింపుచు కోమలఘాసఖాదనకుతూహలంబులం జిక్కి మరుక్కవల గ్రేపులందలలెవి తలారింపకఁ దమకంబులందమతమయంతనంభారవంబులు సేయుచు మూత్రంబులు స్రవింపబరువులిడు ధేనువులకు నోసరింపుచు సద్యోజాతంబులగు తర్ణకంబుల వహించిన వసూతికలు వెనుతగులుటవలన దామహస్తులై చనువల్లవుల మెల్లన విలోకింపుచు మందయిరుగెలంకులం శంకరహితులై పులిశివంగి వెంగివాలపు మొత్తంబులవలన నప్రమత్తులై కుంతారకుంతశరాసనప్రముఖంబులు ధరియించి కావలిదిరుగు వారల గడచి నానావిధసరసతృణకబళఖాదనగరిష్ఠలై గోష్ఠంబులు ప్రవేశించి రోమంథలీలాలసలైన ధేనువులును చన్నులు గుడిచి తల్లుల మ్రోలఁ బెల్లురేఁగి క్రేళ్లుఱుకులేఁగలును యెదనైన మొదవులఁ బైకొని పరస్పరవిరుద్ధంబులై డీకొని కొమ్ముల యుద్ధంబుసలుపు వృషభంబులును అకుంఠితబలంబులం గంతరజ్జువులం దెంచుకొని పొదలుఱికి దాటి తల్లులం మాటిమాటికి కుడుచు తరిపి కూడలధట్టించిపట్టనోపక గ్రద్దనఁ బెన్నలఁ జేయు గోపకుమారులును కొడుకుల మగల మామల మఱుమల వంచించి పంచాయుధభల్లభగ్నహృదయలై గృహకృత్యంబులు మఱచి శంకిలక సంకేతస్థలంబులఁ గృష్ణాగమనతత్పరలైన గోపకామినులును గోష్ఠప్రదేశంబులం గోవులకుం గ్రేపులు విడిచి యొత్తుచు మురగలం గట్టుచు నీఁచుచుం గ్రీడించు గోపకులును గోఖురసముద్ధూతకరీషపరాగపటలంబులవలన నుల్లారిమలమలనై ధేనుదోహనవేళావికీర్ణపయోబిందుసందోహపరంపరాసంపాదితపంకంబులును దోహనసమయగోపకరాకృష్టగోస్తననిర్గతంబులై కలశంబులందుపడు క్షీరధారల చప్పుళ్లును ఘుహాఘూతుకంఠసంస్పర్శనస్నిగ్ధంబులైన మందిరద్వారదారుస్తంభంబుల పొంతనూతనజనవిలోకనకుపితంబులై కరాళించు సారమేయంబులును గలిగి బలకృష్ణబాహుదండప్రాకారరక్షావిశేషభూషణంబైన ఘోషంబు ప్రవేశించి యందు॥) క॥ జలజాంకుశాదిరేఖలు। గల హరిపాదముల చొప్పుఁ గని మోదముతోఁ। బులకించి రథము డిగియుం। త్కలికన్ సంతోషబాష్పకలితాక్షుండై॥) మ॥ కనెనక్రూరుఁడు పద్మనేత్రులను రంగద్గాత్రులం ధేనుదో। హనవాటీగతులన్ నలంకృతుల నుద్యద్భాసులన్ బీతనీ। లనవీనోజ్జ్వలవాసులం గుసుమమాలాధారులన్ ధీరులన్। వనితాకాములఁ గృష్ణరాములజగద్వంద్యక్రమోద్దాములన్॥) క॥ కనివారల పాదములకు। వినయంబున మ్రొక్కె భక్తివివశుండగుచున్। దనువునఁ బులకాంకురములు। మొనయఁగ నానందబాష్పములు జడిగురియన్॥) తదనంతరంబ॥) క॥ అక్రూరుఁడైజనులనా। వక్రగతిం గాచు భక్తవత్సలుఁడంత। న్నక్రూరుఁ గౌఁగిలించెను। జక్రాంకితహస్తతలము సాచి నరేంద్రా॥) వ॥ మఱియు నక్రూరుండు బలభద్రునికిం బ్రణతుండై నగౌఁగిలించి చెట్టపట్టుకొని కృష్ణసహితుండై గృహంబునకుం గొనిపోయి మేలడిగి గద్దియనిడి పాదప్రక్షాళనంబు చేసి మధుపర్కంబు సమర్పించి గోవునిచ్చి యాదరంబున రసవదన్నంబు వెట్టించి తాంబూలగం

భవనాభ్యంతరంబులోసంగొనియయ్యవసరంబుననందుపవిష్టుండైనయక్రూరునకిట్లనియె)క॥చెలియలు మొఱయిడనల్లురఁఖలుఁ
డైపొరిగొనినయట్టికంసుఁడు బ్రతుకంగలదెనకీదశాస్త్రులకిల పైమీ సేమమింక నేమనియడుగన్॥)వ॥అనిపలికియంతన
క్రూరుండొక్కపర్యంకంబునసుఖోపవిష్టుండై యుండహరియిట్లనియె) మ॥ శుభమే నీకు బ్రమోదమే సఖులకుం జుట్టాల
కున్ సేమమే। యిభయంబే ప్రజకెల్లగోత్రజులకత్యానందమే మామకు। న్నభయుండే వసుదేవదేవకులు దత్కారాగృ
హంబంధముల్ స్వభవవ్యాజనిబద్ధలై బ్రతికిరే ప్రాణానిలోపేతలై॥)మ॥ నెతినేడిక్కడనీవురాఁగవగతో నీతోడనేమైన
వా।కెఱుగం జెప్పనుటంచుఁ జెప్పరుగదా యేమందుమారాత్రియే। తెఱఁగుంలేదని డస్సిరో వగచిరో దీనత్వముం జెందిరో। వె
ఱకోనాతలిదండ్రులెల్లుండిరో విన్పింపుమక్రూరకా॥)వ॥మఱియుఁనీవేమి కారణంబునవచ్చితని హరిపలికిననతండు కంసుని
కినారదుండువచ్చిసెప్పినవైరానుబంధప్రకారంబును కంసుండు దేవకీవసుదేవులవధియింపంగమకించిమానిన తెఱంగును ధ
నుర్యాగంబు పేరుచెప్పి పుత్తెంచిన ప్రకారంబు లెఱింగించిన రామకృష్ణులు నగితమ్మునబరివేష్టించిన నందాదిగోపకులం జూ
చికృష్ణుండిట్లనియె।) శా॥ భూనాథుండు మఖంబుఁ జూడఁబిలువం బుత్తెంచినాఁడవ్విభుం। గానంబోవలెఁ బాలు నెయ్యి పెరు
గుల్ గట్టులుం గానుకల్।మీ నేర్పొప్పఁగఁగూడఁబెట్టుఁడు తగన్ మీమీ నివాసంబులన్।యానంబుల్గొనిరండు పొందు మధురా
యాత్రాభిముఖ్యంబుగన్॥)వ॥అనినియమించెనంతనక్రూరుండు మధురకుహరిఁగొనిపోయెడిననియెఱింగి వ్రేతలుగలంగి॥
ఉ॥హాసంపునవ్వుల్ హరిమాటలున్ హరిమనోజ్ఞాలాపముల్ లీలలున్।హరివేషంబుల్ హరిచున్ననల్ హరికరాబ్జాలంబనాహ్వా
నముల్। హరినీలోచనలందఱుం దలఁచుపాయంబెట్లుకోరాయంచులో। నెరియన్ముచ్చటలాడిరంతఁగములైయేకాంతగేహం
బులన్॥మఱియుందమలోనిట్లనిరి॥)ఉ॥మేటిగృహస్థు బ్రహ్మయనిమిక్కిలినమ్మితిమమ్మ చూడనే।పాటియులేమమాకుఁబర
పాలసుడై సరోజనేత్రుని। చ్చోటవసింపనీకనొకచోటికిఁబోవఁదయించిపిన్నబి। ట్టాటలుచేసెనీసుఖములక్కటభారతి
కైనఁజెప్పరే॥)అనివిధిందూరుచుమదనతాపాయత్తచిత్తలై)ఉ॥రమ్మనిచీరినంతనెపురంబునకేగెడుగానినన్నునీ। కొమ్మ
లునమ్మినారుమఱుకోలలకగ్గముచేసిపోవగా।ముమ్మరమైనతాపమున మ్రొగ్గెదమోయనఁడంబుజాక్షుఁడా। యమ్మలు
గోపవృద్ధులుప్రయాణమువల్లనరైరిచెల్లరే॥)శా॥అక్రూరుండనిపేరుఁబెట్టుకొని నేఁడస్మన్మనోవల్లభుం। జక్రింమాకడఁ
బాపికొంచునరుగన్ జర్చిందియేతెంచినా।డక్రూరుండటక్రూరుఁడీతఁడుసుమంజంబక్రూరుఁడానేనిని।ర్వక్రత్వంబునఁగృష్ణు
బెట్టితనత్రోవంబోవిచారింపఁడే॥)ఉ॥ఫుల్లసరోజలోచనలుపూర్ణసుధాంశుముఖుల్పురాంగనల్। పెల్లనెమొల్లిపట్టణము
మేడలనుండిసువర్ణలాజము। ల్సల్లగవారిఁజూచిహరిసంగతిసేయఁదలంచుగాక వ్రే। పల్లెవసించుముగ్ధియలపైబడనేలత
లంచునక్కటా॥)క॥పురసతులవిలోకనములు।సరసాలాపములునర్మసంభోగములున్।మరిగిహరిమనలనొల్లఁడు।నరవరు
లోయమ్మనూతనప్రియులుగదే॥)క॥పుట్టిన్నడుహరినెఱుఁగని।పట్టణసుందరులకితనిఁబతిఁజేసికదున్।దట్టపువిరహాగ్నుల
కును।కట్టడిదైవంబు ఘోషకాంతలవెదకెన్॥)మ॥హరి నేలాకొనిపోయెదంచుసనమాయక్రూరుఁబ్రార్థింతమా। హరిఁ
బోనీకుఁడునిల్వరేయనుచు నేఁడర్థింతమా వేల్పులన్।హరిపాదంబులకడ్డముల్వడుదమాహాదైవమాయంచునా। తరుణు
ల్గొప్పలుచీరెలున్మరచికందర్పజ్వరభ్రాంతలై॥)మ॥ఉవిదల్సిగ్గులుమానికన్గవలనీరొండొండవర్షింపుచున్।వివశత్వంబు
లతోఁగపోలతటసంవిన్యస్తహస్తాబ్జలై।పవనోద్ధూతలతాభలైసుమకృపంబాలింపుగోవిందమా। ధవదామోదరయం
చునేడ్చిరిసుజాతంబైనగీతంబులన్॥)వ॥అంతమఱునాడుసూర్యోదయకాలంబునందనతోడబయనంబునకుగమకించినడు
చుగోపికలనుమఱలివత్తునని దూతికాముఖంబులనివర్తించికృష్ణుండు శకటంబులంగానుకలును గోరసంబునిడుకొని
నందాదులైనగోపకులువెనుతగులనక్రూరచోదితంబైనరథంబెక్కి మధురాభిముఖుండై చనుసమయంబున॥) చ॥అదె
చనుచున్నవాఁడుప్రియుడల్లదెతేరదెవైజయంతియ।ల్లదెరథఘోటకాంఘ్రిరజమాదెసమార్గముచూడుఁడంచులో।నొద
వెడిమక్కువన్ హరిరథోన్ముఖలైగములైవ్రజాంగనల్ ।కదలకనిల్చిచూచిరటుకన్నులకమ్ముగమైనకారమున్॥)ఇట్లు
బలభద్రకృష్ణాక్రూరులుచనిచని॥)క॥అవలోకించెనుగృష్ణుఁడు।ప్రవిమలకల్లోలపవనభాసితజన్యన్। నవపన్నపాపసై
న్యన్।కవిజనమాన్యన్గళిందకన్యన్ధన్యన్॥)వ॥కనితత్కాళిందియందుఁబరిస్ఫుటమణిగణసముజ్జ్వలంబులగుజలంబులుద్రా
వితరుసమూహసమీపంబునరామసహితుండై కృష్ణుండురథంబుప్రవేశించెనంతనక్రూరుండు వారలకుమ్రొక్కికా
ళిందీహ్రదంబుసొచ్చివిధిపూర్వకంబుగా వేదమంత్రంబులజపియించుచు॥)ఉ॥స్నానముచేసిచేసి నదిచల్లనినీటనురామకృ

షులఁ గ్రమానుగఁ జూచి వారు రథమధ్యమును సై వసియించియున్న వారినదినీటిలోపలికి నెట్టుడు వచ్చిరటంచు లేచి మేల్ధాని
ధిమహాత్ము వారిని రథమున భక్తిమనోరథస్థులన్॥ (కని వెఱఁపడి) శా॥ కంటిన్ మున్ను రథంబు పై జలములోఁ గంటిన్ దుదిన్
గ్రమ్మరఁ గంటిన్ దొంటి రథంబు మీఁదని డెయ్యీ కల్యాణచారిత్రులే! వెంటన్ద్రోచిరి రెండు దిక్కులను నోవి భ్రాంతియో నీ
టిపై నంటాశ్చర్యము చూతు నంచు మరియున్ మ్నానించినం గ్నానం గన్ (మై)॥ డ॥ పోషితబాంధవుం డయదుపుంగవుఁ డాజల
మార్గము గాంచెసద్భాసమహస్రమస్తకవిభాసితభూషమునీంద్ర సామిభృద్ద్వేషుకృపాభిలాషుఁ బ్రతివీరచమూవిజిగీషు
నిత్యసంతోషమున రోషము నిగ్రహితదోషమున నేకవిశేషు శేషునిన్॥ వ॥ మరియు నీలాంబరసంయుతుండును సిద్ధోరగాదిసన్నుతుం
డును నై యొప్పు సహస్రఫణింపగకను (గొని)॥ సీ॥ ఆభోగిభోగపర్యంకమధ్యంబున వలనొప్పు పచ్చని వలువవాని మేఘం
బుపై నున్న మెఱుపుచందంబున యురమున శ్రీదేవి యొప్పువాని ముసుకుతే లుపువిప్రముఖచతుష్క ముగలతనయుఁ డా
డెడిబోస్థితమ్మి వాని కదలని బహుపదక్రమవిశేషంబుల రవము చూపెడి నూపురముల వాని జలజగర్భగురుద్రసనకసనంద
న సనత్సుజాతప్రశస్యమాన చరణుడైన వారి సౌందర్యఖని యైన వాని యొక్క పురుషవర్యుఁ గాంచి॥) వ॥ మరియుం
జానుజంఘాలక్షితపదపాదగుల్ఫజానుజంఘోరుకటినాభినిమ్నోదరుండును సాదరుండును శ్రీవత్సకౌస్తుభవనమాలికా
విరాజితవిశాలవక్షుండును పుండరీకాక్షుండును శంఖచక్రగదాపద్మహస్తుండును సత్త్వగుణప్రశస్తుండును బ్రహ్మసూ
త్రకటిహారహారకేయూరకటకకంకణమకరకుండలకిరీటాదివిభూషణుండును భక్తజనపోషణుండును సుందరకపోల
ఘోణనాసాధరవదనకర్ణుండును నీరదవర్ణుండును కంబుకంఠుండును కరుణాగుణబంధురుండును ప్రహ్లాదనారదసునంద
నందప్రముఖసంభావితుండును శ్రీపుష్టితుష్టికీర్తికాంతీలోర్జావిద్యాశక్తిమాయాశక్త్యాదిసేవితుండును నై యొప్పు నప్ప
రమేశ్వరునకు మ్రొక్కి భక్తిసంభ్రమంబుల గలంబుల గద్గదకంఠుండై దిగ్గన కరంబులు ముకుళించి యిట్లని వినుతించె॥ దం
డకము॥ శ్రీమానినీమానచోరా శుభాకార వీరా జగద్ధేతు హేతుప్రకారాగ్ర సంస్తంబున స్తంగతంబై మహాకల్లోలకల్లోలమా
లాసలాభీల సాంబోనిధిం బాలకేళీగతిన్ దేలి నారాయణాఖ్యంబవు ఖ్యాతి శోభిల్లు నీ నాభికంజంబులో లోకపుంజంబులం బ
న్నపిన్నాణియై యున్న యాబ్రహ్మయుత్పన్నుడయ్యెం గదా పావకాకాశవాతావనీవార్యహంకారమాయామహామాన
సామల్ హృషీకాములున్ లోకములున్ లోకబీజంబులున్ నిత్యసందోహమై నీమహాదేహమందుల్లసించున్ వసించున్ నశించు
న్ధతత్త్వంబులే కాన్కనై యొప్పునీ యొప్పు కంబెల్లనో చెల్లచెల్లన్ విచారింపవారెంతవారెంతవారైన మాయామయుల్మాయ
తో గూడి క్రీడించుచుం గానుసంధాత యాధాతనిన్నెఱుగలేనీకళారాశికిన్ గొందఱంభోజగర్భాదులధ్యాత్మలందున్న శేషా
ధిభూతంబులందున్న నేకాధిదైవంబులందున్ సదాసాక్షివై యుండువంచున్ దదంతర్గతజ్యోతివై యుండువంచున్ ద్రయీపా
ఠ్యన్ గొందఱింద్రాదిదేవాభిధానంబులన్ నిక్కమొక్కండవంచున్ మదిం గొందఱా యూపకర్మంబులం దుండి సంసార
ముం ద్రెంచి పర్యస్తులై మించి విజ్ఞానచక్షుండవంచున్ మరిం బంచరాత్రానుసారంబునన్ దన్మయత్వంబుతో గొందఱీ
వాస్యయంచున్ మరిం గొందఱా వాసుదేవాదిభేదంబులన్ నల్వురై చెల్వు వాటింతువంచున్ మరిన్ నీవు నారాయణా
ఖ్యన్ దనంచున్ శివాఖ్యుండవంచున్ మరిం బెక్కుమార్గంబులన్ నిన్ను నర్చింతురెగ్గేమి యేటుల్ పయోరాశి నేరాసులై మా
డ్కి గ్రక్కన్ విశేషంబులెల్లన్ విశేషంబులై డిందినీయందు నానంబులీనంబులౌ నేకరాకేందుబింబంబు కుంభాంతరాళంబులం
బింబితంబై నవేఱున్నదే యొన్నఁ నేలా ఘటాంతర్గతాకాశముల్లద్ఘటాంతంబులం దేకమౌ నేకలోకావధిం నీవు నేకానేకలం
బో నేకాకివై యుందువీశా కృశానుండు నేమ్మోము సోముండు భానుండు కన్నుల్ దిశల్ కర్ణముల్ భూమి పాదంబులం బోని
ధుల్ కుక్షి శల్యంబులద్రుల్ లతాసాలముల్ రోమముల్ గాలి ప్రాణంబు బాహుల్ సురేంద్రుల్ లమనంబు నంచంబుల్ నభోవీథి నా
భిప్రదేశంబు రేయుంబవల్ గన్నుమేషంబులం భోజగర్భుండు శేఫంబు వర్షంబు వీర్యంబు నాకంబు మూర్ధంబు నన్నీ మైయు
న్నని మేని కుడుం బద్మజాతంగర్భాండముల్ మండితోమంబరానేక మహానేక శాఖాఫలాపూరితానంతజంతుప్రకాండంబు
లీలం బ్రసిద్ధోదవరాశి ఫేనంబు ప్రాకారంబు గానింటే యముండన్ మహాకూపనీరూపములై కలంబు గడింపన్మహాంభోధిలో మీను
మై నన్ విరోధింపన్ రోధించి సాధించి యున్నేర్పునన్ వేదరాశిం బ్రసాదింప వే ముంపవే నైటభ శ్రీసుధాంజ క్రియై మొత్త వేదమొ
త్త పేదముంప రాగంబు రాగంబు కోహర్గలీలాపాన్ప్రందిక్షైపందిన్నె మేదినిన్ మీఱికిం ద్రో దినోపాచహంగొన్నుల న్నెన్నులం
జిమ్ముమన్ బ్రవ్వ వే ప్రవ్వ వే ఘోరవైరిన్ నృసింహుండవై దండివై దండివై రోచసంజాదియా దింపవే పెంపవే మేను బ్రొ

హ్మాండము నిండ బొడవుండవై రాజకోటిన్ విదారింపవే రాజవై రాజబింబాస్యకై మర్మదారిన్ విదారింపవే యెంపవే క్రూరులం వాసుదేవాదిరూపంబులన్ సిద్ధబంధుండవై యేపు దీపింప బౌద్ధుండవై వైరివారాంతరంగంబులన్నంతరంగంబులుంగా గరంగింపవే పెంపు దీపింపవే కల్కిమూర్తిం బ్రవర్తించి దీవించు నిన్నెన్న నే నెవ్వడన్ నన్ను మాయావిపన్నున్ విపన్నుం బ్రపన్నుం బ్రసన్నుండవై ఖిన్నతం బాపి మన్నింపవే పన్నగాధీశతల్పా కృపాకల్పవందారుకల్పా నమస్తే నమస్తే నమస్తే నమః॥) మ॥ కలలం బోలెడి పుత్త్ర మిత్త్ర వనితాగారాదిసంయోగముల్। జలవాంఛారతి యెండమావులకు నాసల్సేయుచం దంబునన్। వలతున్ వృచ్చ్యములంచు మూఢుఁడ వృథాతత్త్వజ్ఞుఁడన్నాకు నీ। విలసత్పద్మపదంబు చూపి కరుణన్ వీక్షింపు లక్ష్మీపతీ॥ వ॥ మఱియు నుతియింపన క్రూరునికి యమునాజలంబులోన దన మొదలిమేను మాపి చాలించి నటునికైవడి తిరోహితుండైన నక్రూరుండును నీట వెడలి వేగంబ పఱచు వచ్చి రథారోహణంబు చేసిన హరి యిట్లనియె॥) క॥ జలములు చేరువ నున్నది। తలపోయ నీవు పోయి తడవయ్యె నదీ। జలమున నభమున ధరణిం। గలుగని చోద్యములు నీకుఁ గానంబడెనే॥) అనిన నతం డిట్లనియె॥) క॥ నీలోన లేని చోద్యము। లేలోకములందుఁ జెప్పరీశ్వర నీయన్। నేలన్ నింగిని దిక్కుల। నీలో చోద్యంబులెల్ల నెగడె మహాత్మా॥ వ॥ అని పలికి సాయంకాలంబునకు నక్రూరుండు మధురానగరంబు చేర రథంబు గడపె నంత నటమున్న చనిన నందాదులు పురోపవనంబున విడిసి యుండ వారలం గూడుకొని కృష్ణుం డక్రూరునిం జూచి నీవు రథంబు గొనుచు నగరంబునకుం జనుము మేము వెన

శ్రీకృష్ణమూర్తి మధురానగర ప్రవేశము చేయుట.

కవచ్చెదమనిన నతం డిట్లనియె॥) క॥ నా యింటికి విచ్చేయుము। నీ యంఘ్రిసరోజరేణునికరము సోకన్। నా యిల్లు పవిత్రంబగు। శ్రీయుత నీ భక్తునిం జెన్నఁ జేయంగదే॥) అని మఱియుం బ్రార్థించిన హరి యిట్లనియె॥) క॥ యదుసంఘద్వేషకుండై। మదయుత వర్తించు కంసు మర్దించి భవద్భవనంబు చూడవచ్చెదఁ। బోవయ్యా స్యందనము గొనుచుఁ బురమున కనఘా॥) వ॥ అని పలికిన నక్రూరుండు పురంబునకుం జని రామకృష్ణులు వచ్చిరని కంసున కెఱింగించి తనగృహంబునకుం జనియె నంత నపరాహ్ణంబున బలభద్రగోపాలసహితుండై కృష్ణుండు॥) మ॥ పరిఘల్ గోపురముల్ కోష్ఠంబుల కలుగన్ బ్రాసాదముల్ వేదికల్। హరులున్ దేరులు పేరుబున్న గజముల్ హర్మ్యంబులున్ వాద్యముల్। తరుణుల్ ధాన్యములున్ ధనంబులును సూద్యానంబులున్ దీర్ఘికల్। కరమాశ్చర్యము చిందనర్ప మధురన్ గాంచెన్ విభుండంతటన్॥) కని యప్పురంబు ప్రవేశించి వచ్చు సమయంబున॥) ఉ॥ నందతపఃఫలంబు సుగుణంబుల పుంజము గోపకామినీ। బృందము నోముపంట సిరి విందు దయాంబుధి యోగిబృందముల్। డెందములందు గోరెడు కడింది నిధానము చేరవచ్చె నో। సుందరులార రండు చని చూతము కన్నులకోర్కెదీరఁగన్॥) వ॥ అని మఱియుం గోవిందసందర్శనకుతూహలంబులం బౌరసుందరులు పరస్పరాహూయమానలై భుంజానలై భోజనభాజనంబులు దలంగఁ ద్రోచియు శయానలై లేచియు నభ్యంజ్యమానలై జలంబులాడకయు గురుజనశిక్ష్యమాణలై యోడకయు గృహకార్యప్రవర్తమానలై పరిభ్రమింపకయు రమణరమమాణలై రమింపకయు శిశుజనభిక్షమాణలై డించియు నలంకుర్వాణలై యన్యోన్యవస్త్రాభరణమాల్యానులేపనంబులు విపర్యస్తంబుగ ధరించియు నరిగి॥) క॥ పీటగల చేడెలెల్లను। హాటకమణిఘటితతుంగహర్మ్యాగ్రములన్। గాటువలు గొనుచుఁ జూచిరి। పాటించి విశాలవక్షుఁ బద్మదళాక్షున్॥) సీ॥ వీఁడటే రక్కసి విగతజీవగజన్నుబాలు ద్రావిన మేటిబాలకుండు। వీఁడటే నందుని వెలదికి జగమెల్ల ముఖమునం జూపిన ముద్దులాఁడు। వీఁడటే మందలో వెన్నలు దొంగిలి వర్పించి మెక్కిన దాపరీఁడు। వీఁడటే యలయించి వ్రేతలమానంబు చూఱలాడిన లోకసుందరుండు। వీఁడు లేకున్న పురమటవీస్థలంబు। వీనిఁ బొందని జన్మంబు విగతఫలము। వీని బలుకని వచనంబు విహగరుతము। వీనిఁ జూడని మోములు వ్రిథలు వ్రిథలు॥) మ॥ చెలియా గోపికలీ సమారతిలకుం జింతించుచున్ బాడుచున్। గలయం బల్కుచు నంటుచున్ నగుచు నాకర్షింపుచున్ హస్తగా। మలకక్రీడకుఁ దెచ్చి యిచ్చలను సమ్మానంబులం బొందఁగాఁ। దొలిజన్మంబుల నేమి నోచిరొకొ దేమర్గప్రదేశంబులన్॥) క॥ అని మఱియుఁ బౌరకాంతలు। మునుకొని హరిరూపు నేత్రముల వెంటను లోఁ। గొని తాల్చి హృదయములను। జనితప్రమదమున విరులు చల్లుచు నధిపా॥) మఱియును॥) క॥ నానావిధగంధములు ప్ర। సూనఫలాదులును హరితశుభలాజములున్। గానుక లిచ్చుచు విప్రులు। మానుగఁ బూజించి రా కుమారోత్తములన్॥ ……………

కృష్ణుండు రజకునిం జంపి వాయకుడిచ్చిన వస్త్రాదుల నొంది సుదాము నింటపూజ నంగీకరించుట.

వ॥ ఆ సమయంబున నగరద్వారంబుననుండి వచ్చు రాగకారుండగు నొక్క రజకుం గాంచి హరి యిట్లనియె॥) ఉ॥ విమలమైన

రేశ్వరునిపేటికివచ్చితి మేము మాకిమ్మా సంచులలోనఁగట్టుకొని సంచిపటంబులు లేవు నీ ముడిఁగా సుందరధౌతచేలములు శో
భిలుచున్నవి తెమ్ము సిమ్ము మేలంచేడిని మ్మరాజు జెసనొల్లర మోరజకాన్వయాగ్రణీ॥) అనిన వాఁడిట్లనియె॥) శా॥ ఏ ట్టేట్రా
మను జేంద్రచేలములు మీకీ బాడియే మీరలుం గట్టం బోలుపరేప యోన్మృతదధిగ్రాసంబులన్మత్తులై యిట్లాడంజనే గాక
గొల్లరకు మీకిట్లాడనో రాడేడఁగా గట్టా ప్రాణముగోలుపోయెదము సుమీ కంసోద్ధతింబాలకా॥) క॥ మా రాజు సొమ్ము గైకొన నే
రాజులు వెరతురింత యొల్లిదమేనీకి రాజరాజగృహమున నీ రాజసమేల గొల్లయేను ముతలగఁగా॥) అనినవిని రోషించి॥ క॥ ఘో
రకరాగ్రతలంబున ధీరుండు కృష్ణుండు శిరము ద్రెగిపడఁగొట్టెఁగా పౌరులగుండెలు వగులగ వీరోద్రేకిన్మఁదాపి వేకింజాకఁగా॥
వ॥ ఇట్లు భగ్నుండైన రజకుం జూచి వాని వారలు పటంబులు డించి వెరచి పరచిన రామకృష్ణులు వలసిన వస్త్రంబులు ధరియించి
కొన్ని గోపకులకొసంగి చనుచుండ॥) క॥ అంతట నొక వాయకుఁడాక్రాంతిఁ వసుదేవసుతులఁగని బహువర్ణాత్యంతోమృదు
పటాభరణము లెంతయు సంతసముతోడ నిచ్చె న్మెచ్చన్॥) శా॥ కారుణ్యంబున వాని గైకొని యలంకారంబు గావించి శౌరి గా
రోదంచిత దిగ్గజేంద్రకలభాకారంబులం బొల్చిరా సూరుల్మాధవుఁ డంత వాయకుని సుశ్రూష న్మహాప్రీతుఁడై సారూప్యం
బును లక్ష్మియునొసఁగె నైశ్వర్యాది సంధాయియై॥) వ॥ అంత నా రామకృష్ణులు సుదాముండను మాలాకారు గృహంబున
కుం జనిన నతండు గని లేచి గ్రక్కున మ్రొక్కి చక్కనర్ఘ్య పాద్యాదికంబులాచరించి సానుచరులైన వారలకుఁ దాంబూ
లకుసుమగంధంబులొసంగి యిట్లనియె॥) ఉ॥ పావనమయ్యె నా కులము పండె దపంబు గృహంబు లక్ష్మికిన్ సేవితమయ్యె నిష్ట
ములు సేసిరి విశ్వనిదానమూర్తులై భూవలయంబు గావ నిటు పుట్టిన మీరలు రాక జేసినే నేవిధమాచరింతుఁ బనులెయ్యవి
బంట నెఱుంగఁ జెప్పరే॥) అనిపలికి॥) క॥ దామోదర రాములకుద్దామయశోహాసితతుహినధాములకు వశా కాములకుఁ
దెచ్చియిచ్చెను దాముఁడు ఘనసురభిసుమదామములతి ప్రీ॥) క॥ వారును మాలికుఁడిచ్చిన భూరిసుమదామములను
భూషితులై నీ కోరినవరమిచ్చెదమని కారుణ్యము సేయ నతఁడు గని యిట్లనియెన్॥) క॥ నీపాదకమలసేవయు నీపాదార్చ
కులతోడి నెయ్యమును నితాంతాపారభూతదయయును తాపసమందార నాకు దయ సేయఁగదే॥) వ॥ అని వేఁడుకొనిన నిచ్చి
మరియును మాధవుఁడం మాలికునకు బలాయుః కాంతికీర్తిసంపదలొసంగి వాని గృహంబు వెడలి రాజవీథిం జనిచని॥ (క॥ ఆ నళి
నాక్షుఁడు గాంచెను నానాలేపములభాజనము చేఁగొనుచున్ బూనిచనుదెంచు దానిని నాననరుచినిచయవినమితాబ్జం
గుబ్జన్॥) కని యిట్లనియె॥) క॥ ఎవ్వరిదానవు లేపము లెవ్వరికిం గోరికొనుచు నేగెదు నీపే రెవ్వ తెమాకిమ్మిన్నియు నివ్వటిలె
డు చక్కనగుచు నీరజనేత్రీ॥) అనిన నయ్యబలయిట్లనియె॥) ఉ॥ చక్కనివాఁడ నౌదుసరసంబుల నొంపకు మెల్లవారికిన్ జక్క
దనంబు లెక్కడిది చాయు శరీర త్రివక్రయండ్రు నే నెక్కుముకంసుదాసి వినిర్మలలేపనవిద్యదాన నెన్నిక్కి లిరాజు మెచ్చుఁ
దగ మీరు పిలేపనముల్ధరింపరే॥) క॥ అని పలికి యా సమారుల తనువులు నగవులును వీక్షితములును మాటల్ దన చిత్తము గఱుఁ
గించిన నను లేపములిచ్చె వారికబల ప్రియముతోన్॥) సీ॥ ఇవ్విధంబునఁ గుబ్జయిచ్చిన లేపంబులన్నియుఁ దాసు దేహమునఁ నల
ది కొని ప్రసన్నతనొంది కుబ్జము వ్వంకలయొడలు చక్కఁగనొత్తియునుపఁదలఁచి తత్పదంబులమీఁద తనపదంబులు ద్రొక్కి హ
స్తాంగుళిద్వయమున బలనడుము క్రిందవిప్పగనిడి కృష్ణుఁడు మీఁదికినెత్తి నవక్రతలెల్ల మాని చక్కనైనచిత్తజన్మబాణముక్రి
యఁ గొమరుమిగులఁ బిరుదుకుచయుగంబు సొంపు జేయఁ బరుణి సుందరమూర్తియై కమలనయనుఁ జూచి కాంతతోడ॥)
క॥ వేంచేయుము నాయింటికి పంచశరాకారయను చుఁబైకొంగాకర్షించి హరిఁదిగిచె గామిని పంచాశుగబాణజాలభగ్న
హృదయయై॥) క॥ కామిని దిగిచినఁ గృష్ణుఁడు రామునిఁ వీక్షించి నగుచు రాజాననము స్వామితముఁ దీర్చి పిదపను నీ మందిరమున
కువత్తునేఁడలుగకుమీ॥) వ॥ అని వీడుకొలిపి కృష్ణుండు విపణిమార్గంబున జనిచని తాంబూలమాలికాగంధంబులును బహువిధం
బులైన కానుకలును పౌరులిచ్చిన బరిగ్రహింపుచు ధనుశ్శాలకరిగి యందు॥) క॥ సురరాజువింటికై వడి గురుతరమై భూరివీర
గుప్తంబై దుస్తరమైన విల్లుఁ బొడగని నరులు వలదనం గవిట్టునఁ గివికసితుఁడై॥) శా॥ బంధుల్మేలనవామహస్తమునఁ జాపంబె
త్తి నూర్వీలతా సంధానంబొనరించి కొంచెపు తెగన్ శబ్దించుచున్ ధీరతా సింధుం డాహరి దాని ఖండితముగాఁ జేసెన్ జను
ల్బాడగా గంధేభం బురసాల దండమునొగిన్ ఖండించు చందంబునన్॥ (క॥ కోదండభగ్ననిర్గత నాదము వీనులకు భీషణం
బై యాశా కోదాంతరములు నిండుచు భేదించెన్ భోజవిభుని బింకము నధిపా॥) ఉ॥ అద్దిర రాచవిల్విరిచె నర్భకుఁడెంతయు
శంకలేకనే ముద్దవడిన్న సహింపదగునుగ్రతఁ బట్టుదమంచుఁ గ్రుద్ధులై గ్రద్దన లేచి తద్ధనువు కావలివారరుదేర వారిన యుద్ధ

(శ్రీమదాంధ్ర భాగవతము-దశమస్కంధము-పూర్వభాగము.)

...యుండిరి కార్ముకశిక్షామహాస్తులై॥) వ॥ ఇట్లు రామకృష్ణులు మథురాపురంబున విహరించి వెడలి విడిదులకుం జని

సూర్యాస్తమయచంద్రోదయముల వర్ణనములు.

ప్పికొట్టుచుఁ బ్రాసంబులఁ బెట్టుచుఁ శూలంబులఁ జిమ్ముచు సురియలఁ గ్రుమ్ముచు బహుభంగులఁ బరాక్రమించు వీరభటుల నిబిడనీరంధ్ర నేమినిర్ఘోషంబుల నాకాశంబు నిరవకాశంబుగ ననర్గళ చక్రమార్గణంబులం బడు పదాతులును చదియు నశ్వదళంబులును వివిధాయుధప్రయోగంబుల వైరులఁ ద్రచ్చి వందరలాడు రథికులును రథికశరపరంపరలఁ గంపింపక మహామోఘ మేఘధారలకుఁ జగింతలి ధరణీధరంబుల చాడ్పున గజంబులకుం గవిసి కల్పాంత కాలదండిదండప్రచండంబులగు శుండాదండంబులు సాచి వ్రాచి కడనొంగ లోడసి తిగిచి కుదిచి విరిచి కూబరములును యుగములుఁ జిరఁజిరం ద్రిప్పి వైచియు భటులం జటులగతిఁ బంతులఁ గ్రియ నెగర వైచి దంతంబుల గ్రుచ్చియు ఘోటకంబుల వ్రచ్చియు విచ్చలవిడిం దిరుగు కరులును వజ్రివజ్రధారలకుం దప్పి కకుప్పులకు నెగయు తెక్కలుగల గిరుల సిరులం బక్కళింతోడ హేషారవభీషణంబులై మనోజవంబు గల తురంగంబులం బరపి శూరంగిపదపాంసుపటల ప్రభూతబహులాంధకారంబులు కరకలితకఠోరఖడ్గమరీచిజాలంబుల నివారింపుచు నానా ప్రకారంబులం బ్రతివ్యూహంబులం జించి చెండాడు రాహుత్తులుం గలిగి సంగ్రామంబు భీమంబయ్యె నందు. (క.) చెదరు రథములు డెగు హరులును | బెదురు కరులును వడియు భటులు బరచురు విరముల్ | ముడియు తలలూరు గుత తనువులు | పొడియగు తోడవులును మధురిపుని దెసఁ గలిగెన్. (క.) భీతంబై హతసుభట | వ్రాతంబై భగ్నతురగవారణరథసం | ఘాతంబై విజయశ్రీవీతంబై యమబలంబు విరిగెన కేంద్రా. (శా.) యోధాగ్రేసరుఁడా హలాయుధుఁడు లోకోత్కృష్ట బాహాబల | శ్రీఁ ధౌరేయుఁడు గృష్ణుఁ డిట్టి ఘనులన్ జిత్రంబు నేఁ డిట్లు సం | రోధించెం బలము నిండె రచ్చేసుగ ధేంధ్రుం డంచు వీక్షింపుచున్ | సౌధాగ్రంబులఁ బౌరకాంతలు మహాసంతప్తలై రెంతయున్. (వ.) ఇట్లు తన మొనలు విరిగి పారినం గనుంగొని సమరసంరంభంబున హరి విశ్వంభరాభరణ వేదండశుండాభంబులగు బాహుదండంబులఁ బెంచి విజృంభించి బ్రహ్మాండకుహరకుంభపరిస్ఫోటనంబగు పాంచజన్యనినదంబుల బిడబిగ్ఘాతశబ్దంబుగను దంచితపింఛదామంబు సంక్రందన చాపంబుగ ప్రశస్తహస్తలాఘవంబున శరాకర్షణసంధానమోక్షణంబు లేర్పడక నిర్వక్రచక్రాకారంబుతోడ మార్తాండమండలప్రభాప్రచండంబగు శార్ఙ్గకోదండంబు గ్రొమ్మెఱుంగులుగ దిగ్గజేంద్రకర్ణభీషణంబులగు గుణఘోషంబులు ఘుమఘుమారావదుస్సహంబులైన గర్జనంబులుగ రథతురంగఖురాంచలసముద్ధూత పరాగపటలపరంపరా సంపాదితపుంజీభూతంబగు పెంజీకటియు సులుగ నసమసమరసన్నాహచాతురీవిశేషంబులకుం జొక్కి నిక్కి కరంబు లెత్తిన నర్తనంబులం బ్రవర్తించు నారదాదులు లీలాతాండవమండితమయూరోత్కంఠంబులగు నీలకంఠంబులుగ సుందరస్యందననేమినిర్ఘోషభీతులై కుంభికుంభంబులపై వ్రాలు వీరులు మత్తమయూరకేకారవచకితులై యువతికుచకుంభంబుల మీద వ్రాలెడు కాముకులుగ నానానరేంద్రరక్తపిపాసాపరవశంబులై వాచరచుచున్న భూతవ్రాతంబులు వర్షవర్షితనిస్వనంబులాసంగు చాతకంబులుగ నభంగసంగరప్రేరకుండగు హలాయుధుండు వృష్టికారణంబగు మందసమీరణంబుగ ననల్ప కల్పాంత కాలనీలబలాహకంబు భాతిని రాతిచతురంగదేహక్షేత్రంబులం బుంఖానుపుంఖంబులుగ నసంఖ్యాతబహువిధ దివ్యబాణవర్షంబు గురియు నెడ శస్త్రాస్త్రపరంపరాసంఘట్టన జనితంబులగు మిణుగురులు వర్షాకాలవిహితవిద్యోతమానఖద్యోతంబులుగ విశిఖవికీర్ణకోటీరఘటిత పద్మరాగశకలంబు లింద్రగోపంబులుగ నిహితమార్గణవిదళితమత్తమాతంగకుంభముక్తికంబులు వడగండ్లుగ చటులార్ధచంద్రశరచ్ఛిన్న చరణంబులై కృష్ణకృష్ణ నిలునిలువని పలుకుచుం గూలెడి మేనులు కృషీవలకరపరశుధారాపిదళితమూలవిశాలసాలంబులుగ భానురభల్లభగ్నంబులైన వదనగహ్వరంబుల వలనఁ డుల్లెడు దంతపుంజంబులు మాలతీకుసుమమంజరులుగ నవ్యనారాచభిన్న దేహంబులై దిగ్గన గ్రొంగెండ్లవలన వెడలు రక్తస్యందసందోహంబులతోఁ సంచరింపక ప్రాణంబులు విడుచు శుండాలంబులు శలయేయులతోడి కొండలుగ కఠోర కాండఖండితంబులైన భుజాదండంబులతోడం గలసిపడిన వజ్రమయకంఠికాభరణంబులు భోగిభోగసమేత కేతకీకుసుమంబులుగ ప్రళయార్ణవ కల్లోలశబ్దసన్నిభంబులైన భేరీరవంబులు భేకరవంబులుగ దారుణేషువిలూన వాహవారణమనుజమస్తిష్కంబు రొంపియునై సొంపు మెఱయ నాభీలకీలాలప్రవాహంబులు ప్రవహించె నందు భుజంబులు భుజంగంబులుగ కపాలంబులు కమఠంబులుగ శిరోజంబులు శైవాలంబులుగ కరంబులు మీనంబులుగ హయంబులు నక్రంబులుగ గజంబులు దీవులుగ ధవళచ్ఛత్రంబులు నురువులుగ చామరంబులు కలహంసంబులుగ భూషణరత్నరేణురాసులు పులినంబులుగను న్నొప్పె నప్పుడు. (లయవిభాతి.) హసితహరినీలనిభవసనము విశాలకటిని సమున యనాద్రి పరిహసితమగు మేఘోల్లసనము వహింపఁగ రకిసలయము హేమమణివిసరవలయమున్నతులు దెసలతు దలంపున్ | బసలగురి

యంగ సరభసమున బలుండు దరహసితసుముఖాబ్జమున నేసెఁ గఘనకాలాయసమయముసలాగ్ర తరముసలము వడిఁ బ్రవ
రికసి మసఁగి శత్రువులనసువులను బాపెఁ॥ (లయవిభాతి॥) ప్రళయసమయాంతకుని చెలువునకు టాకుములనలఘుచటులా
గ్నికణములు చెదరి గోలాహలముగ సువర్ణమణివలయనిచయోజ్జ్వలితహలము వడిఁ జూచి శిరములు నురములుం గళస్థలిత
ములుఁగర శకలములుగ నొనరింపఁగని వెఱచి సురిజరాసుతునిబలము రణవీథిఁ। జలితదనుజావళికి బలికి భయభీతసురఫలికిఁ ద్రి
జగచ్ఛలికి హలికిఁ దలడించెఁ॥ శా॥ రోషోద్రేకకళాభయంకర మహారూపంబుతో నొక్కచే। నీషాదండముసాది లాంగల
ముఖభూమీశోత్తమగ్రీవలఁ। భూపాల్ రాలఁ దగిల్చి రాదిగి దిసంపూర్ణోద్ధతిఁ రోకటఁ। పేషంబు ల్సేడ మొత్తె రాముఁడు రణ
గోర్విన్నెత్తురుగ్రొత్తిలఁ॥ క॥ హరిహలహృతకరిసంభస్థలము క్షాఫలములోలిఁ దనరెఁ గృషీకలాంగలమార్గకీర్ణబీజావ
లిక్రైవడి నద్భుతాహవక్షేత్రమునఁ॥ క॥ తఱమి హలి హలము పిసరుచు। నెఱఁగదిసిన పెగడివిమతనికరము లెడలై। వెలఁగు
పష నొమగునడగును। మఱుపడు చెకుమడియుబొగయు మఱలుం దెరలుఁ॥ క॥ హరిదిగ్మార్గోశతంబుల। హరిదంతర మెల్లఁగ
ప్పనాకృతిఁ గడిమిఁ। హరిదిగ్మార్గోశతంబుల। హరిదంతర మెల్లఁగప్పె నశీకరుఁడై॥ సీ॥ పదునుగఱులుఁ దీర్ఘ బాణముల్లాడి
నఁగుదులు త్రుచ్చిన భంగిఁ గూలువారు। తలలు ద్రెవ్విన మున్నుఁ దారు పీడించిన వారలనొప్పించి వ్రాలువారు। పదములు దె
గిపడ్డ బాహుబలంబోరి నిర్మూలితబాహులై నేల్గువారు। క్షతములరుధిరంబు జల్లింప నిర్ఝరయుతశైలములభంగి నుండువారు।
భ్రాతృపుత్రమిత్రబంధువుల్ ప్రాగిన। నడ్డముఱుగు దెంచి యణఁగువారు। వాహనములు దెగినవడి నన్యవాహనాధిష్ఠులగుచు నె
దిరి త్రెళ్లువారు॥ మఱియును॥ శా॥ ఈ కాయంబులఁ బాసినంతట నెమాకెగ్గేమి జేతృశ్శ్వముఁ। నీసం జెల్లదు కృష్ణునిర్దరులమై
యిన్నోర్తుమీమీదటఁ। వైకుంఠంబున నంచుఁ బల్కు క్రియ మద్గ్వారాస్త్రభిన్నాంగులై। యాకంపింపకఁ గొందఱాడుచు రుగ
ర్వాలాపముల్ గృష్ణునిఁ॥ ఇవ్విధంబున॥ క॥ జగతీశ యేమి జెప్పుదు। నగణితలయవార్ధిభయదమై మూఁగిన యా। మగధేశు
బలము నెల్లను। దెగఁ జూచిరి హరియు హలియుఁ దీవ్రక్రీడఁ॥ క॥ భువనజనుఃస్థితివిలయము। లవలీలం జేయు హరికి నరినాశ
నమెం। తవిషయమైన మనుజుఁడై। భవమొందుట జేసపొగడఁబడియెం గృతులఁ॥ ఆ సమయంబున॥ శా॥ అంహఃకర్త్సలు స
ల్లడిల్లభయదాహంకారుఁడై సీరిదోఃరంహం బొప్ప హలాహతిఁ రథధనూరశ్వ్యంబులం గూల్చి తత్సింహోగ్రస్పృహఁ జొచ్చి
పట్టెను జరాసంధునన్మదాంధునన్మహా। సింహంబుఁ బ్రతిసింహముఖ్యము బలశ్రీఁ బట్టు నేర్పర్పడఁ॥ ఇట్లు పట్టుకొని॥ ఉ॥ కుం
తితులై పరుల్ప్రెగడి ఘోరబలుం డుబలుండు వానిసోల్లుంతమలాడుచుం దిగిచి లోకభయంకరమైన ముష్టిచేఁ గంఠగతాసుఁ
జేసి తమకంబున మొత్తగ భూభరక్షయో। త్కంఠతుఁ డచ్చక్రిమీ దెఱిగి కార్యము గల్దని మాన్పి యిట్లనుఁ॥ శా॥ దుఃఖింపం బని
లేదు సామ్ము బలసంనోహంబులఁ దెమ్ము చే। తఃఖేదం బెడలంగ రమ్ము రిపులం దండింపు కాదే నిభూ। స్వాఃక్షేల్లజ్జ మెల్ల మెచ్చ
నృపనీశౌర్యోన్నతుల్ చూపి మే। దఃఖండంబులు భూతముల్దినఁ దనుత్యాగంబు సేయం దగుఁ॥ వ॥ అనినగుచుం డిపించిన విడివ
డి విడిముడికి నగ్గలంబై నసిగ్గున మ్రొగ్గనెమ్మొగంబు సూపక కోపకపటభావంబులు మనంబునం బెనంగొనఁ దపంబు చేసి రైన
వీరలం జయించెద ననివలాయితులైన రాజులం గూడికొనుచు జరాసంధుండు విరిగి చనియె సురలు కుసుమవర్షంబులు గురియ
హలియు హరియును మధురానగరజనవందిమాగధజేగీయమానులై వీణావేణుమృదంగశంఖదుందుభినినదంబులాకర్ణింపు
చు మృగమదజలసిక్తవిమలవీథికాశతంబును వివిధవిచిత్రకేతనాలంకృతంబును సువర్ణమణివజ్రజయస్తంభసంబద్ధతోరణ
సంయుతంబును వేదనాదనినాదితంబును సంతుష్టజనసంకులగోపురంబును నైన పురంబు ప్రవేశించె నందు॥ ఉ॥ వెల్లువలై
నవైరినృపవీరుల నెల్ల జయించి వీటికిఁ। బ్లల్లిదులైన కృష్ణబలభద్రులు వచ్చుచునున్నవారు రం। డుల్లములారఁ జూతమని యున్న
త సౌధము లెక్కి వారిపైఁ। బల్లవపుష్పలాజములఁ బౌరపురంధ్రులు చల్లిరెల్లెడఁ॥ వ॥ ఇట్లు పురంబు ప్రవేశించి యుద్ధప్రకా
రంబెల్లను గ్రసేనునకెఱుంగించి కృష్ణుండిచ్ఛావిహారంబులనుండె మఱియు నెక్కువమత్సరంబున నమ్మాగధుండు మహీమం
డలంబునం గలమష్టమహీపతుల నెల్లం గూడుకొని సప్తదశవారంబులు సప్తదశాక్షౌహిణీబలసమేతుండై మధురానగరంబు
పైవిడిసి మాధవభుజాప్రాకారరక్షితులగు యాదవులతోడ నాలంబు చేసి నిర్మూలితబలుండై పోయి క్రమ్మఱ నష్టాదశయుద్ధం
బునకు వచ్చు నెడం గలహవిద్యావిశారదుండగు నారదుండు కాలయవనుకడకుం జని యిట్లనియె॥ మ॥ యవనానీపుసమస్త

——శ్రీ కాలయవనుండు శ్రీకృష్ణునిమీఁద దండెత్తి మధురాపురము నుముట్టడి వేసుట.——

భూపతులబాహాఖర్వగర్వోన్నతిం। బవనుండభ్రములన్ హరించుపగిది న్భంజించి యున్నేలయా। దవుల న్గెల్వవు వారలన్న

అవివేకోపద్రవంబు లేకుండియో। యవివేకస్థితి నొందియో వెఱచియో దైన్యంబునుం జెందియో॥) శ॥యాదవులలోన నొక్కం
డు। మేదినిపై సత్త్వరేఖ మెఱసెజరాసం। ధాముల కాలం డోడెను। దాదృశుఁ డిల లేఁడువిన వెతత్కర్మంబుల్ ॥) అనినవిని కాల
యవనుండిట్లనియె॥) శా॥ఏమీ నారద నీవు చెప్పిన నరుం డేరూపువాఁ డెంతవాఁ। డే మేరన్విహరించు నెవ్వఁడు సఖుం డెందుండు
నే పాటిదో। స్సామర్థ్యంబునఁ గయ్యములసలుపు నస్త్రాస్త్రహాశౌర్యంబునం। గ్రామక్షోణిభరించి సిల్పఁగల డేగర్వాఢ్యుఁ డే
చెప్పుమా॥ అనినవిని దేవమునియిట్లనియె॥) సీ॥నీలజీమూతసన్నిభశరీరమువాఁడు తామరసాభనేత్రములవాఁడు। పూర్ణేం
దుబింబంబుబోలెడి మోమువాఁడున్నతదీర్ఘబాహువులవాఁడు। శ్రీవత్సలాంఛనాంచితమహోరమువాఁడుకౌస్తుభమ
ణిపతకంబువాఁడు। శ్రీకరపీతకౌశేయచేలమువాఁడుమకరకుండలదీప్తములయువాఁడు। గాజయింతంతవాఁడనరాని వాఁ
డు। మెఱసెదిక్కుల నెల్లను మెఱయువాఁడు। తెలిసయే వేళలందైన నదిరుగువాఁడు। పట్టనేర్చిన గానిల్వఁబడనివాఁడు॥) ఉ॥
యాదవుఁ డెంతవాఁడు బ్రశయాంతకుఁ డైన నెదిర్చి నేనియుర్। గాదనఁబోరఁ సత్కరకర్కశబాహుసర్వ్వముక్త
నా। నాదృఢహేమపుంఖకిరణజ్వలదస్త్రపరంపరాసము। త్పాదితవహ్నికీలములభస్మము చేసెదఁ దాపసోత్తమా॥) వ। అ
నిపలికి కాలయవనుండు మూఁడుకోట్ల మ్లేచ్ఛవీరులం గూడుకొని శీఘ్రగమనంబునం దాడి వెడలి మధురాపురంబు మూఁడవిడిసినం

శ్రీ విశ్వకర్మ-కృష్ణునియోగంబున సముద్రములో ద్వారకానగరమును నిర్మించుట శ్రీ

జూచి బలభద్రసహితుండై కృష్ణుండిట్లని వితర్కించె॥) సీ॥ యవనుండు పుర మెల్ల నావరించెను నేఁటి మొన్నటి మొల్లుండియూన
డుమను। మాగధుండును వచ్చినను నమీ నవిడింగును యవనమాగధులు మహాప్రబలులు। బురి రెండు వంకలఁ బోరుచు తట్టి వో
మోపిన భంగినా క్రొక్కచోట। మన ముయుద్ధము సేయుమరియు నొక్కఁడు వొచ్చి బంధులనందఱఁ బట్టి చంపు। నొండెఁ గొని
పోయి చెఱఁబెట్టు నుగ్రకర్ముఁ। డైన మాగధుఁ డది గాన యచిపరులకు। విడియఁబోరాడఁ గారాని విషమభూమి। నొక్కపుర్గం
బు జేసియందునుపవలయు॥) వ॥ అనివితర్కించి సముద్రునడిగి సముద్రమధ్యంబున పండ్రెండు యోజనంబులనిడుపునంతి
య వెడల్పుంగలదు క్కువప్రదేశంబు సంపాదించి తన్మధ్యంబువ సంగృష్ణుండు సర్వాశ్చర్యకరంబుగ నొక్క నగరంబు నిర్మింపు
మని విశ్వకర్మఁ బంచిన॥) గీ॥ వరుణుపురముకంటె వాసవుపురికంటె। ధనదువీటికంటె దండధరుని। నగరికంటె బ్రహ్మనగరం
బుకంటె బ్రస్ఫుటముగాగ నొక్కపురము జేసె॥) అందు॥ క॥ఆకసముతోడ మూలన। ప్రాకారము పొడవుగలదు పాతాళము
హా। లోకముకంటెనులోతెం। తోకలదాపరిఖ యెఱుఁగదొరకదొకరికిన్॥) క॥ కోటయు మిన్నునుతగులో। బాటికి జగడిం
పనష్టపడి నిల్చినవా। చాటులకు దిడ్డారకములు। కూటువలై కోటతుదలఁ గొమరుగారు పురిన్॥) శా॥సాధుద్వారకవాటకుడ్య
వలభిస్తంభార్గళాగేహాళీ। పీఠీ వేదిగవాక్షచత్వరసభావేశ్మప్రమాణప్రపా। సౌధాట్టాలకసాలహర్మ్యవిశిఖా సోపాన
సంస్థానముల్। శ్రీధుర్యస్థితినొప్పఁ గాంచనమణిస్నిగ్ధంబులై యప్పురిన్॥) క॥కూడిగ్రహంబులు దిరుగగ। మేడలతుద నెల
వులందు మెలగెడి బాలల్। క్రీడాపరపురుషులతో। వ్రీడందద్వేళలందు వినుమావీథుల్॥) ఉ॥ ఆయతవజ్రనీలమణిహాటకని
ర్మితహర్మ్యసౌధవా। తాయనరంధ్రనిర్యదసితాభ్రమహాగరుధూపధూపముల్। తోయదపఙ్క్తులో యనుచుఁ దుంగమహీ
రుహరమ్యశాఖలన్। జేయుచునుండుఁ దాండవవిశేషములప్పురి కేకిసంఘముల్॥) గీ॥ సరసనడచుచుండి సౌధాగ్రహేమ
కుంభములలోన నినుఁడు బ్రతిఫలింప। నేర్పఱింపలేక నినులు పెక్కండ్రంచుఁ। బ్రజలు చూచి సోద్యపడుమరందు॥) ఉ॥ శ్రీ
రమణీయగంధములఁ జెన్నువహించుఁ బురీవనంబులం। గోరకజాలకస్తబకకుట్మలపుష్పమరందపూరవి। స్ఫారలతాప్ర
కాండవిటపచ్ఛదపల్లవవల్లరీశిఫా। సారపరాగమూలఫలసంభృతవృక్షలతావిశేషముల్॥) క॥శ్రీకరములు జనహృదయవ
శీకరములు మందపవనశీర్ణమహాంభ। శ్శీకరములు హంసవిహం। గాకరములు నగరిఁ గువలయాబ్జాకరముల్॥) క॥ నవకుసు
మామోదభగా। జవనమురతిఖిన్నదేహజస్వేదాంభో। లవనము సమధిగతవనము। పవనము విహరించుఁ బౌరభవనములం
దున్॥) క॥ బ్రహ్మత్వము లఘువగుననె। బ్రహ్మయు బిరుమలకు వచ్చిపట్టదుగా కా। బ్రహ్మాదికళలఁ దప్పురి। బ్రహ్మజనుల్ బ్ర
హ్మఁ జిష్ణువరచరెచర్చన్॥) క॥నగరీభూసురకృతలస। దగణితమఖధూమపిహితమై కాకిమహా। గగనము నీలంబగునే। మిగుల
గఁబడగగు నెగ్రహసమృద్ధంబయ్యెన్॥) క॥ తిరుగరు పలుకర్థులకును। సురగరుధనమిత్తురితరసుదతీమణులన్। మరుగరు రణ
ముఁ నబిఱిదికి। నరుగరు రాజన్యతనయులానగరమునన్॥) క॥రత్నాకరమై జలనిధి। రత్నములీనేర దట్టిరత్నాకరమే। రత్న
ములఁ గొనుమరి తొరు। రత్నాకరజములువైశ్యరత్నములుపురిన్॥) క॥తుంగంబులు కరహతగిరి। శృంగంబులు దానజలవశీ

కృతభంగీభృంగంబులు శైలాభసామాంగంబులు నగరిమత్తమాతంగంబుల్ ॥ క॥ ప్రియములు జితపవనము నోరయములు
గృతజయములధికరమణీయగుణాన్వయములు సవినయములు నిర్భయములు హతరిపుచయములు పట్టణహయముల్ ॥
క॥ పులులపగిది గంఠీరవములక్రియ శలభములమాడ్కి మదిగమదేభంబుల తెఱగున నానావిధ కలహమహాఢ్య
టులు భటులు గలరావీటన్ ॥ క॥ ఆవీటనుండు వారికి భావింపగ లేవు కుత్పిపాసాములు తద్గోవిందకృపావశమున దేవప్రతి
మానులగుచు దీపింతురిలన్ ॥ సీ॥ ఆసక్తి కృష్ణమహాభావలోకనమందు హరిపాదసేవనమందు చింత వెలపు నారాయణవిముఖకా
ర్యములందపారవశ్యము విష్ణుభక్తియందు బాష్పనిర్గతి చక్రిపద్యసంస్తుతులందు పతనపాతము శార్ఙ్గిభక్తులందు లేమి గో
విందాన్యలీలాచరణమందు శ్రమము గోవిందపూజనములందు బంధమచ్యుతపరమపథములందు త్యాగము మాధవవిరహిత
గుణములందు మత్సరము లీశకైంకర్యమతములందు నరవరోత్తమ వినుమ తన్నాగరులకు ॥ వ॥ మఱియు నప్పురవరంబున హరి
కిం బారిజాతమహీజంబును సుధర్మ యనియెడి దేవసభయు నదేవేంద్రుండిచ్చె నైకదేశంబులనలుపు గలిగిన మనోజవం
బులును శుక్లవర్ణంబులునైన తురంగంబుల వరుణుం డొసంగె మత్స్యకూర్మపద్మమహాపద్మశంఖముకుందకుందకచ్ఛపనీలంబు
లను నవనిధులం గుబేరుండు సమర్పించుకొనె నిజాధికారశుద్ధికొఱకు తక్కిన లోకపాలకులును తొల్లి తమకు భగవత్క
టాక్షవీక్షణంబుల సంభవించిన సర్వసంపదల మఱల నతిభక్తితో సమర్పించిరి యివ్విధంబున ॥ క॥ దర్పించి చేసె పురము సమర్పిం
చె విశ్వకర్మ మంగళగుణసంతర్పితగహ్వరికి నిగురు దర్పితమదఖప్రవాహతరికిన్ హరికిన్ ॥ వ॥ ఇట్లు విశ్వకర్మనిర్మితంబై

శ్రీకృష్ణుండు నిరాయుధుండై కాలయవనుఁడు వెంటనంటఁ బరుగెత్తుట.

నద్వారకానగరంబున కు నిజయోగప్రభావంబున మధురాపురజనులనంకరంబు జేర్చి బలభద్రునకెఱింగించి తదనుమతంబు
న నందనవనంబు నిర్గమించు పూర్వదిగ్గజంబు సెంపున మేరుగిరిగహ్వరంబు వెలువడు కంఠీరవంబు తెఱంగున హరిహయదిగం
తరాళంబున నుదయించు నంధకారపరిపంథి కైవడి మధురానగరంబు వెలువడి నిరాయుధుండై మొగమున వచ్చుచున్న హరిం గని ॥
మ॥ కరిసంఘంబులు లేవు గావు తురగౌఘంబుల్ రథవ్రాతముల్ పరిసర్పింపవు రారు శూరులు ధనుర్బాణాసిముఖ్యాయుధో
త్కరముంబట్టడు శక్రచాపయుత మేఘస్ఫూర్తితో మాలికాధరుఁ డొక్కఁడ దెనిర్గమించె నగరద్వారంబునం గంటిరే ॥ శా॥
ఎన్నే నయ్యె దినంబులీనగరిపై నేనుండి పోరాటకున్ మున్నెవ్వండును రాఁడు వీఁడొకఁడు నిశ్శస్త్రాయుధుండేగుదెం చెన్న
న్నోర్వఁగ నో ప్రియోక్తులకు నో శ్రీఁ గోరియో చూడుఁ డంచున్నాత్మీయజనంబుతోడ యవనేశుండిట్లు తర్కించెఁగన్ ॥
క॥ విభులగు బ్రహ్మప్రముఖులకభిముఖుఁడై నడవకుండునట్టి గుణాఢ్యుం డిభరాజగమన మొప్పఁగ నభిముఖుఁడై నడిచెఁ
గాలయవనునకధిపా ॥ ఆసమయంబున నయ్యాదవేంద్రుని నేర్పడం జూచి ॥ మ॥ వనజాతాక్షుఁడు సింహమధ్యుఁడు రమావ
క్షుండు శ్రీవత్సలాంఛనుఁ డంబోధరదేహుఁ డిందుముఖుఁ డంచద్దీర్ఘబాహుండు సద్వనమాలాంగదహారకంకణసముద్య
త్కుండలుం డీతఁడా మునిసూచించినవీరుఁడౌ ననుచు నమ్లేచ్ఛుండు గాఢోద్ధతిన్ ॥ సీ॥ చటులవాలాభీలసైంహికేయునిభంగి
లాలితేతరజటాలతిక మూలఁ బ్రళయావసరబృహద్భానుకేళిమ్యతిఁ బరుషారుణశ్మశ్రుపటలి వ్రేలఁ గాదంబినీఛన్నకాం
చనగిరిభాతిఁ గవచసంవృతదీర్ఘకాయ మమర వల్మీకసుప్తమహోరగేంద్రము వడి కోశంబులో వాలు కొమరుమిగుల నార్చి
పేర్చి మించి యశ్వంబు గదలించి కమలసంభవాదిమునులకైనఁ బట్టరాని ప్రోడఁ బట్టెదనని జగదవనుఁ బట్టఁగదిసె యవనుఁ
డధిప ॥ క॥ ఇటుఁ దన్నుఁ బట్టవచ్చినఁ బటుతరజవరేఖ మెఱసి పట్టువడక దిక్తటములదుర హరి వారిన్ జటులగతి న్వాడుదో
డఁ జను దేరంగన్ ॥ అప్పుడు కాలయవనుండిట్లనియె ॥ మ॥ యదువంశోత్తమ పోకుపోకు రణమీనర్హంబు కంసాదులన్ గదన
క్షోణి జయించితీవని సమిత్స్థానంబునన్ వచ్చితిన్ విదితఖ్యాతులు వీటనోవ నరికి న్వెన్నిచ్చి యుబ్బంగి నే గుదురే రాజులు రా
జమాత్రుఁడవె వైగుణ్యంబు వచ్చెన్ సుమీ ॥ మ॥ బలిమిన్మాధవ నేఁడు నిన్ను భువనప్రఖ్యాతిగాఁ బట్టుదున్ జలమున్ల్సొచ్చి
న భూమిక్రిందఁ జనినన్ శైలంబుపై నెక్కినన్ బలిదండన్విలసించినన్ వికృతరూపంబుం బ్రవేశించినన్ జలధిం దాటినన
గ్రజన్మహాలికాశ్వాటాకృతుల్ దాల్చినన్ ॥ అదియునుం గాక ॥ మ॥ శరముల్వారవు మద్ధనుర్గుణలతాశబ్దంబులే తేరనా హ
రిరింఖోద్ధతధూళిగప్పదకటా హాస్యుండవై పారను ర్వరపై నేక్రియఁ బోరితో కదిసి మున్నా తాళితోఁ గేళితోఁ గిరితో మ
ల్లురతో జగాతనయుతోఁ గంసావనీనాథుతోన్ ॥ వ॥ అనిపలుకుచు గాలయవనుండు వెంటనరుగుదేర సరకు సేయక మంద
హాసంబు ముఖారవిందంబునకు సౌందర్యంబు నొసఁగ వేగిరపడక రమ్మురమ్మనుచు హరియును ॥ సీ॥ అద్దెయి దెలో బడెనని ప

ట్టవచ్చినఁ గుప్పించి లంఘించుఁ గొంతతడవు। పట్టరాదీతని పరువ్వగ్గలంబని భావింపఁడన సమీపమున నిలుచు। నడరి పార్శ్వంబున కడ్డంబువచ్చుఁ గేడించి యిట్టట్టుఁ గిఱుకు వెట్టు। వల్మీకతరుసరోవరములడ్డంబైన సవ్యాపసవ్యసంచరతఁ జూపు। బల్లముల డాఁగు దిబ్బల బయలుపడును। నిపలకుఁ బోవు నిరవుల నిగుడి తాఁకు। నన్నుఁ బట్టిన నీవు మానవుఁడవనుచు। యవనుఁ డేమఱఁ గంగఁబహుజగదవనుఁ డధిప॥) మఱియును॥) సీ॥ సకలభూతవ్రాతసంవాసుఁ డయ్యును వనములు నగములు వరుసఁ దాటు। లోకోన్నతుండును లోకచక్షుండునయ్యు మాటిమాటికి నిక్కి మగుడి చూచుఁ। బత్తువిపత్తుసంబంధశూన్యుండయ్యుఁ దనువిపక్షుండు వెంటఁ దగుల నిగుడు। విజయాపజయభావవిరహితుం డయ్యుఁ దానపజయంబునుఁ జెందినట్లు చేసు। నభయభయవిహీనుఁడయ్యు భీతునిమాడ్కి। గానఁబడును సర్వకాలరూపుఁ డయ్యు గాలచకితుఁడైనకైవడి వని। మాలి వరచు వెఱపు మాలి యధిప॥ ఇవ్విధంబున॥) క॥ దారితశాత్రవభవనున। పారమహావేగవిజితపవనున్ యవనున్। దూరముఁ గొనిచని కృష్ణుఁడు। ఘోరంబగు నొక్కశైలగుహ వడిఁ జొచ్చెన్॥) క॥ అదెలో బడెని దెలో బడె। నదె యిదె పట్టెదనటంచు నాశావశుఁడై। యదుసింహుని పదపద్ధతి। వదలక గిరిగహ్వరంబు వాఁడున్ జొచ్చెన్॥) వ॥ ఇట్లు సొచ్చి మూఢహృదయంబునుం బోలె తమఃపూర్ణంబైన నగుహాంతరాళంబున దీర్ఘతల్పనిద్రితుండై గుఱక పెడుచున్న యొక్క మహాపురుషునిం గని శ్రీహరి గాఁదలంచి॥) ఉ॥ ఆలము సేయ లేక పురుషార్థము దుర్లభకంటకద్రుమా। భీలమహాశిలాసహితభీకరకుంజరఖడ్గసింహశా। ర్దూలతరక్షుసంకలితమార్గపథంబునఁ బాఱుదెంచియీ। శైలగుహన్ సనిద్రుని క్రియ సాగి నటించినఁ బోవనిత్తునే॥) క॥ ఎక్కడనేన్ వారలకును। జిక్క వనుచు నారమండు సెప్పను నాకుం। జిక్కితి లెక్కడఁ బోయెదు। నిక్కము గానిద్ర బుత్తు నిన్నీకొండన్॥) గీ॥ అనుచు యవనుఁ డట్టహాసంబు గావించి। చటులకరికులిశసదృశమైన। పాదమెత్తి తన్నెఁ బారి తద్దేహంబు। నగగుహం బ్రతిస్వనంబు నిగుడ॥ ఉ॥ తన్నిన లేచి నీల్గి కనుదమ్ములు మెల్లన విచ్చి యోపలన్। సన్నపుకిన్క వర్ధిల దిశల్ గని దృష్టిసమిద్ధవిగ్రహో। త్పన్నమహాగ్నికీలముల భస్మము చేసె నతండు సాయక। చ్ఛిన్నవిరోధికంఠవను శ్రీభవనున్ యవనున్ లఘుక్రియన్॥) ఇట్లేకక్షణమాత్రంబున యవనుండు నీఱయ్యెననిన విని రాజిట్లనియె।) గీ॥ ఎవ్వఁ డాతఁ డతనికెవ్వండు దండ్రి ఘో। రాద్రిగుహకు నేటికతఁ

ముచికుందుని పూర్వకథాభివర్ణనము.

డు వచ్చి। నిద్రవోయె యవనునిటుఁ గాల్చ నెట్లోపెఁ। దెలియఁబలుకు నాకు ధీరవరేణ్య॥) వ॥ అనినం బరీక్షిన్నరేంద్రునకు నతికుతూహలంబుతో శుకయోగివర్యుం డిట్లనియె। ఇక్ష్వాకుకులసంభవుండు మాంధాతకొడుకు ముచికుందుండను రాజు రాక్షసభీతులైన వేల్పులం బెక్కుగాలంబు సంరక్షించిన మెచ్చి వారు సురలోకరక్షకుండైన యా రాజకుమారునికడం జేరి ముచికుందునకిట్లనిరి॥) మ॥ జగతిన్ నిర్గతకంటకంబయిన రాజ్యంబున్ విసర్జించి శూ। రగణాగ్రేసర పెద్దగాలము నమున్ రక్షించితీలోన నీ। నగువల్మంత్రులు బంధులున్ సుతులు సంబంధుల్పురిన్ లేరు కా। లగతిం జెందిరి కాల మెవ్వరికి దుర్లంఘ్యంబుగా దారయన్॥ క॥ కాలము ప్రబలురకును బలి। గాలాత్ముఁ డీశ్వరుం డగణ్యుఁడు జనులన్। గాలవశులఁగాఁ జేయును। గాలము గడవంగ లేరు ఘనులెవ్వారున్॥) క॥ వరమిచ్చెద మర్థింపుము। ధరణీశ్వర మోక్షపదవిఁ దక్కను మేమె। వ్వరమును విభులముగామీ। శ్వరుఁడగు హరిఁ దక్క మోక్షసంగతిఁ జేయన్॥) వ॥ అనిపలికిన దేవతలకు నమస్కరించి ముచికుందుండు నిద్రఁ గోరి దేవదత్తనిద్రావశుండై పర్వతగుహాంతరాళంబున శయనించియుండె యవనుండు నీఱైన పిమ్మట హరి ముచికుందుని ముందట నిల్చిన॥ సీ॥ వనరుహలోచను వైజయంతీదామశోభితు రాకేందుసుందరాస్యు। మకరకుండలకాంతిమహితగండస్థలుఁ గౌస్తుభగ్రైవేయఘనశరీరు। శ్రీవత్సలాంఛనాంచితవక్షు నృగరాజమధ్యుఁ జతుర్బాహు సుందరహాసుఁ। గాంచనసన్నిభకౌశేయవాసు గాంభీర్యసౌందర్యశోభితుఁ బ్రసన్ను। నమ్మహాత్ముఁ జూచి యాశ్చర్యమును బొంది। తన్మనోజ్ఞదీప్తి దనరుఁ జూడ। నలవిగాక చకితుఁడై యెట్టకేలకు। బలికెఁ బ్రీతి నతని పాలకుఁడు॥) మ॥ శశివో యింద్రుఁడవో విభావసుఁడవో చండప్రభారాశివో। శశిచూడామణివో పితామహుఁడవో చక్రాంకహస్తుండవో। దిశలన్ భూమియు మిన్ను నిండెనిదె నీ తేజంబు జూడంగ దు। ర్వశ మెవ్వండవు యేలవచ్చితి చటన్ వర్తించెదే కాకివై॥) క॥ ఈ యడవి విషమకంటక। భూయిష్టము ఘోరసత్త్వపుంజాలభ్యం। బో యయ్య యెట్లు వచ్చితి। నీయడుగులు కమలపత్రనిభములు సూడన్॥) వ॥ మహాత్మా యేను నీకును శుశ్రూషణంబు సేయంగోరెద నీ జన్మగోత్రంబు తెలియంగింపనర్హుండనైన నెఱింగింపు నేనిక్ష్వాకువంశసంభవుండను మాంధాతృనందనుండను ముచికుందుండను వాఁడ దేవహితార్థంబు చిరకాలజాగరశ్రాంతుండనై నిద్ర నొంది యింద్రియసంచారంబులు మఱచి॥

శా॥ పనిద్రింపుచునుండ నొక్కమనుజుం డేతెంచి మత్పార్శ్వుఁడై। తానీతెఱంగు చెడెనాత్మకిల్బిషమహాదావోగ్రుఁడై యంతట౯। శ్రీనాథాకృతివైన నిన్నుఁగని వీక్షింపన్నశక్తుండనై। దీనత్వంబును జెందితి౯ ననుఁ గృపాదృష్టిన్ విలోకింపవే॥) అనిన విని మేఘగంభీరభాషల హరి యిట్లనియె॥) సీ॥ భూరజంబులనైన భూనాథ యెన్నంగఁ జనుగాని నాగుణజన్మకర్మ। నామంబులెల్ల నెన్నంగ నెవ్వరు జాలరదియేల నాకు ననలవిగాదు। నేలకుబ్రువ్వేగైన నఖిలరాక్షసులను నిర్జించి ధర్మంబు నిలువఁబెట్ట। బ్రహ్మచే మున్ను నేఁ బ్రార్థింపఁబడి వసుదేవునింట నువాసుదేవుఁ డనఁగ। కరుణ నవతరించి కంసాఖ్యతో నున్న। కాలనేమిఁ జంపి ఖలుల మరియు। ద్రుంపుచున్నవాఁడ తోడరి నీమాడ్కి నీ। తైనవాఁడు కాలయవనుఁడనఘ॥) వ॥ వినుము తొల్లియు నీవు నన్ను సేవించినకతంబున నిన్ననుగ్రహింప నీశైలగుహకు నేతెంచితి నభీష్టంబులైన వరంబులడుగుమిచ్చెద నున్నతస్తులగు జనులు గ్రస్యరశోకంబునకర్హులుగారనిన హరికి ముచికుందుండు నమస్కరించి నారాయణదేవుండగుట నెఱింగి యిరువదియెనిమిదవమ

ముచికుందుఁడు- శ్రీకృష్ణుని స్తోత్రము సేయుట.

హాయుగంబునందు నారాయణుఁ డవతరించుననిమున్ను గర్గుండు చెప్పఁదలంచి॥) క॥ నీమాయఁ జిక్కి పురుష। శ్రీమూర్తిగ జనము నిన్ను సేవింపదు వి। త్తామయగృహాంగతమై సుఖ। తామసమై కామవంచితంబై యీశా।, ఉ॥ ప్రాని యనేకజన్మములఁ బొంది తుదిందన పుణ్యకర్మసం। తానముపేర్మిఁ గర్మవసుధాస్థలిఁ బుట్టి ప్రశస్తదేహుఁడై। మానవుఁడై గృహేచ్ఛఁ బశునందనదారజంబు తృణాభిలాషియై। కానకబోయి నాతఁపశుక్రైవడి నీపదభక్తిహీనుఁడై॥) క॥ తనుజోరుత్రధనాదుల। మరిగి మహారాజ్యవిభవమదమత్తుఁడనై। నరతనులబ్బుఁడనగునా। కరయఁగ బహుకాలమీశ యాఁగడిబోయె౯॥) క॥ ఘటసద్యసన్నిభంబగు। చటులకళేబరముఁ జొచ్చి జనపతినంచు౯। బటుచతురంగంబులతో। నిటనటఁ దిరుగుదు నిన్ను నెఱుఁగమి నీశా॥ గీ॥ వివిధకామలోభవిషయలాలసుమత్తు। నప్రమత్తవృత్తి ననంతకుఁడ। వైన నీవు వేళ నరసి త్రుంతువు సర్ప। మొదిగి మూషకంబు నొడియునట్లు॥) క॥ నరవరసంజ్ఞితమై రథ। కరిసేవితమైన యొడలు కాలగతిన్ స్ఫీ। కరమృగభక్షితమై దు। స్తరవిట్క్రిమిభస్మసంగతంబగు నీశా॥) గీ॥ సకలదిశలు గెలిచి సములు వర్ణింపంగ। జారుపీఠ మెక్కి సార్వభౌముఁ। డైన సతులగృహములందు గ్రీడాసక్తవృత్తినుండు నిన్ను వెదకలేఁడు॥) గీ॥ మానసంబు గట్టి మహితభోగంబులు। మాని యింద్రియముల మదములణఁచి తపము చేసి యింద్రతయు గోరుఁ గాని నీ। యమృతపదము గోరఁ డజ్ఞుఁ డీశ॥) సీ॥ సంసారియై యున్న జనమునకీశ్వర నీకృప యొప్పుడు నెఱయఁగల్గు। నప్పుడే బంధంబులన్నియు తెగిపోవు బంధమోక్షంబైన బ్రాప్తమగును। సత్సంగమంబు సత్సంగమంబున నీమభక్తి సిద్ధించు నీభక్తివలన। సన్ముక్తియగు నాకు సత్సంగమునకంటె మునురాజ్యబంధనిర్మూలనంబు। గలిగినది దేవ నీయనుగ్రహము గాదె కృష్ణ నీసేవ గాని తక్కొనవివలదు। ముక్తిసంధాయివగు నిన్ను బుట్టఁగొలిచి। యాత్మబంధంబు గోరునె యార్యుఁడెందు॥) వ॥ కావున రజస్సత్త్వతమోగుణంబులచేత నుబంధంబులగునైశ్వర్యశత్రుమరణధర్మాదివిశేషంబులు విడిచి యీశ్వరుండును విజ్ఞానఘనుండును నిరంజనుండును నిర్గుణుండును నద్వయుండును నైన పరమపురుషుని నిన్నాశ్రయించెద చిరకాలంబు కర్మఫలంబులచేత నార్తుండనై క్రమ్మరం దద్వాసనలసంతుష్టుఁడనై తృష్ణంబాయుక శత్రువులైన యింద్రియంబులాఱింటిని గెలువలేని నాకు శాంతి యొక్కఁడిది విపన్నుండనైన నన్ను నిర్భయుం జేసి రక్షింపుమనిన ముచికుందునికి హరి యిట్లనియె॥) ఉ॥ మంచిది నీమభక్తి నృపముండ ననీవుపగ్రార్ధ మెట్లువ। ర్తించిన నైనఁ గోరికలదిక్కునఁ జిక్కవు మేలు నిర్మలాంచితవృత్తి నన్నొలుచు ధన్యులబద్ధులు నట్లనీ కుని। శ్చంచలభక్తిగలెడిసి సర్వము నేలుము మాన నేటికి౯॥) వ॥ నరేంద్రా నీవు తొల్లి క్షత్రధర్మంబున నిలిచి మృగయావినోదంబుల జంతువుల వధియించినాఁడవు తపంబునఁ దత్కర్మవిముక్తుండవై తర్వాతి జన్మంబున సర్వభూతసఖత్వంబు గలిగి బ్రాహ్మణశ్రేష్ఠుండవై నన్నుం జేరెదవని వీడ్కొలిపిన హరికిఁ బ్రదక్షిణంబువచ్చి నమస్కరించి గుహ వెడలి సూక్ష్మప్రమాణదేహంబులతో నున్న మనుష్యపశువృక్షులతాదులం గని కలియుగంబు ప్రాప్తంబగునని తలంచి యుత్తరాభిముఖుండై తపోనిష్ఠుండగుచు సంశయంబులు విడిచి సంగంబు బరిహరించి విష్ణునియందు చిత్తంబు చేర్చి గంధమాదనంబు ప్రవేశించి మరియు నరనారాయణనివాసంబైన బదరికాశ్రమంబు చేరి శాంతుండై హరి నారాధించుచుండె నిట్లు ముచికుందు వీడ్కొని॥) శా॥ అచ్ఛిద్రప్రకటప్రతాపరవిచే నాశాంతరాళంబుల౯। బ్రచ్ఛాదించుచుఁ గ్రమ్మర౯ మధురకు౯ బద్మాక్షుఁడేతెంచి వీ। డాచ్ఛాదించి మహానిరోధము గజప్రాకారమై యున్నయా। మ్లేచ్ఛవ్రాతము నెల్ల ద్రుంచె రణభూమి౯ బెంపు సొంపారఁగ౯॥ ....

జరాసంధుఁడు ప్రవర్షణగిరిని దహించుట.

వ॥ ఇట్లు మ్లేచ్ఛబలంబు బోరి గోల్పడి మఱియు నమ్మథురానగరంబునుం గల ధనము ద్వారకానగరంబునకుం బంపిన మనుష్యులు గొని పోవు నెడ॥ సీ॥ ఘోటకసంఘాతఖురసముద్ధతధూళిజీమూతసందోహముగను। మహనీయమదకలమాతంగకటదాన ధారలు కీలాలధారలుగను। నిరుపమస్యందననేమినిర్ఘోషంబు దారుణగర్జితధ్వానముగను। నిశితశస్త్రాస్త్రమానితదీర్ఘరోచులు లలితసౌదామినీలతికలుగను। శత్రురాజప్రతాపాగ్నిశాంతముగను। వృష్టికాలము వచ్చినవిధముదోప। నేఁగుదెంచె జరాసంధుఁ డిరువదియును। మూఁడునక్షౌహిణులు దన్ను మొనసి కొలువ॥ చ॥ ఇటు చనుదెంచియున్న మగధేశ్వరవాహినిఁ జూచి యుగ్రసంఘటనము మాని మానవులకై వడిభీరులభంగి నోడి యుం। దటిధన మెల్లడించి వినమ్రుమ తామరసాభపదప్రయుక్ క్రియా। పటువులు రామకేశవులు పాఱిరి ఘోరవనాంతరంబులన్॥ వ॥ ఇట్లు పఱచుచున్న కృష్ణబలభద్రులం జూచి వారల ప్రభావంబు లెఱుంగక పరిహసించి॥ ఉ॥ ఓ యదువీరులార రభసోద్ధతిఁ బాఱకుఁ డిట్లు బాఱినన్। బోయెడువాఁడ గాను మిము నూమిసెడంగిన మిమ్ము బ్రాకినన్। వోయధిఁ జొచ్చినం దగిలి త్రుంచెద నంచు సమస్తసేనతోఁ। బాయక వచ్చె వెంటఁబడి బాహుబలాఢ్యుఁడు మాగధేశుఁడున్॥ వ॥ మఱియుం బలాయమానులై బహుయోజనంబులు దూరంబు చని విశ్రాంతులై తమకు దాఁగ నెలవగునని యింద్రుండు మిక్కిలి వర్షింప ప్రవర్షణాఖ్యంబై పదనకొండు యోజనంబుల పొడవును సంతయు వెడలుపునుం గలగిరి యెక్కి రంత॥ శా॥ ఆ శైలేంద్రము చుట్టి రా విడిసి రోషావిష్టుఁడై మాగధుం। డీశుం డా వసుదేవనందనులఁ దా వీక్షింపఁగా లేక దా। వాశేచ్ఛన్ బిలసానుశృంగములఁ బూర్ణక్రోధుఁడై కాష్ఠముల్। రాసుల్గా నిడి చిచ్చు వెట్టఁ బనిచెన్ రౌద్రంబుతో భృత్యులన్॥ ఇట్లు జరాసంధపరిజనప్రదీపితంబై మహానలంబు దరికొనియె నంత॥ క॥ పొగలెగసెఁ బొగల తుదలను। మిగులుచు మిణుగురులు గిడె మిణుగురుగమి మిన్నుగ బ్రహ్మాండము నిండను। భగభగ లని మంటలొదవె భయదములగుచున్॥ వ॥ మఱియు నమ్మహానలంబు విలసితశృంగవృక్షలతాపుంజపుంజంబుల దరికొని శిఖలు కిసలయంబులుగ విస్ఫులింగంబులు విరులుగ సముద్ధూతధూమపటలంబులు బంధురస్కంధశాఖావిసరంబులుగ నమోహకంబులై వడివ భ్రంకషంబై ప్రబ్బి కఠోరసమీరణ సముద్ధతమహాజ్వాలాజాలతిరోహితవియచ్చరవిమానంబును వివిధవిహగ విస్ఫులింగవిలోకనప్రభూత నూతనతారకాభ్రాంతివిభ్రాంతగగనచరంబును సంతప్తమానసనసరోవరసలిలకూలంబును విశాలజ్వాలాజాలజాజ్వల్యమానతక్కోలచందనాగరుకర్పూరధూమవాసనావాసితగగనకుహరంబును కరాళకీలాజాలదందహ్యమానకీచకనికుంజపుంజసంజనితచిటచిటారావపరిస్ఫూరితదిగంతరాళంబును భయంకరబహుళతరశాఖావిద్యమాన పాషాణఘోషణపరిమూర్ఛితప్రాణిలోకంబును సంతప్యమానశాఖిశాఖాంతరనిబిడనీడనిహితశాబకవియోగదుఃఖడోలాయమాన విహగకులంబును మహోష్ణసందీప్యమానకటిసూత్రసంఘటితమయూరపింఛసుచకలశయుగళభారాలసశబరకామినీసమాశ్రితనిర్ఝరంబును దగ్ధానేకమృగమిథునంబును నై యేర్చునెడ॥ క॥ ఇల నేకాదశయోజన। ములపొడవగు శైలశిఖరమున నుండి వడిన్। బలకృష్ణులు రిపుబలముల। వెలిసి యొకరికి కానఁబడక విలసితలీలన్॥ వ॥ ఇట్లు శత్రువుల వంచించి యాయాదవేంద్రులు సముద్రపరిఘంబైన ద్వారకానగరంబునకుం జనిరి జరాసంధుండును వారలు దగ్ధులై రని తలంచుచు బలంబులుం దానును మగధదేశంబునకుం మ

రుక్మిణీకల్యాణప్రారంభము.

రలి చనియె నంత॥ క॥ ఆవనజగర్భుపంపున। రైవతుఁడను రాజు దెచ్చి రామునకిచ్చెన్। రేవతి యనియెడు కన్యను। భూవర మునువింటి కాదె బుద్ధిం దెలియన్॥ తదనంతరంబున॥ మ॥ ఖగనాథుండమరేంద్రుఁ గెల్చి సుధముం గైకొన్నచందంబునన్। జగతీనాథులఁ జైద్యపక్షచరులం సాల్వాదులం గెల్చి భ। ద్రకుఁడై చక్రి వరించె భీష్మకసుతం రాజీవగంధిం రమా। భగవత్యంశభవం మహాగుణమణిం బాలామణిం రుక్మిణిన్॥ వ॥ అనిన రాజిట్లనియె మున్ను రాక్షసవివాహంబున స్వయంవరంబునకు వచ్చిన హరి రుక్మిణిం గొనిపోయెనని పలికితివి కృష్ణుండొక్కరుండు ఏ విధంబున సాల్వాదుల జయించి తన పురంబునకుం జనియె నదియునుంగాక॥ శా॥ కల్యాణాత్మకమైన విష్ణుకథలాకర్ణింపుచున్ ముక్తుఁడౌ। కల్యుం డెవ్వఁడు దృప్తుఁడౌ నవివినంగాఁ గ్రొత్తలౌచుండు సా। కల్యం బేర్పడ భూసురోత్తమ యెఱుంగం బల్కవే రుక్మిణీ। కల్యాణంబు వినంగ నాకు మదిలోఁ గౌతూహలం బయ్యెడిన్॥ క॥ భూషణములు సెవులకు బుధ। తోషణములనేకజన్మదురితౌఘవినిః। శ్శోషణములు మంగళతర। ఘోషణములు గరుడగమను గుణభాషణముల్॥ వ॥ అని రాజడిగిన శుకుండిట్లనియె॥ చ॥ వినుము విదర్భదేశమున వీరుఁడు కుండినభర్త భీష్మ

కుం।డన నొక దొడ్డ రాజు గలఁ డాతని కేవురు పుత్రు లగ్రజుం।డనఘుఁడు రుక్మి నాం బరగు నందఱకుం గడగొట్టు చెల్లెలై।మనుజ వరేణ్యు పుట్టె నొక మానిని రుక్మిణి నాఁ బ్రసిద్ధయై॥) క॥ బాలేందు రేఖ దోఁచిన।లాలితయగు నపరదిక్కులాగున ధరణీ। పాలుని గేహము మెఱసెను। బాలిక జన్మించి యెమ్మె భాసురమగుచున్॥) మఱియు నుదినదిన ప్రవర్ధమానయై॥) సీ॥ పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు నబలలతోడ వియ్యంబులందు। గుజ్జన గూళ్లను గొమరొప్ప వండించి చెలులకుఁ బెట్టించు చెలువ మెఱయ। రమణీయ మందిరారామ దేశంబులఁ బువ్వుఁదీఁగెలకును బ్రోదిసేయు। సదమల మణిమయ సౌధ భాగంబుల లీలతో భర్మడోలికల నూఁగు। బాలికలతోడఁ జెలరేఁగి బంతులాడు। శారికా కీర పంక్తికిఁ జదువుఁ జెప్పు। బర్హిసంఘములకు మురిపములు గరపు। మదమరాళంబులకుఁ జూపు మందగతులు॥) అంత॥ సీ॥ దేవకీసుతు కోర్కె తీఁగెలు వీడంగ వెలఁదికి మైఁదీఁగె వీడఁ దొణఁగెఁ। గమలనాభుని చిత్తకమలంబు వికసింపఁ గాంతి నింతికి ముఖకమల మొప్పె। మధువైరి రోదికిలోన మదనాగ్ని పొడజూపఁ బొలఁతికిఁ జనుదోయి పొడవు సూపె। శౌరికి ధైర్యంబు సన్నమై డాయంగ జలజాక్షి మధ్యంబు సన్నమయ్యె। హరికిఁ బ్రేమబంధ మధికంబు గాఁ గేశబంధ మధికమగుచు బాలకమరెఁ। బద్మనయను వలనఁ బ్రమదంబు నిండార। నెలఁత యౌవనమున నిండియుండె.) వ॥ ఇట్లు రుక్మి రుక్మరథ రుక్మబాహు రుక్మకేశ రుక్మనేత్రులను నేవురకుం జెలియలైన రుక్మిణీదేవి దన యెలప్రాయంబున॥) క॥ తన తండ్రి గేహమునకుం। జనుదెంచుచు నున్న యతిథిజనుల వలనఁ గృష్ణుని రూపబలగుణ ధామములు। విని కృష్ణుఁడు దనకుఁ దగిన విభుఁడని తలఁచెన్॥) క॥ ఆ లలన రూపు బుద్ధియు। శీలము లక్షణము గుణముఁ జింతించి తగం। బాలారత్నము దనకి। ల్లాలుగఁ జేకొందు ననుచు హరియుం దలఁచెన్॥) అంత॥ ఉ॥ బంధువు లెల్లఁ గృష్ణునకు బాలిక నిచ్చెదమంచు[illegible]మఁషీ। సింధువులై విచారములు సేయఁగ వారల నడ్డఁబెట్టి మ।త్సంధుఁడు రుక్మి కృష్ణునెడఁ జాలవిరోధముఁ జేసి మత్తపు। ష్పంధయ వేణిని త్రుశిశుపాలునకంచు దలంచె నంధుఁడై॥) ఉ॥ అన్నతలంపు తా నెఱిఁగి యన్నవనీరజగంధి లోనఁ దా।పన్నత నొందియాప్తుఁడగు బ్రాహ్మణు నొక్కనిఁ జీరి గర్వసం।భన్నుఁడు రుక్మి నేఁడు నను జైద్యునకిచ్చెద నంచు నున్నవాఁ। డెన్నివిధంబులం జని బుధేశ్వర చక్రికి విన్నవింప వే.) క॥ అయ్యా [illegible] డుకు విచారము।లయ్యెడ యువారింపఁ జాలఁ డటుగాకుండన్। నెయ్య మెఱిఁగించి చీటుము। చయ్యన నిజ సేవకాను సారి శౌరీ॥) వ॥ అని కొన్ని రహస్య వచనంబులు సెప్పిన విని బ్రాహ్మణుండు ద్వారకానగరంబునకుం జని ప్రతిహారుల వలనఁ దనరాక నెఱుంగించి యన్నగధరుం డున్న నగరుఁ బ్రవేశించి యందుఁ గనకాసనాసీనుండై యున్న పురుషోత్తముం గాంచి పెండ్లికొడుకవు గమ్మని దీవించిన ముసిముసి నగవులు నగుచు బ్రహ్మణ్యదేవుండైన హరి దనగద్దియ దిగ్గన డిగ్గి బ్రాహ్మణుం గూర్చుండ నియోగించి తనకు దేవతలు సేయు చందంబునం బూజలు సేసి సరసపదార్థ సంపన్నంబైన యన్నంబు పెట్టించి రెట్టించిన ప్రియంబున నయంబున భాసురుండైన భూసురుం జేరి లోకరక్షణ ప్రశస్తంబైన హస్తంబున నతని యడుగులు పుణుకుచు మెల్లన తనకిట్లనియె॥) సీ॥ జగతీసురేశ్వర సంతోషచిత్తుండవై యున్న నీ ధర్మమతి సులభము। వృద్ధసమ్మతమిది విత్తమెయ్యదినైన బ్రాపింపఁ బ్రాపించు బ్రాహ్మణుండు। దనధర్మమునను దుదరలఁ డా ధర్మంబు గోరి కెలతనికిఁ గురియుచుండు। సంతోషి గాఁడేని శక్రుఁడైన నశించు నిర్ధనుండైన నను నిద్రఁ బోవు। సంతసించె నేని సర్వభూతసుహృత్తములకుఁ బ్రాప్తలాభముదితమాన। సులకు శాంతులకును సుజనులకు నగర్వ। హీనులకును వినుతు లేనెవర్తు॥) ఉ॥ ఎవ్వని దేశమం దునికి యెవ్వని చేఁ గుశలంబు గల్గు మీ। కెవ్వని రాజ్యమందుఁ బ్రజలెల్ల సుఖింతురు వాఁడు మా ప్రియుం। డెవ్వన రాశి దుర్గమున కెట్లరుదెంచితి వయ్య నీవు లే। నవ్వులు గావు నీ తలఁపు నం గల మేలొనరింతు ధీమణీ॥) వ॥ అని యిట్లు లీలాగృహీత శరీరుండైన యప్పరమేశ్వరుం డడిగిన ధరణీసురవరుం డతని కిట్లనియె. దేవా! విదర్భదేశాధీశ్వరుండగు రాజు గలం డా రాజు కూఁతురు రుక్మిణి యను కన్యకామణి గలద య్యిందువదన నీకుం గైంకర్యంబు సేయం గోరి వివాహంబు గలప్రశస్తంబైన యొక్క సందేశంబు విన్నవింపుమని పుత్తెంచె నవధరింపుము॥) సీ॥ ప్రన్నిగుణములు కర్ణేంద్రియంబులు సోఁక దేహతాపంబులు దీరిపోవు। నే నీ శుభాకారమీక్షింపఁ గన్నులకఖిలార్థలాభంబు గలుగుచుండు। నే నీ చరణసేవలే ప్రొద్దు చేసిన భువనోన్నతత్వంబు బొందఁగలుగు। నే నీలసన్నామమే ప్రొద్దు భక్తితో నొడివిన బంధసంతతులు వాయు। నట్టి నీయందు నాచిత్త మనవరతము। నచ్చియున్నది నీయాన నాన లేదు। కరుణఁ జూడుము కంసారి ఖలవిదారి। శ్రీయుతాకారమానినీ చిత్తచోర॥) శా॥ ధన్యుల్ లోకము నోభిగాముఁ గులవిద్యారూపతారు।ణ్య సౌజన్యశ్రీ బలదానశౌర్యకరుణాసంశోభితున్ నిన్ను నే। కన్యల్ గోరరు కోరదే మును రమాకాంతా లలామంబు రా।జన్యానేకపసింహ నావలన నే జన్మించె నే మోహముల్॥) ఉ॥ శ్రీయుతమూర్తి యో పురుషసింహము సింహము పాలి సొమ్ము

గెలు।మాయావు గోరుచందమున నశ్రుతుఁడునై న్యుఁడనీపదాంబుజ। ధ్యాయినినైన నన్ను వడిఁ దాఁ గొనిపోయెదనంచు నున్న
వాఁ।డాయధమాధముం డెఱుఁగఁడచ్యుత మైన భవత్ప్రతాపమున్॥) మ॥ వ్రతముల్ దేవగురుద్విజన్మబుధసేవల్ దానధర్మాదు
లుం।గతజన్మంబుల నీశ్వరుం హరిజగత్కళ్యాణుఁ గాంక్షించి చే।సితి నేనిన్ వసుదేవనందనుఁడు నా చిత్తేశుఁడౌఁ గాక నిద్రితు
లై పోదురు కాక సంగరములోఁ జైద్యాదిముఖ్యాధముల్॥) ఉ॥అంకిలి సెప్ప లేరు చతురంగబలంబులతోడ నెల్లియో। పంకజనా
భ నీవు శిశుపాలజరాసుతులం జయించి నా। వంకకు వచ్చి రాక్షసవివాహమునన్ భవదీయశౌర్యమే।యుంకువఁ జేసి కృష్ణ పు
రుషోత్తమ చేకొనిపొమ్ము వచ్చెదన్॥) సీ॥లోపలి సౌధంబులో నవర్తింపంగ దేవచ్చు నే నిన్నుఁ దెత్తు నేని। గావలి వారలఁ గలబం
ధువులఁ జంపి కాని తేఁగాదని కమలనయన। భావించితేని యుపాయంబు సెప్పెద నాలింపు కులదేవయాత్రఁ జేసి।నగరంబు వె
లువడి వరగజాతపసను మ్రొక్క పెండ్లికి మునుపడఁ బెండ్లికూతు। నెలమి మావారు పంపుదు రేను నట్లు।పురము వెలువడి యేతెంచి
భూతనాథుసతికి మ్రొక్కంగ నీవు నా సమయమునను।వచ్చికొనిపొమ్ము నన్ను ననవార్యచరిత॥) మ॥ ఘనులాత్మీయతమోని
వృత్తికొరకై గౌరీశుమర్యాద నె।వ్వని పాదాంబుజతోయమందు మునుఁగన్ వాంఛింతు రేనట్టినీ।యనుకంపన్ విలసింప నే నివ్ర
తచర్యల్ పూనుదు జన్మంబులన్।నినుఁ జింతించుచు ప్రాణముల్ విడిచెదన్ నిక్కంబు ప్రాణేశ్వరా॥) సీ॥ ప్రాణేశ నీ మంజుభాష
లు వినలేని కర్ణరంధ్రంబుల కలిమి యేల।పురుషరత్నమ నీవు భోగింపగా లేని తనులత వలని సౌందర్యమేల। భువనమోహన
నిన్నుఁ బొడఁగానఁగాలేని చక్షురింద్రియముల సత్త్వమేల।దయిత నీయధరామృతం బానగాలేని జిహ్వకు ఫలరససిద్ధి యేల।నీర
జాతనయన నీ వనమాలికా।గంధ మబ్బలేని ఘ్రాణమేల।ధన్యచరిత నీకు దాస్యంబు సేయని।జన్మమేల యెన్ని జన్మములకు॥) వ॥
అని యిట్లు రుక్మిణీదేవి పుత్తెంచిన సందేశంబులు రూపసౌందర్యాదివిశేషంబులును బ్రాహ్మణుండు హరికి విన్నవించి కర్త
వ్యంబెద్ది సేయ నవధరింపుమని సవరణగా నిట్లనియె॥) సీ॥పల్లవవైభవాస్పదములు పదములు కనకరంభాతిరస్కారు లూరు।లరు
ణప్రభామనోహరములు కరములు కంబుసౌందర్యహరంగళము గళము।మహితభావాభావమధ్యంబు మధ్యంబు చతురుత్స
వదాయి చన్నుదోయి।పరిహసితార్ధేందుపటలంబు నిటలంబు జితమత్తమధుకరశ్రేణి వేణి। భావజాశుగముల ప్రాపులు చూ
పులు కుసుమశరు నింటి కొమ్మలు బొమలు।చిత్తతోషణములు చెలువ భాషణములు। జలజనయన ముఖము చంద్రసఖము॥
ఉ॥ ఆ యెలనాఁగ నీకుఁ దగు నంగన కుందగు దీవు మాయుపా। ధ్యాయులయాన పెండ్లి యగుఁ దప్పదు జాడ్యము లేల నీవు నీ।తో
యము వారు గూడుకొని తోయరుహాననఁ దెత్తు కాని వి। చ్చేయుము శత్రులన్ నిరము సేయము సేయుము శోభనంబిలన్॥

శ్రీకృష్ణుండు కుండిననగరంబునకు రథారూఢుండై చనుట.

వ॥ అని యిట్లు పలికిన బ్రాహ్మణుని వలన విదర్భరాజతనయ పుత్తెంచిన సందేశంబు నురూపసౌందర్యాదివిశేషంబులును విని
యవధరించి నిజకరంబునన తనికరంబుఁ బట్టి నగుచు నయ్యాదవేంద్రుం డిట్లనియె॥) చ॥ కన్నియ మీఁద నా తలపు గాఢము కూరు
కు రాదు రేయు నా। కెన్నఁడు నా వివాహము సహింపక రుక్మి దలంచు కీడు నే। మున్నె యెఱుంగుదుం బరులమూక లడంచి కుమా
రిఁ దెత్తు వి।ద్వన్నుతమానుఁ దచ్చిన నవవహ్నిశిఖం బడి దెచ్చు కైవడిన్॥) క॥వచ్చెద విదర్భభూమికిఁ। జొచ్చెద భీష్మకునిపుర
మునుఱు విరళీలన్। దెచ్చెద బాలన్ వేల్మిడిఁ। వ్రచ్చెద నడ్డంబు రిపులు వచ్చినఁ బోరన్॥) వ॥ అని పలికి రుక్మిణీదేవి పెండ్లినక్ష
త్రంబు దెలిసి దనపంపున రథసారథియైన దారకుండు శైబ్యసుగ్రీవమేఘపుష్పవలాహకంబులను తురంగంబులం గట్టి రథ
మాయత్తంబు చేసి తెచ్చిన నమోఘమనోరథుండై నహరి తానును బ్రాహ్మణుండును రథారోహణంబు చేసి యేకరాత్రం
బున నానర్తకదేశంబులు గడచి విదర్భదేశంబునకుం జనియె నంత కుండినపురీశ్వరుండైన భీష్మకుండు కొడుకునకు వశుండై
కూతు శిశుపాలునకిత్తునని తలంచి శోభనోద్యోగంబు సేయించె నప్పుడు॥) సీ॥రచ్చలు గ్రంతలు రాజమార్గంబులు విపణిదేశం
బులు విశదములుగఁ।జేసిరి చందనసిక్తతోయంబులు గలయం గజల్లిరి కలువడములు।రమణీయవివిధతోరణములు గట్టిరి సకల
గృహంబులు సక్కఁ జేసి।కర్పూరకుంకుమాగరుధూపములు వెట్టిరతివలు పురుషులు నన్నియెడల। వివిధవస్త్రములను వివిధ
మాల్యాంబరా।భరణలేపనముల నమరియుండి।రఖిలవాద్యములు మహాప్రీతి మ్రోయించి।రుత్సవమున నగర మొప్పియుం
డె॥) వ॥అంత నా భీష్మకుండు విహితప్రకారంబులం బితృదేవతల నర్చించి బ్రాహ్మణులకు భోజనంబు వెట్టించి మంగళాశీర్వ
చనంబులు సదివించి రుక్మిణీదేవి నభిషిక్తం జేసి వస్త్రయుగళభూషితం గావించి రత్నభూషణంబు లిడి . ఋగ్యజుస్సామమం
త్రంబుల మంగళాచారంబు లొనరించి భూసురులు రక్షాకరణంబు లాచరించిరి పురోహితుండు గ్రహశాంతి కొరకు నిగమవి-

గదిత న్యాయంబున హోమంబుఁ గావించి మునియు నా రాజు దంపతుల మేలుకొఱకు తిలధేనుకలధౌతకనకచేలాదిదానంబులు ధరణీదేవతల కొసంగె నయ్యవసరంబున॥) మ॥ భటసంఘంబులతో రథావళులతో భద్రేభయూథంబుతోఁ, బటు వేగాన్విత ఘోటకవ్రజముతో బంధుప్రియశ్రేణితోఁ, గటుసంరంభముతో విదర్భతనయం గైకొందు నంచుర్విశం।కితవృత్తిం జనుదెంచెఁ జైద్యుఁడు గడున్ గర్వించి యచ్చోటికిన్॥) ఉ॥ బంధులఁ గూడి కృష్ణబలభద్రులు వచ్చిన బారదోలి నిర్బంధరవృత్తిఁ జైద్యునికి మానినిఁ గూర్చెద మంచు నుల్లసత్సింధురవీరవాజిరథసేనలతోఁ జనుదెంచి రా। జరాసంధుఁడు దంతవక్త్రుఁడును సాల్వవిదూరథపౌండ్రకాదులున్॥) వ॥ మఱియు నానాదేశంబుల రాజులనేకులేతెంచి రంత శిశుపాలు నెదుర్కొని పూజించి భీష్మకుం డొక్కనివేశంబున నతని విడియించె నంతఁ దద్వృత్తాంతంబు విని॥) చ॥ హరి యొకఁడేగినాఁడు మగధాదులు చైద్యహితానుసారులై। నరపతు లెందఱేనిఁ జని వారు కుమారికఁ దెచ్చుపోటునం। గరమగు దోడు గావలయుఁ గంసవిరోధికి నంచు వేగఁ దా। నరిగె హలాయుధుం డనుజాతుని జాడ ననేకసేనతోన్॥) క॥ ఆలోపల నేకతమున। నాలోలవిశాలనయనయగు రుక్మిణి తా। న్నాలోకలోచనుఁడు హరి। యాలోకము చేసి కదియఁడని శంకితయై॥) శా॥ లగ్నం బెల్లి వివాహము న్గదిసె నేలా గానుఁ గోవిందుఁ డుద్విగ్నం బయ్యెడి మానసంబు వినఁడో వృత్తాంతముం బ్రాహ్మణుం। డగ్నిద్యోతనుఁ డేటికిం గడసెనా యత్నంబు సిద్ధించునో। భగ్నంబై చనునో విరించికృత మెబ్భంగిన్ బ్రవర్తించునో॥) ఉ॥ ఘనుఁడా భూసురుఁ డేగెనో నడుమ మార్గశ్రాంతుఁడై చిక్కెనో। విని కృష్ణుం డిది దప్పుగాఁ దలఁచెనో విచ్చేసెనో యీశ్వరుం। డనుకూలింపఁ దలంచునో తలఁపఁడో యార్యామహాదేవియున్। నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నా భాగ్య మెట్లున్నదో॥ అని వితర్కింపుచు॥) ఉ॥ పోఁడనుఁ బ్రాహ్మణుండు యమపుంగవు వీటికి వాసుదేవుఁడున్। రాఁడను నింక బోయి హరి రమ్మని చీరెడి యిష్టబంధుఁడున్। లేఁడను రుక్మికిం దగవు లేదటు చైద్యునకిత్తునంచు ను।న్నాఁడను గౌరికీశ్వరికి నావలనం గృప లేదు నేఁడనున్॥) ఉ॥ చెప్పదు తల్లికిం దలఁపు చిప్పదిశల్ దరహాసచంద్రికల్। గప్పదు వక్త్రతామరసగంధసమాగతభృంగసంఘముం। ద్రొప్పదు నిద్ర గైకొనదు తోయజపరస్పరసక్తహారముల్। విప్పదు కృష్ణమార్గగతవీక్షణపంక్తులఁ ద్రిప్ప దెప్పుడున్॥) చ॥ తుడువదు కన్నులన్ వెడలు తోయకణంబులఁ గొప్పు జక్కఁగా। ముడువదు నెచ్చెలిం గదిసి ముచ్చటకున్ జనదన్నమేమియున్। గుడువదు నీరముం గొనదు కూరిమిఁ గీరముఁ జేరి పద్యముల్। నొడువదు వల్లకీగుణవినోదము సేయదు డాయ దన్యులన్॥) సీ॥ మృగనాభి యలఁదదు మృగరాజమధ్యమ జలముల నాడదు జలజగంధి। ముకురంబు జూడదు ముకురసన్నిభముఖి పువ్వులు ముడువదు పువ్వుఁబోఁడి। వనకేళి గోరదు వనజాతలోచన హంసంబుఁ బెంపదు హంసగమన। లతలఁ బోషింపదు లలితలతాదేహ తొడవులు దొడవదు తొడవుతొడవు। తిలకము దిద్దదు తిలకనీతిలకంబు। కమలగృహముఁ జొరదు కమలహస్త। గారవించి తన్నుఁ గరుణ గైకొనవను। మారిరాడు తగవు మాలి యనుచు॥) మఱియును॥) మ॥ మలఁగున్ మెల్లని గాలికిన్ బటునటన్మత్తద్విరేఫాలికిన్। దలఁగుం గోయిల మ్రోతకై యలఁగు నుద్యత్కీరసంభాషలన్। గలఁగున్ వెన్నెల వేఁడిమిన్ మలఁగు మాకందాంకురచ్ఛాయకున్। దొలఁగుం గొమ్మ మనోభవానలశిఖాదోధూయమానాంగియై॥) వ॥ ఇట్లు హరి రాక కెదురుచూచుచు సకలప్రయోజనంబులయందు ననురక్తయై మనోజానలంబునం బొగిలెడి సుగుణవతికి శుభంబుఁ జెప్పు చందంబున వామోరులోచనభుజంబు లదరె నంతఁ గృష్ణుని నియోగంబున బ్రాహ్మణుండు సనుదెంచిన నతని ముఖలక్షణంబు లుపలక్షించి యాకలకంఠి సోత్కంఠతోడ నకుంఠితయై మొగంబునం జిఱునగవు నిగుడ నేమి యజని నిలువంబడిన బ్రాహ్మణుం డిట్లనియె॥) ఉ॥ మెచ్చె భవద్గుణోన్నతికి మేయమనాదుల నిచ్చె నాకుఁ దా। వచ్చె సుదర్శనాయుధుఁడు వాఁడె సురాసురులెల్ల నడ్డమై। వచ్చిన నైన రాక్షసవివాహమునం గొనిపోవు నిన్ను నీ। సచ్చరితంబు భాగ్యమును సర్వము నేఁడు ఫలించెఁ గన్యకా॥) అనిన వైదర్భి యిట్లనియె॥) శా॥ జలజాతేక్షణుఁ దోడి తెచ్చితివి నా సందేశమున్ జెప్పి నన్నిలువం బెట్టితి నీకృపం బ్రతికితిన్ నీయట్టి పుణ్యాత్మకున్। గలదే దీనికి నీకుఁ బ్రత్యుపకృతిన్ గావింపఁగా నేరనం।జలి గావించెద భూసురాన్వయమణీ సద్బంధుచింతామణీ॥) వ॥ అని నమస్కరించె నంత రామకృష్ణులు దన కూతు వివాహంబునకు వచ్చుట విని తూర్యఘోషంబులతో నెదుర్కొని విధ్యుక్తప్రకారంబునం బూజించి మధుపర్కంబు లిచ్చి వివిధాంబరాభరణంబులు మొదలైన కానుక లొసంగి భీష్మకుండు బంధుజనసేనాసమేతులైన వారలకుం గూర్గ్గంబున సకలసంపత్సమగ్రంబులైన నివేశంబులు గల్పించి విడియించె నిట్లు కూడిన రాజులకెల్లను వయోవీర్యబలవిత్తంబు లెట్లట్లు గోరిన పదార్థంబు లెల్ల నిప్పించి పూజించె నంత విదర్భపురంబు ప్రజలు హరి రాక విని వచ్చి చూచి నేత్రాంజలులం దదీయవదనకమలమధుపానంబు సేయుచు॥) మ॥ తగు నీత

క్రి విదర్భరాజసుతకున్ దక్షత్వంబు వైదర్భియుం దగు నీ చక్రికి నింతమం దిరగు నీదాంపత్య మీ యుద్ధరింపఁగు లంగట్టిన బ్రహ్మ సేర్పరిగదా వర్ద్వాహ తారాక్షియై మగఁడౌఁగాక పుత్తెంచ క్రియా రమణికిం మాపుణ్యమూలంబునన్॥ అని పలికి రా సమయంబున॥

సీ॥ సన్నద్ధులై బహుశస్త్రసమేతులై బలసి చుట్టును వీరభటులు గొలువ। ముందట నుపహారములు కానుకలు గొంచు వర్గంబులై వారవనితలేగ। పుష్పగంధాంబర భూషణకలితలై పాడుచు భూసుర భార్యలరుగ। పణవమర్దళ శంఖ పటహ కాహళ వేణు భేరీధ్వనులమిన్ను పిక్కటిలఁగ। దగిలి సఖులు గొల్వఁ దల్లులు బాంధవసతులు తోడరాఁగ సవినయమున। నగరు వెడలి నడిచెను గిరిజాతకును మ్రొక్క। బాల దినకర ప్రహితఫాలయగుచు॥ వ॥ మరియు సూతమాగధవందిగాయక పాఠకజనులంతంతన భివందించుచుం జనుదేర మందగమనంబున ముకుందచరణారవిందంబులు డెందంబున దలంచుచు నిందుధరసుందరీమందిరంబు చేరి సలిలక్షాళిత చరణారవిందయై వార్చి శుచియై గౌరీసమీపంబునకుం జనియె నంత ముత్తైదువలగు భూసురోత్తముల భార్యలు భవసహితయైన భవానికి మజ్జనంబు గావించి గంధాక్షతంబులిడి వస్త్రమాల్యాది భూషణంబుల నలంకరించి ధూపదీపంబులొసంగి నానావిధోపహారంబులు సమర్పించి కానుకలిచ్చి దీపమాలికల నివాళించి రుక్మిణీదేవిని మ్రొక్కించిరప్పుడు॥

ఉ॥ నమ్మితి నామనంబున సనాతనులైన యుమామహేశులన్। మిమ్ముఁ బురాణదంపతుల మేలు భజింతుఁ గదమ్మ మేటి పె। ద్దమ్మ దయాంబురాశివి గదమ్మ హరిం బతిసేయుమమ్మ నిన్। నమ్మిన వారికెన్నటికి నాశము లేదు గదమ్మ యీశ్వరీ॥ వ॥ అని గౌరీదేవికి మ్రొక్కి పతులతోడం గూడిన బ్రాహ్మణభార్యలకు లవణాపూపంబులును తాంబూలకంఠసూత్రంబులును ఫలంబులును ఇక్షుదండంబులు నిచ్చి రుక్మిణీదేవి వారలం బూజించిన॥ గీ॥ వారు నుత్సహించి వలనొప్ప దీవించి। సేసలిడిరి యువతిశిరమునందు। సేసలెల్ల దాల్చి శివవల్లభకు మ్రొక్కి। మౌననియతి మానిని మగుడ వెడలె॥ వ॥ ఇట్లు మేఘమధ్యంబు వెలువడి విలసించుఁ గ్రొక్కారు మెఱుంగు తెఱంగున నభ్రశిఖరమండలంబు నిర్గమించి చరించు మృగాంకు చందంబున కమలభవనర్తకుండెత్తిన జవనికయం దెరగలి సొడచూపిన మోహినీదేవతయై వడి దేవదానవసంఘాత కరతల సవ్యాపసవ్య సమాకృష్యమాణ పన్నగేంద్రపాశ పరివలయిత పర్యాయ పరిభ్రాంత మందరాచల మంథాన మథ్యమాన ఘూర్ణిత ఘుమఘుమాయిత మహార్ణవమధ్యంబుననుండి చనుదెంచు నిందిరాసుందరీవైభవంబున బహువిధ ప్రభాభాసమానయై యిందుముఖ రసుందరీమందిరంబు వెడలి మానస కాసార హేమకమల కానన విహారమాణ మత్తమరాళంబు భంగి మందగమనంబున కనకకలశ యుగళ సంకాశ కర్కశ పయోధర భారపరికంప్యమాన మధ్యయై రత్నముద్రికాలంకృతంబైన కేలం గేల నొక్క సఖిలలామంబు కైదండగొని రత్ననివహసమంచిత కాంచనకర్ణపత్త్రమయూఖంబులు గండభాగంబుల నర్తనంబులు సలుప నరవిందపరిమళకుతూహలావతీర్ణ మత్తమధుకర నికరంబుల మాడ్కి నరాళంబులైన కుంతలజాలంబులు ముఖమండలంబున గ్రమ్ముకొన సుందర మందహాస రోచులు దిశలందు బాలచంద్రికా సౌందర్యంబు నావహింప నధరబింబఫలారుణమరీచిమాలికలు రదనకుందకుట్మలంబులకు నురాగంబు సంపాదింప మనోజాత కేతనసన్నిభంబైన పైయెద కొంగు రాగసువర్ణ మేఖలాఘటిత మణికిరణపటలంబుల కాలక్రచాపజనకంబులై మెఱయఁ జెఱకువిలుతుండొక వేటకి వాడి యుడిసులిపించి పెధగద్ద గాయమానంబులగు బాణంబులపగిది సురుచిర విలోకననికరంబులు రాజవీరుల హృదయంబులు భేదింప శింజాన మంజు మంజీర నినదంబు చెవులపండువులు సేయ బాదసంచారంబున హరిరాక కెదురుచూచుచు వీరమోహినియై చనుదెంచుచున్న సమయంబున॥ మ॥ అళినీలాలకఁ బూర్ణచంద్రముఖి నేణాక్షిం బ్రవాళాధరిన్। గలకంఠిం జనవపల్లవాంఘ్రియుగళిం గంధేభకుంభస్తనిన్। బలినశ్రోణిని భేంద్రయాన నరుణాంభోజాత హస్తం దమ। త్పలగంధిన్ మృగరాజమధ్యఁ గని విభ్రాంతాత్ములై రందఱున్॥ వ॥ మరియు నయ్యిందువదన హాసలజ్జావలోకనంబులం జిత్తంబులేమఱి ధైర్యంబులు దిగనాడి గాంభీర్యంబులు విడిచి గౌరవంబులు మఱచి చేష్టలు మాని మొఱుకలు డిగి యాయుధంబులు వైచి గజతురగ రథారోహణంబులు సేయ నెఱక రాజులెల్ల నేలకు వ్రాలిరా యేణీలోచన తన వామకరనఖంబుల నలకంబులు దలఁగం ద్రోయుచు నుత్తరీయంబు చక్కనొత్తుచు గడకంటి చూపులం గ్రమంబున రాజలోకంబు నాలోకింపుచు॥ శా॥ కనియెన్ రుక్మిణి చంద్రమండలముఖుం గంఠీరవేంద్రావల। గ్నున వాంభోజదళాక్షుఁ జారుతర వక్షున్ మేఘసంకాశదే। హు నగారాతిగజేంద్రహస్తనిభబాహుం జక్రిఁ బీతాంబరున్। ఘనభూ

శ్రీకృష్ణుండు శత్రురాజులు చూచుచుండ రుక్మిణీదేవిని కొనిపోవుట.

షాన్వితుఁ గంబుకంఠు విజయోత్కంఠున్ జగన్మోహనున్॥ వ॥ కని తదీయరూపవయోలావణ్య వైభవ గాంభీర్య తేజోవిశేషం

బులను సంతసించి నవోభవశరాక్రాంతమై రథారోహణంబు గొనుచున్న వరారోహం జూచి పరిపంథిరాజలోకంబులు సూచుచుండ సింహగర్జనంబున గంధసింధురంబు లీలం జనుదెంచి ఫేరవంబుల నడిమి భాగంబు గొనుచు నేగు సింహంబు కైవడి నిఖిల భూపాలగణంబుల గణింపక కృష్ణుండు రాజకన్యకం దెచ్చి హరితనరథంబు మీఁద నిడుకొని భూనభోంతరాళంబులు నిండ శంఖంబు పూరింపుచు బలభద్రుండును తోడన నడువ యాదవవాహినీ పరివృతుండై ద్వారకానగరమార్గంబు పట్టి చనియె నంత జరాసంధవశులైన రాజులందఱు హరిపరాక్రమంబు విని సహింపనోపక॥ మ॥ ఘనసింహంబుల కీర్తి నీచమృగముల్ గైకొన్న చందంబునన్। మనకీర్తుల్ గొని బాలదోష్ఠౌనుచును మ్మానంబుతో గోపకుల్। చనుచున్నార దెశౌర్యమెన్నటికి మీ శస్త్రాస్త్రముల్ గాల్పనే। తనుమధ్యన్ విడిపింపమే నినదగే ధాత్రీజనుల్ గ్రుంతలన్॥ వ॥ అని యొండొరులం దెల్పుకొని రోషంబులు హృదయంబులం దిల్పుకొని సంరంభించి తనుత్రాణంబుల వహియించి ధనురాది సాధనంబులు ధరియించి పంతంబు లాడి తమతమ చతురంగబలంబులం గూడి జరాసంధాదులు యదువీరుల వెంటనంటం దాకి నిలు నిలుండని ధిక్కరించి పలికి యుద్ధాభిముఖులై మిగిలిన హిమధరంబుల మీఁద సలిలధారలు గురియు ధారాధరంబుల చందంబున బాణవర్షంబులు గురిసిన యాదవసేనలం గల దండనాథులు గోదండంబు లెక్కిడి గుణంబులు మ్రోయించి నిలువంబడి రప్పుడు॥ క॥ అరిబలభటసాయకముల। హరిబలములు గప్పబడిన నడరెడు భీతిన్। హరిమధ్య సిగ్గుతోడను। హరివదనము జూచె జకితహరిణేక్షణయై॥ ఇట్లు చూచిన॥ క॥ వచ్చెదర దెయ్యము వీరులు। వ్రచ్చెదరరి సేనలెల్ల వైరులు బెలుచన్। నొచ్చెదరు నొచ్చెదరు। జచ్చెదరును నేడు చూడు జలజాతాక్షీ॥ వ॥ అని రుక్మిణీదేవిని హరి యూఱడించె నంత బలభద్రప్రముఖులైన యదువీరులు ప్రళయవేళ మిన్నునం బన్నిన బలుపిడుగుల డరించు పెనుమొగుళ్ల వడువున జరాసంధాది పరిపంథిరాజచక్రంబు మీఁద నవక్రపరాక్రమంబున శిఖిశిఖాసంకాశ నిశిత శిలీముఖ నారాచ భల్ల ప్రముఖంబులైన బహువిధ బాణపరంపరలు గురియ నదియును విదళిత మత్తమాతంగంబులును విచ్ఛిన్న తురంగంబులును విభిన్న రథవరూథంబులును వినిహత పదాతియూథంబులును విఖండిత వాహ వారణ రథారోహ మస్తకంబులును విశకలిత వక్షోమధ్య కర్ణ కంఠ కపోల హస్తంబులును విస్ఫోటిత కపాలంబులును వికీర్ణ కేశజాలంబులును విపాటిత చరణ జాను జంఘంబులును విగళిత దంత సంఘంబులును విఘటిత వీర మంజీర కేయూరంబులును విభ్రష్ట కుండల కిరీట హారంబులును విస్రుత వీరాలాపంబులును విదార్యమాణ గదా కుంత తోమర పరశు పట్టస ప్రాస కరవాల శూల చక్ర చాపంబులును వినిపాతిత కేతన చామర ఛత్రంబులును విలూన తనుత్రాణంబులును వికీర్యమాణ ఘోటక సంఘరింఖా సముద్ధూత ధరణీపరాగంబులును వినష్ట రథవేగంబులును వినివారిత సూత మాగధ వంది వాదంబులును వికుంఠిత హయ హేషా వబహా భాంకార కరటి ఘటా ఘీంకార రథనేమి ఘటాత్కార తురగనాభి ఘంటా ఘణఘణాత్కార వీర హుంకార భూషణ ఝణఝణాత్కార నిస్సాణ ధణధణాత్కార మణినూపుర క్రేంకార కింకిణీగణ గణాత్కార శింజినీ టంకార భట పరస్పర ధిక్కార నాదంబులును వినిర్భిద్యమాన రాజసమూహంబులును విద్యమాన రక్తప్రవాహంబులును విశ్రూయమాణ భూత భేతాళ కలకలంబులును విజృంభమాణ ఫేరవ కాక కంకాది సంకులంబులును ప్రచలిత కబంధంబులును ప్రభూత పలల గంధంబులును ప్రదీపిత మేదోమాంస రుధిర ఖాదంబులును ప్రవర్తిత డాకినీ ప్రమోదంబులును నై యుండె నప్పుడు॥ చ॥ మగుడి చలించి పాఱుచును మాగధముఖ్యులు గూడ యొక్కచో। వగచుచు నాలి గోల్పడిన వానిక్రియం గడు వెచ్చనూర్చుచున్। మొగమునఁ దప్పి దేరఁ దమ ముందటఁ బొక్కుచు నున్న చైద్యుతోఁ। బగతుర చేతులోఁ బడక ప్రాణముతో మనుతన్న వాఁడవే॥ గీ॥ బ్రతుకవచ్చు నొడలఁ బ్రాణంబులుండిన। బ్రతుకు గలిగెనేని భార్య గలదు। బ్రతికితీవు భార్య పట్టు దైవ మెఱుంగు। వగవవలదు చైద్య వలదు వలదు॥ వ॥ వినుము దేహధారి స్వతంత్రుండు గాఁడు జంత్రగాని చేతి జంత్రపుబొమ్మ కైవడి నీశ్వరతంత్ర పరాధీనుండై సుఖదుఃఖంబులందు వర్తనంబులు సలుపు వోల్లి నేను మథురాపురంబు మీఁదఁ బదియేడుమారులు పరాక్రమంబున విడిసి సప్తదశవారంబులు చక్రిచేత నిర్మూలిత బలచక్రుండనై కామపాలు చేతం బట్టువడ నీకృష్ణుండు కరుణతో విడిపించిన వచ్చి క్రమ్మఱ అనిరువది మూఁడక్షౌహిణులం గూడుకొని పది నేనిమిదవ మారు దాడిచేసి శత్రువులం దోలి విజయంబుఁ జేకొంటి నిజయాపజయంబులందు హర్షశోకంబులం జెందనే నెన్నఁడును నేఁటి దినంబున నీకృష్ణునకు దిరిగిపోరమన రాజలోకంబు లెల్లను గ్రాఁతుంగూడుకొని యెదిరి పోరిన నోడుదుమింతియ కాక దైవయుక్తంబైన కాలంబు సంజేసి లోకంబులు పరిభ్రమించు నదియును లెగాక॥ మ॥ తమకుం గాలము మంచిదైన మనలం ద్రైలోక్య విఖ్యాతవి। క్రములం గెల్చిరి యాదవుల్ హరిభుజాగర్వంబున న్నేడు కా। లము మేలైన నుదెంచెనీ మనమునన్ లక్షించి విద్వే

షులన్। సమరస్థలిఁ జయింతుమింత పనికై శోకింపనీ కేటికిన్॥ (వ॥ అని యిట్లు జరాసంధుండును నతని యొద్ది రాజులును శిశుపా
లుని పరితాపంబు వారించి హతముఖులై పురములకుం జనిరి శిశుపాలుండును దరసేనాసమేతుండై తన నగరంబునకుం జనియె
నంత రుక్మియను వాఁడు కృష్ణుండు గాంధర్వవివాహంబునం దన చెలియలిం గొనిపోవుటకు సహింపక నేకాక్షౌహిణీబలంబుతో
డసురారి సన్నాహంబున గృష్ణుని వెనుదగిలి పోవుచుం దన సారథితో నిట్లనియె॥ (ఉ॥ బల్లిదు నన్ను భీష్మజనపాలకుమారునిఁ జిన్న
చేసి వాఁ। డెల్లి రుక్మిణిం గొనుచుఁ జిక్కని నిక్కపు బంటువోలెనే। గొల్లఁడు వోయెడిన్ రథము గూడఁగఁ దోలుము తేజితోల్లసద్భ
ల్లపరంపరన్ మదము బాపెదఁ జూపెద నా ప్రతాపమున్॥ (వ॥ అని యిట్లు రుక్మి హరిం గోలం దివియెఱుంగక సారథిం దలించి రథము
గూడం దోలించి గోపాలక వెన్నముచ్చ నిమిషమాత్రంబు నిలు నిలుమని తిరస్కరించి బలుపింటనారి సారించి యిఱుమూఁడు వాఁడి తూ
పుల హరి నొప్పించి యిట్లనియె॥ (సీ॥ మా సరివాఁడవా మా పాపఁ గొనిపోవ నేపాటి గలవాఁడ వేది వంశ। మెందు జన్మించితి వెక్కడఁ
బెరిగితి వెయ్యది నడవడి యెవ్వఁ డెఱుఁగు। మానహీనుఁడ వీవు మర్యాద లెఱుఁగవు మాయఁ గైకొని కాని మలయ రావు। నిజరూప
మున శత్రుజనవహంబు పైఁ బోవు సుధీరుఁడవు గావు వావి లేదు। కొమ్మ నిమ్ము నీవు గుణరహితుండవు। విడువు విడువ వేని విలయ
కాల। శిఖిశిఖాసమాన శితశిలీముఖముల। గర్వమెల్లఁ గొందుఁ గలహమందు॥ (వ॥ అని పలికిన నగధరుండు నగి యొక్క బాణంబు
న వాని కోదండంబు ఖండించి యాఱు శరంబుల శరీరంబు గాఁడ నేసె యెనిమిది విశిఖంబుల రథ్యంబులం గూల్చి రెండమ్ముల సార
థిం జంపి మూఁడు వాఁడి తూపులం గేతనంబుం ద్రుంచి మఱియు నొక్క విల్లందికొనిన వ్రుంచి వెండియు నొక్క ధనువు పట్టిన విదళించి విక్ర
మంబునఁ బరిఘపట్టిసశూలచర్మాసిశక్తితోమరంబులు ధరియించిన నవి తునుకలు చేసి కృష్ణుం డనాయుధంబు లెన్ని యెత్తిన న
న్నియు శకలంబులుగాఁ జేసె నంత నతండు దనివిఁ జనక వాఁడు రథంబు డిగ్గి ఖడ్గహస్తుండై దవానలంబు పైఁబడు మిడుత చందంబున న
గ్గదిసిన నడకల దండంబులు చూర్ణంబులు చేసి వారి సహింపక మెఱుంగులు చెదర నడిదంబు వెఱికి రుక్మి వెలిపించి వాని శిరంబు తెగ వ్రేయు
దు నని కని కంపించి వడఁకుచున్న దండంబు వచ్చి రుక్మిణీదేవి హరి చరణారవిందంబులు పట్టుకొని యిట్లనియె॥ (మత్తకోకిల॥ నిన్ను నీ
శ్వరదేవ నెవ్వరు నిర్ణయింపఁగ లేరొ యో। సన్నుతాకర కీర్తిశోభితసర్వలోకశరణ్యమా। యన్న యీతఁడు నేఁడు చేసిన పాప
రాశి మనీవోర్వనా। నన్ను మన్నన చేసి కావుము నాథనాథ దయానిధీ॥ (మత్తకోకిల॥ కల్ల లేదని విన్నవించుట గాదు వల్లభ యీ
తనిన్। బ్రల్లదుం డెగఁ జూచితేనియు భాగ్యవంతుల మైతిమా। కల్లుడన్యుఁ డెఱుంగు మీశ్వరుఁ డంచు మోదితులైన మా। తల్లిదం
డ్రులు పుత్రశోకముఁ దాల్చి చిక్కుదు రీశ్వరా॥ (మ॥ అని డగ్గుత్తికతోన భయముతో నాకంపితాంగంబుతో। వినతశ్రాం
తముఖంబుతోఁ గురులు చలించఁగ శోకలాపంబుతోఁ। గనుదోయిం జడిఁగొన్న బాష్పములతోఁ గన్యాలలామంబు మ్రొ। క్కిన రు
క్మిం దెగ వ్రేయఁబోక మగుడెం గృష్ణుండు రోచిష్ణుఁడై॥ (వ॥ ఇట్లు చంపక బావ రుక్మిని చిఱుతగవు నగుచు వానిం బట్టి బంధించి
గడ్డంబును మీసంబును దలయును నొకకత్తి వాతియమ్మున రేవులు వారఁ గొఱిగి విరూపిం జేసె నంతట యదువీరులు వరసై
న్యంబులం బాఱఁదోలి తత్సమీపంబునకు వచ్చి రప్పుడు హతప్రాణుఁడై కట్టువడి యున్న రుక్మిం జూచి కరుణ చేసి బలభద్రుం
డు బంధంబులు విడిచి హరి కిట్లనియె॥ (క॥ తలఁ గొనక భీష్మనందను। తలయును మూతియును గొఱిగి తగవే బంధుం। దల
యును మూతియుఁ గొఱుగుట। తలఁదఱుగుటకంటె నెచ్చుతరము మహాత్మా॥ (క॥ కొందఱు రిపులని కీడును। గొందఱు హితులను
చు మేలుఁ గూర్పవు నిజమీ। వందఱియందును సముఁడవు। పొందఁగ నేలయ్యె విషమబుద్ధి ననంతా॥ (అని వితర్కించి పలికి రుక్మిణీదే

✽ సహోదరుని భంగమునకు ఖిన్నయగు రుక్మిణీదేవిని బలభద్రుం డూరార్చుట. ✽

వి నుపలక్షించి యిట్లనియె॥ (శా॥ తోడంబుట్టిన వాని భంగమునకుం దుఃఖించి మా కృష్ణునే। గాఢం జూడకుమమ్మ పూర్వభవక
ర్మాధీనులై మెప్రాణులన్। గీడున్ మేలును జేయ లేఁడొకఁడు శిక్షింపంగ రక్షింపనీ। తోడంబుట్టువు కర్మశేషపరిభూతుండయ్యె నే
డివ్వేడన్॥ (క॥ చంపెడిదోషము గలిగిన। చంపఁ జనదు బంధుజనుల జనువిడువంగాఁ। జంపినదోషము సిద్ధము। చంపనుమరి
మేలము నజచ్చిన వానిన్॥ (గీ॥ బ్రహ్మ చేత భూమిపతులకీ ధర్మంబు। గల్పితంబు రాజ్యకాంక్ష జేసి। తోడబుట్టువైనఁ దోడి
బడగాఁ బట్టి చంపుచుండు క్రూరచరితుఁ డగుచు॥ (క॥ భూమికి ధనధాన్యములకు। భామలకును మానములకు బ్రాభవమున
కుం। గామించి మీఁదుగానరు। శ్రీమదమున మానఘనులు చెనకుమకోరులన్॥ (వ॥ వినుము దైవమాయం జేసి దేహాభిమాను
లైన మానవులకుం బగవాఁడు బంధుండు నుదాసీనుండు నను మోహంబున సిద్ధంబై యుండు జలాదులయందు చంద్రసూర్యాదు
లు నుఘటాదులందు గగనంబును పెక్కండ్రై కానంబడు భంగి దేహాదులకు నందఱికి నాత్మ యొక్కండయ్యును పెక్కండ్రై

తోచు నాద్యంతంబులు గల యీ దేహంబు ద్రవ్యప్రాణగుణాత్మకంబై యాత్మయందు నవిద్యచేతఁ గల్పితంబై దేహికి సంసారంబునం ద్రిప్పుచు; సూర్యుండు తటస్థుండై యుండం బ్రకాశమానంబులైన దృష్టిరూపంబులం బోలె దటస్థుండై యుండ దేహేంద్రియంబులు ప్రకాశమానంబులగు నాత్మకు వేఱొకటి కోడ సంయోగవియోగంబులు లేవు వృద్ధిక్షయంబులు చంద్రకళలకుం గాని చంద్రునికి లేనికైవడి జన్మనాశంబులు దేహంబునకుం గాని యాత్మకుం గలుగనేరవు నిద్రవోయినవాఁ డాత్మను విషయఫలానుభవంబులు సేయుచు తెఱంగున నెఱుక లేనివాఁడు నిజముగాని యర్థమునందు భవము నొందుచుండు; గావున॥) క॥ అజ్ఞానజనితశోకము। విజ్ఞానవిలోకనమున విడువుము నీ సం। బ్రజ్ఞావశికిం దగునే। యజ్ఞానులభంగి వగవ నంభోజముఖీ॥) వ॥ ఇట్లు బలభద్రుని చేతం దెలుపఁబడి రుక్మిణీదేవి దుఃఖంబు మాని యుండె నట రుక్మియు నవమానితుండై ప్రాణావశిష్టుండై విడంబడి తన విరూపభావంబునకు నెరియుచు హరిం గెల్వక కానికుండినపురంబు సొరనని ప్రతిజ్ఞ జేసి తత్సమీపంబున నుండె నివ్విధంబున॥) క॥ రాజీవలోచనుఁడు హరి। రాజసమూహములఁ గెల్చి రాజసమొప్పన్। రాజితయగు తన పురికిని। రాజానన

శ్రీకృష్ణుండు రుక్మిణీదేవిని బెండ్లియాడుట.

దెచ్చె బంధురాజి నుతింపన్॥) వ॥ అంత నయ్యాదవేంద్రుని నగరంబు పౌరాలబ్ధ వివాహకృత్యంబును బ్రవర్తమాన గీతవాద్యనృత్యంబును బ్రతిగృహాలంకృతాఖిల సితాశేష నరనారీవర్గంబును బ్రణయ మహోత్సవ సమాహూయమాన మహీపాలగజఘటాగండమండల దానసలిలధారాసిక్త మార్గంబును బ్రతిద్వార సమంగళాచార సంఘటిత క్రముకకదళీకాండదూర్వాంకురకుసుమాగరుధూపదీపపరిపూర్ణకుంభంబును విభూషిత సకలగృహవేదికా కవాట దేహళీస్తంభంబును విచిత్ర కుసుమాంబర రత్నతోరణవిరాజితంబును సముద్ధూత కేతనవిభ్రాజితంబును నై యుండె నయ్యవసరంబున॥) మ॥ ధ్రువకీర్తిన్ హరి పెండ్లియాడెఁ జచేతోహారిణిన్ మానవై। భవగాంభీర్యవిహారిణిన్ నిఖిలసంపత్కారిణిన్ సాధుబాం। ధవసంస్కారిణి బున్యచారిణి మహాదారిద్ర్యసంహారిణిన్। సువిభూషాంబరధారిణిన్ గుణవతీచూడామణిన్ రుక్మిణిన్॥) క॥ సతులుం దారును బౌరులు। హితమతిం గానుకలు దెచ్చి యిచ్చి కరుణోన్నతవరిష్ఠులకును మా। నితరోచిష్ణులకున్ రుక్మిణికృష్ణులకున్॥) క॥ హరి పెండ్లికిం గైకేయి సురసృంజయయదు విదర్భ కుంతి నరేంద్రుల్। పరమానందముఁ బొందిరి। ధరణీశులలోన గాఢతాత్పర్యములన్॥) క॥ హరి యీ తెఱఁగున రుక్మిణి। నరుదుగఁ గొనివచ్చి పెండ్లియాడుట విని। ముష్కరకృత్యమనుచు వెఱఁగం। దిరి రాజులు రాజసుతులు దిక్కులనెల్లన్॥) గీ॥ అనఘుఁ డాదిలక్ష్మి యైన రుక్మిణితోడఁ। గ్రీడసలుపుచున్న కృష్ణుఁ జూచి। పట్టణంబులోని ప్రజలుల్లసించిరి। ప్రీతులగుచు ముక్తిభీతులగుచు॥ అని చెప్పి॥) క॥ కువలయరక్షాతత్పర। కువలయదళనీలవర్ణ కోమలదేహా। కువలయనాథశిరోమణి। కువలయజనవినుతవిమలగుణసంఘాతా॥) మాలిని॥ సరసిజనిభహస్తా సర్వలోకప్రశస్తా। నిరుపమశుభమూర్తీ నిర్మలారూఢకీర్తీ। పరహృదయవిదారీ భక్తలోకోపకారీ। గురుబుధజనపోషీ ఘోరదైతేయశోషీ॥ ....

గద్య॥ ఇది శ్రీమహామహేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబైన శ్రీమహాభాగవతంబను మహాపురాణమునందు దేవకీదేవి వివాహంబును గగనవాణీశ్రవణంబును కంసోద్రేకంబును వసుదేవ ప్రార్థనయును యోగమాయా ప్రభావంబును బలభద్రుని జన్మంబును బ్రహ్మాదిసుర స్తోత్రంబును గృష్ణావతారంబును ఘోషప్రవేశంబును యోగనిద్రాచరితంబును నందపుత్రోత్సవంబును బూతనాసంహారంబును శకటభంజనంబును తృణావర్తమరణంబును గర్గాగమనంబును నారాయణాదినామనిర్దేశంబును బాలక్రీడయును మృద్భక్షణంబును వాసుదేవవదనగహ్వరవిలోక్యమానాఖిలలోకాలోకనంబును నవనీతచౌర్యంబును యశోదారోషంబును నులూఖలబంధనంబును నర్జునతరుయుగళనిపాతంబును నలకూబరమణిగ్రీవుల శాపమోక్షణంబును బృందావనగమనంబును వత్సపాలనంబును వత్సాసురవధయును బకదనుజవిదారణంబును నఘాసురమరణంబును వత్సాపహారణంబును నూతనవత్సబాలకకల్పనంబును బ్రహ్మవినుతియు గోపాలకత్వంబును గార్దభాసురదమనంబును కాళియఫణిమర్దనంబును గరుడకాళియనాగవిరోధకథనంబును బ్రలంబాసురహింసనంబును దావానలపానంబును వర్షర్తువర్ణనంబును శరత్కాలలక్షణంబును వేణువిలాసంబును హేమంతసమయసమాగమంబును గోపకన్యాచరితహవిష్యవ్రతంబును కాత్యాయనీసేవనంబును వల్లవీవస్త్రాపహరణంబును విప్రవనితాదత్తాన్నభోజనంబును నింద్రయాగనివారణంబును నందముకుంద సంవాదంబును పర్వతభజనంబును పాషాణసలిలవర్షంబును గోవర్ధనోద్ధరణంబును వరుణకింకరుండు నందునిం గొనిపోయిన హరి దెచ్చుటయును వేణుపూర

ణంబును గోపికాజన ఘోషనిర్గమంబును యమునాతీరవనవిహారణంబును కృష్ణాంతర్ధానంబును ఘోష కామినీగణాన్వేషణం బును గోపికాగీతలును హరిప్రసన్నతయును రాసక్రీడనంబును జలకేళియును సర్పరూపకుండైన సుదర్శనవిద్యాధరుండు హరిచరణతాడనంబున నిజరూపంబు వడయుటయును శంఖచూడుండను గుహ్యకుని వధించుటయును వృషభాసుర విదళనం బును నారదోపదేశంబున హరిజన్మకథ నెఱింగి కంసుండు దేవకీవసుదేవుల బద్ధులం జేయుటయును ఘోటకాసురుండైన కేశియను దనుజుని వధియించుటయును నారదస్తుతియును వ్యోమదానవమారణంబును అక్రూరాగమనంబును అక్రూర రామకృష్ణుల సల్లాపంబును ఘోషనిర్గమంబును యమునాజలాంతరాళంబున నక్రూరునకు హరివిశ్వరూపము నగపడుటయును అక్రూరస్తవంబును మధురానగరప్రవేశంబును రజకవధయును వాయకమాలికుల చే సన్మానమొందుటయును కుబ్జాప్రసాదకరణంబును ధనుర్భంగంబును కంసు దుస్స్వప్నంబును కువలయాపీడనంబును రంగస్థలప్రవేశంబును చాణూర ముష్టికుల వధయును కంసవధయును వసుదేవ దేవకీబంధమోక్షణంబును ఉగ్రసేనునికి రాజ్యస్థాపనంబును రామకృష్ణులు సాందీపునివలన విద్యలభ్యసించుటయును సంయమనీనగరగమనంబును గురుపుత్రదానంబును ఉద్ధవుని ఘోషయాత్రయును భ్రమరగీతలును ఉద్ధవాగమనంబును కరినగరంబునకు నక్రూరుండు చని సందేశించి రాస్సుటయును కంసభార్యలగు నస్తిప్రాస్తులు జరాసంధునకుం గంసుమరణం బెఱింగించుటయును జరాసంధుని దండయాత్రయును మధురానగరనిరోధనంబును యుద్ధంబున జరాసంధుండు సప్తదశ వారంబులు పలాయితుండగుటయును నారదప్రేరితుండై కాలయవనుండు మధుర సైదాడి వెడలుటయును ద్వారకానగరనిర్మాణంబును మధురాపురవాసులం దనయోగబలంబున హరి ద్వారకానగరంబునకుం దెచ్చుటయును కాలయవనుండు హరి వెంటం జని గుహాయంతర నిద్రితుండైన ముచికుందుని దృష్టివలన నీఱగుటయును ముచికుందుండు హరిని సంస్తుతి చేసి తపంబునకుం జనుటయును జరాసంధుండు గ్రమ్మఱ రామకృష్ణులపై నేతెంచుటయును ప్రవర్షణపర్వతారోహణంబును గిరిదహనంబును గిరి డిగ్గనుఱికి రామకృష్ణులు ద్వారకకుం జనుటయును రుక్మిణీజన్మంబును రుక్మిణీసందేశంబును వాసుదేవాగమనంబును రుక్మిణీగ్రహణంబును రాజలోకపలాయనంబును రుక్మియను వానిభంగంబును రుక్మిణీకల్యాణంబును ననుకథలుగల దశమస్కంధంబునందు పూర్వభాగము సంపూర్ణము॥ ....

శ్రీమదాంధ్ర భాగవతము దశమస్కంధము

ఉత్తర భాగము.

శ్రీకరపరితోషితర। త్నాకర కమనీయగుణగణాకర కారు। ణ్యాకర భీకరశరధా। రాకంపితదానవేంద్ర రామనరేంద్రా॥

వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన సూతుండిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రుండు రుక్మిణీపరిణయానంతరంబున నైనకథావృత్తాంతం బంతయు వినుపింపుమనిన శుకయోగీంద్రుండిట్లనియె॥ ఉ॥ రామారసాధువంశమున దర్పకుఁ డీశ్వరుకంటిమంటలం। దాము నుసస్థుఁడై పిదపఁ దత్పరమేశుని దేహలబ్ధికై। వేమఱు నిష్ఠ జేసి హరివీర్యమునం బ్రభవించె రుక్మిణీ। కామినిగర్భమందు సురఖండనుమారటమూర్తియో యనన్॥ వ॥ అంత నాడింభకుండు ప్రద్యుమ్నుండను పేరఁ బఖ్యాతుండయ్యె నాశిశువు సూతికాగృహంబు నందల్లి పొదిగిట నుండం దనకు శత్రుండని యెఱింగి శంబరుండను రాక్షసుండు దనమాయాబలంబునం గామరూపియై వచ్చికొనిపోయి సముద్రంబులో వైచి తనగృహంబునకుం జనియె నంత నాశాబకుండు జలధిజలంబునం దిగంబడ నొడసి యొకమహామీనంబు మ్రింగెను॥ క॥ జాలిఁబడి పాఱు జలచరు। జాలంబులఁ బోవనీక చని రోషాగ్ని। జ్వాలలు నిగుడగ నూరక। జాలంబులు వైచి పట్టుజాలరు లంత॥ వ॥ సముద్రంబులోని నామీనంబును తత్సహచరంబులైన మీనంబులం బట్టుకొని తెచ్చి శంబరునకుం గానుకగా నిచ్చిన నతండు వండి తెండని మహానసగృహంబునకుం బంచిన॥ క॥ రాజనగరియెడ బాలుని। రాజీవము కడుపు వ్రచ్చి రాజనిభాస్యుల్। రాజశిశువుగని చెప్పిరి। రాజీవదళాక్షికైన రతికి నరేంద్రా॥ వ॥ అంత నారదుండు వచ్చి బాలకుని జన్మంబును శంబరోద్యోగంబును మీనోదరప్రవేశంబునుం జెప్పిన విని యారతి మాయావతియను పేర శంబరుని యింట పాతివ్రత్యంబున నుపుచు మదనదగ్ధుండైన తనపెనిమిటి శరీరధారణంబు సేయుట కెదురుచూచుచున్నయది గావున నయ్యర్భకుం జూచి కందర్పుం

డని తెలిసి మెల్లనపూర్వమైన తెఱంగున శంబరుని యనుమతి వడసి సూపకారులయొద్దనున్న పాపనిం దెచ్చి పోషింపుచుండె నాసుకుమారుండును గొన్ని కాలంబున నారూఢయౌవనుండయ్యె॥ క॥ సుందరతనరూపము । సుందరులాకుమారు దేఱఁజూచి నజాలుర్ । సౌందర్యమేమి జెప్పను । సొందెదమని డాయ బుద్ధిఁ బుట్టించు నృపా॥ సీ॥ చక్కనివారలచక్కఁదనంబునకుపమింప నెవ్వఁడు యోగ్యుఁడయ్యె । మిక్కిలి తపమున మెఱయునంబికకునై శంకరు నెవ్వఁడు సగము సేసె । బ్రహ్మత్వమును బొంది పరగు విధాతను వాణికై యెవ్వఁడు వాడిచెఱచె । వేయుడాలలతోటి విబుధలోకేశుని మూర్తికి నెవ్వఁడు మూలమయ్యె । ముసలతాలిమికెవ్వఁడు ముల్లుసూపు । మగలమగువల నెవ్వఁడు మరులుగొలుపు । కుసుమధనువున నెవ్వఁడు గొను విజయము । చిగురువాలున నెవ్వండు చిక్కుపరచు॥ వ॥ అని తన్ను లోకులు వినుతించు ప్రభావంబులు గలిగి పద్మదళలోచనుండును ప్రలంబబాహుండును జగన్మోహనాకారుండునైన పంచబాణునిం గని లజ్జాహాసగర్భితంబులైన చూపులం జూచుచు మాయావతి సురతభ్రాంతిఁ జేసినఁ జూచి ప్రద్యుమ్నుండిట్లనియె॥ మత్తకోకిల॥ నాతనాభవుఁడీతఁడంచును నానయించుక లేక యో । మాత నీ పిదియేమి నేఁడిటు మాతృభావము మానిసం । ప్రీతిఁ గాముకి భంగిఁ జేసెదు పెక్కువిభ్రమముల్ మహా । ఖ్యాతవృత్తికి నీ సుధర్మము గాదు మోహము సేయఁగన్॥ వ॥ అనిన రతి యిట్లనియె నీవు నారాయణనందనుండవైన కందర్పుండవు పూర్వకాలంబున నేను నీ భార్యనైన రతిని నీవు శిశువవై యుండ నిర్దయుండై పొంగిలి తల్లిఁ బోలంగ జేసి శంబరుండు గొనివచ్చి నిన్ను నీరధిలో వైచిన నొక్కమీనంబు మ్రింగె నిమ్మోసరంబు వెడనితీవు మీఁదటి కార్యమాకర్ణింపుము॥ క॥ మాయావి వీఁడు దుర్మతి । మాయాడు సంగరములందు మర్త్యులఁ గెలుచున్ । మాయకరణమున వీనిన్ । మాయింపుము మోహనాదిమాయలచేతన్॥ మత్తకోకిల॥ పాపకర్ముఁడు వీఁడు నిన్నిటు బట్టి తెచ్చిన లేదినా । పాపఁడెక్కడఁ బోయెనో యనుచుం బాపితే విధియంచుఁ దా । గ్రేపు బాసిన గోవు భంగి నిఖిన్నయై పడి గాఢసం । తాపయై నిను నోఁచి కాంచిన తల్లి కుయ్యిడసుండు నే॥ వ॥ అని పలికి మాయావతి మహానుభావుండైన ప్రద్యుమ్నునికి సర్వశత్రుమాయావినాశినియగు మహామాయావిద్యనుపదేశించె నివ్విధంబున॥ మ॥ గురుమాయారణవేదియై కవచియై కోదండియై బాణియై । హరిజుండో సిరిశౌటనైచితిపి నాడంభోనిధిన్ నన్ను ఘో । రరణాంభోనిధివైతు నిన్ను నిదె లేరమ్మంచు జీరెన్ మహో । హరదివ్యాంబరుఁ డుత్సన్నదనుజసేనాడంబరున్ శంబరున్॥ చ॥ అదరిచి యిట్లు కృష్ణసుతుఁడాడిన నిష్ఠురభాషణంబులన్ । బదహతమై వడింగవయు పన్నగరాజము బోలి శంబరుం । డదరుచు లేచి వచ్చి గదనచ్యుతనందను వ్రేసె నుజ్జ్వల । ద్భ్రమరకఠోరఘోషసహభీషణనాదము చేసి యార్చుచున్॥ క॥ దనుజేంద్రుఁడు వ్రేసిన గదఁ । దన గదచేఁ బాయనడచి దనుజులు బెదరన్ । దనుజాంతకునికుమారుఁడు । దనుజేశుని మీఁద నార్చి తన గద వైచెన్॥ వ॥ అంత నారక్కసుండు వెక్కసంబగు రోషంబునఁ దనకుఁ దొల్లి మయుండెఱింగించిన దైతేయమాయ నాశ్రయించి మింటికి నెగసి పంచబాణునిపై బాణవర్షంబు గురిసిన నమ్మహారథుండు నొచ్చియు సంచలింపక మత్సరంబున సర్వమాయావినాశినియైన సాత్త్వికమాయం బ్రయోగించి దనుజుని బాణవర్షంబు నివారించె మఱియు వాఁడు భుజగగుహ్యకపిశాచమాయలు వన్ని నొప్పించిన నన్నియుఁ దప్పించి॥ క॥ దండధరమూర్తి గైకొని । యొండాడక చక్రిసూనుఁ డుగ్రత రాసిన్ । ఖండించె శంబరుని తలఁ । గుండలకోటీరమణులు గుంభినిరాలన్॥ క॥ చిగురాకడిదపుధారల । జగములఁ బరవశము సేయుచలపాదికి దో । డ్డగు నుక్కడిదంబునఁ దన । పగతుం దెగవ్రేయు టెంత పని చింతింపన్॥ క॥ బెగడుచునుండక శంబరు । దెగడుచుఁ

✿ రతీదేవి ప్రద్యుమ్నసహితయై గగనమార్గంబున ద్వారకకుఁ బోయి చేరుట. ✿

బూవింటి జోదు ధీరగుణంబుల్ । పొగడుచు గురిసిరి ముదమునఁ । నెగడుచుఁ గుసుమములను సురనిర్జరులధిపా॥ వ॥ ఇట్లు శంబరుని వధియించి విలసిల్లుచున్న యించువిలుకానిం గొంచు నాకాశచారిణియై యా రతిదేవి గగనపథంబు వట్టి ద్వారకానగరోపరిభాగంబునం జనుదెంచిన॥ గీ॥ మెఱుపుతీగెతోడి మేఘంబుకైవడి । యువిదతోడ మింటనుండి కదలి । యరుగుదెంచె మదనుఁ డంగనాజనములు । మెలఁగుచున్న లోనిమేడకడకు॥ మ॥ జలదశ్యాముఁ బ్రలంబబాహుయుగళుం జంద్రాననుం నీలసంకులవక్రాలకుఁ బీతవాసు ఘనవక్షున్ సింహమధ్యున్ మహో । త్పలపత్రేక్షణు మందహాసలలితుం బంచాయుధుం నీరజా । క్షులు డాయేమఱిపాటఁ జూచి హరియంచుం డాఁగిరవ్వేళ మేడన్॥ క॥ కొందఱు హరియగునందురు । కొందఱు చిహ్నములు గొన్ని కొని హరికిని వే । అందురు మెల్లనె తెలియుద । సుందరు మరుఁ జూచి కొందఱబలలు గమ్మతై॥ క॥ హరియని వెనుచని పిదపను । హరిబోలెడువాఁడు గాని హరిగాఁడనుచున్ । హరిమధ్యలల్లనల్లన । హరినందనుఁడాయ వచ్చి రాశ్చర్యములన్॥ ఉ॥ అన్నులు

సేరవచ్చిమరునందలుచూడఁగఁ దానువచ్చినం। పన్నగశాయిరామహరిపట్టపుదేవివిదర్భపుత్త్రి గ్రే। కన్నులనాకుమారకుని
కైవడి నేర్పడఁజూచిబోటితోఁ। జన్నులఁ జేపనిల్లనియెసంభ్రమదైన్యములుల్లసిల్లఁగన్ ॥) శా॥ ఈకంజేక్షణుఁడీకుమారతిల
కుండీయిందుబింబాననుం। డీకంఠీరవమధ్యుఁడిచ్చటికి నేఁడెందుండియేతెంచెనో। యీకళ్యాణునిఁగన్నభాగ్యవతిమున్నే
నోములనోఁచెనో। యేకాంతామణియందువీనిఁగనెనో యేకాంతుఁడీకాంతునిన్ ॥) శా॥ ఆలీనాతొలుచూలిబిడ్డనికిఁబో
కాఁడించి నేసూతికా। శాలామధ్యవిశాలతల్పగతినై చన్నిచ్చినిద్రింపనా। బాలున్నాచనుబాలకుంజెఱిచియే పాపాత్ములే
త్రోవను। న్నేలీలంగొనిపోయిరో శిశువుదా నెట్లు రక్షించెనో ॥) క॥ కొడుకఁడు నాపాదిగిటిలోఁ। జెడిపోయిన నాటనుండి చె
లియఁగ తెలియం। బడదేవార్త్తయునతఁడే। వడువున నెచ్చోటనిలిచివర్త్తించెనొకో ॥) క॥ ఇందాకవాఁడు బ్రతికిన। సందేహ
ము లేదు దేహచాతుర్యవయః। సౌందర్యంబులలోఁకులు। వందింపగనితనియంత వాఁడగుసుమ్మీ ॥) మ॥ అతివాసిద్ధము నాటిబాల
కునకిందాకారమీవర్ణమీ। గతిహాసంబువిలోకనస్వరములీగాంభీర్యమీకాంతియీ। యతఁడేకాదగునున్న వారలకు నాయాత్మే
శుసారూప్యసం। గతిసిద్ధింపదువీనియందుమిగులం గౌతూహలంబయ్యెడిన్ ॥) క॥ పొదలెడిముదమునఁ జిత్తము। గదలెడి నాయె
డమమూపు గన్నుల వెంటన్। బొదలెడి నానందాశ్రులు। మెదలెడిఁ బాలిండ్లఁ బాలు మేలయ్యెడినో ॥) అనిడోలాయమాన
మానసయై వితర్కింపుచు ॥) క॥ తనయుఁడనినొమవఁదలచును। దనయుఁడుగాకున్న మిగులఁదలఁకొనిసవతుల్। తనునగి
యొదరనితలఁచును। తనుసంశయమెలమికొనియొదనుమధ్యమదిన్ ॥) వ॥ ఇట్లురుక్మిణీదేవివిచారించుచుండలోపలినగరికావ
లివారివలన విని కృష్ణుండు దేవకీవసుదేవులఁదోడ్కొనిచనుదెంచి సర్వజ్ఞుండయ్యు నేమియువివరింపక నూరకుండె నంత నార
దుండు చనుదెంచి శంబరునింటఁ గుమారునిం గొనిపోవుట మొదలైన వార్త్తలెఱింగించిన ॥) క॥ చచ్చినబాలుఁడు గ్రమ్మఱవచ్చినక్రి
య వచ్చెఁ బెక్కువర్షములకు నీ। సచ్చరితు నేఁడుగంటిమి। చెచ్చెర మున్నెట్టితపము సేయంబడెనో ॥) వ॥ అని యంతఃపుర కాంతలు
ను దేవకీవసుదేవరామకృష్ణులును యథోచితక్రమంబున నాదంపతులకు దివ్యాంబరాభరణాలంకృతులసత్కరించి సంతోషిం
చి రుక్మిణీదేవియు నందనుం గౌగిలించుకొని ॥) శా॥ అన్నా నాచనుఁబాపి నిన్ను దనుజుం డంభోనిధిం వైచెనే। యెన్నే వర్షములయ్యె
బాసి సుతనీ వెట్లుజీవించితే। సన్నాహంబున శత్రుఁ గెల్చితివి యాశ్చర్యంబు సంధిల్లెడిన్। నిన్నుం గాంచితి నింత కాలమునకున్।
నే ధన్యత నెందితిన్ ॥) వ॥ అని కొడుకునుం జూచి సంతోషించి కోడలిగుణంబులు గైవారంబు చేసి వినోదింపుచుండె నంత ద్వా
రకానగరంబు ప్రజలు విని హర్షించి రందు ॥) క॥ సిరి పెనిమిటి పుత్త్రుండగు। మరుఁగని హరిఁ జూచినట్లు మాతలు దమలోఁ। గరుగు

❁ శ్రీకృష్ణుండు లోకాపవాదనివృత్తికొఱకు శమంతకమణిని దెచ్చుట. ❁

దురటపర కాంతలు। మరుఁగని మోహాంధకారమగ్నలుగారే ॥) అని చెప్పి శుకుం డిట్లనియె ॥) క॥ సత్రాజిత్తు నిశాచరశత్రున
కుఁ గీడుఁ జేసె సద్వినయముతోఁ। బుత్త్రిన్ శమంతకమణియును। మైత్రిం గొని తెచ్చియిచ్చె మనుజాధీశా ॥) అనిన విని రాజిట్లని
యె ॥) గీ॥ శౌరికేమి తప్పు సేసె సత్రాజిత్తు। గూతు మణియు నేలఁ గోరి యిచ్చె। నతని కెట్లుఁ గలిగె నా శమంతకమణి। విప్రముఖ్య
నాకు విస్తరింపు ॥) వ॥ అనిన విని శుకయోగివర్యుం డిట్లనియె సత్రాజిత్తను వాఁడు సూర్యునకు భక్తుండై చెలిమి సేయ నతనివల
న సంతసించి సూర్యుండు శమంతకమణి నిచ్చె నామణి కంఠంబున ధరియించి సత్రాజిత్తుండు భాస్కరునిభంగి భాసమా
నుండై ద్వారకానగరంబున వచ్చిన దూరంబున నతనిం జూచి జనులు మణిప్రభాపటలతిరోహితస్వరూపులై సూర్యుండని శంకిం
చి వచ్చి హరికిట్లనిరి ॥) క॥ నారాయణ దామోదర। నీరజదళనేత్ర చక్రి నిఖిలేశ గదా। ధారణ గోవింద నమ। స్కారము యదుపుత్త్ర
నిత్యకల్యాణహరీ ॥) మ॥ దివిజాధీశ్వరు లిచ్చగింతురు కదా దేవేశ నిన్ జూడ యా। దవవంశంబున గూఢమూర్త్తివి జగత్త్రా
ణుండవై యుండఁగా। భవదీయాకృతిఁ జూడ నేఁడు దెరుచిప్రచ్ఛన్నదిగ్భాగుఁడై। రవి యోనీరజగర్భుఁడో యొకఁడు చేరన్ వ
చ్చె మార్గంబునన్ ॥) వ॥ అని యిట్లు పలికిన మూఢజనులం జూచి గోవిందుండు నగి మణిసమేతుండైన సత్రాజిత్తుండు గాని సూ
ర్యుండు గాఁడని పలికిన నంత సత్రాజిత్తుండు శ్రీయుతుండై మంగళాచారసంచారితంబైన తనగృహంబునకుం జని మహీసురు
ల చేత నిజదేవతామందిరంబున నమ్మణిశ్రేష్ఠంబు ప్రవేశంబు సేయించె నది ప్రతిదినంబును నెనిమిది బారువుల సువర్ణంబులో
సంగుచుండు ॥) క॥ పరాజేలెడువసుమతి। నారత్నము పూజ్యమానమగునకడకో। గారిష్టసర్వమాయికి। మారీదుర్భిక్షభ
యములు మానును నరేంద్రా ॥) క॥ అమ్మణి యాదవవిభునకు। నిమ్మని హరి యడుగ నాతఁ డీక ధనేచ్ఛన్। బొమ్మని పలికెను జక్రికి।
నిమ్మణియీనన్న మీఁద నేమాననుచున్ ॥ అంత ॥) చ॥ అడరెకు వేఁటకేఁగ నతమునన మ్మణి దాల్చి బ్రసేనుఁడొక్కనాఁ। డడవికి

ఘోరవన్యమృగయారతి నేగినవానిఁ జంపి పైఁ । బడి మణిఁ గొంచు నొక్కహరి పారఁగ దాని వధించి డాసియే । ర్పడఁగను జాంబ
వంతుఁడు ప్రభాత్తదిగంతము నాశమంతముం॥)క॥ కని జాంబవంతుఁ డామణిఁ । గొనిపోయి సమీపశైలగుహఁ జొచ్చి ముదం।
బునఁ దనకూరిమి సుతకును । ఘనకేళీకందుకంబుగాఁ జేసె నృపా॥)వ॥ అంత సత్రాజిత్తుండు తన సహోదరుం డైన ప్రసే
నుని గానక దుఃఖించుచు॥)మ॥ మణికంఠంబునఁ దాల్చి నేఁ డడవిలో మా వాఁడు వర్తింపఁగా । మణికై పట్టి వధించినాఁడు హరి కిం
మర్యాద లేదంచు నా । వణముం జేయఁగ వాని నా వణము గంసధ్వంసి యాలించియే । వ్రణముం నాయెడ లేమి నిందఁ గలిగెం
వారింప కేరీతియో॥)అని వితర్కించి॥)మ॥ తన వారెల్లఁ బ్రసేను జాడఁ దెలుపం దర్కించుచున్ వచ్చి తా । ద్వనవీథిం గనె నేల
గూలిన మహాశ్వంబుం బ్రసేనుం బ్రసే । నుని హింసించిన సింహముం మృగపతిన్ నొప్పించి ఖండించి దియే । గిన భల్లూకము జొ
చ్చియున్న గుహయుం గృష్ణుండు రోచిష్ణుఁడై॥) వ॥ కని తన వెంటనంటి వచ్చిన ప్రజ నెల్ల గుహాముఖంబున విడిచి సాహ
సంబున మహానుభావుం డైన హరి నిరంతర ఘనీరంధ్ర నిబిడాంధకార బాధురంబై భయంకరంబై విశాలంబైన గుహాంత
రాళంబు సొచ్చి చని యక్కడ నొక్క బాలికకు కమనీయ దర్శనీయ కేళీకందుకంబుగాఁ బ్రేలంగట్టిన యమ్మణిశ్రేష్ఠంబుఁ గని హరింప
నిచ్చయించి॥)క॥ మెల్లనె పదము లిడుచు యమ । వల్లభుఁ డా బాలకడకు వచ్చిన గుండెల్ । ఝల్లనఁగఁ జూచి కంపము । నొల్లంబుగ
దాని దాది మొఱవెట్టె నృపా॥)వ॥ అంత నా ధ్వని విని బలవంతుండై న జాంబవంతుండు వచ్చి తన స్వామి యని కృష్ణు నెఱుంగక
ప్రాకృతపురుషుండని తలంచి కృష్ణుని తోరణంబు చేసెనంత॥) క॥ పలలమునకుఁ బోరెడు డేగల క్రియ శస్త్రములఁ దరులఁ
గరముల విజయేచ్ఛల నిరువదియెనిమిది దిన । ములు వోరిరి నగచరేంద్రముఖ్యుఁడు హరియున్॥)క॥ అడిదములు దరులు విరిగి
బెడిదములగు మగతనములఁ బిడుగుల వకవడిన్ । బడుగుల వడువునఁ బడియెడి । పిడికిటఁ బోడుచు చటులు గలనఁ బెరసిరి రువురున్॥
శా॥ స్పష్టాహంకృతు లుల్లసిల్ల హరియున్ భల్లూకలోకేశుఁడున్ । ముష్టాముష్టిని హార్నిశంబు జయసంమోహంబులం బోరు
చో । బుష్టిం బాసి ముకుంద ముష్టిహతులన్ బ్రుగ్ణశ్రమోపేతుఁడై । పిష్టాంసోరుశరీరుఁడై యతఁడు దాఖీతాస్యుఁడై యిట్ల
నెన్॥)వ॥ దేవా నిన్ను పురాణపురుషుని నధీశ్వరుండైన విష్ణుం బ్రభవిష్ణుం గా నెఱుంగుదు సర్వభూతంబులకుం బ్రాణప్రతాప
ధైర్యబలంబులు నీవ విశ్వంబునకు సర్గస్థితిలయంబుల నెవ్వ రాచరింతురు వారికి సర్గస్థితిలయంబుల సేయు నీశ్వరుండవు నీవ ఆ
త్మకుం బరమాత్మవు నీవ యని వారియును॥)సీ॥ బాణాగ్ని నెవ్వఁడు పటుపయోరాశి నింకించి బంధించి యేపుమాపె । బరఁగ నెవ్వ
డుఁ బ్రతాపప్రభారాశిచే దానవగర్వాంధతమస మణఁచె । గంజాతములు ద్రెంచు కరిభంగి నెవ్వఁడు దశకంఠు కంఠబృంద
ములు ద్రుంచె । నాచంద్రసూర్యమై యమరు లంకారాజ్యమునకు నెవ్వఁడు విభీషణుని నిలిపె । నన్ను నేలిన లోకాధినాథుఁ
డెవ్వఁ డంచితోదారకరుణారసాబ్ధి యెవ్వఁ । డాతఁడవు నీవ కావె మహాత్మ నేఁడు । మారుపడి యెగ్గు జేసితి మఱువవలయు॥)వ॥ అ
నియిట్లు పరమభక్తుండై న జాంబవంతుండు వినుతించిన నతని శరీరనిగ్రహనివారణంబు గా భక్తవత్సలుండైన హరి తన కరం
బున నతని శరీరంబు నిమిరి మేఘగంభీరభాషణంబుల హరి యిట్లనియె॥)క॥ ఈ మణి మా చేఁ బడెనని తామసు లొనరించు నిందఁ దప
ప్పెడు కొఱకై । నీ మందిరమగు బిలమున । కే మరుదెంచితిమి భల్లుకేశ్వర వింటే॥)వ॥ అనిన పసి సంతసించి జాంబవంతుండు మణి
యుం నందనకూతు జాంబవతి యను కన్యకామణియునుం దెచ్చి హరికిం గానుకగా సమర్పించె నటమున్న హరి వెంట వచ్చిన
వారలు బిలంబు వాకిటం బండ్రెండు దినంబులు హరిరాక కెదురుచూచి వేసరి చని కదితమపురంబునకుం జని రంత దేవకీవసుదేవు
లు రుక్మిణియును మిత్రబంధుజ్ఞాతిజనులును గుహ సొచ్చి కృష్ణుండు రాఁడు చిక్కెనని శోకించి॥)క॥ దుర్గను దుర్గబిలమున హరి । నిర్గముఁ
డరవలయు నేఁడని పౌరుల్ । వర్గములై సేవించిరి । దుర్గన్ గృతకుశలమార్గతోషితభర్గన్॥)క॥ డోలాయితమానసులై । జాలిం
బడి జనులు గొలువఁ జెండికబలికిన్ । బాలామణితో మణితో । హేలాగతి వచ్చెనంబుజేక్షణు డనుచున్॥)క॥ యత్నము సఫలం
బైనను । పత్నీసమూహములు బెగడఁ బద్మాక్షుండా । రత్నముతోఁ గన్యాజన । రత్నముతోఁ బురికి వచ్చె రయమున నంతన్॥)క॥
మృతుఁడై నవాఁడు పురశరా । గతుఁడై న క్రియం దలంచి కన్యామణిసం । యుతుఁడై వచ్చిన హరిఁ గని । వితతోత్సవకౌతుకముల
వెలసిరి పౌరుల్॥)వ॥ ఇట్లు హరి తన పరాక్రమంబున జాంబవతీదేవిం బరిగ్రహించి రాజసభకు సత్రాజిత్తుం బిలుపించి యా
వృత్తాంతమంతయు నెఱిఁగించి సత్రాజిత్తునకు మణి నిచ్చిన నతండును సిగ్గువడి మణిం బుచ్చుకొని పశ్చాత్తాపంబు నొందుచు బ
లవద్విరోధంబునకు వెఱచుచు నింటికిం జని॥)క॥ పాపాత్ముల పాపములం । బాపంగా నోపునట్టి పద్మాక్షుని పైఁ । బాపముగ
లెడసి నొడివిన । పాపాత్ముని పాపమునకుఁ బారము గలదే॥)సీ॥ మిత భాషిత్వము మాని యేల హరి పై మిథ్యాభియోగంబు చే।

సీతఁ బాపాత్ముఁ డవర్థలోభుఁ డనుచు దుశ్చిత్తుండ మత్తుండను। గృహిణీ దేహము గాల్ప నేమరితమే మార్గంబునం బాయనే। గతిఁ గంసారి ప్రసన్నుఁడై మనుచు నన్గారుణ్యభావంబునన్॥) గీ॥ మణియుఁ గూతు నిచ్చి మాధవు పదములఁ। బట్టుకొంటి నేని బ్రతుకు గలదు। సంతసించు నతఁడు సదుపాయమగు నిది। సత్యమితర వృత్తిఁ జక్కఁబడదు॥) మ॥ అనియిబ్భంగి బహుప్రకారముల నేకాంతస్థుఁడై యింటిలోఁ। దనబుద్ధిం బరికించి నీతిగనిస త్రాజిత్తు సంప్రాప్త సౌ।భనుఁడై యిచ్చెఁ బిపత్ప్రయోధితరికిన్ భామామనోహారికిన్। దనుజాధీశవిదారికిన్ హరికిఁ గాంతారత్నమున్ రత్నమున్॥) ఉ॥ తామరసాక్షుఁ డచ్యుతుఁడు దారయశోనిధి పెండ్లియాడె నా। నామును జేంద్ర నందిత గుణస్థితి లక్షణ సత్యభామ। సుజ్ఞాన పతివ్రతాత్వ నయ ధర్మ విచక్షణ తాదయాయశోః। కామును సత్యభామను ముఖద్యుతినిర్జిత సోమ నయ్యెడన్॥) క॥ మణియిచ్చి నాఁడు వాసర। మణినీ సునుమాను గలవు మణులు కుమారీ। మణిచాలు నంచుఁ గృష్ణుఁడు। మణి సత్రాజిత్తునకును మరలఁ గనిచ్చెన్॥........ ....

శతధన్వుఁడు సత్రాజిత్తును జంపి మణి నపహరించుట.

వ॥ అంతనక్కడ కుంతీసహితులైన పాండవులు లాక్షాగారంబున దగ్ధులైరని విని నిఖిలార్థదర్శనుండయ్యును కృష్ణుండు బలభద్రసహితుండై కరినగరంబునకుం జని కృపవిదుర గాంధారీ భీష్మ ద్రోణులం గని దుఃఖోపశమనంబులు సేయుచున్నయెడ॥) సీ॥ జగతీశ వినవయ్య శతధన్వుఁ బొడగని యక్రూరకృతవర్మలాప్తవృత్తి। మనకిత్తునను చుసత్యను జేసి తన కూఁతుఁ బద్మాక్షునకు నిచ్చి పాడి దప్పె। ఖలుఁడు సత్రాజిత్తు గడగి మేత్రక్రియ నైన మణి పుచ్చుకొను మని నీకు మెఱసి। యనితన్నుఁ బ్రేరేప నా శతధన్వుఁడు పసుపుఁ గటికి వాఁడు పట్టి చంపు। కరణి నిదుర బోవఁగడగి సత్రాజిత్తుఁ। బట్టి చంపి వానిభామలెల్ల। మొఱలువెట్ట లోభమున జేసి మణిఁ గొంచుఁ। జనియె నెక్కడనోఁ డుజనవరేణ్య॥) వ॥ ఇట్లు హతుండైన తండ్రిం గని శోకించి సత్యభామ యతనిం దైల ద్రోణియందుఁ బెట్టించి హస్తిపురంబునకుం జని సర్వజ్ఞుండైన హరికి సత్రాజిత్తు మరణంబు విన్నవించిన హరియును బలభద్రుండును ఈశ్వరులయ్యును మనుష్యభావంబుల విలపించి రంత బలభద్రసత్యభామా సహితుండై హరి ద్వారకానగరంబునకు మఱలివచ్చి శతధన్వుం జంపెదనని తలంచిన నెఱింగి శతధన్వుండు ప్రాణభయంబునఁ గృతవర్మ యింటికిం జని తనకుం సహాయుండవు గమ్మని పలికిం గృతవర్మ యిట్లనియె॥) ఉ॥ అక్కట రామకృష్ణులు మహాత్ములు వారల కెగ్గు సేయఁగా। నిక్కడ నెవ్వఁడోపు విను మేర్పడఁ గంసుఁడు బంధుయుక్తుఁడై। దిక్కడె మున్ను మాగధుఁడు సేనలతోఁ బదియేడుతోయముల్। దిక్కులఁ బాఱడే మనకు దృష్టము వారల లావు వింతయే॥) వ॥ అని యుత్తరంబు చెప్పిన విని శతధన్వుం డక్రూరునియింటికిం జని హరితోడి పగకుం దోడు రమ్మని చీరిన నక్రూరుండు హరిబలపరాక్రమ ధైర్య స్థైర్యంబులు గ్గడించి మరియు నిట్లనియె॥) సీ॥ ఎవ్వఁడు విశ్వంబు నెల్ల సలీలుఁడై పుట్టించు రక్షించు సాలియఁ జేయు। నెవ్వని చేష్టల నెఱుఁగరు బ్రహ్మాదు లెవ్వని మాయ మోహించు భువన। మేఁడేండ్లపాపఁడై యే విభుఁ డొకచేత గోరక్షణమునకై కొండ నెత్తె। నెవ్వఁడు కూటస్థుఁ డీశ్వరుఁ డచ్యుతకర్ముఁ డనంతుఁడు గర్మసాక్షి। యట్టి ఘనునకు శౌరికి ననవరతము। మ్రొక్కెదము గాక విద్వేషమునకు నేము। వెఱతు మొల్లము నీ పొందు వేగఁ బొమ్ము। చాలుపని వేలు వచ్చెనీసఖ్యమునను॥) వ॥ అని యిట్లక్రూరుం డుత్తరంబు వలికిన నమ్మహామణి యక్రూరుని వద్దనునిచి వెడలి శతధన్వుండు తురగారూఢుండై శతయోజనదూరంబు చనియె నంత గరుడ కేతనాలంకృతంబైన తేరెక్కి రామకృష్ణులు వెనుచనిరంత నతండును మిథిలానగరంబు చేరి సమీపంబునందు॥) చ॥ తురగము డిగ్గి తల్లడముతో శతధన్వుఁడు పాదచారియై। పరుఁ డబోసపాసమని పద్మదళాక్షుఁడు గూడఁ బాఱి భీ।కరగతి వాని మస్తకము ఖండితమై పడ వ్రేసె జక్రముం। బరిహతదైత్యచక్రముఁ బ్రభాచయ మోహితదేవశక్రమున్॥) వ॥ ఇట్లు హరి శతధన్వుని వధియించి వాని వస్త్రంబులందు మణి వెదకి లేకుండుట దెలిసి బలభద్రునికడకు వచ్చి శతధన్వుండూరక హతుండయ్యె మణిలేదనిన బలభద్రుం డిట్లనియె॥) సీ॥ ఆ మణి శతధన్వుఁ డపహరించుట నిక్క మెవ్వరి చేదాఁపనిచ్చినాఁడొ। వేగ మేనీ వేగి వెదకుము పురిలోన వైదేహు దర్శింప వాంఛ గలదు। పోయి వచ్చెద నీవు పొమ్ము నిబిడ్డాలిపి మెల్లన రాముండు మిథిలఁ జొచ్చె। పోయి జనకుండు వెడగని హర్షించి యెంతయుఁ బ్రియముతో నెదురువచ్చి। యర్ఘ్యపాద్యాది కృత్యంబు లాచరించి। యిచ్చవచ్చిన వస్తువులెల్ల నిచ్చి। యుండుమని భక్తిఁ జేసిన నుండె ముసలి। గువలయేశ్వర మిథిలలోఁ గొన్నియేండ్లు॥) వ॥ అంత దుర్యోధనుండు మిథిలానగరంబునకుం జను దెంచి జనకరాజు చేత సమ్మానితుండై॥) క॥ చలమున గాంధారేయుఁడు। లలిత గదాయుద్ధకౌశలము నేర్చెఁ దగన్। హలి చే శ్రితజననిరత। ఫలిచేఁ ద్రైలోక్య వీరభటగణబలి చేన్॥) వ॥ అట కృష్ణుండును ద్వారకానగరంబునకుం జని శతధన్వుని మరణంబును

మణి లేకుండుటయును సత్యభామకుం జెప్పి సత్యభామా ప్రియకరుండు గావున సత్రాజిత్తునకుం బరలోకక్రియలు సేయిం చె. కృతవర్మ యక్రూరులు శతధన్వు మరణంబు విని వెఱచి ద్వారకానగరంబు వెడలి బహుయోజనదూరము నరిగిరి. అక్రూ రుండు లేమిం జేసి వానలు లేక మహోత్పాతంబులును శరీరమానసతాపంబులును ద్వారకానగరవాసులకు సంభవించిన నందుల వృద్ధజనులు వెఱచి హరికిట్లనిరి॥ (సీ॥ కమలాక్ష వినవయ్య కాశీశుఁడే లెడి పురంబున వానలు గురియకున్న | గోరి శ్వఫల్కు నిం గొనిపోయి యతనికి గాందిని యనియెడు కన్య నిచ్చి | కాశీవిభుండు సత్కారంబు జేసిన వానలు గురిసె నా వసుధ మీఁద | నాతని పుత్రుండైన యక్రూరుండునంత వివాడె మహాతపస్వి | మఱి వచ్చె నేని మాకును త్పాతంబు | లెల్ల వానగురియునీస్థలమున | దే వ యతనితోడి తెప్పించుమన్నింపు | మానవలయు పీడ మానవులకు॥)వ॥ అని పలుకు పెద్దల పలుకు లాకర్ణించి గాంతేయులనుఁ బం పి కృష్ణుండక్రూరుని రావించి పూజించి ప్రియకథలు కొన్ని చెప్పి సకలలోకజ్ఞుండు గావున మృదుమధుర భాషణంబుల నిట్లని యె॥ (సీ॥ తానేగుతఱి శతధన్వుండు మణి దెచ్చి నీయింట బెట్టుట నిజము తెలిసి | నాడు సత్రాజిత్తునకుఁ బుత్రకులు లేమి నెట్లు కిం గార్యంబులాచరించి | విత్తంబు ఋణమును విభజించుకొని యెదరతని పుత్రిక లెల్లనత (డు) పరుల | చే దుర్గ్రహణంబు జెందినాఁడ తనికై సత్కర్మములు మీఁద జరుపవలయు | మణిగ్రహింపు మీవ మాయన్న నను నమ్మ | డెలమి బంధుజనుల కెల్ల జూపు | నయ్య నీ గృహమున హాటక వేదికా | సహిత మఖముల నరు సంతతమును॥)వ॥ అని యిట్లు సామవచనంబులు హరి పలికిన నక్రూరుండు వస్త్రచ్ఛన్నంబైన మణి దెచ్చి హరికిచ్చిన॥)ఉ॥ సంతసమంది బంధుజనసంతతికిన్ హరి దెచ్చి చూపెఁ | గ్రాంతవిభాసమాన ఘృణిజాలపలాయితభూనభోంతర | ధ్వాంతము హేమభారచయవర్షణవిస్మితసేవమానవ | స్వాంతము గీర్తిపూరితదశావ లయాంతము నాశమంతమున్॥) క॥ చక్రాయుధుఁడీక్రియ దన | యక్రూరత్వంబు జనులకంట నుడుపుని | ప్పక్రమమునఁ దెలిపి క్రమ్మఱ నక్రూరున కిచ్చె మణి గృపాకలితుండై॥)క॥ ఘనుఁడగు భగవంతు డీశ్వరుఁడనఘుఁడు మణి దెచ్చియిచ్చిన ట్టి కథన

—— శ్రీకృష్ణుఁడు ఇంద్రప్రస్థపురంబునకరు ట గ ——

మున్ | వినినఁ బఠించినఁ దలఁచిన | జనులకు దుర్యశము పాపసంఘము దలఁగున్॥ వ॥ అంతనొక్కనాఁడు పాండవులం జూడ నిచ్ఛ యించి సాత్యకి ప్రముఖ యాదవులు గొలువ పురుషోత్తముండింద్రప్రస్థపురంబునకుం జనిన ప్రాణంబులం గని యింద్రియంబు లభంగి వఖిలేశ్వరుండైన హరిం గని కౌగిలించు కొని కృష్ణుని దివ్యదేహసంగమంబున నిర్ధూతకల్మషులై యనురాగహాసభాసి తంబైన ముకుందముఖారవిందంబును దర్శించి యానందంబు నొందిరి గోవిందుండును యుధిష్ఠిర భీమసేనుల చరణంబులకున భివందనంబు చేసి యర్జును నాలింగనంబున సత్కరించి నకుల సహదేవులు మ్రొక్కిన గ్రుచ్చి యెత్తి యుత్తమపీఠంబున నాసీనుం డై యుండ నప్పుడు॥)క॥ చంచద్ఘనకుచభారా | సంచిత యై క్రొత్త పెండ్లికూతురగుటని | చించుక సిగ్గు జనింపఁగఁ | బాంచాల తనూజ మ్రొక్కె బద్ధాంజలియై నర్కున్॥)వ॥ అంత సాత్యకి పాండవుల చేతం బూజితుండై యొక్క పీఠంబున నాసీనుండయ్యెఁ ద క్కిన యనుచరులున్ వారి చేత బూజితులై కొలిచి యుండిరి హరియుం గుంతీదేవికడకుం జని నమస్కరించి యిట్లనియె॥)క॥ అ త్తా కొడుకులు గోడలు | చిత్తానందముగఁ బనులు సేయఁగ నాత్మా | యత్తామగవై యాజ్ఞా | సత్తానులు గలిగి మనుదె సన్మో దమునన్॥)చ॥ అనవుడు ప్రేమ విహ్వలత నందుచు గద్గదభాషణంబులన్ | గనుఁగవ నశ్రుతోయములు గ్రమ్మఁగఁ గుంతి సుయోధ నుం డుచేసిన యపకారముం దడవి చెందిన దుఃఖము లెల్లఁ జెప్పి యా | దనుజవిరోధికిట్లనియె దద్దయు బెద్దరికంబు సేయుచున్॥ సీ॥ అన్న నీ చుట్టాల నరయుమమరువవు నీ పుపు త్తెంచిన నెమ్మితోడ | మాయన్న యే తెంచి మముఁ జూచి పోయెను సల్పియున్నా రము నీ బలమున | నా పిన్నవాండ్రకు నాకు దిక్కెవ్వరు నేఁడాదిగా నింక నీవె కాక | నఖిల జంతువులకీ వాత్మవు గావునఁ బరులు నా వారని భ్రాంతి సేయ | వయ్య నా భాగ్య మెట్టిదో యనవరతముఁ | జిత్తమున నుండి కరుణ మా దిక్కులెల్లఁ | గాపు చుందువు గాదయో పరమపుణ్య | యమకుమారవరేణ్య బుధాగ్రగణ్య॥)అని నయుధిష్ఠిరుండిట్లనియె॥)ఉ॥ పట్టఁగ లేరు నిన్నుఁ దమ భావ ములం బసనందనాముల | పట్టున నైన నట్టి గుణభద్ర చరిత్రుఁడవీవ నేఁడు మా | చుట్టమటంచు వచ్చెదవు చూచెదవల్పుల మైన మమ్ము నే | మెట్టి తపంబు చేసితిమొ ధీశ్వర పూర్వశరీర వేళలన్॥)వ॥ అని ధర్మజుండు దన్నుం బ్రార్థించిన నింద్రప్రస్థపురంబు వారలకు నయనానందంబు సేయుచు హరి గొన్ని నెలలు వసియించి యుండె నందొక్కనాడు॥)మ॥ తురగశ్రేష్ఠము నెక్కి కం కటధనుస్తూణీశరోపేతుఁడై | హరితోడన్ వనభూమికేగి విజయుండాసక్తుఁడై చంపెశం | బరశార్దూలతరక్షు శల్య చమరీ భల్లూక గంధర్వకా | సరకంఠీరవ ఖడ్గ కోలహరిణీ సారంగముఖ్యంబులన్॥)క॥ అచ్చోటఁ బవిత్రములై | వచ్చిన మృగరాజి

నెల్లజననాథునకుఁ దెచ్చిపర్వము వచ్చినఁ జెచ్చెరనరుగు గొల్చియున్న సేవకులధిపా॥)వ॥ అంతనర్జునుండు నీరుదప్పిగొని

సూర్యతనూజయగు కాళిందిని కృష్ణుండు వరించుట.

డస్సియమునకుం జని మొనమ్మహారథులైన నరనారాయణులందు వార్చి జలంబులు ద్రావి యొక్కపులినప్రదేశంబున నుండుచు।(చ॥ ఉపగతులైనయిట్టిపురుషోత్తమపార్థులగాంచి రాపగా। విపులవిలోలనీలతరవీచికలందు శిరోజభారరు। చ్చపహసితాళిమాలికను దంచిత బాలశశిప్రభాళికం। దపనుని బాలికన్మదనదర్పణతుల్యకపోలపాలికన్॥)వ॥ కనియచ్యుతుండు పంచిన ఫల్గుణుండు చనియాకన్యకిట్లనియె॥)మ॥ సుదతీ యెవ్వరిదాన వేమికొఱకిచ్చోటం బ్రవర్తించెదే। య్యది నీనామము కోర్కె యెట్టిది పివాహో కాంతుతోఁ గూడి నీ। నదికిన్వచ్చినజాడ గానఁబడె ధన్యంబయ్యె నీరాక నీ। యుదయాదిస్థితి నెల్లఁ జెప్పవె బలాయుష్యస్ఫురంగేక్షణా॥)అనిన నర్జునునకుఁ గాళింది యిట్లనియె॥)మ॥ నరపీరోత్తమ యేను సూర్యునిసుతన్ నాపేరు కాళిందిభాస్వరసంకల్పితగేహనిం మనదిలోఁ గంజాక్షు విష్ణుం బ్రభుం। వరుఁగాఁ గోరి తపంబు సేయుదు నెరున్ వాంఛింపఁ గృష్ణుండు వా। న్యరతిన్ వచ్చి వరించు నంచుఁ బలికెన్ నాతండ్రి నాతోడుతన్॥)వ॥ అనిన విని ధనంజయుండా నీలవేణి పలుకులు హరికిం జెప్పిన విని సర్వజ్ఞుండైన హరియు హరిమధ్యను రథంబుమీద నిడుకొని ధర్మరాజుకడకుం జని వారలు కోరిన విశ్వకర్మను రావించి వారి పురంబు అతిచిత్రంబు సేయించె॥)క॥ దేవేంద్రుని కాండవము। ప్పావకునకు నీదలంచి పార్థుని రథికున్। గావించి సూతుఁ డయ్యెను। గోవిందుఁడు మహాదితోడఁ గూర్మి వెలయన్॥)వ॥ ఇట్లు నరనారాయణులు సహాయులుగా దహనుండు కాండవవనంబు దహించి సంతసించి విజయునకు నక్షయతూణీరంబులును భేద్యకవచంబును గాండీవమను మేటి బాణాసనంబును దివ్యరథంబును దివ్యాశ్వంబులను నిచ్చె నందు॥)ఉ॥ వాసవసూను చేఁ దనకు వహ్నిశిఖాజనితోగ్రవేదనల్। వాసిన జేసి యొక్క సభ పార్థునకిచ్చె మయుండు ప్రీతుఁడై। యాసభలోన గాదె గమనాగమనంబులఁ గౌరవేంద్రుఁ డుల్లాసము బాసియుండుట జలస్థ

శ్రీకృష్ణుండు- కాళింది- మిత్రవింద- నాగ్నజిత్తి- భద్ర-లక్షణ అనువారలఁ బెండ్లాడుట.

లభ్రమబుద్ధిహీనుఁడై॥)వ॥ అంతం గృష్ణుండు ధర్మరాజప్రముఖుల వీడుకొని సాత్యకిప్రముఖసహచరులు గొలువ నిజపురంబునకుం జనుదెంచి బంధుజనంబులకుఁ బరమానందంబు సేయుచు నొక్కపుణ్యదివసంబున శుభలగ్నంబునం గాళిందినిం బెండ్లాడె మరియు నవంతీదేశాధీశ్వరులైన విందానువిందులు మహోగ్రనునకు వశులై హరికి మేనత్తయైన రాజాధిదేవికూతురైన తమచెలియలి వివాహంబు సేయనుద్యోగించి స్వయంవరంబు చాటించిన॥)క॥ భూరమణులు చూడగ హరి। వీరత జేకొనియె మిత్రవిందను నిత్యా। ఘూర్ణితసుజనానందన్। జారుచికురకాంతివిజితషట్పదబృందన్॥)సీ॥ జననాథ వినుము కోసలదేశమేలెడి నగ్నజిత్తను నగనాథుఁ డొకఁడు। సుమతి ధార్మికుఁడు వత్సుత నాగ్నజిత్తియన్ గన్యక గుణవతి గలదు దానిఁ। బెండ్లియాడుటకునై పృథివీశులేతెంచి వాడికొమ్ములు గలవాని పీర। గంధంబు సోకినఁ గాలుద్రవ్వెడివానిన తిమదమత్తంబులైన వాని। గోవృషంబుల నేడింటిఁ గూర్చి త్రిగిరి। బాహుబలమున నెవ్వఁడు బట్టికట్టు। నతఁడు కన్యకు వల్లభుఁ డనినవాని। బట్టఁజాలక భోమరాప్రజలు బెగడి॥)వ॥ ఇట్లు గోవృషంబుల జయించినవాఁడు కన్యకు వరుఁడనిన భగవంతుండైన హరి విని సేనాపరివృతుండై కోసలపురంబునకుం జనిన కోసలాధీశ్వరుండును హరి నెదుర్కొని యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి పీఠంబున మగ్గించి ప్రీతినందితుండై యున్నయెడ॥)క॥ ఆరాజకన్య ప్రియమున। నారాజీవాక్షు మోహనాకారుఁ జంద్రిలో। కారాధిత మాధవుఁ దన। కారాధ్యుండైన నాథుఁ డని కోరెన్ నృపా॥)మరియు నక్కన్యకారత్నంబు దన మనంబున॥)గీ॥ విష్ణుఁ డవ్యయుండు విభుఁడు కావలెనని। నోచినట్టి తొంటి నోముఫలము। సిద్ధమయ్యె నేని జేకొను భోసన్ను। జక్రధరుఁడు వైరిచక్రహరుఁడు॥ మ॥ సిరియుం బద్మభవేశదిక్పతులు మున్ సేవించి యెవ్వాని శ్రీ। చరణాంభోజపరాగముల్ శిరములన్ సమ్యగ్గతిం దాల్తురీ। ధరణీచక్రభరంబు వాపుటకు నవ్యత్తైలిమూర్తుల్ దయా। పరుఁడై యెవ్వఁడు దాల్చునట్టి హరి యెబ్భంగిం బ్రవర్తించునో॥ వ॥ అని యిట్లు నాగ్నజిత్తి చింతించు నెడఁ గృష్ణుండా రాజుం జూచి మేఘగంభీరనినదంబున నిట్లనియె॥)క॥ అన్యులయాచింపరు రా। జన్యులు సౌజన్యకాంతుఁ జనుదెంచితి నీ। కన్యన్ వేఁడెద నిమ్మా। కన్యాశుల్కములు మేము గామున కేంద్రా॥)అనిన రాజిట్లనియె॥)శా॥ కన్యం జేకొననిన్ని లోకముల నీకన్నన్ ఘనుండైన రా। జన్యుండెవ్వఁడు నీగుణంబులకు నాశ్చర్యంబునుం బొందితా। నన్యారంభము మాని లక్ష్మి భవదీయాంగంబునన్నిత్యయై। ధన్యత్వంబునఁ జెందియున్నది గదా తాత్పర్యసంయుక్తయై॥ శా॥ చంచద్గోవృషసప్తకంబు కడిమిన్ సైరించి యెవ్వాఁడు భంజించు న్వానికిఁ గూతునిత్తునని యేఁ జేటించిన నైగ్వభవో।దం

చన్దర్పవెలువచ్చి రాజతనయుండుదత్పాదశృంగాహతిన్ గిందిచ్చాలమునోర్వ కేగుమరన్ గేడించిఖిన్నాంగుఁడై ॥ శా॥ ఉ
ష్ణాంశుండుతమంబునోలు క్రియనీవుగ్రాహవక్షోణిలోఁ గృష్ణా వైరులఁదోలినాడపురణక్రీడావిశేషంబులన్ । నిష్ణాతుఁడ
వుసప్తగోవృషములన్ నేడాజిభంజించిరో । విష్ణుత్వంబున నేమచేకొనుముమాశీతాంశుబింబాననన్ ॥ వ॥ అనినగ్నజిత్తుడన
కూతువివాహంబునకుంజేసినసమయంబు చెప్పినవిని ॥ చ॥ కనియెనఘాసురవత్సబకకంసవిదారిఖలప్రహారిదా । ఘనతరకిల్బి
షంబులనగణ్యభయంకరపౌరుషంబులన్ । సునిశితశృంగనిర్దళితశూరసమూహముఖామిషంబులన్ । హననగుణోన్మిషం
బులమహాపరుషంబులగోవృషంబులన్ ॥ ఉ॥ చేలముచక్కఁగట్టుకొనిచిత్రగతిన్ వడినేడుమూర్తులై । బాలుఁడుదారరూ
పములఁబట్టెడుకై వడిఁబట్టివీర । శార్దూలుఁడుద్రుద్ది నేలఁబడద్రోచిముష్టివిహ్వలత్వతిఁగట్టియీడ్చె నా । పాలసులెల్లమెచ్చవృ
షభంబులఁబర్వతసన్నిభంబులన్ ॥ వ॥ ఇట్లు వృషభంబులనన్నింటినిం గట్టియీడ్చినం జూచిసంతసించిహరికినగ్నజిత్తునాగ్న
జిత్తినిచ్చినవిధివత్ప్రకారంబునం బెండ్లియయ్యె నాగాజసుంపగులానందంబునుంబొంది గాసమయంబున బ్రాహ్మణాశీ
ర్వాదంబులునుగీతపటహశంఖకాహళభేరీమృదంగనినదంబులు చెలంగెనంత నాకోసలేంద్రుండు దంపతులరథారోహ
ణంబుసేయుంచిపది వేలధేనువులునువిచిత్రాంబరాభరణభూషితలైనయువతులుమూడువేలునుతొమ్మిదివేలగజంబులు
నుగజంబులకుశతగుణరథంబులునురథంబులకుశతగుణంబైనహయంబులునహయంబులకుశతగుణాధికంబైననరసమూ
హంబునునిచ్చిపుత్తెంచినవచ్చునప్పుడు ॥ ఉ॥ భూతియలర్పగోసలునిపుత్రికకై చనుదెంచితొల్లియూ । బోతులచేతనోటు
బడిపోయినభూపతులెల్లమాధవుం । డాతరుణింవరించుటచగావలిచేవినిత్రోవసైన్యసం । ఘాతముతోడఁదాకిరరిగర్వవి
మోచనుఁ బద్మలోచనున్ ॥ ఉ॥ దండినిరాజులెల్లహరిఁదాకినదడ్డమువచ్చివీఁకతో । భండనభూమియందుఁదనబాంధవులె
ల్లనుసన్నుతింపగా । గాండివచాపముక్తవిశిఖంబులవైరులనెల్లఁజంపెనా । ఖండలనందనుండుశశకంబులసింహముచంపుకై
వడిన్ ॥ వ॥ ఇట్లు హరినాగ్నజిత్తింబెండ్లియాడియగణంబులువుచ్చుకొనిద్వారకానగరంబునకువచ్చిసత్యభామతోఁగ్రీడిం
చుచుండెమరియును ॥ మ॥ జనవంద్యన్ శ్రుతకీర్తినందఁదరుణిన్ సంతర్దనక్షోణిపా । ద్యనుజన్ మేనమ అందలిన్ విమలలో
లాపాంగఁగైకేయనందనయోన్నిద్రఁబ్రపూర్ణసద్గుణసముద్రన్ భద్రనత్యుగ్రనా । వనజాతాక్షుఁడుపెండ్లియాడెన
హితవ్రాతంబుభీతిల్లగన్ ॥ మరియును ॥ చ॥ అమరులఁబారదోలిభుజగాంతకుఁడైనఖగేశ్వరుండుము । న్నమృతముదెచ్చు
కై వడిమదాంధులరాజులనుక్కడంచియా । కమలదళాయతేక్షణుఁడుగైకొనితెచ్చెనమద్రకన్యకన్ । సముదగ్రగేక్షు
ణన్ నయవిచక్షణలక్షణఁబుణ్యలక్షణన్ ॥ వ॥ ఇట్లుహరికిరుక్మిణియుజాంబవతియుసత్యభామయుకాళిందియుమిత్రవింద
యునాగ్నజిత్తియుభద్రయుమద్రరాజనందనయైనలక్షణయునుఅనంగనెనమండ్రుభార్యలైరిమఱియు నరకాసురునివ
ధియించితన్నిరుద్ధకన్యలసహస్రసంఖ్యలరోహిణిమొదలైనవారింబరిగ్రహించెననినవిని ॥ క॥ ధరకుంబ్రియనందనుఁడ
గు । నరకునిహరియేలఁజంపెనరకాసురుఁడా । వరకుంతలలగుచామీ । కరకుంభస్తనులనేలఁగారలఁబెట్టెన్ ॥ వ॥ అని నరేం

—— శ్రీకృష్ణుఁడు- సత్యభామతోఁగూడి- మురాసుర- నరకాసురులవధించుట. ——

ద్రునకుమునీంద్రుండిట్లనియెనరకాసురునిచేతనదితికర్ణకుండలములునువరుణునిఛత్రంబునుమణిపర్వతమనియెడునమరా
ద్రిస్థానముంగోలుపడుటయునుఇంద్రుండువచ్చిహరికివిన్నవించినహరినరకాసురవధార్థంబుగ గరుడవాహనారూఢుం
డైచనుసమయంబునహరికిసత్యభామయిట్లనియె ॥ శా॥ దేవానీవునిశాటసంఘములనుద్దీపించిచెండాడనీ । ప్రావీణ్యంబులు
చూడఁగోరుదునుగదా ప్రాణేశ మన్నించిన న్ । నీవెంటంగొనిపొమ్ము నేడుగరుణన్ నేఁజూచియేతించినీ । దేవీసంఘముకెల్లఁజె
ప్పుదుభవద్దీప్తప్రతాపోన్నతుల్ ॥ అనినప్రాణవల్లభకువల్లభుండిట్లనియె ॥ సీ॥ సమదపుష్పంధయఝంకారములుగావుభీ
షణకుంభీంద్రబృంహితములు । వాయునిర్గతపద్మవనరేణువులుగావుఖురగరింఖాముఖోద్ధూతరజము । లాక్షీణజంతరంగా
సారములుగావుశత్రుధనుర్ముక్తసాయకములు । కలహంససారసకాసారములుగావుదనుజేంద్రసైన్యదండకములు ।
కమలకల్హారకుసుమసంఘములుగావు । చటులరిపుశూలఖడ్గాదిసాధనములు । కన్యనీవేడరణరంగగమనమేడ । వత్తువేగమ
నిలువుముపలుమఁపలమ ॥ వ॥ అనినంబ్రియునకుంబ్రియంబుజనియింపడక్కరి ॥ ....
ఉ॥ దానవులైననేమిమరిదైత్యసమూహములైననేమినీ । మానితబాహుమర్గములమాటుననుండగనేమిశంకనీ । తోనగు
డెంతునంచుఁగరతోయజముల్ ముకుళించిమ్రొక్కెనా । మానిని దన్నుభర్తబహుమానపురస్సరదృష్టిఁజూడగన్ ॥ వ॥ ఇట్లు

తనకు మ్రొక్కిన సత్యభామను గరకమలంబుల నగ్గించి యెత్తి తోడ్కొని గరుడారూఢుండై హరి గగనమార్గంబున జని గిరిశస్త్ర సలిలదహనపవనదుర్గంబై మురాసురపాశపరివృతంబైన ప్రాగ్జ్యోతిషపురంబు డగ్గఱి)మ॥ గదచేఁ బర్వతమార్గముల్ శకలముల్ గావించి సత్తేజితప్రదరశ్రేణుల శస్త్రదుర్గచయముల్ భంజించి చక్రాహతిన్। జెవరన్ వాయుజలాగ్నిదుర్గములని శ్శేషంబులం జేసె భీప్రమదుండై వాలున ద్రుంచె కృష్ణుఁడు మురప్రచ్ఛన్నపాశంబులన్॥ మరియును॥)శా॥ ప్రాకారంబుగదా ప్రహారములను త్పాటించి యంత్రంబులన్। నాకారాతుల మానసంబులను ఛిన్నత్వంబు నొందించియు। స్తోకాకారుఁడు శౌరియొత్తె విలయోద్ఘాతాభ్రనిర్ఘాతరే। ఖాకారిత్వము బాంచజన్యము విముక్తప్రాణిచైతన్యమున్॥)వ॥ అంతలయ కాలకాలాభ్రగర్జనంబు పగిది నొప్పు నమ్మహాధ్వని విని పంచశిరుండై నమురాసురుండు నిదురసాలించి యావులించి నిల్చి లేచి జలంబులు వెడలి వచ్చి హరింగని ప్రళయకాలకీలికైవడిఁ గనుంగొనుచు దుర్నిరీక్ష్యుండై కరాళించుచుం దనపంచముఖంబులం బంచభూతనాయకుండై లోకంబులు మ్రింగ నప్పళించుచందంబునం గదసియాభీలకీలచ్ఛటాజాలంబగు శూలంబునం గరుడని వైచి భూనభోంతరంబులు నిండ నార్చుచు॥)క॥ దురదురఁ బరుపిడి బిరుసున। హరిహరి నిలు నిలువుమనుచు నసురయు గవిసెన్। మురమురది పిడుగుల హృదయము। మెగమెరయి వెయణగు ననుచు మెఱసెన్ హరియున్॥)అప్పుడు॥)క॥ గరుడుని పై బడ వచ్చిన। మురశూలము నడుమ నొడిసి ముత్తునియలుగాఁ। గరముల విరిచి ముకుందుఁడు। మురముఖములఁ శితవిశిఖములు వడిఁ జొనిపెన్॥)మ॥ గద ద్రిప్పెన్ మురదానవుండు హరిపైఁ గంసారియుం దన్ను గదచేఁ ద్రుంచి సహస్రభాగములుగాఁ గల్పించె నాలోన వాఁ। డెదురై హస్తము లెత్తికొంచు వడిఁ గానీక్షించి లీలాసమున్। గ్రదశక్ర వాని శిరంబులైదు నువడిన్ ఖండించెఁ జేజక్రాహతిన్॥)వ॥ ఇట్లు శిరంబులు చక్రిచక్రధారాచ్ఛిన్నంబులైన వజ్రివజ్రధారాపాటితశిఖరంబైన భూలెడశిఖరిచందంబున మురాసురుండు జలంబులందు గూలిన వానిసూనులు జనకవధజనితశోకాతురులై జనార్దను మార్కొంతుమని రణకుర్గనంబున తామ్రుండు నంతరిక్షుండు శ్రవణుండు విభావసుండు వసుండు నభస్వంతుండు నరుణుండు నను నేడ్వురు యోధులు సక్రోధులై కాలాంతకచోదితంబైన ప్రళయపవనసప్తకంబు భంగి నరకాసుర ప్రేరితులై రయంబున పీఠుం డనియెడు దండనాథుం బురస్కరించుకొని పటుతెంచి హరిం దాకి శరశక్తి గదా ఖడ్గ కరవాల శూలాది సాధనంబులు ప్రయోగించిన॥) ఉ॥ ఆదనుజేంద్రయోధవివిధాయుధసంఘము నెల్ల నుగ్రతన్। మేదినిఁ గూల నేయుచు సమిద్ధనిరర్గళమార్గణాళిఁ గ్రు। వ్వాదకలాంతకుండసురహస్తభుజావనకంఠజానుజంఘముల ద్రుంచి వైచెఁ దిలలంతలఖండములై యిలం బడన్॥) వ॥ మరియు హరిశరజాలచక్రనిహతులై తనవారలు పడియుండు వెఱఁగుపడి రోషించి గరుడగమనుని దూషించి తన్ను భూషించుకొని సరకుసేయక నరకుండు వరకుండలప్రముఖాభరణభూషితుండై దానసలిలధారాసిక్తగండంబులును మహోన్నతశుండాదండ వేదండంబులు దండతండంబులై నడువ వెడలె భండనంబునకుం జని॥)మ॥ బలవంతుండు ధరాసుతుండు గనె శుంభ ద్రాజబింబోపరిస్థల శంపాన్విత మేఘమో యన ఖగేంద్రస్కంధపీఠంబుపై। లలనారత్నముఁ గూడి సంగరకథాలాపంబులం జేయు నుజ్జ్వలనీలాంగుఁ గనన్నిభాంగుఁ గుహనాచంగున్ రణాభంగునిన్॥)వ॥ కని కలహంబునకు నరకాసురుండు గమకింప దమకింపక విలో

సత్యభామ-నరకాసురునితో యుద్ధము చేయుట.

కించి సంభ్రమంబున॥)శా॥ వేణీ జొల్లెము వెట్టి సంఘటితనీవీబంధయై భూషణ। శ్రేణిం దాల్చి ముఖేందుమండలమున గీచీజాలముల్ వర్వఁగా। బాణింబయ్యెదఁ జెక్కి గాఢమతిమిశుంభద్వీరసంరంభయై। యేణీలోచన లేచి నిల్చె దనప్రాణేశాగ్రభాగంబునన్॥)క॥ జన్యంబున దనుజులదా। ర్జన్యములు మపంగఁ గోరి చనుదెంచిన సౌ। జన్యవతిఁ జూచి యనురా। జన్యశ్రేష్ఠుండు సరససల్లాపములన్॥)క॥ లేమా దనుజులఁ గెలువఁగ। లేమా నీ వేలఁ గణగి లేదితివిటు రా। లేమానుమాన వేనా। లేమా విల్లందుకొనుము లీలం గేలన్॥)అని పలికి॥)క॥ హరిణాక్షికి హరియొసఁగెను। సురనికరోల్లాసనమును సూరంకతోరా। సురసైన్యత్రాసనమును। బరగిర్వనిరాసనమును బాణాసనమున్॥)శా॥ ఆవిల్లందిబలంబు నొందితదగణ్యానంత తేజోవిశే। షావిర్భూతమహాప్రతాపమున వీరాలోకదుర్లోక్యయై। తావేగన్ సగుణంబు చేసె ధనువుం దన్వంగిదైత్యాంగనా। గ్రీవాసంఘము నిర్గుణంబుగ రణక్రీడా మహోత్కంఠతోన్॥)క॥ నారి మొరయించె రిపుసే। నారింఖణహేతువైన నాదము నిగుడన్। నారీమణి బలసంపన్నారీ భాదికము మూర్ఛనందన రేంద్రా॥)సీ॥ సౌవర్ణకంకణఝణఝణనినదంబు శింజినీరవముతోఁ జెలిమి సేయఁ। దాటంకమణిగణ ధగధగదీప్తులు గండమండలరుచుల్ గప్పుకొనఁగ। ధవళతరాపాంగ ధళధళరోచులు బాణజాలప్రభాపట

లినణప। శరపాతఘుమఘుమశబ్దంబుపరిపంక్తి సైనికకలకలస్వనములుడుగ। వీరశృంగారభయరౌద్రవిస్మయములు। గలసి
భామినియయ్యెనో కాక యనగ। నిషువు దొడుగుటెడి వుచుటయేయుటెల్ల। నెఱుఁగరాకుండ ననిజేసె నిందువదన।) మ॥ సరు
ఘూర్ణవము జూచునొంపునలరింపుఁగోపరాగోదయా। విరతభ్రూకుటినుందహాసములతో వీరంబుశృంగారమున్ ।జర
గన్‌గన్నులఁ గెంపుసొంపుబరగన్ జండాస్త్రసందోహముల్ ।సరసాలోకసమూహముల్ నరపుచున్ జంద్రాస్యహేలాగ
తిన్॥) మ॥ అళినీలాలకచూడనొప్పెసగె బ్రత్యాలీఢమానంబుతో। పలికస్వేదకణాక్కీర్ణకాలకలతో నాకర్ణకానీతస।ల్లలితజ్యా
నఖపుంఖదీధితులతో లక్ష్యావలోకంబుతో। వలయాకారధనుర్విముక్తవిశిఖవ్రాతాహతారాతియై॥) సీ॥ బొమ్మపెండ్లిండ్ల
కుంబోనొల్లనను బాలరణరంగమునకెట్లు గాదలంచె। మగవారిగనినఁదా మరుగుకేగెడునింతి పగవారిగెల్వ నేపగిది జాలెఁ।
బడుమ్యోలలెక్క భయమునందుభీరువుపుఖగపతిస్కంధమే కడిచి నెక్కె। సఖులకోలాహలస్వనములోర్వనికన్యపటు
హభాంకృతుల కెబ్భంగి నోర్చె। నీలకంఠములకునృత్యంబు గఱపుచునలసితలగిపోవునలరుబోణి। యేవిధమునన్నుండె నెల
మినాళీధానిమానములను రిపులమానమణప॥ సీ॥ కౌశేజకర్కగబట్టవెఱవెఱుంగనికొమ్మ బాణాసనంబెట్లుపట్టనేర్చె। మ్రా
కునదీగెఁగూర్పంగ నేరనిలేమగుణము నేక్రియధనుః కోటి గూర్చె। సరసముత్యముగ్రువ్వఁజాలనియబల యేనిపుణతసం
ధించెనిశితశరము। విలుకకుఁబక్యంబుచెప్పనేరనితన్వి యస్త్రమంత్రము లెన్నడభ్యసించె। బలుకుమనినఁ బెక్కుపలుకని
ముగుదయే। గతినొనర్చె సింహగర్జనములు। వనగమెఱసెఁద్రిజగదభిరామగుణధామ। చారుసత్యభామ సత్యభామ॥) శా॥
జ్యావల్లీధ్వనిగర్జనంబుగసురల్ సారంగయూథంబుగా। నావిల్లింద్రశరాసనంబుగ సరోజాక్షుండు మేఘంబుగాఁ। దావి
ద్యుల్లేఖంగరిఁ సురజిద్దావాగ్నిమగ్నంబుగాఁ। బ్రావృట్కాలము సేసె బాణచయమంభశ్శీకరశ్రేణిగాన్॥ సీ॥ రాకేం
దుబింబమైనపెబ్బద్దమైయొప్పారజాతేక్షణనెమ్మొగంబు। కందర్పకేతువై ఘనధూమకేతువై యలరుపూబోణిచేలాంచలం
బు। భావజుపరిధియై ప్రళయార్కపరిధియై మెఱయునాస్యందనమైమెఱసెఁ జాప। మన్మథప్రవాహమైయనలసందోహమైతన
రారునింతిపందర్శనంబు। హర్షదాయియై వహర్షదాయియై। పఱచుముద్దరాలిబాణవృష్టి। హరికినరికిఁజూడనొదవె శృం
గారవీరరసములొలిసిర్స్త్రీల నిల్చిధంబున॥) క॥ శంపాలతాభ జెడిదపుటంపఱచే ఘోరదానవానీకంబుల్। పెంపఱినమ్మా
హంబులసొంపరిభూసుతునివెరకఁ జొచ్చెన్నిచ్చెన్॥) వ॥ అయ్యవసరంబునం గంససంహారిమనోహారిణి జూచి సంతోషశా
రియుం గరుణారసావలోకనప్రసారియు మధురవచనసుధారసవితారియునై యదీయసమరసన్నాహనివారియునై యిట్లనియె॥
క॥ కొమ్మా దానవనాథుని। కొమ్మాహవమునకుదోలఁ గెలుపు విజయము గైకొమ్మా మెచ్చితినిచ్చెదఁ। గొమ్మాభరణములునీ
వుకోరిన వెల్లన్॥) వ॥ అనిపలికి సమ్మానరూపంబులును మోహానదీపంబులును కూరీకృతచిత్తవిక్షేపంబులునైన సల్లాపంబు
లం గళావతిం గర్వయుఁ జెప్పరికంబు చేసి తత్కరకిసలయోల్లసితబాణాసనంబు మఱలనందుకొని యొనప్పుడు సురవైరిమురవైరికిట్ల
నియె॥) క॥ మగువ ముగవారిముందఱ। మగతనములు సూపరణము మానుటనీకున్। మగతనము గాముదనుజులు। మగువలదెసఁ
జనరు మగలమగలగుటహరీ॥ అనిన హరియిట్లనియె॥) క॥ నరకా ఖండించెదమ। తరకాండాసనవిముక్తఘనశరములఁ నీ। కరకా
యునిన్నుసురకి। న్నరకాంతలుసూచి నేడు నందముఁబొందన్॥) అనిపలికి హరి నరకాసురయోధులమీఁద శతఘ్నియను దివ్యా
స్త్రంబు ప్రయోగించిన నొక్కవరుసను వారలందఱు మహావ్యథం జెందిరి మఱియును॥) మ॥ శరవిచ్ఛిన్నతురంగమై పటుగదా
సంభిన్నమాతంగమై। యురుచక్రాహతవీరమధ్యపదబాహుస్కంధముఖ్యాంగమై। సురభిత్సైన్యము దైన్యముంబొరయు
చుంశోషించి సైన్యంబుతో। హరి మ్రోలన్నిలువంగలేకఁ బఱచెన్ హాహానినాదంబులన్॥) అప్పుడు॥) గీ॥ మొనసిదనుజ
యోధముఖ్యులు నిగుడించు। శస్త్రసముదయములు జనవరేణ్య। మురహరుండు వరుసమూడేసి కోలల। ఖండితంబుచేసెఁ
గదనమందు॥) క॥ వెన్నునిసత్యను మోచుచుఁ। బన్నగభోజనఖరచంచుపక్షాహతులన్। భిన్నములు సేసెగరుడుఁడు। పన్ని
నగజసముదయములఁ బౌరవముఖ్యా॥) వ॥ మఱియు విహగరాజపక్షవిక్షేపణసంజాతవాతంబును సైరింపజాలక హతశే
షంబైన సైన్యంబు పురంబుసొచ్చుటం జూచి నరకాసురుండు మున్న వజ్రాయుధంబు దిరస్కరించినదనచేతిశక్తిం గొని గ
రుడునివైచె నతండు నువిరులదండ వ్రేటున జలింపని మదోద్దండంబగు వేదండంబునుంబోలె విలసిల్లెనయ్యవసరంబున గజా
రూఢుండై కలహరంగంబున॥) మ॥ సమదేభేంద్రము నెక్కి భూమిసుతుఁడా చక్రాయుధునైష్ణవశూలముచేఁబట్టిననంత
లోనరుచిమాలాభిన్నఘోరాసురో। త్తమచక్రంబగుచేతిచక్రమున దైత్యధ్వంసి ఖండించెరో। త్తమయోదగ్రవినూత్న

కుండలసమేతంబైన తన్మూర్ధమ్మున్ ॥) శా॥ ఇల్లాలింగిటమైన కాలమున నిన్నేనంచు ఘోషింతువో। తల్లీ నిన్నుఁ దలంచి వైచె ననిచటంకస్సుం గృపం గావడే। చెల్లం బోదల ద్రెంచె నంచు నిలనాక్షేపించుచుం దంబోర్నన్। డ్రెళ్లం జప్పుడుగాగ భూమిసుతుం డద్రిప్రాయమవక్షోణిపై ॥) క॥ కంటిమి నరసుండు వడగా। నుంటిమి నేడనుచు వేసనముర్త్యులు మునులున్। మింటం బువ్వులు గురియుచుం। బంటింపక పొగడిరోలిం బద్మదళాక్షున్ ॥) వ॥ అంతట భూదేవి వాసుదేవుని డగ్గర నేతెంచి జాంబూనదరత్నమండితంబైన కుండలంబులును వైజయంతి యను వనమాలయును వరుణదత్తంబైన సితచ్ఛత్రంబును నొక్క మహారత్నంబును సమర్పించి మ్రొక్కి భక్తితాత్పర్యంబులతోడం గరకమలంబులు ముకుళించి విబుధవందితుండును విశ్వేశ్వరుండును నైన

శ్రీ భూదేవి శ్రీకృష్ణుని స్తుతించుట.

దేవదేవు నిట్లని వినుతించె॥ సీ॥ అంభోజనాభున కంభోజనేత్రున కంభోజనిలయాసమన్వితునకు। నంభోజపదునకనంతశక్తికి వాసుదేవునకును దేవదేవునకును। భక్తులు గోరినభంగి నేరూపైన బొందు వానికి నాదిపురుషునకును। నఖిలనిధానమై యాధ్యాత్మిక జ్ఞానమైన వానికిం బరమాత్మునకును। ధాతం గన్నమేటి తండ్రికి నజునికి। నీకు వందనంబులే నొనర్తు। నిఖిలభూతరూప నిరుపమయోగివేద్య। రావ గాత్మ మహిత యమితచరిత ॥) వ॥ దేవా నీవు లోకంబులు సృజియించుటకుం రజోగుణంబును రక్షించుటకు సత్వగుణంబును సంహరించుటకుం దమోగుణంబును ధరియించు కాలమూర్తివి ప్రధానపూరుషుండవు పరుండవు నీవ నేనును వారియు వహ్నియు అనిలుండును ఆకాశము భూతతన్మాత్రలును ఇంద్రియంబులును దేవతలును మనంబును కర్తయును మహాతత్వంబును చరాచరంబైన విశ్వంబును అద్వితీయుండవైన నీయంద సంభవింతురు ॥) చ॥ దయనిటుం జూడుమా నరకదైత్యునిబిడ్డండు వీండు నీ వెసన్। భయమున నున్నవాండు గడు బాలుడ నన్యశరణ్యుండార్తుండా। శ్రయరహితుండు తండ్రి క్రియనౌర్యము నేరడు నీపదాంబుజ। ద్వయి బొడగాంచె భక్తపరతంత్ర సుపీతుని దీనరక్షకా ॥) వ॥ అని యిట్లు భూదేవి భక్తితో మహారికి నమస్కరించి వాక్సుమంబుల బూజించిన నప్పుండౌ భక్తవత్సలుండైన పరమేశ్వరుండు నరకపుత్రుండైన భగద

శ్రీకృష్ణుండు పదారువేలకన్నియలవరించి దేవలోకమునకుం బోయి పారిజాతము దెచ్చుట.

త్తునకభయంబిచ్చి సర్వసంపదలొసంగి నరకాసురగృహంబు ప్రవేశించి యందు ॥) ఉ॥ రాజకులావతంసుం డపరాజితకంసుండు సొచ్చి కాంచె ఘూ। రాజులరాజులం బలుశరాహతి నొంచి ధరాతనూజుండు। త్తేజితశక్తి దొల్లిం జెరంబెచ్చిన వారిం బదారువేల ధాత్రీజనమాన్యలం గుణవతీవ్రతధన్యల రాజకన్యలన్ ॥) మ॥ కనినారాజకుమారికల్ పరిమళత్తాగ్రూహలాక్రాంతలై। దనుజాధీశచమూవిదారుం నతసుందరాంగుం శుభాకారునా। తనశృంగారువికారమాసుసుగుణాధారున్ స్పృగీశాంచనాజనచేతోధనచోరు రత్నమకుటస్ఫారున్ మనోహారునిన్ ॥) వ॥ కనియతనిసౌందర్య గాంభీర్య చాతుర్యాదిగుణంబులకు మోహించితమకంబులు జనియింప ధైర్యంబులు సాలించి సిగ్గులువర్జించి పంచశరసంచలితహృదయలై వయోగంబున నం బరాయత్తంబులైన చిత్తంబుల నమ్మత్తకాశినులు నత్తరంబున మనోజుండుత్తలవెట్టన తంపు తనకుం బ్రాణవల్లభుండని వరియించి॥ ఉ॥ పాపపురక్కసుండు చెఱబట్టినటంచుం దలంతు మెప్పుడున్। బాపుండుగాడు వానికతం బద్మదళాయునిగంటిమిప్పుడు। నీ పురుషోత్తముం గదియనే నిమ్నవ్రతంబులు చేసినారమో। యాపరమేష్ఠిపుణ్యుండు గదమ్మ హరిన్ మముం గూర్చె నిచ్చటన్॥ క॥ ఉన్నతిసీతండు గౌంగిట। నున్నింపంగనిన బ్రతుకమానినిమనలో। మున్నేమి నోము నోచెనొ। సన్నుతమార్గముల విపినజలదుర్గములన్ ॥) క॥ విన్నారమె యీ చెలువము। కన్నారమె యిట్టి శౌర్యగాంభీర్యంబుల్। మన్నారమింతగాలము। గొన్నారమె యెన్నడైన గూరిమి విభులన్ ॥) సీ॥ వనజాక్షి నేంగన్క వైజయంతిక నైనం గదసి వ్రేలెదు గదా కంఠసీమ। బింబోష్ఠి వేఘు పీతాంబరము నైన మెఱపెయ్యి మసమగదా మేననిండ। కన్నియ నేంగన్క కౌస్తుభమణి నైన నొప్పచూపుము గదా యురమునందు। బాలిక నేంగన్క పాంచజన్యము నైన మోవిచిక్కుదు గదా మోవి గ్రోలి। పద్మగంధి నేను బర్హదామము నైన। చిత్రరుచులను సుంత శిరమునందు। ననుచుం జొక్కగతుల నాడిరి కన్యలు। గములుగట్టి గరుడగమను జూచి ॥) శా॥ భూనాథోత్తమకన్యకల్వరుస నంభోజాతనేత్రుం డిమన్। న్నేనవ్వేడ్కం జూచెడ్గరి మోవక్కించెన్వ వేకించెన। న్మానించెం గరుణించె బేరడిగె నన్మార్గంబు కోవెండ్లియా। నే నేచక్రికి దేవినంచుం దమలోనిశ్చేతలై రందఱున్ ॥) వ॥ అని బహువిధంబులం దమతమ మన్నలలకు సుప్రష్టోలు కన్నియలం బదారువేలను వలంబరాభరణమాల్యానులేపనంబులొసంగి యందలంబులనిడి వారలను నరకాసుర భాండాగారంబులం గల నానావిధంబులైన మహాధనంబులను రథంబులను తురంగంబులను ధవళంబులై వేగవంతంబులైన ఐ

రావతకలభసంభవంబులైన చతుర్దంతదంతావళంబులను ద్వారకానగరంబునకుం బనిచి దేవేంద్రునిపురంబునకుం జని యది
తిదేవిమందిరంబు సొచ్చి యామె పెద్దమ్మకు ముద్దుసూపి సుధాంశుకిరణపటలపరిభావిత భానుమండలంబులైన కుండలంబు లొసఁగి శ
చీసమేతుండైన మహేంద్రునిచేత సత్యభామాతోడం బూజితుండై పిదప సత్యభామ కోరిన నందనవనంబు సొచ్చి॥) మ॥ హరి
గేలం బెకలించి తెచ్చి భుజగేంద్రారాతిపైఁ బెట్టెసుం। దరగంధానుగత భ్రమద్భ్రమరనాదవ్రాతమున్ బల్లవాం।కురశా
ఖాఫలపర్ణపుష్పకలికాసుచ్ఛాయకోపేతమున్। గిరిభిత్త్రాతముఁ బారిజాతముఁ ద్రిలోకీయాచకాఖ్యాతమున్॥) వ॥ ఇట్లు
పారిజాతము హరియించియు మవల్లభుండు వల్లభాయుండు దానును విహగవల్లభారూఢుండై చనుచున్నసమయంబున॥) సీ॥ నర
కాసురుని బాధ నలిగి గోవిందునికడ కేగి తత్పాదకమలములకు। తనకిరీటము సోకి పడఁ బ్రణామముల్ గావింప నాచక్రి క
రుణఁ జేసి చనుదెంచి నాసుతు ననుమయించి తన వారిఁ దన్ను రక్షించుటఁ దలఁపక యది యెఱుఁగక బృందారకేంద్రత్వమదము
నఁ బ్రహ్మలోచనపోవ పారిజాత। తరువు విడువఁ బనుచుఁ దాకె వద్దు మువచ్చి। తలమిసురగలు వెట్టుఁ దాకెడికడ। యేటికి వల దేసర్గ
కేంద్రతఁ గాల్పనే। సురల తామసమునుఁ జూడ నరిది॥) వ॥ ఇట్లు తనకు నుద్ధారించి యస్తంబు వచ్చినసిగ్గు కేంద్రాదుల నిర్జించి త
న పురంబునకుం జని నిరంతరసురభికుసుమమకరందమాధురీవిశేషంబులకుం జొక్కి చికురకనాకలోకంబునుండి వెంటనరు
గుదెంచుచు మ్మెదలను నెమ్మిఁ దలంపు మున్న పారిజాతము నాశ్రితపారిజాతుండైన హరి సహాప్రేమాభిరామయగు సత్య
భామతోఁ గ్రీడించు నాపూర్వోద్యానంబున సంస్థాపించి నరకాసురుని యింటం దెచ్చిన రాజకన్యకలెంరునందఱును సన్నిధివా
సంబులు గల్పించి పృథ్వీపకరణంబులు సమర్పించి॥) చ॥ అమితవిహారుఁ డీశ్వరుఁ డనంతుఁ డుదారుఁ డు నొక్కనాఁడు సుముహూర్త దిరిగ్న
మునఁ బదాఱువేలమందిరంబులలోఁ బదాఱు వేలరూ। పములఁ బదాఱువేలనృపబాలలఁ బ్రీతిఁ బదాఱువేలచం। దములవి
భూతినొందుచు యథావిధితో వరియించె భూవరా॥) ఉ॥ దానములందు సన్మనవిధానములందు వలోకభాషణా। హ్వానము
లందు నాక్రియ నాలలితాంగులకన్నిమూర్తులై। తాననిశంబు గానఁబడి తప్పక వమ్మక వలేక యియుత్తము। జ్ఞానిగృహ
స్థధర్మములఁ జక్కిరమించెఁ బ్రపూర్ణకాముఁడై॥) క॥ తరుణులు పెక్కం డ్రైనను। పురుషుఁ డొకఁడు నలేఁడు సవతిపోరాటమునన్।
హరియా బదాఱు వేవురు। తరుణులతో సనుతముని యోఁబడుత్వమునన్॥) శా॥ ఏన్నేభంగుల యోగమార్గములఁ బ్రహ్మేం
ద్రాదులీక్షింపుచున్। మున్నే దేవునిఁ జూడఁగానకఁ మదిన్ మోహింతురా మేటికే। విన్నాణంబున నోసతుల్ గృహిణులై వి
ఖ్యాతిసేవించి రచ్చి। న్నాలోకనహాసభాషణరతిశ్లాఘాముఖరాగంబులన్॥) సీ॥ ఇంటికి వచ్చిన నెమ్మ యెదురేగుదెంచుచు నాసీతవ
స్త్రపులం దమకొనుచు। సౌవర్ణమణిమయాసనములు వెట్టుచు పదములు గడుగుచు భక్తితోడ। సంవాసితస్నానజలములందిచ్చు
చు సద్గంధవస్త్రభూషణములొసగి। యిష్టపదార్థంబు లిడుచుఁ దాంబూలాదులొసఁగుచు నొసగుచు నోజమెఱపి। శయనము
వ్రచుశయ్యపైఁ జెలువమిగుల। నడుగులొత్తుచు దాసీసహస్రయుక్త। లయ్యుఁ గొలిచిరి దాసలై హరిని దారఁ। దారకాధి
పవదనలు దారువగిలి॥) శా॥ నన్నే పాయఁడు రాత్రులందివములన్ నన్నే కృపం జెందెడిన్। నన్నే పొడ్డుగఁ జూచు వల్లభలలో
నాథుండు నాయింటనే। యున్నాఁడంచుఁ బదాఱు వేలుసతులు న్నాహించి సేవించిరా। యన్నల్ గాఢపతివ్రతాత్వపరిచ
ర్యాభక్తియోగంబులన్॥) క॥ ఆరామలతో నెప్పుడు। పోరాములు చాల నెరపి పురుషోత్తముఁడున్। గారామునఁ దిరగెను సే।
ధారామల తామసోపహారములన్నృపా॥) క॥ ఏదేవుఁడు జగములకు। త్పాదించు నమనుచుఁ జెఱచుఁ బ్రాభవమున మ। ర్యా
దారక్షణమునకై। యాదేవుం డిట్లు మెఱసె యాపులంతున్॥ ... ...

శ్రీకృష్ణుండు-కేళీగృహమందు రుక్మిణీదేవితో-పరసోక్తులాడుట.

వ॥ అంత నొక్కనాఁడు రుక్మిణీదేవిలోఁగిటను హేమేంద్రనీలమరకతాదిమణిస్తంభవలభివిటంకపటలదేహళీకవాటవిరాజ
మానంబును శాతకుంభకుడ్యగవాక్షవేదికాసోపానంబును విలంబమానముక్తాఫలదామవిచిత్రకౌశేయవితానంబును వి
విధమణిదీపికావిసరవిభ్రాజమానంబును మధుకరకులకలితమల్లికాకుసుమమాలికాభిరామంబును జాలకరంధ్రనిర్గతక
ర్పూరాగరుధూపధూమంబును వాతాయనవిప్రకీర్ణశిశిరకరకిరణస్తోమంబును పారిజాతప్రసవామోదపరిమిళిత పవ
నసుందరంబునైన లోపలి మందిరంబున శరచ్చంద్రచంద్రికాధవళపర్యంకమధ్యంబున జగదీశ్వరుండైన హరి సుఖాసీనుండై
సఖీజనంబులుం దానును డగ్గరి కొలిచియుండ॥) సీ॥ కుచకుంభములమీఁద గుంకుమతోఁ గాయుహారంబులఁ గుణంబులగ చుమె
ఱయ। కరపల్లవము సాదికదలింప నంగుళీయకకంకణప్రభలు వరింపఁ। గపలినబహురత్నకలితనూపురములు గంభీరనినదం

బొగడలు గ్రోలఁగఁ। గాంచనమణికిఙ్కిణీ కాంతయుతాంబుజగంధపాళికలపై గంతులిడఁగ। గురులు నర్తింపఁ బయ్యెద కొంగుజాఱ। బోటి చేనున్న చామరం బుచ్చుకొనుచు। జీవితేశ్వరు రుక్మిణి చేరనరిగి। వేడ్కఁ గలిసి రొత్తమెల్లఁ బీవఁదొడఁగె॥ (అప్పుడు)॥ ఉ॥ పతి యేరూపము దాల్చిన న్దదనురూపయై నిరూపంబుతో। పతి తానుండెడు నానురూపవతి నాచంద్రాస్యనాలక్ష్మి నా। సుతనుఁ గుక్మిణి నాయనన్యపతినా శుద్ధాంతరంగింగళా। చతురత్వంబున శౌరియిట్లనియెఁ జంచన్మందహాసంబుతోన్॥ మ॥ బలశౌర్యంబుల భోగమూర్తిసులరూప త్యాగసంపన్నుఁడు। బులదిక్పాలురకంటె నైశ్వర్యముఁ బిరుల్ భూనాథుల్ సుల్వారికిన్। నెలతా తల్లియు దండ్రియుఁ సహజుఁడున్ నిన్నిచ్చినం బోక యీ॥ బలవద్భీతుల వార్థిలీనుల మముం బాటించనీ కేటికిన్॥ సీ॥ లోకులనడవడి గాని వారము గామువము లకు మా జాడ బయలుపడదు। బలవద్విరోధులు బగ గొండ్రు మాతోడ రాజపీఠములకు రాము తలఁచు। శరణంబు మాకు నీ జలరాశి సతతంబు నిష్కించనుల మేము నిధులు లేవు। కలవారు చుట్టాలు గారు నిష్కించనజనబంధులము ముక్తసంగ్రహులము। గూఢవర్తనుల ముగుణహీనులము భిక్షు। లైన వారికిఁ గాని నాశ్రయింప। మిందుముఖులు దగులరిటువంటి మము బోటి। వారి నేలఁ దగుల వాంఛ జేసి॥ క॥ సిరియును వంశము రూపును। సరియైన వివాహసఖ్యసంబంధంబుల్। జగమునుసరిగాకున్నను। జరగవు లాలాఘియోట్టసంసారులకున్॥ క॥ తగ విన విధులుగవు మమ్ముం। దగిలితి విష్యాకీమేచ ప్పగని నీ వింక నీసమ బుజేంద్రు నొకని। వనిత గుణహీనజనులం దను నేతగునే॥ సీ॥ సాల్వజరాసంధ చైద్యాదిరాజులు చెలఁగి నిన్నీ ఁకోరిపను లయిచుండు। నదిగాక రుక్మిణీ యన్నయుగర్వం బదీయ్యమదాంధుఁడై వెలయుచున్న। వారి గర్వంబులు వారింపఁ దలఁచి గోరి చెలువ నిన్నొడిసి తెచ్చితిని గాని। కాంతా తనూజార్థ కాముకులము గాము కామ మోహాదులఁ గ్రందుకొనము। విను ముదాసీనులము క్రియాపరహితులము। పూర్ణులము మేము సిత్యాత్మబుద్ధితోడ। వెలుగుచుందుము గృహదీపకథము మెఱసి। నవలకాతన్వి మాతోడ నవయవలదు॥ వ॥ అని యిట్లు భగవంతుండైన హరి తన్నుఁ బాయక సేవించుఁ బ్రియు గాలింబట్టపు దేవి నని మొదిరుక్మిణీగర్వంబు నేర్పు ననుపసంహరించి యూరకుండెడు నవ్వానవాక్యప్రియంబులున గౌరవంబులు నపూర్వకంబులు నైన నమ్మనోవల్లభు మాటలు విని మరంతంబైన దింతాభరంబున సంతాపంబు నొందుచు॥ సీ॥ కాటుక నెరియంగఁగన్నీరు వఱదలై కుచకుంభయుగళకుంకుమము దడియ। వడవడి వెడలెడి వేడి నిట్టూర్పులలాలితాధరకిసలయము గందఁ। జెలువంబు నెరిఁ బెప్పి దిన్నబోపుచు నున్న వదనారవిందంబు వాఁడు దోఁప। మారుతాహతి గూలు మహిలతిక్పకవల్లివడఁ బున మేనవ్వడవడవణఁకఁ। జిత్తమెరియంగఁ జెక్కిటఁ జెయ్యి జేర్చి। కౌతుకం బేదిపదతలాగ్రమున నేల। వ్రాసి పెంపుచు మోమరవాంచి వగల। బొందె నవ్వంబుగందినపువ్వుబోణి॥ చ॥ అలిపల వేశివన్ను విభుఁ డాడినయప్రియభాషలెమ్మెయిన్। సొంపకఁగ్ణరంధ్రములసూదులు జొన్పినరీతి నాత్మ బెబ్బులి కొడపిన్న లేడి క్రియఁ బోల్పరి చేష్టలు డక్కి నేలపై వలవల వ్రాలెగీ లెడలి వ్రాలినపుత్తడిబొమ్మకైవడిన్॥ ఇట్లు వ్రాలిన॥ మ॥ ప్రణయాతామ్రనయుఁడు కృష్ణుఁడంతఁ గదిసెన్ బాష్పవరుద్ధాగుణేక్షుణ విప్రస్తవినూత్నభూషణిమరుక్తక్రూరనానాచవో। పణినాలింగితధారుణిన్ నిజకులాచారైకసద్ధర్మనాగిరిని శ్లేషిశివీతతోషిణిపుకంగ్రీ గ్రామణిం గుక్మిణిన్॥ సీ॥ కనిసంభ్రమంబునఁ దనువునఁ దనువుగా ననువునఁ జందనంబు ల్లనలది। కన్నీరు పన్నీటఁ గడిగి కర్పూరంపుపలుకులు చెవులలోఁ బొగనూది। కరము ముప్పునిత్యాల సరులు దిక్కెడలించి యురమునఁ బొందుగా నూలుకొలిపి। తిలకంబును ఫాలపలకంబుపై దీర్చి వదలిన భూషణావళులు దొడిగి। కమలదళచారు తాళవృంతములు విసరి। సొలుచుపయ్యెద కుచములఁ బొందుపరచి। చిత్తమిగురొత్త నెయ్యాన సేదదేర్చి। బిగియఁ గౌగిటఁ జేర్చి నెమ్మొగము నిమిరి॥ గీ॥ నెఱులు గలమారు నీలంపుబులుసులసిరుల। వదులు గొనజాలినరులను మరులుకొలుపు। నిరుననాగి చినతుమ్మెదగరులడెగడు। కురులను నిదీర్చివిరులిడి కొప్పువెట్టి॥ క॥ మురసంహరుడిందిందిర। గరుదనిలచలత్ప్రసూనకలికాంచితసుం।


రుక్మిణీదేవి-శ్రీకృష్ణలాలితురాయె- యతనిస్తుతించుట.

స్తు జగత్ప్రశస్తు। ఖగకులాధిపయాను గౌశేయపరిధాను బన్నగశయనుని బ్రాతనయు। మకరకుండలసమ్మాభముఖుంజు
భాము। నిరుపమాకారు ముగ్ధసారసహారు। భూరిగుణసాంద్రు యదుకులాంభోధిచంద్రు। విష్ణు గోవిందు జిష్ణుసహాయు గృష్ణు॥
మ॥ కని డాయంజనునంత గృష్ణుఁడు దరంత్కాంజాతుఁ డస్పైదవి। ప్రనివశ్రాంతవరిద్రపీడితుఁ గృశీభూతాంగుఁ జీర్ణాంబ
రుఁ। ఘనతృష్ణాతురచిత్తు హాస్యనిలయుం ఖండోత్తరీయుం గుచేఁ। లుని నల్లంతనె చూచి సంభ్రమవిలోలుండై దిగ్గన దల్ప
ముఁ॥ క॥ కరిమూర్తి నెమలు గాఁ జనీ। పరిరంభణమాచరించి బంధుస్నేహా। స్ఫురణం దోడ్తెచ్చి సమా। దరమునఁ గూర్చుండబె
ట్టె దన తల్పమునం॥ గీ॥ అట్లు గూర్చుండబెట్టి నెయ్యమునఁ గనక। కలశసలిలంబు చేగాళ్లఁ గడిగి భక్తిఁ। బజ్జలంబులు దనదు మస్తక
మున దాల్చి। లలితమృగమదఘనసారమిళితమైన॥ గీ॥ మలయజము మేనఁ జొబ్బిల్ల నలఁదియంత। శ్రమము వా
యంగఁ దాళవృంతముల విసరి। బంధుగా నొప్ప కలిత ధూపంబు లొసఁగి। మించు మణిదీపముల నివాళించి మఱియు॥
వ॥ సురభికుసుమమాలికలు సిగముడిందు ఘిమికకర్పూరమిళితతాంబూలంబులిడి ధేనువు నొసంగి సాదరంబుగా స్వాగతంబడి
గినెప్పడవి ప్రేమవచనంబుల కాంక్షరంబులం బరిపునానందబాష్పజలబిందుసందోహుండయ్యె నట్టియెడం బద్మలోచనుం డు
పాసించు నంగనామణియగు రుక్మిణీకరకంకణంబులు మెఱయఁ జామరలు వీవం గజ్జాతవాతంబున ఘర్మసలిలంబు నివారిం
పుచుండం జూచి శుద్ధాంతకాంతాజనంబులు మనంబున నద్భుతంబ దియుల్లనిరి॥ ఉ॥ ఏమితపంబు జేసె నొకొ యీ ధరణీదివి
జోత్తముండు తొల్లి ల్పామున యోగివిస్ఫురమపాప్యుఁడై తనరారు నీజగ। త్స్వామి రమాధినాథుని జతల్పమునం వసియించి
యున్నవాఁ। డే మహనీయమూర్తి కెనయే మునిపుంగవు లెంతవారలుం॥ అదియునుంగాక॥ చ॥ తనపృథతల్పమందు వని
తామణియైన గమాలలానసొం। మను నెడగాదలంపక యదుప్రవరుండెదు రేగి మోదమునం। దనుకఁ గౌగిలించి యుచితక్రి
యలం బరితుష్టుఁ జేయుచుం। వినయమునం భజించె ధరణీసురుఁ డెంతటి భాగ్యవంతుఁడో॥ అయ్యవసరంబున॥ క॥ మురసం
హరుఁడు గుచేలుని। కరమునఁ గరంబు దెమల్చి కడఁకన్ మనమా। గురుగృహమున వర్తించిన। చరితములని కొన్ని నుడివి చతురత మ
రియుం॥ సీ॥ బ్రాహ్మణోత్తమ వేదపాఠకలబ్ధదక్షతఁ గలచారువంశంబువలనఁ। బరిణయంబైనట్టి భార్య సుశీలవర్తనము
లఁ దగ భవత్సదృశయగునె। తలపగ్రహమేష్ట్రసందారపుత్రామలంక సీదిత్తంబు జెందదుఁడ। దోఁపుచున్నది యేను మది
లోకసంగ్రహార్థంబు కర్మాచరణంబు సేయు। గలిమ నెంబునఁ గామమోహితులుగాకఁ। నర్థిమైఁ బిహితకర్మంబులాచరించి।
ప్రకృతిసంబంధమునఁ బాసి భవ్యనిష్ఠఁ। గిలియుండు మునగొందఱుత్తములు భువిని॥ అని మఱియునిట్లనియె॥ క॥ ఎఱుఁగుదె గురు
మందిరమున। వెఱవొప్పఁగ మనకు నెఱఁగ వెలయఁగఁ దెలుపన్। నెఱుఁగఁగవలసినయర్థము। లెఱిఁగిపరిజ్ఞానమహిమ లెఱుఁగుట లె
ల్లం॥ అనిమఱియు గురుప్రశంస సేయం దలంచి యిట్లనియె॥ గీ॥ ఆవిరియజ్ఞానతిమిరప్రదీపమగుచు। సర్వ్యయంబైన బ్రహ్మం
బు ననుభవించు। భరితసత్వుండు సత్కర్మనిరతుఁడగుచు। భూసురశ్రేష్ఠుడనఘుండు బుధనుతుండు॥ వ॥ అట్టి మహాత్ముని వలన
సకలవర్ణాశ్రమంబుల వారికి నెనుపిజ్ఞానప్రముడగు గురుండనైయుండియు గురుభజనంబు పరమధర్మ బనియాచరించి
తినది గావున॥ క॥ భూసురులకెల్ల ముఖ్యుఁడ। నై సకలాశ్రమంబులందుల నెపుడుం। ధీసుజ్ఞానప్రదుఁడన। దేశికుఁడన
నొప్పుచుంటి మధ్రుతి నెల్లెడలం॥ గీ॥ అట్టి వర్ణాశ్రమంబుల యందు వర్ణ। కుశలులగువారి నిఖిలైకగురుఁడనైన। నా మువాక్యం
బు టేభవార్ణవము పెలువ। దాఁటుదురు మత్పదాంబుజధ్యానపరులు॥ వ॥ అదియునుంగాక సకలభూతాత్మకుండ నైన। యేను

తపోవ్రతయజ్ఞదానశమదమాదులచేత సంతసింపం గురుజనంబులఁ బరభక్తి సేవించువారలం బరిణమింతునని చెప్పి మఱి
యు నిమ్మనమునకు సుందరంబున నున్నయెడ గురుపత్నీనియుక్తుల మై యింధనార్థంబడవికిం జనిన యవసరంబున॥)సీ॥ ఘుమఘు
మారావసంకులఘోరజీమూతపటలసంఛన్నాభ్రభాగమగుచుఁ। జటులఝంఝానిలోత్కటసముద్ధూతనానావిధజం
తుసంతానమగుచుఁ। జండదిగ్వేదండతుండనిభాఖండవారిధారాసారవసుధయగుచు। విద్యోతమానోగ్రవిద్యోతకిరణ
జిహ్వమ్యుత్స్ఫూర్తిచ్ఛటావిభవమగుచు। నడరి జడిగురియ నినుఁ డ స్తమింప। నాతినీరంధ్రనిబిడాంధకారమేది। సూదికాభే
ద్యమై వస్తుగోచరంబు। గానియట్లుండె మనము న వ్వానఁ దడసి॥)గీ॥ బయలు గొందియు పెనుమిట్టుపల్లములును। గహితన
హితస్థలంబు లేర్పఱుప గాక। యున్న యత్తరి మనములొండొరుల చేతు। లూతగాఁ గొని డచుచునుండ నంత॥)క॥ ఇసవిసనప్పు
డు సుడుగక। పిసరేడి వలిచేత వణఁకి పిడువక మనముల్। బసచేరు మార్గము గానక। మసలితిమంతటను నంశుమంతుఁడు ప్రొద
దున్॥)క॥ తెలతెలవారెడి వేళను। గలకలమని పలికె బక్షిగణ మెల్లెడలన్। మిలమిలని ప్రొద్దు పొడిచెను। ధగధగయను మెఱు
గు దిగ్విధానము నిండెన్॥)క॥ అప్పుడు సాందీపుని మన। యొప్పరయుచు వచ్చి వానసోఁకున నలఁతిన్। దెప్పిఱ్ఱలటఁ గని ఖేదం। బుప్ప
తిలం బలికెను కటకట యోవటులారా॥)చ॥ కటకట యిట్లు మాకొఱకుఁ గాఁ జనుదెంచి మహోగ్రవిఘ్నముల్। తఱటుపడి పీడనొందితిరి
గావున శిష్యులు మా ఋణంబు నీ। గుటకిది కారణంబు సమకూరెడి బోయి మీకుమీకు స్ఫుటధనబంధుదారబహుపుత్రవి
భూతిజయాయురున్నతుల్॥)క॥ అని గారవించి యాయన। మనలన్ దోడ్కొనుచు నాశ్రమమునకున్। జనుదెంచుట లెల్ల
నుమీ। మనమునఁ దలఁతే యంచు మఱియును బలికెన్॥)వ॥ అనఘ మన మధ్యయనంబు సేయుచు నన్యోన్యస్నేహవాత్సల్యం
బులం జేయు కృత్యంబులు మఱవవుగదా యని యివి యెల్ల నుం దలంచి యాడు మాధవు మాటలు విని యతనిం గనుంగొని కుచే
లుం డిట్లనియె॥)క॥ వనజోదర గురుమందిర। మున మనము వసించునాఁడు ముదమునఁ గావిం। పనులు లెక్కయగుల వే। వినుమవి
యిట్లుండ నిమ్ము విమలచరిత్రా॥)క॥ గురుమతి నలవఱచు త్రిజగద్గురుఁడవనం దగిన నీకు గురుఁడన దా నెం। తొరుఁ డెవ్వఁ డింత
యును నీ కరయంగ విడంబనంబులగు గాదె హరీ॥)వ॥ అని సాభిప్రాయంబుగాఁ బలికిన పలుకులు విని సమస్తభావాభిజ్ఞుం డై
న పుండరీకాక్షుండు మందస్మితవదనారవిందుం డగుచు నతనిం జూచి నీ విచ్చటికి వచ్చునప్పుడు నాయందుల భక్తిం జేసి నాకు ను
పాయంబుగా నేమి పదార్థంబు దెచ్చితి వప్పదార్థంబు లేశమాత్రంబైన నపరిమితముగా నంగీకరింతు నట్లుంగాక నీచవర్తనుండై
మద్భక్తిం దవులని మనుష్యాత్ముండు హేమాచలతుల్యంబైన పదార్థంబు నాసంగిన నదియును నా మనంబునకు సమ్మతంబు గాదు
కావున॥)క॥ దళమైన పుష్పమైనను। ఫలమైనను సలిలమైనఁ బాయని భక్తిన్। గొలిచిన జను లర్పించిన। నెలమిన్ రుచిరాన్న
ముగ నే యేను భుజింతున్॥)క॥ అని పద్మోదరుఁ డాడిన। వినయోక్తుల కాత్మ నలరి విప్రుఁడు దాఁ దె। చ్చిన యటుకులు దగ నర్పిం।
పను నేరక నోము వాంచి పలుకక యున్నన్॥)వ॥ అవ్విప్రుండు చనుదెంచిన కార్యంబు గృష్ణుండు దన దివ్యచిత్తంబున నెఱింగి యి
తండు పూర్వభవంబున నైశ్వర్యకాముండై నన్ను సేవింపఁడై నను నిక్కుచేలుండు నిజకాంతాముఖోల్లాసంబు కొఱకు నా
యొద్దకుం జనుదెంచినవాఁ డితనికి నింద్రాదులకుం బడయరాని బహుప్రకారంబులైన సంపద్విశేషంబు లీక్షణంబ యొడఁగూ
ర్పవలయు నని తలంచి యతండు జీర్ణవస్త్రంబు కొనముడిచి తెచ్చిన యయ్యటుకుల ముడియఁ గని యిది యేమి యొయ్యన న
మ్ముడియఁ దనకరకమలంబుల విడిచి యయ్యటుకులు గొన్ని పుచ్చికొని యివి యనేకలోకంబుల నన్నుఁ బరితృప్తిం బొందింపఁ
జాలు నని యప్పుడు॥)క॥ మురహరుఁడు పిడికెడటుకులు। గర మొప్పఁగ నారగించి కౌతుకమతియై। మఱియును పిడికెడు గొన
దా। తఱికి రమ యప్పుడు వట్టెఁ గమలకరకమలములన్॥)క॥ ఒప్పారఁగ నితనికి బహు। సంపద లందింప నివియ చాలును నిక భ। క్షింపగ
వలవదు త్రిజగ। త్సంపత్కర దేవదేవ సర్వాత్మ హరీ॥)వ॥ అని యిట్లు వారించిన నక్కుచేలుండు నా రాత్రి గోవిందుని మందిరం
బున నందనసహృదయానందకరంబులగు వివిధపదార్థంబుల ననుభవించి మృదులశయ్యాతలంబున నిద్రించి తనమనంబున సంద
న్నసమధికస్వర్గభోగానుభవుం గా దలంచుచు మఱునాఁ డరుణోదయంబున మేల్కని కాలోచితకృత్యంబులు దీర్చి యిందిరా
రమణుండు దన్నుఁ గొంతదవ్వనిపి యనుమంత్రితుం జేయఁ జనుచుం బుండరీకాక్షసందర్శనానందలోలాత్ముండై తనమనం
బున నిట్లనియె॥)క॥ నా పుణ్య మరయ నెట్టిదొ। యాపుణ్యనిధిం బ్రశాంతు నచ్యుతు నఖిల। వ్యాపకు బ్రహ్మణ్యు నజుం। గాపకుఁ బు
రుషోత్తమునిం బొడఁగనుఁగొంటిన్॥)సీ॥ పరికింపఁ గృపణస్వభావుండ నైనట్టి నే నెడఁ ఖిలావనీశుఁడైన। యిందిరాదేవికి నెనయం
గ సత్యశీవాసుఁడై యొప్పు నవ్వాసుదేవుఁ। డేడ నన్నర్థిమై దోడఁబుట్టినవానికై వడిఁ గౌఁగిటఁ గదియఁ జేర్చి। దైవంబుగాన

న్న భావించి నిజతల్పమున నుంచి సత్క్రియ యొప్పానరించి చారునిజవధూకరసరోజాతకలిత చామరానిలవిగతవిశ్రమునిఁ
జేసి శ్రీకుచాలిప్తచందనాంచితకరాబ్జతలములను నడుగులొత్తె వత్సలత మెఱసి॥) కావున॥) ఉ॥ శ్రీనిధి యిట్లు నన్నుఁ బచ్చ
రించి ధనంబు గవిత్తమేమి నియ్యఁడు నీవు తెంపుగా నడిగిన నెన్న దరిద్రుఁడు సంపదఁ జెందఁడై। కాన కదన్నుఁ జేరఁడని కాక శ్రితార్తి
హరుండు సత్కృపాంభోనిధి పర్వవస్తుపరిపూర్తిగా ననుఁ జేయ కుండునే॥) వ॥ అని తనమనంబున వితర్కింపుచు నిజపు
రంబు చేరం జని వనియుం గనియె॥) సీ॥ భానుచంద్రప్రభాభాసమాన స్వర్ణచంద్రకాంతోపల సౌధములును। కలకంఠ శుక నీలకంఠ
సముదంచిత మానిత కూజితోద్యానములును। ఫుల్లసితాంభోజ హల్లక కల్హార కైరవోల్లసిత కాసారములును। మణిమయ కనక
కంకణ ముఖాభరణవిభ్రాజిత దాసదాసీజనంబు। గలిగి చెలువొందు సదనంబు గాంచి విస్మయమును బొందుచు నెట్టిపు
ణ్యాత్ము మందు నిలయ మొక్కొ యపూర్వమై నెగడె మహిత వైభవోన్నత లక్ష్మీనివాసమగుచు॥) అని తలపోయుచున్నయ
వసరంబున॥) గీ॥ దివిజవనిత లబో లెడు తెరవలపుడు దాయ నేతెంచి యిందు విచ్చేయుఁ డనుచు। విమలసంగీతనృత్యవాద్యము
లు చెలఁగ। గరిమ దోడ్కొని చనిరంతిపురమునకును॥) వ॥ ఇట్లు చనుదేర నతని భార్యయైన సతీలలామంబు సదనంబున నానం
దరసమగ్నయగుచు నిట్లనియె॥) సీ॥ తనవిభు రాక ముందట గని మనమున హర్షించి వైభవంబలర మనుజ। కామినీరూపంబు గైకొ
న్నయిందిరా వనిత చందంబున నడరుచున్న। కలకంఠి తన వాలుకన్నుల క్రేవల నానంద బాష్పంబు లంకురింప। నతని పాదం
బులకాత్మలో మ్రొక్కి భావంబున నాలింగనంబు జేసె। నాథరాదేవుఁడు కుబదివ్యాంబరాభరణవిభూషితయై రతిరాజు
సాయకములగతి నొప్పు పరిచారికలు భజింప। లలిత సౌభాగ్యయగు నిజలలనఁ జూచి॥) క॥ ఆ నారీరత్నంబును। తానును వను
రాగరసమువలుకొత్తగ నిల్వ్యానందము నెంకుచు నెలఁ బ్రాని నహరిలబ్ధ వైభవోన్నతి మెఱయన్॥) సీ॥ కమనీయ పద్మరాగ
స్తంభకంబులఁ గొమరారు పటికంపు సౌధములును। మరకత వరరత్నమయ కవాటంబులఁ గీలిత హరినీల జాలకములు। దీపిత
చంద్రకాంతోపల వేదుల వందితవివిధ పద్మాసనములును। నసు హంస తూలికా తల్పంబులను హేమలాంఛిత శయన స్థలములఁ దన
రు। సమధికోత్తుంగ భద్రపీఠములపర్యంకములు। మానితోన్నత చతురంత యానములును। వలయు సద్వస్తుపరిపూర్ణ వాటికలును।
గలిగి చెలువొందు మందిరంబెలమి సొచ్చి॥) వ॥ సుఖంబున నుండి నట్టి యెడం దన మనోవికారంబులు వృడము సుండవర్తించు
చు నిర్మలంబగు తనమనంబున నిట్లనుచింతగాంబు యింత దురంతంబగు దారిద్ర్య దుఃఖార్ణవంబున మునింగియున్న నాకుం గడ
పటం గలిగిన విధంబున నిప్పుడు॥) గీ॥ ఎన్నఁ గ్రొత్తలై నయిట్టి సంపదలు నాకు బ్బు లెల్ల హరి దయావలోకనమునఁ జేసె కాదె
వలినాడు సన్నిధికరిగను నేను నరుగుటయును॥) క॥ ననునాన్య స్వాంతంబును। తనమనమునఁ గనియు నేమి కడవక ననుఁ
బొమ్మనియీ సంపదలెల్లను। నొనరఁగ నొడఁగూర్చి నన్ను నొడయని జేసెన్॥) వ॥ అట్టి పురుషోత్తముండు భక్తనిష్ఠులైన సజ్జను
లు లేశమాత్రంబగు పదార్థంబైన భక్తిపూర్వకంబుగా సమర్పించిన నది కోటి గుణితంబుగాఁ గైకొని మన్నించుటకు నిదిదృ
ష్టాంతంబుగా దేమలిన దేహుండ మనుజీర్ణాంబరుండ మననిచిత్తంబున హేయంబుగా పాటింపక నా చేసున్న యటుకులావరంబు
ననాగగించి తన్ను గృతార్థునిం జేయుట యతని నిహ్వాకుకదయ యగాదె యట్టి కారుణ్యసాగరుండైన గోవిందుని చరణారవిం
దంబుల యందుల భక్తిప్రాభవంబు గలుగుం గాక యని యప్పుండరీకాక్షుని యందుఁ బూర్వభక్తితాత్పర్యంబునం దగిలి పత్నీ
సమేతుండై నిఖిల భోగంబులయందు నాసక్తిం బొరయక రాగాదివిరహితుండును నిర్వికారుండును నై యఖిల క్రియలయం
దు ననంతుని యనంత ధ్యానసుధారసంబునం జొక్కుచు విగత బంధనుండై యపవర్గప్రాప్తి నొందె మఱియును॥) గీ॥ దేవదే
వుఁ డఖిల భావజ్ఞుఁ డాశ్రితవరదుఁడైన హరికి ధరణిసురులు దైవతములు గాన ధారుణీ విబుధుల కంటె దైవ మొకఁడు గల
డె భువిని॥) క॥ మురహరుఁ డిట్లు కుచేలునిఁ జరితార్థుని జేసినట్టి చరితము వినుస। త్పురుషులకిహపర సుఖములు। హరిభక్తియు

—— శ్రీకృష్ణుఁడు సకుటుంబముగా గ్రహణస్నానమునకు బోవుట, శ్రీ ——

యశముఁ గలుగు నవనీనాథ॥) అని మఱియుఁ బరాశర పౌత్రునకు గ్గనపౌత్రుం డిట్లనియె॥) గీ॥ దుష్టశిక్షణంబు మఱి సంహారణం
బు శిష్టరక్షణంబు పేయఁ దలఁచి భువిని మనుజుఁ డగుచుఁ బుట్టిన శ్రీకృష్ణు। విమల చరిత మెల్లవిస్తరింపు॥) అనిన శుకుం డిట్లనియె॥
సీ॥ ధరణీశ బలుఁడును సరసిజోదరుఁడు సవైభవోన్నత సుఖలీల నుండు నంత। జగము లుప్రకల్పాంతసమయమందును బోలె నృగస
హ్యమై సముద్దీప్తమగుచు। గాజిల్లు సూర్యోపరాగంబు చను దెంచు టెఱిఁగి మనుజులెల్ల వసగఁదలి। మునుజమదగ్నిరాముఁ
డు క్షత్రియుల దేహమారులుదన బలోదారుఁ డగుచు। నిజభుజాదండమండిత కఠినశిత। చటుల పంభోలియుదిర భాస్వత్కుఠా

రః మహిత నారాచనిర్భిన్న మనుజపాల। దేహనిర్ముక్త రుధిర ప్రవాహములను॥) గీ॥ పనుమడువులుగా వించె నెచట నేని। కట్టి
పావనసుక్షేత్రమున శమంత। పంచకంబునకు పుణ్యసంభ్రమము తోడ। జనిరి బలకృష్ణులును సంతసం బెలర్ప॥) వ॥ ఇట్లుని
ష్కల్మషులైన రామకృష్ణులు లోకధర్మానుపాలనవర్తనులై ద్వారకానగరరక్షణంబునకుం బ్రద్యుమ్న గద సాంబ సుచంద్ర
శుక సారణానిరుద్ధ కృతవర్మాదియోధవరులం నియమించి యక్రూర వసుదేవోగ్రసేనాదిసకల యాదవులుం గాంతాస
మేతులై స్రక్చందనాభరణవస్త్రములు ధరియించి శోభనాకారంబులతోడం బుష్పకవిమానంబులనం బోలుచు నరదంబుల
ను మేఘంబుల ననుకరించు గజంబులను మనోవేగంబులైన తురంగంబుల నెక్కి యియ్యరులం బరగెడు పురుషులు దమ్ము
సేవింపం జని యప్పుణ్యతీర్థంబులం దవగాహనంబు చేసి యుపవసించి యనంతరంబ॥) క॥ భూసురవరులకు ననుపమ। వాసోలం
కారక్షేమవసువత్నధరా। ధేను సుహితవస్తువులు। ల్లాసంబున దానమిచ్చి లాలితులగుచున్॥) క॥ పునరవగాహనములు సే।
సి నరంగా వించి బంధుయుక్తులై భోజనకృత్యంబులు దీర్చి। సదనురాగములుల్లసిల్లన్ దోప్చ బలందగన్॥) క॥ ఘనశాఖాకీర్ణ
ఘనలై। యునరత్నములు గాన రాకయెసకం బెసగన్। ననిచిన పొన్నలనీడల। ననిచిన వేడుకలనందనందన ముఖ్యుల్॥) క॥ తనరిన పు
ల్లవనవిరాసనముల నాసీనులగుచుం దత్సభాగోష్ఠిన్। జెనుపొందగ నట వసియించి। వినతోదుష్పుణ్యతీర్థసేవారతులై॥) వ॥ ము
న్నచనుదెంచియున్న యాశ్రితరమత్స్య కురు కోసలవిదర్భ సృంజయ కాంభోజ కేకయమద్ర కుంతి ఆరట్ట కేరళాదిభూప
తులును మఱియు నసంఖ్యాకులైన రాజవరులును హితులును నంద గోపాలాది గోపాలురును గోపికాజనంబులును ధర్మజానుగ
తులైన వచ్చిన భీష్మ ద్రోణ ధృతరాష్ట్ర గాంధారీ కుంతీ పాండవతద్దారనివహ సంజయ విదుర కృప కుంతిభోజ విరాట భీష్మక న
గ్నజిత్ ద్రుపద శైబ్య ధృష్టకేతు కాశీరాజ రాజ రాజన్య ఘోష పిశాలాక్ష మైథిలయుధామన్యు సుశర్మలును సపుత్రకుండైన
బాహ్లీకుండును మొదలుగా నేపలును గ్రహీస్తిరు ... లంబాజలంబృహత్సులం జేసిన వారును సంభ్రమ ముదితాత్ములై రయ్యెడ॥
క॥ ఆ రాజులు గాంచిరి నిజ। నారీయుతులగుచు నరంగి నాపరివారున్। ధీరున్ దానవహరునం। హోరిన్ గోపీమనోవిహారున్ సుందా
రున్॥) వ॥ కని యయ్యాదవుల దేవులు సేయు సముచిత పూజావిధానంబులం బరితృప్తులై యయ్యురమ సాన్నిధ్యంబు గలిగి
తదీయసంపత్ప్రభవాభిరామంబులనభిరాములై పలుసిల్లుచున్న యుగ్రసేనాదియదువృష్ణి పుంగవులం జూచి వారలతోడ నా
రాజవరులు మాధవుం బొగడ నిట్లనిరి॥) మ॥ మనశాస్త్రంబులు వారుణ ఘనముల మాంగల్యముం బొందుంబా। వనమై
యొప్పుచు నేరమా విభుని భాస్వత్పాదపంకేజ నే। చనతోయంబుల నేమహాత్ముని పదాఘ్రాతంబు వెం దేనినో। కిన ఖోసల్లున
ముక్తిహేతువగు నీకృష్ణుం డెసో చూడగన్॥) చ॥ సనక సనంద నాదిమునిసత్తములం చిత యోగదృష్టి చే। బనివడి యాత్మల న్వెద
కి పట్టన గోచరమైన మూర్తి యి। ట్లనవరతంబు మాం సనయ నాంచల గోచరుడయ్యె నట్టి దే। వుననగు పీ పుణ్యమున కాదట
నెట్టితపంబు చేసిరో॥) వ॥ నిరయస్వర్గములాశ్ర(గై కొనక దాని ర్వాణమూర్తైనయీ। హరిజూడన్ హరితోడం బల్కహరి
మేనంటన్ హరింబాడగా। హరితో నేగ సహాసనాస్తరణ శయ్యా వాసులై యుండుబల్। హరిబంధుత్వసఖిత్వముల్ గలుగు
భాగ్యం బెట్లు సిద్ధించె నో॥) గీ॥ అనుచు యాదవవృష్ణి భోజాంధకులును। హరిప్రియాలభ్ధనిఖిలార్థులగుచు నున్న। మానికి వసుది
త్తముల బలువారు బొగడి। యుపరమించిరి యంతనప్పాండు మహిషి॥) అప్పుడు॥) క॥ తనసుతులను గాంధారీ। తనయులు గా
సించు నపకృతంబులు నాత్మన్। మనమున నెరియగ నచ్చట। గనుగొనె వసుదేవు పిగతకల్మష భావున్॥) అట్లుగనుంగొని య
తనితో నిట్లనియె॥) క॥ ఓయన్న పాండుతనయులు। నీయల్లుండ్ర డవులందు నెరిమృగములలోం। బాయని యిడుములం బడగరు।
కాయత్తులగుచు మీరలరయగవలదే॥) వ॥ అని బహుప్రకారంబుల సంతాపించుచు మరియు నిట్లనియె॥) క॥ అతిబలవంతపు
విధి దాం। బ్రతికూలంబైనం గలరె బంధువులను చుర్న్। ధృతిగలగి బాష్పజలపూరితలోచనయగుచు హాయా వనిని జూచని యోర్న్॥
సీ॥ తల్లినీ కేల సంతాపింప మనమునం దలపక విధి నేలసాల సెదింతం। నఖిలనియామకుండగు సీశ్వరునిమాయ జననికాంతయుండై
నయవని సూత్ర। ధారున్ని కై వడి వగిరి నటింపంగ మనుజులు గీలుబొమ్మలు కలంప। గావున విధి సేత గడవ వర్తింపంగ దేవతలకు
నైన దకదట్లు। క్రోధదీప్తుండగు కంసుండు బాధపరప। నిలయములు తప్పి నేమ డవుల జరింప। ఘనకృపానిధి యీహరి గలగ
బట్టి నీ తమాయించిన్ల్లగ్రమ్మఱం జేరగలిగె॥) అని యాదడిలంబలుకు నవసరంబున॥) క॥ నందయశోదలు గోపక। బృందంబు
లు గోపికలును బిరిగొని పరమా। నందంబులం బసుదెందిరి। సుందరధరుం జూచు వేడ్కమనమునం బొడమన్॥) అట్లు చనుదెం
చిన॥) క॥ అతిచిర కాలసమాగమ। రతిన నిరీక్షించి వృష్ణియాదవభోజ। ప్రతతులు నెమ్మనమగ్గల। మ్మతితో నాలింగనములు నడ

పిరివడుసర్ ॥) క॥ వసుదేవుఁడు వారికిసంతసమునఁ గావించెసువిచిత్రక్రియలంతన్ । ముసలియుహరియును మ్రొక్కిరివే సనందయశోదలకునుపవినయంబెసఁగన్ ॥) వ॥ అట్లువసుస్కృతులు సనయాలింగనంబులుగావించి వినయనారవిందంబులనానందబాష్పంబులువోరుగనరలేనిస్నేహంబులచిత్తంబులునత్తమిల్ల నేమియుంబలుకకుండిరంతనయ్యశోదా దేవి రామకృష్ణులనిజాంకపీఠంబుననునిడియుస్కన్నంగిదియందిగిచెచ్చెక్కులుముద్దుగొనిశిరంబులుమూర్కొనిచుబుకంబులుపుణుకుచుపునఃపునరాలింగనంబులుగావించిపరమానందంబునంబొందుచునున్నంతఁ బదంపడి ॥) చ॥ స్థిరమతితోడరోహిణియు దేవకియుందగనందగోపునిఁ గరిఁ గనికౌఁగిలించుకొని తత్కృతులెల్లఁ దలంచియుం తిని । వరుఁడుసునీవుబంధుజనవత్సలతన్మునఁ జేయుసత్కృతుల్ । మరువగవచ్చునేతలపమాకికనెన్నటికిం గలోదరీ ॥) క॥ జననంబందిననొడలుగ । ఘనమోహముతోడఁబెంచుకతమునదమసర్ । జనకజనులుమీకగ । నానములందుపులపోయ ...రుసుముని తనయుల్ ॥) క॥ అంటినప్రేమనుపీరిన్ । గంటికిఱెప్పడ్డమైనగతిఁబెంపగ్రమా । కంటెనెనరౌనుమీ । యింటన్ వసియించియుఁజెరిన్నిరినంబుల్ ॥) వ॥ అనియిట్లు ప్రియాలాపంబులువలుకుచుండునవసరంబునగోపాలసుందరులందఱు ...కంపపులకిత హృదయలైహృదయేశ్వరుండైన గోవిందునిఁ జిరకాలసమాగముఁ డగుటం జేసియతనిఁ జూచుతలంపులుల్లంబుల వెల్లిగొనం జేరి ॥) చ॥ నళినదళాయతుఁ జూచినయనంబులు మోడ్పగఁ జాలకాత్మలం దలచితిదీయమూర్తిభావంబుదలఁపుచుఁ గౌఁగిలింపుచున్ । బులకలు మేనఁ జూమకొనంబోల్తుగుజొక్కిరి బ్రహ్మ ముఖామరనంబులఁ గనివిస్కయోగిజనముల్ బుదశింపగమాన వేశ్వరా ॥) చ॥ సొలతులభావమాత్మగనిపుల్లసరోరుహలోచనుండువారలనపుడేకతంబునసుస్నిగ్ధునితోడ్కొనిపోయియందునల్గనిబరిరంభణంబులొనరించి లసన్మహాప్రచంద్రికాకలితకపోలుఁడై పలికెఁగాంతలభక్తిచిత్తులన్ ॥) చ॥ వనజదళాయతాంబకలవత్రిషవత్సములంబయింపగా । జనితడచయ్యో దీనికిఁ గృతిఁ దగమీకాదిన ...సండడే । యిటయఃమఖైపమిమ్ములుసదరాచరజాలము మొక్క వేళఁ గూర్చునుమొక వేళఁ బాపునుమరుత్సకలతూలతృణంబులుంబలెన్ ॥) సీ॥ తరళాయతాంబకలారమహాత్మభక్తిచేతనులపుం నరుమోద్భానందదాయకంబు । బపతసోవృతదాసత్కర్మములభక్తిగలుగఁగనేనుమగానఁ గలపు । ఋషిశాప సకాదిపులల చిత్తంబులఁ బోడమనిభక్తిమీకుబుద్ధలందు । జనియించెమీపురాన్వప్తమచిత పరభాగ్యమెట్టిదోయిదిచుడుడయ్యెనింక । పటమటము గాదుమీకునెన్నటికినైన । గలుగనేరదుపునర్యసంగతముదైన । జన్మకర్మములిటమీరమున్మనీష । సుమహితధ్యానలారయో రమణులార ॥) సీ॥ అఖిలభూతములకునయులనాదిమధ్యాంత రూపైదైహికాద్య వ్యష్టిసమష్టినై న । ఘనపటాదికములకాగ్యంబులకునప్రధానకారణములైతనరునట్టి । గగనానిలానలకములంబుసుభూతపంచకంబైకృతపదయుగావెలోకంబులందుబందీరణవ్యవస్థల చేతనట్టిభూతములరీతిగగనముఖభూతసత్తాక కారణములఁ । దగినయాధారహేతుభూతంబునైన న । నాకుఁ బరమున్యుఁ డొకఁడు నెన్నంగ లేడు । పిమలమతులార మాయలు వేయునేల ॥) గీ॥ అనినఁ దెలివొంది వారు దేహాభిమానములు సమస్తంబువిడిచి యోగానలిననాభ । సకలజగదంతరాత్మ సనాతనచరిత్ర । భక్తజనమందిరాంగణపారిజాత ॥) గీ॥ ఘోరసంసారసాగరోత్తారణంబు । ధీయుతజ్ఞానయోగిహృద్ధ్యేయవస్తువగుచుజెలువొందునీపదాంబుజాత । ముదములు మాపునంబులఁదగులనీవె ॥) క॥ అని వేడినఁ గృష్ణుఁడుమనిపినుతించిగరుణించి వల్లవీజనములుగోరినయట్లనిచ్చెఁ గరుణావసనిధినప్పక్తలోకవత్సలుఁడంతన్ ॥) చ॥ స్మృతనూభవుగనెపవంబులనర్ననితుండై సపర్యలన్ । నిర్మలభక్తిమైనెడిపనీవుమ తమ్ములుబంధుకోటిసత్కర్మవరిత్రునైతనుసుఖంబులనొప్పుచునున్నవారెనా । విన్నలిఁ బాండవాగ్రజుఁ డువిమ్మనుమోవనుతోడనిట్లనున్ ॥) క॥ సరసిజనాభభవత్పద । సరసీరుహమాత్రయుంచుజనులతిసౌఖ్య । స్ఫురణంబొలుపారుచుభవపఁ జయింపరెభక్తపారిజాతమురారీ ॥) అదియునుంగాక ॥) సీ॥ సుమహితస్వప్నసుషుప్తజాగ్రతలనుమూడవస్థలఁ బాసి వాడి మిగిలి । వెలినుండులోనుండువిశ్వమై యుండువుపిశ్వంబునీయందువెలుగుచుండు । భవదీయమహిమచే బాటిల్లుభువనంబులుదయించునొక వేళనుడిగినపుడు । సంవిదాఖండసద్జానివై యొప్పుచునవిహతయోగమాయాత్మఁదనరి । మరితమాయలు నిత్యముక్తులకుంజెంద । నలవియై పెంపుదీపించుతుపంబుజాక్ష । ఘనసకృపాకరనిఖిలపికారదూర । నీకుమ్రొక్కెదగసర్వలోకైకనాథ ॥) క॥ అనివినుతించిననచ్యుతుఁ । జనపాలకబంధుమిత్రసకలజనంబుల్ । వినయముగాగిల్లిరి నెమ్మనములనానందజలధిమున్నులరగుచున్ ॥) గీ॥ అట్టియొప్పగువేళ నెయ్యంబు మెఱసి యొక్కచోటనుసంతోషయుక్తులగుచు । దానవాంతకసతులును

లక్షణ యను కృష్ణుని యష్టమభార్య - ద్రౌపదీదేవికి తన వివాహవృత్తాంతము దెలుపుట.

ద్రౌపదియును గూడి తమలోన ముచ్చటలాడుచుండె.) వ॥ అట్టియెడఁ గృష్ణకథావేశంబులు పరితోషంబున నుగ్గడింపుచు బ్రసంగవశంబున నారుక్మిణీదేవి మొదలగు శ్రీకృష్ణభార్యలం గనుంగొని పాంచాలి యిట్లనియె మిమ్మునుం బుండరీకాక్షుండు వివాహంబునఁ జేకొన్న తెఱంగు విన వేడ్కపుట్టెనని వారును దమతమ పరిణయంబుల తెఱంగు మున్ను నేనీకుం జెప్పిన విధంబున వినుపించి రంత సవిస్తరంబుగాఁ దెలియం బలుక నిమ్మద్రరాజకన్య తన వృత్తాంతంబు మానిని పాంచాలికిం జెప్పిన విధంబు మునిశుకుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె.) సీ॥ పాంచాలితో మద్రపతిసుత యిట్లను సంగీతవిద్యావిశారదుండు నారదుచేతి వీణాస్వనకలితమైనట్టి గోవిందుకథామృతంబు చెవులారఁ గ్రోలి చిత్తము తన్మయత్వంబు నొంది మోదింపుచునుండ నంత, దుహితృవత్సలుఁ డు మజ్జనకుఁడు దాని దివిని సమపాయ మొక్కటి మదిఁ దలంచి చపలనెబ్భంగి నైన గోచరము గాక వారికి భవ్యములలోన భివ్యాప్తిఁ దోఁచు మత్స్యయంత్రంబు గల్పించి మనుజులెంతవారికైనను దివ్వ మోవంగరాని, గీ॥ ధనువు పటుచండ నిష్ఠురాస్త్రంబు నచట నుంచి తగిన గంధపుష్పాక్షతలును బూజగావించి యుని యే యేచు గుణుఁడేని నిద్ధబలమున నీ చాప మెక్కుపెట్టి)క॥ ఈ సాయకంబు నారిం బోసి వెస మత్స్యయంత్రముం ధరఁ గూలన్ జేసిన శౌర్యధురీణుఁడు నా సుత వరియించు నని జనంబులు వినఁగన్ ॥) క॥ చాటించిన నవ్వార్తకుఁ బాటించి వసంభ్రమముల బాణాసనమౌర్వీటంకారవహారవ పాటిత శాత్రవులు బాహుబలసాహసుల్ ॥) క॥ సుందరతనులు దమత్సవ సందర్శనకుతుకులమితసైన్యులు భూభృన్నందనులు లేతెంచిరి జన నందితయశులు మన మద్రనగరంబునకున్ ॥) క॥ చనుదెంచిన వారికి వడ్డనకుండు విధిఁ బూజనములు సమ్మాన్యముగా వి... దివనా బాహుబలాఢ్యులు ధనువుం జేరంగ నరిగి తద్దయుఁ బ్రీతిన్ ॥ ఇట్లు దగ్గరి యద్ధనువుం గనుంగొని.) ఉ॥ కొందఱు పూనలేకఁ జనఁ గొందఱు పూనిక దల్పలేక బోఁ గొందఱు కొంత యెత్తి యది నెత్తమొక కొందఱు నోపికలేక దక్కఁగాఁ గొందఱు కొంత యెక్కిడుచుఁ గూరిన పాలకులిట్లు సిగ్గుచుఁ జెందిత లంగిపోవుచును చీమలు కేగుట నీకుఁ జెప్పనే ॥) అట్టియెడ)క॥ భీముఁడు రాధేయుఁడును దామగతి నెక్కు ద్రోచిత గసిమీనం బేమఱక దిరుగుచుంటయు దామేమియు నెఱుఁగలేక తలఁగిరి పిదపన్ ॥) క॥ అమరేంద్రతనయుఁ డమ్మత్స్యము నేయ నుపాయ మెఱిఁగి తగ నేసియు మీనము ద్రుంపలేక సిగ్గున విముఖుండై చనియెన్ తపికలుంటగుచున్ ॥) వ॥ ఇట్లు సకలరాజకుమారులుం దమతమ ప్రయత్నంబులు విఫలంబులైన ముఖారవిందంబులు ముకుళించి దైన్యంబు నవిన్నులై చూచుచున్న సమయంబున.) చ॥ సరసిజపత్రలోచనుఁడు చాపము సజ్యము చేసి యుల్లసత్స్ఫురశరిబోసి కార్ముకవిశారదుఁడై యొలరేఖ ... చరమగు మీనముం దునిమె స...రతన్ సురసిద్ధసాధ్యఖేచరజయశబ్ద మొప్పఁ జెలుచన్ గగనంబున నిండె పుష్పవర్షముల్ ॥) వ॥ అయ్యవసరంబున నేనుం బరితుష్టాంతరంగనై పరమానందపరికచవదనారవిందంబున నిందిందిరసన్నిభంబులగు చికురబృందంబులు విలసదళికఫలకంబునందు నెసఁగు లోలుక ఘర్మజలకణంబులతిరంగదపాంగ నుదగ్లకంపులు నసలుకొని సంగరకిసలయంబున నోసరించుచు మిసమిసను మెఱుంగు గములు గిరిగొనఁ గౌను వడవడవడంకనవ్వాహసనందగమనంబున ॥) చ॥ లలితపదాబ్జనూపురకలధ్వనితో దరహాసచంద్రికాకలితకపోలపాలికలఁగప్పు సువర్ణవినూత్నరత్నకుండలరుచు లొప్పఁ గంకణఝణంకృతు లింపెసలార రంగభూతలమునకేఁగు దెంచి మధుపామరసంబవు డెత్తి చూచుచున్ ॥) వ॥ నరపతులం గనుంగొని హాసంబున వారిఁ దృణీకరించి యత్కరజలచాత దివ్యమణికాంచనమాలిక నమ్మురారికంధరమున లీలమై నిడి పదంపడి నవ్య ... హారిక బరిందగిన్ని నయంబునఁ గన్నులలజ్జదేరగన్ ॥) అప్పుడు ॥) చ॥ కొలదికి మీర గానవరు గోముఖడిండిమ ... శంఖ కాహళ ... పణవానకదుందుభిపక్క కాంస్యముల్ ... మురజఝర్ఝరాదివివిధధ్వను లేపున భూనభోంతరంబులఁ జెలఁగెన్ ... కృతిన్ ॥) అంత ॥) వ॥ అమరగణంబు దోలియ ... సుధాకలశంబు గొన్న చందమున ... సమస్తశత్రువసుధావరకోటిఁ దృణీకరించియు కర ... సింహాసనంబు ... కాంచనచారురథంబు మీఁదికిన్ ॥) అప్పురథారోహణంబు చేసిన) చ॥ తురగచతుష్కముల్ ... దారకుఁ డరదము తొలుప శత్రునికరాంధతమఃపటలప్రచండభాస్కరరుచి నొప్పునట్టి నిజకార్ముకయుక్తగుణప్రఘోషసంభరితదిగంతరుండగుచుఁ బద్మదళాక్షుఁడు వోవుచుండఁగన్ ॥) వ॥ అట్టియెడ సకలరాజలోకంబును కృష్ణుని విభవంబు చూచి యోపక ... సంఖ్యాంబులగు మూఁకలు గట్టి యమ్మహాత్ముని మాహాత్మ్యంబు దెలియలేక దర్పాంధులై కడంగి.) ఉ॥ భావభవప్రసూనశరబాధితమా

నసుతై సమస్తధా। త్రీవరనందనుల్ బలువుఁ దెంపును బెంపును సొంపు నేర్పడన్। దేవకిరీటరత్నరుచిదీపితపాదసరోజు లైన రా। జీవదళాక్షుఁ డాకిరివిశృంఖలవృత్తి నతి ప్రియక్షు లై॥అంత)॥చ॥సరసిజలోచనుండు నిజశార్ఙ్గశరాసనముక్తహేమపుం। ఖరుచిరశాతసాయకనికాయములన్ రిపుకోటి నేసె సిం। ధురరిపువిక్రమ ప్రకటదోర్బలుఁ డై విలసిల్లి యొత్తె ము। స్తరచవి ఘాన్య సైన్యమును సజ్జనమాన్యము పాంచజన్యమున్॥)ఉ॥అత్తరి భూరిబాహుబలు లైన విరోధినరేశ్వరుల్ మృగ।వ్రాతము లొక్క పెట్ట మృగరాజికిఁ జేరము పై నెదిర్చిన।ట్లాతురు లై చతుర్విధసమగ్రబలంబులతోడఁ గూడిని। ర్ఘాతకళంకు డై నవవనోయజనేత్రునిఁ జుట్టుముట్టినన్॥)చ॥అలిగి యుదాంతకుండు గులిశాభశరంబుల నూత్నరత్నకుం। డలములతో శిరంబులరణన్మణినూపురరాజితోఁ బదం। బులు గటకాంగుళీయకవిభూషణచాపశరాలితోడఁ జే। తులు నిలఁ గూలఁగా విజయవాహాలియై మనువూడె వెండియున్॥)క॥హతశేషులు జో క్షాకుల। గతి మూలనిశాతపవనకాండములసము। ద్ధతి నేసె తోలి విజయో।న్నతుఁ డై నిజనగరికేఁ జనగదధరుఁ డంతన్॥)వ॥ అట్లు మహితమంగళాలంకృతంబును నతిమనోహరవిభవాభిరామంబును నగు ద్వారకానగరంబునకు నరుగుదెంచి నమ్మజ్జనకుండు ప్రియంబునఁ దోడనఁ జనుదెంచి॥)చ॥రణితవినూత్నరత్నరుచిరస్ఫుటనూపురహారకర్ణభూ। షణకటకాంగుళీయకలసత్పరిధానకిరీటతల్పవా। రణరథవాజిహేతినికరంబుల నంబరిచారికాతతిన్ బ్రణుతగుణోత్తరుండు నవపద్మదళాక్షునకిచ్చె నెమ్మితోన్॥)వ॥ ఇట్లు మహనీయతేజోనిధియై నమాధవుదయాపరిలబ్ధనిఖిలవస్తువిస్తారుండయ్యును నిజాధికారశుద్ధికొరకు మఱలం గన్యారత్నంబును వినూత్నరత్నవ్రాతంబును సమర్పించె నని భూసురగణంబులు వినుతింపమాతండ్రియైన బృహత్సేనుండు నన్నును సమస్తవస్తువులను గృష్ణునకు సమర్పించి క్రమంబున సకలయాదవులనుం బూజించి మరలి నిజపురంబునకుం జనియె నని చెప్పినఁ గుంతియుఁ గాంధారియుఁ గృష్ణయును ఖిలనృపాలకాంతాజనంబులును గోపికలుం దమతమ మనంబుల సర్వభూతాంతర్యామియు లీలామానుషవిగ్రహుండును నైనపుండరీ

——శ్రీ నారదాదిఋషులు శ్రీకృష్ణదర్శనము చేసుకొని వసుదేవుని చే క్రతువు చేయుట.——

కాక్షుచరణారవిందస్మరణానందపరవశ లై కృష్ణుం బ్రశంసించిరంత॥)చ॥బలవదరాతిమర్దనులఁ బాంశురనీలనిభప్రభాంగులన్। గలితనిజాననాంబుజవికాసజితాంచితపూర్ణచంద్రముం। డలులఁ బరేశులన్ నరవిడంబనులన్ గరుణాపయోధులన్। విలసదలంకరిష్ణుల నహీనసహిష్ణుల రామకృష్ణులన్॥) వ॥ సందర్శించుతలంపులనందఱు దమహృదయారవిందంబులన్ బ్రేమంబు సందడిగొనన ప్పుడు॥)ఉ॥ధీరమతిన్ ద్వితత్రితకదేవలసాత్యవతేయకణ్వులున్। నారదగౌతమచ్యవననారుజగార్గ్యవసిష్ఠగాలవాంగీరసకశ్యపాసితసుకీర్తిమృకండుజకుంభసంభవాం।గిరుల యాజ్ఞవల్క్యఋష్యశృంగముఖాఖిలతాపసోత్తముల్॥)వ॥ చనుదెంచిన గృష్ణుండు వారలకుఁ బ్రత్యుత్థానంబులాచరించి వివిధార్చనలు గావించి యిట్లనియె॥ సీ॥సన్మునీశ్వరులార జన్మ భాగ్యుల మై నమానుని చొప్పటసన్మతిని దేవ। నికరదృష్టాత్ములు నిరుపమయోగీంద్రు లైన మీదర్శనం బబ్బెగాదె। ధృతిమందభాగ్యులింద్రియపరతంత్రులు నైనమూఢాత్ములకనఘులార। భవదీయదర్శనస్పర్శనచింతనపాదార్చనలు దుర్లభంబు లయ్యు। నేఁడు మాకిట సులభమై నెగడె గాదె। జగతిపై తీర్థభూతులు సాధుమతులు। మిమ్ము దర్శించుటయుచాలు నెమ్మితోడ। వేఱె తీర్థంబుల వనిపై వెదక నేల॥)వ॥అదియునుం గాక నుదకమయంబులైన తీర్థంబులును మృచ్ఛిలామయంబులైన దేవగణంబులును తీర్థదేవతారూపంబులు గాకుండుట లేమి యైనన విచిరకాల సేవనార్చనలం గాని పావనంబులు సేయవు సత్పురుషులు దర్శనమాత్రంబునం బావనంబు సేయుదురని వెండియు॥)సీ॥ఆదిత్యచంద్రాగ్ని మేదినీతారాంబుమారుతాకాశవాఙ్మనములోలిఁ। బరికింపదత్తమ పాసనంబులఁ బూనితపములు చేసమర్థములు గావు। సకలార్థగోచరజ్ఞానంబుగల మహాత్మకులు ముహూర్తమాత్రమునసేవ। సేసి పావనములు సేయుదురదియునట్లుం డె ధాతుత్రయయుక్తమైన। కాయమందాత్మ బుద్ధియుఁ గామినీసు। మారులందు స్వకీయాభిమానములను। దివిరి జలమునఁ దీర్థబుద్ధియును జేయు। నట్టిమూఢుండు పశు మారుఁడనఁగ బరగు॥) వ॥ అనియివ్విధంబునం గృష్ణుం డాడిన సాభిప్రాయంబులగు వాక్యంబులు విని యమ్మునీంద్రులు విభ్రాంతహృదయులై యూరకుండి ముహూర్తమాత్రంబునకు న మ్మహాత్మునను గ్రహంబువడసి మందస్మితముఖు లై యప్పుండరీకాక్షునకిట్లనిరి దేవా నేము నుం దత్త్వవిమత్తములైన బ్రహ్మరుద్రాదులును భవదీయ మాయావిమోహితులమై యుండుము నిగూఢం బైన నీయిచ్చ చేత మమ్ము ననుగ్రహించితివి భవదీయచరిత్రంబు ననిమ్మేదినియొక్కటియయ్యును బహురూపంబులఁ గానంబడువిధంబున నీవును మొదలన్ గారణరూపంబున నేకంబయ్యును నేకరూపంబులు నై యీ జగదుత్ప

సృష్టిస్థితిలయంబులకు హేతుభూతంబ నగు నద్భుతకర్మంబులం దగిలి లీలావతారంబులు గైకొని దుష్టజననిగ్రహంబును శిష్టజనర క్షణంబునుం గావించుచుండుదువు; అదియునుం గాక వర్ణాశ్రమధర్మంబులం గీకరించి పురుషరూపంబున వేదమార్గంబు విదితంబు సేసిన బ్రహ్మరూపి వితపస్స్వాధ్యాయనియమంబుల చేత హృదయంబు పరిశుద్ధంబు గావున బ్రహ్మస్వరూపంబులైన వేదంబులందు వ్యక్తావ్యక్తస్వరూపంబు లేర్పడఁగా నుండుదువు కావున బ్రాహ్మణకులంబు నెల్ల బ్రహ్మకులాగ్రణివై రక్షించితివి; మహానుభావుండవు మాయాతీతుండవైన నిన్ను నునీ భూపాలవర్గంబును నేము దర్శింపంగంటిమి; మా జన్మవిద్యాతపోమహిమలు సుసాఫల్యంబులయ్యె; నీకు నమస్కరించెద నని బహువిధంబులఁ గృష్ణు నభినందించి యమ్మహాత్మునిచేత నామంత్రణంబులు వడసి తమతమ నివాసంబులకుం బోవం దలంచు నవసరంబున. సీ॥ అమ్మునీశ్వరులకు నానకదుందుభియు భక్తి వందనం బాచరించి। తాపసోత్తములార ధర్మతత్త్వజ్ఞులు మిమ్ము నొంచి వినుఁడు నా విన్నపంబు। సత్కర్మవితతి చేసిన నిత కర్మచయంబు వాపెడు నుపాయంబు నాకుఁ। గృప నదయాత్ములఁ జెప్పుఁ డనిన నమ్మునివరుల్ భూవర విన వసుదేవుఁ జూచి। యెలమి బలికి రఖిలయజ్ఞేశుండైన। కమలలోచనుఁ గూర్చి యాగములు సేయుఁ। గర్మమున బాయ నెట్టి దుష్కర్మమైన। నదియ ధర్మంబుగా నీ మదిఁ దలంపు॥ అదియునుం గాక॥ క॥ దేవర్షిపితృజఋణములు। భూవరముఖ వేదపాఠపుత్రుల చేతన్। వారి రిణి గాని పురుషుఁడు। పోవు నధోలోకమునకుఁ బుణ్యచ్యుతుఁడై॥ అట్లగుటం జేసి నీవును॥ క॥ వరతనయాధ్యయనంబులు। ధరియించి ఋణములు రెండుడయక ధరణీవర దేవ ఋణము సవనాచరణుఁడవై యీఁగు నిప్పు డసమ్మతి గోడన్॥ క॥ అనవుడు వసుదేవుఁడు మునివరులకు నని మొక్కి నయమున మీరలు చెప్పిన యట్లు మఖము సేసెద। ననుకరి నఖిలాదరమున మీరు నిచ్చగివలయున్॥ వ॥ అని యభ్యర్థించి యమ్మునీంద్రుల యాజకులం గావరించి యప్పుణ్యతీర్థోపాంతంబున మహేంద్రామితవైభవంబున నష్టాదశభార్యాసమేతుండై దీక్ష గైకొని యమ్మహాధ్వరంబు వేదోపదిష్టవిధిం బరిసమాప్తిం బొరిచి ఋత్విక్కాయంబుల బహుదక్షిణలం దనిపి భార్యాసమేతుండై యవభృథస్నానం బాచరించి వివిధరత్నమణిమయభూషణవిచిత్రాంబర సురభికుసుమానులేపనంబులు ధరియించి నిఖిలభూదేవముని బంధు రాజలోకంబులకు వితతసత్కారంబులం బ్రీతులం గావించిన వారును కృష్ణానుమతిని నాత్మనివాసంబులకుం జనిరంత॥ ఉ॥ ఆతరి నుగ్రసేనవసుధాధిపపంకజనాభముష్టికా। రాతులు నమ్మునిస్థిరధుర ప్రియభాషల నిప్ప వేడినన్। గౌతుకమాత్మలన్ వెలయఁగా వసియించిరి గోపగోపికా। వ్రాతముతోడ నచ్చట ధరావర నందయశోద లిమ్ములన్॥ క॥ హరి నయములహరిప్రియముల। హరి మధురాలాపములను హరికథల మనో। హర నీలఁ దగిలి నందుఁడు। నిరుపమగతి నచట మూఁడు నెలలుండె నృపా॥ చ॥ జలరుహలోచనాదియదుసత్తములం దలు సన్నిభంగులన్। గలితవిభూషణాంబరనికాయము లిచ్చి సహాకరించి వీ। ట్కొలిపిన నందముఖ్యులు ముకుందపదాబ్జమరందపానస। ల్లలితనిజాత్మషట్పదములన్ మరలింపుచు నెట్టకేలకున్॥ చనిచని॥ గీ॥ మురలి మురలి కృష్ణ మాధవ గోవింద। పద్మనాభ భక్తపారిజాత। దేవదేవ యనుచుఁ దిరిగి చూచుచు మధు। రాభిముఖ్యులగుచు నరిగిరంత॥ క॥ క్రమమున నచ్చటఁ బ్రావృ। ట్సమయంబగుటయు సుబంధుజనయాదవవర్గము లోలి

శ్రీకృష్ణబలభద్రులు మృతులయిన తమసహోదరులఁ దెచ్చి దేవకీదేవికి నొసఁగుట.

గొలువ సురగణనమితులు బలకృష్ణులాత్మనగరంబునకున్॥ వచ్చి సుఖంబుండునంత॥ సీ॥ అవనీశ యొక్కనాఁ డానకదుందుభిభార్య పద్మాక్షులుం బలభద్రులఁ దొల్లి। శరధిలోఁ జచ్చిన గురుసుతు నాభవునిని అలంగి దెచ్చిన విహీనలెల్ల। జనములు దమలోన సన్నుతుల్ సేయంగ విని తనసుతులు మృతులైన। కంసుచేత హతులై కాలునిపురి నున్న వారి నందఱఁ జూడఁ గోరి కృష్ణ। బలులకడ కేగి కన్నుల బాష్పకణము। లొలుక నో రామ రామ పిత్రుల మహాత్మ। పరమయోగిమానసమూర్తి యో మురవిభేది యిందిరానాథ యోగీశ్వరేశ కృష్ణ॥ క॥ ముగకంసచైద్యపౌండ్రక। నరక జరాతనయ యవననరనాయకులం। దురితాత్ములం బొరిగొని భూ। భరముడిపిన యట్టి మేటిబలులు దలంపన్॥ గీ॥ జననవృద్ధిక్షయసంగతి నిఖిలంబు। బొందఁ జేయు పరమపురుషులార। మీకు లీలలోటమి కనిన మ్మిన। దాన నేను పిన్నఁడు దాసులార॥ వ॥ అని యనేకభంగుల వినుతింపుచు నిట్లని యేమీరలు మహానుభావులగు మీరు తొల్లి యనేకకాలంబు చనిన క్రిందట మృతుండైన దండధరు మందిరంబున నున్న గురుకుమారుని మీ మహాప్రభావంబులు లోకంబులం బరిపూర్ణంబులై ప్రకాశింపఁ గాలుని చెంతనుండి యుడం దెచ్చి గురుదక్షిణగా నొసంగితిరి; వ్యంబున కంసునిచే హతులైన మత్పుత్రుల నందఱఁ దెచ్చి నామనంబున నున్న దుఃఖంబు నివారింపవలయు నని దేవకీదేవి ప్రార్థించిన నంద మత్తల్లి యాడిన మృదువాక్యంబుల త్యాదరంబున నాదరించి యప్పుడు బలకృష్ణులు దమ యోగ

మాయామాహాత్మ్యంబున సుతలంబునకుం జనిరట్టియెడ॥ మ॥ కనియెన్ దానవుఁ డింద్రసేనుఁడు దరత్కంజాతపుష్పేక్షణ
ద్యులన్ ఘనసారాంబుదవర్ణులన్ నిఖిలలోకైకప్రభాప్రాగ్ర్యులన్ సదనారక్షణహాలచక్రపాణులన్ సుభక్తత్రాణులన్ ని
త్యశ్రీభువనవరిష్ఠులన్ రామకృష్ణుల జయభ్రాజిష్ణులన్ జిష్ణులన్॥ చ॥ కని హితకోటితో నెదురుగా జనుదెంచి మనోనురాగ
సంజనితసముత్సాహలుండగుచుం జాగిలి మ్రొక్కి సంభ్రమకాంచనాసనములనున్నిచి చరణనారససేచనసర్వలోకపావ
నసలిలంబులౌదల ధ్రువంబుగఁ దాల్చి సుభక్తియుక్తుఁడై॥ సీ॥ సురభికాలాగరుహరిచందనేలాదిధూపంబులా విశ్వరూపకు
లకుఁ గాంచనపాత్రసంగతరత్నకర్పూరదీపంబులా జగద్దీపకులకు బాయసాపూపాన్నపక్వఫలాది నైవేద్యంబులా వేద
వేద్యులకును దనరు పీనాత్నరత్నప్రభాభాసితాభరణంబులా దైత్యహరణులకును మిలమిలని మించుతోఁ బొలుపలరు
బహువిధాంబరంబులు నీలపీతాంబరులకు సలలితకుసుమమాలికాములయ్యజానులేపనంబులు ఘనాఘననిభాంగులకును॥ వ॥ స
మర్పించి యప్పుండరీకాక్షుల చరణారవిందంబులొత్తుచు నానందబాష్పపూరంబుతోరంబుగా రోమాంచకంచుకితశరీరుం
డగుచుం దనకరకమలంబులు ఫాలభాగంబునం గదియించి యిట్లని స్తుతియించె॥ ఉ॥ ధీయుతుఁడైన మో భగవతే హరయే పర
మాత్మనే యుత్సుదాయసమస్తభక్తవరదాయ నమః పురుషోత్తమాయ కృష్ణాయ మునీంద్రవంద్యచరణాయ సురారిహ
రాయ సాంఖ్యయోగాయ సునీలభాస్వదలకాయ రథాంగధరాయ వేధసే॥ అని యభినుతించి యిట్లనియె॥ ఉ॥ రాజసతా
మసాత్త్వికులకుం గామగదానిను గానశక్యమే? కేజకళాయతాక్షమునిగేయపవిత్రచరిత్ర విస్ఫురద్రాజకళాధరాజసుర
రాజముఖామరమౌళిరత్నవిభ్రాజితపాదపీఠ భవబంధవిమోచన పద్మలోచనా॥ మ॥ మదినూహింపగ యోగివర్యులు భ
వన్మాయాలతాబద్ధులై యుక్తిం బనలేరు తాము సద్భృతిన్నే పాయ మాబోటిమాత్రముల లేరీతిం దెలుంగంబోలుదుము సద్వ్యగ్ధ
న ధీయుక్తి నీపదముల్ చేరెడి త్రోవ జూపి భవకూపంబున్ దరింపింపవే॥ ఉ॥ వైరముచేత చేదినృపవర్గము గామముచేత గోపి
కల్ మీరిన భక్తి నాశ్రితులు మిమ్ము నహర్నిశముం దనంబులం దారఁగ నీస్వరూపగుణతత్పరులై మిము బొందు కైవడిన్ భూ
రివివేకసత్త్వగుణముల్ గలదేవతలందనేర్తురే॥ క॥ కానభవత్పదపద్మధ్యానంబునఁ గాని శాస్త్రతత్త్వంబులచే గానరు
శ్రుతిసంవేద్యము నై నిభవత్పదము చిన్మయాకారహరీ॥ వ॥ దేవా యేనరుండైన నేమి శ్రద్ధాగరిష్ఠచిత్తుండై మిమ్ము సే
వింపఁ బెట్టిన మహాత్మ్యంబు విధిచోదితంబైన ప్రమాణంబువలన విముక్తుండై వర్తించునట్లుగావున యోగీశ్వరుండవైన నీవు
యాశిత్యవ్యలమైన మమ్ము నిష్పాపులం జేయుమని వినుతియించి మరియు నిట్లనియె॥ మత్తకోకిల॥ కంటిఁ గంటి భవాబ్ధిఁ దాటఁగఁ
గంటి ముక్తినిధానమున్ గంటి నీకరుణావలోకముఁ గంటి రూపముఁ బీడము గ్రంటితామరచూలులుం బొడగానగట్టి మహాత్మ
నా యుంటికిం జనుదెంచితీశ్వర యేఁ గృతార్థతఁ బొందితిన్॥ వ॥ దేవా యే నుభవద్దాసుండ నేది పంచినం జేయుమనిచ్చటికి మీ
రలు విజయంబు చేసిన కార్యంబానతీయవలయునని కరంబులు మొగిడ్చి విన్నవించిన నంతనిలిండరీకాక్షుండతని వాక్యంబులకు సం
తసిల్లి యిట్లనియె॥ సీ॥ బలిదైత్యవినుము మున్ బ్రథమయుగంబున నామరీచికి భార్యయైన యూర్ణ యనువనిత వలన నందనులా
ర్వురు సత్వవయితివారొక్కనాఁడు బ్రహ్మ తనపుత్రిపై మోహమున రతికేళి యొనరింపఁ జూచి నవ్వుటయుం గ్రోధ
మందియాసురయోనియందు బుట్టుండని ఘనశాపమిచ్చె నవ్వారిజజుండు తన్నిమిత్తమున వారు వగిలి హిరణ్యకశిపునకుం
బుట్టిరంత నా శాపసారమొనవవి గలఁ దెచ్చి యయ్యోగమాయ యుదరిదేవకిగర్భంబునందుఁ జొనుప॥ క॥ వారికొనికంసుఁ
డుదొస్తో భారిగొనె దత్పుత్రశోకమునఁ దనచిత్తం బెరియగ దేవకి వారల దర్శింపఁగఁ గోరెడు బుధగుణసాంద్రా॥
క॥ వచ్చితిమి వారిఁ గ్రమ్మఱ దెచ్చెదమని తల్లితోడ్కనఁ దీర్పఁగ నిపుడే మిచ్చటికి నీకడం బొర పొచ్చము లేకున్నవారె పో వీరన
మా॥ క॥ వీరలఁ దోకొనియిపుడే ధారుణికిన్ నేగి జననితాపము వాపన్ వీరల శాపంబంతటఁ దీరి మదీయప్రసాదధీయుతుల
గుచున్॥ క॥ పొలుపుగ సుగతిం బొందఁగఁ గలరని హరియానతిచ్చి కరుణాన్వితుఁడై బలిచే నన్నుతిఁ గొని వారలఁ దోకొని
వచ్చె నిద్ధగామండలికిన్॥ అట్లు వారలం దెచ్చి యిట్లనియె॥ క॥ కనుఁగొనుము పీరె నీనందనుల నజవయిత్రికషమపదంబున
వారిన్ ననిచినదేవకియును ఘనపుత్రస్నేహమోహకలితాత్మకయై॥ క॥ చన్నులు నిగ్గఁ జేపఁగఁ గన్నుల నానందబా
ష్పకణములు దొరుఁగన్ గ్రన్ననఁ గౌఁగిటనిడి వారిఁ గన్నన్నలు వచ్చిరనుచుఁ గౌతుకమొప్పన్॥ వ॥ అట్లు కౌఁగిటం జేర్చి నిజాం
కపీఠంబుననునిచి శిరంబులు మూర్కొని చుబుకంబులు పుణుకుచుం బ్రేమాతిశయంబున మేనఁ బులకలొలయం జన్నిచ్చిన వా
రును వైష్ణవమాయామోహితులై స్తన్యపానంబు సేసి భగవంతుండైన రథాంగపాణి యంగసంగమంబున విగతకల్మషు

త్రై విరించిశాపసాగరంబు హరిదయాకటాక్షంబను నావచేతఁ దరియించి నిజస్వరూపంబులు ధరియించి కృష్ణునకుఁ దల్లిదండ్రులకు వందనం బాచరించి గగనపథంబున నిజస్థానంబునకరిగి రంత దేవకీదేవి తనమనంబున॥ (క॥ చచ్చిన బాలురఁ గ్రమ్మఱఁ దెచ్చుట గడువిచిత్రమనుచు దేవకి మదిలో నచ్చెరువడియె వియంతయు నచ్చపుహరిమాయ గాకయని తలఁచె నృపా॥) క॥ పరమాత్ముఁ డఖిలజగదీశ్వరుఁ డగు కృష్ణుండు సేయు సత్కృత్యంబుల్ పరికింప నెన్న శక్యము లధరణీవర యనిన రాజు దాము

సుభద్రాపరిణయము.

(కనిట్లనియె॥) సీ॥ మునినాథ పార్థుండు వనజనాభుని సహోదరి సుభద్రను నేవిధమునఁ బెండ్లియయ్యె నావిధమంతయు నెయ్యంబుతోఁ గ్రమముతోఁ దెలియంగ నెఱిఁగింపు ధీవిశాల యనవుడు నవ్యాసతనయుఁ డాతనిఁ జూచి వినవయ్య నృపదేవ విభునిసుతుఁడు మునుఁ దీర్థయాత్రాసముత్సుకుండగుచు నురమణఁ బ్రభాసతీర్థమున నుండి యాతలోదరిగి తోడి నెయ్యంబు గలిమిఁ జాడగోరుచు రాముండు సుందరాంగిఁ గౌరవేంద్రునకీ సమకట్టె ననుచుఁ దనకు నెఱుఁగింప నాపురందరసుతుండు॥) వ॥ అట్లు సుభద్రాదర్శనోత్సాహంబు దనమనంబున సందడిగొనం ద్రిదండి వేషంబు ధరియించి ద్వారకాపురంబునకుం జనుదెంచి యచ్చోఁ బౌరజనంబులు భక్తిస్నేహంబుల ననిశంబుఁ బూజింప దనమనోరథసిద్ధి యగునంతకుం గనిపెట్టుకొని వాసకాలంబు చనునంత నసప్పట్టణంబున నుండు సమయంబున॥) క॥ రాముఁడు దత్పటాకృతిఁ గాముఁడు దెలియంగ లేక దగ నొకనాఁడా భూమివర తాపసుఁ బోరామింగ నియాత్మమందిరమునకుఁ దెచ్చె॥) గీ॥ తెచ్చి భిక్ష సేయ దేవేంద్రతనయుండు గుడుచుచుండి యచట గోరి మెలఁగు నసమబాణు మోహనాస్త్రంబు కైవడి వీరమోహిని నవిహారలీల॥) అట్లు సుభద్ర విహరించుచున్న సమయంబున॥) చ॥ జలరుహపత్రనేత్రు ననుసంభవ చారువధూలలామ సల్లలితవిహారవిభ్రమవిలాసము లాత్మ కువిందు సేయున బ్బలరిపునందనుండు గని భావజసాయక బాధ్యమాన విహ్వలహృదయాబ్జుఁడై నిలిపె న త్తరుణీమణియందుఁ జిత్తము॥ ఉ॥ ఆతరుణీశిరోమణియు నర్జును నర్జునచారుకీర్తివిఖ్యాతుని నింద్రనందను నకల్మషమానసుఁ గామినీమనోజాతునిఁ జూచి పుష్పశరసాయకజర్జరితాంతరంగయై భీతిలియుం డెసిగ్గుముగి పెంబును మోహము దేరి చూపులన్॥) వ॥ అట్లా నృపసత్తమ మత్తకాశినులాండోరుల చిత్తంబులు చిత్తజాయత్తంబులై కోర్కులు కత్తరింపం దాల్ములు వీడి సిగ్గునం జిట్టుముట్టాడుచున్న యంత నొక్కనాఁడు దేవతామహోత్సవనిమిత్తంబున నత్తలోదరి పురంబు వెలుపలికి నరుగుదెంచిన నర్జునుండు నుకృష్ణవసుదేవదేవకీదేవుల యనుమతంబు వడసి తానునుం దోడనచని యప్పుడు॥) సీ॥ సాంద్రశరచ్చంద్రచంద్రికాస్ఫూర్తిచే రాజిల్లు పూర్ణిమారజని వోలెఁ బూర్ణేందుబింబావతీర్ణమై యిలమీఁద భాసిల్లు హరిణిడింభంబు వోలె సులలిత మేఘమండలము మనెడబాసి వసుధఁ గ్రుమ్మరు తటిద్వల్లి వోలె మాణిక్యరచిత సన్నిహిత చైతన్యంబు నొందిన పుత్తడిబొమ్మ వోలె లలితవిభ్రమరుచికళాలక్షణములఁ బొసగ రూపైన శృంగారరసము వోలె నర్తించుచున్న పద్మాయతాక్షిఁ బ్రకటసద్గుణభద్ర సుభద్రఁ జూచి॥) వ॥ అప్పుడు వాఁ డాయం జని యరదంబు పై నిడికొని పోవుచుండఁ గనుంగొని యదుబలంబులు మదంబున నంటం దాకిన నప్పుడయ్యాఖండలనందనుండు ప్రచండగాండీవకోదండవిర్ముక్తకాండంబులం గూలించి యఖండబాహాదండవిజయప్రకాండుండై కాండవప్రస్థపురంబున కరిగెనట బలభద్రుండవ్వార్తవిని విలయసమయసమీరసఖుని కైవడిం బటుకోపభీషణాకారుండై క్రోధించినం గని కృష్ణుండు మొదలైన బంధుజనంబు లతనిచరణంబులకుం బ్రణమిల్లి మృదుమధురభాషణంబుల ననునయించి యొడంబడునట్లుగా నాడిన నతండును సంతుష్టుండై మనంబునఁ గలంక దేరి యప్పుడు॥) క॥ కరులం దేరుల నుత్తమహరులన్ మణిహేమభూషణాంబరభృత్యోత్కరదాసికాజనంబుల । నరణముఁ దగనిచ్చి వంపె ననుజకుఁ బ్రీతి॥) వ॥ ఇట్లు కృష్ణున కభిమతంబుగా నర్జునసుభద్రల కరణం బిచ్చి పంపె నని చెప్పి శుకయోగీంద్రుండు మరియు నిట్లనియె॥

శ్రీకృష్ణుఁడు ఋషిసమేతుండై మిథిలానగరమునకుఁ బోవుట.

సీ॥ నరనాథ విను భువనప్రసిద్ధంబుగ దీపించునట్టి విదేహదేశ ముంబు భూకాంతకు నాననదర్పణంబనఁ దనర్చిన మిథిలనాఁ బురమునఁ గలఁడు శ్రీహరిపాదకంజాతభక్తుండు గళితరాగాదివికారుఁ డమలచరితుఁ డక్రోధుండు శాంతుండు నిగమార్థకోవిదుఁ డగు శ్రుతదేవుఁ డనెడి భూసురోత్తముఁ డనయంబు చ్ఛాసమాగతంబు తుషమైన హేమశైలంబు గాఁ దలచి పరితోషమందుచుఁ దగ గృహస్థధర్మమున నుండె సముచితకర్ముఁ డగుచు॥) ఉ॥ ఆపురి నేలువాఁడు బహులాశ్వుఁడనా నుతికెక్కినట్టి భూమిపతి యాఢ్య రామరుని నీతిని నిష్కలుషాంతరంగుఁడై మేపనులందు ధర్మగతి నేమరక ర్థిఁ జరించుచుండె లక్ష్మీపతి వారి

పైఁ గరుణఁ జేసి ప్రసన్నముఖాంబుజాతుఁడై॥ వ॥ అట్లు కృష్ణుండు వారలం జూచు వేడ్క నిజస్యందనారూఢుండై నారదవా
మదేవాత్రికృష్ణద్వైపాయనాసితరోమశారుణదివిజగురుకణ్వమైత్రేయచ్యవనులు నేనును మొదలయిన మునులనుగ
మింపఁ జనుచుండఁ దద్దేశనివాసులగు నానర్తక-ధన్వ-కురు-జాంగల-కొంకణ-మత్స్య-పాంచాల-కుంతల-మధు-కేకయ-
కోసలాదిభూవరులు వివిధవస్తుప్రచయంబులు గానుకలిచ్చి సేవింప గ్రహమధ్యగతుండై దీపించు సూర్యునిం బోలి యప్పుం
డరీకాక్షుండు మందస్మితవదనారవిందుండగుచు వారలం గరుణార్ద్రదృష్టిం జూచి యోగక్షేమంబు లరసి సాదరంబగు భాష
ణంబుల నాదరింపుచుం గొన్ని ప్రయాణంబులం జని విదేహనగరంబు డాయుటయు నా బహుళాశ్వుం డమ్మాధవు రాకవి
ని మానంబున హర్షింపుచు వివిధపదార్థంబులు గానుకలుగాఁ గొనితానును శ్రుతదేవుండను మహీసురుండును నెదురుగా జను
దెంచి యప్పుడు॥ ఉ॥ ఆ మునికోటికి న్వినయమారగ వందనమాచరించి యా తామరసాభలోచనుఁ డుదారచరిత్రుఁడు పాప
గోత్రసుత్రాముఁడు భక్తలోకశుభదాయకుఁడైన రమేశు సన్మునిస్తోముని పాదపద్మములు సోఁకఁ గ్రమ్మొక్కి వినమ్రులై తగన్॥
చ॥ కరములు మోడ్చి యో పరమకారుణికోత్తమ నీవు నీ మునీశ్వరులు నుమద్గృహంబునకు వచ్చి మముం గృప చేసి యిచ్చటన్
గరమనురక్తిఁ బూజనలు గైకొనుఁడంచు నుతించి వేడ నా హరి మనమందు వారి ప్రియంబుల కెంతయు బ్రమోదమందుచున్॥
చ॥ శిరము గవారి యిష్టములు దీర్పఁదలంచి మురాసురారి యొం డొరుల నెఱుంగకుండ మునియూథము దానును నేగి వారి మం
దిరముల కేక కాలమున ధీరత నా ధరణీవరుండు వారిగుహ దళాయతాక్షు మునిబృందములం గనకాసనంబులన్॥ సీ॥ కూ
ర్చుండ నియమించి కోమరారు కాంచనకలధౌతకలశోదకముల చేతఁ బాదముల్ గడిగి తత్పావనజలములు దానును సతియు
బాంధవజనంబు గరమర్థి నిజమస్తకంబుల ధరియించి వివిధార్చనములు సద్విధి నొనర్చి మణిభూషణాంబరమాల్యానులేపన
రాజితధూపదీపరాజనములు భక్తిఁ గావించి పరిమృష్టబహువిధాన్న పాయసాపూపపరిపక్వఫలములోలి నారగింపఁగఁ జే
సి కర్పూరమిళిత లలితతాంబూలములు నెయ్యమలర నొసఁగి॥ వ॥ ఇట్లు సమర్పించిన యనంతరంబ యమ్మిథిలేశ్వరుండైన జ
నకుండు పరమానందంబు నొంది॥ చ॥ హరిపదపద్మయుగ్మము నిజాంకతలంబునఁ జేర్చి యొత్తుచుం బురుషవరేణ్య యీ నిఖి
లభూతగణావలి యాత్మలందును స్థిరమతిఁ గర్మసాక్షివి సుధీవర నీపదభక్తకోటితో నరయ రమాహినాథచతురాస్యులు బో
లరటందు రెప్పుడున్॥ వ॥ అట్టి లోకవిదితంబైన భవద్వాక్యంబు నిక్కంబుగా భవదీయపాదారవిందంబులందు నొకానొక
వేళ లేశమాత్రధ్యానంబుగల నా గృహంబునకు కించనుండని చిత్తంబునందలంపక భక్తవాత్సల్యుండవగుటం జేసి విజయము
చేసితిరి భవత్పాదపంకేరుహధ్యానసేవారతిం బగిలిన మహాత్ములు ద్వద్ధ్యానంబులు వదలం జాలుమ రే నిరంతరంబును శాం
తచిత్తులై నిష్కించనులై యోగీంద్రులై నీవలనం గోరికెగలవారలకు నిన్నె యొసఁగిత్తువుగదా యని వేఁడియు నిట్లనియె॥ గీ॥ కృ
ష్ణ పరమాత్మ యదుకులక్షీరవార్ధిశశాంకచంద్రమ దేవకీపుత్ర సుజనవినుత నారాయణాచ్యుత వేదవేద్య భక్తజనపోషపరి
తోషపరమపురుష॥ ఉ॥ శ్రీపురుషోత్తమాఖ్య యదుసింహకిశోరక భక్తలోకరక్షాపరతంత్ర నీవు మునిసంఘము గొన్ని ది
నంబులుండవే నీపదపద్మరేణువులు నెమ్మి మదీయగృహంబు సోకినన్ దాపసవంద్య యే నిపుడు ధన్యుఁడనయ్యెదఁ గాదె మా
ధవా॥ వ॥ అని యభ్యర్థించిన నంబ్రసన్నుండై యప్పుండరీకాక్షుండు నిమికులప్రదీపకుండైన జనకచక్రవర్తిం గరుణించి య
మ్మిథిలానగరంబునఁ బౌరజనంబులకు నున్నతశోభనంబులు గావించుచుం గొన్ని దినంబులుండె నంత॥ సీ॥ శ్రుతదేవుండును
మోదియై మునిజనస్తోమంబుతో నిందిరాపతిఁ దోకొంచు నిజాలయంబునకు నెప్పన్నెగి యచ్చోట సమ్మతిదర్భాస్తరణంబుల
నుచితసన్యస్తానపాణీయుఁడై సతియుం దానుఁ బదాబ్జముల్గడిగి చంచద్భక్తిఁ దత్తోయముల్॥ చ॥ శిరములఁ దాల్చి నవ్యతుల
సీదళదామకుశప్రసూనవిస్ఫురదరవిందమాలికలఁ బూజ యొనర్చి గృహాంధకూపసంచరణుఁడనైన నాకడకుఁ జక్రి దనం
త నెవచ్చునట్టి సుస్థిరమతి మున్న నేతపము జేసితినంచు సంతసింపుచున్॥ గీ॥ మాఱియుఁ దత్పాదతీర్థంబు మందిరమునఁ గల
యఁజిలికించి సంప్రీతిఁ గడలుకొనఁగ బత్రఫలపుష్పతోయముల్ భక్తి నొసఁగి హరి మురాంతకమూర్తి నిజాత్మ నిలిపి॥ గీ॥ మా
నితంబగు విశ్వనిధానమూర్తి యైన కృష్ణుండు తనయింట నారగించె వనమనోరథసిద్ధి యయ్యెదనకునచ్చె ననుచుఁ బైపుట్టము
ల్లార్చి యాడుచుండె॥ చ॥ తరుణియుఁ దానుఁ బుత్రులుపదం పడి కృష్ణు భజింపుచుండ దచ్చరణములంకపీఠమునఁ జాచి నమె
ల్లన నొత్తుచున్ రమావరుఁ గనిపల్లె భక్తజనవత్సలమామక భాగ్యమెట్టిదో హర చతురాస్యులున్నెఱుఁగనట్టి నినుం గనుగొం
టి నెమ్మితోన్॥ క॥ మునియోగిమానసస్ఫుట వనజంబుల నెల్లప్రొద్దు వసియించు భవద్ఘనదివ్యమూర్తి నాలోచనగోచరమ

త్యోగాదిసర్వాత్మహరీ॥) వ॥ దేవా నీసచ్చరిత్రంబులు గర్ణరసాయనంబులుగా నాకర్ణింపుచు నీకుం బూజలొనర్పుచు నీచర
ణారవిందంబులకు వందనంబు సేయుచు నీదివ్యనామసంకీర్తనంబు సేయుచుం దమశరీరంబులు భవదధీనంబులుగా మెలంగు
నిర్మలబోధాత్ము లగువారిచిత్తంబులను దర్పణంబులం గానంబడుచుండువు కర్మవిక్షిప్తచిత్తులైన వారిహృదయంబులనుండి
యు కూరగుండవగుదువని మఱియు నిట్లనియె ॥) సీ॥ నీకు మ్రొక్కెద గృష్ణ నిగమాంతసంవేద్య లోకరక్షణ భక్తలోకవర
ద! నీపాదసేవ నా కిరతు నీ నన్ను నేపని బంపెదా నర్మ్మనిన గృష్ణ! చెలనవ్వు మోమున జెలువొందు నావిప్రకరమాత్మ కర
మున గదియ జేర్చి! పాటించి యతనితో బలికె ద పశ్మక్తి వరలిన యమ్మునివర్య్యు లెపుడు! తనపదాంబుజ రేణువితానములు
ను! తగు లలోకంబుల ను బవిత్రంబు సేయు! వారనను గూడి యెప్పుడు వలయు నెడల! కరుగుదెంతు రుని భాగ్య గరిమ నిటకు॥
వ॥ చను దెంచి పుణ్యస్థలంబులును విప్రులును దేవతలును సంస్పర్శ దర్శనార్చనంబులం బ్రాణులను సమస్త కిల్బిషంబులం
బాయం జేయు మఱదియునుం గాక బ్రాహ్మణుండు జననమాత్రంబున జీవకోటి యందు ఘనుం డై యుండు జపతపోధ్యానా
ధ్యయనాధ్యాత్మ లం జతురుం డై నత్కార్మ్యాశ్రయుండయ్యె నేని యతం డుత్తముం డయి వెలుంగు నతనిం జెప్ప నేలనని మఱి
యు నిట్లనియె॥) క॥ నా మదివిప్రుల పై గల! ప్రేమము నాతనువు నందు బెట్టనికతన! భూమీసురుల హ్మా నీ! పీయిను మలంబూ
జ సేయు మిద్ధచరిత్రా॥) క॥ ఇదియే నాకిష్టము నను! బదివేల విధంబులాల యి భజియించిన నా! మదికింపగునటు గావున! వక
లని భక్తి భజింపు వసుధామరుల॥) క॥ అని సర్వలోకగురుఁ డగు! వనజోదరుఁ డానతిచ్చు వాక్యంబుల జా! డనె భూమీసు
రుఁ డమ్ముని! జనులకు పష్ట క్తి బూజ సలిపెడి వగుసర॥) చ॥ వినయగ గృష్ణుఁ డంత మిథిలేశ్వర భూసురుల గృపావలో! కన
ములయన్న మూనసుభగస్థితి బొందగ జేసి వారిపీ! డ్గానిరద మెకలి దివ్యమునికోటియుఁ దానును వచ్చె గ్రమ్మఱ! జనవర

———— శ్రుతిగీతలను పరమతత్వార్థప్రతిపాదకమైనపుగాత నెఱిఁగ సకద ————

మోక్షకంబు కుశస్థలికిం బ్రసన్నాంతరంగుఁ డై॥) వ॥ అని చెప్పిన బాదరాయణికి నభిమన్యునందనుం డిట్లనియె మునీంద్రా ఘట
పటాదివస్తుజాతంబు భంగిని నిర్దేశింపనర్హంబు గాక సత్వాది గుణశూన్యం బైన బ్రహ్మంబునందు సత్వాదిగుణగోచరంబు లైన వే
దంబు లేప్రకారంబున బ్రవర్తించు నట్టి చందంబు నాకెఱిగింపు మనిన భూవరునకు మునివరుం డిట్లనియె సకలచేతనాచేతనాంత
ర్యామి యైన సర్వేశ్వరుండు సర్వశబ్దవాచ్యుండు గావున సకల జంతునివహంబులకు బుద్ధీంద్రియమనః ప్రాణ శరీరంబులను సృ
జియించి చేతనవర్గంబునకు జ్ఞానప్రదుండు గాన సకలనిగమసమూహంబులును తత్స్వరూపగుణవైభవ ప్రతిపాదకంబులుగా
వున ముఖ్యం బై ప్రవర్తించు శ్రుతిస్తోత్రంబు పనిషత్తుల్యంబు నానేక పూర్వఋషిపరంపరాయాతంబును నైనదీనిని శ్రద్ధా
యుక్తుం డై యెవ్వండను సంధించు నతనికి మోక్షంబు సులభంబు దీనికి నారాయణాఖ్యానంబను నొక్క యుపాఖ్యానంబు గలదు
వినుపింతు నాకర్ణింపుము భగవత్ప్రియుం డైన నారదుం డొక్కనాఁడు నారాయణాశ్రమంబునకుం జని ఋషిగణసమేతుం డైన
నారాయణఋషిం గనుంగొని నీవు నన్నడిగినట్ల నారదుం డమ్మహాత్ముని నడిగిన నతం డమ్మునికి నీయర్థంబు శ్వేతద్వీపవాసు
లయిన సనక సనందనాది దివ్యయోగీంద్రులు ప్రశ్నచేసిన వారలకు సనందనుండు సెప్పిన ప్రకారంబు నీకెఱింగించెదనని చె
ప్పం దొడంగె శయానుం డైన రాజశ్రేష్ఠునిం దత్పరాక్రమపక్షపాతాదిచిహ్నంబులు నుతియించు వందిజనంబుల చందంబున జ
గదవసానసమయంబున ననేకశక్తియుతుం డై యోగనిద్రావశుం డైన సర్వేశ్వరుని వేదంబులు స్తోత్రంబు సేయు విధంబు నా
రాయణుండు నారదునకుం జెప్పిన తెఱంగు నవినువ నియిట్లనియె॥) సీ॥ జయజయ హరి దేవ సకలజంతువులకు జ్ఞానప్రదుండ
వు గాన వారి! వలన దోషంబులు గలిగిన సుగుణసంతానంబు గా బరిజ్ఞానశక్తి! ముఖ్య షడ్గుణ పరిపూర్ణత జేసి మాయాత్మావశి
ష్టుఁడవగుచుఁ గార్య! కారణాత్మకుఁడవై గణగిచరింపుచున్న నీయందు బగు మోగుహాత్మ! ఈవిరియామ్నాయములు ప్రవ
ర్తించుగాన! బ్రకట త్రిగుణాత్మకం బైన ప్రకృతితోడ! యోగమింతయు మాన్ప వే యోగివమాన! సాంబుజాత మధువ్రతయ
నినుతించి॥) అదియునుం గాక॥) సీ॥ పరమవిజ్ఞానసంపన్ను లైనట్టి యోగీంద్రులు సుహితనిస్తంద్రలీల! బరిదృశ్యమానమై
భాసిల్లు నిమ్మహీపర్వతముఖర ప్రపంచమెల్ల! బ్రకట బ్రహ్మస్వరూపము గాగ దెలియుదు రెమ్మి నీవును జగద్విలయ వేళ!
నవశిష్టుఁడవు గాన ననఘ నీయందు నీవిపుల విశ్వోదయ విలయములగు! ఘటశరావాదులగు మృద్వికారములు మృ! దాత్మకం
బైనయట్లు పద్మాయతాక్ష! తవిలి కారణరూపంబు డాల్చి లీల! గణగి నీయందు బుద్ధి వాక్కర్మములను॥) క॥ అలవడ జేయుచు
నుందురు! బలుకొని యిల బెట్టబడిన పదవిన్యాసం! బులపతన కారణములుగ! నలవుగ సేవింపుచు నుగ్రతార్థుల రగుచు॥) క॥

లీలం బ్రాకృతపూరుష! కాలాదికనిఖిలమగుజగంబులకెల్లన్। మాలిన్యనివారకమగు। నీలలితకథాసుధాబ్ధి నింగ్రుంకితాగా॥) చ॥ భరితనిదాఘతప్తుఁ డగుపాంథుఁడు శీతలవారి గ్రుంకి మున్కరమగు తాలముఁ దోఁచుకైవడి సంసరణోగ్రతాపము। స్వైరవునఁ బాయుచుండు దురునిన్ను భజించు మహాత్మకుల్ జరా। మరణమనోగుణంబులఁ గ్రమంబునఁ బాయుట సెప్ప నేటికిన్॥) అదియునుం గాక॥) సీ॥ అనయంబు దేహినిత్యానిత్యసద్విలక్షణమునఁ బంచకోశవ్యవస్థ। లనువృద్ధిఁ బొరయుచు నంచులోపలనున్న ప్రాణాదిబుద్ధివిజ్ఞానమయము। లను చతుష్కోశంబులవ్వల వెలుఁగొందు నానందమయుఁడవు గాన దేవ। సురుచిరస్వప్రకాశుఁడవు నీపరిగ్రహము గల్గుటఁ జేసి కాదె ప్రకృతి। మహదహంకారపంచతన్మాత్రగగన। పవనతేజోంబుభూభూతపంచకాది। కలితతత్వంబు బ్రహ్మాండకార్యకరణ। ములను నెపుడు సమర్థంబులగుట జేసి॥) క॥ నోరి శరీరులు భవదను। సారంబున నిహపరైకసౌఖ్యంబులఁ జెంది పారగనందుచునుందురు। ధీగజనోత్తములనంగ దివిజారిహరా॥) గీ॥ నిన్ను ననుసరింప నేరని కుజనులు। పవనపూర్ణచర్మభస్త్రి సమితి। నూర్పు లెత్తిఁ జేయుచుందు రుచ్ఛ్వసనంబులు। బలసి యాత్మభేదభజనులగుచు॥ సీ॥ దేవ కొందఱు మహాత్ములు దృక్కులై సత్త్వమహాత్మకులు దరస్థులై నవఘ్ని। గా మదిఁ దలఁతురు గై కొని మఱికొందఱారుణులను సేరన మరుబు ఋషులు। లీలసుషుమ్నానాడీమార్గగతుఁడవై హృత్ప్రదేశమునఁ జరింపుచున్న। రుచిరదేహాకాశరూపిగా భావింతురట్టిహృత్పద్మంబు నందు వెడలి। వితతమూర్ధన్యనాసికాగతులనోలి। బ్రహ్మరంధ్రంబుఁ బ్రాపించి పరమపురుష। సుమహితానందమయపరంజ్యోతి యైన। యీశునినుఁ బొంది మరి పుట్టరిలన హీశ॥) వ॥ మరియు వివిధకాష్ఠాంతర్గతుండైన వాయుసఖుండు దదతదోషంబునం బొరయక నిత్యశుద్ధుండై తరతమభావంబున వర్తించు చందంబున స్వసంకల్పకృతంబులైన విచిత్రశరీరంబులయందు నంతర్యామివై ప్రవేశించి తత్తద్విచిత్రయోనిగతంబైన హేయంబును బొరయక సకలాత్మకంబై యేకరసంబై బ్రహ్మంబైన నిన్ను నైహికాముష్మికఫలసంగమంబు లేక విగతరజోగుణంబులందగిలి కొందఱు భజియింపుచుండుదురు గదియునుం గాక దేవా భవదీయసంకల్పాధీనంబులైన శరీరంబులనుం బ్రవేశించియున్న జీవసమూహంబు నీకు శేషభూతంబని తెలిసికొని కొందఱు భవనివారకంబైన శ్రీమత్త్వచ్చరణారవిందంబులు సేవించి కృతార్థులగుదురు మరియును॥) సీ॥ అనఘ దుర్గమమైన యాత్మతత్త్వంబు ప్రవర్తించుకొరకు దివ్యంబులైన। యంచితరాజకృష్ణాఖ్యావతారముల్ భజియించియున్న నీభవ్యచరిత। మను సుధాంభోనిధి నవగాహనము సేసి విశ్రాంతచిత్తులై వెలయుచుండి। మోక్షంబు బుద్ధిన పేక్షింప నొల్లరు మరియుఁ గొందఱు భవచ్చరణపంక। జములు దగిలి ధన్యాత్ములై సహవాసులవ మనోజ్ఞ భాగవతజనముల। నెనరువాగు ప్రకటయోగిజనాప్తులై యట్టి ముక్తిఁ గోరరాత్మల దయ॥) ఉ॥ కొందఱు నీశరీరములకుం జరితభక్తి భవద్వశంబులై। జెందగ నీపదాబ్జములు సేరి భజింపుచుఁ దత్సుఖాత్ములై। యుందురు కొందఱీ తనువుఁ గోలి ధరించి భవత్పదాబ్జముల్। పొందఁగఁ గొల్వ లేక నిలఁ బుట్టుచుఁ జచ్చుచునుందురవ్యయా॥) చ॥ యమనియమాదియోగమహాత్ములైన మునీంద్రులున్ విరోధమునఁ దలంచు దైత్యవసుధావరముఖ్యులు పుష్పశరప్రభో। గములను నెప్పు బాహువులు గల్గిన నిన్ను భజించు గోపికల్। క్రమమున నే మునుల్ సరియ కా మెభవత్కృపకంబు జొందరా॥) మ॥ అరవిందాక్ష భవత్స్వరూపములు ప్రత్యక్షంబునం గాన నెవ్వరికిం బోలదు శాస్త్రగోచరుఁడవైన వర్తింపు నీసృష్టి ముఖ్యులు। ధరసర్వజ్ఞుఁడవైన నీవలన నీధాత్రాద్యమర్త్యుల్ జనించి చిరినిన్నంతకమున్నె యుంగఁ గల మేదింతింప నేనచ్యుతా॥) వ॥ అట్టి నిన్ను నంబరమాణుకారణవాదులైన కణ్వ గౌతమాములును ప్రకృతికారణవాదులైన సాంఖ్యులును దేహాత్మవాదులైన బౌద్ధులును వివిధంబులైన కుతర్కంబుల చేతం బరస్పరావ్యాహతంబులైన మతంబులు దమతమకుతర్కవాదంబుల సమర్థింపుచు నిన్నుం దెలియలేరు మహాభాగ్యవంతులైన యోగీంద్రులకు నీవు ప్రత్యక్షుండవైన నివియన్నియు నసత్యంబులని కానవచ్చు వేఁడియుఁ గొందఱీ చరాచరవస్తుజాతంబులకు నంతర్యామివై సర్వంబు నీవయగుటం దెలియలేక ననిత్యంబనియు నువిపరీతబుద్ధిం దెలియుదురు గాని భవదీయదివ్యతత్త్వంబు నిక్కంబుగఁ దెలియ నేరరు కొందఱు జగత్కారణుండవు గాన జగద్రూపకుండవైన నిన్నుం గటకమకుటకర్ణికాదివివిధభూషణభేదంబులం గనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించు చందంబున జగద్వికారానుగతుండవయ్యు నఖిలహేయప్రత్యనీకకల్యాణగుణాత్మకుండవై యుండుదువని యాత్మవిదులైనవారు దెలియుదురదియునుం గాక॥) మ॥ వనజాతాక్ష భవత్పదాబ్జయుగసేవానక్తులైనట్టియా। జనముల్ మృత్యుశిరంబు దన్ని ఘనసంసారాంబుధిన్ దాటి పావనులై లోకములం బునీతములుగా వర్తింపుచున్నిత్యశో। భనమై యొప్పెడి ముక్తిఁ బొందుదురు శుంభద్వైభవోపేతలై॥) మ॥ మిముసద్భక్తిభజింపనొల్లకిలదు

త్స్వేచ్ఛఁ బ్రవర్తించు నీచరిత్రము నేర్పునం బశుల(బాశశ్రేణి బంధించుచం। డమునఁ బెక్కగు నామరూపములచే తఁ గట్టిబంధించి ముగ్ధ సంసారపయోధిఁ ద్రోచి వుదురంతకంజాతపత్త్రేక్షణా॥) వ॥ దేవా! కర్మమూలంబులైన పాణిపాదంబులు లేనివాఁడవయ్యును స్వతంత్రుండవు బ్రహ్మాదులు భవత్పరతంత్రులై యుండుదురు స్థిరచరరూపంబులుం గల చేతనకోట్లకు నీవు సర్వవిధినియంతవు కావున నీకృపావలోకనంబు గలవారికి మోక్షంబు కరస్థితంబై యుండు భవత్కృపావలోకనంబు లేనికష్టాత్ములు నష్టాత్ములై మర్త్యతిర్యగాదులుగా జీవులు దేవతిర్యఙ్మనుష్యస్థావరాది శరీరంబులు సొచ్చి యణురూపులై యుండెదరు మనుజీవులు నీవుమవుడదంతరాత్మవగుచు నరియును। క॥ మఁదల బోయగ జలబుద్బుదములు తఱచఁ బుట్టిపోవు పోలికె గలయియాత్రిదశాదిదేహములలో వదలక వర్తించు నాత్మవర్గము గోరిన॥) గీ॥ ప్రళయవేళ నీవు భరియించుచు వంతకుఁ గారణంబవగుట గమలనాభ! భక్తపారిజాతభవ నూరితిమిర వి। నేశ! మష్ట నైశ్య నాశకృష్ణ॥) చ॥ అనఘ జితేంద్రియస్ఫురణులయ్యు సుజంచలమై న మానసం। బను తురగంబు బోధసహిత స్మృతి వివేకఘనూరి సాటన। ల్లనఁగదియంగఁ బట్టనుదలంపుచు ముక్తిసపాయలాభ మే! యనువుర లేమికిం దగలరొం దెదు నాత్ములు పెంపు తొలఁగఁ॥) చ॥ గురుపదపంకజాతములు గొల్వని వారలు వోన వాట్టని! సరణ పఁగర్ణధార రహితంబగు నావ నను గ్రహించు బే! హరి గతిభూరి దుస్తర భవాంబుధిలోన మునుంగుచుందురు! బురుహాదిళౌర్యసునిత్య పరిపూర్ణుండవై తనరారు సన్న గిరి॥) గీ॥ పుత్త్ర దారగృహక్షేత్ర భూరివిషయ! ఘనసుఖాస్పదుండగుచు నేమనుజుండ నని! నస్థిభజియించువాఁడు భవాబ్ధిలోన। జెందియె నన్నాళ్లకును దరిఁ జేర లేఁడు॥) సీ॥ జగతిపైఁ గల తీర్థసాధనంబుల నెల్లఁ బుణ్యానువర్తన స్ఫురితులగుచు! బాలించి నీయందు బద్ధమత్సరములు లేక భక్తామరానోకహంబు! నగు భవత్పాదాబ్జయుగళంబు సేవించి భవపాశముల నెల్లఁ బాఱఁద్రోలి। సమమతులై యుపృచ్ఛాలాభతుష్ట మేధసులు గాంగైకొని సాధులగుచు! పాపఁ ధ్వంబుగల మహాభాగవతజనోత్తమోత్తములైనట్టి యోగివరుల। వారకెన్నఁడు సేవించువారు పొందు(బ్రవిమలానందమయ మోక్షపదము నరియు॥) వ॥ సత్త్వైకప్రకృతి వలన నుత్పన్నంబైనయీజగత్తు సత్తుగావలయునదియెట్లని నంగనర్కోత్పన్నంబులైన భూషణంబులు సకనుయంబులై కానంబడుచందంబున నని సాంఖ్యులు చెప్పెడి నియదై వ్రతవాదియిట్లను నెయ్యది యుత్పన్నంబు గాదది యుసత్తుగాదను వ్యతిరేకవ్యాప్తి నియమంబు నిత్యసత్యంబైన బ్రహ్మంబునందుఁ దరహితంబగుం గావునం బ్రపంచంబు మిథ్యయని నిరూపించిన నా ప్రపంచంబు బ్రహ్మవిశేషణంబై కార్యకారణావస్థలం గలిగియున్నంతమాత్రంబున మిథ్యగా నేరదు ఆ ప్రపంచంబునకుం గార్యకారణావస్థలు నిత్యంబులు గావున అవస్థాద్వయయుక్తంబైన ప్రపంచంబు సత్యంబని వెండియు నద్వైతి యిట్లను బహుగ్రంథప్రతిపాదితంబైన జగన్మిథ్యాత్వంబు లేమి యెట్లనిన నదియునుం గర్మవశులైన జనులకు నవిద్యా ప్రతిపాదకంబై సుతర్కసమేతంబైన భారతీయాంధపరంపరా వ్యవహారంబునం జేసి భ్రమయించును కారణావస్థయందును బ్రహ్మవిశేషణంబైన సూక్ష్మరూపంబునం బ్రపంచంబున్నదై యుండును సత్యంబు బాధాయోగ్యంబు గావున నీకు విశేషణంబై యుండు నునీవు దేహగతుండైన దేహియందును నంతర్యామివయ్యుం గర్మఫలంబులం బొరయకఁ గర్మఫలభోక్తయైన జీవునకు సాక్షిభూతంబవై యుండుదువట్టి నిన్ను నజ్ఞులైన మానవులు నిజకంఠలగ్నంబైన కంఠకామణి నిత్యసన్నిహితంబై వెలుంగుచున్ననుం గానక వర్తించు తెరంగున హృదయపద్మమధ్యంబున ననంత తేజో విరాజమానుండవై ప్రకాశించు నిన్నుం దెలియలేరు సకలబ్రహ్మాండనాయకుండవైన నీయందు శ్రుతులు ముఖ్యవృత్తిం బ్రవర్తించు నని శ్రుత్యధిదేవతలు నారాయణు నభినందించిన తెరంగున సనందనుండు మహాత్ముల కెఱుంగించిన ప్రకారంబని నారాజ ఋషి నారదునకుం జెప్పిన నమ్మహాత్ముండును సుజ్ఞానకుండైన వేదవ్యాసమునీంద్రునకు నువన్యసించె నయ్యర్థంబు నతండు నాకుం జెప్పిన విధంబున నీకుం జెప్పితి నీయుపాఖ్యానంబు సకల వేదశాస్త్ర పురాణ సార సారంబు పనిషత్తుల్యంబు దీనిం బఠించువారును వినువారును విగతకల్మషులై యిహపరసౌఖ్యంబుల నొంద వర్తింతురని చెప్పిన శు

విష్ణుసేవా ప్రాశస్త్యంబు చెప్పుట.

కయోగీంద్రునకు రాజయోగీంద్రుం డిట్లనియె॥) మ॥ మునినాథోత్తమ! దేవదానవులలో ముక్కంటి సేవించువా। రనయంబుం బహువస్తుసంపదల సౌఖ్యానందులై యుండ ర వ్వనజాతాయుత నామ నూమిభు నిశశ్వద్భక్తి సేవించుస। న్మునివర్యులెక్కడం జెడలౌటకుం గతంబుం నాకెఱుంగింప వే॥) సీ॥ నావుడు శుకయోగి నరనాథుఁ గనుంగొని వినుమెఱుంగింతుఁ దద్విధము దెలియ! ఘనశక్తిసహితుండు గాలకంధరుఁడు దాఁ బ్రసుతగుణత్రయాన్వితుఁడుగాన। రాగాదియుక్తుమైరాగిల్లు సంపదలాత

నిగొలుచువారంచుచుండు। రచ్యుతుఁ బరమున ననంతుగుణాతీతుఁ బురుషోత్తముని నాదిపురుషు ననఘు। నర్థిభజియించువారల
రాగాదిరహితులగుచు దీపింతు రెంతయు ననఘచరిత। ధర్మనందనుఁ డశ్వమేధంబు చేసి। విన సాత్త్వికకథనముల్ ప్రీతితో
డ॥) ఉ॥ నారదసంయమీంద్రువలన న్వినుచుండియనంతరంబ పం। కేరుహనాభుఁ జూచియడిగెన్ దగ నిప్పుడు నీవు నన్ను నిం। డా
రిభక్తిమై నడిగినట్లయతం డనుసుమందహాసపం। స్ఫారకపోలుఁడై పలికెఁ బాండుతనూభవుతోడఁ జెచ్చెరన్॥) సీ॥ వసుమ
తీనాథ యెవ్వని మీద నాకనుగ్రహబుద్ధి పుట్టు నాతని విత్త। మంతయుఁ గ్రమమున నపహరించిన వాఁడు ధనహీనుఁడగుచు
వంతాపమందు। విడుతురు బంధులవ్విధమున నొందిలిరైచేయు నది లేకయఖిలకార్య। భాగంబులుడిగి ముద్భక్తులతో మైత్రి
నెరపుచు విజ్ఞాననిరతుఁ డగుచుఁ। బిదప వాఁడవ్యయానందపదము నాత్మఁ। బరగి శ్రీవిష్ణులోకసంప్రాప్తి నొందు। గాన మత్సేవ
కులగు మనుష్యు లమృతమటంచు। వదలి భజియింతు రితరదేవతల నెపుడు॥) క॥ సేవింప వారు వరముం। గావించిన శోభనములు గని నిజ

——● వృకాసురుఁడు శివద్రోహంబు సేయఁబూనినవృకాసురుం డు విష్ణుమాయ చే మడియుట. ●——

ములుగా। భావించి వారు మరతురు। భావములఁ గృతఘ్నవృత్తిఁ బనితము పనిగన్॥) క॥ మెలఁగుచునుందురు దీనికిఁ। గలవొకయి
తిహాసమిపుడు గైకొని నీకున్। దెలియఁగఁ జెప్పెద దానన। నలవడు నీ వడుగు ప్రశ్నకగు నుత్తరమున్॥) క॥ శకుని యను దైత్యు
నితనయుఁడు। వృకుఁడను వాఁడొకఁడు దుర్వివేకుఁడు సుజన। ప్రకరముల నలపఁ దెరువున। నొకనాఁ డాదిగుండి దివ్యయోగిం
గనుచున్॥) క॥ కరములు మోడిచి మౌనీశ్వర నారదలలితధీవిశారద నన్నున్। గరుణించి యానతీశుభ। కరులగు హరిహర
హిరణ్యగర్భులలోనన్॥ గీ॥ కడుఁ గికొలువ శీఘ్రకాలంబులోఁ దన। యిష్టమైన వరములిచ్చునట్టి। దైవమెవ్వఁడనిన దానవుఁ
గనుగొని। ముని వరుండు వలికె ముదముతోడ॥) వ॥ వినుము దుర్గుణసుగుణంబులలో నొక్కటి మెచ్చుటం గలుగు నచ్చట నతఁ
డంబకోపప్రసాదఫలంబులు చూపువాఁడమ్మహేశ్వరయం దను ఫాలలోచనుం డివ్విధంబు దెలిసినవారై బాణాసురదశకంధ
రులు సమగ్రభక్తియుక్తులై సేవించి యసమానసామ్రాజ్యవైభవంబుల నొంది ప్రసిద్ధులైరట్లుగావున నీవును నమ్మహా
త్ముని సేవింపుమతనివలన నభిమతఫలంబులు వేగంబ ప్రాప్తంబయ్యెడినని చెప్పిన నతండతనికంబ॥) సీ॥ దీపించు కేదారతీర్థంబు
నకు నేగియతిసాహసాత్మకుండై నయసుర। లోకముల్వెఱగందనా కాలకంధరు వరదు నిలంబి కావరుని గూర్చి। తన మేని కండ
లుద్దండుడై ఖండించి యగ్నికాహుతులు గా నలర వేల్చి। దర్పకారాతిప్రత్యక్షుంబు గాకున్న జడియక సప్తవాసరములందు
బూని తత్తీర్థమునఁ గృతస్నానుఁ డగుచు। వెడలు నొక్కపుకోరనా వెలయునట్టి। గండగొడ్డంటఁ దన మస్తకంబు దునుము। కొ
నగఁ బూనిన నయ్యగ్నికుండమునను॥) క॥ అనుమగ వెలువడి గుమ్మడుఁ। గరుణ గలిగ్గంగ వానికరమాత్మకరాం। బురుహమునఁ
బట్టి తెగువ మఁ। జొరవలవమ మెచ్చు వచ్చెసు మహితచరిత్రా॥) క॥ నీకు దిఁబొడమిన కోరికె। లేమైనను వేఁడుమిపుడయిచ్చెద న
నినన్। దానమునసంతసపడి। యానునుజాశనుఁడుమహాగుపదాంబుజములకున్॥) గీ॥ వందనం బాచరించి యోయిందుమకు
టఫాలలోచన వరద మత్ప్రార్థితలము। నేను నెవ్వని తలమీఁద నిడినవాని। మస్తకము నూఱువ్రయ్యలై మడియ నీవె॥) క॥ అని వే
డిననవ్వాటకు। నిసుదనారాశి నవ్విబుధాహితునో। రినవరము దడయకిచ్చిన। దనుజుండు దద్వరపరీక్షఁ దా జేయుటకున్॥
అతఁ డంబవరదానగర్వంబునున్న। త్తుండై కడంగి॥) క॥ ఆహరుమస్తకమునఁ గడు। సాహసమునఁ జేయి వెట్టజడియకఁ గది
యౌన్నో శూలాతన మెచ్చులుదన। కావో పైవచ్చె ననుచు నభవుఁడు భీతిన్॥) క॥ దనుజుఁడు దన వెను వెంటన్। జను దేమల్లో
కములునుసంత్రాసమ్మగై। కొనిపారసురలు మునములఁ। దనికిరి దానికిని బ్రతివిధాననము లేమిన్॥ అట్లు చని చని॥) సీ॥ నిరుప
మానందమై నిఖిలలోకములకు నవలమై యమృతపదాఖ్యఁ దనరి। దినకరచంద్రదీధితులకుఁ జొరరాకసలలిత సహజతేజ
మున వెలుగు। సమధికంబగు శుద్ధసత్త్వగరిష్ఠమై కరమొప్ప యోగీంద్రగమ్యమగుచు। హరిపదధ్యానపారాయణులైన నత
ర్దాసులకలరునివాసమగుచుఁ। బ్రవిమలానంత తేజోవిరాజమాన। దివ్యమణిహేమకలితసందీప్తభవ్య। సౌధమంటపతోర
ణస్తంభవిపుల। గోపురాకీర్ణసురము వైకుంఠపురము॥) వ॥ కనుంగొని యమ్మహాస్థానంబు డాయంజనుటయు నప్పుండరీకా
క్షుండఖండవైభవంబున నంగుండలీశ్వరభోగతల్పంబున నంబరమానంద కందళితహృదయారవిందుండై యిందిరానయనచ
కోరంబులనిజమందహాససాంద్రచంద్రికావితతిం దేల్చుచు నార్తభక్తజనరక్షణంబు పనిగా మెలంగుచు వివిధవినోదంబులం
దగిలియుండి యాఫాలలోచనుం డద్దనుజపాలునకుం దలంపక నిచ్చిన వరంబు తన తలమీఁద వచ్చినం గలంగిచను దెంచుట దనదివ్య
వ్యచిత్తంబున నెఱింగి యక్కాలకంధరుని యవస్థ నివారింపం దలంచి యయ్యిందిరాదేవితోడి వినోదంబు చాలించి యప్పుడు॥

సీ॥ శిఖిపింఛరుచితోడ ద్రస్ఫురించెడు మేనుపసిడిముంజియును గుప్పట్టుగోడుగు ధవళాంశురుచిజన్నిదంబును దిన్ననిదండంబు సేతఁ గమండలంబు పసపుఁగోచియు జిన్నిపట్టెవర్ధనమును రాజతంబైన మృగాజినంబు। గూలాఁషుశిగయును వ్రేలుమారట గోచి వేలిమిబొట్టును వ్రేళ్లపవిత్ర దనరసందీప్తహవ్యవాహనసమాన। కాంతిఁ జెలువొందియద్భుతక్రమ మెలర్పఁ। జతురగతిన వటుక వేషంబు దాల్చి వచ్చి యానీచదానవవరుని జేరి॥ వ॥ కైతవంబున నతనికి నమస్కరించి మృదుమధుర భాషణంబుల ననునయింపుచు నయ్యసురాధమునకిట్లనియె నివ్విధంబున మార్గపరిశ్రాంతుండవై యింతకూరంబు వేలచనుదెంచితి సకల సౌఖ్యకారణంబైన యీశరీరంబు నిరర్థకంబు చేసి వృథాయాసంబున దుఃఖపడుపంచగు నేయిన్యోడం గొంతదడపు విశ్రమింపుమీ ప్రయాసంబు సంగతంబయ్యోదిక పలుహ్రాకయుండవు గాక నీ యువ్యవసాయ నెఱింగింపుమని మృదుమధురంబుగాఁ బలికిన నమ్మహాత్ముని సుధారసతుల్యంబులైన వాక్యంబులు విని సంతసిల్లి యప్పిశితాశనుండు దనప్రూనిన కార్యంబెఱిఁగెఱుంగించిన॥ చ॥ హరివరహాస మొప్పఁగ విశితాశనుఁ గన్గొని పల్కె దానవేశ్వరయునుదకపుశాపమునఁ జాలపిశాచపతౌటనూనృత స్ఫురణమమానిసంతతముఁ బొంకుచునుండెడు బుగారిమాటని। వగయక వెంట నేగఁదగదాతని నేఁతలుమాకు వింతలే॥ గీ॥ నిజము వలికె నేని నెరివన తలమీఁద నీకరంబు మోపనీక దలఁగి వచ్చునోటు నితనివలన బ్రత్యయమును దగుల నేమి కలదు దనుజవర్య॥ గీ॥ అనుచితోడ వతనినంటఁగ బనిగాదు। కాలుచేయుఁ గడగి కరము వాచ్చి యతని వెంట వేశ్యు సరుసను వేనిపు నవతలంటఁదగులు నసురనాథ॥ మ॥ అతిమశ్శంకలు మాని సాహసమునన్ దైత్యాగ్రణి మాయాపిమోహితుండై విస్మృతి నొందితామసమునన్నే పాణివాఁడాత్మ పాణితలంబుర్వదన నెత్తిన్ మోపికొని తానేల్ల వేసంగూలెపి। స్రుత దంభోళిహతిన్ వ్రీడింబడు మహాశ్రోణీధరంబోయనన్॥ వ॥ అట్లు తనతల నూఱువ్రయ్యలై నేలం గూలిన నయ్యసురం గని యప్పుడు॥ క॥ సురలసురలు గాంతసుమీకరును వరమందార ప్రసూనవర్షములోలిన్ గురిసిరి తూర్యంబులంబై రిగి। మొగసె సుకరమంగళ ప్రముఖతూర్యంబుల్॥ క॥ పాడిరి గంధర్వోత్తము లాడిరి దివిఁ జెప్సరసలు నయ్యోన్యముగన్। గూడిరి గ్రహములు భయములు వీడిరి మునికోటులంత విమలచరిత్రా॥ క॥ మురహరుఁ డెలనవ్వొలయగఁ బురహరుఁ దగఁ జూచి పలికె భూతేశ్వర యీ। నరభోజనుండు నీకిట్లరి నెగ్గొనరింపదలఁచి తానే పొలిసెన్॥ వ॥ అదియట్లుండెగాక యెయ్యగంబునన ధికుండైన వానికి నపకారంబు గావించిన మానవులకు శుభంబులు గలుగనేరవు నీయునుం గాక జగద్గురుండవగు నీవు వస్తువలంచు కష్టాత్ములకు వరంబియ్యుటం జెప్పనేల నట్లు పాపాచిత్తులకిట్టి వరంబులిచ్చుట కర్జంబు గాదని యప్పాంథకసుని వీక్షించి పినతండ్రి మురాంతకుని నేకవిధంబుల నభినందించి నిజనివాసంబునకుం జనియె నని చెప్పి యిట్లనియె॥ క॥ మానవనాయక యీయాఖ్యానము చదివినను వినిన ఘనపుణ్యులు నీ ఖ్యాన సంకనాశ్య

భృగుమహర్షి త్రిమూర్తుల సత్త్వంబు శోధించుటకుఁ బోవుట.

ములు బె గాననురలమీద ముక్తిఁ బొందుదు రెలమిన్॥ అని చెప్పి శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకిట్లనియె॥ క॥ జననాయక యింకొక చరితనవృత్తంబొకటిని నీకుఁ దగ నెఱిగింతు విను ముత్తపోమహిమలుఁ జెందిన మునిజనులు సరస్వతీనది చెంతన్॥ క॥ వితతక్రియలొప్పగ సత్క్రతువుల నొనరింపనచట గైకొని లక్ష్మీపతి భవపితామహులలో నధికతముగ నెవ్వఁడధిపుఁడని తమలోనన్॥ వ॥ ఇట్లు తలపోసి తన్మహత్వంబంతయుం దెలిసిరమ్మని భృగుమహామునిన మ్మువ్వురు వేల్పులకడకుం బంపిన నత్తాపసోత్తముం డుచనిచని ముందట॥ క॥ జలరుహసంజాతు సభాస్థలమునకు న్నేగియతని సత్త్వగుణంబున్ దెలియుటకై నుతివందనములు సేయకనున్న నజుఁడు మునమున యనుచున్॥ క॥ తనయుఁడు సగలగ భృగుఁడని తనుజాతుండగుట బుద్ధిఁ దలఁచిన వాఁడై ఘనరోషస్ఫురితాగ్నిని ననయము శాంతోదకముల నార్పెన్॥ చ॥ మహితతపోధనుండు మునిమండనుఁ డయ్యెడఁ బాసి వెండియున్ మహిపతి భూమహోగ్ర రజతాద్రికి నేగియునగ్గిరీంద్రముపైఁ మహనీయుఁడా ఖశేఖరుఁడు మగువయుఁ దానును విశ్రమింపుచున్। ద్రుహిణతనూభవుండు చనుదెంచుటఁ గాంచి బ్రమోదమందుచున్॥ క॥ కనుగొని భ్రాతృస్నేహంబున గౌగిటఁ జేర్చునని చుముకిటఁ టిరయంబున నెదుటేగిన మునిరుద్రుని యందుల సత్త్వగుణము దెలియుటకొరకై యతనికైకోనక యూరకుండిన॥ ఉ॥ అనిటలాంబకుండు గమలాసననందను జూచి భూరికాలానలరోష వేగభయదాకృతిఁ దాల్చి పయుస్స్ఫులింగసంతానములోల్కశూలమునఁ దాపసముఖ్యునురంబు వ్రేయగాఁ బూనినఁ బార్వతీరమణి భోరున నడ్డము సొచ్చి చెచ్చెరన్॥ క॥ తనవిభుపాదముల పవందనముం గావించి సముచితప్రియములన ధ్యానలాకునికోపము మాన్పి సన్నుతనాథుచనటనిలుపకఁ జనియెన్॥ సీ॥ సాలుపొందు వైకుంఠపురమునకర్థితోఁ జనియందు సమధికై

శ్వర్య మొప్పఁ గమలాంకపర్యంకగతుఁడై సుఖించుచున్నట్టి సుభగభూషువక్షస్స్థలంబు దనపాదమునఁ బిట్టుదన్నె దన్నిన నా
న్నప్పు డిగివచ్చి మునిఁ జూచి నగవు దనర్చఁ బదముల కెఱఁగి యో పరమతపోధన యీ రాక నీ వచ్చు టెఱుఁగ లేకున్న నాతప్పు సైరించి,
చిన్నఁ గరుణఁ జూచి యీ దివ్యమణిమయస్ఫూర్తి దనరు నుచిరసింహాసనమునఁ గూర్చుండు దివ్య తాపసోత్తమ యభ
యప్రదాననిపుణ. క. అలఘుపవిత్రభవత్పదజలములు నను నస్మదీయజఠరస్థజగంబులు లోకపాలురను బాలుపలరఁగఁ బు
ణ్యులను జేయు ననఘచరిత్రా. వ. మునీంద్ర భవదీయపాదాబ్జహతి మద్వక్షోజాంతరంబునకు భూషణంబయ్యె భవదాగమ
నంబు మాబోఁటివారికి శుభావహంబుగా దెయ్యేమి ఘనస్యండనస్నిగ్ధ మధురాలాపంబుల ననునయించిన నమ్మునివరుండు
లక్ష్మీనాథుసంభాషణంబులకుం జిత్తంబున సంబరమానందంబు నొందియు మ్ముకుందు ననంతకళ్యాణగుణనిధి నభినందించి యా
నందబాష్పధారాసిక్తకపోలుండగుచు భక్తపరవశ్యంబున నొండు పలుకనేరక యతనిచేత నామంత్రణంబు వడసి మర
లి సరస్వతీతీరంబున నున్న మునులసన్నిధికిం జనుదెంచి వారలం గనుంగొని. సీ. మునినాయకుల గోడఁ దనపోయి వచ్చిన తెఱఁగు
సు దనమదిఁ దృప్తమైన మూఁడుమూర్తుల విధంబును నెఱిఁగించిన విని వారు మునములవిస్మయంబు నందిచిత్తంబుల సందేహములు
వాసి చిన్మయాకారు లక్ష్మీసతీశుఁ డనుపముం డనవద్యుఁ డఖిలకళ్యాణగుణాకరుఁ డాదిమధ్యాంతరహితుఁ డైతఁ డెచ్చిన పుండరీ
కాక్షుండు గాక బ్రహ్మాదిపరదైవము గాఁడు వేదాంతవేద్యుఁ డనియును బుద్ధివిజ్ఞానకలితులగుచు హరిపదాబ్జాతయుగళం
బు భక్తిఁ గొలిచి. వ. అట్లు సేవించి యవ్యయానందంబైన వైకుంఠధామంబు నొందిరని చెప్పి వెండియు నిట్లనియె. సీ. నరనాథ

శ్రీకృష్ణుండు మృతులయిన విప్రసుతులఁ దెచ్చుట.

యొకనాఁడు నా యరాతులకుం దుస్సాలు ద్వారకాపురమునందు. సుఖముండ నొక భూసురవర్యు భార్యకుం బుత్రుండు జ
న్మించి పుట్టినపుడు మృతుఁడైన ఘనశోకవితతిచేఁ గ్రాగుచు నా డింభు శవముఁ గొంచు నవ్వసురుఁడు చనుదెంచి పెలుచ రాజ
ద్వారమున వైచి కన్నుల బాష్పాంబుకణములు లోలుకఁ బాపురే విధి ననుమఱి ఖిన్నుఁ జేసెనే యనుచు కూలుచు డనుద్దిట్టు కో
సుచు వగల దెందమందంద నెఱయ నాక్రందనంబు సేయుచు నువచ్చి యా విప్రశేఖరుండు. సీ. అధికశోకంబున నలమటం
బొందుచు నచ్చటి జనులతోన నిట్లనియె: బ్రాహ్మణవిద్వేషవంతుఁడై తగ శాస్త్రపద్ధతి నడవక పాపవర్తియగు దుష్టబం
ధువు డగు నా దురితంబు చేత మత్పుత్రుండు జాతమైన యప్పుడ మృతుఁడయ్యెఁ గటకటా హింసకుఁ బోయిక నప్పుడ న్యాయ
కారియగు - విషయానుగతచిత్తుఁడై నయుక్తి రాజు దేశంబు ప్రజలు నిరాశులగుచు దుఃఖములఁ జాలఁ బనటఁ బొందుదు
రటంచు నే … నిర్వాకనేగె పుడు. వ. ఇవ్విధంబున మఱియును దనసుతులు మృతులైన వారలం గొనివచ్చి య
ప్పటియట్ల పలవరింపుచు నవ్విప్రుండు రాజు మొగసాలం బెట్టి రోదనంబు సేయుచు నెప్పటియట్ల కొన్ని గాథలు సదివి పోవు
చుండె నవ్విధంబున నెనమండ్రు సుతులు మృతులైన పిదపఁ దొమ్మిదవ సుతుమాయుండైన శిశువు నెత్తి తెచ్చి యప్పటివిధంబునఁ బ
లవరింపుచున్న బ్రాహ్మణునిం గని యిద్దరుండొల్లనియె. క. ఈపగిది నీపు వగలన్ వాపోవగఁ జూచి యుక బవాతింపఁగ దానో
పిన విలుకాఁ డొక్కఁడైన లేఁడయ్యె నయ్యయు విపాపసగుణా. సీ. పుత్రులఁ గోల్పోయి భూరిశోకంబున వనటఁ బొందుచు వి
ప్రవరులు చాల నే రాజు రాజ్యమందు … చుండుదురా రాజు దుర్నయమనమీఁద నటులిగా నాత్మ నెన్నుండ పగిది పుత్రునేఁ బ్ర
తికించెద నిపుడు తగాని యసు సేయనైతి నే ననలంబుసొచ్చెదనని భూసురుఁడు వెరగందఁ బలుక నతఁ డుపేక్షియా చెడగుమాట
లాడఁదగునె నారివిక్రమశాలి రాముండు మేటిబలుఁడు హరియును ధైర్యసంపన్నులనఁగఁ బెనరు ప్రద్యుమ్నుఁ డతఁడు తనినం
దనుఁడు నురియు. గీ. పినుతబలులైన యాదవవీరవరులు గలుగ వారలచే గాని కార్యమీవు చక్కబెట్టు బయెట్లు నీచనేపి
త్రోవఁ బొమ్ము నా పుత్రునయ్యెం ద్రపుత్ర … ॥ మనమున మరహంకారము … బోడముటయిను పుడు గవ్వ
డి పిఫుత్రం గనుగొని యచ్చటి జనములు పినగాని … రోషవిహ్వలమతియై. వ. బలుఁడుం గాను మురాసురాంతకుఁడు
గాఁ బ్రద్యుమ్నుఁడం గాను నేఁ దలపంద త్తనయుండు గా … నిపిరుద్ధ వ్రాతముఖభీషణో జ్వలగాండీవధనుర్విముక్తనిశితా
స్త్రశ్రేణిచేఁ బీన్నపెంపు బలుగా వించు పరాక్రమప్రకటచండస్ఫూర్తి నే పార్థుఁడన్. అదియునుం గాక. చ. బలిమి మురాం
తకుండొడరి బాహువిజృంభణ మొప్ప నెక్కటిన్ దలపడి పోరునట్టి రణధైర్యుని నన్నెఱుంగవకటా బెలుకుర మృత్యుదే
వతసు బింక మణంచి భవత్తనూజులన్ నంపువలంబు మాపికొని యాడగ నిప్పుడె తెచ్చి యిచ్చెదన్. అ …నమ్మఁ బలికిన యద్దు
మప్రాజ్ఞు భూసురుండు మనంబున నూఱడిల్లి యతని నభినందించుచు నిజమందిరంబునకుం జని కొన్నిదినంబు లుండు ననంతరంబ

న భార్య ప్రసూతి వేదనాసమయంబైన నంజను దెంచి వ్యాకులుం డై తన్నిజార్థం బెఱిఁగించిన నయ్యింద్రతనయుం డప్పుడు॥ చ॥ లలితశిష్టసంచితజలంబుల నాచమనంబుఁ జేసి సుస్థలమున నిల్చి రుద్రు మనమున సన్మునీంద్రు మహాస్త్రవేది నిర్మలశుభమంత్ర దేవతల మానసమందుఁ దలంచి గాండివంబు బలవడ నెక్కుఁ ద్రోచి బిగియంగ నిడి యుంచి నిషంగయుగ్మమున్॥ ఇవ్విధంబునఁ గట్టాయిత్తుఁ డై యప్పుడు॥ సీ॥ భూసురు వెంటని మ్ముల నేగి సూతికాభవనంబు చుట్టును బాణవితతి । నరికట్టి దిక్కులు నాకాశపథము ధరాతలం బెల్ల నీరంధ్రము గను । శరపంజరము గట్టి శౌర్యంబు దీపింపఁగ పసన్న ప్రసూతికై కావలియున్న । యెడ నప్పు హీనుగ నింతి కిం ద్రుతుం డుదయించె నప్పుడ చ్చుటిజనంబు । పోయెఁ బోయె నగ యుని బొబ్బ పెడగ । బాలు దేహంబుతోడ నయ్యాకాశమునకు నాయ జెందిన వ్వాడు దుఃఖంబు నొంది భూమి । సురుఁ డు విలపించుచును మురహరుని కడను॥ అప్పుడు చని॥ క॥ ముంగట నిల్చి ముకుందన నందన మునివినుత నందనందన పరమా । నందశరదిందుచందన । కుందయశస్సాంద్ర కృష్ణ గోవిందహరీ॥ వ॥ అవధరింపుము దేవా యీ నరుండు నెడి సాహసహీనుండు ఆడిన వృథాజల్పంబులు నమ్మి పుత్త్రుం గోలుపడితి బేలనైన నన్ను నేమందు నఖిలవిశ్వోత్పత్తిస్థితిలయంబులకుఁ బ్రధానహేతుభూతుండ వైన నీవు సమర్థుండ వయ్యు వారిం బంజాలకఁ జూచుచుండ నొక్క మనుష్యమాత్రుండు వీర్యంబు జాలెడువాఁ డుగ లెండేయని వెండియు॥ క॥ ఎక్కడి పాండుతనూభవుఁ । డెక్కడి విలుకాఁడు వీని కెక్కడి సత్త్వం । బెక్కడి గాండీవము దన । కెక్కడి దివ్యాస్త్రసమితి యేమనవచ్చున్॥ క॥ ఆ నీ నునోడక నిందిం । విన యయ్యర్జునుఁడు చాలఁ జిడి ముడివడుచున్ । దన విద్యను హీనుఁ బెంపునఁ । జనియె న్వైవస్వతదండపాణిసదనంబునకున్॥ క॥ చని యందు భారుణీసురతనయులు లేమిఁ దెలిసి తడయక నింద్రా । గ్ని నిరృతి వరుణ సమీరణ । ధనదేశాలయములు దగఁ బరికించెన్॥ వెండియు॥ చ॥ నరసుర యక్ష కింపురుష నాగ నిశాచర సిద్ధ సాధ్య ఖే । చర విహగేంద్ర గుహ్యక పిశాచ నివాసము లందు రోసి భూ । సురసుతు లేఁగిన ట్టిగతిఁ జొప్పడ సంతటఁ జూడ కెక్కడున్ । భగణికి నేను దెంచి బెడిదంబుగ నగ్ని సొరంగఁ బూనినన్॥ వ॥ ఇవ్విధంబంతయు నెఱింగి యమ్ముకుందుండు విప్రనందనులఁ దీసుకొని తెచ్చెద నని యనలంబు సొరకుండ నతని నివారించి యప్పుడు॥ ఉ॥ సుందరదివ్యరత్నరుచిశోభితమై తనరారు కాంచన । స్యందనమంబుజాక్షుఁ డుదయాచలమెక్కు విధంబు సొంపఁగా । రందరిదాను నెక్కి తనురశ్ములు దిగ్వితతిన్ వెలుంగఁగో । విందుఁ డుదారలీలఁ జనె విప్రతనూజగవేషణార్థియై॥ చ॥ చనిపురగోష్ఠ పుర వన జానపదాచల పంక్తి నప్రభూ । తనదనదీపయోవరయుతక్షితి నంతయు దాటి సప్తవా । రినిధులు దీవులుం గులగిరిప్రకరంబులను త్తరించి మేరునగము నాక్రమించుచు నరుద్గతి తోరథమేగె నత్తరిన్॥ చ॥ ఘనసలకభూరిసంతమసఖండలమొం దరియంగఁ జొచ్చి సాహసమునఁ బోవఁ బోవ గభయంకరమై మదిగోచరింపమిన్ । వసుమతి మోకరిల్లి రథవాజులు మార్గము దప్పి నిల్చినన్ । బిసరుహపత్త్రలోచనుఁడు భేద్యత మఃపటలంబు వాపఁగన్॥ సీ॥ బాలభానుప్రభాభాసమానద్యుతిఁ గర మొప్పు నిజరథాంగంబు బనుప నమ్మహాస్త్రం బేగి దిక్కుఁ జీకటి నెల్ల నటిమి యిని నందదనరికి నైది । యగ్రభాగంబున నతులితగతి నేగ నామార్గమున నిజస్యందనంబు । గడువడిఁ దోలి యాకడి దితమోభూమి గడవ ముందఱ కడు గాననగాక । మిక్కుటంబగు దృష్టుల మిఱుమిమిట్లు గొలిపి చదల వెలుఁగొందు దివ్యతేజంబు చూచి । మొనసి గాండీవి గన్నులు మూసికొనుచు । నాత్మభయమందికొంత దవ్వరిగి యరిగి॥ గీ॥ కడఁది మర్వారమారుతోత్కటఘూర్ణ । చటుల సర్వాంకపోద్భీషణ గభీర । వారిపూరంబు సొచ్చి తన్నీరమధ్యభాగమునఁ గోటిసూర్యుల ప్రభలు వెలుఁగ॥ వ॥ అది సురియును మంజారు దివ్యమణిసహస్రస్తంభాభిరామంబును ఆలంబితకమనీయ నానారత్నమాలికాలంకృతంబును భానుశశిమయూఖాగమ్యంబును ననంత తేజోవిరాజితంబును పునరావృత్తిరహితమార్గంబును నిత్యైశ్వర్యదాయకంబును అవ్యయంబును అత్యున్నతంబును అనూనవిభవంబును పరమయోగీంద్రగమ్యంబు పరమభాగవత నివాసంబు నైయొప్పు నద్దివ్యధామంబునందు॥ సీ॥ సాంద్రశరచ్చంద్రచంద్రికాకర్పూర నీహార హారాభ దేహ ను మర । నిందిందిరేందీవరేంద్ర నీలద్యుతిఁ గర నొప్పు మేచకకంఠ సమి । సరుణాంశుబింబభాసురపద్మరాగవిన్యస్త సహస్త్రోరు మస్తకములు । విస్ఫారనోగ్రతవిషధూమ రేఖలలీలఁ జూపట్టు నాలుకలును । కనితసాయంతన జ్వాలజ్వాలనకుండములవిడంబించు వేడిచూపులును గలిగి । భూరికలశార్ణగిరినిభాకారమమరఁ । బరగు భోగీంద్ర భోగతల్పంబునందు॥ సుఖాసీనుండై యున్నవాని నాయంబజనప్పుడు॥ సీ॥ సజలనీలాంబుదశ్యామాయమానాంగు । నా శ్రితావనముదితాంతరంగు । సనకాదియోగిహృద్వనజమరాళేంద్రు । ముఖపద్మరుచిజితపూర్ణచంద్రుఁ । గమనీయ నిఖిలజగద్ధితచారిత్రుఁ । బ్రత్యూషసంఫుల్లపద్మ నేత్రు । నిందిరాహృదయారవిందారుణోల్లాసు । శ్రీకర పీతకౌశేయ వాసు । హారకుండల కటక కేయూర మకుట । కం

కటకాంగదమణిముద్రికావిరాజమానుఁ ।రత్ననూపురకాంచీవిరాజమానుఁ ।భవమహార్ణవపోతు భక్తపోషు॥) వ॥మరియు సనందనాదిమునిజనసంతతసేవితు నానందకలితహృదయారవిందు నరవిందవాసినీవసుంధరాసుందరీసమేతు నారదయోగీంద్రసంకీర్తనానందితు నవ్యయు ననఘు ననంతు నప్రమేయు నజితు నపరాజితు నాద్యంతరహితు భవలయాతీతుఁ గరుణాసుధాసముద్రు నచ్యుతు మహానుభావుఁ బరముఁ బురుషోత్తము నఖిలజగదుత్పత్తిస్థితిలయకారణుఁ జిదచిదీశ్వరు నష్టభుజుఁ గౌస్తుభశ్రీవత్సవక్షు శంఖచక్రగదాపద్మశార్ఙ్గాదిదివ్యసాధనుసర్వశక్తిసేవితుఁ బరమేష్ఠి జనకుండగు నారాయణుం గనుంగొని దండప్రణామంబులు సేసి కరకమలంబులు మొగిచి భక్తిపూర్వకంబుగా నభినందించిన నయ్యాదిదేవుండును వారలం గరుణావలోకనంబులనిగుడ నవలోకించి పరమానందపూర్వకంబుతోరంబుగా సాదరంబుగ నిట్లనియె॥) క॥ ధరణికి భారగు దైత్యులఁ ।బోరి సొగి వధియించి ధర్మము నిల్పుటకై ।వరజనియించితిరి యువుకు। నరనారాయణుల నంగనాయంశమునన్॥) క॥ఆరాధనీయ పతితోఁ బెం।పారిన మిము నిచ్చ సేవ పూర్ణము లందఁ జూడం గోరి నమీ వచ్చుటకై। ధారుణిసురసుతుల నిటకుఁ దగఁ దేవలసెన్॥) క॥ అనియాడింభకులనుదోఁ।కొని పొండనియిచ్చి వీడుకొలిపిన వారల్ ।వినుతులఁ బెక్కువిధమ్ముల।వినపించుచు నచటు వాసి విప్రుని సుతులన్॥) వ॥ తోడ్కొనిసంప్రాప్తమనోరథులై యబ్బాలకులం దత్తద్వయోరూపంబులతోడఁ దెచ్చియా బ్రాహ్మణునకు సమర్పించిన నతండును సంతుష్టాంతరంగుండయ్యె నయ్యవసరంబున॥) చ॥ అనిమిషనాథనందనుఁడు హర్షపులకాంకుఁడు కృష్ణుతోడఁ దా। జనియెచటంగనుంగొనియు సర్వశరణ్యునిఁ బుండరీకనే।త్రునినిజధామవైభవసమున్నతసన్మహనీయకీర్తి।నానమున మోదమందిపలుమారు నుసన్నతిఁజేసెభూవరా॥) గీ॥ వారిజాక్షుని భక్తమందారు నఘు।కృష్ణునఖిలేశుఁ గేశవు జిష్ణుఁ బరము। వినుతి సేయుచు దత్పాదవనజములకు।వందనములాచరించి యానందమొందె॥(అంత)న॥హరిసర్వేశుఁడు శంఖుఁడాద్యుఁడభవుండామ్నాయసంవేదిభూ।సురముఖ్యప్రజలన్ సమస్తధనవస్తుశ్రేణినొప్పారగాఁ।బరిరక్షింపుచు ధర్మముల్ నిలుపుచున్ బాపాత్ములన్ ద్రుంపుచున్। బరమోత్సాహమెలర్ప భూరిశుభవిభ్రాజిష్ణుఁడై ద్వారకన్॥) క॥జనపతి సుతము గాఁ బెక్కుస।వనములు దనుదానకూర్చి వైదికయుక్తి।నొనరింపుచునను రాగము

⟹ శ్రీకృష్ణుని లీలావిశేషములను ప్రసంగములను దెలుపుట. ⟸

మున మునఁ గలుకొత్తదైత్యమర్దనుఁ డెలమిన్॥) వ॥అట్లు కృష్ణుండు ద్వారకానగరంబునఁ బూజ్యంబగు రాజ్యంబు సేయుచుం బుగంకరవిభవంబున నిగనిగనిక ననకమణిమయోపమానమంటపగోపురప్రాసాదసౌధచంద్రశాలాంగణాది వివిధభవనంబులందును రంగదుత్తుంగతరంగడోలావిలోలకలహంసచక్రవాకకారండవసారసక్రౌంచముఖజలవిహగవిలసదుచ్ఛలితగరుదనిలదరదమలకమలసముదయకల్హారసందోహనిష్యందమకరందరసపానమదవదిందిందిరకులకలగాయకఝుంకారనినదంబులును నిరంతరవసంతసమయసముచితపల్లవితకోరకితబాలరసాలజాలలాలితకిసలయవిసరఖాదనజాతకుతూహలాయమానకషాయకంఠకలకంఠకలరవమృదంగఘోషంబులును నిశితనిజచంచూపుటనిర్గళితసకలజననయనానందసుందరనందితమాకందపక్వఫలరంధ్రవిగళితమధురరసాస్వాదనముదితరాజకీరశారికానికరమృదుమధురవచనరచనాదరనందితనూకందపత్రపక్వఫలరంధ్రవిగళిత నరపురంధ్రీజనపీనపయోధరమండలవిలిప్తలలితఘనసారపంకసంకుల సౌగంధ్యానుబంధబంధురవంశకృత్యంబులును మరపురంధ్రీ జనపీనపయోధరమండలవిలిప్తలలితకుంకుమపంకసంకుల సౌగంధ్యానుబంధబంధురగంధానుమోదితుండును చందనాచలసానుదేశసంజాతమంజుళమాధవీలతానికుంజపుంజమంజుళకింజల్కరంజిత నివాసవిసరవిహరమాణశబరికాకబరికాపరిష్కారగ్నసురభికుసుమమాలికాపరిమళవహుండును కళిందకన్యాకల్లోలసందోహపరిస్పందకందళితమందగమనుండును నగు మందానిలవిమానమనుకూలుచేఁబోషితాభ్యాసితలాలితలగు నేలాలతావితాననటులనటనంబుల విరాజితంబులగు కాసారతీరభాసురోద్యానంబులందును చారుఘనసారపటీరబాలరసాలసాలనీపతాపింఛజంబూజంబీరనింబకదంబప్రముఖముఖ్యశాఖిశాఖాకీర్ణశీతలచ్ఛాయావిరచితవిమలచంద్రకాంతోపలవేదికాస్థలములందును ఉదంచిత పింఛవిభాసిత బాలనీలకంఠకేకారవాలీకృతకృతకమహీధరంబులందును లలిత మణివాలుకానేకపులినతలంబులందును కప్పురంపు దిప్పలను నగు వేరుచప్పరంబులను విరచితదారుయంత్రనిబద్ధకలశనిర్యత్పయోధారాశీకర పరంపరాసంపాదితనిరంతరహేమంతసమయప్రదేశంబులను ఇందిరారమణుండు షోడశసహస్రవధూయుక్తుండై యందలికన్నిరూపులై లలిత సౌదామినీలతాసమేతనీలనీరదంబుల విడంబించుచుఁ గరేణుకాకలితదిగ్గజంబు నోజ రాజిల్లుచు సలిలకేళీవిహారంబులు మొదలైన లీలావినోదంబులు సలుపుచు నంతఃపురంబునఁ గొలువున్న యవసరంబున వివిధ వేణువీణాది

వాద్యవినోదంబులను మంజుగానంబులను కవిగాయకసూతవందిమాగధజనసంకీర్తనంబులను నటనటీజననాట్యంబులను విదూషకపరిహాసోక్తులను సరససల్లాపమృదుమధురభాషణంబులను బ్రొద్దుపుచ్చుచు నానందరసాబ్ధి నోలలాడుచుండె నంత॥ మ॥ అరవిందాక్షుపదాంబుజాతయుగళధ్యానానురాగక్రియా। పరిపాలావళిలోకనానుగతి చంచత్సౌఖ్యకేళిరతిన్। దరుణుల్ నూఱుపదాఱువేలు మహితోత్సాహంబునం జొక్కిరి। త్వరలై యొండుదలంపకుండిరి సవిభ్రాంతాత్మలై భూవరా॥ అదియునుంగాక॥ క॥ హరినామాంకితమైనగీతములు పాటాలించి మాహాత్మ్యముల్। విరతింబొందిగ జాలియుం బరటయాపిశాత్మ నీక్షింపుచున్। బరిరంభింపుచు నంటుచున్న నుచు సంభాషింపుచున్నిండుసుం। దరులానందవిముగ్నలౌటకిలచోద్యంబేమి భూవల్లభా॥ అని చెప్పి మరియు నిట్లనియె॥ ఉ॥ వారికి గృష్ణుఁ డిప్పగిది వైదికవృత్తి గృహస్థధర్మమే। పారగఁబూని ధర్మమును నర్థము గామమును నంమఁజూపుచున్। గోరికమీరి సజ్జనులసంగతి దానయనంగి నొప్పెసం। సారిగలీల మెలంగె నృపసత్తమ లోకవిడంబనార్థమై॥ సీ॥ హరి యిట్లు గృహమేధియై యుచుశతోత్తరషోడశసాహస్రసుందరులను। మునునీకు నెఱుఁగఁ జెప్పినరీతి నందఱ కన్నిరూపములు దానర్థిఁ దాల్చి। కైకొని యొక్కొక్క కామినీమణియందు మరవుణాన నొక్కొకపదియముననె జేసె। పదురేపకొడుకులఁ బడసె రుక్మిణ్యాదిపట్టమహిషులకుద్భవులు నైన। నందనులలోన ధరణీశ నెన్నంగ బాహుబలపరాక్రమవిజయసంపద్విశేష। మాని తాత్ములు పదునెనమండ్రు వారి। నెఱుగ వినుపింతు వినుము రాజేంద్రచంద్ర॥ వ॥ అని యిట్లనువారలు ప్రద్యుమ్న అనిరుద్ధ దీప్తిమద్భాను సాంబ మిత్ర బృహద్భాను మిత్రవింద వృక అరుణ పుష్కర దేవబాహు శ్రుతదేవ సునందన చిత్రభాను వరూథక విన్యగ్రోధులను నామంబుల బ్రసిద్ధులైరి వెండియు ద్రివక్రయందు సంభవించిన యుపశ్లోకుండను వాఁడు దనజనకుండైన కృష్ణుపాదారవిందసేవారతుండగుచు నారదయోగీంద్రునకు శిష్యుండై యఖండితదివ్యజ్ఞానబోధాత్ముండగుచు నతఁడు స్త్రీశూద్రదాసీజనసంస్కారంబై స్మరణమాత్రంబున ముక్తిసంభవించునట్టి సాత్వతతంత్రంబును వైష్ణవస్మృతి గల్పించె నిట్లు మధుసూదననందనులు బహుప్రజలును నధికాయురున్నతులు నునల్పవీర్యవంతులు సుబ్రహ్మణ్యులునై విఖ్యాతింబొందిరి వారి లెక్కపెట్టఁబడి వేలవత్సరంబులకైన నంజీరమున్ననీకెఱుంగించి నట్లు తత్కుమారులకు విద్యావిశేషంబులు నియమించు గురుజనంబులు మూఁడుకోట్లు నెనుబదెనిమిదివేలుం నూఱ్ఱురనం గలిగియుండు రక్కుమారుల లెక్కింప నెవ్వరికి నివశంబుగాదదియునుంగాక॥ క॥ నరవర దేవాసురసంగరమున మునునిహతులైన క్రవ్యాదసమూ। త్కరమున రేశ్వరులై ద్వాపరమున జనియించి ప్రజలబాధలఁ బఱుపన్॥ క॥ హరిదవ్వధార్థమై నిర్జరులను యదుకులమునందు జనియింపింపం। ధరనాటొకకులంబై। పరగిరి వారినిగణింప బ్రహ్మకువశమే॥ వ॥ అట్టి యన్వయంబునకు మహాధవుసపురుక్మిణీదేవియందు బిత్రుసముండును సమగ్రభుజావిజృంభణుండునునై ప్రద్యుమ్నుండు జనియించె నతనికి రుక్మికూతురు సుభాంగివలన ననిరుద్ధుండుదయించె నతనికి మహాసత్త్వవిశిష్టుండైన వజ్రుండు సంభవించె నతనికి ప్రతిబాహుండు పుట్టె వానికి సుబాహుండు జన్మించె నతనికి నుగ్రసేనుండు ప్రభవించె నాతనికి శతసేనుండు గలిగె నిట్టి యదువృష్ణిభోజాంధకవంశంబులు పరమపవిత్రంబులై పుండరీకాక్షునికటాక్షవీక్షణశయ్యాసనానుగతసరసాలాపస్నానాశనక్రీడావినోదంబుల ననిశంబును జెందుచు సర్వదేవతార్థంబు సమస్తంబైన క్రతువులొనరింపుచుఁ బరమానందకందళితచిత్తులైరని చెప్పి వెండియు॥ మ॥ పరమోత్సాహముతోడ మాధవుఁడు శుంభల్లీలఁ బూరించు। మ్మురళీగానము వీనులంజిలికి సమ్మోహించి గోపాంగనుం। దరులేతెంతురరణ్యభూములకుఁ దద్దాస్యంబు గావించియ। కరుణావార్ధి భజింపకుండరె బుధుల్ గౌరవ్యవంశాగ్రణీ। మ॥ మతినెవ్వాని యనుంగిళఘ్ననగు నామంబర్థిఁ జింతించినన్। నుతిగావించిన విన్నమానవులు ధన్యుల్ భూరిసంసారమ। మ్మతులన్ ద్రోతురు కాలచక్రమహితాసంబట్టియా కృష్ణుఁడీ। క్షితిభారంబుడుగంగఁ జేయుటది యేమి చిత్రంబు భూవల్లభా॥ వ॥ ఇవ్విధంబున గోపికాజనమనోజాతుండైన కృష్ణుండు లీలామానుషవిగ్రహుండై నిజరాజధానియైన ద్వారకాపురంబున మానుషవిభవంబుల గుసౌఖ్యంబులనుభోందలుచుండెనని చెప్పి మరియు నిట్లనియె॥ మ॥ మనుజేంద్రోత్తమ యేను నీకుం ద్రిజగన్మాంగల్యమై యొప్పఁ జెప్పిన యీకృష్ణకథాసుధారసము సంప్రీతాత్ములై భక్తిగ్రోలిన పుణ్యాత్ములు గాంతురింమసుఖమునిన్ని ఖ్యాతసర్వాప్తములై। యనయంబున్ మదిగాంతురచ్యుతపదంబై నట్టికైవల్యమున్॥ క॥ అని యిట్లు బాదరాయణి శుకుసమునరాగిల్ల నాభిమన్యునకుం జె। ప్పి విధమున సూతుఁడు మునిజనులకెఱుంగింప వాగుసంమతోడన్॥ క॥ సూతుని బహువిధముల సంస్తుతుని గావించి మహిమఁ బెంపారుచు విప్రాళికి నెఱిఁ గృష్ణకథ। ధాతత్పరులైరి ముద్దిఁదరగనిభ

క్రీ॥) చ॥ సరసిజపత్రనేత్ర రఘుసత్తమ మస్తమదాసురేంద్రసంహరణ దయాపయోధి జనకాత్మభవానన మిత్రభా! స్ఫురత్కులవార్ధిచంద్ర మిహికావసుధాధర జేశసన్నుతా! స్ఫురితచరిత్ర భక్తజనపోషణ దూషణ పాపశోషణా॥) క॥ మారీచభూరిమాయా! నీరంధ్ర మహాంధకార నీరేజహితా! స్మేరగుణవినుత పాదా! భూసురమహితావతార పుణ్యవిచారా॥) మాలిని॥ శరధిమదవిరామా సర్వలోకాభిరామా! సురరిపువిషభీమా సుందరీలోకకామా! ధరణివరలలామా తాపసస్తోత్రసీమా! సురుచిరగుణధామా సూర్యవంశాబ్ధిసోమా॥ ....

గద్య॥—— ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబైన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు ప్రద్యుమ్ను జన్మంబును శంబరోద్యోగంబును సత్రాజిత్తునకు సూర్యుండు శమంతకమణి నిచ్చుటయు తన్నిమిత్తంబున ప్రసేనుని సింహంబు వధియించుటయు దాని జాంబవంతుండు సింహుని జంపి మాణిక్యంబుగొనిపోవుటయు గోవిందుండు ప్రసేనునిం జంపి మణిఁగొనిపోయెనని సత్రాజిత్తుండు నింద నారోపించుటయు కృష్ణుండు తన్నిమిత్తంబున జాంబవంతునితోడఁ బోరి మణియుక్తంబుగా జాంబవతిం గొనివచ్చి వివాహంబగుటయు సత్రాజిత్తునకు మణి నిచ్చుటయు సత్యభామాపరిణయంబును పాండవులు లాక్షాగృహంబున దగ్ధులైరని విని వాసుదేవుండు బలభద్రసహితుండై హస్తినాపురంబునకరుగుటయు అక్రూర కృతవర్మల మతంబున శతధన్వుండు సత్రాజిత్తుం జంపి మణిఁగొనిపోవుటయు తదర్థంబు సత్యభామ కరినగరంబునకేగి కృష్ణునకు విన్నవించినం దండు మరలి చనుదెంచి శతధన్వుని వధించుటయు బలభద్రుండు మిథిలానగరంబునకుం జనుటయు సుయోధనుండు రామునివలన గదావిద్య నభ్యసించుటయు కృష్ణుండు సత్రాజిత్తునకుం బరలోకక్రియలు నడపుటయు శతధన్వుని మణి దానిన వాడై యక్రూరుండు భయంబున ద్వారకానగరంబు విడిచిపోయినఁ దనిలేమిని నావృష్టియైన నక్రూరుం గృష్ణుండు క్రమ్మఱ మరలి రప్పించుటయు దామోదరుండింద్రప్రస్థపురంబునకరుగుటయు సంప్రీతుండై సమేతుండై మృగయావినోదార్థంబరణ్యంబునకుం జని కాళిందిం గొనివచ్చుటయు ఖాండవదహనంబును అగ్నిపురుషుండర్జునునకు నక్షయతూణీర గాండీవ కవచ రథ రథ్యంబులనిచ్చుటయు మయుండు ధర్మరాజునకు సభ గావించి యిచ్చుటయు నగధరుండు మరలి నిజనగరంబునకరుగుదెంచి కాళిందిని వివాహంబగుటయు మిత్రవిందా నాగ్నజితీ భద్రా మద్రరాజకన్యలం గ్రమంబున వరియించుటయు నరకాసురయుద్ధంబును తద్గృహంబున నున్న రాజకన్యలం బదారువేలం దెచ్చుటయు స్వర్గగమనంబును అదితికిం గుండలంబులిచ్చుటయు పారిజాతాహరణంబును పదారువేల రాజకన్యలం బరిణయంబగుటయు రుక్మిణీదేవీవిప్రలంభంబును రుక్మిణీస్తోత్రంబును కృష్ణకుమారోత్పత్తియు తద్గుణ సంఖ్యయు ప్రద్యుమ్ను వివాహంబును అనిరుద్ధు జన్మంబును తద్వివాహార్థంబు భోజకటపురంబునకుం జనుటయు రుక్మి బలభద్రుల జూదంబును రుక్మివధయును బాణాసురయుద్ధంబును నృగోపాఖ్యానంబును బలభద్రుని ఘోషయాత్రయు కాళిందీభేదనంబును కృష్ణుండు పౌండ్రక వాసుదేవ కాశిరాజుల వధియించుటయు కాశిరాజపుత్రుండైన సుదక్షిణుండు దక్షిణాగ్నిహోమంబు వేల్చి కృత్యం బడసి కృష్ణు పాలికిం బుత్తెంచిన సుదర్శనంబు చే కృత్యను సుదక్షిణసహితంబుగా కాశీపురంబు భస్మంబు సేయుటయు బలభద్రుండు రైవతనగరంబునందు ద్వివిదుండను వానరుని వధియించుటయు సాంబుండు దుర్యోధనుకూతురగు లక్షణ నెత్తికొనివచ్చిన కౌరవులతనిం గొనిపోయి చెఱంబెట్టుటయు తద్వృత్తాంతంబు నారదువలన విని బలభద్రుండు నాగనగరంబునకుం జనుటయు కౌరవులాడిన యగౌరవవచనంబులకు బలభద్రుండు కోపించి హస్తిపురంబు గంగం బడద్రోయం గమకించుటయు కౌరవులు భయంబున సంగనాయుక్తంబుగా సాంబునిం దెచ్చి సమర్పించుటయు బలభద్రుండు ద్వారకానగరంబునకు వచ్చుటయు నారదుండు హరి పదారువేల కన్యకలనొక్క ముహూర్తంబున నన్నిరూపులై వివాహంబయ్యెనని విని తత్ప్రభావంబు దెలియంగోరి యరుగుదెంచుటయు కృష్ణమాహాత్మ్యంబు సూచి మరలి చనుటయు జరాసంధుని చేత బద్ధులైన రాజులు కృష్ణుని పాలికిం దూతం బుత్తెంచుటయు నారదాగమనంబును పాండవుల ప్రశంసయు ఉద్ధవకార్యబోధంబును ఇంద్రప్రస్థాగమనంబును ధర్మరాజు సేయు రాజసూయారంభంబును దిగ్విజయంబును జరాసంధవధయును రాజబంధమోక్షణంబును రాజసూయంబు నెఱవేర్చుటయు శిశుపాలవధయును అవభృథస్నానంబును రాజసూయవైభవదర్శనాసహ్యమానమానసుండై సుయోధనుండు మయనిర్మితసభామధ్యంబున నంగటి పుట్టంబులు దడియ ద్రెళ్లుటయు తన్నిమిత్తపరిభవంబునొంది రారాజు నిజపురి కరుగుటయు కృష్ణుండు ధర్మరాజప్రార్థితుండై యాదవులననిపి కొన్ని నెలలు కాండప్రస్థంబున వసియించుటయు సాల్వుండు ద

పంబు చేసి హరుని మెప్పించి సౌంభకాఖ్యంబగు విమానంబు వడసి నిజసైన్యసమేతుండై ద్వారకానగరంబు నిరోధించుటయు యాదవసాళ్వయుద్ధంబును కృష్ణుండు మాయాశాల్వుని జంపి సాల్వుఁ బరిమార్చుటయును దంతవక్త్రవధయును విదూరథమారణంబును కృష్ణుండు యాదవబలసమేతుండై ద్వారకాపురంబునకుం జనుటయు గౌరవపాండవులకు యుద్ధంబగుచో బలదేవుండు తీర్థయాత్ర చనుటయు అందు జాహ్నవీప్రముఖనదుల గృతస్నానుండై నైమిశారణ్యంబునకుం జనుటయు అచ్చటి మునులు పూజింపం బూజితుండై తత్సమీపంబున నున్న రోమహర్షణుండు తన్నుం జూచి లేవకుండిన నలిగి రాముండు కుశాగ్రంబున నతని వధియించుటయు బ్రహ్మహత్యాదోషంబు గలిగెనని మునులు పలికిన సూతుం బునర్జీవితుం జేయుటయు అమ్మునుల కుం బ్రియంబుగాఁ గానుపాలుం డిల్వలసుతుండగు పల్వలుం బరిమార్చుటయు వారిచే ననుమతుండై హాలధరుండు తత్సమీపతీర్థంబుల స్నాతుండై గంగాసాగరసంగమంబునకుం జనుటయును మహేంద్రనగప్రవేశంబును పరశురామదర్శనంబును సప్తగోదావరిం గ్రుంకుటయును నానావిధదేశసాంద్రతీర్థంబులాడి శ్రీశైలవేంకటాచలంబులు దర్శించుటయు పృథుభూత్రిహారిక్షేత్రసేతుబంధరామేశ్వరముల గని తామ్రపర్ణీతీర్థంబులాడుటయును గోదానంబులొనరించి మలయగిరియందున్న గస్త్యుం గనుటయు సముద్రకన్యాదుర్గాదేవులను పూజించుటయు అందు బ్రాహ్మణజనంబు వలనం బాండవధార్తరాష్ట్రభండనంబున సకలరాజలోకంబు నాశంబొందిరని వినుటయు వాయునందనసుయోధనులు గదాయుద్ధసన్నద్ధులగుటయు విని వారిని వారించుటకై రౌహిణేయుం డరుగుటయు అచట వారిచేతం బూజితుండై వారిని వారింప లేక మగుడి ద్వారకకరుగుటయు కొన్ని వాసరంబులకు మరల నైమిశారణ్యంబునకుం బోయి యచట యజ్ఞంబునుం జేసి రేవతీయునందానునవభృథంబాడి నిజపురంబునకే తెంచుటయు కుచేలోపాఖ్యానంబును సూర్యోపరాగంబునఁ గృష్ణుండు రామునితోడం జేరి పురరక్షణంబునకుఁ బ్రద్యుమ్నానిరుద్ధసాంబుల నిలిపి షోడశసహస్రాంగనాపరివృతుండై యక్రూరవసుదేవోగ్రసేనాది యాదవవీరులు తోడఁగ శమంతపంచకతీర్థంబునకరిగి కృతస్నానుండై వసించియుండుటయు పాండవకౌరవాది సకలరాజలోకంబును తత్తీర్థంబునకు వచ్చుటయు కుంతీదేవి దుఃఖంబును నందయశోదాసహితులై గోపగోపికాజనంబులుం జనుదెంచుటయు కుశలప్రశ్నాదిసంభాషణంబులును ద్రౌపదీకృష్ణభార్యాసంభాషణంబును తదనంతరంబు సకలరాజలోకంబును శమంతపంచకతీర్థంబుల స్నాతులై కృష్ణాదియాదవవీరుల నామంత్రణంబు చేసి నిజదేశంబులకుం బోవుటయు కృష్ణుని దర్శించుటకు మునీంద్రులేతెంచుటయు వారియనుమతి వసుదేవుండు యాగము నెఱవేర్చుటయు నందయశోదాదిగోపికాసమూహంబుల నిజపురంబునకనిచి యుగ్రసేనాదియాదవవీరులు తానునుం గృష్ణుండు నిజపురప్రవేశంబగుటయు తొల్లి కంసునిచేత హతులై యమపురంబున నున్న దేవకీదేవి సుతులఁ గానఁ గృష్ణుండు యోగమాయాబలంబునం దెచ్చి యామెకునిచ్చుటయు అర్జునుండు సుభద్రను వివాహంబగుటయు కృష్ణుండు మిథిలానగరంబునకరుగుటయు శ్రుతదేవజనకులచరిత్రంబును వారలతో బ్రాహ్మణప్రశంస సేయుటయు కృష్ణుండు మరలి తన పురంబునకరుగుటయు శ్రుతిగీతలును హరిహరబ్రహ్మల తారతమ్యచరిత్రంబును కుశస్థలినుండు బ్రాహ్మణు చరిత్రంబును అతనితనయులు పరలోకంబునకుం బోయిన కృష్ణార్జునులు తమ యోగబలంబున వారిం దెచ్చి యవ్విప్రునకిచ్చుటయు కృష్ణుం డర్జునుని వీడ్కొని ద్వారకకరుగుటయు అందు మాధవుండయ్యా ప్రదేశంబుల సకలభాగ్యపరివృతుండై విహరించుటయు యాదవవృష్ణిభోజాంధకవంశచరిత్రంబును అను కథలుంగల దశమస్కంధంబునందు నుత్తరభాగము సంపూర్ణము ॥ ..శ్రీగోపాలకృష్ణార్పణమస్తు. ....

శ్రీమదాంధ్రభాగవతము- ఏకాదశస్కంధము.

శ్రీసీతాపతి లంకేశాసురసంహారచతుర శాశ్వతసత్వా। కౌసల్యాభిభూభవ[illegible]సురరిపుజీవజాలరామనృపాలా॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవై[illegible]రీసమేతుండైన సూతుం డిట్లనియె నట్లు ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె నాయాజన్మ[illegible]మోచనంబునకుం గారణంబగు దివ్యామృతంబు గావున శ్రీమన్నారాయణకథామృతంబు గ్రోలుమని యిట్లనియె॥ ॥బలవత్సైన్యముతోడఁ గృష్ణుండు మహాబలోపేతుండై సకలశాత్రవవీరవర్యుల వడిఁ ఖండించి భూభారము। జ్వాలమై యుండఁగనత్కేళికిఁ దనకా గౌరవ్యదో

ట్లోనత! గ్బలము బాండవసైన్యమున్నడచె నూభాగంబు [illegible] పింపగ ॥అంత॥ మునివరులు సంతసిల్లగ। ననయము నందాద్భుల
కును హర్షంబయ్యెన్ ।దన నిజభక్తు [illegible] యాదవ [illegible] వుడగడ నొప్పెసగెన్ ॥) వ॥ విదితుండై సకలామరుల్లో
లువసురప్ర [illegible] నారయు న్మాన్యుడు [illegible] దసంయు [illegible] విను [illegible] వుదిముట్టన్ వధియించి కృష్ణుండ్లు
స [illegible] నైయున్న [illegible] యదు సైన్యంబు [illegible] నొ [illegible] సహ్యంబయ్యెనత్యున్నతిన్ ॥) సీ॥ ఈరీతి గృష్ణుండు నే పా
ర [illegible] నాశకటత్రుణావర్తసాల్వపన్ [illegible] ధేను [illegible] త్యాసుశిశుపాలదంతవక్త్ర। కంసపౌండ్రా
దిక [illegible] నంబొనరించి [illegible] యము। [illegible] నరగా జేసెననత [illegible] భూపాలనంబమరంజే
సె। [illegible] యూరు వేంద్రులం బరిగంజూచి। [illegible] ములనుచు। పీరి బరిమార్ప నేరక్క వేరొకండు। డై
వమి [illegible] భావనాంతరమునం [illegible] ప్యున్నత వేణుకాననంబు వాయువశంబున నొఱసికొ
నిననసలంబు [illegible] బై [illegible] హించుచందంబు [illegible] బలం [illegible] వైరానుబంధంబులుగల్పించి హతంబొనర్చె ననివి
ప్రశాపంబు [illegible] కారణం [illegible] బు [illegible] పంచెనటవ [illegible] రాజేంద్రుండిల్లి [illegible] ॥ హరి
పాదికములసేవా [illegible] ప్యగణంబు సంభవించెను। యరయగసంయమివరేణ్యయా
[illegible] ॥ [illegible] మోపముతో। వినుమని చెప్పగదొణగెను। ఘనతర
[illegible] సమస్త [illegible] తత్వుండై పరమేశ్వరుండు యదు
[illegible] యంబు [illegible] ధారు [illegible] భూషణము [illegible] బుద్ధులును
కృష్ణా [illegible] విశ్వామిత్ర [illegible] -కణ్వ-దుర్వాస-భృగు-అంగిరస-కశ్యప-వామదేవ-వాలఖిల్య-అత్రి-వసి
ష్ఠ నారదాది మునివరులు స్వేచ్ఛా [illegible] ద్వారకానగరంబునకరుగు [illegible] ఘనుని శ్రీకృష్ణుని కౌస్తుభాభ
రణు [illegible] రత్నమకుటు [illegible] ఘనరత్నకిరీటుని। నాజానుబాహుని
రత్నశోభి [illegible] హస్తు [illegible] పీతకౌశేయవాసు। [illegible] సరోజదళ [illegible] బ్రహ్మాదిసురసేవ్యపాదపద్ము। దుష్టనిగ్ర
హశిష్టరక్షణకరు [illegible] నా [illegible] కవిఖ్యాతచరితు। [illegible] ముద్రని
[illegible] విలు ॥) [illegible] సార్వ [illegible] వినతించర్। మెచ్చుగ [illegible] కాసనములు। నచ్చ
[illegible] ॥) క॥ [illegible] సేవింప। దినములు [illegible] బులగుచుండిరు [illegible] చుసుం [illegible] । వసువులు
నిలు [illegible] నవ [illegible] నాభా ॥) [illegible] భవ [illegible] హరణంబులు మరి తల [illegible]
లకాభరణంబు [illegible] సేవానిరతుల్ ॥) [illegible] శను [illegible] నొందు దీవ
[illegible] మాత్రమై। యొ [illegible] వేళ [illegible] నొ [illegible] యున [illegible] మాను [illegible] సుతింప
గా। [illegible] మున్న [illegible] ॥) క॥ శ్రీనాయ నీనామము। నానాభవరోగకర్మనాశము [illegible] । నా
నంబ [illegible] పథమి [illegible] ॥) వ॥ అనియ నేక [illegible] బ్రస్తుతించి మునివరు [illegible] గాక
టాక్షవీక్షణంబుల నిరీక్షించి [illegible] దీయ [illegible] నామస్మరణంబులు భవరోగహరణంబులు స బ్రహ్మరు
ద్రాదిశరణంబులు [illegible] నాగూపంబులైన వేదినీసురుల పరి [illegible] పహరించు పురు
షులనై శ్వర్యసమేతులుగా [illegible] యోగీశ్వ [illegible] నంతరంబ [illegible] నిచ్చటికేవచ్చిన ప్రయోజనం
బేమి యనిన వారలు భవదీయ పాదారవింద [illegible] నార్థంబుకి [illegible] మిక్కిలి విశేషంబొండెద్ది యనిన వాసుదేవవదనాబ్జామృ
తంబు నిజనేత్రచకోరంబుల [illegible] వ్యాపి హరులై ద్వారకానగరంబునకనతిదూరంబున [illegible] పిండారకంబను
నొక పుణ్యస్థానంబు [illegible] ॥) [illegible] యాదవులుదము। నేర్పు [illegible] సాంబు నెలతుకరూపు। బె [illegible] గా
రించు [illegible] కర్పూరసుగంధి [illegible] ॥) ఉ॥ మూకలు [illegible] యాదవులు ముందటబెట్టుక యార్చినవ్వుచున్। బో
కల బోవుచున్ మునిసమూహము [illegible] నొక్కుచున్। బ్రా కటమై నయీ [illegible] ఘనుగర్భమునందుబు త్ర
డో। యేకతమందు బాలికి [illegible] మునిసముద్రులై ॥) క॥ యిదుడింభకులను గనుగొని। మదయుతులై వచ్చిరనుచు మ
దిలో [illegible] । బొ [illegible] పరిహాస్యంబు చను నే చేయగననుచున్ ॥) క॥ వాలాయము యదుకులని। ర్మూల
కరంబైనయట్టి ముసలంబొక టి। బాలిక [illegible] యించునుబొం। డాలస్యము లేదటంచు ననిపల్కుటయున్ ॥) వ॥ మదో దేక్రాలైన

యాదవబాలకులు మునిశాపభీతులై వడవడ వడంకుచు సాంబుని కుక్షిని బద్ధంబైన గ్రంథి విమోచనంబు సేయు సమయంబున ముస
లంబొకటి భూతలపతితంబైన విస్మయంబునొంది దానిం గొనిచని దేవకీనందనునకు సన్నిధానంబున బెట్టి యెఱింగించిన నతం డా
త్మకల్పితమాయారూపంబగుట నెఱింగియు నెఱుంగని విధంబున వారలం జూచి యిట్లనియె॥ క॥ మదిచెడి కన్నుంగానక మద
యుతులై మీరుగల్లమాటల మునులన్ గదిసి కలతు యకారె యీ పెనుశాపమొందు వేళ్లుంగలరే॥ క॥ ధరణీసురశాప
మునకు హరిహరబ్రహ్మాదులైన సడ్డముగలరే నిలువగ నెవ్వారలు గరము పురాకృతజన్మకర్మము ద్రోవన్॥ వ॥ అ
దిగావున యలినిందాపరత్వంబున యదువంశనాశంబు సంభవించక మానదని పరమేశ్వరుండు వారలం జూచి సముద్రతీరంబు
ననొక్క మహాపర్వతంబున్నది యందు నుండ తూర్ణ ప్రయత్నశాలంభిపణంబు పాషాణంబున మీ భుజాబలంబుచేత నీముసలం
బు వివిధ చూర్ణంబును గావించి కలిపి కంఠిసో యంద నిజ రెండిసముద్రమధ్యంబునం బడవైవుడు వారును నట్లు చేసి శేషిలి
తంబైన లోహఖండంబును సరసుగొనక సాగరంబున బడవైచిన నొక్క మీను గ్రహించి దాని నొక్క జాలరి జాలమా
ర్గంబునం బట్టి యాత్మగతంబైన లోహఖండంబు దెచ్చి బాణాగ్రంబున ముల్కిగా నొనర్చె ననియు నత్కథావృత్తాంతం
బు సెప్పిన బాదరాయణిం గనుంగొని రాజేంద్రుం డిట్లనియె॥ క॥ చిత్తంబు చేక్రియ నిలుచున్ జిత్తజగురుపాదపద్మసేవ సదా

వసుదేవునకు నారదుండు దెలిపె విదేహర్షభసంవాదము నేపురాతనపుణ్యకథ.

యత్నము సమునివసుదేవునకు చిత్తము కగనిల్పి యెట్లు చెందెమునీంద్రా యని యడిగిన రాజునకు శుకయోగీంద్రుం డిట్లనియె॥
క॥ వినుము నృపాలక సెప్పెద ఘనమెవిలసిల్లు పూర్వకథ గలదదియున్ దనుద్వారకకేతెంచి మున్నెవరగ నారదుం డుకృ
ష్ణునెయ్యున గాంచెన్॥ వ॥ దేవముని శ్రీకృష్ణసందర్శనార్థంబరుగుదెంచి తత్కృహాభ్యంతరంబునకరిగిన వసుదేవుండమ్మునీంద్రు
నినర్ఘ్యపాద్యాదివిధులంబూజించి సనాసనాసీనుం గావించి యుచితకథావినోదంబులం బొదవు పుచ్చుచు నిట్లనియె పనిరుం
డు నారాయణచరణసరసీరుహభజనపరాయణత్వంబు నిరంతరంబు నొంపియుంట్టి వానికి మృత్యువు సన్నిహితంబై యుండు
నీదర్శనంబు సంకృతార్థుండ నైతి నచ్యుతానంత గోవిందాది నామస్మరణైకాగ్రచిత్తులై సమీరవనతి పుణ్యపురుషుల సమాగ
మంబు పలోకులు సుఖాశ్రయులై యుండుదురు దేవతాభజనంబు సేయువారిని గీర్వాణులును గ్రహింతురట్లు సజ్జనులు
ను దీనవత్సలులును నగువారలు పూజనాదిక్రియలచేనా దేవతలను భక్తిసేయుదురు కావున శ్రీమన్మహాభాగవతకథాసమూ
హంబులం గలధర్మంబులడిగెద నేయే ధర్మంబులు శ్రవణసుఖంబులు గావిని దండనరకిం కరి తాడనంబులం బడక ముకుంద చ
రణారవిందవందనాభిలాషులై పరమపద ప్రాప్తులగుదు రాధర్మంబులానతిమ్ము తొల్లి గోవిందుని మిత్రుని గాంగోరి ముక్తి
మార్గంబెఱుంగలేక దేవతామాయం జెది చిత్తవ్యసనాంధకారంబగు సంసారంబునం దగులువడియున్న వాడ హరికథా
మృతంబు వెల్లిగొల్పుము తైలి సుఖంబుగలుగఁ ననిన వసుదేవకృత ప్రశ్నుండై సనారదుండు వాసుదేవకథాప్రసంగసల్లాప
హర్షసమేతుండై సంతసంబంది యిట్లనియె॥ క॥ సనునీవు సేయు ప్రశ్నము జనసన్నుత వేదశాస్త్రసారాంశంబై ఘనమగు
హరిగుణకథనము విను మని వినిపించ దొరగె వేదకదలిర్పన్॥ క॥ అతిపాపాత్ముండైనను సతతము నారాయణాఖ్యశబ్దము
మదిలో పఠనంబుగఁ బఠియించిన చతురుం గొనియాడఁగ కమలసంభవువశమ్మే వసుముగావునఁ బరమేశ్వరభక్తిజనకం
బై కైవల్యపదప్రాప్తికరంబై యొప్పుచున్న విదేహర్షభసంవాదంబనాఁ బరగు నొక్క పురాతనపుణ్యకథావిశేషంబె
ఱింగించెద సావధానమనస్కుండవై యాకర్ణింపు మని యిట్లనియె॥ గీ॥ వినుము స్వాయంభువుండను మనువునకును రమణుండ
యించెను ప్రియవ్రతుండనంగ దనయుఁ డాతని కాగ్నీధ్రుండగు సుతుండు జాతుండయ్యె భువనవిఖ్యాతుఁడగుచు॥ వ॥
ఆయాగ్నీధ్రునకు నాభియను ప్రాజ్ఞుండగు తనూభవుండుదయించె నతనికి ఋషభుండను నుత్తమాత్ముండుదయించె సిద్ధగణి భారంబు పూనియా
జ్ఞాపరిపాలనంబున సహిత రాజన్యరాజ్యంబు లస్వవశంబు గావించి యెంత నానాభోగసంపన్నుండైనను
ఖుండు పుట్టిన తదంశహరిదాసుండై సుత శతకంబువడసెనందు జ్యేష్ఠుండగు భరతుండను మహానుభావుండు నారాయణప
రాయణుండై యిహలోకసుఖంబులం బరిహరించి విజన్మత్రితయంబును ఘోరతపంబాచరించి గీర్వాణసుఖపారవశ్యంబు ప
రిహరించి సకలబంధవిముక్తుండై వాసుదేవపదంబును బొందె నాతని పేర భారతవర్షంబను భూఖండము మహావ్యవహారంబు
నెగడి జగంబునం బ్రసిద్ధంబయ్యె నతని యనుజులైన తొమ్మండ్రు కుమారులు బలపరాక్రమప్రభావరూపసంపన్నులై నవఖం
డంబులకు నధిష్ఠాతలైరి వెండియు వారలలో నెనబదియొక్కండ్రు గురుకుమారులు నిత్యానుష్ఠానపరతంత్రులై విప్ర

త్వంబంగీకరించిరి యందు గొందఱు శేషించిన వారు కవి హరి అంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయన హవిర్హోత్ర ద్రమీళ చమస కరభాజనుల నం బరగు తొమ్మండ్రు గురుపూర్వ ప్రకాశితులై బ్రహ్మాదిస్థావరాంతమగు జగత్త్రయంబును బరమాత్మస్వరూపంబుగాఁ దెలియుచు ముక్తులై యవ్యాహతగమనులై సిద్ధసాధ్యయక్షగంధర్వకిన్నరకింపురుషనాగలోకంబులందు స్వేచ్ఛావిహారంబు సేయుచు నిరంతరానందంబు వడయుచుండి రొక్కనాఁడు. ॥ క॥ జగదేకనాథుగుణములు। మిగులఁ దలంచుచు సంస్మరణతోడ మీఱిన భక్తిన్। బగలును రాత్రియు నేమఱ। కగజేంద్రియులునై నతపసులు ధాత్రిన్॥ క॥ ఊహింపఁ బుణ్యవంతుఁడైనఁ బి। దేహుని యజ్ఞాంతమందు నేతెంచిరి తా। గేహంబు వెడలి మెచ్చఁగ నీ। మోహవివర్జితులఁ బుణ్యమునిసంఘములన్॥ గీ॥ అర్ఘ్యపాద్యాదివిధుల నన్నియును దీర్చి। బూజఁ గావించి వారలఁ బొలుపు మిగుల। నుచితపీఠంబులందుండ నునిచె నెలమి। నవముని శ్రేష్ఠులను భూమినాయకుండు॥ క॥ వారలకెల్ల మునీశ్వరు। లారవ మునవిష్ణుమూర్తులై కొనిరి మహా। భూరి తసోధనవర్యులు। సారవిహీనంబులైన సంసారములన్॥ క॥ పరికింపఁగ నేర్తురు। క్రూరులు బహుదుఃఖరోగసంస్పర్శ బుద్ధులఁ నీరసు

——శ్రీ ఋషభసూనుండగు కవి యను మునివిదేహునకు సేయు పరమార్థోపదేశము. శ్రీ——

లు నరులు గావున। నారయ సుజ్ఞానబుద్ధి నానస యోగీశ్వర హరియు సకలజంతుసంతానంబుకంటె మానుషాకారంబు నొందుట దుర్లభంబంతకంటె నారాయణచరణయుగళస్మరణపారాయణులగుట మేలు కావున నత్యంతావశ్యకంబగు క్షేమంబడుగవలసెం బరమేశ్వరుండు ప్రపత్తినిష్ఠులకు సామాన్యం బెట్లొసంగును తెఱంగానతిండనిన విని విదేహభూపాలునకు హరికథామృతపానాతిపరవశులై నమ్మునిసమాజంబునందు గవియను మహాను భావుండిట్లని చెప్పందొణంగె అరిషడ్వర్గంబునందు నీషణత్రయంబునందు నడఁగు భావజనితాత్మసంశయముక్తచిత్తుండగునట్టి వానికెవ్విధంబున నచ్యుతపాదారవిందభజనంబు సంభావించు విశ్వంబును నాత్మయు వేఱుగా భావించువానికి పరతత్త్వం బెట్లు లేదు అవిద్యాంధకారమగ్నులకు హరిచింతనం బెట్లు సిద్ధించు శరీరమునకు తోంటి కర్మబంధంబు లెడి విపరతత్త్వం బెబ్భంగిం జేరుముకుళితనేత్రుండై నరుండు మార్గభ్రమణంబునఁ జోటు పాటు వడిచనుచందంబున విజ్ఞానవిమలహృదయభక్తిభావనావశంబు లేనన్న బరమపదంబు వీరికెవ్విధంబు నంగలుగునని యడిగితి విగావునఁ జెప్పెద సావధానుండవై యాకర్ణింపుము॥ క॥ కరణత్రయంబు చేతను। నరుఁ డేకర్మంబు సేయు నయ్యైవేళన్। హరికర్పణమనిపలుకుట। పరువడి సుజ్ఞానమంత్రపరమమునీంద్రుల్॥ వ॥ జ్ఞానాజ్ఞానంబులందు సంకలితుండై నష్టస్మృతివిపర్యయంబు నొందునట్లు గావున గురుదేవతాత్మకుండై బుద్ధిమంతుండై నమస్కృత్య శ్రీవల్లభుని నుత్తమోత్తమునిగాఁ జిత్తంబునఁ జేర్చి సేవింపవలయు స్వప్నమనోరథేచ్ఛాద్యవస్థలయందు సర్వసంకల్పనాశంబగుటం జేసి వానిఁ గుదియంబట్టి నిరంతరహరిధ్యానపరుండైనవానికి కైవల్యంబు సులభంబు వంగి తెలియఁ గలక్కఁబై యుండు॥ సీ॥ సంతతంబును గృష్ణసంకీర్తనంబులు వీనులకింపుగా వినఁగవలయు। హరినామ చింతనంబు హర్షంబుతోడుతఁ బాటలనాటలఁ బనుపవలయు। నాయుని దివ్యనామాక్షరంబులు హృదయంబునందు సతతంబు నెన్నవలయు। కంజాక్షునీలలు గాంతారముల నైన భక్తియుక్తంబుగాఁ బాడవలయు। వెఱ్ఱిమాడ్కి నిలీలతో విశ్వమయుని। నొకవ్వచుముఁ లోకబాహ్యత నొందవలయు। నింతయును విష్ణుమయమని యెఱుఁగవలయు। భేదముననిఁ బవలవమ మేదినీశ॥ వ॥ అనిన విదేహభూపాలుండు భాగవతధర్మం బెట్టిదే ప్రకారంబు సంబ్ర

——శ్రీ ఋషభసూనుండగు హరి యను నంతరిక్షుండను సేసెడు భాగవతస్వరూపోపదేశము. శ్రీ——

వర్తించునట్టి భాగవతచిహ్నంబులెవ్వియుం తయునెఱుంగింప మీరగయర్హులరనిన నందులో హరియను మహాత్ముండిట్లనియె॥ గీ॥ సర్వభూతమయుండై వసరసిజాక్షుఁ। డలఁడెతనయాత్మయందుండు నెడి వాఁడు। శంఖచక్రధరుండంచుఁ జనెడు వాఁడు। భక్తిభావాభిరతుఁడు వో భాగవతుఁడు॥ క॥ వర్ణాశ్రమధర్మంబుల। నిర్ణయకర్మములఁ జెడకనిఖిలజగత్సం। పూర్ణుఁడు హరియనునాతఁడె। వర్ణింపగ భాగవతుఁడు వసుధానాథా॥ వ॥ ఇట్లు సర్వసంగపరిత్యక్తుండై నిఖిలాంతరాత్మకుండైన పరమేశ్వరుండరుణగభస్తి- కిరణసహస్రంబుల లోకత్రయంబునుం బావనంబు సేయు చందంబున నందనందనుని చరణారవిందగళితపుంజంబుల చేతం బవిత్రంబు సేయుచును రాసురుజేగియమానంబైన జనార్దనపాదారవిందంబునకు వందనాభిలాషులై భక్తియులవమాత్రంబును జలింపనీక సుధాకరోదయంబున దివాకరజనిత తాపంబు నివారణంబైన భంగి నారాయణాంఘ్రినఖమణిచంద్రికానిరస్తహృదయతాపుండై యాత్మీయభక్తిరచనానుబంధబంధురుండును నై వాసుదేవచరణసరోరుహధ్యానానందపరవశుండగు నతండు భాగవతప్రధానుండని యెఱింగించిన విని విదేహుఁ డిట్లనియె॥ క॥ గజరాజవరదుగుణము

ఉ॥ భద్రి జగత్పావనములగుటం జేటపడంగా । సుజనాను మోదంబుగను గాంచి జితేంద్రియుడవిగ నాపు వేడుక వుట్టెఁ ॥ అనినవిని యంతటం బుంణను ఋషి శ్రేష్ఠుండిట్లనియె ॥ క॥ పలికెన్ పిప్పలాయనుండనగా సాదరంబుగ వినుమని । శ్రీసుతుడ ప్రత్యగ్రగుణ జగ । త్సృష్టికిని నారాయణుండు హేతువు నరేంద్రా ॥ వ॥ ఏకంబై నిర్గుణపరబ్రహ్మంబునందు జనించినది యై యుజ్జగజననంబై యజ్ఞానంబైన మాయయ సృష్టి స్థితి లయములు వా మాయ చేత జగంబు నిర్మించి సృజించుచుండు నింద్రియాత్మ ప్రభృతులైన సకల మర్త్యులకు వ్యాప్తుడై వెలుగుచుండు నాకంబర మేశ్వరుని బొందు నాతనియు నాలుగవయవస్థయుగల బ్రహ్మంబునందు జాగ్రత్స్వప్నసుషుప్తి యవస్థాంబులను త్రివిధ భేదంబులు గలిగియుండు జీవుండు నంబుననవిద్యాకార సంవృతుండై నామరూపంబులం బొందుచు మోహంబున స్వప్నావస్థల దగిన క్రియ త్రివిధంబగు మాయయు నాత్మయందు లీనంబగు బరమేశ్వరుండా మొదల సృష్టి వ్యవహారంబు మహాభూతమయంబైన సృష్టి నింగలుగం జేసియందు ఆత్మాకారంబైన యాత్మనే కానివింద్రియంబుల భేదంబు గల్పించు గుణంబుల చేత గుణంబులంగీకరించు నాత్మ యందు త్రిగుణంబుల వలన నజ్ఞానంబు జేయుచున్న వాడై సృష్టి యాత్మయంబుగా భావించు దేహాత్మబుద్ధియైన నిత్యకర్మంబుల నాచరింపుచు ఫలంబులకు వశుండై వర్తించు వారు దుఃఖంబుల బడియుందురు కర్మఫల ప్రాప్తి జననమరణ ప్రవాహంబున జన్మసహస్రంబుల బొందుచు సంసారకాలంబునం దైన ప్రళయకాలంబున సకల లోకంబులు బ్రహ్మంబు బొందుచుండు అవి మీకు తెలియవలెనే మిచే సృష్టి సకల లోకంబులను తేజంబున సకల లోకంబులు సహించు సమస్త లోకంబులను దహించుచు జ్వాలాజాలంబు వాయువహాయుండై యంతట వర్షించు సంవర్తక మేఘంబులు జలంబులచే నాలుగు దిక్కుల నిండి జలమయంబై యుండు ఆకాశంబున శబ్దగుణంబుగల దిగ్గజ యాత్మయందడంగు నింద్రియంబులు మనంబును బుద్ధియు వికారంబులు సోహం కారంబు ప్రవేశించు నాయహంకారంబు గుణయుక్తంబై పరమాత్మనం జేరునిట్లు త్రివర్గాత్మ సృష్టిస్థితిలయకారిణియగు మాయ యిట్టిదియని తత్స్వరూపము మాహాత్మ్యంబులు వివరించి నరనాథుండిట్లనియె ॥ తే॥ జ్ఞానవిహీనమైన నరసంఘము గానగరానిమాయ దా । లోననడంచి మోసపుహరి లోకము జెందు నుందయుండగ । మానుష సర్వ వాక్య సంభావనయిక్క కథ వేడ్క । బూనుక జెప్పుమన్న ప్రబుద్ధుండును ని

——— ఋషభకుమారులలో ప్రబుద్ధుడు లాహ్వానయును నెప్పి ఉపదేశము. ———

ట్లనుగారవంబున ॥ వ॥ మహాత్మ్యయోగ్యంబులం బ్రతిదినంబు నాయుష్యం యంబు నొంది దేహి దేహాకళత్ర మిత్ర భ్రాతృమాతృపాశబద్ధుండై వివశుండై యంబుగా సంసారాంధకారంబున గతాగతకాలంబుల నెఱుంగక దివాంధంబులు జంతుజాలంబు లభ్యంగి జన్మజరాదోగ విపత్తి మారణంబులం బొందు శోకంబు మేలనుచు బ్రమోదమోహంబు విరాజమానహస్తులై ఏవయాపత్తంజిక్కి తమ్ముం దారెఱుంగక నుండి విష్ణుమాయంబు తెలియక వర్తించు మూఢుల గుజనంబుల పొంతం బోవక గోవిందవిష్ణుభక్తి భావంబుగల సద్గురులం బ్రతిదినంబు భజియించి వినయంబున భూతదయయును హరికథాశ్రవణంబును బ్రహ్మచర్యవ్రతంబును విషయంబుల మౌనంబు జేయుటయు సాధుసంగంబును సజ్జన మైత్రియు వినయసంపత్తియు శుచిత్వంబు తపంబును తుష్టియు మానవ్రతంబును వేదశాస్త్రాభ్యాసము ఉపగామస్థానంబును అహింసయును క్షమయు భావి సర్వసహిష్ణుతయు ఈశ్వరుని సర్వగతుని గా భావించుటయు ముముక్షుత్వంబును జనసంగవర్జనంబును వల్కలాది ధారణంబును యదృచ్ఛాలాభ సంతుష్టియు వేదాంతశాస్త్రవిజ్ఞానంబును దేవతాంతరనిందా వర్జనంబును కరణత్రయశిక్షణంబును సత్యశౌచ దమాది గుణవిశిష్టత్వంబును గృహదారాపత్య క్షేత్ర మిత్ర వితానంబుల హరికర్పణంబు సేయుటయు ఇహపర వర్జనంబును జేయుటయును భాగవతోత్తమ ధర్మంబులని చెప్పియుండిరియె ॥ క॥ హరిదాసుల మిత్రత్వము । మురరిపుకథలెన్నికొనుచు మోదముతోడన్ । హర్షాశ్రుపులకితుండయి । ఘనుడు హరిమాయ గెల్చు ఘనపవనేశా ॥ వ॥ అనిన రాజేంద్రుండు వారలకిట్లనియె భాగవతులారా సకలలోకనాయకుండగు నారాయణుండనంబరగిన

పరమాత్మని త్రభావంబు వివరింపవలతునా నతిఁడనిన పిప్పలాహ్వయుండిట్లనియె॥ సీ॥ నరవర విను జగన్నాథుని చారిత్ర మెఱిఁగి
తు నీమదికింపుమిగుల। లసముద్భవస్థితిలయకారణంబై నదే హేంద్రియాదులఁ దిరముగాఁగఁ। జేసినుత్తు నెవ్వఁడు పరంజ్యో
స్స్వరూపంబు జ్వాలలన లుపఁగఁ జనని పగిది। నింద్రియంబు లనాత్మ నెనయవు శబ్దంబు బోరయక సుషిరంబుఁ బొందు
త్య। మునఁగ సత్త్వరజస్తమోమయగుణంబు। మహదహంకారరూపమై మహిమ వెలయుఁ। జేతనత్వంబు గలదీని జీవ మం
దియ సదసత్స్వరూపమై యొన్న బడును॥ వ॥ దీనికిం బెక్కైనది పరమాత్మగా నెఱింగి కమలసంభవాదులును తియంతగా
ట్టిపరమాత్మ స్థావరజంగమంబుల నధిష్ఠించి వృద్ధిక్షయంబులం బొందక నిమిత్తమాత్రంబు నందరుల తాదులందు జీవంబు లేక
తదంతరస్థుండై వర్తించు నంతస్సర్వేంద్రియావృతంబై యాకారంబు నష్టంబైన మనంబును వాసికృతవిరహితుండై తిరు
గుచుండు నిర్మలజ్ఞానదృష్టిగలవానికి భానుప్రభాజాలంబు తోచిన క్రియ ననుజ్ఞానవంతుండు హరిభక్తిచేతగుణకర్మార్థంబు
లైన చిత్తదోషంబులు భంజించి భగవత్సదనంబు చేరుననిన విని రాజిట్లనియె॥ క॥ పురుషుం డేయే కర్మము। పరువడిగావించి పు
ణ్యపరుఁడై మునుఁ దా। మరితములఁ దొరిగి మురిరిపు। చరణయుగంబెల్లు చేరుసన్మునివర్యా॥ వ॥ అనిన నినియందు నావిర్హో

ఋషభకుమారులలో నావిర్హోత్ర ద్రమీళులు దెలిపే పరమార్థోపదేశము.

త్రుండిట్లనియె కర్మాకర్మవికర్మప్రతిపాదకంబులగు శ్రుతివాదంబుల లౌకిక వర్ణితంబులట్టి యామ్నాయంబులు సర్వేశ్వ
రస్వరూపంబులు గాన విద్వాంసులు నెఱుంగ లేరు అవికర్మాచారంబుల నంబకు మోక్షంబు కొఱకు నారాయణభజనంబు
పరమపావనంబు వేదోక్తంబుల నాచరింపక ఫలంబులకు వాంఛ సేయువారలనేక జన్మాయుతంబులం బడయుదురు మోక్షం
బున పేక్షించువాడు విధిచోదితమార్గంబున హరిం బూజింపవలయు నట్టిపూజాప్రకారం బెట్లనినఁ బవిత్రగాత్రుండై జనార్ద
నుసన్నిధిం బూతచిత్తుండై విధ్యుక్తప్రకారంబునఁ జక్రధరుని ధ్యానించి గంధపుష్పధూపదీప నైవేద్యంబులు సమర్పించి సా
ష్టాంగదండప్రణామంబు లాచరించి భక్తిభావనావిశేషుండగుచు నతండు హరిం జేరు నని చెప్పిన విని విదేహుండిట్లనియె నీశ్వ
రుండే యే కర్మంబుల నాచరించె నంత నెఱింగింపుమనిన ద్రమీళుండిట్లనియె॥ క॥ తారల నెన్నఁగ వచ్చును। భూరేణుల లెక్కఁ
బెట్టఁ బోలును ధాత్రిన్। నారాయణగుణకథనము। లారయ వర్ణింపలేరు హరబ్రహ్మముల్॥ వ॥ ఇట్లు గావున నాత్మసృష్టం
బైన మనంబునఁ బంచభూతనికరంబును పురంబొనరించి యందు నిజాంశంబున ప్రవేశించి సగుణనిష్ఠుండై నారాయణాభి
ధానంబునుం గల ఋషీశ్వరుండగు పరమేశ్వరుండు వెలుగొందెనతని దశేంద్రియంబులచేతఁ బాలితంబులైన దేహంబు
లు ధరియించి జగద్రక్షకత్వ సంహారకత్వాదిగుణంబులు గలుగుటం జేసి గుణనిష్ఠుండై రజస్సత్త్వతమోగుణంబుల బ్రహ్మవి
ష్ణురుద్రమూర్తుల నంబరగి త్రిలోకాత్మకుండ నంబడు నారాయణాఖ్యుని చరిత్రం బెఱుంగించెద నాకర్ణింపుము॥ క॥ ధర్ముం
డు దక్షపుత్రిక। నిర్మలమతి బెండ్లియాడి నెఱిఁ బుత్రునిఁ దాఁ। దర్మ్యుని నారాయణ ఋషి। నర్మిలిగ నెనము బదరి కాశ్రమమం
దున్॥ గీ॥ అట్టి నారాయణాహ్వయుం డైన మౌని। బదరికాశ్రమమందున పారనిష్ఠ। దపము గావింపఁ బలభేదిదలఁకి మదిని।
మీనకేతను డివిజకామినులఁ బనిచె॥ వ॥ వారు నారాయణాశ్రమంబునకు నతని తపోవిఘ్నంబు సేయ వచ్చు నప్పుడవ్వనంబు
సాలరసాలబిల్వకదళీఖర్జూరజంబూజంబీరచందనపున్నాగమందారాదివివిధవృక్షనిబిడంబును పుష్పఫలభరిత శాఖావన
మ్రతరులతాబృందంబును మాధవీకుంజమంజరీపుంజమకరందపానమత్తమధుకరనికరఝంకారరవ ముఖరిత హరిదంత
రంబును కనకకమలకల్హారవిలసత్సరోవిహరమాణచక్రవాకబకక్రౌంచమరాళదంపతీమండలమండితంబును మృణాళ
భోజనాసక్తసారసచయ చంచూపుట విపాటితకమలముకుళకేసర విసరవితత ప్రశస్తసరోవరంబును నై వెలయు నవ్వనం
బున నిందువదనలందంద మందగమనంబుల జెందు ఘర్మజలబిందుబృందంబులు నఖాంతంబుల నోసరింపుచు డాయంజనున
ప్పుడు॥ చ॥ మదనుని బాణజాలమున మగ్నత బొందక ధైర్యవంతుఁడై। ముదితల వాడిచూపులకు మోహము నొందక నిశ్చ
లాత్ముఁడై। హృదయమునందు నచ్యుతు రమేశు నరంతుఁ జగన్నివాసునిన్। వదలక భక్తినిల్పు ముని వారికి నిల్లు నె మాని పెంపు
నన్॥ క॥ జంభారి పంపునను మీ। రంభోరుహవదనలార యరుదెంచితిరా। సంభవద్వాహల వాంఛా। రంభంబునఁ దిరుగుడనిన
లజ్జించి వెసన్॥ సీ॥ దేవ మానీశ నీదివ్యచారిత్రంబు నెఱిఁగి సన్నుతి సేయ నెవ్వఁ డోపుఁ। బుత్రమిత్రకళత్ర భోగాదులను మా
నితపము గావించు సద్ధర్ములకును। విఘ్నముల్ చెందు నేవిశ్వేశుఁ గొల్చిన యతనికి నంతరాయంబు వలన। కామంబు క్రోధం
బు గెలిచిన తపములు పల్వలోదకమున భంగిఁ గావె। నిన్ను వర్ణింప నలవియే నిర్మలాత్మ। రమణులో గోమమాయ పరాధ మనుచు।

నుతించినయతడు ప్రసన్నుఁడగుచు। దనదుసామర్థ్య మెఱుఁగఁ బడఁజేయవలయు॥)వ॥ అమ్మునీశ్వరుండు పరమాశ్చర్యనిధానంబు గాని జలనూపురంబులవలనం ద్రికోటికన్య కానివహంబులనుద్భవింపఁ జేసిన గంధర్వవిబుధ కామినీసముదయంబులు పరమాద్భుతభయంబులు మనంబులం బొడమ నుతించి యవ్విలాసినీసమూహంబులో నూర్వశియను దానిం గొనిచని పాకశాసనుసభాభవనంబునం బెట్టి తద్వృత్తాంతం బంతయు విన్నవించిన నాశ్చర్యయుక్తహృదయుండై శునాసీరుం డూరకుండె నిట్టి నారాయణమునీశ్వరు చరిత్రంబు విను వారలు పరమకల్యాణగుణవంతులగుదురని చెప్పిన॥)గీ॥ ఋషభునకు నాత్మయోగమీరీతిఁ జెప్పె। నచ్యుతుఁడు భూమిభారము నడఁపనెంత। సొరిదినవతారములు దాల్చె సొంపు నెవఁడు। రాత్రిచరులను జంపనీరసము తోడ।)వ॥ అట్టి పరమేశ్వరుని లీలాగృహీతంబులగు మత్స్య కూర్మ వరాహ నారసింహ వామన రామ రఘురామ రామ బుద్ధ కల్క్యాద్యవతారంబుల నేకంబులు గలవు శేష భాషాపతుల కైనవర్ణింపనలవి గాదు మరియును॥) సర్వలఘుసీసము॥ నవవికచసరసిరుహనయన యదుకుల జలనిధి శశి। జలధిజకుచకలశ లలితమృగమదరుచిర పరిమిళితనిజహృదయధరణిభరణ। ద్రుహిణముఖసురనికరవిహితనుతి కలితగుణ కటిఘటితరుచిరతరకనకవసన। భుజగరిపువరగమన రజతగిరిపతివినుతసతతవృత జపనియమసరణిచరిత ॥ కిటికమఠకిటినృహరిసమితబలినిహితపదపరశుధరదశవదనరిపు రిపుబల। ముసలధరకలితలుపమదపహృతినిపుణ కరివరదమునిజనమనుజసురగరుడవినుత॥)వ॥ఇవ్విధంబునం బ్రవర్తిల్లిన శ్రీమన్నారాయణమూర్తి లీలావిలాసంబులవంతంబులు గలవు మనోవాక్కాయకర్మంబుల హరి పూజనంబు సేయక విపరీతగతులందిరుగుచుండు జనుల కెవ్విధంబున గతిగలుగునని నన్నడిగినఁ బ్రమదంబు నొందు చాతఁడిట్లనియెఁ....... నట్టి జనులు ముక్తి

ఋషభకుమారులగు చమసకరభాజనులు సేసెడు పరమార్గోపదేశము.

నొందు నుపాయం బెట్టు లంతయు నెఱుంగింపుమనిన చమసుండిట్లనియె॥)సీ॥హరిముఖబాహూరుపదాబ్జములందు వరుస చతుర్వర్ణవర్గసమితి। జనియించె నందులో సతులును శూద్రులు హరిఁ దలంచుట కలిమియనములు। వేదశాస్త్రపురాణవిఖ్యాతులై కర్మకర్తలై విప్రులు గర్వ మెసఁగి। హరిభక్తిపరులను హాస్యంబు సేయుచు నిరయంబు నొందుట నిజముగాదె। వ్యాధులవ క్వాన్నములను దామెసఁగఁ గోరి। జీవహింసకుఁ జనువానిఁ జెందు నఘము। హరి నుతింపక స్త్రీలోలుఁడైన వాఁడు। నరకవాసుండునగుచుండు ననవరతము॥)వ॥అట్లుగావున గృహక్షేత్ర పుత్త్ర కళత్ర ధనధాన్యాదులందు మోహితుండై ముక్తిమార్గంబుల ప్రత్యక్షంబుల నిందించు వాఁడును హరిభక్తివిరహితుండును మర్త్యతింగూలుదురని మునివరుండానతిచ్చిన విదేహుండిట్లనియె॥)గీ॥ ఏయుగంబునందు నేరీతి వర్తించు। నెట్టి రూపువాఁడు నెవ్విధమున। మనుజులెంపబడెను ముని దేవగణముచే। విష్ణుఁ డవ్యయుండు విశ్వవిభుఁడు॥)వ॥అనిన విని యంతకరభాజనుండిట్లనియె నానావతారంబులును నానారూపంబులును బహువిధవర్ణంబులును గలిగి రాక్షసులను సంహరించి దుష్టజననిగ్రహంబును శిష్టజనపరిపాలనంబునుం జేయుచుండు. కృతయుగంబున శుక్లవర్ణుండై చతుర్బాహుండై జటావల్కలకృష్ణాజినోత్తరీయ జపమాలికాదండకమండలు ధరుండై హరి నిర్మలతపోధ్యానానుష్ఠానగరిష్ఠులైన పురుషశ్రేష్ఠులచేత హంసుండు సుపర్ణుండు వైకుంఠుండు ధర్ముండమలుండు యోగీశ్వరుండు ఈశ్వరుండు పురుషుండు అవ్యక్తుండు పరమాత్ముండను దివ్యనామంబులం బ్రసిద్ధివహించి మొదటి యుగంబున గణుతింపంబడు త్రేతాయుగంబున రక్తవర్ణుండై బాహుచతుష్క మేఖలాత్రయవిశిష్టుండై హిరణ్యకేశుండును వేదత్రయస్వరూపుండును స్రుక్స్రువాద్యుపలక్షణశోభితుండై విష్ణు యజ్ఞ పృశ్నిగర్భ సర్వదేవ యురుక్రమ వృషాకపి జయంత ఉరుగాయాఖ్యల బ్రహ్మవాదులచేత నుతియింపంబడు ద్వాపరంబునందు శ్యామలదేహుండును పీతాంబరధరుండును బాహుద్వయోపశోభితుండును దివ్యాయుధధరుండును శ్రీవత్సకౌస్తుభవనమాలికావిరాజమానుండును మహారాజోపలక్షణుండును నై జనార్దన వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ ఋషి పురుష మహాత్మ విశ్వ నారాయణ విశ్వరూప సర్వభూతాత్మకాది నామంబుల వెలసి మూర్ధాభిషిక్తులచేత సన్నుతింపంబడు కలియుగంబున కృష్ణవర్ణుండును కృష్ణనామకుండును నై భక్తసంగతుఁ డాననంబు పుండరీకాక్షుండు వివిధయజ్ఞంబులచే సంకీర్తనాముల చేతం బ్రస్తుతింపంబడు హరి రామ నారాయణ నృసింహ కంసారి నళినోదరాది బహువిధనామములచే బ్రహ్మవాదులు మునీంద్రులును నుతియింపుదురు మరియును॥)గీ॥ ద్రవిడదేశంబునందు లంద్రామ్రపర్ణి। సహ్యజా కృతమాలాదిసకలనదుల। నెవ్వఁడేని యు భక్తితో నేగి యచట। బొదలి తర్పణమొగిఁ జేయఁ బుణ్యమొదవు॥)వ॥ ఇవ్విధంబునం బ్రశంసింపందగిన కావేర్యాది మహానదీపావనజల స్నానపానంబుల

లనువిష్ణుధ్యానకథాసుధారసానుభవంబులన్నిగూఢులగు భాగవతోత్తములుగలిగి రేనియుం జెడనిపదంబునుంబొందుదుర
నిఋషభకుమారులుభగవత్ప్రతిబింబంబులైనపరమపురుషుఁడవో లెవిదేహజనపాలునకుని శ్రేయసపద ప్రాప్తికరం
బులైనభగవద్భక్తిధర్మంబులుపదేశించియంతర్ధానంబునొందిరిమిథిలేశ్వరుండునుసుజ్ఞానయోగంబంగీకరించినిర్వాణప
దంబునొందెనీయుపాఖ్యానంబువ్రాసినపఠించినవినిన నాయురారోగ్యైశ్వర్యంబులుంగలిగిపుత్రపౌత్రవంతులైసకలక
లికల్మషరహితులై విష్ణులోకనివాసులగుదురనినారదుండువసుదేవునకుం జెప్పెనుగావున॥) సీ॥ కమలాక్షుపదభక్తికథన
ముల్వసుదేవపేరియఘంబులఁబాపి వెలసితీవు। భువనప్రసిద్ధిగాఁబొలుపొందుసత్కీర్తిగైవల్యలక్ష్మియుఁగలుగుమీకు। నారా
యణుండునీనందనుండను మోహమెడలించివిష్ణుగా నెఱుఁగికొలువు। నుతడునీతనయుఁడై యవతరించుటజేసిసిద్ధించె దేహ
సంశుద్ధినీకు। సరససల్లాపశయ్యాహార్దసౌహృద్యమున। భావనంజైతిశిశుపాలపౌండ్రనరక। మురజరాసంధయవనులుముదముతో
డ। వాసుదేవునిజెందిరి వైరులయ్యు॥) క॥ దుష్టజననిగ్రహంబును। శిష్టప్రతిపాలనంబు సేయుఁగాహరిదా। సృష్టినవతార

బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణునివైకుంఠమునకు బిలువవచ్చుట.

మొందెను। స్రష్టముఖానేకదివిజసంఘముఁ బ్రోవన్॥) వ॥ అట్లుగావునలోకరక్షణార్థంబుకృష్ణుండవతారంబునొందెనని
యునుహరిభక్తిపరంబులగునుపాఖ్యానంబులు నారదుండుపన్యసించినవినివిస్మితచిత్తులై దేవకీవసుదేవులు కృష్ణునింబర
మాత్మునిఁగా విచారించిరనిశుకుండు రాజునకుం జెప్పెననంతరంబునుమునీంద్రాయమపులనేప్రకారంబున హరిహరియించెప
రివారులగుబ్రహ్మరుద్రేంద్రాదిలోకపాలకమునీంద్రులుద్వారకానగరప్రవేశంబెట్లుచేసిరేయుపాయంబుననరియుం బరమేశ్వర
కథామృతంబుపీనులలరం జవిగొనియు నింకయుం దనివిసనదుభక్తరక్షకుండగు హరిచారిత్రంబేరీతింజాగెదర్వావతివృ
త్తాంతంబంతయు నెఱింగింపుమనినశుకుండిట్లనియె॥) క॥ సురగరుడఖచరవిద్యా। ధరహరపరమేష్ఠిముఖసుధాశనులుమును
ల్। సరసిజనయనునిఁగనుగొన। నరుదెంచిరిద్వారవతికినతిమోదమునన్॥) క॥ కనిపరమేశునియాదవ। వనశోభితపారిజా
తువనరుహనేత్రుం। జనకామితఫలదాయకు। వినుతించిరిదివిజులపుడు వేదోక్తులతోన్॥) గీ॥ అఖిలలోకేశసర్వేశ యభవనీ
వు। నుదయమందుటభూభారముడుపుకొరకుఁ। బంచవింశోత్తరశతాబ్దపరిమితమ్యెఁ। గోరవిచ్చేయుమయ్య వైకుంఠమున
కు॥) వ॥ అనినఁగమలభవభవముఖనిఖిలసురగణంబులవచనంబులియ్యకొనికృష్ణుండువారలతోడ యాదవులకన్యోన్యవై
రానుబంధంబులుగల్పించివారలహతంబుగావించిభూభారంబడంచియిదె వచ్చెదనంబొండనిచెప్పివీడ్కొలిపినఁగమలాసనా
దిబృందారకులునిజస్థానంబులకుంజనిరంత॥) సీ॥ కాకఘూకంబులుగనకసౌధములలోఁబగలువాపోయెడిబహువిధముల।
నశ్వవాలంబులఁననలముద్భవమయ్యెనన్నంబునొలిచెమహోత్పాతమగు। శుకశారికలురాత్రిసొగసెవిన్నగములఁజంతు
వు వేరొకజంతుఁగనియె। నొగిఁజౌరగృహములనుత్పలలునయించె బెగసెగారిగవిబింబముపుడు। గానసుశ్వాసములు
చాంగాగాఁబడియె। నరయునిందుండవలవసుయదువులాగ। తడయకిపుడప్రభాసతీర్థమునకనుచు। డనుచు శ్రీకృష్ణుడంతయు
నానతిచ్చె॥) క॥ నారాయణువచనములకు। పారంబగుసమ్మదమునబలములతోడన్। దారసుతమిత్రయుతులై। వారణహ
యసమితితోడవడినేగికొరిన్॥) అంత॥) క॥ జ్ఞానమునసుద్ధవుఁడుదన। మానసమునఁ నెఱిగిశ్రీరమానాథిపహరియో। వీనజనకల్ప

శ్రీకృష్ణమూర్తి యుద్ధవునికి పరమార్థోపదేశము చేయుట.

భూజను। శ్రీనాయకమాకునీ వెదికన్ నిపాగరన్॥) వ॥ ఇట్లునుతియించిదేవానీవుయమభయంబుగావించిదనేవిధంబున
నిర్వాహింతుమునీసహచరులమై గడపినసురాంభోజనశయనాసనాదికృత్యంబులు మఱువవచ్చునేయని యుద్ధవుండాడిన
వాసుదేవుండిట్లనియెబ్రహ్మాదిదేవతాప్రార్థనంబునంజేసిధాత్రీభారంబునివారించితినింకద్వారకానగరంబునింకుపస
ప్తమదివసంబునసముద్రుండుముంపంగలవాఁడయ్యెనుతుయంబునుంగాఁగలయదియంతటంగలియుగంబుప్రాప్తంబయ్యె
డినందుమానవులుధర్మవిరహితులు ఆచారహీనులును అన్యాయపరులునుఅతిరోషులునుమందమతులునుఅల్పతరాయు
వులునుబహురోగపీడితులునునిష్ఫారంభులునునాస్తికులును ఒండొరులమెచ్చకనుందురు గావుననీవు సుహృద్బాంధవ
స్నేహంబువర్జించియింద్రియసౌఖ్యంబులంబొరయక క్షోణీతలంబునంగలపుణ్యతీర్థావగాహనంబు సేయుచుమానసవా
గక్షిశ్రోత్రఘ్రాణేంద్రియగృహ్యమాణంబగువస్తుజాతంబునశ్వరంబుగానెఱుంగుముపురుషుండు నానార్థకామంబుల
నంగీకరించినిజగుణదోషంబులమోహితుండై యుండుగావునహోస్తిపకుడుగండనాగంబులనుబంధించుచందంబున నింద్రి

యంబులును మనోవికారంబులను నిగ్రహించి యీ ప్రపంచత్రయంబును వర్జించి మోదఖేదంబుల సమత్వబుద్ధిగా వర్తింపుచు నీజగంబంతయు నాత్మాధిష్ఠితంబుగా నెఱింగి మాయామలనాత్మతత్త్వాధీనంబులుగాఁ దెలిసియుఁ జ్ఞానవిజ్ఞానయుక్తుండవై యాత్మానుభవసంతుష్టుండవై విశ్వంబు నన్నుఁగా భావించి వర్తింపవలయు ననిన వాసుదేవుం గాంచి తిన్ననయుద్ధవుండు భక్తిభయవినయంబులం గరంబులు మొగిడ్చి మహాత్మా సన్న్యాసలక్షణంబు మహాదరంబు పామరులగువారలాచరింపలేరు నీమాయచేత భ్రాంతులై చేయునది దెలియని సాంసారికులు భవాబ్ధిం గడచి యెట్లు ముక్తి వడయుదురు భృత్యుండనైన నా మీఁద ననుగ్రహించి యానతిమ్ము బ్రహ్మాది దేవతా సముదయంబులు బాహ్యావస్తువుల భ్రాంతులై పర్యటనంబు సేయుదురు నీ భక్తులైన పరమభాగవతులు వస్తావ్యాప్తి నిరసనంబు సేయుదురు కృషీణు గృహస్థులకైన యతులకైనను నిత్యంబును నీ నామస్మరణంబు మోక్షసామ్రాజ్యప్రదంబు గావున బరమేశ్వర నీ చరణంబు శరణంబు వేఁడెదఁ గృపారసంబు నాపై నిగుడింపు మని ప్రియసేవకుండైన యుద్ధవుండు పలికిన నతనికి గంసమర్దనుం డిట్లనియె నట్లు పురుషుని కాత్మకు నాత్మ గురువని యెఱుంగుము కుపాయంబులకు జనకసన్మార్గవర్తివై పరమంబైన మన్నివాసంబునకుం జను మీ సర్వమూలశక్తిసంపన్నుండనైన నన్ను సాంఖ్యయోగపరులు నిరంతర భావంబులందు పురుషభావంబుగా భావించి తలంపుచుండుదురు మరియు నేకద్విత్రిచతుష్పాదబహుపాదాపాదంబులు నైన యాండజ జీవజాలంబులలోన మనుష్యులు మేలు వారిలోన నిరంతర ధ్యానగరిష్ఠులైన యోగీంద్రులుత్తములు వారలలో సందేహపరులచేత గ్రాహ్యుండ నన్ను సత్త్వగుణ గ్రాహ్యునిగా నెఱింగి నిజచేతః పంకజంబునందు జీవాత్మపరమాత్మల నేకంబుగాఁ జేసి శంఖచక్రగదా ఖడ్గశార్ఙ్గ కౌమోదకీ కౌస్తుభాభరణయుక్తుంగా దలంపుచునుందు వారలు పరమయోగీంద్రులనియు పరమజ్ఞానులనియును చెప్పి మరియు నవధూత యదుసంవాదంబను పురాతనేతి

— అవధూత యదుసంవాదము, —

హాసంబు గలదు చెప్పెద నాకర్ణింపుము ॥ (ఉ॥ పంకజనాభుఁ డుద్ధవుని పై గలకూర్మినిఁ జెప్పె నొప్పనా। శంకము లేక నన్ని దిశలం జరింపుచు నిత్యతృప్తుఁడై। శంకర వేషధారి యొక సంయమి యా యదురాజుఁ జేరనే। వంక నసుండి వచ్చితివి వానితొనిట్లనె నర్థి నేర్పడన్ ॥ (క॥ అవధూతవర్య యెంతటఁ। బ్రవిమల విజ్ఞాననిపుణ భవ్యులు గురువుల్। తవిలిన సిరువదినలువురు। నవని విజ్ఞానినైతి ననిన పల్కె నటయున్ ॥ (వ॥ అంత యదుప్రవరుం డిట్లనియె దేహిలోభమోహాదుల వర్జించి జనార్దనుని నేవిధంబునఁ జేరవచ్చు నెఱుంగింపు మనిన నతం డిట్లనియె ॥ (సీ॥ పరధన పరదార పరదూషణాదులఁ బరవస్తుచింతఁ దాఁ బరిహరించి। ముదిమిచే రోగములు దయించి పకటమున్నఁ దనువు చంచలత నొందకుండ। బుద్ధిసంచలత నొందక శ్లేష్మంబు గళమునఁ జేరకుండ। శక్తియుక్తులమది జేవడియక మున్న భక్తిభావనచేత ప్రౌఢుఁడగుచు। దైత్యభంజను దివ్యపాదారవింద। భజన నిజభక్తిభావనఁ బ్రాజ్ఞుఁ డగుచు। సవ్యయానందమును బొందు ననుదినంబు। నరుఁడు సంగ్రమ విముక్తుఁ డానఘచరిత ॥ (ఉ॥ దారలయందుఁ బుత్రధనధాన్యములందు ననేకభంగులం। గూరిమి చేయు మర్త్యుఁ డతి ఘోరవియోగజదుఃఖమగ్నుఁడై। నేరుపుదక్కి చిక్కువడి నీవివేకహీనుఁడై చనునో। భారముతోఁ గపోతపతి భంగి నిజంబుగఁ బోవు నష్టమై ॥ (వ॥ ఇందు కొక్క యితిహాసంబు గలదు మహారణ్యంబున నొక్క కపోతంబు దారసమేతంబుగా నొక్క నికేతనంబు నిర్మించి యన్యోన్యమోహాతిరేకంబునఁ గొంతకాలంబునకు సంతానసమృద్ధిఁ గలదియై యపరిమితంబులైన పిల్లలు దిరుఁగాడుచుండఁ గొన్నిమాసంబులు భోగానుభవంబునం బొరలుచుండం గాలవశంబున నొక్క లుబ్ధకుండు గురులొడ్డిన నందు దారాపత్యంబులు తగులుపడిన దైర్యంబు వదలి మోహాతిరేకంబునం గపోతంబు కళత్రపుత్రస్నేహంబునం దానును దుఃఖంబునధిక చింతాభరంబునం గృశీభూతంబయ్యెఁ గావున నతితీవ్రంబైన మోహంబు ఘోరగాఢంబగానని నిరంతరహరిధ్యానపరుండనై భూమియవనగగన జలకృపీటభవ సోమసూర్యకపోతతిలిప్స జలధి శలభగ ధుమాక్షి నాగజదవ్వ రేపహారిణ పాఠీన పింగళామధురడింభక కుమారికాశరకృత్ సర్పలూతా తాను పేశకృత్తుల సముదయంబునుండి వానిగుణంబు లెఱింగికొని యోగీంద్రులు మెలఁగుదురనిన ॥ (క॥ ఇవి దెలియవలయు నాకును। బ్రవిమలమతి వానిఁ దెలియఁ బలుకుము నంగా। గ్రమమున వినుమని కృష్ణుఁడు। సవినయుఁడగు నుద్ధవునికిఁ జయ్యనఁ జెప్పెన్ ॥ (వ॥ ఇవ్విధంబున భూమివలన స్థైర్యంబు గంధవహుని వలన బంధురంబగు పరోపకారంబును విష్ణుపదంబు వలన కాలసృష్టిగుణసాంగత్యంబు నుదకంబువలన నిత్యశుచిత్వంబు నగ్నివలన నిర్మలత్వంబును శశాకర ప్రభాకరులవలన నధికాల్పసమత్వజీవగ్రహణమోక్షణంబును కపోతంబువలనఁ గళత్రపుత్రస్నేహంబున [illegible]

వలన స్వేచ్ఛాసమాగతాహారంబును వననిధివలన నుత్సాహశోషణంబులును శలభంబువలన శక్త్యనుకూలకర్మాచరణంబును భృంగంబువలన సారమాత్రగ్రహణవిశేషంబును స్తంబేరమంబువలనం గాంతావైముఖ్యంబును సరఘువలన నిరంతరసారసంగ్రహగుణంబును హరిణంబువలనం జింతాపరత్వంబును జలచరంబువలన జిహ్వాచాపల్యంబును పింగళవలన యథాలాభసంతుష్టియుఁ గురరంబువలన మోహపరిత్యాగంబును కుమారికవలన సంగత్యాగంబును శరకారునివలనం దదేకనిష్ఠయు దందశూకంబువలనం బరగృహవాసంబును ఊర్ణనాభివలన సంసారపరిత్యాగంబును కణుందురువలన లక్ష్యగతజ్ఞానంబును ననంగ లపీని గుణంబు లెఱింగి కామక్రోధలోభమోహమదమాత్సర్యంబు లను నరిషడ్వర్గంబులు జయించి జరామరణవిరహితంబుగా వాయువు వశంబు చేసి గాత్రపవిత్రత్వంబునకు రుచుషట్కర్మరతుండై పుర నగర గ్రామంబులు పరిత్యజించి పర్వతారణ్యంబుల సంచరింపుచు శరీరధారణార్థంబు నియమితస్వల్పభోజనుండై భేదమోదంబులు సరియకా భావించి లోభమోహంబులు వర్జించి నిర్జితేంద్రియుండై యొండెఱుంగక నాత్మనిష్ఠ చేబవిత్రాంతఃకరణుండై సయోగి నాయండుఁ గలయుం గావున॥ (క॥ మోహితుఁడై వసు కాంతా। వాహినిలోఁ జిక్కి క్రూరవశుఁడై యెవ్వం। డూహాపోహ లెఱుంగక। దేహమున లగంగఁ జేయు దీనత నొందున్॥ (వ॥ ఇందుకు బురాతనవృత్తాంతంబుగలదు సావధానచిత్తుండవై వినుము మిథిలానగరంబునఁ బింగళ యను గణికారత్నంబు గలదు దానివలనం గొంత పరిజ్ఞానంబు గంటి నదెట్లనిన నమ్మానిని వసుకాంక్షం జేసి యాత్మసఖుని మొఱంగి ధనంబిచ్చు వానినిం జేకొనిని జనికేతనాభ్యంతరంబున కుంగొని చని రాత్రి నిద్ర లేకుండుచుం బుట భేదనవిపణిమార్గంబులఁ బర్యటనంబు సలుపుచు నిద్రాలస్యభావంబున జడనువడి యర్థాపేక్షుం దగిలి తిరిగి యలసి యాత్మసుఖంబు సేయు నాతం డే భర్తయని చింతించి నారాయణు నిట్లు చింతింపక తనికైవల్యంబు చేరవచ్చునని విచారించి నిజశయనాదిస్థానంబులు వర్జించి వేగిరవాసు దేవచరణారవిందవందనాభిలాషయై దేహంబు విస్మృతప్రకారంబని చింతించి పరమతత్వంబు నందు మజిత్తంబు గీలుకొలిపి ముక్తరాలయ్యెనని యెఱింగించి॥) క॥ దేహము నిత్యము గాదని। మోహము దెగఁ గోసి సిద్ధమునివర్తనుఁడై। గేహము వెలువడి జనను। త్సాహమునం జెందుముక్తి సంపదననఘా) వ॥ మఱియు నొక్కపురాతనపుణ్యకథవినుము కనకావతీపురంబున నొక్క ధరామరునికన్యకారత్నంబు గలదవ్వనూతిలకంబు రత్నసమేతంబులగు కంకణంబులు ధరియించి బంధుజనంబులకు నాతిథ్యంబు గావించు కొఱకు శాలితండులంబులను రహస్యంబుగా ముసలంబు చేకొని దంచునప్పుడు కంకణంబులతి రావంబుగా మ్రోయుచుండ నప్పరమపతివ్రత యామ్రోత సహ్యమై యున్నియు నుంచి యొక్కటి నిలిపె నట్లు కచిత్తంబునందుత్తరపడక భగవదాయత్తంబైన చిత్తంబునం బ్రసన్నవిస్తృతులై ముక్తులగుదురట్లుగాన నవిద్యావిద్యలు నామాయగాఁ జూచి ఇది కేవల పశుమార్గులుగాక షడ్గుణైశ్వర్యసంపన్నులైన యోగీంద్రులపగిది సుఖంబు గోరకయుండువారలు ముక్తులగుదురు సర్వంబును విష్ణుమాయగా దెలియుమని యుగ్రపుత్రునికిం జెప్పె ననతండు దేవా నీరూపం బేలాగునం గానవచ్చు ననిన నతం డిట్లనియె భక్తిభావనాపరాయణుండై కృపాపరతంత్రుండై మితభాషణుండై బౌలికకర్మంబులను సమర్పణంబుగాఁ జేసిన యతండు భాగవతుండు మత్కథలు మజ్జన్మకర్మంబులును వినుచు మత్సేవకులైన భాగవతులం జూచి తద్గృహంబునకుం గొనిపోయి సజ్జనపూజనభోజనశయనవినయధ్యానంబుల బరితుష్టులం జేసిన యతండె భాగవతుండనంబరగునిట్లు ఎంత కాలంబు జీవించునంత కాలము నతం డుపునతండు మద్రూపంబునవై కుంఠనిలయంబు నొందు నదియునుం గాక గంధపుష్పధూపదీపనైవేద్యంబుల లక్ష్మీసమేతుండనై శంఖచక్రగదాశార్ఙాదియుక్తుండనై నన్ను శుకసనకాది యోగీంద్రులు నంబరీష విభీషణ రుక్మాంగదులు మొదలుగాగల భాగవతులు శాస్త్రచారచోదితులుగాక భక్తిభావనావిశేషంబున నన్నే మరకనిత్యంబును జింతనాయత్తులైన నన్నెఱింగిరి నాఁ డు రాంగణంబున కుహలాయుధసమేతుండనైయేనరుగ గోపగోపికలోపికలు లేక భక్తియోగంబునఁ జింతించి ముక్తులైరి యివి భక్తియోగప్రకారంబని యుద్ధవునికిం జెప్పెన॥) క॥ ధ్యానం బే క్రియ నిలుచును। ధ్యానం బే రీతిఁ దగును దాత్తచరిత్రా। ధ్యానప్రకారమంతయు। నానంబుగఁ జెప్పుమయ్య యూర్ధ్వరమణా॥ వ॥ అనియడిగిన యాదవేంద్రుం డిట్లనిపలుకం దొణంగె దామధ్యభాగంబున ననలంబు సూక్ష్మరూపంబున వర్తించు చందంబున నందంబై సకలశరీరులయందు నచ్ఛేద్యుం డును నదాహ్యుండును నశోష్యుండును నైన జీవుండు వసియించి యుండునని ననుధ్యవుండిట్లనియె సనకసనందనాదియోగీంద్రులకు యోగమార్గం బే గీతి నానతిచ్చితివది యే విధంబానతిచ్చెదనని యభ్యర్థించిన నతండిట్లనియె వారలు చతుర్ముఖునడిగిన నతండు నేనును దెలియనేరననిన వారలు విస్మయంబందుచుండ నే నాసమయం

ఋనహంసస్వరూపుండనై వారలకెఱింగించిన తెఱంగు వినుము పంచేంద్రియంబులకు దృష్టంబైన పదార్థంబు నిత్యంబు నిత్యదృ
ష్టి బ్రహ్మంబని తెలియవలయు దేహికర్మార్జిత దేహుండై సంసారమమతలనిరసించి నిశ్చలజ్ఞానయుక్తుండై మత్పదప్రా
ప్తుండగు స్వప్నలబ్ధపదార్థంబు నిజము గాని క్రియ కర్మానుభవపర్యంతంబు కళేబరంబు వర్తించునని సాంఖ్యయోగంబున సన
కాదులకు నెఱింగించినవిని బ్రహ్మ మొదలైన దేవతలెఱుంగిరి వారలవలన భూలోకంబునందుఁ బ్రసిద్ధంబయ్యెనది గావున
నీవును నెఱింగికొని పుణ్యాశ్రమంబులకుం జనుము అస్మదీయభక్తియుక్తులను హరిపరాయణులను నిరసింపక నట్టి భాగవతుల
చరణరజఃపుంజంబు తనశరీరంబు సోకఁ జేయునతండును ముద్రాధారణయు హరిదివ్యనామంబును ధరియించు వారలకున
న్నోదకంబులు నిచ్చునతండును వాసుదేవభక్తులంగని హర్షించువాఁడె భాగవతుండని చెప్పనురియు సర్వసంగపరిత్యాగంబు
చేసియొండెఱుంగక నన్నే తలంచు మానవునకు భుక్తిముక్తిప్రదాయకుండనై యుండుదునని యానతిచ్చిన నుద్ధవుండు జ్ఞాన
మార్గంబెరీతి యానతీయవలయునని నహరియిట్లనియె నేకాంతమానసుండై హస్తాబ్జంబులూరుద్వయంబున సంధించి నాసా
గ్రంబున వీక్షణంబు నిల్పి ప్రాణాయామంబున నన్ను హృదయగతుంగా దలంచి యష్టాదశధారణాయోగసిద్ధులెఱింగి అం
దుననణిమాదులు ప్రధానంబులుగా దెలిసి యింద్రియంబుల బంధించి మనంబాత్మయందుఁ జేర్చి యాత్మ నాత్మతో గీలించిన బ్ర
హ్మపదంబు బొందును భాగవతశ్రేష్ఠులితరధర్మంబులు మాని నన్నుం గాంతురు తొల్లి పాండునందనుండగు నర్జునుండు యుద్ధ
రంగంబున విషాదంబునొందియిట్లు యడిగిన నతనికి నే జెప్పిన తెఱంగు నెఱింగించెద భూతంబులందు నాధారభూతంబును సూ
క్ష్మంబులయందు జీవుండును దుర్గ్రహంబులయందు మనంబును దేవతలయందుఁ బద్మగర్భుండును వసువులయందు హవ్యవా
హుండును ఆదిత్యులయందు విష్ణువు రుద్రులందు నీలలోహితుండును బ్రహ్మలయందు భృగువును ఋషులలోన నారదుండు
ను ధేనువులయందు కామధేనువు సిద్ధులలోన కపిలుండును దైత్యులలోఁ బ్రహ్లాదుండును గ్రహంబులలోఁ గళానిధియును
గజంబులలో నైరావతంబును హయంబులలోను చ్చైశ్శ్రవంబును నాగంబులలోన వాసుకియును మృగంబులలోన కేసరి
యును ఆశ్రమంబులందు గృహస్థాశ్రమంబును వర్ణంబులలో నోంకారంబును నదులయందు గంగయు సాగరంబులలో దుగ్ధసా
గరంబును ఆయుధంబులలో శార్ఙ్గకంబును గిరులయందు మేరువును వృక్షంబులలో నశ్వత్థంబును ఓషధులలోన యవలును
యజ్ఞంబులయందు బ్రహ్మయజ్ఞంబు వ్రతంబులందహింసయు యోగంబులందు నాత్మయోగంబును స్త్రీలలోన శతరూ
పయు భాషణంబులలోను సత్యభాషణంబును ఋతువులందు వసంతాగమంబును మాసంబులలో మార్గశీర్షంబును నక్షత్రం
బులలోన నభిజిత్తును యుగంబులయందు కృతయుగంబును భగవదాకారంబులందు వాసుదేవుండును యక్షులలోఁ గుబే
రుండును వానరులయందాంజనేయుండును రత్నంబులయందుఁ బద్మరాగంబును దానంబులలోన న్నదానంబును నరులయం
దు వైష్ణవుండై భాగవతప్రవర్తనం బ్రవర్తించువాఁడును ఇవియన్నియు మద్విభూతులుగా నెఱుంగుమని కృష్ణుండుద్ధవునకుపన్య
సించిన వెండియునతండిట్లనియె) క॥ వర్ణాశ్రమధర్మంబులు। నిర్ణయముగ నానతిమ్ము నీరజనాభా। కర్ణరసాయనముగ నవి। వర్ణింపు
ము వినెదనేను వనరుహనేత్రా) వ॥ అనిన గృష్ణుండు నాలుగువర్ణంబులయుత్పత్తియు నాలుగాశ్రమంబులకట్టి వర్ణంబులనియును
నాలుగు వేదంబులం జెప్పిన ధర్మంబులును ప్రవృత్తినివృత్తిహేతువులగు పురాణేతిహాసధర్మశాస్త్రంబులును వైరాగ్యాది జ్ఞానంబు
లు మొదలుగాఁగలవన్నియు నెఱింగించి (సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ) అనునుపనిషత్తుల్యంబగు గీతా
వచనప్రకారంబున నెవ్వఁడేనియు నాయందులక్ష్యముదగిలి వర్తించువాఁడు నేననిపలుకంబడు పెక్కువిధంబుల వాదంబులేల నేఁడు
నుండదగులు వడక నామీఁద దలంపుగలిగి వర్తింపుమని నుద్ధవుండిట్లనియె॥) క॥ తెలియఁగ నుగ్గోణ జెప్పితి। దెలియఁగఁగల వెల్ల
నాకుఁ దెలుపుము కృష్ణా। వల నెఱిఁగి తెలియవలయును। నలినాసనజనక భక్తనతపదయుగళా॥) వ॥ అని యుద్ధవుఁడడిగిన పుం
డరీకాక్షుండు నీ ప్రశ్నంబులు దుర్లభంబులు వినుము నియమశమదమాదులు తపంబులనంబడు సుఖదుఃఖంబులు స్వర్గనరకం
బులనంబడు నదియొప్పయనిన నూన వ్రతబ్రహ్మచర్యతపోమాజపతపంబులును అతిథిసత్కారంబులును పరహితంబును ఇవి పో
డలయిననవి నియమంబులు ఇంద్రియనిగ్రహంబును శత్రుమిత్రసమత్వంబును శమంబనంబరగు మూఢజనులకు జ్ఞానోపదే
శార్థంబు గాంగామ్యత్యాగంబును సమదర్శనంబును వైష్ణవసమూహంబులందు భక్తియుఁ బ్రాణాయామంబును చిత్తశుద్ధియు నొం
దినయట్టి పురుషోత్తముండు ఇవి నియమాదిగుణసహితత్వంబును మద్భక్తిసాహిత్యంబును ననదియు సుఖమున న్నంబుంగొ
డ మోగుణంబు నంబరగు బహుదుఃఖంబనంబడు బంధుగురుజనంబులయెడల భేదబుద్ధి నొంది శరీరంబు నిజగృహంబుగా భా

వించినవాఁడెవ్వరి దుర్దాంతేంద్రియనిరసనుండును కృపణగుణవిరక్తుండై యీశ్వరుండు నాయందు దలంపు నిలిపి కర్మయోగంబులందును భక్తియోగంబులందును వాత్సల్యముం దగిలి జనకాదులు గైవల్యంబు జెందిరి భక్తియోగంబునం జేసి శబరీప్రహ్లాదముఖ్యులు కుందాములు పరమపదప్రాప్తులైరది గావున నిదియొకటింగని నిరంతరభక్తియోగం బధికంబుగా మనంబున నిలుపుము మృణ్మయంబైన ఘటంబున జలంబులు జాలు గొను తెరంగున దినదినంబునకు నాయువు క్షయంబై నమృత్యువు సన్నిహితంబై వచ్చు గావున నిది యెఱింగి నిరంతరంబును నన్నే మఱక తలంచునతండు నాకుం బ్రియుండు.॥ (క॥ గర్భమునం బరిజ్ఞానము నిర్భరమై యుండ జీవునికి మదినతండా । నిర్భాగ్యుండై నిజమునం । దర్భావంబునను బోధమంతయు ననఘా ॥ (వ॥ అట్లు గావున బాల్యకైశోరకౌమారవయోవిశేషంబుల వెనుకనైనం బెన్నయై యెఱింగి నేనిశ్రుతకృత్యుండగు సంపద్గర్వాంధుండై నన్నంధకారరూపంబున నంబడు వానిదరిద్రునిగాఁ జేసి సజ్జ్ఞానిగా నై యస్మత్పాదారవిందవందనాభిలాషుండై ముక్తుండగు నట్లు గావున దేహాభిమానంబులు వర్జించి యైహికాముష్మిక సుఖంబులం గోరక మనంబున గుదియించి యే ప్రొద్దున్నన్ను దలంచువాఁడు వైకుంఠపదప్రాప్తుండగు నేను నతని విడువంజాలక వెంటవరుగుదు నారదాదిమునులు భక్తిభావంబునం జేసి నాస్వరూపంబైమవిరియని యుద్ధవునకుం జెప్పిన నుద్ధవుండిట్లనియె") (క॥ అయ్యా దేవజనార్దన । నెయ్యంబున సృష్టికర్త నేర్పరివై తా । నెయ్యాననునడపు నెవ్వఁడు సయ్యన నెఱిగింపు నాకు సర్వజ్ఞనిధీ ॥ (వ॥ అనుటయు హరి యుద్ధవునకుం జెప్పినట్లు మత్ప్రేరితంబులైన హాదాదిగుణంబులు గూడియుండంబై యుత్పవించె నంత నా నాభివిసరంబున బ్రహ్మ యుదయించె నంత సాగరారణ్యనదీనదసంఘంబులు మొదలుగాగల జగన్నిర్మాణంబు వతని వలనం గల్పించితి నంతశతానందునకు శత్తాబ్దంబులు పరిపూర్ణంబైన ధాత్రిగంధంబండడంగు నాగంధంబు దకంబున గలయు నుదకంబు రసంబున లీనంబగు నారసంబు తేజోరూపంబై యా తేజంబు రూపంబున సంక్రమించు నారూపంబు వాయువందు మంగలయు వాయువు స్పర్శగుణసంగ్రాహ్యంబైన నా స్పర్శగుణంబాకాశంబున లయంబగు నాయాకాశంబు శబ్దతన్మాత్రలచే గ్రసియింపంబడిన నింద్రియంబులు వానో వైకారికగుణంబులం గూడి యీశ్వరుని బొందియీశ్వరరూపంబు దాల్చు పను రజస్సత్త్వతమోగుణసమేతుండనై త్రిమూర్తులు వహించి జగదుత్పత్తిస్థితిలయకారణుండనై వర్తించుము గావున నీరహస్యంబు నీకు నుపదేశించితి పరమపావనుండవు బరమభక్తియుక్తుండవుం గమ్మని చెప్పె నంత ॥ (గీ॥ రూపులేని నీకు రూపిగా యోగులు । రూపునిల్పి యున్నరు దిగభక్తి । గొల్చియుండ వారికోర్కెలనిచ్చెద । వేమిలాగు మాకు నెఱుఁగఁ బలుకు ॥ (వ॥ అనియుద్ధవుండడిగిన నారాయణుండిట్లనియె నేను సర్వవర్ణంబులకు సమంబైన పూజాప్రకారంబెఱింగించెద నాచారంబునం జేసి యొక్క స్వరూపంబును బాషాణమృణ్మయదారువులం గల్పించియందు నారూపంబు నిల్పికొంచు పూజింతురు కాంస్యత్రపురజతకాంచనప్రతిమావిశేషంబులుత్తమంబులిట్లు నారూపంబులందు మద్భావముంచి కొల్చినవారలకు నేబ్రసన్నుండనగుదు నీలోకంబున మనుష్యులకు ధ్యానంబు నిలువనేరదు గావునం బ్రతిమావిశేషంబులనేకంబులు గలవు వానియందు సౌందర్యసారంబులునై మనోహరంబులునైన రూపంబుల నేనుందు గావున దుగ్ధార్ణవశాయిగా భావించి వస్త్రాంబరాభరణమాల్యానులేపనంబులను దివ్యాన్నపానంబులను షోడశోపచారపూజాప్రకారంబులను రాజోపచారంబులను బాహ్యపూజావిధానంబుల నాచరించి మనస్సంకల్పితంబులైన పదార్థంబులు సమర్పించి నిత్యంబును నాభ్యంతరపూజావిధానంబులం బరితుష్టునిం జేసి దివ్యాంబరాభరణమాల్యానుశోభితుండును శంఖచక్రకిరీటాద్యలంకారభూషితుండును దివ్యమంగళవిగ్రహుండును నుంగా దలంచి ధ్యానపరవశుండై నయతండు నాయందు మలంగలయు నుద్ధవా నీవును నీప్రకారంబుగ రిక్తనిష్ఠాతిశయంబున యోగనిష్ఠుండవై బదరికాశ్రమంబు చేరి మత్కథితంబైన సాంఖ్యయోగంబంతరంగంబున నిలుపుకొని కలియుగావసానపర్యంతంబు వర్తింపుమని యప్పరమేశ్వరుండానతిచ్చిన నుద్ధవుండు నానందభరితాంతరంగుండై తత్పాదారవిందంబులు హృదయంబునం జేర్చుకొని పావనంబైన బదరికాశ్రమంబునకు నరిగెనని శోకుండు పరీక్షిన్నరేంద్రునకుం జెప్పుటయును ॥ (క॥ చెప్పిన విని రాజేంద్రుండు । చొప్పడ శ్రీకృష్ణుకథలు చోద్యముగాఁగన్ । జెప్పి

యాదవులనోన్యకలహంబున నడయ-శ్రీకృష్ణబలరాములు వైకుంఠంబునకరుగుట.

తిదనియదుచిత్తం । బొప్పగ మునిచంద్ర నాకునుత్తమలొప్పన్ ॥ (గీ॥ అంతటను గృష్ణుఁడేమయ్యె నరసి చూడ । యదువులెట్టులు వర్తించి రెప్పుడంగ । ద్వారకాపట్టణంబెట్లుధమున నుండె । మునిజనశ్రేష్ఠ యానతీ ముదముతోడ ॥ (వ॥ అనిన రాజునకు శుకుండిట్లనియె వాసుదేవుండన్యాయప్రవర్తకులగు దుష్టుల సంహరించి న్యాయప్రవర్తకులగు శిష్టులం బరిపాలనంబు చేసి బలరా

మనసమేతంబుగా ద్వారకానగరంబు వెడలినం గని యాదవులు దమలోఁ దామ మదిరాపానమత్తులై మత్సరంబున నత్యాహంకలహంబున సంగమకిం దికరి తురగ రథ పదాతి బలంబులతో ననర్గళంబుగా యుద్ధసన్నద్ధులై యుద్ధంబునకుం జొచ్చి మునిశాపకారణంబున నుత్తుంగంబులైన తురంగసమూహంబులం బడలువడం బోడుచుచు వ్రేయుచునుండ నాకనవియును వజ్రాయుధసమానంబులై యొండొరులం దాకి ఖండనంబున నంబడి ఖండంబులై యొరలు కబంధంబులును వికలంబులైన యంగంబులును విభ్రష్టంబులైన రథంబులును వికటంబులైన శకటంబులును వ్రాలెడి యశ్వంబులును మ్రొగ్గెడి గజంబులునైన యాయోధనంబున నందఱుం బొలియుటకు నగి నగధరుండును రాముండును జనిచని యంత నీలాంబరుండు వేఱొక త్రోవం బోయి యోగమార్గంబున ననంతునిం గలసెను పరమేశ్వరుండును మఱియొక మార్గంబునం జని యొక్క నికుంజపుంజంబు చాటున విశ్రమించుటం జేసి చరణంబు వేఱొక చరణంబుమీఁద సంఘటించి చంచలంబుగా వినోదంబున నలువు సమయంబున నొక్క లుబ్ధకుండు మృగవధార్థంబుగా వచ్చి దిక్కులు నిరీక్షించుచుండ వృక్షంబు చాటున నప్పరమపురుషుని చరణంబు హరిణకర్ణంబుగా బోలునని దానిం గని శరంబు శరాసనంబున సంధానంబు చేసి యేసిన నంతం డాహారవంబున నందలుచున్న యప్పరమేశ్వరుని సన్నిధానంబునకు వచ్చి భయంబున జగన్నాథుంగాం దెలసి మహాపరాధుండను పాపచిత్తుండను కుటిలప్రచారుండ ననియనేకవిధ దీనాలాపంబులం బలుకుచు బాష్పజలధారాసిక్తవదనుండైన సరోజనేత్రుండు వానిం గరుణించి యిల్లని యెనీ వేలం జాలింబడెమ పూర్వజన్మాంతరకర్మంబులెంత వారికైన ననుభావ్యంబులు గాని యూరకం బోవ నేరవు నీవు నిమిత్తమాత్రుండవింతియె కానియని వానికిం దెలిపిన వాండు మహాపరాధులైన వారూరికి పోవరు దేవ బ్రాహ్మణగురుద్రోహులకు నిలువ నెల్లగునని పవిత్రాంతఃకరణుండై ప్రాయోపవేశంబునం బ్రాణంబులు వర్జించి వైకుంఠపదప్రాప్తుండయ్యె నప్పుడు॥ క॥ దారకుఁడు గని యెంతయుం। జారుసిరూపావధానుసర్వజ్ఞుహరిన్। మేనుసపతీరుతనుజపి। దారుణినేకాంతపమునిఁ దర్శయి వేడ్కన్॥ వ॥ కనియత్యంతభయభక్తితాత్పర్యంబుల ముకుళితకరకమలుండై యిట్లనియె॥ గీ॥ నిన్నుఁ జూడని కన్నులు నిష్ఫలములు। నిన్ను నొడువని జిహ్వ దా నీరసంబు। నిన్నుఁ గానని దినములు నింద్యములగుఁ। గన్నులను జూచి నన్ను ననుగారవింపు॥ వ॥ అనుచు నా దారకుండు నిర్వేదనపరుండై యున్న నివిన్నవించె యాదవసముద్రంబడంగె బంధుగురుమిత్రజనంబులక్కడకక్కడం బోయిరి ద్వారకకుం బోయి సుహృజ్జనంబులం గూడియే గుండు మనని పలుకు నవసరంబున దివ్యాయుధంబులును దివ్యరథరథ్యంబులును నంతర్ధానంబు నొందె నారాయణుండును వానితో నక్రూరవిదురులకు నీవృత్తాంతంబంతయుం జెప్పుమనుటయు నవ్యాపావింగని స్త్రీబాలగురువృద్ధజనంబుల గరిపురంబునకుం గొనిచను మనను సాత్యకిని మరలి వాఁడునుం జని కృష్ణుని వాక్యంబులు సవిస్తరంబుగాఁ జెప్పె యట్లు చేయ నత్క్షణంబ ద్వారకానగరంబు పరిపూర్ణజలంబై మునిగె నంత నెవ్వరికిం జనరాకనుండె నప్పరమేశ్వరుండును శతకోటిసూర్యదివ్యతేజోవిభాసితుండై వెడలి నారదాది మునిగణంబులును బ్రహ్మరుద్రాది దేవతలును జయజయ శబ్దంబులతోడం గదలి రా నిజపదంబునకరిగె నారాయణవిగ్రహంబు జలధిప్రాంతంబున జగన్నాథస్వరూపంబై యుండెనని శుకుండు పరీక్షిన్నరేంద్రునకుం జెప్పెనని చెప్పి॥ క॥ ఈ కథ విన్నను వ్రాసినఁ। బ్రాకటముగ లక్ష్మి యశము భాగ్యముఁ గలుగున్। జేకొని యాయువు ఘనుఁడై। లోకములో నుండు నరుఁడు లోకులు పొగడన్॥ క॥ రాజీవసదృశనయనవి। రాజితశుభదాభిధేయ రాజవినుతవి। భ్రాజితకీర్తిలతావృత। రాజీవభవాదిజనకరఘుకులతిలకా॥ మాలిని॥ ధరణిదుహితృరంతా ధర్మమార్గావగంతా। నిరుపమనయవంతా నిర్జరారాతిహంతా। గురుబుధసుఖకర్తా కోసలక్షోణిభర్తా। సురభయపరిహర్తా సూరిచేతోవిహర్తా॥ గద్య॥ ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రియశిష్య వెలిగందల నారాయణాఖ్య ప్రణీతంబైన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు కృష్ణుండు భూభారంబు వాపి యాదవులకన్యోన్యవైరానుబంధంబు గల్పించి వారలహతంబు గావించుటయు విదేహార్షభసంవాదంబును నారాయణముని చరిత్రంబును నాలుయుగంబులహరి నాలువర్ణంబులై వర్తించుటయు బ్రహ్మాదిదేవతలు ద్వారకానగరంబునకుం జని కృష్ణుం బ్రార్థించి నిజపదంబునకు రమ్మనుటయు అవధూతయదుసంవాదంబును ఉద్ధవునకుం గృష్ణుండు నానావిధంబులైన యుపాఖ్యానంబులెఱింగించుటయు నారాయణప్రకారంబంతయు దారకుండెఱింగి వచ్చి ద్వారకావాసులకుం జెప్పుటయుఁ గృష్ణుండు దనదివ్యతేజంబుతోఁ బరమాత్మం గూడుటయు ననుకథలుంగల యేకాదశస్కంధము॥ .... శ్రీకృష్ణార్పణమస్తు. ......

శ్రీమదుదశనవతిశయనా! శామితమునిరాజయోగికల్పద్రుమభూ! కామఘనజనకవరనృప! జామాతృవశేశ రామచంద్రమహీశా॥ వ॥ మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండై సూతుం డిట్లనియె నవ్విధంబునఁ బరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండు వాసుదేవనిర్యాణపర్యంతంబు తజ్జన్మకర్మంబులు సెప్పిన విని సంతసంబందియున్న రపాలపుంగవుండు మహాత్మా నారాయణకథాప్రపంచంబును తద్గుణంబులును నాచారవిధియును జీవాత్మభేదంబును హరిపూజావిధానంబును జ్ఞానయోగప్రకారంబును మొదలైనవి యెఱింగించి విజ్ఞానవంతుం గాఁ జేసి మన్నించితివి యింక భావికార్యంబు లన్నియు నెఱింగింపు మనిన శుకయోగీంద్రుం డిట్లనియె॥ క॥ నరవర యీ ప్రశ్నమునకు। సరి చెప్పఁగ రాదు నాకు సామర్థ్యము చే। బరికించి నీకు జెప్పెదఁ। గర మొప్పఁగ భావికాలగతు లేర్పడఁగన్॥ వ॥ అందు రాజుల ప్రకారం బెఱింగించెద బృహద్రథునకుం బురంజయుండు పుట్టును వానికి శునకుండ నెడివాఁడు మంత్రియై యతండు పురంజయునిం జంపి తాను రాజ్యంబేలుచుండ నంతఁ గొంత కాలంబున కతనికిం గుమారుఁ డుదయించిన వానికిం బ్రద్యోతననామంబిడి యతనికిం బట్టంబుగట్టు నా భూభుజునకు విశ్వరూపుం డుదయించఁగలఁడు నాతనికి నందివర్ధనుండు జనియించు నీ యేవురు నూటముప్పది యెనిమిది సంవత్సరంబులు వసుంధరాపరిపాలనంబునం బెంపువడయుదురు తదనంతరంబ శిశునాభుండను పార్థివుం డుదయించు నా మూర్ధాభిషిక్తునకు కాకవర్ణుండు జనించు నా రాజన్యునకు క్షేమవర్ముఁ డుదయించఁగలఁడు నా పృథ్వీపతికి క్షేత్రజ్ఞుఁ డతనికి విధిసారుండును విధిసారునకు జాతశత్రుండును ఆ భూపాలునకు దర్భకుండును దర్భకునికి నజయుండును అతనికి శైశునాగుండును అతనికి నందియు ననంగఁ బదుగురు నృపాలకు లుద్భవించి షష్ట్యుత్తరత్రిశతహాయనంబులు కలికాలమున ధరాతలం బేలెదరు అంత నందికి మహానంది అతనికి శూద్రస్త్రీగర్భంబున నతిబలశాలి యయిన మహాపద్మపతియనే నందుం డుదయించు నతనితోఁ క్షత్రియవంశంబణఁగిపోఁగలదు నాసమయంబున నరపతులు శూద్రప్రాయులై ధర్మవిరహితులై తిరుగుచుండ మహాపద్మునకు సుమాల్యుండు మొదలయిన యెనమండ్రు గురుకుమారులుదయించెదరు వారు నూఱు సంవత్సరంబులు క్షోణీతలంబేలెదరంతట నా నవనందుల నొక భూసురోత్తముండు నిర్మూలనంబు సేయు నప్పుడు వారలేమి మౌర్యులు గొంత కాలంబు నీ జగతీతలంబు నేలుదు రత్తరి నా భూదేవుండు చంద్రగుప్తుండను వాని నందరాజ్యంబునందు నభిషిక్తునిఁ గాఁ జేయఁగలఁడు అంతనా చంద్రగుప్తునకు వారిసారుండును వానికి నశోకవర్ధనుండును అతనికి సుయశస్సును వానికి సమ్మితుండును అమ్మహనీయునకు శాలిశూకుండును అతనికి సోమశర్ముండును వానికి శతధన్వుండును నా ధన్వునకు బృహద్రథుండును నుదయించెదరు మౌర్యులతోఁ జేరిన యీ పదుగురును సప్తత్రింశదుత్తరశతాబ్దంబులు నిష్కంటకంబుగా భూపరిపాలనంబు సేసెదరు అంత నా బృహద్రథపుత్రుఁడగు నగ్నిమిత్రుండను వానికి సుజ్యేష్ఠుండును సుజ్యేష్ఠునకు వసుమిత్రుండును అతనికి భద్రకుండును భద్రకునకుఁ బుళిందుండును నాతనికి ఘోషుండును వానికి వజ్రమిత్రుండును అతనికి భాగవతుండును వానికి దేవహూతియు అతనికి శుంగుండును జనించెదరు వీరు పదురును ద్వాదశోత్తరశతహాయనంబులు క్ష్మాపతులయ్యెదరు అంత మీఁద శుంగకులసంజాతుండైన దేవహూతికి గాణ్వామాత్యుండగు వాసుదేవుండను వాఁడు వధియించి రాజ్యంబేలు వానికి భూమిత్రుండును ఆ మహానుభావునకు నారాయణుండును గలిగి కాణ్వవంశజులైన వీరలు మున్నూట నలుబదేను సంవత్సరంబులు మేదినీతలం బేలుదురు మరియును॥ క॥ చతురత నీక్షితి నేలియు। మతిమోహము విడువలేక మానవనాథుల్। సతతము దమకీ కాలం। బతిచంచలమగుట నెఱుఁగ రయ్య మహాత్మా॥ క॥ నరపతుల మహిమ యంతయు। నరగాధిపుఁడైన నెఱుఁగ నోపఁడు ధాత్రిం। జిర కాలమేలియుండే। పరువడి నణఁగుదురు వారు భ్రాంతులరగుచున్॥ క॥ గజతురగాదిశ్రీలను। నిజమని నిక్కంగ రాఁ నిత్యమును హరిన్। గజిబిజ లేక దలంచిన। సుజనులకును నతని యందుఁ జొరఁగా వచ్చున్॥ వ॥ మరియును కణ్వవంశజుఁడగు సువర్ముండను రాజుదయించు వాని హింసించి తద్భృత్యుండు ధ్రజాతీయుండైన వృషలుండ ధర్మమార్గవర్తియై వసుమతీచక్రంబ వక్రుండై యేలునంత వాని యనుజుండు కృష్ణనాథుఁడను వాఁడు రాజై నిలుచు నా మహామూర్తికి శాతకర్ణుండును వానికి పౌర్ణమాసుండును అతనికి లంబోదరుండును వానికి చిబిలికుండును అతనికి మేఘస్వాతియును వానికి దండమానుండును వానికి హాలేయుండగు నరిష్టకర్మయు అతనికి బురుషసేనుండును వానికి సునందనుండును ఆ రాజశేఖరునకు వృషుండును వృషునకు జటాపుం

డును జటాపునకు శివస్వామియును వానికి నరిందముండును ఆభూమీశునకు గోమతియును వానికి పురీమంతుండును అతనికి
దేవశీర్షుండును వానికి శివస్కంధుండును అతనికి యజ్ఞశీర్షుండును ఆభవ్యునకు విజయుండును విజయునికి చంద్ర తేజుండును అత
నికి సులోమధియును ఇట్లు పెక్కండ్రు దయించిన నన్నూటయేబదియాఱు సంవత్సరంబులు ధాత్రిం బాలించెదరంతట నాభీ
రులేడ్వురు గర్దభులు పదుగురు కంకవంశజులు పదార్గురు మేదినీభరంబు దాల్చియుండెదరు అటమీద యవను లెనమండ్రు గు
రుబర్బరులు పదునలుగురు దేశాధీశులై తమ లెదరు మఱియుం గిరుండులు పదముగ్గురును పదునలుగురు మౌలులును వెయిన్ని
తొమ్మన్నూటతొమ్మిది హాయనంబులు గర్వాంధులై యేలెదరు అటమీద నానామౌలివంశజులగు పదనకొండుమంది త్రిశత
యుతంబైన వత్సరంబులు మత్సరంబున నేలెదరు అసమయంబున కైలికిలులను యవనులు భూపతులగుదురు అంత భూతనం
దుండును అవభంగిరుండును శిశువందుండును తద్భ్రాతయగు యశోనందుండును ప్రవీరకుండును వీరలు వీరులై షడుత్తరశత
హాయనంబు లేలెదరు అంత నారాజులకు పదముగ్గురు కుమారులు దయించి యందు నాల్గురు బాహ్లీక దేశాధిపతులయ్యెదరు క
డనయేడ్వురును కోసలాధిపతులయ్యెదరు అంత వైడూర్యపతులు నిషధాధిపతులై యుండెదరు పురంజయుండు మగధదేశా
ధిపతియై పుట్టు అంత నతండు పులిందయదుమద్ర దేశవాసులగు హీనజాతిజనులు బ్రహ్మజ్ఞానహీనులై హరిభక్తివిరహితు
లై యుండ వారికి ధర్మోపదేశంబు చేసి నారాయణభక్తి నిత్యంబు నుండునట్లుగా జేసి బలపరాక్రమవంతుండై క్షత్రియవం
శంబులడంచి పద్మావతీనగరపరిపాలకుండై గంగానది మొదలు ప్రయాగవరకుగల భూమి నేలగలడు సౌరాష్ట్ర అవంతీ ఆ
భీర అర్బుద మాళవ దేశాధిపతులు వ్రాత్య బ్రాహ్మణులై శూద్రప్రాయులై యుండగలరు వారు సింధుతీరంబులను చంద్ర
భాగాప్రాంత్యంబులను కాశ్మీరమండలంబును నేలెదరు మఱియు నత్తరిశూద్రులును మ్లేచ్ఛులును బ్రహ్మతేజోహీనులయి
న బ్రాహ్మణులును భూభాగంబులం బరిపాలింతురు మఱియు వీరలు రాజరూపులైన మ్లేచ్ఛులై ధర్మసత్యదయాహీనులై క్రోధ
మాత్సర్యంబుల స్త్రీబాలగోద్విజాతుల వధియించి రోయక పరధనపరస్త్రీపరులై రజస్తమోగుణరతులై యల్పజీవులై య
ల్పబలులై హరిచరణారవిందమకరందరసాస్వాదులుగాక తమలోన నన్యోన్య వైరానుబంధులై సంగ్రామరంగంబుల హ
తులయ్యెదరా సమయంబున బ్రజలు తచ్ఛీల వేషభాషాదుల ననుసరించియుండెదరు కావున॥ క॥ దినదినము నుధర్మంబులు।
ననయము ధరనడగి పోవు నాశ్చర్యముగా। వినువర్ణచతుష్కములో। నెనయగ ధనవంతుండై ననెకడు ధరిత్రిన్॥ క॥ బలవం
తుడైనవాడే। సలహీనుండైన దొడ్డగుణవంతుడగు। గలిమియు బలిమియు గలిగిన। నిలలోపల రాజతండె యేమనవచ్చున్॥
వ॥ అట్లుగాన జనంబులు లోభులై జారత్వచోరత్వాదుల చేత ద్రవ్యహీనులై వన్యశాకమూలఫలంబుల నుభుజింపుచు వనగి
రిమరంబులం గృశీభూతులై దుర్భిక్షశీతవాతాతపక్షుధాతాపంబుల చేత భయపడి ధైర్యహీనులై యల్పాయుష్యులు నల్ప
తరశరీరులు నైరాజులు చోరులై సంచరింపుచు నధర్మప్రవర్తనులై వర్ణాశ్రమధర్మంబులు వదలి శూద్రప్రాయులై యుండె
దరు అంత నోషధు లల్పఫలదంబులు మేఘంబులు శూన్యంబులు సస్యంబులు నిస్సారంబులు నగు నిట్లు ధర్మమార్గంబు లేకయు
న్నయెడ దుష్టనిగ్రహశిష్టపరిపాలనంబు కొరకు శబలగ్రామంబున విష్ణుయశుండను విప్రునకు బుత్రత్వంబు
నొంది దేవతాప్యాదంబులు నిరీక్షింప దేవదత్తఘోటకారూఢుండై దుష్టమ్లేచ్ఛజనంబులం దనమండలాగ్రంబున ఖండీభూ
తులం జేయ నప్పుడు ధాత్రీమండలంబు విగతక్రూరజనమండలంబై తేజరిల్లు నంత నరులు విష్ణుధ్యానవందన పూజాదివిధా
నాసక్తులై నారాయణపరాయణులై వర్తిల్లెదరు ఇట్టులా కల్కి యవతారంబున నిఖిలజనులు ధన్యులయ్యెదరంతట కృతయు
గధర్మంబై నడచుచుండు చంద్రభాస్కరశుక్రగురువు లేకరాశిగతులైనం గృతయుగంబగు తోచు గాజాగత వర్తమాన కా
లంబులు భవజ్జన్మంబు మొదలు పంచదశాధికోత్తరశతసహస్రహాయనంబులై నందాభిషేకపర్యంతంబునుండు నంతట నా
రాయణుండఖిలమత్త రాజధ్వంసంబు గావించి ధర్మంబు నిలిపి వైకుంఠనిలయుండగునని చెప్పిన॥ క॥ మునినాథ యేవిధంబున
ఘనతరముగ జంద్రసూర్యగ్రహముల జాడల్। వినగాల వర్తనక్రమ। మొనరగ నెఱిగింపవయ్య ముదముదలిర్పన్॥ వ॥ అ
నినట్లు గాక యని చెప్పం దొణంగె వినుము సప్తర్షిమండలాంతర్గతంబులయిన పూర్వఋక్షద్వయసమమధ్యంబు నందు నిశా
సమయంబున మధ్యమాసంబులో నొక్కనక్షత్రంబు గానుపించిన నాకాలంబు శతసంవత్సరపరిమితంబయ్యె నీ నాసమ
యంబున గలిప్రవేశంబగు గావున విష్ణుజనార్దనుండు నిజపదంబునం బొదలెనీ వేళ ధాత్రీమండలంబు కలిసమాక్రాంతం బ
య్యెకృష్ణుం డెంతగాలంబు భూమియందు బవర్తించు నంతకాలంబు కలిసమాక్రాంతంబుగాదు మఘానక్షత్రంబునను

త్తర్షులు నేసుస్రంబునం జరియింతురాసుస్రంబున హరిపదనుపద ప్రాప్తుండయ్యె నద్దివసంబుననందే కలి ప్రవేశించి నందావసానపర్యంతంబు ప్రవృద్ధంబై యుండునంత నాఋషిసంఘంబు పూర్వాషాఢకుం గినం బ్రవృద్ధంబు నొందునట్లు దివ్యాబ్దసహస్రంబులు చనిన యనంతరంబ నాలుగవపాదంబునం గృతయుగధర్మంబు ప్రాప్తంబగు॥ (చ॥ నరవరతొంటిభూపతుల నామగుణంబులు వృత్తచిహ్నముల్ । సిరియును రూపసంపదలు చేకొని రాజ్యములాత్మవిత్తముల్ । వరుసననంగ నేంగాని యటవారలకీర్తులు నిర్మలంబులై । యురువడి భూమిలో నిలిచియున్నవి నేడును రాజశేఖరా॥) వ॥ శంతనన్వనుజుండగు దేవాపియు నిక్ష్వాకువంశజుండగు మరుత్తువున్ను యోగయుక్తులై కలాపగ్రామనిలయులై కలియుగాంతంబునందు వాసుదేవ ప్రేరితులై ప్రజలను నాశ్రమాచారంబులు వప్పకుండ పడపుచు నారాయణస్మరణంబు నిత్యంబునుం జేసెదరై వల్ల్యపద ప్రాప్తులగుదురు-ఇవ్విధంబున నాలుగుయుగంబుల రాజులును నేనెఱింగించిన పూర్వరాజన్యులును వీరందఱును సన్నస్తవస్తుసందోహంబులయందును మమతంబొందియు న్నాసహవంతులై యుండి పిదప నీభూతలంబు వదలి నిధనంబు నొందుదురు కావునం గాలంబు జాడ యెవ్వరికింగాన రాదు కీర్తిసుకృతదుష్కృతంబులు వెంటనంటంగలయవి యిదియునుంగాక మతృపూర్వులు హరిధ్యానపరవశులై దయాసత్యశౌచశమదమాదిక ప్రశస్తగుణంబులం బ్రసిద్ధులై నడిచిరట్లు గావున॥ (క॥ ధర్మము సత్యము గీర్తియు । నిర్మలదయ విష్ణుభక్తి నిరుపమ ఘనస । త్కర్మము హింసావ్రతము । న్నర్మిలి గలవారె పుణ్యులవనీనాథా॥ గీ॥ ఈజగంబేలు తొల్లిటి రాజవరులు । గాలవశమున నాయువుల్ గోలుపోయి । నామమాత్రావశిష్టులై నారు గాన । సంపదలవమనామతను బెంపుతోడ॥) వ॥ గర్వాంధులైన నరపతులం జూచి భూదేవి హాస్యంబు సేయు శత్రుక్షయంబు చేసి యెవ్వరికి నీకుం దామె యేలుచుండెదమని యెడి మోహంబున నంబితృపుత్ర భ్రాతలకు భ్రాంతిం గల్పించి యన్యోన్యవైరానుబంధంబులం గలహంబు చేసి రణరంగంబులం దృణప్రాయంబులుగా దేహంబుల వర్జించి నిర్జరలోక ప్రాప్తులైన-పృథు యయాతి-గాధి-నహుష-భరత-అర్జున-మాంధాతృ-సగర-రామ-ఖట్వాంగ ధుంధుమార-రఘు తృణబిందు-పురూరవ- శంతను-గయ-భగీరథ-కువలయాశ్వ కకుత్స్థ-నిషధాములగు రాజులును-హిరణ్యకశిపు-వృత్ర-రావణ-నముచి-శంబర-భౌమ హిరణ్యాక్ష-తారకాదులైన దైత్యులును ధరణిమమత్వంబునం జేసి కడా కాలవశంబున నాశంబు నొందిరి యిదియంతయు మిథ్యగాన సర్వంబును బరిత్యజించి జనార్దనవైకుంఠ వాసుదేవ నృసింహాది హరినామామృతపానంబు నిరంతరంబు చేసి జరారోగవికృతులం బాసి హరిపదంబు నొందుమని చెప్పి॥ (గీ॥ ఉత్తమశ్లోకుండన నెవ్వండున్నవాండు । సన్నుతుండగు నెవ్వండు సకలదిశల । నట్టి పరమేశ్వరుని జిత్తమం

యుగధర్మంబులం గృతాది ప్రళయచతుష్టయంబునుం దెలుపుట.

దునిలిపి । తద్గుణంబులు వర్ణింపు ధరణినాథ॥) వ॥ అనిన శుకయోగీంద్రునకు రాజేంద్రుండిట్లనియె కలియుగంబతి పాపసమ్మిళితంబుగాన మరితంబులేలాగున నరులొంపకనుండెదరు కాలంబెట్లు క్రమంబున నడుచుం గాలస్వరూపకుండైన హరిప్రభావంబెలాగునం గానంబడు నీజగజ్జాలంబెవ్విధంబున నిలుచు ననియడిగిన రాజునకు శుకయోగీంద్రుండిట్లనియె కృతత్రేతాద్వాపరకలియుగంబులను యుగచతుష్టయంబు క్రమముగాం బ్రవర్తించునందు సత్యదానధర్మదయాశౌచ తపోనియమవ్రతశాంతిదాంతివర్ణాశ్రమాచారంబులు మొదలయినవి మొదటియుగంబున నాలుగుపాదంబులం బరిపూర్ణంబై ప్రవర్తిల్లు శాంతిదాంతికర్మాచరణాదిరూపంబగు ధర్మంబు మూడుపాదంబుల రెండవయుగంబునం బ్రవర్తిల్లు విప్రార్చనాహింసావ్రతజపానుష్ఠానాదిలక్షణంబులు గలిగి ధర్మంబు రెండుపాదంబుల మూడవయుగంబునం దేజరిల్లు మరియు జనులు కలియుగంబున ధర్మరహితులును అన్యాయకారులును క్రోధమాత్సర్యలోభమోహాది దుర్గుణవిశిష్టులును వర్ణాశ్రమాచారరహితులును మరావాదులును మరన్నభక్షకులును శూద్రసేవారతులును నిర్దయులును నిస్సారణవైరులును దయాసత్యశౌచాదివిహీనులును అనృతవాదులును మాయోపాయులును ధనహీనులును నోష్ఠైకదృస్పృహులునై పాపచరితులగు రాజుల సేవించి జననీజనకసుతసోదరబంధుదారాకనసుహృజ్జనులం బరిత్యజించి సురతాపేక్షులై కులంబులం జెఱుపుచుండెదరు మరియు దుష్టాడంబరంబులం బ్రజాక్షయంబగు దుష్ప్రతిగ్రహవిహారులై యజ్ఞాదికర్మంబులు పరార్థపరులై చేయుచు హీనులై నశించెదరట్లుగాన నీకలియుగంబున నొక్క-ముహూర్తమాత్రంబైన నారాయణస్మరణపరాయణులై మనంబున శ్రీనృసింహవాసుదేవసంకర్షణాది నామంబుల నచంచలభక్తిం దలంచెడువారలకుం గ్రతుశతఫలంబు గలుగునట్లు గావున రాజశేఖరా నీమదిననవరతంబు హరిం దలంపుము కలియనేకదురితాలయంబుగాన నొక్క-నిమిషమాత్రంబు ధ్యానంబు చేసినంజా

రము పావనత్వంబు నొందిక్రొత్తార్థుండవగు మవ్వలి పలికి మరియును॥ క॥ మూడవ యుగమునఁ జేయుచు। వేడుక హరికీర్తనంబు వెలయఁగ లెస్సన్। బాడుచు గృష్ణాయనుచుం। గ్రీడింతురు కలిని దేల వికృతమతులగుచున్॥ వ॥ అంతఁ గల్పప్రళయప్రకారం బెట్టిదనిన తండ్రి ట్లనియె చతుర్యుగసహస్రంబులు చనిన నది బ్రహ్మకు నొక్క పగలగు నదే క్రమంబున రాత్రియు వర్తిల్లు నంత బ్రహ్మకు నొక్క దినంబగుటవలన నది నైమిత్తిక ప్రళయంబనం బడు నందు విధాత సమస్త లోకంబులం దన యాత్మయందుఁ లిపి శయనింపం బ్రకృతి వినష్టంబైన నది ప్రాకృత ప్రళయంబని చెప్పంబడు నా ప్రళయ ప్రకారంబు వినుము ఇట్లు పగలు నైమిత్తిక ప్రళయంబును రాత్రి ప్రాకృత ప్రళయంబును ననుబడి గిన యజునకు పదిదివ ప్రమాణంబట్టి దిన ప్రమాణంబున మున్నూటయరువది దినంబులైన నలువకు నొక్క సంవత్సరంబు పరిపూర్ణంబగు నవ్వత్సరంబులు శతపరిమితంబులైన॥ సీ॥ అంత లోకేశునకు నవసానకాలంబు వచ్చినూఱేండ్లు వసుమతిలోన। వర్షంబులుడిగిన వడి దప్పి మానవుల్ దప్పి నాకటఁ జిక్కి నొప్పి నొంది। యన్యోన్యభక్షులై యా కాలవశమున నాశ నొందెద రంత నలినసఖుండు। సాముద్రభౌతిక దేహజాత రసములఁ జూఱి గిరి నాళి చేతఁ గాల్ప। నంతఁ గాలాగ్ని సంకర్షణాస్యమున గుచు। మిన్నుగలయగనది యాక్రమించునట్టి। రౌద్రమున శతవర్షములు పడఁ పడంగూడి। పేర్చి తోడుత వాయువు వీచునపుడు॥ వ॥ ఇట్లు వర్షశతంబు వసుధ శూన్యంబగు నంత శతవర్షంబులు ద్వాదశ భాస్కర ప్రచండ కిరణ తాండవ బగుంబి వప శతవర్షంబులు ప్రళయాగ్ని దందహ్యమానంబై విష్ణుపస్పష్ట మారుత ఝంఝానిల వేగ తాడితంబగు సంవర్త శతహేయ వంబులు నవధారాధరంబులు మహాఘోషంబుతోడం గిరికరోపమానంబులైన నీరధారలని ఖిలజగంబును శంబరిమయంబు చేయన బ్రహ్మాండంబెల్ల జలమయంబగుటం జేసి భూమి హృత గంధగుణంబై కబంధంబున లీనంబగు నన్నీరంబును హృత రసగుణంబై తేజంబున నణఁగు నా తేజంబు వాయువుచే హృతరూపంబై కలయు నా పవనుండు గత స్పర్శ గుణుండై నభంబున సంక్రమించు నా యాకాశంబు విగత శబ్దంబై భూతాది ప్రకృతి యందు నణంగు నా ప్రకృతియు నాదిబై వాఙ్మనస గోచరంబు గాక సత్త్వరజస్తమో గుణ రహితంబై మహదాది సన్నివేశంబు లేక స్వప్నాద్యవస్థా రహితంబై యప్రతర్క్యంబగు నాత్మయందు లయంబగుం దివె సర్వాధారభూతంబైన పదంబని చెప్పంబడు కాల పర్యయంబై పురుషావ్యక్తులు విలీనంబగునది ప్రాకృత ప్రళయంబనం బడునని చెప్పి మరియు నొక్క విశేషంబు వినుము బుద్ధీంద్రియార్థరూపంబుల చేజ్ఞానంబు తదాశ్రయంబై వెలుంగు దృశ్యత్వావ్యతిరేకంబుల చేనది యాద్యంతము గలదై యుండు తేజంబు చక్షుస్స్వరూపంబు నకు వేఱు గానియట్లు పదార్థంబు మూర్తికి నన్యంబుగాదు జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు బుద్ధిధర్మంబులగు ప్రత్యగాత్మయందు నానా ప్రకారంబులం దోచు నీ దృశ్య ప్రపంచంబంతయు మిథ్యయని తెలియుము ఒక్క తేజంబు బహురంధ్రంబులం గానంబడు తెఱంగున నొక్క యాత్మ పెక్కు దేహంబులం దోచబడు మహాకంబు పెక్కు రూపంబులగలదైన నేకంబైన తెఱంగున బరమాత్మ వివిధ చేతనాచేతన శరీరములయందుఁ బెక్కు విధంబులం గనుపడిన న్నేకంబుగా భావింపవలయు నేత్రంబులకు నిర్మలాంబువులయందు భాస్కరమండలంబు గనుపించు తెఱంగున బంధహేతువైన యహంకారంబాత్మజ్ఞానంబువం నిరస్తంబైన నప్పుడె పరమాత్మ నిర్మలంబై తోచు నా పరమాత్మను నిరంతరంబును దలంచుచు యోగులు తదేకాయత్తచిత్తులై యుండుదురు కాలంబును వేగంబున నీ సర్వప్రపంచంబునకు నవస్థాంతరంబులం గల్పించుచుండు పరమేశ్వరమూర్తియైన కాలంబు నభంబునం గలుగు తారకంబులు గానరాని కరణిం గానబడక కల్పావస్థల జలించు నిత్య నైమిత్తిక ప్రాకృతి కాత్యంతికంబులను ప్రళయంబులు చతుర్విధంబులై పరగుచుండుఁ గల నారాయణు లీలావతారంబులఁ గమలభవ భవాదులైన నవచింపలేరు నేనెఱింగినంతయుం జెప్పితి సంసార సాగరంబు దాటహరికథయ నెడి నావ యొసహాయంబు గాని వేఱొకటి లేదని చెప్పి॥ ఉ॥ పను వృశుండనౌ మననిమొంత భయంబు మనంబులోపలన్। మానుము సంభవంబు గల మానవకోట్లకుఁ జావు నిత్యమౌ। గాన హరిం దలంపు మిక గల్గదు జన్మము నీకు ధాత్రిపై। మానవనాథ సాందదవు మాధవలోక నివాస సౌఖ్యముల్॥

—— శ్రీ పరీక్షిత్తు తక్షకుని చేత దష్టుడై నిర్యాణ మొందన తని పుత్రుండు సర్పయాగము చేయుట శ్రీ ——

వ॥ జననమరణ హేతుకంబైన శరీరంబున నుండు జీవుండు ఘటంబులోఁ గనుబడెడు నాకాశంబు ఘటనాశంబైన మహాకాశంబునం జేరు చందంబున నీశ్వరుం గలయు తైలనాశనపర్యంతంబు వర్తి తేజంబుతోడ వెలుంగు కరణి దేహకృతంబగు భవంబు రజస్సత్త్వ తమోగుణంబుల చేతఁ బ్రవర్తించు నాత్మ నభంబు మాడ్కి ధ్రువంబై యనంతంబై వ్యక్తావ్యక్తంబులకుఁ బరంబయ్యుండు నిట్లాత్మస్వరూపుని గా హరిని నిరంతరంబు భావించుచుండుట విశేషంబు నిన్నుఁ దక్షకుండు గఱచు నను భయంబు నొందవల

నంత సుమంతుఁడు స్వేచ్ఛావిహారుండై చనియె నిట్లు ప్రముండై న బ్రాహ్మణోత్తమునిచే ప్రేరితుండైన తక్షకుండు ద్విజరూపంబు దాల్చి పరీక్షిన్నృపాలుని ఫలంబుగా నేతెంచుచు నడుమ మార్గంబున కాశ్యపుండను సర్వవిషహరణ సమర్థుండగు వేరొక విప్రుని గని యతని వశపఱచి ధన ప్రదానంబున వెనుకకుఁ బంపి యనంతరంబు పరీక్షిన్నృపాలుని కటంబున పుష్పంబున ప్రవేశించి యంత టబరీక్షిన్మహారాజు చెంత కుంజలి కావించుచుండ నది యుగంబైన దంష్ట్రంగ రచించి తక్షకుండు బహుళ విషాగ్నిచే భస్మీభూతుండయ్యె నప్పటి యవసరంబున భూమ్యంతరిక్షంబుల సుంగ నిఖిల ప్రాణులు హాహాకారంబులు సేసిరి తనయుండగు జనమేజయుండు విప్రులతో సర్పయాగంబు సేయుచుండ సహస్ర సంఖ్యలంగల సర్పంబులు హతంబులయ్యె నాస్తీకుండను ముని కృపచే తక్షకుండు బ్రతికె (బ్రూహి) అను ప్రశ్నవాక్యము సంతోషంబున మహాపాతకంబులు నశించును భవసాగరంబు తరింపఁజేయును వృత్తంబులు నీ మనంబున నెన్నుకొనుచుండ నట్టి బృహస్పతియే తెలిపి యున్నదని సూతుండు పలికె నంత శౌనకాది మునులు హరి నాశ్రయించు మహాత్ములను వారి కథలు విని ఆనందించి యుండిరి వేదంబులు పురాణంబులు నెట్లు ప్రవర్తించెనో యని యడుగ సూతుండిట్లనియె శాంతమానసులగు మునులారా మహానుభావుండగు వ్యాసుండు దేవతలును మహర్షులును కోరిన విధంబున వేదంబుల వ్యాసంబు సేసి బాదరాయణుండై యాజ్ఞవల్క్యాదుల కుపదేశించె మాయావికారంబులు లేని నిర్మల మానసుండై వాసుదేవుని పదసేవా నిష్ఠుండై భగవత్పాదాంభోజ భక్తి సంయుతుండై యుండెను



వ్యాసులు వేదంబులను పురాణంబులను లోకంబునకుఁ బ్రవర్తింపఁ జేయుట

చెప్పుమని యడుగ సూతుండిట్లనియె సర్వజ్ఞుండై శౌనకునకిట్లనియె॥ క॥ ధాత్రి బాదరాయణుని కార్యంబులు పైలసుమంతు జైమిని మునులు వైశంపాయనుఁడు శిష్యులయియుండిరి॥ వ॥ వారలు ఋగ్యజుస్సామాథర్వంబులను నాలుగు వేదంబులను వ్యాసోపదిష్ట క్రమంబున లోకంబులం బ్రవర్తింపఁజేసిరని చెప్పిన నా క్రమంబు శౌనకుండడిగిన సూతుండు చెప్పం దొడంగె నాదియందు బ్రహ్మ హృదయంబున నొక నాదంబుద్భవించెను దివ్యమూర్తి ధ్యానంబున ముక్తి నొందుదురు ఓంకారంబు జనియించె నది సర్వమంత్రోపనిషన్మూలభూతయగు వేదమాత యనఁ జెప్పంబడు నా యోంకారంబు ననాత్మకంబై అకార ఉకార మకారంబులను మూఁడు వర్ణంబులై ప్రకాశింపుచుండె నంత భగవంతుండగు బ్రహ్మ యా ప్రణవంబువలన స్వరస్పర్శాంతస్థోష్మంబులను వర్ణసమామ్నాయంబు కల్పించి తన నాలుగు వదనంబులవలన వేదచతుష్టయంబు కల్పించెను బ్రహ్మ మానస పుత్రులగు మరీచ్యాదులు వేదంబులను ప్రకారంబుగ నభ్యసించి యా క్రమంబున వారలు శిష్యపరంపరలకు నుపదేశించిరి వేదంబులు సహస్రంబులుగాఁ బ్రవర్తింపఁ జేయుచు మహాత్ములచే నభ్యసింపఁబడుచుండె వేదంబులు సహస్రంబుగ బరిణమించె నంత ద్వాపరయుగాదియందు భగవంతుండగు నారాయణుండు పరాశరునకు సత్యవతియందు కృష్ణద్వైపాయనుండను మునిగా నవతరించి యా వేదరాశిని క్రమముగ ఋగ్యజుస్సామాథర్వములను నాలుగు విధంబులుగ విభజించి పైలవైశంపాయన జైమిని సుమంతులను శిష్యులకు ఋగ్యజుస్సామాథర్వ వేదంబుల నుపదేశించెను పైలమహర్షి చెప్పిన ఋగ్వేదంబు తన శిష్యులగు ఇంద్రప్రమితికి నుపదేశించెను వారు తమ శిష్యులకుపదేశించిరి హిత శిష్యులగు వారు శాఖలుగా విభజించి బాష్కలుఁడు బోధ్యుఁడు యాజ్ఞవల్క్యుడు పరాశరుఁడు మాండూకేయుఁడు అగ్నిమిత్రుండు వారికి నుపదేశించెనని మాండూకేయుఁడు వేదమిత్రుండు వారికి జెప్పె నతనికి సౌభరి శిష్యులనేకులై ప్రవర్తించి రంత సౌభరి సుతుఁడగు శాకల్యుడు గానభ్యసించిన శాఖను ముమ్మరఁగ విభజించి వాత్స్యుఁడు మౌద్గల్యుఁడు శాలీయుఁ